శ్రీ సమగ్ర భగవద్గీత

పూర్ణ 745 శ్లోకముల భగవద్గీత - మహాభారత మాన ప్రకారము

1609 నుండి ప్రకాశితము కాని మహత్తర శ్లోక ద్వయ సహితము


నారాయణ

పరిశీలన - సుధారణ : ఆచార్య సార్వభౌమ శ్రీ వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి

తెలుగు సేత : శ్రీ తమ్మనభట్ల శ్యామ్ సుందర్

సంపాదన : శ్రీ సూర్యభాస్కరేంద్ర సరస్వతి

సవరణ : డా॥ శ్రీ రాచకొండ శర్మ



శ్రీ సీతారామ సేవాసదన్
మంత్రపురి - మంథని
తెలంగాణ.

15-04-2022

శ్రీ భువనేశ్వరీ పీఠము
గోండాల్

శ్రీ సీతారామ సేవాసదన్ వారి నుండి ప్రియమైన పాఠకులకు ప్రేమతో సమర్పణ

సువర్ణ లక్ష్మణరావు, శాశ్వత గౌరవ అధ్యక్షులు కె.వి.యల్.ఎన్. హరిబాబు, అధ్యక్షులు మరియు సభ్యులు

ముద్రణ : సత్యనారాయణ ప్రింటర్స్, ప్రా॥ జక్కని ప్రభాకర్, కరీంనగర్.

డిజైన్ & అక్షరాలంకరణ : వడ్లకొండ శ్రావణ్ కుమార్



శ్రీ భువనేశ్వరీ పీఠము
గోండల్ - గుజరాత్



శ్రీ మాత లలిత త్రిపురసుందరీ దేవి
వడోదర



శ్రీ సమగ్ర భగవద్గీత

పూర్ణ 745 శ్లోకముల భగవద్గీత - మహాభారత మాన ప్రకారము

మూల గోండాల్ సంపూర్ణ భోజపత్రి గీత సహితము

1609 నుండి ప్రకాశితము కాని మహత్తర శ్లోక ద్వయ సహితము

అక్బరు పాదుషా కాలమునాటి పర్షియన్ గీత మెరుపులతో

మరియు

షడ్దర్శన శాస్త్రముల వెలుగులో భగవద్గీత

నారాయణ

తెలుగు సేత: తమ్మనభట్ల శ్యామ్ సుందర్

సంపాదన: శ్రీ సూర్యభాస్కరేంద్ర సరస్వతీ



శ్రీ సీతారామ సేవాసదన్
మంత్రపురి - మంథని
తెలంగాణ.



శ్రీ భువనేశ్వరీ పీఠము
గోండాల్ - గుజరాత్

శ్రీ సీతారామ సేవాసదన్ వారి నుండి ప్రియమైన పాఠకులకు ప్రేమతో సమర్పణ

సువర్ణ లక్ష్మణరావు, శాశ్వత గౌరవ అధ్యక్షులు కె.వి.యల్.ఎన్. హరిబాబు, అధ్యక్షులు మరియు సభ్యులు

ముద్రణ: సత్యనారాయణ ప్రింటర్స్, ప్రా॥ జక్కని ప్రభాకర్, కరీంనగర్. డిజైన్ & అక్షరాలంకరణ: వడ్లకొండ శ్రావణ్ కుమార్

శ్రీ సమగ్ర భగవద్గీత

నారాయణ
narayana.guruji@gmail.com - 98207 31749
తెలుగు సేత : తమ్మనభట్ల శ్యామ్‌సుందర్
సంపాదన : శ్రీ సూర్యభాస్కరేంద్ర సరస్వతీ

ప్రథమ ముద్రణ : ***జూన్, 2020***

మూల్యము : శుద్ధి, సాధన

ప్రతులు : 500

సహకారము :
La Opala-RG Limited, Kolkata
Yash Papers Limited, Faizabad.

ప్రచురణ:
శ్రీ సీతారామ సేవాసదన్
మంథని-505 184, పెద్దపల్లి జిల్లా,
తెలంగాణా. ఫోన్: 08729-278439.

గ్రాఫిక్స్ & అక్షరాలంకరణ :
వడ్లకొండ శ్రావణ్ కుమార్, గజ్జెల నవీన్ కుమార్

ముద్రణ:
ప్రా॥ జక్కని ప్రభాకర్
సత్యనారాయణ ప్రింటర్స్
4-6-143, తిలక్‌రోడ్, కరీంనగర్,
తెలంగాణ. **సెల్ : 98663 95537**

ప్రకాశకులు :
శ్రీ సీతారామ సేవాసదన్
గోదావరి రోడ్, మంథని - 505 184.
పెద్దపల్లి జిల్లా - (తెలంగాణ)
ఫోన్ : 08729-278439.

కవరుపేజీ పైన : **కురుక్షేత్రము, గీత బోధ**
కవరుపేజీ లోన : **శ్రీ భువనేశ్వరీ మాత, శ్రీ లలితత్రిపురసుందరీ మాత, గీత బోధ, నారాయణ**
వెనకపేజీ లోపల : **ధర్మము - అహంకారముల సంఘర్షణ**
వెనుక పేజీ కవరు : **విషాదము నుండి మోక్షము వరకు జీవన యానము**

అంకితము



పూజ్యశ్రీ గురూజీ
శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామీజీ వారు



ఆచార్యశ్రీ
చరణ్ తీర్థ జీ మహరాజ్ వారు

గీతామకరందము దివ్యగ్రంథమును రచియించి
చైతన్యధారలను ప్రవహింపచేసిన
శ్రీకాళహస్తి శుకబ్రహ్మాశ్రమ సంస్థాపకులు
పూజ్యులు గురూజీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారికి

మరియు

గోండాల్ భోజపత్రి గీతను రచియించి
శ్రీమద్భగవద్గీతకు కొత్త మెరుగులు దిద్దిన
శ్రీ భువనేశ్వరీ దేవి పీఠ సంస్థాపకులు
పూజ్యులు ఆచార్య శ్రీ చరణ్‌తీర్థ జీ మహారాజ్ వారికి
పూర్ణ భక్తి శ్రద్ధలు మరియు ప్రణామములతో
సమర్పణము

సుజన + నారాయణ

ప్రార్థనలు - వందనములు

శ్రీ గణపతి

అగజానన పద్మార్కం గజానన మహర్నిశం ।
అనేక దం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే ॥

శ్రీ గణపతి

అగజ పార్వతి ముఖపద్మమునకు సూర్యుండునెవరు
దినమునందును మరియు రాత్రియందు గూడ
భక్తుల కనేక వరములిచ్చు దాంతుండు నెవరు
అట్టి ఏకదంత గజ ముఖునినుపాసించెదను నేను

శ్రీకృష్ణ పరమాత్మ

మూకం కరోతివాచాలం పంగుం లంఘయితే గిరిమ్ ।
యత్కృపా తమహం వందే పరమానంద మాధవమ్ ॥

శ్రీకృష్ణ పరమాత్మ

మూగవారు చాల మాట్లాడగలరు
కుంటివారు కొండ పైనుండి దుముక గలరు
వారిపై తమ కృప యున్న యపుడు
పరమానంద మాధవ ! వందనాలు నీకు

శ్రీ వ్యాస మహర్షి

వ్యాసాయ విష్ణు రూపాయ
వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే
వాసిష్ఠాయ నమో నమః ॥

శ్రీ వ్యాస మహర్షి

వ్యాసులకు విష్ణురూపునికి గూడ
వ్యాసరూపులకు విష్ణువుకు గూడ
నమస్కారము బ్రహ్మనిధికి
వాసిష్ఠులకు నతులు నతులు

శ్రీ మద్భగవద్గీత

పార్థాయ పతిబోధితామ్ భగవతా నారాయణేన స్వయమ్
వ్యాసేన గ్రథితామ్ పురాణ మునినా మధ్యే మహా భారతే ।
అద్వైతామృత వర్షిణీమ్ భగవతీం అష్టాదశధ్యాయినీమ్
అమ్బత్వా మనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్ ॥

శ్రీ మద్భగవద్గీత

పార్థునికి ప్రతిబోధించబడిన
భగవంతుడు నారాయణ చేత స్వయము
పురాణ ముని వ్యాసులచే వ్రాయబడిన
మహాభారతము మధ్యమందు,
అద్వైతామృతవర్షిణీ
భగవతీ ! అష్టాదశాధ్యాయినీ
భగవద్గీతా ! భవబంధములు త్రెంచు
తల్లివి నీవు ధ్యానింతు నిన్ను

ప్రణామములు

శ్రీ వేదవ్యాస మహర్షి

బ్రహ్మసూత్ర చైతన్య బ్రహ్మంబు నీవు
గీతామృతమును పంచిన శ్రీహరివి నీవు
సర్వోపనిషత్తులు తెలిసిన మునీశ్వరుల నీవు
గురు వేదవ్యాస జ్ఞాన బ్రహ్మాండ వ్యాసంబు నీవు

శ్రీ ఆదిశంకరాచార్య

అందరు శంకరాచార్యులకు మొదలు **"ఆది"** నీవు
సాక్షాత్తు శివస్వరూపము **"శంకర"**వు నీవు
ఆ బోధనలను ఆచరించిన **"ఆచార్య"** నీవు
ప్రస్థానత్రయ భాష్యకార **"శ్రీ ఆదిశంకరాచార్య"** నీవు

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి

గీతార్థవిద్యనెల్లరకు పంచిన **"విద్యా"**దాతవు నీవు
మా తెలుగులకు వెలుగునిచ్చిన **"ప్రకాశ"**ంబు నీవు
అందరకు మకరందమందించు **"ఆనంద"**మీవు
శ్రీ విద్యాప్రకాశానంద విజ్ఞాన **"గిరి"** గురు**"స్వామి"** నీవు

శ్రీ ఆచార్య చరణ్ తీర్థ మహారాజ్

జ్ఞాన, ఆచరణ నిదర్శన రూప **"ఆచార్య"** నీవు
ముక్తిమార్గ ప్రదాత **"చరణ్‌తీర్థ"** నీవు
ఆయుర్వేద జ్ఞాన ప్రభువు **"మహారాజు"** నీవు
ఆచార్య శ్రీ చరణ్‌తీర్థ మహారాజ గోండాల్ గీత దాత వీవు

శ్రీ గురుదేవ్ చిన్మయానంద స్వామి

నిజాత్మ స్వామి స్వాములకు స్వామి మహా**"స్వామి"** నీవు
చైతన్యము పూర్తిగ నిండిన **"చిన్మయ"**వు నీవు
సంతోష ఆహ్లాద ప్రమోద రూప **"ఆనంద"** మీవు
స్వామి చిన్మయానంద **"గురుదేవ"** నీవు

ఆచార్య వందనము

వందనము శ్రీ వల్లభ ! ప్రేమతో నీయందు నేను శుద్ధాద్వైత విధము
వందనము శ్రీ మధ్వ ! పరమ గౌరవముతో నీగూర్చి నేను ద్వైత విధము
వందనము శ్రీ రామానుజ ! అందరియందు వెలుగు నిన్ను కొలతు విశిష్టాద్వైత విధము
వందనము శ్రీ శంకర ! నీవె నేను, నేను నీవే అద్వైత విధము.

ప్రణామములు

నాలుగు మహా వాక్యములు

ఈ చైతన్యము ఆ పరమమ్ము చూడ
ఈ నేను ఆ పరమమ్ముయే చూడ
ఈ నేను ఆ పరమమ్ముయే గూడ
ఆ పరమమ్ముయే సత్యము నీవు గూడ

ఆనందమునకు సమర్పణము

నీయందున్న వెలుగుకు సమర్పణంబు నిదియ
నాయందున్న ఆనందమునకు సమర్పణంబు నిదియ
నీయందున్న పరమాత్మకు సమర్పణంబు నిదియ
నాయందున్న అంతరాత్మకు సమర్పణంబు నిదియ

జ్ఞాన దాతలకు ప్రణామములు

వ్రాసిన శ్రీ గణపతికి ప్రణామంబు లిడుదు
చెప్పిన శ్రీ వ్యాసమునికి ప్రణామంబు లిడుదు
గ్రహించిన శ్రీ పార్థునకు ప్రణామంబు లిడుదు
బోధించిన శ్రీ హరి కృష్ణునకు ప్రణామంబు లిడుదు

జన్మదాతలు, విద్యాదాతలకు ప్రణతులు

ఈ జన్మమునిచ్చిన సీతమ్మకు ప్రణతు లిడుదు
ఈ జన్మన ధైర్యమునిచ్చిన రామన్నకు ప్రణతు లిడుదు
ఈ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ప్రణతు లిడుదు
ఈ జన్మలో విద్యప్రసాదించిన గురువులకు ప్రణతు లిడుదు.

జీవనపూర్ణ స్వామిని

జీవనపూర్ణ స్వామిని ఉదాత్త రూపంబు నీవు
జీవన సుధారణ, పాలన ఆనంద రూపంబు నీవు
అహంకారము కోసిన పదునైన చురకత్తి నీవు
ఆనందము వర్షించిన అమృతరాశి నీవు

నారాయణ

ధన్యవాదములు

ఆచార్య శ్రీ ఘన్‌శ్యామ్ జీ మహారాజ్ వారికి

మరియు

శ్రీ భువనేశ్వరీ పీఠము మరియు భువనేశ్వరీ ఔషధాలయము
గోండాల్ వారి సభ్యులందరికీ
భోజపత్రుల గురించి, అన్నీ భోజపత్రి గీతల గురించి,
సహాయ్యము, సహాకారము, సమాచారము
స్నేహ, సంతోష పూర్వకముగా అందించినందులకు
గౌరవ పూర్ణ హార్దిక ధన్యవాదములు.

ప్రేమపూరిత ధన్యవాదములు

చాల ప్రియమైన ఆత్మీయ చిరంజీవులు

డా॥ పంగునూరి రామేష్ కుమార్, గట్టు రామ్‌కిషోర్,
గట్టు రవికిరణ్, మహాదేవ్ సువర్ణ మరియు గట్టు ప్రదీప్ గారలకు
లండన్, ఇండియా ఆఫీసు నుండి పర్షియన్ గీత ప్రతి,
మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ లైబ్రరీ నుండి గోండాల్ గీత ప్రతిని
మరియు ఇతర చోట్ల నుండి
పైశాచిక భాష్యము, కాశ్మీరీ గీత, ఒరిజినల్ గీత,
గీత యాజ్ ఇట్ వాజ్, క్వెస్ట్ ఫర్ ఒరిజినల్ గీత,
మరియు ఇతర ముఖ్య రచనలను
ఉత్సాహవంతముగా నలుమూలల నుండి సేకరించినందులకు
అభినందనలు, ప్రేమాశీర్వాదములు, ధన్యవాదములు.

ప్రత్యేక విశేష ధన్యవాదములు

గుజరాత్ ఆయుర్వేద యూనివర్సిటీ, జామ్‌నగర్
వారి
వైస్ ఛాన్సలర్ గౌ॥ వైద్య డా॥ సంజీవ్ భాయి ఓజా గారికి

మరియు

శ్రీ వి.కె. రానా, డా॥ వి.కె. కోరి, డా॥ శుభాంగి కాంబ్లే గారలకు

ఆచార్య శ్రీ చరణ్‌తీర్థ మహారాజ్ మూల ప్రతుల లైబ్రరీ నుండి సంగ్రహించబడిన

దివ్యమైన మూల భోజపత్రములు మరియు రెండు కాశ్మీరీ గీత పత్రముల

ప్రత్యక్ష దర్శనము, పరిశోధన, పరిశీలన
యూనివర్సిటీ ఆంతరిక పుస్తకాలయములో మైత్రీ భావముతో గావించుటలకు
సహాయ్యము, సహకారము, సమాచారము అందించినందులకు

హృదయపూర్వక ధన్యవాదములు ప్రేమ భావములు.

వివిధ గీత పరిదర్శనము

ఈ సమగ్ర భగవద్గీత

పూర్ణ 745 శ్లోకముల భగవద్గీత - మహాభారత మాన ప్రకారము

సంపూర్ణ భోజపత్రి గీత సహితము

(ఇందు దిగువ ఇవ్వబడిన వివిధ అద్భుత భగవద్గీత సందర్శనము చేసుకొనవచ్చును.)

1. **శ్రీ భగవద్గీత**
   శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి ప్రమాణ యుతము - 700 శ్లోకముల సహితము

2. **శ్రీ అభినవ గుప్తుల కాశ్మీరీ గీత - 720 శ్లోకముల సహితము**

3. **శ్రీ మొఘల్ చక్రవర్తి అక్బర్ కాలము నాటి పర్షియన్ గీత**
   మొఘల్ చక్రవర్తి అక్బర్ కాలము నాటి పర్షియన్ 700 శ్లోకముల గీతకు దాదాపు సరిపోవు తెలుగు అనువాదము

4. **శ్రీ భోజపత్రి భగవద్గీత**
   756 శ్లోకముల మూల గోండాల్ భోజపత్రి గీత

5. **శ్రీ సంపూర్ణ భోజపత్రి భగవద్గీత**
   భోజపత్రి ఆధారిత 756 శ్లోకముల సంపూర్ణ భోజపత్రి గీత

6. **శ్రీ సమగ్ర భగవద్గీత**
   మూల భోజపత్రములపై ఆధారమైన 745 శ్లోకముల
   మహాభారత మాన ప్రకారము కల్సి, గత 410 సంవత్సరముల నుండి
   బహిర్గతము కాని ***రెండు అద్భుత శ్లోకములు*** కూడియున్న సమగ్ర శ్రీమద్భగవద్గీత

అన్ని శ్లోకముల తెలుగు చైతన్య పద్య భావానువాదము

నారాయణ ద్వారా జరిగినది.

(7)

ఈ తెలుగు "శ్రీ సమగ్ర భగవద్గీత"

అహమ్మదాబాద్ మానేజ్‌మెంట్ అసోసియేషన్ వారిచే

ప్రకాశము చేయించబడిన

"SRI SAMAGRA BHAGAVAD GITA"

యొక్క

తెలుగు అనుకరణము, అనువాదము.

ఆంగ్లము నుండి, పారశీకము నుండి

అయినపుడు కలిగిన తప్పులను మన్నించి సవరించుకొని,

ఈ గ్రంథములోని ఒప్పులను స్వీకరించి,

మమ్ములను ధన్యులను చేయగలరని మీకు అభ్యర్థనలు.

పట్టికల యొక్క పేజీ వివరములు

పట్టిక 1	:	మహాభారత సంస్కరణలు - అధ్యాయములు	59
పట్టిక 2	:	శ్రీ మద్భగవద్గీత - అధ్యాయములు మరియు 700 శ్లోకముల సంఖ్య	181
పట్టిక 2ఎ	:	పారశీక గీత	194
పట్టిక 3	:	శ్రీమద్భగవద్గీత పాఠములు	228
పట్టిక 3ఎ	:	భోజపత్రి గీత - అధ్యాయ/పుటల సంఖ్య మరియు శ్లోకముల సంఖ్యా వివరములు	386
పట్టిక 4	:	700 శ్లోకాల శ్రీమద్భగవద్గీత అధ్యాయములు వ్యక్తిత్వాల శ్లోకాల సంఖ్యలు	387
పట్టిక 5	:	మూల భోజపత్రి గీత అధ్యాయ- వ్యక్తిత్వాలు - శ్లోకాల సంఖ్య	388
పట్టిక 5ఎ	:	భోజపత్రి గీత - పుటలు - పంక్తులు - శ్లోకాల వివరాలు	389
పట్టిక 6	:	అదనపు శ్లోకాలు మరియు వాటి ఉపనిషత్తుల మూలాలు	425
పట్టిక 6ఎ	:	గోండాల్ గీత - 2 (గో.గీ.-2) భోజపత్రి గీత - 1939	431
పట్టిక 6బి	:	గోండాల్ గీత - 3 (గో.గీ.-3) భోజపత్రి గీత - 1990	432
పట్టిక 7	:	ప్రాచీన భగవద్గీత	436
పట్టిక 8	:	వ్యక్తిత్వాల వారిగా శ్రీమద్భగవద్గీత/సంపూర్ణ భోజపత్రి గీత/మహాభారత మాన గీత తారతమ్యము	438
పట్టిక 9	:	745 శ్లోకాల సమగ్ర గీత - వ్యక్తిత్వాలు - శ్లోకాల సంఖ్యలు	440
పట్టిక 10	:	సంపూర్ణ మహాభారతములోని శ్లోకాల గణాంకాలు	454
పట్టిక 11	:	అభినవగుప్త గీత ప్రతి	559
పట్టిక 12	:	ఆనందవర్ధినీ గీత ప్రతి	560
పట్టిక 13	:	గోండాల్ గీత ప్రతి	561
పట్టిక 14	:	వివిధ భోజపత్రి ఆధారతి గీతపత్రములు	562
పట్టిక 15	:	మహాభారత మాన - విభిన్న భగవద్గీత ప్రతులు	563
పట్టిక 16	:	వివిధ అధ్యాయములలో గల అదనపు శ్లోకాలు	564
పట్టిక 17	:	శ్రీమద్భగవద్గీతా ప్రతులలోని అదనపు శ్లోకములు	565
పట్టిక 18	:	ముగ్గురు రచయితలు - మూడు భగవద్గీతలు	693

Swami Chinmayananda

25/1, Abhishek Colony, Race Course Circle, Vadodra 390 007
☎ 32 9138 / 32 6754

Camp

23 February 1993 Date

Sri Narayana
Foundation for Integral Management
24-B, Ambalal Doshi Marg
Bombay 400 023

Blessed Self:

Hari Om! Hari Om! Hari Om!
Salutations !

Through Sri U.K. Menon of Baroda, I came to see your book "Responsible Leadership In The Gita". Perhaps, my "Holy Geeta" may probably give some more ideas to fatten your brilliant book.

I am asking our "Tapovan Prasad" journal from Madras to start publishing one topic from your book every month in that monthly journal.

With Prem and Om,
Thy Own Self,

CHINMAYA

Encl: A copy of "The Holy Geeta".



భగవదాశీర్వాదాలు – మెండుగా వుండుగాక
శ్రీమధాంధ్ర భగవద్గీత ప్రకాశ సమయములో
శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి - శ్రీ శుకబ్రహ్మాశ్రమము
శ్రీ కాళహస్తి వారి దివ్య సందేశము
12-12-1997

శ్రీ గట్టు నారాయణ గురూజీ గారు గొప్ప భక్తులు మరియు సాధకులు. సాధన ద్వారా తాను పొందిన ఆనందానుభూతిని అందరికి పంచి ఇచ్చి, ఎదుటివారు ఆనందపడుతూ, శాంతిగ జీవిస్తూ వున్న దృశ్యాన్ని చూచి, అమితానందపడే స్వభావం వీరిది.

శ్రీ భగవద్గీతపై నిరంతరం వారు దృష్టి కేంద్రీకరించి, గీతామృతాన్ని తనివితీర త్రాగి, ఆ మాధుర్యాన్ని జీర్ణించుకొని, భగవద్గీతను గేయరూపకంగా వ్రాసి, అందరికి అందుబాటులోకి తెచ్చిన ఘనత వీరిది.

సామాన్యుల నుండి అసామాన్యులగు పారిశ్రామికవేత్తలకు కూడా భగవద్గీత మాధుర్యాన్ని రుచి చూపించి, వారితో గీతను చదివించుట వీరి ప్రత్యేకత. శ్రీమదాంధ్ర భగవద్గీత అను పేరుతో రచించిన వీరి తెలుగు రచన, "సాంగ్ సుప్రీమ్" అను పేరుతో రచించిన ఇంగ్లీషు రచన మాకు చదివి వినిపించారు. భగవద్గీతనందలి భావము, భాష అద్భుతమైన శైలిలో సాగాయి వీరి రచనలో.

ఈ రచనలు అచ్చగుచున్నట్లు తెలుసుకొని సంతోషమైనది. భగవదనుగ్రహంతో ఈ రచనలు చదివి అనుష్ఠించిన వారందరికీ, అన్ని విధాల, శాంతి సౌభాగ్యాలు గలుగు గాక ! గ్రంథ రచన కర్తయగు శ్రీ గట్టు నారాయణ గురూజీ గారి ఆశయము నెరవేరు గాక !

దైవ కృపతో వారు ఇంకా ఎన్నో నూతన రచనలు చేయుదురు గాక !

హరిః ఓం తత్ సత్ !

విద్యాప్రకాశానంద

స్వామి తేజోమయానంద

ॐ

తేది : 15 సెప్టెంబర్ 2018

సందేశము

నిరంతరాధ్యయనము, విస్తృతమైన పరిశోధనలు మరియు అకుంఠిత దీక్షా, దక్షతలకు ప్రతిఫలముగా రూపొందిన ఈ **'సమగ్ర భగవద్గీత'**ను, బృహద్గ్రంథముగా నిర్మించిన శ్రీ నారాయణకు హార్థికాభినందనలు.

శ్రీ మద్భగవద్గీతా పండితులు, పామరులు, రాజులు, గృహస్తులు, సాధుసంతులు, నిర్వాహకులు, కర్మచారులు, అధికారులు, వారి సాహాయ్యకులు, వక్తలు, మునులు మొదలగు ఈ జగతిలోని సర్వజనావళిలో సృజనాచాతురిని, ప్రేరణను ఉద్దీపింపజేసిన ఒక సజీవ గీతము.


గొప్ప మేధావి మరియు బహువిషయ పరిజ్ఞానియైన శ్రీ నారాయణ గురూజీ, గీత ప్రచారమునే తన జీవిత పరమావధిగా ఎంచుకోవటం మాకెంతో ముదావహం. వీరు ఎన్నెన్నో సనాతన గ్రంథాలను శోధించి, వానిలో దాగియున్న రహస్యాలను వెలికితీసి, ఈ గ్రంథము ద్వారా వాటికి ప్రాచుర్యమును కల్పించుటయే గాక, ఈ రచనను ఆంగ్ల, తెలుగు పద్య రూపములో అందించుచున్నారు.

గురువులకే గురువుగా శ్లాఘింపబడిన పూజ్య గురుదేవులు స్వామీ చిన్మయానంద వంటి ఎందరో సాదుసంతుల ఆశీర్వాద బలముతో, తన జీవితమును సార్థకము చేసికొన్న శ్రీ నారాయణను అభినందిస్తున్నాను.

దేవుని కృపతో ఈ నిస్వార్థమైన, దివ్యమైన పరిశ్రమము వల్ల ఎందరో వ్యక్తులకు, సంస్థలకు, వ్యవస్థలకు మేలు చేకూరాలని కోరుకుంటున్నాను.

ప్రేమతో ఓం

తేజోమయానంద



O. P. Kohli
Governor of Gujarat



Raj Bhavan
Gandhinagar. - 382 020.

29 AUG 2018

Message

I am indeed very happy to know that Shri Gurunarayanji researched on the Bhagavad Gita and he is publishing "Sri Samagra Bhagavad Gita" with more depth and details.

I am informed that the Late Acharyashri Charantirthji Maharaj, father of Acharyashri Ghanshyamji Maharaj, who was the veteran scholar of Sanskrit, had researched on the Bhagavad Gita and found out 45 shlokas which were missed out earlier. He had published the Gondal Bhagavad Gita with 745 shlokas.

It is heartening to note that Pandit Shri Gurunarayanji further researched on the Gita and recovered two more verses related to MAA DURGA and MAHADEVI which are included in the "Sri Samagra Bhagavat Gita" being published by him. I am sure the publication of "Sri Samagra Bhagavat Gita" will be a precious gift to scholars and devotees both.

I congratulate Pandit Shri Gurunarayanji and Shri Bhuvneshwari Pith, Gondal, for their great efforts.

O.P. Kohli

(O.P. Kohli)

కాలాతీత బృహత్కార్యము

శ్రీ నారాయణ గురూజీ గారి మరియొక అద్భుతమైన, జ్ఞానదాయకమైన రచన.

"Sri Samagra Bhagavad Gita" ను ప్రచురించే అవకాశం అహ్మదాబాద్ మేనేజ్‌మెంటు అసోసియేషన్‌కు లభించటం మాకు హర్షదాయకము మరియు గర్వకారణముగా ఉన్నది.

ఇది ఇతఃపూర్వము విదితమైన, అవిదితమైన మరియు బహుళముగా చర్చనీయాస్పదమైన విషయాలను కూర్చి, పేర్చిన అద్భుతమైన రచన. శ్రీ గురూజీ గారి ఇతర రచనలన్నీ సర్వదా విజ్ఞానదాయకములుగా మరియు ఆత్మ శోధకములుగా ప్రసిద్ధిములైయున్నవి. వీరి ప్రస్తుత రచన **"శ్రీ సమగ్ర భగవద్గీత"** కూడా, **"శ్రీమద్భగవద్గీత"**కు పరిపూర్ణతను చేకూర్చవలెననే వారి నిరంతర దీక్షకూ, ఉత్సాహానికి దర్పణముగా నిలిచి యున్నది.

వ్యాస మహర్షి కృతమైన యథార్థమైన శ్రీమద్భగవద్గీతలోని పలు శ్లోకాలలో నిక్షిప్తమైయున్న రహస్యాలను, వీరు అత్యంత జాగరూకతతోనూ, శ్రద్ధతోనూ ఛేదింపగలిగినారు. బహుకాలముగా, వివాదాంశములుగా, చర్చనీయాంశములుగా మిగిలిపోయిన పలు జటిలమైన సందేహాలను, గురూజీ గారు తమ విస్తారమైన, గంభీరమైన, నిరంతర అధ్యయన, పరిశోధనల ద్వారా సమకూరిన, స్పష్ఠమైన పరిజ్ఞానముతో పరిష్కరింప గలిగినారు.

శ్రీ గురూజీ గారు తమ రచనకు ఆరంభముగా చెప్పిన ఉపోద్ఘాతములో, తమకు లభ్యమైన శ్రీమద్భగవద్గీత యొక్క పలు ప్రతులలోని పాఠభేదములనూ మరియు వాటి పూర్వము తత్కారణముగా సంకల్పించిన ఉద్గ్రంథ రచనకు గల కారణాలను కూలంకషముగా చర్చించినారు.

పాఠకుల అవగాహనలకూ, ఆమోదాలకు, వారివారి విచక్షణలకూ, దృక్పథాలకూ, ధృడ విశ్వాసాలకూ, అనుకూలముగా వారు ఈ గ్రంథములో కూర్చిన సంతులనాత్మకమైన పట్టికలతో, భగవద్గీతలోని శ్లోకాలను విస్పష్ఠమైన, సార్వజనీయమైన, పరిపూర్ణమైన ప్రతిరూపాలను చిత్రించినారు. ఈ విధముగా వీరు దీనిని, ఒక పరిశోదన గ్రంథమువలెనె కాక, ఒక అసాధారణ గ్రంథముగా కూడా సమర్పించుచున్నారు. వీరి రచనలోని అతి సుకరమైన, మృదువైన భాషావిన్యాసము, కవితాశైలి పాఠకులలో అభిరుచిని, ఆసక్తిని కలిగించే విధముగా ఉన్నవి.

శ్రీమద్భగవద్గీతలో ఇంతవరకు వెలుగుచూడక, గూఢముగా ఉన్న పలు శ్లోకాలను వెలికి తీసి, శోధించి, శుద్ధీకరించి, ఈ "శ్రీ సమగ్ర భగవద్గీత"ను, ఒక సాధికార గ్రంథముగా నిర్మించుటకు, వారు సల్పిన కృషి అద్భుతమైనది.

ఈ సమగ్ర భగవద్గీత సాధారణముగా లభించే ప్రతులలోని 700 శ్లోకాలకు అదనముగా, ఇప్పటి వరకు వెలుగు చూడని 45 అదనపు శ్లోకాలను కూడా చేర్చుకొని, ఒక సార్వకాలీనమైన, సమగ్రమైన, సాధికారమైన బృహద్గ్రంథముగా రూపొంది, పాఠకులకే కాక, పరిశోధకులకు సైతము సహాయ్యకారిగా, ప్రయోజనకారిగా నిలిచియున్నది.

రాజీవ్ మెహతా
అధ్యక్షులు, అహ్మదాబాద్
మేనేజ్‌మెంట్ అసోసియేషన్

శ్రీ సమగ్ర భగవద్గీత

శ్రేష్ఠతరమైన మరియు పరిపూర్ణమైన గ్రంథరాజము

ఇది కేవలమొక గ్రంథ రచనయో, సంకలనమో కాదు. ఇది శ్రీ నారాయణ గురూజీ గారి కఠోరమైన తపస్సు వలన చేకూరిన ఒక అమృత భాండము.

నేటి యువత శ్రీ నారాయణ గురూజీ గారి జీవనశైలిని, వారి ఆశయాదర్శాలను అనుసరించటం ఎంతో అవసరము.

శ్రీమద్భగవద్గీత ఒక జ్ఞానసాగరము. ఇది యువతకూ, వయోవృద్ధులకూ, అక్షరాస్యులకూ, నిరక్షరాస్యులకూ, నాగరికులకూ, గ్రామీణులకూ అందరికీ లాభకరమైన గ్రంథరాజము.

ఈ **"సమగ్ర భగవద్గీత"** యను ఉద్గ్రంథము **"శ్రీ మద్భగవద్గీత"**కు సంపూర్ణ రూపము.

తమ మహత్తరమైన పరిశ్రమముతో ఈ అద్భుత గ్రంథమును కూర్చిన శ్రీ నారాయణ గురూజీ గారికి నా ప్రణామములు.

వైద్య సంజీవ ఓజా
కులపతి, గుజరాత్.
ఆయుర్వేద విశ్వవిద్యాలయము.

డా॥ వైద్య సంజీవభాయ్ ఓజా గారు ప్రస్తుతము జాంనగర్‌లోని ఆయుర్వేద విశ్వవిద్యాలయానికి కులపతిగా ఉన్నారు. వీరు సనాతనమైన శాస్త్రము మరియు కళయునైన ఆయుర్వేదము యొక్క పరిశోధనము, అభివృద్ధి మరియు ఉపయోగము మొదలగు విషయములలో విశేష యోగదానము చేసినారు.

వీరు విశ్వవిద్యాలయము యొక్క పరిపాలన, బోధనా విధానములకూ మరియు గుజరాత్ రాష్ట్రములోని అన్ని ఆయుర్వేద కళాశాలలలో పరీక్షల నిర్వహణకూ బాధ్యత వహించుచున్నారు.

వీరు సంస్కృత భాష యందు మంచి ప్రవేశము గలిగినవారు. వీరు ఆయుర్వేద శాస్త్రము యొక్క సనాతన, అధునాతన గ్రంథాలలోనూ, భగవద్గీతా మరియు సంస్కృత సాహిత్యములలోనూ, లోతుగా అధ్యయనము చేసినవారు.

ఒక అద్భుత ప్రక్రియ

శ్రీ గురూజీ గారు తమ పాఠకులకు అందిస్తున్న ఒకమహా గ్రంథ రచనకు ఆముఖాలు సమీక్షలు వ్రాయటం అంత తేలికైన విషయం కాదు. కాబట్టి భయంతోనే, కొన్ని మాటలు వ్రాయటానికి సాహసిస్తున్నాను. శ్రీ గురూజీ గారు ఎంతో పరిశోధించి వ్రాసిన ఈ **"శ్రీ సమగ్ర భగవద్గీత"** మహా కావ్యానికి, ఆముఖము వ్రాయటానికి నేను ఎంత మాత్రమూ సమర్థుణ్ణి కాననే నా అభిప్రాయము. ఐనప్పటికీ, శ్రీ గురూజీ గారి మాటను కాదనలేకపోతున్నాను.

శ్రీ నారాయణ గురూజీ గారి ఈ మహాకావ్యాన్ని సమీక్షించిన శ్రీ సురేశ్ పండిత్ గారి అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. శ్రీమద్భగవద్గీతాపైన ఉన్న ఎన్నెన్నో ప్రచురణలు, వ్రాతప్రతులు, ప్రయాసతో సేకరించి, వాటిని అధ్యయనం చేసి, వాటిలోని పాఠభేదాలను గుర్తించి, విశ్లేషించి, ఈ మహాగ్రంథ రచనకు పూనుకున్నారు. వీరి ఈ రచన ఏ స్నాతకోత్తర పరిశోధనా గ్రంథానికి తీసిపోదని చెప్పగలను.

శ్రీ సురేశ్ పండిత్ గారు ఈ గ్రంథంలోని ప్రతి అధ్యాయాన్ని క్షుణ్ణంగా సమీక్షించినారు. ఈ గ్రంథం పరిశోధన విద్యార్థులకు మార్గదర్శిగా ఉపయోగపడగలదు. అలాగే పండితులకు గూడా ఇది ఎంతో ఉపయుక్తము కాగలదు. ఈ గ్రంథం, శ్రీమద్భగవద్గీతపై గల సమస్త సాహిత్యానికి తోడుగా నిలుస్తుంది.

శ్రీ గురూజీ గారు శ్రీమద్భగవద్గీతను పలు దృక్కోణాలలో పరామర్శించి, విశ్లేషించి, ఇది భారతీయ తత్త్వాన్ని ప్రతిబింబించే ఒక మహాకావ్యమని నిరూపించినారు. శ్రీ నారాయణ గురూజీ గారు, తమ 77 ఏండ్ల వయస్సులో కూడా, ఎంతో శ్రమకోర్చి, యావద్దేశములోనే కాక, ప్రపంచంలోని పలు మూలలలో వెలువడిన శ్రీమద్భగవద్గీతా ప్రతులను సంగ్రహం చేసి, కూలంకుషంగా అధ్యయనం చేసి, వాటి యొక్క పాఠభేదాలను గుర్తించి, వాటిని చక్కగా విశ్లేషించి, వాటి సారాంశాలను ఈ గ్రంథము ద్వారా మనకు అందించుచున్నారు. వీరి ఈ పరిశ్రమము, ఈనాటి యువ పరిశోధకులకు ప్రేరణ ఇస్తుందని నమ్ముతున్నాను.

శ్రీ గురూజీ గారు ఈ గ్రంథము ద్వారా, శ్రీమద్భగవద్గీతపై గల వేర్వేరు పాఠాలను మనకు అందించడమేగాక, శ్రీమద్భగవద్గీతాలోని 700 ప్రామాణిక శ్లోకాలపై, శ్రీ శంకర భగవత్పాదుల వారి భాష్యాలను, ఇతర ప్రతులలోని వ్యాఖ్యానాలతో సామ్యము చేసి చూపటం అమోఘం. వివిధ ప్రతులలోని పాఠభేదాలను గుర్తించి, వాటిని ఉపనిషత్తులతోనూ, బ్రహ్మసూత్రాలతోనూ, భారతీయ తత్త్వశాస్త్రంలోని సనాతన సాంప్రదాయాలతోనూ, సాంఖ్య, పూర్వమీమాంసా, యోగ, వైశేషిక, న్యాయ, వేదాంతాలతో అనుసంధానించి చూపటం, ఒక అద్భుత ప్రయోగమే. ఈ విశ్లేషణ ద్వారా గురూజీగారు భారతీయ తత్త్వంలోని అన్ని సాంప్రదాయాలకు, శ్రీమద్భగవద్గీత ఒక చక్కని ఉదాహరణంగా నిలుస్తుందని నిరూపించినారు. అలాగే దీనిని కొంతవరకు మనుస్మృతితో అనుసంధానించి చూపినారు. శ్రీ నారాయణ గురూజీ గారి అన్ని రచనలనూ, వాటి ప్రాథమిక దశ నుండియే చదివియున్నాను. ఐతే అన్ని రచనలకన్నా ఈ **"శ్రీ సమగ్ర భగవద్గీత"** ఒక అద్భుత ప్రక్రియయని ఘంటాపథంగా చెప్పగలను.

వడోదరా
ఆగష్టు 20, 2018

ఎల్. రాజగోపాలన్

శ్రీ ఎల్. రాజగోపాలన్ గారు ఆంగ్ల భాషలో గొప్ప విద్వాంసులేగాక వైదిక సాంస్కృతిక పూర్వరంగం కలిగియున్నారు. వీరు **"ఇండియన్ పెట్రో కెమికల్స్ కార్పోరేషన్ లిమిటెడ్"**లో నిర్వాహక సంచాలకులుగా పనిచేసియున్నారు. ప్రస్తుతం వీరు పలు కంపనీల బోర్డులలో సభ్యులుగానూ, పలు వ్యవస్థలకు సలహాదారులుగాను పనిచేస్తున్నారు.

బహుళ ప్రమాణికాలలో పరమ శ్రేష్ఠము

శ్రీ నారాయణ గురూజీ గారి రచనలలో ప్రతీదీ, ఒక విదిత, స్వల్పవిదిత, విదితనీయ నుండి అవిదిత మార్గాలలో చేసే ప్రయాణము వంటిది. గత రచనలన్నిటితో పోల్చి చూస్తే సముచితమైన పేరు గల **"శ్రీ సమగ్ర భగవద్గీత"** ఒక అసాధారణమైన, సుదీర్ఘమైన ప్రయాణమని చెప్పవచ్చును. వీరి మొదటి లక్ష్యం, ఇప్పటి వరకూ కనుమరుగై యున్న 45 శ్లోకాల అన్వేషణ మాత్రమే. అంతిమంగా అది 56 శ్లోకముల దర్శనముగా తేలినది. ఈ దర్శనమే బహుళ ప్రమాణాలతో పరమ శ్రేష్ఠమైన గ్రంథంగా అవతరించింది.

ఈ రచన పాఠకులను సంస్కృత, ఆంగ్ల, ఆంధ్ర, పారశీకాది భాషలలోనూ, సంక్షిప్త-ప్రామాణిక, సుదీర్ఘ రూపాలలోనూ, వివిధ పాఠాలలోనూ వెలసిన శ్రీమద్భగవద్గీత సాహిత్యంలోకి తోడ్కొనిపోతుంది. వివిధ ప్రతుల యొక్క మూల గ్రంథాల శోధనలో భాగమైన పలు సంఘటనలు, వ్యక్తులు, చక్కని కథనములకు మూలముగా మారినవి.

ప్రస్తుత యుగంలో శ్రీ నారాయణ గురూజీ గారు శ్రీకృష్ణ భగవానుని అపరావతారమే, నేనూ, మీరూ, మనమందరం అర్జునావతారులమే అవుతాము. ఈ మహాభారత సంగ్రామం ఎప్పటికీ, ఎన్నటికీ అంతం కానిది. మంచీ చెడుల నడుమ, సంపన్నుల పేదల నడుమ, పీడితులు పీడకుల నడుమ, ఉత్తముల అనుక్తముల నడుమ నిరంతరంగా ఈ బాహ్యగత పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. అలాగే అంతర్గత పోరాటాలు కష్టజీవులూ - సోమరులూ, ధైర్యశాలురు-భీరువులూ, బాధ్యతాయుతులూ-తెంపరులూ, నిరంతర జిజ్ఞాసువులూ-కుహనా సర్వజ్ఞులూ ఇలాంటి భిన్న వర్గాల మధ్య నిరంతరం కొనసాగేవి. మన జీవనయానంలో ఎదురయ్యే అనేక సందేహాలు, సంశయాలు, భయాలు, ఆందోళనలు, ఆతురతలు, ఆర్తుల వంటి ఘటనలను దూరం చేయటానికీ, అలాగే మనలను విభవము, విజయము, నైపుణ్యము, కీర్తి వంటి దివ్యమార్గాలలో నడిపించడానికి శ్రీ నారాయణ గురూజీ గారు, మన జీవన యానంలో ప్రవేశిస్తారు.

మీరు కూడా పాఠకులుగా ఈ సుదీర్ఘ ప్రయాణంలో పాల్గొనండి. మీకు శ్రీ నారాయణ గురూజీ గారి మార్గదర్శక హస్తం ఆసరాగా లభిస్తుంది. స్వయముగా గురువులే అయిన మన శ్రీ నారాయణ గురూజీ గారు, తన ప్రసంగాలను తనకు గీతా జ్ఞానాన్ని ప్రసాదించిన వ్యాసభగవానులనూ, గురువులు శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములనూ, ఆచార్య శ్రీ చరణ్ తీర్థ మహరాజ్ వారినీ స్మరించి, వారికి నమస్కరించి, ఆరంభిస్తారు.

శ్రీ నారాయణ గురూజీ గారు తమకు ప్రాప్తించిన అధ్యాత్మిక శక్తి మరియు సంస్కృత శ్లోకాలను, ఆంగ్లంలో, తెలుగులో సహజ కవితలుగా అనువదించగల ప్రజ్ఞ, ఈ రెండూ శ్రీమద్భగవద్గీతా ప్రసాదితములేయని నమ్ముతారు. వారి ఈ నైపుణ్యం, వారి ఈ గ్రంథంలోని 18 అధ్యాయాలలోనూ మరియు 18 పట్టికలలోనూ, స్పష్టంగా కానవస్తుంది.

ఈ గ్రంథంలోని **మొదటి అధ్యాయము** కేవలగమ్యుడైన పరమాత్మను చేరుటకు గల ఉపనిషత్‌లు, బ్రహ్మసూత్రాలు, శ్రీమద్భగవద్గీతా అను మూడు మార్గాలను వివరిస్తుంది.

రెండవ అధ్యాయములో నారాయణ గురూజీ గారు మహాభారతములోని ఎనిమిది మణులలో ఒకటైన శ్రీమద్భగవద్గీతను వ్యాఖ్యానించినారు. మహాభారతేతిహాసమే ఒక భువనమైతే, గీత దాని ఆత్మయని నారాయణ గురూజీ గారి అభిప్రాయము. ఈ అధ్యాయము మహాభారతములోని వివిధ పర్వాలలో చెప్పిన చరిత్రను వివరిస్తుంది. శ్రీ నారాయణ గురూజీ గారి ఇంజనీరింగు, మరియు మేనేజ్‌మెంటు శాస్త్రాల నైపుణ్యమంతా విషయవస్తు

సంగ్రహము, అధ్యయనము మరియు కథనాలతో ప్రతిబింబిస్తుంది.

మూడవ అధ్యాయము శ్రీమద్భగవద్గీత యొక్క సంస్కృత మూలంలోని శ్లోకాలను ఊటంకించి, వాటిని యథాతథంగా ఆంగ్లంలో (తెలుగులో) పద్య కవితలుగా అనువదించినారు. వారు గీతాధ్యాయముల చివరన చెప్పిన సంగ్రహ పాఠం మరల మరల చదువదగినది.

నాల్గవ అధ్యాయము గతంలో అదృశ్యమైపోయిన 45 శ్లోకాల అన్వేషణతో మొదలౌతుంది. గోండాల్ శ్రీమద్భగవద్గీత-1లో 20 శ్లోకాలు (పుటలు 187-1829) లభించినవి. అదే విధంగా సుమారు క్రీ.శ. 1600 ప్రాంతములో అక్బర్ చక్రవర్తి, ఆదేశంతో ఆస్థానకవియైన అబుల్ ఫజిల్ గారు శ్రీమద్భగవద్గీతాను పారశీక భాషలో దాదాపు 1400ల (1358) ద్విపదలుగా అనువదించినారని తెలయవచ్చుచున్నది.

ఐదవ అధ్యాయము పారశీకానువాదంలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలను సంక్షేపంగా వివరిస్తుంది. ఈ అధ్యాయం వివిధ ప్రాంతాలలోనూ తరువాతి కాలలలోనూ తలచూపిన వివాదాస్పదాంశాలను వివరిస్తుంది. పారశీక శ్రీమద్భగవద్గీతకు, గురూజీ గారి కవితల రూపంలో ఆంగ్లానువాదం నుండి తెలుగు అనువాదము మరియు వాటి అనుబంధ రేఖాచిత్రాలు అద్భుతంగా ఉన్నవి. శ్రీమద్భగవద్గీతాలోని 700 శ్లోకాలకు గాను, వాటి పారశీకానువాదంలో వెరసి 1358 ద్విపదలు ఉన్నట్లు తెలియవచ్చుచున్నది. అక్బర్ చక్రవర్తి కాలం నుండి (సుమారు 1600 క్రీ.శ.) దేశ విభజనకు పూర్వం అనగా 1941 మధ్యకాలంలో, హిందూ-ముసల్మానుల మధ్య మతసామరస్యమూ, పరస్పర సహాయ సహకారాలు, స్నేహ భావాలు వెలసియుండెనని ఈ అధ్యాయపు పీఠిక మరియు పరిచయ వాక్యాల వల్ల తెలియవస్తున్నది. క్రీ.శ. 1609లో వెలువడిన భోజపత్రి శ్రీమద్భగవద్గీతలో 745 శ్లోకాలు ఉండినట్టూ, అలాగే భోజపత్రి మూలానికి ఆధారంగా 1939లో ప్రచురితమైన గోండాల్ శ్రీమద్భగవద్గీత-2 లో 756 శ్లోకాలు ఉండినట్టూ తెలియవస్తున్నది.

ఆరవ అధ్యాయములోని ఆకర్షణీయాంశం శ్రీ నారాయణ గురూజీ గారి ఆత్మకథ. వారి బౌద్ధిక, ఆధ్యాత్మిక జీవనయానము. అది పవిత్రక్షేత్రమైన మంథని గ్రామం నుండి, విశాల ప్రపంచంలోకి అనగా ఐక్యరాజ్యసమితి వరకు. వీరి జీవితయానంలోని అత్యంత ప్రధానమైన మలుపు శ్రీమద్భగవద్గీత. 'శ్రీమద్భగవద్గీతా' సహజంగానే వీరి జీవితంలో ప్రధాన భాగమైపోయి, వీరి ద్వారానే, అది మనందరికీ లభిస్తున్నది.

ఏడవ అధ్యాయములో భోజపత్రి శ్రీమద్భగవద్గీత యొక్క వ్రాత ప్రతుల ఛాయా చిత్రాలు, ఒక్కొక్క రేకునీ, మొత్తంగా 20 రేకుల్లో చేర్చబడినవి. యావత్ భారతదేశం, ప్రత్యేకంగా మన భారతజాతి, ఇటువంటి మహత్తరమైన గ్రంథాన్ని నిర్మించి ఇచ్చినందులకు, శ్రీ నారాయణ గురూజీ గారికి సర్వదా ఋణపడియున్నాము.

ఎనిమిదవ అధ్యాయము 700 'శ్రీమద్భగవద్గీత' ప్రామాణిక శ్లోకాలకు అదనంగా లభించిన శ్లోకాలపై వ్యాఖ్యానిస్తున్నది. ఈ అదనపు శ్లోకాల కోసం జరిపిన పరిశోధనలూ మరియు వాటి సునిశితమైన ప్రస్తుతి విధానం, ఏ పరిశోధనార్థియైనా గర్వింపదగినది.

తొమ్మిదవ అధ్యాయములో భోజపత్రి గీతలోని 756 శ్లోకాలల పాఠభేదములతో సహా మరియు వాటికి శ్రీ నారాయణ గురూజీ గారు కూర్చిన ఆంగ్ల, (తెలుగు) సహజ కవితా రూపాలు పొందుపర్చబడినవి.

పదవ అధ్యాయములో శ్రీ నారాయణ గురూజీ గారి ఇంజనీరింగ్ నైపుణ్యము కానవస్తున్నది. దీనిలో వీరు భోజపత్రి శ్రీమద్భగవద్గీత యొక్క సంవిధానమును, శిల్పమును మరియు చైతన్యమును చక్కగా విశ్లేషించినారు.

పదకొండవ అధ్యాయము అదనముగా లభించిన శ్లోకాల మూలస్థానాలను వివరిస్తున్నది. అదనముగా

లభించిన 56 శ్లోకాలలో, 32 శ్లోకాలు ఉపనిషత్తుల నుండి లభించినవి.

పన్నెండవ అధ్యాయము "గోండాల్ భోజపత్రి శ్రీమద్భగవద్గీత"ను తెలుగు అనువాదరూపమైన ప్రాచీన భగవద్గీత మరియు ఎక్కిరాల వేదవ్యాస్ గారి ఆంగ్లానువాదమైన ప్రాచీన శ్రీమద్భగవద్గీతలతో పాటు, 700లకు మించిన శ్లోకాలు గల ఇతర ప్రతులను సమగ్రంగా వివరిస్తున్నది.

పదమూడవ అధ్యాయము వాస్తవ భోజపత్రి శ్రీమద్భగవద్గీత యొక్క ఆద్యంత సమీక్ష, నూతనావిష్కారాలు, ఇంతవరకు చూడని **"దుర్గాదేవి స్తుతి"** తాలుకు **"రెండు శ్లోకాలు"** మొదలగునవి వివరిస్తుంది. మహాభారతంలోని శ్లోకాల పునరుక్తంతో పాటు, శ్రీ నారాయణ గురూజీ గారు సమగ్రంగా పరిశోధించి, వాటి వాస్తవికతను ఈ అధ్యాయములో నిరూపించినారు.

పద్నాల్గొవ అధ్యాయము, భోజపత్రి శ్రీమద్భగవద్గీతలో కానవచ్చిన **"దుర్గాదేవి స్తుతి"**తోపాటు, ఇతర అదనపు శ్లోకాల వాస్తవికత, మహాభారత కావ్యానికి గల వివిధ పాఠాలు, షడ్దర్శనాలు, ఉపనిషత్‌లు, బ్రహ్మసూత్రాలు, వీటిలో శ్రీమద్భగవద్గీతను ప్రతిబింబించిన అంశాలు, సాంఖ్య, యోగ, న్యాయ, వైశేషిక, మీమాంసా, వేదాంతాల సారాంశాలు – వీటిలో శ్రీమద్భగవద్గీత ప్రస్తావన వివరిస్తుంది.

పదిహేనోవ అధ్యాయము, వివిధ అధ్యాయాల సమదర్శనం, ప్రతి అధ్యాయంలోనూ కానవచ్చిన అదనపు శ్లోకాలు, వాటికి శ్రీ నారాయణ గురూజీ గారి ఆంగ్ల కవితానువాదం.

పదహారొవ అధ్యాయములో సమగ్ర **"శ్రీమద్భగవద్గీత"** – మహాభారతాంతర్గతమైన భోజపత్రి ఆధారితమైన 745 శ్లోకాలు మరియు వాటికి శ్రీ నారాయణ గురూజీ గారి ఆంగ్ల సహజ కవితానువాదాలు.

పదిహేడవ అధ్యాయములో 700ల కన్న తక్కువ శ్లోకాలు గల శ్రీమద్భగవద్గీతల వివిధ పాఠాలు– వాటి సమగ్ర సమీక్షణం.

పద్దేనిమిదవ అధ్యాయము – "శ్రీమద్భగవద్గీత", దాని సంపూర్ణ రూపము, దీనిలో మహాదేవిని ప్రస్తావించిన రెండు అదనపు శ్లోకాలు, వాటి సందర్భము, మహాభారతంలో వీటి ప్రస్తావన మరియు నారాయణ వాక్యంతో పరిసమాప్తమగుట, "శ్రీమద్భగవద్గీత" యొక్క మాహాత్మ్యము ఇత్యాదుల వర్ణనలు దర్శనమిస్తాయి.

శ్రీ నారాయణ గురూజీ గారి అవిశ్రాంత పరిశ్రమ మరియు సుదీర్ఘమైన తపస్సుకు ఫలముగా మనకు ఈ సృజనాత్మకమైన, సమగ్రమైన, పరిపూర్ణమైన **"శ్రీ సమగ్ర భగవద్గీత"** లభ్యమగుచున్నది.

సురేశ్ పండిత్

శ్రీ సురేశ్ పండిత్ గారు, నాయకత్వము మరియు నిర్వహణాభివృద్ధి రంగాలలో సలహాదారులుగానూ గురువు గారు సుప్రసిద్ధులు. వీరు పలువురు వ్యక్తులకు మరియు వ్యవస్థలకు ప్రగతి, అభివృద్ధి మరియు వికాసము మొదలగు విషయములలో యోగదానము చేసినారు. వీరు ఉత్పాదకతల ఎదుగుదల విషయంలో ద్రష్టగా, శిక్షకుడుగా ప్రసిద్ధులు. వీరి జీవనశైలి శ్రీ గాంధీజీ, బాలగంగాధర తిలక్ మరియు పీటర్ డ్రక్కర్‌ల సుగుణాల సమ్మేళనాలకు చక్కని ఉదాహరణము.

నారాయణేన స్వయమ్

శ్రీమద్భగవద్గీత పై మహాభారత ప్రక్రియ

అదొక ఆగష్టు నెలలోని సుప్రకాశ సుప్రభాత సమయము. శ్రీ నారాయణ గురూజీ గారు మా ఇంటికి 22 ఆగష్టు 2018 నాడు వేంచేసినారు. వారి రాక వల్ల ఆ ఉదయం సప్రకాశకమైనది. వారు **"శ్రీ సమగ్ర భగవద్గీత"** పైన సుదీర్ఘంగా ప్రసంగించినారు. శ్రీమద్భగవద్గీత పైన వారు చేసిన ప్రసంగం ఒక శ్రావ్యమైన గీతము వలె వినిపించింది. వారు సదా శ్రీమద్భగవద్గీతలోనే జీవించువారైనందున, శ్రీకృష్ణుని హృదయము ఎఱిగినవారైనారు. మేము సుమారు నాలుగు గంటల సమయము గడిపినాము. అది శ్రీమద్భగవద్గీతపై జరిపిన చర్చావేదికవలె అనిపించినా – అది శ్రీ నారాయణ గురూజీ గారితో జరిపిన మానసిక ప్రయాణం వలె అయినది. అది ఒక జ్ఞాన యజ్ఞం. ఒక స్థాయిలో అది నారాయణ గురూజీ గారి ప్రసంగంగా కొనసాగినా, ఇంకొక స్థాయిలో అది వ్యాసమహర్షి ప్రసంగము వలె వినిపించింది. అక్కడ ప్రతిక్షణం శ్రీకృష్ణ భగవానుని ప్రేమామృతంతోనూ, వ్యాస భగవానుని పాండితీ వైభవంతోనూ నిండినట్లు అనిపించింది. శ్రీ నారాయణ గురూజీ గారు తిరిగి వెళ్ళిన పిదప నానోటి నుండి యథాలాపంగా ఈ శ్లోకం వెలువడినది.

శ్లో॥ పార్థాయ ప్రతిబోధితాం భగవతాం నారాయణేన స్వయమ్ ।
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతమ్ ॥

ఇక్కడ **"నారాయణేన స్వయమ్"** అనువాక్యము యథార్థమైనది. శ్రీ నారాయణ గురూజీ వారు ఇక్కడ గడిపిన నాలుగు గంటల కాలంలో వారు నన్ను మహాభారతంలోకీ మరియు శ్రీమద్భగవద్గీత యొక్క వేర్వేరు పాఠాలలోకి తోడ్కొని పోయినారు. వారు నాకు ఈ జగతిలో ఎలా పయనించాలో వివరించినారు. అది శ్రీ ఆదిశంకరుల శ్రీమద్భగవద్గీత భాష్యం నుండి నారాయణుని **"శ్రీ సమగ్ర భగవద్గీత"** వరకు సాగిన మహాప్రస్థానము. ఆది ఒక నిరంతర ప్రవాహము. దానికి ఎన్నో నదులు. 720 శ్లోకాల అభినవగుప్తుని **"కాశ్మీరీ గీత"** ఒక నది. ఇంకొక నది పారశీక భాషలో ప్రవహిస్తుంది. ఇది ఆంగ్ల, తెలుగు, పారశీక తీరాలతో విదేశీ నేలపై జీవనగీతాను గానం చేస్తుంది. శ్రీ నారాయణ గురూజీ గారు, ఈ పారశీక శ్రీమద్భగవద్గీత యొక్క మూలప్రతిని తమ గ్రంథం పుటలలో చేర్చటానికి 700 శ్లోకాలను గానం చేసింది. సంపూర్ణ భోజపత్రి, గోండాల్ శ్రీమద్భగవద్గీతలో 700 శ్లోకాలు ఉన్నవి. శ్రీ నారాయణ గురూజీ గారు వేరువేరు శ్రీమద్భగవద్గీతలలోని శ్లోకాల గణాంకాలను ఇందులో వివరించినారు. అంతిమంగా శ్రీ నారాయణ గురూజీ గారు, ఈ ఒక **"శ్రీ సమగ్ర భగవద్గీత"** (నారాయణ శ్రీమద్భగవద్గీత) ఆంగ్ల, తెలుగు కవితల రూపంలో అందిస్తున్నారు. మీరు ఈ సమశ్లోకీ ఆంగ్లానువాదాన్ని అనుష్టుప్ ఛందంలో గానం చేయవచ్చును. ఇదొక అద్భుతమైన అధ్యయనం మరియు అనుభవం. శ్రీ నారాయణ గురూజీ గారు, ఒక జాగృతమైన ఆత్మయేనని నేను ఎల్లప్పుడూ భావిస్తూ ఉంటాను. వీరిని నేను ఒక గొప్ప ప్రబోధకునిగానే ఇంతవరకు ఎఱిగియున్నాను. కాని ఇప్పుడు వీరిని ఒక గొప్ప విద్వాంసునిగా మరియు గొప్ప పరిశోధకునిగా తెలిసికొన్నాను. ఈ రచన, ఇంతవరకు, ఏ పండితుడు కూడా, చేయబూనని ఒక మహాభారత ప్రక్రియ కానున్నది.

ఈ గ్రంథం భవిష్యత్తులోని పరిశోధకులకు బోధన గ్రంథం కానున్నది. ఈ మహాగ్రంథ రచనా నైపుణ్యము శ్రీ నారాయణ గురూజీ గారికి, వారి గురువుల ఆశీస్సుల బలంతోనే సాధ్యమయింది తప్ప, కేవలం వారి పాండితీ వైభవము వల్ల గల కాజాలదు.

నేను శ్రీ నారాయణ గురూజీ గారిని గత రెండు దశాబ్దాలుగా ఎఱుగుదును. మన చేతిలో ఉన్న ఈ "మహా గ్రంథం" ద్వారా, శ్రీ నారాయణ గురూజీ గారు ఒక మహాసాగరమును ఉత్తరించినారు. సముద్ర మంథనం చేసినారు. వీరి దరహాసమొక సుగంధ కుసుమము. వీరి ప్రేమానురాగములు ఒక సజీవమైన దివ్య గీతము. వీరొక మహామేధా సంపన్నులు. వీరి సాన్నిహిత్యాన్ని సంపాదించటం మనకు ఎంత అదృష్టమో, వీరి **"శ్రీ సమగ్ర భగవద్గీత"** ద్వారా మన జీవితాలను పునీతం చేసికోవటము అంతకన్నా అదృష్టమే.

పూజ్యశ్రీ నారాయణ గురూజీ ! ధన్యవాదములు. మేము గర్విస్తున్నాము. శ్రీ నారాయణ గురూజీ గారికి జయమగు గాక !

భాగ్యేశ్ ఝా (విశ్రాంత IAS)

శ్రీ భాగ్యేశ్ ఝా గారు, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వములో సేవలందించిన అత్యుత్తముడైన ఉన్నతాధికారి. వీరు వృత్తిరీత్యా ఒక పరిపాలనాధికారియే అయినా, ప్రవృత్తిరిత్యా ఒక గొప్పకవిగా మరియు ఒక గొప్పవక్తగా గుజరాత్ రాష్ట్రంలోనే గాక, దేశ-విదేశాలలో ప్రఖ్యాతులైనారు. శ్రీమద్భగవద్గీతా పైననూ, సంస్కృత భాషపైననూ వీరికిగల ప్రేమాభిమానములు సర్వ విదితములు. వీరిని bhagyesh2jyoti@gmail.com ద్వారా సంప్రదించవచ్చును.

చరిత్ర మరియు బహు విషయవస్తు సంయోగము

భగవంతుడు స్వీయ భాషలో గానం చేసిన గీతమే **"వేదము"**. ఆయన మన భాషలో చేసిన గానమే **"శ్రీమద్భగవద్గీత".**

మన భాష అనగా ఏది ?

అది సామాన్య మానవుని హృదయంలో నిరంతరం కొనసాగే అంతర్గత సంఘర్షణల ధ్వని. ఈ ధ్వని నిండా ప్రశ్నలే ప్రశ్నలు. కాని సమాధానాలు దరిదాపులలో దొరకనివి.

ఈ అతిశయించిన సంఘర్షణ, మన వేదాలలోని దేవాసుర సంగ్రామాలలోనూ మరియు మహాభారతంలోని కౌరవ-పాండవ సంగ్రామంలోనూ ప్రతిధ్వనిస్తుంది.

ఈ నిరంతరం కొనసాగే అనిశ్చలమైన ప్రశ్నలకు సమాధానాలు, వేదాంతములైన **'ఉపనిషత్'**లలో చెప్పబడి, మరల **"శ్రీమద్భగవద్గీత"**లోనూ నూతన శైలిలో పునరుక్తములైనవి. ఈ పునరుక్తం యొక్క ప్రధానోద్దేశ్యం, విషయము సమగ్రంగా ఉండి, గ్రాహకులకు సౌలభ్యం చేకూర్చటానికి మాత్రమే.

ఐతే ఇద్దరు వ్యక్తులు అనగా శ్రీకృష్ణుడు మరియు అర్జునుని మధ్య జరిగిన సంవాదమే అన్ని కాలాల్లోనూ, అన్ని అవస్థలలోనూ ఎదురయ్యే బౌద్ధికమైన సంఘర్షణలకు సమాధానం ఎలా కాగలిగింది ?

ఈ సంవాదము లీలామానుషుడైన శ్రీకృష్ణ భగవానుని వంటి ప్రబోధకుని సామర్థ్యం వలననే ఇది సాధ్యమైనది.

అర్జునుని హృదయ కుహరంలో ప్రతిధ్వనిస్తున్న ఈ మానసిక సంక్షోభానికి గల కారణము అతని అంతరంగంలో నిండియున్న మానవీయ గుణము మరియు హృదయ వైశాల్యమే తప్ప, స్వార్థ ప్రయోజనము ఎంత మాత్రము కాదని, ఆ ప్రబోధకుడు ఎఱిగియున్నాడు.

అర్జునుని ధ్వజముపై నిలిచిన శ్రీ ఆంజనేయుడు, ఎందరో ఋషులు, వ్యాస భగవానుడు, నారదముని వంటి ప్రసారకులు మరియు సంజయుని వంటి అదృష్టవంతులు కూడా తన ప్రబోధమును గ్రహించి, అనుచరించుచున్నారని ఆ భగవంతుడు ఎఱిగియున్నాడు. అందువలననే ఆ ప్రబోధకుడు, తన గీతమును దివ్యముగా మరియు శాశ్వతముగా నిలిచియుండునట్లుగానూ, భావితరముల వారికి సైతము ఉపయుక్తముగా ఉండునట్లుగానూ, అత్యంత జాగరూకతతో రూపొందించినారు.

ఈ కారణము వలననే, ఈ దివ్య గీతము ప్రాదుర్భావము నుండియే బహుళ ప్రాచుర్యమును చూరగొని, భారతీయ తత్త్వ జ్ఞాన సర్వస్వమై, ప్రస్థాన త్రయములో ప్రముఖ స్థానమున నిలిచియున్నది.

తదనంతర కాలములో అనగా 15 శతాబ్దాల తరువాత, **బుద్ధ భగవానుడు** స్వీయ బౌద్ధిక శక్తితో భారతీయ తత్త్వరంగములోకి ప్రవేశించినారు. ఇతడు తన సమకాలీన సమాజ వ్యవస్థలో వేదముల ప్రాముఖ్యమును తగ్గింపగలిగినారు. ఐననూ **"శ్రీమద్భగవద్గీత"** యొక్క ప్రాబల్యమును నిరోధింప జాలక పోయినారు.

అంతలో **"యోగవాశిష్ఠ భగవద్గీత"** రంగప్రవేశం చేసింది. త్రేతా యుగమునకు చెందిన **'శ్రీ వశిష్ఠ మహర్షి వారు'** భవిష్యత్తులో ప్రాదుర్భవింప గల **"శ్రీమద్భగవద్గీత"**ను, **"యోగవాశిష్ఠము"**ను యొక్క, **'నిర్వాణ ప్రకరణము'**లో దర్శింపజేసినారు. ఆయన, **"శ్రీమద్భగవద్గీత"**ను ఏడు అధ్యాయములుగా సంక్షేపించి, **'అసంశక్తి యోగము'**గా దానికి ప్రాధాన్యతను కలిగించినారు. ఈ గ్రంథములో **"శ్రీ వశిష్ఠ మహర్షి"** శ్రీరామునితో, తాను రాబోయే యుగములో, శ్రీకృష్ణుడు అర్జునునికి గావించబోవు ప్రబోధమును దర్శించుచున్నావనీ, ఆ ప్రబోధమే ద్వాపరములో సంభవింపనున్నదనీ తెలిపినాడు.

"శ్రీ అవధూత దత్తపీఠము-మైసూరు" వారు ప్రకటించిన నా రచన **"మూసింగ్ ఆన్ యోగ వాశిష్ఠ"** (యోగ వాశిష్ఠము పై ధ్యానము)లో **"వాశిష్ఠ గీత"** మరియు **"వ్యాస గీత"**ల సుదీర్ఘమైన, సంతులనాత్మకమైన అధ్యయనము, వివరణ చేసియున్నాను.

ఈ **'వాశిష్ఠ గీత'**లో **"శ్రీ వశిష్ఠ మహర్షి", "మూల శ్రీమద్భగవద్గీత"**లోని కనీసం ఇరువై శ్లోకాలను యథాతథముగా పునరుక్తం చేసినారు. ఈ కారణము వలననే – మన పూర్వ ఋషుల దివ్యశక్తులపై అంతగా విశ్వాసము లేని పాశ్చాత్య చరిత్రకారులు, ఈ **'యోగవాశిష్ఠ గీత'** క్రీ.శ. ఆరవ శతాబ్దకాలపు గ్రంథముగానే గుర్తించినారు.

సుమారు ఐదు శతాబ్దాల ఆనంతరం శ్రీరామానుజాచార్యుల వారునూ, మధ్వాచార్యుల వారునూ, వారి వారి మత సిద్ధాంతాలను స్థాపించినారు. వారిరువురు కూడా గీతలోని శ్లోకాల సంఖ్య పైన ఎలాంటి వివాదములను లేవనెత్తనీయలేదు.

సుమారు ఈ కాలములోనే అరేబియా పాలకులు భారత దేశములో ప్రవేశించినారు. వాళ్ళు భారతీయ సనాతన సంస్కృతీ సాంప్రదాయాలనూ, తత్త్వమునూ ధ్వంసము చేయుటకై తమ శాయశక్తులా ప్రయత్నించినారు. ఐననూ కొందరు అరబ్బీ మరియు పారశీక మేధావులు గీతాలోని మహత్తత్త్వానికి, వైభవానికి ఆకర్షితులైనారు. ఈ విధముగా **"శ్రీమద్భగవద్గీత"** అక్బర్ చక్రవర్తి కాలానికి ఖండాంతరము వ్యాప్తమయింది.

కాలక్రమములో చరిత్ర ఎన్నో మలుపులు తిరిగినది. సుమారు 18వ శతాబ్ధములో బ్రిటీష్ వారు మరియు ఇతర పాశాచత్య దేశముల వారు భారతదేశములోకి ప్రవేశించినారు. స్వాభావికముగానే ఎంతో మేధాసంపన్నమైన **"శ్రీమద్భగవద్గీత",** వీళ్ళను గూడా ఎక్కువగానే ఆకర్షించింది.

ఈ విదేశీ పాలకులు పలు రాజకీయ, చారిత్రక అవసరాలలో, భారతదేశపు సాంస్కృతిక, తాత్త్విక, అధ్యాత్మిక చరిత్రపై లోతుగా అధ్యయనం చేసినారు. ఐతే దురదృష్టవశాత్తు వారిలో కొంత నిష్పాక్షిక దృష్టి కొఱవడినది. స్థూలముగా పాశ్చాత్య దేశాలకు చెందిన భారతీయ శాస్త్రవేత్తలను మూడు రకాలుగా విభజింపవచ్చును.

1. ఉద్దేశ పూర్వకముగానే పక్షపాత ధోరణి కలిగినవారు ఉదాహరణకు **మెక్‌కాలే** వంటివారు.
2. పక్షపాత వైఖరికి తలొగ్గినవారు. ఉదాహరణకు **మాక్స్ ముల్లర్** వంటివారు.
3. భారతదేశముపైన పూర్వరంగ పరిజ్ఞానము లేకపోయిననూ స్వతంత్రముగా స్వేచ్ఛగా పరిశోధనలు చేసినవారు. ఉదాహరణకు **డబ్లువాన్** వంటివారు.

ఈ పరిశోధనల కారణంగానే **"శ్రీమద్భగవద్గీత"** పైన అధిక దృష్టి ప్రసరించింది. ఐతే అదే సమయంలో వీరి కారణంగానే **"శ్రీమద్భగవద్గీత"** పాఠములలోని వివాదాంశముగా మారి ఈ శ్లోకాల గణాంకాలు 84 నుండి 745 వరకు పలువిధాలుగా మారింది.

దేశ స్వాతంత్ర్య సంగ్రామ కాలము నాటి నుండి సుప్రసిద్ధులు శ్రీ బాలగంగాధరతిలక్ జీ మొదలగు పలువురు మేధాసంపన్నులు శ్లోకాల సంఖ్యపై గల వివాదములనూ, సంభ్రమాలను పరిష్కరించుటకై పలు ప్రయత్నములు చేసినారు. ఐననూ వారు ఈ ప్రయాసలో పూర్తిగా సఫలము కాలేకపోయినారు.

మనదేశపు సౌభాగ్యము వలన శ్రీ నారాయణ గురూజీ గారు ఈ మహత్కార్యమునకు పూనుకొని, వారి ప్రయత్నములో సఫలీకృతులైనారు. వారి సాఫల్యానికి కారణం, వారు ఈ సమస్యపైన ఇంతవరకు ఎవ్వరూ స్పర్శించని దృష్టికోణంలో తమ దృష్టిని సారించినారు. ఆ దృష్టి కోణమే బహు విషయవస్తు సంచయం.

ద్వాపరయుగపు చివరిపాదంలో అనగా శ్రీకృష్ణార్జునుల కాలంలోనే, వ్యాస భగవానులు వేదాలను 1131 శాఖలుగా విభజించి, ప్రతిశాఖకు ఒక ఉపనిషత్‌ను వేదాంతముగా జోడించినారు. ఈ విధముగా కనీసంగా 1131 ఉపనిషత్‌లు అప్పటికి ఆవిర్భవించినవి.

వీటికి అదనముగా, ఆ కాలమునాటికి, ఆరు దర్శనములు (ఆధ్యాత్మిక దృష్టి కోణములు) చక్కగా నిర్వచింపబడి స్థాపించపబడినవి.

ఆ కాలములో **"శ్రీమద్భగవద్గీత"**కు మూలాధారమైన ప్రత్యేకతకూ, దాని ప్రాచుర్యానికి ప్రభలకారణం – వ్యాస భగవానుడు జయప్రదముగా అన్ని ఉపనిషత్‌లనూ, దర్శనాలనూ, సక్రమ పద్ధతిలో సంయోగం చేసి, అన్ని విధములైన సాధకులకు, అధ్యాత్మిక చింతనాపరులకు మరియు సాధారణ జనావళికి, స్పష్టమైన దిశను చూపించగలిగి యుండటమే. ఈ కారణంగానే **"శ్రీమద్భగవద్గీత",** ఉపనిషత్‌లనూ, బ్రహ్మసూత్రాలను అధిగమించి, ప్రస్థానత్రయములో, అధ్యాత్మిక చింతనకు గల మూడు మార్గములలో గౌరవప్రదమైన స్థానమును సంపాదించుకొన్నది.

శ్రీ నారాయణ గురూజీ గారు ఈ సంయోగమునే చేతపట్టి చేసికొని, మూలగీతలోని శ్లోకాల సంఖ్యను నిర్ధారించుటకై ఒక సాధనముగా మలచుకొన్నారు.

ఈ విషయంలో శ్రీ నారాయణ గురూజీ గారు ఎప్పుడూ చారిత్రికాంశాలను నిర్లక్ష్యం చేయలేదు. ఈ వయస్సులో కూడా, దేశంలోని ఎన్నెన్నో ప్రాంతాలకు తిరిగి, అక్కడి గ్రంథాలయాల్లో లభించిన వ్రాతప్రతుల ఛాయా చిత్రాలను సేకరించి, వాటిని నిశితంగా అధ్యయనం చేసి, వాటి భిన్న పాఠాలను అప్పటికే తమ వద్ద సిద్ధముగా వున్న పరిశోధనాంశాలతో తారతమ్యం చేసి, ఈ సంయోగ క్రియ ఆధారముగా, వాటిని స్పష్టముగా-సశాస్త్రీయంగా స్వీయ నిర్వచనాలు ఇవ్వగలిగినారు.

వారు ఈ ప్రక్రియలో పరిసమాప్త దశకు చేరిన తరువాత, అన్ని పాఠ్యాంశాలను పట్టికల రూపంలోనూ, రేఖాచిత్రాల రూపంలోనూ పొందుపరిచి, పఠితులకు విస్పష్టముగా, సుకరగ్రాహ్యంగా చేసినారు. తత్ఫలితముగా, ఈ గ్రంథము కొలతకు 600 పుటల వరకు ఎదిగినది. ఈ ప్రయాస అమోఘముగానూ, అపూర్వముగానూ నిలచినది.

ఈ గ్రంథములో శ్రీ నారాయణ గురూజీ గారు ఇచ్చిన నిర్వచనాలు వివాదరహితములై యున్నందున, నేను వీటిని పట్టీకరించే ప్రయత్నం చేయుటలేదు. మన ఆచార్యత్రయము (శంకర, రామానుజ, మధ్వ) నిర్ధారించిన గణాంకములు మన ఆధునిక ఆచార్యులైన శ్రీ నారాయణ గురూజీ గారి హస్తాలలో స్థిరమై యున్నందున మన భారతీయుల మందరమూ గర్వపడాలి.

ఈ మహాయజ్ఞానికి కొంత సమాచార సంచారాన్ని సేకరించి ఇచ్చే అవకాశం లభించటం నా అదృష్టముగా భావిస్తున్నాను. శ్రీ నారాయణ గురూజీ గారి పరిశోధనల సారమైన చరిత్ర పారావారంలో పారము వరకు మునుకలు వేసి, ఇది **"శ్రీ సమగ్ర భగవద్గీత"** యొక్క పూర్తి లబ్ధిని పొందవలసినదిగా పాఠక గణాలను ఆహ్వానిస్తున్నాను.

కృష్ణం వందే జగద్గురుమ్ !

సవినయంగా నమస్సులతో...

కె.వి. కృష్ణమూర్తి

విద్యాధికారి, అవధూత దత్త పీఠము

మైసూరు.

email : kvkm49@gmail.com

ఆచార్య శ్రీ కుప్పా వేంకట కృష్ణమూర్తి గారు

ఆచార్య కుప్పా వేంకట కృష్ణమూర్తి గారు భారతీయ అధ్యాత్మిక విలువల ప్రచారకులు. వీరు వేదాలు ఉపనిషత్‌లు, పురాణేతిహాసాలు, వేద, గణిత శాస్త్రము, భారతీయ ఖగోళశాస్త్రము, లిఖిత గ్రంథాలు, భారతీయ శాస్త్ర విజ్ఞానము, అధ్యాత్మిక జ్ఞానము మొదలైనవే గాక, ఆధునిక పదార్థ విజ్ఞాన శాస్త్రము, గణిత శాస్త్రము మరియు పరిపాలన విధానము వంటి వాటిలో నిష్ణాతులు.

అచార్య కృష్ణమూర్తి గారు **'ఐ-సర్వ్'** (వేద వాఙ్మయములో శాస్త్రీయ పరిశోధనా సంస్థకు పూర్వ) అగ్రాసనాధికారిగా పనిచేసినారు. ఈ సంస్థ వేదావిజ్ఞానాన్ని ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని అనుసంధానించి, పరస్పరం సమన్వయం చేసి, పరిపూర్ణం చేసే పనులలో యోగదానము చేయుచున్నది.

ప్రస్తుతము శ్రీకృష్ణమూర్తి గారు మైసూరులోని అవధూత దత్తపీఠములో విద్యాధికారిగానూ మరియు పీఠము ప్రచురిస్తున్న భక్తిమాల మాసపత్రికకు సంపాదకులుగాను పనిచేస్తున్నారు.

వీరు పూజ్యులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వాముల వారికి అత్యంత సన్నిహితులుగా ఉండి, విద్య, అధ్యాత్మిక వికాసం, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు, యోగ మొదలగు విషయాలలో తమ యోగ దానములను అందిస్తున్నారు. పూజ్యులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వాములవారు వీరిని **"పూర్ణవిద్యానిధి"** బిరుదముతో సత్కరించినారు.

వీరు పదార్థ విజ్ఞాన శాస్త్రము, ఖగోళ శాస్త్రము, వేద గణితము మొదలగు పలు విషయ వస్తువులపై పలు గ్రంథములు రచించి, గొప్ప రచయితగా ఖ్యాతులైనారు.

వీరు పేరు మోసిన కుప్పా కుటుంబము నుండి వచ్చినవారు.

వీరి తండ్రి గారు శ్రీ కుప్పా లక్ష్మ్యవధానులు గారు. గొప్ప దార్శినికులు మరియు ఋషి. వీరు గొప్ప వేదవేత్త గానూ, శాస్త్రవేత్తగానూ ఖ్యాతులు. శ్రీ జనార్దనానంద సరస్వతిగా వీరు సంన్యాసాశ్రమమును స్వీకరించి, ఎందరెందరో విద్వాంసులకు మార్గదర్శకులుగా యుండిరి. వీరు రాష్ట్రములో వేద సభలను నిర్వహించుటకు ఒక వ్యవస్థను స్థాపించియున్నారు.

మన పఠితలకు

ఆచార్య శ్రీ ఘన్‌శ్యాంజీ మహారాజ్
శ్రీ భువనేశ్వరీ పీఠం, గోండాల్.



నేడు ప్రపంచమంతా నైతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. తన విశాదం కారణంగా కిం కర్తవ్యతా మూఢుడై, సందిగ్ధావస్థలో చిక్కుకొనిపోయిన, అర్జునుని పరిస్థితి కన్నా, మన పరిస్థితి ఏ మాత్రం మెఱుగుగా లేదు. **'చేయటమా? - మానటమా?'** అనేది అతడు ఎదుర్కొంటున్న సమస్య. ఇప్పుడు అతడు తనకు తానే శరణాగతుడై, తరుణోపాయమునకై అర్థింపగా, శ్రీకృష్ణ భగవానుడు అతనిని రక్షించుటకై వచ్చినాడు. పరమాత్ముడు అతనికి **"శ్రీమద్భగవద్గీత"** రూపంలో అధ్యాత్మిక సందేశాన్ని ప్రబోధించినాడు. ఈ **"శ్రీమద్భగవద్గీత"**యే, అన్ని కాలాలలోనూ, అన్ని కులాల, దేశాల మతాల మానవాళికి వారి జీవితాలలో దుఃఖోపశమనమును చేసి, ప్రశాంతిని చేకూర్చగల మార్గమైనది.

మహాభారతంలో నుడివినట్టుగా **"మూల శ్రీమద్భగవద్గీత"**లో వెరసి 745 శ్లోకాలు ఉన్నట్టు తెలియవచ్చుచున్నది. కాని దురదృష్టవశాన, శ్రీ ఆదిశంకరులవారి కాలము తరువాత ఈ **"శ్రీమద్భగవద్గీత"**లో 700 శ్లోకాలు మాత్రమే ప్రచారములో మిగిలియున్నవి.

అభినవగుప్తాచార్యుల వారి రచన **'గీతార్థ సంగ్రహము'** నామక కాశ్మీర పరిష్కృతపాఠమైన **"శ్రీమద్భగవద్గీత"**, క్రీ.శ. 1990లో ప్రచురింపబడినది. దీనిలో కొన్ని అదనపు శ్లోకాలు కానవచ్చినవి. అలాగే డా. ఆర్ ఓట్టో శ్రోడర్ గారు వెలికి తీసిన **'కాశ్మీర పరిష్కృత గీత ప్రతి'**లోనూ 700 లకు మించిన శ్లోకాలు వెల్లడైనవి. ఇవేకాక వివిధ సంఖ్యాకములైన శ్లోకములు గల ముద్రిత ప్రచురణలు గూడా వచ్చినవి. ఐతే వీటిలో ఏ ఒక్కటి కూడా 745 శ్లోకాలు కలిగిన పాఠము లేదు.

ప్రపంచములోని పలు చెరుగుల నుండి వివిధ అభిప్రాయాల వెల్లువ పారసాగినది. గొప్ప గొప్ప పండితులు, పత్రికా సంపాదకులు, పత్రికలేకాక, సామాన్య ప్రజానీకము సైతము **"శ్రీమద్భగవద్గీత"** పైన తమ తమ అభిప్రాయములు వెల్లడించినారు.

ఈ 745 శ్లోకాలు కలిగిన ఈ నూతన **"శ్రీ సమగ్ర భగవద్గీత"** ప్రచురణ మొదటిసారి ఎన్నెన్నో క్రొత్త పాఠములను వెలుగులోనికి తెచ్చి, సమాజానికి ఎంతో మేలు చేసినది. దీని **'సిద్ధిదాత్రి'** నామక ఆంగ్ల పీఠిక, వివిధ పాఠాలను వివరంగా విశ్లేషించి, వాటి వాస్తవికతను నిర్ధారించింది.

ఆచార్య డా. ఎఫ్.ఓ. శ్రోడర్ గారు (జర్మనీవాసులు), ఆచార్య శ్రీ గారికి 31-01-1937 తేది గల ఒక వ్యక్తి గత లేఖను వ్రాసినారు. ఈ లేఖలో వారు **"శ్రీమద్భగవద్గీత (11-41)లోని ఏకేహము కన్ననూ, ఏకవ్యమే ఎక్కువ సరైనదన్న మీ అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ ఖండికను నేను ప్రచురించిన "శ్రీమద్భగవద్గీత"లోని పట్టికలో తప్పక చేర్చియుండవలసినది."** అని వ్రాసినారు. ఈ లేఖాంశము, **'నూతన శ్రీమద్భగవద్గీత"** మరియు దానిలో చేర్చిన పాఠముల ప్రాముఖ్యతను చాటిచెప్పుచున్నది. ఈ జర్మను పండితులు ఈ లేఖలోనే ఇంకొక చోట **"అధ్యాయము 1-47లో 'రథోపస్థ'కు మీరు చెప్పిన అన్వయమును నేను అంగీకరిస్తున్నాను. ఈ అన్వయము ఒక చక్కని ఆవిష్కారమే కాగలదు."** అని వ్రాసినారు.

ప్రపంచపు నలుమూలల నుండి విదేశీయులు, గొప్ప పండితులే కాక, పలు సంస్థలు కూడా ఆచార్య

శ్రీగారి సేవలను గుర్తించినది.

అమెరికా, కాలిఫోర్నియా రాష్ట్రంలోని సాన్‌జోస్ నగరంలోని **"రోసి క్రుసియన్ బ్రదర్‌హుడ్"** అనే సంస్థ యొక్క గ్రంథాలయ శాఖ వారు వారి 05-09-1938 నాటి లేఖలో **"ఈ భగవద్గీత ప్రతిని మాకు బహూకరించిన దాతకు నా తరుపున ధన్యవాదములు తెలుపగలరని కోరుచున్నాము".**

"ఈ గ్రంథము మా పరిశోధన గ్రంథాలయానికి ఎంతో విలువైన కానుక అని భావిస్తున్నాము. ఒక మేధాసంపన్నుండు విశ్వసనీయుడైన వ్యక్తి చేత కూర్చబడినందున, ఈ గ్రంథము మా పరిశోధన కార్యక్రమానికి ఎంతో విలువ చేకూర్చగలదని ఆశిస్తున్నాము" అని వ్రాసినారు.

ఈ విధంగా **"ఆచార్య శ్రీ"** వంటి ఒక గొప్ప విద్యావేత్త చేసిన ఈ ప్రయత్నము అత్యంత ప్రశంసనీయమని నిస్సందేహంగా చెప్పవచ్చును.

మద్రాస్ ప్రచురణ **"ది హిందూ"** దినపత్రిక (ది. 15-08-1937)లో డా॥ ఆర్. నాగరాజ శర్మ గారు **"ఈ పునర్నిర్మితమైన భగవద్గీత గ్రంథము నిస్సంశయంగా ఒక అధునాతన పరిశోధన, మహాకార్యమేననియూ, యావత్ పండిత లోకం చేతనూ మరియు భారతీయ తత్త్వజ్ఞుల చేతనూ స్వాగతింపదగినదని నా విశ్వాసము"** అని వ్రాసినారు.

"అమృత్ బాజార్ పత్రిక" కలకత్తావారి (21-11-1937) సంచికలో గీతా యొక్క ఈ ప్రతి వివిధ పాఠాంతరములతో నిండియున్నది. వ్యవస్థీకరణము మరియు విషయవస్తు సాంద్రతలపైన జనులు ఎక్కువ మక్కువ చూపే ఈ తరపు పరిశోధన కాలంలో, ఈ రకమైన రచనలకు పూనుకోవడం స్వాగతింపదగిన విషయమే. ప్రస్తుతము ప్రచారములో ఉన్న **"శ్రీమద్భగవద్గీత"** ప్రచురణలలలో ఉన్నట్టి విషయక అసంపూర్ణతలను తొలగించుటయే, ఈ రచన యొక్క ప్రధానోద్ధేశ్యము అని వ్రాసినారు.

"ద ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా" బొంబాయి వారు (ది. 08-08-1937) "ప్రస్తుత కాలపు పరిశోధనాక్రమములో సాహసికులైన పరిశోధనా విద్యార్థులు శాంకరభాష్య కాలమును అధిగమించి, భిన్నములై యున్న పురాతన వ్రాత ప్రతులను సంగ్రహము చేయుటకై ప్రయత్నిస్తున్న కాలములో, బహుశః శ్రీ రాజవైద్య జీవరామ కాళీదాస్ శాస్త్రి గారు ప్రచురించిన **"సంస్కృత శ్రీమద్భగవద్గీత"** యొక్క పరిష్కృతపాఠమే మొట్టమొదటిది. ఇది వీరు సంగ్రహించిన వివిధ వ్రాత ప్రతులను అనుసరించియే ఈ రచన చేసినారు. రచయిత గారు ఈ వ్రాత ప్రతులోని దోషములనూ, లోపములనూ మరియు ఇంతవరకు మరుగున పడియున్న 45 శ్లోకాలను గురించి, తమ రచనలో సమగ్రముగా చర్చించినారు. ప్రస్తుతము ప్రచారములో ఉన్న 700 శ్లోకాల ప్రతులలో వలె గాక, **'మూల శ్రీమద్భగవద్గీత"**లో 745 శ్లోకాలు ఉండినట్టు విశ్వసిస్తున్నారు. అజ్ఞాతమైన శ్లోకాలతో పాటు పలుప్రతులలోని వివిధ పాఠబేధాలపైన రచయిత యొక్క వాదనలు దేశములో గల పలు గుర్తింపు గలిగిన పరిశోధనా సంస్థలకు అధ్యయనాంశములుగా ఉన్నవి. అని వ్రాసినారు.

"ద బాంబే క్రానికల్" అదివారపు సంచిక (ది. 11-10-1936)లో **"ప్రస్తుత రచన శ్రీమద్భగవద్గీత"పై నెలకొన్న పలు సందేహాలను, సంశయాలను పరిష్కరించుటకై చేసిన మరొక ప్రయత్నము. ఈ అద్భుత విషయ సంగ్రహము దేశవిదేశాలలోని మేధావుల దృష్టిని ఆకర్షించినది"** అని వ్రాసినారు.

"ద ఓరియంటల్ లిటరరీ డైజెస్ట్" తమ అక్టోబర్ 1937 సంచికలో ఈ రచనను చాలా ప్రశంసించింది. **"ప్రస్తుత కావ్యమును ప్రచురించినందులకు రచయిత గారి అంకిత భావాన్ని మేము ఎంతగానో ప్రశంసిస్తున్నాము. వీరు ఎంతగానో శ్రమించి, శోధించి ఆవిష్కరించిన విషయవస్తువులను విమర్శకుల, సమీక్షకుల ముందు ఉంచినారు. గీతాలోని విషయవస్తువు యొక్క స్థిరతను విమర్శకుల దృష్టికి తేవలసిన అవసరాన్ని రచయిత గుర్తించినారు"** అని వ్రాసింది.

"ద లీడర్" (అలహాబాద్) ప్రయాగరాజ్ (ది. 15-02-1938) వారు **"ఈ గ్రంథము, "శ్రీమద్భగవద్గీత"పై గల సాహిత్య సంగ్రహమునకు ఒక విలువైన అనుబంధము. దీనిలోని ఆంగ్ల భాషా విన్యాసము ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నది".** అని వ్రాసినారు.

"ద న్యూ డాన్" ఢిల్లీ (జనవరి 1938) వారు **"శ్రీమద్భగవద్గీత" యొక్క ప్రస్తుత ప్రచురణను అభిమానులు, ముఖ్యముగా పండితులు, విద్వాంసులు అందరూ చదివితీరవలసినదిగా సూచించినారు. మరుగున పడిన శ్లోకములను, పలు వ్రాతప్రతులను శ్రమతో సేకరించి, ఆవిష్కరించి జనులకు అందుబాటులోకి తెచ్చిన రచయిత గారి కృషి ప్రశంసనీయము"** అని వ్రాసినారు.

"ద రంగూన్ టైమ్స్" రంగూన్ (ది. 22-10-1937) వారు ఈ సంపాదకులవారు, అపురూపమైన మరియు పురాతనమైన వ్రాత ప్రతిని అన్వేషించి, ఆవిష్కరించి, దాని ఆధారముగా, ఈ ఆంగ్లానువాద గ్రంథమును నిర్మించినారు. వీరు ఈ పురాతన లిఖిత ప్రతిపైన **"సిద్ధిదాత్రి"** పేరుతో ఆంగ్లములో ఒక సుదీర్ఘమైన పీఠికను వ్రాసి, దానిలో వివిధ ప్రతులలోని పాఠ భేదములను చక్కగా వివరించినారు. ఈ దేవనాగరి **"శ్రీమద్భగవద్గీత"** ప్రతిని మరియు ఆంగ్లములో వ్రాసిన విస్పష్టమైన మరియు సులభగ్రాహ్యమైన వ్యాఖ్యానమును, **"శ్రీమద్భగవద్గీత"** పైన అధ్యయనము చేయు వారికినీ మరియు ఇది వరకే అధ్యయనము చేసిన వారికినీ, ఎంతయో సాహాయ్యకారి కాగలదు. మిక్కిలి ఉపజ్ఞతో సరిక్రొత్త కోణములో ఆవిష్కరించిన ఈ వ్యాఖ్యానములో అన్ని సమస్యాంశములు సమగ్రంగా చర్చింపబడి, సరిక్రొత్త మార్గాలను సూచింపదగినవిగానూ, ఆలోచనా సరళిలో సరిక్రొత్త పంథానూ చూపగలిగినవిగానూ ఉన్నవి" అని వ్రాసినారు.

విదేశీ మేధావులు సైతము ఈ రంగములో ఆచార్య శ్రీ గారు ఒనర్చిన అమూల్య యోగదానాలకు ఎంతయో సంతుష్టులైనారు.

డా॥ ఈ.జీ. కర్పాని (ఇటలీ) గారు వారి (ది.04-09-1938)నాటి లేఖలో నేను మీ అమోఘమైన రచనను అత్యంత శ్రద్ధాసక్తులతో చదువుచున్నాను. దీని ప్రతిని పొంది యుండటం నాకెంతో సంతోషదాయకము అని వ్రాసినారు.

ఎచ్.వి. గ్లేస్‌నాప్ (జర్మని) వారి లేఖ ది. 16-12-1937లో ఆచార్యశ్రీ గారిని అభినందిస్తూ **"మీరు భారతీయ సనాతన సంస్కృతీ సాంప్రదాయాలను పాటించటం నాకెంతో సంతోషదాయకం. వైద్యవరుడు జీవుల శరీరముల పట్లనేగాక, ఆత్మ చైతన్యము పట్ల గూడా శ్రద్ధ వహించినారు."** అని వ్రాస్తూ, "నేను మీ రచనను అత్యంత ఆసక్తితో చదివియున్నాను. నేను ముందుముందు చేయబోయే రచనలలోనూ ప్రసంగాలలోనూ దీనిని ఉపయోగించుకోగలను" అని వ్రాసినారు.

చాస్ ఎఫ్. వాన్ అల్లెన్ జూ. (సాన్‌ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియా (యూ.ఎస్.ఏ)) గారు తమ ది.11-02-1938 నాటి లేఖలో ఇలా వ్రాసినారు. **"అత్యంత గౌరవనీయులూ మరియు జగద్విఖ్యాతులైన జ్ఞాన సంపన్నులూ అయిన రాజవైద్య జీవరామ కాళీదాస శాస్త్రి గారు 'భగవద్గీత'ను ఆంగ్లభాషలోకి అనువదించియున్నారని తెలిసినది. నేను ప్రాచ్య దేశాలకు చెందిన అధ్యాత్మిక భావనలను ప్రతిబింబించే సనాతన ప్రాచ్యతాత్విక గ్రంథాలపట్ల అభిమానిని. నేను మీ ఈ రచనను నా హృదయానికి హత్తుకుంటున్నాను".**

ఈ దేశము ఆచార్యశ్రీ గారి రచన సర్వశ్రీ ఎస్.కె. బెల్వాల్‌కర్ (పూనా), ఆచార్య విధుశేఖరభట్టాచార్య (కలకత్తా), ఏ.సీ. బోస్ గారు హైకోర్టు న్యాయమూర్తి (రాజ్‌పుతానా), డా. ఎం.ఆర్. స్వామి (మద్రాస్), ఆచార్య వి.జె. పరాంజపే (పూనా), జితేంద్రనాథ్ బోస్ (కలకత్తా) వంటి పలువురు గొప్ప మేధావులు పండితుల ప్రశంసలు అందుకొన్నది.

ఆచార్య ఎస్‌కె బెల్వాల్ గారు ఆనందవర్ధనుని సవ్యాఖ్యాన శ్రీమద్భగవద్గీతను (1941 ప్రచురణ) ప్రచురించే సమయములో, **'ఆచార్య శ్రీ'** గారి రచనలోని 114 పాఠములను గుర్తింపగలిగినారు. అవి గోండాల్ పాఠము లేక

గోండాల్ మాతృక పాఠముతో పాటు శంకర పాఠము, అభినవ పాఠము, భాస్కర పాఠము, కలకత్తా పాఠము, కాశ్మీర పాఠము / ప్రచురిత పాఠములుగా పేర్కొనబడినవి.

క్లుప్తముగా **'ఆచార్య శ్రీ'** గారి **"శ్రీమద్భగవద్గీత"** మరియు దాని **"సిద్ధిదాత్రి"** నామక వ్యాఖ్యానమూ దేశవిదేశాలలోని పండితుల మరియు విద్వాంసుల ప్రశంసలను అందుకొన్నది. **"శ్రీమద్భగవద్గీత"**లో గల 745 శ్లోకాలకు సంస్కృతంలో వ్యాఖ్యానము వ్రాసినారు. వీటిలోని మూడు సంపుటాలు 1937లో ముద్రితములైనవి. వీరు ఈ సంస్కృత వ్యాఖ్యానములకు **'చంద్రఘంట'** అని పేరు ఇచ్చినారు. వారు ఈ రచనను పూర్తిగా ప్రచురించాలని కోరుకొనేవారు. కాని దైవేచ్ఛ మరొక విధముగా ఉండినది. వారు పండిత పామరలోకానికి ఇచ్చిన వాగ్దానము నెరవేరకముందే బ్రహ్మీభూతులైనారు.

మొట్టమొదటిసారి **'ఆచార్య శ్రీ'** గారు ఆవిష్కరించిన **"శ్రీమద్భగవద్గీత"** యొక్క సంపూర్ణానువాద రూపము ఇప్పుడు ప్రచురింపబడినది. ఇందు వివిధ పాఠభేదములూ మరియు క్రొత్తగా లభించి యున్న శ్లోకములూ పొందు పరుచబడినవి.

ఈ అనువాదము **'ఆచార్య శ్రీ'** గారి, అన్వయార్థములకు అనుగుణముగా చేయబడినది. ఈ గ్రంథం **'శ్రీ మాతా భువనేశ్వరీ దేవి'** మరియు **'ఆచార్య శ్రీ'**ల ఆశీస్సుల బలంతో వెలుగుచూస్తున్నది.

ఈ ప్రచురణ దేశదేశాలలో వ్యాపించియున్న **'ఆచార్య శ్రీ'** గారి శిష్య సమూహాలతో పాటూ, భారతీయ తత్త్వశాస్త్రముతోపాటూ, ప్రత్యేకముగా భగవద్గీత పైన అభిరుచిగల జనసామ్యాన్ని ఉద్దేశించి వ్రాసినది. ఈ **"శ్రీమద్భగవద్గీత"** యొక్క గుణదోష వివేచకమైన ప్రతి **"సిద్ధిదాత్రి"** మరియు **"చంద్రఘంట"** వ్యాఖ్యానములతో అతి త్వరలో ప్రచురింపబడుతుంది.

మహాభారత కావ్యంలో ఊటంకించినట్టుగా, "శ్రీమద్భగవద్గీత"లో 745 శ్లోకాలు ఉండితీరవలెను. ఐతే సాంప్రదాయికముగా మేము పొందిన వ్రాతప్రతులలో 745కు మించిన శ్లోకాలు లభించినవి. మేము వీటిని ఇక్కడ యథాతథముగా ప్రచురించినాము. ఈ విధముగా ఈ "శ్రీమద్భగవద్గీతా" 756 శ్లోకాలు కలిగియున్నది.

బ్రహ్మలీన పూజ్యశ్రీ చరణ తీర్థ మహరాజ్ వారు **"గోండాల్ రసశాల"** మరియు **"భువనేశ్వరీ ఔషధాశ్రమము"**లను స్థాపించియున్నారు. **'ఆచార్య శ్రీ'**ల యోగదానమైన ఈ ఔషధశాల మానవాళికి 2000లకు మించిన ఔషధాలను పంచిపెట్టినది. దీని ప్రచురణశాల, ఎన్నెన్నో ఆయుర్వేదశాస్త్ర మరియు భారతీయ శాస్త్ర గ్రంథాలను ప్రచురించింది.

'ఆచార్య శ్రీ' వారి స్వప్నము, **"భువనేశ్వరీ మాత"** ఆశీస్సులతోనూ మరియు దేశదేశాలలో గల వారి శిష్యులు, శ్రేయోభిలాషుల, సాహాయ్య సహకారాలతో నెరవేరినది.

ఘనశ్యాం జీ
ఆచార్యశ్రీ భువనేశ్వరీ పీఠం
గోండాల్.

గోండాల్ 26-1-1996

మన పఠితలకు మరల

గోండాల్ 20-08-2018

మన ప్రచురణ **'గోండాల్ గీత'.** (1996)లోని **"మన పఠితలకు"** నేను వ్రాసిన సందేశములో తెలిపినట్టుగా ఈ **"శ్రీ సమగ్ర భగవద్గీత"**లో వాస్తవముగా 745 కు బదులుగా 756 శ్లోకాలు ఉన్నవి. అనగా 11 శ్లోకాలు దీనిలో అదనముగా ఉన్నవి.

సుమారు తొమ్మిది మాసాలక్రితము శ్రీ నారాయణ గురూజీ గారు మన గోండాల్‌కు వచ్చి నన్ను కలిసినారు. వీరు **"శ్రీమద్భగవద్గీత"**పైన అత్యంత అభిమానము కలిగిన వ్యక్తి. వీరు ఇది వరకే **"శ్రీమద్భగవద్గీత"** పైన ఎన్నో గ్రంథాలు రచించి యున్నారు. వీరిని కలిసికోవటం నాకెంతో ముదావహం. వీరు మూల భోజపత్రిని చూడవలెనని అభిలషించినారు. ఐతే భోజపత్రులతో పాటు, మావద్ద గల వ్రాత ప్రతులన్నింటినీ, ఎన్నో ఏండ్ల క్రితమే జాంనగర్‌లో గల ఆయుర్వేద విశ్వవిద్యాలయానికి అందజేసియున్నామనీ, అవి అక్కడనే లభించగలవని తెలిపినాను.

వారు జాంనగర్ వెళ్ళి, భోజపత్రాలు మరియు "శ్రీమద్భగవద్గీత"పై గల వివిధ పాఠాల ప్రతులతో పాటు 'గోండాల్ గీత'-1, 'గోండాల్ గీతా'-2 మరియు 'గోండాల్ గీత'-3 లను సమగ్రముగా అధ్యయనం చేసి, శ్లాఘనీయమైన రీతిలో పరిశోధించి, తిరిగి వెళ్ళినారు. "వీరు చేసిన నవ్యమైన మరియు లోతైన అధ్యయనం కారణంగా, వీరు అదనముగానున్న 11 శ్లోకాల గురించి శోధించి గుర్తించగలిగినారు."

వీరు చేసిన పరిశోధనలో క్రీ.శ. 1609 నుండి ఇప్పటి వరకు ఎవరి దృష్టికి రాక దాగియున్న "రెండు క్రొత్త శ్లోకాలను" శోధింపగలుగటం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. శ్రీ నారాయణ గూరూజీ గారి అద్భుతమైన ప్రయాస ఎంతో విలువైనది మరియు శ్లాఘనీయమైనది.

ఇప్పుడు **"శ్రీ సమగ్ర భగవద్గీత"**ను, 'అహ్మదాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్' వారి సాహాయ్య సహకారముతో మన పాఠకులకు అందించగలుగుతున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాను.

ఘనశ్యాం జీ
ఆచార్యశ్రీ భువనేశ్వరీ పీఠం
గోండాల్

పూజ్య ఆచార్యశ్రీ ఘనశ్యాం జీ మహారాజ్ వారు శ్రీ భువనేశ్వరీ పీఠానికీ, ఔషధశాలకు మరియు ఆచార్యశ్రీ చరణ తీర్థ మహారాజ్ గారి ధార్మిక సంస్థకు మరియు దాని ఆధీనములో గల ఇతర సంస్థలకు ఆధ్యాత్మిక మరియు పరిపాలన విభాగాలకు అధిపతిగా ఉన్నారు. వీరు దేశంలోనూ, విదేశాలలోనూ గల వేలాది శిష్య గణాలకు ప్రేరణకర్తగానూ మార్గదర్శిగానూ, సలహాదారుగానూ ఉంటున్నారు.

ఆచార్యశ్రీ వారు సమాజానికి గోవులు, పశుపోషణ, ఆయుర్వేదం, అధ్యాత్మిక విషయాలపైన గ్రంథ ప్రచురణ ద్వారా యోగదానం చేస్తున్నారు. ఆచార్యశ్రీ ఘనశ్యాం జీ మహరాజ్ వారిని జాతీయ లైవ్ స్టాక్ మిషన్ మరియు జాతీయ గోకుల్ మిషన్ వారు **'గోపాలమిత్ర'** బిరుదంతో సన్మానించినారు.

'భువనేశ్వరీ పీఠము' ఎందరెందరో భక్తుల ప్రేరణకు మూలస్థానముగా నిలిచియున్నది. వీరు గౌ॥ గుజరాత్ రాష్ట్ర గవర్నర్ గారికి గౌరవ వైద్యులుగా ఉన్నారు.

జీవితకాల సహచరుడు - మార్గదర్శకుడు

గత రెండు దశాబ్దాలుగా గౌరవనీయులైన శ్రీ నారాయణ గురూజీ గారి ఆశీస్సులు అందుకోగలిగిన అదృష్టవంతుడను. వారు నాకు శ్రేయోభిలాషిగానూ, మార్గదర్శకుడుగానూ, స్ఫూర్తిదాత గానూ, తాత్వికుడుగానూ ఉండి, మా సంస్థ యొక్క ప్రగతికి మరియు అభివృద్ధి విషయాలలో ప్రముఖమైన పాత్ర నిర్వహిస్తున్నారు.

శ్రీ నారాయణ గురూజీ గారు నిర్వహణ శాస్త్రానికి మరియు నాయకత్వమునకు ఆధ్యాత్మికతను ఆపాదించి, (700) 50కి మించిన గ్రంథాలను రచించినారు.

శ్రీ గురూజీ నారాయణ గారు గొప్ప ద్రష్టలు మరియు దార్శనికులు. వీరు తమ పూర్తి సమయమునూ శక్తి-సామర్థ్యమునూ వెచ్చించి, శ్రీమద్భగవద్గీత సాహిత్యముపై పలు పరిశోధనలు చేసి, క్రీ.శ. 1609 నుండి మరుగున పడియున్న పలు శ్లోకాలను వెలికితీయుటయే గాక, శ్రీమద్భగవద్గీతాను షడ్దర్శనాలకు అనుగుణముగా పునర్నిర్మించినారు. **"శ్రీ సమగ్ర భగవద్గీత"** యొక్క ఆంగ్లానువాదం సహజ కవితల రూపములో ఉన్నది. స్ఫూర్తిదాయకమైన ఈ అనువాద గ్రంథము, సులభ గ్రాహ్యముగాను, లాభదాయకముగానూ ఉన్నది. ఈ రచన మన తరానికే కాక, భావితరాల వారికి కూడా ఉపయుక్తముగా ఉన్నది.

ఈ **"శ్రీ సమగ్ర భగవద్గీత"** అన్ని వయస్కుల వారికీ, అన్ని స్థాయిల వారికీ గూడా, జ్ఞాన దాయకముగా ఉన్నది. ఇది మన జీవితాలను ఉద్ధరింపగల మార్గదర్శిగానూ, మన నైపుణ్యాలను మెరుగుపర్చేదిగానూ, మన జీవితాంతం తోడుగానూ ఉండగలదు.

శ్రీ నారాయణ గురూజీ గారికి సగౌరవ ప్రణామములు.

సుశీల్ ఝున్ ఝున్ వాల
లాఓపాలా ఆర్.జి. లి.
కలకత్తా.

శ్రీ సుశీల్ ఝున్ ఝున్ వాలా గారు, అంతర్జాతీయ ప్రసిద్ధమైన లాఓపాలా గాజు పాత్రల పరిశ్రమ యొక్క సంస్థాపకుడు మరియు ఉపనిర్వాహక అధ్యక్షులు.

వీరు లాఓపాలా పరిశ్రమకు ఆది నుండి అనగా 1988 నుండి 2018 వరకు నిర్వాహక సంచాలకులుగా పరిశ్రమకు నాయకత్వం వహించి, పరిశ్రమను తీర్చిదిద్దినారు. వీరు నవ్యత, వినియోగదారులకు ప్రీతిపాత్రత, జనుల శ్రేయస్సు మరియు సమాజికబాధ్యతలు, విద్య, నిర్వహణ మొదలగు అంశాలలో ఆదర్శనీయుడుగా పేరు గాంచినారు.

అద్భుతము

నేను ఈ నూతన సంగ్రహ బృహద్గ్రంథాన్ని చదువటానికి ప్రయత్నించినాను. ఇదొక అత్యద్భుత ప్రక్రియ. వంద మంది మేధావులు కొన్ని ఏండ్ల పరిశ్రమతో చేయగలిగిన పనిని శ్రీ నారాయణ గురూజీ గారు ఒంటరిగానే, ఒక ఏడాది కాలములోనే సాధింపగలిగినారు.

శ్రీ నారాయణ గురూజీ గారు **"అభినవ వ్యాస మహర్షి"**గా వెలుగొందుచున్నారు. ఈ గ్రంథానికి తొలిపలుకు వ్రాయటం నాకు సాధ్యం కాని పని. నేను దీనికి ఏ మాత్రం అర్హుణ్ణి కాను. కాని నేను ఈ గ్రంథావిష్కరణోత్సవంలో పాల్గొని, నా హృదయ స్పందనను వినిపింపగలను.

అహమ్మదాబాద్

28.8.2018

సునిల్ హండా

సునీల్ హండా గారు ఏకలవ్య విద్యా సంస్థకు వ్యవస్థాపకులు. వీరు విద్యావిధానంలో నవ్యతను, శ్రేష్ఠతను స్థాపించిన గొప్ప సాధకులు. వీరు విద్యారంగంలోని నేతలకు స్ఫూర్తిదాయకులు మరియు ఆదర్శప్రాయులు అయి ఉన్నారు.

I. శ్రీమద్భగవద్గీత - ప్రస్థాన త్రయము

అనంతమైన చైతన్య ప్రవాహములో జీవులన్నీ వివిధ తరంగములు. ఆ తరంగములలో మానవజాతి ఒక అద్భుత తరంగము. జీవులందరూ చైతన్య సంపుటములు అయితే మానవులు పరిణితి చెందిన చైతన్య సంపుటములు. ప్రతివ్యక్తి దేహము, మనసు, బుద్ధి, ఆత్మ అనే నాలిగింటి కలయిక.

దేహము చేతలకు, మనస్సు భావములకు, బుద్ధి విచారణములకు, ఆత్మ చైతన్యమునకు ఆలవాలములు. మనిషి బుద్ధి కలిగిన మొదటినుంచీ తన గురించి, తన పరిసరముల గురించి, ప్రకృతి గురించి మరియు ఈ అన్నిటినీ మించిన పరమాత్మను గురించి విచారణ చేసినాడు.

మనము ఎవరము? మన చుట్టూ వున్న ఇది అంతా ఏమిటి? మనము ఎక్కడ నుండి వచ్చినాము? మనము ఎప్పుడు వచ్చినాము? మనము ఎలా వచ్చినాము? మనము ఎందుకు వచ్చినాము?

ఎవరు? ఏమిటి? ఎక్కడ? ఎప్పుడు? ఎలా? ఎందుకు? అనే ప్రశ్నలను గూర్చి విచారణ ధారలు ప్రతిజాతి, సమాజము, సంస్కృతీ చేసినది.

మన భారత సంస్కృతిలో ఈ విచారణ ధారల మరియు వాని సమాధానముల మొదటి సముదాయము వేదములు. వేదములు ప్రతి జీవి, ప్రజలు, ప్రకృతి మరియు పరమాత్మల గురించి, వాటి పరస్పర సంబంధములను గురించి విచారణ, మథనము చేసి ప్రేరణా నవనీతమును వెలికి తెచ్చినాయి.

"వేదములు అపౌరుషేయములు"–"ఏ మనిషీ వ్యక్తిగతముగా పలికినవి, వ్రాసినవి కావు." అవి విశ్వచైతన్యము వలన ఋషులచే దర్శించబడిన, అనుభూతినందబడిన ప్రేరణలు.

"దర్శనాత్ ఋషిః" – "దర్శనము చేయుటము వలన ఋషి అవుతారు". ఆ విధముగా **'ఋషి'** అంటే ద్రష్ట, పారదర్శి, అంతర్దర్శి మరియు అతీత దర్శి. ఎందరో మహానుభావులైన ఆ మహర్షుల ప్రేరణలను వ్యాసమహర్షి నాలుగు వేదములుగా అమర్చి, విభజించినారు. ఆ వ్యాసమహర్షి, వేదవ్యాసునిగా, కృష్ణద్వైపాయనునిగా మరియు బాదరాయణునిగా కూడా తెలియబడినాడు.

నాలుగు వేదములు 1. ఋగ్వేదము, 2. సామవేదము, 3. యజుర్వేదము మరియు 4. అథర్వణ వేదము. **ఋగ్వేదము–ప్రేరణలు, సామవేదము – గానములు, యజుర్వేదము–సమర్పణములు (యజనములు), అథర్వణవేదము – ఉపయోగములు.**

వేదముల భాష గూఢము మరియు అతీతము. అది సంస్కృతము కన్నా మించినది మరియు పూర్వమైనది, మొదలుగా వున్నది.

వేదముల ప్రేరణల అతీతమైన వేదభాషను, వేద సందేశములను కొంత సులువు చేయటానికి, అర్థము కావటానికి చెప్పబడినాయి **"బ్రాహ్మణములు"**. వేదములు పరమాత్మ ప్రధానములైతే, బ్రాహ్మణములు యజ్ఞ ప్రధానములు. మానవులు పరమాత్మయైన బ్రహ్మమునకు చేసే సమర్పణా విధానములే బ్రాహ్మణములు. ఆ బ్రాహ్మణములలో చెప్పబడిన రహస్యములను గూర్చి, అడవులలో చేయబడిన విచారణలు **ఆరణ్యకములు.** ఆ **ఆరణ్యకముల** చివరి సారముగా వెలికి వచ్చిన అంతర్దృష్టులే **ఉపనిషత్‌లు.**

వేదములు అంతటా ఆవరించియున్న పరమాత్మ, బ్రహ్మమును గురించి అయితే, ఉపనిషత్‌లు లోనవున్న ఆత్మ గురించి మరియు **"ఈ ఆత్మ ఆ పరమాత్మయే, ఆ బ్రహ్మమే నేను"** అనే పరమ సత్యము గురించి ప్రస్థానత్రయమైన ఉపనిషత్‌లు, బ్రహ్మసూత్రములు, భగవద్గీత వేరువేరు రీతులుగా నిరూపించే సత్యము ఇదియే.

పరమాత్మ-ప్రకృతి ప్రధానములైన **వేదములకు** మరియు బ్రహ్మ-ఆత్మ ప్రధానమైన **ఉపనిషత్‌లకు,** యజ్ఞ-కర్మ ప్రధానములైన **బ్రాహ్మణములు,** పరిశీలన-పరిశోధనా ప్రధానములైన **అరణ్యకములు** వంతెనలు.

ఋగ్వేదములో 10,552 **ఋక్కులు,** సామవేదములో 1,875 **సామములు,** యజుర్వేదములో 1,976 **యజుస్సులు,** అథర్వ వేదములో 5,038 **ఛందములు** కలవు. అన్ని వేదములలో కలిపి 19,441 మంత్రములు కలవు.

వేదములు, బ్రాహ్మణములు, ఆరణ్యకములు, ఉపనిషత్‌లు అన్నీ కలిపి **"శ్రుతి"** ("వినబడినది", "వినదగునది") అని అనబడినాయి.

ఉపనిషత్‌లన్నీ **"ఆత్మ"** మరియు **"బ్రహ్మము"** లను గూర్చి విపులముగా, విశదీకరణముగా, విచారణ వంతముగా, వివేచనము చేసినవి. **ఉపనిషత్‌**లు ఎన్నియో కలవు. 1180 **ఉపనిషత్‌**లు వున్నట్టు మొదటినించీ చెప్పబడినది. 108 ఉపనిషత్తులు గ్రంథములుగా నేటికి ఉపలభ్యములు.

ఈశావాస్యోపనిషత్ నుంచి ముక్తికోపనిషత్తు వరకు గల బ్రహ్మవిద్యామృత దుగ్ధధారలను, గోవులనబడిన ఉపనిషత్‌ల వివరములు **"108 ఉపనిషత్"**లలో చూడగలరు. ఈశావాస్యము అయిన (ఈశ్వరునిచే ఆవరించబడి, నిండబడిన) జగత్తు నుండి ముక్తినందించటమే వీటి లక్ష్యము, ప్రయోజనము.

జీవుని గురించి, **ఆత్మ** గురించి, **బ్రహ్మము** మరియు **పరబ్రహ్మము** గురించి, ఈ అన్నింటి సంబంధములను గురించి, **అధ్యాత్మము** గురించి **ఉపనిషత్‌**లు ఎన్నియో అర్థములతో, ఎన్నియో తీర్ల చెప్పినాయి. వాటినన్నింటినీ పర్యవేక్షించి, పరిశీలించి, పరిశోధించి, పరీక్షించి అర్థమును, పరమార్థమును వెలికితీసి చెప్పినవి **బ్రహ్మసూత్రములు.**

ఉపనిషత్‌లలో, బ్రహ్మసూత్రములలో చెప్పబడిన బ్రహ్మవిద్యను సులువుగా అర్థము గావటానికి చెప్పబడిన ఆధ్యాత్మిక గుళిక **"శ్రీమద్భగవద్గీత" ఉపనిషత్‌**లు, బ్రహ్మసూత్రములు, **"శ్రీమద్భగవద్గీత"** మూడింటిని కలిపి "ప్రస్థాన త్రయము" అన్నారు. "ప్రస్థాన త్రయము" అంటే ఉత్తమ గమ్యస్థానమనే బ్రహ్మస్థితికి, బ్రహ్మదర్శనానికి తీసుకువెళ్లే మూడు సదుపాయములు. **ఉపనిషత్‌లు శ్రుతి ప్రస్థానము, "శ్రీమద్భగవద్గీత"** స్మృతి ప్రస్థానము, **బ్రహ్మసూత్రములు** న్యాయప్రస్థానము.

ఉపనిషత్‌లు అనేకము, గూఢము, రహస్యము మరియు వాటితోవ కఠో**ఉపనిషత్‌**లో చెప్పబడినట్లు **"క్షురస్యధార"**-పదును కత్తి అంచు. బ్రహ్మసూత్రములు గంభీరము, నిగూఢ తర్క శాస్త్ర సమన్వితము. **"శ్రీమద్భగవద్గీత"** అమృతధార. అందుకే గీతామృతము అంటారు.

ఉపనిషత్‌లు సాధన వలన, విద్యాభ్యాసము వలన, గురుకృప వలన కొంత తెలుసుకొనవచ్చును. **బ్రహ్మసూత్రములు** కొంచెమైనా తెలుసుకొనటానికి తపస్సు, భగవద్కృప, గురుకృప అవసరము. **"శ్రీమద్భగవద్గీత"** భక్తి వలన, సేవ వలన, గురుసాంగత్యము మరియు సద్బోధ వలన, స్వాధ్యాయము వలన ఉపనిషత్‌ల కన్న, బ్రహ్మసూత్రముల కన్న సులువుగానే అర్థము కావచ్చును.

బ్రహ్మసూత్రములు జ్ఞానముకై తపస్సు; **ఉపనిషత్‌**లు జ్ఞానార్జన సాధన; **"శ్రీమద్భగవద్గీత"** భక్తి జ్ఞానబోధ స్వీకరణ.

అయితే పరమదర్శన మార్గములో ఈ మూడూ అవసరము. మొదలు **"శ్రీమద్భగవద్గీత"** - అంటే పాఠశాల చదువు. రెండవది **ఉపనిషత్‌**లు - అంటే కళాశాల, విశ్వవిద్యాలయ అభ్యాసము. మూడవది బ్రహ్మసూత్రములు అంటే పోస్టు డాక్టరేటు పరిశోధన.

"శ్రీమద్భగవద్గీత" పాలు అన్నము - తీయగా వుంటుంది. సులువుగా అరిగిపోతుంది. ఉపనిషత్‌లు మంథెన చక్కిలములు - సులువుగా కొరుకబడవు, బాగుగా నమలాలి, అప్పుడు రుచిగా వుంటాయి. బ్రహ్మసూత్రములు గట్టి గుగ్గిళ్లు-తపస్సు అనే వేడితో బాగుగా ఉడుకపెట్టాలి. ఉడికిన తరువాత పౌష్టికమైన ఆరగింపు.

మనకు శ్రీమద్ భగవద్గీత జీర్ణమైతే, ఉపనిషత్‌లు కొరుకుడు పడితే, బ్రహ్మసూత్రములు ఆరగింపు అయి అర్థమైతే, బ్రహ్మము (ఐక్యము) అవుతాము.

"శ్రీమద్భగవద్గీత" విషాదము నుండి ప్రకాశము, కర్మ, జ్ఞానము, నిస్సంగత్వము, ఆత్మసంయమము, విజ్ఞానము, బ్రహ్మము, రహస్యము, విభూతి, దర్శనము, భక్తి, క్షేత్రము, గుణములు, పురుషోత్తముడు, దివ్యత్వము, శ్రద్ధ మరియు మోక్షములవైపు 18 అంచెల దివ్యజీవన యానము. ఈ దివ్యయానము మన అందరిలో వున్న పరమ చైతన్యాన్ని అనుభూతి చెందటానికి ఒక సులువైన సదుపాయము, సదవకాశము.

ఉపనిషత్‌లు, బ్రహ్మసూత్రములు, "శ్రీమద్భగవద్గీత" గమ్యము, లక్ష్యము ఒకటే అయినా, ప్రయాణ మార్గముల తోవలు, స్వభావము విచిత్రముగా వేరువేరు.

బ్రహ్మసూత్రములు 4 స్టేషనుల, 16 దుకాణముల, 191 తినుబండారముల, 555 రసపానీయముల పుష్కరమునకు ట్రేయిన్ (రైలు) ప్రయాణము. **ఉపనిషత్‌లు** అనేక మార్గముల ఎన్నో గ్రామముల ముఖ్యంగా 10 నగరముల, 108 ఉపనగరముల, 1180 పల్లెల ద్వారా ద్వారకకు రోడ్డు ప్రయాణము. **"శ్రీమద్భగవద్గీత"** అహ్లాదయుతమై నేరుగా కేదార్‌నాథ్‌కు హెలిక్యాప్టర్ యానము.

"శ్రీమద్భగవద్గీత" 4 తలముల 8 ప్రక్కల శ్రద్ధ-ప్రేమ (భక్తియోగము), కర్మ-విలువ (కర్మయోగము) జ్ఞానము-అభ్యాసము (జ్ఞానయోగము) మరియు విశ్వాసము-బాధ్యతల (ధ్యానయోగము, ఆత్మ సంయమ యోగము) అనుభవము మహానుభావులు పూజ్యులైన నలుగురు ఆచార్యులు (శ్రీ వల్లభాచార్య, శ్రీమధ్వాచార్య, శ్రీరామానుజాచార్య, శ్రీ శంకరాచార్యులు) **"శ్రీమద్భగవద్గీత"** పైన భాష్యములు వ్రాసినారు.

యథార్థముగా చూస్తే, వారు నలుగురూ ప్రస్థానత్రయము పై తమ భాష్యములు, వ్యాఖ్యలు, రచనలు తమతమ శుద్ధాద్వైత, ద్వైత, విశిష్టాద్వైత, అద్వైత సిద్ధాంతములు, మతములను స్థాపించుటకు, నిరూపించుటకు అవకాశములుగా, సదుపాయములుగా ఉపయోగించుకొనినారు. ఈ లేఖకుని (రచయిత కాదు, అన్నింటికి రచయిత ఆ పరమాత్మ ఒకటియే) దృష్టిలో ఈ నాలుగు మతములు సాధకుని స్థితి, పరిస్థితి, గతి, మితి ప్రకారము ఉపయుక్తము మరియు యోగ్యములే (ఆంజనేయుడు శ్రీ సీతారామునికి భక్తుడు, దాసుడు, సహచరుడు, అభేద సహయోగి అయినట్లు) సాధకుడు బాలకునిగా ప్రారంభములో భక్తునిగా శుద్ధాద్వైతి అవుతాడు. అదే సాధకుడు యువకునిగా తన స్వంత సాధనలో దాసునిగా ద్వైతి అవుతాడు. ఆ సాధకుడే ప్రౌఢునిగా తన సహచరణలో విశిష్టాద్వైతి అవుతాడు. అదియే సాధకుడు అబేధ సహయోగిగా అద్వైతి అవుతాడు.

ఆచార్యులందరూ సమంజసులే. ప్రతి సాధకుడు తన స్థితి, సమయము ప్రకారము తగు మార్గమును ఎన్నుకొనవచ్చును. కనుకనే ముందు పేజీలలో **"ఆచార్య వందనము"**లో ఇలా నివేదించబడినది.

1. వందనము శ్రీ వల్లభ! ప్రేమతో నీయందు నేను శుద్ధాద్వైత విధము
2. వందనము శ్రీ మధ్వ! పరమ గౌరవముతో నీయందు ద్వైత విధము
3. వందనము శ్రీ రామానుజ! అందరియందు వెలుగు నిన్ను కొలతు విశిష్టాద్వైత విధము
4. వందనము శ్రీ శంకర! **"నీవే నేను", "నేను నీవే"** అద్వైత విధము.

"శ్రీమద్భగవద్గీత" ప్రకాశమునకు స్వాగతము

నమస్తే

సుజనా+నారాయణ

షడ్దర్శనములు

మన భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చైతన్య, సాధనా, ఉపాసనా క్షేత్రములలో, విద్యలలో షడ్దర్శనములు, ఆరు దర్శనములు, ప్రాముఖ్యము మరియు ఉన్నతము, అయినవి.

ఈ "ఆరు దర్శనములు" ఆరు మార్గములలో పరమ చైతన్యానుభూతి అనే గమ్యము వైపు తీసుకొని వెళ్ళుతాయి. 1. పూర్వ మీమాంసా, 2. ఉత్తర మీమాంసా, 3. న్యాయము, 4. వైశేషికము, 5. సాంఖ్యము, 6. యోగము, అనేవి షడ్దర్శనములు.

ఈ దర్శనములన్నియు సూత్రముల పద్ధతిలో బోధించబడినవి. సూత్రము అంటే దారము. మొత్తము పూలదండలో, లోన సూక్ష్మముగా అఖండముగా విస్తరించి, అన్ని పూవులను కలిపి, ఒక అద్భుత, సుందర, సమగ్ర పుష్పమాలగా నిర్మించేదే సూత్రము. చిన్న చిన్న దారాలు కలిసి పేనుకుపోయి పెద్దదారం అయ్యే రీతిగా, ఒక్కొక్క సూత్రం కలుసుకుపోయి మహా సూత్రము అవుతుంది. బ్రహ్మసూత్రమాల 555 సూత్రముల కలయిక. ప్రతి సూత్రము ఒక సంపూర్ణ అర్థసారము.

సూత్రము ఎలా ఉండాలి ?

"అల్పాక్షర మసంధిగ్ధం
సారవ ద్విశ్వతోముఖమ్ ।
అస్తోభ మనవద్యం చ
సూత్రం సూత్రవిదో విదుఃII"

"కొద్ది అక్షరములతో కూడియుండునదియు, పూర్తిగా సందేహ రహితమైనదియును, సారమువలె విశ్వతో ముఖమైయుండునదియును, దోషములు లేకుండునదియును, ఏ మాత్రము అడ్డులేనిదియును అయిన దానిని సూత్రమని, సూత్రమును తెలిసినవారు అందురు."

ఇటువంటి ఉత్తమ గుణములన్నియు అతి నిగూఢమైన మన బ్రహ్మసూత్రములలో వున్నాయి.

పూర్వ మీమాంసా, ఉత్తర మీమాంసా, న్యాయము, వైశేషికము, సాంఖ్యము, యోగము అనే షడ్దర్శనములు, సూత్రముల రూపములలోనే వున్నాయి.

1. పూర్వమీమాంసా-వేదకర్మల ద్వారా దర్శనము. 2. ఉత్తరమీమాంసా-వేదాంతమగు ఉపనిషత్‌ల ద్వారా దర్శనము. 3. న్యాయము-తర్కశాస్త్రము ద్వారా దర్శనము. 4. వైశేషికము- వస్తు విశేష పరిశీలన ద్వారా దర్శనము. 5. సాంఖ్యము-ప్రకృతి పురుషుల తత్త్వజ్ఞానము ద్వారా దర్శనము. 6. యోగము-అభ్యాస, వైరాగ్య, ధారణ, సమాధుల ద్వారా దర్శనము.

దర్శనము అంటే ఏమిటి ?

'దర్శనము' అంటే కనిపించటము. ప్రత్యక్షము అయితే అంటే కన్నులయందు కనిపిస్తే దర్శనము. ఇది వ్యవహారికము. మనస్సుతో, బుద్ధితో చూడటము కూడా దర్శనమే. అహంకారము అనే తెర లేకపోతే తన్ను తాను చూచుకోవటము కూడా దర్శనము. దూరము, భవిష్యత్తును చూచేవాడు దూరద్రష్ట, దీర్ఘదర్శి. అందరిని సమముగా చూచువాడు సమదర్శి. తన్ను తాను చూచుకొనటము స్వదర్శనము, ఆత్మానుభూతి చెందుట ఆత్మదర్శనము. తనయందు అన్నిటిని, అన్నిటియందు తనను చూడటము **"పరమాత్మ దర్శనము."**

షడ్దర్శనముల సంబంధములో **"దేని ద్వారా, ఏ యథార్థ జ్ఞానము కలుగుతుందో, అది దర్శనము"**

("దృశ్యతే అనేన ఇతి దర్శనమ్")

బ్రహ్మము గూర్చి వేదాంతము ద్వారా ఏ యథార్థ జ్ఞానము కలుగుతుందో అది వేదాంత దర్శనము, బ్రహ్మదర్శనము.

1. పూర్వమీమాంసా దర్శనమునకు జైమిని మహర్షి ధర్మ సూత్రములు, 2. ఉత్తరమీమాంసా దర్శనమునకు బాదరాయణ మహర్షి బ్రహ్మసూత్రములు, 3. న్యాయ దర్శనమునకు గౌతమ మహర్షి న్యాయ సూత్రములు 4. వైశేషిక దర్శనమునకు కణాదమహర్షి వైశేషిక సూత్రములు, 5. సాంఖ్య దర్శనమునకు కపిల మహర్షి సాంఖ్య సూత్రములు, 6. యోగ దర్శనమునకు పతంజలి మహర్షి యోగ సూత్రములు-ఉపయోగములు, సహాయకారకములు, ఆధారములు మరియు అవశ్యకములు.

పూర్వమీమాంసా, ఉత్తరమీమాంసా పరస్పర సంబంధములు కల జంట. న్యాయము వైశేషికము పరస్పర సంబంధములు కల జంట. సాంఖ్యము, యోగము పరస్పర సంబంధములు కల జంట.

షడ్దర్శన దర్శనము అనే చిత్రపటము ఈ ఆరు తోవలను గూర్చి ఒక సమగ్ర చిత్రమును చూపుచున్నది. ఈ ఆరు దర్శనములను షడ్దర్శన యోగ సమన్వయ సూత్రములలో, పూజ్యవిదులైన **శ్రీ స్వామి సోమతీర్థ జీ మహారాజ్ గారు** నిరూపించినారు.

మనము కూడా సమన్వయ విధానాన్ని అర్థము చేసుకొందాము.

షడ్దర్శన సమన్వయమ్

1. అథ షడ్దర్శన సదుపయోగ సమన్వయ సూత్రమ్ ।

2. గర్భాదాన సంస్కారాది వేదారంభ పర్యంత సంస్కారైః సంస్కృతో వేదం పఠేత్ ।

3. అథ ధర్మజిజ్ఞాసా ।

4. తత్ర **"అథాఽతో ధర్మజిజ్ఞాసా"** ఇత్యస్య ఉపయోగః ।

5. కృతధర్మానుష్ఠాన శుద్ధాంతఃకరణః సాధనచతుష్టయేన సంపాదయేత్ ।

6. సంజాతముముక్షుః బ్రహ్మజిజ్ఞాసుః స్యాత్ ।

7. **"అథాఽతో బ్రహ్మజిజ్ఞాసా"** ఇత్యస్యాత్రోపయోగః ।

8. అస్యాత్ర అంశత్రయమ్ ।

9. శ్రవణం మననం నిది ధ్యాసనం చ ।

10. శ్రవణే సర్వవేదాంతాః ఉపయుక్తాః ।

11. మననే న్యాయవైశేషికయో రుపయోగః ।

12. కశ్చిత్ పూర్వపక్షత్వేన ।

13. కశ్చిత్ సిద్ధాంత సమర్థనాత్ ।

14. నిదిధ్యాసనే సాంఖ్యయోగయో రుపయోగః ।

15. తత్ర తస్య సమ్యక్ విధానాత్ ।

16. ఇతి షడ్దర్శన సదుపయోగ సమన్వయ సూత్రమ్ ।

షడ్దర్శన సమన్వయము

1. ఇపుడు షడ్దర్శన సదుపయోగ సమన్వయ సూత్రములు.

2. గర్భాధాన సంస్కారముతో మొదలై వేదారంభ సంస్కారము వరకు గల పది సంస్కారముల వలన తన దేహము, మనస్సు మరియు అంతఃకరణము శుద్ధమైన బ్రహ్మచారి వేదము పఠించవలెను.

3. అపుడు వేదార్థములను తెలియుటకు ధర్మజిజ్ఞాస చేయవలయును.

4. దానికి **"అథాఽతో ధర్మజిజ్ఞాసా"** అను సూత్రములో ప్రారంభమయ్యే జైమిని ధర్మసూత్రముల ద్వారా తెలిసే పూర్వ మీమాంసా ఉపయోగకరము.

5. అట్టి ధర్మానుష్ఠానములో ఇంకను శుద్ధియైన అంతఃకరణతో, సాధన చతుష్టయమును (వివేకము, వైరాగ్యము, శమదమాది షడ్గుణ సంపత్తి, ముముక్షుత్వము) సంపాదించవలెను.

6. సాధకుడు ముముక్షత్వము సంజాతమైనంతట బ్రహ్మజిజ్ఞాసువగును.

7. అపుడు **"అథాఽతో బ్రహ్మజిజ్ఞాసా"** అనే సూత్రంతో మొదలయ్యే బాదరాయణ మహర్షి రచించిన బ్రహ్మసూత్రముల ద్వారా తెలిసే ఉత్తర మీమాంసా ఉపయోగకరము.

8. బ్రహ్మప్రాప్తికి అపుడు మూడు భాగముల సాధన అవసరము.

9. శ్రవణము, మననము, నిదిధ్యాసనము ఆ మూడు సాధనలు.

10. శ్రవణమునకు వేదములు, ఉపనిషత్‌లు ఉపయోగము.

11. మననమునకు న్యాయ, వైశేషికములు సహాయమగును.

12. ఈ న్యాయ, వైశేషికములు ఒక్కొక్కసారి పూర్వపక్షమును చూపును.

13. వేరొక్కసారి సిద్ధాంత దర్శనము చేయించును.

14. నిదిధ్యాసనకై సాంఖ్యము, యోగము రెండును ఉపయోగము.

15. ఎందుకనగా నిదిధ్యాసనకై సాంఖ్యయోగములందు సరియైన, తగు విధానములు కలవు.

16. ఇది షడ్దర్శన సదుపయోగ సమన్వయ సూత్రముల కూర్పు. ఆ విధంగా వేద, వేదాంతములనే శ్రుతుల శ్రవణముతో; న్యాయ-వైశేషికముల వివేకమార్గముల మననముతో; సాంఖ్యము మరియు యోగాభ్యాసముల ద్వారా నిది ధ్యాసనతో; విని, వినినది విచారించి, విచారించినది ధ్యానించి; ధర్మ, ఆత్మ, పరమాత్మానుభవము చెందే తోవలో నడిస్తే, మానవజాతి మాధవ సాక్షాత్కారం చేసుకుంటుంది.

ఆరు తోవలు

(ఋు.వే.....)

"ఏకం సత్ విప్రా బహుధా వదంతి" (ఋు.వే.) అను ఋగ్వేద వాక్య ప్రకారము ఆరుగురు మహా మహర్షులు మనకు ఆరు తోవలు చూపించినారు.

కపిల మహర్షి యొక్క సాంఖ్యసూత్రాలు, పతంజలి మహర్షి యొక్క యోగసూత్రాలు, గౌతమ మహర్షి యొక్క న్యాయసూత్రాలు, కణాద మహర్షి యొక్క వైశేషిక సూత్రాలు, బాదరాయణ మహర్షి యొక్క బ్రహ్మసూత్రాలు, జైమిని మహర్షి యొక్క ధర్మసూత్రాలు, అన్నీ సమగ్రతత్త్వ విజ్ఞానానికి, పరమాత్మ దర్శనానికి ఉపయోగకరమే. షడ్దర్శన దర్శనము అనే చిత్రము, ఈ ఆరు తోవలను గూర్చి ఒక సమగ్ర చిత్రమును చూపుచున్నది. ఈ ఆరు దర్శనాలను షడ్దర్శన సదుపయోగ సమన్వయ సూత్రములలో పూజ్యవిదులైన **శ్రీ స్వామి సోమతీర్థ జీ మహారాజు** వారు నిరూపించినారు. మనము కూడా సమన్వయ విధానాన్ని అవలోకించి, అర్థము చేసుకొందాము.

II. మహాభారతము మరియు శ్రీమద్భగవద్గీత

మహాభారతము ధర్మము, వేదాంతము, నీతిశాస్త్రము, కవిత్వము, శ్రేష్ఠత, శాస్త్రములు, చరిత్ర మరియు నిర్వహణ మరియు నేతృత్వము, విజ్ఞానము, అధ్యాత్మ విద్య మరియు అనేక దార్శనిక, జీవనశాస్త్ర విషయములకు ఒక విజ్ఞాన సర్వస్వము.

మహాభారతములో అధ్యాపనము, శిక్షణ, నేర్చుకొనుట, నేర్పుట, విలువలు, సిద్ధాంతములు, సృజనాత్మకత, కార్యతంత్రము, మంత్రణ, పథకములు, ప్రతిపథకములు, బోధనలు, కార్యప్రక్రియలు, ధృఢనిశ్చయాత్మక నిర్ణయములు, ప్రేమ, అనురాగము, వాత్సల్యము, భక్తి-శ్రద్ధలు, విశ్వాసము, నమ్మకము, ప్రేరణ, ప్రోత్సాహము, ప్రేరేపణ, మార్గదర్శకత, నవీన మార్గశోధన, సాధన, ముందుచూపు. కార్యసాధక స్ఫూర్తి మరియు అనేక ప్రాపంచిక, మానవీయ, సామాజిక, అధ్యాత్మిక విషయములను గూర్చి సమాచారము జ్ఞానము వున్నాయి. ప్రపంచములో వున్నవన్నీ దీనిలో వున్నాయని, దీనిలో లేనివి ఎక్కడా లభించవనీ భారతములోనే వ్యాసులవారు చెప్పినారు (మ.భా.I-56-33).

<u>ధర్మము మరియు అహంకారముల సంఘర్షణ :</u>

మహాభారతము సంఘర్షణ నుంచి శాంతి వరకు జరిగే జీవన ప్రయాణ ప్రక్రియ. సంఘర్షణ 'ధర్మము, అహంకారముల మధ్య జరిగిన స్పర్ధ. (ధర్మము X అహంకారము అనే మండల చిత్రము అనే పేజీ చూడండి). ఈ జగత్తులో ఐదు విలువలు ముఖ్యమైనవి కనిపిస్తాయి. మానవ జీవనము, పరిపాలన, పరిశ్రమలు, నిర్వహణ, నాయకత్వము మరియు వ్యవహారములలో, అనేక విషయములలో ఈ విలువల ప్రాధాన్యత వుంటుంది.

ధర్మము, బలము, ఉత్కృష్టత, అర్థము, పర్యావరణము అనునవి ఈ అయిదు విలువలు. ధర్మ ప్రకారము బలమును ఉపయోగించి శ్రేష్ఠతను సాధించి అర్థమును సంపాదించుకొంటూ పర్యావరణమును రక్షణ చేసుకొని అభివృద్ధిని ఆర్జించుకోవటము ఉత్తమము, సమంజసము.

ధర్మము, బలము, ఉత్కృష్టత, అర్థము, పర్యావరణము అను విలువలు శుద్ధత్వము మరియు సౌందర్యత్వము నుండి సంభవిస్తాయి. ఈ ఐదు విలువలయందు సమన్వయము వున్నపుడు కార్యసాధకత, ప్రభావము కలిగి సమ్యగ్దృష్టి అవుతుంది. ధర్మ పరివారమునకు జ్ఞానము మార్గదర్శి.

ధర్మపరివారమునకు ప్రతిపక్షము అహంకార పరివారము. అహంకారము వెనువెంటనే అతిశయత మరియు వందకోరికలు వుంటాయి. అహంకారము, అతిశయత, వంద కోరికలు 'అనవలోకనము-అంధత్వము' నుండి ఉద్భవిస్తాయి.

అహంకారము, అతిశయత కోరికలకు ఎదురు కలిగి, ఆపబడినపుడు, 'క్రోధము' ఉప్పొంగి, అంతర్ఘర్షణ రగులుతుంది. అహంకారపరివారమునకు మార్గదర్శి కౌటిల్యము. ధర్మపరివారము, అహంకార పరివారము మధ్య రగులు నిరంతర సంఘర్షణ మహా భారతములో అద్భుతంగా చిత్రీకరించబడినది.


ధర్మము, బలము, ఉత్కృష్టత, అర్థము, పర్యావరణము అను ఐదు విలువలే యుధిష్ఠరుడు, భీముడు, అర్జునుడు, నకులుడు మరియు సహదేవుడు. పాండురాజు శుద్ధత్వము మరియు కుంతి సౌందర్యత్వము. ప్రభావము అభిమన్యుడు, కార్యసాధకత ఘటోత్కచుడు. సమ్యగ్దృష్టి ద్రౌపది. **జ్ఞానము శ్రీకృష్ణుడు.**

అటువైపు అహంకారము ధుర్యోధనుడు, అతిశయత ధుశ్శాసనుడు, వంద వాంఛలు నూర్గురు కౌరువులు, అంధత్వము ధృతరాష్ట్రుడు మరియు దృష్టి నిరోధము (అనవలోకనము) గాంధారి.

<u>కౌటిల్యము-శకుని</u>

భీష్మాచార్యుడు - ప్రతిజ్ఞ
విదురుడు - నీతి
ద్రోణాచార్యుడు - ధనుర్విద్యాప్రతిభ

షడ్దర్శన దర్శనము



ప్రాచీనత్వ పరంపర: 1. కపిల మహర్షి 2. పతంజలి మహర్షి 3. కణాద మహర్షి
4. గౌతమ మహర్షి 5. బాదరాయణ మహర్షి 6. జైమిని మహర్షి

షడ్దర్శన సమన్వయము

	పరమార్థము	పరమ చైతన్యము - సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ					
1.	సత్య జ్యోతి అమృత మార్గములు	శ్రవణము		మననము		నిదిధ్యాస	
2.	శాస్త్రములు	వేదములు	ఉపనిషత్తులు	తర్కము	విశేష పరిశీలన	ధ్యానము	జ్ఞానము
3.	దర్శనములు	పూర్వ మీమాంస	ఉత్తర మీమాంస	న్యాయము	వైశేషికము	యోగము	సాంఖ్యము
4.	ద్రష్ట , ఋషి	జైమిని మహర్షి	బాదరాయణ మహర్షి	గౌతమ మహర్షి	కణాదమహర్షి	పతంజలి మహర్షి	కపిలమహర్షి
5.	సూత్రములు	ధర్మసూత్రములు	బ్రహ్మసూత్రములు	న్యాయసూత్రములు	వైశేషిక సూత్రములు	యోగసూత్రములు	సాంఖ్య సూత్రములు
6.	సూత్రములు సంఖ్య	2644	555	528	370	195	25
7.	మొదటి సూత్రము	"అథాతో ధర్మ జిజ్ఞాసా" (1.1.1)	"అథాతో బ్రహ్మ జిజ్ఞాసా" (1.1.1)	"ప్రమాణ, ప్రమేయ, సంశయ, ప్రయోజన దృష్టాంత, సిద్ధాంత, అవయవ, తర్క, నిర్ణయ, వాద, జల్ప, వితండ, హేత్వాభాస, ఛల, జాతి, నిగ్రహ స్థానానాం తత్త్వ జ్ఞానాన్ నిశ్రేయసాధనం" (1.1.1.)	"ధర్మ విశేష ప్రమాణాత్ ద్రవ్య గుణకర్మ సామాన్య విశేష సమవాయానాం పదార్థానాం సాధర్మ్య వైధర్మ్యాభ్యాం తత్త్వ జ్ఞానాన్ నిశ్రేయసం" (1.1.4)	"అథ: యోగానుశాసనం" (1.1)	"అథతః తత్త్వసమాసః" (1)
8.	చివరి సూత్రము	"అన్యహార్యేచ దర్శనాత్" (XII. 4.40)	"అనావృత్తి శబ్దాత్ అనావృత్తి శబ్దాత్" (IV. 4.22)	"అనువాదేత్వ పునరుక్త శబ్దాభ్యాసాత్ అర్థవిశేష ఉపపత్తి" (V. 2.25)	"సర్వేషాం పదార్థానామథా యథముక్తేష్వం తద్భావాత్ సప్తైవ పదార్థ ఇతిసిద్ధం" (X. 370)	"పురుషార్థశూన్యానాం గుణానాం ప్రతిప్రసవ: కైవల్యం స్వరూప ప్రతిష్ఠితా చితిశక్తిరితి" (IV. 34)	"ఏతత్ సర్వం జ్ఞాత్వా కృతకృత్యస్యాత్, నపునః త్రివిధేన దుఃఖేన అభిభూయతే" (25)
9.	అనుష్ఠానము, సాధన, ప్రక్రియ	నిత్యకర్మ, నైమిత్తికకర్మ, కామ్యకర్మ, నిషిద్ధకర్మ, ప్రాయశ్చిత్తకర్మ. బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, పిత్రుయజ్ఞము, విశ్వేదేవయజ్ఞము, అతిథి యజ్ఞము	ప్రజ్ఞానం బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ, అహం బ్రహ్మస్మి, తత్త్వమసి. జన్మాదస్య యతః, శాస్త్రయోనిత్వాత్ తత్తు సమన్వయాత్	దుఃఖ జన్మ ప్రవృత్తి దోష మిథ్యా జ్ఞానానాం ఉత్తరోత్తర అపాయే తదనంతర అపాయాత్ అపవర్గః	పృథివి అపః తేజ వాయుః ఆకాశం కాలో దిక్ ఆత్మామన ఇతిద్రవ్యం. విభవాన్ మహాన్ ఆకాశః తథాచ తద్భావాత్ అణుమనః.	యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి. అభ్యాసము, వైరాగ్యము, సంప్రజ్ఞాత సమాధి (సవితర్క నిర్వితర్క సవిచార నిర్విచార సమాధులు). అసంప్రజ్ఞాత సమాధి.	ఒక పురుషుడు, ఒక మూల ప్రకృతి, ఎనిమిది ప్రకృతులు, పది మౌలికార్థములు, మూడు బంధములు, మూడు మోక్షములు
10.	ఫలము	కర్మసిద్ధి	బ్రహ్మసిద్ధి	వివేకసిద్ధి	యథార్థ సిద్ధి	కైవల్య సిద్ధి	తత్త్వ సిద్ధి
	పరమార్థానుభూతి	ఏకమేవాద్వితీయం					

కృపాచార్యుడు – కరుణ
శల్యుడు – బాహుబలము
కర్ణుడు – అంతర్ఘర్షణ

<u>వ్యాస మహర్షి ద్రష్ట :</u>

మహాభారత యుద్ధము **'ధర్మ-జ్ఞానము'**ల మరియు **'అహంకార-కైటిల్యము'**ల మధ్యన జరుగు నిరంతర అవిరామ సంఘర్షణ యొక్క నిదర్శనము, ఉదాహరణము.

ఇంతవరకు మహాభారతము యొక్క మూలపధకము చూసినాము. ఇది సర్వజ్ఞుడైన ద్రష్ట వేదమహర్షి యొక్క దర్శన ప్రతిభ.

ఆయన సంఘర్ష నుండి శాంతి వరకు తీసుకొని వేళ్ళే మార్గాన్ని దర్శించి మహాభారత గాధను చెబితే శ్రీ గణేశుడు దానిని స్ఫూర్తితో వ్రాసినారు.

దీనిలో జ్ఞానము ఒక నిర్ణయాత్మకమైన ప్రధాన, ప్రభావ పూరితమైన, ప్రకాశయుతమైన పాత్ర వహించినది. జ్ఞానమే గురువు, మార్గదర్శి. ప్రేరణా దాయకుడు అయిన శ్రీకృష్ణుడు జ్ఞానము. ధర్మ పరివారమునకు విజయమునంది వికాసము చెందటానికి చేయూతనిస్తుంది జ్ఞానము.

"యతో ధర్మః తతో జయః" (మ.భా. XI-14-12)
"ఎక్కడ ధర్మము వుంటే అక్కడ జయము వుంటుంది."

"భా" అంటే వెలుగు "రత" అంటే ఇష్టపడేవాడు, వెంటనంటి యుండేవాడు, రమించేవాడు. "మహా" అంటే గొప్పది. మహాభారతము అంటే ఒక గొప్ప వెలుగు బాట. గొప్ప వెలుగు వైపు వెళ్లిన వారి గాధ.

ప్రకాశము వైపు ప్రయాణ పథమే మహాభారతము. ప్రయత్నజీవి మరియు ప్రభువు, నరుడు మరియు నారాయణుడు, మానవుడు మరియు మాధవుడు, అర్జునుడు మరియు కృష్ణుడు కలిసి వెలుగునంది, వెలుగునిచ్చిన గాధ మహాభారతము. భగవద్గీత మహాభారతము యొక్క ముఖ్య వెలుగు పుంజము.

శ్రీ వేదవ్యాస మహర్షి చెప్పిన, శ్రీ గణేశుడు వ్రాసిన మహాభారత కావ్యములో ఒక లక్ష శ్లోకములు గల 18 పర్వముల భారతము, 3 పర్వముల హరివంశములు గలవు. 18 పర్వముల భారతములో 5 యుద్ధపూర్వ పర్వములు (ఆది, వన, సభా, విరాట, ఉద్యోగ); 5 మహాయుద్ధ పర్వములు (భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక); 7 యుద్ధోత్తర పర్వములు (స్త్రీ, శాంతి, అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక); మరియు 1 పరా పర్వము (స్వర్గారోహణ పర్వము) కలవు. హరివంశములో 3 పర్వములు (హరివంశ పర్వము, విష్ణు పర్వము, భవిష్యత్పర్వము) కలవు.

మహాభారతములోని మొదటి ఐదు యుద్ధపూర్వ పర్వములు (I, II, III, IV, V) **'అ'**కార రూపము; రెండవ ఐదు యుద్ధపర్వములు (VI, VII, VIII, IX, X) **'ఉ'**కార రూపము; మూడవ యద్ధోత్తర 7 పర్వములు (XI, XII, XIII, XIV, XV, XVI, XVII) **'మ'**కార రూపము; 18వ (XVIII) పర్వము **బిందు (.)** రూపము. ఆ విధముగా మహాభారతము, **అ ఉ మ (.), ఓంకార** రూపము.

హరివంశములోని మూడు పర్వములు (I, II, III) **అ,ఉ,మ** రూపము; మరియు హరివంశ మహత్యము బిందు **(.)** రూపము.

ఈ విధముగా కురు వంశ చరిత్ర అయిన మహాభారతము మరియు యదు వంశ చరిత్రయైన హరివంశము రెండూ **ఓంకార** రూపములు. మొత్తము కలిపి **సంపూర్ణ మహాభారతము 21 పర్వములు.** పరమాత్మకు, మానవాళికి 21 దూర్వములు.

ఈ విధముగ మహాభారతము ఓంకార రూపములో ప్రపంచ స్వరూపదర్పణము. భగవద్గీత మహాభారతములోని 8 రత్నములయందు ఒక మహారత్నము. అట్టి 8 రత్నములు ఈ విధము.

1. నహుష ప్రశ్న : అగస్త్య మహర్షి శాపము వలన మహామహబలవంతమైన అజగర సర్ప రూపములో ఉండి భీముణ్ణి చుట్టి, నిస్సహాయునిగా చేసిన **'నహుష చక్రవర్తి'** ప్రశ్నలకు, భీమసేనుని విడిపించటానికి, ధర్మ స్వరూపుడైన **'యుధిష్ఠరుని'** సమాధానాల ఆఖ్యానమే, ఈ **"నహుష ప్రశ్న"** (మ.భా. III-180/181).

2. యక్ష ప్రశ్న : తన ప్రశ్నలకు సమాధానములిచ్చి, తన అనుమతి పొందకుండానే తన సరోవరములో నీళ్లు తాగి, నిర్జీవులై పడియున్న యుధిష్ఠరుని నలుగురు తమ్ములను చూసి, దుఃఖిస్తున్న యుధిష్టరుని సోదరులను కాపాడటానికి, ప్రశ్నలు వేసిన **'యక్షు'**ని ప్రశ్నలకు **'యుధిష్ఠిరుని'** ధర్మయుత సమాధానాల కథ (మ.భా. III-302/312/313/314).

3. విదుర నీతి : మరునాడు శ్రీకృష్ణుడు రాయభారానికి రానున్న నాటి రాత్రి, నిదురలేకుండా సతమతపడుతున్న ధృతరాష్ట్ర మహారాజుకు, నీతిబోధ చేసిన మహాత్ముడు విదురుని నీతిసారము యొక్క ఇతివృత్తము. (మ.భా. V-33 నుండి 40 వరకు).

4. సనత్సుజాతీయము : విధురుని నీతిబోధ తరువాత ఆత్మతత్త్వము, పరమాత్మ తత్త్వము తెలుసకోవాలన్న జిజ్ఞాసతో ధృతరాష్ట్రుడు ప్రార్థించగా, సనత్సుజాతుడు వచ్చి; ఆయనకు యోగ, జ్ఞానబోధ చేసిన సనత్సుజాతుని తత్త్వము, పరమాత్మను గూర్చి ప్రసంగము. (మ.భా. V-41 నుండి 46 వరకు).

5. శ్రీమద్భగవద్గీత : యుద్ధభూమి యందు కురుక్షేత్రములో యుద్ధము కన్న ముందు తనవారిని చూసి విషాదగ్రస్తుడై తన ధర్మాన్ని నెరవేర్చక, యుద్ధము నుండి విరమించబోనున్న అర్జునునికి, ప్రేరణ కలిగించడానికి సర్వోపనిషత్సారమైన గీతామృతాన్ని అందించిన జగద్గురువు శ్రీకృష్ణుని ఉపదేశము (మ.భా. VI-25 నుండి•42 వరకు)

6. శివ సహస్ర నామములు :

శాంతిపర్వములో భీష్మాచార్యులు పాండవులకు ధర్మ బోధ చేసిన తరువాత, అనుశాసన పర్వములో భీష్మాచార్యుల సమక్షములో తనకు **ఉపమన్యు మహర్షి** ఉపదేశించిన పరమశివుని దివ్యమైన **శివ సహస్రనామములు,** పాండవులకు శ్రీకృష్ణుడు బోధచేసిన ఇతిహాసము (మ.భా. XIII-17/18)

7. శ్రీ విష్ణు సహస్రనామములు :


అనుశాసన పర్వము చివర, ధర్మరాజు పరమ ధర్మము, పరమ తత్త్వము, పరమ సత్యము ఏదియని యుధిష్ఠరుడు అడిగిన ప్రశ్నలకు సమాధానముగా **భీష్మాచార్యులు** బోధించిన, **శ్రీ విష్ణు సహస్రనామములు** మరియు సహస్రనామబోధ తరువాత భీష్మాచార్యులు పాండవులకు ఆ పరమధర్మము, తత్త్వము భగవంతుడైన శ్రీకృష్ణుడేనని చూపించి తెలిపిన గాధ (మ.భా. XIII-149).


8. అనుగీతా :

అశ్వమేధ యజ్ఞము కన్నముందు, తాను గీత బోధను మరిచిపోయినాననీ, దాన్ని తిరిగి బోధించమని కోరిన అర్జునునికి, కొంత అసంతృప్తిని చూపించి, దయతో తత్త్వజ్ఞానాన్ని వేరే విధముగ మరల ఒకసారి శ్రీకృష్ణులు బోధించిన సంక్షిప్త శ్రీమద్భవద్గీతాయే **అనుగీత** (మ.భా. XIV-16 నుండి 51 వరకు)

శ్రీమద్భవద్గీతకు సంబంధించిన విచారణములు, తత్త్వములు, వివరములు మహాభారతములో కొన్ని కొన్ని చోట్ల, ముఖ్యంగా శాంతి పర్వములో మరియు అదే పర్వములోని, **'మోక్ష ధర్మ పర్వము'**లో కనిపిస్తాయి.

అశ్వమేధ పర్వములోని అనుగీతలో (మ.భా. XIV-16 నుండి 51 వరకు) కొన్ని విచారములు, శ్లోకములు భగవద్గీత ప్రకారము వున్నాయి. భగవద్గీతలోని రెండు శ్లోకములు (XIII-13, XIV-18) అనుగీతలో యథాతథముగా వున్నాయి (XIV-40,4, XIV-3,10). ఈ 8 జ్ఞానరత్నములే కాక **"ఉత్తర గీత"** అనే సుందరమైన అధ్యాత్మిక, యోగ బోధ మరల శ్రీ కృష్ణార్జున


ధర్మము : శాంతి
ధర్మము x అంహకారము
అహంకారము : సంఘర్షణ
ద్రష్ట
జ్ఞానము
కౌటిల్యము
నిరాకరణ
అహంకారము
శుద్ధత్వము
ధర్మము
అతిశయత
అంధత్వము
బలము
100 వాంఛలు
కౌరవులు
ఉత్కృష్టత
అనవలోకనము
సౌందర్యత్వము
అర్థము
ప్రతిజ్ఞ
నీతి
ప్రతిభ
కరుణ
బాహుబలము
పర్యావరణము
సాఫల్యమార్గము
క్రోధము
శక్తియుతము
సాయుజ్యము
అంతర్వర్షణ
46


ధర్మము : శాంతి
మహాభారతము
ధర్మము X అహంకారము
అహంకారము : సంఘర్షణ
ద్రష్ట
వ్యాసుడు
జ్ఞానము - శ్రీకృష్ణుడు
ధర్మము - యుధిష్ఠిరుడు
బలము - భీముడు
ఉత్కృష్టత - అర్జునుడు
అర్థము - నకులుడు
పర్యావరణము - సహదేవుడు
ప్రభావము - అభిమన్యుడు
కార్యసాధకత - ఘటోత్కచుడు
సమ్యక్‌దృష్టి - ద్రౌపది
శుద్ధత్వము
పాండురాజు
సౌందర్యత్వము
కుంతి
నిరాకరణ
భోగ
శక్తి సంఘర్షణ
బలరాముడు
కౌటిల్యము - శకుని
అహంకారము - దుర్యోధనుడు
అతిశయత - దుశ్శాసనుడు
100 వాంఛలు
కౌరవులు
ప్రతిజ్ఞ - భీష్ముడు
నీతి - విదురుడు
ప్రతిభ - ద్రోణాచార్యుడు
కరుణ - కృపాచార్యుడు
బాహుబలము - శల్యుడు
క్రోధము - అశ్వత్థామ
అంతర్ఘర్షణ - కర్ణుడు
అంధత్వము
ధృతరాష్ట్రుడు
అనవలోకనము
గాంధారి

సంవాదముగానున్నది. ఇది ఒక ఉత్కృష్ణ రచన మరియు దీనిపైన శ్రీ ఆదిశంకరాచార్యుల వారి పరమ గురువులు శ్రీ గౌడపాదాచార్యులవారు ప్రశంసనీయమైన వ్యాఖ్య వ్రాసినారు.

ఉత్తరగీత మహాభారతములోని భాగమేనని చెప్పబడినప్పటికిని, అది మహాభారతములోని ఏ ప్రతిలోను కానుపించుట లేదు. అయినా అది ఒక ఉత్తమమైన జ్ఞాన బోధయే. భగవద్గీతలోని ఒక శ్లోకము V-20, 21 ఉత్తరగీతలో I-11 గా వున్నది.

బ్రహ్మసూత్రములు ఋషులు, మునులు మరియు ద్రష్టల కొరకు, ఉపనిషత్తులు జ్ఞానులు మరియు విచారశీలుర కొరకు, భగవద్గీత అందరు సాధారణ, అసాధారణ జనుల కొరకు. ఇది సామాన్యులకు, మాన్యులకు, మహామాన్యులకు, అసామాన్యులకు అందరికీ మాన్యము, ఉపయోగకరము. ఇది మత విశ్వాసకులకు, అధ్యాత్మ నిష్ఠులకు, వేదాంతులకు స్వీకారము, మాన్యము అయినది.

ఇది అన్ని కుల - మత - జాతి - గోత్ర - సూత్ర - శాఖ - వేద - దేశ పరంపరల వారికి సమ్మత, సన్మాన, స్వీకార, సదాచార యోగ్యము. ఇది అన్ని విచార ధారల రసాయన అమృతము. ప్రేష్ఠ ఫలము (Passion Fruit) వలె దీనిలో అన్ని రుచులు, ఏ రుచి తలచుకుంటే ఆ రుచి అనుభూతి (Experience) అవుతాయి.



PASSON FRUIT

ఈ ప్రేష్ఠ ఫలమును వాపీలోని ఆర్యన్ పేపర్ ఇండస్ట్రీస్ మ్యానేజింగ్ డైరెక్టరు శ్రీ సునీల్ షాహా మరియు వల్లభ్ విద్యానగర్ నందలి ఎం.టి.సీ. మ్యానేజింగ్ డైరెక్టరు శ్రీమతి తరుణా ప్రయాస్విన్ పటేల్ గారలు రుచి చూపించినారు. అద్భుతము. ఇది సర్వఫల రుచి సమన్వయము.
మన భగవద్గీతా సందర్భములో ప్రేష్ట ఫలమే శ్రేష్ఠఫలము. సర్వ చైతన్యమార్గ సారసమన్వయము.
గీతా మార్గదర్శి శ్రీకృష్ణుడు, మార్గగామి అర్జునుని మధ్య రణరంగములో రథ సమీపములో అర్జునుడు దుర్యోధనాదులైన తన బంధువులతో యుద్ధము చేయటానికి విముఖుడై స్వధర్మ నిరాకరణ చేసిన సమయములో అయిన సంభాషణము, సంవాదము. ఇది శ్రేష్ఠము మరియు ప్రేష్ఠము.

వ్యాసమహర్షి తన సర్వజ్ఞ చైతన్యముతో ఆ సంవాదాన్ని ఒక మహత్తర ప్రేరణాపూర్వక 18 అధ్యాయముల, 700 శ్లోకముల గీతమాలగా సర్వతోముఖ జ్ఞాన గానంగా మార్చినారు. క్రింద పేజీలో చిత్రపటము-2 లో పాత్రల పేర్లు అధ్యాయములు, శ్లోకముల సంఖ్య చూడవచ్చును.

గీతలోని పదునెనిమిది అధ్యాయములు 1. విశాదము, 2. ప్రకాశము, 3. కర్మ, 4. జ్ఞానము, 5. నిస్సంగత్వము, 6. ఆత్మ సంమయము (ధ్యానము), 7. విజ్ఞానము, 8. బ్రహ్మము, 9. రహస్యము, 10. విభూతి, 11. దర్శనము, 12. భక్తి, 13. క్షేత్రము, 14. గుణములు, 15. పురుషోత్తముడు, 16. దివ్యత్వము, 17. శ్రద్ధ, 18. మోక్షసన్యాసము.

పేజీలు 52, 53లలో వీటిని చూడవచ్చును. విశాదము నుండి మోక్షము వరకు ఒక పెద్ద అద్భుత సుధారణ సహిత పరివర్తన.

ఈ పరివర్తన సాధన (ప్రయత్నము-జ్ఞానము), శోధన (ప్రార్థన-విజ్ఞానము), సందర్శన (ప్రేమ-ప్రజ్ఞానము) సిద్ధి (ప్రభ-సర్వజ్ఞానము) అనే నాలుగు అంచెల పరితలముల ద్వారా తీసుకొని వెళుతుంది.

మొదటి ఆరు అధ్యాయములు-విషాదము, ప్రకాశము, కర్మ, జ్ఞానము, నిస్సంగత్వము, ఆత్మసంయమము

(ధ్యానము)-అనునవి మానవీయ ప్రయత్నము, సాధనా రూపములు. వీని వలన మానవుడు సాధకుడుగా ముందరకు జరిగి జ్ఞానమునందుతాడు. ఇది మొదటి పరితలము. రెండవ పరితలములోని విజ్ఞానము, బ్రహ్మము, రహస్యము అను మూడు అధ్యాయములోలలో సాధకుడు ప్రార్థన, శోధన ద్వారా పైకి ఎదిగి విజ్ఞానమునంది ఆత్మ శోధకుడు-పరమాత్మ శోధకుడు అవుతాడు.

మూడవ పరితలములోని విభూతి, దర్శనము, భక్తి అను మూడు అధ్యాయములలో శోధకుడు విభూతి, దర్శనము ద్వారా లోనికి వెళ్లి ప్రజ్ఞానమునంది ప్రేమ, సందర్శన ద్వారా విశ్వరూపదర్శకుడు-ఆత్మరూప దర్శకుడు అవుతాడు.

నాలుగవ పరితలములోని క్షేత్రము, గుణములు, పురుషోత్తముడు, దివ్యత్వము, శ్రద్ధ, మోక్ష సన్యాసము అను ఆరు అధ్యాయములలో దర్శకుడు ప్రభ-సర్వజ్ఞానము పొంది సిద్ధినందుతాడు. సర్వజ్ఞానము ప్రభ, వెలుగు.

ఇది సర్వజ్ఞత. 52వ పేజీలోని పూర్ణభక్తి మరియు దివ్యత్వము (Total Dedication and Divine love) అనే చిత్రము చూస్తే విషాదము ఉండి రహస్యము వరకు గల 9 అధ్యాయములు ఇటు వైపు వున్నాయి. ఇది ఇహము. విభూతి నుండి మోక్షసన్యాసము వరకు గల 9 అధ్యాయములు అటువైపు వున్నాయి. అది పరము. ఇటు వైపు అయిన ఇహము మరియు అటువైపు అయిన పరము మధ్యలో ఒక అభేద్యమైన ఇనుప గోడ వంటి కుధ్యము కలదు. ఈ కుధ్యము విచిత్రము. ఇటువైపు నుండి అటుచూడ శక్యముగాదు కాని అటువైపు నుండి ఇటు చక్కగా చూడవచ్చును. (కారులోని వారు విశిష్ఠ వర్ణము కల అద్దముల వలన బయట దృశ్యము చూడగలరు కాని బయటవారు లోపలవున్న వారిని చూడలేరు.)

ఈ ఇనుపగోడ ఇటువైపు ఉన్న మొదటి 6 అధ్యాయములు - విషాదము నుండి ఆత్మ సంయమముల వరకు - ఒక నిచ్చెన వంటివి. నిచ్చెనలో 6 అడ్డకట్టలు (అధ్యాయములు కలవు). ప్రారంభములో సాధకుడు స్వంత ప్రయత్నముతో ఒక్కొక్క అడ్డకట్టెలు ఎక్కాలి ఇది సాధన.

ఇక రెండవ అంచె అయిన 3 అధ్యాయములు (7,8,9) ఇటువైపు మరియు తదుపరి మూడు అధ్యాయములు (10,11,12) అటువైపు కలిపి ఒక 6 బల్లల పట్టా (Conveyorbelt). నిచ్చెన అంటే స్వంత ప్రయత్నము. దాటించే పట్టాపై అంటే, అది ముందుకు కదులుతుంది మరియు దానిపైన మనమూ నడువవచ్చును. ఇది ఒక అద్భుతమైన భాగస్వామ్యము. (ఇది సాధకుడు-సాధ్యము, జీవాత్మ-పరమాత్మ, నరుడు-నారాయణ, ఇటు-అటుల భాగస్వామ్యము). మన సాధనా వుంటుంది మరియు పైకి లాగే సహాయ్యమూ వుంటుంది.

అయితే మధ్యలో ఇనుపగోడ వుంది కదా. పట్టా, గోడలో వున్న 6 అధ్యాయముల ఎడబాటు (Seperation-Opening) లో నుంచి వెలుతుంది. కాని సాధకుడు వెళ్ళలేడు. గోడకు కొట్టుకోవటమే. 9వ అధ్యాయము (పట్టాలోని3వ బల్ల) చివర ముందుకువెళ్ళలేక వెనుకకు రాలేక అక్కడే జారిపోతుంటూ వుంటాడు. మరి అటువైపుకు (పరముపైపుకు) వెళ్ళడము ఎలా ? ఈ అభేద్య కుధ్యములో మధ్యలో 9 మరియు 10వ అధ్యాయముల సంధిలో ఒక సూక్ష్మాతి సూక్ష్మమైన (అణువుకన్న అణువు) దివ్య అతీతముక్తి రంధ్రము (Quantam Hole) అవకాశము వున్నది.

మానవ చక్షువుకు ఇది కనిపించదు. అది కనిపించటానికి, దానిలో దూరి అటువైపు వెళ్లటానికి గల రహస్యము **9వ అధ్యాయము చివరి 34 శ్లోకములో వున్నది.**

శ్లో॥ మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి యుక్తైవ మాత్మానం మత్పరాయణః ॥
(IX-34)

మనము నాకు నిచ్చి నాభక్తుడవు కమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
విను యుక్తాత్ముడవు నాయందు నీవు కమ్ము
కను నా పరాయణుడవై నీవు నన్ను పొందు


భక్తుడు భక్తితో, సమర్పణతో, యుక్తాత్మ యోగముతో, పూర్ణపరాయణతతో-భౌతిక మానసిక బౌద్ధిక, అధ్యాత్మిక - ఐక్య భావనతో భగవత్ స్పర్శ, అనుగ్రహము చెంది ముక్తి ద్వారము చేరి పరమాత్మ ప్రేమలో మోక్షము వరకు ఉత్థావము కావచ్చును.

ఇది సూక్ష్మచైతన్య ద్వారము, ముక్తిద్వారము. ఇహము పరము మధ్యలోవున్న సూక్ష్మాతిసూక్ష ద్వారము తెరువగానె

మానవత్వము నుండి దివ్యత్వము వైపు

స్వతంత్రత	సర్వ శ్రేష్ఠ స్థితి	ఏడు	18 మోక్షము	దివ్యత్వము
సమర్పణము			17 శ్రద్ధ	
పూర్ణ సకారము			16 దివ్యత్వము	
శ్రేష్ఠతరము			15 పురుషోత్తముడు	
అతీతము			14 గుణములు	
ఉత్సాహము			13 క్షేత్రము	
నిష్ఠ	శ్రేష్ఠ స్థితి	సంపద్గతి	12 భక్తి	సర్వము
ప్రేరణ			11 దర్శనము	
ప్రశంస			10 విభూతి	
బాధ్యత	శ్రేష్ఠ స్థితి	ఆరు	9 రహస్యము	శని
సంధానము			8 బ్రహ్మము	
అంతర్దృష్టి			7 విజ్ఞానము	
స్థిరత్వము	సర్వ శ్రేష్ఠ స్థితి	ఐదు	6 ఆత్మసంయము	మానవత్వము
తటస్థత			5 నిస్సంగత్వము	
బుద్ధి			4 జ్ఞానము	
యోగ దానము			3 కర్మ	
ఆశాకిరణము			2 ప్రకాశము	
నిరాశ			1 విషాదము	

పూర్ణశ్రద్ధ మరియు దివ్యప్రేమ



అది ఇటువైపు నుండి అటువైపుకు సొరంగము లో వలె గోడ నుండి వెళుతుంది. అటువెళ్లగానే రహస్యము నుండి విభూతివైపు సాధకుడికి ప్రేమాహ్వానము అందుతుంది.

శ్లో॥ భూయః ఏవ మహాబాహో ! శ్రుణు మే పరమం వచః । కానుచుంటి నిపుడు మహాబాహు !
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥ యీ నా వాక్యములు నీకు ప్రియములాయె
X-1 విను పరమ వచనములు చెప్ప బోదు
నేను హితకాముడను నీకు గాద

ఈ పట్టా అటుచేరగానే అద్భుతమైన దివ్యాకాశము, దివ్యక్షేత్రము వుంటుంది. 13 అధ్యాయము నుండి 18 అధ్యాయము వరకు ఇది ఒక లిప్త (ఎత్తు పీట). ఇక్కడ సర్వజ్ఞానప్రభ వెలుగుతుంది. ఈ చివరి 6 అధ్యాయముల పేర్లు బహుచిత్రము. క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము, గుణత్రయ విభాగ యోగము, పురుషోత్తమ (క్షర-అక్షర విభాగ యోగము), దైవాసుర విభాగ యోగము, శ్రద్ధాత్రయ విభాగ యోగము, మోక్షసన్యాస యోగము.

పాలు, నీరు వేరుకాగానే వచ్చే వెన్నలాగ మోక్షము అవుతుంది. నిచ్చెన నుండి దాటు బల్ల నుండి ఎత్తుపీట పైన నుండి మోక్ష స్థితి వరకు ఈ ఊర్ధ్వయానము. ప్రయత్నము నుండి ప్రార్థన నుండి ప్రేమ నుండి ప్రభ వరకు ఈ దివ్యయానము. సాధన నుండి, శోధన నుండి సందర్శన నుండి సిద్ధి వరకు ఆనందయానము.

జ్ఞానము నుండి విజ్ఞానము నుండి ప్రజ్ఞానము నుండి సర్వజ్ఞానము వరకు ఈ దేవయానము.

మొదటి అంచె సాధన **(అ)**, రెండవ అంచె శోధన **(ఉ)**, మూడవ అంచె సందర్శన **(మ)**, లక్ష్యము-సిద్ధి **(.)**

అ ఉ మ (.) అంటే ఓంకారము
శ్రీమద్భగవద్గీత కూడా **ఓంకార** స్వరూపము.
మహాభారతము **జగద్రూప** ఓంకారము.
శ్రీమద్భగవద్గీత **చైతన్యరూప** ఓంకారము.
మహాభారతము మరియు శ్రీమద్భగవద్గీత జగత్తు మరియు చైతన్యము.

<u>శ్రీమద్భగవద్గీత మహాభారతములోన వెలిగే చైతన్యము :</u> మధ్యేమహాభారతం !
<u>మహాభారతములో శ్రీమద్భగవద్గీత :</u>

శ్రీమద్భగవద్గీత మహాభారతములో ఆరవది (VI) ఐన భీష్మ పర్వములో (భీష్మునియందు కృష్ణార్జునులు!) దర్శనమిస్తుంది.

మహాభారతము యొక్క మొదటి పేరు జయకావ్యము. జయము యొక్క కావ్యగానము (గోపాలకృష్ణుని వేణుగానము వలె, సారథి కృష్ణుని గీతాగానము అద్భుతము, మధురము, దివ్యము. శ్రోతలకు, సర్వజగత్తుకు, పరమానందదాయకము) ఈ జయగానాన్ని "భగవానుడైన శ్రీకృష్ణుడు భక్తుడైన అర్జునునకు విపించనది." జ్ఞాన విజ్ఞానదాయకుడైన శ్రీ వ్యాసమహర్షి చెప్పితే, బుద్ధి-సిద్ధి దాయకుడైన శ్రీ గణేశులవారు వ్రాసినారు. అపుడు దీనిలో 8800 శ్లోకాలు వుండినాయి.

ఈ జయ కావ్యాన్ని శ్రీ వ్యాసమహర్షి అనుజ్ఞతో ద్వాపర యుగాంతములో, జనమేజయ చక్రవర్తికి, వ్యాసముని శిశ్యులైన వైశంపాయన మహర్షి చెప్పినారు. మూలజయ కావ్యముతో పాటు కథా సమయములో జనమేజయుడు అడిగిన ఎన్నో ప్రశ్నలతో పాటు వైశంపాయనుని సమాధానాలు కలిసి కావ్యము పెరిగి 24000 శ్లోకాలు అయినాయి. దానికి "భారతము" అని పేరునిచ్చినారు. వైశంపాయనులు, కురు క్షేత్రములో జనమేజయ యజ్ఞ సభాసదులకు చెప్పినపుడు, ఆ వినిన వారిలో ఉగ్రశ్రవసుడు అనే లోమహర్షణ పుత్రుడు ఐన **సౌతి** అనే మహాజ్ఞాని వేద, ఇతిహాస, పురాణవిదుడు వుండినాడు.

ఆ లోమహర్షణి సౌతి ఉగ్రశ్రవుడు **నైమిశారణ్యము**లో సత్రయాగము చేస్తున్న శౌనకాది మహర్షులకు వారి కోరిక పై ఆ ఇతిహాసాన్ని వినిపించినారు. ఋషులు అడిగిన ప్రశ్నలకు సౌతి చెప్పిన సమాధానాలు కలిసి, కురువంశ చరిత్రతోపాటు హరివంశ చరిత్ర కూడుకొని, లక్ష శ్లోకాలు అయినాయి. అపుడు దానిని మహాభారతము అని అనినారు. వామనుడు విక్రముడైనట్లు జయము ఇంతింతై అంతంతకూ ఎదిగి మహాభారతమైంది.

శాస్త్రజ్ఞులు, జ్ఞానుల ప్రకారము మహాభారతము (400 B.C.E.) ప్రాంతములో వ్రాయబడినది. అయితే మహాభారతము, భారతయుద్ధము 800 నుండి 900 B.C.E. ప్రాంతములో జరిగినదని చారిత్రకులు, పౌరాణికులు అభిప్రాయపడినారు.

ఈ విధముగా మహాభారతానికి, ఆవరకే (నైమిశారణ్యము వరకు) 3 ప్రతులు (Editions), జయము, భారతము, మహాభారతము అనేవి వుండినాయి.

మహాభారతములోని శ్లోకముల సంఖ్య :

మహాభారతములో ప్రారంభములో 2వ అధ్యాయము అనుక్రమణిక పర్వములో ఒక అద్భుతమైన స్వపర్యవేక్షక (Self-Verification) నాణ్యతా నిశ్చితార్థ వ్యవస్థ (Quality Assurance Sytem) వున్నది. ఆ అనుక్రమణికలోనే అధ్యాయముల ప్రకారము శ్లోకముల సంఖ్య ఇవ్వబడినది. ఇది తరువాత ప్రతుల వారికి నొక సరియైన సదుపాయము.

మహాభారతానికి దేశం నిండా, విదేశాలలో కూడా, వివిధ భాషలలో ప్రతులు లభించినాయి. ఈ ప్రతులలో శ్లోకముల సంఖ్య మరియు పాఠబేధములు వేరు వేరుగా వున్నాయి. కొన్ని కొన్ని చోట్ల వివిధ పర్వములలోని ఉప పర్వములలో అధ్యాయముల, శ్లోకముల బేధములు కూడా వున్నాయి.

అయితే దీనినన్నిటిని పరిశోధించి, పరిశీలించి ఒక సక్రమ వ్యవస్థ చేయించిన సంస్థలు వారి ముద్రణలు, ప్రచురణలు వున్నాయి.

మహాభారత ప్రచురణలు :

ముఖ్యంగా నాలుగు విశ్వసనీయ మహాభారత ప్రచురణలు మనకు లభిస్తున్నాయి.

(a) కలకత్తా ప్రతి : ఈ ప్రతి కీ.శ. 1834-39లో దేవనాగరి లిపిలో, అనేక ప్రతులను పరిశీలించి, హరివంశ పురాణముతో కలిసియున్న దానిని (21 పర్వములు-18+3) ప్రచురించినారు. 1982లో శ్రీ ప్రతాప చంద్ర రాయ్ గారు దీనిని Hand Book రీతిలో కూడా ప్రచురించినారు. దీనిని శ్రీ కిసరీ మోహన్ గంగూలీ గారు ఆంగ్లములోనికి అద్భుతంగా అనువదించినారు.

(b) ముంబాయి ప్రతి : ఇది 1862లో నీలకంఠీయ వాఖ్యతోపాటు దేవనాగరి లిపిలో ప్రచురించబడింది.

(c) (చెన్నై) మద్రాసు ప్రతి : ఇది 1855-60లో మద్రాసులో 4 భాగములలో తెలుగు లిపిలో హరివంశ పురాణముతో బాటు, నీలకంఠీయ వ్యాఖ్యతో పాటు ప్రచురించబడినది. ఇది అందరిచే స్వీకరించబడిన, గౌరవించబడిన ప్రతి.

(d) పుణే ప్రతి : ఇది 1966లో 24 భాగములతో భండార్కర్ ఓరియంటల్‌లో రిసర్చ్ ఇనిస్టిట్యూట్ (BHANDARKAR ORIENTAL RESEARCH INSTITUTE - భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్) (BORI) పూనా వారిచే ప్రచురించబడినది. ఇది డా॥ సుఖ్తాంకర్, డా॥ బేల్‌వాల్‌కర్, డా॥ వైద్య మరియు డా॥ దాండేకర్ గారలచే పరిష్కరించబడినది. ఇది చాలా పరిశోధన చేయబడిన విమర్శాత్మక విశ్వసనీయ ప్రచురణ. కలకత్తా మరియు బొంబాయి ప్రచురణలు దేవనాగరిలో వున్నాయి.

బోరి (BORI) (BHANDARKAR ORIENTAL RESEARCH INSTITUTE)-భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్)

1866 స్థాపించబడినది. మహారాష్ట్రకు చెందిన బోరి (BORI) (BHANDARKAR ORIENTAL RESEARCH INSTITUTE)-భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్) (BORI) ప్రచురణ చాలా పరిశోధించబడిన, వ్యవస్థీకరించబడిన, విమర్శనాత్మకమైన ప్రతి.

పటలము 1లో ప్రతి పర్వములో గల అధ్యాయములు, శ్లోకముల సంఖ్య, ఉగ్రశ్రవసౌతి అనుక్రమణిక, నీలకంఠీయ వ్యాఖ్య, కుంభకోణము ప్రచురణ మరియు బోరి (BORI) (BHANDARKAR ORIENTAL RESEARCH INSTITUTE-భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్) (BORI) ప్రచురణ ప్రకారము ప్రక్క పేజీలో ఇవ్వబడినవి.

బోరి (BHANDARKAR ORIENTAL RESEARCH INSTITUTE-భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్) (BORI) వారి ప్రతి ఒక వ్యవస్థీకరమైన నిర్ధుష్టమైన నిక్కచ్చి ప్రతి అయితే, నీలకంఠీయ ప్రతి చాలా మంది పండితులచే, ప్రవచకులచే స్వీకరించి ఒప్పుకొనబడిన ప్రతి. తెలుగులో ఖ్యాతి చెందిన శ్రీ సామవేదం శణ్ముఖ శర్మ గారు, శ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ గారు మొదలైన ప్రవచన కర్తలు నీలకంఠీయ వ్యాఖ్యనే ఆదరించి ఉపయోగించుకొంటారు.

మహాభారతములో సంపూర్ణమైన, సమగ్రమైన, గౌరవనీయమైన మహాభారతము మరియు హరివంశము పై గల వ్యాఖ్య **ఒక నీలకంఠీయ వ్యాఖ్యయే.**

సంపూర్ణ మహాభారతముపై సమగ్ర వ్యాఖ్య వ్రాసిన శ్రీ నీలకంఠ చతుర్ధర్, గోదావరీ తీరములో, షిర్డీ దగ్గరి కోపర్‌గాంవ్ (కర్పూర గ్రామము)లో జన్మించి, కాశీకి వెళ్ళి, ఒక శ్లాఘనీయమైన అద్వైత వేదాంతిగా పేరొందినారు. ఆయన సంస్కృత భాషా సాహిత్యము, వేదాంతము, అద్వైతములపై ఎన్నియో రచనలు చేసినా, మహాభారతము పైన ఆయన వ్రాసిన శ్రేష్ఠమైన వ్యాఖ్య వలన చిరస్మరణీయులు అయినారు. ఆయన వ్యాఖ్య దక్షిణాత్య విద్వాంసుడు, 16వ శబ్దానికి చెందిన మహాజ్ఞాని **శ్రీ అప్పయ్య దీక్షితుల** వారి **"భారత తాత్పర్య సంగ్రహము"** అను వ్యాఖ్యానమునకు దగ్గరగా సరితూగుచున్నది.

నీలకంఠుల వారి విచారణధోరణి, రచనా సరళి **"శ్రీ ఆదిశంకరాచార్యులు, శ్రీ సురేశ్వరాచార్యులు, శ్రీ వాచస్పతి మిశ్ర, శ్రీ విద్యారణ్య స్వామి"** మొదలైన అద్వైతుల కోవకు, స్థాయికి చెందినదై వున్నది. **"మహాభారత ప్రతిభ"** (పేజీ 69) అనే పాత్రపటము (BOX) లో మహాభారతము యొక్క సంక్షిప్త సమాస సారము, హరివంశము యొక్క 3 పర్వములతో కలిసి, 21 పర్వముల సంగ్రహములో 21 మహాభారత కీలకములనదగు ముఖ్య శ్లోకములతో కూడి ఇవ్వబడినది.

కుంభకోణము వారి ప్రతి తెలుగులోనున్నది మరియు నిది నీలకంఠీయ ప్రతికి సమానముగా ఉన్నది. దక్షిణ భారతములోని కుంభకోణములో లభించినది.

ఈ ఆధునిక సమయములలో మనకు లభించే మహాభారతములలో ముఖ్యమైన, సంస్కృత శ్లోకములతో పాటు హిందీలో కాని ఆంగ్లములో కాని అర్థము ఇవ్వబడిన, ప్రచురణలు నాలుగు వున్నాయి.

1. శ్రీ మహాభారతమ్, సంస్కృతములో నీలకంఠీయ వ్యాఖ్యా సహితము, సంపాదకులు – పండిత్ రామచంద్రశాస్త్రి కింజల్ వాడేకర్, చిత్రశాలప్రెస్, పూనా, 1931 ఎ.డి. ఇది హరివంశ పురాణముతో బాటు వున్నది.
2. మహాభారతమ్, సంస్కృతం/హింది, ముఖ్యసంపాదకులు : శ్రీపాద్ దామోదర్ సాత్వలేకర్, స్వాధ్యాయ మండల్, పార్డి, పల్‌సాడ్ జిల్లా, గుజరాత్ 1968. ఇది బోరి (BORI-భండార్కర్ ఓరియంటల్ రిసర్చ్ ఇనిస్టిట్యూట్) ప్రతిపై ఆధారపడి వున్నది.
3. మహాభారతమ్, సంస్కృత్/హిందీ, రామ్‌నారాయణ్ దత్త్ శాస్త్రి పాండేయ, గీతాప్రెస్, గోరఖ్‌పూర్ (గో రక్షాపురం), యు.పి. సంవత్ 2067 (2013 AD)

4. మహాభారత, సంస్కృతం/ఆంగ్లము, మన్మథ్‌నాథ్ దత్త్, పరిమల్ పబ్లికేషన్స్, డిల్లీ, 2013. ఇది కలకత్తా మరియు నీలకంఠీయ ప్రతులపై ఆధారపడియున్నది.

భగవద్గీత శ్లోకముల సంఖ్య :

మహాభారతములోని అన్ని ప్రతులలో – నీలకంఠీయ, కుంభకోణము, బోరి (BORI-భండార్కర్ ఓరియంటల్‌లో రిసర్చ్ ఇనిస్టిట్యూట్), స్వాధ్యాయ మండల్, గీతాప్రెస్, చిత్రశాల ప్రతులలో **"శ్రీమద్భగవద్గీత"** లోని శ్లోకముల సంఖ్య 700గా వున్నది.

శ్లో॥ ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।	**ప్రకృతి యేది పురుషుండు నెవరు**
ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ॥	**క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు**
X-1	**మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది**
	భారత ! అదియంత చెప్పెద వినుము నీవు

కొన్ని కొన్ని గీతప్రతులలో ఈ శ్లోకము లేదు. ఈ విధముగా పైన ఉదహరించిన అన్నీ మహా భారతములలోని **"శ్రీమద్భగవద్గీత"**లలో 700 శ్లోకములు వున్నాయి.

శ్రీ ఆదిశంకరాచార్యుల వారు తమ **"శ్రీమద్భగవద్గీత"** భాష్యములో ఇలా చెప్పినారు.

"తం ధర్మం భగవతా యధోప దిష్టం వేద వ్యాసః సర్వజ్ఞః భగవాన్ గీతాఖ్యైః సప్తభిః శ్లోకశతైః ఉపనిబబన్ధ తదిదం గీతాశాస్త్రం సమస్త వేదార్థసార సంగ్రహ భూతం దుర్విజ్ఞేయార్థం" భ.గీ.భా. I-1.

"భగవంతుడు ఉపదేశించింది ఉపదేశించినట్లుగా, సర్వజ్ఞుడు, భగవానుడు అయిన వేదవ్యాసుడు ఆ ధర్మాన్ని గీతలు అను పేరు గల ఎడువందల శ్లోకములలో కూర్చినాడు"

ఈ మాటలలో **"శ్రీమదాంధ్ర భగవద్గీతా"**లో 700 శ్లోకములు వున్నాయని స్పష్టముగా చెప్పినారు. 'శ్రీ జ్ఞానేశ్వరీ"ని మనకు ప్రసాదించిన శ్రీ జ్ఞాన్‌దేవ్ మహారాజ్ 700 శ్లోకముల గురించి నొక్కి నొక్కి మరల మరల చెప్పినారు.

మనకు దొరికే అన్ని గీతలలో 700 శ్లోకములే వున్నాయి. ఆ విధముగా గీతలోని 700 శ్లోకములు ఒక పరిమాణము, ప్రమాణము, మానము, కొలత అయినది. అందరిచే స్వీకరించబడిన స్థాయి (Standard) అయినది. ఈ 700 శ్లోకముల గీత మానవాళికి, జగత్తుకు అద్భుతంగా, శ్రేష్ఠముగా, బహుముఖంగా, సులభముగా ఉపయోగము, లాభదాయకము, ముక్తి దాయకము అయినది. కావున, ఇపుడు పవిత్రమైన **"శ్రీమద్భగవద్గీత"**ను 700 శ్లోకములను సంస్కృతములో, శ్రీ మదాంధ్ర భగవద్గీతను తెలుగులో దర్శించుకొందాము.

తెలుగులో పద్యరూపములోనున్న **"శ్రీమదాంధ్ర భగవద్గీత"** నారాయణ ద్వారా 1983లో చేయబడినది. ఇది పద పద అనువాదము కాదు. అందరికీ అర్థమయ్యే విధముగా స్వంత ఆనందము, సమాజ ఉపయోగము కొరకు (మనవాళ్లందరికీ ఈ మిఠాయి దొరకాలనే ఆతృతతో) వ్రాయబడినది. ఇది ఎన్నియో సభలలో, పాఠశాలలలో చదువబడినది. మూలశ్లోకముల స్థాయి వుంచుతూనే మన మాటలో చెప్పబడినది. ప్రతి పద్యములో మూల శ్లోకములలోని అర్థము, భావము, సందేశము, ధ్వని మీ హృదయాలలో కొంచెమైనా రింగుమంటే మాకు (శ్రీ సీతారామ సేవాసదన్ వారికి) ధన్యత్వము అందుతుంది.

శ్రీమద్భగవద్గీత లోనికి స్వాగతము

సుజన-నారాయణ

మహాభారత సంస్కరణలు - అధ్యాయములు

				పర్వము	అనుక్రమణిక ప్రకారం		నీలకంఠీయ ప్రతి		కుంభకోణము ప్రతి		బోరి ప్రతి	
					అధ్యాయాలు	శ్లోకములు	అధ్యాయాలు	శ్లోకములు	అధ్యాయాలు	శ్లోకములు	అధ్యాయాలు	శ్లోకములు
పూర్వము యుద్ధ	ప్రారంభము	అ	1.	ఆది పర్వము	277	8884	234	8466	260	10998	218	7984
			2.	సభా పర్వము	78	2511	82	2702	103	4377	72	2511
			3.	వన (అరణ్య) పర్వము	239	11664	325	11854	325	14081	269	11664
			4.	విరాట పర్వము	67	2040	82	2327	78	3575	67	2050
			5.	ఉద్యోగ పర్వము	186	6698	196	6628	126	6752	186	6696
యుద్ధము	ప్రథమ	ఉ	6.	భీష్మ పర్వము	117	5884	122	5827	122	5908	117	5584
			7.	ద్రోణ పర్వము	170	8909	202	9523	203	10127	170	7909
			8.	కర్ణ పర్వము	69	4964	66	4987	101	4986	69	4900
			9.	శల్య పర్వము	59	3220	65	3608	66	3594	59	3220
			10.	సౌప్తిక పర్వము	18	870	18	820	18	825	18	870
యుద్ధానంతరము	ప్రశాంతి	మ	11.	స్త్రీ పర్వము	27	775	27	826	27	807	27	775
			12.	శాంతి పర్వము	329	14732	366	13732	374	15153	339	14525
			13.	అనుశాసన పర్వము	146	8000	169	7839	274	10183	146	6720
			14.	అశ్వమేధిక పర్వము	103	3320	92	2842	118	4543	133	3320
			15.	ఆశ్రమవాస పర్వము	42	1506	39	1085	41	1098	42	1506
			16.	మౌసల పర్వము	8	320	8	287	9	300	8	300
			17.	మహా ప్రస్థానిక పర్వము	3	120	3	109	3	111	3	120
స్వర్గము	ప్రభుత్వ	(.)	18.	స్వర్గారోహణ పర్వము	5	209	6	307	6	337	5	200
				హరి వంశము	263	12000	263	12000	263	12000	263	12000
				మొత్తము		96836		95826		98545		94246
				అనుక్రమణిక		96836		96836		96836		96836
				ప్రకారము		0		-1010		+1709		+2590
				అనుక్రమణిక బేధము		అవియే		తక్కువ		ఎక్కువ		తక్కువ

(Source) **మూలము : మహాభారతము, 14వ పేజి, డా॥ శ్రీపాద దామోదర్ సాత్వలేకర్, స్వధ్యాయ మండలి, పర్ది,1968.**

పురుషార్థములు-జీవన లక్ష్యములు

మహాభారతములో చతర్విధ పురుషార్థ సాధన గురించి చాలా ప్రాముఖ్యము ఇవ్వబడినది. ఈ నాలుగు పురుషార్థములు జీవనములో ముఖ్యమైన లక్ష్యములు, గమ్యములు, సాధనీయములు, సాధనా యోగ్యములుగా నిరూపించబడినవి.

మనుష్యజన్మ యొక్క నాలుగు పురుషార్థములు :

1. ధర్మము (Ethics)
2. అర్థము (Economy)
3. కామము (Expectations)
4. మోక్షము (Enlightment)

ఈ ధర్మార్థకామ మోక్షములే జీవనములో నడువవలసినవి, ఆర్జించవలసినవి, పొందవలసినవి మరియు సిద్ధించుకొనవలసినది.

ధర్మప్రవర్ధన, అర్థసంపాదన, కామసిద్ధి, మోక్షప్రాప్తి జీవనాన్ని సార్థకము చేస్తాయి.

సత్యముతో కూడిన ధర్మము, ఆర్జవముతో కూడిన అర్థము, ధర్మముతో కూడిన కామము, జ్ఞానముతో కూడిన మోక్షము శుద్ధము, పూర్ణము, పవిత్రము మరియు దివ్యము.

మహాభారతము ధర్మార్థకామ మోక్షముల విజ్ఞానమునకు, ఆచరణలకు, విధులకు, విధానములకు ఒక మార్గదర్శక విజ్ఞాన సర్వస్వము.

"ధర్మేచ అర్థేచ కామే చ మోక్షే చ భరతర్షభ !
యదిహాస్తి తదన్యత్ర నేహాస్తి న తత్ క్వచిత్" !! (మ.భా I-56-33)

ధర్మకామమోక్షముల గురించి ఏవి అన్నీ మహాభారతములో వున్నవో అవి అన్నీ జగత్తులో వున్నాయి దీనిలో లేనివి వేరెక్కడా లేవు.

శ్రీ కృష్ణుడు, భీష్ముడు, విదురుడు, వసుదేవుడు, నందుడు, యుధిష్ఠరుడు, అర్జునుడు, (కొంత వరకు) కర్ణుడు, కుంతి, గాంధారి, ద్రౌపది, రుక్మిణి, గురువులైన వ్యాసమహర్షి, ఉపమన్యు మహర్షి మరియు ఎందరో మహర్షులు, ధర్మవ్యాధుడు, ఏకలవ్యుడు మరియు ఎందరో మహానుభావులు. ధర్మమును పాటించినారు. పురుషార్థములను సాధించినారు మరియు ప్రత్యక్షంగా పరోక్షంగా బోధించినారు. ఈ విధముగా మహాభారతము జీవనదర్పణము మరియు ఆచరణా మార్గదర్శిని.

సంక్షిప్త గీత సార సారము

(అగ్ని పురాణములో గీత సారము క్లుప్తముగా ముచ్చటైన మూడు శ్లోకములలో చెప్పబడినవి.)

1. **యౌధిష్ఠరీ కురుక్షేత్రమ్**
యయౌ ధార్యోధనీ చమూః ।
భీష్మద్రోణాదికాన్ దృష్ట్వా
నాయుధ్యతి గురూనితి ॥

1. యుధిష్ఠరుని సేవ కురుక్షేత్రమ్ము నందు
ధుర్యోధనుని సైన్యమునెదుర్కొనినయపుడు
భీష్మద్రోణాదులను చూసి యర్జునుండ నేను
నేను గురువులతో యుద్ధము చేయబోను

2. **పార్థం హ్యువాచ భగవాన్**
న శోచ్యా భీష్మముఖ్యకాః ।
శరీరాణి వినాశీనీ
న శరీరీ వినశ్యతి ॥

2. అపుడు పార్థునికి భగవానుడనెను
భీష్మాదులు శోకింప దగిన వారు కారు
శరీరములకు వినాశమ్ము యుండు
శరీరికి ఎపుడును నాశమ్ము లేదు

3. **అయమాత్మా పరమ్ బ్రహ్మ**
అహమ్ బ్రహ్మాస్మి విద్ధితమ్ ।
సిద్ధ్యస్సిద్ధ్యో సమో యోగీ
రాజధర్మమ్ ప్రపాలయ ॥

3. ఈ ఆత్మయే పరం బ్రహ్మ
"నేను బ్రహ్మము" నని తెలిసి నీవు
సిద్ధ్యస్సిద్ధుల సమ యోగి వగుచు
రాజధర్మమును పరిపాలించవోయి !

అగ్ని పురాణము 14-1/2/3

శ్రీకృష్ణ పరమాత్మ ఒక పరమోత్తమ అధ్యాత్మిక, వైజ్ఞానిక, జీవనమార్గ మరియు నిర్వహణ శాస్త్ర గురు వర్యులు. వారు ఒకే దివ్య బోధనలో అధ్యాత్మిక విలువలు, ప్రస్తుత వాస్తవ్యములు, శోక రాహిత్యము, జయాప జయములను దాటు సమత్వము, స్వధర్మ పరిపాలన యొక్క తప్పించరాని అవశ్యకత, ఒక బాధ్యతాయుత నాయకుని యొక్క ప్రవర్తన మరియు అనేక ముఖ్య విషయముల గూర్చి సులభంగా అర్థమయ్యే రీతిలో తెలిపినారు. శ్రీకృష్ణుడు ఒక ప్రేరణాపూర్వక బాధ్యతాయుత బోధకుడు మరియు మన అర్జునుడు ఒక బాధ్యతాయుత నాయకుడు.

'గీతా సార'సారము

"శ్రీమద్భగవద్గీత" యొక్క సారాతిసారము గీతలోని మొదటి మరియు చివరి పదములలోనే ఇమిడి వున్నది. **"శ్రీమద్భగవద్గీత"**లోని మొదటి శ్లోకము యొక్క మొదటి పదము **"ధర్మ"** మరియు చివరి శ్లోకము యొక్క చివరి పదము **"మమ".** ఈ విధముగా "మమ ధర్మ"–స్వధర్మమే, స్వంత బాధ్యతయే, స్వకీయ కర్తవ్యమే భగవద్గీత యొక్క సందేశము, అర్థము, భావము, సారము. "మమ ధర్మ" పాలనయే శ్రీకృష్ణుల వారి జీవన, బోధన సారము.

శ్రీ గీత జ్యోతి

1. ధర్మ రూపంబై వెలుగు జ్యోతి దేజంపు రాశి
మర్మములకు నిఘంటువు జూపు విడదీసి
కర్మ జ్ఞాన భక్తి ధ్యాన ధారలు కలియు వారాశి
నిర్మల విద్యాబోధిని గీతా దెలుపు వడబోసి

2. సమత్వమున ద్వంద్వముల చూపించు సూచి
సమదర్శనత్వము సరి నేర్పించు పాఠశాల
సమమె యోగమని గట్టిగ మ్రోయించు ఘంట
సమముగ సర్వజనుల తూయించు త్రాసు గీతా

3. సర్వము బ్రహ్మమయము యనుచు
సర్వ హృదయముల విష్ఠితంబనుచు
మరి ఓం తత్ సత్ యను గొప్ప మాట యనుచు
పరమ వాక్యములను పలికెడి వాణి గీతా

4. భక్తి యోగమున శరణు అనుచు
కర్మ యోగమున ఫలముల అనాసక్తి యనుచు
జ్ఞాన యోగమున ఆత్మపరమాత్మ యనుచు
ధ్యాన యోగమున సమాధిన అద్వైత మనుచు
నాలుగు యోగముల ముక్తి మార్గమ్ము గీత

5. భీరుని ధీరునిగా నది మార్చివేయు
సరి నజ్ఞానికి జ్ఞానంబు గల్గజేయు
నరుని నారాయణ సమము జేయు
మరి సామాన్యు మాన్యుగ గీత జేయు

మహాభారతము

(అంతర్మథనము నుండి అవబోధన వైపు ఓ ప్రవాస గాథ)

ఆంగ్లమూలము నారాయణ **భావానువాదము – శ్రీ గజానన్ తామన్**

మానవ సాంస్కృతేతిహాసంలో మహాభారతాన్ని మించిన మరో కావ్యం లేదు. లక్ష శ్లోకాలు కలిగి పదునెనిమిది పర్వాలుగా విభక్తమైన ఇది, ఒక బృహత్కావ్యము. దీని ద్రష్ట, క్రాంత దర్శియైన వేదవ్యాసమహర్షి సమస్త మానవజాతిని మహనీయత వైపు నడిపించే లక్ష్యంతో రచించినారు. దీనిని కృష్ణ ద్వైపాయన వ్యాసులు భారతదేశానికే-కాదు-యావత్ప్రపంచానికీ అద్వితీయమైన ఉపాయనంగా అనుగ్రహించారు.

మహాభారతము కేవలము మహాకావ్యము కాదు. వ్యాసుల వారు, నన్నయ్యగారు చెప్పిన దానిని సందర్భాలు మారిన దృష్ట్యా, పునర్నిర్వచించాలంటే ఇది ఒక ధర్మ సంహిత, ప్రవర్తనా నియమావళిపై ఒక సిద్ధాంత గ్రంథము. వివిధ రంగాల్లో నేతృత్వం అనుసరించాల్సిన వ్యూహాల్ని నిర్దేశించే విశ్వకోశం. వ్యవస్థాపకీయ, ప్రకాశకీయ సూత్ర గ్రంథం, షడ్దర్శన సముచ్చయం, వేదోపనిషత్‌ల అధ్యయనానికి పథ ప్రదర్శినియైన శబ్దసూచి. ఇది పంచరత్నాలు భద్రపరుచబడిన సువర్ణపేటిక : ఈ పంచరత్నములు 1. శ్రీమద్భగవద్గీత, 2. విదురనీతి, 3. శివ సహస్ర నామములు, 4. విష్ణు సహస్ర నామములు, 5. అనుగీతా (శ్రీమద్భగవద్గీతాకు అనుబంధ గ్రంథము). దీని ఇతివృత్తము బహుక్లిష్టమైనది. ఈ మహాకావ్యములో మానవ మూల్యాల్ని పరిశీలిద్దాం.

<u>సకారత్మక విలువలు :</u>

<u>పాండవులు :</u>

ధర్మము	**:**	**యుధిష్ఠరుడు – ఆర్జవానికి ప్రతీక**
బలము	**:**	**భీముడు – అరిభయంకరుడు**
ఉత్కృష్టత	**:**	**అర్జునుడు – ధనుర్విద్యావినీతుడు**
అర్థము	**:**	**నకులుడు – అక్లిష్టకర్ముడు, అశ్వపాలనా ప్రవీణుడు**
పర్యావరణము	**:**	**సహదేవుడు – కృషి, పశుపాలనాప్రవీణుడు**
కార్యసాధన	**:**	**ఘటోత్కచుడు**
ప్రభావము	**:**	**అభిమన్యుడు**
శుద్ధత్వము	**:**	**పాండురాజు – ఐదుగురికి తండ్రి ఇంద్రియవశి**
సౌందర్యత్వము	**:**	**కుంతి**
జ్ఞానము	**:**	**కృష్ణుడు – స్థితప్రజ్ఞుడు**
సమ్యగ్దృష్టి	**:**	**ద్రౌపది – పాండవపత్ని**

<u>నకారాత్మక వర్తనములు : కౌరవులు :</u>

అహంకారము	**:**	**దుర్యోధనుడు**
క్రోధము	**:**	**అశ్వత్థామ**
అంతర్ఘర్షణ	**:**	**కర్ణుడు**
కౌటిల్యము	**:**	**శకుని**
అంధత్వము	**:**	**ధృతరాష్ట్రుడు**
అనవలోకనము	**:**	**గాంధారి**
కౌరవశతము	**:**	**వంద కోరికలు**

ధర్మము - బలము - ఉత్కృష్టత - అర్ధము - పర్యావరణము అనునవి జీవనములోని ముఖ్యమైన మూల్యములు

ఈ ఐదు మూల్యాల అనుసరణము మానవుణ్ణి అభ్యున్నతికి చేర్చుతుంది. అయితే వీటిలో సమన్వయం సాధించి కార్యోన్ముఖులై పురోగమించడానికి సమ్యగ్దృష్టి అపరిహార్యమైనది. శుద్ధత్వము సౌందర్యత్వముల సమ్మేళనము నుంచే ధర్మదళము ప్రాదుర్భవిస్తుంది. ధర్మాన్ని, 'జ్ఞానం' నడిపించాలి.

ఇక నకారాత్మక పద్ధతులను అనుసరించటం వల్ల సంభవించే విపరీత పరిణామాలు. అహంకారంలో అతిశయంతోపాటు, లెక్కలేనన్ని కోరికలు చోటు చేసుకుంటాయి. ఆపైన అహంకారం క్రోధానికి ఆధీనమౌతుంది. అంధత్వానవలోకనం నుండి అహంకారం పుడుతుంది. ఈ మహాకావ్యంలో "సంఘర్షణ" మూడు స్తరాలలో మనకు గోచరమౌతుంది.



భౌతికస్తరంలో ధర్మానికి అహమ్మన్యతకు మధ్య, మానసికస్తరంలో కర్తవ్యానికి అంధత్వానవలోకనాజనితమైన కర్తవ్యానికి, వ్యామోహానికి మధ్య, బౌద్ధికస్తరంలో ధర్మానికీ కౌటిల్యతకూ మధ్య, సంఘర్షణ అవుతుంది. అహంకారం సర్వపదార్థాలకు క్షుద్రత్వమాపాదిస్తుంది. అవమానిస్తుంది. ధర్మంతో సమరానికి దిగుతుంది. అతిశయత అహంకారానికి తోడుగా నిలిచి, సమ్యగ్దృష్టిని హీనపరుస్తుంది. వేటు తిన్న అహంకారం నుండి క్రోధం ఉద్భవిస్తుంది. సమాజ బాహ్యమైన అహంకారము, ధర్మం వైపు విముఖత చూపుతుంది. ధర్మాన్ని నిరాకరిస్తుంది. సమ్యగ్దృష్టిని అపదృష్టితో చూస్తుంది. యుగాల వైచారిక మంథనం నుండి అనుభవాల నుండి మానవతకు సంప్రాప్తమైన జ్ఞానాన్ని విస్మరిస్తుంది.

ప్రతిజ్ఞ-నీతి-ప్రతిభ-కరుణ-బాహుబలము అను మహామహిమలు భౌతికముగా అహంకారము వైపు వున్నా, వారి దిశ మాత్రం ధర్మం వైపే వుంటుంది.

అంధత్వం ధర్మం యెడ విముఖత వహించి, ధర్మమును స్వీకరించదు. అంధత్వం, అనవలోకనం అహంకారాన్ని నియంత్రించడానికి బదులు, అహంకారానికే పూర్తిగా లోబడుతాయి. అహంకారం, అతిశయత, అంతర్ఘర్షణ, కౌటిల్యములు ఏకమై ధర్మాన్ని నేలమట్టం చేసే కుతంత్రానికి పూనుకుంటాయి.

'జ్ఞానం', ధర్మానికి అహంకారానికి మధ్య నిరంతరం జరిగే సంఘర్షణలో, కౌటిల్యం పన్నే ఊహలను ప్రభావహీనం చేస్తుంది. అంధత్వానికి ప్రతిరూపమైన అజ్ఞానాన్ని పటాపంచలు చేస్తుంది. క్రోధం హద్దు మీరినపుడు దాన్ని నిషేధిస్తుంది. సంఘర్షణను బలహీనంగా చేసి, పెరికి వేస్తుంది. వాంఛల పరువుకు కళ్ళెం వేస్తుంది.

'జ్ఞానం', ధర్మానికి బుద్ధివిజ్ఞానములను ప్రదానం చేసి, అతిదక్షతతో సవ్యమార్గం మీద నడిపిస్తుంది. జ్ఞానం ధర్మాధిష్ఠితమూల్యాలకు వ్యాప్తినిస్తుంది. బలమును కల్యాణోన్ముఖం కావిస్తుంది. ఉత్కృష్టతను దేదీప్యమానం చేస్తుంది. పర్యావరణానికి అహితం కాని అర్థవ్యవస్థకు ప్రేరణాప్రోతస్సుగా నిలుస్తుంది. ఉత్కృష్టతతో ప్రగాఢస్నేహానుబంధ మేర్పర్చుకొని ధర్మానికి విజయం చేకూర్చుతుంది. జ్ఞానం సమ్యగద్దృష్టికి అభేద్యమైన రక్షణకవచం. సౌందర్యత్వానికి, శుద్ధత్వానికి సమీప వర్తి - ఈ రెంటి రక్షణకు జాగరూకత వహిస్తుంది.

త్రికాలాబాధితమైన విద్యకు **'జ్ఞానమే'** మూలం. జ్ఞానం, విద్యను లోకకళ్యాణపథంలో ప్రవర్తింపచేస్తుంది. ద్రష్టకు రెండు పార్శ్వములు : శుద్ధత్వ-సౌందర్యాలు ఒకవైపు, అంధత్వ-అనవలోకనం రెండవ వైపు. ద్రష్ట, చీకటి వెలుగులను రెంటినీ చూస్తుంది. వెలుగు వైపు ప్రస్థానం చేయడానికి విశ్వానికి ప్రేరణనిస్తుంది.

ధర్మం గెలువడానికి జ్ఞానమే ఏకైక సాధనం. ఐశ్వరానికి, వృద్ధికి ఆధారం జ్ఞానమే. ద్రష్ట ప్రపంచానికి జ్ఞానభిక్ష పెడుతాడు. ద్రష్ట జ్ఞానాలలో ద్వైతం లేదు.

ఇదియే మహాభారత గాథ

ధర్మం - బలము - ఉత్కృష్టత - అర్థం - పర్యావరణము
ఈ అయిదు జ్ఞానానికి సాధనాలు.

ఈ ఐదు విలువలు సమ్యక్‌దృష్టి వలన సమన్వయము అయి
జ్ఞానానికి సాధనాలు అవుతాయి.

శ్రీ మహాభారతము - శ్రీ మహాభారత ప్రతిభ

1. భారత చైతన్యమ్

నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్ ।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయేత్ ॥
(ఆది పర్వము I-1-1)

(ఇది మహాభారతములోని ప్రథమ మంగళ శ్లోకము)

ద్వైపాయనోష్ఠనిఃస్రుతమప్రమేయమ్
పుణ్యం పవిత్రమథ పాపహరం శివం చ ।
యో భారతం సమధిగచ్ఛతి వాచ్యమానమ్
కిం తస్య పుష్కరజలైః అభిషేచనేన ॥
(స్వర్గారోహణ పర్వము XVIII-5-67)

(పుణ్యము పవిత్రమైన భారత తీర్థము యొక్క మహిమ)

1. భారత చైతన్యము

నారాయణకు నమస్కరింతు
నరునకు నరోత్తమునకు గూడ నిపుడు
దేవి సరస్వతికి వ్యాసులకు కూడ
అపుడు జయమును ఘోషింతు నేను

ద్వైపాయన ముని ముఖము నుండి ప్రవహించిన నప్రమేయమ్ము
పుణ్యమ్ము పవిత్రమ్ము మరియు పాపహరము శివము
నైన భారతమునందు మానిత శుభవాక్య జలరాశి యందు
బాగుగ ప్రవేశించిన వారికి పుష్కర జలాభిషేకమేల?

2. భారత భారతమ్

ధర్మే చార్థే చ కామే చ మోక్షే చ భరతర్షభ ।
యదిహాస్తి తదన్యత్ర నేహాస్తి యత్ న తత్ క్వచిత్ ॥
(ఆది పర్వము I-56-33)

2. భారత భారతము

ధర్మము అర్థము కామమ్ము గూడ గాని
ఓ భరత శ్రేష్ఠ! మోక్షమ్ముయైన గాని
దీని యందున్నది వేరు చోట్ల నుండు
దీని యందు లేనిది ఎక్కడనూ కూడ లేదు.

(మహాభారతము నాలుగు పురుషార్థముల ప్రయోగశాల, మార్గదర్శిని. "మహాభారతము-ప్రపంచము" పరస్పర దర్పణములు)

1. మత్స్యయంత్ర భేదమ్

వివ్యాధ లక్ష్యం నిపపాత తచ్చ
ఛిద్రేణ భూమౌ సహసాతివిద్ధం ।
తదంతరిక్షే చ బభూవ నాదః
సమాజమధ్యే చ మహాన్ నినాదః ॥
(ఆది పర్వము I-87-21)

(ద్రౌపదీ స్వయంవరములో అర్జునుడు మత్స్యయంత్రమును బేధించుట.)

1. మత్స్యయంత్ర భేదము

ఆ శరము లక్ష్యమును భేదించి క్రిందపడెను,
భూమిని చేధించుచు వెళ్లెనతి వేగమ్ము తోడ
అపుడంతరిక్షమున నాదముద్భవిల్లె,
సభలో సమాజము మధ్య మహానాదమ్ము వెడలె

2. ద్రౌపదీ ప్రార్థనా

కృష్ణకృష్ణ ! మహాయోగిన్ ! విశ్వాత్మన్ విశ్వభావన।
ప్రపన్నాం పాహి గోవింద ! కురుమధ్యేవసీదతీమ్ ॥
(సభా పర్వము II-6-43)

(కురు సభలో ద్రౌపది శ్రీకృష్ణుని శరణువేడుట)

2. ద్రౌపదీ ప్రార్థన

ఓ కృష్ణకృష్ణ ! ఓ మహాయోగీ !
ఓ విశ్వాత్మా ! ఓ విశ్వభావన !
నన్ను రక్షించు గోవింద నీకు శరణు
ఈ కురుసభ మధ్య చాల కష్టమ్ములో నుంటి

3. ధర్మ రక్షః

ధర్మః ఏవ హతో హంతి, ధర్మో రక్షతి రక్షితః ।
తస్మాద్ ధర్మః న త్యజామి, మా నో ధర్మః హతోవధీత్ ॥
(వన పర్వము III-313-128)

(యక్షుని చివరి ప్రశ్నకు ధర్మరాజు సమాధానము)

3. ధర్మ రక్షణము

ధర్మమును హతము చేయ, యది చేయు హతము.
ధర్మము రక్షింపబడిన, యది చేయు రక్ష.
కావున ధర్మమును నేను త్యజించబోను
ధర్మము నాకు హానిచేయకుండు గాక !

4. సమరథీ

తావుభౌ ఖ్యాత కర్మాణౌ, వుభౌ వాయుసమౌ జవే।
ఉభౌ దివ్యాస్త్రవిదుషౌ, ఉభౌ ఉత్తమతేజసౌ ।
క్షిపంతౌ శరజాలాని, మోహయా మాసా తు నృపాన్ ॥
(విరాట పర్వము IV-58-24)

(ఉత్తర గోగ్రహణములో ద్రోణార్జునుల పోరాటము)

4. సమరథులు

ఇరువురును వారు ఖ్యాత కర్మలైన వారు
ఇరువురును జవమున వాయు సములైనవారు
ఇరువురును దివ్యాస్త్ర విదుషులైనవారు
వారిరువురు పోరుచు శరములు కురిపించుచుండ
ఇరువైపుల రాజులు మోహమంది చూచుచుండ్రి

5. ఆశీర్వాద ः

స ఏవ రాజా ధర్మాత్మా, శాశ్వతో స్తు యుధిష్ఠిరः ।
నేతా యస్య హృశీకేశో, యోద్ధాయస్య ధనంజయः ॥
(ఉద్యోగ పర్వము V-14-23)

5. ఆశీర్వాదము

ఆ రాజుయే ధర్మాత్ముడైన యతడు
శాశ్వతముండుగాక యుధిష్ఠిరుండు
తనకు హృశీకేశుడు నేతయైనవాడు
మరి ధనంజయుడు యోద్ధయైనవాడు

(రాయభారము తరువాత కర్ణుడు శ్రీకృష్ణునితో, ధర్మరాజును గూర్చి ఇచ్చిన ఆశీర్వచనము)

6. ఆదర్శ ः

పితాహమస్య జగతో, మాతా ధాతా పితామహः ।
వేద్యం పవిత్ర మోంకారం, ఋక్సామ యజు రేవ చ ॥
(భీష్మ పర్వము VI-33-77)

6. ఆదర్శము

నేను తండ్రిని నేను తల్లియును
నేను ధాతను నేను తాతయును
వేద్యము పవిత్రము ఓంకారమేను
ఋక్సామయజుర్వేదములు నేను

(శ్రీకృష్ణుడు జగత్తుకు తల్లి, తండ్రి, గురువు, పితామహుడు మరియు ఓంకారము, వేదములు అయిన విధము)

7. అర్థసత్య ः

తమ్‌తథ్య భయే మగ్నే, జయాసక్తో యుధిష్ఠిరः ।
(అశ్వత్థామా హతः ఇతి, శబ్దముచ్చైశ్చచారహ)
అవ్యక్తమబ్రవీద్రాజన్, హతः కుంజరः ఇత్యుత ॥
(ద్రోణ పర్వము VII-190-55)

7. అర్ధ సత్యము

అపుడు భయమున మునిగిపోయి
యుధిష్ఠిరుడు జయమునాసక్తుడగుచు
(అశ్వత్థామ హతుడు యనుచు గట్టి శబ్ధముతో పైకి చెప్పినాడు)
మెల్లగ రాజ ! అతను చెప్పినాడు
హతమైనది కుంజరమ్ము యనుచు

(యుద్ధములో ధర్మరాజు గురువు ద్రోణాచార్యునకు చెప్పిన అర్ధసత్యము)

8. కర్ణ ప్రతిజ్ఞా

న నాగ కర్ణోఽద్య రణే పరస్య
బలం సమాసాద్యజయే బుభూషేత్ ।
న సందధ్యాం ద్విశరం చైవ నాగ
యధార్జునానాం శతమేవ హన్యామ్ ॥
(కర్ణ పర్వము VIII-90-47)

8. కర్ణ ప్రతిజ్ఞ

నాగరాజ! ఈ రణమున కర్ణుండు నేడు
బలమును సమీకరించి జయము కోరి
రెండవసారి ఈ శరమును సంధించబోడు
అర్జునశతమును చంప కలిగినప్పుడును కూడ.

(అదే శరమును రెండవసారి అర్జునుని పై సంధించనని కర్ణుని ధర్మ ప్రతిజ్ఞ)

9. అపఘాతమ్

ధనంజయ స్తు శ్రుత్వైతత్
కేశవస్య మహాత్మనः ।
ప్రేక్షతో భీమసేనస్య
సవ్యమూరు మతాడయత్ ॥
(శల్య పర్వము IX-58-21)

9. అపఘాతము

ధనంజయుడు దాను వినిన యపుడు
మహాత్ముడు శ్రీకృష్ణుని మాటనంత
భీమసేనునకు కనిపించునట్లు
తన సవ్యమూరువును చరచినాడు

(భీమ ధుర్యోధన ద్వంద్వ యుద్ధ సమయములో శ్రీకృష్ణుని
సలహాపై అర్జునుడు తన సవ్యమైన ఊరువును తాడించి సైగ చేయటము)

10. ఆత్మార్పణమ్

ఇమ మాత్మాన మద్యాహం
జాత మంగీరసే కులే ।
స్వాగ్నౌ జుహోమి భగవన్
ప్రతిగృహ్ణీష్వ మాం బలిమ్ ॥

(సౌప్తిక పర్వము X-7-56)

10. ఆత్మార్పణము

అంగీరసకులమున జన్మించినట్టి
నన్ను నేనె ఇదిగో యిపుడు
స్వాగ్నియందు ఆహుతి చేయుచుంటి
నన్ను భగవంత ! బలిగ స్వీకరింపవయ్య

(పాండవ శిబిరములో రాత్రివేల ప్రవేశించడానికి, పరమశివుని అనుమతికై అశ్వత్థామ తనను తాను అగ్నిలో బలిగా సమర్పించటము)

11. క్షమా

క్షమాశీలా పురా భూత్వా
అద్య న క్షమసే కథమ్ ।
అధర్మం జహి ధర్మజ్ఞే
యతో ధర్మ స్తతో జయః ॥

(స్త్రీ పర్వము XI-14-12)

11. క్షమ

క్షమాశీలవై పూర్వమెపుడు యుండి
నేడు క్షమించకుందువేల నీవు
ధర్మజ్ఞ! అధర్మమును వదలివేయు
యెచట ధర్మముండు నచట జయము నుండు

(తన పుత్రులందరు చంబబడిన తరువాత, శోక క్రోధమగ్నయై పాండవులను శపించటానికి సిద్ధముగానున్న గాంధారిని శాంతింపచేయటానికి, వ్యాసమహర్షి పలికిన అనునయ వాక్యములు)

12. నిందాఫలమ్

అరుష్యన్ కృశ్యమానస్య,
సుకృతం నామ విందతి ।
దుష్కృతం చాత్మానో మర్షీం
రుషృత్యేవాపమార్ష్టిర్వై ॥

(శాంతి పర్వము XII-114-3)

12. నిందాఫలము

పరుల రోషముకు ప్రతి రోషమ్ము చేయ
స్వసుకృతములు నశియించి పోవు
పరుల దుష్కృతమునకు వచ్చు
పరులకు మన సుకృతములు పోవు

(శాంతిపర్వములో పాండవులకు భీష్మాచార్యులు అశాంతికి కారణము మరియు శాంతికి మూలము గురించి తెలుపటము)

13. అహింసా మాహాత్మ్యమ్

1. **అహింసా పరమోధర్మః తథా హింసా పరో ఽధమః ।**
   అహింసా పరమం దానం అహింసా పరమం తపః ॥
2. **అహింసా పరమో యజ్ఞః తథా హింసా పరం బలమ్ ।**
   అహింసా పరమం మిత్రం అహింసా పరమం సుఖమ్ ॥
3. **సర్వయజ్ఞేషు వా దానం, సర్వతీర్థేషు వా ప్లుతమ్ ।**
   సర్వదానఫలం వాఽపి, నైతత్తుల్య మహింసయా ॥
4. **అహింస్రోస్య తపో ఽక్షయం అహింస్రో యజతే సదా ।**
   అహింస్రః సర్వభూతానాం, యదా మతా తథా పితా ॥

(అనుశాసనిక పర్వము XIII-116-20,21,30,32)

13. అహింసా మాహాత్మ్యము

1. అహింస పరమధర్మమ్ము, అహింస పరమ దమము
   అహింస పరమదానమ్ము, అహింస పరమ తపము
2. అహింస పరమయజ్ఞమ్ము, అహింస పరమ బలము
   అహింస పరమ మిత్రమ్ము, అహింస పరమ సుఖము
3. సర్వయజ్ఞముల దానమ్ము, సర్వతీర్థముల స్నానమ్ము
   సర్వదానముల ఫలము, అహింసకు తుల్యమ్ముగాదు
4. అహింసకుడి తపమక్షయమ్ము, అహింసకుడు యజించునెపుడు
   అహింసకుడు సర్వభూతముల యొక్క తల్లి మరి తండ్రి కూడ !

(భీష్మాచార్యులు తన బోధలో చేసిన పరమధర్మబోధ)

14. బోధావిస్మృతి

నూన మశ్రద్ధానోఽసి దుర్మేధాహ్యసి పాండవ ! ।
న చ శక్యం పునర్వక్తుం అశేషేణ ధనంజయ ॥

(అశ్వమేధ పర్వము XIV-1611)

14. బోధ విస్మృతి

చాల అశ్రద్ధావంతుండవోయి నీవు చూడ
పాండవ ! బుద్ధి చెదరియున్నావు నీవు
మరల పూర్తిగ చెప్పుటకు యిపుడు
శక్యంబు గాదు ధనంజయ నీవు వినగ

(యుద్ధము, శాంతి అయిన తరువాత తాను యుద్ధము కన్న ముందు చెప్పబడిన జ్ఞానబోధ మరచిపోయినాననీ, మరల ఒకసారి చెప్పమనీ కోరిన అర్జునునికి శ్రీకృష్ణుడు అలా చెప్పినారు.)

15. పితృ గౌరవమ్

యత్తు మామనుశా స్తీహ, భవా నాద్య హితే స్థితః ।
కర్తాస్మి తాన్మహీపాల !, నివృత్తో భవ పార్థివ ॥
(ఆశ్రమవాస పర్వము XV-8-3)

15. పితృ గౌరవము

మీరు నాకు బోధించినది యంత
నా హితమును కోరుచుండి
నిర్వర్తించెదనది మహీపాల !
ఏ విచారము వలదు మీకు.

(ఆశ్రమవాసమునకు బయలుదేరే ముందు ధర్మరాజుతో సంతృప్తుడై రాజ్యపాలన మెళకువలు తనకు వాత్సల్యముతో బోధించిన ధృతరాష్ట్రునకు ధర్మజుడు ఇలా నివేదించినాడు.)

16. శక్తి క్షయమ్

ధనంజయ స్తు దైవం తం, మనసా చింతయత్ ప్రభుః।
దుఃఖ శోకసమావిష్టో నిఃశ్వాస పరమాభవత్ ॥
అస్త్రాణాం చ ప్రణాశేన బాహు వీర్యస్య సంక్షపాత్ ।
ధనువ శ్చావిధేయత్వాత్ శరాణాం సంక్షయేణ చ ॥
బభూవ విమనాః పార్థో దైవమిత్యను చింతయన్ ।
(మౌసల పర్వము XVI-7-64/65/66)

(మౌసల యుద్ధము తరువాత అర్జునుడు ద్వారకకు వెళ్ళినపుడు, తిరుగుదారిలో దొంగలు దాడి చేసినపుడు, తన పరిస్థితిని చూచుకొని ఇలా అనుకొనినాడు.)

16. శక్తి క్షయము

ధనంజయుడది దైవేచ్ఛ యనుచు
మనసులో అనుకొనుచు తాను
దుఃఖశోక సమావిష్టుడగుచు
విశాదమున నిట్టూర్పు వదిలె
అస్త్రములు నాశమగుట వలన
బాహువీర్యము తగ్గినందు వలన
ధనువుల న విధేయత్వమ్ము వలన
శరములు సంశయమగుట వలన
పార్థుడు విమనస్కుడాయె
దైవమిట్లని చింతించె దాను.

17. విశ్వాస వ్రతమ్

భీతంభక్తం నాన్య దస్తీతి చార్తం
ప్రాప్తం క్షీణం ప్రాణరక్షణే లిప్తం ।
ప్రాణత్యాగా దప్యహం నైవ యోక్తుం
యతేయం వై నిత్యమేతద్ వ్రతం మే ॥
(స్వర్గారోహణ పర్వము XVII-3-12)

17. విశ్వాస వ్రతము

భయపడువాని, భక్తుని, వేరెవరులేనివాని ఆర్తుని,
బలహీనుడు, ప్రాణరక్షణ వేడువాని నార్తుని,
వదలబోను ప్రాణములు పోయినను గూడ
ఇదియే వ్రతము నాది నిత్యము పాటింతు నేను.

(తన వెంట వచ్చిన శునకమును వదిలి వేస్తేనే స్వర్గ ప్రవేశము వుంటుందని తనకు చెప్పిన దేవదూతతో ధర్మరాజు ఇలా అన్నారు.)

18. నరక సుఖమ్

న హ్యహం తత్ర యాస్యామి
స్థితో స్మీతి నివేద్యతామ్ ।
యత్సంశ్రయా దిమే దూతా
సుఖినోభ్రాతరో హి మే ॥
(స్వర్గారోహణ పర్వము XVIII-2-52)

18. నరక సుఖము

నేనచటకు రాబోను ననుచు,
ఇచట బాగునున్నాను ననుచు
అచటి వారికి నివేదించుమయ్య
ఇదియే ఇపుడు నా నిర్ణయమ్ము
ఎచట నా సోదరులు నచట నేను
ఇదియే సుఖము నరకమైన గూడ

(స్వర్గమునకు తిరిగి రాననీ, నరకములోనే తన సోదరులతోనే వుంటాననీ, అదే తనకు సుఖమనీ, దేవదూతలకు ధర్మరాజు చెప్పటము-ఇది ధర్మరాజుకు అర్ధనరకము, అర్ధసత్యము చెప్పినందులకు ఫలము) (7-VII-190-55).

19. హరివంశ పర్వమ్ - జగత్సృష్టి

బ్రహ్మసూత్రోద్యతకరః
స్వపన్నేవ మహామునిః ।
ఆవర్తయతిలోకానాం
సర్వేషాం కాలపర్యయమ్ ॥ (హరివంశ పర్వము I-50-12)

19. హరివంశపర్వము-జగత్సృష్టి

బ్రహ్మసూత్రమను పద్మనాళమును లేవనెత్తి
నిద్రయందె శేషతల్పముపై విష్ణుస్వామి
హరి లోకములన్నిటి సృష్టి స్థితి లయములన్ని
ఆవర్తనము చక్రముగ చేయించుచుండు

(ఇది జగత్తు యొక్క సృష్టి, స్థితి, లయముల మూల సూత్ర వర్ణనము, (ఇది బ్రహ్మసూత్రములు I-1-2-1 అను దానికి వర్తిస్తుంది))
(ఇది మహాభారత కథలో ఆది పర్వములోని మత్స్యయంత్ర భేదము కన్న ముందు, ఆది పర్వము I-87-21 కన్న ముందు వస్తుంది).

20. విష్ణు పర్వమ్ - గోవర్ధనమ్

20. విష్ణుపర్వము-గోవర్ధనము

1. అయంధృతో మహాశైల
పృథివీ గృహనిభోపమః ।
తాశ్చ తేన ప్రజాగావై
మద్వశ్యా శ్చ భవిశ్వతి ॥ (విష్ణు పర్వము II-18-29)

1. భూమిపై గృహము వంటి ఈ గిరిని నిపుడు
నేనుయెత్తి ధరించి పట్టియుంచెదను
వందల గో గోపాలుర రక్షగా ధరింతు నేను
అది నా వశమున యుండగలదు.

2. ఏవం స చింతయిత్వా తు
కృష్ణ స్సత్య పరాక్రమః ।
బాహోర్బలం దర్శయిష్యన్
సమీపంతం మహీధరమ్ ॥
దోర్భ్యాముత్పాటయామాస
కృష్ణో గిరివాపరః । (విష్ణు పర్వము II-18-30)
(శ్రీకృష్ణుడు గోవర్ధన గిరిని యెత్తి పట్టుట).

2. ఇట్లు చింతించి యతడు దాసు
కృష్ణుడు సత్యపరాక్రముండు
బాహుబలము దర్శింపచేసి
ఆ మహీధరము చెంత నిలచి
దోర్భాటమున పెకిలించి యెత్తె
ఆ కృష్ణుండపరగిరివోలె వెలిగె

3. సధృతస్సంగతో మేఘైః
గిరిస్సవ్యేన పాణినా ।
గృహభావం గతస్తత్ర
గృహాకారేణ వర్చసా ॥ (విష్ణు పర్వము II-18-31)

3. ఆ గిరిని ఎడమచేత యెత్తిపట్టె
మేఘముల తోడ గూడనపుడు
గృహ భావము నది చెంది యుండె
గృహాకార వర్చస్సు తోన

(ఇది మహాభారత కథలో ఆది పర్వములోని మత్స్యయంత్ర భేదము కన్న ముందు ఆది పర్వము I-87-21 కన్న ముందు వస్తుంది).

21. భవిష్య పర్వము - పౌండ్రక వధ

1. దైత్యమాంస ప్రదిగ్ధాంగం
నారీగర్భం విమోచనం ।
శాతకుంభమయం ఘోరం
దైత్య దానవ నాశనమ్ ॥ (భవిష్య పర్వము III-101-21)

21. హరివంశ పర్వములో పౌండ్రక వధ

1. దైత్యమాంసమున దగ్ధము చేయునట్టి
దైత్యనారీగర్భ పాతము చేయునట్టి
సువర్ణయమును ఘోరమైనయట్టి
దైత్యదానవ నాశనము చేయునట్టి

2. సహస్రారం శతారం చ తత్
అద్భుతం దైత్యభీషణం ।
ఐశ్వర్యవర్మ పరమం
నిత్యం సురగణార్చితమ్ ॥ (భవిష్య పర్వము III-101-22)

2. వేయి మరియు వంద అరలు కూడ కలిగినట్టి
అద్భుతము దైత్య భీషణమ్మైన యట్టి
ఐశ్వర్య కవచము పరమైన యట్టి
నిత్యము సురగణార్చితముయైన యట్టి

3. విష్ణుః కృష్ణ స్తథా శార్ఙ్గీ
నిత్యయుక్త స్సదా హరిః ।
జఘానతేన గోవిందః
పౌండ్రకం నృపసత్తమమ్ ॥ (భవిష్య పర్వము III-101-23)

3. ఆ చక్రముతోడ కొట్టె గోవిందుడంత
పౌండ్రకుని నృపసత్తముడైన వాని
విష్ణువు కృష్ణుండు యైన యతడు
శార్ఙి నిత్య యుక్తుడైన యతడు

4.	తస్యదేహం విధార్యాశు చక్రం శిపిత భోజనమ్ । కృష్ణస్యాథకరం భూయః ప్రాప్య సర్వేశ్వరస్య హ ॥ (భవిష్య పర్వము III-101-24)	4. పౌండ్రకుని దేహమును చీల్చివేసి చక్రము రక్తమాంస భోజనమ్ము చేసి శ్రీకృష్ణుని కరమును చేసి యుండి ఆ సర్వేశ్వరుని యందు కలిసిపోయె

(శ్రీకృష్ణుడు సుదర్శనచక్రముతో పౌండ్రక వధ చేయుట) (ఇది మహాభారత కథలో భారత యుద్ధము కన్న ముందు వస్తుంది.)

22(3). వ్యాసులవారి ధర్మబోధ

22(3). వ్యాసులవారి ధర్మబోధ

1.	ఊర్ధ్వబాహు ర్విరైర్మేష న చ కశ్చిత్ శ్రుణోతి మే । ధర్మా దర్ధ శ్చ కామ శ్చ స కిమర్థం న సేవ్యతే ? ॥	1. చేతులెత్తి గట్టిగ చెబుతున్నాను నేను అయినను ఎవరును వినుచుండలేదు ధర్మము వలన అర్థకామములు గూడ దానిని పాటించరెందు వలన ?
2.	న జాతుకామాన్ న భయాన్ న లోభాత్ । ధర్మః త్యజేత్ జీవిత్యస్యాపి హేతోః ॥	2. కామము, కోర్కెల వలన గాని భయము లోభము వలన గాని ధర్మమును త్యజించువలదు ప్రాణములు పోవుచున్నగాని
3.	నిత్యోధర్మః సుఖదుఃఖేత్వనిత్యో । జీవో నిత్యే హేతు రస్య నిత్య ॥	3. ధర్మములు నిత్యము చూడ సుఖదుఃఖములనిత్యమ్ము గూడ జీవుడు నిత్యమ్ము చూడ దేహమున్ బుద్ధుల నిత్యమ్ము గూడ
4.	ఇమాం భారతసావిత్రీ ప్రాత రుద్దానీయ యః పఠేత్ । స భారత ఫలం ప్యాప్య పరంబ్రహ్మాధి గచ్ఛతి ॥ (మ.భా. స్వర్గారోహణ XVIII-5-64)	4. ఈ భారత సావిత్రి నెవరు దాము ప్రాతమునతెచ్చి పఠించుచుండు వారు భారత ఫలము ప్రాప్తి చెంది పరబ్రహ్మము నందుచుండ్రు
5.	మథాసముద్రో భగవాన్ యథా హి హిమవాన్ గిరిః । ఖ్యాతాపుభీరత్ననిధి తధా భారత ముచ్యతే ॥ (మ.భా. స్వర్గారోహణ XVIII-5-65)	5. యెట్లు భగవానుడు సముద్రుండు యెట్లు హిమవానుండు పర్వతుండు ఖ్యాతినందిరి రత్ననిధులు యనుచు అట్లుయే భారతమ్ము యండ్రు

22(3). భారత సంగ్రహమ్

22(3). భారత సంగ్రహము

1.	హరివంశపురాణే తు శ్రుతే చ భరతోత్తమః । కాయికం వాచికం చైవ మానసా సముపార్జితం ॥ తత్ సర్వం నాశమాయాతి తమః సూర్యోదయే యథా । (భవిష్య పర్వము III-135-2/3)	1. హరివంశ పురాణశ్రవణమ్ము చేత కాయక వాచిక మానస కర్మలన్ని ఆర్జితమైనవి యన్ని గూడ ఆ సర్వము నాశమై పోవుచుండు సూర్యోదయమున తమస్సు లేకపోయినట్లు.
2.	ఇదం మయా తే పరికీర్తితం మహత్ శ్రీకృష్ణ మహాత్మ్య మపార మద్భుతమ్ । శ్రుణ్వన్ పఠన్నాషు మాప్నుయా త్ఫలమ్ యచ్చాపి లోకేషు దుర్లభం మహత్ ॥ (భవిష్య పర్వము XVIII-135-17)	2. పరికీర్తితము చేయబడెను చాలా గొప్పయైనదిపుడు శ్రీకృష్ణ మహాత్మ్యమపారమద్భుతమ్ము ఇది వినిన గాని పఠనము చేసిన గాని ఈ లోకములో వున్నవన్ని గూడ మహా దుర్లభమైన ఫలములు లభించుచుండు

(హరివంశ పవిత్ర గాధ శ్రవణము, పఠనము వలన కాయిక, వాచిక, మానసిక, కర్మబంధముల విడుపు మరియు సర్వోత్తమ ఫల లాభము యగుట). (ఇది మహాభారతములో మొత్తము హరివంశ కావ్య సమాసముగా)

మొత్తము హరివంశ కావ్యము సమాసముగా :
సృష్టి (బ్రహ్మసూత్రోద్యతకరః – జగత్సృష్టి)
స్థితి (అయం ధృతోమహాశైలి – గోవర్ధనం)
లయ (దైత్యమాంస ప్రదిగ్ధాంగం – పౌండ్రక వధ)
అతీతము (శ్రీకృష్ణ మహాత్మ్యపారం – మహత్)
అని చెప్పవచ్చును

అదే కాక

పరిత్రాణాయ సాధూనాం (గోవర్ధనం – కృష్ణ స్సత్యపరాక్రమః)
వినాశాయ చ దుష్కృతాం (జఘాన తేన గోవింద – పౌండ్రక వధ)
ధర్మసంస్థాప నార్థాయ (విష్ణుః కృష్ణ స్తథా శాఙ్గీ – సదాహరి)
సంభావామి యుగే యుగే (బ్రహ్మసూత్రోద్యతకర – ఆవర్తనము)
మరియు హరివంశ పురాణ కథ కలిసి మొత్తము యాదవ, కౌరవ, పాండవ ఇతిహాసము అవుతుంది. శ్రీకృష్ణుల వారు మహాభారతములో చేసిన మహత్తర యుగ పరివర్తన కొరకు హరివంశ కథలో ఆయన ఎలా సిద్ధము అయినారో తెలుస్తుంది.

III. 700 శ్లోకాల శ్రీమద్భగవద్గీత



నారాయణ

ॐ

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః ॥ శ్రీ సద్గురు పరమాత్మనే నమః ॥

॥ సర్వ మహర్షిభ్యో నమః ॥

శ్రీమద్భగవద్గీత

అథ ప్రథమో ఽధ్యాయః

అర్జున విషాద యోగః

ధృతరాష్ట్ర ఉవాచ :

1. ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః ।
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ ॥

సంజయ ఉవాచ :

2. దృష్ట్వాతు పాణ్డవానీకం వ్యూఢం దుర్యోధన స్తదా ।
ఆచార్య ముపసంగమ్య రాజా వచనమబ్రవీత్ ॥

3. పశ్యైతాం పాణ్డుపుత్రాణా మాచార్య మహతీమ్ చమూమ్ ।
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా ॥

4. అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి ।
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః ॥

5. ధృష్టకేతు శ్చేకితానః కాశీ రాజశ్చ వీర్యవాన్ ।
పురుజిత్కున్తిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః ॥

6. యుధామన్యుశ్చ విక్రాన్త ఉత్తమౌజాశ్చ వీర్యవాన్ ।
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః ॥

7. అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ ।
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమితే ॥

8. భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః ।
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తి స్తథైవ చ ॥

ॐ

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః ॥ శ్రీ సద్గురు పరమాత్మనే నమః ॥

॥ సర్వ మహర్షిభ్యో నమః ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు ఒకటవ అధ్యాయము

అర్జున విషాద యోగము

ధృతరాష్ట్రుండిట్లనియె :

1. ధర్మక్షేత్రము కురుక్షేత్రమ్ము నందు
పోరు కోరి ఎదురున్న వారు
నా వారు మరియు పాండవులు చేరి
ఏమి చేసిరి సంజయా చెప్పవోయి

సంజయుండిట్లనియె :

2. పగవారు పన్నిన వ్యూహంబు చూచె
పాండవులబలరిపుడు ధుర్యోధనుండు
అన్ని వ్యూహముల వేత్త నాచార్యు చేరి
రాజిట్లనియె రణరంగంబునందు

3. పరికించితే మీరు పాండవుల తీరు
ద్రుపద పుత్రుడు వాడు పథకంబు వేసె
మీదు శిష్యుడతడు మీరి బుద్ధిశాలి
మహా సైన్యాధిపతి మంచి శక్తి శాలి

4. భీమార్జున సమానులైన వీరు
అందరును నతి వీరులైన వారు
యుయుధాన విరాటులను గూడు
ద్రుపదుండు మహారధిని చూడు

5. చేకితాన ధృష్టకేతు లదిగొ
కుంతిభోజ పురుజిత్తు లిదిగొ
వీర వరుడు కాశీ ప్రభుడు నదిగొ
నర వరుడు శైబ్యుండు నిదిగొ

6. ఉత్తమౌజ ధీరుడతడు నాడ
యుధామన్య శూరుడితడు నీడ
అభిమన్య ద్రౌపదేయులును గూడ
వీరందరు మహారథులు చూడ

7. వారి వీరులు చేరి యట్టులుండ
మరి మన వీరులు మనకునండ
నేరు వారు మన సైన్యంబు నిండ
గురు సత్తమ వినుచండ ప్రచండ

8. తమరు భీష్ముడు కర్ణుండు గూడ
అశ్వత్థామ వికర్ణుండు జూడ
కృపుడు రణవిజయుండు నీడ
భూరిశ్రవుండు నజేయుండు నాడ

9. అన్యే చ బహవశ్శూరా మదర్థే త్యక్తజీవితాః ।
నానాశస్త్ర ప్రహరణా స్సర్వే యుద్ధవిశారధాః ॥

9. ఇంక నెందరొ వీరులైన వారు
నా కోసము త్యక్త జీవులైన వారు
అత్యనేక శస్త్ర కోవిదుల బారు
రణ ప్రవీణులదరు వీరు వారు

10. అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్ ॥
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్ ॥

10. అపరిమితము నరి భయంకరంబు
మన బలము భీష్మాభిరక్షితంబు
పరిమితమ్ము శూరాలవాలంబు
వారి బలము భీమాభిరక్షింతంబు

11. అయనేషుచ సర్వేషు యథాభాగమవస్థితాః ।
భీష్మ మేవాభిరక్షన్తు భవన్తస్సర్వ ఏవ హి ॥

11. వైరిగణమ్ముల చాలద్రుంచుచున్
వ్యూహ ప్రకారముగ బోరాడుచున్
కావుచుండుడీ కను రెప్పల వలెన్
సేనాని భీష్మునిన్ రణభీష్మునిన్

12. తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః పితామహః ।
సింహనాదం వినద్యోచ్చై శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్ ॥

12. వారలిద్దర జూచి కురు వృద్ధుడపుడు
శంఖంబు నూదె సింహంబు రీతి
తన పౌత్రుండు మరి దాను హర్షించ
తన వారలందరు తన్ను పొగడంగ

13. తతశ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః ।
సహసైవాభ్యహన్యన్త స శబ్దస్తుములోఽ భవత్ ॥

13. శంఖారావము విని కౌరవుల్
చేసిరి యనేక యుద్ధారావముల్
మ్రోగించిరి తప్పెటభేరులన్
యూదిరి కొమ్ముల బూర లంతటన్

14. తతశ్శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ ।
మాధవః పాణ్డవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥

14. మాధవుండు మరియు పాండువుండు
శ్వేతాశ్వములు పూనిన రథమునందు
చేరి సారథి రథిక వరుడు నరుడు
దివ్య శంఖ నాదముల్ జేసిరంత

15. పాఞ్చజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః ।
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః ॥

15. హృశీకేశుడు పాంచజన్యంబు
ధనంజయుడు దా దేవదత్తంబు
వృకోదరుడు యా మహాశంఖంబు
పౌండ్రమును చేరి పూరించిరపుడు

16. అనన్త విజయం రాజా కున్తీపుత్రో యుధిష్ఠిరః ।
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ ॥

16. అనంత విజయంబు దానూదె
ధర్మజుండు రాజు పెద్దవారు
సుఘోష మణిపుష్పకముల
నకుల సహాదేవులు చిన్నవారు

17. కాశ్యశ్చ పరమేష్వాసశ్శిఖణ్డీ చ మహారథః ।
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః ॥

17. ధనుర్ధరుడు కాశీరాజుదండి
శిఖండి మహారథియు మొండి
దృష్టద్యుమ్న విరాటులు వెండి
సాత్యకి యపరాజితుడు నిండి

18. ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే ।
సౌభద్రశ్చ మహాబాహుశ్శంఖాన్ దధ్ముః పృథక్ పృథక్ ॥

18. దృపద ద్రౌపదేయులు యూది చాల
నృప నరోత్తములు చేసి గోల
మహాబాహు సౌభద్రి వేసి యాల
వారు ఘోషించిరి మరల మరల

19. స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్ ।
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్ ॥

19. ఆ శంఖ ధ్వని వినియొంతయున్
పృథివీనభంబులు నిండుచున్
మరి మ్రోతయై మారు మ్రోతయై
మ్రోసె కౌరవుల్ దద్దరిల్లగన్

20. అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః ।
ప్రవృత్తే శస్త్రసమ్పాతే ధనురుద్యమ్య పాణ్డవః ॥

20. అట్లు యుద్ధ సన్నద్ధులైన యట్టి
అంత వాహినుల దా పార చూచి
నతడు పార్థుడు కపిధ్వజుడు
యెత్తి గాండీవము చేతబూని

21. హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే ।
సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మే ఽచ్యుత ॥

21. హృశీకేశుని వైపుదాను చూచి
యిట్టులనియెనపుడు సవ్యసాచి
రెండు సైన్యముల నడుమ నాపి
రథోత్తమము నట యుంచు నిలిపి

22. యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్ ।
కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణసముద్యమే ॥

22. ఎవరితోడ నేను పోరాడ వలయు
ఎవరు నాతోడ పోరాడగలరు
ఎవరు పోరున సరియైనవారు
యా వారినందరనే చూడదలతు

23. యోత్స్యమానానవేక్షేఽహం య ఏతే ఽత్ర సమాగతాః ।
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః ॥

23. దుర్మార్గుడైన ధుర్యోధనుండు
సరివాడని తలచి యున్నట్టి
పోరుయందతని చేరి యున్నట్టి
వారలందరనే చూడ దలతు

24. ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ! ।
సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ ॥

24. గుడాకేశుడిటు చెప్పగ
హృశీకేశుడు తానంతట
రెండు సేనల మధ్యన
రథరాజము నాపెను

25. భీష్మ ద్రోణప్రముఖతస్సర్వేషాం చ మహీక్షితాం ।
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి ॥

25. భీష్మ ద్రోణ ప్రముఖుల
సర్వ వీర యోధానుల
ఎదుర నిలిపి చెప్పెను
ఈ కురు వీరుల చూడము

26. తత్రాపశ్యత్స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్ ।
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్ సఖీంస్తథా ॥

26. ప్రతిబింబముల వలె జూచెన్
పార్థుండు పిత్రుల పితామహుల
ఆచార్యుల మామల భాత్రులన్
పుత్రుల పౌత్రుల సఖులనంతటన్

27. శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి ।
తాన్సమీక్ష్య స కౌన్తేయస్సర్వాన్ బన్ధూనవస్థితాన్ ॥

27. శ్వశురులన్ సరి సహృదయులన్
అందరి తనవారి దరివారలన్
ఉభయ సేనల నిండు వారలన్
తాను సమీక్షించె దగు బంధులన్

28. కృపయా పరయాఽఽవిష్టో విషీదన్నిదమబ్రవీత్ ।
దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్ ॥

28. ఆ బంధులన్ జూచి యర్జునుండు యంత
యరయ దయ దుఃఖముల్ నిండి చెప్పె
పోరుకై చేరిన వీరి స్వజనులైన వారి
స్వసంబంధులన్ నిందు నే చూడ కృష్ణ

29. సీదన్తి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి ।
వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే ॥

29. అవయవంబులు నావి శిథిలమాయె
ముఖము పూర్తిగ నాది యెండిపోయె
శరీరము పట్టుదప్పి వణుక జొచ్చె
దేహమంతయును గగుర్పాటు గలిగె

30. గాణ్డీవం స్రంసతే హస్తాత్త్వక్చైవ పరిదహ్యతే ।
న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః ॥

30. చర్మమంతయు మండి పోవు చుండె
గాండీవమది జారిపోవు చుండె
శరము నెక్కుపెట్టు ప్రశ్నయే లేదు
మనసు తిరుగుచుండె నిలువలేను

31. నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ ! ।
న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే ॥

31. అశుభ సూచకముల్ దోచె
అనుమానంబు లుప్పతిల్లె
రణమునందు స్వజన ఘాతకంబు
అరయ లాభ హీనంబు నిజము

32. న కాఙ్క్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ ।
కిం నో రాజ్యేన గోవిన్ద కిం భోగైర్జీవితేన వా ॥

32. కాంక్ష లేదు కృష్ణ రణ విజయమందు
కాంక్ష లేదు కృష్ణ రాజ్య సుఖమునందు
ఎందుకీ రాజ్యము గోవింద నేనుజూడ
ఎందుకీ భోగంబు మరి జీవితంబు

33. యేషామర్థే కాఙ్క్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ ।
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ ॥

33. కాంక్షితంబు రాజ్యంబు ఎవరి కొరకు
కాంక్షితంబు సుఖ భోగములేరి కొరకు
యుద్ధ విజయంబులవి ఎవరి కొరకు
వారలందరు రణమున పోరువారు

34. ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః ।
మాతులాశ్శ్వశురాః పౌత్రాస్స్యాలాస్సమ్బన్ధిన స్తథా ॥

34. వారలాచార్యులు పితామహులు
మామలు తండ్రులు తనయులంత
బావలు శ్వశరులు పౌత్రులైనవారు
సర్వ స్వజనులు యాశ వదలు వారు

35. ఏతాన్న హన్తుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన ! ।
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే ॥

35. ఈ బాంధవులు నన్ను హతమార్చినన్
మధుసూదన వారింజంప నిచ్చగించ
త్రిభువనాధిపత్యంబు దొరికినన్
ఇది భూపతిత్వంబెంత చూచినన్

36. నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిస్స్యా జ్జనార్దన ।
పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః ॥

36. ఈ భూపతులన్ జంపగ వలదు
వారిన్ జంపగ మనకేమి ప్రీతి
ఆతతాయిలైనన్ వారిని జంపిన
అతి పాపమే గద తుది జనార్ధన

37. తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాన్ధవాన్ ।
స్వజనం హి కథం హత్వా సుఖినస్స్యామ మాధవ ॥

37. మనవారినందర మనమెట్లు జంపుట
మనవారి జంపిన మనకెట్లు సుఖము
మనవారి తోడన మాన్యమే సహజము
మాన్యుల తోడన మనకేమి రణము

38. యద్యప్యేతే న పశ్యన్తి లోభోపహతచేతసః ।
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్ ॥

38. తెలియలేరు యా విమూఢులున్
మిత్రద్రోహము జయు పాపమున్
కులక్షయము చేయు దోషమున్
లోభోపహత చేతసులు కౌరవుల్

39. కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్ ।
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన ॥

39. మనమెందుకట్లు తెలియవలదు ?
మనమీ పాపము నుండి మరలవలెను
జనార్దన తెలిసి చేయుట భావ్యమ్ముగాదు
సంగ్రామము సరిగాదు కులక్షయము గాక

40. కులక్షయే ప్రణశ్యన్తి కులధర్మాస్సనాతనాః ।
ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత ॥

41. అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియః ।
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః ॥

42. సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ ।
పతన్తి పితరో హ్యేషాంలుప్తపిణ్డోదక క్రియాః ॥

43. దోషై రేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః ।
ఉత్సాద్యన్తే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః ॥

44. ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన ।
నరకే నియతంవాసో భవతీత్యనుశుశ్రుమ ॥

45. అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్ ।
యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజనముద్యతాః ॥

46. యది మామప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః ।
ధార్తరాష్ట్రా రణేహన్యుస్తన్మే క్షేమతరం భవేత్ ॥

సంజయ ఉవాచ :

47. ఏవముక్త్వార్జునస్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్ ।
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః ॥

40. కులక్షయము వలన
కులపు ధర్మంబు గూలు
నెపుడు ధర్మంబు గూలు
నధర్మము చాలమీరు

41. అధర్మము చెడుపు జేయును
చెడుపు జేయును మనిషికి
మనిషిచెడిన వెనువెంటే
వంశనాశము యది తప్పదు

42. వంశనాశము నరకము
నరకము చెడిన మనిషికి
మనిషి తండ్రికి తాతకు
వంశమంతకు నరకము

43. చెడిన మనుష్యుని మాటాడు విధము
ధర్మమునకు గొడ్డలిపెట్టులే నిజము
చెడిన మనుష్యుని యాతతాయి తనము
ధర్మమునకు రంపపు కోతయే నిజము

44. ధర్మమది చూడ ముఖ్యము
ధర్మమది చేయ భాగ్యము
ధర్మమది చాల దివ్యము
ధర్మమది లేక నరకము

45. రాజ్యకాంక్ష వలన మనము
రాజుల హతమార్చబూని
పాపముల నవిచేయ దలచి
స్వజనుల చంపెద మెంత సిగ్గు సిగ్గు

46. నేను యస్త్రములు చేయీడ
బూని శస్త్రములు వారు చేత
నన్ను చంపిన నదియె మేలు
స్వజనుల చంపిన నదియె చాలు

వ. సంజయుండిట్లనియె :-

47. ఈ రీతిగా చెప్పి యర్జునుండు
యా రణరంగమందు రథము నందు
అస్త్ర శస్త్రముల నరయ ద్రోసి
మరి కూలె శోక సంవిగ్న మానసుండు

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే అర్జునవిషాదయోగోనామ
ప్రథమోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు మమత్వము వలన మనుజునకు కలుగు మానసిక సంతాపమును, దాని వలన యగు వృధ, దుఃఖము మరియు విషాదమును, మోహము నందు మునిగియున్న మనుజుని ప్రవర్తనమును, ఒత్తిడియందు నరుడు స్వకర్మ నుండి విరమించ బూనటమును గూర్చి గల అర్జున విషాద యోగమను మొదటి అధ్యాయము సంపన్నము

శ్రీమద్భగవద్గీత

అథ ద్వితీయో ఽధ్యాయః

సాంఖ్య యోగః

సంజయ ఉవాచ :

1. తం తథా కృపయాఽఽవిష్టము అశ్రుపూర్ణాకులేక్షణమ్ ।
విషీదన్తమిదం వాక్యమువాచ మధుసూదనః ॥

శ్రీ భగవానువాచ :

2. కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్ ।
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున ॥

3. క్లైబ్యం మాస్మగమః పార్థనైతత్త్వయ్యుపపద్యతే ।
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ వరన్తప ॥

అర్జున ఉవాచ :

4. కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన ! ।
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన ॥

5. గురూనహత్వా హి మహానుభావాన్
శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే ।
హత్వార్థకామాంస్తు గురూనిహైవ
భుఞ్జీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్ ॥

6. నచైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః ।
యానేవ హత్వా న జిజీవిషామ
స్తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ॥

7. కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః ।
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ ॥

8. న హి ప్రపశ్యామి మమాపనుద్యా
ద్యచ్ఛోక ముచ్ఛోషణ మిన్ద్రియాణామ్ ।
అవాప్య భూమావసపత్న మృద్ధం
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు రెండవ అధ్యాయము

సాంఖ్య యోగము

వ. సజ్జనుండు సంజయుండిట్లనియె :-

1. అశ్రుపూర్ణములైన నయనంబుల వాని
కనికరము నిండిన హృదయంబు వాని
దుఃఖంబు నుప్పొంగి ముంచివేసిన వాని
నరుని జూచి యిట్లనియె నరిసూదనుండు

వ. దుర్బలమానసునకు ధీరుండు శ్రీకృష్ణుండిట్లనియె :-

2. ఎందుల నుండి వచ్చె నీ మోహంబు
నీకు నీ యతి విషమ సమయమందు
అనుచితంబు అత్యపకీర్తికరము
అతి దుఃఖరూపంబర్జునా వినుము

3. క్లైబ్యంబు మానుము నీవు నిపుడు
నెపపద్యంబు గాదు నీకు నెపుడు
వీడు క్షుద్రము హృదయ దుర్బలత
జాగృతుడవు నీవు నగుము లెమ్ము

వ. యన విని దనవారి మరల కని నరుండిట్లనియె :-

4. గురువులు మాకుంజాల బెద్దలు
కరుణా సముద్రులు బాంధవులు
కురువృద్ధ, యాచార్య ద్రోణులు
వారల జంపుట యెట్లు జెప్పుమా

5. ఈ మహానుభావులన్ జంపుట కంటె
నే బిక్షాటన జేసియు బ్రదికిన నేమి
రుధిర ప్రదిగ్ధమైన ధనమది యేమి
అతి వర్జ్యంబు ద్యాజ్యంబు దలంచినన్

6. సంగ్రామమున అజితుల్ విజితుల్
ఎవ్వరో ఏది మనకున్ సరి శ్రేయమో
దెలియన్నేరము బ్రదుకన్నేరము
మరి కురు వీరుల్లేక ఇక యుద్ధమేల

7. కార్పణ్య దోషముచే కాటు పడితి
ధర్మ సందేహము నందు మునిగి యుంటి
శ్రేయమెద్ది నిశ్చయించి దోవ చూపు
శిశ్యుడను గురువరా శరణు శరణు

8. మహేంద్రాధిపత్యంబు మరి దొరికినన్
మహి నిశ్శేష శత్రు రాజ్యంబు దొరికినన్
తగ్గబోదు నా దుఃఖమూల యింద్రియ శోషణ
తగ్గింపు మార్గమేది దుఃఖంబు శాంతించగన్

9. ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరన్తపః ! ।
న యోత్స్య ఇతి గోవిన్ద ముక్త్వా తూష్ణీం బభూవ హ ॥

9. హృశీకేశుతో యిట్టులనుచు
గుడాకేశుడు పరంతపుడు
గోవింద నేనిక పొరలేను
అని మౌనంబు దాల్చెనంత

సంజయ ఉవాచ :

10. తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత ! ।
సేనయోరుభయోర్మధ్యే విషీదన్తమిదం వచః ॥

వ. సంజయుండిట్లనియె :-

10. ఉభయ సేనల మధ్యనన్
విషాద వదనుని చూచుచున్
ప్రహాస వదనుడు కృష్ణుడున్
నయము నిట్లనెన్ భారత

శ్రీ భగవానువాచ :

11. అశోచ్యానన్వశోచస్త్వంప్రజ్ఞావాదాంశ్చ భాషసే ।
గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితాః ॥

వ. అశోకుడంత శోక మానసున కిట్లనియె :-

11. అశోక్యమందు శోకంబు జేతు
పైన ప్రజ్ఞా వాదనంబు జేతు
గతాగత జనుల గూర్చి ఎపుడు
శోకింపరు పండితులైన వారు

12. న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః ।
న చైవ న భవిష్యామస్సర్వే వయమతః పరమ్ ॥

12. ఇతః పూర్వము లేనని వారెవరు కారు
అతః పరమందు యుండని వారు కారు
వారు వీరు మనమెప్పుడు యుండు వారు
ఇదియె సత్యము జనాధిప తెలిసి కొమ్ము

13. దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా ।
తథా దేహాన్తరప్రాప్తిర్ధీర స్తత్ర న ముహ్యతి ॥

13. దేహికి దేహంబున నెట్లు కల్గు
బాల్య యౌవ్వన ప్రౌఢ వృద్ధాప్య తనము
అట్లె దేహాంతర ప్రాప్తియును కల్గు
మరి వీరలుండరని ధీర శోకమేల

14. మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః ।
ఆగమాపాయినోఽనిత్యాస్తాం స్తితిక్షస్వ భారత ! ॥

14. శీతోష్ణ సుఖదుఃఖముల రీతిన్
అనిత్యముల్ భార్యముల్ భారత
వచ్చుచు పోవుచు నవి యుండును
శబ్ద స్పర్శాది విషయ సంయోగముల్

15. యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ ! ।
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే ॥

15. ఇహ లోక విషయములు భాధించవెవ్వాని
సుఖదుఃఖములందు నెవ్వాడు సమవర్తి
అతడు ముక్తికి యర్హుండు పురుషవర్య
పురుషులందు యుత్తమ పురుషుడగుచు

16. నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।
ఉభయోరపి దృష్టోఽన్తస్త్వనయో స్తత్త్వదర్శిభిః ॥

16. సత్యమైన దానికి లేమీలేదు
సత్యము గానిచో యునికి లేదు
సత్యాసత్యముల యంతరార్థంబు
తత్వదర్శులకు సరి గోచరంబు

17. అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ ।
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి ॥

17. ఇది యంత వ్యాపించి యుండునేది
యవినాశమది యని తెలిసి కొనము
యట్టిదానికి నాశము చేయగల్గు
వాడెవ్వడు లేడెవ్వడర్హుండు గాడు

18. అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణః ।
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత ! ॥

18. అంతము పొందు దేహంబు నిశ్చయంబు
అనంతముగ నుండు దేహధారి నిశ్చయంబు
నిశ్చయంబుల గూర్చి దుఃఖంబు తగదు తగదు
దుఃఖంబును వీడి యుద్ధము చేయ దగును

19. య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥

19. అది హంత యని యను కొనును యెవడు
అది హతము యని యను కొనును యెవడు
ఇద్దరు వారును తెలియువారు కారు
అది చంపదు మరి చంప బడదు

20. న జాయతే మ్రియతే వా కదాచి
న్నాయం భూత్వా భవితా వా న భూయః ।
అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే ॥

20. అది యెపుడును జన్మించదు మరణించ బోదు
మొదలు యుండక మరల యుండునట్టిదిని కాదు
అజము నిత్యము శాశ్వతము పురాణమ్ము
శరీరము చంపబడిన నది చంపబడదు

21. వేదావినాశినం నిత్యంయ ఏనమజమవ్యయమ్ ।
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హన్తి కమ్ ॥

21. జనన మరణములు లేవటంచు
కన నిత్యము నిజమవ్యయంబంచు
దాని యర్థము సరిగ దెలియు వాడు
దేని జంపు మరి దా చంపునెట్లు

22. వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి ।
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥

22. జీర్ణ వస్త్రముల విడిచి నరుడు
పరములు క్రొత్తవి గ్రహించు రీతి
జీర్ణ శరీరములను వదలి వేసి
వేరు దేహములు పొందు దేహి

23. నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః ।
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః ॥

23. దానిని శస్త్రములు ఛిందించలేవు
దాని నగ్నిశిఖలు మండి కాల్చలేవు
దాని జలము చేరియు తడుప లేదు
వీచి వాయువు గూడ యెండించ లేదు

24. అచ్ఛేద్యోయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ ।
నిత్యస్సర్వగతస్థాణురచలోఽయం సనాతనః ॥

24. ఛేదించ బడదు గాల్చబడదు
తడుప బడదు ఎండించ బడదు
సర్వగతమై స్థాణువై చేరి యుండు
అచలంబు యది అతి సనాతనంబు

25. అవ్యక్తోఽయమచిన్త్యోఽయమవికార్యోఽయముచ్యతే ।
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి ॥

25. వ్యక్తముగాదది చింతించ నలవి కాదు
వికారములు నది నెంతయు నొందబోదు
విశదీకరముగ వినుము తెలియు నీవు
దుఃఖంబు తగదు నర్హంబు గాదు గాదు

26. అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ ।
తథాపి త్వం మహాబాహో నైవం శోచితు మర్హసి ॥

26. ఒక వేళ నీవు దానినని యట్లు గాక
నిత్య జాతంబు నిత్యమృతంబనచు
నీ మనసులో నింతయు దలిచితేని
యప్పుడును దుఃఖంబు నర్హంబుగాదు వినుము

27. జాతసయ హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ ।
తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితు మర్హసి ॥

27. జన్మించువాడు మరణించు ధృవము
మృతించిన వానికి జన్మంబు ధృవము
అపుడు నీయపరిహార్యంబు గనుము
దుఃఖంబు జేయ నర్హంబుగాదు వినుము

28. అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ! ।
అవ్యక్త నిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ॥

28. అవ్యక్తములు భూతములు ఆదియందు
అవి వ్యక్తములు మధ్యన దేహరూపమందు
అవ్యక్తములు దేహము నిధనమైన పిదప
అవసరములు లేదు పరిదేవన అట్టివాని యందు

29. ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన
మాశ్చర్యవద్వదతి తథైవచాన్యః ।
ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి
శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ॥

29. ఆశ్చర్యవదని కొండొకండు జూచుచుండు
ఆశ్చర్యవదని నింకొకడు చెప్పుచుండు
ఆశ్చర్యవదని వేరొకడు వినుచుండు
నిశ్చయంబుగ దానినెవడు దెలియకుండు

30. దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత ! ।
తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి ॥

30. అది దేహి నిత్యమై అవధ్యమై
సర్వ దేహముల వెల్గుచుండు
సర్వభూతముల గురించి నీవు
ఇపుడు దుఃఖింప నర్హంబు గాదు

31. స్వదర్మమపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి ।
ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే ॥

31. స్వధర్మమును పరికించి జూడ
యుద్ధ త్యాగంబు యుక్తంబు గాదు
సుధర్మమైన సంగరంబు కంటె
శ్రేయమ్ము వేరెద్ది క్షాత్రునకు పార్థ

32. యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ ।
సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధమీదృశమ్ ॥

32. ఉపపన్నమైనది యదృచ్ఛముగ
అపావృతంబైన స్వర్గద్వారంబు
సుఖవంతుడైన క్షాత్రునకు గాక
వేరెవరికైననది దొరుకునా పార్థ

33. అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి ।
తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి ॥

33. ఒకవేళ నీవు ధర్మంబు విడిచి
యుద్ధంబు జేయక ఇట్లుందు వేని
స్వధర్మంబు మరి కీర్తియును వీడ
పాపము పొందెదవు పరికింపు పార్థ

34. అకీర్తిం చాపి భూతాని కథయిష్యన్తి తేఽవ్యయామ్ ।
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే ॥

34. చాల కాలమునుండు యపకీర్తి నీది
చెప్పుకొందురు ముందరి ప్రజలు నీ రీతి
మంచి మనుజునికి అపకీర్తి తగదు
మరణంబుతో సమము నపకీర్తి పార్థ

35. భయాద్రణాదుపరతం మంస్యన్తే త్వాం మహారథాః ।
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ॥

35. నిన్ను ఘనుడనియెడు నీమహారథులు
రణమునుండి భయపడి పారితివటంచు
తక్కువగా నిను చేసి తలచుచుందురు
ఈ తక్కువ తనమది తగదోయి పార్థ

36. అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాహితాః ।
నిన్దన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ ॥

36. నీకు భయముందెడి నీ వైరిగణము
దుర్భాషణంబుల దూషించ గలరు
నీ సామర్థ్యమును నిందించ గలరు
దాని కన్న దుఃఖంబు అది యేది పార్థ

37. హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ ।
తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః ॥

37. మరణించి నీవు స్వర్గంబు పొందెదు
జీవించిన నీవు రాజ్యంబు చెందెదు
కృత నిశ్చయుడవు యుద్ధమునకు కమ్ము
పార్థ యుత్తిష్ఠిడవుచు రణమునకు రమ్ము

38. సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ ।
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి ॥

38. సుఖ దుఃఖముల లాభనష్టముల
జయాపజయముల సమముగా చూడు
యుద్ధమునకు నీవు సిద్ధుడవుకమ్ము
రణము జేసిన తగును దోషంబు లేదు

39. ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శ్రుణు ।
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబన్ధం ప్రహాస్యసి ॥

39. ఇంత దనుక తెలిపితిని సాంఖ్యంబు నీకు
ఇంకనిపుడు తెలిపెద బుద్ధి యోగంబు
ఏ బుద్ధి వలననే వీడు కర్మ బంధంబు
పార్థ వినుము వివరించి తెల్పెదను నీకు

40. నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే ।
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ ॥

40. అభిక్రమ నాశంబులేదు యీ యోగమందు
ప్రత్యవాయంబులును లేవు యీ యోగమందు
బుద్ధి యోగ ధర్మమది ఎంత కొంచమైన
మహా భయములనుండి నది కాపాడ గలుగు

41. వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునన్దన ।
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ॥

41. నిశ్చయాత్మకంబు యెకటె బుద్ధి
కురునందన యీ యోగంబు నందు
నిశ్చయము లేనిట్టి వారి బుద్ధి
వివిధములు పలు తీర్లు యెందు

42. యామిమాం పుష్పితాం వాచం ప్రవదన్త్యవిపశ్చితః ।
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతివాదినః ॥

42. పనికి మాలిన మాటలు పలుకు వారు
ఫలమిచ్చు వేద భాగము చెప్పువారు
అవిపశ్చితులు యన్నింట వాదించువారు
అర్జున వారి విధములు వినుము నీవు

43. కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్ ।
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి ॥

43. కామాత్ములు స్వర్గంబును కోరుచుండు వారు
జన్మము కర్మము దాని ఫలము కల్గించుచుండు
క్రియా విశేషములు బహుళము చేయువారు
భోగైశ్వర్యంబులకు యత్నించువారు వారు

44. భోగైశ్వర్య ప్రసక్తానాం తయాఽపహృతచేతసామ్ ।
వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే ॥

44. భోగైశ్వర్యముల యందు ఆశ కలుగు వారు
దాని చేత అపహృతంబైన మనము వారు
నిశ్చయాత్మకంబైన బుద్ధిని సమాధి యంద్రు
కేంద్రీకరించలేరు అవిపశ్చితులు వారు

45. త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।
నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥

45. వేదంబుల్ గొంత త్రైగుణ్య విషయముల గూర్చి చెప్పెన్
త్రిగుణంబులన్ వదలి ద్వందములన్ వీడ వలయున్
నిత్యసత్వస్థుడవు నీవై నరయ వెలయ వలయున్
యోగ క్షేమముల యందు యాసక్తి వదలుచు నర్జునా

46. యావానర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే ।
తావాన్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ॥

46. లోతు బావిలోని నీటి యర్థమెంత
నదిన దేట నీరు నిండి పారుచుండ
వేదంబులలోన గల్గు యర్థ మంత
విదుడు బ్రహ్మజ్ఞాని చెంత యుండ

47. కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।
మా కర్మఫలహేతుర్భూర్మాతే సఙ్గోఽస్త్వకర్మణి ॥

47. కర్మకే అధికారంబు గలదు నీకు
కర్మ ఫలము లందెప్పుడును లేదు
కర్మ ఫలహేతువై నీవుండ వలదు
ధీర వలదాసక్తి నీకు ఆ కర్మయందు

48. యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనంజయ ! ।
సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥

48. కర్మము జేయుము యోగస్థుడవై
మమకారము వదలుము వేరై
సమముగ జూడుము సిద్ధ్యసిద్ధుల
సమత్వము యోగము ధనంజయా

49. దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ ।
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః ॥

50. బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే ।
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్ ॥

51. కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః ।
జన్మబన్ధవినిర్ముక్తాః పదం గచ్ఛన్త్యనామయమ్ ॥

52. యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి ।
తదా గన్తాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ ॥

53. శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా ।
సమాధా వచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి ॥

అర్జున ఉవాచ :

54. స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ ! ।
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్ ॥

శ్రీ భగవానువాచ :

55. ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ।
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే ॥

56. దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః ।
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే ॥

57. యస్సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్ ।
నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

58. యదా సంహరతే చాయం కూర్మోఽఙ్గానీవ సర్వశః ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

49. అట్టి బుద్ధియోగంబు కంటె
కర్మల ఫలాపేక్ష చాల తక్కువ
బుద్ధియోగంబు నీవు శరణమొందు
కృపణులు ఫలమును కోరువారు

50. బుద్ధియుక్తుడు ఇహమందె విడుచు
సుకృతంబు దుష్కృతంబు రెంటి గూడ
కావున సిద్ధ పడుము యోగంబు తోవ
వినుము యోగంబు కర్మలన్ కౌశలంబు

51. బుద్ధి యోగులు వారు మనీషులైన వారు
కర్మఫలములను దగ విడుచువారు
జన్మబంధములు విడువబడినవారు
దుఃఖ రహితంబగు పదము పొందువారు

52. దాట గలదు యెప్పుడు నీదు బుద్ధి
కలుషితంబైన యట్టి మోహనదిని
వినిన దాని యందు విన దగిన దాని యందు
నపుడు నిర్వేదంబు నీవు బొందగలవు

53. ఇపుడు పలువిధముల కలతయైన నీదు ప్రజ్ఞ
ఎపుడు నిశ్చలంబుగ చక్కగా నిలచియుండు
ఎపుడు స్థితముగ సత్సమాధి యందు చేరియుండు
అపుడు నీవు సరి యోగము మరి పొందగలవు

వ. అంతయోగ జిజ్ఞాసుడై యర్జునుండు ప్రజ్ఞావంతునిజూచి యిట్లనియె :-

54. స్థితప్రజ్ఞుడెట్లు నతని లక్షణంబెట్లు
కేశవ సమాధిస్థుడతని విధములెట్లు
స్థిర బుద్ధి గల వాడతని పలుకులెట్లు
యేరీతినుండు నతడెట్లుసంచరించు

వ. అనిన ప్రశ్న విని ప్రతిభాశాలి యిట్లనియె :-

55. మనమందు యుండెడి సర్వ కామంబుల
సంపూర్ణముగ నెపుడు విసర్జించి వేయు
ఆత్మలో ఆత్మచే నెపుడు సంతుష్టి పొందు
నపుడు పరంతప నతని స్థితప్రజ్ఞుడంద్రు

56. దుఃఖము నందు ననుద్విగ్నుడెవడు
సుఖము నందు నుదాసీనుడెవడు
రాగ భయ క్రోధము విడుచునెవడు
అందురతనిని ముని స్థిత ప్రజ్ఞుడనుచు

57. అభిమానము దేనియందును లేని వాని
మంచిచెడులు తనకు కల్గినంతట కూడ
మురిసి పోని వాని మరి క్రుంగకుండు వాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

58. కూర్మంబు యెట్లు దన పగ వారి బారి
తన యంగముల వెనకకు లాగి వేయు
నట్లింద్రియంబుల దానణచువాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

59. విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః ।
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే ॥

59. భోగంబులన్ వదలి యున్నప్పుడున్
విషయవాసనల్ వదలినపుడు
విషయంబుల్ వీడిపోవు దేహికి
పరమంబు కన్పించినన్వాసనల్ దరికిరావు

60. యతతో హ్యపి కౌన్తేయ పురుషస్య విపశ్చితః ।
ఇన్ద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభం మనః ॥

60. ప్రమాదకారకంబుల్ ఇంద్రియంబుల్
ప్రయత్నము చేయు మనుజున్ లాగున్
బలాత్కారముగన్ వాని మనమున్
విడువవు వానిన్ వీనిన్ విపశ్చితున్

61. తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః ।
వశే హి యస్యేన్ద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

61. బలాధ్యముల నింద్రియముల నణచువాని
తనయదుపునవానినుంచుకొనిన వాని
మరియు నాయందు చిత్తముంచువాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

62. ధ్యాయతో విషయాన్ పుంసః సఙ్గస్తేషూపజాయతే ।
సఙ్గాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే ॥

62. మనుజునకు దొలి కల్గున్ మమకారంబు
దా విషయముల గూర్చి చింతించినన్
మమకారము నుండి పుట్టున్ కామంబు
కామంబు వెంటనంటున్ క్రోధంబు

63. క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః ।
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి ॥

63. క్రోధంబు వలన వచ్చున్ సమ్మోహము
సమ్మోహము చెంతన్ స్మృతి భ్రంశము
స్మృతిభ్రంశమైన చేయున్ బుద్ధి నాశము
బుద్ధి నాశమైన కూలున్ మనుజుండు

64. రాగద్వేషవియుక్తైస్తు విషయానిన్ద్రియైశ్చరన్ ।
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి ॥

64. అదుపున దన మనము కలిగి యున్నవాడు
రాగద్వేషములుడిగిన యింద్రియముల వాడు
వానితోన చరించిన దానంటు కొనని వాడు
నతడు నిర్మలంబు శాంతి పొందునధిప

65. ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే ।
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి ॥

65. నిర్మలంబు శాంతి పొందిన మనీషికి
సర్వ దుఃఖముల యంతంబు గలుగు
ప్రసన్న చేతసులగు వారలకు నంత
బుద్ధి నిలుచును మతి స్థిరమౌను నధిప

66. నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా ।
న చాభావయతః శాన్తిరశాన్తస్య కుతః సుఖమ్ ॥

66. అదుపులేని వానికెపుడు బుద్ధిరాదు
అదుపులేని వానికి భావంబు లేదు
భావంబు లేనిచో మరి శాంతంబు కాదు
శాంతంబు కానిచో మరి సుఖమెట్లు కల్గు

67. ఇన్ద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే ।
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివామ్భసి ॥

67. అదుపులేని యింద్రియముల వలన
మనము విషయముల వెంట బోవు
ప్రజ్ఞ గూడ యా మనము దోవన బోవు
తెర యోడ నీరు గాలి యోడవాని విధము

68. తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

68. ఎవ్వండు మనము నింద్రియార్థముల నుండి మరల్చు
ఎవ్వండు నింద్రియములన్వాసనల నందుండి నదుపు
ఎవ్వండు నింద్రియములను మనము నరచేతగట్టు
మహబాహు వాని ప్రజ్ఞ ప్రతిష్ఠమైన ప్రజ్ఞ వినుము

69. యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ ।
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః ॥

69. సర్వభూతములకు జీకటుల్నెవ్వి
వానిజూడ సంయమి జాగృతుండు
యెందు జాగృతములు భూతములు
నది ముని దాను చీకటిగ చూచు

70. ఆపూర్వమాణమచల ప్రతిష్ఠమ్
సముద్రమాపః ప్రవిశన్తి యద్వత్ ।
తద్వత్కామా యం ప్రవిశన్తి సర్వే
స శాన్తి మాప్నోతి న కామకామీ ॥

70. అనేక జలముల పెన్నిధి యచలప్రతిష్ఠమగు పయోధినందు
అన్నియు నదీనదంబులు దాము గలసి రూపుల్వీడు విధంబు
అన్నియు కామంబులు రూపుల్మాసి యణగుచున్ గలియు
ముని స్థితప్రజ్ఞుని యందు నతండు శాంతుడు కామకామి గాడు

71. విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాం శ్చరతి నిస్స్పృహః ।
నిర్మమో నిరహంకారః స శాన్తి మధిగచ్ఛతి ॥

71. విడుచు నెవ్వడు సమస్త కామంబులన్
చరించు నెవ్వడు నిస్పృహ నిర్మమత తోన్
నిరహంకారియై యుండు నెపుడెవ్వండు
యామనుజు డెపడు శాంతి పొందు నధిప

72. ఏషా బ్రాహ్మీస్థితిః పార్థనైనాం ప్రాప్య విముహ్యతి ।
స్థిత్వా ఽస్యా మన్తకాలే ఽపి బ్రహ్మ నిర్వాణ మృచ్ఛతి ॥

72. ఇది యంతయు బ్రాహ్మీస్థితి పార్థ
దీనిని పొందినంత విమోహిగాలేడు
యంత కాలంబున గూడ దీనిన్నిలచిన
ముని పొందును బ్రహ్మ నిర్వాణమున్

ఓమ్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే స్థ్యాయోగోనామ ద్వితీయోఽధ్యాయః

వ. ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును శ్రీ విద్యాప్రకాశనందగిరి స్వాముల వారి విధేయుండును గురుజనారాధకుండునునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును ఉపనిషత్ప్రతి పాదకంబును బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు ఆత్మజ్ఞానమను జీవనజ్యోతి విధమును, విషాద సమయమున మనుజుడు దేహము, మనస్సు, బుద్ధుల స్థిరత్వము నందుకొను రీతియును, స్థిరత్వమున నరునకు కల్గు జిజ్ఞాసయును, స్థితప్రజ్ఞుని లక్షణములు, స్థితి, గతి మరియు రీతియును, మహాసాగరము వంటిముని, స్థితప్రజ్ఞుని శాంత స్వభావమును గూర్చి గల సాంఖ్య యోగమను రెండవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ తృతీయో ఽధ్యాయః

కర్మ యోగః

అర్జున ఉవాచ :

1. జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన ।
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ ! ॥

2. వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే ।
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్ ॥

శ్రీ భగవానువాచ :

3. లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥

4. న కర్మణా మనారమ్భా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే ।
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి ॥

5. న హి కశ్చిత్క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ ।
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః ॥

6. కర్మేన్ద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్ ।
ఇన్ద్రియార్థా న్విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే ॥

7. యస్త్విన్ద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున ।
కర్మేన్ద్రియైః కర్మయోగమసక్తస్స విశిష్యతే ॥

8. నియతం కురు కర్మత్వం కర్మ జ్యాయో హ్యకర్మణః ।
శరీరయాత్రాపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు మూడవ అధ్యాయము

కర్మ యోగము

వ. అంత యోగ విధాన కుతూహలుండు అర్జునుండు యోగ విధాన ప్రవక్త కిట్లనియె :

1. బుద్ధియోగంబు గొప్పది కర్మముల కన్న
అన్న యభిమతము జనార్దన నీకు యున్న
నన్నేల యిపుడు ఈ ఘోర కర్మంబునందు
నియోజించెదవు కేశవ నీవు దెలుపు

2. అటుగాని యిటు గాని పెక్కింటి మాటల
ఎటు గాక నా బుద్ధి కటవటంబగును
ఎటువంటి బాట నటు సూటిగానుండు
నీటుగా దెల్పు మొక బాట నొకటె మాట

వ. అనిన విని దెలియ దగు వానికి దెలిసిన వాడిట్లనియె :

3. నిష్ఠలు రెండని జెప్పితిని నేను
మనుజుల కొరకు చాల ముందు
సాంఖ్యులకు సరి జ్ఞాన యోగంబు
యోగులకు మరి కర్మ యోగంబు

4. పురుషుండు కర్మలు జేయకున్న
నైష్కర్మ్యస్థితిని బొందడన్న
సన్న్యసంబు జేసి యూరకున్న
సిద్ధి బొందగ లేడు కాడు మిన్న

5. లేరు ఒక్క క్షణమందు గూడ
కర్మజేయని వారెవరు కూడ
ప్రకృతిజంబగు గుణము వల్ల
సర్వులు చేతురస్వతంత్రులగుచు

6. ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి
నింద్రియార్థముల స్మరియించుచుండు
దన మనమున దాననుభవించినట్లె
నతని నవివేకి మ్రుచ్చు మిథ్యాచారి యండ్ర

7. ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి
యంద్రియార్థముల విస్మరించు చుండు
పనుల మనమున నాసక్తి లేకయే చేయుచుండు
నతని వివేకి మాన్యుండు కర్మయోగి యండ్రు

8. నియతమైన కర్మంబునీవు చేయు
శ్రేయంబు నకర్మంబు కన్నజేయ కర్మ
పయనంబు శరీరముది సిద్ధించదయ్య
నయమైన కర్మము నీవు చేయకున్న

9. యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబన్ధనః ।
తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసఙ్గస్సమాచర ॥

9. యజ్ఞార్థమైన సుకర్మంబుకన్న
ప్రజలు కర్మబంధులన్యంబుజేత
యజ్ఞార్థ కర్మంబు కౌంతేయ నీవు
సంగంబు వదిలి సమాచరించు

10. సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వమేషవోఽస్త్విష్టకామధుక్ ॥

10. ప్రజల తోడ యజ్ఞంబు సృష్టిజేసి
ప్రజాపతి జెప్పె పూర్వంబు నందు
నిజము వీనిజేత మీరు వృద్ధిపొంద
నిజ యిష్టముల మీవవి దీర్చుగాక

11. దేవాన్భావయతానేన తే దేవా భావయన్తు వః ।
పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ ॥

11. వీనిచేత దివ్యులను మీరు భావించి యుండ
దివ్యులును మీరల సంభావించుదురు గాక
పరస్పరమైన యట్టి సంభావనమ్ము వలన
పరమమైన శ్రేయము మీకు చెందు గాక

12. ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః ।
తైర్దత్తా న ప్రదాయైభ్యో యో భుఙ్క్తేస్తేన ఏవ సః ॥

12. యజ్ఞసంభావితులైన వారలపుడు
ఇష్ట భోగములను మీకిచ్చినపుడు
వాటిని వారలకు నివ్వక నంతయును
దాననుభవించిన యతడు చూడ దొంగ

13. యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః ।
భుఞ్జతే తే త్వఘం పాపా యే పచన్త్యాత్మకారణాత్ ॥

13. వారల భాగంబు మరి వారల కిచ్చుచున్
మిగిలినవి తాము గ్రహించు వారలన్విడిచి
పాపంబులు తగులున్ స్వార్థులకు
నెవ్వరు సర్వము తామె గ్రహింతు రంతయున్

14. అన్నాద్భవన్తి భూతాని పర్జన్యా దన్నసంభవః ।
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥

14. అక్షర సముద్భవంబు బ్రహ్మంబు
బ్రహ్మంబు నందుద్భవించు కర్మంబు
కర్మమున సముద్భవంబు యజ్ఞంబు
యజ్ఞమున నుద్భవించు పర్జన్యము

15. కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్ ।
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ॥

15. కర్మ బ్రహ్మోద్భవంబు కర్మంబు
బ్రహ్మము అక్షర సముద్భవంబు
కావున సర్వావృతంబైన బ్రహ్మంబు
నిత్యంబు యజ్ఞంబున ప్రతిష్ఠంబు

16. ఏవం ప్రవర్తితం చక్రంనానువర్తయతీహ యః ।
అఘాయురిన్ద్రియారామో మోఘం పార్థ స జీవతి ॥

16. ఇట్లు ప్రవర్తించు చక్రమును
ఎవ్వండు దానను వర్తించకుండు
వాడు యఘుడు ఇంద్రియారాముండు
పార్థ పనికి రాక బ్రతుకు వాడు

17. యస్త్వాత్మరతిరేవ స్యాదాత్మతృప్తశ్చ మానవః ।
ఆత్మన్యేవ చ సన్తుష్టస్తస్య కార్యంన విద్యతే ॥

17. ఎవ్వండు దన యాత్మయందె రమించు
ఎవ్వండు యాత్మ యందునె తృప్తి చెందు
ఎవ్వండు యాత్మ యందు సంతుష్టి పొందు
అవ్వానికి చేయ దగిన దేమియును లేదు

18. నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన ।
న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః ॥

18. అతనికి జేసిన నర్థంబు లేదు
చేయకపోయిన నష్టంబు గాదు
అతనికి సర్వభూతముల యందు
అర్థంబునకై నాశ్రయించుటయు లేదు

19. తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర ।
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః ॥

19. అంత నసక్తుడవై నీవు జేయు
సరియైన కర్మంబు చక్కంగ చేయు
అంతయు నసక్తుడై చేయువారు
పరమంబు దప్పక పొందు వారు

20. కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః ।
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి ॥

20. జనకాదులు దాము పొంద లేద
సంసిద్ధి యుక్త కర్మలననుసరించి
లోక సంగ్రహార్థంబు నైన నీవు
యోచించ కర్మ యుక్తంబు నీకు

21. యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః ।
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే ॥

21. ఎట్లు చరించుచుండు శ్రేష్ఠుండు
అట్లు చరించుచుండ్రు జనులు
ఎట్టి ప్రమాణమతడి దౌను
అట్లు లోకులను వర్తించుచుండ్రు

22. నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన ।
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి ॥

22. నాకున్ పార్థ కర్తవ్యమనునది ఏమియున్
మూడు లోకములన్ వెదికినన్ లేదు గద
పొందనిది పొందవలసినది నేదియున్ లేదు
అయినన్ చేయదగినవన్ని నే చేయు చుంటి

23. యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతన్ద్రితః ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ॥

23. నేను అతంద్రితుడనై నెపుడు కర్మలు చేయనేని
నేను స్వంతముగ సుకర్మలు, చేసిచూపనేని
అనువర్తింతురు మనుజులు నట్టి వాని జూసి
ఘనుడు జేసినట్లు మేము జేతుమనుచు పార్థ

24. ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మచేదహమ్ ।
సంకరస్య చ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః ॥

24. నేను కర్మలచేయకుందునేని
జనులు హీనులైపోదురపుడు
హీనతకునంత కర్తనగుదునేను
మనుజుల పాడుకు మూలమగుదు

25. సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వన్తి భారత ! ।
కుర్యాద్విద్వాం స్తథాఽసక్తశ్చికీర్షుర్లోకసఙ్గ్రహమ్ ॥

25. అవిద్వాంసులు నాసక్తులై చేతురు కర్మలెట్లు
అవివేకులై లోక సంగ్రహంబు లోటు పడగ
సువిద్వాంసులు నసక్తులై చేతురు కర్మలట్లు
సువివేకులై లోక సంగ్రహంబు నెరవేర్చుకొరకు

26. న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసఙ్గినామ్ ।
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్యుక్తః సమాచరన్ ॥

26. విద్వానుడు బుద్ధి చలనంబు కలిగించ రాదు
అజ్ఞానులకు కర్మసంగులకు తెలియనపుడు
యుక్తమైన సుకర్మ తాను సరి చేసిచూప
నయమైన విధము వారు తిరిగి చేతురపుడు

27. ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః ।
అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే ॥

27. ప్రకృతిజంబగు గుణము లెపుడు
సర్వ కార్యంబులను చేయుచుండ
అహంకారి విమూఢుడవివేకి వాడు
తానె తగ చేయుచున్నట్లు తలచువాడు

28. తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః ।
గుణా గుణేషు వర్తన్త ఇతి మత్వా న సజ్జతే ॥

28. వినుము మహాబాహు తత్వవేత్త యతడు
గుణముల కర్మల సరిగ విభజించుచుండు
గుణములు గుణముల వర్తించు ననుచు
మనమున దెలిసి మమత్వమును వీడు

29. ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు ।
తానకృత్స్నవిదో మన్దాన్కృత్స్నవిన్న విచాలయేత్ ॥

29. కృతకృత్యుడగు వాడు చలియింప రాదు
కృతకృత్యులు గాని మంద మతులైన వారి
ప్రకృతి గుణములచే సమ్మూఢులైన వారి
గుణ కర్ములందు నాసక్తులగు వారె నెపుడు

30. మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మ చేతసా ।
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ॥

30. ఆధ్యాత్మమగు నీ మనము తోడ
సర్వకర్మలు నా యందు సన్యసించి
నిరాశివై నిర్మమమత్వంబు తోడ
జ్వరము వీడుము యుద్ధంబు నాడు

31. యే మే మతమిదం నిత్యమనుతిష్ఠన్తి మానవాః ।
శ్రద్ధావన్తో ఽనసూయన్తో ముచ్యన్తే తే ఽపి కర్మభిః ॥

31. ఏ మనుజుండు మతములిట్టి నావి
నిత్యము సరిగ ననుసరించు చుండు
శ్రద్ధావంతుడై ననసూయా వంతుడగుచు
యతడు కర్ముల నుండి ముక్తిచెందు

32. యే త్వేతదభ్యసూయన్తో నానుతిష్ఠన్తి మే మతమ్ ।
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః ॥

32. ఏ మనుజుండు మతము లిట్టి వాని
నసూయతో తాననుసరించకుండు
సర్వ జ్ఞాన విమూఢుడై నవివేకుడగుచు
యతడు నష్టపడు బంధమ్ము వీడలేడు

33. సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి ।
ప్రకృతిం యాన్తి భూతాని నిగ్రహః కిం కరిష్యతి ॥

33. ప్రకృతి సదృశంబుగనె దాను
నడచు జ్ఞానవంతుడైన గూడ
ప్రకృతి వెంటనే భూతంబులు
నిగ్రహమేమి చేయు నపుడు

34. ఇన్ద్రియస్యేన్ద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ ।
తయోర్న వశమాగచ్ఛేత్తౌ హ్యస్య పరిపన్థినౌ ॥

34. ఇంద్రియ యింద్రియార్థముల యందు
రాగద్వేషములు స్థిరమంది యుండు
వానివశమును నెవరు చెందవలదు
రాగద్వేషములు బల రిపులు ప్రజల

35. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ॥

35. స్వధర్మమే శ్రేయమది విగుణమైయున్న
పరిపాటించి యున్న పర ధర్మమ్ముకన్న
స్వధర్మమున నిధనమ్ము శ్రేయమ్ము
పర ధర్ముము చాల భయ కారకమ్ము

అర్జున ఉవాచ :

వ. అంత తెలిసి కొనుచున్న వాడు తెలిసిన వానికిట్లనియె :

36. అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః ।
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః ॥

36. అంత దేనిచే ప్రయుక్తుడగుచు నపుడు
మనుజుండు పాపమును జేయుచుండు
బలవంతముగ నియోజించబడుచు
దాను దలుపకుండగనే వార్ష్ణేయ అతడు

37. కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః ।
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్ ॥

37. కామంబు మరి నదియె క్రోధంబు
రజో గుణమున కది యాట పట్టు
తృప్తిలేని తిండిపోతు పాపకారి
కామంబు మనిషికి పరమవైరి

38. ధూమేనావ్రియతే వహ్నిర్యథాఽఽదర్శో మలేన చ ।
యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్ ॥

38. ధూమంబు దానది గప్పువహ్ని
మలినంబు గప్పు దర్పణంబు
మాయ పూర్తిగ గప్పు శిశువు
కామంబు గప్పు మనిషి బుద్ధి

39. ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా ।
కామరూపేణ కౌన్తేయ దుష్పూరేణాన లేన చ ॥

40. ఇన్ద్రియాణి మనోబుద్ధిరస్యాధిష్ఠానముచ్యతే ।
ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్ ॥

41. తస్మాత్త్వమిన్ద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ ! ।
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥

42. ఇన్ద్రియాణి పరాణ్యాహురిన్ద్రియేభ్యః పరం మనః ।
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః ॥

43. ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా ।
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥

39. నిండక కారెడు ఘటము
ఆగక కోరెడు ననలంబు
జ్ఞానికి చేరెడు శాత్రవుండు
కామంబు చేరెడు బుద్ధి గప్పు

40. ఇంద్రియములు మనము బుద్ధి
కామమునకు తగుస్థలము చూడ
తాను జేరు స్థలముల తిప్పికొట్టి
నది జ్ఞానమును కప్పి మోహపెట్టు

41. కావున భరత శ్రేష్ఠ నీవు నెపుడు
ఇంద్రియముల నియమంబు బెట్టి
జ్ఞానవిజ్ఞాన నాశంబు జేయు నట్టి
కామమును పూర్తిగా వదలి వేయు

42. ఇంద్రియములు చూడ నెంత జాల ఘనము
ఇంద్రియముల కంటె మనము నెంతో ఘనము
పొందుగను మనము కన్నను బుద్ధి ఇంక ఘనము
బుద్ధి కన్న నేది ఘనము నది పరమంబు వినుము

43. బుద్ధి కన్న పరమైన దానిని నీవు తెలిసి
ఆత్మ బుద్ధి చేత మనము నరికట్టి యుంచి
కామరూపంబున నున్న కష్ట సాధ్యమైన
మహాశత్రుని మసి చేయు మహా బాహు

ఓమ్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే కర్మయోగోనామ తృతీయోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు నియత కర్మల నిరాసక్తిన చేయవలసిన విధమును, కామ రహితమైన కర్మయే యజ్ఞమగు రీతియును, లోక సంగ్రహము కొరకు సత్కర్మలు చేయవలసిన ఆవశ్యకతయును, జ్ఞాని మరియు నజ్ఞాని వర్తనములును, ఆత్మబుద్ధిచే కామమను శత్రువు సంహారమును గూర్చి గల కర్మ యోగము మను మూడవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ చతుర్థో ఽధ్యాయః

జ్ఞాన యోగః

శ్రీ భగవానువాచ :

1. ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ ।
   వివస్వాన్ మవనే ప్రాహ మనురిక్ష్వాకవే ఽబ్రవీత్ ॥

2. ఏవం పరమ్పరాప్రాప్తమిమం రాజర్షయో విదుః ।
   స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప ॥

3. స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః ।
   భక్తో ఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥

అర్జున ఉవాచ :

4. అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః ।
   కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥

శ్రీ భగవానువాచ :

5. బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
   తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥

6. అజో ఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరో ఽపి సన్ ।
   ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥

7. యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ! ।
   అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥

8. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
   ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

శ్రీమద్భగవద్గీత

నాలుగవ అధ్యాయము

జ్ఞాన యోగము

వ. వినయంబుతో వినుచున్న విధేయునకు వివేక వంతుడిట్లనియె :

1. అవ్యయంబైనట్టయీ యోగంబు నేను
   వివస్వతునికి ప్రోక్తంబు జేసి యుంటి
   వివస్వతుడు దాను మనుపుకు బోధజేసె
   వైవస్వతుండునంత నిక్ష్వాకునకు జెప్పె

2. ఈ విధముగ పరంపరా ప్రాప్తమైన దాని
   యీ యోగంబును రాజర్షులు దెలిసి కొనిరి
   కాల ప్రవాహమందు కలిసినందువల్ల
   యీ యోగమిపుడు పరంతప యంత కానబడదు

3. ఆ యోగంబునే నేను నీకు నిపుడు
   నాదు భక్తుడవు సఖుడవు నీవు గాన
   పురాతనము జాల రహస్యంబునైన
   ఉత్తమంబైన దానిని చెప్పియుంటి

వ. అనిన విని దన మనమున దలచి వినియు కనని వాడిట్లనియె :

4. ఎన్నడో పూర్వమాదిన బుట్టె వివస్వతుండు
   నిన్న మొన్ననె పుట్టితివి గద నీవు వాసుదేవ
   నిన్ను నతడు గలిసెనెపుడు నెట్లు జెప్పితివి నీవు
   విన్నపంబిది నాది వివరించు విశదీకరించు

వ. నరుడట్లు నరయ చిరునవ్వు నవ్వి పరమ గురువు యట్లనియె :

5. ఒకటి గాదు జన్మలు జరిగె చాల
   నాకు నీకును నర్జున నే థాచుటేల
   నీకు దెలియదు నెంత వాటి జాడ
   నాకు దెలియును నంత నిజముజూడ

6. అజుడ నేనైన నవ్యయాత్ముడనైన గూడ
   అన్ని భూతములకు నీశ్వరుండనైన గూడ
   అధిష్ఠించుచు స్వంత ప్రకృతిని నేను
   ఆత్మ మాయతో సంభవించు చుండు

7. ఎపుడెపుడు ధర్మమునకు కల్గుహాని
   ఎపుడైన నధర్మము దల యెత్తెనేని
   అపుడు నన్ను నేను సృజియించు కొనుచు
   కాపాడి నలిపెద క్లిష్ట సమయమందు

8. పరిత్రాణంబు సాధువులకు నంద జేయ
   మరి వినాశంబు దుష్కృతులకు పొందజేయ
   ధర్మ సంస్థాపనంబు సరిచేయు కొరకు
   యేరి సంభవింతు యుగ యుగమునందు

9. జన్మ కర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః ।
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున ॥

9. జన్మంబు కర్మంబు దివ్యంబు నాది
దాని దెలిసిన మనిషి ధన్యుడతడు
దన దేహంబు నర్జున వదలు నపుడు
పునర్జన్మంబు లేకుండ నన్ను పొందు

10. వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః ।
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః ॥

10. వీడి రాగ భయము క్రోధంబులెవరు
మనము నాయందు సరి యుంచువారు
జ్ఞాన తపస్సులు పవిత్రులైన వారు
ఎందరో మహాత్ములు నన్ను పొందినారు

11. యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజామ్యహమ్ ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ॥

11. ఏరెట్లు నన్ను ఆశ్రయంబు జేయు వారు
వారికి నట్లె నేననుగ్రహంబు జేయుచుందు
సరిగ నా మార్గమున నరులు నడుచు చుండ
సర్వ విధముల పార్థ వారి నే పాలించుచుందు

12. కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః ।
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా ॥

12. కర్మసిద్ధిని దాము కాంక్షించువారు
చేరి ఇహ దేవతల పూజించుచుండ్రు
సరిగ నా మార్గమున నరులు నడుచు చుండ
కర్మ ఫలములు వడిగ దొరుకుచుండు

13. చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః ।
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్ ॥

13. వినుచతుర్విధములని చెప్పి యుంటి
గుణ కర్మములు సరిగ విభజించి నేను
వానిని చేసి యున్నది మరి నేననయిన
కనుము నేను కర్తను గాను నవ్యయుండ

14. న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా ।
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే ॥

14. నాకు నెపుడు కర్మలంట లేదు
స్పృహలేదు కర్మ ఫలములందు
యట్లు నాగూర్చి అభిజానుడెవడు
కర్మాభిబంధుండు గాక యుండు

15. ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపిముముక్షుభిః ।
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరంకృతమ్ ॥

15. అవునిట్లు దెలిసి కర్మలు జేయ బడియె
పూర్వులు మరియు ముముక్షువుల చేత
నీవు గూడ జేయుము కర్మవారి వలెనె
పూర్వ తరమైనది కర్మ నిష్కామకర్మ

16. కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః ।
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥

16. కర్మాకర్మంబు లెట్టివనుచు చాల
మోహమందిరి దాము కవులు గూడ
దెలిసిన దేనిని దెగును నశుభజాల
ప్రవచించెద నేను నీకు నా కర్మజాడ

17. కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః ।
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥

17. దెలియ దగును కర్మము
దెలియదగు వికర్మము
దెలియదగు నకర్మము
దెలియ కర్మ గహనము

18. కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి చ కర్మ యః ।
స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ ॥

18. కర్మము నందు నకర్మముగాను నెవడు
కర్మమును నకర్మమందు చూచు నెవడు
నరుడతడు యుక్తుడు బుద్ధి మానుడగును
సర్వ కర్మములను కృతకృత్యుడగును.

19. యస్య సర్వే సమారమ్భాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం తమాహుః పణ్డితం బుధాః ॥

19. ఎవని సమారంభములు యన్ని
సర్వ కామ సంకల్ప వర్జితంబు
ఎవని కర్మలు జ్ఞానాగ్ని దగ్ధమగును
యావాని పండితుండంద్రు బుధులు

20. త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః ॥

20. కర్మ ఫలసంగమును వీడు వాడు
నిరాశ్రయుడు నిత్య తృప్తి యుతుడు
కర్మల నభిప్రవృత్తి వాడైన గూడ
ఆరయ వానిని జేయనట్లె జూడ

21. నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

21. నిరాశియైన యత చిత్తాత్ముడు
సర్వ పరిగ్రహముల వీడు వాడు
శరీరముత్తి కర్మ సాధనమ్మనుచు
సర్వ కిల్బిషము దూరమైన వాడు

22. యదృచ్ఛాలాభసన్తుష్టో ద్వన్ద్వాతీతో విమత్సరః ।
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ॥

22. యదృచ్ఛమగు లభ్యముల యందు
సంతుష్టి చెంది మరి యుండు వాడు
ద్వందములకు దానతీతుడైన వాడు
విమత్సరత యెంతయులేనివాడు
సిద్ధియైన మరి నసిద్ధియైన యపుడు
సమముగ సరి ప్రవర్తించు వాడు
యతడు కర్మలు దా జేయునపుడు
ఎంతయు నిబంధించ బడనివాడు

23. గత సఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥

23. ముక్కుతడు గత సంగముల వాడు
జ్ఞానావస్థిత చేతసుడు వాడు
యజ్ఞముల మరి యాచరించు వాడు
వాడు కర్మలు పూర్తి లీనమైన వాడు

24. బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥

24. అర్పణము బ్రహ్మంబు నర్పితంబు నరయ బ్రహ్మ
యర్పణాగ్ని బ్రహ్మంబు నర్పణాహుతము బ్రహ్మ
కర్మలన్ని బ్రహ్మమ్ము యనుచు బ్రహ్మార్పణము చేయ
మరి పొందెడిది బ్రహ్మము సర్వము బ్రహ్మ మయము

25. దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే ।
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి ॥

25. అరయ దైవపరంబైన యజ్ఞములను
పర్యుపాసింతురు కొందరు యోగి వరులు
సరిగ బ్రహ్మాగ్ని యందు జీవంబులను
చేర్చి హోమంబు చేతురు నింక వేరు వారు

26. శ్రోత్రాదీనీన్ద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।
శబ్దాదీన్విషయానన్య ఇన్ద్రియాగ్నిషు జుహ్వతి ॥

26. అన్యులు దమ శ్రోత్రాది పంచేంద్రియములను
అగ్ని సంయమమందు హోమము జేయువారు
అన్యులింకొందరు శబ్దాది విషయములకు
అగ్ని యింద్రియముల హోమము జేయువారు

27. సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥

27. వేరు కొందరు దమ ప్రాణ కర్మంబులన్ని
సర్వేంద్రియముల యొక్క కర్మంబులన్ని
సరి జ్ఞాన దీప్తమైన నాత్మ సంయమ నామ
వరయోగాగ్ని యందు హోమము చేయ వారు

28. ద్రవ్యయజ్ఞా స్తపో యజ్ఞా యోగయజ్ఞా స్తథా ఽపరే ।
స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః ॥

28. ద్రవ్య యజ్ఞంబు దపోయజ్ఞంబు వారు
నా యోగమే యజ్ఞంబుగ దలచు వారు
స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞంబు జేయు వారు
ప్రయత్నించు సంశిత వ్రతులైన వారు

29. అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథా ఽపరే ।
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ॥

29. ప్రాణా యామ పరాయణులు మరి కొంత మంది
ప్రాణంబులందు హోమంబు అపానంబులన్ని
ప్రాణంబుల హోమంబు మరి అపానంబులందు
ప్రాణాపాన గతుల నిరోధించి జేయువారు

30. అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి ।
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః ॥

30. మరి నియతాహరులు నింకను విను కొంత మంది
సరి ప్రాణంబుల ప్రాణంబు హోమము జేయు వారు
వీరలందరు యజ్ఞములను దామవి జేయు వారు
వారు యజ్ఞములచే కల్మషము క్షిపితమైన వారు

31. యజ్ఞశిష్టామృతభుజో యాన్తి బ్రహ్మ సనాతనమ్ ।
నాయం లోకో ఽస్త్య యజ్ఞస్య కుతో ఽన్యః కురుసత్తమ ॥

31. యజ్ఞంబుల మిగిలినవి భుజించు వారు
సనాతనమగు సద్ బ్రహ్మము పొందు వారు
యజ్ఞంబొకటి జేయని వారికి హోమంబు లేదు
వినుకురుసత్తమ వారికెచట నేమి గలదు

32. ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే ।
కర్మజాన్ విద్ధి తాన్ సర్వానేవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥

32. ఈ విధములను యజ్ఞము
ఆ వేదముల వివరము
అవు కర్మజాతము యజ్ఞము
నీవు కని పొందు మోక్షము

33. శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరన్తప ! ।
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥

33. ద్రవ్యము వలన నగు యజ్ఞముల కన్న
శ్రేయమది పరంతప జ్ఞాన యజ్ఞంబు
చేయు కర్మమంత పార్థ యఖిలంబు నగుచు
శ్రేయ జ్ఞానమందు పరి సమాప్తి చెందు

34. తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।
ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ॥

34. జ్ఞానులైన వారి తత్వదర్శినుల
కని పాదములనంటి పరి పశ్న జేయ
వినుసేవించి నీవు వేడు కొని యుండ
జ్ఞానంబు నీకు బోధింతు రపుడు

35. యజ్ఞాత్వా న పునర్మోహమేవం యాస్యసి పాణ్డవ ।
యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి ॥

35. ఇట్టి జ్ఞానంబులన్ నీవు దెలిసి పాండవ
యట్టి మోహంబున్ మరల బొందగ బోవు
యెట్టి దాని వలనన్ సర్వభూతముల సరిగ
గట్టిగ నీ నా యందు జూతు దాని దెలియు

36. అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః ।
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి ॥

36. సర్వ పాపుల కన్న నీవు
మీరి పాపంబు జేసితేని
సరిగ సర్వ పాపంబులన్ని
చేరి జ్ఞాపప్లవము చే దాటు దీవు

37. యథైధాంసి సమిద్ధోగ్నిర్భస్మసాత్కురుతే ఽర్జున ।
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా ॥

37. యెర్రగ మండెడు యగ్ని యెపుడు
కర్రలను బూడిదగ గాల్చివేయు
నిర్మలమైన జ్ఞానాగ్ని చిరము
కర్మల సర్వంబు భస్మంబు జేయు

38. న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విన్దతి ॥

38. శ్రద్ధా వంతులకున్ లభించున్ జ్ఞానంబు
తత్పరులకున్ సంయతేంద్రియులకున్
అంత లభించ జ్ఞానంబు తత్పరమంబైన
శాంతి దొరుకు త్వరన్ వారల కెంతయున్

39. శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేన్ద్రియః ।
జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తిమచిరేణాధిగచ్ఛతి ।

39. జ్ఞానంబునకు సదృశంబిల యందు లేదు
జ్ఞానంబు పవిత్రంబు దాని సరి యేది లేదు
మనుజుండు దా యోగ సంసిద్ధుడైన యంత
దన యందె జ్ఞానంబు జరుగు కాలమున బొందు

40. అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి ।
నాయం లోకో ఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥

40. లేశముజ్ఞానంబు శ్రద్ధలేని వాడు
సంశయాత్ముడు నాశంబు బొందు
సంశయాత్మునకు సుఖము లేదు
సంశయము దుఃఖము నిందు నందు

41. యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ।
ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ ! ॥

41. సన్న్యసించి కర్మల యోగమును చెంది
చిన్న సంశయమై జ్ఞానమును పొంది
దాను మనుజుండు నాత్మ నిష్ఠతను బొందు
వానికేది ధనంజయ కర్మ బంధమెందు

42. తస్మాదజ్ఞానసమ్భూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః ।
ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత ! ।

42. అంత నజ్ఞాన సంభూతమై మొలచు దాని
అంతరంగమున నాట బడి పెరుగు దాని
ఎంత సంశయమైన జ్ఞానాసి చేత నరికి
యంత భారత యోగమాచరించు లెమ్ము

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే జ్ఞానయోగోనామ
చతుర్థోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును ఉపనిషత్ప్రతి పాదకంబును బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతలయందు యోగ జ్ఞాన ప్రోక్త పరంపరయును, క్లిష్ట సమయమందు ధర్మ సంస్థాపనము, శిష్ట రక్షణ, దుష్ట శిక్షణకై స్వసృజనాత్మక దివ్యమూర్తి అవతరణమును, నాలుగు విధముల గుణకర్మల వివరణయు, కర్మాకర్మల అంతరార్థమును, సర్వము బ్రహ్మమయమను సత్యమును, వివిధ యజ్ఞముల రీతులును, జ్ఞానోపదేశ జ్ఞానాభ్యాసముల విధమును శ్రద్ధ వలన జ్ఞానము లభించు తీరును, జ్ఞానఖడ్గము వల్ల సంశయ సంహారము చేయుటయు గల జ్ఞాన యోగమను నాలుగవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ పఞ్చమో ఽధ్యాయః

కర్మ సన్న్యాస యోగః

అర్జున ఉవాచ :

1. సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి ।
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్ ॥

శ్రీ భగవానువాచ :

2. సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ ।
తయోస్తు కర్మసన్న్యాసాత్కర్మయోగో విశిష్యతే ॥

3. జ్ఞేయస్స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి ।
నిర్ద్వన్ద్వో హి మహాబాహో సుఖం బన్ధాత్ప్రముచ్యతే ॥

4. సాంఖ్యయోగౌ పృథగ్బాలాఃప్రవదన్తి న పణ్డితాఃl
ఏకమప్యాస్థితఃసమ్యగుభయోర్విన్దతే ఫలమ్ ॥

5. యత్సాంఖ్యైఃప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే ।
ఏకం సాంఖ్యంచ యోగం చ యఃపశ్యతి స పశ్యతి ॥

6. సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతఃl
యోగయుక్తో మునిర్బ్రహ్మ న చిరేణాధిగచ్ఛతి ॥

7. యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేన్ద్రియఃl
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే ॥

8. నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు ఐదవ అధ్యాయము

కర్మ సన్న్యాస యోగము

వ. అంత జ్ఞానాభిముఖుడు పరమజ్ఞాని దెస జూసి యిట్లనియె :-

1. కర్మల సన్న్యాసంబపుడు చెప్పి
మరల కర్మల గొప్ప నిపుడు చేతు
యీ రెండింట నొకటి శ్రేయమేది
సరిగ సునిశ్చితముగ చెప్పు కృష్ణ

వ. గురువర్యుడు శిశ్యవర్యుని కిట్లనియె :-

2. సన్న్యాసంబు కర్మయోగంబు
కన్న రెండును శ్రేయస్కరంబు
కాని కర్మసన్న్యాసంబు కన్న
విన్న కర్మయోగంబు మిన్న

3. తా ద్వేషించడు కాంక్షించ డెవడు
నతడు జ్ఞేయుండు నిత్య సన్న్యసుండు
నిర్ద్వదన్ది చూడ మహాబాహు యతడు
బంధముల సుఖముగ వీడు వాడు

4. సాంఖ్యమని యోగమని పలుకుదురు బాలురు
లెక్క జూపించి వాదించడెపుడు పండితుండు
ఒకటి యేదైన రెండింటి నాచరించు వాడు
చక్కరెండింటి ఫలముల బొందుచుండు

5. సాంఖ్యులు బొందుదురే స్థలంబుల
యోగేలే జెందుదురా స్థలంబుల
సాంఖ్యంబు యోగంబు యొకటైనయట్లు
దగ జూచు వాడె సరి జూచు వాడు

6. యోగంబు లేని సన్న్యాసంబు
దుఃఖ తరము మహా బాహు
యోగమును జేయు మునులు
వేగ బ్రహ్మమును జేరుచుండ్రు

7. యుక్త యోగియు విశుద్ధాత్ముడతడు
జితేంద్రియుడు విజితాత్ముడతడు
యతని యాత్మ సర్వ భూతాత్మ యనుచు
చేతన నంటడు జేయుచున్న గూడ

8. కనినన్ వినినన్ నాఘ్రాణించినన్
తినినన్ దాకినన్ నిశ్వాసించినన్
దా నిద్రించినన్ మేల్కొనినన్ మాట్లాడినన్
పన్నులన్నడిచిన విడచినన్ గ్రహించినన్

9. ప్రలపన్ విసృజన్ గృహ్ణన్ఉన్మిషన్నిమిషన్నపి ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేషు వర్తన్త ఇతి ధారయన్ ॥

9. దా దెలరచినన్ నయనంబులను మూసినన్
యంద్రియములు యంద్రియముల వర్తించునని
యతమానసుడై కొంచమైన జేయనట్లె
నతడు ముక్తుడు దాను తత్త్వవిదుడు

10. బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః ।
లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా ॥

10. కర్మముల నర్పించి బ్రహ్మమ్ము నందు
మరి చేయునెవరు సంగమ్ము వీడి
యరయ యంట బడదు పాపముల చేత
నీరు పైన దేలి యుండు దామరటుల

11. కాయేన మనసా బుద్ధ్యా కేవలైరిన్ద్రియైరపి ।
యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽఽత్మశుద్ధయే ।

11. కాయంబు మనసు మరి బుద్ధి వలన
కేవలములైన యింద్రియముల వలన
కర్మములు యోగులు చేయుచుండ్రు
త్యక్త సంగులగుచు నాత్మశుద్ధి కొరకు

12. యుక్తః కర్మఫలం త్యక్త్వా శాన్తిమాప్నోతి నైష్ఠికీమ్ ।
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే ॥

12. యుక్తుడు కర్మఫలముల విడచి
శాంతిని నైష్ఠికంబైన దాని పొందు
సక్తుడు కర్మఫలముల విడక
బంధితుండు బాగుగ కామంబు చేత

13. సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ ।
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్నకారయన్ ॥

13. దా వశము గల్గిన దేహి మనము నందు
సర్వ కర్మములు సరిగ దాను సన్న్యసించి
నవద్వారపు నగరమున సుఖముగ నుండు
నవి దాను జేయడు మరి చేయించకుండు

14. న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః ।
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ॥

14. ఏ కర్తత్వమునుగాని కర్మలన గాని
ఏ కర్మఫలముల సంయోగమ్ము గాని
లోకమున సృజియించ లేదు ప్రభువు
యిక స్వభూవ మూలంబె కల్గించు వాని

15. నాదత్తే కస్యచిత్పాపం న చైవ సుకృతం విభుః ।
అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః ॥

15. నకృతములు సుకృతములైన గాని
స్వీకరింపడు నెవనివైన విభువు
చీకటి జ్ఞానంబును నావరించియున్న
లోకులు దాము మోహంబు చెందుచుండ్రు

16. జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః ।
తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥

16. ఆత్మజ్ఞానము వల్ల దన యజ్ఞానమంత
సాంతముగ నాశమై స్వచ్ఛమైన వాని
అతితేజ జ్ఞానంబు ఆదిత్యసమమై
జ్యోతియై వెలుగు యా పరమంబు కడను

17. తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః ।
గచ్ఛన్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః ॥

17. పరమ బుద్ధి వారు పరమాత్మ యందు మనము వారు
పరమ నిష్ఠల వారు పరమ పరాయణులైన వారు
పరమ జ్ఞానమున కల్మషము నిర్ధూతమైన వారు
పరమ స్థితిని పునరావృత్తము కాని దాని పొందుచుండ్రు

18. విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః ॥

18. విద్యా వినయ సంపన్న జ్ఞాని యందు
సాధు గోవు హస్తి మరి శునకమందు
ఆదాని తినుచుండు మనుజునందు
సుదర్శి సమదర్శి పండితుండు

19. ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః ।
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః ॥

19. తాము గెలుచుదురు చక్రంబు యిహన
సమమున స్థిరమైన మనము వారు
సమమునది బ్రహ్మంబు నిర్మలంబు
సమమున స్థిరమైన బ్రహ్మ సమము

20. న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్ ।
స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః ॥

20. బ్రహ్మస్థితి చెందిన బ్రహ్మవిదుడు
సమ్మూఢుడు కాడు స్థిరబుద్ధి యతడు
దా మురిసి పొంగడు ప్రియము గలుగ
దా మునిగి యేడ్వడు దుఃఖంబు గలుగ

21. బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విన్దత్యాత్మని యత్సుఖమ్ ।
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే ॥

21. బాహ్య స్పర్శల యందు నాసక్తి లేక
మహ సుఖమందు దన యాత్మ యందు
బ్రహ్మయోగ యుక్తాత్ముడైన వాడు
ఇహ అక్షయ సుఖము పొందుచుండు

22. యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే ।
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః ॥

22. సంస్పర్శ జాత భోగంబులు చాల
దుఃఖ కారణంబులు యెంచి చూడ
కొంచెపు కాలంపు వింతల జాల
కౌంతేయ బుధులు విడుతురాజాడ

23. శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్ ।
కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః ॥

23. శక్యం బెవ్వనికి కామ క్రోధంబుల
వేగంబుల బాగుగ దాను యరి కట్ట
దగ దేహ విమోక్షణకు ముందిచ్చట
సుఖి యతడె యతడె ముక్తుడంత

24. యో ఽన్తఃసుఖో ఽన్తరారామ స్తథాన్తర్జ్యోతిరేవ యః ।
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి ॥

24. అంతఃసుఖి మరి యంతరారాముండు
అంతర్జ్యోతి యెంతో వెల్గుచుండు వాడు
అతడు దాను బ్రహ్మ రూపమ్ము చెందు
యంతమున బ్రహ్మ నిర్వాణంబు పొందు

25. లభన్తే బ్రహ్మనిర్వాణమృషయః క్షీణకల్మషాః ।
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితేరతాః ॥

25. దొరకున్ బ్రహ్మ నిర్వాణంబు సరిగన్
యా ఋషులకున్ క్షీణ కర్మల వారికిన్
మరి ఛిన్నవ్యధులకు యతాత్ములకున్
బ్రహ్మ నిర్వాణంబు దొరకున్ లెస్సగన్

26. కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్ ।
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ।

26. కామక్రోధ వియుక్తులకు మరియున్
సమ యోగులకున్ యత చేతసులకున్
దమ యాత్మన విదితులైన వారికిన్
బ్రహ్మనిర్వాణంబు దొరకున్ లెస్సగన్

27. స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాన్తరే భ్రువోః ।
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యన్తరచారిణౌ ॥

27. బాహ్యమగు స్పర్శాదుల నన్నింటి
బాగుగ దాను బహిష్కరించ జేసి
చక్షువులను సరి కేంద్రీకరించి
భ్రూ మధ్యమున దగ జేర నిలిపి
నాసాభ్యాంతర చార వాయువుల
ప్రాణా పానంబుల సమము జేసి
యింద్రియము మనము బుద్ధిని
పారనివ్వక మరి నరి కట్టి యుంచి

28. యతేన్ద్రియ మనోబుద్ధిర్మునిర్మోక్ష పరాయణః ।
విగతేచ్ఛాభయక్రోధో యస్సదాముక్త ఏవ సః ॥

29. భోక్తారం యజ్ఞతపసాం సర్వలోక మహేశ్వరమ్ ।
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి ॥

28. ఇష్టము భయములన్ని వీడి
క్రోధంబు పూర్తిగ విడిచి వేసి
ముని మోక్ష పరాయణుండు
సంయమి సదా యుక్తుడతడు

29. సర్వ యజ్ఞ తపముల భోక్త యనియు
సర్వలోక మహేశ్వరంబు ననియు
సర్వ భూతముల సహృదయంబనియు
నా రూపంబు దెలియ శాంతి కలుగు

ఓమ్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
కర్మసన్న్యాస యోగోనామ పఞ్చమోఽ ధ్యాయః

ఇది శ్రీ వ్యాస ముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు యోగము సన్న్యాసము గూర్చి చర్చయును, కర్మ యోగము యొక్క శ్రేయస్కరతయును, కర్మజ్ఞానమార్గముల అభిన్నత్వమును, యోగ తదాత్మత, సమదర్శిత్వము వల్ల పండిత స్థాయి, అంతరారాముని అనంత ఆనందము, సర్వేశ్వర స్వరూపమును గల కర్మ సన్న్యాస యోగమను ఐదవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ షష్ఠో ఽధ్యాయః

ఆత్మ సంయమ యోగః

శ్రీ భగవానువాచ :

1. అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః ॥

2. యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాణ్డవ ।
న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥

3. ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।
యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥

4. యదా హి నేన్ద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే ।
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే ॥

5. ఉద్ధరేదాత్మనాఽఽత్మానం నాత్మానమవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బన్ధురాత్మైవ రిపురాత్మనః ॥

6. బన్ధురాత్మాత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః ।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥

7. జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణ సుఖదుఃఖేషు తథా మానావమానయోః ॥

8. జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః ॥

9. సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బన్ధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు ఆరవ అధ్యాయము

ఆత్మ సంయమ యోగము

వ. పరమయోగి మరియు యిట్లనియె :-

1. అడుగడతడు పండు నిండు కుండ
అడుగులిడు పనుల నాడు కూడ
చూడు చూడు వాడు కడు యోగి చూడ
కాడు కాడెవడు యోగి అగ్గి వీడ

2. ఏది సన్న్యాసంబని వచింతురో
నదియ యోగంబు సరి పాండవ
మది సంకల్పము వదలకున్న
కాదు యోగత్వమది ఎప్పుడున్

3. యోగారురుక్ష మునికి నెపుడు
సుకారణంబు కర్మంబు నగును
యోగారూఢ సంయమికి నెపుడు
సుకారణంబు శమంబు నగును

4. ఇంద్రియార్థములందు కర్మలందు
నింతయు నాసక్తుడు నెపుడు కాడు
వదలు సర్వ సంకల్పంబు లెపుడు
యతడు యోగారూఢుండు వినుము

5. తనను దానుయె పైకి దేవలె
తనను దానుయె దోయ వలదు
తనకు దానుయె బాంధవుండు
తనకు దానుయె శాత్రవుండు

6. తనకు దానుయె భాంధవుండు
తన మనము దన జేత నుండ
తనకు దానుయె శాత్రవుండు
తన మనము దన చేయి వీడ

7. మనము జేతనుండి ప్రశాంతుడైన వాడు
ఊష్ణ శీతలములందు సుఖ దుఃఖమందు
మాన మందు మరి నవమానంబు నందు
దాను పరమాత్మ గూడి సమాహితుడు

8. జ్ఞానవిజ్ఞాన దృప్తాత్ముడై యుండు వాడు
దాను కూటస్థుడు విజితేంద్రియుండు వాడు
మన్ను గడ్డలు సువర్ణము లొకటైన వాడు
వినుము యోగి యోగారూఢుడతడు

9. ఉదాసీనులందు సహృదులందు మిత్రులందు
మధ్యస్తులందు బంధువులందు ద్వేషులందు
సాధువులందు పాపము జేయు వారి యందు
సత్సమ బుద్ధియే మేలు సర్వజనుల యందు

10. యోగీ యుఞ్జీత సతతమాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మ నిరాశీ రపరిగ్రహః ॥

10. ఏకాకి యై యత చిత్తాత్ముడై
ఏకాంతమున సపరిగ్రహుడై
యింక నిరాశియై సతతమాత్మ
లగ్నమొనరించు వాడు యోగి

11. శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥

11. శుచియైన సుప్రదేశమందు
ఎత్తు పల్లము గాని చోటు నందు
కదలకుండని యాసనంబు పైన
కుశంబు అజినంబు చేలంబు వేసి

12. తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః ।
ఉపవిశ్యాసనే యుఞ్జ్యాద్యోగ మాత్మవిశుద్ధయే ॥

12. దానిపైన మనసు నొక చోట చేర్చి
జితేంద్రియముల యతమొనర్చి
కూర్చుండి నేర్చుదురు యతులు
ఆత్మ విశుద్ధికి యోగమెపుడు

13. సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః ।
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥

13. కాయము శిరము గ్రీవంబు చూడ
సూటి నుంచి నిలిపి కదల కుండి
తన ముక్కు కొనపై చూపు నుంచి
దిశల యవలోకనంబు త్యజించి

14. ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః ।
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥

14. ప్రశాంతాత్ముడై భయము విడిచి
బ్రహ్మచర్య వ్రతము గట్టి జేసి
మనసు నాకు నిచ్చి చాల కట్టి
మత్పరుడై యోగి యుండవలయు

15. యుఞ్జన్నేవం సదాఽఽత్మానంయోగీ నియతమానసః ।
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి ॥

15. ఇట్లాత్మ నెపుడు సరిగ నిలిపి
నియత మానసుడగుచు యోగి
పరమ నిర్వాణ సమంబు శాంతి
నాయందు నిలచిన దాని పొందు

16. నాత్యశ్నతస్తు యోగోస్తి న చైకాన్తమనశ్నతః ।
న చాతిస్వప్న శీలస్య జాగ్రతో నైవ చార్జున ॥

16. తిండి పోతుకు యోగంబు రాదు
ఎండి దినకున్న దిలమంత గాదు
దండి నిద్ర కెందును వెలుగు లేదు
వెండి నిద్ర మాన నర్జున నేమి లేదు

17. యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥

17. ఎక్కువ దక్కువ గాక దినుచుండు వాడు
ఎక్కువ దక్కువ గాని పని జేయు వాడు
ఎక్కువ దక్కువ గాక నిదురించు వాడు
చక్కగ యోగంబు పొందు దుఃఖంబు వీడ

18. యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।
నిస్స్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥

18. చిత్తమెపుడు వినియతంబు నైన
ఆత్మ యందది సుస్థిరంబు నగును
పూర్తి కామ నిస్పృహ కలుగు నెపుడు
నతని యోగి యంద్రు సరిగ నపుడు

19. యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ॥

19. గాలి లేని చోట నిలిచి యుండు
దీపమునుపమ జేసి జనులు
వాసనలు లేని యోగభ్యాసి యొక్క
యత చిత్తమును దలచు చుంద్రు

20. యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥

20. ఎందు యోగసేవన్ నిరుద్ధమైన చిత్తంబు
పొందు యెచటన్ యుండి పరమ శాంతంబు
అందు నెచటన్ చూచునాత్మ నాత్మ యందు
చెందు చుండు నెచటన్ నది యాత్మానందంబు

21. సుఖమాత్యన్తికంయత్తద్బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్ ।
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత ॥

21. మేలు యెచటన్ బొంది యనంత సుఖంబు
నిలచి యెచటన్ కాదు బుద్ధికిన్ గ్రాహ్యంబు
కలసి యెచటన్ యగును యతేంద్రియంబు
చలింపదెచటన్ పొంది యాత్మానుభవంబు

22. యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః ।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ॥

22. అరయు దేనిన్ యని సర్వోచ్చ పరమ లాభంబు
స్థిరమై యెచటన్ భరియించు నతిదుఃఖంబు
వరించు దేనిన్ యని యన్నిటికన్న నధికంబు
మెరయు నెచటన్ దానగుచు దేదీప్య మానంబు

23. తం విద్యాద్దుఃఖ సంయోగవియోగం యోగసంజ్ఞితమ్ ।
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా ॥

23. అదియె ధ్యానయోగంబు దుఃఖ వియోగంబు
అది అనిర్విణ్ణ చేతసులకు సరిగ సుసాధ్యంబు
అది నిశ్చయాత్ములగు యోగుల పరమ ధనము
అది నిధి ధీనిధులకు దొరకు నధిస్థితి బుద్ధి సిద్ధి

24. సంకల్పప్రభవాన్ కామాం స్త్యక్త్వా సర్వానశేషతః ।
మనసై వేన్ద్రియ గ్రామం వినియమ్య సమన్తతః ॥

24. సంశయముల మనము నందు బుట్టు వాని
లేశము లేకుండ నన్నింటి దుడిచి వేసి
దశేంద్రియ గ్రామమున కదుపు కంచె వేసి
విషయ వాసనలను చోరుల కడ్డుపెట్టి

25. శనైః శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చిన్తయేత్ ॥

25. స్వంత ధైర్యమను గృహము చేరి యుండి
యంత యంతకు లోన విరమించు చుండి
సాంతము బాహ్యముల మరిచి యుండి
అంతరంగపు గుడిలోన నాత్మనాత్మతలుపు

26. యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చలమస్థిరమ్ ।
తతస్తతో నియమైతదాత్మన్యేవ వశం నయేత్ ॥

26. చంచలము నస్థిరము నైన బుద్ధి
ఎచటి కెచటికి దా బోవుచుండు
అచట యచట దానిని పట్టు కొనుచు
దెచ్చి యాత్మ గుడి లోకి పంప వలయు

27. ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ ।
ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్ ॥

27. చల్లగ శాంతమైన మనము వాడు
ఎల్లన రజో గుణము విడుచు వాడు
కల్మషము వీడి బ్రహ్మ భూతు డౌను
ఇల యోగియై పొందు పరమ సుఖము

28. యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః ।
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యన్తం సుఖమశ్నుతే ॥

28. ఆత్మ నెపుడు నట్లు నిలిపి యుంచి
వీత కల్మషుడై యుండి యోగి యెపుడు
నతడు బ్రహ్మ సంస్పర్శ సుఖము దాను
నత్యంత పరమమంబు నైన దాని పొందు

29. సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని ।
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ॥

29. సర్వ భూతముల యందు దనను బాగ
సర్వ భూతములను దన యందు గూడ
సరి చూచు యోగ యుక్తాత్ముడైన వాడు
సర్వత్రముల యందు సమదర్శి యగును

30. యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ।
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ॥

30. సర్వ భూతముల యందును నన్ను బాగ
సర్వ భూతములను నా యందు గూడ
సరి చూచు యొగ యుక్తాత్ముడతడు
అరయ నాకు కన్పించు నన్ను కాను

31. సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః ।
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే ॥

31. సర్వ భూతముల యందు స్థితమైన నన్ను
చేరి ఏకత్వంబు నెవడు భజియించుచుండు
సర్వ సమయంబుల నెట్లు వర్తించుచున్న
వర్తించు నాయందు నతడెపుడు వినుము

32. ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున ।
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥

32. సర్వ జనులు దన తోడ సమమము ననుచు
మరి సుఖదుఃఖముల యందు నెపుడు
సర్వ సమము సాగించుచుండు నెవడు
పరమ మనిషి యోగి వరుడు నతడు చూడ

అర్జున ఉవాచ :

వ. సర్వాంతర్యామి యిట్లు సద్బోధ చేయు చుండ సమత్వ యోగధాటి కాగలేక సవ్యసాచి యిట్లనియె :-

33. యో ఽయం యోగస్త్వయా ప్రోక్తస్సామ్యేన మధుసూదన ! ।
ఏతస్యాహం న పశ్యామి చఞ్చలత్వాత్స్థితిం స్థిరామ్ ।

33. సాధ్యము సమంబు వల్ల నగు నీయోగంబు
నిత్యమైన దాని నీవిపుడు దెలుపు చుండ
సత్యము దాని స్థిర స్థితిని నేను దెలియ జాల
మధుసూదన చంచలత్వము చెదురు చేయు

34. చఞ్చలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్ ।
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ॥

34. చంచలంబైన యట్టి మనము
ప్రమాద కారకంబు కాద కృష్ణ
వడి యైన బలశాలి పెను గాలి రీతి
నరికట్ట కష్టంబు మరికల్గు భీతి

శ్రీ భగవానువాచ :

వ. సత్యవాదిని చూచి సర్వజ్ఞుండిట్లనియె :-

35. అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్ ।
అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే ॥

35. అనుమానము లేదు మహాబాహు
మనము చలము దుర్నిగ్రహమ్ము
పెను గాలి నచలమ్ము పర్వతమ్ము
మనము నాపచేయి నచలమ్ము బుద్ధి

36. అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః ।
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః ॥

36. మనము సంయమము గాక యోగంబు లేదు
మనము వశమైన సుళువుగ శక్యమగును
దన ప్రయత్నము వలన మనిషి పొందగలడు
మనో వైరాగ్యము అభ్యాసము చేయుచుండ

అర్జున ఉవాచ :

వ. మరియు నరయ నరుండు నిట్లనియె :-

37. అయతిశ్శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః ।
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ॥

37. శ్రద్ధతో గూడి దా జేయుచున్న
బుద్ధి మనమును నదుపకున్న
సిద్ధి గాక యోగము చెదరి యున్న
ఎద్ది వానికి గతి తెలుపు కృష్ణ

38. కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి ।
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి ॥

38. భ్రష్టుడగుచు బ్రహ్మమార్గమున
నష్టమగుచు కర్మమార్గమున
కష్టమొంది చెదరిన మబ్బు బోలె
రెంట జెడిన రేవడి వాడు గాడ

39. ఏతన్ మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషతః ।
త్వదన్యః సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥

39. ఇట్టి సంశయమును శేషంబు లేక
పట్టి చేధించ అర్హుడవు నీవు కృష్ణ
అట్టి సంశయములన్ని నీవు కాక
ఎట్లు చేధించెదరు ఎవరు కూడ

శ్రీ భగవానువాచ :

40. పార్థనైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే ।
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి ॥

41. ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో ఽభిజాయతే ॥

42. అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ ।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ ॥

43. తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్ ।
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురునన్దన ॥

44. పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశో ఽపి సః ।
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ॥

45. ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్ ॥

46. తపస్విభ్యో ఽధికో యోగీ జ్ఞానిభ్యో ఽపి మతోఽధికః ।
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ॥

47. యోగినామపి సర్వేషాం మద్గతేనాన్తరాత్మనా ।
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ॥

ఓమ్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే ఆత్మసంయమయోగోనామ షష్ఠో ఽధ్యాయః

వ. వెరుగు చెందిన నరవరునికి కరుణాకరుండిట్లనియె :-

40. ఆ యతనికి పార్థ ఏ నాశంబు లేదు
ఈ యిల యందు పరమందు గూడ లేదు
నాయన నా మాట వినుము భయము లేదు
కళ్యాణ కర్తలకు యేమి కష్టంబు గాదు

41. పుణ్యంబు జేయు వారి జెంత జేరి
అనేక వత్సరములు నచట గడిపి
దాను శుచుల శ్రీమంతుల దాపు జేరి
వినుము సుఖము నుండు విఫల యోగి

42. లేక యోగుల యందు దాను కలిగి
చక్క వారి ధీమతుల తోడ పెరుగు
యిక యది కూడ చాల దుర్గభంబు
సుఖము సుజను లైన వారి పాలనంబు

43. తిరిగి యట్లు బుద్ధి సంయోగంబు బొందు
కురు నందన పూర్వమందటి యోగమిందు
మరల ప్రయత్నమునతడు దాను చేయు
సరిగ సంసిద్ధిని దాను పొందు కొరకు

44. పూర్వాభ్యాసము వలన నతడు
కోరి దలచుకున్న లాగ బడుచు
నరయ యోగ జిజ్ఞాసుడైన యంత
త్వర శబ్ద బ్రహ్మమును దాటి వేయు

45. ప్రయత్నమున యత మానుడైన యోగి
దా యగుచు సంశుద్ధ కల్బిష నిర్మలంబు
వేయి జన్మల సంసిద్ధ పరమ స్థితిని
నయముగా బొందు యీ జన్మన గొప్పదాని

46. ఎన్న దపస్వి కన్న మిన్న యోగి
జ్ఞాని కన్నను మిన్న యోగి యంద్రు
కన్న కర్మి కన్నను మిన్న యోగి
కనుక నర్జున నీవు యోగి కమ్ము

47. అంత యా యోగులందు జూడ యెవరు
అంతరాత్మ యందు నన్ను నిలిపి యుంచి
అత్యంత శ్రద్ధతో భజియించు చుంద్రు
యుక్తతములు వారని దలతు నేను

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును ఉపనిషత్ప్రతి పాదకంబును బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు ఆత్మ సుధారణము, తనకు తాను బంధువు శత్రువు యగు రీతులు, యుక్తమార్గము యొక్క ప్రాముఖ్యము, ధ్యానమందు లభించు మహదానందము, ఆత్మ ద్వారా ఆత్మచే సంయమము యగు తీరు, యోగభ్రష్టుడు మరల యోగ మార్గమందుకొను విధము, యోగి తపస్వి, జ్ఞాని, కర్మి కన్నను శ్రేష్ఠతముడను రహస్యము గల ఆత్మ సంయమమను ఆరవ అధ్యాయము సంపన్నము

శ్రీమద్భగవద్గీత

అథ సప్తమో ఽధ్యాయః

విజ్ఞాన యోగః

శ్రీ భగవానువాచ :

1. మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః ।
   అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు ॥

2. జ్ఞానం తే ఽహం సవిజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః ।
   యజ్జ్ఞాత్వా నేహ భూయో ఽన్యజ్జ్ఞాతవ్య మవశిష్యతే ॥

3. మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।
   యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥

4. భూమిరాపో ఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవచ ।
   అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ॥

5. అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్ ।
   జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ॥

6. ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ ।
   అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా ॥

7. మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ ! ।
   మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥

8. రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః ।
   ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥

9. పుణ్యో గన్ధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ ।
   జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు ఏడవ అధ్యాయము

విజ్ఞాన యోగము

వ. మనసు కుదిరిన మనీషికి మహాత్ముడు మరియు నిట్లనియె :-

1. కోరి నాయందు నాసక్తుడవగుచు పార్థ
   చేరి నన్నాశ్రయించి యోగమాచరించ
   సరి సంశయము లేక నన్ను యెట్లు
   పూర్తి తెలిసికొందు చెప్పెదను వినుము

2. ఆది జ్ఞానమ్ము సువిజ్ఞాన ధనము
   మది దెలిసిన ఇహ నిందు నెందు
   ఏది దెలియ దగినది యుండబోదు
   విదితంబు జేసెద వినుము నీవు

3. మనుజులందు సహస్రమందు నొకడు
   యత్నించుచుండు సరిగ దా సిద్ధి కొరకు
   యత్నించునట్టి యట్టి యా సిద్ధులందు
   దాను యే యొకడొ దత్వ వేత్త యగును

4. చక్క భూమి జలంబు ననలంబు వాయు
   నాకాశంబు మరియును మనము బుద్ధి
   నింక నహంకారము నది గూడ గలసి
   ప్రకృతి విభాగములు నవి అష్ట విధము

5. ప్రకృతి యట్టిది వట్టిది నిజము జూడ
   మీరి దానికంటె ఉత్తుమంబైన దాని
   ధరించి జగమును జీవభూతమైన దాని
   పరమ శ్రేష్ఠమైన దాని నెరుగు మిపుడు

6. సర్వభూతములు యవి కలుగు చుండు
   కారణంబు నందుకు ప్రకృతులు రెండు
   నరయ నీజగముల కన్నింటి కెపుడు
   నే ప్రభవ ప్రలయ మూలంబు నగుదు

7. అన్యంబు నాకన్న పర తరంబు
   ధనంజయ లేదు కొంచెమైన
   కన్న సూత్రంబువల్ల మణి గణంబు
   మణి మాల నా వలన నీ జగంబు

8. నీరంబు నందుండు రసము నేను
   సూర్య చంద్రుల యందు వెలుగు నేను
   సర్వ వేదము లందు ప్రణవ మేను
   సర పౌరుషంబు ఖే శబ్దంబు నేను

9. ఈ పృథ్వి యందుండు పుణ్య గంధంబు నేను
   విభావసమందు దేజ యుష్ణంబు నేను
   దాపనుల యందు గల దపంబునేను
   యొప్ప సర్వ భూతముల జీవంబు నేను

10. బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్ ।
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్ ॥

10. సర్వ భూతముల యొక్క బీజంబు నేను
పార్థ సనాతనంబు సర్వమూలంబు నేను
చేరి బుద్ధి మంతుల యొక్క బుద్ధి నేను
మరి దేజస్వుల యందు దేజంబు నేను

11. బలం బలవతాం చాహం కామరాగ వివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ! ॥

11. బలము, కామ రాగ వివర్జితము యైన
బలవంతులందుండు బలము నేను
యిల భూతముల కామమధర్మ విరుద్ధమైన
మేలు యైనట్టి భూత కామంబు నేను

12. యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే ।
మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి ॥

12. ఏవి సాత్విక భావంబు గలిగి యుండు
ఏవిమరి రజస్తమ భావములు కలిగియుండు
యవి యన్ని నా వలన కలిగియుండునే గాని
యవియన్ని నన్నంట బోవు

13. త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం జగత్ ।
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్ ॥

13. ఈ త్రిగుణముల భావముల యందు
సర్వ ప్రాణులు చాల మునిగి యుండి
పరి మోహితమై ఎంత తెలియంగ లేరు
వేరు వాని కన్న నేను వేరు మరి అవ్యయంబు

14. దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే ॥

14. నన్ను వారు దెలియ లేరు ఎల ననిన
గుణ మయము దైవికము నాదు మాయ
కన దాట కష్టంబు నదియు లోతునీరు
విన నా శరణను తెప్పతో దాట గలరు

15. న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యన్తే నరాధమాః ।
మాయయా ఽపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః ॥

15. పాప కృతులు మూఢులు అధమ నరులు
అపహృత జ్ఞానులు మరి అసమ చరులు
తప్పి దానియందు దిగి వారు దాట లేరు
తెప్పలేక ఈదలేక దా మునుగువారు

16. చతుర్విధా భజన్తే మాం జనాస్సుకృతినోఽర్జున ।
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥

16. అంత సుకృత జనులు వారు నాల్గు తీర్లు
చింతించి భజింతు రర్జున నన్ను వారు
ఆర్తుడు జిజ్ఞాసు మరి దా చూచు జ్ఞాని
అర్థార్థి వీరు వేరు వేరు రీతులు భరతశ్రేష్ఠ !

17. తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే ।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః ॥

17. అందు జ్ఞాని విశిష్ఠమైన వాడు
నిత్య యుక్తుడు ఏక భక్తుడతడు
యత్యంత ప్రియ తముడ జ్ఞాని కేను
నత్యంత ప్రేమ పాత్రుడతడు నాకు

18. ఉదారాః సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్ ।
ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥

18. ఉదారులు వీరందరు నగుచునున్న
యతడు జ్ఞాని నేనె యని నాదు మతము
యుక్తాత్ముడై మనము స్థిరము నుంచి
యతడు నన్నె గతి యని నమ్ముచుండు

19. బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్మాం ప్రపద్యతే ।
వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః ॥

19. మరి బహు జన్మముల యంతమందు
సర్వము వాసుదేవ మయమని తెలియునతడు,
దుర్లభంబునట్టి మహాత్ముండు నెందు
సరి జ్ఞాన వంతుడై ఎవడు నన్ను పొందు

20. కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేఽన్యదేవతాః ।
తం తం నియమమాస్థాయ ప్రకృత్యానియతాస్స్వయా ॥

20. వివిధ కామముల జేత దాము హృత జ్ఞానులగుచు
దేవతల వేరు వేరు వారి ప్రపత్తి చేయుచుండ్రు
ఆ వారి వారి నియమములందు యాస్థాయులగుచు
ప్రవృత్తులు దమదమవిచేయు చుండ్రు జనులు

21. యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి ।
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్ ॥

21. ఏ రూపంబుల దామెవరు యెవరు
నర్చించుటకు శ్రద్ధ దోడ గోరుచుండ్రు
వారి వారికి వేరుగ సరియైన శ్రద్ధ
నరసి యచలముగ నే విధియించు చుందు

22. స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధన మీహతే ।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥

22. వారు యట్టి శ్రద్ధలందు యుక్తులగుచు
యేరూపముల నైన వారారాధించి యుండ
వారు యా రూపములను పొందు చుండ్రు
వారి శ్రద్ధ ఫలము నే విధియించినట్లు

23. అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।
దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి ॥

23. అల్పమేధసులకు కలుగు ఫలము
అల్పమై యంతమై పోవుచుండు
కొలతు రెవరిని వారిని పొందు చుండ్రు
కొలువ నన్ను దప్పకనన్నె పొందగలరు

24. అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే మామబుద్ధయః ।
పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్ ॥

24. అవ్యయంబైన అనుత్తమంబైన నన్ను
అవ్యక్తమైన మరి పరమంబైన నన్ను
ఎవరు యాపన్న వ్యక్తిగ తలచుచుండ్రు
ఆవారు బుద్ధి లేక దెలివి లేని వారు

25. నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః ।
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్ ॥

25. వారు యోగమాయ జేత సమా వృతులు
సర్వజనులకు నేను కనిపించ బడను
పూర్తి నాగూర్చి దెలియరు మూఢ జనులు
యర్జున యజుడ నేను నవ్యయుండ నేను

26. వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున ।
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన ॥

26. తెలుసు నన్నియు నాకు సమ తీతంబులన్ని
దెలుసు వర్తమానములు భవిష్యములు
దెలుసు నాకు సర్వ ప్రాణములు ఎపుడు
దెలియగ లేరు సంపూర్తిగ నెవరు నన్ను

27. ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత ! ।
సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరంతప ॥

27. పుట్టి పుట్టగనే ప్రాణిని పట్టు చుండు
యిష్ట ద్వేషముల వల్ల కలుగు చుండు
గట్టి పగ్గములు ద్వంద మోహములు రెండు
కట్టి సర్వ భూతముల సమ్మోహ పరచు

28. యేషాం త్వన్తగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్ ।
తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః ॥

28. గట్టు చేర మంచి పనుల జేయుచుండ
వట్టివై పాపములు యంతమును జెందు
గట్టి పగ్గములు ద్వంద మోహములు రెంటి
పట్టు విడిపించి దృఢ వ్రతుడు భజియించు నన్ను

29. జరామరణ మోక్షాయ మామాశ్రిత్య యతన్తి యే ।
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్ ॥

29. జరా మరణంబు నుండి మోక్షంబు గొరకు
ఏరు నన్ననాశ్రయించి సరి యత్నించు చుండ్రు
వారు సమస్త యధ్యాత్మంబఖిల కర్మంబు గూడ
పరబ్రహ్మమని సరిగ దెలియగలరు

30. సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః ।
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః ॥

30. అధి భూతంబు దోడ అధి దైవంబు దోడ
అధి యజ్ఞంబు దోడ గూడు నన్ను దెలియు
నతడు ప్రయాణ కాలంబు నందు గూడ
యుక్త జేతసుడగుచు నన్ను దెలిసి యుండు

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే విజ్ఞానయోగోనామ
సప్తమోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండునునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు సిద్ధపదము మరియు తత్త్వవేత్త పదము లభించుట చాలా అరుదైన విధము, ఎనిమిది రీతుల ప్రకృతి స్వభావము, ప్రకృతి కన్న పరమోత్తమ స్థితి, సూత్రము మణిమాల తత్త్వము, మూల తత్త్వములు, త్రిగుణముల విధము, నాలుగు విధముల సుకృతజనులు, జ్ఞాని యొక్క శ్రేష్ఠత, నేరు విధము మరియు వేరు విధముల అర్చించుట, అవ్యక్తస్థితి, దృఢవ్రతుని తీరు, బ్రహ్మము గూర్చి ప్రస్తావన గల విజ్ఞాన యోగమను ఏడవ అధ్యాయము సంపన్నము

శ్రీమద్భగవద్గీత

అథ అష్టమో ఽధ్యాయః

అక్షర పరబ్రహ్మ యోగః

అర్జున ఉవాచ :

1. కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ ! ।
అధి భూతం చ కిం ప్రోక్తమధిదైవం కిముచ్యతే ॥

2. అధియజ్ఞః కథం కో ఽత్ర దేహే ఽస్మిన్మధుసూదన ।
ప్రయాణకాలే చ కథం జ్ఞేయో ఽసి నియతాత్మభిః ॥

శ్రీ భగవానువాచ :

3. అక్షరం బ్రహ్మ పరమం స్వభావో ఽధ్యాత్మముచ్యతే ।
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ॥

4. అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ ।
అధియజ్ఞో ఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥

5. అన్తకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కలేబరమ్ ।
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ॥

6. యం యం వాపి స్మరన్ భావం త్యజత్యన్తే కలేబరమ్ ।
తం తమేవైతి కౌన్తేయ సదా తద్భావభావితః ॥

7. తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్యచ ।
మయ్యర్పితమనోబుద్ధిర్మామేవైష్యస్యసంశయః ॥

8. అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా ।
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచిన్తయన్ ॥

9. కవిం పురాణమనుశాసితార
మణోరణీయాంసమనుస్మరేద్యః ।
సర్వస్య ధాతారమచిన్త్యరూప
మాదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు ఎనిమిదవ అధ్యాయము

అక్షర పరబ్రహ్మ యోగము

వ. బ్రహ్మ విద్యాభ్యాసకుండు బ్రహ్మజ్ఞానికి యిట్లనియె :-

1. బ్రహ్మమనగ నేమి ఆధ్యాత్మ మది యేది
కర్మ మనగ నేమి అధి భూతంబు యేది
నిర్మలుండ జెప్పు అధిదైవంబు యేది
మర్మంబు లేవి పురుషోత్తమ యా రీతులేవి

2. అధి యజ్ఞంబు యేది ఈ దేహంబు నందు
అద్దాని గూర్చి యెట్లు పూర్తిగ దెలియ గలరు
యుక్త చేతసులు ప్రయాణ కాలంబు నందు
మధు సూధన యెట్లు దెలియుదురు నిన్ను

వ. బ్రహ్మ జ్ఞాని బ్రహ్మ జిజ్ఞాసున కిట్లనియె :

3. అందురు అక్షర పరమంబును బ్రహ్మంబు యనుచు
అందురు స్వభావమును మరి ఆధ్యాత్మమనుచు
భూతభావంబులకు ఉద్భవ కారకంబునేది
నేది విసర్గమై నుండును నది కర్మంబునంద్రు

4. క్షరభావంబేది యది అధి భూతంబు నంద్రు
పురుషుండు నతని నధిదైవంబు నంద్రు
మరియీ దేహమున నన్నె అధియజ్ఞుడంద్రు
అరయు దేహభృతాంవర వాని విధము లిట్లు

5. అంత సమయమున దానెవరు సరిగ నన్ను
మది దలచుచు కలేబరము విడిచివెడలు
యతడు నారూపమును సరిగ చెందు చుంద్రు
ఎంతయు సంశయము వలదు దాని యందు

6. అంత సమయమందు దానెవడు దేని దేని
మది దలచుచు కలేబరము విడచి వెడలు
యతడు యా యా రూపముల పొందు చుంద్రు
కౌంతేయ వాని భావ భావితంబు వల్ల నతడు

7. కాన సర్వ కాలములందును నీవు నరయ
నన్ను స్మృతియించుచు చేయు యుద్ధంబు గూడ
మనము బుద్ధి నాకు యర్పితమైనందు వల్ల
నన్ను పొందగలవు నీవు సంశయము లేదు

8. అభ్యాస యోగ యుక్తుడైన మనుజుడగుచు
అన్యములందు నాసక్తి లేని మనము చేత
దివ్యుడైన ఆత్మస్థితుడైన పరమపురుషు
అవ్యయుని చింతించ పరమంబు పొందు

9. కవి యెవ్వడు పురాణుండెవ్వడు యనుశాసితారుండెవ్వడు
మెవ్వడణువు నందణువు ననుస్మరించ దగు వాడెవ్వడు
సర్వస్వ ధాత దానెవ్వడు నచింత్య రూపుండెవ్వడు
యెవ్వడాదిత్యవర్ణుడు తమసమునకు యావల యెవ్వడు

10. ప్రయాణకాలే మనసాచలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ ।
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్
స తం పరం పురుషముపైతి దివ్యమ్ ॥

10. వానినంతమున యోగ బలము గూడి
మనము నచలముండ యుక్త భక్తి జేసి
ప్రాణంబు భ్రువుల మధ్యమున నిలిపి
మనుజుండు దివ్యంబు పరమంబు బొందు

11. యదక్షరం వేదవిదో వదన్తి
విశన్తి యద్యతయో వీతరాగాః ॥
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే ॥

11. వేద విదుల వదింతురు దేనిని నక్షరంబనుచు
యతులు ప్రవేశింతురు దేనిని వీత రాగులగుచు
బుధులు ఇచ్ఛింతురు దేనిని బ్రహ్మచర్యులగుచు
పదము నట్టి దాని ప్రవచింతు సంగ్రహమ్ము నిపుడు

12. సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్యచ ।
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమాస్థితో యోగధారణామ్ ॥

12. సర్వ ద్వారముల సంయమమ్ము చేసి
మరి మనమును హృదయ మందు నిలిపి
మూర్ధ్నమందు ప్రాణముల చేర్పి యుంచి
సరిగ ఆత్మయోగ ధారణము చేసి

13. ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్ ।
యః ప్రయాతి త్యజన్దేహం స యాతి పరమాం గతిమ్ ॥

13. బ్రహ్మమగు ఓంకారము చేయుచుండి
దేహములనన్నిట నున్న నన్ను దలచి
దేహము నెవరు త్యజియించుచుండ్రు
మహాత్ముడైనతడు పరమ గతిని పొందు

14. అనన్యచేతాస్సతతం యో మాం స్మరతినిత్యశః ।
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః ॥

14. సతత మనన్య జేతసుడగుచు నన్ను
నిత్యంబు స్మరియించు చుండు యెవడు
నిత్యయుక్తుడైన యోగి యగుచు నెవడు
పార్థ నేను వానికి జాల సులభ మగురు

15. మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్ ।
నాప్నువన్తి మహాత్మానస్సంసిద్ధిం పరమాం గతాః ॥

15. పరమ సంసిద్ధిని దాము జెంది
చేరి నన్ను మహాత్ములైన వారు
మరి దుఃఖాలయమశాశ్వతంబు యైన
మారు జన్మను తిరిగి పొదబోరు

16. ఆ బ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినో ఽర్జున ।
మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే ॥

16. కన బ్రహ్మవరకుండెడి లోకంబు లెల్ల
పునరావర్తన మర్జున కల్గించు చుండు
కాని నన్ను బొందిన మహాత్ముడైన వాడు
పునర్మజన్మ విడిచి నన్ను కలియు చుండు

17. సహస్రయుగపర్యన్తమహర్యద్బ్రహ్మణో విదుః ।
రాత్రిం యుగసహస్రాన్తాం తే ఽహోరాత్రవిదో జనాః ॥

17. సహస్ర యుగపర్యంతము బ్రహ్మదినము
సహస్ర యుగ పర్యంతమును బ్రహ్మ రాత్రి
సహస్రముల రెండింటి సహోరాత్రముల
గహనముల దెలియ దెలియు వెలుగు నీడ

18. అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవన్త్యహరాగమే ।
రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥

18. ప్రారంభము బ్రహ్మ దినము యగుచుండునపుడు
సర్వ వ్యక్తముల వ్యక్తము నుండి ప్రభవించు చుండు
మరి బ్రహ్మ రాత్రి దరిజేరు సమయంబు నందు
సర్వ వ్యక్తము అవ్యక్తమున లీనమగుచునుండి

19. భూతగ్రామస్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే ।
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే ॥

19. సర్వ భూతములు కర్మంబు వలన
మరల మరల పుట్టి పోవు చుండు
పార్థ దినాగమమున ప్రభవించు చుండి
రాత్రి యందు లీన మగుచు నుండి

20. పరస్తస్మాత్తు భావో ఽన్యో ఽవ్యక్తో ఽవ్యక్తాత్సనాతనః ।
యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి ॥

21. అవ్యక్తో ఽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్ ।
యం ప్రాప్య న నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥

22. పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ।
యస్యాన్తస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్ ॥

23. యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః ।
ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ ! ॥

24. అగ్నిర్జ్యోతిరహశ్శుక్ల షణ్మాసా ఉత్తరాయణమ్ ।
తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥

25. ధూమో రాత్రిస్తథా కృష్ణష్షణ్మాసా దక్షిణాయనమ్ ।
తత్ర చాన్ద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే ॥

26. శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే ।
ఏకయా యాత్యనావృత్తిమన్యయాఽఽవర్తతే పునః ॥

27. నైతే సృతీ పార్థ జానన్యోగీ ముహ్యతి కశ్చన ।
తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున ॥

28. వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥

ఓమ్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
అక్షరపరబ్రహ్మయోగోనామ అష్టమోఽధ్యాయః

20. అవ్యక్తము కన్న పరమైన దేది
అవ్యక్తమున గూడ నది యుండునేది
సర్వ సనాతంబైన సద్వస్తువేది
సర్వము నాశంబైన నది నాశంబు గాదు

21. దేని నవ్యక్త మక్షరంబని యంద్రు విదులు
దేని పరమమైన గతి యని యంద్రు మునులు
దేనిని ప్రాప్తమంది మరల నివర్తించ బడరు
దానిని నా పరమ స్థానమని తెలియవలయు

22. భూతము లంతస్థితంబు యేని యందు
ఇది యంత వ్యాపించి యుండు నెవరు
యతడు పరమ పురుషుండు వినుము
భక్తి యనన్యమైనంత లభ్యంబు యగును

23. ఎవరు యే యోగులు యేకాలమందు వెడల
ఆవృత్తి ననావృత్తిని దా పొందుచుంద్రు
యా విధములా కాలములవి నీకు నిపుడు
ప్రవచించెదను నేను విను భరతశ్రేష్ఠ !

24. జ్యోతి యగ్ని దినము శుక్లపక్షంబు లింక
ఉత్తరాయణంబును వీని మార్గంబులందు
నతడు పోవుచుండు నెవరు బ్రహ్మ విదుడు
పొందు చుండును బ్రహ్మమును దప్పకుండ

25. రాత్రంబు ధూమంబు కృష్ణ పక్షంబులింక
యా దక్షణాయనంబు వాని మార్గంబులందు
నతడు పోవుచుండు నెవడు ప్రచ్ఛాయ చెంది
దా దరలి వచ్చుచుండు దగిలి చక్రంబు నందు

26. వెలుగు జీకట్ల పక్షములు రెండు
కల్గి యీ జగమున శాశ్వతంబు యుండు
వెలుగు మార్గములు నివృత్తి జేయ
కల్గ జేయు నావృత్తిని చీకట్ల తోవ

27. ఈ రెండు దోవలు తెలియువాడు
అరయ మోహమెపుడు చెందలేడు
సర్వ కాలములందు కనుక నీవు
అర్జున యోగ యుక్తుడవు కమ్ము

28. వేదంబు యజ్ఞంబు దపంబు లందు
సద్దానమందు యే పుణ్య ఫలము లుండు
అతడు యోగి వాని నతిక్రమించి యుండు
ఆద్యంబు పరమ స్థానంబు పొందు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములవారి విధేయుండును, గురు జనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు బ్రహ్మము అధ్యాత్మము కర్మ అధి భూతము, అధి దైవము అధియజ్ఞము, ప్రయాణ కాలమున బ్రహ్మయుతుడై యుండు విధము, ఓంకారము యొక్క పరమస్థితి, ఆత్మస్థితి, భూతముల యొక్క రాకపోకలు, వెలుగు చీకట్ల తోవలు మరియు పరమ స్థానమును పొందు విధములు గల అక్షర పరబ్రహ్మ యోగమను ఎనిమిదవ అధ్యాయము సంపన్నము

శ్రీమద్భగవద్గీత

అథ నవమో ఽధ్యాయః

రాజవిద్యా రాజగుహ్య యోగః

శ్రీ భగవానువాచ :

1. ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయతే ।
జ్ఞానం విజ్ఞానసహితం యజ్జ్ఞాత్వా మోక్ష్యసే ఽశుభాత్ ॥

2. రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్ ।
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్ ॥

3. అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరన్తప ।
అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసారవర్త్మని ॥

4. మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా ।
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః ॥

5. న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ ।
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥

6. యథాఽఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్ ।
తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ ॥

7. సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్ ।
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥

8. ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః ।
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥

9. న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనంజయ ! ।
ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు తొమ్మిదవ అధ్యాయము

రాజవిద్యా రాజగుహ్య యోగము

వ. పరమ పురుషుడు సర్వోత్తమునకు కిట్లనియె :-

1. నీవు యిక విను గుహ్య తమము నిపుడు
ప్రవచించెదను ప్రేమ ననసూయ నీకు
ఏ విధము జ్ఞానంబు మరి సువిజ్ఞాన మదియ
ఎవరైన దెలియ దేనిని కలుగు మోక్షంబు

2. ఆ విద్య రాజ విద్య గుహ్య రాజంబు
పవిత్రంబు మరియు నుత్తమంబు
నవ్యయంబు సుఖము యోగ్యంబు
సువిద్య స్వయము నేర్చ దగు ధర్మవిద్య

3. ఏరు ఈ ధర్మమున శ్రద్ధ లేని వారు
వారు పరంతప తెలియలేని వారు
చేరి మృత్యు సంసార మార్గంబు నందు
మరి నన్ను పొందకనె దిరుగువారు

4. అవ్యక్త మూర్తి అక్షయ బ్రహ్మమైన నేను
సర్వ జగముల వ్యాపించి యందు నెపుడు
సర్వ భూతములు నాయందు యుండు జూడ
యవస్థితుడును గాను నేను యావాని యందు

5. సర్వ భూతములు యవి నాయందు లేవు
ఐశ్వర్యంబైన నా యోగ మహిమ జూడు నీవు
భావనంబు భూతములు నా యాత్మ నందు నైన
సర్వ భూత భర్త నా యాత్మ భూతస్థంబెంత గాదు

6. యెట్లు యాకాశస్థితమై నిత్యమై యుండు
యిల వాయువు గొప్పది సర్వత్ర చారణంబు
యట్లు సర్వ భూతములు నా యందు నుండు
కలుగు సర్వ భూతములు నా వలన వినుము

7. సర్వ భూతములు నీవు కౌంతేయ జూడ
క్షరమగుచు నుండి కల్ప క్షయము నందు
నా ప్రకృతి యందు నంత యిమిడి యుండు
తిరిగి కల్పాది నేను వాని సృజియించుచుండు

8. ప్రకృతి వశంబులు నవియు గాన
నా ప్రకృతిని నేనవష్టంబు జేసి
నే సృజియించుదు మరల మరల
సర్వ భూతములను తడవ తడవ

9. మరి యధ్యక్షుడడనై నేను యుండ
నేనుదాసీను వలె నాసీనుడగుదు
నన్ను ఆ కర్మము యెపుడు గూడ
ధనంజయ యింతయు బంధించ లేదు

10. మయాఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ ।
హేతునానేన కౌన్తేయ జగద్విపరివర్తతే ॥

10. మరి యధ్యక్షుడనై నేను యుండ
ప్రకృతి సృజియించు చుండు
చరాచరము నంతయును గూడ
పరివర్తించుచుండు జగము యంత

11. అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్ ।
పరం భావమజానన్తో మమ భూతమహేశ్వరమ్ ॥

11. అవివేకులు నా గూర్చి మూఢ జనులు
అవతారి యైన మనుష్య రూపి యైన
సర్వ భూతమహేశ్వరుండనైన నన్ను
అవమానంబు జేయు చుండు వారు

12. మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః ।
రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః ॥

12. మోఘాశా పరులు మోఘ కర్మము జేయు వారు
మోఘ జ్ఞానులు మోహమును జెందు వారు
యజ్ఞాన జనులు మరియు బుద్ధి లేని వారు
ప్రకృతులు యసుర రాక్షస మగుచు చెలగు వారు

13. మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః ।
భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥

13. మహాత్ములు వారు మంచి పనులు చేయు వారు
మహా జ్ఞానులు మోహంబు యంత జెంద లేరు
మహా జనులు మరి నాయందు బుద్ధి కలుగు వారు
మహా దివ్య ప్రకృతి కల్గి పార్థ నన్ను భజించువారు

14. సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః ।
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే ॥

14. కీర్తించు వారు కీర్తనల వారు
నిత్య యుక్తులై యజియించువారు
యత్నించువారు ధృఢవ్రతులు
భక్తి తోడ నమస్కరించు వారు

15. జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే ।
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥

15. ఇక జ్ఞాన యజ్ఞమున నుపాసించువారు
ఏకత్వంబున పృథక్వంబు చూచువారు
పెక్కు విధముల నన్ను పూజించు వారు
నిక్కము విశ్వతో ముఖుడు నన్ను చేరు వారు

16. అహం క్రతురహం యజ్ఞః స్వధాహమహమౌషధమ్ ।
మన్త్రోఽహమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్ ॥

16. నేను క్రతువును యజ్ఞంబు నేను
నేను పిండంబు నౌషధంబు నేను
నేను మంత్రంబు నాజ్యంబు నేను
నేను యగ్నియును హుతంబు నేను

17. పితాహమస్య జగతో మాతా ధాతా పితామహః ।
వేద్యం పవిత్ర మోంకార ఋక్సామయజురేవ చ ॥

17. నేను తండ్రిని నేను తల్లియును
నేను ధాతను నేను తాతయును
నేను పవిత్ర నేను మేను బ్రహ్మ
నేను వేదములు నేను వేద్యమ్ము

17.అ. మానము నేను నేను మాన్యమ్ము
మౌనము నేను నేనునమౌనమ్ము
ముని నేను మణి నేను నేనుమన్ను
నీనమము మనము నేను నన్ని నేను

17.ఇ. నాన్న నేను నన్న నేను నన్ని నేను
నాన్న నాన్న నేను నౌను నన్ని నేను
నున్నాను నిన్ను నెన్నిన నేను నాన
నిన్ని నన్ని నేను నెన్నినైన నేను

18. గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్ ।
ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్ ॥

18. గతియు ప్రభువును సాక్షి నేను
భర్త శరణంబు నివాసంబు నేను
ఆద్యంబు ప్రభవ ప్రలయ స్థానమేను
నిధానంబవ్యయంబు బీజింబు నేను

19. తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున ॥

19. ముందు తపింప జేతు నేను
యంత వర్షము కురుపింతు నేను
మృత్యువమృతంబు నేను
సత్యాసత్యంబు సర్వంబు నేను

20. త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా
యజ్ఞై రిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే ।
తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోక
మశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్ ॥

20. మువ్వేదములు నేర్చి మరిసోమంబు ద్రావి
పాపములు తమవి పూతమైన వారు
యజ్ఞముల జేయించి యాగముల జేసి
స్వర్గము కొరకై సరిగ ప్రార్థించువారు
పుణ్యములను దాము పెక్కింటి జమ జేసి
సురేంద్ర లోకమున సుఖమందు వారు
దివ్య లోకమును దివ్య స్థానములు జేరి
దివ్య భోగమును దామనుభవించు వారు

21. తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ।
ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా
గతాగతం కామకామా లభన్తే ॥

21. వారు విశాల స్వర్గము ననుభవించి
తరిగి పుణ్యములు క్షీణించినంత
చేరుచుందురు మరల భువికి
కోరికలనంటి త్రిధర్ములు తిరుగు చుండ్రు

22. అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥

22. ఏరు అనన్యచింతన లేక నన్ను
పర్యుపాసించు చుండు జనులు
నిత్యాభియుక్తులైన యట్టి
వారి యోగ క్షేమముల వహింతు నేను

23. యేఽప్యన్యదేవతాభక్తి యజన్తే శ్రద్ధయాన్వితాః ।
తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్ ॥

23. ఏరు వేరు వారిని భక్తి తోడ
చేరి యజింతురు శ్రద్ధగూడి
వారు గూడను కౌంతేయ నన్ను
మరి అవిధిగ యజించు వారు జూడ

24. అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ ।
న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే ॥

24. సర్వ యజ్ఞములకు భోక్త నేను
సర్వ యజ్ఞముల ప్రభువు నేను
సరిగ యట్లు నన్ను తెలియ లేని వారు
మరల చక్రంబున దగులువారు

25. యాన్తి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాన్తి పితృవ్రతాః ।
భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్ ॥

25. సరి దేవ వ్రతులకు దేవతలు దొరుక
చేరి దేవ వ్రతులకు పితరులు దొరుక
మరి భూత భక్తులకు భూతములు దొరుక
చేరి నన్ను యజియించిన నన్ను పొందుచుండ్రు

26. పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః ॥

26. పత్రంబు పుష్పంబు ఫలము తోయంబు
అంతయు శ్రద్ధతోడ నాకు అర్పించు నెవరు
భక్తి తోడ యట్టి ప్రయత్నాత్ముడిచ్చినట్టి
ఇంత యైన ప్రీతితోడ నేను స్వీకరింతు

27. యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్ ।
యత్తపస్యసి కౌన్తేయ తత్కురుష్వ మదర్పణమ్ ॥

28. శుభాశుభఫలై రేవం మోక్ష్యసే కర్మబన్ధనైః ।
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి ॥

29. సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః ।
యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ ॥

30. అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మన్తవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః ॥

31. క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి ।
కౌన్తేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి ॥

32. మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః ।
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాన్తి పరాంగతిమ్ ॥

33. కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా ।
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్ ॥

34. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి యుక్తైవమాత్మానం మత్పరాయణః ॥

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
రాజవిద్యా రాజగుహ్యయోగోనామ నవమోఽధ్యాయః

27. నీవు జేసెడి పనులు నీ భోజనంబు
నీవు జేయు హోమంబు నీదు దానంబు
నీవు జేసెడు తపము నీ వన్ని గూడ
నీవు నాకు యర్పణము జేయుచుండు

28. ఆ రీతి సన్న్యాస యోగ యుక్తాత్ముడైన నీవు
చేరి శుభ ఫలములు కల్గించుచుండు
కర్మ బంధముల నుండి మోక్షంబు చెంది
మరి విముక్తుడవై నన్ను తప్పక పొంద గలవు

29. సర్వ భూతములు చూడ సమము నాకు
ఏరి యందును ద్వేషము ప్రియము లేదు
ఏరేరు భక్తితో నన్ను సేవించు వారు
వారి యందు నేను తప్పక చేరి యుందు

30. దురాచారము చేయు వాడు యైన
చేరి యనన్య భక్తి నన్ను భజించు నెవరు
స్థిరమైన చిత్తము తో నుండు కనుక
పరమ సాధువని దలుప బడును

31. కొద్ది కాలమున ధర్మాత్ముడగుచు
శాంతి శాశ్వతంబైన దాని పొందుచుండు
కౌంతేయ మనమున నిశ్చయించు
నాదు భక్తుడెవడును నష్ట పడడు

32. మరి పాప జన్మమును చెంది యున్న వారు
అరయ మేమిజేయక యూరకున్న వారు
వారు వీరనక యందరును నన్ని తీర్ల వారు
చేరి నన్నాశ్రయించి పరమ గతిని పొంద గలరు

33. పుణ్యాత్ముల బ్రహ్మవిదుల గూర్చియిక చెప్పనేల
నన్ను పూజించు రాజర్షుల గూర్చియు చెప్పనేల
యనిత్యమసుఖంబైన లోకమును చెంది యున్న
ధనంజయ నీవెపుడు నన్ను భజియించు చుండు

34. మనము నాకు నిచ్చి నాభక్తుడవు కమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
విను యుక్తాత్ముడవు నాయందు నీవు కమ్ము
కను నా పరాయణుడవై నీవు నన్ను పొందు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును బ్రహ్మ విద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునగు శ్రీమదాంధ్రభగవద్గీతలయందు పరమాత్మ సర్వాత్మయై అన్నింటి యందు మరియు పరమాత్మ యందు అన్ని యుండు విధము, సర్వ భూతముల పుట్టు గిట్టు, మూఢజనుల అజ్ఞానము, మహాత్ముల జ్ఞానము, పరమాత్మ యొక్క సర్వ నిర్వహణ మరియు సర్వాంతర్యామి రీతి, దివ్య భోగముల క్షర స్వభావము, సమర్పణాయుత భక్తి, పరమాత్మ పరాయణత గల రాజ విద్యా రాజగుహ్య యోగమను తొమ్మిదవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ దశమో ఽధ్యాయః

విభూతి యోగః

శ్రీ భగవానువాచ :

1. భూయ ఏవ మహాబాహో శ్రుణు మే పరమం వచః ।
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥

2. న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః ।
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః ॥

3. యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్ ।
అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే ॥

4. బుద్ధిర్జ్ఞాన మసమ్మోహః క్షమా సత్యం దమశ్శమః ।
సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవచ ॥

5. అహింసా సమతా తుష్టిస్తపో దానం యశోఽయశః ।
భవన్తి భావా భూతానాం మత్తఏవ పృథగ్విధాః ॥

6. మహర్షయస్సప్త పూర్వే చత్వారో మనవస్తథా ।
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః ॥

7. ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః ।
సోఽవికమ్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః ॥

8. అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే ।
ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః ॥

9. మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్ ।
కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తి చ ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు పదియవ అధ్యాయము

విభూతి యోగము

వ. పరమానందమున వినుచున్న సరోత్తమునకు పరమగురువిట్లనియె :

1. కానుచుంటి నిపుడు మహాబాహు
యీ నా వాక్యములు నీకు ప్రియములాయె
విను పరమ వచనములు చెప్ప బోదు
నేను హితకాముడను నీకు గాద

2. సురలు దెలియలేరు మహా ఋషులు గూడ
వారు నాదు ప్రభవమును యెంత జూడ
మరి మొదటి వాడను నేను యా వారి కన్న
సుర గణము కన్న మహా ఋషులకన్న

3. అరయు అజుడ అనాది యని ఎవరు నన్ను
సర్వలోక మహేశ్వరుడనుచు గూడ నన్ను
సర్వము దెలిసి యసమ్మూఢుడై యున్నవాడు
సర్వ పాపముల సరిగ విడిచి యున్నవాడు

4. అసమ్మోహము జ్ఞానంబు బుద్ధి
క్షమా సత్యము దమము శమము
సుఖ దుఃఖములు భవము నాశంబు
భయము నభయము రెండు మరియు

5. అహింసా సమత్వము మరియు తుష్టి
యశోయశము దానంబు తపము
వివిధములైన యీ భావంబులన్ని
భూతములకు నావల్ల కల్గుచుండు

6. సురఋషులు నలుగురు మరి సప్త ఋషులు
మరియు మనువులు పదినల్గురు పూర్వులైన వారు
సర్వలోక ప్రజలందరికి మూలమైన వారు
వారు నా మానస జాతులు నా భావంబు దారు

7. ఏరు తెలియుచుండ్రు విభూతి నాది
ఏరు దెలియచుండ్రు యోగంబు నాది
వారు నచల యోగంబు చెందు వారు
మరి సందేహము వలదు యిందు నీకు

8. సర్వమునకు నేను ప్రభువు
సర్వము నా వల్ల వర్ధిలుచుండు
ఈ రీతి దెలిసి బుధులు నన్ను
మీరి భావమున పూజింతు రెల్ల

9. మనము నిచ్చి నా యందు ప్రాణంబులుంచు వారు
నన్ను గూర్చి పరస్పరమును బోధించు కొనెడి వారు
వినుచు చెప్పుచు నాకథలు మురియు వారు
యానందముగ తృప్తి చెందుచు యుండు వారు

10. తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ ।
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే ॥

10. సతత యుక్తులై యుండు వారు
ప్రీతి పూర్వకముగ భజించు వారు
ఆత్మ భవుడ నన్ను పొంద గలుగు
బుద్ధి యోగము నేనిచ్చుచుందు

11. తేషామేవానుకమ్పార్థ మహమజ్ఞానజం తమః ।
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ॥

11. అనుకంపార్థుడ నగుచు వారలందు
నేను యాత్మ భావస్థుడనగుచు నుండి
జ్ఞాన దీపంబు వెలిగించు చుందు
విను అజ్ఞానజంబైన తమము పార

అర్జున ఉవాచ :

వ. పరమానందము జెంది నరోత్తముడిట్లనియె

12. పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్ ।
పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్ ॥

12. పరబ్రహ్మము నీవు పరంధామము నీవు
పవిత్రంబు నీవు పరమంబు నీవు
పురుషుడవు నీవు పరమాత్మయు నీవు
దివ్యుడవు నీవు దైవంబు నీవు
అజుడవు నీవు ఆది దేవుడవు నీవు
విభుడవు నీవు విక్రమంబు నీవు
అన్నిచోట్ల యుండు అంత రంగము నీవు
అన్నింటి కావల అవ్యయంబు నీవు

13. ఆహుస్త్వాం ఋషయస్సర్వే దేవర్షిర్నారదస్తథా ।
అసితో దేవలో వ్యాసస్స్వయం చైవ బ్రవీషి మే ॥

13. చాల చెప్పిరట్లు సర్వ ఋషులు
దేవర్షినారదుడు కూడనట్లు చెప్పె
అసిత దేవల వ్యాసులు చెప్పిరట్లు
నట్లుయే చెప్పితివి నీవు శాశ్వతుండ

14. సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ ! ।
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా న దానవాః ॥

14. మరి నీ మాట కేశవ సత్యమని దలతు
వారు దేవతలు దానవులు మొదలైన వారు
చేరి మీ నిజస్వరూము దెలియ లేరెపుడు
నిరాకారివి నీవు మరి సాకారి నీవు
సర్వకారివి నీవు సర్వంబు నీవు

15. స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ ।
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే ॥

15. నీ రీతులు నీవె దెలిసి యుండెదవు
పురుషోత్తమ నీకు అన్నియును దెలియు
సర్వ భూతముల భావించు భూతేషుడీవు
మరి నీవు జగత్పతివి ఓ దేవదేవ

16. వక్తు మర్హస్యశేషేణ దివ్యాహ్యాత్మ విభూతయః ।
యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి ॥

16. ఏ విభూతులచే యెందెందు యుందు
యెందెందుయుందు వందందు పొందు
దివ్యమైనట్టి వాటి పొందైన విధము
అందముగ దెలుపుటకు అర్హుడవు నీవె

17. కథం విద్యామహం యోగింస్త్వాం సదా పరిచిన్తయన్ ।
కేషుకేషు చ భావేషు చిన్త్యోఽసి భగవన్మయా ॥

17. ఎక్కడెక్కడ నీవు యుందు వనుకొందు
ఎక్కడెట్లు నిన్ను పరిచింతుంచుచుందు
భగవంతుడా చెప్పు నీవున్న సందు
యోగేశ్వరా చెప్పు ఎందు నీవుందు

18. విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన ।
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్ ॥

18. ఎంతెంత వినుచున్న తృప్తిగా దందు
అందంబు నీ మాట వీనులకు విందు
విస్తరించి చెప్పు నీవిభూతులు నిందు
నీ యోగ మహిమ చూతు నేనందు

శ్రీ భగవానువాచ :

19. హన్త తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః ।
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యన్తో విస్తరస్య మే ॥

20. అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః ।
అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ ॥

21. ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్ ।
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ ॥

22. వేదానాం సామవేదో ఽస్మి దేవానామస్మి వాసవః ।
ఇన్ద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥

23. రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్ ।
వసూనాం పావకశ్చాస్మి మేరుశ్శిఖరిణామహమ్ ॥

24. పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ ।
సేనానీనామహం స్కన్దస్సరసామస్మి సాగరః ॥

25. మహర్షీణాం భృగురహంగిరామస్మ్యేకమక్షరమ్ ।
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః ॥

26. అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః ।
గన్ధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః ॥

27. ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్ ।
ఐరావతం గజేన్ద్రాణాం నరాణాం చ నరాధిపమ్ ॥

28. ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్ ।
ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః ॥

వ. వినగోరుచున్న వానికి విశ్వతోముఖుడిట్లనియె :-

19. కురుశ్రేష్ఠ వినుఁ నా విభూతుల విధము
విభూతి విస్తారము కంతంబు లేదు
ఎంత జెప్పిన గాని యింత సరి పోదు
కొంత చెప్పెద నీకు ముఖ్యంబులందు

20. నేను యాత్మను గుడాకేశుండ వినుము
సర్వభూతాశయ స్థితము నేనుందు
ఆది నేను మరియు నేను మధ్యంబు
సర్వ భూతములకు నేను అంతంబు

21. విష్ణువును నేనోయి యాదిత్యులందు
అంశుమంతుడు రవిని జ్యోతుల యందు
మరీచుండను నేను మరుత్తులందు
చంద్రుండను నేను చుక్కల యందు

22. సామ వేదంబు నేను వేదంబు లందు
వాసవుండ నేను దేవతల యందు
మనస్సును నేను యింద్రియములందు
చేతస్సు నేను భూతముల యందు

23. శంకరుండను నేన రుద్రుల యందు
యక్ష రక్షసులందు విత్తేశుడేను
పావకుండనేను వసువుల యందు
మేరువును నేను శిఖరంబులందు

24. ముఖ్యుండను నేను పురోధసులందు
బృహస్పతిని నేను యాముఖ్యులందు
స్కందుండను నేను సేవానులందు
సాగరంబును నేను సరముల యందు

25. భృగువును నేను మహర్షుల యందు
ఓమ్ యేకాక్షరము నేను వాక్కుల యందు
జప యజ్ఞంబు నేను యజ్ఞంబులందు
హిమాలయము నేను స్థావరములందు

26. అశ్వత్థము నేను వృక్షముల యందు
దేవ ఋషుల యందు నారదుడ నేను
చిత్రరథుడ నేను గంధర్వులందు
కపిలుండను నేను సిద్ధుల యందు

27. ఉచ్చైశ్రవంబు నేను యశ్వంబులందు
అమృతంబు తోడ యది యుద్భవించె
ఐరావతము నేను గజరాజులందు
నరాధిపుడను నేను యీ నరుల యందు

28. వజ్రంబు నేను యాయుధములందు
కామధేనువు నేను ధేనువుల యందు
కందర్పుడ నేను ప్రజనంబు కొరకు
వాసుకిని నేను సర్పంబు లందు

29. అనన్తశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్ ।
పితౄణామర్యమా చాస్మి యమస్సంయమతామహమ్ ॥

29. అనంతుడను నేను నాగుల యందు
వరుణుండను నేను యాదసుల యందు
ఆర్యముడ నేను పితరుల యందు
యముడ నేను సంయమములందు

30. ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్ ।
మృగాణాం చ మృగేన్ద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్ ॥

30. ప్రహ్లాదుడు నేను దైత్యుల యందు
కాలుండను నేను గణకుల యందు
మృగేంద్రుడ నేను మృగముల యందు
వైనతేయుండ నేను ఖగ రాజులందు

31. పవనః పవతామస్మి రామశ్శస్త్రభృతామహమ్ ।
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ ॥

31. పవనుండను నేను పవిత్రములందు
శస్త్రధారుల యందు రాముడను నేను
మకరంబు నేను ఝషాగణమందు
నదీ నదులందు జాహ్నవిని నేను

32. సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున ।
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ॥

32. మొట్ట మొదలు నేను సర్గముల యందు
అర్జున ఆద్యంబు నేను నేను యంతంబు
ఆధ్యాత్మ విద్య నన్ని విద్యల యందు
ప్రవదమును నేను వాదముల యందు

33. అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వస్సామాసికస్య చ ।
అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః ॥

33. అకారంబు నేను అక్షరములందు
ద్వందంబు నేను సమాసముల యందు
అక్షయమైనట్టి కాలంబు నేను
విశ్వతోముఖుడైన ధాతయు నేను

34. మృత్యుస్సర్వహరశ్చాహముద్భవశ్చ భవిష్యతామ్ ।
కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా ॥

34. మృత్యువును నేను సర్వ హరములందు
భవిష్యంబు నేను యుద్భవములందు
కీర్తి వాగ్శ్రీలు నేను నారీ మణులందు
స్మృతి మేధా ధృతి క్షమయు నేను

35. బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్ ।
మాసానాం మార్గశీర్షోఽహం ఋతూనాం కుసుమాకరః ॥

35. బృహత్సామము నేను సామముల యందు
గాయత్రిని నేను సరి చంధస్సులందు
మార్గశీర్షంబునేను మాసముల యందు
కుసుమాకరము నేను ఋతువుల యందు

36. ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్ ।
జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్ ॥

36. ద్యూతంబు నేను ఛలయంతలయందుఁ
దేజంబు నేను దేజస్వులందు
వ్యవసాయంబు నేను జయంబు నేను
సత్త్వవంతులందు సత్త్వంబు నేను

37. వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాణ్డవానాం ధనంజయః ।
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనాకవిః ॥

37. వాసుదేవుండ నేను వృష్ణులయందు
ధనంజయుడ నేను పాండవుల యందు
వ్యాసుండను నేను మహా మునులందు
ఉశనాకవిని నేను కవిరాజులందు

38. దణ్డో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్ ।
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్ ॥

38. దండంబు నేను దమయంతుల యందు
గెలువ కోరు వారి విజయ నీతియే నేను
మౌనంబు నేను రహస్యముల యందు
జ్ఞానవంతుల యొక్క జ్ఞానంబు నేను

39. యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున ।
న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్ ॥

39. సర్వ భూతముల యొక్క బీజంబు నేను
అర్జున దెలియుము ఇవి యన్ని నేను
ఇంతేల చరాచర భూతములు యన్ని
నేను లేక లేవుండవు యుండబోవు

40. నాన్తోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరన్తప ! ।
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా ॥

40. పరంతప చూడుము లేదు అంతంబు
నా విభూతులు వినుము చాల దివ్యంబు
కొంత చెప్పితి నీకు సాంతంబు గాదు
అడిగి నప్పుడు కాదనుట సవ్యంబు గాదు

41. యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశ సమ్భవమ్ ॥

41. ఐశ్వర్యవంతమైయలరు నేది
సంపూర్ణముగ సత్త్వంబు నేది
వెలుగులకు వెలుగుయై వెలుగు నేది
ఉత్సాహవంతమై యుండు నేది
శక్తివంతమై శోభిల్లు నేది
శక్తి లేనపుడు శక్తి యిచ్చునేది
దన యంతట దానడచు నేదిః
నడచు వాటిని నడిపించు నేది

42. అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున ।
విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితోజగత్ ॥

42. యుందును వాటి నన్నిటిలోన నేను
అందును యవి అన్ని నావిభూతులనుచు
నా తేజోంశమున కల్గుచుండి
నా తేజంబు తోడనే వెల్గు చుండు

42. శూర ఇదియేల అది యేల ఇన్ని యేల
మరి ఇవి యన్నియును నీవు తెలియుటేల
సర్వములు జగములన్నియును గూడ
చేరి నా యేకాశంమున యిమిడి యుండు

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
విభూతియోగోనామ దశమోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు దివ్య విభూతుల గూర్చి జిజ్ఞాస, దివ్య విభూతులు మరియు అత్యుత్తమ శ్రేష్ఠతల నిదర్శనములు, సర్వాంతర్గతమగు అంతర్యామి విధము, సంపూర్ణాత్మ యందు వెలుగు అంశాత్మల తీరు, పరమాత్మ యొక్క ఐశ్వర్య విధానము గల విభూతి యోగమను పదియవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ ఏకాదశో ఽధ్యాయః

విశ్వరూప సందర్శన యోగః

అర్జున ఉవాచ :

1. మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మ సంజ్ఞితమ్ ।
యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ ॥

2. భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశోమయా ।
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్ ॥

3. ఏవమేతద్యథాఽఽత్థ త్వమాత్మానం పరమేశ్వర ।
ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురు.షోత్తమ ॥

4. మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో ।
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మాన మవ్యయమ్ ॥

శ్రీ భగవానువాచ :

5. పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః ।
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతానిచ ॥

6. పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా ।
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ॥

7. ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ ।
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టు మిచ్ఛసి ॥

8. న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా ।
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥

సంజయ ఉవాచ :

9. ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః ।
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్ ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు పదునొకండవ అధ్యాయము

విశ్వరూప సందర్శన యోగము

వ. ధన్యుడు ధనంజయుడు యిట్లనియె :-

1. పరమాత్మ నన్ను కరుణించి దెలిపి యున్న
యీ రహస్యంబు ఆధ్యాత్మికంబని పేరు యున్న
పరమ వాక్యములు వినగ నిపుడు నేను
పూర్తిగ నాదు మోహంబు దొలగి పోయె

2. కమల పత్రాక్ష నేనిపుడు వినుచు నుంటి
దమ నుండి సర్వ భూతముల పుట్టు గిట్టు
విమల గాత్ర విస్తరముగ వింటి నిపుడు
నీ మహాత్మ్యంబు యవ్యయం అద్భుతంబు

3. పరమేశ్వర నీవు చెప్పిన మాట నిశ్చయంబు
మరి నీ విభూతుల విధము వింటినమృతంబు
పురుషోత్తమ నీస్వరూపంబు నది యైశ్వరంబు
కోర్కె కలుగుచున్నది చేయ నీ దర్శనంబు

4. ప్రభు నీ రూపు చూడ నే తగుదని దలచితేని
ఇపుడారూపు చూప తరించి ధన్యుడగుచు
విభుడ యోగేశ్వర కరుణా కరుడవీవు
చూపించు నీ యాత్మరూపంబు నీకు శరణు

వ. కన గోరుచున్న వానికి ఘనుడిట్లనియె :

5. కనుము పార్థ నా రూపము లేదు హాని
ఎన్న శత సహస్రములగు చుండు వాని
నానా విధములై దివ్యములైన వాని
నానా వర్ణములైన యాకృతుల వాని

6. భరతశ్రేష్ఠ చూడు వసువులందరను
రుద్రులు నశ్వినులను మరుత్తులను
చూడు ఎపుడు చూడని తీరులన్ని
నా రూపంబులు ఆశ్చర్యకరములన్ని

7. గూడాకేశ ! చూడు చూడు నాశరీరమందు
చూడు మొకచోట చేరు వేరు వేరుండు వాని
చూడు జగములన్ని చరాచరములైన వాని వాని
చూడు దేని చూడ నిచ్ఛింతు దాని దాని

8. భక్త సత్తమ నీచక్షువుల చేత చూడ లేవు
నాదు శరణొంది నీవు నన్ను చాల కోరినావు
యిత్తు నీకు యన్ని చూడ గల్గు దివ్య చక్షు
నిదుగో చూడు విశ్వరూప యోగమైశ్వరంబు

వ. పరమానందంబున కని వినుచున్న సంజయుడిట్లనియె :

9. ఆ రీతి సెలవిచ్చి రాజ యపుడు
హరి మహా యోగేశ్వరుండు
పార్థునకు నిచ్చె దర్శనంబు
పరమంబు రూపమైశ్వరంబు

10. అనేకవక్త్రనయన మనేకాద్భుతదర్శనమ్ ।
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ॥

11. దివ్యమాల్యామ్బరధరందివ్యగన్ధానులేపనమ్ ।
సర్వాశ్చర్యమయందేవమనన్తం విశ్వతోముఖమ్ ॥

12. దివి సూర్యసహస్రస్య భవేద్యుగదుత్థితా ।
యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః ॥

13. తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవస్తదా ॥

14. తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః ।
ప్రణమ్య శిరసా దేవం కృతాఞ్జలిరభాసత ॥

అర్జున ఉవాచ :

15. పశ్యామి దేవాంస్తవ దేవ దేహే
సర్వాంస్తథా భూతవిశేషసఙ్ఘాన్ ।
బ్రహ్మాణమీశం కమలాసనస్థ
మృషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥

16. అనేక బాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనన్తరూపమ్ ।
నాన్తం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప ॥

17. కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్ ।
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తా
ద్దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్ ॥

18. త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
త్వమవ్యయశ్శాశ్వతధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే ॥

19. అనాది మధ్యాన్తమనన్తవీర్య
మనన్తబాహుం శశిసూర్యనేత్రమ్ ।
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపన్తమ్ ॥

10. అనేక వక్త్ర నయనంబు
అనే కాద్భుత దర్శనంబు
అనేక దివ్యాభరణంబు
అనేకోద్యతాయుధంబు

11. దివ్య మాల్యాంభర ధరంభు
దివ్య గంధానులేపనంబు
సర్వాశ్చర్య మయంబును
దివ్యానంత విశ్వతో ముఖము

12. మహా ప్రకాశము బ్రహ్మకాంతి
సహస్ర సూర్యులొక్కసారి
ఊహకందక ఉప్పొంగు సమము
మహాత్ముని దేజంబు యపుడు

13. అవుర ! పాండవుండు జూచెనందు
దేవ దేవుని దివ్య దేహమందు
వేర్వేరుగ నుండు జగములన్ని
దివ్యమై ఏకస్థమై వెలుగు చుండి

14. అంత విస్మయముతో నిండి యపుడు
స్వదేహము జలదరించి ధనజంయుడు
పూర్తిగ తలవంచి గద్గదము తోడ
ఆ దేవునికి కృతాంజలి చేసి యిట్టులనియె

వ. అత్యాశ్చర్యకరమైన అద్భుతమైన విశ్వరూపమును చూసి అర్జునుడు అనంతనకీట్లనియె :

15. చూచితి దేవా నీ శరీర మందున
దేవతలందరిని సర్వ భూతముల
కమలాసనునీ బ్రహ్మనీశ్వరుని
సర్వ ఋషులను దివ్య సర్పముల

16. అనేక బాహూదర వక్త్రనేత్రుల
సర్వము నందు ననంత రూపుల
ఆది మధ్యము నంతము లేని
విశ్వేశ చూతును విశ్వరూమును

17. కిరీటి చక్రీ గధను ధరింతువు
సర్వము నందు దీప్తి మంతుడవు
దుర్నీరిక్ష్య మిరుమిట్లు గొలిపెను
సూర్యానిలాగ్నుల వెలుగు వలె నంతము లేక

18. అక్షర పరమము వేదితవ్యము
విశ్వము నందు పరమ నిధానము
శాశ్వత నిత్యము ధర్మ గోప్తము
పురుష సనాతన నన్నియు నీవే

19. అనాదిమధ్యాంత అనంత వీర్యము
అనంత బాహు శశి సూర్య నేత్రము
దీప్తహుతాశన వక్త్ర బాహుళము
విశ్వ తాపకము నీ తేజోరూపము

20. ద్యావాపృథివ్యోరిదమన్తరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్ ॥

21. అమీ హి త్వాం సురసఙ్ఘా విశన్తి
కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి ।
స్వస్తీత్యుక్త్వా మహర్షి సిద్ధసఙ్ఘాః
స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥

22. రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ ।
గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘా
వీక్షన్తే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥

23. రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదమ్ ।
బహూదరం బహుదంష్ట్రాకరాలం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితా స్తథాఽహమ్ ॥

24. నభఃస్పృశం దీప్తమనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్ ।
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాన్తరాత్మా
ధృతిం న విన్దామి శమం చ విష్ణో ॥

25. దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానల సన్నిభాని ।
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస ॥

26. అమీచ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసఙ్ఘైః ।
భీష్మో ద్రోణస్సూతపుత్ర స్తథాఽసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥

27. వక్త్రాణి తే త్వరమాణా విశన్తి
దంష్ట్రాకరాలాని భయానకాని ।
కేచిద్విలగ్నా దశనాన్తరేషు
సందృశ్యన్తే చూర్ణితైరుత్తమాఙ్గైః ॥

28. యథా నదీనాం బహవోఽమ్బువేగా
స్సముద్రమేవాభిముఖా ద్రవన్తి ।
తథా తవామీ నరలోకవీరా
విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి ॥

29. యథా ప్రదీప్తం జ్వలనం పతఙ్గా
విశన్తి నాశాయ సమృద్ధవేగాః ।
తథైవ నాశాయ విశన్తి లోకా
స్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః ॥

20. ఈ పృథ్వి యాకాశమంతర మందున
అన్ని దిక్కులను నిండి యుండితివి
అద్భుత మద్భుత ముగ్రరూపము
చూచి వణికెను సర్వ ప్రపంచము

21. నిన్ను జొచ్చుదురు సుర సంఘములన్ని
నిన్ను కీర్తింతురు భీత మనస్కులు
సిద్ధ మహర్షులు స్వస్తి జెప్పెదరు
స్తుతియించెదరు పూర్ణ స్తోత్రముల

22. రుద్రాదిత్యులు వసువులు సాధ్యులు
విశ్వలశ్వినులు మరుత్తులందరు
గంధర్వ యక్షులు సిద్ధాసురులు
వీక్షింతురు నిను విస్మితంబున

23. మహత్త్వ రూప బహు వక్త్రనేత్ర
మహాబాహు బహు బాహూరుపాద
బహూదర బహు కరాల దంష్ట్రా
లోకము బెదిరెను నేను బెదిరెద

24. నభ స్పృశము దీప్తమనేక వర్ణము
వ్యాత్తాననము దీప్తమనేక నేత్రము
చూచి మనమున బెదిరి యుండెద
విష్ణు దేవ నీవు శమము బొందవ

25. తెరచిన కోరల ముఖముల జూచి
కాలానలములు మంటలు మండగ
దిశలు దెలియక భ్రాంతుడనగుదు
శాంతము దేవేశ జగన్నివాస

26. అందున జూడ యీ ధృతరాష్ట్ర పుత్రులు
అవనిరాజులు యోధాను యోధులు
భీష్మ ద్రోణులు సూతపుత్రుడు
మన వారెందరో యోధ ముఖ్యులు

27. వడి వడి పోయి నీ నోరుల జేరి
కోరల లోన కర కర లాడుచు
విడుపు పొందక విలవిలాడుచు
పొడి పొడి యగుచు కానుపించెను

28. నదీ నదములు బహు వేగము తోన
సముద్ర ముఖమున జారు చుండును
నా రీతిగ నీ నరలోక వీరులును
తెరచిన నోరుల చేరు చుందురు

29. పారి పురుగులు బహు వేగము తోన
దీపము నందున కాలు చుండును
నా రీతిగ యెందరో వీర శూరులు
నీ మండెడి నోరుల మాడు చుందురు

30. లేలిహ్యసే గ్రసమానస్సమన్తా
ల్లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః ।
తేజోభిరాపూర్య జగత్సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపన్తి విష్ణో ॥

31. ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద ।
విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥

శ్రీ భగవానువాచ :

32. కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।
ఋతేఽపి త్వా న భవిష్యన్తి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥

33. తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ ।
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥

34. ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాఽన్యానపి యోధవీరాన్ ।
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్ ॥

35. ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య
కృతాఞ్జలిర్వేపమానః కిరీటీ ।
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం
సగద్గదం భీతభీతః ప్రణమ్య ॥

అర్జున ఉవాచ :

36. స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా
జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ ।
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి
సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః ॥

37. కస్మాచ్చ తే న నమేరన్మహాత్మన్
గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే ।
అనన్త దేవేశ జగన్నివాస
త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥

38. త్వమాదిదేవః పురుషః పురాణ
స్త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
వేత్తాఽసి వేద్యం చ పరం చ ధామ
త్వయా తతం విశ్వమనన్తరూప ॥

30. మండెడు నోరుల మనుజుల మ్రింగుచు
కబళించుచు నీ కడుపున వేతువు
విష్ణుదేవ నీవిపరీత విధముల
విశ్వము నంతయు వేడిజేసితివి

31. చెప్పుము నాకు నీవు యెవ్వరవు
యుగ్రరూపమున యుండిన నీవు
అంతము లేని ఆదిపురుషుడ
తెలియగ లేను దెలియచెప్పుమ

వ. భీత మనస్కునకు భీకర రూపుండిట్లనియె :-

32. లోక క్షయ కారకుండ కాలుండ నేను
లోక సంహర్తకుడను హర్త గూడ నేను
లేకున్న యున్న నీవు యీ వీరవీరులు
యిక జీవించి యుండరు యుండ బోరు

33. అర్జున లెమ్ము యశము పొందు
శత్రుల జయించి రాజ్యము ననుభవించు
వీరు యందరు యప్పుడె జంప బడిరి
పేరు పొందుము నిమిత్త మాత్రుడవు కమ్ము

34. ద్రోణుండు భీష్ముడు మరియు జయద్రథుడు
కర్ణుండు మరి యందరు యోధ వరులు
మున్నె మడిసిరి నీవు రంగమున జంపు
రణము జేయు భయము వీడు గెలుపులెమ్ము

35. అంత కేశవుడిట్లు చెప్పి యున్న
కృతాంజలి దోడ కిరీటి యపుడు
యెంతయు విధేయుడై కృష్ణ దోడ
గద్గదము భయముతో మ్రొక్కు చుండి

వ. విశ్వరూపునకు విధేయుండిట్లనియె :

35.ఎ. విశ్వకర్తవు నీవు విశ్వములు నీవల్ల విశ్వధాత
విశ్వధర్తవు నీవు విశ్వములు నీవుండ విశ్వదేవ
విశ్వహర్తవు నీవు విశ్వములు నీయందు విశ్వరూప
విశ్వభర్తవు నీవు విశ్వములు నీవంత విశ్వనాథ

36. చేరి నీ పేరు ప్రకీర్తించి సంతసించువారు
వారు సిద్ధ సమూహములు నమస్కరించు వారు
నీ రూపమును చూచి భయపడి పోవు వారు
వారు రాక్షసులు దిక్కు దిక్కుకు పరిగెత్తు వారు

37. సదసత్తు నీవు అక్షరంబును నీవు
ఆత్మ జ్యోతి జగన్నివాస అనంత దేవేశుడీవు
ఆదికారణంబు నీవు మరి బ్రహ్మంబు నీవు
ఎందుకు మహాత్ముడ ! వారు నమస్కరించ రాదు

38. ఆది దేవుడవు నీవు పురాణ పురుషుడవు నీవు
అంతయు విశ్వమునకు పరమ నిధానంబు నీవు
వేత్తవు వేద్యంబు నీవు పరమ ధామంబు నీవు
కాంతి మంతుడవు నీవు విశ్వము నావరింతు నీవు

39. వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాఙ్కః
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।
నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోఽపి నమో నమస్తే ॥

40. నమః పురస్తాదథ పృష్ఠతస్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ ।
అనన్తవీర్యామితవిక్రమస్త్వం
సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ॥

41. సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ హే యాదవ హే సఖేతి ।
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదాత్ప్రణయేన వాపి ॥

42. యచ్చావహాసార్థమసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు ।
ఏకోఽథవాప్యచ్యుత తత్సమక్షం
తత్క్షామయే త్వామహమప్రమేయమ్ ॥

43. పితాసి లోకస్య చరాచరస్య
త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్ ।
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో
లోకత్రయేఽప్య ప్రతిమ ప్రభావ ॥

44. తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వామహమీశ మీడ్యమ్ ।
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్ ॥

45. అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే ।
తదేవ మే దర్శయ దేవ రూపం
ప్రసీద దేవేశ జగన్నివాస ॥

46. కిరీటినం గదినం చక్రహస్త
మిచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ ।
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో భవ విశ్వమూర్తే ॥

శ్రీ భగవానువాచ :

47. మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శిత మాత్మయోగాత్ ।
తేజోమయం విశ్వమనన్త మాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥

48. న వేదయజ్ఞాధ్యయనైర్న దానై
ర్న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః ।
ఏవం రూపశ్శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥

39. చూడ వాయు యమాగ్నులు వరుణ శశాంకులు నీవు
వెండి ప్రజాపతివి మరి ప్రపితామహుడు నీవు
దండములు దండములు వేయి దండములు నీకు
దండమ్ము దండములు మరల దండములు నీకు

40. మున్ను దండములు మరియు వెనుక దండములు
అన్ని వైపుల నుండి నీకు చాలచాల దండములు
అనంత వీరుడవు నీవు విక్రమ రూపంబు నీవు
అన్ని చోటుల నుండు అనంత రూపుడవు వీవు

41. నిన్ను దెలియక నీవు నా సఖుడవనకొనుచు
కృష్ణ యాదవ సఖుడ బావ బాంధవా యనుచు
ఈ నీ మహిమ యెంతయును యెరుగ లేకుండి
నిన్ను పొరపాటుతో గాని మరి అలవాటు నైన

42. మనక ఎగతాలి కొరకు ఏమరింపు గను
తినునపుడు వినునపుడు తిరుగుచున్నపుడు
కాని పడుకున్న కూర్చున్న నిలుచున్న యపుడు
కాని మాటలన్నవి అప్రమేయ క్షమియించుమయ్య

43. సర్వ చరాచరముల యొక్క తల్లిదండ్రివి నీవు
గురువులకు గురువు మరియు పూజ్యుడవు నీవు
సరి సమానము నీకు మూడు లోకముల లేదు
మరియు నీకన్న మించ గలుగు వాడెవడైన లేడు

44. ప్రణామంబు జేతు సాగిలబడి కాయంబు తోడ
నన్ను సహించుము నీవు సహించ కలుగు వాడ
తనయుని దండ్రి సఖుడు దన సఖుని గూడ
దన ప్రియను ప్రియుడెట్లు సహింతురట్లు చూడ

45. అదృష్ట పూర్వమును జూచి యానందమైన
వ్యధింతంబు యగును నాకు భయము యగును
నీ దివ్య రూపము నాకిపుడు చూపించు దేవ
శాంతము ఈశ శాంతము దేవేశ జగన్నివాస

46. సహస్రాయుధ చాలు విశ్వరూపంబు చాలు
శంఖు చక్రముల దోడ గదా పద్ముల దోడ
కిరీటము దోడ మరియు చిరునవ్వు దోడ
చతుర్భుజ రూపంబు నిపుడు చూపించు నాకు

వ. మహా పురుషుండిట్లనియె :

47. ఆత్మ యోగము వలన కలిగి యుండె
అత్యంత దివ్యము పరమ దర్శనంబు
ఆద్యంబు తేజంబు మరి యనంతంబు
కాదు ఎవరికి నా ప్రసన్నత వలన గాని

48. వేద మంత్రములు వల్లించి నంత గాదు
శాస్త్రములను చదివినంత గాదు
యజ్ఞములను ఎంత జేయించగాదు
ఉగ్ర తపముల యుండినంత గాదు
దానములెన్ని జేసినంత గాదు
వాదములన్నియు వాదించినంత గాదు
క్రియా కర్మములు కొల్లలు జేయ గాదు
ఏమి జేయకున్న ఎపుడైన ఎంత గాదు

49. మాతే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।
వ్యపేతభీఃప్రీతమనాఃపునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥

సంజయ ఉవాచ :

50. ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః ।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా ॥

అర్జున ఉవాచ :

51. దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।
ఇదానీమస్మి సంవృత్తస్సచేతాఃప్రకృతిం గతః ॥

శ్రీ భగవానువాచ :

52. సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥

53. నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ॥

54. భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప ॥

55. మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః ।
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ ॥

ఓమ్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
విశ్వరూపసందర్శనయోగోనామ ఏకాదశోఽధ్యాయః

49. విశ్వ దర్శనము వాని వలన గాదు
విశ్వరూపము వలన నీకేమి భయము
నీవు యెంతయు వ్యధ జెంద వలదు
పూర్వ రూపము చూపింతు ప్రీతి జూడు

వ. సౌభాగ్య శాలి సంజయుండిట్లనియె :-

50. అంత యర్జునుకు జెప్పి వాసుదేవుండు
అతడడిగినట్టి రూపు జూపించె
భీత మనస్కునకు నభయంబు నిచ్చి
శాంతమ్ము పొంది సౌమ్యంబు జూపె

వ. నారాయణునకు నరుండిట్లనియె :-

51. మనుష్య రూపమును మరల జూచితిని
జనార్దన సౌమ్య రూపము చల్లనిది నీది
నేను స్వస్థత పొందితిని సంతోషమాయె
ధన్యుడను నిను జూడంగ ఓ శాంతి పురుష !

వ. హరి మరియు కరుణించి నరోత్తమునకిట్లనియె :-

52. నీవు జూచిన రూపంబు దుర్లభంబు
దేవతలు వారు దర్శించ కోరుచుండ్రు
దివ్య దర్శనంబు దుర్లభంబైన దాని
నీవు జూడ గల్గితివి కిరీటి శుభము జయము

53. వేదముల వలన దపము వలన గాదు
ఏ దానములు యజ్ఞముల వల్లగాదు
అది ఆ విధముల శక్యంబు గాదు
ఆ దర్శనంబది కిరీటి కలిగె నీకు

54. సుదర్శనంబు గల్గు ననన్య భక్తి చేత
పొంద వచ్చు నన్నును దెలియ వచ్చు
భక్తి చేతను ప్రవేశించ గూడ వచ్చు
భక్తి కలిగిన వానికి నే నభయమిస్తు

55. నాదు కర్మలు చేసి నన్ను తలచు చుండు
నాదు భక్తుడై యాసక్తుల వదలి యుండు
భూతములన్నిటి యందు వైరము లేక యుండు
నతడు నన్ను తప్పక యెపుడు పొందు చుండు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు విశ్వదర్శనము చేయ కుతుహలత, దివ్య చక్షుసంప్రాప్తి, దివ్య విశ్వరూప దర్శనము వల్ల కలుగు గద్గద పూర్వ చైతన్య ఉద్వేగము, అవర్ణనీయ విశ్వరూప వర్ణన, భరించరాని మానసిక ఒత్తిడి, సౌమ్య శాంత స్వరూప పునర్దర్శనము, పరమాత్మను తెలియుట, చూచుట అనుభవించుటకు కావలసిన అనన్య భక్తి, పరమ సాయుజ్య సంప్రాప్తి విధము గల విశ్వరూప దర్శనమను పదునొకండవ అధ్యాయము సంపన్నము

శ్రీమద్భగవద్గీత

అథ ద్వాదశో ఽధ్యాయః

భక్తి యోగః

అర్జున ఉవాచ :

1. ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే ।
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః ॥

శ్రీ భగవానువాచ :

2. మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే ।
శ్రద్దయా పరయోపేతా స్తేమే యుక్తతమా మతాః ॥

3. యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే ।
సర్వత్రగమచిన్త్యం చ కూటస్థమచలం ధ్రువమ్ ॥

4. సంనియమ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః ।
తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః ॥

5. క్లేశోఽధికతరస్తేషామవ్యక్తాసక్తచేతసామ్ ।
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే ॥

6. యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః ।
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే ॥

7. తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ।
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్ ॥

8. మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ ।
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥

శ్రీమద్భగవద్గీత

ఇపుడు పండ్రెండవ అధ్యాయము

భక్తి యోగము

వ. భక్తుడు భగవంతున కిట్లనియె :

1. అందు సతత యుక్తులగు భక్తులందు
కొందరు నిన్ను దివ్య మూర్తిని గొలచు వారు
కొందరు అక్షరమవ్యక్తమును దలచు వారు
యందు యోగ వేత్తలు యేరు దెలుపు మిందు

వ. పరమ భక్తునకు పరమాత్మ యిట్లనియె :

2. మదినావేశ్యము నా యందు జేసి
నిత్య యుక్తుడై యుపాసించు నెవరు
శ్రద్ధ గూడి నన్నెపుడు గొలచు నెవరు
అతడు యుక్త తముడని నేనుయందు

3. అక్షరము అనిర్దేశ్యము యైన దాని
అవ్యక్తము యంతట యుండు దాని
అచింత్యము అనంతమైన దాని
కూటస్థమై దానుకొలువుండు దాని
అచలమై ఆత్మస్థమై యుండు దాని
ధృవమై మరిధృఢమై వెలయుదాని
అన్నింటి లోపల అలరు చుండు దాని
చేరి యన్నింటి చైతన్య మిచ్చు దాని

4. ఇంద్రియ గ్రామములు సంయమించి
సర్వత్ర సమ బుద్ధి చూపియుంచి
సర్వ ప్రాణులకు హిత మొనర్చ దలచి
పర్యుపాసించువాడు చేరి నన్ను పొందు

5. అవ్యక్త సక్త చేతసులు నడచు నట్టి
తోవ అధిక తర క్లేశంబు కల్గుతోవ
అవధి దేహముది విడువలేని యపుడు
అవ్యక్త మార్గమది దుఃఖమగును

6. అన్ని కర్మములు నా యందు సన్యసించి
మనము నెపుడు నా యందు చేర్చి నిలిపి
అనన్య యోగ ధ్యానంబు చేయు చుండి
నన్ను కొలిచి యుపాసించు చుండు నెవడు

7. మృత్యు సమమై యుండు దాని నుండి
లోతు సంసారపు మొసలి పట్టు నుండి
యుద్ధరించి వాని గట్టు నెక్కించ గలను
పార్థ నన్ను నమ్మిన వాడు మునగ బోడు

8. నా యందు మనము స్థిరముగా నిలుపు
నా యందు బుద్ధిని నివేశము చేయు
నా యందు యాపైన నేమగును వదులు
నా యందు తప్పక నివసించ గలవు

9. అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనఞ్జయ ॥

9. కన్న చిత్తంబు నిలుకడ చాల కష్టంబు
మనస్థిరత్వమది శక్యంబు కాకుండు నేని
ధనంజయ అభ్యాసము చే యోగమగును
యెన్న అభ్యాసము వల్ల నసంభవము లేదు

10. అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥

10. ఇంక అభ్యాసము చేయ లేకుండు వేని
నా గూర్చి కర్మలకు యుక్తుడవు కమ్ము
నా కోసము కర్మము చేయు చున్న వాడు
చక్కగ సిద్ధి కొంత కాలమున పొందు

11. అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః ।
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥

11. కర్మలు నా గూర్చి ఒక వేళ చేయ లేకుండు వేని
కర్మ ఫల త్యాగము నీవు చేయుచుండు
కర్మ ఫల త్యాగమును చేయుచుండు వాడు
కర్మలను చేసియు చేయకుండు వాడు

12. శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।
ధ్యానాత్కర్మఫలత్యాగస్త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్ ॥

12. కన్న జ్ఞానంబు శ్రేయంబు నభ్యసంబు కన్న
ఎన్న ధ్యానంబు శ్రేయంబు జ్ఞానంబు కన్న
మిన్న కర్మ ఫల త్యాగంబు ధ్యానంబు కన్న
అన్న త్యాగంబు వల్ల కల్గు శాంతమెందు యున్న

13. అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ ।
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥

13. సర్వ భూతముల సమ ద్రష్ట యెవడు
అందరి యందును అద్వేష్ట యెవడు
మైత్రికరుణల మరియుండు నెవడు
సుఖ దుఃఖములందు సమము నెవడు
మమకారము మాసి యుండు నెవడు
తన యహంకారము త్రోసి యుండు నెవడు
సంతుష్టుడై దా చిరము యుండు నెవడు
సతత యోగమున సరి యుండు నెవడు

14. సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।
మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః ॥

14. యతాత్ముడై మరి వెలుగు నెవడు
దా ధృడనిశ్చయుడై నిలుచునేడు
బుద్ధి మనముల నాకిచ్చు నెవడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

15. యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః ।
హర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్స చ మే ప్రియః ॥

15. ఎవరి వలన జగముకు భయము లేదు
ఎవరికి జగము వలన భయము లేదు
హర్షంబునమర్షంబు నుద్వేగంబు వాడు
మరచి వీడు నతడు భక్తుడు నాకు ప్రియుడు

16. అనపేక్ష శ్శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః ।
సర్వారమ్భపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః ॥

16. ఉదాసీనుడు యనపేక్షుడతడు
గతవ్యథుడు శుచిర్దక్షుడతడు
అంత సర్వారంభ త్యాగి యతడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

17. యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।
శుభాశుభ పరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥

17. మదిని పొంగడు క్రుంగడతడు
దాద్వేషము కాంక్షలను వీడు
సదా శుభాశుభ పరిత్యాగి వాడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

18. సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః ।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సఙ్గవివర్జితః ॥

18. మిత్రుల నెట్లు మన్నించు చుండు
శత్రువులందట్లు సంచరించు
సమ్మాన మెట్లు సరి ధరించు చుండు
యవమానము యట్లు భరించు చుండు
శీతోష్ణము లెట్లు చేరు పారుచునుండు
సుఖ దుఃఖముల నట్లు చరించు చుండు
పొగడ్తలనెట్లు పొంగి పోకుండు
నిందల నట్లు నింత కుంగకుండు

19. తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సంతుష్టో యేనకేనచిత్ ।
అనికేతః స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః ॥

19. సదా సముడు సంగ వర్జితుండు
సంతుష్టుడు యన్నింట యుండు
సుస్థిర బుద్ధి అనికేతుండు వాడు
నతడు భక్తుడు నాకు ప్రియుడు

20. యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే ।
శ్రద్ధధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః ॥

20. ధర్మామృతము నైన దీని నెవరు
మర్యాద యథాక్రమము నుపాసించువాడు
పూర్తి శ్రద్ధ కల్గి చేయు వారు
వారు భక్తులు నాకు చాల ప్రియులు

ఓమ్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
భక్తియోగోనామ ద్వాదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు సాకార, నిరాకార భక్తి విధములు, భక్తి మార్గము యొక్క మెట్లు, భక్తుని లక్షణములు గల భక్తి యోగమను పన్నెండవ అధ్యాయము సంపన్నము

శ్రీమద్భగవద్గీత

అథ త్రయోదశో ఽ ధ్యాయః

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగః

శ్రీ భగవానువాచ :

1. ఇదం శరీరం కౌన్తేయ క్షేత్రమిత్యభిధీయతే ।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥

2. క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ।
క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తజ్జ్ఞానం మతం మమ ॥

3. తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥

4. ఋషిభిర్బహుధా గీతం ఛన్దోభిర్వివిధైః పృథక్ ।
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః ॥

5. మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్త మేవ చ ।
ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః ॥

6. ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సఙ్ఘాతశ్చేతనా ధృతిః ।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్ ॥

7. అమానిత్వమదమ్భిత్వమహింసా క్షాన్తిరార్జవమ్ ।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః ॥

8. ఇన్ద్రియార్థేషు వైరాగ్యమనహంకార ఏవ చ ।
జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్ ॥

9. అసక్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు ।
నిత్యం చ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు ॥

శ్రీమద్భగవద్గీత

పదమూడవ అధ్యాయము

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము

వ. ప్రభువిట్లనియె :-

1. తెలియు శరీరమును క్షేత్రమంద్రు
తెలిసిన దాని వాని క్షేత్రజ్ఞుడంద్రు
తెలిసిన వారికివి రెండు దెలియు
తెలియ జెప్పెద నీవు దెలిసి కొనుము

2. సర్వ క్షేత్రములందు వెలిగియున్న
క్షేత్రజ్ఞుడ నేను భారత నీవు కన్న
క్షేత్ర క్షేత్రజ్ఞుల జ్ఞానంబదియె జూడ
పరమ జ్ఞానంబు చాల తరచి చూడ

3. క్షేత్రంబు యెట్లు దాని విధము లెట్లు
యది పుట్టెనెట్లు దాని వికారంబు యెట్లు
క్షేత్రజ్ఞుడెట్లు నతని ప్రభావ మెట్లు
కొంత జెప్పెద నీకిపుడు వినుము నిట్లు

4. మహా ఋషుల చేత వేదముల చేత
బహు విధముల నది చాల చెప్పబడెను
సహేతువుల తోన వినిశ్చితంబు నయిన
బ్రహ్మ సూత్రములు కూడ చాల చెప్పెనట్లు

5. భూతములు గొప్పవి నహంకారంబు
బుద్ధి మరి నవ్యక్తమదియ మూలంబు
ఇంద్రియ దశకము నొకటి మనంబు
ఇంద్రియ గోచరములు పంచకంబు

6. కోరిక ద్వేషంబు సుఖము దుఃఖంబు
మరియు సంఘటన ధృతి చేతనంబు
చేరి వీని సముదాయంబు సవికారంబు
నీరీతి క్లుప్తముగ వినుము క్షేత్రమ్ము

7. అదంబిత్వమ్ము యమానిత్వమ్ము
క్షాంతి యహింసా యార్జవమ్ము
శుద్ధియు యాచార్యోపాసనమ్ము
ఆత్మ వినిగ్రహమ్ము స్థైర్యమ్ము

8. ఇంద్రియార్థముల వైరాగ్యమ్ము
ఎందు నహంకార వివర్జితమ్ము
వ్యాధి జన్మ మృత్యువు జ్వరమ్ము
యందుండు దుఃఖ దోషాను దర్శనమ్ము

9. అనాసక్తమును నిర్మమత్వమ్ము
ధన పుత్ర దార గృహములందు
ఎన్న నిత్య సమ చిత్తత్వమ్ము
అనిష్ట యిష్టము లందు నందు

10. మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణి ।
వివిక్తదేశ సేవిత్వమరతిర్జనసంసది ॥

10. అవిచలిత మనన్య యోగమ్ము
దైవ భక్తి నా యందుంచటమ్ము
వివిక్త దేశముల సేవనమ్ము
ఆవు జన సమూహ వర్జనమ్ము

11. అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్ ।
ఏతత్ జ్ఞానమితి ప్రోక్తమజ్ఞానం యదతోఽన్యథా ॥

11. అధ్యాత్మ జ్ఞాన నిత్యత్వమ్ము
తత్వ జ్ఞానార్థ దర్శనమ్ము
ఇది యంతయు జ్ఞానమంద్రు
ఇది లేని దాని నజ్ఞానమంద్రు

12. జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్ఞాత్వాఽమృతమశ్నుతే ।
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥

12. కను జ్ఞేయమును గూర్చి చెప్ప బోదు
దేని దెలియగ గలుగు నమృతమ్ము
విను ఆదిలేని యాపరమబ్రహ్మ
యున్నదని లేనిదని చెప్పబడదు

13. సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షి శిరోముఖమ్ ।
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥

13. సర్వత్ర పాణి పాదమ్ము నగుచు
సర్వతోక్ష శిరో ముఖము నగుచు
సర్వత్ర శ్రుతి మంతమగుచు
సర్వము నావరించి నట్టి దగుచు

14. సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్ ।
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥

14. సర్వేంద్రియ గుణా భాసమ్మునగుచు
సర్వేంద్రియ వివర్జితమ్ము నగుచు
సర్వభర్త యనాసక్తమ్ము నగుచు
సర్వభూత బాహ్యాంతరమ్ము నగుచు

15. బహిరన్తశ్చ భూతానామచరం చరమేవ చ ।
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాన్తికే చ తత్ ॥

15. నిర్గుణమ్మునై గుణ భోక్త గూడ యగుచు
చరమ్మును నరచమ్ము నగుచు
మరి సూక్ష్మమ్ము నవిజ్ఞేయమగుచు
దూరస్థము మరి దగ్గరకు నగుచు

16. అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ ।
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥

16. సర్వ భూతముల నవిభక్తమ్ము నగుచు
మరి విభక్తముగ స్థితమ్ము నగుచు
సర్వభూతముల పుట్టించు దగుచు
మరి భరించుయు గిట్టించు దగుచు

17. జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే ।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ॥

17. సర్వ జ్యోతులకు దాను జ్యోతి యగుచు
మరి తమసమున కావలయు నగుచు
పరమ జ్ఞానమ్ము జ్ఞేయమ్ము జ్ఞానమూలమ్ము
సర్వ హృదయములందు విష్ఠితమ్ము

18. ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥

18. అది సమాసముగనట్లు క్షేత్రంబు
ఇది జ్ఞానమ్ము మరియు జ్ఞేయమ్ము
నాదు భక్తుడిట్లు దెలిసి నతడు
చెందగలుగు నా భావమ్మునతడు

19. ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతి సంభవాన్ ॥

19. ప్రకృతికి మరి పురుషునికి గూడ
అరయ ఆది లేదెంత చూడ
మరి గుణ వికారములన్ని గూడ
ప్రకృతి సంభవములు ఎంచి జూడ

20. కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।
పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥

20. కార్య కారణ కర్తృత్వమందు
ప్రకృతి హేతువని యందురందు
మరి సుఖ దుఃఖ భోక్తృత్వ మందు
పురుషుండు హేతువందురిందు

21. పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ ।
కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు ॥

21. ప్రకృతి యందుండి పురుషుండు
ప్రకృతిజంబులగు గుణము లందు
కారణంబు నది గుణ సంగంబు
మరి సదసద్యోని జన్మ పొందటంబు

22. ఉపద్రష్టానుమన్తా చ భర్తా భోక్తా మహేశ్వరః ।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥

22. పురుషుండు దాను దేహమందుండి గూడ
పురుషుండు వేరు దేహముకు జూడ
పరమాత్మ పురుషుండు దేహమ్ము నందు
భర్త భోక్తయు సాక్షి పరమేశ్వరుండు

23. య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైః సహ ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే ॥

23. ప్రకృతి యది గుణ సహితంబు ననియు
పురుషుండు దేహమున సాక్షి యనియు
సరి తెలిసి యున్న వాడు తెలియు వాడు
మరల వాడెప్పుడును దాను పుట్టబోడు

24. ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా ।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥

24. కొందరు తమ యాత్మ ధ్యానంబు వలన
ఆత్మను యాత్మ యందు తెలియ గలరు
కొందరు వారు సాంఖ్య యోగంబు వలన
కొందరు మరి కర్మ యోగంబు వలన

25. అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే ।
తేఽపి చాతితరన్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥

25. మరి కొందరు యిట్లు తెలియలేని వారు
వేరు వారి నుండి విని యుపాసించు వారు
దా శ్రుతి పరాయణులైనట్టి వారు కూడ
యా మృత్యువును తుది తరియించువారు

26. యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజఙ్గమమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ ! ॥

26. స్థావర జంగమంబులు కించిత్తు గూడ
యేవి గల్గుచున్నవి యన్నియును గూడ
మరి క్షేత్ర క్షేత్రజ్ఞుల సంయోగంబు వల్ల
అవును గల్గు భరతర్షభ దానిదెలియు

27. సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్ ।
వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి ॥

27. సరి సమముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి యుండు పరమేశ్వరంబు
మరి నవి నశించినను దా నాశంబుగాదు
నరయ నట్లు జూచు వాడు సరి చూచు వాడు

28. సమం పశ్యన్హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్ ।
న హినస్త్యాత్మనాఽఽత్మానం తతో యాతి పరాంగతిమ్ ॥

28. సరి సమముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి యుండు పరమాత్మ తన యాత్మ చూడ
మరి యట్లు దెలియు వాడు హింసించ బోడు
పర యాత్మ దన యాత్మ మరి హింస యెట్లు

29. ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః ।
యః పశ్యతి తథాఽఽత్మానమకర్తారం స పశ్యతి ॥

29. సర్వ కర్మలు క్రియమాణంబులన్ని
ప్రకృతి చేతనని నీవు దెలిసి యుండు
కర్త ఆత్మ కాదని దా తెలియు వాడు
మరి నిజము యతడె దా దెలియు వాడు

30. యదా భూతపృథగ్భావమేకస్థ మనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥

30. వేరని భూతములు యనిపించు చుండు
పరమున భూతములు ఏకస్థముండు
పరము నుండి భూతములు విస్తరించు
నరయ నట్లు జూచు వాడు బ్రహ్మ పొందు

31. అనాదిత్వాన్నిర్గుణత్వాత్పరమాత్మాయ మవ్యయః ।
శరీరస్థోఽపి కౌన్తేయన కరోతి న లిప్యతే ॥

31. నిర్గుణత్వమ్ము మరి యనాదిత్వమ్ము
పరమాత్మ వినుము నవ్యయమ్ము
శరీరస్థమై యుండియు కౌంతేయ జూడ
కర్త గాదు మరి లిప్యంబు గాదు

32. యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం నోపలిప్యతే ।
సర్వత్రావస్థితో దేహే తథ్థాఽఽత్మా నోపలిప్యతే ॥

32. ఏ యెట్లు సర్వ గతమై సూక్ష్మమైనందు వలన
నా యాకాశము దేని చేత నంట బడదు
ఆ యట్లు సర్వావస్థితమై దేహమందు వున్న
ఈ యాత్మ యెపుడు దేని చేత నంట బడదు

33. యథాప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥

33. స్వ ప్రకాశమై దాను వెలుగుచున్నందు వలన
సర్వ లోకముల వెలిగించు ప్రభాకరుడు
నా రీతి స్వయము ప్రకాశింప జేయు చుండు
సర్వ క్షేత్రముల దన వెలుగు తోన విభుడు

34. క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా ।
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాన్తి తే పరమ్ ॥

34. క్షేత్ర క్షేత్రజ్ఞుల నంతరంబు నట్లు
దా తెలియు నెవరు జ్ఞాన చక్షు తోన
భూత ప్రకృతి మోక్షము తోవ దెలియ
చెందుచుండ్రు దాము పరమంబు వారు

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
క్షేత్రక్షేత్రజ్ఞయోగోనామ త్రయోదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును,
శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి
స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన
కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును,
బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున
సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు
క్షేత్ర క్షేత్రజ్ఞుల గూర్చి జ్ఞానము, క్షేత్రము, జ్ఞానము, జ్ఞేయము,
పురుషుడు, శారీరకమైన చైతన్యాత్మ, ఆత్మ యొక్క
సర్వభావతత్వము, ఏకత్వ సమత్వ స్థితి, పరమార్థ స్థానము గల
క్షేత్రక్షేత్రజ్ఞ యోగమను పదమూడవ అధ్యాయము సంపన్నము

శ్రీమద్భగవద్గీత

అథ చతుర్థశో ఽధ్యాయః

గుణత్రయ విభాగ యోగః

శ్రీ భగవానువాచ :

1. పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ ।
యజ్ఞాత్వా మునయస్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥

2. ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః ।
సర్గేఽపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ ॥

3. మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్గర్భం దధామ్యహమ్ ।
సమ్భవస్సర్వభూతానాం తతో భవతి భారత ॥

4. సర్వయోనిషు కౌన్తేయ ! మూర్తయస్సమ్భవన్తియాః ।
తాసాం బ్రహ్మ మహద్యోని రహం బీజప్రదః పితా ॥

5. సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః ।
నిబధ్నన్తి మహాబాహో ! దేహే దేహినమవ్యయమ్ ॥

6. తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశకమనామయమ్ ।
సుఖసఙ్గేన బధ్నాతి జ్ఞానసఙ్గేన చానఘ ॥

7. రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సఙ్గసముద్భవమ్ ।
తన్నిబధ్నాతి కౌన్తేయ ! కర్మసఙ్గేన దేహినమ్ ॥

8. తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్ ।
ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత ! ॥

9. సత్త్వం సుఖే సఞ్జయతి రజః కర్మణి భారత ! ।
జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సఞ్జయత్యుత ॥

10. రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత ! ।
రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా ॥

11. సర్వద్వారేషు దేహేఽస్మి న్ప్రకాశ ఉపజాయతే ।
జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం సత్త్వమిత్యుత ।

12. లోభః ప్రవృత్తి రారమ్భః కర్మణామశమః స్పృహా ।
రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతవర్షభ ! ॥

13. అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ ।
తమస్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన ! ॥

14. యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రళయం యాతి దేహభృత్ ।
తదోత్తమవిదాం లోకా నమలాన్ప్రతిపద్యతే ॥

15. రజసి ప్రళయ గత్వా కర్మసఙ్గిషు జాయతే ।
తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే ॥

16. కర్మణస్సుకృతస్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలమ్ ।
రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్ ॥

17. సత్త్వాత్సఞ్జాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ ।
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ ॥

18. ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాః ।
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః ॥

శ్రీమద్భగవద్గీత

పదునాల్గవ అధ్యాయము

గుణత్రయ విభాగ యోగము

వ. సర్వాంతర్యామి మరల నిట్లనియె :-

1. మరల చెప్పెద నీకు మంచి జ్ఞానమ్ము వినుము
మునులు దానిని దెలియ మోక్ష స్థానంబు స్థిరము

2. అట్టి ధర్మముల నుండి నట్టి జ్ఞానమును జూడ
అది పుట్టుకయు లేదు అంతపు నాశంబు గూడ

3. మహద్బ్రహ్మ నా యోని మరియు నాది బీజంబు
సర్వ భూతములందు సంభవము నిజంబు

4. ఎందునెందున గూడ నెవరెవరు పుట్టుదురు
తల్లి దండ్రియును నేను గద నాకు పుట్టుదురు

5. సత్త్వ రజ స్తమములు సరి ప్రకృతిన బుట్టి
బంధమగు దేహికిని పట్టి దేహమున జుట్టి

6. సత్త్వంబు వెల్గు స్వచ్ఛంబు సరి చేయదది హాని
చాలనిచ్చును సుఖము జ్ఞాన బంధమది గాని

7. రజమాస్తకుల గుట్ట రంగు కోరికల పుట్ట
నర దేహినది పట్ట నిజ కర్మముల పిట్ట

8. తమస్సజ్ఞానపు మూట దేహికి మోహంపు దోట
ప్రమాదముల బాట పట్టించు నిద్రనది మాట

9. సత్త్వమది సుఖమిచ్చు చేరి కర్మంబు రజము
తమము జ్ఞానము గప్పు దప్పు చేయించు నిజము

10. సత్త్వంబు సరియణచు చేరి రజంబు తమము
రజస్సు సత్త్వతమముల రజస్సత్త్వముల తమము

11. ఎపుడు దేహ ద్వారములు యెరుకతో వెల్గుచుండు
అపుడు సత్త్వమది యందున పెరిగి యుండు

12. ఆశ ప్రవృత్తి లోభమ్ము నశాంతి పనుల లొల్లి
కానుపించు నెపుడు కల్గును రజము లొల్లి

13. మూర్ఖత చీకటి మరి మోహంపు హాని జడత
మనుజునకు కలుగు మీరని తమము చేత

14. మనుజు డెప్పుడు బోవు మరి సత్త్వ మందినంత
మంచి లోకము చెందు మహాత్ముల చేరు నంత

15. రజము నందున బోవ రాజసికుల చేరు
తమము నందున బోవ తామసికుల చేరు

16. సుకృత కర్మల జేయ స్వచ్ఛంబు సత్త్వ ఫలము
దుఃఖంబు రజో ఫలము తమము ఫలము తమము

17. సత్త్వంబు నిచ్చు జ్ఞానమ్ము సరిగ రజసు లోభమ్ము
మరపు భ్రమయు నిచ్చు మరి మోహమ్ము తమము

18. పైకి బోవును సాత్త్వికి పీఠిమధ్యనే రాజసి
నీచ గుణము వలన జేరు కిందకే తామసి

19. నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి ।
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి ॥

20. గుణానేతానతీత్యత్రీన్దేహీ దేహసముద్భవాన్ ।
జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే ॥

అర్జున ఉవాచ :

21. కైర్లింగైస్త్రిగుణానేతా నతీతో భవతి ప్రభో ।
కిమాచారః కథం చైతాం స్త్రీగుణానతివర్తతే ॥

శ్రీ భగవానువాచ :

22. ప్రకాశం చ ప్రవృతిం చ మోహమేవ చ పాణ్డవ ।
న ద్వేష్టి సమ్ప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి ॥

23. ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే ।
గుణా వర్తన్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే ॥

24. సమదుఃఖసుఖస్స్వస్థ స్సమలోష్టాశ్మకాఞ్చనః ।
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః ॥

25. మానావమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః ।
సర్వారమ్భపరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే ॥

26. మాం చ యోఽవ్యభిచారేణ భక్తి యోగేన సేవతే ।
స గునాన్సమతీత్యైతా న్బ్రహ్మభూయాయ కల్పతే ॥

27. బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహ మమృతస్యావ్యయస్య చ ।
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ ॥

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగోనామ
త్రయోదశోఽధ్యాయః

19. గుణము కాక ఇంకేరు కర్త ఏవరు కాలేరు
దేహి దాను యజమాని దేలి గుణము పాలేరు

20. కడు దేహ సముద్భవము గురి చేయునట్టి
మూడు గుణములకు దాను యతీతుడెవడు
వాడు జన్మ మృత్యువు జరా దుఃఖముల గూడ
విడచి యమృతత్వంబు పొందగలడు

వ. అనిన విని నరోత్తముడు గురుసత్తమున కిట్లనియె :-

21. గుణాతీతుడెట్లు నతనిలక్షణము లెట్లు
వాని యాచారమెట్లు మరి వర్తనంబెట్లు
దాను మూడు గుణములు తాను దాటునెట్లు
వినెద ప్రభువు చెప్పు నతని విధము లెట్లు

వ. ప్రభువిట్లనియె :

22. వినుము ప్రకాశవంతమగు సత్త్వంబు నెపుడు
విను ప్రవృత్తి రజసమ్ము మోహతమము నెపుడు
దనకు గల్గినంతట యతేడేమి దుఃఖింప బోడు
దనకు గల్గకున్న యతడపుడు యాశించ బోడు

23. దానుదాసీను వలె యాసీనుడై యుండు నతడు
గుణముల చేత నెంతయు విచలించడతడు
గుణములు వర్తించునని దెలిసి యుండు నతడు
మనమున గుణము లేమాత్రము యంట డతడు

24. సుఖదుఃఖముల సరి సమము చూచు నతడు
యొకటిగ మట్టి మాణిక్యంబు యెంచు నతడు
యిక ప్రియాప్రియముల సమముగ చూచునతడు
పొగడ్త నిందల సమముగ ధీరుడు భరించు నతడు

25. మరి మానావమానము లొకటిగ మన్నించు నతడు
శత్రు మిత్రులందు సమ భావము చేయు నతడు
సర్వారంభ పరిత్యాగియై సరిగ దానుండు నతడు
నరయ పాండవ గుణాతీతుండగును నతడు

26. ఏరు నన్ను అవ్యభిచార భక్తి చేత
చేరి కొలతురు తలతురు శ్రద్ధ చేత
వారు గుణములన్నియు దాట గలరు
పరబ్రహ్మమును చెందగలరు

27. అమృతంబు మరియు నవ్యయంబు
పరమ ధర్మంబు మరి శాశ్వతంబు
మరి ఏకాంతికమగు సుఖము యైన
యా బ్రహ్మమునకు యాశ్రయంబు నేను

ఇది శ్రీ వ్యాసముని రచనకు నాంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు గుణముల స్వభావము, గణములు బంధించు రీతి, సత్త్వరజస్తమములు కల్గించు ప్రవర్తన, గుణాతీతుని విధము గల గుణత్రయ విభాగ యోగమను పదునాల్గవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ పఞ్చదశో ఽధ్యాయః

పురుషోత్తమ ప్రాప్తి యోగః

శ్రీ భగవానువాచ :

1. ఊర్ధ్వ మూలమధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్ ।
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ।

2. అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్యశాఖా
గుణప్రవృద్ధా విషయప్రవాలాः ।
అధశ్చ మూలాన్యనుసన్తతాని
కర్మానుబన్ధీని మనుష్యలోకే ॥

3. న రూపమస్యేహ తథోపలభ్యతే
నాన్తో న చాదిర్నచ సమ్ప్రతిష్ఠా ।
అశ్వత్థమేనం సువిరూఢమూల
మసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్వా ॥

4. తతః పదం తత్పరిమార్గితవ్యం
యస్మిన్ గతా న నివర్తన్తి భూయః ।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥

5. నిర్మానమోహా జితసఙ్గదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాः ।
ద్వన్దైర్విముక్తాः సుఖదుఃఖసంజ్ఞై
ర్గచ్ఛన్త్య మూఢాः పదమవ్యయం తత్ ॥

6. న తద్భాసయతే సూర్యో న శశాఙ్కో న పావకः ।
యద్గత్వాన నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥

7. మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనः ।
మనషష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ॥

8. శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరः ।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్ ॥

9. శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ ।
అధిష్ఠాయ మనశ్చాయం విషయా నుపసేవతే ।

శ్రీమద్భగవద్గీత

ఇపుడు పదునైదవ అధ్యాయము

పురుషోత్తమ ప్రాప్తి యోగము

వ. గుణాతీతుడు మరియు యిట్లనియె :-

1. ఊర్ధ్వమూలంబు నధఃశాఖంబు
అందు రశ్వత్థము నవ్యయంబు
చంధములు దేనివి పర్ణములు
అద్దాని తెలియ వేదములు దెలియు

2. పైన క్రిందకు పెరిగి వ్యాపించు శాఖలుండు
గుణ ప్రవృద్ధ విషయముల చిగురు లుండు
మనుష్య లోక కర్మ బంధమగుచు నుండు
అను సంతతములై కింద మీద వేరులుండు

3. ఆ దాని రూపము ఇహ దెలియ రాదు
ఆది యంతము లేదు సంప్రతిష్ఠ లేదు
పెద్ద సువిరూఢ మూలమశ్వత్థమైన దాని
ఛేదించి ధృఢమైన నసంగ శస్త్రంబు చేత

4. చూడ ఎవని నుండి యీ పురాణ ప్రవృత్తి జారె
అట్టి ఆది పురుషుడె శరణంబు యనుచు
ఎట్టి పదంబును చేర నివర్తనంబు లేదు
యట్టి పదంబె పరిమార్గివతవ్యగును

5. జిత సంగ దోషులు నిర్మాన మోహులు
ఆధ్యాత్మ నిత్యులు వినివృత్త కాములు
ద్వంద్వ విముక్తులు సుఖ దుఃఖముక్తులు
అంత జూచువారు చేరుదురువ్యయంబు

6. సూర్యుడు ప్రకాశింప జేయ లేడు
చంద్ర పావకులు వెలిగించ లేరు
చేరి దేనిని నివర్తించ బడరు
పరమ ధామంబది నాది దెలియు

7. అరయ జీవలోకమందు జీవమ్ము యగుచు
చేరి నాయంశ యది అతి సనాతనంబు
ప్రకృతి స్థానమందు నుండి మనము గూడి
యారు యింద్రియముల కర్షించుచుండు

8. యెట్లు వాయువు దాను దాకి వీచునపుడు
పూల నుండి వాసనల దాను గ్రహించి పోవు
నట్లు ప్రభువు దాను యుండి వెడలు నపుడు
ఇల దేహము నుండి రెంటి గ్రహించి పోవు

9. శ్రోతంబు చక్షువు మరియు ఘ్రాణంబు
చర్మంబు నాలుక మరియు మనంబు
నరాధిప నధిష్ఠించుచుండి యతడు
మరి విషయములు సేవించుచుండు

10. ఉత్క్రామన్తం స్థితం వాఽపి భుఞ్జానం వా గుణాన్వితమ్ ।
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥

10. వాని వెడలు వాని యుండు వాని
అనుభవించు వాని గుణాన్వితుని
కనలేరు మూఢులైనట్టి వారు
జ్ఞాన చక్షులు సరిగ చూడ గలరు

11. యతన్తో యోగినశ్చైనం పశ్యన్త్యాత్మన్యవస్థితమ్ ।
యతన్తోఽప్యకృతాత్మానో నైనం పశ్యన్త్యచేతసః ॥

11. యత్నము చేయునట్టి యోగులు చూడగలరు
యాత్మ యందు స్థితమైనట్టి వాని
యత్నము చేయుచున్నను యకృతాత్ములైన వారు
యాత్మ లోపల యచేతసులు చూడ లేరు

12. యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్ ।
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్ ॥

12. అంతయు జగముల భాసింప జేయు
ఆదిత్య తేజంబు యద్భుతంబు
అంతయు యగ్ని చంద్రుల వెల్గు గూడ
అంతయు నా ప్రకాశమెంత జూడ

13. గామావిశ్య చ భూతాని ధారయామ్యహ మోజసా ।
పుష్ణామి చౌషధీస్సర్వా స్సోమో భూత్వా రసాత్మకః ॥

13. అందరు ప్రాణుల భరించి యుండు
అందు ధర యందు నేను చేరి యుందు
అదే రీతి నేను సోముండ నగుచు
అంతయు ఔషధముల పుష్టి చేతు

14. అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥

14. అరయు వైశ్వానరుడను నేను నగుచు
ఆశ్రయించియు సర్వ ప్రాణులందు
అరయు ప్రాణాపాన సమాయుక్త మగుచు
ఆరగింతు అన్నము చతుర్విధంబు

15. సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్జ్ఞా న మపోహనం చ ।
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥

15. సర్వ హృదయముల సన్నివేష్ఠుండ నేను
మరి స్మృతి జ్ఞానంబు నపోహ నావల్ల గల్గు
సర్వ వేదముల వలన వేద్యుండ నేను
అరసి వేదముల వేదాంతము జేసితేను

16. ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ ।
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ॥

16. పురుషులు లోకమున రెండు తీర్లు
క్షరాక్షరులు సరి వారి వారి పేర్లు
సర్వ భూతములవి క్షరము జూడు
నరయ నందు కూటస్థుడక్షరుండు

17. ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః ।
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥

17. ఈ త్రిలోకముల దా భరించు నెవరు
మరి యవ్యయంబు నీశ్వరుండు నెవరు
క్షరాక్షరుల కన్న వేరైన వారు నెవరు
పరమాత్మ యా యుత్తమ పురుషుడంద్రు

18. యస్మాత్క్షర మతీతోహ మక్షరాదపి చోత్తమః ।
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ॥

18. క్షరాక్షరుల కన్న నతీతుండు గనుక
వారి కన్న నేను నుత్తముండు గనుక
నుర్వి లోకములందు వేద మందు గూడ
పురుషోత్తముడని పేరు పొందియుంటి

19. యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్ ।
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత ॥

19. ఎన్నగ పురుషోత్తముడు యనచు
నన్ను సరిగ యెవడు దెలిసి కొనును
యన్ని భారత తెలియు వాడనగుచు
నన్ను సర్వ భూతముల పొందుచుండు

20. ఇతి గుహ్యతమం శాస్త్ర మిదముక్తం మయాఽనఘ ।
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత ! ॥

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
పురుషోత్తమప్రాప్తియోగోనామ పంచదశోఽధ్యాయః

20. ఇది గుహ్య తమము ననఘ వినుము
శాస్త్రమును దీనిని దెలిసి కొనుము
బుద్ధిమంతుడగుదువు నీవు యీ బుద్ధి తెలియ
కృతకృత్యుడగుదువు దివ్య పురుషుడు దెలియ

ఇది శ్రీ వ్యాసముని రచనకు నాంధ్రీ కరణంబును,
శ్రీ సీతారాముల పుత్రుండును శ్రీ విద్యా ప్రకాశానందగిరి
స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన
కౌండిన్య నారాయణ ప్రణీతంబును ఉపనిషత్ప్రతి పాదకంబును,
బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును
నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు సంసారవృక్ష వర్ణన, సంసార
వృక్ష బంధన నుండి విముక్తి మార్గము, అసంగశస్త్రము యొక్క విలువ,
జీవాధార చైతన్య శక్తి, క్షర అక్షర భావముల విధము, పురుషోత్తమ
రూపము మరియు పరమాత్మ తత్వము గలపురుషోత్తమ ప్రాప్తి
యోగమను పదునైదవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ షోడశో ఽధ్యాయః

దైవాసుర సంపద్విభాగ యోగః

శ్రీ భగవానువాచ :

1. అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్ ॥

2. అహింసా సత్యమక్రోధ స్త్యాగశ్శాన్తిరపైశునమ్ ।
దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్ ॥

3. తేజః క్షమా ధృతిశ్శౌచ మద్రోహో నాతిమానితా ।
భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత ! ॥

4. దమ్భో దర్పో ఽభిమాన శ్చ క్రోధః పారుష్య మేవ చ ।
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సమ్పదమాసురీమ్ ॥

5. దైవీ సమ్పద్విమోక్షాయ నిబన్ధాయాసురీ మతా ।
మా శుచస్సమ్పదం దైవీ మభిజాతోఽసి పాణ్డవ ॥

6. ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ ।
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు ॥

7. ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః ।
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే ॥

8. అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్ ।
అపరస్పరసమ్భూతం కిమన్యత్కామహైతుకమ్ ॥

శ్రీమద్భగవద్గీత

పదునారవ అధ్యాయము

దైవాసుర సంపద్విభాగ యోగము

వ. పురుషోత్తముండు మరియు నిట్లనియె :-

1. అభయమ్ము వేళలు యన్నింట సుమ్ము
సత్వ సంశుద్ధి గల్గి సరి యుండటమ్ము
జ్ఞాన యోగమున చేరి వ్యవస్థితమ్ము
దాన దమముల దాను పాటించటమ్ము
యజ్ఞములను దాయరసి జేయటమ్ము
స్వాధ్యాయమున సరి దానుండటమ్ము
తపమున మరి దాను చేరటమ్ము
యార్జవమున దాను యెందుండటమ్ము

2. సత్యమహింస యక్రోధమ్ము గూడ
శాంతి త్యాగమ్ము యపైశునమ్ము
భూత దయయు నలోలత్వమ్ము
మార్దవమ్ము హ్రీయు అచాపలమ్ము

3. తేజమ్ము మరి ధృతియు క్షమయు
శౌచ మద్రోహమస్వాతిశయము
మంచివీ సంపదలు భరత పుత్ర
నిజము దైవత్వమున కల్గుచుండు

4. దర్భంబభిమానమ్ము దంబమ్ము
భౌరుషంబసమత్వమ్ము గూడ
మరి క్రోధమ్మజ్ఞానమ్ము కలిసి
పార్థ యాసురీ సంపదలు నీ విధంబు

5. దైవీ సంపదలు సరి మోక్షంబు నిచ్చు
నవి యాసురీ సంపదలు బంధమిచ్చు
నీవు పాండవ దైవ సంపదలపుట్టినంత
ఏ విచారంబు వలదు నీకు శుభము

6. ద్వివిధములు భూతములు లోకమందు
దైవంబు నాసురమని యవి వేరు వేరు
దైవ విధముల గూర్చినపుడె చెప్పి యుంటి
నవి యాసుర విధము లిపుడు చెప్ప బోదు

7. ప్రవృత్తి గాని నివృత్తి గాని నేమి దెలియ లేరు
మరి శౌచంబాచారంబేమియు యుంచ బోరు
వారు సత్వ ప్రవర్తనంబు గూడి నడువబోరు
వారు వినుము చూడ నసురులైన వారు

8. వారు యసత్యమున ప్రతిష్ఠ యీ జగము యనుచు
యేరు ఈశ్వరుండను వాడు లేనె లేడు యనుచు
మరియు పరస్పర సంభూతము గాక నింక యేమి
కారణంబని మరి దాము వాదించుచుండ్రు

9. ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః ।
ప్రభవన్త్యుగ్రకర్మాణః క్షయాయజగతోఽహితాః ॥

9. అట్టి దృష్టిని వారు దాము అవలంబించి
పట్టి దుర్మార్గులుగ్రకర్మల కగ్రులగుచు
నష్టాత్ములు మరియు నల్ప బుద్ధులగుచు
పీడింతురు జగమును నహితులగుచు

10. కామమాశ్రిత్య దుష్పూరం దమ్భమానమదాన్వితాః ।
మోహాద్గృహీత్వాఽసద్గ్రాహా న్ప్రవర్తన్తేఽశుచివ్రతాః ॥

10. దుష్పూరమైన కామము నాశ్రయించి
దంభమభిమాన మదాన్వితులు యగుచు
దప్పుతోవ మోహమున గ్రహించి యుండి
దా ప్రవర్తించుదురు నశుచి వ్రతులు యగుచు

11. చిన్తామపరిమేయాం చ ప్రళయాన్తాముపాశ్రితాః ।
కామోపభోగపరమా ఏతావదితి నిశ్చితాః ॥

11. మరియు అపరిమితమ్ము ప్రళయాంతమ్ము వరకు
చేరి యుండెడు చింతనముల నాశ్రయించి
పరమంబు అవి కామోప భోగమ్ములనుచు
పురుషార్థమవి యని దాము నిశ్చయించు వారు

12. ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః ।
ఈహన్తే కామభోగార్థ మన్యాయేనార్థసఞ్చయాన్ ॥

12. ఆశాపాశము చేత బంధించ బడుచు
అగుచు కామక్రోధ పరాయణులు దాము
అన్ని కామ భోగార్థముల చెందు కొరకు
అన్యాయార్థముల దాము వెదుకు వారు

13. ఇదమద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యేమనోరథమ్ ।
ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్ ॥

13. అన్ని సంపదలు లబ్ధంబు నిపుడు
అంత కోరికలు తీర్చుదును చాల
అర్థము నింత కూడితిని చూడు
అధికము నింక కూడెద నాగుటేల

14. అసౌ మయా హతశ్శత్రు ర్హనిష్యే చాపరానపి ।
ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్సుఖీ ॥

14. ఆ శత్రువును నేనిపుడు చంపితిని
అందరి మిగిలిన వారి జంపుదును
అధిపు డీశ్వరుడు భోగియును నేను
అతి బలశాలి సుఖి సిద్ధుండ నేను

15. ఆఢ్యో ఽభిజనవానస్మి కో ఽన్యో ఽస్తి సదృశో మయా ।
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః ॥

15. ఆఢ్యుండ అభిమాన వంతుండ నేను
అన్యులు నా సదృశంబిల యందు లేరు
అన్ని యాగంబులు నేను చేయింతు
ఆనందమొందెద దాన వీరుండ నేను

16. అనేకచిత్తవిభ్రాన్తా మోహజాలసమావృతాః ।
ప్రసక్తాః కామభోగేషు పతన్తి నరకే ఽశుచౌ ॥

16. అనుచును చిత్త విభ్రాంతు లగుచు
అగుచు మోహ జాల సమావృతులు
ఆసక్తి కామ భోగములందు గలిగి
అసుర స్వభావులు కూలుచుండ్రు

17. ఆత్మసమ్భావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః ।
యజన్తేనామయజ్ఞైస్తే దమ్భేనా ఽవిధిపూర్వకమ్ ॥

17. అవిధేయులు ధన మాన మదాన్వితులు
ఆత్మ సంభావితులు దామగుచువారు
అవిధి పూర్వకముగ నామంబు కొరకు
ఆడంబరముగ యజ్ఞము చేయు వారు

18. అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః ।
మామాత్మాపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాః ॥

18. అహంకారము బలము దర్పంబు
ఆశ క్రోధములను నాశ్రయించెదరు
అవి యన్నియును కల్గి యుండెదరు
ఆత్మ తేజమును చూడకుండెదరు

19. తానహం ద్విషతః క్రూరా న్సంసారేషు నరాధమాన్ ।
క్షిపామ్యజస్ర మశుభా నాసురీష్వేవ యోనిషు ॥

19. అట్టి వారిని ఆ ద్వేష వంతులను
అశుభము చేయుచుండు వారలను
అధమ నరులను అతి క్రూరులను
ఆ వృత్తబంధపు నరకమున త్రోతు నేను

20. ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని ।
మామప్రాప్యైవ కౌన్తేయ ! తతో యాన్త్యధమాం గతిమ్ ॥

20. అట్లు నసుర స్వభావులై యుండు వారు
అవిధేయులు జన్మ జన్మలకు గూడ
ఆత్మ స్థితుడైన నన్ను దెలియ లేరు
అధమ గతికి మరల పోవుదురు చూడ

21. త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః ।
కామః క్రోధస్తథా లోభస్తస్మా దేతత్త్రయం త్యజేత్ ॥

21. అరసి చూడ కామ క్రోధ లోభములు
ఆత్మ నాశముకు మూడు మూలములు
అవి నరకముకు సింహ ద్వారములు
ఆ వానినెపుడు మూసి మరి వదులు

22. ఏతైర్విముక్తః కౌన్తేయ ! తమోద్వారై స్త్రిభిర్నరః ।
ఆచరత్యాత్మన శ్శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్ ॥

22. అర్జునా వినునెవడు యా మూడు ద్వారముల
అతి తమో మార్గముల నెవడు సరి విడుచు
ఆత్మ శ్రేయమాచరించి పరమ ధామంబు చేరు
అతను తనకు స్థిరమైన హితము కావించు

23. యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥

23. ఆ శాస్త్ర విధుల పనుల గావించు నెవడు
అన్నింట దన యిష్టమును సాగించు నెవడు
అతనికి సిద్ధి యనెడి మాటయే లేదు
అతడు సుఖము నింతయు పొందనే లేదు

24. తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ ।
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి ॥

24. కార్యాకార్యముల సరి మార్గము
శాస్త్ర ప్రమాణముల ప్రోక్తము
శాస్త్రములను సరి తెలియుము
తగినట్లు పనులను చేయుము

ఓమ్
ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే దైవాసుర సంపద్విభాగయోగోనామ
షోడశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు దైవాసుర సంపదల వివరణ, దైవ గుణములు, అసుర గుణములు, అసుర స్వభావ ప్రవర్తన, మూడు నరక ద్వారములు, నరక ద్వారముల మూసివేత గల దేవాసుర సంపద్విభాగ యోగమను పదునారవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ సప్తదశో ఽధ్యాయః

శ్రద్ధాత్రయ విభాగ యోగః

అర్జున ఉవాచ :

1. యే శాస్త్రవిధిముత్సృజ్య యజన్తే శ్రద్ధయాఽన్వితాః ।
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః ॥

శ్రీ భగవానువాచ :

2. త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ॥

3. సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత ! ।
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః ॥

4. యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః ।
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః ॥

5. అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః ।
దమ్భాహఙ్కారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥

6. కర్శయ న్తశ్శరీరస్థం భూతగ్రామమచేతసః ।
మాం చైవాన్తశ్శరీరస్థం తాన్విద్ధ్యాసుర నిశ్చయాన్ ॥

7. ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః ।
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు ॥

8. ఆయుస్సత్త్వబలారోగ్య సుఖప్రీతివివర్ధనాః ।
రస్యాస్స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః ॥

9. కట్వామ్ల లవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః ।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః ॥

శ్రీమద్భగవద్గీత

పదునేడవ అధ్యాయము

శ్రద్ధాత్రయ విభాగ యోగము

వ. దివ్య జ్ఞాన ప్రాప్తి కల్గిన ధనంజయుండిట్లనియె :-

1. శాస్త్రములను దెలియ లేక నెవరు
శ్రద్ధయాన్వితులై జీవించు చుండ్రు
అంత కృష్ణ యానిష్ఠ లేమియు గను
సత్త్వమ్ము యగున లేక యగున రాజసమ్ము

వ. మహాపురుషుండిట్లనియె :-

2. శ్రద్ధలు మూడు విధములుండు
ఈ దేహులకు స్వభావమున బుట్టి
సాత్త్వికమ్ము రాజసమ్ము; దామసమ్ము
కొంత యా గూర్చి చెప్పెద నీవు వినుము

3. సత్త్వాను రూపమై గలుగు చుండు
శ్రద్ధ సర్వ జనులకు దగిన యట్లు
శ్రద్ధా మయుండు దాను పురుషుండు
శ్రద్ధ రీతి యనును దాను మనుజుండు

4. యజింతురు దివ్యులను సాత్త్వికులు వారు
రాజసులు యక్ష రాక్షసుల వారు
నిజము విను దామసికులైన వారు
యజింతురు ప్రేత భూతముల వారు

5. శాస్త్ర విహితంబు యెంత గాక యుండు
ఘోర తపములను దాము చేయు వారు
వారు దంబాహంకార సంయుక్తులగుచు
మరి కామరాగ బలాన్వితులు యగుచు

6. పట్టి కష్ట పెట్టుదురు శరీరస్థమైన
యట్టి భూత గ్రామమును బుద్ధి లేక
అట్లు దేహము నందున్న నన్ను గూడ
నట్టి వారు నసురులు దెలియు నీవు

7. విను ఆహారమది మూడు తీర్లు
జనులకు ప్రియము కల్గించు చుండు
దానంబు యజ్ఞము మరియు తపము
కన నవి కూడ యట్లె మూడు తీర్లు

8. సత్వమ్ము ఆయుస్సు మరియు బలము
ప్రీతి ఆరోగ్యము మరియు సుఖము
వృద్ధి జేయు రస్యము స్నిగ్ధంబు స్థిరము
యేది యాహారము యది సాత్త్విక ప్రియము

9. కటువు పులుపు మరియు రూక్షంబు
లవణంబు యూష్ణంబు మరి తీక్షణంబు
నవి దుఃఖ శోకముల నెంతొ కల్గింప చేయు
ఈ విధమాహారము రాజస ప్రియము

10. యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్ ।
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్ ॥

10. అరస్యము పాతబడినది వాసనది జూడ
మరి పాచిబోయినది యెంగిలిది గూడ
కారముది దేహమును మండించు చాల
ఈ రీతి భోజనము దామస ప్రియము దేల

11. అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే ।
యష్టవ్యమేవేతి మన స్సమాధాయ స సాత్త్వికః ॥

11. ఇది జేయ దగునని దలచి యుండి
మది సమాధానము జేసి యుంచి
ఎంతయు ఫలాక్షేప లేక జేయ
సాత్త్వికమ్ము ఆ యజ్ఞమ్ము నండ్రు

12. అభిసన్ధాయ తు ఫలం దమ్భార్థమపి చైవ యత్ ।
ఇజ్యతే భరతశ్రేష్ఠ తంయజ్ఞం విద్ధి రాజసమ్ ॥

12. ఇది జూప దగునని దలచి యుంచి
మది నాడంబరము జేసి యుంచి
అంతయు ఫలాపేక్ష కల్గి జేయ
అది రాజస యజ్ఞమ్ము యగును

13. విధిహీనమసృష్టాన్నం మన్త్రహీనమదక్షిణమ్ ।
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే ॥

13. ఇది అది అని ఏది దెలియ లేక
విధి హీనమ్ము మరి అన్నదానమ్ము కాని
మంత్ర దక్షిణల హీన మగుచు జేయ
శ్రద్ధా హీన యజ్ఞమది దామసంబు

14. దేవద్విజగురుప్రాజ్ఞ పూజనం శౌచమార్జవమ్ ।
బ్రహ్మచర్యమహింసా చ శారీరం తప ఉచ్యతే ॥

14. ద్విజ దేవ గురు ప్రాజ్ఞ పూజనమ్ము
శౌచమ్ము మరియు బ్రహ్మచర్యమ్ము
నార్జవమ్ము మరియు నహింస గూడి
దా జేయ నది శారీర తపము యగును

15. అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ ।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే ॥

15. సత్య వదత్వంబు ప్రియ వదత్వంబు
హితంబు వాక్యంబనుద్వేగకరంబు
స్వాధ్యాయాభ్యాసనంబు సరి కీర్తనంబు
ఇది యంత వాఙ్మయ తపము నండ్రు

16. మనః ప్రసాదస్సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః ।
భావసంశుద్ధిరిత్యేత త్తపో మానసముచ్యతే ॥

16. మనశ్శాంతము సౌమ్యత్వ మదియ
మౌనంబు మరి యాత్మ వినిగ్రహమ్ము
విను భావ సంశుద్ధిన యుండటమ్ము
మానసిక తపము ఇవియంత సుమ్ము

17. శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభిర్యుక్తై స్సాత్త్వికం పరిచక్షతే ॥

17. అధికమైన శ్రద్ధచే తప్తమగుచు
ఈ త్రివిధ తపములు చేయ బడిన
ఎంతయు ఫలాకాంక్షయును లేక
సాత్వికంబని యా తపము నండ్రు

18. సత్కారమానపూజార్థం తపో దమ్భేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్ ॥

18. సత్కారములు తనకు దొరకు కొరకు
మది దంబము యహంకారమ్ము గూడి
యధ్రువము చపలమై యుండు నట్టి
యా తపము రాజసము యండ్రు

19. మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః ।
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్ ॥

19. పట్టు వదలని మూర్ఖపు బుద్ధి తోడ
పట్టి తన శరీరమును బాధించు కొరకు
వట్టిగ పర పీడనము గలుగ చేయు
నట్టి దపమును మరి తామసము యండ్రు

20. దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥

20. దానంబు తగిన ధర్మమనుచు
తన ప్రత్యుపకారంబు తలంపు లేక
కన దేశ కాల పాత్రులు సరిగ నుండ
దానంబు చేయునది సాత్వికంబు యండ్రు

21. యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్ ॥

21. దానమిచ్చిన వచ్చు ఫలము దలచి
తన ప్రత్యుపకారము మనము నుంచి
మనమున పూర్తిగ యిష్టంబు లేక
దానంబు చేయ నది రాజసంబు

22. అదేశకాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే ।
అసత్కృతమవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్ ॥

22. పాత్రుడు కాలంబు సరి లేని యపుడు
సత్కార్యము లేవియు చేయకుండ
విధుల యందు అవజ్ఞాతంబు చూపి
ఏ దానంబు జేయునది తామసంబు

23. ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః ।
బ్రాహ్మణా స్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా ॥

23. ఓం తత్ సత్ యని యీ మూడు పేర్ల
నిర్దేశించి బ్రహ్మము తలుపబడెను
యద్దాని నుండియె వేద బ్రాహ్మణులు
సద్యజ్ఞములు నిర్మించబడెను

24. తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞాదానతపః క్రియాః ।
ప్రవర్తన్తే విధానోక్తా స్సతతం బ్రహ్మవాదినామ్ ॥

24. ఓం యనుచు ఉదాహృత్యంబు చేసి
తద్యజ్ఞ దాన తప క్రియలన్ని గూడ
నయము విధిగ ప్రవర్తించు చుండి
నాయన బ్రహ్మవాదులు చేతు రెపుడు

25. తదిత్యనభిసన్ధాయ ఫలం యజ్ఞతపః క్రియాః ।
దానక్రియాశ్చ వివిధాః క్రియన్తే మోక్షకాంక్షిభిః ॥

25. తత్యే ఫలమని మనమందు చేరి
తద్బ్రహ్మ పొందు ముముక్షువులు గోరి
సద్దాన యజ్ఞ తప క్రియలన్నీ, గూడ
విధములన్ని తాము చేయుచుండ్రు

26. సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే ।
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే ॥

26. సత్ యనెడి శబ్దంబు మొదలు ముందు
సద్భావ మందు మరి సాధుభావ మందు
సత్ యనెడి బ్రహ్మమ్ము వెలుగు చుండు
సత్కర్మ యందు పార్థ సత్కార్యమందు

27. యజ్ఞే తపసి దానే చ స్థితిస్సదితి చోచ్యతే ।
కర్మచైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే ॥

27. సత్ యని యది కూడ తెలియబడును
ఏది యజ్ఞ తపో దానములందు స్థితము
తదర్థీయమైన కర్మలన్నియును గూడ
సత్యని సరిగ విదులచే తెలియబడును

28. అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ ॥

28. అశ్రద్ధ గూడిన హుతము దత్తంబు
తపము మరి నితర కర్మంబు లన్ని
పార్థ నసత్తని యెపుడు విదులు యండ్రు
ఎందు నిహపరమున పనికి రావు

ఓమ్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే శ్రద్ధాత్రయ విభాగయోగోనామ సప్తదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మ విద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు శ్రద్ధా మార్గము, ఘోరతపము, శాస్త్ర వివాహితమైన తీరులు, మూడు విధముల ఆహారము, యజ్ఞము, శారీర వాఙ్మయ, మానసిక తపములు, మూడు విధముల తపము, దానము, ఓమ్ తత్ సత్ యొక్క తత్త్వము, సత్తసత్తుల రీతులు గల శ్రద్ధాత్రయ విభాగ యోగమను పదునేడవ అధ్యాయము సంపన్నము.

శ్రీమద్భగవద్గీత

అథ అష్టాదశో ఽధ్యాయః

మోక్ష సన్న్యాస యోగః

అర్జున ఉవాచ :

1. సన్న్యాసస్య మహాబాహో! తత్త్వమిచ్ఛామి వేదితుమ్ ।
త్యాగస్య చ హృషీకేశ ! పృథక్కేశి నిషూదన ॥

శ్రీ భగవానువాచ :

2. కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః ।
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః ॥

3. త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణః ।
యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమితి చాపరే ॥

4. నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరత సత్తమ! ।
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధస్సమ్ప్రకీర్తితః ॥

5. యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణామ్ ॥

6. ఏతాన్యపి తు కర్మాణి సఙ్గం త్యక్త్వా ఫలాని చ ।
కర్తవ్యానీతి మే పార్థ! నిశ్చితం మతముత్తమమ్ ॥

7. నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే ।
మోహాత్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః ॥

8. దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయా త్త్యజేత్ ।
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్ ॥

9. కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున ! ।
సఙ్గం త్యక్త్వా ఫలం చైవ స త్యాగస్సాత్త్వికో మతః ॥

శ్రీమద్భగవద్గీత

పదునెనిమిదవ అధ్యాయము

మోక్ష సన్న్యాస యోగము

వ. మరియు దెలియ నరోత్తముండిట్లనియె :-

1. సన్యాసంబు గూర్చి మరియు దెలియ
యా త్యాగంబు గూర్చి తత్వంబు నరయ
ఓయి మహాబాహు బహు కోర్కె కలుగు చుండె
దయ యుంచి చెప్పు కేశవ తేట గాను

వ. దేవదేవుండిట్లనియె :-

2. కామ్య కర్మంబులు విడుచుటమ్ము
సన్న్యాసమని యందురు విదులు నందు
చేయు కర్మ ఫలముల పూర్తి విడుపు
దా యందురు త్యాగమని బుధులు నిందు

3. కర్మల త్యజించు దోషమ్ము పగిది
ఆ రీతి చెప్పెదరు విదులు వారు
మరి యజ్ఞ దాన, తపః కర్మ లెపుడు
పార్థ వదలవలదండ్రు బుధులు వీరు

4. భరత సత్తమ నట్టి త్యాగంబు నందు
మరి నానిశ్చయంబు నీవు వినుము
పురుష వ్యాఘ్రు మరి తరచి చూడ
కీర్తితంబు త్యాగమ్ము త్రివిధమ్మునగుచు

5. సద్దాన తపో యజ్ఞ కర్మముల నెపుడు
వదల వలదు నవి చేయదగును
సద్దాన తపో యజ్ఞ కర్మంబు లెపుడు
పార్థ మనిషిని పావనంబు జేయు

6. నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగమును ఫలము వీడి
చేయ దగును పార్థ చేయదగును
నాయన నిశ్చయింబిది నాదు మతము

7. నియతమైన కర్మముల నెపుడు
సన్న్యసించ నుప పద్యంబు గాదు
మాయా మోహమున నేరు గాని
సన్న్యసించిన నది దామసంబు

8. నియతమైన కర్మముల నెపుడు
చేయకుండు నేడు చేత గాదనుచు
చేయుచుండు రాజస త్యాగంబు
దా త్యాగ ఫలమును పొందలేదు

9. నియతమైన కర్మముల నెపుడు
చేయు సంగము మరి ఫలము వీడి
చేయ దగునవి యెవరు చేయు
చేయు సాత్విక త్యాగమ్ము దాను

10. న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే ।
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః ॥

10. అకుశల కర్మల ద్వేషించబోడు
సుకుశల కర్మల నాశించబోడు
త్యాగీ సత్త్వసమావిష్ముడైన వాడు
మేధావి ఛిన్న సంశయుడైన వాడు

11. న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః ।
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే ॥

11. ఈ దేహ భృతులకు గాదు శక్యంబు
వదల కర్మములు లేక శేషంబు
వదలు కర్మ ఫలము లెవడు దాను
నతడు త్యాగిగా పిలువబడును

12. అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్ ।
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్ ॥

12. అనిష్టము నిష్టము మిశ్రమంబు
వినుము మువ్విధములు కర్మఫలము
అన్ని కలుగు ఫల త్యాగము చేయకున్న
కన్న త్యాగంబు జేయ బంధమ్ము వీడు

13. పఞ్చైతాని మహాబాహో! కారణాని నిబోధమే ।
సాఙ్ఖ్యే కృతాన్తే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్ ॥

13. సర్వ కర్మల సిద్ధి పొందు కొరకు
సర్వ కర్మల నంత చెందు కొరకు
సరిగ సాంఖ్యమున చెప్పబడిన
కారణము లైదు నీవు దెలియు

14. అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్ ॥

14. అధిష్ఠానము మరియు కర్త
కరణములు వేరన్ని గూడ
మరి వివిధములైన క్రియలు గూడి
కారణము లైదు దైవమ్ము చేరి

15. శరీరవాఙ్మనోభిర్య త్కర్మ ప్రారభతే నరః ।
న్యాయం వా విపరీతం వా పఞ్చైతే తస్య హేతవః ॥

15. మనో వాక్కాయముల చేత
మనుజుడు కర్మల చేయుచుండు
దా న్యాయంబు విపరీతంబు గాని
వానికా పంచకమే కారణంబు

16. తత్రైవం సతి కార్తార మాత్మానం కేవలం తు యః ।
పశ్యత్యకృత బుద్ధిత్వా న్న స పశ్యతి దుర్మతిః ॥

16. ఈ రీతి యవియుండ కేవలము యాత్మ
కర్త యని యెవడు దలచు చుండు
నకృత బుద్ధి తోన దానంధు డగుచు
అరసి చూడ లేడు వాడెపుడు గూడ

17. యస్య నాహఙ్కృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే ।
హత్వా ఽపి స ఇమాంల్లోకా న్న హన్తి న నిబధ్యతే ॥

17. ఏనికి నాహంకృత భావముండు
ఏని బుద్ధి దేని యందంటకుండు
దాను యీ లోకముల హతము జేసి గూడ
హన్త గాడు నిబంధించబడడు

18. జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా ।
కరణం కర్మకర్తేతి త్రివిధః కర్మసఙ్గ్రహః ॥

18. మరి జ్ఞానమ్ము జ్ఞేయమ్ము పరిజ్ఞాత
ఈ త్రివిధములు కర్మ చోదనంబు
కరణమ్ము కర్మము మరియు కర్త
ఈ త్రివిధములు కర్మ సంగ్రహమ్ము

19. జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణ భేదతః ।
ప్రోచ్యతే గుణసఙ్ఖ్యానే యథావ చ్ఛృణు తాన్యపి ॥

19. జ్ఞానము కర్మము మరియు కర్త
గుణ భేదముల ననుసరించి
గుణ సాంఖ్యమునందు చెప్పినట్లు
విను మూడు తీర్లు మరి తరచి చూడ

20. సర్వభూతేషు యేనైకం భావమవ్యయ మీక్షతే ।
అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥

20. సర్వ భూతములందు యొకటి యనుచు
మరి విభక్తమైన నవిభక్తమనుచు
నరయు నవ్యయ భావంబు నెవడు
నది వాని జ్ఞానమది సాత్వికంబు

21. పృథక్త్వేన తు యజ్జ్ఞానం నానాభావాన్పృథగ్విధాన్ ।
వేత్తి సర్వేషు భూతేషు తజ్జ్ఞానం విద్ధి రాజసమ్ ॥

21. సర్వ భూతములందు వేరు యనుచు
మరి విభక్తమై వేరు రూపమనుచు
నరయు పరమ భావంబు నెవరు
నంద్రు వాని జ్ఞానమును రాజసంబు

22. యత్తు కృత్స్నవ దేకస్మి న్కార్యేసక్తమ హైతుకమ్ ।
అతత్త్వార్థవ దల్పం చ తత్తామస ముదాహృతమ్ ॥

22. మది ఒక దాని యందు నాసక్తుడగుచు
నదియే సర్వమని హేతువేది లేక
తత్త్వార్థము నింత దెలియ దెవడు
అతని జ్ఞానమును తామసము నంద్రు

23. నియతం సఙ్గరహిత మరాగద్వేషతః కృతమ్ ।
అఫలప్రేప్సునా కర్మ యత్త త్సాత్త్విక ముచ్యతే ॥

23. నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగము వీడిఫలము వీడి
చేయ రాగ ద్వేషము లేక యుండి
ఆయట్టి కర్మములు సాత్వికమ్ము

24. యత్తు కామేప్సునా కర్మ సాహఙ్కారేణ వా పునః ।
క్రియతే బహులాయాసం తద్రాజసముదాహృతమ్ ॥

24. కష్ట తరమైన కర్మముల నెపుడు
పట్టి సంగము తోడ ఫలము గోరి
వట్టి యహంకారము తోన చేయ
అట్టి కర్మములవి రాజసమ్ము

25. అనుబన్ధం క్షయం హింసా మనపేక్ష్యచ పౌరుషమ్ ।
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామసముచ్యతే ॥

25. అను బంధము క్షయము హింస
తన బలము నవి తలుప లేక
విను మోహముతో మొదలు పెట్టు
వాని కర్మల యంద్రు తామసంబు

26. ముక్తసఙ్గో ఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః ।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే ॥

26. ముక్త సంగుడహము వీడువాడు
ధృతి యుత్సాహ సమన్వితుండు
సిద్ధస్సిద్ధుల నిర్వికారుండు నెవడు
నతని సాత్వికుడైన కర్త యంద్రు

27. రాగీ కర్మఫలప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకో ఽశుచిః ।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః ॥

27. కర్మఫలముల గోరు రాగి యెవడు
మరి నశుచియు లోభి హింసాత్మకుండు
హర్ష శోకములు రెండు యుండువాడు
నరయ నతని రాజసిక కర్త యంద్రు

28. అయుక్తః ప్రాకృతః స్తబ్ధ శ్శఠో నైష్కృతికో ఽలసః ।
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే ॥

28. ప్రాకృతుండు నయుక్తుడు స్తబ్ధుడతడు
మరియు శఠుడు సోమరి తప్పుచుండు వాడు
దీర్ఘ సూత్రి విషాదియు దానైన వాడు
నరయ నతని తామసిక కర్తయంద్రు

29. బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు ।
ప్రోచ్యమానమశేషేణ పృతక్త్వేన ధనఞ్జయ! ॥

29. బుద్ధి ధృతి గుణ భేదములు గూడ
విధములు మూడు దరచిచూడ
అంతయు వివరించెద మిగులు లేక
ఓ ధనంజయ ! విను శేషంబు లేక

30. ప్రవృత్తిం చ నివృత్తించ కార్యాకార్యే భయాభయే ।
బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధిస్సా పార్థ! సాత్త్వికీ ॥

30. ప్రవృత్తి యేది మరి నివృత్తి యేది
కార్యము యేది, యకార్యమ్ము యేది
మరి బంధమది యేది, మోక్షమేది
పార్థ ! బాగ తెలియు సాత్వికుని బుద్ధి

31. యయా ధర్మమధర్మం చ కార్యం చాఽకార్య మేవ చ ।
అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థ! రాజసీ ॥

31. ధర్మమది యేది, నధర్మమేది
కార్యమును యేది, యకార్యమేది
వేరు విధము యధా తథము గాక
పార్థ యను కొనును రజసి బుద్ధి

32. అధర్మం ధర్మమితి యా మన్యతే తమసా ఽఽవృతా ।
సర్వార్థాన్విపరీతాం శ్చ బుద్ధిస్సా పార్థ! తామసీ ॥

32. అధర్మమును బట్టి ధర్మమనుచు
అంతట విపరీతార్థమును దీయు
అవివేకముచే కప్పబడును
పార్థ ! వినుము యది తామసుని బుద్ధి

33. ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేన్ద్రియక్రియాః ।
యోగే నావ్యభిచారిణ్యా ధృతి స్సా పార్థ! సాత్త్వికీ ॥

33. చెదురదు బెదురనిది చూడ
ఇంద్రియ మనఃప్రాణ క్రియల గూడ
కదలక యోగమున గుర్తు జేయ
సద్రూపము పార్థ ! సాత్వికుని ధృతము

34. యయా తు ధర్మకామార్థా న్ధృత్యా ధారయతే ఽర్జున! ।
ప్రసఙ్గేన ఫలకాంక్షీ ధృతిస్సా పార్థ! రాజసీ ॥

34. ధర్మార్థ కామముల ధార్యంబు జేసి
కర్మ ఫలముల చాల కాంక్ష చూపి
కర్మము లందు మనము గుర్తు చేసి
నిర్మించు పార్థ ! రాజసుని ధృతము

35. యయా స్వప్నం భయం శోకం విషాదం మద మేవ చ ।
న విముఞ్చతి దుర్మేధా ధృతి స్సా పార్థ! తామసీ ॥

35. శోకము స్వప్నంబు కూడి భయము
నింక విషాదము మరియు మదము
తిక్క తోడ పట్టు వదలని తనము
నిక్కము అవియౌను తామసుల ధృతము

36. సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ ! ।
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥

36. కన్న సుఖమును మూడు విధములుండు
వినుము భరతసత్తమ ! చెబుదు నీకు
వాని నభ్యాసమును దానెవడు చేయు
ఆనందము దుఃఖాంతమును పొందు

37. యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్ ।
తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్ ॥

37. మొదలు విషమట్లు యనిపించు
తుదన నమృతమ్ము బోలె నుండు
నాత్మ బుద్ధి ప్రసాదము వల్ల గలుగు
నట్టి సుఖము సాత్వికము యంద్రు

38. విషయేన్ద్రియసంయోగా ద్యత్తదగ్రేఽమృతోపమమ్ ।
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్ ॥

38. విషయేంద్రియ సంయోగమందు గల్గి
రసమమృతంబట్లు నుండు మొదలు
విషము వలె పరిణమించు తుదకు
కష్టమిచ్చు చుండు రజసి సుఖము

39. యదగ్రే చానుబన్ధే చ సుఖం మోహనమాత్మనః ।
నిద్రాలస్య ప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్ ॥

39. మొదలు బంధించు తుదకు గూడ
యెందు మోహమది కలుగజేయు
నిద్ర నలసత్వము ప్రమాదముల పుట్ట
రోదింప జేయు దామసుల సుఖము

40. న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః ।
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిస్స్యాత్త్రిభిర్గుణైః ॥

40. ఈ పృథ్వియందు యెచట లేదు
మరి అంతరిక్షంబు నందు లేదు
ప్రకృతి నుండి సరి గలిగినట్టి
యా త్రిగుణములు వదులు వస్తువేది

41. బ్రాహ్మణ క్షత్రియవిశాం శూద్రాణాం చ పరన్తప! ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥

41. దా బ్రహ్మ జిజ్ఞాసులు సరి క్షత్రులింక
మరి వర్తకము పరిశ్రమ, వారు సేవ చేయు
వేరు వేరు స్వభావములుండు వారు
కర్మలు వివిధములు చేయువారు

42. శమో దమ స్తపశ్శౌచం క్షాన్తి రార్జవమేవ చ ।
జ్ఞానం విజ్ఞానమా స్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్ ॥

42. శమము శౌచము మరియు దపము
దమము క్షాంతియు మరి యార్జవమ్ము
నమ్రత జ్ఞాన విజ్ఞాన మాస్తిక్యంబు
బ్రహ్మ కర్మ స్వభావమట్టలుండు

43. శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్యపలాయనమ్ ।
దానమీశ్వర భావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్ ।

43. శౌర్యంబు తేజంబు మరియు ధృతియు
మరియు దాక్ష్యంబు యుద్ధ సిద్ధమగుట
సరి దానంబు నీశ్వరభావంబు గూడ
క్షాత్ర కర్మ స్వభావమది యట్టలుండు

44. కృషి గోరక్షవాణిజ్యం వైశ్యం కర్మ స్వభావజమ్ ।
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్ ॥

44. గో రక్షణ వాణిజ్యమ్ము కృషియు
వర్తక కర్మ స్వభావమంద్రు
పరిశ్రమత్వంబు సేవనములు
దా శ్రమజేయు వారి స్వభావమంద్రు

45. స్వేస్వే కర్మణ్యభిరత స్సంసిద్ధిం లభతే నరః ।
స్వకర్మ నిరతస్సిద్ధిం యథా విన్దతి తచ్ఛృణు ॥

45. తన తన పనుల సరి చేయు వాడు
కన సంసిద్ధి పొందు నరుడు యగును
తన తన పనుల సరి చేయునంత
వినుము సంసిద్ధి యెట్లు కలుగు

46. యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్ ।
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ॥

46. భూతముల ప్రవృత్తి గల్గించు వాని
ఇది యంత వ్యాపించి యుండు వాని
నతడర్చించి తన కర్మముల వల్ల
పొందు మనుజుండు సంసిద్ధినెపుడు

47. శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

47. విను శ్రేయంబు స్వధర్మము విగుణమై యున్న
అనుష్ఠించి యున్న పర ధర్మమున కన్న
దా నియతమైన కర్మముల నేడు చేయుచున్న
ఎన్నిటికిని కిల్బిషము దాను పొందడన్న

48. సహజంకర్మ కౌన్తేయ ! సదోషమపి న త్యజేత్ ।
సర్వారమ్భా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః ॥

48. దన సహజమైన కర్మము దోషమైన
దాని వదల వలదు కౌంతేయ జూడ
అన్ని కర్మలు కప్ప బడు దోషంబు చేత
అగ్ని యెట్లు కప్పబడు ధూమంబు జేత

49. అసక్తిబుద్ధిస్సర్వత్ర జితాత్మావిగతస్పృహః ।
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి ॥

49. సర్వత్ర బుద్ధి యసక్తముంచి
సరి జితాత్ముడు విగత స్పృహుడు
చేరుచుండు దాను సన్న్యసించి
పరమ నైష్కర్మ సిద్ధి నెపుడు

50. సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽఽప్నోతి నిబోధ మే ।
సమాసేనైవ కౌన్తేయ! నిష్ఠా జ్ఞానస్య యా పరా ॥

50. సిద్ధి చెందిన నెట్లు బ్రహ్మ పొందు
అద్ది నేనిపుడు నీకు చెప్ప బోదు
ఏది పరమ జ్ఞాన నిష్ఠ నెందు
అది క్లుప్తముగా చెబుదు నిందు

51. బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ ।
శబ్దాదీన్విషయాం స్త్యక్త్వారాగద్వేషౌ వ్యుదస్య చ ॥

51. యుక్తుడు బుద్ధి విశుద్ధమైన వాడు
ధృతితో నాత్మను నియమించు వాడు
శబ్దాది విషయముల వీడు వాడు
దా ద్వేష దారగముల త్యజించు వాడు

52. వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః ।
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః ॥

52. మరి వివిక్తసేవి మితాహారిఅయిన వాడు
సరి యత వాక్కాయ మానసుండు
చేరి నిత్యమును ధ్యాన యోగ పరుడు
వైరాగ్యమును సముపాశ్రయించు వాడు

53. అహఙ్కారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్ ।
విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే ॥

53. దా మోహ అహంకారము బలము దర్పంబు
కామము క్రోధము పరిగ్రహము కూడ
నిర్మమతతో వదిలి శాంతి చెందు వాడు
బ్రహ్మ రూపమునకు యర్హుడగును

54. బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాఙ్క్షతి ।
సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥

54. యా బ్రహ్మ భూతుడు ప్రసన్నాత్ముండు
మరి శోకించడు కాంక్షించ డతడు
సర్వ భూతముల సమవర్తి వాడు
పరమ భక్తి యందు కల్గువాడు

55. భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మితత్త్వతః ।
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్ ॥

55. నా భక్తుడు దెలియు నేనెంత వాడ
యొప్పగను దెలియు నేనెట్టి వాడ
నెపుడు దెలియునన్ను సరిగ నతడు
నపుడు తప్పక నాయందు చేరు

56. సర్వకార్మణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః ।
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్ ॥

56. నయము సర్వ కర్మముల నెవడు
చేయు నన్నాశ్రయించి నపుడు
నా యనుగ్రహమును పొందు చుండు
అవ్యయ శాశ్వత పదము పొందు

57. చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః ।
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తస్సతతం భవ ॥

57. అంతయు కర్మము నీ చేతసము తోడ
నిత్యము నా యందు సన్న్యసించి
బుద్ధి యోగముపాశ్రయించి యుండి
సతతము చిత్తము నా యందు నిలుపు

58. మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి ।
అథ చేత్త్వమహఙ్కారాన్న శ్రోష్యసి వినఙ్క్ష్యసి ॥

58. చిత్తము నాయందు చేర్చితేని నీవు
నా దయ వల్ల నీ దుఃఖనది దాట గలవు
అది గాక అహంకారము వల్ల నీవు
నాదు మాట వినవు మునిగెదవు నీవు

59. యద్యహఙ్కారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే ।
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥

59. పొంది యట్టి యహంకారంబు నీవు
యుద్ధము జేయ బోనని తలచి తేని
మిథ్య యావ్యవసాయంబు గూడయౌను
నీదు ప్రకృతియె నిన్ను రణమునకు దోలు

60. స్వభావజేన కౌన్తేయ ! నిబద్ధస్స్వేన కర్మణా ।
కర్తుం నేచ్ఛసి యన్మోహా త్కరిష్యస్యవశోఽపి తత్ ॥

60. కౌంతేయ స్వభావజ కర్మ వలన
బంధితుడవు పూర్తిగ నీవు యగుచు
చేతువు యవశుడవై నీవు రణము
యే దేని మోహము వల్ల చేతుననవు

61. ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున ! తిష్ఠతి ।
భ్రామయన్సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా ॥

61. హృద్దేశమందు యర్జున తిష్ఠించి యుండి
భూతములన్నింటి కీశ్వరుండైన వాడు
యంత్రారూఢుడగుచు తన మాయ చేత
భూతములన్నింటి భ్రమియింప జేయు

62. తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత ! ।
తత్ప్రసాదాత్పరాం శాన్తిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ॥

62. శరణు యట్టి యీశ్వరుని నీవు పొందు
భారత నీవు సర్వభావంబులందు
కరుణా కరుణడతని కరుణ యందు
పరమ శాంతి శాశ్వతస్థానమ్ము నందు

63. ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా ।
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు ॥

63. పరమ జ్ఞానమిది నీకు చెప్ప బడెను
సర్వ గుహ్యముల గుహ్య తరము
యరసి దీని నశేశము విమర్శించి
యర్జున నీవు చేయు నీ యిష్టమట్లు

64. సర్వగుహ్యతమం భూయ శ్శృణు మే పరమం వచః ।
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్ ॥

64. సర్వ గుహ్య తమము నీవు గనుము
పరమ వచనములు చెప్పెదను వినుము
అర్జున నీవిష్టము నాకది చాల ధృఢము
మరి యందు వల్ల చెప్పెద కోరి నీహితము

65. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామే వైష్యసి సత్యం తే ప్రతి జానే ప్రియోఽసి మే ॥

65. మనము నాకు నిచ్చి నా భక్తుడవుగమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
నన్ను పొందెదవు నిజము నీకు శుభము
అగును నా ప్రతిజ్ఞ ఇది ప్రియుడవీవు నాకు

66. సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ॥

66. సర్వ ధర్మముల పరి త్యజించి
శరణంబు నన్ను నొకనినే పొందు
సర్వ పాపముల నుండి నీకు నేను
ధీర మోక్షమిత్తు శోకమ్ము వీడు

67. ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన ।
న చాఽశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి ॥

67. అసభ్యులు నతపస్కులై వారు
సరిగనేమి వినకుండు వారు
అసూయల వారభక్తులైన వారు
ఈ శ్రేష్ఠ వాక్యములకు దగని వారు

68. య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి ।
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః ॥

68. కడు గుహ్య తమము పరమమ్ము దీని
నేడు నాభక్తులకు దా చెప్పుచుండు
వాడు నా పరమ భక్తుండు వినుము
వీడు సంగము మరి నన్ను పొందు

69. న చ తస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః ।
భవితా న చ మే తస్మా దన్యః ప్రియతరో భువి ॥

69. వాని కన్న ప్రియమైన వాడు
మనుజుల లోన నెవడు లేడు
మున్ను గూడ నెవడుండ బోడు
ధన్యుడతని చెంతనుందు నేను

70. అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః ।
జ్ఞానయజ్ఞేన తేనాహ మిష్టస్స్యామితి మే మతిః ॥

70. ఎవడధ్యయించును ధర్మమ్ము దీని
సంవాద మానంబును నెపుడు గాని
యా వాడు జ్ఞాన యజ్ఞమ్ము చేత నన్ను
దివ్యనిష్టనిగ చేయు నీ మాటనాది

71. శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః ।
సోఽపి ముక్తశ్శుభాన్ లోకా న్ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్ ॥

71. ఉత్తమంబు దీని వినును యెవడు
శ్రద్ధ గూడి నసూయ వదలి యెవడు
ముక్తుడగు వాడు శుభ లోకములు చేరి
చెంత నుండు పుణ్య కర్ములైన వారి

72. కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ ! త్వయైకాగ్రేణ చేతసా ।
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రణష్టస్తే ధనఞ్జయ ! ॥

72. చేతసము యేకాగ్ర మగుచు నుండ
పార్థవింటివ నామాటలన్నినీడ
అంత యజ్ఞాన మసమ్మోహమ్ము వీడ
ఓ ధనుంజయ చూచెదే వెలుగు గూడ

అర్జున ఉవాచ :

వ. మహాత్ముడు మహాత్మున కిట్లనియె :-

73. నష్టో మోహః స్మృతి ర్లబ్ధా త్వత్ప్రసా దాన్మయా ఽచ్యుత! ।
స్థితో ఽస్మి గతసన్దేహః కరిష్యే వచనం తవ ॥

73. నష్ట మోహంబు నయ్యె స్మృతియు వచ్చె
మాట నీదినచ్చె నచ్యుత స్థిరము దెచ్చె
కష్టము వేరాయెను సందేహమ్ము విచ్చె
పాటింతు నీ మాట జ్ఞాన మిచ్చె

74. ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః ।
సంవాదమిమమశ్రౌష మద్భుతం రోమహర్షణమ్ ॥

74. ఈ రీతివింటిని యద్భుతమ్ము
పార్థ వాసుదేవ మహాత్ములైన
వారి సంవాదమ్ము జ్ఞాన వాదమ్ము
హర్ష జనకమ్ము రోమ హర్షణమ్ము

75. వ్యాసప్రసాదాచ్ఛ్రుతవా నేతద్గుహ్యతమం పరమ్ ।
యోగం యోగేశ్వరాత్కృష్ణా త్సాక్షాత్కథయతస్స్వయమ్ ॥

75. సద్గురు వ్యాస ప్రసాదమున వింటి
యీ గుహ్య తరము పరమంబు నైన
యోగేశ్వరుడు కృష్ణుండు స్వయము
తగ కిరీటికి చెప్పిన యోగ విద్య

76. రాజన్సంస్మృత్య సంస్మృత్య సంవాదమిమమద్భుతమ్ ।
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః ॥

76. మరి యద్భుత యద్భుత సంవాద మెపుడు
మరపు లేక దలచి దలచి యందు నేను
వారి వారి కృష్ణార్జునుల మాట రాజ
సారె సారెకు దలుప యానందమాయె

77. తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః ।
విస్మయో మే మహాన్ రాజన్ ! హృష్యామి చ పునః పునః ॥

78. యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీ ర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ ॥

హరిః ఓం తత్ సత్
ఇతి శ్రీ మన్మహాభారతే శతసాహస్రికాయాం
సంహితాయాం వైయాసిక్యాం
శ్రీమద్భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే మోక్షసన్న్యాసయోగోనామ
అష్టాదశోఽ ధ్యాయః సంపూర్ణము

77. హరి హరి యను నరు కోరిక
హరి జేరిన యా పరమ పరమ రూపు
పరి పరి యరయన్నర వర
మరి మరి హర్షమేరై పారెన్

78. ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు
ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు
అచట శ్రీయుండు విజయముండు
అచట నీతి ధృవముండు రాజోత్తమ

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండును నైన కొండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబును నగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు మోక్షము, సన్న్యాసము, ఫలత్యాగము యొక్క ఉత్తమత్వము, యజ్ఞ-దాన-తపముల చేయవలసిన ఆవశ్యకత, మూడు విధముల జ్ఞానము, కర్మ, బుద్ధి, ధృతి, సుఖము, నాలుగు విధముల కర్మ స్వభావము, గుణకర్మల విధము, స్వధర్మము యొక్క శ్రేయస్కరత, భక్తి ద్వారా భగవత్తత్త్వము చేరు విధము, నియత కర్మల చేయవలసిన ధర్మము, అంతరాత్మ పరమాత్మల సర్వాంతర్గత, సర్వమయ స్థితి, మానవుని స్వేచ్ఛ, శరణాగతి విధము, పరమ జ్ఞానము తెలియుట, చూచుట, అనుభవించుట మరియు తెలియచేయుట విధము విశ్వరూప దర్శనము గూర్చి స్మరించుట, మార్గద్రష్ట మార్గగాముల కలియిక వలన కల్గు శ్రేయములు గల మోక్షసన్న్యాస యోగమను పదునెనిమిదవ అధ్యాయము సంపన్నము.

IV. 700 శ్లోకాల శ్రీమద్భగవద్గీత

శ్రీ ఆదిశంకరాచార్యుల వారు గీతలో 700 శ్లోకాలను ప్రమాణికం చేసి వాటిపైన భాష్యము వ్రాసినారు. అది ఎంతగానో ప్రసిద్ధికెక్కినదై అతి ముఖ్యమై త్వరలో విజయవంతమైనది.

శ్రీ శంకరులవారి శిష్యులందరూ దానిని ప్రామాణికముగా అంగీకరించినారు.

శ్రీ రామానుజులు, శ్రీ మాధవులు, శ్రీ వల్లభులు మొదలగు ఆచార్యులందరూ ఈ 700 శ్లోకముల ఆధారంగా తమతమ వ్యాఖ్యానాలనూ, టీకాలనూ వ్రాసినారు.

శ్రీయుతులు వాచస్పతి మిశ్రులు, నీలకంఠ చతుర్ధరులు, మధుసూదన సరస్వతీ వారు, శ్రీధరస్వామి, అప్పయ్య దీక్షితులు, అరబింద మహర్షి, డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, స్వామీ శివానంద, కృష్ణచైతన్య, అందరు భూతపూర్వ మరియు ప్రస్తుత శంకరాచార్యులు మొదలగు గొప్ప తత్త్వజ్ఞానులు, ఋషులు, ప్రబోధకులు అందరూ ఈ 700 శ్లోకాల ప్రామాణిక గీతాను తరతరాతలుగా అంగీకరిస్తూ, ఆచరిస్తూ, వ్యాఖ్యానిస్తూ, బోధిస్తూ వస్తున్నారు.

భారతదేశంలోనే కాక విదేశాలలోనూ, హెన్రీడేవిడ్ థోరో, రాబర్ట్ ఒప్పెన్ హీమర్, టిఎస్ ఇలియట్, వారన్ హెష్టింగ్, రాల్ఫ్ వాల్టో ఎమర్సన్, వాన్ హంబోల్ట్, వెబర్, హట్స్‌మెన్, హాప్కిన్స్, డస్సెన్, జాకోబీ, శ్రేడర్, చార్పెంటియర్, అనీబీసెంట్, ఒట్టో మొదలగు ఎందరెందరో తత్త్వవేత్తలు, బోధకులు, రచయితలు ఈ 700 శ్లోకాల గీతాతో ప్రభావితులైనారు.

శ్రీయుతులు గోపాలకృష్ణ గోఖలే, బాలగంగాధర తిలక్, మహత్మా గాంధీ, వినోబా భావే వంటి గొప్ప జ్ఞానులు భగవద్గీత చేత ప్రేరణనందినారు. ఈ 700 శ్లోకాల ప్రామాణిక గీత గొప్పగొప్ప మేధావులు మరియు విశిష్ట వ్యక్తుల నుండి శ్లాఘనీయమైన గౌరవాన్ని పొందింది.

"మీలో సంస్కృతభాషను తెలిసిన వారందరూ వీలైతే ఈరోజే గీతను కొనుక్కొని, అధ్యయనాన్ని ఆరంభించండి. సంస్కృత భాష తెలియనివారందరూ, కేవలం గీతాధ్యయనం కోసమే సంస్కృత భాషను నేర్చుకోవటం ఆరంభించండి. ఈ గీత మీలో నెలకొన్న అన్ని భావనలకు అతీతమైన జ్ఞాన భాండారమని చెప్పగలను." **-మహత్మాగాంధీ**

"క్లైబ్యం మా స్మగమః పార్థః భ.గీ. (11-3) అను ఈ శ్లోకమును చదివిన వారికి గీతాను సాంతం చదివిన ఫలం లభిస్తుంది. ఎందుకనగా ఈ ఒక్క శ్లోకంలో గీత యొక్క పూర్తి సందేశం ఇమిడి ఉన్నది. **-స్వామీ వివేకానంద**

శ్రీమద్భగవద్గీతను అధ్యయనం చేసి దాని సారమును గ్రహించిన వారెవరైనా ఉపనిషత్తులలో ప్రధానమైన బోధనలన్నీ గ్రహించియున్నారని చెప్పవచ్చును. **-స్వామీ చిద్భవానంద**

శ్రీమద్భగవద్గీత ప్రపంచ వ్యాప్తంగా 75 భాషలలో, రెండువేల కన్నా అధిక సంఖ్యాకమైన ప్రచురణలతో వెలసిన ఒక మహా కావ్యం. ఇది ఒక గీతం. తరగతి గదిలో ఉపాధ్యాయుడు బోధించే పాఠమే కాకుండా, ఇదొక తత్త్వజ్ఞానశాస్త్రము కూడా.

-కృష్ణ చైతన్య 1986.

గీతా యొక్క మహత్మ్యము బహు పురాణములలో కీర్తింపబడినది.

శ్లో॥ గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే ।
తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్రవైయ ॥

తా॥ ఎచట గీత పుస్తకమ్ము యుండు
ఎచట గీత పఠనమ్ము యగును
అచట సర్వ తీర్థములు వెలయు
ప్రయాగాదులు నచట వెలుగు **(వరాహ పురాణము : గీత మహాత్మ్యం)**

శ్లో॥ సర్వశాస్త్రమయీ గీతా సర్వదేవ మయో హరిః
సర్వతీర్థమయీ గంగా సర్వవేద మయో మనుః

తా॥ గీత సర్వశాస్త్రమయీ చూడ
హరి సర్వదేవమయుడు గూడ
గంగ సర్వతీర్థమయీ సరిగ
మనువు సర్వదేవమయుడు తెలియ **(మహాభారతము : 6-43-2)**

మహాభాతరము యొక్క అన్ని ప్రచురణలోనూ 700 శ్లోకాల గీతయే ఉన్నది. ఈ అనుబంధ పట్టిక 2లో ప్రతి అధ్యాయములోని శ్లోకాల సంఖ్యలతో పాటు, ఎవరెవరివి ఎన్నెన్ని శ్లోకాలలో వివరింపబడినది.

700 శ్లోకాలు గల గీత ప్రతి అతి ఉపయోగకరముగానూ, లాభదాయకముగానూ, స్ఫూర్తిదాయకముగానూ మరియు వివేకమయముగానూ ఉన్నది. 700 శ్లోకాల గీత ఎన్నియో పవిత్ర స్థలాలు, ఆలయాలలోనూ నియామనుసారముగా ప్రతి దినము పారాయణము చేయబడుచున్నది.

భారతీయులందరూ మరియు ప్రపంచములోని అధిక సంఖ్యాకులు గీతను గురించి ఎఱుగుదురు. వేలాది సంఖ్యాక జనులకు ఈ 700 శ్లోకములు కంఠపాఠమైయున్నవి. యావత్ భారతదేశములోనూ, విదేశాలలోనూ, పాఠశాలలోనూ, ఆశ్రమాలలోనూ, దేవాలయాలలోనూ, గృహాలలోనూ తరచుగా గీత పఠన కార్యక్రమాలు నిర్వహింప బడుతున్నాయి. గీతలోని కొన్ని శ్లోకాలు పలువురికి కంఠస్థమై పలు సందర్భాలలో ఉదహరించబడుతున్నాయి.

ఇదంతా అద్భుతమే. ఐతే మహాభారత కావ్యంలోనే ఈ శ్లోకాల సంఖ్య వివాదాస్పదంగా ఉన్నది. మహాభారతంలోని భీష్మ పర్వములోని 25 నుండి 42 మధ్యన గల 18 అధ్యాయాలలో గీతా ఉన్నది. గీతాలోని చిట్టచివరి శ్లోకం భీష్మపర్వం 42వ అధ్యాయంలో అనగా గీతలో 18వ అధ్యాయంలో ఉన్నది. అది

శ్లో॥ యత్ర యోగీశ్వరః కృష్ణో యత్రపార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీ ర్విజయో ర్భూతిః ధ్రువః నీతి ర్మతి ర్మమః ॥ (భ.గీ : XVIII-78)

తా॥ ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు
ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు
అచట శ్రీయుండు విజయముండు
అచట నీతి ధ్రువముండు రాజోత్తమ !

ఈ చివరి శ్లోకం తర్వాత భీష్మపర్వములోని 43వ అధ్యాయయం మొదలౌతుంది. దానిలోని మొదటి 5 శ్లోకములు గీత మాన (కొలత) శ్లోకములన్ని ప్రసిద్ధినందినాయి.

18వ అధ్యాయములోని 78వ శ్లోకము తరువాత మహాభారతములో చెప్పిన గీత మాహాత్మ్యములోని ఐదు గీత మాన శ్లోకాలు

1. గీతా సుగీతా కర్తవ్యా కిమన్యైః శాస్త్ర సంగ్రహైః ।
యాస్వయం పద్మనాభస్య ముఖపద్మాద్వినిః సృతా ॥
(మ.భా. VI-43-1)

1. గీత సుగీతయై తత్త్వసారము తెలుపుచుండ
అన్యశాస్త్రముల సంగ్రహమ్ము యేల
గీత స్వయమ్ము పద్మనాభు యొక్క
ముఖకమలము నుండి ప్రసరించి యుండె

2. సర్వశాస్త్రమయీగీతా సర్వదేహమయో హరిః ।
సర్వ తీర్థమయీ గఙ్గా సర్వవేదమయో మనుః ॥
(మ.భా. VI-43-2)

2. గీత సర్వశాస్త్రమయీ చూడ
హరి సర్వదేవమయుడు గూడ
గంగ సర్వతీర్థమయీ సరిగ
మనువు సర్వదేవమయుడు తెలియ

చిత్రపటము - 2 శ్రీమద్భగవద్గీత - అధ్యాయములు మరియు 700 శ్లోకముల సంఖ్య

అ. సంఖ్య	అధ్యాయము పేరు	శ్లోక సంఖ్య	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	శ్రీకృష్ణుడు	మొత్తం
I.	అర్జున విషాద యోగము	47	1	25	21	-	47
II.	సాంఖ్య యోగము	72	-	3	6	63	72
III.	కర్మ యోగము	43	-	-	3	40	43
IV.	జ్ఞాన యోగము	42	-	-	1	41	42
V.	కర్మసన్యాస యోగము	29	-	-	1	28	29
VI.	ఆత్మసంయమ యోగము	47	-	-	5	42	47
VII.	విజ్ఞాన యోగము	30	-	-	-	30	30
VIII.	అక్షరపరబ్రహ్మ యోగము	28	-	-	2	26	28
IX.	రాజవిద్యారాజగుహ్య యోగము	34	-	-	-	34	34
X.	విభూతి యోగము	42	-	-	7	35	42
XI.	విశ్వరూపదర్శన యోగము	55	-	8	33	14	55
XII.	భక్తి యోగము	20	-	-	1	19	20
XIII.	క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము	34	-	-	-	34	34
XIV.	గుణత్రయ విభాగ యోగము	27	-	-	1	26	27
XV.	పురుషోత్తమప్రాప్తి యోగము	20	-	-	-	20	20
XVI.	దైవాసుర సంపద్విభాగ యోగము	24	-	-	-	24	24
XVII.	శ్రద్ధాత్రయ విభాగ యోగము	28	-	-	1	27	28
XVIII.	మోక్షసన్యాస యోగము	78	-	5	2	71	78
	మొత్తము	**700**	**1**	**41**	**84**	**574**	**700**
1.	ధృతరాష్ట్రుని శ్లోకములు	1	1				
2.	సంజయుని శ్లోకములు	41		41			
3.	అర్జునుని శ్లోకములు	84			84		
4.	శ్రీకృష్ణుని శ్లోకములు	574				574	
	మొత్తము శ్లోకములు	**700**					**700**

3. గీతా గఙ్గా చ గాయత్రీ గోవిందేతి హృదిస్థితే ।
చతుర్గకార సంయుక్తే పున ర్జన్మ న విద్యతే ॥
(మ.భా. VI-43-3)

3. గీత గంగా గాయత్రీ మరియు
గోవిందుడు కూడ హృదిన యుండ
చతుర్గకార సంయుక్తమగుచు
పునర్జన్మ యిక యుండబోదు

4. షట్శతాని సవింశాని శ్లోకానాం ప్రాహ కేశవః ।
అర్జున సప్తపంచాత్సప్త షష్ఠింతు సంజయః ॥
(మ.భా. VI-43-4)

4. ఆరువందల ఇరువది శ్లోకములు దాను
కేశవుడు బాగుగ చెప్పియుండె
యేబదినేడు అర్జునుండు చెప్పె
అరువదినేడు సంజయుండు చెప్పె

5. ధృతరాష్ట్ర శ్లోకమేకం గీతాయా మానముచ్యతే
భారతామృత సర్వస్వం గీతాయా మథితస్య చ ।
సారము ద్ధృత్య కృష్ణేన అర్జునస్య ముఖేహుతం ॥
(మ.భా. VI-43-5)

5. ధృతరాష్ట్రుడు శ్లోకమొకటి చెప్పె
ఇదియే గీత మానమనగబడియె
భారతామృత సర్వస్వమును మథించి వేసి
గీతసారమును బాగుగ వెలికితీసి
తన చేతి వెన్నముద్ద వోలె
అర్జునుని ముఖమున శ్రీకృష్ణుండు పెట్టె

పైన తెలిపిన గీతమాహాత్మ్యములోని ఐదు శ్లోకముల తరువాత మహాభారతము 6వ పర్వము అ.43.6 పర్వము శ్లోకము నుండి కురుక్షేత్ర సంగ్రామము వర్ణింపబడినది.

ఈ ఐదు శ్లోకములు భగవద్గీత యొక్క మరియు శ్రీకృష్ణ పరమాత్ముని యొక్క మాహాత్మ్యము తెలుపుటయే గాక గీతా యొక్క మాన శ్లోకములూ మరియు ఎవరెవరు, ఎన్నెన్ని శ్లోకములు చెప్పినారో ఈ విధముగా వివరింపుచున్నది.

1. ధృతరాష్ట్రుని ముఖతః	1 శ్లోకము
2. సంజయుని ముఖతః	67 శ్లోకములు
3. అర్జునుని ముఖతః	57 శ్లోకములు
4. శ్రీకృష్ణుని ముఖతః	620 శ్లోకములు
మొత్తము	**745 శ్లోకములు**

ఐతే శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల వారు భాష్యము చెప్పిన ప్రామాణిక గీతలోని శ్లోకాల సంఖ్య ఈ విధముగా ఉన్నవి.

1. ధృతరాష్ట్రుని ముఖతః	1 శ్లోకము
2. సంజయుని ముఖతః	41 శ్లోకములు
3. అర్జునుని ముఖతః	84 శ్లోకములు
4. శ్రీకృష్ణుని ముఖతః	574 శ్లోకములు
మొత్తము	**700 శ్లోకములు**

అనగా మహాభారతములోని భీష్మ పర్వములో చెప్పిన గీతలోని మానశ్లోకములు 745 కాగా ప్రస్తుతము ప్రచారములో ఉన్న ప్రామాణిక గీతాలో 700 శ్లోకాలు మాత్రమే ఉన్నవి. అనగా 45 శ్లోకములు తక్కువ అయినవి.

ఇది ఆశ్చర్య జనకము ! ఈ 45 శ్లోకాలు ఏమైనవి? ఎలా మరుగున పడినవి? ఇవి ఎవరి ముఖతః వెలువడినవి? దానిలోని విషయ వస్తువు ఏమిటి ? జ్ఞాన స్వరూపులు వివేచనశీలురైన శంకర భగవత్పాదులు 700 శ్లోకాలను ప్రామాణికముగా అంగీకరించి ఆమోదించినారు. వీటిని ఇతర ఆచార్యవర్యులు, జ్ఞానులు కూడా అంగీకరించియున్నందున, అజ్ఞాత శ్లోకాల ప్రశ్న ఎక్కడ ఉన్నది ?

శ్రీ ఆదిశంకరులు ఆమోదించుటయేగాక, వారి తరువాత గురువులందరూ దానిని అంగీకరించియున్నందున గీతలోని 700 శ్లోకాల పాఠమే ప్రామాణికమని అంతటా గాఢముగా విశ్వసిస్తూ ఉన్నారు. శ్రీ ఆదిశంకరులవారు సర్వోత్కృష్టమైన

వివేకమునకూ, సునిశితమైన బుద్ధికీ సాకారులైయున్నారు. వీరి కాలములో లభ్యమైన మహాభారతము యొక్క వివిధ పాఠములను అధ్యయనము చేసిన తరువాతనే శ్లోకాలను 700గా నిర్ధారించియుందురు !

నిజానికి మహాభారతము యొక్క నాలుగు పాఠాంతరాలు అనగా కలకత్తా, ముంబాయి, మద్రాసు, పూణె వారివేగాక, క్రొత్తగా వెలువడిన పలు ప్రచురణలు, సాత్వలేకర్ గారి ప్రతి, "BORI–భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్" ప్రతి, గీతాప్రెస్ వారి ప్రతి, చిత్రశాల ప్రతి, ఇత్యాదులతో పాటు నీలకంఠీయ వ్యాఖ్యతో కూడా గీతా శ్లోకాల సంఖ్య 700 గానే వివాద రహితముగా ఉన్నవి.

ఈ కారణాల వలన గీతలోని ప్రామాణిక శ్లోకాలు 700 మాత్రమేయనీ, భీష్మ పర్వము 43వ అధ్యాయములో అదనముగా వచ్చిన 45 శ్లోకాల మానము గురించి వున్న ఐదు శ్లోకములు తరువాతి కాలములలో వచ్చిన చేర్పుకూర్పులే కావచ్చునని ఎందరో విద్వాంసులు అభిప్రాయపడినారు.

గీత మాహాత్మ్యములోని పైన ఉదహరించిన ఐదు మాన శ్లోకాలు కలకత్తా ప్రతిలోగానీ భండార్కర్ ప్రాచ్య గ్రంథ పరిశోధనా సంస్థ (బోరి) (భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్) వారి ప్రతిలోగానీ కనిపించడం లేదు. కేవలం పూణె మరియు మద్రాసు ప్రతులలో మాత్రమే అది ఉన్నందున పై నిర్ధారణలకు బలము చేకూరుచున్నది.

ఎన్నెన్నో పరిశోధనలు జరిపిన తరువాత వెలువడి ఎందరెందరి చేతనో ఆమోదింపబడిన 'బోరీ' ప్రతిలో ఈ ఐదు శ్లోకాలకు చోటులేకపోవుట మరియు నీలకంఠ చతుర్ధరుడు ఎంతగానో శ్రమించి పరిశోధించి కూర్చిన నీలకంఠ వ్యాఖ్య ఆధారముగా వెలువడిన పూణే ప్రతిలో వీటికి చోటు దక్కటమూ, ఈ రెండు ప్రతులూ సమానముగా జనామోదము కలిగియుండటమూ మొదలైన కారణాల వల్ల ఈ వివాదము ఇంతటితో అంతము అయ్యేది కాదు.

కావున మనమిప్పుడు శ్రీ ఆదిశంకరుల వారి ప్రామాణికముతో పాటు వ్యాస భారతములోని మానశ్లోకాలను, ఒకవైపూ – మరియు (బోరి) (భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్) మరియు నీలకంఠ వారి ప్రతిని కూడుకుని మరొకవైపు ఉంచుదాము. ఈ రెండు అవస్థలు కూడా సమానముగా తూగుచున్నప్పటికీ 745 శ్లోకాల పాఠానికన్నా 700 శ్లోకాల పాఠానికే ఎక్కువ మొగ్గు చూపుచున్నది.

ఈ లేఖకుని గురుదేవులైన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు వారి సుప్రసిద్ధమైన మరియు ప్రేరణాత్మకమైన రచన గీతామకరందం (1963)లో ఇలా వ్రాసియున్నారు. "మహాభారతములోని గీతలో 745 శ్లోకాలు ఉండినట్టు చెప్పబడుచున్ననూ, ప్రస్తుతము 700 శ్లోకాలు మాత్రమే లభ్యమగుచున్నవి. గీత అ–XIII–1 లోని ఒక శ్లోకము ఇలా చెప్పుచున్నది.

అర్జున ఉవాచ :

శ్లో॥ ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞమేవ చ ।
ఏతద్ వేదితుమిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ ॥

వ. భక్తి మార్గము నెరిగిన పార్థునకు పరమాత్మకు యిట్టనియె :

ప్రకృతి యేది పురుషుండు నెవరు ?
క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు ?
మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది ?
కేశవ ! అదియంత వినగోరుచున్నాను నిపుడు

పై శ్లోకము మహాభారతములోని కొన్ని ప్రతులలో ఉన్నది. దీనిని సైతము కలుపుకొన్నచో శ్లోకాల సంఖ్య 701కు చేరుచున్నది. మిగతా 44 శ్లోకాలను గురించి పరిశోధించినవారు చాలా అరుదుగా ఉన్నారు. రాజస్థాన్ కథియావార్ ప్రాంత పండితులు కొందరు శ్రీమద్భగవద్గీత యొక్క తాళపత్ర గ్రంథాల ప్రతులనూ, అలాగే 755 శ్లోకాలు గల ఒక భూర్జపత్రాల వ్రాతప్రతిని (భోజపత్రి)ని శోధించియున్నారని తెలియవచ్చుచున్నది. ఐతే ఈ 755 శ్లోకాల సంఖ్య కూడా మహాభారతములోని సంఖ్యకు పోలికలేకయున్నది. ఏది ఎట్లున్ననూ మహాభారతములోని అదనపు 44 శ్లోకాలు కాలగర్భములో కలిసిపోయినవి.

ఐతే ఈ విషయము పైన పండితులు ఎన్నో పరిశోధనలు చేయవలసిన అవసరము ఉన్నది."

గురువుల గారి గీతామకరందం (1963)లో శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు ఈ లేఖకుని యొక్క చేతనను జాగృతంచేసి, అతని ఆధ్యాత్మిక జీవనంలోనూ, పరిజ్ఞానంలోనూ గీతామకరందం ద్వారా పూర్తిగా మార్పు తెచ్చినందులకు

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారికి ఎంతగానో అతను ఋణపడియున్నాడు.

మరుగైపోయిన 44 (45) శ్లోకాలను శోధించాలనే గురువు గారి ఆదేశం రచయిత మనస్సులో 1983 సంవత్సరం నుండి స్పందించుచున్నది.

మొదట మనం ఈ మరుగుపడిన శ్లోకాలు ఎవరెవరివి ? ఎన్నెన్ని ? అనే విషయం పరిశీలిద్దాము.

	700 శ్లోకములు	745 శ్లోకములు	హెచ్చు తగ్గులు
1. ధృతరాష్ట్రుడు	1	1	-
2. సంజయుడు	41	67	+26
3. అర్జునుడు	84	57	-27
4. శ్రీకృష్ణుడు	574	620	+46
మొత్తం	**700**	**745**	**+45**

ధృతరాష్ట్రుని ఒకే ఒక శ్లోకం రెండు పాఠాలలోనూ ఉన్నందున ఎలాంటి వివాదం లేదు.

సంజయుని మరియు అర్జునుని శ్లోకాలు 700 శ్లోకాల పాఠంలో వెరసి 41+84 అనగా 125 మరియు మహాభారత పాఠంలో 67+57=124. ఈ రెండు మొత్తాలు దాదాపు సమానముగానే ఉన్నవి. (ఒక శ్లోక భేదము కలదు). కాబట్టి వీటి పరిష్కారం సులభంగానే చేయవచ్చును. అయితే శ్రీకృష్ణుని శ్లోకాలలోని వ్యత్యాసం 620-574=46 వరకు ఉన్నది. కాబట్టి అర్జునుని మరియు సంజయుని రెండు మొత్తాలను పరిగణించి చూస్తే శ్రీకృష్ణుని శ్లోకాలే 45 వరకు మరుగైపోయినట్టు స్పష్టమౌతున్నది. ఇప్పుడు వీటిని మనము గుర్తింపవలసియున్నది.

సంజయుని శ్లోకాలు ప్రామాణిక పాఠంలో 41 గానూ మరియు మహాభారత పాఠంలో 67 గానూ అనగా వ్యత్యాసం 26 వరకు ఉన్నవి. అదే విధంగా రెండు పాఠాలలోని అర్జునుని శ్లోకాల వ్యత్యాసం (84-57=27 అనగా 27 శ్లోకాలు అధికంగా ఉన్నవి. దీని నుండి 26 శ్లోకాలను సంజయుని శ్లోకాలను కూడితే అర్జునునికి ఒక శ్లోకం అధికంగా మిగిలింది.

ఇంకొక వైపు శ్రీకృష్ణుని శ్లోకాల సంఖ్యలో 620-574 అనగా 26 శ్లోకాలు అదనంగా చేరవలసియున్నది. దీనిలో అర్జునుని శ్లోకాలలో మిగిలిన ఒక్క శ్లోకాన్ని శ్రీకృష్ణుని శ్లోకాలకు చేర్చితే ఇంకా 45 శ్లోకాలను శోధింపవలసియున్నది. కాబట్టి ఇప్పుడు 700 లకు మించిన శ్లోకాలు గల ప్రతులను అన్వేషింపవలసిన అగత్యం ఉన్నది.

ఐతే ఈ శోధనలకు ముందుగా, మహాభారత కావ్యానికే మూడు భిన్న పాఠాలు ఉన్నవన్న విషయం గుర్తుంచుకోవాలి. అవి 8,800 శ్లోకాలు గల జయకావ్యము, 24,000 శ్లోకాలు గల భారతము మరియు ఒక లక్ష శ్లోకాలతో ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్న మహాభారతం.

కాబట్టి ఈ సనాతనమైన జయ మరియు భారతాలలోని గీతలలో తక్కువ సంఖ్యలు గల శ్లోకాలు ఉండియుండుట బహుశః సాధ్యమైయుండును. ఈ విషయాన్ని గుర్తుంచుకొన్న తరువాతనే మనము 745 శ్లోకాల గీత ప్రతులను అన్వేషించుటకు పూనుకోవాలి.

అట్టి పథ నిర్దేశకుడు, పథగామి, మనఃసంకల్పుడు మరియు అన్వేషకుడు అయిన ఆ మహనీయుడే సౌరాష్ట్రంలోని గోండాల్ వాసియైన ఆచార్య శ్రీ చరణ తీర్థ మహరాజ్ గారు.

వీరు 700 లకు మించిన శ్లోకాలు గల పలు రకాల గీత ప్రతులను సమీకరించుటలో సఫలీకృతులై భారతీయ అధ్యాత్మిక రంగానికి గొప్ప యోగదానం చేసియున్నారు.

శ్రీ జీవరాం కాళీదాస శాస్త్రి-గోండాల్ రసశాల-భోజపత్రి గీత-భువనేశ్వరీ పీఠం-ఆచార్యశ్రీ చరణ తీర్థ మహరాజ్ గారు

ఆచార్యశ్రీ చరణతీర్థ మహరాజ్ గారు సౌరాష్ట్ర కథియనార్ ప్రాంతంలోని గోండాల్ నగరానికి 80 కి.మీ.ల దూరంలో

గల 'మేవాస' గ్రామములో సం. 1938 అనగా క్రీ.శ. 1882లో వసంత పంచమి రోజున 'జీవరామశాస్త్రి' నామాంకితుడుగా జన్మించినారు. వీరు సామవేద-కౌతుమీశాఖీయ-శ్రీవత్సస గోత్రజులు. వీరు 8 ఏండ్ల బాల్యంలోనే తండ్రిని కోల్పోయినారు. వీరిది అతి బీద కుటుంబం విద్యార్జన కోసం విరాళాలపై ఆధారపడేవారు. వీరు చదువు కోసం గోండాల్‌లోని తమ మేనమామ గారి ఇంటిలో ఉండి గొప్ప గురువు అయిన కేవలరాం లీలాధర శాస్త్రి గారి వద్ద సంస్కృత భాష మరియు సాహిత్యం అభ్యసించినారు. 17 ఏండ్ల వయసులోనే జీవరాం గారు 'శాస్త్రి' పట్టాను సంపాదించినారు. తదుపరి వీరు బొంబాయికి వెళ్ళి అక్కడి వేంకటేశ్వర ముద్రణాలయంలో శాస్త్రిగా కొంతకాలం పనిచేసి అనంతరం తమ స్వగ్రామమైన మేవాసాకు తిరిగి వచ్చినారు. తదుపరి కాలంలో వీరు గిర్నార్ పర్వతాలను దర్శించుటకై వెళ్ళి అక్కడ మహాయోగి హిమాలయ తపస్వియైన అచ్యుతానందజీ గారిని కలిసికొన్నారు. ఆ మహనీయుని వద్ద యోగము, ఆయుర్వేదం, మంత్ర తంత్ర శాస్త్రాలు, జీవశాస్త్రం మొదలైన శాస్త్రాలను అభ్యసించి, ఆయా విద్యలలో ప్రవీణులైనారు.

మొట్టమొదట శ్రీ జీవరామశాస్త్రి గారు క్రీ.శ. 1910 (సం. 1966)లో మేవాసలోనే ఒక ఔషధ శాలను స్థాపించినారు. అది క్రీ.శ. 1912లో గోండాల్‌కు తరలింపబడినది. అక్కడ వారు గోండాల్ సంస్థానం మహారాజా సర్ భగవంతసింహ్‌జీ గారికి అత్యంత సన్నిహితులై 1914లో గోండాల్ రసశాల (ఆయుర్వేద ఔషధాల కార్మగారాన్ని) స్థాపించినారు.

శ్రీ శాస్త్రి గారు తమ 30 ఏండ్ల వయస్సులో "ఆర్యవైద్య శాస్త్రముపై లఘు చరిత్ర" అను గ్రంథాన్ని రచించి మహారాజా వారి ప్రోత్సాహంతో ఒక ఆయుర్వేద పత్రికను ప్రారంభించినారు. వీరు తమ ఆయుర్వేద ఔషధాలను ధనిక పేద అనే భేదభావం లేకుండా అన్ని వర్గాలకు సేవలందించినారు. వీరిని క్రీ.శ. 1916లో 'రాజవైద్య' బిరుదులతో సత్కరించినారు. ఆ సమయానికి వీరు సంస్కృత భాషలోనూ మరియు పలు మత గ్రంథాల విషయాలలోనూ నిష్ణాతులైనారు. వీరు **"రాజవైద్య జీవరాశు కాళీదాసశాస్త్రి"**గా కథియావార్ ప్రాంతములో ఖ్యాతి గాంచినారు.

1915లో కథియావార్ ప్రాంత వాసియైన శ్రీ మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ గారు గోండాల్‌లోని 'రసశాల'ను సందర్శించిన సందర్భములో వీరు 'మహాత్మా' బిరుదాంకితులైనారు. శ్రీ కాళీదాస్ శాస్త్రి గారు అర్పించిన ఈ బిరుదు నామంతోనే శ్రీ రవీంద్రనాథ టాగోర్ గారు గాంధీజీ గారిని 'మహత్మా' అని సంబోధింపసాగినారు. ఐతే ప్రజలలో చాలా వరకు టాగోర్ గారే గాంధీజీకి 'మహాత్మా' బిరుదును ప్రసాదించినారనే అపోహ పడినది.

అనతి కాలంలోనే గోండాల్ రసశాల అత్యాధునికమైన ఆయుర్వేద ఔషధాలను, జీవశాస్త్రాలకు మరియు సంస్కృత సాహిత్యానికి ప్రాప్తి స్థానముగా పేరు గాంచింది. శ్రీ జీవరామ కాళీదాసు శాస్త్రి గారు ఆయుర్వేద సంస్కృత సాహిత్యము అనగా నాటకములు, కావ్యములు కర్మపద్ధతి, తంత్ర శాస్త్రము, చరిత్ర మొదలగు పలు విషయ వస్తువులపైన 175 గ్రంథాలను రచించినారు. వీరు వ్రాసిన 'రసోద్ధార తంత్ర" ఆయుర్వేద శాస్త్రానికి ఎంతగానో విలువైన గ్రంథంగా వెలసినది.

గోండాల్ రసశాల గ్రంథాలయం 2000లకు పైబడి వ్రాత ప్రతులకు, తాళపత్ర గ్రంథాలకు, ఆయుర్వేద, సాహిత్య మరియు అధ్యాత్మిక గ్రంథాలకు కేంద్ర స్థానము అయినది.

విద్యార్థి దశలోనే వీరు గీతాపై అధ్యయనం అలవాటు చేసికొన్నారు. తదుపరి వీరు గీత పై గల పలు వ్రాత ప్రతులను తాళపత్ర సంపుటాలను సంకలనం చేసినారు. ఈ అధ్యయన ప్రక్రియలో ఐదు మహాభారత కొలమాన శ్లోకాలు వీరి దృష్టిని ఆకర్షించినవి. తత్కారణంగా వీరు మిగతా అదనపు శ్లోకాల శోధనకు పూనుకొన్నారు. ఈ అదనపు శ్లోకాలను గ్రంథస్థం చేయవలసిన అవసరాన్ని గుర్తించినారు.

క్రీ.శ. 1937లో వీరు "కాశ్మీరీ పాఠానుసారిణి గీత" అనే 12 పత్రాల వ్రాతప్రతిని సంపాదించినారు. ఈ ప్రతిలో వీరు 20 అదనపు శ్లోకాలతో పాటు, 250 పాఠభేదాలను గుర్తించినారు.

ఇది ఈక్రింది విధముగా పరిసమాప్తమైంది.

"ఇతి శ్రీమద్భగవద్గీతాయా మోక్ష సంన్యాసయోగే నామాష్టాదశోఽధ్యాయః ॥౧౮॥

తత్సమాప్తౌ గీతా సమాప్తిర్భవేత్ ॥ శ్రీహరిః ఓం ॥ శుభం భూయాత్ ॥ నందంతు యావచ్చంద్రదివాకరౌ ॥ భూ శ్రీ॥ సం

౧౨౩౭ వర్షే మితి జ్యేష్ఠ శుక్ల పంచమ్యాం గురౌ దినే పూర్ణా । ఇతి శ్రీమద్ భగవద్ గీతా సమాప్త ॥
గంగా శంకర పఠనార్థమ్ ॥ గణపత్ వ్యాసేన స్తంభ తీర్థే లిఖితం । ఛః । ప్రతి లిపి సం ౧౫౯౪ వర్షే చైత్రం...
పూజ్యా విమలగణిశిష్య - మునిసింహ విమలాదేశిత్ కృతీ ।"

పై పాఠము యొక్క అనువాదం ఇలా ఉన్నది.

"ఇది శ్రీమద్ భగవద్గీతలోని మోక్ష సంన్యాస యోగము అను పేరు గల అష్టాదశాఽధ్యాయము ॥18॥ దీనితో గీత సమాప్తము అగుచున్నది. ॥ శ్రీ హరిః ఓం ॥ శుభమగుగాక ॥ ఇది ఆచంద్రతారార్కం ఆనందమును ఇచ్చుగాక ॥ ఆరుశ్రీలు॥ సంవత్ 1237లోని జ్యేష్ఠ శుక్ల పంచమి గురువారం నాడు ఈ శ్రీమద్భగవద్గీతా సమాప్తమైనది. ఇది గంగాశంకరుని పఠనార్థము గణపతి వ్యాసము చేత స్తంభ తీర్థమునందు వ్రాయబడినది. ॥ఆరు॥ (శ్రీలు.....) మునిసింహుని చేత రాయబడినది", దీని ప్రతి లిపిని 1594లో విమలుగణి ఆదేశానుసారము చైత్ర మాసములో పూజ్యులు విమలగణి శిష్యుడైన మునిసింహుని చేత వ్రాయబడినది."

స్థంభ తీర్థమనగా-ఖంబాత్-కాంబే. గణపతి వ్యాసుడు-ఇది లేఖకుని స్వీయనామము ఐనా కావచ్చును లేదా వ్యాస భగవానుడు నుడువగా శ్రీ గణేశుడు వ్రాసినారనీ అన్వయింపవచ్చును.

క్రీ.శ. 1533 (సం. 1594)లో పార్శ్వ మాత్ర లిపి సంస్కృతంలో వ్రాయబడిన ఈ 12 ఆకుల ప్రతి, అంతకు పూర్వమైన అనగా క్రీ.శ. 1180 (సం.1236)లో వ్రాయబడిన మరొక లిఖిత ప్రతికి ప్రతిలిపిగా వ్రాయబడినది.

ఈ ప్రతిలో అదనముగా 20 శ్లోకాలు లభించటం రాజవైద్య శ్రీ జీవరామ కాళీదాస్ మహరాజ్ జీ గారికి ఎంతో హర్షదాయకమయినది. ఇది 745 శ్లోకాల గీతా శోధనకు తొలి అడుగు అయినది. వీరు ఈ పత్ర లిఖిత ప్రతిని నిశితముగా పరిశోధించి మొదటి గోండాల్ గీతా. (గోండాల్ గీత-1)గా జూన్ 1937 ప్రకటించినారు. ఈ గీతకు "సిద్ధిధాత్రి" పేరుతో ఒక పీఠికను మరియు 'చంద్రఘంట' పేరుతో వ్యాఖ్యానమును ఆంగ్లములో వ్రాసినారు. దీనిలో లభించిన 21 అదనపు శ్లోకాలు

శ్రీ భగవానువాచ :	**భగవంతుడు చెప్పుచున్నాడు**
1.(II-11) త్వం మానుష్యేణోపహతాంతరాత్మా *విషాదమోహాభి భవాద్విసంజ్ఞః ।* *కృపాగ్రహీతః సమవేక్ష్యబంధూన్* *అభిప్రపన్నాన్ముఖమంతకస్య ॥*	*II-11* మానుషత్వము వలన పహృతాంతరాత్మవైనావు నీవు విషాదమోహముల వలన నీ గుర్తు మరచినావోయి నీవు అంతక ముఖమున బాగుగ నిలిచి యుండినట్టి వారి నీ బంధువుల సమవేక్షించి కృపాళువైనావు నీవు
2.(II-51) యస్యసర్వేసమారంభాః నిరాశీర్బంధనాస్త్విహ *త్యాగేయస్య హుతం సర్వం సత్యాగీచ బుద్ధిమాన్*	*II-51* ఎవరి సమారంభములుయన్ని ఆశాబంధములు లేకయుండు త్యాగమున నెవరివన్ని నర్పించబడియె అతడే త్యాగి బుద్ధిమానుండు గూడ
3.(III-37)భవత్యేష కథం కృష్ణ కథం చైవ వివర్ధతే । *కిమాత్మా కః కిమాచారస్తన్మమాచక్ష్వపృచ్ఛతః ॥*	*III-37* కృష్ణ ! అది ఎట్లు కలుగుచుండు మరియెట్లు వివర్ధిల్లుచుండు దాని మూలమేది మరి అదియునేది అది చరించునెట్లు చెప్పుమిపుడు
4.(III-38)ఏష సూక్ష్మః పరః శత్రుః దేహినా మింద్రయైః సహ। *సుఖతంత్ర ఇవాసీనో మోహయన్ పార్థ తిష్ఠతి ॥*	*III-38* ఇది సూక్ష్మమ్ము పరమ శత్రు దేహుల ఇంద్రియముల గూడి సుఖీతంత్రమైనట్లాసీనమగుచు పార్థ ! మోహింప చేయుచుండు
5.(III-39)కామక్రోధమయో ఘోరః స్తంభదర్ప సముద్భవః *అహంకారోఽభిమానాత్మాదుస్తిరః పాప కర్మభి*	*III-39* కామక్రోధమయము ఘోరమ్ము దంబదర్ప సముద్భవకారకము అహంకారము అభిమానాత్మ పాపకర్ములు దానిని దాటలేరు

6.(III-40) హర్షమస్య నివర్తిషశోకయస్యదదాతిచ ।
భయంచాస్య కరోత్యేష మోహంమస్తు ముహుర్ముహుః ॥

III-40 మనుజుల హర్షంబు హరింపచేయు
బాగుగ శోకింప చేయుచుండు
భయమును కల్గించుచుండు
మరల మరల మోహింప చేయు

7.(III-41) స ఏష కలుషః క్షుద్రఃశ్చిద్రప్రేక్షీ ధనంజయ ।
రజః ప్రవృత్తో మోహాత్మా మనుష్యాణాముపద్రవః ॥

III-41 ధనంజయ ! కాలుష్యమదియ
క్షుద్రము ఛిద్రముల వెదకుచుండు
రజసప్రవృత్తి మోహాత్మ మదియ
మనుజులకు ఉపద్రవ కారకమ్ము

8.(V-18) స్మరంత్యోఽపి ముహుస్త్వేతత్స్పృశంత్యోఽపి స్వకర్మణి ।
సక్తా అపి న సజ్జంతి పంకే రవి కరా ఇవ ॥

V-18 స్మరించినను మరల మరల వారు
స్పృశించినను స్వకర్మలను వారు
సక్తులైన గూడ అంటకుండ్రు
రవి కిరణములు బురదనంటనట్లు

9.(VI-41) లిప్సమానః సతాం మార్గం ప్రమూఢో బ్రహ్మణ పథిః ॥

VI-41 సన్మార్గమున ఆసక్తియున్న గూడ
బ్రహ్మ పథమున ప్రమూఢుడగుచు

10.(VI-42)అనేకచిత్తోఽవిశ్రాంతో మోహస్యైవ వశం గతః ।

VI-42 అనేకచిత్త అవిశ్రాంతుడగుచు
మోహవశుడైన యతడు

11.(VII-24) యక్షాన్విద్యాధరాన్యాంతి గంధర్వస్తత్పరాయణా ।
భూతాన్భూత యజోయాంతి మద్భక్తా యాంతిమామికం ॥

VII-24 యక్షులను విద్యాధరుల గంధర్వుల గూడ
వారివారి భక్తులు కొలచుచుండ్రు
కొలతురెవరిని వారిని పొందు చుండ్రు
కొలువ నన్నె దప్పక నన్ను పొందగలరు

12.(VII-22) యంప్రాప్య న పునర్జన్మ లభంతే యోగినోఽర్జున ।

VII-22 ఎవరు ప్రాప్తించినంత అర్జున !
యోగులకు ఇక పునర్జన్మ లభించబోదు

13.(IX-7) ఏవం హి సర్వభూతేషు చరామ్యనభిలక్షితః ।
భూతప్రకృతిమాస్థాయ సహచైవ వినైవచ ॥

IX-7 అట్లె సర్వభూతములందు చరింతు నేను
కనిపించకుండి లక్ష్యము గాకుండి కూడ
భూత ప్రకృతినాశ్రయించి యుందు నేను
వానితోడ లోన కూడ మరి బయట కూడ

14.(XI-23) నారాయణోఽహం పురుషః శివోఽహం
బ్రహ్మోఽహమస్మి సకలోఽహమస్మి ।
పూర్ణోఽహమీశశ్చ పురాతనోఽహం
హిరణ్మయో జ్ఞాన రూపోఽహమస్మి ॥

XI-23 నారాయణుండు పురుషుండు శివుడు నేను
బ్రహ్మమును నేను సకలమ్ము కూడ నేను
పూర్ణము నేను ఈశ్వరుండు పురాతనుండు నేను
హిరణ్మయుండు జ్ఞాన రూపుండు నేను

15.(XI-29) త్వత్తేజసా విహితా నూనమేన ।
తథాహీమే త్వచ్ఛరీర ప్రవిష్టాః ॥

XI-29 నీ తేజమున విహితులైన వారి జూచుచుంటి
అట్లె నీ శరీరమున ప్రవేశించుచుండి

16.(XI-42) అనాదిమానప్రతిమప్రభావః ।
సర్వేశ్వరః సర్వమహావిభూతే ॥

XI-42 అనాదిమానుడు అప్రతిమప్రభావుండు నీవు
సర్వేశ్వరుడు సర్వ మహా విభూతి నీవు

17.(XI-44) నహిత్వదన్యః కశ్చిదస్తీహ దేవ
లోకత్రయే దృశ్యతేఽచింత్యకర్మా ।

XI-44 నీవు తప్ప ఈ మూడు లోకాలలో వేరెవరు లేరు.
ఊహింపరాని కర్మములలో అంతటనూ నీవే కనిపింతువు

18.(XI-49) దివ్యాని కర్మాణి తదాద్భుతాని
పూర్వాణి పూర్వా ఋషయః స్మరంతి ।

XI-49 నీ దివ్య కర్మములనద్భుతమైన వానివన్ని
పూర్వతర పూర్వ ఋషులు స్మరియించుచుండ్రు

నాన్యోస్తి కర్తా జగస్స్వమేకో ధాతా విధాతా చ విభుర్భవశ్చ ॥	ఒక్క నీవె జగద్భర్తవు, వేరెవరు లేరు ధాత, విధాత, విభువు, భవుడు కూడ నీవు
19.(XI-50) తవాద్భుతం కిం న భవేదనహ్యం కిం నాశక్యం పరతః కీర్తయిష్యే । కర్తాపి సర్వస్యతః స్వయంవై విభోతతః సర్వమిదం తమేవ ॥	XI-50 అద్భుతము నీకేమి ? అసహ్యము నీకేమి కూడ అశక్యము నీకేది ? పరమాత్మ కీర్తింతు నిన్ను సర్వకర్తవు స్వయము నీవోయి దేవ కావున విభూ ! ఈ సర్వము నీవె, వేరేది లేదు
19.(XI-50) అత్యద్భుతం కర్మ న దుష్కరంతే కర్మోపమానం న హి విద్యతే తే । న తే గుణానాం పరిమాణమస్తి న తేజసో నాపి బలస్య నర్ధే ॥	XI-51 అత్యద్భుతము నీ కర్మ నీకు దుష్కరము లేదు నీ కర్మకుపమానమ్ము మరి వేరు లేదు నీ గుణములకు పరిమాణమ్ము లేదు నీ తేజమునకు బలముకు సరియేది లేదు
20.(XII-1) ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత !	XII-1 ప్రకృతి యేది పురుషుండు నెవరు క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది భారత ! అదియంత చెప్పెద వినుము నీవు
21.(XII-2) ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ !	XII-2 ప్రకృతి యేది పురుషుండు నెవరు క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది కేశవ ! అదియంత వినగోరుచున్నాను నిపుడు

రాజవైద్య శ్రీ జీవరామశాస్త్రి గారు, 45 అదనపు శ్లోకాలు ఉండుటకు అవకాశము గల మరికొన్ని వ్రాతప్రతులనూ, తాళపత్ర గ్రంథాలనూ శోధించటానికి ఇదే తొలిమెట్టు అయినది.

"హస్త లిఖిత గ్రంథ భండార్" గోండాల్ వారి జాబితాలో చేర్చబడియున్న వివిధ వ్రాతప్రతులను మరియు పత్రగ్రంథాలను ప్రోగుచేసుకొన్నారు. ఈ వ్రాత ప్రతులలో అత్యంత ప్రధానమైనది కాశ్మీర దేశపు తత్త్వజ్ఞుడు, వ్యాఖ్యాత, చింతకుడు అయిన అభినవ గుప్తుడు (950–1010) వ్రాసిన **'గీతార్థ సంగ్రహం'** నకు భాగమైన **'కాశ్మీర గీతా'** గ్రంథము ప్రస్తుతం లభ్యమగుచున్నది. దీనిని 'బోరిక్ మెజ్రానోవిక్" అనువారు ఆంగ్లములో అనువదించియున్నారు.

గోండాల్ గీత–1లో చేర్చిన 15 శ్లోకాలు ఈ అభినవగుప్తుని గీతార్థ సంగ్రహములో లభించినవే. 700 శ్లోకాల ప్రామాణిక గీత కన్నా అధికంగా ఉన్న శ్లోకాలు గల గ్రంథాలలో ఇదే మొదటిది. అభినవగుప్తుడు తన భగవద్గీతార్థ సంగ్రహలో కాశ్మీరిగీతలోని విషయ వస్తువులను సంగ్రహముగా విశ్లేషించినారు. (ఈ గ్రంథము బొంబాయి (1921) వారి ఇతర వ్యాఖ్యానములతో కలిపి 1933లో కాశ్మీర్‌లో ప్రచురింపబడినది.) ఐతే వీరు దీనిని తమ గురువులైన భట్టేందు రాజ వారి వద్ద అభ్యసించిన శైవ సాంప్రదాయమునకు అనుకూలముగా అన్వయించినారు.

20 అదనపు శ్లోకాలు కలిగిన కాశ్మీరీ గీత మరియు దానిపైన అభినవగుప్తుని వ్యాఖ్యానము ద్వారా పూర్వకాలములో కాశ్మీర దేశములో మహాభారతము పైన మరియొక పాఠము ఉండుట సాధ్యమనీ, అట్టి పాఠములో 700కు మించిన మరొక గీత పాఠము ఉండియుండుటకు అవకాశము ఉన్నదని తెలుస్తున్నది.

గీతార్థ సంగ్రహములో అభినవగుప్తుని గురించి ఇలా వ్రాసియున్నది.

"కాశ్మీర పండితుడు అభినవ గుప్త" అనే పటలము చూడండి. "క్రీ.శ. 788–1016 మధ్యకాలములో ఉత్తరాన గల కాశ్మీరము తూర్పు మరియు మధ్య భారతానికి చాలా దూరములో ఉన్నది. అందువల్ల 700లకు మించిన శ్లోకాలు గల గీత మరియు ఐదు మాన శ్లోకాలు కలిగిన వేరొక మహాభారతము ఏదైనా ఉండుటకు అవకాశము ఉన్నదా ?

మరికొన్ని పరిశోధనల మూలముగా ఈ దిగువన గల వాస్తవాలు వెలుగులోకి వచ్చినవి.

అక్బర్ చక్రవర్తి గొప్ప మత సామరస్యము గలిగిన పాలకుడు. హిందూ అధ్యాత్మిక భావాలతో ఇస్లాం మత విశ్వాసాలను

అనుసంధానం చేయటానికి "దీనె ఇలాహి" ఉద్యమము చేపట్టినాడనుట సర్వవిదితము. ఈ విషయంలో ఆయనకు ఇద్దరు కవులు "అబుల్ ఫజల్" మరియు "ఫైజీ-సర్-హింద్"లు సహకరించినారు.

కాశ్మీర పండితుడు అభినవగుప్తుడు

అభినవగుప్తుడు తత్త్వశాస్త్రము, కళలు, కావ్యాలు, నాటకాలు, తంత్రము ఇత్యాది రంగాలలో గొప్ప నిష్ణాతుడుగా యావత్ భారతదేశములో ఖ్యాతి గాంచినాడు. ఐతే వీరిని గురించి ఇటీవలి కాలంలోనే వెలుగులోకి వచ్చినది. దేశ విదేశాలలోని పండితులంతా వీరి రచనలను అధ్యయనం చేయటానికి పూనుకొంటున్నారు. ఐనప్పటికీ వీరి రచనలు కొన్ని మాత్రమే ఇక్కడ లభ్యమౌతున్నవి.

అభినవగుప్తుడు తన వ్యాఖ్యాన గ్రంథంలో - తమ పూర్వీకులు శ్రీమద్భగవద్గీత పై తమ వ్యాఖ్యానాలు చేస్తున్నప్పుడు దానిలోని రహస్యమైన గూఢమైన అర్థాలను చక్కగా గ్రహించి యుండని కారణాన తను ఈ వ్యాఖ్య రచనకు పూనుకొన్నట్టు వ్రాసికొన్నారు. ఈ గూఢార్థాలను చక్కగా వివరించాలనేది ముఖ్యోద్దేశమై యున్నందున వారు లోతైన ధ్యానము మరియు ప్రాపంచిక సుఖాలు అను ఉభయ మార్గాల ద్వారా ఇంద్రియాలను పరిశుద్ధం చేయగల రహస్య సూత్రాలను (సిద్ధాంతాలను) దీర్ఘంగా విశదీకరించినారు. ఈ రెండు పరస్పర విరుద్ధమైన అనుభవాలను అనగా ఇంద్రియాలు మరియు ఆత్మగా సంక్షేపింపగల సమాధిస్థితి అను రెండు మార్గాలు అతిత్వరితమైన సత్ఫలితాలను కూర్చగలవని వాదిస్తున్నారు.

అభినవగుప్తుని ప్రస్తుత అనువాద రచన "భగవద్గీత-గీతార్థ సంగ్రహం" (యదార్థమైన, రహస్యమైన) లోని అర్థాలలోని సుగుణాలు ఇవి :

1. శ్రీమద్భగవద్గీత కాశ్మీరీ పాఠము యొక్క మూలము మరియు దాని అనువాద రూపము-ఇవి కొన్ని చోట్ల శంకర భాష్యమును విభేదించుచున్నవి. (దీనిలో 15 అదనపు శ్లోకాలు ఉన్నవి. దీనిలో కొన్ని ఇతర పరిష్కృత పాఠాలలోని శ్లోకాలతో కొంత వరకు విభేదిస్తున్నవి)

2. కాశ్మీర శైవ సిద్ధాంతాలు మరియు యోగము పైన విశేషార్థాల అన్వయము (శంకర భాష్యాలు మరియు వేదాంతముల ప్రభావము లేకుండా). ఈ రచనలోని అనువాదము మరియు వివరణలు కాశ్మీరి శైవ తత్త్వ విచారము మరియు యోగము పై గల లోతైన అభిజ్ఞానాన్ని తెలుపుతున్నది.

ఈ రచన శ్రీమద్భగవద్గీత యొక్క భిన్నమైన పాఠమును కాశ్మీర శైవమునకు అనుకూలముగా సమర్పించుటలో ఒక ప్రముఖమైన పాత్రను పోషించుచున్నది.

శేఖ్ అబు-ఆల్ ఫజ్ల ఇబ్ని ముబారక్ గారు (వీరికి అబుల్ ఫజ్ల్ మరియు అబుల్ ఫజల్ అల్లామీ అని రెండు ఉపనామాలు) (14-1-1551-12-8-1602) మొగల్ చక్రవర్తి అక్బర్ ఆస్థానములో మహామంత్రిగా ఉండినారు. ఇతడు 'అక్బర్‌నామా' పేరు గల అక్బర్ కాలంనాటి చరిత్రను మూడు సంపుటాలుగా (వీటిలో 3వ సంపుటం 'ఆయినె అక్బరీ') రచించటంతో పాటు పారసీక భాషలో బైబిల్ గ్రంథాన్ని అనువదించినాడు. ఇతడు అక్బర్ ఆస్థానములోని తొమ్మిది రత్నాలలో ఒకడుగా ఖ్యాతుడైనాడు.

శేఖ్ అబు అల్ ఫైజ్ ఇబ్న్ ముబారక్ (కలం పేరు ఫైజీ) (20-11-1547 నుండి 15-10-1595 వరకు) మధ్యయుగపు చివరి భాగంలోని భారతదేశములో పారసీక భాషలో గొప్ప కవిగా పండితునిగా ప్రఖ్యాతమైనాడు. ఇతడు మాలిక్-ఉష్-షుఆరా (ఆస్థాన కవి)గా అక్బర్ ఆస్థానములో ఉండినాడు. ఇతడు అక్బర్‌నామా చరిత్రకారుడైన ఫైజ్‌కు అన్నగారు. అక్బర్ చక్రవర్తి ఇతని ప్రతిభను గుర్తించి ఇతనిని తనకూ మరియు తన కుమారులకూ అధ్యాపకునిగా నియమించినాడు. ఇతనిని నవరత్నాలలో ఒకనిగా గుర్తించినారు.

ఫైజీ ఆగ్రా నగరంలో 5-శాబాన్ 954 ఈస్వీ (20-9-1547)నాడు జన్మించినాడు. ఈతడు రాజ్‌పుతానాలోని నాగోర్ వాసియైన శేఖ్ ముబారక్‌కు పెద్ద కుమారుడు. శేఖ్ ముబారక్ కూడా గ్రీస్ దేశపు మహద్వీయ సాహిత్యంతో పాటు ఇస్లామిక్ వేదాంత శాస్త్రంలోనూ నిష్ణాతుడైన గొప్ప పండితుడు మరియు కవి. ఫైజీ ఎక్కువగా తన తండ్రి వద్దనే విద్యాభ్యాసం చేసినాడు.

ఫైజీ 974 హిజ్రీ (1566)లో అక్బర్ ఆస్థానములో చేరినాడు. అక్బర్ ఇతనిని రాజకుమారులు సలీం, మురాద్, దానియల్‌లకు అధ్యాపకునిగా నియమించినాడు. 990 హిజ్రీలో ఇతడు ఆగ్రా, కల్పి మరియు కలింజర్ నగరాలకు 'సదర్'గా

నిమితుడైనాడు. తదుపరి 1588లో ఇతడు అక్బర్ ఆస్థానములో ఆస్థానకవిగా అయినాడు. తరువాత ఇతడు 999 హిజ్రీ (1591)లో ఖాందేశ్ మరియు అహ్మద్‌నగర్ సంస్థానాలకు రాయబారిగా నియమితుడైనాడు. ఈయన 1003 హిజ్రీ (1594)లో దక్కన్ నుండి తిరిగి వచ్చిన కొంత కాలానికి అనగా 10 సఫర్ 1004 హిజ్రీ (05-10-1595) నాడు శ్వాసకోశ వ్యాధితో లాహోర్‌లో దివంగతుడైనాడు.

రాజవైద్య శ్రీ జీవరాం శాస్త్రిజీ గారు ఈ ఇద్దరు సోదరుల గురించి మరియు గీతా పారశీకానువాదము గురించి ఇలా వ్రాసినారు.

"శ్రీమద్భవద్గీత పారసీక భాషలో మొగల్ చక్రవర్తుల కాలంలో అనువదింపబడినది. అరబ్బీ పారశీక భాషలలో పండితుడూ మరియు అలీమ్ ఫజ్ల్ పైన నిష్ణాతుడు అయిన శ్రీ మున్షి (మహేశ్) ప్రసాద్ జీ గారు "మాలతీ సదన్ పుస్తకాలయ"ములో ఒక పారశీక అనువాదాన్ని చూచినారు. దానిలో **"అబుల్ ఫజ్ల్" "ఈ 745 శ్లోకాల గీతాను చక్రవర్తి ఆ దేశము పైన అనువదించినాడు." అని వ్రాసియున్నది. ఐతే "ఇటువంటి గీతా డిల్లీలో కూడా దొరుకగలదు."** అని మున్షీజీ గారు చెప్పినారు.

"ఈ గీత పైన రెండు పారసీక లిఖిత ప్రతులు ఉన్నవి. వీటిలో ఒక ప్రతి 1949 క్రమసంఖ్య గలది అబుల్ ఫజ్ల్ వ్రాసినది. రెండవది 50 క్రమ సంఖ్య గలది ఫైజీ గారిది. ఈ రెండు వ్రాతప్రతులు కూడా 745 శ్లోకాల గీతకు అనువాదాలే. ఇదేవిధంగా కాశీ మహారాజు గారి గ్రంథాలయంలో కూడా **'షా అలీదస్తూర్'** గారి అనువాదం (క్ర.సం. 163-65) ఒకటి ఉన్నట్టు తెలియవస్తున్నది. గీతలో కనుమరుగైన శ్లోకాల శోధన నిమిత్తం అయా వ్రాతప్రతుల నకళ్ళు తెప్పించటానికి మావాళ్ళను పంపుచున్నాము. మా స్నేహితుడు శ్రీ హరిరాం జీ పంఛోలీ గారు సంస్కృతం మరియు పారసీక భాషలలోని పురాతన గీత ప్రతులను సేకరించటంలో చాలా సాహాయ్యం అందించినారు. వీరు చాలా కాలంగా కాశీ పట్టణంలో ఉంటూ సాహిత్యానికీ సమాజానికీ చాలా సేవలు అందించుచున్నారు. మేము అవసరము అయినన్ని వ్రాతప్రతులను సేకరించిన తరువాతనే అజ్ఞాత శ్లోకాల పరిశోధనకు ఉపక్రమిస్తాము".

"గీత పైన అనేకమైన వ్యాఖ్యలు, చర్చలు ఉన్నవి. ఐతే వాటిలో చాలా వరకు ఏమాత్రం ఉపయోగం లేనివే ఉన్నవి. శతాబ్దాలు గడచిన కాలగమనంలో మార్పులు చేర్పులు జరుగుట సహజమే. కాబట్టి కొన్ని శ్లోకాలు జారిపోవటం జరిగినది. కాబట్టి నేడు మనకు అందుబాటులో ఉన్న సమాచారాల మేరకు ఆయా లోటుపాట్లను సవరించటం మన చేతిలో ఉన్నది".

"గీత యొక్క రెండు పారశీక అనువాద వ్రాతప్రతులు (క్ర.సం. 1949 మరియు 1950) లండన్‌లోని 'ఇండియా ఆఫీసు' గ్రంథాలయంలో ఉన్నవన్నది విదితమే".

ఈ గ్రంథాలలోని పుటల ద్వారా అక్బర్ చక్రవర్తి గొప్ప జిజ్ఞాసుడనీ, పలు మత విశ్వాసాల పరస్పర అధ్యయనాలను ప్రోత్సహించేవాడనీ తెలియవస్తున్నది. అందువల్లనే అతడు "అక్బర్ ది గ్రేట్" అనిపించుకోవటంలో ఆశ్చర్యమేమీ లేదు.

"కాశ్మీర పాఠానుసారిణీ గీత" పైన అభినవగుప్తుని వ్యాఖ్యానమేకాక గీత కాశ్మీరీ పాఠముపైన ఆనందవర్ధనుని (క్రీ.శ.1680) ముచ్చటైన వ్యాఖ్యానం కూడా ఒకటి ఉన్నది. దీని ప్రతిని చరణ తీర్థ మహరాజ్ గారు సంపాదించియున్నారు. ఇది కూడా అభినవగుప్తుని వ్యాఖ్యానానికి ప్రతియే.

శ్రీ శ్రీపాద్‌కృష్ణ బేల్వాల్‌కర్ గారి రచన "శ్రీమద్భగవద్గీత జ్ఞాన కర్మ సముచ్చయ" మోక్షానికి మరియు ముక్తికీ అవసరమైన కర్మలతో కూడిన జ్ఞానానికి దారి చూపుతున్నది.

బేల్వాల్కర్ గారి రచన "ద భగవద్గీత" (బోరి వారి ప్రచురణ 968) మరియు దాని అనుబంధమైన "ఆనందవర్ధిని గీత"లకు ఆధారముగా జార్జ్ ఫ్యూర్‌స్టేయిన్ మరియు బృందాఫూర్‌స్టేయిన్‌లు "ద భగవద్గీత న్యూ ట్రాన్స్‌లేషన్"ను రచించినారు. ఇది ఎంతో విలువైన రచన. ఈ రచనలో 700 మూల శ్లోకాలతో పాటు కాశ్మీరీ పాఠంలోని 15 అదనపు శ్లోకాలు కూడా చేర్చబడినవి. ఈ గ్రంథంలోని చాలా శ్లోకాలు అభినవగుప్తుని గీత (AG)లో కూడా ఉన్నవి. ఈ రచన క్రొత్త పాతల కలయికతో చాలా ఆసక్తికరంగా ఉన్నది. ఇవి (194) పేజీలోని 17వ పట్టికలో, 1,10,11,12,13,14,20,26,39,44,45,49,50,51 మరియు 68 క్రమాంకాలలో ఉన్నవి.

శ్రీ ఎన్.కె. బేల్వాల్కర్ గారు తమ "శ్రీమద్భగవద్గీత" పై ఆనందవర్ధన వ్యాఖ్యానములో ఇలా వ్రాస్తున్నారు.

"745 శ్లోకాల పారశీకానువాదం గురించి పండిత మున్షి మహేశ్ ప్రసాద్ గారి నుండి ఈ పారసీక వ్రాతప్రతిని

ఎరువుగా తీసికొని ఒక పారసీక పండితుని సాహాయ్యంతో దీనిని పరిశీలించినారు. అబుల్ ఫజ్ల్ గారు అనువదించిన ఈ గీతలో కేవలం 701 శ్లోకాలు మాత్రమే ఉన్నవి."

డా॥ రమేశ్ కుమార్ పంగునూరి గారి సాహాయ్యంతో లండన్‌లో బ్రిటీష్ లైబ్రరీ నుండి ఈ పర్షియన్ గీత యొక్క ఒక ప్రతిని సంపాదించటం జరిగింది. ఈ పారసీక గీత యొక్క ముఖపత్రము మరియు చివరి పేజీ దీనిలో ప్రచురింపబడినది. ఈ పర్షియన్ గీత పాఠమును గౌ॥ మహమ్మద్ షఫీ కంబోద్ గారు 1-12-1941 నాడు లాహోర్‌లో ప్రచురించినారు. ఇది (195-222) పేజీలలో ఉన్నది.

V. పారశీక గీత అవతారిక

గౌ॥ అల్లామా అబ్దుల్ ఫైజీ గారు ఈ అద్భుతమైన పారశీక గీతాను 700 శ్లోకాల శ్రీమద్భగవద్గీత నుండి అనువదించినారు. దీనిని ఇక్కడ సమర్పించడమైనది.

గౌ॥ ఫైజీ గారు దీనిని శ్లోకానుగుణంగా మరియు శబ్దానుగుణంగా అనగా యథాతథంగా కాకుండా స్వేచ్ఛానువాదం చేసినారు. వీరు దీనిలోని నాలుగు భాగాలను పారశీక భాషలో ద్విపదలు (దోహా)గా అనువదిస్తున్నప్పుడు వాటి భావాలకు మరియు అర్ధాలకు ఎట్టి విఘాతం కలుగకుండా తగిన జాగ్రత్త తీసకొన్నారు.

మూలగీతాలోని 700 శ్లోకాలు 1358 పారశీక దోహాలుగా అనువదింపబడినవి. అనగా సరాసరి ఒక్కొక్క శ్లోకానికి సరాసరిగా రెండేసి ద్విపదలుగా కూర్చబడినది. ఐతే ఈ సరాసరి సంఖ్యలు అన్ని అధ్యాయాల్లోనూ ఒకే విధంగా లేక వేరువేరుగా ఉన్నవి.

అధ్యాయములు V, VII, VII, XI, XV మరియు XVI లలో సరాసరి 2.0 గా ఉన్నవి.

అధ్యాయములు I, II, II, IV, VI, X, XII, XIV లలో 1.36 నుండి 1.77 మధ్యన ఉన్నవి.

అధ్యాయములు IX, XIII, XVI, XVIII లలో ఇవి 2.38 నుండి 2.83 మధ్యన ఉన్నవి.

ఐతే సరాసరి ఇది 1358/700=1.94 అనగా వెరసి సుమారు రెండు దోహాలుగా ఉన్నవి.

శ్రీ అల్లామా ఫైజీ గారు మూలశ్లోకాలను అనువదించే విషయంలో వాటి అర్థాలను భావాలను మృదువుగా కూర్చటంలో తమ కవితా చాతురినీ స్వేచ్ఛనూ పూర్తిగా వినియోగించుకొన్నారు.

ఇంతటి పారమార్థికమైన ఘనకార్యమును చేపట్టినందులకు అక్బర్ చక్రవర్తిగారికీ మరియు ఫైజీ గారికి అభివందనాలు.

ఈ పారశీక భాషాంతరాన్ని పాఠకులు చక్కగా ఆస్వాదించి అనుభవించటానికి వీలుగా డా. రమేశ్ కుమార్ పంగునూరి గారు ఈ పారశీక గీతాను పలువురు నిష్ణాతుల సాహాయ్యసహాకారాలతో డా. కరీల ఖాన్ గారి చేత ఆంగ్లంలోకి అనువదింపజేసినారు.

అయితే ఈ ఆంగ్లానువాదంలోని నాణ్యత అంతగా ఖచ్చితంగా పరిపూర్ణంగానూ లేకపోయినప్పటికీ శ్రీ అల్లామా ఫైజీ గారి రచనాశైలిని ఆస్వాదించటానికి సరిపోగలరు.

ఈ పారశీక గీతలోని 18 అధ్యాయాల్లోని శ్లోకాల/ద్విపదలు పరిశీలింపవలసినదిగా పఠితలను కోరుచున్నాము.

పారశీక గీతలోని క్షణ దర్శనీయాలు

ఈ లేఖకునికి గానీ అతని సహవాసులకు గానీ తెలిసిన వారిలో పారశీకాంగ్ల భాషలను ఎఱిగిన వారు చాలా అరుదుగా ఉన్నారు. డా. రమేశ్ కుమార్ గారు లండన్ నగరం నుండి పర్షియన్ గీత ప్రతిని సమకూర్చు కోవటంలోనూ మరియు దానిని హైదరాబాద్ వాసియైన డా. కరీంఖాన్ గారి చేత ఆంగ్లంలో అనువధింపజేయటానికి అవసరమైన ఏర్పాట్లుచేసినారు. దీనిని ఆంగ్లంలోకి అనువదించటంలో డా. కరీంఖాన్ గారి ప్రయాసం శ్లాఘనీయమైనది.

ఈ ఆంగ్లానువాదము అంత పరిపూర్ణమైనది కాకపోయినా పారశీక గీతలో గీతా యొక్క పారమార్థిక అంశాన్ని మరియు శ్రీ అల్లామా ఫైజల్ గారి ప్రతిభాపాటవాన్ని స్పష్టంగా గమనింపవచ్చును.

పాఠకుల సౌలభ్యం కోసం పారశీక గీతలోని కొన్ని దోహాలను మచ్చుకు పొందుపరచటమైనది.

సంస్కృతం నుండి పారశీసకమునకు అనువాదము చేయటము ఒక కొత్త దారి. దానిలో పారశీక ఛాయలు వుంటాయి. పారసీకము నుండి ఆంగ్లమునకు అనువాదము సుమారుగా, దాదాపుగానే వుంటుంది. ఇక ఆంగ్లము నుండి

టేబుల్ 2ఎ : పారశీక గీత

అధ్యాయములు	పారశీక ద్విపదలు	సంస్కృత శ్లోకాలు	సరాసరి
I	74	47	1.57
II	II7	72	1.63
III	76	43	1.77
IV	73	42	1.74
V	58	29	2.00
VI	64	47	1.36
VII	59	30	1.97
VIII	54	28	1.93
IX	82	34	2.41
X	75	42	1.79
XI	111	55	2.02
XII	30	20	1.50
XIII	81	34	2.38
XIV	47	27	1.74
XV	43	20	2.15
XVI	68	24	2.83
XVII	56	28	2.00
XVIII	190	78	2.44
మొత్తం	**1358**	**700**	**1.94**

తెలుగుకు మన ప్రియమైన శ్యాంసుందర్ గారు చేసినారు. కొన్ని మచ్చుకు చేసిన ఈ శ్లోకం-దోహా-పప్‌లెట్-వాక్యముల ద్వారా ఫైజీ గారి, అక్బర్ కాలం నాటి సంస్కృతి, సద్భావాల సువాసన అనుభవించవచ్చును.

ఈ పారశీక గీత శ్రీ ఆదిశంకరుల వారు ప్రామాణికం చేసిన 700 శ్లోకాల గీతననుసరించు చున్నదని గ్రహింపవచ్చును.

పారశీక గీతలో "పురుషం ప్రకృతించైవ" (అ.13-1) అను శ్లోకము 701వ శ్లోకముగా చేర్చబడినది. ఇది తప్ప మరే అదనపు శ్లోకము ఇందులో చేరియుండలేదు. ఇందు 700 శ్లోకాలకు గానూ 1358 దోహాలు కూర్చుట చేత ఇది స్పష్టమగుచున్నది.

SY 17818929
3/8

شریمد

بھگوت گیتا

بزبانِ فارسی

از

فیضی

کتاب محل

مُرتّبہ:- محمد شفیع کمبوہ

بار اوّل

قیمت بلا جلد عہ
جلد عہ

పారశీక భగవద్గీత

అల్లామా అబుల్ ఫైజ్ ఫైజీ ఫయాజీ

అక్బర్ చక్రవర్తి కాలములోనిది

తొలిపలుకు

పారశీక భగవద్గీత పరమేశ్వరుని స్మరణతో
(ఇది ఉర్దూలో వ్రాయబడినది)

గీ. మొహమ్మద్ షఫీ కంబోద్
లాహోర్ (అభిభాజ్య భారత్) 1941

(పేజి-1)



హిందూ ధార్మిక గ్రంథాలన్నింటిలోను **"శ్రీమద్భగవద్గీత"** ఒక్కటే విశ్వవిఖ్యాతి గాంచిన గ్రంథము. ఇది సుమారు అంతర్జాతీయ విశ్వవిఖ్యాతిగాంచిన గ్రంథము. ఇది సుమారు అంతర్జాతీయ భాషలన్నింటిలోనూ అనువదింపబడినది.

బహుశః పారశీక భాషలో అనువదింపబడిన మొట్టమొదటి హిందూ ధార్మిక గ్రంథము ఇదియే కావచ్చును.

అల్లామా ఫైజీ గారి అనువాదాన్ని మనము ఇక్కడ పరిశీలించుదాము.

లండన్ నగరంలోని ఇండియా ఆఫీస్ గ్రంథాలయంలో రెండు పారశీక అనువాద వ్రాతప్రతులు ఉన్నవి. వీటిలోని ఒక ప్రతిలో దాని అనువాదకుని పేరుగానీ, పరిచయంగానీ ఏవీ లేవు. కాబట్టి దీనిని గురించి చర్చించడానికి ఏమీ లేదు. ఐతే దీని ప్రవేశికలో **"ఇది మహాభారతంలోని భగవద్గీత హిందీ ప్రతికి ఆధారముగా "ఉపోద్ఘాతము" అని వ్రాసి యున్నది."**

(పేజి-2)

రెండవ ప్రతి **"అబుల్ ఫైజీ"** పేరుతో ఉన్నది. ఐతే యూరపు ప్రాచ్య భాషా వేత్తలు ఈ వాదమును అంగీకరించుట లేదు. ఈ అనువాదము **"షాహ్‌జహాన్"** పెద్ద కుమారుడైన **"ధారాశికువా"** రాజకుమారుని రచనయేనని వారు అభిప్రాయపడుచున్నారు.

ఇది ధృతరాష్ట్రుని వాక్యముతో ప్రారంభమైనది **"ఈ ధర్మక్షేత్రమైన కురుక్షేములో అందరునూ వ్యక్తిగతముగా గానీ సామూహికగా గానీ ధర్మనిష్టాపరులై యుండవలెను."**

బెంగాల్‌లోని **"ఏసియా టైమ్స్ సొసైటి"** వారి వద్ద ఈ పారశీకానువాదపు ప్రతి మరియొకటి యున్నది. దీనిలో దారాశికువా రాజకుమారుని పేరు ప్రస్తావింపబడినది. ఐతే ఇక్కడి ప్రాచ్య భాషా పండితులు దీనిపైన పలు భిన్నాభిప్రాయములు కలిగి యున్నారు. వారు ఈ అనువాదము దారాశికువాది కాదని వాదించుచున్నారు. ప్రస్తుతం ఈ ప్రతి ఢిల్లీలోని **"హవేలీ చౌదీ గిరాన్"** తహశీల్దారు అయిన **"పండిత్ అమర్‌నాథ మదన్ సాహెబ్ దెహెల్వీ"** గారి వద్ద ఉన్నది. ఈ అనువాదం అల్లామా ఫైజీ గారి చేత చేయబడినదని, వీరు అభిప్రాయపడుచున్నారు.

(పేజి-3)

1928 సం॥లో, వీరు దీనిని హిందూ మహాసభ కార్యకర్తల సూచనపై **"సీక్రెట్స్ ఆఫ్ ఫర్గివ్‌నెస్"** (క్షమాగుణములోని రహస్యము) పేరుతో ఢిల్లీ నుండి ప్రచురించినారు. ఐతే ఈ ప్రచురణ పైన చరిత్రకారులు మధ్య భిన్నాభిప్రాయములు తలెత్తినవి. వారిలో ఎవరికి వారు తమ తమ వాదములను తెలిపినారే తప్ప తమ వాదములను సమర్థించుట కోసం తగిన సాక్ష్యాధారాలను కూర్చలేకపోయినారు.

"ఏసియా టైమ్స్ సొసైటీ" బెంగాల్ వారి వద్ద నున్న అనువాద ప్రతిని పరిగణించినట్లైతే దీని ముఖపత్రం పైన అల్లామా ఫైజీ గారి పేరు వ్రాసియున్నది. ఐతే సొసైటీకి చెందిన చరిత్రకారులు, ఈ వాదమును అంగీకరించలేకున్నారు. ఈ ప్రతిలో లభించిన సమాచారం ప్రకారం, ఇది 1288 హిజ్రీ కాలంనాటిదని ఉన్నది

మరియు దీనిలో **"షాహజనాబాదు"**కు చెందిన **"కుందన్‌లాల్ నయ్యర్"** పేరు ప్రస్తావింపబడియున్నది. ఐతే నోరావల్ పంజాబ్‌కు చెందిన **"ఖాజీ మొహమ్మద్ మునీర్ సిద్దీఖీ"** గారు, ఈ అనువాదం అల్లామా ఫైజీ గారిదేనని వాదించుచున్నారు. ఐతే పూర్వపు మరియు వర్తమానపు భాషావేత్తల కథనాలు వాదోపవాదాలను గమనించితే ఈ అనువాదకర్త ఎవరో స్పష్టమగుట లేదు.

(పేజి-4)

అల్లామా ఫైజీ గారి పేరును వ్యతిరేకించేవారు. ఈ ప్రస్తుత అనువాదం ఇతని ఇతర అనువాదముల శైలిలో లేదనీ, ప్రత్యేకంగా **"మస్నవీ నల్ ఓ మన్"** అనువాద శైలికి భిన్నముగా ఉన్నదనీ, ఇది **'కాయస్తుల'** అనువాదశైలి వలె కనపడుతున్నదనీ వారి వాదన. ఐతే వీరి వాదం కొంత వరకు సరియైనదిగా కనుపడిననూ, నేను వీరి వాదముతో ఏకీభవింపలేకపోతున్నాను. కారణం, కాయస్తులకు పారశీక భాషలో తగినంత శబ్ద జ్ఞానం లేదు. వీరికి అరబీ సాహిత్యంతోనూ, అరబీపడబంధాలతోనూ అంతగా పరిచయం ఉండజాలదు. ఇక్కడ నేను ఇంకొక విషయం ప్రస్తావిస్తున్నాను. ఆ కాలములో గ్రంథ ప్రచురణ సంస్థలు విరివిగా లేవు. ఐతే గీతా విషయవయస్తువు పైన అభిరుచి కలిగినవారు, వారికి అందుబాటులో ఉన్న లేఖకుల ద్వారా వ్రాతప్రతులను చేయించుకొనేవారు. ఈ వ్రాయనగాళ్ళ ప్రతులలో స్థలనాలు దొరలియుండవచ్చును. వీరి పొరపాట్లే ఈ వివాదాలకు హేతువు అయి యుండవచ్చును.

(పేజి-5)

అల్లామా ఫైజీ గారి పేరును వ్యతిరేకించువారు. అసలైన అనువాదకర్త ఎవరో పేర్కొనలేకపోవు చున్నారు. కాబట్టి ఈ పరిస్థితులలో **"ఖాజీమునీర్"** గారి వాదమును అంగీకరింపకతప్పదు. కారణం, వీరి వద్ద కూడా అదే వ్రాతప్రతి ఉన్నది. ఈ ప్రతి ఆధారంగానే వీరు ఉర్దూ భాషలో **"అస్రారె మారీఫత్"** (పారమార్థిక జ్ఞానంలోని రహస్యాలు) పద్యకావ్య రూపంలో అనువదించి లాహోర్ నుండి 1921లో ప్రచురించినారు. ఈ ప్రచురణ ప్రతిని మనము వీరి సోదరుని కుమారుడైన **"ఖాజీ మొహమ్మద్ నజీర్ అహ్మద్"** (పంజాబ్ ప్రభుత్వంలో అర్ధగణాంక శాఖలో గణాంకుడు) గారి నుండి పొందవచ్చును.

శ్రీమద్భగవద్గీతా విషయ వస్తువు పైన అభిరుచి కలవారి వద్ద ఈ విషయం పైన పలు ప్రతులు ఉండవచ్చును. అట్టి వారిలో శ్రీరాంప్రసాద్ నారాయణదత్త్ గారు ఒకరు. వీరు తమ వద్ద గల ప్రతిని కరపత్రాల రూపంలో **"లాహోర్"** నగరంలో ప్రచురించినారు. ఐతే వీటిలోని అనువాద ప్రక్రియలో గానీ అనువాదశైలిలో గాని నాణ్యత పూర్తిగా కొఱవడినది.

(పేజి-6)

అదృష్టవశాన ఈ వ్రాతప్రతిని ప్రఖ్యాత రచయిత "పి.కె. వాతల్" గారు చూడటం జరిగింది. వీరు ఈ ప్రతిలో దొరలిన దోషాలను గుర్తించి వాటిని పరిష్కరించి ప్రచురించినారు. నాకు గూడా ఇంత గొప్ప గ్రంథం దోషపూరితమై ఉండరాదనీ, దీనిని పరిశుద్ధ రూపంలో ప్రచురించి, హిందూముసల్మానుల మధ్య మతసామరస్యం, స్నేహభావం పెంపొందింపజేయాలనే సంకల్పము కలిగినది.

ఏ పనియైనా మాటలలో చెప్పినంత సులభం కార్యరూపంలో ఉండదు. ఐనా దీని ప్రచురణ కార్యములో ఎన్ని అవాంతరాలను ఆర్థికపరమైన కష్టనష్టాలను త్యాగాలను ఎదుర్కొని దీనిని మీకు అందింపజేయ గలుగుచున్నాను. ఈ శ్రీమద్భగవద్గీతా గ్రంథంలోని ఆధ్యాత్మిక జ్ఞానసంపదను ప్రకాశవంతం చేయటంతో పాటు అల్లామా ఫైజీ గారి జీవిత సంగ్రహాన్ని ప్రకాశవంతం చేయగలుగుచున్నాను.

మీరు నా ఈ కృషిని సహృదయంతో స్వీకరింపగలరని కోరుచున్నాను.

(పేజి-7)

ఈ గ్రంథం శ్రీమద్భగవద్గీతను సరితూగే అనువాదరూపం కాకపోవచ్చును. ఐనా విషయ వస్తువులో స్వీయభావాలను కలుపకుండా అనువాదమును స్వచ్ఛముగా ఉండునట్లుగా ప్రయత్నించినాను. ఇది అల్లామా ఫైజీ వంటి సంస్కృత పండితునికి అంత కష్టమైన పని ఎంతమాత్రము కాదు. వారు గీత సందేశాన్ని యథాతథంగా ఉండునట్లుగా అతి సరళమైన పారశీక భాషలో అనువదించినారు. పారశీక భాష పైన కొద్దిపాటి పరిజ్ఞానం కలిగిన వారికి సైతం సుకరంగా అర్థమయ్యే రీతిలో ఈ గ్రంథాన్ని అనువదించినారు. శ్రీమద్భగవద్గీతా పైన పలు భాషలలో పెక్కు అనువాద రచనలు ఉన్నవి. ఉర్దూ భాషలో 70 శాతం సంస్కృత పదాలే పలురూపాలలో ఉన్నవి. ఐనా సామాన్యులు వాటి అర్థాలను స్పష్టముగా గ్రహింపలేకపోవుచున్నారు.

(పేజి-8)

ఈ అనువాద రచనలో భావాలను అతి స్పష్టముగా వెలువరించుట కోసం అతికొద్ది పారశీక శబ్దాలనే వాడినారు. ఇదే ఈ అనువాద ప్రక్రియ యొక్క ప్రత్యేకత. పారశీక భాషపైన పరిచయం కలవారికి ఈ వైఖరి తెలియగలదు.

అంతిమంగా నేను ఈ దైవికమైన కావ్యానికి పూనుకొన్నందుకు నన్ను ప్రోత్సహించిన మరియు సహకరించిన వారందరికీ ఎంతో కృతజ్ఞుడను.

డిసెంబర్ 1, 1941 **మొహమ్మద్ షఫీ కంబోద్**

పరిచయము

(అల్లామా అబుల్ ఫైజ్ ఫైజీ ఫయ్యాజీ జీవిత విశేషాలు)

ఈ తొలిపలుకు మరియు ఉపోద్ఘాతములు మనకు మరియు ప్రస్తుత పాకిస్తాన్‌లోని సోదరులకు మధ్యగల సోదరభావాన్ని అధ్యాహారం చేసికోవటానికి ఉద్దేశించినది. సోదరభావాన్ని **"మొహమ్మద్ షఫీ కంబోద్"** గారు బాధ్యతాయుతంగా చేపట్టిన ఈ సత్కార్యం ద్వారా మనము క్షమాగుణము, పరస్పర విశ్వాసము మరియు సమ్మతము, మనలో ఐక్యత ప్రేమభావలమును పునరుద్ధరించుకోగలము.

-నారాయణ

(పేజి-9)

అల్లామా ఫైజీ గారు అక్బర్ చక్రవర్తి పాలనా కాలములో అనగా 5 శాబాన్ 954 హిజ్రీ (సెప్టెంబర్ 20, 1547) నాడు ఆగ్రా నగరంలో జన్మించినారు. ఈతని తండ్రి **"శేఖ్ ముబారక్"** గారు. శేఖ్ ముబారక్ గారి తండ్రి ఇస్తామిక్ వేదాంతశాస్త్రంలోనూ, తత్త్వశాస్త్రంలోనూ గొప్ప పండితుడు.

అల్లామా ఫైజీ గారు మొదట విద్యాభ్యాసాన్ని తమ తండ్రి గారి వద్దనే చాలా వరకు కొనసాగించినారు. ఐతే వారికి తమ తండ్రి నుండి తగినంత జ్ఞానవికాసం లభింపలేదు. శేఖ్ ముభారక్ గారు తమ కుమారునికి అధ్యాపనం చేయటానికి చాలా ప్రయత్నం చేసినారు. ఐతే ఫైజీ గారిది బాల్యం నుండి జ్ఞానార్జనలో విపరీత గుణం కలిగినవారై యుండిరి. అనతికాలంలోనే ప్రజలు అతని గొప్పతనాన్ని గుర్తింపగలిగినారు. ఆ సమయంలోనే అక్బర్ చక్రవర్తికి ఫైజీ గారి మేధా సంపత్తి మరియు అతని సామర్థ్యాన్ని గురించి తెలియవచ్చినది. వెంటనే అతడు ఫైజీని తన ఆస్థానానికి తీసికొని రమ్మని ఆజ్ఞాపించినాడు. అక్బర్ రాజభటులు ఫైజీ గారి ఇంటికి వచ్చిన సమయంలో అతడు ఇంటి వద్ద లేకుండెను. అతని ముదుసలి తండ్రి ఒక్కడే ఇంటి వద్ద ఉన్నారు. రాజభటులను చూచి శేఖ్ ముభారక్ గారు ఎంతో భయభ్రాంతులకు గురియైనారు. అతడు ఇలా తలపోసినాడు.

(పేజి-10)

"ఈ ఇంటికి కష్టదశ మొదలైనది. ఇది నా ఇల్లేనా? లేక కర్బలా మైదానమా?"

అయితే, ముబారక్ గారికి తన కుమారుడు అక్బర్ ఆస్థానానికి ఒక దోషిగా వెళ్ళుట లేదనీ, అతడొక మేధావిగా, పండితునిగా వెళ్ళుచున్నాడన్న విషయం తెలియకుండెను. అతడు తన కుమారుని గురించి చాలా రోజుల వరకు ఆందోళనపడినాడు. కొంత కాలానికి అతనికి అక్బర్ ఆస్థానం నుండి సరియైన సమాచారం అందిన తరువాత అతని ఆందోళనలు తగ్గినవి. తమ కుమారుడు అక్బర్ ఆస్థానంలో భాగము అయినందుకు అతనికి పలువురి నుండి అభినందనలు, శుభాకాంక్షలు అందినవి. ముబారక్ అక్బర్ కోర్టును దర్శించినాడు. అప్పుడు అతడు ఈ కవిత చెప్పినాడు.

"నేను ఈ ఆస్థానము అనే చిన్న పంజరములో నిలిచి యున్నాను. నాకు మీ ప్రేమను ప్రసాదించండి".

"నేను దీనిలో చిలుకవలె ప్రాకుచున్నాను,
ఈ పంజరపు చిలుకను ఆదరించండి"

అక్బర్ చక్రవర్తి అతని కవితలు విని చాలా సంతోషించినాడు. తన సమీపమునకు రమ్మని పిలిచినాడు.

అంతట అల్లామా ఫైజీ మొదటిసారి తన కవితలను వినిపించసాగినాడు. అప్పుడు అతడు 200 కవితలను (పద్యాలను) వినిపించినాడు.

అతని కవితల ఆరంభం ఇలా ఉండినది.

"ప్రవక్తకు ఉదయకాంతులు సమీపించినవి ఇదియే యధార్థమైన ఆనందం"

(పేజి-11)

ఆరంభకాలంలో అతడు తన కవితలను **"తఖల్లస్"** అనే కలం పేరుతో చెప్పసాగినాడు. తరువాతి కాలంలో **"ఫైజీ, ఫయ్యాజీ"** పేర్లను ఉపయోగించుకొన్నాడు.

అనతి కాలంలోనే అతడు అక్బర్ చక్రవర్తికి అత్యంత సన్నిహితుడు అయినాడు. అక్బర్ చక్రవర్తికి అన్ని విషయాలలో ఫైజీ సలహాలను అభిప్రాయాలను తీసుకొనేవాడు.

చక్రవర్తి అతని మేధాసంపత్తిని గుర్తించి, తన కుమారులైన సలీం, మురాద్ మరియు దానియల్‌లకు అధ్యాపకునిగా నియమించినాడు. ఫైజీ 596 వరకు నాలుగు పాదాల కవితలు (చౌపాహీలు) రచించినాడు.

"వారు నా ఘనతను నాలుగు చెరుగులా సాటినారు
వారు నన్ను కవిరాజుగా గుర్తించినారు
వారు నన్ను ప్రతి ఇంటా నిలిపినారు
వారు నాకు మహోన్నత స్థానాన్ని కల్పించినారు."

(పేజి-12)

ఫైజీ అనువదించిన సంస్కృత గ్రంథాలు లీలావతీ బీజగణిత శాస్త్రము, మహాభారతము, భగవద్గీతా మొదలైనవి. వీటితోపాటు ఫైజీ రచించిన పారశీక గ్రంథాలు :

1. తఫ్సీర్ సవాతియుల్ ఇల్హామ్
2. మవారిదుల్ కలీం
3. మర్కజ్ అద్వార్ బముఖాబిల మఖ్‌జాన్ అస్రార్ అజ్ నిజామీ గన్జూసీ
4. సులైమాన్ ఇ బిల్ఖిస్ ఖుస్రో షీరిన్
5. నల్-ఓ-మాన్-లైలామజ్నూన్
6. హఫ్త్ కిష్వర్ హఫ్త్ పైకర్
7. అక్బర్ నామా - సికందర్ నామా

ఫైజీ రచించిన **"తబాషీర్ సభా"** సుమారు తొమ్మిది వేల పద్యాల సంకలన మహా కావ్యం. ఫైజీ గారు రాసిన లేఖల సంకలనం కూడా **"ఇన్షా-ఎ-ఫైజీ"** పేరుతో గ్రంథస్తం చేయబడినది. దీనిలో అబుల్ ఫజల్ రాసిన అధికారిక లేఖలు కూడా చేర్చబడినవి. ఈ గ్రంథం ఉన్నతమైన సాహిత్య విలువలకు మరియు అధ్యాత్మిక జ్ఞానానికి సోదాహరణంగా ఉన్నది. ఫైజీ రాసిన **"నల్-ఓ-మన్"** కావ్యానికి సమానమైన గ్రంథం ఇంతవరకు లేదని చెప్పబడుచున్నది.

(పేజి-13)

ఫైజీ గారు నల్లమందు ప్రభావం వలన కలిగిన అనారోగ్యం కారణంగా అక్టోబర్ 15, 1595నాడు (సఫర్ 1004 హి) స్వర్గస్తులైనారు. వారు తమ అనారోగ్య పరిస్థితిలో కూడా తమ కవితలను మననం చేసికొనేవారు. ప్రపంచమంతా ఏకమైనా నెమిలి యొక్క ఒక కాలును కూడా నిర్మించలేరు.

పీఠిక

(పేజి-14)

హిందూ ధర్మానుయాయులు మరియు ఇతర మతముల వారు కూడా భగవంతుడు ఆయా దశలలో (యుగాలలో) (ధర్మ సంస్థాపన కొరకై) ఆయా రూపాలలో అవతరించువాడని నమ్ముతారు. శ్రీరామచంద్రుడు మరియు శ్రీకృష్ణుడు భగవంతుని అవతారమూర్తులేయని వారి విశ్వాసం ఈ అవతారాలలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క ప్రనయోజనం ఉన్నది. భగవద్గీతా ఇదే సందేశాన్ని విశదపరుస్తున్నది.

"ధర్మమునకు గ్లాని కలిగినప్పుడు భగవంతుడు ఆయా రూపాలలో అవతరించుతాడు."

శ్లో॥ యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ! ।
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం ॥ (భ.గీ.: 4-7)

(పేజి-15)

దేశంలో ఎక్కడనైనా నేరాలు చెలరేగి, శాంతికి చట్ట వ్యవస్థకు, క్రమశిక్షణకు విఘాతం కలిగినప్పుడు ప్రభుత్వము పరిస్థితులను సరిదిద్దుటకోసం తగిన అధికారులను నియమిస్తుంది.

ఇదే విధముగా దేశములో పాపములు చెలరేగినప్పుడు పాపకార్యములు సర్వసాధారణమైనప్పుడు భగవంతుడు పరిస్థితులను చక్కదిద్దుట కోసం తన ప్రతినిధులను నియమించుతాడు. ఈ ప్రతినిధులనే భగవంతుని అవతారములు అంటారు. ఈ అవతారములకు ఆయా దశలు ఉన్నవి.

1. మొదటి దశలో జనులు ఐహిక జీవనానికి అలవాటుపడి స్వార్థపూరితమైన కామనలతో సతమతమౌతారో ఆ సమయంలో ఈ ప్రతినిధులు అవతరించుతారు. వారు ప్రజలకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రబోధించి వారిలో మానవత్వాన్ని సత్ప్రవర్తనను పెంపొందింపజేస్తారు. మనదేశంలో వేదవ్యాసులు మరియు శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులు అట్టి ప్రతినిధులుగా ఆయా కాలాలలో అవతరించినారు.

(పేజి-16)

2. రెండవ దశలో అవతరించే ప్రతినిధులు స్వార్థ త్యాగానికి పరిశుద్ధ జీవనానికి, న్యాయం, ధర్మం, నీతికి సోదాహరణంగా ఉంటారు. దేశంలో దురాచారం పెరిగినప్పుడు వీరు వస్తారు. బుద్ధ భగవానుడు, బాబా కబీర్‌దాస్, హజ్రత్ మసేహ, గురునానక్ మొదలగువారు ఈ ప్రతినిధులకు ఉదాహరణంగా ఉన్నారు.
3. మూడవ దశలో పైన పేర్కొన్న రెండు రకాల ప్రతినిధులు ఈ ప్రపంచమును వదలి వెళ్ళినప్పుడు భగవంతుడే మూర్తిమత్వం ధరించి ఈ ప్రపంచపు స్వరూప స్వభావాలను మార్చివేస్తాడు. అట్టి అవతారమూర్తులు శ్రీరామచంద్రుడు మరియు శ్రీకృష్ణుడు మొదలగువారు. వీరు క్రొత్త ధర్మాన్ని నెలకొలిపి కొత్త సంస్కృతి సాంప్రదాయాలను క్రొత్త సామ్రాజ్యాన్ని స్థాపించుతారు.

శ్రీకృష్ణుడు : చరిత్రను పరిశీలించినచో మహాభారత సంగ్రామ కాలము నాటికి పూర్వం దేశంలోని ప్రజలు జీవితంలో పలు రకాల కష్టాలను ఎదుర్కొనేవారు.

(పేజి-17)

ఆ కాలంలోని ప్రజలు పీడనం, అధికారమదం లోభం కుక్షిభరత్వం (అక్రమార్జన) మొదలగు అరాచకాలకు గురి అవుతుండేవారు. దుష్ప్రవర్తన ఒక వైఖరిగా మారినది. అప్పుడు భగవంతుడు తన ప్రతినిధిని, పక్షపాతధోరణికి, అణచివేతలకు, పీడనాలకు అతీతుడైన వానిని పంపినాడు. ఈ ప్రతినిధి ప్రజల జీవన స్థాయిలోనూ, జీవనశైలిలోనూ మార్పు తెచ్చుట కోసం తన అవతార పరమావధిని పూర్తిగా వినియోగించినాడు. ఆ అవతార పురుషుడే శ్రీకృష్ణ భగవానుడు. భారతీయ తత్త్వజ్ఞులు కాలమానాన్ని నాలుగు యుగాలుగా విభజించినారు. భారతీయ తత్త్వజ్ఞులు

కాలమానాన్ని నాలుగు యుగాలుగా విభజించినారు. అవి సత్‌జగ్ (సత్యయుగము); తర్తీయజగ్ (త్రేతాయుగము); దవప్రజగ్ (ద్వాపర యుగము); మరియు కల్‌జగ్ (కలియుగము).

సత్యయుగములోని మానవులు సత్పురుషులు, ప్రపంచమంతటా సత్కార్యములే జరిగేవి. దుష్ప్రవర్తన అన్నదే లేదు. తరువాతి యుగాలలో క్రమముగా మంచి వర్తన అనునది క్షీణించుచు వచ్చినది మరియు మంచి చెడుల నడుమ సర్దుబాటు ఏర్పడినది.

(పేజి-18)

మూడవదైన దవప్రజగ్ (ద్వాపరయుగము)లో మంచి చెడులు సరిసమానమైనవి. కలియుగము వచ్చే నాటికి మంచి యనునది కనుమరుగైనది. మనుష్యులలో సార్వార్థచింతన పెరిగినది. చెడువర్తన సాధారణమైనది.

శ్రీరామచంద్రుడు త్రేతాయుగాంతములో అవతరించినాడు. అలాగే శ్రీకృష్ణుడు ద్వాపరాంతమున అనగా కలియుగారంభమున అవతరించినాడు. తరువాత కలియుగము రాకతో ధర్మము పూర్తిగా నశించినది. దుర్వర్తనలు మరియు పాపకర్మములు పెరిగినవి. ఈ పరిస్థితులలో ప్రపంచములో చెడు నుండి మంచిని పునరుద్ధరించుట అంత సుకరమైన పనికాదు. ఈ దశలో శ్రీకృష్ణుడు సాధు జనరక్షణకు మరియు దుష్ట జన శిక్షణకు పూనుకొనినాడు. ఈ కారణము వలననే అతడు మహాభారత సంగ్రామానికి పునాది వేసినాడు. అయితే అప్పటికి అతని ఆశయము పూర్తిగా నెరవేరనందున మరియొక సంగ్రామానికి అంకురార్పణ చేసినాడు. ఈ యుద్ధాలలో లక్షలాది జనులు మరణించినారు. ఈ రీతిగా చెడు నశించి భారతదేశములో ధర్మస్థాపన జరిగినది.

(పేజి-19)

మానవులు తమ తమ విధ్యుక్త ధర్మాలను సక్రమముగా నిర్వర్తించినప్పుడే శాంతి నెలకొంటుంది. ఎవరు కూడా ఇతరుల విషయాలలో తలదూర్చరాదు. ఇదియే శ్రీకృష్ణ పరమాత్ముని ప్రబోధము. ఇదియే 'శ్రీమద్భగవద్గీతా'గా ప్రసిద్ధమైనది.

శ్రీమద్భగవద్గీత

శ్రీమద్భగవద్గీత అనునది సంస్కృత పదబంధము. దీనికి భగవంతుడు గానము చేసిన గీతము. ఇది మహాభారత కావ్యములోని భాగమని ప్రజల విశ్వాసము. కాని వాస్తవమునకు ఇది శ్రీకృష్ణుని ప్రబోధమే!

ప్రపంచమును సన్మార్గములో నడిపించుటకోసమే ఈ బోధనము చేసినాడు. ఇది ఒక దివ్యౌషధము. దీనిని సేవించిన వానికి ఐహిక రుగ్మతలు తొలగిపోయి, వారు సజ్జనులుగా మారగలుగుతారు.

(పేజి-20)

ఈ ధార్మిక గ్రంథం వాన ప్రస్తులకైనా లేక దేవాలయాలలో మసీదులలో చర్చిలలో భగవంతుని తత్త్వాన్ని శోధించే వారికైనా ఒక మార్గదర్శకముగా ఉపకరిస్తుంది. ఈ గ్రంథం అధ్యాత్మిక భావాలతో మన మనస్సులను ఉద్దీపింపచేయుటయే గాక మనకు మానవత్వాన్ని బోధిస్తున్నది. ఈ గ్రంథంలో మరెన్నో ఉత్తమ ప్రబోధాలు సంగ్రహంగా చెప్పబడినవి. మనలను భగవంతుని సమీపానికి క్రమంగా చేర్చుటకు అవసరమైన మార్గములను, అనుష్ఠానములను అభ్యాసములను ఈ పవిత్ర గ్రంథములో చెప్పబడినవి.

1. ఇది పరమాత్ముని అద్వైత భావాన్ని నొక్కి చెప్పుచున్నది. మరియు అతని సన్నిధికి చేరవలసిన అవశ్యకతను తెలుపుచున్నది.
2. భగవంతుని సన్నిధిలో సకల చరాచరములు సమానమే ! ఐతే అతని సన్నిధికి చేరుటకు కావలసినదంతా సన్మార్గానుసరణం మాత్రమే.
3. భగవంతునికి తన సర్వస్వమును సమర్పించుకొనుట.

(పేజి-21)

4. నిష్కామకర్మము. నిత్య జీవితంలో మనము చేసే ప్రతి పనిలో లోభత్వము ప్రతిఫలాపేక్ష లేకుండా దానిని మన కర్తవ్యకర్మముగా ఆచరించాలి. విమర్శించి చూడగా శ్రీమద్భగవదీతలో ప్రబోధించిన అధ్యాత్మిక విషయాలన్నీ కూడా ముస్లిం సూఫీ పావన పురుషులు ప్రబోధించిన **'తసవ్వుఫ్‌లో ఉన్నవే !'** గీత ఆదేశము ప్రకారము **ఆత్మ నిత్యమైనది** మరియు **శరీరము శీర్యమయ్యేదే ! క్షయించేదే !** ఇది మనము ధరించే వస్త్రములవంటిది. జీర్ణ వస్త్రములను విడిచి నూతన వస్త్రములను ధరించినట్లే ఈ జీవాత్మ కూడా నిరంతరం శిథిల శరీరములను విసర్జించి నూతన శరీరములను ధరించుతుంది. శైశవ, బాల్య యౌవ్వన వయోవృద్ధాప్యములే ఈ జీవాత్మ ధరించే జీర్ణ వస్త్రములు. కాలగమనంలో ఈ విశ్వమంతయూ మార్పునకు లోనయ్యేదే. అయితే మార్పులేనిది, శాశ్వతమైనది. ఈ మార్పులలోని బాధ ఆత్మకు లేదు.

(పేజి-22)

శ్రీమద్భగవద్గీత ఈ విధముగా బోధిస్తున్నది.

"నీకు పనిలేని విషయముల గురించి భాదపడకు
నన్ను చేరు. నేను చెప్పినది ఆచరించుము".

"నేను మరియు నీవు మరియు ఇచ్చటి సర్వప్రాణికోటి మనమంతా వర్తమానములో ఉన్నాము"

నీ శరీరానికి శీతోష్ణముల పరిజ్ఞానము ఉన్నది. ఐతే నీ బుద్ధిమాత్రము వికసింపలేదు.

"నీవు ధరించిన వస్త్రము ఎన్నటికైనా చీకిపోయేదే మరియు చినిగిపోయేదే !"
"నీ శరీరము వస్త్రధారణము చేత గుర్తింపబడునట్లే నీ బుద్ధి కూడా వికాసము చేత గుర్తింపబడుతుంది."

పంచేంద్రియాలు మనిషి జీవితము

మనుష్యులకు ఐదు జ్ఞానేంద్రియాలు ఉన్నవి. అవిచక్షు (కళ్ళు); శ్రవణ (చెవులు); ఘ్రాణ (ముక్కు); రసన (రుచి); త్వక్కు (స్పర్శ); అనునవి. మనుష్యుడు ఈ ఐదు జ్ఞానేంద్రియముల ద్వారా కష్టసుఖములను భోగములను గుర్తింపగలుగుతాడు. ఇతనికి ఎదురయ్యే ఈ కష్టసుఖానుభూతులు (భోగములు) ఇతని జ్ఞానేంద్రియాలను ప్రభావితం చేస్తాయి. ఇవి మూడు నఫ్స్ (గుణములు)ను ప్రేరేపించుతాయి. అవి 1. నఫ్స్ ఎ. ఇమ్మెరా (తమో గుణము), 2. నఫ్స్ ఎ. లవ్వామా (రజో గుణము), 3. నఫ్స్ ఎ. ముత్మయిన్నా (సత్వ గుణము).

(పేజి-23)

ఈ మూడు గుణాలకు వాటి వాటి ఆకృతులు (వైఖరులు); మరియు లక్షణాలు (ధర్మాలు); ఉన్నవి. మనుష్యులు ఈ నఫ్స్ ఎ. ఇమ్మెరా (తమోగుణము)ను జయించకుండా దీనిని సాధింపలేరు. ఈ తమోగుణము పైన నియంత్రింపగలిగినవారే నివృత్తి (మోక్షం) పొందగలరు.

ఈక్రింది వాక్యాలను పరిశీలించుదాము.

- రజస్సు, సత్వ, తమో గుణములు అను మూడు వర్తనములు అన్ని ప్రాణులకు గల లక్షణములు.
- మనుష్యులు ఈ మూడు గుణముల ధర్మములను ఎఱిగి యున్నచో వాటి నడవడిని తెలిసికొనగలరు.
- సత్వ గుణము సాధు పురుషుల లక్షణము. వీరు దీనిని అత్యంత త్యాగ నిరతితో సాధింపగలరు.
- సత్వ గుణము దర్పణమువలె అతిస్పష్టమైనది. ఇది మనస్సుకు నిరంతరము శమమును కూర్చగలదు.
- అధ్యాత్మిక తత్త్వార్థాన్ని ఉచ్చరించుటకై కారణజన్ములుగా అవతరించుతారు.
- రజోగుణము వ్యామోహం వంటిది. మనుష్యులు వారి కర్మములకు తగిన ఫలితమును పొందుతారు.
- తమోగుణము ఉపేక్షకు కారణము. అజ్ఞులైనవారే దీనికి ఆకర్షితులౌతారు. ప్రపంచములో ఎవడైనా తమోగుణమును ఆశ్రయించేవాడు మూర్ఖుడు అనబడుతాడు.
- నఫ్స్ ఎ. ఇమ్మెరా యేనీ ప్రజల శత్రువు. నిన్ను నీవు దీని నుండి కాపాడుకోగలగాలి.

(పేజి-24)

ఇర్ఫాన్ (దైవ జ్ఞానము)

ఇక్కడ మనోనిగ్రహాన్ని ఎలా అలవరచుకోవాలి. అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. ఐతే దీనికి ఒక పరిష్కార మార్గము ఉన్నదని చెప్పుతారు. అదియే ఆరోగ్యకరమైన (దృఢమైన) మనస్సు. బలమైన మనస్సే విజయానికి రహస్యం. దృఢ మనస్కులు సమాజములో మహోన్నత స్థాయికి చేరుకోగలరు. దీనినే **"ఇర్ఫాన్"** అనీ జ్ఞాన యోగమనీ అంటారు. అట్టి మహోన్నతస్థాయికి ఎదిగిన వారిని **"ఆరిఫ్"** అంటారు. **"ఆరిఫ్"** పదవిని ఆశించువారు లోభాతీతులై, మోహాతీతులై, మితాహారువై ఉండాలి. వారు మనోకామనలకు దూరంగా ఉంటూ జీవితంలో ఈక్రింది నియమాలను విధిగా పాటించాలి.

1. భగవంతునితో పూర్తిగా లీనము మరియు ఐక్యము కావాలి.
2. మంచి గుణములను ఆశ్రయించాలి.
3. ఇంద్రియ నిగ్రహము
4. మనోనిగ్రహము
5. ద్రవ్యాపేక్ష నియంత్రణం
6. నివేదనం (శ్రద్ధ)
7. అనుష్ఠానం
8. ధాతృత్వము
9. జ్ఞానార్జనము
10. ప్రాణాయామము
11. మితభాషణము
12. మితనిద్ర
13. మితాహారము

(పేజి-25)

పైన చెప్పిన నియమనిబంధనలు మరియు ఆచారవ్యవహారములతో పాటు అతడు తన అత్యధిక సమయాన్ని అతని అధ్యాత్మిక గురువుల లేదా సూఫీ గురువుల సాంగత్యముతో గడపాలి. అతడు ఇన్ని దశలను దాటిని తరువాత తను ఆశించిన గమ్యాన్ని చేరుకొంటాడు. ఇదే మనుషుని అంతిమగమ్యం ఈక్రింద చెప్పిన విదముగా

- నా స్నేహితుడే-నా మార్గదర్శకుడు. అన్ని అవస్థలలోనూ నన్ను జ్ఞాపకం చేసుకొంటాడు.
- నా అధ్యాత్మిక మార్గదర్శకుడు నిగర్వియై ఉంటాడు. అతడు స్తుతి పాఠములకు కరిగిపోవువాడు కాదు.
- నీవు సత్యవాదత్వాన్ని ఆచరించుకో. నీకు నిష్కృతి లభిస్తుంది.
- నీవు నీలోని అసంగతాలను వ్యతిరేక భావాలను నిర్మూలించుకొంటే నీకు దివ్యజ్ఞానము ప్రాప్తమౌతుంది.
- అతడే ఈ విశ్వాన్నంతటినీ శాసింపగలవాడు. అతని ఆదేశముననే ఈ సృష్టి నిర్మాణము జరుగుచున్నది.
- జ్ఞానియైన ఆరిఫ్ తప్ప వేరొక దేవుడు ఎవడూ లేడు. ఆత్మ నుండి పరమాత్ముడు వేరు చేయబడడు.
- ఆరిఫ్ అవసాన దశకు చేరుకొన్నప్పుడు అతనికి భగవంతుని సహచర్యం ప్రాప్తిస్తుంది.

(పేజి-26)

భగవంతుని వైభవం (మహిమం) జ్ఞానసంపన్నుడైన ఆరిఫ్ ఎప్పుడైనా తన ఆశయం నెరవేరి భగవంతునితో విలీనమైనప్పుడు అతడు ఈ ప్రపంచాన్ని భిన్నకోణంతో దర్శించుతాడు. అతడు తన్నుతాను పూర్తిగా మరిచిపోయి భగవంతునితో ఏకమౌతాడు. అతని జీవితం సాంతం భిన్నత్వంలో ఏకత్వం మరియు ఏకత్వంలో భిన్నత్వం అవుతుంది. అతడు తన దృష్టిపథంలో భగవంతుననినే పొందుతాడు. 'సూఫీ' సత్పురుషులు కూడా "లా ఇలాహ్

ఇల్లల్లా" (అల్లా తప్పవేరొకరు ఎవరూ లేరు). ఈ భావమునే భగవద్గీత కూడా అతిఘనముగా ఉద్ఘాటించింది. ఇది ఈక్రింది వాటిలో చూడగలము.

- నేను నా బాహ్యమునందునూ ప్రతిబింబించువాడను. నానైజము వలననే ఈ సకల జీవరాశి ప్రకాశమొచున్నది.
- నా ఆద్యంతములను ఎవరు దర్శింపగలరో వారే నన్ను చేరగలరు.
- ఈ జగత్తు అంతయు శూన్యమైనప్పుడు నేను ఒక్కడినే ఉండువాడను.
- నేను వెలయించిన ఒకే శబ్దము ఇతరులకు నూరు అర్థములుగా తోచును.
- ఈ భూమి ఆకాశమూ మనకొరకే ఉన్నవి ఈ జనము ఈ స్థలము మనకొరకే ఉన్నవి.
- నేన ఒక భాండమున నేను ఒక భండారమును నేను ఒక మార్పును నేను మార్చుకొనువాడను.

(పేజి-27)

- నేనే ఈ చంద్రతారకలను సృష్టించినవాడను నేను ఈ సృష్టియంతటికి అతీతుడను.
- నేనే ఈ సాగరపారమును. నేనే తీరమును నేనే ఈ జలరాశిని, జలచరములను మరియు గరళమును.
- నేనే ఈ సృష్టియంతటికి కారణభూతుడను. నేనే సన్మార్గదుర్మార్గ వర్తనములను సాక్షిని.
- నేనే ఏకత్వములో బహుళత్వమును మరియు బహుళత్వములో ఏకత్వమును చూడగలవాడను.
- ఎవరి నుండి సమస్తము దూరమగునో అంత్యమున అదియే అతనిని చేరును.
- నీవు చేసినదే నీకు లభ్యమైనచో ఈ జీవితానికి అర్థమే లేదు.

కర్మములు - అనుష్ఠానములు

ఇవియన్నియూ అధ్యాత్మికతకు చెందిన చర్చలు. ఇప్పుడు మనము ఐహిక జీవనమును గూర్చి చెర్చించెదము.

శ్రీమద్భగవద్గీత ప్రబోధము మనలను మనసర్వస్వమును పరిత్యజించి, మన నివాసమును వదలిపెట్టి అరణ్యవాసము చేయవలెనని ఒత్తిడి చేయదు. గీత బోధనలు ఇందుకు భిన్నమైనవి. మనిషి తన కర్మము అనుష్ఠానములతో పోరాడుచుండవలెను. అతడు మానవజాతి సంరక్షణ కోసం దీర్ఘకాలము జీవింపవలెను. మొదట అతడు తన కర్మానుష్ఠానములు భగవంతుని ఆదేశానుసారము జరుగుచున్నవా లేదాయని సమీక్షించుకొనవలెను. అతడు తన కర్మఫలములను భగవంతునికే అర్పించవలెను. మనుష్యుడు ఈ విధముగా ప్రవర్తించినచో అతడు భగవంతుని దయకు పాత్రుడు కాగలడు.

(పేజి-28)

- ఎవడు తన కర్తవ్యకర్మములను భగవంతుని పేరున నిర్వహించుకొనునో అతడు భగవంతుని సన్నిధికి చేరగలడు.
- నీవు నీ విధ్యుక్త ధర్మములను భగవంతుని కొరకై నిర్వహింపుము. కర్మఫలములను ఆ దేవునికే అర్పించుము. ఇప్పుడు మనము మన అనుష్ఠాన విధములను చర్చింతుము. మనిషి తన విధులను ఆరంభించుటకు ముందు అతనికి తన విద్యుక్త ధర్మముల పట్ల అవగాహన ఉండవలెను. తదుపరి దానికొరకై ముందడుగు వేయవలెను. అతడు తన కర్తవ్యములను నిర్వర్తించునప్పుడు, భయములకు లోభములకు స్నేహ బాంధవ్యములకు ఐహిక సుఖములకు అతీతుడై ఉండవలెను. అతడు తన మౌళిక విలువలతో రాజీ పడరాదు. అతడు యుక్తమని భావించిన దానినే అనుసరింపవలెను.

ఉదా : తల్లిదండ్రులకు ఏకైకపుత్రుడు ఒకడున్నాడు.

వాడు తన తండ్రి సమక్షముననే అపరాధము అని ఎఱిగిన ఒకనేరమును చేసినాడు. న్యాయస్థానమునకు

తండ్రి ఒక సాక్షివలె మరియు కుమారుడు ఒక దోషివలె పోవాలని వచ్చినది. ఆ సమయములో ఆ తండ్రి యొక్క భావనలు మరియు ఆలోచనలు అతి దుర్భరముగా ఉన్నవి.

(పేజి–29)

ఒక వైపు ఆ తండ్రికి తనయుని పట్ల వాత్సల్యభావము. మరొక వైపు న్యాయము పట్ల చట్టము పట్ల అపార గౌరవము. అతడు నిజము పలికినచో ప్రియమైన కుమారుని పోగొట్టుకొనును. అతడు న్యాయము పట్ల చట్టముల పట్ల రాజీలేని నిబద్ధత కలిగినవాడగుట చేత అబద్ధము పలుకలేడు.

ఎట్టి అసాధారణ క్లిష్ట పరిస్తితులెదురైననూ మానవుడు న్యాయమునే పాటించదగునని గీత బోధించుచున్నది. అతడు తన కుమారుడు నిజముగా దోషియేనని అంగీకరింపవలెను.

మరియొక ఉదాహరణము : ఒక ధనవంతుని కుమారుడు తమ వీధిలోని ఒక బీదవానిని పీడించు చున్నాడు. ఆ పేదవాడు పోలీసులను కానీ న్యాయస్థానమును గానీ ఆశ్రయించుటకు ప్రయత్నము చేయు చున్నాడు. ఐతే ఆధునిక కుటుంబము వాని ప్రయత్నములకు అడ్డు తగిలినవి. ఆ పేదవాడు ఎంతో ప్రయాసతో న్యాయస్థానమును ఆశ్రయించిననూ ఆధునిక కుటుంబము వానికి న్యాయము జరుగకుండా అవరోధములు కల్పించినది.

శ్రీమద్భగవద్గీత ఇటువంటి దుశ్చర్యలను గర్హిస్తుంది.

(పేజి–30)

మానవుడు సత్కర్మాచరణమునకు బద్ధుడైయుండవలెనని గీత నొక్కి చెప్పుచున్నది.

కర్మములు అనుష్ఠానముల ఆధారముగా ప్రపంచము గుర్తింపబడుచున్నది. వీటి ఫలితములే స్వర్గ నరక స్థానములను నిర్ణయిస్తుంది.

- నీ ప్రవర్తనము ఆధారముగానే భగవంతుని నిర్ణయము ఉండగలదు.
- స్వధర్మాచరణములో యే లోపము ఉన్ననూ దానినే పాటించుము. దానిని త్యజించము.
- నీవు నీ కర్మానుష్ఠానము వలననే యోగివి కాగలవు. యోగి కిరీటము నీ సిరస్సును అలంకరింపగలదు.
- నీ సత్కార్యాచరణమే నిన్ను స్వర్గధామము చేర్చుటకు అంతిమ లక్ష్యము కాగలదు. ఇందులకు వ్యతిరేకమైన చో నరకే ప్రాప్తించగలదు.
- గీత ప్రబోధము ప్రకారము మానవుడు తన కర్తవ్య కర్మములను నిష్కామముగా లోభరహితముగా నిర్వర్తించవలెను. అట్టి కర్మములు తన నైతిక బాధ్యతగా స్వీకరింపవలెను. అతడు ప్రతిఫలమును ఎవరినుండియూ ఆశింపరాదు. ఇది మానవులకు కష్టసాధ్యమైన పని.

(పేజి–31)

మనిషి సత్కార్యములను ఆచరించుచు దానికి ప్రతిఫలమును ఆశింపకుండుట ఎట్లు సాధ్యము ? అయితే ఆ ఫలితము లాభదాయకమా నష్టదాయకమా అనునది అతనికి తెలియదు. అతడు సత్కార్య నిర్వహణమును తన బాద్యతగా భావింపవలెను.

మనము ప్రపంచ చరిత్రను పరిశీలించినచో సమాజంలోని బలహీనవర్గాలు తమ హక్కుల కోసం ఆందోళనలు చేయటం మరియు ఆ ప్రతిఘటనలలో వారి ఉనికిని కోల్పోయిన ఉదంతాలను గమనించవచ్చును.

పూర్వకాలములలో ప్రజలు సత్యధర్మాలను రక్షించే కార్యాలలో తమ జీవితాలను పరిత్యాగము చేసిన సంఘటనలు నూర్ల కొలకానవచ్చును. వారు సదాచారములన రక్షించుట కోసం తమ సర్వశక్తులను ధారపోసినారు. దానిని వారు తమ నైతిక బాధ్యతగా భావించినారు.

గీత మనకు ఇటువంటి మంచి పనులను గురించి బోధిస్తున్నది.

(పేజి–32)

- నీవు నీ సత్కర్మములకు ప్రతిఫలమును ఆశించినచో సజ్జనుల దృష్టిలో నీవు అల్పుడవు కాగలవు.
- సత్కర్మములకు ఎట్టి ప్రతిఫలమును ఆశించని మనుష్యుడు భగవంతుని రాజసభలో స్వాగతింపబడుతాడు.
- నీవు నీ పనులకు ప్రతిఫలమును ఆశించుట న్యాయసమ్మతము కాదు. దానియందు మనసును ఉంచుట మర్యాద కాదు.
- ప్రతిఫలాపేక్ష లేని మనిషికి సత్కార్యాచరణమునకు అవకాశము లభించును.
- నీవు చేసే మంచి పనులకు ప్రతిఫలమును ఎప్పుడూ ఆశింపకు. నిన్ను నీవు గుర్తించే పనిలో మగ్నుడవైయుండు.

ఇది **"శ్రీమద్భగవద్గీత"** నామముతో వెలసిన శ్రీకృష్ణ భగవానుని ప్రబోధములకు అవతారిక. గీతను శ్రద్దగా చదువండి దానిలోని బోధనలను అభ్యసించుటకోసం నీ శక్తియుక్తులను వినియోగించుకొండి.

నీయొక్క ప్రకృతి ప్రవర్తనలే నీ దారి స్వర్గానికా లేక నరకానికా ? అనునది నిర్ణయిస్తుంది.

-అల్లామా ఇఖ్బాల్

మొహమ్మద్ షఫీ కంబోద్

ఈ ఉపోద్ఘాతము మరియు ప్రవేశికలు అక్బర్ చక్రవర్తి (సుమారు క్రీ.శ. 1600) నుండి 1941 లోని దేశ విభజన మధ్యకాలములో హిందువులు మరియు ముస్లిముల మధ్యనెలకొన్న సుహృద్భావము మరియు పరస్పర స్నేహ సహకారములను తెలియజేయుట కోసం చేర్చబడినది. ఇప్పటికి కూడా భారత్ మరియు పాకిస్తాన్ దేశాల ప్రజల మధ్య అట్టి స్నేహ భావము నిలిచియున్నది. ఈ లేఖకుడు పాకిస్తాన్ కొందరితో ప్రత్యేకముగా లాహోర్ విశ్వవిద్యాలయమునకు చెందిన డా॥ ఖలీద్ జహీర్ గారితో ప్రేమ మరియు స్నేహ సంబంధాలు కలిగియున్నారు.

మనము ఈరెండు దేశాల మధ్యన నెలకొన్న స్నేహభావమనే మినుగురు కణాన్ని ప్రేమ అనుబంధమనే జ్యోతిగా మార్చగలమా ?

నారాయణ



ادھیائے اوّل - بکھیا جوگ

(1) بطرازندۂ داستانِ کہن
بدیں ساں بیفگند طرحِ سخن

(2) - کہ پُرسید دہرتراشت از سنجی ایں
کہ کُرکھیت رشک بہشت بریں

(3) - بود مزرعہ آخرت درجہاں
دریں جا رسیدند چوں کوروواں

دہرت راشٹر بنجے - کورو کھیتر کا میدان - کورو

పారశీక గీతా నుండి ఎంచుకున్న కొన్ని ద్విపద కవితలు

- ఇది ఒక సనాతమనమైన కథకు చిరుస్వరూపము. దీనిని ఈ విధముగా కథనము చేయుచున్నాను. I-1
- అర్జునుడు తన గాండీవము పైన చేయి ఆన్చి తానొక్కడే ఈ యుద్ధములో విజయము సాధింపగలనను విశ్వాసముతో ఉన్నాడు. I-7
- అతడు కౌరవ సైన్యము పైన దృష్టి నిలిపినాడు. అతడు శ్రీకృష్ణునితో రహస్యముగా అన్నాడు. "ఓ నా విశ్వసనీయుడైన సేహితుడా" I-7
- నీవు నా రధమును రెండు సేనల మధ్యకు తీసుకొనిపొమ్ము ఇక్కడ నేను సమస్తమును చూడవలెను. I-7
- ఇప్పుడు ఈ జనులు నాచేత చంపబడినచో ఈ సర్వ మానవ జాతి నన్ను శపించగలదు. I-9
- ఇప్పుడు ఈ జనులు తిరోధానమైనచో ఎల్లెడల స్త్రీ జనమే మిగిలిపోగలదు. I-11
- నేను ఈ విశ్వము యొక్క వాస్తవికతను గురించియే మాట్లాడగలను. యుద్ధము గురించి ఏమీ మాట్లాడను I-11
- ఆ వీరుడు తన గాండీవము పైన చేతిని ఉంచి ఈ విధముగా అనెను. I-12

- ఈ రాజభోగములకన్న భక్ష మొత్తుకొని జీవించుటయే మేలు. ఈ వినాశనముకన్న దేనిని ఆర్జింపకపోవుటయే మేలు II-14
- ఈ ఖడ్గముతో జనులను వధింపుట తక్క ఈ యుద్ధము వలన ఒరిగెడి లాభము ఏమున్నది ? II-14
- ఈ విజయము వలన పొందెడి లాభమేమున్నది ? దీనికన్న ఓడిపోయి యుద్ధము నుండి తొలగిపోవుటయే మేలు. దీనికన్న ఓడిపోయి యుద్ధము నుండి తొలగిపోవుటయే మేలు. II-14
- ఇట్టి దుశ్చర్య ద్వారా సముపార్జించిన నెత్తురు కూడు అభోజ్యమైనది. నిశిద్ధమైనది. II-14
- ఇప్పుడు నా హృదయము దుఃఖముతోనూ ఖేదముతోనూ నిండియున్నది. నా శరీరములోని శక్తియంతయు తరిగిపోవుచున్నది. II-15
- అంతట శ్రీకృష్ణుడు అర్జునునితో నిశ్చయముగా ఇట్లు పలికెను. II-15
- నీ దుఃఖమునకు కారణమేమి ? ఈ దుఃఖము వలన నీకు ఎట్టి లాభము చేకూడదు. II-15
- ఈ దేహము ఒక వస్త్రము వంటిది. ఇది పాతబడిపోయి చిరిగిపోయేది. II-17
- ఈ విశ్వమంతయు శూన్యమైయుండెను. ఇప్పుడు నీవు ఉన్నావు. నీవు ఆ పరమాత్ముని పరమాణురూపమైన జీవాత్మయే ! II-19
- మనము ఈ శూన్య జగత్తు నుండియే వచ్చినాము. మనము మన తుది శ్వాసము ఇక్కడనే వదలువారము. మనము మన తుది శ్వాసము ఇక్కడనే వదలువారము. II-20
- మనము మరల ఈ శూన్య జగత్తుకే తిరిగి రాగలము. II-20
- నీవు గొప్పధైర్యశాలివి. ఇప్పుడు నీ ప్రతాపమును ప్రదర్శింపవలసియున్నది. II-21
- నీ కర్మములకు ప్రతిఫలమును ఆశింపరాదు. II-24
- నీవు యోగివే కాదలచినచో నీకు ఈ ఐహిక జగత్తుతో ఏ అవసరము ఉండరాదు. II-24
- నీవు నీ సత్కర్మములకు ప్రతిఫలమును ఆశించినచో సత్పురుషుల దృష్టిలో నీవు అల్పుడవు కాగలవు. II-24
- ఐహిక సుఖములను కోరుకొనువారు నిర్హేతుకమైన వితండవాదములు చేయుచుందురు. II-24
- నీవు అహర్నిశలు యోగివలె శ్రమింపుము. ఈ నీవు ఆ దేవుని వైభవమును (మహత్తును) దర్శింపగలవు. II-25
- అంతట అర్జునుడు అడిగెను : ఓ రహస్యనిధీ ! నాకు యోగుల గురించి వారి లక్షణముల గురించి వారి వర్తనముల గురించి నాకు తెలియజేయుము II-24
- అప్పుడు కృష్ణుడు అనెను : అతని కర్మములన్నియు భగవంతుని గూర్చియే యుండును. అతడు మధువునందు మధుపము వలె ఉండును. II-26
- అతడు దయాగుణసంపన్నుడు, అతని లక్షణములు భగవంతుని లక్షణములను పోలియుండును II-27

- అతడు మితముగా తినును. మితముగా నిద్రించును. II-27
  అతడు తన మనస్సును భగవంతుని పైన నిలుపును.
- అతడు కర్తవ్యకర్మల అనుష్ఠానములో నిమగ్నుడై యుండును. II-28
  అతడు పురినూలు పైనున్న కీటకము వలె నుండును.
- భగవంతుడిపై ధ్యానము నీకు సంతోషమునిచ్చును. II-28
  అప్పుడు నీకు ఈ జగత్తు అంతయు సంతోషముగా కనిపించును.
- భగవంతుని సాన్నిహిత్యము కలిగిన వారెల్లరు సంతోషముగా ఉండగలరు.
- భగవద్ధ్యానము వలన నీలోని మధ్యావాదము అంతరించి పోగలదు. II-28
  నిరర్థకమైన ఆలోచనలు నీ మనస్సు నుండి తొలగిపోగలవు.
- అపేక్షయే నీ గమ్యమునకు అవరోధము. అపేక్షయే నీ క్షీణతకు మూల హేతువు II-28
- లోభరహితమైన వివేకముగలవాని మనస్సు శుద్ధముగా మరియు నిర్మలముగా ఉంటుంది. II-29
- సజ్జన సాంగత్యములేనివారు తన తుచ్ఛమైన కోరికలను బంధీ కాగలడు. II-29
- వాంఛల నావలో పయనించువానిని ఏ చిన్న గాలివాటమైనా అతనిని పథభ్రష్ఠుని చేయగలదు. II-29
- నీ మనస్సు నుండి లోభమోహాదులను తొలగించుకో ! II-29
  తుది తీర్పు రోజు నీవు తలదించుకోవలసిన అవసరముండదు.

- (అర్జునుడు అనుచున్నాడు) నీవు చూపిన మార్గము వలన III-30
  నేను ఈ బాధములను చెర నుండి విముక్తుడనైనాను.
- నీవు పరిపూర్ణుడైనప్పుడు నీలోని లోపములను, లోభములను తొలగించుకొమ్ము. III-32
- మొదట నీలోని మోహమును తొలగించుకొమ్ము. సత్కార్యముల నాచరింపుము. III-32
  అప్పుడు నీవు వర్ధిల్ల గలవు.
- భగవంతుని కొరకై సత్కార్యములను ఆచరించువారు, అతని సన్నిధిలో స్థానము పొందగలరు. III-32
- స్వార్థపరుడు తన లోభముల కారాగారములో బంధితుడు కాగలడు. III-32
- సత్కార్యములను ఆచరించుము. ప్రతిఫలమును ఆశింపకుము. III-32
- బ్రహ్మము ఒక్కడే నీవు ఎంచుకొనదగినవాడు. ఎందుకనగా అతడే ఈసృష్టికి మూలకారకుడు. III-33
- అతడే ఈ జగత్తులోని సర్వమును సృష్టించినాడు. III-33
  అతడే జనుల కర్మాచరణములను నిర్ణయించువాడు.
- ఈ జగతిలో భగవంతుడి పాదస్పర్శ తాకిన చోట పవిత్ర క్షేత్రముగా మారగలదు. III-33
- మంచి-చెడులు రెండునూ నాకు సమానమే ! III-36
  ఏదైనా తలపెట్టుక ముందు, అతని ఆదేశమును పొందుతాను.
- వికృతమైన చేష్టలతో నీ మనస్సును అవమానించుకోకు. III-36
  నీ నిర్మలమైన వస్త్రమును మలినము చేసికోకు.
- నీ చర్యలలో అహంకారమును ప్రదర్శింపకు. అందువలన నీలో పరిపక్వత నశించిపోగలదు. III-37
- స్వార్థచింతనను వదలుకొనుము. నిన్ను నీవు నిరంతర దుఃఖముల నుండి కాపాడుకొనుము. III-38
- నీవు ఎవరికీ మిత్రుడవు లేదా శత్రువుడవు కారాదు. III-38
  ఈ బంధములు నీ ప్రయత్నములకు హానిచేయగలవు.
- **అర్జునుడు అడిగెను :** జనులు ఎందుకు దుర్మార్గమును III-39
  అనుసరింతురు ? అంత్యకాలమున వారు లజ్జితులగుదురు.
- ఎవరు ఇట్టి మార్గమునకు బద్ధులగుదురు ? ప్రభో ! నాకు తెలియజేయుము. III-39
  భగవంతుడు అనుచున్నాడు : జనులు ఎందుకు దుర్మార్గమును

- వాంఛలు ఎల్లప్పుడు ఆక్రమమైనవే ! వీటి కొరకు, III-40
  నీవు కఠినమైన శిక్షలను అనుభవంపవలసి యుండును.
- అపేక్షలను, ఆకర్షణలను అంతమొందించుకొనుము. అప్పటినుండియే నీవు నా ప్రేమకు పాత్రుడవు కాగలవు.
- నీలోని అంతర్గత శత్రువులను అంతమొందించుకొనుము. III-40
  అప్పుడే నీకు ఉపశమనము లభించగలదు.
- కోపక్రోధములను నీ మనసు నుండి తరిమివేయుము III-40
  అప్పుడు నీ మనసులోని లోతులను గుర్తించుకోగలవు.

- విశ్వాసము యొక్క మూలాధారము దుర్భలమైనచో యుక్తమైన జ్ఞానమును పొందజాలము. IV-42
- నేను నా సదాచారములను రక్షించుకొనవలెను. నా ప్రత్యేకతను తెలిసికొనవలెను. IV-42
- నేను నా సదాచారములను పాటింపగలిగినచో నా విధులు IV-43
  మరియు బాధ్యతల నుండి విముక్తుడను కాగలను.
- నన్ను ఎఱిగినవారందరు నేను నా వాంఛల చరసాల నుండి IV-44
  విముక్తుడనైనానని తెలిసికొనగలరు.
- నీ ఆచరణలు ఆకాంక్షారహితములైన చో నీకు కూడా నివృత్తి లభించగలరు. IV-44
- వ్యభిచార (అనాచార) మార్గము నుండి వైదొలగుము. IV-45
  నీకు సత్పురుషుల సహచర్యము లభించగలదు.
- భగవంతుడి నుండి ఏదీ ఆశించనివాడే అతనికి ప్రీతిపాత్రుడు కాగలడు. IV-45
- నీ మనస్సులో **'అతని'** స్మరణము లేకుండా ఏపని చేసినా IV-46
  అదిక్రౌర్యముతోనూ హింసతోనూ నిండిపోవును.
- ఇంద్రియ భోగములను నిగ్రహింపగలిగినవాడు సర్వమునూ నిగ్రహింపగలడు. IV-48
- నీవు ఏదైనను సాధింపదలచినచో ఉత్తములైనవారి సన్నిధిలో గడుపుము. IV-50
- నిరర్ధకమైన ఆలోచనలను నీ మనస్సు నుండి తొలగించుకొనుము. IV-51
  నీ మనస్సును తేజోమయము చేసికొనుము

- అతడు అప్పుడు కర్మ సంన్యాసమును గురించి బోధించెను. V-52
- నీ చేతులను నీ పనియందు ఉంచుము. అట్లే నీ మనస్సును పరమాత్మునియందు ఉంచుము. V-52
- కర్మయోగము కర్మ సంన్యాసము రెండునూ ఉత్తమమైనవేయయినను V-53
  రెండింటిలో కర్మయోగమే శ్రేష్ఠమైనది.
- కర్మయోగమును అనుష్ఠింపనివారు సంన్యాస స్థితిని పొందుట కష్టము. V-54
- అతడు తన చెవులతో వినునప్పుడు, కండ్లతో చూచునప్పుడు V-54
  తన చిత్తమును పరమాత్మయందే ఉంచును.
- యోగి తన మనస్సును నిర్మలముగా ఉంచుకొనుము. V-54
  అతడే దానిని ఐహిక విషయముల వైపు మళ్ళింపనీయడు.
- అతని జీవనము కుముదము వంటిది. అది కృంగిపోదు. ఎల్లప్పుడు నీటి యందే తేలియాడును. V-55
- అతని మనస్సు దర్పణము వంటిది. అది సత్పురుషుల మనస్సులను ప్రతిఫలించును. V-56
- అతనికి నెమళ్ళు ఏనుగులు రెండూ సమానమే. అట్లే అతనికి మిత్రులు శత్రువుల అందరూ సమానులే. V-57
- అతడు ప్రియములకు పొంగిపోడు. అప్రియములకు కృంగిపోడు. V-58
  అతని మనస్సు ఎల్లప్పుడు నిశ్చలముగా ఉండును.
- కర్మయోగియైనవాడు జీవనాంతమును స్వర్గధామమును చేరుకోగలడు. V-60

– యోగియైనవాడు దివ్యజ్ఞానము తక్క మరి దేనిని పొందడు.	VI-61
– అతడు మిత్రులయందును శత్రువుల యందును సమభావము కలిగియుండును.	VI-62
– అతనికి బంగారము మరియు మన్ను రెండునూ సమానమే.	VI-63
వాటి వాస్తవము తప్ప మరియేదీ ముఖము కాదు.	
– దర్భాసనము – కృష్ణాజినము – వస్త్రము	VI-63
వాటి వాస్తవము తప్ప మరియేదీ ముఖము కాదు.	
– నీ నాలుకను మనస్సె చేతిని ఒకచోటనే నిలుపుము (మనోవాక్కాయ కర్మములు)	VI-63
– ఆహార నిద్రనియమములను పాటించకుండా నీవు యోగివి కాజాలవు.	VI-64
– నీ భక్తియు మరియు చిత్తశుద్ధియు నీ గమ్యమును చేర్చుటకు సహాయపడగలవు.	VII-71
– ఆధ్యాత్మిక జ్ఞానమును పొందుటకు నీవు ఉత్తమ మార్గమును అనుసరించపవలెను.	VII-71
– వృక్షమంతయు దాని బీజములో దాగియున్నట్టు ఈ విశ్వమంతయు నా అంతర్యమునందే దాగియున్నది.	VII-72
– నేను వేద వాఙ్మయమునకు మొదటి శబ్దమును ఈ వేద విజ్ఞానమంతయు నానుండే వెడలినది.	VII-72
– నేను ఎవరికి తండ్రిని కాను. ఎవరికి కొడుకును కాను.	VII-73
నా సగము భాగము దైవత్వము మరియు సగము భాగము మనుశత్వము కలిగియున్నది.	
– మనస్సు స్వచ్ఛముగా ఉన్నవాడు కలవరమునకు కపటము వంటి వాటికి గురికాజాలడు.	VII-77
– ప్రతి శ్వాసలోనూ నన్నే తలపోయువానికి స్వర్గమున స్థానము లభించును.	VII-78
– నేను త్రికాలములను దర్శించెడి యోగిని. నేను సర్వజ్ఞుడను	VIII-81
– నేను సకల ప్రాణులయందును భావముతో వ్యాపించియున్నాను.	VIII-81
నన్ను కొలుచువారు నాయందే ఉందురు. నేను సృష్టింపబడినవాడను కాను.	
– అతని మనస్సు హృదయము, వివేకము, బుద్ధి చేతనలు నిరంతరము నాయందే నిలిచియుండును.	VIII-82
– నీవు నా వాక్కులను నిరంతరము అనుసరింపుము.	VIII-82
నీ మనస్సు భవబంధముల నుండి విముక్తమగును	
– సర్వకాల సర్వావస్థలయందు నాయందే మనస్సును నిలుపువాడు నన్నే పొందగలడు.	VIII-82
– అతడు సర్వజ్ఞుడు. ఉదారుడు మరియు దయామయుడు.	VIII-82
అతని సృష్టి నిత్యమైనది కాదు. అతడు నిత్యుడు అయినవాడు.	
– యోగుల సాంగత్యము కలిగినవాడు నిరంతరము నన్నే ధ్యానించుచుండువాడు.	VIII-86
– మిత్రుడా ! నీవు నాయందు భక్తిని నిలిపినచో నేను నా మాటలలోని రహస్యమును బోధింతును	IX-89
– నీవు వాటి నిశ్రద్ధగా ఆలకించినచో నీవు నిత్యుడవు శాశ్వతుడవు కాగలవు.	IX-89
– జ్ఞానులు తప్ప ఇతరులు నన్ను ఎఱుగజాలరు. వారు నా అంతరంగమును ఎఱుగగలరు.	IX-89
– ఈ జగత్తు అంతయు నాలోనే ఇమిడియున్నది. నేను ఈ విశ్వమంతయు వ్యాపించియున్నాను.	IX-90
– నేను సృష్యాది కర్మల నుండి విముక్తుడనైనాను.	IX-92
నేను నా మనస్సును జగత్కర్తకు అంకితము చేసినాను.	
– నేను అద్వితీయుడను. ఇతరులను పలు రూపములలో కనిపింతును.	IX-93
– నేను ఈ సృష్టికి కర్తను, నేనే దీనికి రక్షకుడను.	IX-94
– నేనే ఈ స్థలమును, పదార్థమును, నేనే భోక్తను నేను భోజ్యమును.	IX-94
– నీ మనస్సులో నుండి స్వార్థచింతనను తొలగించుకొనుము. ఇందువలన నీ పతనము ఆగిపోవును.	IX-100
– నన్ను భక్తితో సేవించువారు తప్పక కైవల్యమును పొందగలరు.	IX-100
– నన్ను భక్తితో సేవించువారు తప్పక కైవల్యమును పొందగలరు.	IX-100

– నేను నీ మేలు కోరి చెప్పుచున్నాను. వినుము. మిక్కిలి గోప్యమైన విషయములను చెప్పుచున్నాను.	X-101
– అప్పుడు అర్జునుడు అనెను. నీవు నా గౌరమునకు సన్మానమునకు అర్హుడవు. నీవు నా ప్రభుడవు.	X-104
– నీ దివ్య తేజము అంతటను వెలుగుచున్నది. ఈ సర్వజగత్తు నీకు అర్పించుచున్నది.	X-105
భగవంతుడు అనెను :	
– నేను బోధించిన విషయములను ఆచరించుచు ఇతరములను నీ మనస్సు నుండి తొలగించుకొనుము.	X-105
– నేనే తేజమును, నక్షత్రమును, నేను వాసుదేవుడను. లోకులు నన్ను కృష్ణుడు అందురు.	X-105
– సకల ప్రాణుల ఆది మధ్య అంత్యస్థితిని నేనే ! ఈ జగత్తు అంతయు నా చుట్టు భ్రమించుచున్నది.	X-106
– నీ దేహములోని ప్రాణమును నేనే ! నేనే అందరిలోని శంకరుడను.	X-106
– ఈ సర్వజగత్తు అంతయు నేనే. అయిననూ నేను దీనికి అతీతుడను.	X-107
– వేదార్థ జ్ఞానమును నేనే. నేను ఘనుడును, గౌరవనీయుడను మరియు విభుడను	X-107
– నేను ఈ జగత్తు సృష్టికి కారకుడను అయిననూ నేను దీనిలో భాగమును కాను.	X-109
అర్జునుడు అనెను :	
– నీవు సర్వజనులకు స్నేహితుడవు. నీవు ఈ సృష్టికి కర్తవు. నీవు మా ఊహలకు, చింతనలకు, అంచనాలకు అందనివాడవు.	XI-112
– నీవు ఈ ప్రపంచపు యదార్థతకు అంతర్యామివి. ప్రభూ ! నాకు నీ దివ్యరూపమును చూపుము నీవు మా ఊహలకు, చింతనలకు, అంచనాలకు అందనివాడవు.	XI-112
– దేవా నేను నాకు గల స్థూలమైన శక్తితో నిన్ను గ్రహింపలేకున్నాను. నా ఈ కన్నులు నిన్ను చూడజాలుటలేదు.	XI-113
– నేను నీకు దివ్యమైన దృష్టిని అనుగ్రహించుచున్నాను. నీకు తప్ప ఎవరికీ ఈ దృష్టి ఉండదు.	XI-113
అర్జునుడు అనెను :	
– ఇక్కడ వేలకొలది చంద్రులు ఉన్నారు. ఈ విశాలాకాశంలో అనేకమైన దృశ్యములు ఉన్నవి.	XI-114
– కుజుడు, మహాదేవుడు, ఉష్ని, కుమారస్వామి, ఇంద్రుడు హుతాశనుడు, గణేశుడు.	XI-114
– చల్లని పిల్ల గాలులు, వడగాడ్పులు, పూదోటలు స్వర్గము అప్సరసలు అన్నియు కనబడుచున్నవి.	XI-114
– నీవు సహస్ర శిరోర్బాహుడవు. సహస్ర పాదుడవు. నీలో అన్ని భువనములను చూచుచున్నాను.	XI-116
– ఇక్కడ అనేక సేనలు మొహరించి యున్నవి. విరాటరాజు తన సేనలతో ఇక్కడ ఉన్నాడు.	XI-117
– ఇక్కడ రక్తము ఏరులై పారుచున్నవి. వీటి ఆలలతో మూర్ఖులు ఎందరో తేలుచు ఉన్నారు.	XI-118
– అర్జునుడు ఈ జ్ఞాన ప్రబోధము వలన భగవంతుని ప్రబోధమును శ్రద్ధగా వినుట వలన లబ్ధిపొందినాడు.	XI-119
అతడు అనెను :	
– దేవా ! నీవు సర్వ జనులకు పూజనీయుడవు. మా పూజలు స్వీకరింపుము.	XI-120
– నాకు నీ శక్తి సామర్థ్యమును గురించి తెలియదు. నీ ఘనతను గురించియు తెలియదు. క్షమింపవలెను.	XI-121
– ఓ ఉదారుడా ! నన్ను క్షమింపుము. నాపైన దయచూపుము.	XI-122
– నా దేహము కంపించుచున్నది నా మనస్సు, నా ప్రాణము భయముతో నిండియున్నది.	XI-122
భగవంతుడు అనెను :	
– నీవు కైవల్య పదవి కొరము శ్రమింపుము. అప్పుడు నీవు నాలోనూ నీలోనూ భేదము చూడబోవు.	XI-125
– ఎవడు తన చిత్తమును నాయందు నిలిపి దివారాత్రములు నాభక్తి యందు మగ్నుడగునో	XII-127
– ఎవడు నా స్మరణమునందే గడిపి తన మనస్సును మరియు బుద్ధిని నాతో ముడివేయునో	XII-127
– అట్టివాడు ఇతరములందు తన మనస్సును బుద్ధిని మరియు దృష్టిని నిలుపజాలడు.	XII-127
– నీ మనస్సును నాయందు నిలుపుటకు అశక్తుడవైనచో అభ్యాస యోగము ద్వారా పొందుటకు ప్రయత్నించుము	XII-129

- నేను చెప్పినదంతయు నిత్యమైనది. దీనిని శ్రద్ధతో విని ఆచరించువాడు లబ్ధిపొందును.
- (అర్జునా !) క్షేత్రమనగా ఏమిటో, క్షేత్రజ్ఞుడనగా ఎవ్వడో తెలుపుచున్నాను. XIII-130

అర్జునుడు అనెను :

- ఓ ప్రభూ ! నేను వీటిని గురించి తెలిసికొనగోరుచున్నాను. సవిస్తరముగా తెలుపుము. XIII-130

శ్రీకృష్ణుడు అనెను : అర్జునా క్షేత్రమనగా ఈ శరీరము. దీనిని గురించి ఎఱిగినవాడు క్షేత్రజ్ఞుడు అనబడును.

- భూమి, నీరు, తేజము, వాయువు, ఆకాశములను పంచభూతములందురు. XIII-132
- అహంకారము, బుద్ధి, మూలప్రకృతి, మనస్సు అట్లే దశేంద్రియములు అనునవి వీని మూలస్థలంబములు XIII-132
- ఇష్టము, ద్వేషము, సుఖము, దుఃఖము అను XIII-132
  వివాదములతో గూడిన క్షేత్ర స్వరూపము నీకు వివరించినాను.
- ఈ విశ్వమంతయు అతనినుండే వెలువడునది. మరియు అతని యందే లయమగునది XIII-136
- ఈ జగత్తును కాలమును, స్థలమును, ఇంద్రియములను న్యాయమును ఆలోచనలను అతడే సృష్టించినాడు. XIII-136
- అతడు సర్వమును ఎఱుగును. అంతటను ఉండును. అతడు స్వయంభువుడు. XIII-136
- అతడు నిరాకారుడు, నిర్గుణుడు మరియు నామయుడు XIII-137
- అతడు సన్నిహితులకు సన్నిహితుడు, అతడు వాక్కులకు దృక్కులకు అందనివాడు. XIII-137

- సత్వ, రజ, స్తమో గుణములు ప్రకృతి నుండి పుట్టినవి. ఇవి నిత్యమైన జీవాత్మను శరీరమున బంధించును. XIV-144
- దీనిలో సత్యగుణము నిర్మలమైనది. దర్పణము వలె స్పష్టమైనది. ఇది సుఖశాంతలను కూర్చునది. XIV-144
- రజోగుణము రాగాత్మకమైనది. ఇది అంతులేని కామమును XIV-144
  అంతతుష్టమైన ఆకాంక్షలను కలుగజేయునది.
- తమోగుణము కర్తవ్యకర్మముల యందు నిరాసక్తత సోమరితనమును, XIV-144
  నిద్ర మైకము వంటి వాటిని కలుగజేయును.
- తమోగుణము కర్తవ్యకర్మముల యందు నిరాసక్తత సోమరితనమును, XIV-144
  నిద్ర మైకము వంటి వాటిని కలుగజేయును.
- ఈ మూడు గుణములపైన నియంత్రణ కలిగినవాడు అన్ని విషయములను నియంత్రించుకోగలడు.
- అతడు తన మనసులోని మాలిన్యమును తొలగించుకొనగలడు. XIV-144
  తన కర్తవ్య కర్మలయందు నిష్టాపరుడై ఉండగలడు.
- సత్వగుణము కలిగినవారు దేహాంతకాలమున ఊర్ధ్వ లోకములకు పోవుదురు. XIV-144
- రజో గుణముకలవారు మానవ లోకమునందే ఉండిపోగలరు. XIV-145
- తమోగుణము కలిగినవారు జడులై అధోగతి పొందగలరు. XIV-145
- ఈ మూడు గుణములను అధిగమించినవారు పుట్టుక XIV-145
  చావు వార్ధక్యము దుఃఖముల నుండి విముక్తులు కాగలరు.
- అర్జునుడు అడిగెను : ప్రభూ ! ఈ మూడు గుణములకు అతీతుడైన వాని లక్షణము లేమిటి ? XIV-147
- కృష్ణుడు చెప్పెను : శ్రేష్ఠుడైన మానవుడు ఈ మూడు గుణములకు XIV-147
  అతీతుడైయుండి వాని ప్రవర్తనలు అన్ని అవస్థలలోనూ స్థిరముగా ఉండును.
- అతడు అన్ని పరిస్థితులలోనూ సుఖదుఃఖముల యందు సమభావము కలిగియుండును. XIV-147
- అతడు అభిమానములకు కృంగిపోడు. అవమానములకు కృంగిపోడు. XIV-147
  అతడు స్తుతుల పట్ల నిందలపట్ల సమభావము కలిగియుండును.
- అతడు నాయందు నిర్మలమైన భక్తి కలిగి నిరంతరము నన్నే ధ్యానించుచుండును. XIV-148
- అతని మోక్షమునకు నేనే కారణమగుదును. అతని భవితను నిర్ణయించువాడను నేనే XIV-149

- ఈ జగత్తు ఒక అద్భుతమైన వృక్షము. అది మంచి చెడులు అను కాయలు కాయుచుండును. XV-150

– పరమేశ్వరుడు దాని మూలము. బ్రహ్మ దాని శాఖ వేదములు దాని పత్రములు.	XV-150
– శాఖోపశాఖలుగా విస్తరించిన ఈ సంసార వృక్షమును త్రిగుణములు అను నీరు తడుపుచుండును.	XV-150
– ఈ సంసార వృక్షపు తత్త్వమును సమూలముగా ఎఱిగినవానికి వేదార్థములన్నియూ తెలియగలవు.	XV-151
– అతడు ఎవ్వరికి శత్రువుగా కాని మిత్రునిగా కాని ఉండడు. అతని చర్యలన్నియు భగవంతుని గూర్చియే ఉండును.	XV-152
– నేనే ఈ జగత్తులోని సకల భూతములను భరించుచున్నాను. నేను చేయు పని ఇతరులు ఎఱుగలేరు.	XV-152
– నేను చంద్రునినై ఓషదులను పెంచుచున్నాను.	XV-154
– నేను సకలప్రాణులతోను అంతర్యామినై యున్నాను. వేదములకు అర్థమును నేనే ! వేదజ్ఞుడను నేనే !	XV-154
– నిర్భయత్వము, అంతఃకరణశుద్ధి, భగవద్ధ్యానము, ఇంద్రియ నిగ్రహము, స్వధర్మాచరణము, సహనశీలము	XVI-157
– శరీరము, ఆత్మల గురించిన నిరంతర విచారము, మానవాళికి నిస్వార్థసేవ	XVI-158
– త్యాగశీలము, ఔదార్యము, శాంతము, ప్రేమ, ఇత్యాదులు ఉత్తమ పురుషుల లక్షణములు	XVI-158
– ప్రాపంచిక విషయములకు నీ శరీరమును, మనస్సును దూరముగా ఉంచుట, సాటి మానవులకు సహాయ్యము చేయుట	XVI-158
– కోపతాపములను వదలించుకొనుట ఇతర ప్రాణులకు ఎట్టి అపకారము చేయకుండుము.	XVI-158
– కర్తవ్య కర్మములను గౌరవముతో, ఉదారతతో నిర్వహించుకొనుము	XVI-159
– నీ హృదయముతో క్షమాగుణమును సంతుష్టిని నింపుకొనుము.	XVI-159
– నీ అంతరంగమును బాహ్యేంద్రియములను పరిశుద్ధముగా ఉంచుకొనుము	XVI-159
– ఈ ఆరు సద్గుణములు గల వారికి వినాశనము ఉండబోదు	XVI-159
– ఆత్మానుభూతికి ఇదియే మార్గము. దీనిని తెలుసుకొన్నవానికి మోక్షము లభింపగలదు.	XVII-174
– సత్యమార్గమును వీడినవాడు జీవితములో ఏదియూ సాధింపలేడు. అతని పనులకు ఎల్లప్పుడు ఏవో ఆటంకములు కలుగుచుండును	XVII-174
– ఓ వాసుదేవా ! సంన్యాస తత్త్వమును, త్యాగ తత్త్వమును తెలియగోరుచున్నాను.	XVII-174
– **భగవంతుడు చెప్పెను :** కామ్యకర్మలను త్యజించుటనే సంన్యాసము అందురు. అతడు సధా భగవధ్యానములో గడుపును.	XVIII-176
– సర్వ కర్మముల ఫలములను త్యజించుటను త్యాగము అందురు.	XVIII-176
– అతడు చేయు సత్కార్యములను ప్రతిఫలములను కోరడు, ఆశించడు.	XVIII-182
– అతడు సహనశీలము, ఔదార్యము, నిష్కాపట్యము కలవాడై యుండును. అతడు అన్ని అవరోధములను ఎదుర్కొనగలడు.	XVIII-182
– అతడు అన్ని దుఃఖముల నుండి విముక్తుడగును. అట్టి అసాధారణ పురుషులను **'అష్టాగ్ని'** యందురు.	XVIII-182
– కర్మఫలేచ్ఛకలవాడు తన కర్తవ్యములను స్వార్థచింతనతో చేయును.	XVIII-182
– అట్టివాడు సంపద సంతానము, స్త్రీ సుఖము మొదలగు వాటిని ఆశించి, తమకు తాము సమస్యలను కొనితెచ్చుకొందురు.	XVIII-186
– అతడు తన మనస్సును నియంత్రించుకొనును మరియు వాంఛలను కట్టడి చేసికొనుము.	XVIII-188
– అతడు తన పంచాజ్ఞానేంద్రియములను స్వాధీనములో ఉంచుకొనును.	XVIII-196
– నీ మనస్సును నాయందు నిమగ్నము చేయుము. నన్ను తక్క అన్యములను తలపకుము.	XVIII-196
– నన్ను ఉదయస్తముల యందు పూజించుచుండుము. నీ అశక్తతను చాటుకొని, తలదించుకొని నా యెదుట నిలుపుము.	XVIII-196

- నీ సమస్యలతో నన్ను సమీపించుము. నేను నిన్ను అన్ని సమయములలో ఆదుకోగలను. XVIII-196
- నా శృతులను భక్తితో పఠించువారికి ప్రశ్నలు సమాధానములు సమానముగా కనిపించును. XVIII-197
- నా ప్రబోధములను భక్తి శ్రద్దలతో వినువాడు ఈర్ష్య, XVIII-198
  అసూయలు విరోధ భావముల నుండి విముక్తుడు కాగలడు.
- అతడు అన్ని సుఖసంతోషములను పొందగలడు. అతని పేరు చిరస్థాయిగా నిలుచును. XVIII-198
- **అర్జునుడు అనెను :** ఓ అచ్చుతా ! నీ దయచేత నాలోని మోహము పూర్తిగా తొలగినది. XVIII-198
- స్మృతి పొందితిని నా సంశయములన్నియు తొలగిపోయినవి. XVIII-198
  నేను నీ ఆజ్ఞను పాలించెదను
- **సంజయుడు అనెను :** నేను వ్యాస భగవానుని కృప వలన XVIII-198
  పరమ రహస్యమైన కృష్ణార్జునుల సంవాదమును ప్రత్యక్షముగా వినగలిగినాను.
- ఎచ్చట యోగీశ్వరుడైన కృష్ణుడు ఉండునో, XVIII-199
  ఎచ్చట గాండీవధారియైన అర్జునుడు ఉండునో, అచ్చట సర్వ విజయములు సమకూరును.
- అచ్చట సర్వసంపదలు, సకల ఐశ్వర్యములు నీతియు ఉండును. XVIII-200
- నీవు భగవంతుని ముందు తలదించుకొని నిలచియుండుము.
  అది నీకు సకల లాభములను సమకూర్చగలదు. XVIII-200

శ్రీమద్భగవద్గీత పారశీక భాషాంతరము సమాప్తము

ہمہ نجاست دولت ہمانجاست داد
ہمانجاست فتح وظفر یاد باد
اگر چند فخرے تو ثروت بجاست
وے فخر کردن کجا خوش نماست

کنوں سجدۂ شکرِ پروردگار
کہ آید ز دستِ تو زینگونہ کار

تمام شد


لسترواسا عت

سرمد بھگوت گیتا بزبان فارسی

کوچہ چراغ شاہ گڑھی شاہو لاہور

حمایت اسلام پریس لاہور

میں باہتمام شیخ حسن الدین پرنٹر چھپوا کر ایم ایس چودھری پبلشر نے خیال اگڑھی شاہو لاہور سے شائع کی



అక్బర్ కాలం నాటి ఈ పారశీక భాషాంతరము కూడా శ్రీ ఆదిశంకరుల వారు ప్రామాణికం చేసిన 700 శ్లోకాల గీతకు అనుసరణమేయని అవగతమగుచున్నది. 20(21) అదనపు శ్లోకాల శోధనముతో పాటు పర్షియన్ గీత గురించిన సమాచారము. ఈ రెండు అంశాలు ఇచ్చిన ప్రోత్సాహంతో శ్రీ రాజవైద్య గారు తమ ప్రయాసమును నిరాఘాటముగా కొనసాగించినారు. తద్వారా 1937లో భోజపత్ర లిఖిత ప్రతిని కాశీలో సంగ్రహింపగలిగినారు.

ఈ ప్రతి 11"X3$^{1/2}$ కొలతలు గల 20 పత్రాలు ఉన్నవి. ప్రతి పుటలోనూ 14-16 పంక్తుల వ్రాత ఉన్నది. దీనియొక్క ప్రారంభ పరిసమాప్తాలు ఇలా ఉన్నవి.

ప్రారంభము :

॥ ఓం నమః ॥ శ్రీ గణేశాయ నమః ॥ శ్రీ శారదాయై నమః ॥
శ్రీ బ్రహ్మ-విష్ణు-మహేశ్వరేభ్యో నమః ॥ అథ శ్రీ భగవద్గీతా ప్రారంభః ॥"
॥ ఓం నమః ॥ అథ ప్రథమోధ్యాయః ॥ ధృతరాష్ట్ర ఉవాచ ॥ ధర్మక్షేత్రే కురుక్షేత్రే సర్వక్షత్రసమాగమే॥

పరిసమాప్తము :

"తత్ర శ్రీర్విజయో భూతిర్ధువా నీతిర్మతిర్మమ ॥ ॥ ఇది శ్రీ భగవద్ గీతా సమాప్తా ॥
విక్రమసంవత్ 1665 మాఘ శుద్ధ 1 ప్రతిపత్తయోర్భ మందవాసరే శ్రీరస్తు ॥"

"విక్రహ శక 1665 అనగా క్రీ.శ. 1609 అనగా ఈ భోజపత్రములు 407 యేండ్లనాటివి. దీనిలో 745 శోకాలు ఉన్నవి. ఇలా 745 శ్లోకాల గీతను కనుగొనడం ఇదే మొదటిసారి. దీనిని వెలువరించటం నాకెంతో హర్షదాయకం. ఈ 745 శ్లోకాల గీతను మరియు దీని సంస్కృత అవతారికను మరియు ఆంగ్లానువాద సహితంగా 1941లో ప్రచురింపబడినది అని శ్రీ రాజవైద్య గారు చెప్పుచున్నారు.

ఇదే మొదటి ప్రయత్నం **"శ్రీమద్భగవద్గీత"**-745 శ్లోకాలు గల భోజపత్ర ప్రతి పేరుతో ప్రచురింపబడినది.

మిషిగాన్ రాష్ట్ర విశ్వవిద్యాలయం వారి సంగ్రహాలయం నుండి ఈ మొదటి ప్రచురణ యొక్క ప్రతిని సంగ్రహించడమైనది.

ఈ మొదటి ప్రచురణ యొక్క ప్రతిని సంగ్రహించడమైనది.

ఈ రాజవైద్య జీవరామశాస్త్రి గారి జీవితంలో ఒక సర్వోత్కృష్టమైన అభివృద్ధి కానవచ్చినది. వీరి "భోజపత్రి గీత" విశ్వవిఖ్యాతమైనది. వీరు స్థాపించిన 'గోండాల్ రసశాల' ఆయుర్వేద వైద్య రంగంలో యావత్తు దేశ:లోనూ విదేశాలలోనూ బహుముఖ యోగదానం చేసినది.

శ్రీ రాజవైద్య గారికి పలు చెఱగుల నుండి ఆదర సత్కారాలు లభించినవి. గోండాల్ నగరంలో భువనేశ్వరీ దేవి ఆలయం స్థాపింపబడినది. శ్రీ జీవరామశాస్త్రి గారు సంవత్ 3003 (క్రీ.శ. 1947)లో సంన్యాస దీక్షను స్వీకరించి "ఆచార్య శ్రీ చరణతీర్థ మహరాజ్" గా భువనేశ్వరీ పీఠాన్ని అలంకరించినారు.

భువనేశ్వరీ మంత్రదీక్షా పరంపర 400 సంవత్సరాల క్రితం ప్రారంభమైనది. దేవాలయ నిర్మాణం 1943లో ఆరంభమై 1947లో ప్రాణప్రతిష్ఠ మరియు ఆచార్య శ్రీవారి సంన్యాస దీక్షతో పూర్తి అయినది.

'శ్రీమద్భగవద్గీత-745 శ్లోకాల భోజపత్రి గీత-గోండాల్ గీత యొక్క కడపటి ప్రచురణ 1990లో వెలువడినది.

1978లో పరమపూజ్య ఆచార్య శ్రీ చరణ తీర్థ మహరాజ్ గారు బ్రహ్మలీనమైన పిదప పూజ్యశ్రీ ఘనశ్యాం జీ మహరాజ్ గారు ఆచార్యశ్రీ గా భువనేశ్వరీ పీఠానికి అధికారియైనారు.

భోజపత్రి గీత - గోండాల గీత 1939 ప్రచురింపబడినది. దాని పరిష్కృత పాఠము 1990 ప్రకటింపబడినది.

ఇప్పుడు మనకు ఈ గోండాల్ గీత మూడు పాఠాంతరాలు అందుబాటులో ఉన్నవి.

1. గోండాల్ గీత-1 (21 అదనపు శ్లోకాలు గలది) ఇది అభినవగుప్తుని 'గీతార్థ సంగ్రహ' వ్యాఖ్యానము మరియు 'కాశ్మీర గీత'కు ఆధారితము.
2. గోండాల్ గీత-2 ఇది భోజపత్రి గీతకు ఆధారముగా 1939లో ప్రచురింపబడినది. దీని ముఖపత్రము పైన 745 శ్లోకాల సహితము అని పేర్కొనబడియున్ననూ వాస్తవముగా దీనిలో 756 శ్లోకాలు ఉన్నవి.
3. గోండాల్ గీత-3 ఇది గోండాల్ గీత-2కు అభివృద్ధమైన పాఠము. ఇది 1990లో ప్రచురింపబడినది. దీనిలోని కొన్ని శ్లోకాలకు పాఠాలు మరియు అర్థాలు మార్చబడినవి.

   అదేవిధముగా కొన్ని శోకలకాలలో మార్పులు చేర్పులు జరిగినవి. దీనిలో వెరసి 756 శ్లోకాలు పలుపాఠభేదాలతో ఉన్నవి.

ఆచార్య శ్రీ ఘనశ్యాం జీ మహరాజ్ గారు గోండాల్ గీత (1990 పాఠం)కు ఉపోద్ఘాతంగా జనవరి 1996లో ఇలా వ్రాసినారు.

"మహాభారతములో చెప్పినట్టుగా శ్రీమద్భగవద్గీత 745 శ్లోకాలు ఉండవలసియున్నది. ఐతే మాకు సాంప్రదాయ పరంపరగా లభించిన వ్రాతప్రతిలో 745లకు మించిన శ్లోకాలు ఉన్నట్టు కానవచ్చినది. మేము వాటిని యథాతథముగా ప్రచురించినాము. తత్ఫలితంగా ఈ గీతలో వెరసి 756 ఉన్నట్టు తేలినది".

అనగా మహాభారతంలో చెప్పినట్టుగా 745 శ్లోకాలు కాక భోజపత్రి గీత యథాతధంగా లభించిన పాఠంలో 756 శ్లోకాలు ఉన్నవి.

మనము ఇప్పుడు ఈ ప్రముఖమైన భోజపత్రి గీతను దర్శించుకొందాము. దీనికి ముందు ఈ లేఖకుడు - నారాయణ చేసిన సుదీర్ఘ ప్రయాణం అనగా శ్రీమద్భగవద్గీత - గురుదేవులు శ్రీ విద్యాప్రకాశానందగిరి గారి గీతామకరందం-పూజ్యులు ఆచార్య శ్రీ చరణతీర్థ మహరాజ్ గారి భోజపత్రి గీతా వరకు చేసిన ప్రయాణం గురించి తెలిసికొందాము.

VI. గీతామకరందము నుండి భోజపత్రి గీత వరకు

ఒక యాత్ర

జీవితము పరమ చైతన్యాత్మ నుండి ఒక అనుగ్రహము. అదియే ఆ పరమచైతన్యమును అనుభూతి చెంది అదియే అవటానికి మూలము, ఆధారము, బలము మరియు మార్గము.

ఈ లేఖకుడు అలాంటి అనుగ్రహాన్ని, ఆశీర్వాదాన్ని మరలమరల ప్రసాదించబడినాడు. కేవలము నామమాత్రమునకే కాక వారి జీవనసరళిలో, మానవీయతలో, దివ్యత్వంలో, అన్యోన్యత్వంలో సీతారాములైన తల్లితండ్రులకు జన్మించటము మరియు సంతోషమూర్తులు, బుద్ధియుతులైన అన్నతమ్ములు, చెల్లెండ్రు సహాధ్యాయులు, స్నేహితులు కలిగివుంటము ఒక వరప్రసాదమే.

భారతదేశములో, తెలుగుభూమిలో, మంత్రకూటము, మంత్రపురి అని పేరుగాంచిన గోదావరి, వాగీశ్వరీ నదుల చెంతన వెలసిన మంథనిలో జన్మించటము ఒక పెద్ద అనుగ్రహము. మంత్రపురి-మంథని ఒక వేయి కడపల గ్రామమేకాక అల్లుకుపోయిన స్నేహసంబంధాలతో తామర తీగల వంటి చుట్టరికాలతో, ప్రతి వీధి ఒక కుటుంబము, అన్ని కుటుంబములు కలిపి ఒక పరివారము ఒక సంస్కృతి కావటము ఒక దీవెన.

జాతి, కుల, మత, శాఖ, సూత్ర, గోత్రములను దాటిన ప్రేమానురాగాల ఉద్యానవనము మంథని కావటము ఒక దివ్యకృప. మంథనిలోని స్కూళ్ళు, పాఠశాలలు, బడులు విద్యాకేంద్రాలేకాక, వాత్సల్య, పరస్పర అధ్యయన, పరస్పర సహయ్యకారక అభివృద్ధి కేంద్రాలు కావటము నిజమైన అనుగ్రహము. బడిలో చదువుతోపాటు, ఇండ్లలో పొరుగు పరిసరములలో తల్లితండ్రులు, తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు, పెద్దమ్మలు, చిన్నమ్మలు, పెద్దన్నలు, చిన్నన్నలు, అత్తలు, మామలు చెప్పే కథలు, పాఠాలు, బోధలు, సలహాలు, చిమ్ముటలు అమూల్యమైన ఆశీస్సులు.

ఒక పేదరికాన్ని స్పర్శించే మధ్య తరగతి కుంటుంబములో ముగ్గురు మగపిల్లలు, ఇద్దరు చెల్లెండ్రు వున్న కుటుంబములో రెండవ కుమారుడిగా మధ్యముడుగా పుట్టడము ఒక ప్రత్యేక దీవెన. పెద్దవాడు ముఖ్యుడు, చిన్నవాడు సుకుమారుడు కనక ప్రాముఖ్యము పెద్దవానికి, ప్రేమ చిన్నవానికీ ఇంటు పనులు, పొలము పనులు, బయట పనులు, తల్లి చేతిక్రింది పనులు మధ్యమునికి దొరకటము ఒక అద్భుతమైన అవకాశము, ఆశీర్వచనము. మధ్యతరగతి పేదరికము సాధారణమైన భోజనము, సాధారణమైన దుస్తులు, సాధారణమైన సౌకర్యములు కలిగించి, సాధారణమైన జీవన శైలిని నేర్పటము ఒక అసాధారణమైన కృపా విశేషము.

ఇంజనీరింగు డిగ్రీ కాక, మొదట్లో డిప్లొమా మాత్రమే చదువటము అనుగ్రహ విశేషమే. ఎందుకనగా, అదియే చదువు నిరంతరంగా చదువాలనే జిజ్ఞాస, దీక్ష కలిగి డిప్లొమా, డిగ్రీలు మరియు ఇంజనీరింగు, మ్యానేజ్‌మెంట్‌లో స్నాతకోత్తర విద్య అందటము ఒక కృపా విశేషము. పనిచేస్తున్నపుడు విద్య నేర్చుకోవటము, విద్య నేర్చుతున్నపుడు పనిచేయటము అనే అవశ్యకతలు కల్పించబడటము విశేష ద్విగుణీకృత వరప్రసాదములే.

ఉత్కృష్టమైన, ప్రేమమూర్తులైన, శ్రేష్ఠత కొరకు ఒత్తిడిచేసి శక్తిదాతలైన స్నేహితులు, సన్నిహితులు, సహాధ్యాయులు, ఉపాధ్యాయులు, సహాయోగులు, సీనియర్లు, మార్గదర్శులు మరియు గురువులు, నేర్వటము మరియు పనిచేయటములలోని వివిధ దశలలో రంగములతో లభించటము అద్భుతమైన అనుగ్రహము.

శ్రీమతి సుజన గారి రూపములో ఒక సహధ్యాయి, స్నేహితురాలు, ఆప్తురాలు, సహాయకురాలు, మార్గదర్శి, సహ-లేఖకురాలు, సహకారి, సహచరి, ఆత్మీయురాలు, పరమాత్మీయురాలు, భాగస్వామిని మరియు పూర్ణస్వామిని లభించటము జన్మజన్మల అనుగ్రహము, వరప్రసాదము.

సమస్య వెంటనే సమస్య, కంటకము వెంటనే కంటకము, క్లిష్టపరిస్థితి వెంటనే అతిక్లిష్టపరిస్థితి, అవకాశము వెంటనే అవకాశము, సమాధానము తరువాత సమాధానము, కంటకము వెంటనే పుష్పములు, సేవను అడగటానికి,

సేవను స్వీకరించటానికి ఒకరి తరువాత ఒకరు, బ్యాచుల తరువాత బ్యాచులలో వ్యక్తులు, జనులు లభించడము గొప్ప అవకాశము, అనుగ్రహము.

ప్రజలకు సేవ చేయటానికి, సేవ చేసిన దానిని అభివృద్ధిపరచటానికి శ్రేష్ఠతనందటానికి మరలమరల మరల అవకాశము లభించటము ఒక కృపా విశేషమే.

ఒక పెద్ద క్లిష్ట సమస్య సమయములో, జీవితమునకు ఫుల్‌స్టాప్ రాబోయే సమయములో అనపేక్షగా, ఆశ్చర్యకరముగా, గోదావరి నదిలో అన్నగారు శ్రీ పంగునూరి రామన్న గారిచే రెండు శివలింగములు చేతులలో పెట్టబడటము, ఆ వెంటనే కొత్తపల్లిలో శ్రీమతి నుజనగారి అన్నగారు, శ్రీ గోపాల్ కిషన్ గారు శ్రీ విద్యాప్రకాశనందగిరి గారి గీతామకరందము చేతులలో పెట్టటము జీవితములో ఒక అనుకొనబడని దివ్య పరివర్తనానుగ్రహమే.

ఆ గీతా మకరందానుగ్రహము వెనువెంటనే 18 రోజుల గీతాయోగ తపస్య, ఈ సంస్కృతము శాస్త్రీయముగా నేర్వని ఈ అనపేక్షిత చైతన్య విద్యా బాటసారికి కలగటము ఒక ప్రత్యేక దీవనయే, కరుణావిశేషమే. ఆ గీతాయోగ తపస్య వలన వెనువెంటనే చైతన్య ద్వారములు తెరవబడటము, అనుభూతులు మరియు అనుభవములు అవటము దర్శనములు కలగటము ఒక రీలులాగ, చల్లని జల్లులాగ జరిగినవి.

ఆ అద్భుత ప్రేరణా ప్రవాహములో ఒక కనిపించని ఇంద్రజాలకుడు తన కర్రను తిప్పినట్లు కొత్త విచారములు కలగటము, క్రొత్త అంతరిక సృజనాత్మక సమాధానములు కలుగటము, ప్రశ్నలకు వాటంతట వాటికే జవాబులు దొరకటము, కంటకములు తామంతటతామే పువ్వులుగా, పండ్లుగా రూపొందటము జరిగినది.

కవిత్వము రానివాడు సహజకవి కావటము, ఏమీ రాయనివాడు 600 కి పైన పుస్తకములు, కావ్యములు, కథలు, అధ్యాత్మిక గ్రంథములు వ్రాయటము, మునిగిన కంపెనీలు తేలిపోవటము, నష్టములు లాభములుగా మారటము జరిగినది. **"Responsible Leader in Gita", "Stairways to Excellence" "Work Ethics in Gita", "Transformation to Transcendence", "Inspiring and Responsible Teacher", Excellence in Education", "Song Supreme", Dharmapada", "మహావాక్య రత్న ప్రభావళి", నారద భక్తి సూత్రాలు", "పాతంజల యోగసూత్ర బోధామృతలహరి", "శ్రీమదాంధ్ర భగవద్గీత", "శ్రీ నిర్వహణ గీత", "శ్రీ పరమాత్మ నిర్వహణగీత", "శ్రీ బ్రహ్మసూత్ర బోధామృత లహరి", "శ్రీ సౌందర్య లహరి"** మరియు ఎన్నో ఎన్నో పుస్తకములు వ్రాయబడటము ఒక అనుగ్రహ పరంపరయే.

శ్రీరామకృష్ణ మిషన్, శ్రీ చిన్మయ మిషన్, శ్రీ బరోడా మ్యానేజ్‌మెంట్ అసోసియేషన్, అహ్మదాబాద్ మ్యానేజ్‌మెంట్ అసోసియేషన్ మరియు ఎన్నియో అధ్యాత్మిక, సామాజిక, సేవాసంస్థల ద్వారా ఎన్నియో యోగదానములు జరగటము ఒక దివ్యానుగ్రహమే.

మంథెనలో శ్రీ సీతారామ సేవా సదన్ స్థాపించబడటము, పిల్లలు, స్త్రీలు, యువకులు, వృద్ధులు సేవలో వికాసములో ఎన్నియో కార్యక్రమములు ఆశీర్వచనము ఆనందదాయకము.

నాలుగు వేదములు, 108 ఉపనిషత్తులు, 6 దర్శనములు, రామాయణ, భారత, భాగవత, హరివంశములు మరియు శ్రీ విష్ణు, శివ, లలితా, గోపాల సహస్ర నామముల గురించి నేర్చి, నేర్పి, వ్రాయుట అమృతప్రాయమైన అనుగ్రహము. ప్రస్థానత్రయమైన శ్రీమద్భగవద్గీత, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రముల గురించి మాన్యులకు, సామాన్యులకు మోదకరమైన విధంగా వ్రాసి ప్రజలకు సమర్పణ చేయటము ఒక ప్రత్యేక అనుగ్రహము.

దివ్యత్వము, చైతన్య స్వరూపము వెతికితే దొరుకుతుంది. వెతుకుట ఆపి ప్రార్థిస్తే, ఆహ్వానిస్తే, శరణునందుతే, వేడుకొంటే వెంటనే దర్శనమయి తనలో కలుపుకొని అద్వైతానుభూతి అవుతుంది. ఇదంతా **శుద్ధి + సాధన = సిద్ధి** అనే సిద్ధాంతము పై జరిగినది.

ఇప్పుడు ఇదంతా ఇక చిటికలో జరిగినట్లు అనిపిస్తుంది. Q.E.D. (Quod Erat Demonstrandum - what was to be shown or what was to be demonstrated - Quantum Electro Dynamics and Quite Easily Done!)

అనుగ్రహము వర్షించినపుడు అనుకున్నవీ, అనుకోనివీ అన్నీ అవుతాయి. ఇవన్నీ జరిగినా ఒక ఋణము మాత్రము మిగిలిపోయినది.

పిల్లలు బాధ్యతాయుతులైనారు. పితృఋణము కొంతవరకు తీరింది. మంధనిలో, బరోడాలో, గుజరాతులో, మహారాష్ట్రలో, భారతదేశములో, ప్రపంచములో (పాకిస్థాన్‌లోని, ఇరాన్‌లో, ఎన్నోచోట్ల) ఎక్కడికి వెళితే అక్కడ సేవాయజ్ఞము (యోగదాన సేవ, ఆర్థిక సేవ, సాహిత్య సేవ, విద్యాసేవ) జరిగింది. దేవ ఋణము కొంత వరకు తీరింది.

ఇక మిగిలింది గురు ఋణము, శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారికి మరియు మిగతా ఆచార్యులకు, గురువులకు ప్రియమైన గీత విద్య, అధ్యాత్మిక విద్య, దర్శన విద్యల ప్రకాశము, ప్రసారము (BMA, AMA, శ్రీ సీతారామ సేవా సదన్, శ్రీ సత్యనారాయణ ప్రింటర్స్ ద్వారా) జరిగినా పూజ్యులు, గురువులు గీతామకరంద దాతలు అయిన శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారు తమ గీతామకరందము (1963 పేజీ 26లో) వ్రాసినది మిగిలిపోయినది.

"ఏది ఎట్లున్నను భారతోక్త ప్రమాణమును బట్టి 44 అద్భుత గీత శ్లోకములు కాల గర్భములో నెచ్చటనో విలీనములై పోయినవన్ని స్పష్టమగుచున్నది. దీని విషయమై, శాస్త్రజ్ఞులు తీవ్రమైన పరిశోధన చేయు సలుపుట అవశ్యకమై వున్నది."

గురువు గారు శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి మాటలు ఒక ఆదేశమై ఈ లేఖకుని మనస్సులో, హృదయంలో నాటుకొనిపోయి వున్నాయి. కావున ఆ 44 రహస్య మహాభారత ప్రమాణ శ్లోకముల కొరకు పరిశోదన, పరిశీలన, పరీక్ష, పరిశ్రమ చేయవలసిన అవశ్యకత అవసరము ఈ లేఖకునిపై నున్నది.

మొట్టమొదలు **"గోండాల్ గీత"** మరియు **శ్రీ చరణ్ తీర్థ మహారాజ్** గురించి అంతర్జాలంలో చూసి తెలిసికొని గోండాల్ వెళ్లటము జరిగినది. గీతామకరందము పేజీ 24లో **"రాజస్థాన్‌లోని కథియావాడ్ ప్రాంతమున కొందరు విద్వాంసులు గీత తాళపత్రములను లెస్సగ పరిశోధించి, తుట్టతుదకు భోజ (భూర్జం) పత్రములపై లిఖింపబడియున్న 755 శ్లోకములు గల ఒకానొక గీత ప్రతిని కనుగొనిరట"** అని వున్నది. అయితే కథియావాడ్ రాజస్థాన్‌లో లేదు. అది గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతమునకు చెందినది మరియు ఈ లేఖకుడు నివసించే బరోడా నుండి, రాజ్‌కోట్ వద్ద, 7 గంటల డ్రైవింగ్ దూరములోనే వుంది.

కావున 2017లో గోండాల్‌కి వెళ్లడం, శ్రీ భువనేశ్వరీ మాతదర్శనము కావటము జరిగినది. ఆచార్య శ్రీ చరణ తీర్థ మహారాజ్ గారు అప్పటికే మహాసమాధి చెంది వున్నారు. ప్రస్తుత పీఠాధిపతియైన శ్రీ ఘణశ్యామ్ జీ మహారాజ్ గారు విదేశాలకు వెళ్లివుండిరి, కాని 1996లో ప్రచురించబడిన **"745 శ్లోకముల భోజపత్రి గీత"** అనే పేరు గల గోండాల్ గీత లభించినది. దానిలో 745 శ్లోకములు కాక, 756 శ్లోకములు వుండెను. మరియు గోండాల్ వారి ప్రథమ ముద్రణ (1939) సంగ్రహం ప్రతి దొరుకలేదు. అది దొరికితే కాని గోండాల్ గీత శ్లోకముల సంఖ్య గురించి నిర్ధారణ కాదు.

కావున బరోడాకు తిరిగి వచ్చి ఇంటర్‌నెట్ ద్వారా వెతికితే అమెరికాలోని మిచిగన్‌స్టేట్ యూనివర్సిటీలోని రిమోంట్ స్టోరేజీ లైబ్రరీలో 1939లో ప్రచురించబడిన గోండాల్ గీత ప్రతి వున్నదని తెలిసినది. మిచిగన్‌లోనే మా సోదరులు శ్రీ గట్టు అమర్‌నాథ్ గారి కుమారుడు రవి కిరణ్ గట్టు వున్నాడనీ

ఆ ప్రతి కాపీ తప్పక రాగలదనీ రవికిరణ్ అన్న రామ్‌కిశోర్ గట్టు (అతను కూడా అమెరికాలోనే వున్నాడు) చెప్పినాడు.

వారిద్దరి పరిశ్రమతో ఆ 1939 సం॥రం గోండాల్ గీత ప్రతి లభించినది. అందులో 756 శ్లోకములు వున్నాయి. కావున భోజపత్రములను ప్రత్యక్షముగా చూడటము అపరిహార్యమైనది. అంతలోనే ఆచార్యశ్రీ ఘన్‌శ్యామ్ జీ మహారాజ్ విదేశముల నుండి తిరిగివచ్చినారు. ఆయన కలువగానే చాలా సౌహార్థముతో సహకరించి, శ్రీ చరణ్ తీర్థ మహారాజ్ గారి గోండాల్ గీత పై గల **"చంద్రఘంట", "సిద్ధిధాత్రి"** వ్యాఖ్యా గ్రంథములను, 1939 గోండాల్ గీత ప్రతిని ఇచ్చినారు.

అయితే మూల భోజపత్రముల గురించి అడిగితే వారి లైబ్రరీలోని మూలగ్రంథములన్నీ భోజపత్రములతో సహా, జామ్‌నగర్‌లోని గుజరాత్ ఆయుర్వేద యూనివర్సిటీ వారికి అప్పగించినారని చెప్పినారు.

కావున 18 అక్టోబర్ 2017 నాడు జామ్‌నగర్ వెళ్లి, యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ **శ్రీయుతులు వైద్య సంజీవ్‌బాయ్ ఓజా** గారిని కలిస్తే ఆయన చాలా సహాకారం చేసినారు. వారి సహాయంతో మరియు లైబ్రరీ అధికారి శ్రీ వి.కె. రాణా గారి మరియు డా॥ వి.కె. కోరి మరియు డా॥ శ్రీమతి శుభాంగి కాంబ్లే గారల ద్వారా లైబ్రరీ అసిస్టెంటు శ్రీ కేశుభాయి గారి సహాయముతో లైబ్రరీలో వెతికితే భోజపత్రములు దొరకలేదు. నిరాశపడక దీపావళి సెలవుల తరువాత తిరిగి వెళ్లి, మరల మరల వెతికితే ఆ అద్భుతమైన శ్రీ భోజపత్రి మూలగీత దర్శనము అయినది. ఆ భోజపత్రములను మరియు సంపూర్ణ భోజపత్రి గీతను గోండాల్ గీత-2 (1939) మరియు గోండాల్ గీత-3 (1990) సం॥లో సహాయ్యముతో ఇప్పుడు దర్శించుకొందాము.

శ్రీమద్భగవద్గీత పై కాశ్మీరీ వ్యాఖ్యాతలు
700 శ్లోకాలకు అదనముగా చేరిన శ్లోకాలకు మూలాధారాలు

మనము గోండాల్ గీత-1లో 21 అదనపు శ్లోకాలను చూచియున్నాము. ఇప్పుడు భోజపత్రుల నుండి మరికొన్ని అదనపు శ్లోకాలను పరిశీలించుదాము.


దిగువ కూర్చిన పట్టిక-3లో శ్రీమద్భగవద్గీతలోని అదనపు శ్లోకాలను మూలాధారములు/ప్రచురణలు/రచనలు/భాష్యములు మొ॥నవి సమాచారములు కూర్చబడినవి. అంతర్జాలములో దీనిపైన, గణనీయమైన సమాచారము లభిస్తున్నది.


పట్టిక - 3 : భగవద్గీత పాఠములు

	భగవద్గీత పాఠము	భగవద్గీత కాలము	శ్లోకాల సంఖ్య
1.	భగవద్గీత-VI అ. భీష్మ పర్వ (మహాభారతం అన్ని పాఠములు)	క్రీ.పూ. 400	700
2.	గీత మాన శ్లోకాలు భీష్మపర్వంలోని 745 శ్లోకాల మానము	క్రీ.పూ. 400	745
3.	గీత పైన ఆదిశంకరాచార్యుల భాష్యము	788-820	700
4.	భగవద్గీతా పై అభినవగుప్తుని వ్యాఖ్యానము (కాశ్మీర గీత)	950-1016	716
5.	సంవత్ 1236 (కీ.శ. 1180) నాటి తాళపత్రముల భ.గీ. (తాళపత్రములపైన సంవత్ 1594 - కీ.శ. 1665)	1180	721/720
6.	భోజపత్రి సంవత్ 1665	1609	755
7.	ఫైజీ గారి పారశీక గీత (అక్బర్ కాలం)	1547-1595	700
8.	భ.గీ. నీలకంఠుని భాష్యము	1650	700
9.	గోండాల్ గీత-1 తాళపత్రుల ఆధారంగా (1180/1594 క్రీ.శ.)	1937	721
10.	గోండల్ గీత-2 భోజపత్రిల ఆధారంగా (సం.1665/1609)	1939	756
11.	ఆనందవర్ధినీ గీతా భాష్యము పట్టిక - 12	1941	707
12.	గోండాల్ గీత-3 (గోండాల్ గీత-2 సవరణ)	1996	756

శ్రీమద్భగవద్గీత పైన దేశవిదేశాలలోని ఎందరెందరో పండితులు విస్తారమైన వ్యాఖ్యాన గ్రంథములను భాష్యములను వ్రాసినారు. పూర్వకాలములో జ్ఞాన భాండాగారములకు మరియు తత్త్వ విచారములకు నిలయమైన కాశ్మీర దేశము శ్రీమద్భగవద్గీత పైన గణనీయమైన యోగదానము చేసినది. పూర్వకాలములో కాశ్మీర పండితులవి పదకొండు వ్యాఖ్యాన గ్రంథములు లభించుచున్నవి. అవి : 1. రాజనక రమాకాంతుని **"సర్వతోభద్ర"** (క్రీ.శ. 850), 2. భట్టభాస్కరుని శ్రీమద్భగవద్గీత - టీక (క్రీ.శ. 900), 3. అభినవగుప్తుని **"భగవద్గీతార్థ సంగ్రహము"** (క్రీ.శ. 950-1016), 4. ఆనందవర్ధనుని **"ఆనందవర్ధినీ"** (ఆనంది.టీక) 11వ శతాబ్ధి, 5. కేశవబట్ట భాస్కరుని **"తత్త్వ ప్రకాశిక"** (16వ శతాబ్ధి), 6. రాజనక లక్ష్మీరాముని లస్కిక్ (లస్కి-టీక) 17వ శతాబ్ధి, 7. సాహిబ్ కౌల్ **"గీత సారము"** 17వ శతాబ్ధి, 8. సాహెబ్ రాం **"గీత వ్యాఖ్యాన సాహెబ్"** 19వ శతాబ్ధి, 9. పండిత దయారాం **"భగవద్గీత-టీక"** 19వ శతాబ్ధి, 10. జగదీశ్వర్ వేదపాఠి **"రణవీర్ సమిత్ బోధిని"** 19వ శతాబ్ధి, 11. రాజనక్ లక్ష్మణ్ జూ శ్రీమద్భగవద్గీత అదనపు శ్లోకాలపైన వ్యాఖ్యానము 20వ శతాబ్ధి. శ్రీమద్భగవద్గీత పైన రాజనక్ రమాకాంతుని **"సర్వతోభద్ర"** యే అత్యంత పురాతనమైనది. ఇది జ్ఞాన కర్మ భక్తి మార్గాలపైన సమ ప్రాధాన్యము కల్పిస్తున్నది.

VII. శ్రీ భోజపత్రి భగవద్గీత




ॐ
నమః
ॐ
నమః
I-1
I-1
I-18
I-18

I-
I-
I-
I-19
I-20
I-

I-38

I-39




II-9


II-14
II-10
II-11
II-18



II-10
II-11
II-14
II-18
II-29
II-29


II-31
II-30
II-31
II-30
II-50
II-50

II-51




II-70

II-70


II-77
II-73
II-79
II-71
II-75
II-74
II-71
II-73
II-76
II-79
II-74
II-75
II-77/78
II-80
III-9
II-77
II-76
III-9
II-78
II-80

III-11

III-10



III-10

III-11


II-69

III-30

III-30


III-39
III-32
III-38
III-31
III-36
III-
III-31
III-32
III-36
III-38
III-39
III-45
III-47
III-45
III-47

III-48



III-48

IV-14

IV-15

IV-14

IV-15



IV-24
IV-16
IV-16
IV-24
IV-31
IV-32
IV-31
IV-32

IV-33

IV-42

V-1

IV-33




IV-43

V-1

IV-43

V-6


V-18
V-7
V-7
V-7
V-18
V-19
V-20
V-23
V-24
V-25
V-24
V-18
V-23
V-25


V-30

V-26

V-26

V-30

VI-1




VI-15

VI-15


VI-16
VI-16
VI-29
VI-32
VI-33
VI-32
VI-33
VI-29

VI-34 VI-36 VI-42/1 VI-41/2




VI-34
VI-36
VI-42/1
VI-49
VI-41/2
VI-50
VI-49
VI-42/1
VI-50


VII-1
VI-52
VI-51
VI-51
VI-52
VII-1
VII-16
VII-16

VII-17

VII-17



VII-31


VIII-1


VIII-4

VIII-1

VIII-4

VIII-4


VIII-11
VIII-5
VIII-9
VIII-7
VIII-5
VIII-7
VIII-9
VIII-11
Dhanur
VIII-24
Dhanur
VIII-24


VIII-25
No. Missing
VIII-33/2
One No. Less
VIII-38
One No. Less
VIII-39
VIII-25
No. Missing
VIII-33/2
VIII-33
One No. Less
VIII-38
One No. Less
VIII-39
IX-4
IX-4


IX-7
IX-6
IX-5
IX-5
IX-7
IX-6
IX-22
IX-22


IX-30
IX-31

IX-24

No. Missing
IX-23

No. Missing
IX-23

IX-24



IX-30

IX-31


X-2

X-1

X-1

X-2

X-3




X-21

X-3

X-21


X-22



X-42

X-42

XI-1




XI-17

XI-17

XI-17

XI-27 XI-18



XI-18

XI-27

XI-28

XI-33

XI-28 XI-33

XI-42
XI-43
XI-44
XI-47
XI-43 XI-42
XI-44
XI-47
XI-34
XI-34


XI-48 XI-49 XI-62

XI-48 →

XI-49 →

XI-62 →


XII-1 →



XII-1

XII-2

XII-2 →




XII-19 →

XII-19

XII-19 ←

XIII-1

XII-20



XII-20

XIII-1


XIII-18

XIII-18

XIII-19
XIII-23
XIII-24
XIII-24
XIII-23
XIII-19
XIII-22
XIV-4
XIII-22
XIV-4

XIV-5

XIV-5



XIV-27

XIV-27



XV-5
XV-1
XV-1
XV-5
XV-7
XV-17
XV-7
XV-17

XV-18

XV-18

XVI-12

XVI-13




XVI-12

XVI-13

భోజపత్ర పుట - 35/40
XVI-14
XVI-15
XVII-6
XVII-7
XVI-14
XVI-15
XVII-6
XVII-7

XVII-8



XVII-28

XVII-8

XVII-28

XVII
Chapter

XVII
Chapter

XVIII-1

XVIII-1




XVIII-24

XVIII-24

XVIII-25

XVIII-25




XVIII-47

XVIII-48

XVIII-47

XVIII-48

భోజపత్రి పుట - 39/40
XVIII-49
XVIII-49
XVIII-63
XVIII-66
XVIII-64
XVIII-65
XVIII-68
XVIII-64
XVIII-65
XVIII-68
XVIII-66
XVIII-66



ఈ పత్రము యొక్క క్రింది భాగమును నిశిత పరీక్ష చేయగా ఇక్కడ ఈ 18వ అధ్యాయము యొక్క చివరి శ్లోకము 80 అని చూడవచ్చును. కొన్ని అదనపు వాక్యములు (గమనిక) ఉండవచ్చును. "లిఖితం" అనే శబ్దము కనిపించుచున్నది. ఈ వాక్యములు సాధారణ సిరా (Ink) తో వ్రాయబడినవి కనుక సులువుగా కనబడుట లేదు. భోజపత్రి అక్షరములు, విశిష్ఠ సిరాతో వ్రాయబడినవి. నిలిచిపోయినవి. ఈ గమనిక అక్షరములు స్పష్టముగా నిలువలేదు.

VIII. అదనపు శ్లోకాలు

శ్రీమద్భగవద్గీతలోని అదనపు శ్లోకాల శోధన, అపేక్ష, సంశోధన, లభ్యత మరియు అనుశీలనముల అనుక్రమము ఈక్రింది విధముగా ఉన్నది.

1. శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి ప్రామాణిక పాఠము (క్రీ.శ. 800) :

మహాభారత కావ్యము సుమారు క్రీ.పూ. 400 సం॥ల క్రితము వ్రాయబడినట్టు తెలియవచ్చుచున్నది. దీని ఆధారముగానే శ్రీ ఆదిశంకరులవారు సుమారు క్రీ.శ. 800 సం॥ల క్రితము శ్రీమద్భగవద్గీతా పైన 700 శ్లోకాలను ప్రామాణికము చేసియున్నారు. ఈ 700 శ్లోకాలు 18 అధ్యాయములుగా విభజింపబడినవి. (పట్టిక 2 పేజి...)

ఈ 700 శ్లోకాలలో ధృతరాష్ట్రుని-1, సంజయునివి-41, అర్జునునివి-84 మరియు 574 శ్రీకృష్ణునివిగా గుర్తింపబడినవి.

2. మహాభారత మాన శ్లోకములు (క్రీ.పూ. 400 సం॥) :

మహాభారత కావ్యము యొక్క అన్ని పాఠములలో చెప్పబడిన మానశ్లోకముల ప్రకారము భ.గీ.లో 745 శ్లోకాలు చెప్పబడినవి. ఈ 745 శ్లోకాలతో ధృతరాష్ట్రునివి-1, సంజయునివి-67, అర్జునునివి-47 మరియు శ్రీకృష్ణునివి-620గా గుర్తింపబడినవి.

అనగా ధృతరాష్ట్రుని ఒకే ఒక శ్లోకము పైన ఎట్టి వివాదము లేదు. కాని సంజయుని శ్లోకాలలో 26 తగ్గినవి. ఐతే అర్జునుని పేర శ్లోకాలతో 27 హెచ్చినవి. అలాగే శ్రీకృష్ణుని శ్లోకాలలో 46 శ్లోకాలు తగ్గినవి.

అనగా సంజయుని మరియు అర్జునుని శ్లోకాల మొత్తము ప్రామాణిక గీత పాఠములో 125 ఉండగా మహాభారత పాఠములో అవి 124 అయినవి. అనగా అర్జునుని శ్లోకాలలో ఒకటి అదనముగా వచ్చినది. అర్జునుని మరియు శ్రీకృష్ణుని శ్లోకాల మొత్తములో ఒక శ్లోకవ్యత్యాసమే కలదు. ఈ విధముగా అర్జునుని శ్లోకాలలోని 26 సంజయుని శ్లోకాల సంఖ్యకు కూడినచో, అర్జునుని శ్లోకాల సంఖ్యలో వెరసి 27 శ్లోకాలు తగ్గినట్టు ఔతున్నది. అలాగే శ్రీకృష్ణుని శ్లోకాల సంఖ్యకు 46 శ్లోకాలు చేర్చవలసియున్నది. ఒక శ్లోక వ్యత్యాసములో శ్రీకృష్ణునికి 45 శ్లోకాలు చేర్చవలసినది.

3. అభినవ గుప్తుని గీతార్థ సంగ్రహము (క్రీ.శ. 1000) (అ.గీ.) :

కాల గమనములో మనము క్రీ.పూ. 4వ శతాబ్ది నుండి ఆదిశంకరుల వారి క్రీ.శ 8వ శతాబ్దికి మరియు క్రమముగా కాశ్మీర దేశపు పండితుడైన అభినవగుప్తుని 10వ శతాబ్దికి వచ్చినాము.

కాశ్మీరీ గీతకు ఆధారముగా వీరి వ్యాఖ్యాన గ్రంథము **"గీతార్థ సంగ్రహము"**లో వెరసి 716 శ్లోకాలు మాత్రమే ఉన్నవి. (అవి 47+74+48+42+29+49+30+28+35+42+60+20+35+27 +20+24+28+78)

ఈ పదహారు అదనపు శ్లోకాలు ఈవిధముగా ఉన్నవి. (1-16 పేజీ 204 నుండి 206 వరకు)

1. **త్వం మానుష్యేణోపహృతాంతరాత్మా**
విషాదమోహాభి భవాద్విసంజ్ఞః ।
కృపాగ్రహీతః సమవేక్ష్యబంధూన్
అభిప్రపన్నాన్ముఖమంతకస్య ॥
II-11 క్రిష్ణ

మానుషత్వము వలన అపహృతాంతరాత్మవైనావు నీవు
విషాదమోహముల వలన నీ గుర్తు మరచినావోయి నీవు
అంతక ముఖమున బాగుగ నిలిచి యుండినట్టి వారి
నీ బంధువుల సమవేక్షించి కృపాళువైనావు నీవు

2. **యస్యసర్వేసమారంభాః నిరాశీ ర్బంధనాస్త్విహ ।**
త్యాగేయస్య హుతం సర్వం సత్యాగీ చ బుద్ధిమాన్ ॥
II-51 క్రిష్ణ

ఎవరి సమారంభములు యన్ని
ఆశాబంధములు లేకవుండు
త్యాగమున ఎవనివన్ని అర్పించబడియె
నతడె త్యాగి బుద్ధిమానుండు గూడ

3. భవత్యేష కథం కృష్ణ కథం చైవ వివర్ధతే ।
కిమాత్మా కః కిమాచార స్తన్మమాచక్ష్వ పృచ్ఛతః ॥
II-37 క్రిష్ణ

కృష్ణ ! అది ఎట్లు కలుగుచుండు
మరియెట్లు వివర్ధిల్లుచుండు
దాని మూలమేది మరి అదియునేది
అది చరించునెట్లు చెప్పుమిపుడు

4. ఏష సూక్ష్మః పరః శత్రుః దేహినా మింద్రయైః సహ ।
సుఖతంత్ర ఇవాసీనో మోహయన్ పార్థ తిష్ఠతి ॥
II-38 క్రిష్ణ

ఇది సూక్ష్మమ్ము పరమ శత్రు
దేహాల ఇంద్రియముల గూడి
సుఖతంత్రమైనట్లాసీనమగుచు
పార్థ ! మోహింప చేయుచుండు

5. కామక్రోధమయో ఘోరః స్తంభదర్ప సముద్భవః ।
అహంకారోఽభిమానాత్మాదుస్తిరః పాప కర్మభిః ॥
II-39 క్రిష్ణ

కామక్రోధమయము ఘోరమ్ము
దంబదర్ప సంయుతమ్ము
అహంకారము అభిమానాత్మ
పాపకర్ములు దానిని దాటలేరు

6. హర్షమస్య నివర్తైషశోకమస్యదదాతిచ ।
భయంచాస్య కరోత్యేష మోహంమస్తు ముహర్ముహుః ॥
II-40 క్రిష్ణ

మనుజుల హర్షంబు హరింపచేయు
బాగుగ శోకింప చేయుచుండు
భయమును కల్గించుచుండు
మరల మరల మోహింప చేయు

7. స ఏష కలుషః క్షుద్రఃశ్చిద్రప్రేక్షీ ధనంజయ ! ।
రజః ప్రవృత్తో మోహాత్మా మనుష్యాణాముపద్రవః ॥
II-41 క్రిష్ణ

ధనంజయ ! కాలుష్యమదియ
క్షుద్రము ఛిద్రముల వెదకుచుండు
రజసప్రవృత్తి మోహాత్మ యదియ
మనుజులకు యుపద్రవ కారకమ్ము

8. స్మరంత్యోఽపి ముహుస్త్వేతత్పృశంత్యోఽపి స్వకర్మణి ।
సక్తా అపి న సజ్జంతి పంకే రవి కరా ఇవ ॥
V-18 క్రిష్ణ

స్మరించినను మరల మరల వారు
స్పృశించినను స్వకర్మలను వారు
సక్తులైన గూడ అంటకుండ్రు
రవి కిరణములు బురదనంటనట్లు

9. లిప్సమానః సతాంమార్గం ప్రమూఢో బ్రాహ్మణః పథిః ।
V-41/2 అర్జున
అనేకచిత్తోఽవిశ్రాంతోమోహస్యైవ వశం గతః ॥
VI-42/1 అర్జున

సన్మార్గమున ఆసక్తియున్న గూడ
బ్రహ్మ పథమున ప్రమూఢుడగుచు
అనేకచిత్త అవిశ్రాంతుడగుచు
మోహవశుడైన యతడు

10. ఏవం హి సర్వభూతేషు చరామ్యనభిలక్షితః ।
భూతప్రకృతిమాస్థాయ సహచైవ వినైవచ ॥
IX-7 క్రిష్ణ

అట్లె సర్వభూతములందు చరింతు నేను
కనిపించకుండి లక్ష్యము గాకుండి కూడ
భూత ప్రకృతినాశ్రయించి యుందు నేను
వానితోడ లోన కూడ మరి బయట కూడ

11. నానారూపైః పురుషైర్యోద్ధమానా
విశంతి తే వక్త్ర మనంతరూపమ్ ।
యౌధిష్ఠిరాధార్తరాష్ట్ర శ్చ యోధాః
శస్త్రైః కృత్తా వివిధైః సర్వ ఏవ ॥
XI-28 అర్జున

నానా రూపముల వారు పురుషులు యుద్ధము చేయువారు
ప్రవేశింతురు నీ వక్త్రము అచింత్య రూపమైన దాని
యుదిష్ఠర ధ్రుతరాష్ట్రుల యోధులైన వారు
వివిధ శస్త్రముల ధరించిన వారందరు కూడ

12. అనాదిమానప్రతిమప్రభావః సర్వేశ్వరః సర్వమహావిభూతే ।	అనాదిమానుడు అప్రతిమప్రభావుండు నీవు
XI-42/2 అర్జున	సర్వేశ్వరుడు సర్వ మహా విభూతి నీవు
నహి త్వదన్యః కశ్చిదస్తీహ దేవ	నీవు తప్ప మూడు లోకముల వేరేది లేదు
లోకత్రయే దృశ్యతేఽచింత్యకర్మా ॥ **XI-44/1 అర్జున**	దేవ ! అచింత్య కర్మముతో అంతట కనిపింతువీవు
13. దివ్యాని కర్మాణి తదాద్భుతాని	నీ దివ్య కర్మములనద్భుతమైన వానివన్ని
పూర్వాణి పూర్వా ఋషయః స్మరంతి ।	పూర్వతర పూర్వ ఋషులు స్మరియించుచుంద్రు
నాన్యోస్తి కర్తా జగస్త్వమేకో	ఒక్క నీవె జగద్గర్తవు, వేరెవరు లేరు
ధాతా విధాతా చ విభుర్భవశ్చ ॥ **XI-49 అర్జున**	ధాత, విధాత, విభువు, భవుడు కూడ నీవు
14. తవాద్భుతం కిం న భవేదనహ్యం	అద్భుతము నీకేమి ? అసహ్యము నీకేమి కూడ
కిం నాశక్యం పరతః కీర్తయిష్యే ।	అశక్యము నీకేది ? పరమాత్మ కీర్తింతు నిన్ను
కర్తాపి సర్వస్యయతః స్వయంవై	సర్వకర్తవు స్వయము నీవోయి దేవ
విభోతతః సర్వమిదం తమేవ ॥ **XI-50 అర్జున**	కావున విభూ ! ఈ సర్వము నీవె, వేరేది లేదు
15. అత్యద్భుతం కర్మ న దుష్కరంతే	అత్యద్భుతము నీ కర్మ నీకు దుష్కరము లేదు
కర్మోపమానం న హి విద్యతే తే ।	నీ కర్మకుపమానమ్ము మరి వేరు లేదు
న తే గుణానాం పరిమాణమస్తి	నీ గుణములకు పరిమాణమ్ము లేదు
న తేజసో నాపి బలస్య నర్దే ॥ **XI-51 అర్జున**	నీ తేజమునకు బలముకు సరియేది లేదు
16. ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।	ప్రకృతి యేది ? పురుషుండు నెవరు ?
ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ ! ॥	క్షేత్రంబది యేది ? క్షేత్రజ్ఞు డెవరు ?
XIII-1 అర్జున	మరి జ్ఞానంబది యేది ? జ్ఞేయంబు నేది ?
	కేశవ ! అదియంత వినగోరుచున్నాను నిపుడు

శ్రీ ఆదిశంకరుల వారి ప్రామణిక పాఠములోని 700 శ్లోకాలకు కాశ్మీరి గీతలో, అదనముగా వచ్చిన 16 శ్లోకాలకు మూలాధారము ఏదైనా పురాతనమైన మహాభారత పాఠము అయియుండవచ్చును. అభినవగుప్తుని గీతార్థ సంగ్రహము అ-XIII-1వ శ్లోకము **"ప్రకృతిం పురుషం చైవ"** సర్వవిదితమైనదే. కావున దీనిని అదనపు శ్లోకముగా పరిగణింపరాదు. కాబట్టి మిగిలిన 15 శ్లోకాలను మాత్రమే అదనములుగా గుర్తింపవచ్చును.

ఈ 15 అదనపు శ్లోకాలే కాక, ఇతర సోత్రస్థానముల నుండి చేరిన మరికొన్ని అదనపు శ్లోకాలు ఉన్నవి. అవి.

1.	యం ప్రాప్య న పునర్జన్మ లభంతే యోగినో ఽర్జున ।	ఎవరు ప్రాప్తించినంత అర్జున ! యోగులకు ఇక పునర్జన్మ లభించబోదు (AG-VIII-22)
2.	త్వత్తేజసా విహితా నూనమేవ । తథాహీమే త్వచ్ఛరీర ప్రవిష్టాః ॥	నీ తేజమున విహితులైన వారి జూచుచుంటి అట్లె నీ శరీరమున ప్రవేశించుచుండి (AG-XII-29)
3.	ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ । ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ ! ॥	ప్రకృతి యేది పురుషుండు నెవరు క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది కేశవ ! అదియంత చెప్పెద వినుము నీవు (AG-XIII-1)

అభినవగుప్తుని గీతార్థ సంగ్రహము (అ.గీ.)లో వెరసి 16+13 క్రొత్త శ్లోకములు ఉన్ననూ వీటిలో అదనపు శ్లోకాలు 16 మాత్రమే !

అభినవగుప్తుని గీతార్థ సంగ్రహము మరియు గోండాల్ గీత-1 ఈ రెండు పాఠములు కూడా కాశ్మీర పాఠానుసారిణికి

అనుసరణములే అయి యున్ననూ గోండాల్ గీత-1లోని రెండు శ్లోకాలు అనగా VII-24 (యక్షం విద్యాధరం) మరియు XVIII-48 (స్వభావ నియతం కర్మ) అభినవగుప్తుని గీతలో లోపించినవి.

అభినవగుప్తుని శ్లోకాలు ఒక క్రొత్త ఒరవడి సృష్టించుటయే కాక మహాభారతంలోని మాన శ్లోకపు దిశలో మరికొన్ని క్రొత్త అదనపు శ్లోకాలను మూలాధారము ఏర్పరచినది.

చరిత్ర గమనములో అభినవగుప్తుడు శ్రీ ఆదిశంకరుల కన్నా రెండువందల సంవతసరాల తరువాతి కాలమువాడు. కాబట్టి అభినవగుప్తుడు వాఖ్యానము చెప్పిన కాశ్మీర గీతకు ఆధారముగా, శ్రీ ఆదిశంకరుల వారి భాష్యమునకు మూలమైన భారతపాఠము కన్నా ఏదైనా, వేరొక భారత పాఠము అయిఉండవచ్చునని తెలియుచున్నది.

గీత పైన పలు పాఠభేదాలపైన చర్చించుటకు అభినవగుప్తుడు ఒక క్రొత్త మార్గమును చూపించినాడు. ఈతడు శైవాద్వైత సిద్ధాంతము పైన గొప్ప అభినివేశము కలిగిన పండితుడు. ఈతడు గీతలోని 18 అధ్యాయాలకు అంతములో చెప్పిన గీతార్థ సార శ్లోకాలు మరియు అతని వ్యాఖ్యానము యొక్క పీఠికలో చెప్పిన మంగళావాచక శ్లోకాలు మరియు సమాప్తములో చెప్పిన అధ్యాయాంత శ్లోకాలు చాలా ప్రసిద్ధికెక్కినవి.

గీత పైన అభినవగుప్తుడు చెప్పిన స్వంతంత్ర వ్యాఖ్యానానికి మరియు 15+3 శ్లోకాలకు ప్రాధాన్యత కలిపించినందులకు అతనికి నమోవాకములు.

అదనపు శ్లోకాల అన్వేషణలో తదుపరి అంశము 1973లో ప్రచురించిన గోండాల్ గీత-1 పాఠము.

4. గోండాల్ గీత-1-1937 (గోం.గీ. 1) :

గోండాల్ గీత-1ను పూజ్యులు ఆచార్య శ్రీ చరణతీర్థ మహరాజ్ గారు కూర్చినారు. అదనపు శ్లోకాల శోధనాక్రమంలో అతనికి కాశ్మీరీ గీత యొక్క వ్రాతప్రతితో పాటు, పలు ఇతర వ్రాత ప్రతులు కూడా లభించినవి. ఈ గోండాల్ గీత-1లో వారు అభినవగుప్తుని వ్యాఖ్యానమైన కాశ్మీరీ గీతలోని అన్ని అదనపు శ్లోకాలతో పాటు, మరికొన్ని అదనపు శ్లోకాలను కూడా చేర్చినారు. అవి ఈ విధముగా ఉన్నవి.

1.	యం ప్రాప్య న పునర్జన్మ లభంతే యోగినో ఽర్జున । XIII-33/2 యస్యాన్తఃస్థాని భూతాని XIII-34	ఎవరు ప్రాప్తించినంత అర్జున ! యోగులకు ఇక పునర్జన్మ లభించబోదు
2.	త్వత్తేజసా విహితా నూనమేవ । తథాహీమే త్వచ్ఛరీర ప్రవిష్టాః ॥ XI-29	నీ తేజమున విహితులైన వారి జూచుచుంటి అట్లె నీ శరీరమున ప్రవేశించుచుండి
3.	ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ । ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ ! ॥ XIII-1	ప్రకృతి యేది పురుషుండు నెవరు క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది కేశవ ! అదియంత వినగోరుచున్నాను నిపుడు
4.	ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ । ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ! ॥ XIII-2	ప్రకృతి యేది పురుషుండు నెవరు క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది భారత ! అదియంత చెప్పెద వినుము నీవు
5.	స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ । XVIII-48	స్వభావ నియతమైన కర్మముల నేడు చేయుచున్న ఎన్నిటికిని కిల్బిషము దాను పొందడన్న

పై ఐదు శ్లోకాలు కలిపి గోండాల్ గీతలో 21 అదనపు శ్లోకములు చేరినట్లైనది. ఐతే ప్రథమాధ్యాయములోని I-26 మరియు I-36లు కలిసిపోయి, **"మూడు పాదాల శ్లోకము"** ఏర్పడుట చేత ఒక సంఖ్య తగ్గిపోయి, 47కు

బదులుగా 46 శ్లోకాలు మాత్రమే ఉన్నవి.

ఈ కారణము వలన వెరసి 20 శ్లోకాలే ఉన్నట్టు లెక్క తేలినది. క్రీ.శ. 1180లో సంవత్ (క్రీ.శ. 1665)కు చెందిన వ్రాతప్రతి ఆధారముగా క్రీ.శ. 1538 (సంవత్ 1594)లో కూర్పబడిన కాశ్మీర గీతలోని అధనపు శ్లోకాలు వర్తమానములోని గోండాల్ గీత-1కు మూలాధారమైనది.

వాస్తవ భోజపత్రులు (భో.ప.) :

జాంనగర్‌లోని ఆయుర్వేద విశ్వవిద్యాలయానికి చెందిన తాళపత్ర వ్రాత ప్రతుల గ్రంథాగారములో డా. వైద్యశ్రీ సంజీవ్ భాయ్ ఓజా గారి సహకారముతోనూ మరియు శ్రీయుతులు వి.కె. రాణా గారు, డా॥ శుభాంగి శాహా గారు, డా॥ వి.కె. కోరీ గారు మరియు కేశోభాయ్ గారలు అందించిన సాహాయ్యముతో అచ్చమైన భోజపత్రాలను దర్శింపగలుగుట వలన ఎంతయో ఉత్సాహము లభించింది.

క్రీ.శ. 1609కు చెందిన ఒక చారిత్రక మూల పత్రముతో లేఖకునకు ప్రత్యక్ష పరిచయం లభించుట ఇదే ప్రథమ అనుభవము.

విక్రమ సంవత్ 1665 (క్రీ.శ. 1609)లో అనగా మాఘ శు॥ ప్రతిపద శనివారం (మందవాసర) రోజున ఒక మహాపండితుడైన భోజపత్రి లేఖకుని చేత వ్రాయబడిన ఈ పత్రాన్ని చూడగలగటం ఒక అద్భుత సంఘటనయే !

ఈ భోజపత్రి గీతను యథాతథముగా రాబోవు పేజీలలో అందింపబడినది. ఈ ప్రతిని చదువటంలో మొదట కొంత ఇబ్బంది కలిగిననూ, కొంత అభ్యాసం వల్ల అది సులభము కాగలదు. ఈ లేఖకుడు దానిలోని దాదాపు అన్ని శ్లోకాలను గుర్తింపగలిగినాడు.

గురుదేవులు శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారు ప్రస్తావించిన ఈ ప్రఖ్యాత భోజపత్రాలను మనము కూడా అవలోకించెదము గాక (పేజీలు 231 నుండి 271 వరకు)

5. గోండాల్ గీత-2 (గో.గీ. 2) :

ఆచార్య శ్రీ చరణతీర్థ మహరాజ్ గారి చేత రచింపబడి 1939లో గోండాల్‌లోని శ్రీ భువనేశ్వరీ పీఠము వారి చేత ప్రచురింపబడినది. గోండాల్ గీత-2, గోండాల్ భోజపత్రి గీతాకు మరొక పాఠాంతరము. దీని ప్రథమాధ్యాయములోని 47-46) శ్లోకాలలో ఒకటి తగ్గి 46 గా మిగులుట చేత ఈ పాఠాంతరములోని అదనపు శ్లోకాల సంఖ్య (57-1) 56గా తేలినది.

శ్రీ ఘనశ్యాం జీ మహరాజ్ గారు 1990లో వ్రాసిన లేఖలో ఈ గోండాల్ గీత పాఠమును పరిచయం చేస్తూ ఇలా వ్రాసినారు. **"మహాభారతములో ప్రస్తావించిన తీరుగా భగవద్గీతాలోని శ్లోకాల సంఖ్య 745గా ఉండవలెను. కాని మాకు సాంప్రదాయికముగా లభించిన వ్రాత ప్రతిలో 745కు మించిన శ్లోకాలు కానవచ్చినవి. వీటిని మేము యథాతథముగా ప్రచురించుచున్నాము. ఈ కారణముగా మా గీత పాఠములో వెరసి 756 శ్లోకాలు ఉన్నవి."**

మహాభారత కావ్యంలోని 745 శ్లోకాలను అదనముగా వచ్చిన మరియు అనావశ్యకమైన 11 శ్లోకాలు ఇందులో చేరినవి. వీటిని మనము సహజ భోజపత్రాలను మరియు గోండాల్ గీత-2ను విమర్శించిన తదుపరి పరిశీలింతుము గాక.

శ్రీ భువనేశ్వరీ పీఠములో ఈ గోండాల్ గీత-2 ప్రతులు ఎక్కువగా లేవు. ఐతే ఆచార్య శ్రీ ఘనశ్యాం జీ మహరాజ్ గారు వేరొక గ్రంథాలయము నుండి ఒక ప్రతిని తెప్పించి ఇచ్చినారు. దీని ప్రతి మిచిగాన్ యూనివర్సిటి లైబ్రరీలోని గ్రంథాగారములో లభించుచున్నది. శ్రీ చరణతీర్థ మహరాజ్ గారి ప్రయాసము వలన ఈ గ్రంథానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించినది.

ఈ ప్రతిలో తాత్పర్య వ్యాఖ్యానములు లేని మూల పాఠము మాత్రమే ఉన్నది. ఐతే ఈ తాత్పర్య వ్యాఖ్యానములు

ప్రత్యేకముగా **"సిద్ధిధాత్రి వ్యాఖ్య"** (1937) మరియు చంద్రఘంట (1972) పేర్లతో లభించుచున్నవి. ఎగ్గిరాల వేదవ్యాస గారి.....గీత భోజపత్రి మరియు గోండాల్ గీతా-2లోని పాఠభేదాలను తరువాత పరిశీలింపగలము.

6. గోండాల్ గీత-3 (గో.గీ.-3) :

ఆచార్య శ్రీ ఘనశ్యాంజీ మహరాజ్ గారి ప్రయాస వలన ఈ అమూల్య రచన తేది 26-1-1996 గణతంత్ర దినం నాడు ప్రచురింపబడినది. దీని అనువాదము ఆచార్యశ్రీ చరణ తీర్థజీ మహరాజ్ గారి అన్వయము ప్రకారము చేయబడినది. అక్కడక్కడ కొద్దిపాటి సవరణలు ఉన్నవి.

ఈ గోండాల్ గీత-3లో వెరసి 756 శ్లోకాలు ఉన్నవి. అనగా 745 శ్లోకాలకు అదనముగా 11 కొత్త శ్లోకాలు చేరినవి. ప్రతి శ్లోకానికి చక్కని తాత్పర్యంతో ఈ రచన ప్రశస్తముగా వెలసినది. దీనిలోని 11 అదనపు శ్లోకాలు ప్రత్యేక చిహ్నాలతో గుర్తింపబడినవి. అదే విధముగా 700 శ్లోకాల గీతలోని పాఠభేదాలు కూడా ప్రత్యేక చిహ్నాలతో గుర్తింపబడినవి. ఇప్పుడు మనము సహజ భోజపత్రాలనూ మరియు గోండాల్ గీత-3లోని విషయ వస్తువులను పరిశీలింప బోవుచున్నాము. ఈ రెండు పాఠాలలోని వ్యత్యాసాలను ముందు పుటలలో చూడగలము.

7. సంపూర్ణ భోజపత్రి భగవద్గీత (సం.భో.ప) :

గోండాల్ గీత-2 మరియు గోండాల్ గీత-3 పాఠాలకు అనుగుణంగా క్రొత్తగా చేరిన శ్లోకాలతో ఈ సంపూర్ణ భోజపత్రి గీత సమర్పింపబడినది. దీనిలోని పాఠాంతరాలు మరియు సవరణలు మందపు అక్షరాలతో గుర్తింపబడినవి. దీనిలో తెలుగు అనువాదము కూడా చేర్చబడినది. ఈ అనువాదము కేవలము శబ్దానువాదము వలె కాక భావములు మరియు సందేశములకు అనుగుణముగా సజీవమైన స్వేచ్ఛానువాదముగా వెలసినది. ఈ 755 శ్లోకాల సంపూర్ణ భోజపత్రి గీతను స్వాగతిద్దాము.

భోజపత్రాలు - వేతుల ఉపయోగాలు

భోజపత్రాలు వృక్షాలు మరియు మనూస్క్రిప్ట్ పుస్తకం





భోజపత్ర వృక్షాలు (సంస్కృతంలో భూర్జ), కాశ్మీర ప్రాంతములోని హిమాలయ పర్వత శ్రేణి పైన అనగా 14,800 అడుగుల భూతలము పైన వీటి నివాసము. ఈ వృక్షములోని ప్రతి భాగము బహుళ ప్రయోజన కారకము. దీని తెల్లని పలుచని నునుపైన బెరడును పూర్వకాలములో సంస్కృత గ్రంథాల వ్రాతప్రతుల కోసం వినియోగించే వారు. ఇవి ప్రస్తుత కాలములో కూడా పవిత్రమైన మంత్రాలు వ్రాసిన తాయత్తులకు వాడబడుచున్నవి. దీనిలోని కొన్ని ప్రత్యేక జాతులు అలంకార ప్రాయములుగా యావత్తు ప్రపంచములోనూ పెంచబడుచున్నవి. ఐతే ఈ వృక్ష సంపదను స్థానికముగా వంట చెరుకు గాను మరియు వివిధ రకాల అవసరాలకు గాను వినియోగించటం వల్ల వీటి ఉనికికి ప్రమాదమేర్పడినది.



IX. సంపూర్ణ భోజపత్రి భగవద్గీత (755 శ్లోకముల గీత)

॥ శ్రీమద్ భగవద్గీత ॥

భో.ప.1 ॥ ॐ నమః ॥ అథ ప్రథమో ఽధ్యాయః ౧ ॥

ఓం నమః ॥ శ్రీ గణేశాయ నమః ॥ శ్రీ శారదాయై నమః ॥

॥ శ్రీ బ్రహ్మ విష్ణు మహేశ్వరేభ్యో నమః ॥

॥ అథ శ్రీ భగద్గీత ప్రారంభః ॥ ఓం నమః ॥

ధృతరాష్ట్ర ఉవాచ।

1. ధర్మక్షేత్రే కురుక్షేత్రే **సర్వక్షత్ర సమాగమే** ।
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ ॥

సంజయ ఉవాచ।

2. దృష్ట్వాతు పాణ్డవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా ।
ఆచార్యముపసంగమ్య రాజా వచనమబ్రవీత్ ॥

3. **పశ్యతాం** పాణ్డుపుత్రాణా మాచార్య మహతీం చమూమ్ ।
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా ॥

4. అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి ।
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః ॥

5. ధృష్టకేతు శ్చేకితానః కాశీ రాజశ్చ వీర్యవాన్ ।
పురుజిత్కున్తిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః ॥

6. యుధామన్యుశ్చ విక్రాన్త ఉత్తమౌజాశ్చ వీర్యవాన్ ।
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః ॥

7. అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ ।
నాయకాన్మమసైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమితే ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ॐ నమః ॥ ఇపుడు మొదటి అధ్యాయము 1 ॥

ఓం నమః ॥ శ్రీ గణేశాయ నమః ॥ శ్రీ శారదాయై నమః ॥

॥ శ్రీ బ్రహ్మ విష్ణు మహేశ్వరేభ్యో నమః ॥

॥ అథ శ్రీ భగద్గీత ప్రారంభః ॥ ఓం నమః ॥

వ. ధృతరాష్ట్రుండిట్లనియె :

1. ధర్మక్షేత్రము **కురుక్షేత్రమ్ము నందు**
సర్వ క్షత్ర సమాగమ్ము నందు
నావారు మరియు పాండవులు చేరి
ఏమి చేసిరి సంజయా చెప్పవోయి

వ. సంజయుండిట్లనియె :

2. పగవారు పన్నిన వ్యూహంబు చూచె
పాండవుల బలరిపుడు ధుర్యోధనుండు
అన్ని వ్యూహముల వేత్త నాచార్యు చేరి
రాజిట్లనియె రణరంగంబునందు

3. **పరికించుడు** మీరు పాండవుల తీరు
ద్రుపద పుత్రుడు వాడు పథకంబు వేసె
మీదు శిష్యుడతడు మీరి బుద్ధిశాలి
మహా సైన్యాధిపతి మంచి శక్తి శాలి

4. భీమార్జున సమానులైన వీరు
అందరును నతి వీరులైన వారు
యుయుధాన విరాటులను గూడు
ద్రుపదుండు మహారధిని చూడు

5. చేకితాన ధృష్టకేతు లదిగొ
కుంతిభోజ పురుజిత్తు లిదిగొ
వీర వరుడు కాశీ ప్రభుడు నదిగొ
నర వరుడు శైబ్యుండు నిదిగొ

6. ఉత్తమౌజ ధీరుడతడు నాడ
యుధామన్య శూరుడితడు నీడ
అభిమన్య ద్రౌపదేయులును గూడ
వీరందరు మహారథులు చూడ

7. వారి వీరులు చేరి యట్టులుండ
మరి మన వీరులు మనకునండ
యేరు **నాయకులు నా** సైన్యంబు నిండ
గురు సత్తమ వినుచండ ప్రచండ

8. భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ **కృపః శల్యో జయద్రథః ।**
అశ్వత్థామా వికర్ణశ్చ **సౌమదత్తిశ్చవీర్యవాన్** ॥

8. తమరు భీష్ముడు కర్ణుండు గూడ
అశ్వత్థామ వికర్ణుండు జూడ
కృపుడు శల్యుడు జయద్రథుండు
సౌమదత్తియు వీర్యవానుండు

9. అన్యే చ బహవశ్శూరా మదర్థే త్యక్తజీవితాః ।
నానాశస్త్ర ప్రహరణా **నానా** యుద్ధవిశారదాః ॥

9. ఇంక నెందరొ వీరులైన వారు
నా కోసము త్యక్త జీవులైన వారు
అత్యనేక శస్త్ర కోవిదుల బారు
నానా యుద్ధ విశారదులైనవారు

10. అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్ ।
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్ ॥

10. అపరిమితము నరి భయంకరంబు
మన బలము భీష్మాభిరక్షితంబు
పరిమితమ్ము శూరాలవాలంబు
వారి బలము భీమాభిరక్షింతంబు

11. అయనేషు **తు** సర్వేషు యథాభాగమవస్థితాః ।
భీష్మ మేవాభిరక్షన్తు భవన్తస్సర్వ ఏవ హి ॥

11. వైరిగణమ్ముల చాలద్రుంచుచున్
మరి వ్యూహ ప్రకారముగ**నె** బోరాడుచున్
కావుచుండుడీ కను రెప్పల వలెన్
సేనాని భీష్మునిన్ రణభీష్మునిన్

12. తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః పితామహః ।
సింహనాదం వినద్యోచ్చై శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్ ॥

12. వారలిద్దర జూచి కురు వృద్ధుడపుడు
శంఖంబు నూదె సింహంబు రీతి
తన పౌత్రుండు మరి దాను హర్షించ
తన వారలందరు తన్ను పొగడంగ

13. తతశ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః ।
సహసైవాభ్యహన్యన్త స శబ్దస్తుములోఽభవత్ ॥

13. శంఖారావము విని కౌరవుల్
చేసిరి యనేక యుద్ధారావముల్
మ్రోగించిరి తప్పెటభేరులన్
యూదిరి కొమ్ముల బూరలంతటన్

14. తతశ్శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ ।
మాధవః పాణ్డవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥

14. మాధవుండు మరియు పాండవుండు
శ్వేతాశ్వములు పూనిన రథము నందు
చేరి సారథి రథిక వరుడు నరుడు
దివ్య శంఖ నాదముల్ జేసిరంత

15. పాఞ్చజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః ।
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః ॥

15. హృశీకేశుడు పాంచజన్యంబు
ధనంజయుడు దా దేవదత్తంబు
వృకోదరుడు యా మహాశంఖంబు
పౌండ్రమును చేరి పూరించిరపుడు

16. అనన్త విజయం రాజా కున్తీపుత్రో యుధిష్ఠిరః ।
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ ॥

16. అనంత విజయంబు దానూదె
ధర్మజుండు రాజు పెద్దవారు
సుఘోష మణిపుష్పకముల
నకుల సహాదేవులు చిన్నవారు

17. కాశ్యశ్చ పరమేష్వాసశ్శిఖణ్డీ చ మహారథః ।
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః ॥

17. ధనుర్ధరుడు కాశీరాజుదండి
శిఖండి మహారథియు మొండి
ధృష్టద్యుమ్న విరాటులు వెండి
సాత్యకి యపరాజితుడు నిండి

18. **పాంచాలశ్చ మహేష్వాసో ద్రౌపదేయాశ్చ పంచ చ ।**
సౌభద్రశ్చ మహాబాహుశ్శంఖాన్ దధ్ముః పృథక్ పృథక్ ॥

18. **పాంచాలుడు మహా ధనుర్ధరుడు**
ద్రౌపదేయులు ఐదుగురును గూడ
మహాబాహు సౌభద్రి తోడ శంకములూది చాల
వారందరు ఘోషించిరి మరల మరల

19. స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్ ।
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయత్ ॥

19. ఆ శంఖ ధ్వని విని యెంతయున్
పృథివీనభంబులు నిండుచున్
మరి మ్రోతయై మారు మ్రోతయై
మ్రోసె కౌరవుల్ దద్దరిల్లగన్

భో.ప.1
భో.ప.2

20. అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః ।
ప్రవృత్తే శస్త్రసమ్పాతే ధనురుద్యమ్య పాణ్డవః
హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే ॥

20. అట్లు యుద్ధ సన్నద్ధులైన యట్టి
అంత వాహినుల దా పార చూచి
నతడు పార్థుడు కపిధ్వజుడు
యెత్తి గాండీవము చేతబూనె.
హృశీకేశుని వైపుదాను చూచి
యిట్టులనియెనపుడు సవ్యసాచి

21. **ఉభయోసేనయోర్మధ్యే** రథం స్థాపయ మేఽచ్యుత ।

21. **రెండు సైన్యముల మధ్యనాపి**
రథోత్తమము నట యుంచు నిలిపి

22. యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్ ।
కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణసముద్యమే ॥

22. ఎవరితోడ నేను పోరాడ వలయు
ఎవరు నాతోడ పోరాడగలరు
ఎవరు పోరున సరియైనవారు
యా వారినందరనే చూడదలతు

23. యోత్స్యమానానవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః ।
ధృతరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః ॥

23. **ధృతరాష్ట్రుని** దుర్బుద్ధి వలన
పోరుయందతని వైపు యున్నట్టి
సరివాడతడని తలచి యున్నట్టి
వారలందరనే చూడ దలతు

24. ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ।
ఉభయోసేనయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ ॥

24. గుడాకేశుడిటు చెప్పగ
హృశీకేశుడు తానంతట
ఉభయ సేనల మధ్యన
రథరాజము నాపెను

25. భీష్మ ద్రోణప్రముఖత స్సర్వేషాం చ మహీక్షితాం ।
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి ॥

25. భీష్మ ద్రోణ ప్రముఖుల
సర్వ వీర యోధానుల
ఎదుర నిలిపి చెప్పెను
ఈ కురు వీరుల చూడము

26. తత్రాపశ్యత్పితౄన్ పార్థః పితౄనథ పితామహాన్ ।
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్ సఖీంస్తథా ।
శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి ॥
(ప్రస్తుత భగవద్గీత శ్లోక పాదములు, కొత్త వ్యవస్థ)

26. ప్రతిబింబముల వలె జూచెన్
పార్థుండు పితృుల పితామహుల
ఆచార్యుల మామల భ్రాతృులన్
పుత్రుల పౌత్రుల సఖులనంతటన్
శ్వశురులన్ సరి సహృదయులన్
అందరి తనవారి దరివారలన్

27. తాన్సమీక్ష్య స కౌన్తేయ స్సర్వాన్ బన్ధూ నవస్థితాన్ ।
కృపయా పరయాఽఽవిష్టో **సీదమానోఽబ్రవీ దిదమ్** ॥

28. **దృష్ట్వేమంస్వజనాన్ కృష్ణ యుయుత్సు న్సమవస్థితాన్** ।
సీదన్తి **సర్వ** గాత్రాణి ముఖం చ పరిశుష్యతి ॥

29. వేపథుశ్చ శరీరే మే రోమహర్ష శ్చ జాయతే ।
గాణ్డీవం స్రంసతే హస్తా త్త్వక్చైవ పరిదహ్యతే ॥

30. న చ శక్నో మ్యవస్థాతుం భ్రమ తీవ చ మే మనః ।
నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ ॥

31. న చ శ్రేయోఽనుపశ్యామి **హత్వాఽఽహవే స్వభాంధవాన్** ।
న కాంక్షే విజయం కృష్ణ ణ న చ రాజ్యం న సుఖాని చ ॥

32. కిం నో రాజ్యేన గోవిన్ద కిం భోగై ర్జీవితేన వా ।
యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ ॥

33. **త ఏవేమేస్థితాయోద్ధుం ప్రాణాం స్త్యక్త్వా సుదుస్త్యజాన్** ।
ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః ॥

34. మాతులా శ్శ్వశురాః పౌత్రా స్స్యాలా స్సమ్బన్ధిన స్తథా ।
ఏతాన్న హన్తుమిచ్ఛామి ఘ్నతో ఽపి మధుసూదన ॥

35. అపి త్రైలోక్యరాజ్యస్య హేతోఃకిం ను మహీకృతే ।
నిహత్య ధార్తరాష్ట్రా న్నః కా ప్రీతిస్స్యా జ్జనార్దన ॥

***36.* పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః ।**
తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాంధవాన్ ।
స్వజనాన్ హి కథం హత్వా సుఖినస్స్యామ మాధవ ॥
(ప్రస్తుత భగవద్గీత శ్లోక పాదములు కొత్త వ్యవస్థ)

27. ఉభయ సేనల నిండు వారలన్
తాను సమీక్షించె దగు బంధులన్
ఆ బంధులన్ జూచి యర్జునుండు యంత
యరయ దయ దుఃఖముల్ నిండి చెప్పె

28. **పోరుకై చేరిన వీరి స్వజనులైన వారి**
స్వసంబంధులన్ నిందు నే చూడ కృష్ణ
అవయవంబులు నావి శిథిలమాయె
ముఖము పూర్తిగ నాది యెండిపోయె

29. శరీరము పట్టుదప్పి వణుక జొచ్చె
దేహమంతయును గగుర్పాటు గలిగె
చర్మమంతయు మండి పోవుచుండె
గాండీవమది జారిపోవు చుండె

30. శరము నెక్కుపెట్టు ప్రశ్నయే లేదు
మనసు తిరుగుచుండె నిలువలేను
అశుభ సూచకముల్ దోచె
అనుమానంబు లుప్పతిల్లె

31. **రణమునందు స్వభాంధవ ఘాతకంబు**
అరయ శ్రేయ రహితంబు నిజము
కాంక్ష లేదు కృష్ణ రణ విజయమందు
కాంక్ష లేదు కృష్ణ రాజ్య సుఖమునందు

32. ఎందుకీ రాజ్యము గోవింద నేనుజూడ
ఎందుకీ భోగంబు మరి జీవితంబు
కాంక్షితంబు రాజ్యంబు ఎవరి కొరకు
కాంక్షితంబు సుఖ భోగములేరి కొరకు

33. **వారలందరు రణముకై నిలచినారు**
విడువలేని ప్రాణముల విడుచు కొరకు
వారలాచార్యులు పితామహులు
మామలు తండ్రులు తనయులంత

34. బావలు శ్వశరులు పౌత్రులైనవారు
సర్వ స్వజనులు యాశ వదలు వారు
ఈ బాంధవులు నన్ను హతమార్చినన్
మధుసూదన వారింజంప నిచ్చగించ

35. త్రిభువనాధిపత్యంబు దొరికినన్
ఇది భూపతిత్వంబెంత చూచినన్
ఈ భూపతులన్ జంపగ వలదు
వారిన్ జంపగ మనకేమి ప్రీతి

***36.* అతతాయిలైనన్ వీరిని జంపిన**
అతి పాపమే గద తుది జనార్దన
మనవారినందర మనమెట్లు జంపుట
మనవారి జంపిన మనకెట్లు సుఖము
మనవారి తోడన మాన్యమే సహజము
మాన్యుల తోడన మనకేమి రణము

37. యద్యప్యేతే న పశ్యన్తి లోభోపహతచేతసః ।
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్ ॥

37. తెలియలేరు యా విమూఢులున్
మిత్రద్రోహము జయు పాపమున్
కులక్షయము చేయు దోషమున్
లోభోపహత చేతసులు కౌరవుల్

38. కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్ ।
కులక్షయకృతం దోషం ***సంపశ్యద్భిర్జనార్దన*** ॥

38. జనార్దన ! మనమెందుకట్లు తెలియవలదు ?
మనమీ పాపము నుండి మరలవలెను
పూర్తిగ తెలిసి చేయుట భావ్యమ్ము గాదు
సంగ్రామము సరిగాదు కులక్షయము గాక

భో.ప.2 **భో.ప.3**

39. కులక్షయే ప్రణశ్యన్తి కులధర్మాస్సనాతనాః ।
ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత ॥

39. కులక్షయము వలన
కులపు ధర్మంబు గూలు
నెపుడు ధర్మంబు గూలు
నధర్మము చాలమీరు

40. అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియ ।
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః ॥

40. అధర్మము చెడుపు జేయును
చెడుపు జేయును మనిషికి
మనిషిచెడిన వెనువెంటే
వంశనాశము యది తప్పదు

41. సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ ।
పతన్తి పితరో హ్యేషాంలుప్తపిణ్డోదక క్రియాః ॥

41. వంశనాశము నరకము
నరకము చెడిన మనిషికి
మనిషి తండ్రికి తాతకు
వంశమంతకు నరకము

42. దోషై రేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః ।
ఉత్సాద్యన్తే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః ॥

42. చెడిన మనుష్యుని మాటాడు విధము
ధర్మమునకు గొడ్డలిపెట్టులే నిజము
చెడిన మనుష్యుని యాతతాయి తనము
ధర్మమునకు రంపపు కోతయే నిజము

43. ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన ।
నరకే నియతంవాసో[1] భవతీత్యనుశుశ్రుమ ॥

43. కుల ధర్మము భ్రష్టము చేయునట్టి
మనుజులకు జనార్దన చివరన
నరక వాసము తప్పదనుచు
విని యున్నాము కాద మనము

44. అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్ ।
యద్రాజ్యసుఖలోభేన స్వజనాన్ ***హంతుముద్యతాః*** ॥

44. రాజ్యకాంక్ష వలన మనము
రాజుల హతమార్చబూని
పాపముల నవి చేయ దలచి
స్వజనుల ***చంపెబోయెద మెంత*** సిగ్గు సిగ్గు

45. యది మామప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః ।
ధార్తరాష్ట్రా రణేహన్యుస్తన్మే క్షేమతరం భవేత్ ॥

45. నేను యస్త్రములు చేయవీడ
బూని శస్త్రములు వారు చేత
నన్ను చంపిన నదియె మేలు
స్వజనుల చంపిన నదియె చాలు

46. ఏవముక్త్వార్జునః సంఖ్యే **శోకసంవిగ్నమానసః**** ।
ఉత్సృజ్య సశరం చాపం **రథోపస్థ ఉపావిశత్** ॥

*(**26,36 శ్లోకములు మూడు మూడు పదములు కలవి కనుక మొదటి అధ్యాయంలో 46 శ్లోకములు కలవు. ప్రస్తుత భగవద్గీతలో 47 శ్లోకములు కలవు.)*

ఇతి శ్రీ భగవద్గీతాయాం పథ్రమోఽ ధ్యాయః ॥౧॥
(ఇందులో ప్రస్తుత గీతలో ఉన్నట్లు
ఉపనిషత్సు, బ్రహ్మవిద్యాయాం, యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే మొదలైనవి లేవు.
మహాభారతంలో కూడా ఇవి లేవు. ఇవి తరువాత వచ్చినవి.)

46. ఈ రీతిగా చెప్పి యర్జునుండు
శోక సంవిగ్న మానసుండు
అపుడా రణరంగమ్ము నందు
అస్త్రశస్త్రముల నరయ ద్రోసి
మరి కూలెనా రథము నందు

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు మొదటి అధ్యాయము ॥1॥
(ఇందులో ప్రస్తుత గీతలో ఉన్నట్లు
ఉపనిషత్సు, బ్రహ్మవిద్యాయాం, యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే మొదలైనవి లేవు.
మహాభారతంలో కూడా ఇవి లేవు. ఇవి తరువాత వచ్చినవి.)

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ ద్వితీయోఽధ్యాయః ౨ ॥

సంజయ ఉవాచ।

1. తం తథా కృపయాఽఽవిష్టమ శ్రుపూర్ణాకులేక్షణమ్ ।
సీదమానమిదం వాక్య మువాచ మధుసూదనః ॥

శ్రీ భగవానువాచ।

2. కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్ ।
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున ॥

3. **మాక్లైబ్యంగచ్ఛకౌంతేయ** నైతత్త్వయుపపద్యతే ।
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ వరన్తప ॥

అర్జున ఉవాచ।

4. కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన ।
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన ॥

5. గురూనహత్వా హి మహానుభావాన్
శ్రేయస్కరం భైక్ష్యమపీహ లోకే ।
నత్వర్థకామాంస్తు గురూన్నిహత్య
భుంజీయ భోగాగృధిరప్రదిగ్ధాన్ ॥

6. నచైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః ।
యానేవ హత్వా న జిజీవిషామః
స్తే న స్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ॥

7. కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః ।
యచ్ఛ్రేయః స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ ॥

8. న హి ప్రపశ్యామి మమాపనుద్యా
ద్యః శోకమ్రుచ్ఛోషణ మిన్ద్రియాణామ్ ।
అవాప్య భూమావసపత్న మృద్ధం
రాజ్యాం సురాణామపి చాధిపత్యమ్ ॥

సంజయ ఉవాచ।

9. ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరన్తపః ।
న యోత్స్య ఇతి గోవిన్ద ముక్త్వా తూష్ణీం బభూవ హ ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు రెండవ అధ్యాయము 2 ॥

వ. సంజయుండిట్లనియె :-

1. అశ్రుపూర్ణములైన నయనంబుల వాని
కనికరము నిండిన హృదయంబు వాని
దుఃఖంబు నందు **కృంగినట్టి వాని**
నరుని జూచి యిట్లనియె నరిసూదనుండు

వ. శ్రీ భగవానుండిట్లనియె :-

2. ఎందుల నుండి వచ్చె నీ మోహంబు
నీకు నీ యతి విషమ సమయమందు
అనుచితంబు అత్యపకీర్తికరము
అతి దుఃఖరూపంబర్జునా వినుము

3. **క్లైబ్యంబు వలదు కౌంతేయ నిపుడు**
నీకుపపద్యంబు గాదు నీకు నెపుడు
వీడు క్షుద్రము హృదయ దుర్బలత
జాగృతుడవు నీవు నగుము లెమ్ము

వ. అర్జునుండిట్లనియె :-

4. గురువులు మాకుంజాల బెద్దలు
కరుణా సముద్రులు బాంధవులు
కురువృద్ధ, యాచార్య ద్రోణులు
వారల జంపుట యెట్లు జెప్పుమా

5. ఈ మహానుభావులను జంపుట కంటె
నే లోకమున బిక్షాటన జేయుట **మేలు**
కామార్థముల కొరకు గురువుల చంపుటేల ?
రుధిరప్రదిగ్ధ భోగము లేల చూడగన్

6. సంగ్రామమున అజితుల్ విజితుల్
కానున్నారెవరో, ఏది మనకును శ్రేయమో
తెలియన్నేరము, బతుకన్నేరగలేము
ఎవరింజంపిన, **వారున్నారెదుటన్**
వారె ఈ ధార్తరాష్ట్రులు, మన కౌరవుల్

7. కార్పణ్య దోషముచే కాటు పడితి
ధర్మ సందేహము నందు మునిగి యుంటి
శ్రేయమెద్ది నిశ్చయించి దోవ చూపు
శిష్యుడను గురువరా శరణు శరణు

8. మహేంద్రాధిపత్యంబు మరి దొరికినన్
మహి నిశ్శేష శత్రు రాజ్యంబు దొరికినన్
తగ్గబోదు నా దుఃఖమూల యింద్రియ శోషణ
ఎవరు తగ్గించగలరది చూడలేను

వ. సంజయుండిట్లనియె :-

9. హృషీకేశుతో యిట్టులనుచు
గుడాకేశుడు పరంతపుడు
గోవింద నేనిక పొరలేను
అని మౌనంబు దాల్చెనంత

10. తమువాచ హృషీకేశః ప్రహస న్నివ భారత ! ।
సేనయోరుభయోర్మధ్యే **సీదమాన** మిదం వచః ॥

భో.ప.3
భో.ప.4

10. ఉభయ సేనల మధ్యనన్
విషాద వదనుని చూచుచున్
ప్రహాస వదనుడు కృష్ణుడున్ **భో.ప.3**
నయము నిట్లనెన్ భారత **భో.ప.4**

శ్రీ భగవానువాచ।

11. ***త్వం మానుష్యేణోపహృతాంతరాత్మా***
విషాదమోహాభి భవాద్విసంజ్ఞః ।
కృపాగ్రహీతః సమవేక్ష్యబంధూన్
అభిప్రపన్నాన్ముఖమంతకస్య ॥

(ఇటాలిక్స్‌లో వున్నవి బోజపత్రములో కలవి మరియు ప్రస్తుత భగవద్గీతాలో లేని శ్లోకములు.)

వ. శ్రీ భగవానుడిట్లనియె :-

11. ***మానుష్యత్వము వలన అపహృతాంతరాత్మవైనావు నీవు***
విషాదమోహముల వలన నీ గుర్తుమరచినావోయి నీవు
అంతక ముఖమున బాగుగ నిలిచియుండి నట్టి వారి
నీ బాంధవుల సమవేక్షించి కృపాళువైనావు నీవు

12. అశోచ్యా**ననుశోచస్త్వంప్రజ్ఞావాన్నభి** భాషసే ।
గతాసూనగతాసూంశ్చ నానుశోచతి పండితాః ।
*(సంపూర్ణ మూలబోజపత్రములలో ఈ రెండింటికి **(త్వం మానుష్యేణో.., అశోచ్యానన్వ..)** కు 11వ క్రమసంఖ్య ఇవ్వబడినది. కావున భోజపత్రములలో చివరి శ్లోక సంఖ్య 80గా ఇవ్వబడినది, కాని 81గా ఉండాలి. శ్లోకము II-81 చూడండి.)*

12. అశోక్యమందు **శోకంబు జేతు**
పైన ప్రజ్ఞా వాదనంబు చాల జేతు
గతాగత జనుల గూర్చి ఎపుడు
శోకింపరు పండితులైన వారు

13. న త్వేవాహం జాతు నాసం న త్వం **నామీ** జనాధిపాః ।
న చైవం న భవిష్యామ సర్వే **వయమితః** పరమ్ ॥

13. **ఇతః పూర్వము** లేని వారెవరు కాదు వారు
అతః పరమందు యుండని వారు కాదు
ఈ జనాధిపులు **నీవు,** నేనునెప్పుడు యుండు వారు
ఇదియె సత్యము భారత తెలిసి కొమ్ము

14. దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా ।
తథా దేహాన్తరప్రాప్తిర్ధీర స్తత్ర న ముహ్యతి ॥

14. దేహికి దేహంబున నెట్లు కల్గు
బాల్య యవ్వన ప్రౌఢ వృద్ధాప్య మవియ
అట్లె దేహాంతర ప్రాప్తియును కల్గు
మరి వీరలుండరని ధీర శోకమేల

15. మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః ।
ఆగమాపాయినోఽనిత్యాస్తాంస్తితిక్షస్వ భారత ॥

15. శీతోష్ణ సుఖదుఃఖముల రీతిన్
అనిత్యముల్ భార్యముల్ భారత
వచ్చుచు పోవుచు నవి యుండును
శబ్ద స్పర్శాది విషయ సంయోగముల్

16. యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ ।
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే ॥

16. ఇహ లోక విషయములు భాధించవెవ్వాని
సుఖదుఃఖములందు నెవ్వాడు సమవర్తి
అతడు ముక్తికి యర్హుండు పురుషవర్య
పురుషులందు యుత్తమ పురుషుడగుచు

17. నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।
ఉభయోరపి దృష్టోఽన్త స్త్వనయో స్తత్త్వదర్శిభిః ॥

17. సత్యమైన దానికి లేమీలేదు
సత్యము గానిచో యునికి లేదు
సత్యాసత్యముల యంతరార్థంబు
తత్వదర్శులకు సరి గోచరంబు

18. అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ ।
వినాశమవ్యయస్యాస్య న కశ్చి త్కర్తు మర్హతి ॥

18. ఇది యంత వ్యాపించి యుండునేది
యవినాశమది యని తెలిసి కొనము
యట్టిదానికి నాశము చేయగల్గు
వాడెవ్వడు లేడెవ్వడర్హుండు గాడు

19. ఆదావంతేచయన్నాస్తి వర్తమానోఽపితత్తథా ।
వితథైఃసదృషాఃసంతోఽవితథా ఇవ లక్షితాః ॥
(ఈ శ్లోకము శ్రీ గౌడపాదాచార్యుల వారి "మాండుక్యకారిక"లో కలదు.)

19. ఆది అంతముల కూడ యుండదేది
అది వర్తమానమున కూడ యుండనట్లె
అట్టివి లేకున్న గూడ యుండుననిపించుచుండు
అది మిథ్య అర్జున ! అవి ఎప్పుడును వుండవోయి

20. అంతవంత ఇమేదేహా నిత్యస్యోక్తాఃశరీరిణః ।
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత ॥

20. అంతము పొందు దేహంబు నిశ్చయంబు
అనంతముగ నుండు దేహధారి నిశ్చయంబు
నిశ్చయంబుల గూర్చి దుఃఖంబు తగదు తగదు
దుఃఖంబును వీడి యుద్ధము చేయ దగును

21. య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే ॥

21. అది హంత యని యను కొనును యెవడు
అది హతము యని యను కొనును యెవడు
ఇద్దరు వారును తెలియువారు కారు
అది చంపదు మరి చంప బడదు

22. న జాయతే మ్రియతే వా కదాచిత్
నాయం భూత్వా భవితా వా న భూయఃఅజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే ॥

22. అది యెపుడును జన్మించదు మరణించ బోదు
మొదలు యుండక మరల యుండునట్టిదిని కాదు
అజము నిత్యము శాశ్వతము పురాణమ్ము
శరీరము చంపబడిన నది చంపబడదు

23. వేదావినాశినం నిత్యం య ఏన మజ మవ్యయమ్ ।
కథం స పురుషఃపార్థ కం ***హన్యతే హంతి వా కథమ్*** ॥

23. జనన మరణములు లేవటంచు
కన నిత్యము నిజమవ్యయంబంచు
దాని యర్థము సరిగ దెలియు వాడు
చంపునెట్లు మరి చంపబడును యెట్లు

24. వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరో ఽపరాణి ।
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥

24. జీర్ణ వస్త్రముల విడిచి నరుడు
పరములు క్రొత్తవి గ్రహించు రీతి
జీర్ణ శరీరములను వదలి వేసి
వేరు దేహములు పొందు దేహి

25. నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకఃన చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతఃన ॥

25. దానిని శస్త్రములు ఛిందించలేవు
దాని నగ్నిశిఖలు మండి కాల్చలేవు
దాని జలము చేరియు తడుప లేదు
వీచి వాయువు గూడ యెండించ లేదు

26. అచ్ఛేద్యోయమదాహ్యోఽయ మక్లేద్యో ఽశోష్య ఏవ చ ।
నిత్య స్సర్వగత స్థాణు రచలో ఽయం సనాతనఃన ॥

26. ఛేదించ బడదు గాల్చబడదు
తడుప బడదు ఎండించ బడదు
సర్వగతమై స్థాణువై చేరి యుండు
అచలంబు యది అతి సనాతనంబు

27. అవ్యక్తోఽయమచిన్త్యోఽయ మవికార్యో ఽయముచ్యతే ।
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితు మర్హసిన ॥

27. వ్యక్తముగాదది చింతించ నలవి కాదు
వికారములు నది నెంతయు నొందబోదు
విశదీకరముగ వినుము తెలియు నీవు
దుఃఖంబు తగదు నర్హంబు గాదు గాదు

28. అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ ।
తథాపి త్వం మహాబాహో నైవం శోచితు మర్హసిన ॥

28. ఒక వేళ నీవు దానిని యట్లు గాక
నిత్య జాతంబు నిత్య మృతంబనచు
నీ మనసులో నింతయు దలిచితేని
యప్పుడును దుఃఖంబు నర్హంబు కాదు

29. జాతస్య హి **ధ్రువం** మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ ।
తస్మాద పరిహార్యే ఽర్థే న త్వం శోచితు మర్హసి ॥

29. జన్మించినవానికి మరణంబు **ధ్రువము**
మరణించిన వానికి జన్మంబు ధ్రువము
అపుడు నీయపరిహార్యంబు గనుము
దుఃఖంబు జేయ నర్హంబుగాదు వినుము

30. అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ।
అవ్యక్త నిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ॥

30. అవ్యక్తములు భూతములు ఆదియందు
అవి వ్యక్తములు మధ్యన దేహరూపమందు
అవ్యక్తములు దేహము నిధనమైన పిదప
అవసరములు లేదు పరివేదన అట్టి వాని యందు

31. ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనం
భో.ప.4 ఆశ్చర్యవద్వదతి తథైవచాన్యః ।
భో.ప.5 ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి
శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ॥

31. ఆశ్చర్యవదని కొండొకండు జూచుచుండు **భో.ప.4**
ఆశ్చర్యవదని నింకొకడు చెప్పుచుండు **భో.ప.5**
ఆశ్చర్యవదని వేరొకడు వినుచుండు
నిశ్చయంబుగ దానినెవడు దెలియకుండు

32. దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత ।
తస్మాత్సర్వాణి భూతాని **నాత్ర** శోచితుమర్హసి ॥

32. అది దేహి నిత్యమై అవధ్యమై
సర్వ దేహముల వెల్గుచుండు
సర్వభూతముల గురించి నీవుయి
ఇప్పుడు దుఃఖింప నర్హంబు **గాదు**

33. స్వధర్మమపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి ।
ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయో ఽన్యత్ క్షత్రియస్య న విద్యతే ॥

33. స్వధర్మమును పరికించి జూడ
యుద్ధ త్యాగంబు యుక్తంబు గాదు
సుధర్మమైన సంగరంబు కంటె
శ్రేయమ్ము వేరెద్ది క్షాత్రునకు పార్థ

34. యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ ।
సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధ మీదృశమ్ ॥

34. ఉపపన్నమైనది యధృచ్ఛముగ
అపావృతంబైన స్వర్గద్వారంబు
సుఖవంతులైన క్షాత్రునకు గాక
వేరెవరికైన నది దొరుకునా పార్థ

35. అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిశ్యసి ।
తత స్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాప మవాప్స్యసి ॥

35. ఒకవేళ నీవు ధర్మంబు విడిచి
యుద్ధంబు జేయక ఇట్లుందు వేని
స్వధర్మంబు మరి కీర్తియును వీడ
పాపము పొందెదవు పరికింపు పార్థ

36. అకీర్తిం చాపి భూతాని కథయిష్యన్తి తేఽవ్యయామ్ ।
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే ॥

36. చాల కాలమునుండు యపకీర్తి నీది
చెప్పుకొందురు ముందరి ప్రజలు నీ రీతి
మంచి మనుజునికి అపకీర్తి తగదు
మరణంబుతో సమము నపకీర్తి పార్థ

37. భయాద్రణాదుపరతం మంస్యన్తే త్వాం మహారథాః ।
ఏషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ॥

37. నిన్ను ఘనుడనియెడు నీ మహారథులు
రణము నుండి భయపడి పారితివటంచు
తక్కువగా నిను చేసి తల్లడిల్లెదరు
ఈ తక్కువ తనమది తగదోయి పార్థ

38. అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాహితాః ।
నిన్దన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ ॥

38. నీకు భయముందెడి నీ వైరిగణము
దుర్భాషణంబుల దూషించ గలరు
నీ సామర్థ్యమును నిందించ గలరు
దాని కన్న దుఃఖంబు అది యేది పార్థ

39. హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ ।
తస్మా దుత్తిష్ఠ కౌన్తేయ ! యుద్ధాయ కృతనిశ్చయః ॥

39. మరణించి నీవు స్వర్గంబు పొందెదు
జీవించిన నీవు రాజ్యంబు చెందెదు
కృత నిశ్చయుడవు యుద్ధమునకు కమ్ము
పార్థ యుత్తిష్ఠిడవుచు రణమునకు లెమ్ము

40. సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ ।
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాప మవాప్స్యసి ॥

40. సుఖ దుఃఖముల లాభనష్టముల
జయాపజయముల సమముగా చూడు
యుద్ధమునకు నీవు సిద్ధుడవుకమ్ము
రణము జేసిన తగును దోషంబు లేదు

41. ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శ్రుణు ।
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబన్ధం ప్రహాస్యసి ॥

41. ఇంత దనుక తెలిపితిని సాంఖ్యంబు నీకు
ఇంకనిపుడు తెలిపెద బుద్ధి యోగంబు
ఏ బుద్ధి వలననే వీడు కర్మ బంధంబు
పార్థ వినుము వివరించి తెల్పెదను నీకు

42. **నేహాభిక్రమనాశోఽస్తి** ప్రత్యవాయో న విద్యతే ।
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ ॥

42. ***లేదు అభిక్రమ నాశంబు*** యీ యోగమందు
ప్రత్యవాయంబులును లేవు యీ యోగమందు
బుద్ధి యోగ ధర్మమది ఎంత కొంచమైన
మహా భయములనుండి నది కాపాడ గలుగు

43. వ్యవసాయాత్మికా **బుద్ధిరేకేవ** కురునన్దన ।
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ॥

43. నిశ్చయాత్మకంబు ***బుద్ధి యొకటె***
కురునందన యీ యోగంబు నందు
నిశ్చయము లేనట్టి వారి బుద్ధి
వివిధములు పలు తీర్లు యెందు

44. యామిమాం పుష్పితాం వాచం ప్రవదన్త్యవిపశ్చితః ।
వేదవాదపరాః పార్థ నాన్యదస్తీతివాదినః ॥

44. పనికి మాలిన మాటలు పలుకు వారు
ఫలమిచ్చు ***వేదవాదపరులైనవారు***
అవిపశ్చితులు యన్నింట వాదించువారు
అర్జున వారి విధములు వినుము నీవు

45. కామాత్మానః స్వర్గపరా జన్మకర్మ***ఫలప్రవః*** ।
క్రియావిశేష***బహులా*** భోగైశ్వర్య***గతీః*** ప్రతి ॥

45. కామాత్ములు స్వర్గపరులైన వారు
జన్మ కర్మ ***ఫలముల*** కోరువారు
క్రియా విశేషములు ***బహుళములు*** చేయువారు
భోగైశ్వర్య ***గతి***యందుండు వారు

46. భోగైశ్వర్య ప్రసక్తానాం తయా ఽపహృతచేతసామ్ ।
వ్యవసాయాత్మికా బుద్ధి స్సమాధౌ న విధీయతే ॥

46. భోగైశ్వర్యముల యందు ఆశ కలుగు వారు
దాని చేత అపహృతంబైన మనము వారు
నిశ్చయాత్మకంబైన బుద్ధిని సమాధి యందు
కేంద్రీకరించలేరు అవిపశ్చితులు వారు

47. త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ! ।
నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥

47. వేదంబుల్ గొంత త్రైగుణ్య విషయముల గూర్చి చెప్పెన్
త్రిగుణంబులన్ వదలి ద్వందములన్ వీడ వలయున్
నిత్యసత్వస్థుడవు నీవై నరయ వెలయ వలయున్
యోగ క్షేమముల యందు యాసక్తి వదలుచు నర్జునా

48. యావానర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే ।
తావా న్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ॥

48. లోతు బావిలోని నీటి యర్థమెంత
నదిన దేట నీరు నిండి పారుచుండ
వేదంబులలోన గల్గు యర్థ మంత
విదుడు బ్రహ్మజ్ఞాని చెంత యుండ

49. కర్మణ్యేవాధికార స్తే మా ఫలేషు కదాచన ।
మా కర్మఫలహేతుర్భూ ర్మాతే సఙ్గోఽస్త్వకర్మణి ॥

50. యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనంజయ ! ।
సిద్ధ్యసిద్ధ్యోఃసమో భూత్వా సమత్వం యోగఃఉచ్యతే ॥

51. యస్యసర్వేసమారంభాఃనిరాశీర్బంధనాస్త్విహ ।
త్యాగేయస్య హుతం సర్వం సత్యాగీ చ బుద్ధిమాన్ ॥

భో.ప.5

భో.ప.6

52. దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ ।
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాఃఫలహేతవఃఃః

59. దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః ।
వీతరాగభయక్రోధః **స్థిరధీర్ముని**రుచ్యతే ॥

59. దుఃఖము నందు ననుద్విగ్నుడెవడు
సుఖము నందు నుదాసీనుడెవడు
రాగ భయ క్రోధము విడుచునెవడు
అందురతనిని ముని **స్థిర బుద్ధి** యనుచు

60. యస్సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్ ।
నాభినన్దతి న ద్వేష్టి **స్థిరప్రజ్ఞస్తదోచ్యతే ॥**

60. అభిమానము దేనియందును లేని వాని
మంచిచెడులు తనకు కల్గినంతట కూడ
మురిసి పోని వాని మరి క్రుంగకుండు వాని
అందురతనిని **స్థిరప్రజ్ఞుడనుచు**

61. యదా సంహరతే చాయం కూర్మోఽఙ్గానీవ సర్వశః ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య **స్థిరప్రజ్ఞస్తదోచ్యతే ॥**

61. కూర్మంబు యెట్లు దన పగ వారి బారి
తన యంగముల వెనకకు లాగి వేయు
నట్లింద్రియంబుల దానణచువాని
అందురతనిని **స్థిరప్రజ్ఞుడనుచు**

62. విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః ।
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే ॥

62. భోగంబులన్ వదలి యున్నప్పుడున్
విషయవాసనల్ వదలినపుడు
విషయంబుల్ వీడిపోవు దేహికి
పరమంబు కన్పించిననాసనల్ దరికిరావు

63. **యత్తస్యాపి హి** కౌన్తేయ పురుషస్య విపశ్చితః ।
ఇన్ద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభం మనః ॥

63. ప్రమాదకారకంబుల్ ఇంద్రియంబుల్
ప్రయత్నము చేయు మనుజుని కూడ లాగున్
బలాత్కారముగన్ వాని మనమున్
విడువవు వానిన్ వీనిన్ విపశ్చితున్

64. **తాని సంయమ్య మనసా** యుక్త ఆసీత మత్పరః ।
వశే హి యస్యేన్ద్రియాణి **స్థిరప్రజ్ఞః స ఉచ్యతే** ॥

64. **వానిని మనసుతో సంయమించువాని**
తనయదుపునవానినుంచుకొనిన వాని
మరియు నాయందు చిత్తముంచువాని
అందురతనిని స్థిరప్రజ్ఞుడనుచు

65. ధ్యాయతో విషయాన్ పుంసః సఙ్గస్తేషూపజాయతే ।
సఙ్గాత్సంజాయతే కామః కామా త్క్రోధో ఽభిజాయతే ॥

65. మనుజునకు దొలి కల్గున్ మమకారంబు
దా విషయముల గూర్చి చింతించినన్
మమకారము నుండి పుట్టున్ కామంబు
కామంబు వెంటనంటున్ క్రోధంబు

66. క్రోధా ద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః ।
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి ॥

66. క్రోధంబు వలన వచ్చున్ సమ్మోహము
సమ్మోహము చెంతన్ స్మృతి భ్రంశము
స్మృతిభ్రంశమైన చేయున్ బుద్ధి నాశము
బుద్ధి నాశమైన కూలున్ మనుజుండు

67. రాగద్వేష**విముక్తస్తు** విషయానిన్ద్రియైశ్చరన్ ।
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి ॥

67. రాగద్వేష **విముక్తుడైనవాడు**
విషయములు ఇంద్రియముల చరించినను గూడ
ఆత్మ వశమున యవి యుండువాడు
నతడు నిర్మలంబు శాంతి పొందునధిప

68. ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే ।
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి ॥

68. నిర్మలంబు శాంతి పొందిన మనీషికి
సర్వ దుఃఖముల యంతంబు గలుగు
ప్రసన్న చేతసులగు వారలకు నంత
బుద్ధి నిలుచును మతి స్థిరమౌను నధిప

69. నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా ।
న చాభావయతః శాన్తిరశాన్తస్య కుతః సుఖమ్ ॥

70. ఇన్ద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే ।
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివామ్భసి ॥

భో.ప.6

భో.ప.7

71. తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్యః **స్థిరప్రజ్ఞా చ సా స్మృతా** ॥

72. యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ ।
యస్యాం జాగ్రతి భూతాని సా **రాత్రిః** పశ్యతో మునేః ॥

73. అపూర్వమాణమచల ప్రతిష్ఠమ్
సముద్రమాపః ప్రవిశన్తి యద్వత్ ।
తద్వత్కామా యం ప్రవిశన్తి సర్వే
స శాన్తి మాప్నోతి న కామకామీ ॥

74. యస్యామతం తస్యమతం మతంయస్య న వేద సః ।
విజానతామవిజ్ఞాతం విజ్ఞాతమవిజానతామ్ ॥

75. ప్రతిబోధనే తద్బ్రహ్మ విదిత్వా లభ్యతేఽమృతం ।
బ్రహ్మలబ్ధ్యానైవ కించిలబ్ధవ్యమవశిష్యతే ॥

76. బ్రహ్మజ్ఞానం బ్రహ్మలాభ ఏకమేవ ద్విధోతితం ।
జ్ఞాత్వా లబ్ధ్వాథవాహ్యేతత్ శాంతిమాప్నోతి శాశ్వతీం ॥

77. విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాం శ్చరతి నిస్స్పృహః ।
నిర్మమో నిరహంకారః స శాన్తి మధిగచ్ఛతి ॥

78. యదా సర్వే ప్రముచ్యంతే కామా యస్య హృదిస్థితాః ।
స భవత్యమృతోమర్త్యో బ్రహ్మచాత్ర సమశ్నుతే ॥

69. అదుపులేని వానికెపుడు బుద్ధిరాదు
అదుపులేని వానికి భావంబు లేదు
భావంబు లేనిచో మరి శాంతంబు కాదు
శాంతంబు కానిచో మరి సుఖమెట్లు కల్గు

70. అదుపులేని యింద్రియముల వలన
మనము విషయముల వెంట బోవు
ప్రజ్ఞ గూడ యా మనము దోవన బోవు
తెర యోడ నీరు గాలి యోడవాని విధము **భో.ప.6**

భో.ప.7

71. ఎవ్వండు మనము నింద్రియార్థముల నుండి మరల్చు
ఎవ్వండు నింద్రియములన్వాసనల నందుండి నదుపు
ఎవ్వండు నింద్రియములను మనము నరచేతగట్టు
మహాబాహు ! ***స్థిరప్రజ్ఞుడని నతనినంద్రు***

72. సర్వభూతములకు జీకటుల్నెవ్వి
వానిజూడ సంయమి జాగృతుండు
యెందు జాగృతములు భూతములు
నది ముని దాను **రాత్రిగను** చూచు

73. అనేక జలముల పెన్నిధి యచలప్రతిష్ఠమగు పయోధినందు
అన్నియు నదీనదంబులు దాము గలసి రూపుల్వీడు విధంబు
అన్నియు కామంబులు రూపుల్మాసి యణగుచున్ గలియు
ముని ***స్థితప్రజ్ఞుని యందు*** నతండు శాంతుడు కామకామి గాడు

74. ఏనికి తెలియదు వానికది తెలియు చుండు
ఏనికి తెలియును వానికది తెలియ కుండు
దాను విజానతునకవిజ్ఞాతమగుచు నుండు
దానవిజానతునకు విజ్ఞాతమగుచు నుండు

75. ప్రతిబోధన వలన వారు తాము
ఆ బ్రహ్మమును తెలిసి అమృతత్వమందుచుంద్రు
బ్రహ్మము లభించిన వారికపుడు
ఏ కొంచము లభించుటకు మిగులబోదు

76. బ్రహ్మజ్ఞానమ్ము బ్రహ్మలాభమ్ము
ఒకటియే రెండుగ చెప్పబడెను
అది తెలిసిన లభించినను గాని
శాశ్వతమైన శాంతియుండు చుండు

77. విడుచు నెవ్వడు సమస్త కామంబులన్
చరించు నెవ్వడు నిస్పృహ నిర్మమత తోన్
నిరహంకారియై యుండు నెపుడెవ్వండు
యామనుజు డెపడు శాంతి పొందు నధిప

78. ఎపుడు పూర్తిగ వదలిపోవు
హృదయ స్థితమైన కామమ్ములన్ని
అపుడు మర్త్యుడు అమృతత్వమ్ము పొందు
అతడు ఇచ్చోటనె బ్రహ్మమ్ము యగును

79. *యదాసర్వే ప్రభిద్యంతే హృదయస్యేహ గ్రంథయ ।*
సభవత్యమృతోమర్త్యో ఏతావదనుశాసనమ్ ॥

80 *భిద్యతే హృదయ గ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః ।*
క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే ॥

81. ఏషా బ్రాహ్మీస్థితిః పార్థనైనాం ప్రాప్య విముహ్యతి ।
స్థిత్వాఽస్యా మన్తకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి ॥
(సంపూర్ణ బోజపత్రములలో చివరి శ్లోకమునకు 80వ క్ర.స. కలదు. 81గా ఉండాలి. శ్లోకము II-11 చూడండి.)

ఇతి శ్రీ భగవద్గీతాయాం ద్వితీయోఽధ్యాయః ॥2॥

79. **ఎపుడు హృదయమందు యున్న**
ముడులు అన్నియు విచ్చిపోవు
అపుడు మర్త్యుడు అమృతత్వము పొందు
అతడు ఇచ్చోటనె బ్రహ్మమ్ము యగును

80. **హృదయ గ్రంథులు ఛేదించబడును**
సర్వసంశయములు భేదించబడును
కర్మలతనివి క్షీణమ్ము యగును
పరావరముల దృష్టియైన యంత

81. ఇది యంతయు బ్రాహ్మీస్థితి పార్థ
దీనిని పొందినంత విమోహిగాలేడు
యంత కాలంబున గూడ దీనిన్నిలచిన
ముని పొందును బ్రహ్మ నిర్వాణమున్

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు రెండవ అధ్యాయము ॥ 2 ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ తృతీయోఽధ్యాయః 3 ॥

అర్జున ఉవాచ।

1. జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన ।
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ ॥

2. వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే ।
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్ ॥

శ్రీ భగవానువాచ।

3. లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥

4. న కర్మణా మనారమ్భా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే ।
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి ॥

5. న హి కశ్చిక్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ ।
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః ॥

6. కర్మేన్ద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్ ।
ఇన్ద్రియార్థా న్విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే ॥

7. యస్త్విన్ద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున ।
కర్మేన్ద్రియైః కర్మయోగమసక్తస్స విశిష్యతే ॥

8. నియతం కురు కర్మత్వం కర్మ జ్యాయో హ్యకర్మణః ।
శరీరయాత్రాపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః ॥

9. యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబన్ధనః ।
తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసఙ్గస్సమాచర ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు మూడవ అధ్యాయము 3 ॥

వ. అర్జునుండిట్లనియె :

1. బుద్ధియోగంబు గొప్పది కర్మముల కన్న
అన్న యభిమతము జనార్దన నీకు యున్న
నన్నేల యిపుడు ఈ ఘోర కర్మంబునందు
నియోజించెదవు కేశవ నీవు దెలుపు

2. అటుగాని యిటు గాని పెక్కింటి మాటల
ఎటు గాక బుద్ధి కటవటంబగును
ఎటువంటి బాట నటు సూటిగానుండు
నీటుగా దెల్పు మొక బాట నొకటె మాట

వ. శ్రీ భగవానుండిట్లనియె :

3. నిష్ఠలు రెండని జెప్పితిని నేను
మనుజుల కొరకు చాల ముందు
సాంఖ్యులకు సరి జ్ఞాన యోగంబు
యోగులకు మరి కర్మ యోగంబు

4. పురుషుండు కర్మలు జేయకున్న
నైష్కర్మస్థితిని బొందడన్న
సన్న్యసంబు జేసి యూరకున్న
సిద్ధి బొందగ లేడు కాడు మిన్న

5. లేరు ఒక్క క్షణమందు గూడ
కర్మజేయని వారెవరు కూడ
ప్రకృతిజంబగు గుణము వల్ల
సర్వులు చేతురస్వతంత్రులగుచు

6. ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి
నింద్రియార్థముల స్మరియించుచుండు
దన మనమున దాననుభవించినట్లె
నతని నవివేకి మ్రుచ్చు మిథ్యాచారి యండ్రు

7. ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి
యంద్రియార్థముల విస్మరించు చుండు
పనుల మనమున నాసక్తి లేకయే చేయుచుండు
నతని వివేకి మాన్యుండు కర్మయోగి యండ్రు

8. నియతమైన కర్మంబునీవు చేయు
శ్రేయంబు నకర్మంబు కన్నజేయ కర్మ
పయనంబు శరీరముది సిద్ధించదయ్య
నయమైన కర్మము నీవు చేయకున్న

9. యజ్ఞార్థమైన సుకర్మంబుకన్న
ప్రజలు కర్మబంధులన్యంబుజేత
యజ్ఞార్థ కర్మంబు కౌంతేయ నీవు
సంగంబు వదిలి సమాచరించు

10. సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వమేషవోఽస్త్విష్టకామధుక్ ॥

10. ప్రజల తోడ యజ్ఞంబు సృష్టిజేసి
ప్రజాపతి జెప్పె పూర్వంబు నందు
నిజము వీనిజేత మీరు వృద్ధిపొంద
నిజ యిష్టముల మీవవి దీర్చుగాక

11. దేవాన్భావయతానేన తే దేవా భావయన్తు వః ।
పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ ॥

11. వీనిచేత దివ్యులను మీరు భావించి యుండ
దివ్యులును మీరల సంభావించుదురు గాక
పరస్పరమైన యట్టి సంభావనమ్ము వలన
పరమమైన శ్రేయము మీకు చెందు గాక

12. ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః ।
తైర్దత్తా న ప్రదాయైభ్యో యో భుఙ్క్తేస్తేన స్తేన ఏవః ॥

12. యజ్ఞసంభావితులైన వారలపుడు
ఇష్ట భోగములను మీకిచ్చినపుడు
వాటిని వారలకు నివ్వక నంతయును
దాననుభవించిన యతడు చూడ దొంగ

13. యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః ।
భుఞ్జతే తే త్వఘం పాపా యే పచన్త్యాత్మకారణాత్ ॥

13. వారల భాగంబు మరి వారల కిచ్చుచున్
మిగిలినవి తాము గ్రహించు వారలన్వీడిచి
పాపంబులు తగులున్ స్వార్థులకు
నెవ్వరు సర్వము తామె గ్రహింతు రంతయున్

14. అన్నాద్భవన్తి భూతాని పర్జన్యా దన్నసంభవః ।
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥

14. అక్షర సముద్భవంబు బ్రహ్మంబు
బ్రహ్మంబు నందుద్భవించు కర్మంబు
కర్మమున సముద్భవంబు యజ్ఞంబు
యజ్ఞమున నుద్భవించు పర్జన్యము

15. కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్ ।
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ॥

15. పర్జన్యమున సంభవించు నన్నములు
అన్నముల నుండి భవించు భూతములు
కావున సర్వావృతంబైన బ్రహ్మంబు
నిత్యంబు యజ్ఞంబున ప్రతిష్ఠంబు

16. ఏవం ప్రవర్తితం చక్రంనానువర్తయతీహ యః ।
అఘాయురిన్ద్రియారామో మోఘం పార్థ స జీవతి ॥

16. ఇట్లు ప్రవర్తించు చక్రమును
ఎవ్వండు దానను వర్తించకుండు
వాడు యఘుడు ఇంద్రియారాముండు
పార్థ పనికి రాక బ్రతుకు వాడు

17. యస్త్వాత్మరతిరేవ స్యాదాత్మతృప్తశ్చ మానవః ।
ఆత్మన్యేవ చ సన్తుష్టస్తస్య కార్యంన విద్యతే ॥

17. ఎవ్వండు దన యాత్మయందె రమించు
ఎవ్వండు యాత్మ యందునె తృప్తి చెందు
ఎవ్వండు యాత్మ యందు సంతుష్టి పొందు
అవ్వానికి చేయ దగిన దేమియును లేదు

18. నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన ।
న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః ॥

18. అతనికి జేసిన నర్థంబు లేదు
చేయకపోయిన నష్టంబు గాదు
అతనికి సర్వభూతముల యందు
అర్థంబునకై నాశ్రయించుటయు లేదు

19. తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర ।
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః ॥

19. అంత నసక్తుడవై నీవు జేయు
సరియైన కర్మంబు చక్కంగ చేయు
అంతయు నసక్తుడై చేయువారు
పరమంబు దప్పక పొందు వారు

20. కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః ।
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి ॥

20. జనకాదులు దాము పొంద లేదు
సంసిద్ధి యుక్త కర్మలననుసరించి
లోక సంగ్రహార్థంబు నైన నీవు
యోచించ కర్మ యుక్తంబు నీకు

21. యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః ।
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే ॥

21. ఎట్లు చరించుచుండు శ్రేష్ఠుండు
అట్లు చరించుచుండ్రు జనులు
ఎట్టి ప్రమాణమతడి దౌను
అట్లు లోకులను వర్తించుచుండ్రు

22. నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన ।
నానవాప్త మవాప్తవ్యం **ప్రవర్తే_థ** చ కర్మణి ॥

22. నాకున్ పార్థ కర్తవ్యమనునది ఏమియున్
మూడు లోకములన్ వెదికినన్ లేదు గద
పొందనిది పొందవలసినది నేదియున్ లేదు
అయినను కర్మల నే **ప్రవర్తిల్లుచుందు**

23. యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతన్ద్రితః ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ॥

23. నేను అతంద్రితుడనై నెపుడు కర్మలు చేయనేని
నేను స్వంతముగ సుకర్మలు, చేసిచూపనేని
అనువర్తింతురు మనుజులు నట్టి వాని జూసి
ఘనుడు జేసినట్లు మేము జేతుమనుచు పార్థ

24(24) ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మచేదహమ్ ।
సంకరస్య చ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః ॥

24. నేను కర్మలచేయకుందునేని
జనులు హీనులైపోదురపుడు
హీనతకునంత కర్తనగుదునేను
మనుజుల పాడుకు మూలమగుదు

25(25) సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వన్తి భారత ।
కుర్యాద్విద్వాం స్తథా_సక్తశ్చికీర్షుర్లోకసఙ్గ్రహమ్ ॥

25. అవిద్వాంసులు నాసక్తులై చేతురు కర్మలెట్లు
అవివేకులై లోక సంగ్రహంబు లోటు పడగ
సువిద్వాంసులు నసక్తులై చేతురు కర్మలట్లు
సువివేకులై లోక సంగ్రహంబు నెరవేర్చుకొరకు

26. న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసఙ్గినామ్ ।
జోషయేత్సర్వ కర్మాణి విద్వాన్యుక్తః సమాచరన్ ॥

26. విద్వానుడు బుద్ధి చలనంబు కలిగించ రాదు
అజ్ఞానులకు కర్మసంగులకు తెలియనపుడు
యుక్తమైన సుకర్మ తాను సరి చేసిచూప
నయమైన విధము వారు తిరిగి చేతురపుడు

27. ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః ।
అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే ॥

27. ప్రకృతిజంబగు గుణము లెపుడు
సర్వ కార్యంబులను చేయుచుండ
అహంకారి విమూఢుడవివేకి వాడు
తానె తగ చేయుచున్నట్లు తలచువాడు

28. తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః ।
గుణా **గుణార్థే** వర్తన్త ఇతి మత్వా న సజ్జతే ॥

28. వినుము మహాబాహు తత్వవేత్త యతడు
గుణముల కర్మల సరిగ విభజించుచుండు
గుణములు **గుణముల కొరకు** వర్తిల్లుననుచు
మనమున దెలిసి మమత్వమును వీడు

29. ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు ।
తానకృత్స్నవిదో మన్దాన్కృత్స్నవిన్న విచాలయేత్ ॥

29. కృతకృత్యుడగు వాడు చలియింప రాదు
కృతకృత్యులు గాని మంద మతులైన వారి
ప్రకృతి గుణములచే సమ్మూఢులైన వారి
గుణ కర్మములందు నాసక్తులగు వారె నెపుడు

30. మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మ చేతసా ।
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ॥

30. ఆధ్యాత్మమగు నీ మనము తోడ
సర్వకర్మలు నా యందు సన్యసించి
నిరాశివై నిర్మమమత్వంబు తోడ
జ్వరము వీడుము యుద్ధంబు నాడు

భో.ప.8

భో.ప.9

31. యే మే మతమిదం నిత్యం**మనువర్తంతి** మానవాః ।
శ్రద్ధావన్తోఽనసూయన్తో ముచ్యన్తే **సర్వకిల్బిషైః** ॥

31. ఏ మనుజుండు మతములిట్టి నావి
నిత్యము సరిగ **ననువర్తిల్లు** చుండు
శ్రద్ధావంతుడై ననసూయా వంతుడగుచు
యతడు **సర్వకిల్బిషముల నుండి** ముక్తిచెందు

భో.ప.8

భో.ప.9

32. యే త్వేతదభ్యసూయన్తో నానుతిష్ఠన్తి మే మతమ్ ।
సర్వజ్ఞానవిమూఢాత్మాన్‌వినష్టాన్ **విద్ధియచేతసః** ॥

32. ఏ మనుజుండు మతము లిట్టి వాని
నసూయతో తాననుసరించకుండు
సర్వ జ్ఞాన విమూఢుడై నవివేకుడగుచు
యతడు నష్టపడు ***యచేతసుండగుచు***

33. సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి ।
ప్రకృతిం యాన్తి భూతాని నిగ్రహః కిం కరిష్యతి ॥

33. ప్రకృతి సదృశంబుగనె దాను
నడచు జ్ఞానవంతుడైన గూడ
ప్రకృతి వెంటనే భూతంబులు
నిగ్రహమేమి చేయు నపుడు

34. ఇన్ద్రియస్యేన్ద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ ।
తయోర్న వశమాగచ్ఛేత్తౌ హ్యస్య పరిపన్థినౌ ॥

34. ఇంద్రియ యింద్రియార్థముల యందు
రాగద్వేషములు స్థిరమంది యుండు
వానివశమును నెవరు చెందవలదు
రాగద్వేషములు బల రిపులు ప్రజల

35. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయః **పరధర్మోదయాదపి** ॥

35. స్వధర్మమే శ్రేయమది విగుణమైయున్న
పరిపాటించి యున్న పర ధర్మమ్ముకన్న
స్వధర్మమున నిధనమ్ము శ్రేయమ్ము
పర ధర్మమున పెంపుయైన కూడ

అర్జున ఉవాచ।

వ. అర్జునుండిట్లనియె :

36. అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః ।
అనిచ్ఛన్నపి బలాదివ్రక్ష్యేవ నియోజితః ॥

36. అంత దేనిచే ప్రయుక్తుడగుచు నపుడు
మనుజుండు పాపమును జేయుచుండు
బలాక్రమణ వలననె నియోజించబడుచు
దాను ఇచ్చించకుండగనె వార్ష్ణేయనతడు

37 భవత్యేష కథం కృష్ణ కథం చైవ వివర్ధతే ।
కిమాత్మా కః కిమాచారస్తన్మమాచక్ష్వ పృచ్ఛతః ॥

37. కృష్ణ ! అది ఎట్లు కలుగుచుండు
మరియెట్లు వివర్ధిల్లుచుండు
దాని మూలమేది మరి అదియునేది
అది చరించునెట్లు చెప్పుమిపుడు

శ్రీ భగవానువాచ।

వ. శ్రీ భగవానుండిట్లనియె.

38. ***ఏష సూక్ష్మః పరః శత్రుః దేహినామిన్ద్రియైః సహ ।***
సుఖతన్త్ర ఇవాసీనో మోహయన్ పార్థ తిష్ఠతి ॥

38. ***ఇది సూక్ష్మమ్ము పరమశత్రు***
దేహుల ఇంద్రియముల గూడి
సుఖతంత్రమైనట్లాసీన మగుచు నుండి
పార్థ ! మోహింప చేయుచుండు

39. ***కామక్రోధమయో ఘోరః స్తంభదర్ప సముద్భవః ।***
అహంకారోఽభిమానాత్మాదుస్తరః పాప కర్మభి ॥

39. ***కామక్రోధమయము ఘోరమ్ము***
దంబదర్ప సముద్భవ కారకమ్ము
అహంకారము అభిమానాత్మ
పాపకర్ములు దానిని దాటలేరు

40. *హర్షమస్య నివర్తేష శోకమస్యదదాతిచ ।*
భయంచాస్య కరోత్యేష మోహయస్తు ముహుర్ముహుః ॥

40. *మనుజుల హర్షంబు హరింపచేయు*
బాగుగ శోకింప చేయుచుండు
భయమును కల్గించు చుండు
మరల మరల మోహింపచేయు

41. *స ఏష కలుషః క్షుద్రశ్ఛిద్రప్రేక్షీ ధనంజయ ।*
రజః ప్రవృత్తో మోహాత్మా మనుష్యాణాముపద్రవః ॥

41. *ధనంజయ ! కాలుష్యమదియ*
క్షుద్రము ఛిద్రముల వెదకుచుండు
రజస ప్రవృత్తి మోహాత్మ యదియ
మనుజులకు యుపద్రవ కారకమ్ము

42. కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః ।
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్ ॥

42. కామంబు మరి నదియె క్రోధంబు
రజో గుణమున కది యాట పట్టు
తృప్తిలేని తిండిపోతు పాపకారి
కామంబు మనిషికి పరమవైరి

43. ధూమేనావ్రియతే వహ్నిర్యథాఽఽదర్శో మలేన చ ।
యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్ ॥

43. ధూమంబు దానది గప్పువహ్ని
మలినంబు గప్పు దర్పణంబు
మాయ పూర్తిగ గప్పు శిశువు
కామంబు గప్పు మనిషి బుద్ధి

44. ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా ।
కామరూపేణ కౌన్తేయ *దుష్పూరణానలేన చ* ॥

44. జ్ఞానమునది ఆవరించుచుండు
జ్ఞానమునకు నిత్యవైరియగుచు
కౌన్తేయ ! కామరూపమున నుండు
ఆర్పబడని అగ్నినదియ

45. ఇన్ద్రియాణి మనోబుద్ధిరస్యాధిష్ఠానముచ్యతే ।
ఏతైర్విమోహమత్యేష జ్ఞానమావృత్య దేహినామ్ ॥

45 ఇంద్రియములు మనము బుద్ధి
కామమునకు తగుస్థలము చూడ
తాను జేరు స్థలముల తిప్పికొట్టి
నది జ్ఞానమును కప్పి మోహపెట్టు

46. *ఇన్ద్రియేభ్యః పరం చేతః చేతసః సత్త్వముత్తమం ।*
సత్త్వాదధ మహానాత్మా మహతోఽవ్యయముత్తమం ॥

46. *ఇంద్రియముల కన్న చేతస్సు పరము*
చేతస్సు కన్న సత్వముత్తమమ్ము
సత్వము కన్న మహానాత్మ పరము
మహత్తు కన్న అవ్యక్తముత్తమమ్ము

47. *అవ్యక్తాత్తు పరంబ్రహ్మ వ్యాపకంచాప్యలింగకం ।*
యద్ జ్ఞాత్వా ముచ్యతే జీవో హ్యమృతత్వం చ గచ్ఛతి ॥

47. *అవ్యక్తము కన్న పరము బ్రహ్మ*
సర్వవ్యాపి గుర్తులేమి కూడ లేవు
దానిని తెలిసిన ముక్తి కలుగు
అమృతత్వమ్ము కూడ యగును

భో.ప. 9

భో.ప.10

48. తస్మాత్త్వమిన్ద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ ।
పాప్మానం *ప్రజహిహ్యేనం* జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥

48. కావున భరత శ్రేష్ఠ నీవు నెపుడు
ఇంద్రియముల నియమంబు బెట్టి
జ్ఞానవిజ్ఞాన నాశంబు జేయు నట్టి
పాపి కామమును పూర్తిగ హతము చేయు

49. *ఇన్ద్రియాణాం పృథగ్భావ ముదయాస్తమయౌ చ యౌ ।*
పృథగుత్పద్యమానానాం జ్ఞాత్వా ధీరో న శోచతి ॥

49. *ఇంద్రియముల కన్న వేరైన కామక్రోధముల*
వాటి రాకపోకల గూడ బాగుగ తెలియుచుండి
వాటి ఉత్పత్తి స్థానమైన అహంకారమ్ము తెలిసి
ధీరుడైనవాడు ఎపుడును శోకించబోడు

భో.ప. 9

భో.ప.10

50. ఇన్ద్రియాణి పరాణ్యాహు రిన్ద్రియేభ్యః పరం మనః ।
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః ॥

51. ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా ।
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం తృతీయోఽధ్యాయః ॥3॥

50 ఇంద్రియములు చూడ నెంత జాల ఘనము
ఇంద్రియముల కంటె మనము నెంతొ ఘనము
పొందుగను మనము కన్నను బుద్ధి ఇంక ఘనము
బుద్ధి కన్న నేది ఘనము నది పరమంబు వినుము

51. బుద్ధి కన్న పరమైన దానిని నీవు తెలిసి
ఆత్మ బుద్ధుల చేత మనము నరికట్టి యుంచి
కామరూపంబున నున్న కష్ట సాధ్యమైన
మహాశత్రుని మసి చేయు మహా బాహు

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు మూడవ అధ్యాయము ॥ 3 ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ చతుర్థోఽధ్యాయః 3 ॥

శ్రీ భగవానువాచ।

1. **ఏవం** వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ ।
వివస్వాన్ మవనే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥

2. ఏవం**పరంపరాఽఖ్యాత**మిమం రాజర్షయో విదుః ।
స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప ॥

3. స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః ।
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥

అర్జున ఉవాచ।

4. అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః ।
కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥

శ్రీ భగవానువాచ।

5. బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥

6. అజోఽపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరో ఽపి సన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥

7. యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత ! ।
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥

8. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

9. జన్మ కర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః ।
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు నాలుగవ అధ్యాయము 4 ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :

1. అవ్యయంబైనట్టయీ యోగంబు నేను
వివస్వతునికి ప్రోక్తంబు జేసి యుంటి
వివస్వతుడు దాను మనుపుకు బోధజేసె
వైవస్వతుండునంత నిక్ష్వాకునకు జెప్పె

2. ఈ విధముగ ***పరంపరగ చెప్పబడిన*** దీని
యీ యోగంబును రాజర్షులు దెలిసి కొనిరి
కాల ప్రవాహమందు కలిసినందువల్ల
యీ యోగమిపుడు పరంతప యంత కానబడదు

3. ఆ యోగంబునే నేను నీకు నిపుడు
నాదు భక్తుడవు సఖుడవు నీవు గాన
పురాతనము జాల రహస్యంబునైన
ఉత్తమంబైన దానిని చెప్పియుంటి

వ. అర్జునుండిట్లనియె :

4. ఎన్నడో పూర్వమాదిన బుట్టె వివస్వతుండు
నిన్న మొన్ననె పుట్టితివి గద నీవు వాసుదేవ
నిన్ను నతడు గలిసెనెపుడు నెట్లు జెప్పితివి నీవు
విన్నపంబిది నాది వివరించు విశదీకరించు

వ. శ్రీ భగవానుండిట్లనియె :

5. ఒకటి గాదు జన్మలు జరిగె చాల
నాకు నీకును నర్జున నే దాచుటేల
నీకు దెలియదు నెంత వాటి జాడ
నాకు దెలియును నంత నిజముజూడ

6. అజుడ నేనైన నవ్యయాత్ముడనైన గూడ
అన్ని భూతములకు నీశ్వరుండనైన గూడ
అధిష్ఠించుచు స్వంత ప్రకృతిని నేను
ఆత్మ మాయతో సంభవించు చుండు

7. ఎపుడెపుడు ధర్మమునకు కల్గుహాని
ఎపుడైన నధర్మము దల యెత్తెనేని
అపుడు నన్ను నేను సృజియించు కొనుచు
కాపాడి సలిపెద క్లిష్ట సమయమందు

8. పరిత్రాణంబు సాధువులకు నంద జేయ
మరి వినాశంబు దుష్కృతులకు పొందజేయు
ధర్మ సంస్థాపనంబు సరిచేయు కొరకు
యేరి సంభవింతు యుగ యుగమునందు

9. జన్మంబు కర్మంబు దివ్యంబు నాది
దాని దెలిసిన మనిషి ధన్యుడతడు
దన దేహంబు నర్జున వదలు నపుడు
పునర్జన్మంబు లేకుండ నన్ను పొందు

10. వీతరాగభయక్రోధా మన్మయా **మద్వ్యపాశ్రయా** ।
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః ॥

10. వీడి రాగ భయము క్రోధంబులెవరు
మనము నాయందుంచి **నా ఆశ్రయమందు వారు**
జ్ఞాన తపస్సులు పవిత్రులైన వారు
ఎందరో మహాత్ములు నన్ను పొందినారు

11. యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజామ్యహమ్ ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ ! సర్వశః ॥

11. ఏరెట్లు నన్ను ఆశ్రయంబు జేయు వారు
వారికి నట్లె నేననుగ్రహంబు జేయుచుందు
సరిగ నా మార్గమున నరులు నడుచు చుండ
సర్వ విధముల పార్థ వారి నే పాలించుచుందు

12. కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః ।
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా ॥

12. కర్మసిద్ధిని దాము కాంక్షించువారు
చేరి ఇహ దేవతల పూజించుచుండ్రు
సరిగ నా మార్గమున నరులు నడుచు చుండ
కర్మ ఫలములు వడిగ దొరుకుచుండు

13. చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ **విభాగతః** ।
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్ ॥

13. వినుచతుర్విధములని చెప్పి యుంటి
గుణ కర్మముల **విభాగమ్ము తోడ**
వానిని చేసి యున్నది మరి నేననయిన
కనుము నేను కర్తను గాను నవ్యయుండ

14. న మాం కర్మాణి లిమ్పన్తి న మే **కామః ఫలేష్వపి** ।
ఇతి మాం యోఽభిజానాతి కర్మభి ర్న స బధ్యతే ॥

14. నాకు నెపుడు కర్మలంట లేదు
స్పృహలేదు **కామ ఫలము లందు**
యట్లు నాగూర్చి అభిజాను డెవడు
కర్మాభిబంధుండు గాక యుండు

15. ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపిముముక్షుభిః ।
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరంకృతమ్ ॥

15. అవునిట్లు దెలిసి కర్మలు జేయ బడియె
పూర్వులు మరియు ముముక్షువుల చేత
నీవు గూడ జేయుము కర్మవారి వలెనె
పూర్వ తరమైనది కర్మ నిష్కామకర్మ

16. కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః ।
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥

16. కర్మాకర్మంబు లెట్టివనుచు చాల
మోహమందిరి దాము కవులు గూడ
దెలిసిన దేనిని దెగును నశుభజాల
ప్రవచించెద నేను నీకు నా కర్మజాడ

భో.ప. 10

భో.ప.11

17. **కర్మణోఽపి హి** బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః ।
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥

17. దెలియ దగును **కర్మమ్ము సరిగ**
దెలియదగు వికర్మమ్ము చూడ
దెలియదగు నకర్మము గూడ
దెలియ కర్మగతులు గహనము

18. కర్మణ్యకర్మ యః **పశ్యత్యకర్మణి** చ కర్మ యః ।
స బుద్ధిమాన్ మనుష్యేషు స **చోక్తః** కృత్స్నకర్మకృత్ ॥

18. కర్మము నందు **నకర్మము** గాను నెవడు
చూచు నకర్మమ్ము నందు కర్మమ్ము నెవడు
నరుడతడు యుక్తుడు బుద్ధి మానుడగును
అతడు కృతకృత్యు**డనగబడును**

19. యస్య సర్వే సమారమ్భాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం తమాహుః పణ్డితం బుధాః ॥

19. ఎవని సమారంభములు యన్ని
సర్వ కామ సంకల్ప వర్జితంబు
ఎవని కర్మలు జ్ఞానాగ్ని దగ్ధమగును
యావాని పండితుండండ్రు బుధులు

భో.ప. 10

భో.ప.11

20. త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః ॥

20. కర్మ ఫలసంగమును వీడు వాడు
నిరాశ్రయుడు నిత్య తృప్తి యుతుడు
కర్మల నభిప్రవృత్తి వాడైన గూడ
ఆరయ వానిని జేయనట్లె జూడ

21. నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

21. నిరాశియైన యత చిత్తాత్ముడు
సర్వ పరిగ్రహముల వీడు వాడు
శరీరముత్తి కర్మ సాధనమ్మనుచు
సర్వ కిల్బిషము దూరమైన వాడు

22. యదృచ్ఛాలాభసన్తుష్టో ద్వన్ద్వాతీతో విమత్సరః ।
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ॥

22. యదృచ్ఛమగు లభ్యముల యందు
సంతుష్టి చెంది మరి యుండు వాడు
ద్వందములకు దానతీతుడైన వాడు
విమత్సరత యెంతయులేనివాడు
సిద్ధియైన మరి నసిద్ధియైన యపుడు
సమముగ సరి ప్రవర్తించు వాడు
యతడు కర్మలు దా జేయునపుడు
ఎంతయు నిబంధించ బడనివాడు

23. గత సఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।
యజ్ఞాయారభతః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥

23. ముక్తుడతడు గత సంగముల వాడు
జ్ఞానావస్థిత చేతసుడు వాడు
యజ్ఞములనారభించినను గూడ
వాడు కర్మలు పూర్తి లీనమైన వాడు

24. అహమన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనం ।
బ్రహ్మవిద్ గ్రసతిగ్రాసాన్సర్వం బ్రహ్మాత్మనైవ హి ॥

24 నేను అన్నమును ఎపుడును అన్నాదుండ నేను
అనునది నదియే బ్రహ్మ వేదనమ్ము
బ్రహ్మవిదుడు బ్రహ్మాత్మ బుద్ధి చేత
గ్రసించు గ్రాసములు అన్ని కూడ

25. బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥

25. అర్పణము బ్రహ్మంబు నర్పితంబు నరయ బ్రహ్మ
యర్పణాగ్ని బ్రహ్మంబు నర్పణాహుతము బ్రహ్మ
కర్మలన్ని బ్రహ్మమ్ము యనుచు బ్రహ్మార్పణము చేయ
మరి పొందెడిది బ్రహ్మము సర్వము బ్రహ్మ మయము

26. దైవమేవాపరే యజ్ఞం యోగినః ***సముపాసతే ।***
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి ॥

26. అరయ దైవపరంబైన యజ్ఞములను
సముపాసింతురు కొందరు యోగి వరులు
సరిగ బ్రహ్మాగ్ని యందు జీవంబులను
చేర్చి హోమంబు చేతురు నింక వేరు వారు

27. శ్రోత్రాదీనీన్ద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।
శబ్దాదీన్విషయానన్య ఇన్ద్రియాగ్నిషు జుహ్వతి ॥

27. అన్యులు దమ శ్రోత్రాది పంచేంద్రియములను
అగ్ని సంయమమందు హోమము జేయువారు
అన్యులింకొందరు శబ్దాది విషయములకు
అగ్ని యింద్రియముల హోమము జేయువారు

28. సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥

28. వేరు కొందరు దమ ప్రాణ కర్మంబులన్ని
సర్వేంద్రియముల యొక్క కర్మంబులన్ని
సరి జ్ఞాన దీప్తమైన నాత్మ సంయమ నామ
వరయోగాగ్ని యందు హోమము చేయ వారు

29. ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాఽపరే ।
స్వాధ్యాయ జ్ఞానయజ్ఞా శ్చ యతయః సంశితవ్రతాః ॥

29. ద్రవ్య యజ్ఞంబు దపోయజ్ఞంబు వారు
నా యోగమే యజ్ఞంబుగ దలచు వారు
స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞంబు జేయు వారు
ప్రయత్నించు సంశిత వ్రతులైన వారు

30. ***అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాఽపరే ।***
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః
అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి ॥

30. ***ప్రాణాయామ పరాయణులు మరి కొంత మంది***
ప్రాణంబులందు హోమంబు అపానంబులన్ని
ప్రాణంబుల హోమంబు మరి అపానంబులందు
ప్రాణాపాన గతుల నిరోధించి జేయువారు
మరి నియతాహరులు నింకను విను కొంత మంది
సరి ప్రాణంబుల ప్రాణంబు హోమము జేయు వారు

31. ***సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః ।***
యజ్ఞశిష్టామృతభుజో యాన్తి బ్రహ్మ సనాతనమ్ ।
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ ॥

31. ***వీరలందరు యజ్ఞములను దామవి జేయు వారు***
వారు యజ్ఞములచే కల్మషము క్షిపితమైన వారు
యజ్ఞంబుల మిగిలినవి భుజించు వారు
సనాతనమగు బ్రహ్మము పొందు వారు
యజ్ఞంబొకటి జేయని వారికి హోమంబు లేదు
విను కురుసత్తమ వారికెచట నేమి గలదు

32. ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే ।
కర్మజాన్ విద్ధి తాన్ సర్వానేవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥

32. ఈ విధములను యజ్ఞము
ఆ వేదముల వివరము
అవు కర్మజాతము యజ్ఞము
నీవు కని పొందు మోక్షము

33. శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరన్తప ।
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥
భో.ప.11
భో.ప.12

33. ద్రవ్యము వలన నగు యజ్ఞముల కన్న
శ్రేయమది పరంతప జ్ఞాన యజ్ఞంబు **భో.ప.11**
చేయు కర్మమంత పార్థ యఖిలంబు నగుచు **భో.ప.12**
శ్రేయ జ్ఞానమందు పరి సమాప్తి చెందు

34. తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।
ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః ॥

34. జ్ఞానులైన వారి తత్వదర్శినుల
కని పాదములనంటి పరి పశ్న జేయ
విను సేవించి నీవు వేడు కొని యుండ
జ్ఞానంబు నీకు బోధింతు రపుడు

35. యజ్ఞాత్వా న పునర్మోహమేవం యాస్యసి పాణ్డవ ! ।
యేన ***భూతాన్యశేషాణి*** ద్రక్ష్యస్యాత్మన్యథో మయి ॥

35. ఇట్టి జ్ఞానంబులన్ నీవు దెలిసి పాండవ
యట్టి మోహంబున్ మరల బొందగ బోవు
యెట్టి దాని వలనన్ ***భూతములనశేషముగ*** సరిగ
గట్టిగ నీ నా యందు జూతు దాని దెలియు

36. అపి చేదసి ***పాపిభ్యః*** సర్వేభ్యః పాపకృత్తమః ।
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి ॥

36. ఒకవేల ***పాపులందరి*** కన్న గూడ నీవు
మీరి పాపకార్యములు జేసితేన
సరిగ సర్వ పాపంబులన్ని
చేరి జ్ఞాన ప్లవము చే దాటు దీవు

37. యథైధాంసి సమిద్ధోగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున ।
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా ॥

37. యెర్రగ మండెడు యగ్ని యెపుడు
కర్రలను బూడిదగ గాల్చివేయు
నిర్మలమైన జ్ఞానాగ్ని చిరము
కర్మల సర్వంబు భస్మంబు జేయు

38. న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విన్దతి ॥

39. శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేన్ద్రియః ।
జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తి మచిరే ణాధిగచ్ఛతి ॥

40. అజ్ఞ శ్చాశ్రద్ధధాన శ్చ సంశయాత్మా వినశ్యతి ।
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥

41(41) యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ।
ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ ॥

42. యథారవిః సర్వరసాన్ ప్రభుంక్తే
హుతాశనశ్చాపి హి సర్వభక్షః ।
తథైవ యోగీ విషయాన్ ప్రభుంక్తే
న లిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః ॥

43. తస్మాదజ్ఞానసమ్భూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః ।
ఛిత్త్వైవం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం చతుర్థోఽధ్యాయః ॥4॥

38. జ్ఞానంబునకు సదృశంబుల యందు లేదు
జ్ఞానంబు పవిత్రంబు దాని సరి యేది లేదు
మనుజుండు దా యోగ సంసిద్ధుడైన యంత
దన యందె జ్ఞానంబు జరుగు కాలమున బొందు

39. శ్రద్ధా వంతులకున్ లభించున్ జ్ఞానంబు
తత్పరులకున్ సంయతేంద్రియులకున్
అంత లభించ జ్ఞానంబు తత్పరమంబైన
శాంతి దొరుకు త్వరన్ వారల కెంతయున్

40. లేశముజ్ఞానంబు శ్రద్ధలేని వాడు
సంశయాత్ముడు నాశంబు బొందు
సంశయాత్మునకు సుఖము లేదు
సంశయము దుఃఖము నిందు నందు

41. సన్న్యసించి కర్మల యోగమును చెంది
చిన్న సంశయమై జ్ఞానమును పొంది
దాను మనుజుండు నాత్మ నిష్ఠను బొందు
వానికేది ధనంజయ కర్మ బంధమెందు

42. ఎట్లు రవి సర్వరసముల భుజించుచుండు
ఎట్లు హుతాశనుండు సర్వ భక్షకుండు
అట్లు యోగి సర్వ విషయముల నారగించు
శుద్ధుండు పుణ్యపాపములు నతనినంటకుండు

43. అంత నజ్ఞాన సంభూతమై మొలచు దాని
అంతరంగమున నాట బడి పెరుగు దాని
ఎంత సంశయమైన జ్ఞానాసి చేత **నరికి దీని**
యంత భరత యోగమాచరించు లెమ్ము

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు నాలుగవ అధ్యాయము ॥ 4 ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ పఞ్చమోఽధ్యాయః ౫ ॥

అర్జున ఉవాచ ।

1. సన్న్యాసం కర్మణాం కృష్ణ పున ర్యోగం చ శంససి ।
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి **వినిశ్చితమ్** ॥

శ్రీ భగవానువాచ ।

2. సన్న్యాసః కర్మయోగ శ్చ నిశ్రేయసకరావుభౌ ।
తయోస్తు కర్మసన్న్యాసా త్కర్మయోగో విశిష్యతే ॥

3. జ్ఞేయస్స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి ।
నిర్ద్వన్ద్వో హి మహాబాహో సుఖం **బంధాద్విముచ్యతే** ॥

4. సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పణ్డితాః ।
ఏకమప్యాస్థితః **సమ్యగుభయోఃఫలమశ్నతే** ॥

5. యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం **తద్యోగైరనుగమ్యతే ।**
ఏకం సాంఖ్యంచ యోగం చ యః పశ్యతి స పశ్యతి ॥

6. సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతః ।
యోగయుక్తో మునిర్బ్రహ్మ న చిరేణాధిగచ్ఛతి ॥

భో.ప.12

భో.ప.13

7. యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేన్ద్రియః ।
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే ।

8. నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ।

9. ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేషు వర్తన్త ఇతి ధారయన్ ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు ఐదవ అధ్యాయము 5 ॥

వ. అర్జునుండిట్లనియె :-

1. కర్మల సన్న్యాసంబపుడు చెప్పి
మరల కర్మల గొప్ప నిపుడు చేతు
యీ రెండింట నొకటి శ్రేయమేది
సరిగ **వినిశ్చితముగ** చెప్పు కృష్ణ

వ. శ్రీ భగవానుండిట్లనియె :-

2. సన్న్యాసంబు కర్మయోగంబు
కన్న రెండును శ్రేయస్కరంబు
కాని కర్మసన్న్యాసంబు కన్న
విన్న కర్మయోగంబు మిన్న

3. తా ద్వేషించడు కాంక్షించ డెవడు
నతడు జ్ఞేయుండు నిత్య సన్న్యసుండు
నిర్ద్వదన్ది చూడ మహాబాహు యతడు
బంధముల నుండి విముక్తుడగును సుఖముతోడ

4. సాంఖ్యమని యోగమని పలుకుదురు బాలురు
లెఖ్ఖ జూపించి వాదించడెపుడు పండితుండు
ఒకటి యేదైన రెండింటి నాచరించు వాడు
చక్కగా రెండింటి ఫలముల బొందుచుండు

5. సాంఖ్యులు బొందుదురే స్థలంబుల
అవి యోగమున గూడ అనుగమ్యమగును
సాంఖ్యంబు యోగంబు యొకటైనయట్లు
దగ జూచు వాడె సరి జూచు వాడు

6. యోగంబు లేని సన్న్యాసంబు
దుఃఖ తరము మహా బాహు
యోగమును జేయు మునులు
వేగ బ్రహ్మమును జేరు చుండ్రు

భో.ప.12

భో.ప.13

7. యుక్త యోగియు విశుద్ధాత్ముడతడు
జితేంద్రియుడు విజితాత్ముడతడు
యతని యాత్మ సర్వ భూతాత్మ యనుచు
చేతన నంటడు జేయుచున్న గూడ

8. కనినన్ వినినన్ నాఘ్రాణించినన్
తినినన్ దాకినన్ నిశ్వాసించినన్
దా నిద్రించినన్ మేల్కొనినన్ మాట్లాడినన్
పనులన్నడిచిన విడచినన్ గ్రహించినన్

9. దా దెలరచినన్ నయనంబులను మూసినన్
యంద్రియములు యంద్రియముల వర్తించునని
యతమానసుడై కొంచమైన జేయనట్లె
నతడు ముక్తుడు దాను తత్త్వవిదుడు

10. బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః ।
లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా ॥

10. కర్మముల నర్పించి బ్రహ్మమ్ము నందు
మరి చేయునెవరు సంగమ్ము వీడి
యరయ యంట బడదు పాపముల చేత
నీరు పైన దేలి యుండు దామరటుల

11. కాయేన మనసా బుద్ధ్యా కేవలై రిన్ద్రియై రపి ।
యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽఽత్మశుద్ధయే ॥

11. కాయంబు మనసు మరి బుద్ధి వలన
కేవలములైన యింద్రియముల వలన
కర్మములు యోగులు చేయుచుండ్రు
త్యక్త సంగులగుచు నాత్మశుద్ధి కొరకు

12. యుక్తః కర్మఫలం త్యక్త్వా శాన్తి మాప్నోతి నైష్ఠికీమ్ ।
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే ॥

12. యుక్తుడు కర్మఫలముల విడచి
శాంతిని నైష్ఠికంబైన దాని పొందు
సక్తుడు కర్మఫలముల విడక
బంధితుండు బాగుగ కామంబు చేత

13. సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ ।
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్నకారయన్ ॥

13. దా వశము గల్గిన దేహి మనము నందు
సర్వ కర్మములు సరిగ దాను సన్న్యసించి
నవద్వారపు నగరమున సుఖముగ నుండు
నవి దాను జేయడు మరి చేయించకుండు

14. న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః ।
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ॥

14. ఏ కర్తృత్వమునుగాని కర్మలను గాని
ఏ కర్మఫలముల సంయోగమ్ము గాని
లోకమున సృజియించ లేదు ప్రభువు
యిక స్వభావ మూలంబె కల్గించు వాని

15. నాదత్తే కస్యచిత్పాపం న చైవ సుకృతం విభుః ।
అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః ॥

15. నకృతములు సుకృతములైన గాని
స్వీకరింపడు నెవనివైన విభువు
చీకటి జ్ఞానంబును నావరించియున్న
లోకులు దాము మోహంబు చెందుచుండ్రు

16. జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః ।
తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥

16. ఆత్మజ్ఞానము వల్ల దన యజ్ఞానమంత
శాంతముగ నాశమై స్వచ్ఛమైన వాని
అతితేజ జ్ఞానంబు ఆదిత్య సమమై
జ్యోతియై వెలుగు యా పరమంబు కడను

17. తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః ।
గచ్ఛన్త్యపునరావృత్తిం జ్ఞాన**నిర్ధౌతకల్మషాః** ॥

17. పరమ బుద్ధి వారు పరమాత్మ యందు మనము వారు
పరమ నిష్ఠల వారు పరమ పరాయణులైన వారు
పరమ జ్ఞానమున **కల్మషము నిర్ధౌతమైన వారు**
పరమ స్థితిని పునరావృత్తము కాని దాని పొందుచుండ్రు

18. స్మరంత్యోఽపి ముహుస్తేతత్స్పృశంత్యోఽపి స్వకర్మణి ।
సక్తా అపి న సజ్జంతి పంకే రవి కరా ఇవ ॥

18. స్మరించినను మరల మరల వారు
స్పృశించినను స్వకర్మలను వారు
సక్తులైన గూడ అంటకుండ్రు
రవి కిరణములు బురదనంటనట్లు

19. విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః ॥

19. విద్యా వినయ సంపన్న జ్ఞాని యందు
సాధు గోవు హస్తి మరి శునకమందు
ఆదాని తినుచుండు మనుజునందు
సుదర్శి సమదర్శి పండితుండు

20. ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః ।
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః ॥
(ఈ శ్లోకము 1937 గోండల్ గీతాలో VI-10గా కూడా కనిపిస్తుంది. మూల బోజపత్రములలో, 1996 గోండాల్ గీతాలో, ప్రస్తుత గీతాలో అట్లు లేదు)

20. తాము గెలుచుదురు చక్రంబు యిహన
సమమున స్థిరమైన మనము వారు
సమమునది బ్రహ్మంబు నిర్మలంబు
సమమున స్థిరమైన బ్రహ్మ సమము

21. న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్ ।
స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః ॥

21. బ్రహ్మస్థితి చెందిన బ్రహ్మవిదుడు
సమ్మూఢుడు కాడు స్థిరబుద్ధి యతడు
దా మురిసి పొంగడు ప్రియము గలుగ
దా మునిగి యేడ్వడు దుఃఖంబు గలుగ

22. బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విన్దత్యాత్మని యఃత్సుఖమ్ ।
స బ్రహ్మయోగయుక్తాత్మా **సుఖమవ్యయమశ్నుతే** ॥

22. బాహ్య స్పర్శల యందు నాసక్తి లేక
మహ సుఖమందును దనయాత్మ యందు
బ్రహ్మయోగ యుక్తాత్ముడైన వాడు
ఇహ **అవ్యయ సుఖమునందుచుండు**

23. యే హి **సంస్పర్శజా** భోగా దుఃఖయోనయ ఏవ తే ।
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః ॥

23. ***సంసర్గజాత*** భోగంబులు చాల
దుఃఖ కారణంబులు యెంచి చూడ
కొంచెపు కాలంపు వింతల జాల
కౌంతేయ బుధులు విడుతురా జాడ

24. శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్ ।
కామక్రోధోద్భవం వేగం స **యోగీ** స సుఖీ **మతః** ॥

24. శక్యం బెవ్వడు కామ క్రోధంబుల
వేగంబుల బాగుగ దాను యరి కట్ట
దగ దేహ విమోక్షణకు ముందిచ్చట
యతడె **యోగీ** యతడె సుఖీ**యంద్రు**

భో.ప.13

భో.ప.14

భో.ప.13

భో.ప.14

25. **అంతఃసుఖోఽన్తరారామస్తథాన్తర్జ్యోతిరేవ యః ।**
స పార్థ పరమం యోగం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి ॥

25. ***అంతరమున*** సుఖి మరి యంతరారాముండు
అంతర్జ్యోతి యెంతో వెల్గుచుండు వాడు
అతడు పార్థ పరమ యోగమున నుండి
యంతమున బ్రహ్మ నిర్వాణము పొందు

26. లభన్తే బ్రహ్మనిర్వాణమృషయఃక్షీణకల్మషాః ।
ఛిన్నద్వైధా యతాత్మానఃసర్వభూతహితేరతాః ॥

26. దొరకున్ బ్రహ్మ నిర్వాణంబు సరిగన్
యా ఋషులకున్ క్షీణ కర్మల వారికిన్
మరి ఛిన్నవ్యధులకు యతాత్ములకున్
సర్వభూత హితప్రతులైన వారికిన్

27. **కామక్రోధవిముక్తానాం** యతీనాం యతచేతసామ్ ।
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ॥

27. **కామక్రోధ విముక్తులైన వారికిన్**
సమ యోగులకున్ యత చేతసులకున్
దమ యాత్మన విదితాత్ములైన వారికిన్
బ్రహ్మనిర్వాణంబు దొరకున్ లెస్సగన్

28. స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాన్తరే భ్రువోః ।
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యన్తరచారిణౌ ॥

28. బాహ్యమగు స్పర్శాదుల నన్నింటి
బాగుగ దాను బహిష్కరించ జేసి
చక్షువులను సరి కేంద్రీకరించి
భ్రూ మధ్యమున దగ జేర నిలిపి
నాసాభ్యాంతర చార వాయువుల
ప్రాణా పానంబుల సమము జేసి
యింద్రియము మనము బుద్ధిని
పారనివ్వక మరి నరి కట్టి యుంచి

29. యతేంద్రియ మనోబుద్ధిర్మునిర్మోక్ష పరాయణః ।
విగతేచ్ఛాభయద్వేషో యః సదా ముక్త ఏవ సః ॥

30. భోక్తారం యజ్ఞతపసాం సర్వలోక మహేశ్వరమ్ ।
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం పఞ్చమోఽధ్యాయః ॥5॥

29. ఇందిర్రియ మనోబుద్ధుల నియతంబు జేసి
ముని మోక్ష పరాయణుండెవడు
ఇచ్ఛా భయ ద్వేషముల విడుచు నెవడు
అతడె సదా ముక్తుడైన వాడు

30. సర్వ యజ్ఞ తపముల భోక్త యనియు
సర్వలోక మహేశ్వరంబు ననియు
సర్వ భూతముల సహృదయంబనియు
నా రూపంబు దెలియ శాంతి కలుగు

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు ఐదవ అధ్యాయము ॥5॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ షష్ఠోఽధ్యాయః ౬ ॥

శ్రీ భగవానువాచ :-

1. అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్ని ర్నచాక్రియః ॥

2. యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాణ్డవ ।
న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥

3. ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।
యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥

4. యదా హి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే ।
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే ॥

5. ఉద్ధరేదాత్మనాఽఽత్మానం నాత్మాన మవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బన్ధురాత్మైవ రిపురాత్మనః ॥

6. బన్ధురాఽఽత్మాత్మనస్తస్య **యేనైవాత్మయాత్మనా జితః** ।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥

7. జితాత్మనః ప్రశాన్తస్య **పరాఽఽత్మసు సమా మతిః** ।
శీతోష్ణ సుఖదుఃఖేషు తథా మానావమానయోః ॥

8. జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః ॥

9. సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బన్ధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు ఆరవ అధ్యాయము 6 ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :-

1. అడుగడతడు పండు నిండు కుండ
అడుగులిడు పనుల నాడు కూడ
చూడు చూడు వాడు కడు యోగి చూడ
కాడు కాడెవడు యోగి అగ్గి వీడ

2. ఏది సన్న్యాసంబని వచింతురో
నదియ యోగంబు సరి పాండవ
మది సంకల్పము వదలకున్న
కాదు యోగత్వమది ఎప్పుడున్

3. యోగారురుక్ష మునికి నెపుడు
సుకారణంబు కర్మంబు నగును
యోగారూఢ సంయమికి నెపుడు
సుకారణంబు శమంబు నగును

4. ఇంద్రియార్థములందు కర్మలందు
నింతయు నాసక్తుడు నెపుడు కాడు
వదలు సర్వ సంకల్పంబు లెపుడు
యతడు యోగారూఢుండు వినుము

5. తనను దానుయె పైకి దేవలె
తనను దానుయె దోయ వలదు
తనకు దానుయె బాంధవుండు
తనకు దానుయె శాత్రవుండు

6. తనకు దానుయె భాంధవుండు
తనను దానుయె జయించు నెవడు
తనకు దానుయె శాత్రవుండు
తనను దానుయె ఎదురించు నెవడు

7. మనము జేతనుండి ప్రశాంతుడైన వాడు
శీతోష్ణములందు సుఖదుఃఖములందు
మానమందు మరి అవమానమందు
పరాత్మలందును సమ మతిగ నుండు

8. జ్ఞానవిజ్ఞాన దృప్తాత్ముడై యుండు వాడు
దాను కూటస్థుడు విజితేంద్రియుండు వాడు
మన్ను గడ్డలు సువర్ణము లొకటైన వాడు
వినుము యోగి యోగారూఢుడతడు

9. ఉదాసీనులందు సహృదులందు మిత్రులందు
మధ్యస్తులందు బంధువులందు ద్వేషులందు
సాధువులందు పాపము జేయు వారి యందు
సత్సమ బుద్ధియే మేలు సర్వజనుల యందు

10. యోగీ యుఞ్జీత సతతమాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మ నిరాశీ రపరిగ్రహః ॥

10. ఏకాకి యై యత చిత్తాత్ముడై
ఏకాంతమున సపరిగ్రహుడై
యింక నిరాశియై సతతమాత్మ
లగ్నమొనరించు వాడు యోగి

11. శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన మాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥

11. శుచియైన సుప్రదేశమందు
ఎత్తు పల్లము గాని చోటు నందు
కదలకుండని యాసనంబు పైన
కుశంబు అజినంబు చేలంబు వేసి

12. తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః ।
ఉపవిశ్యాసనే యుఞ్జ్యాద్యోగ మాత్మవిశుద్ధయే ॥

12. దానిపైన మనసు నొక చోట చేర్చి
జితేంద్రియముల యతమొనర్చి
కూర్చుండి నేర్చుదురు యతులు
ఆత్మ విశుద్ధికి యోగమెపుడు

13. **సమ**కాయశిరోగ్రీవం ధారయన్నచలం **స్థితః** ।
సంపశ్యన్నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥

13. సకాయము శిరము గ్రీవంబు చూడ
సమము నుంచి నిలిపి **స్థితము** నుండి
తన ముక్కు కొనపై బాగుగ చూపు నుంచి
దిశల యవలోకనంబు త్యజించి

14. ప్రశాన్తాత్మా విగతభీర్బ్రహ్మచారివ్రతే స్థితః ।
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥

14. ప్రశాంతాత్ముడై భయము విడిచి
బ్రహ్మచర్య వ్రతము గట్టి జేసి
మనసు నాకు నిచ్చి చాల కట్టి
మత్పరుడై యోగి యుండవలయు

15. యుఞ్జన్నేవం సదాఽఽత్మానంయోగీ నియతమానసః ।
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి ॥

15. ఇట్లాత్మ నెపుడు సరిగ నిలిపి
నియత మానసుడగుచు యోగి
పరమ నిర్వాణ సమంబు శాంతి
నాయందు నిలచిన దాని పొందు

16. యోగోఽస్తి నైవాత్యశ్నతో నైకాన్తమనశ్నతః ।
న చాతిస్వప్న శీలస్య **నాతిజాగరతోఽర్జున** ॥
భో.ప.14
భో.ప.15

16. ఎక్కువ తినుచున్న యోగంబు రాదు **భో.ప.14**
ఏమి దినకున్న కూడ గాదు **భో.ప.15**
ఎక్కువ నిదురించిన యోగంబు లేదు
ఎక్కువ మెలకువతో నర్జున నేమి లేదు

17. యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥

17. ఎక్కువ దక్కువ గాక దినుచుండు వాడు
ఎక్కువ దక్కువ గాని పని జేయు వాడు
ఎక్కువ దక్కువ గాక నిదురించు వాడు
చక్కగ యోగంబు పొందు దుఃఖంబు వీడ

18. యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।
నిస్స్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥

18. చిత్తమెపుడు వినియతంబు నైన
ఆత్మ యందది సుస్థిరంబు నగును
పూర్తి కామ నిస్పృహ కలుగు నెపుడు
నతని యోగి యంద్రు సరిగ నపుడు

19. యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ॥

19. గాలి లేని చోట నిలిచి యుండు
దీపమునుపమ జేసి జనులు
వాసనలు లేని యోగభ్యాసి యొక్క
యత చిత్తమును దలచు చుంద్రు

20. యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥

20. ఎందు యోగసేవన్ నిరుద్ధమైన చిత్తంబు
పొందు యెచటన్ యుండి పరమ శాంతంబు
అందు నెచటన్ చూచునాత్మ నాత్మ యందు
చెందు చుండు నెచటన్ నది యాత్మానందంబు

21. సుఖమాత్యన్తికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్ ।
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత ॥

21. మేలు యెచటన్ బొందుననంత సుఖంబు
నిలచి యెచటన్ కాదు బుద్ధికిన్ గ్రాహ్యంబు
కలసి యెచటన్ యగును యతేంద్రియంబు
చలింపదెచటన్ పొంది యాత్మానుభవంబు

22. యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః ।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ॥

22. అరయు దేనిన్ యని సర్వోచ్చ పరమ లాభంబు
స్థిరమై యెచటన్ భరియించు నతిదుఃఖంబు
వరించు దేనిన్ యని యన్నిటికన్న నధికంబు
మెరయు నెచటన్ దానగుచు దేదీప్య మానంబు

23. తం విద్యాద్దుఃఖ సంయోగవియోగం యోగసంజ్ఞితమ్ ।
స నిశ్చయేన యోక్తవ్యో **యోగో ఽనిర్విణ్ణ చేతసా** ॥

23. అదియె ధ్యానయోగంబు దుఃఖ యోగంబు
అది అనిర్విణ్ణ చేతసులకు సరిగ సుసాధ్యంబు
అది నిశ్చయాత్ములగు యోగుల పరమ ధనము
అది నిధి ధీనిధులకు దొరకు నధిస్థితి బుద్ధి సిద్ధి

24. సంకల్పప్రభవాన్ కామాం స్త్యక్త్వా సర్వా నశేషతః ।
మనసై వేన్ద్రియ గ్రామం వినియమ్య సమన్తతః ॥

24. సంశయముల మనము నందు బుట్టు వాని
కామముల శేషము లేకుండ నన్నింటి విడిచి వేసి
దశేంద్రియ గ్రామమున కదుపు కంచె వేసి
విషయ వాసనలను చోరుల కడ్డుపెట్టి

25. శనైఃశనై రుపరమే ద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మనః కృత్వా న కించి దపి చిన్తయేత్ ॥

25. స్వంత ధైర్యమను గృహము చేరి యుండి
యంత యంతకు లోన విరమించు చుండి
సాంతము బాహ్యముల మరిచి యుండి
అంతరంగపు గుడిలోన నాత్మనాత్మతలుపు

26. యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చలమస్థిరమ్ ।
తతస్తతో నియమైతదాత్మన్యేవ వశం నయేత్ ॥

26. చంచలము నస్థిరము నైన బుద్ధి
ఎచటి కెచటికి దా బోవుచుండు
అచట యచట దానిని పట్టు కొనుచు
దెచ్చి యాత్మ గుడి లోకి పంప వలయు

27. ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ ।
ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్ ॥

27. చల్లగ శాంతమైన మనము వాడు
ఎల్లన రజో గుణము విడుచు వాడు
కల్మషము వీడి బ్రహ్మ భూతు డౌను
ఇల యోగియై పొందు పరమ సుఖము

28. యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ ***నియతమానసః*** ।
సుఖేన ***బ్రహ్మసంయోగమత్యంతమధిగచ్ఛతి*** ॥

28. ఆత్మ నెపుడు నట్లు నిలిపి యుంచి
నియతమానసుడై యుండు నెవడు
నతడు సుఖముగ బ్రహ్మ సంయోగమ్ము దాను
నత్యంతమైన దానిని అదిగమించు

29. స బ్రహ్మా స శివః సేంద్రః సోఽక్షరః పరమః స్మృతః ।
స ఏవ విష్ణుః సప్రాణః సకాలగ్నిః సచంద్రమాః ॥

29. అతడు బ్రహ్మ అతడు శివుడింద్రుడతడు
అతడక్షరుండు పరమ పదమనగబడియె
అతడె విష్ణువు ప్రాణము కాలమతడు
అతడు అగ్ని మరియు చంద్రుడతడు

30. *స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనం ।*
జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి నాన్య పంథా విముక్తయే ॥

30. ***అతడె సర్వము భూతమేది***
భవ్యమేది మరి సనాతనమ్మునేది
అతని తెలిసిన మృత్యువు లేనె లేదు
అదిగాక ముక్తికి వేరు తోవ లేదు

31. సర్వ భూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని ।
సంపశ్యన్ బ్రహ్మ పరమం, యాతి నాన్యేన హేతునా ॥

31. సర్వభూతములందు తనను బాగ
సర్వభూతముల తనయందు గూడ
సరిచూడ బ్రహ్మ పరమంబు కలుగు
వేరు మార్గము లేదు దాని చెంద

32. *ఆత్మానం అరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్ ।*
జ్ఞాన నిర్మథనాభ్యాసాత్, పాపం దహతి పూరుషః ॥

32. ***ఆత్మను అరణిగను చేసి***
ఉత్తరారణిగ ప్రణవమ్ము చేసి
జ్ఞానాభ్యాస నిర్మథనమ్ము చేయ
పాపము దహించు పురుషుడతడు

33. ***పశ్యతే*** యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ।
యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ॥

33. ***సరిగచూచు*** యోగయుక్తాత్ముడైన యతడు
సర్వత్రముల సమదర్శి యగును
సర్వభూతముల యందు నన్ను బాగ
సర్వభూతములందు నన్ను గూడ
సరిచూచు యోగయుక్తాత్ముడతడు
అరయ నాకు కనిపించు నన్ను కాను. **భో.ప.15**

భో.ప.16

34. *యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవానుపశ్యతి ।*
భో.ప. *సర్వభూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే ॥*
భో.ప.16

34. ***ఎవరు సర్వభూతముల దమయందు చూచి***
సర్వభూతములందు దమను గూడ
చూచుచుండు వారు నిజము చూచువారు
వారునెవరినైన జుగుప్స చేయబోనివారు

35. సర్వభూతస్థితం యో మాం భజ త్యేకత్వ మాస్థితః ।
సర్వథా వర్తమానో ఽపి స యోగీ మయి వర్తతే ॥

35. సర్వ భూతముల యందు స్థితమైన నన్ను
చేరి ఏకత్వంబు నెవడు భజియించుచుండు
సర్వ సమయంబుల నెట్లు వర్తించుచున్న
వర్తించు నాయందు నతడెపుడు వినుము

36. ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున ।
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥

36. సర్వ జనులు దన తోడ సమమము ననుచు
మరి సుఖదుఃఖముల యందు నెపుడు
సర్వ సమము సాగించుచుండు నెవడు
పరమ మనిషి యోగి వరుడు నతడు చూడ

అర్జున ఉవాచ।

వ. అర్జునుండిట్లనియె :

37. యో ఽయం యోగస్త్వయా ప్రోక్తస్సామ్యేన మధుసూదన ।
ఏతస్యాహం న పశ్యామి చఞ్చలత్వా ల్లితిం స్థిరామ్ ॥

37. సాధ్యము సమంబు వల్ల నగు నీయోగంబు
నిత్యమైన దాని నీవిపుడు దెలుపు చుండ
సత్యము దాని స్థిర స్థితిని నేను దెలియ జాల
మధుసూదన ! చంచలత్వము చెదురు చేయు

38. చఞ్చలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్ ।
తస్యాహం నిగ్రహం మన్యే వాయో రివ సుదుష్కరమ్ ।

38. చంచలంబైన యట్టి మనము
ప్రమాద కారకంబు కాద కృష్ణ
వడి యైన బలశాలి పెను గాలి రీతి
నరికట్ట కష్టంబు మరికల్గు భీతి

శ్రీ భగవానువాచ।

39. అసంశయం మహాబాహో ! మనో దుర్నిగ్రహం చలమ్ ।
అభ్యాసేన తు కౌన్తేయ ! వైరాగ్యేణ చ గృహ్యతే ॥

40. అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః ।
వశ్యాత్మనా తు యతతా శక్యో ఽవాప్తు ముపాయతః ॥

అర్జున ఉవాచ।

41. అయత శ్రద్ధయోపేతో యోగా చ్చలితమానసః ।
లిప్సమానః సతాంమార్గం ప్రమూఢో బ్రాహ్మణః పథిః ॥

42. ***అనేకచిత్తోఽ విశ్రాంతోమోహస్యైవ వశం గతః*** ।
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ ! గచ్ఛతి ॥

43. కచ్చిన్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి ।
అప్రతిష్ఠో మహాబాహో ! ***వినాశం వాధిగచ్ఛతి*** ॥

44. ఏతన్ మే సంశయం కృష్ణ ! ఛేత్తు మర్హ స్యశేషతః ।
త్వదన్యః సంశయ స్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥

శ్రీ భగవానువాచ।

45. పార్థనైవేహ నాముత్ర వినాశ స్తస్య విద్యతే ।
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం ***జాతు***గచ్ఛతి ॥

46. ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీః సమాః ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో ఽభిజాయతే ॥

47. అథవా యోగినా మేవ కులే భవతి ధీమతామ్ ।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ ॥

వ. శ్రీభగవానుండిట్లనియె :

39. అనుమానము లేదు మహాబాహు
మనము చలము దుర్నిగ్రహమ్ము
పెను గాలి నచలమ్ము పర్వతమ్ము
మనము నాపచేయి నచలమ్ము బుద్ధి

40. మనము సంయమము గాక యోగంబు లేదు
మనము వశమైన సులువుగ శక్యమగును
దన ప్రయత్నము వలన మనిషి పొందగలడు
మనో వైరాగ్యము అభ్యాసము చేయుచుండు

వ. అర్జునుండిట్లనియె :

41. శ్రద్ధతో గూడి దా జేయుచున్న
బుద్ధి మనమును నదుపకున్న
సన్మార్గమున ఆసక్తియున్న గూడ
బ్రహ్మ పథమున ప్రమూఢుడగుచు

42. ***అనేకచిత్త అవిశ్రాంతుడగుచు***
మోహవశుడైన యతడు
సిద్ధిగాక యోగమున చెదరియున్న
ఎద్ది వానికి గతి తెలుపు కృష్ణ !

43. భ్రష్టుడగుచు బ్రహ్మమార్గమున
నష్టమగుచు కర్మమార్గమున
కష్టమొంది చెదరిన మబ్బు బోలె
అప్రతిష్ఠ యగుచు మహాబాహో !
వినాశమునకు పోవు చుండి
రెంట జెడిన రేవడి వాడు గాడ

44. ఇట్టి సంశయమును శేషంబు లేక
పట్టి చేధించ అర్హుడవు నీవు కృష్ణ !
అట్టి సంశయములన్ని నీవు కాక
ఎట్లు చేధించెదరు ఎవరు కూడ

వ. శ్రీ భగవానుండిట్లనియె :-

45. ఆ యతనికి పార్థ ఏ నాశంబు లేదు
ఈ యిల యందు పరమందు గూడ లేదు
నాయన నా మాట విను భయము లేదు
కళ్యాణ కర్తకు యేమి కష్టంబు గాదు
అతడు దుర్గతికి ఎప్పుడును ***బోడు***

46. పుణ్యంబు జేయు వారి జెంత జేరి
అనేక వత్సరములు నచట గడిపి
దాను శుచుల శ్రీమంతుల దాపు జేరి
వినుము సుఖము నుండు విఫల యోగి

47. లేక యోగుల యందు దాను కలిగి
చక్క వారి ధీమతుల తోడ పెరుగు
యిక యది కూడ చాల దుర్లభంబు
సుఖము సుజను లైన వారి పాలనంబు

48. తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్ ।
తతో భూయో ఽపి యతతే సిద్ధయే కురునన్దన ! ॥

49. పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి ***సత్*** ।
జిజ్ఞాసు రపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ॥

50. ప్రయత్నాద్యతమాన స్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాం గతిమ్ ॥

భో.ప.16

భో.ప.17

51. తపస్విభ్యో ఽధికో యోగీ ***జ్ఞానిభ్య శ్చ*** మతో ఽధికః ।
కర్మిభ్య శ్చాధికో యోగీ తస్మా ద్యోగీ భవార్జున ॥

52. యోగినా మపి సర్వేషాం మద్గతే నాన్తరాత్మనా ।
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం షష్ఠోఽ ధ్యాయః ॥౬॥

48. తిరిగి యట్లు బుద్ధి సంయోగంబు బొందు
కురునందన ! పూర్వమంతటి యోగమిందు
మరల ప్రయత్నమునతడు దాను చేయు
సరిగ సంసిద్ధిని దాను పొందు కొరకు

49. పూర్వాభ్యాసము వలన నతడు
కోరి దలచుకున్న లాగ బడుచు
నరయ యోగ జిజ్ఞాసుడైన యంత
త్వర శబ్ద బ్రహ్మమును దాటి వేయు

50. ప్రయత్నమున యత మానుడైన యోగి
దా యగుచు సంశుద్ధ కల్బిష నిర్మలంబు
వేయి జన్మల సంసిద్ధ పరమ స్థితిని
నయముగా బొందు యీ జన్మగొప్పదాని

భో.ప.16

భో.ప.17

51. ఎన్న దపస్వి కన్న మిన్న యోగి
జ్ఞానుల కన్నను కూడ మిన్న యోగి యంద్రు
కన్న కర్మి కన్నను మిన్న యోగి
కనుక నర్జున ! నీవు యోగి కమ్ము

52. అంత యా యోగులందు జూడ యెవరు
అంతరాత్మ యందు నన్ను నిలిపి యుంచి
అత్యంత శ్రద్ధతో భజియించు చుంద్రు
యుక్తతములు వారని దలతు నేను

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు ఆరవ అధ్యాయము ॥6॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ సప్తమోఽధ్యాయః 3 ॥

శ్రీ భగవానువాచ :

1. మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః ।
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు ॥

2. జ్ఞానం తేఽహం సవిజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః ।
యద్జ్ఞాత్వా న***పునఃకించిద్***జ్ఞాతవ్య మవశిష్యతే ॥

3. మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥

4. భూమిరాపోఽనలో వాయుఃఖం మనో బుద్ధిరేవచ ।
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ॥

5. అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్ ।
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ॥

6. ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ ।
అహం కృత్స్నస్య జగతః ***ప్రలయః ప్రభవస్తథా*** ॥

7. మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ ।
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥

8. రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః ।
ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥

9. పుణ్యః పృథివ్యాం ***గంధోస్మి*** తేజశ్చాస్మి విభావసౌ ।
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు ఏడవ అధ్యాయము 7 ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :

1. కోరి నాయందు నాసక్తుడవగుచు పార్థ
చేరి నన్నాశ్రయించి యోగమాచరించ
సరి సంశయము లేక నన్ను యెట్లు
పూర్తి తెలిసికొందు చెపెదను వినుము

2. ఆది జ్ఞానమ్ము సువిజ్ఞాన ధనము
అశేషముగ విదితంబు జేసెద వినుము నీవు
దీని దెలిసిన తర్వాత ***మరల***
తెలియదగినది ***ఏ కొంచము యుండబోదు***

3. మనుజులందు సహస్రమందు నొకడు
యత్నించుచుండు సరిగ దా సిద్ధి కొరకు
యత్నించునట్టి యట్టి యా సిద్ధులందు
దాను యే యొకడొ దత్వ వేత్త యగును

4. చక్క భూమి జలంబు ననలంబు వాయు
నాకాశంబు మరియును మనము బుద్ధి
నింక నహంకారము నది గూడ గలసి
ప్రకృతి విభాగములు నవి అష్ట విధము

5. ప్రకృతి యట్టిది వట్టిది నిజము జూడ
మీరి దానికంటె ఉత్తుమంబైన దాని
ధరించి జగమును జీవభూతమైన దాని
పరమ శ్రేష్ఠమైన దాని నెరుగు మిపుడు

6. సర్వభూతములు యేవి కలుగు చుండు
కారణంబు వాటికాప్రకృతులు రెండు
నరయ నీ జగముల కన్నింటి కెపుడు
నే ***ప్రలయ ప్రభవ*** మూలంబు నగుదు

7. అన్యంబు నాకన్న పర తరంబు
ధనంజయ లేదు కొంచెమైన
కన్న సూత్రంబువల్ల మణి గణంబు
మణి మాల నావలన నీ జగంబు

8. నీరంబు నందుండు రసము నేను
సూర్య చంద్రుల యందు వెలుగు నేను
సర్వ వేదము లందు ప్రణవ మేను
సర పౌరుషంబు ఖే శబ్దంబు నేను

9. ఈ పృథ్వి యందుండు పుణ్య ***గంధంబు నేను***
విభావసమందు దేజ యుష్ణంబు నేను
దాపనుల యందు గల దపంబునేను
యొప్ప సర్వ భూతముల జీవంబు నేను

10. బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్ ।
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్ ॥

10. సర్వ భూతముల యొక్క బీజంబు నేను
పార్థ సనాతనంబు సర్వమూలంబు నేను
చేరి బుద్ధి మంతుల యొక్క బుద్ధి నేను
మరి దేజస్వుల యందు దేజంబు నేను

11. బలం బలవతాం చాహం కామరాగ వివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ॥

11. బలము కామ రాగ వివర్జితము యైన
బలవంతులందుండు బలము నేను
యిల భూత కామమధర్మ విరుద్ధమైన
మేలు యట్టిది భూత కామంబు నేను

12. యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే ।
మత్త **ఏవేహ** తాన్విద్ధి న త్వహం తేషు తే మయి ॥

12. ఏవి సాత్విక భావంబు గలిగి యుండు
ఏవిమరి రజస్తమములందుయుండు
అవి ఇహన యన్ని నా వలన కలుగునే గాని
యా వాని యందు నేనంటి యుండ బోను

13. త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం జగత్ ।
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్ ॥

13. ఈ త్రిగుణముల భావముల యందు
సర్వ ప్రాణులు చాల మునిగి యుండి
పరి మోహితమై ఎంత తెలియంగ లేరు
వేరు వాని కన్న నేను వేరు మరి అవ్యయంబు

14. దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యంతే మాయామే తాం తరంతి తే ॥

14. నన్ను వారు దెలియ లేరు ఎల ననిన
గుణ మయము దైవికము నాదు మాయ
కన దాట కష్టంబు నదియు లోతునీరు
విన నా శరణను తెప్పతో దాట గలరు

15. న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యన్తే నరాధమాః ।
మాయయాఽపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః ॥

15. పాప కృతులు మూఢులు అధమ నరులు
అపహృత జ్ఞానులు మరి అసమ చరులు
తప్పి దానియందు దిగి వారు దాట లేరు
తెప్పలేక ఈదలేక దా మునుగువారు

16. చతుర్విధా భజన్తే మాం జనాస్సుకృతినోఽర్జున ।
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥

16. అంత సుకృత జనులు వారు నాల్గు తీర్లు
చింతించి భజింతు రర్జున నన్ను వారు
ఆర్తుడు జిజ్ఞాసు మరి దా చూచు జ్ఞాని
అర్థార్థి వీరు వేరు వేరు రీతులు భరతశ్రేష్ఠ ! **భో.ప.17**

17. తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే ।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః ॥ **భో.ప.18**

17. అందు జ్ఞాని విశిష్ఠమైన వాడు
నిత్య యుక్తుడు ఏక భక్తుడతడు
యత్యంత ప్రియ తముడ జ్ఞాని కేను
నత్యంత ప్రేమ పాత్రుడతడు నాకు

18. ఉదారాః సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే **మతః** ।
ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥

18. ఉదారులు వీరందరు నగుచునున్న
యతడు జ్ఞాని నేనె యని **మతము** నాది
యుక్తాత్ముడై మనము స్థిరము నుంచి
యతడు నన్నె గతి యని నమ్ముచుండు

19. బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్మాం ప్రపద్యతే ।
వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః ॥

19. మరి బహు జన్మముల యంతమందు
సర్వము వాసుదేవ మయమని తెలియునతడు
దుర్లభంబునట్టి మహాత్ముండు నెందు
సరి జ్ఞాన వంతుడై ఎవడు నన్ను పొందు

20. కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేఽన్యదేవతాః ।
తం తం నియమమాస్థాయ ప్రకృత్యానియతాస్స్వయా ॥

20. వివిధ కామముల జేత దాము హృత జ్ఞానులగుచు
దేవతల వేరు వేరు వారి ప్రపత్తి చేయుచుండ్రు
ఆ వారి వారి నియమములందు యాస్థాయులగుచు
ప్రవృత్తులు దమదమవిచేయు చుండ్రు జనులు

21. యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి ।
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్ ॥

21. ఏ రూపంబుల దామెవరు యెవరు
నర్చించుటకు శ్రద్ధ దోడ గోరుచుండ్రు
వారి వారికి వేరుగ సరియైన శ్రద్ధ
నరసి యచలముగ నే విధియించు చుందు

22. స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధన మీహతే ।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥

22. వారు యట్టి శ్రద్ధలందు యుక్తులగుచు
యేరూపముల నైన వారారాధించి యుండ
వారు యా రూపములను పొందు చుండ్రు
వారి శ్రద్ధ ఫలము నే విధియించినట్లు

23. అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।
దేవాన్ దేవయజో యాన్తి ***సిద్ధాన్యాంతి సిద్ధవ్రతాః*** ॥

23. అల్పమేధసులకు కలుగు ఫలము
అల్పమై యంతమై పోవుచుండు
దేవతలను దైవభక్తులు కొలచుచుండ్రు
సిద్ధులను సిద్ధవ్రతులు కొలచుచుండ్రు

24. యక్షాన్విద్యాధరాన్యాంతి గంధర్వాంస్తత్పరాయణాః ।
భూతాన్భూత యజోయాంతి మద్భక్తాయాంతి మామికం ॥

24. యక్షలను విద్యాధరుల గంధర్వులను గూడ
వారి వారి భక్తులు కొలుచుచుండ్రు
భూతములను భూతయజులు కొలచుచుండ్రు
కొలువ నన్నె దప్పక నన్నె పొందగలరు

25. అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే మామబుద్ధయః ।
పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్ ॥

25. అవ్యయంబైన అనుత్తమంబైన నన్ను
అవ్యక్తమైన మరి పరమంబైన నన్ను
ఎవరు యాపన్న వ్యక్తిగ తలచుచుండ్రు
ఆవారు బుద్ధి లేక దెలివి లేని వారు

26. నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః ।
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్ ॥

26. వారు యోగమాయ జేత సమా వృతులు
సర్వజనులకు నేను కనిపించ బడను
పూర్తి నాగూర్చి దెలియరు మూఢ జనులు
యర్జున యజుడ నేను నవ్యయుండ నేను

27. వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున ।
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన ॥

27. తెలుసు నన్నియు నాకు సమ తీతంబులన్ని
దెలుసు వర్తమానములు భవిష్యములు
దెలుసు నాకు సర్వ ప్రాణములు ఎపుడు
దెలియగ లేరు సంపూర్తిగ నెవరు నన్ను

28. ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత ।
సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరంతప ॥

28. పుట్టి పుట్టగనే ప్రాణిని పట్టు చుండు
యిష్ట ద్వేషముల వల్ల కలుగు చుండు
గట్టి పగ్గములు ద్వంద మోహములు రెండు
కట్టి సర్వ భూతముల సమ్మోహ పరచు

29. యేషాం ***త్వంతం గతం*** పాపం జనానాం పుణ్యకర్మణామ్ ।
తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః ॥

29. గట్టు చేర మంచి పనుల జేయుచుండ
వట్టివై ***తనయందలి*** పాపములు యంతమై పోయి
గట్టి పగ్గములు ద్వంద మోహములు రెంటి
పట్టు విడిపించి ధృడవ్రతుడు భజియించు నన్ను

30. జరామరణ మోక్షాయ మామాశ్రిత్య యతన్తి యే ।
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్ ॥

31. సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః ।
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం సప్తమోఽధ్యాయః ॥౭॥

30. జరా మరణంబు నుండి మోక్షంబు గొరకు
ఏరు నన్ననాశ్రయించి సరి యత్నించు చుండ్రు
వారు సమస్త యధ్యాత్మంబఖిల కర్మంబు గూడ
పరబ్రహ్మమని సరిగ దెలియగలరు

31. అధి భూతంబు దోడ అధి దైవంబు దోడ
అధి యజ్ఞంబు దోడ గూడు నన్ను దెలియు
నతడు ప్రయాణ కాలంబు నందు గూడ
యుక్త జేతసుడగుచు నన్ను దెలిసి యుండు

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు ఏడవ అధ్యాయము ॥7॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ అష్టమోఽధ్యాయః ౮ ॥

అర్జున ఉవాచ।

1. కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ ।
అధి భూతం చ కిం ప్రోక్తమధిదైవం కిముచ్యతే ॥

2. అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన ।
ప్రయాణకాలేఽపి కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥

శ్రీ భగవానువాచ।

3. అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే ।
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ॥

4. అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ ।
అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥

5. అన్తకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కలేబరమ్ ।
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ॥

భో.ప.18

భో.ప.19

6. యం యం వాపి స్మరన్ భావం త్యజత్యన్తే కలేబరమ్ ।
తం తమేవైతి కౌన్తేయ సదా తద్భావభావితః ॥

7. తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్యచ ।
మయ్యర్పితమనోబుద్ధిర్మామేవైష్యస్యసంశయః ॥

8. అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా ।
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచిన్తయన్ ॥

9. యదాదిత్యః స్యందమానాః సముద్రే
గచ్ఛంత్యస్తం నామరూపే విహాయ ।
తథావిద్వాన్నామరూపాద్విముక్తః
పరాత్పరం పురుష ముపైతి దివ్యం ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు ఎనిమిదవ అధ్యాయము 8 ॥

వ. అర్జునుండిట్లనియె :-

1. బ్రహ్మమనగ నేమి ఆధ్యాత్మ మది యేది
కర్మ మనగ నేమి అధి భూతంబు మేది
నిర్మలుండ జెప్పు అధిదైవంబు యేది
మర్మంబు లేవి పురుషోత్తమ యా రీతులేవి

2. అధి యజ్ఞంబు యేది ఈ దేహంబు నందు
మధుసూదన నాకు తెలుపు మిపుడు
నియతాత్ములు **ప్రయాణ కాలమున నైన**
యెట్లు తెలియుచుండ్రు సరిగ నిన్ను

వ. శ్రీ భగవానుండిట్లనియె :

3. అందురు అక్షర పరమంబును బ్రహ్మంబు యనుచు
అందురు స్వభావమును మరి ఆధ్యాత్మమనుచు
భూతభావంబులకు ఉద్భవ కారకంబునేది
దేనిని విసర్గయందురు నది కర్మంబునండ్రు

4. క్షరభావంబేది యది అధి భూతంబు నండ్రు
పురుషుండు నతని నధిదైవంబు నండ్రు
మరియీ దేహమున నన్నె అధియజ్ఞుడండ్రు
అరయు దేహభృతాంవర వాని విధము లిట్లు

5. అంత సమయమున దానెవరు సరిగ నన్ను
మది దలచుచు కలేబరము విడిచివెడలు
యతడు నారూపమును సరిగ చెందు చుండ్రు **భో.ప.18**
ఎంతయు సంశయము వలదు దాని యందు **భో.ప.19**

6. అంత సమయమందు దానెవడు దేని దేని
మది దలచుచు కలేబరము విడచి వెడలు
యతడు యా యా రూపముల పొందు చుండ్రు
కౌంతేయ వాని భావ భావితంబు వల్ల నతడు

7. కాన సర్వ కాలములందును నీవు నరయ
నన్ను స్మృతియించుచు చేయు యుద్ధంబు గూడ
మనము బుద్ధి నాకు యర్పితమైనందు వల్ల
నన్ను పొందగలవు నీవు సంశయము లేదు

8. అభ్యాస యోగ యుక్తుడైన మనుజుడగుచు
అన్యములందు నాసక్తి లేని మనము చేత
దివ్యుడైన ఆత్మస్థితుడైన పరమపురుషు
అవ్యయుని చింతించ పరమంబు పొందు

9. ఎట్లు నదులు ప్రవహించుచు తమ నామరూపములు విడిచి
పోవుచు అంతమున సముద్రమునందు కలియుచుండు
అట్లు విద్వాంసుడు శుద్ధాత్మ తన నామరూపములు వదిలి
దివ్యమైన పరాత్పర పురుషునందు కలిసిపోవుచుండు

10. కవిం పురాణమనుశాసితార
మణోరణీయాంసమనుస్మరేద్యః ।
సర్వస్య ధాతారమచిన్త్యరూప
మాదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥

11. ప్రయాణకాలే మనసాచలేన
భక్త్యా**యుతో** యోగబలేన చైవ ।
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్
స తం పరం పురుషముపైతి దివ్యమ్ ॥

12. యదక్షరం వేదవిదో వదన్తి
విశన్తి యద్యతయో వీతరాగాః ।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్తే పదం *సంగ్రహేణాభిధాస్యే* ॥

10. కవి యెవ్వడు పురాణుండెవ్వడు యనుశాసితారుండెవ్వడు
మెవ్వడణువు నందణువు ననుస్మరించ దగు వాడెవ్వడు
సర్వస్వ ధాత దానెవ్వడు నచింత్య రూపుండెవ్వడు
యెవ్వడాదిత్యవర్ణుడు తమసమునకు యావల యెవ్వడు

11. ప్రయాణకాలమున మనసునచలముండ
యోగ బలమున భక్తి **యుతుడుగాను**
ప్రాణంబు భ్రువుల మధ్యమున సరిగ నిలిపి
పొందుచుండు పరమపురుషుని దివ్యమైన వాణి

12. వేద విదుల వదింతురు దేనిని నక్షరంబనుచు
యతులు ప్రవేశింతురు దేనిని వీత రాగులగుచు
బుధులు ఇచ్ఛింతురు దేనిని బ్రహ్మచర్యులగుచు
సంగ్రహమున ప్రవచింతునిపుడు

13. *యచ్చ వాచా నాభ్యుదితమభ్యుద్యతే చ యేన వాక్ ।*
తదేవ బ్రహ్మ తద్విద్ధి నేదం యదిదముపాసతే ॥

13. *ఏ దేనిని వాక్కులు తెలుపంగ లేవు*
ఏ దేని వల్ల వాక్కులు తెలుపగలవు
అదియే బ్రహ్మము నీవు తెలియుకాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

14. *మనుతేయన్న మనసా యేనాహుశ్చ మనో మతం ।*
తదేవ బ్రహ్మ తద్విద్ధి నేదం యదిదముపాసతే ॥

14. *ఏ దేనిని మనసు గుర్తించ లేదు*
ఏ దేని వల్ల మనసు గుర్తించగలదు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

15. *యచ్చక్షుషా నపశ్యతి యేన చక్షూంషి పశ్యంతి ।*
తదేవ బ్రహ్మ త్వంవిద్ధి నేదం యదిదముపాసతే ॥

15. *ఏ దేనిని కన్నులు కానంగ లేవు*
ఏ దేని వల్ల కన్నులు కానగలవు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

16. *శ్రుణోతి యన్నశ్రోత్రేణ యేనశ్రోత్రమిదం శ్రుతం ।*
తదేవ బ్రహ్మ త్వంవిద్ధి నేదం యదిదముపాసతే ॥

16. *ఏ దేనిని శ్రోత్రములు వినుచుండ లేవు*
ఏ దేని వల్ల శ్రోత్రములు వినుచుండ గలవు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

17. *ప్రణీతి యన్న ప్రాణేన ప్రాణః ప్రణీయతే యతః ।*
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥

17. *ఏ దేనిని ప్రాణము ప్రణీతము చేయలేదు*
ఏ దేని వల్ల ప్రాణము ప్రణీతము చేయగలదు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

18. *ఏతద్వ్యేవాక్షరం బ్రహ్మ ఏతదేవామృతం పరమ్ ।*
ఏతదేవావ్యయం జ్ఞాత్వా యో యదిచ్ఛేత్తదాప్నుయాత్ ॥

18. *ఇదియె నిశ్చయము అక్షరము బ్రహ్మ*
ఇదియె నిశ్చయము అమృతము పరము
ఈ దీనిని అవ్యయమును తెలియు చుండు నెవరు
ఏ దేనిని ఇచ్ఛించునది యతని దగును

19. *ఏతదాలంబనం శ్రేష్ఠమేతదాలంబనం పరమ్ ।*
ఏతదాలంబనం జ్ఞాత్వా ప్రాప్నోతి పరమాం పదమ్ ॥

19. *ఈయవలంబనము శ్రేష్ఠమ్ము చూడ*
ఈయవలంబనము పరము గూడ
ఈయవలంబనములు ఎవరైన తెలిసికొనగ
పరమ పదము ప్రాప్తమ్ము చేసికొనును

20. సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్యచ ।
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమాస్థితో యోగధారణామ్ ॥

20. సర్వ ద్వారముల సంయమమ్ము చేసి
మరి మనమును హృదయ మందు నిలిపి
మూర్ధ్నమందు ప్రాణముల చేర్పి యుంచి
సరిగ ఆత్మయోగ ధారణము చేసి

21. ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్ ।
యః ప్రయాతి త్యజన్దేహం స యాతి పరమాం గతిమ్ ॥

21. బ్రహ్మమగు ఓంకారము చేయుచుండి
దేహములనన్నిట నున్న నన్ను దలచి
దేహము నెవరు ద్యజియించుచుండ్రు
మహాత్ముడైనతడు పరమ గతిని పొందు

22. తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణోవాంగ్మనశ్చ సః ।
తత్సత్యమమృతం చైవ తద్విద్ధి భరతర్షభ ॥

22. అదియె ఈ అక్షరము బ్రహ్మ
అదియె ప్రాణము మనసు గూడ
అదియె సత్యము అమృతమ్ము గూడ
భరతశ్రేష్ఠ దీనిని నీవు తెలియుమోయి

23. ప్రణవో ధనుః శరోహ్యాత్మా, బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే ।
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్ ॥

23. ప్రణవమ్ము ధనువుగాను ఆత్మశరము గాను
బ్రహ్మమును దానికి లక్ష్యమ్ము గాను
అప్రమత్తతన వేయవలయు
శరము వలె తన్మయత్వమ్ము యగును

24. ధనుర్గృహీత్వైవమిదం మహాస్త్రం
శరం హ్యుపాసానిశితం విధాయ ।
ఆయమ్యతద్భావ గతేన ధీరో
లక్ష్యం తదేవాక్షరమిత్యవైహి ॥

24. ధనువు చేత గొని దీని మహాస్త్రమైన దాని
శరమును, జ్ఞానముతో పదునైన దానిని, సంధానమ్ము చేసి
మనస్సు నారిని బుద్ధితో లాగి ఆయమమ్ము చేసి
ధీరుండు లక్ష్యము యా అక్షరమని తెలియవలయు

25. అనన్యచేతాస్సతతం యో మాం స్మరతినిత్యశః ।
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః ॥

25. సతత మనన్య జేతసుడగుచు నన్ను
నిత్యంబు స్మరియించు చుండు యెవడు
నిత్యయుక్తుడైన యోగి యగుచు నెవడు
పార్థ నేను వానికి జాల సులభ మగురు

26. మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్ ।
నాప్నువన్తి మహాత్మానస్సంసిద్ధిం పరమాం గతాః ॥

26. పరమ సంసిద్ధిని దాము జెంది
చేరి నన్ను మహాత్ములైన వారు
మరి దుఃఖాలయమశాశ్వతంబు యైన
మారు జన్మను తిరిగి పొందబోరు

భో.ప.19

భో.ప.20

27. ఆ బ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున ।
మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే ॥

27. కన బ్రహ్మవరకుండెడి లోకంబు లెల్ల
పునరావర్తన మర్జున కల్గించు చుండు
కాని నన్ను బొందిన మహాత్ముడైన వాడు
పునర్మజన్మ విడిచి నన్ను కలియు చుండు

28. సహస్రయుగపర్యన్తమహర్యద్బ్రహ్మణో విదుః ।
రాత్రిం యుగసహస్రాన్తాం తేఽహోరాత్రవిదో జనాః ॥

28. సహస్ర యుగపర్యంతము **బ్రహ్మదినము తెలియ**
సహస్ర యుగ పర్యంతము బ్రహ్మ రాత్రి
సహస్రముల రెండింటి సహోరాత్రముల
గహనముల దెలియ దెలియు వెలుగు నీడ

29. అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవన్త్యహరాగమే ।
రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥

29. ప్రారంభము బ్రహ్మ దినము యగుచుండునపుడు
సర్వ వ్యక్తముల వ్యక్తము నుండి ప్రభవించు చుండు
మరి బ్రహ్మ రాత్రి దరిజేరు సమయంబు నందు
సర్వ వ్యక్తము లవ్యక్తమున లీనమగుచునుండి

30. భూతగ్రామస్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే ।
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే ॥

30. సర్వ భూతములు కర్మంబు వలన
మరల మరల పుట్టి పోవు చుండు
పార్థ దినాగమమున ప్రభవించు చుండి
రాత్రి యందు లీన మగుచు నుండి

31. పరస్తస్మాత్తు **భావోఽన్యోఽవ్యక్తావ్యక్తః** సనాతనః ।
యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి ॥

31. అవ్యక్తము కన్న **అన్యము పరమైన బావమేది**
వ్యక్తావ్యక్తము గూడ యైనదేది
సర్వ సనాతంబైన సద్వస్తువేది
సర్వము నాశంబైన నది నాశంబు గాదు

32. అవ్యక్తోఽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్ ।
యం ప్రాప్య న నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥

32. దేని నవ్యక్త మక్షరంబని యంద్రు విదులు
దేని పరమమైన గతి యని యంద్రు మునులు
దేనిని ప్రాప్తమంది మరల నివర్తించ బడరు
దానిని నా పరమ స్థానమని తెలియవలయు

33. పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ।
యంప్రాప్య నపునర్జన్మ లభంతే యోగినోఽర్జున ॥

33. ఆ పరమపురుషుండు పార్థ !
లభించు ననన్య భక్తి వలన
ఎవరు ప్రాప్తించినంత అర్జున !
యోగులకు ఇక పునర్జన్మ లభించబోదు

34. యస్యాన్తఃస్థాని భూతాని **యత్రసర్వం ప్రతిష్ఠితమ్** ॥

34. ఎవరి లోపల నుండు భూతములుయన్ని
ఎవరియందు ఇది అంతయు ప్రతిష్ఠితమ్ము

35. యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః ।
ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ ॥

35. ఎవరు యే యోగులు యేకాలమందు వెడల
ఆవృత్తి ననావృత్తిని దా పొందుచుండ్రు
యా విధములా కాలములవి నీకు నిపుడు
ప్రవచించెదను నేను విను భరత శ్రేష్ఠ

36. అగ్నిర్జ్యోతిరహశ్శుక్ల షణ్మాసా ఉత్తరాయణమ్ ।
తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥

36. జ్యోతి యగ్ని దినము శుక్లపక్షంబు లింక
ఉత్తరాయణంబును వీని మార్గంబులందు
నతడు పోవుచుండు నెవరు బ్రహ్మ విదుడు
పొందు చుండును బ్రహ్మమును దప్పకుండ

37. ధూమో రాత్రిస్తథా కృష్ణషణ్మాసా దక్షిణాయనమ్ ।
తత్ర చాన్ద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే ॥

37. రాత్రంబు ధూమంబు కృష్ణ పక్షంబులింక
యా దక్షణాయనంబు వాని మార్గంబులందు
నతడు పోవుచుండు నెవడు ప్రచ్ఛాయ చెంది
దా దరలి వచ్చుచుండు దగిలి చక్రంబు నందు

38. శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే ।
అనయోర్యాత్యనావృత్తిమేకయాఽఽవర్తతేఽన్యయా ॥

38. వెలుగు జీకట్ల పక్షములు రెండు
కల్గి యీ జగమున శాశ్వతంబు యుండు
వెలుగు మార్గములు నివృత్తి జేయ
కల్గ జేయు నావృత్తిని చీకట్లు తోవ

39. నైతే సృతీ పార్థ జానన్యోగీ ముహ్యతి కశ్చన ।
తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున ॥

39. ఈ రెండు దోవలు తెలియువాడు
అరయ మోహమెపుడు చెందలేడు
సర్వ కాలములందు కనుక నీవు
అర్జున యోగ యుక్తుడవు కమ్ము

40. వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం అష్టమోఽధ్యాయః ॥౮॥



40. వేదంబు యజ్ఞంబు దపంబు లందు
సద్దానమందు యే పుణ్య ఫలము లుండు
అతడు యోగి వాని నతిక్రమించి యుండు
ఆద్యంబు పరమ స్థానంబు పొందు

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు ఎనిమిదవ అధ్యాయము ॥8॥



॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ నవమోఽధ్యాయః ౯ ॥

శ్రీ భగవానువాచ :

1. ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయతే ।
జ్ఞానం విజ్ఞానసహితం యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥

2. రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్ ।
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్ ॥

3. అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరన్తప ! ।
అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసారవర్త్మని ॥

4. మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా ।
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః ॥

భో.ప.20

భో.ప.21

5. న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ ।
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥

6. యథాఽఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్ ।
తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ ॥

7. ఏవం హి సర్వభూతేషు చరామ్యనభిలక్షితః ।
భూతప్రకృతిమాస్థాయ సహ చైవ వినైవ చ ॥

8. సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్ ।
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥

9. ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః ।
భూతగ్రామమిదం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు తొమ్మిదవ అధ్యాయము 9 ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :-

1. నీవు యిక విను గుహ్య తమము నిపుడు
ప్రవచించెదను ప్రేమ ననసూయ నీకు
ఏ విధము జ్ఞానంబు మరి సువిజ్ఞాన మదియ
ఎవరైన దెలియ దేనిని కలుగు మోక్షంబు

2. ఆ విద్య రాజ విద్య గుహ్య రాజంబు
పవిత్రంబు మరియు నుత్తమంబు
నవ్యయంబు సుఖము యోగ్యంబు
సువిద్య స్వయము నేర్చ దగు ధర్మవిద్య

3. ఏరు ఈ ధర్మమున శ్రద్ధ లేని వారు
వారు పరంతప తెలియలేని వారు
చేరి మృత్యు సంసార మార్గంబు నందు
మరి నన్ను పొందకనె దిరుగువారు

4. అవ్యక్త మూర్తి అక్షయ బ్రహ్మమైన నేను
సర్వ జగముల వ్యాపించి యందు నెపుడు
సర్వ భూతములు నాయందు యుండు జూడ
యవస్థితుడును గాను నేను యావని యందు

భో.ప.20

భో.ప.21

5. సర్వ భూతములు యవి నాయందు లేవు
ఐశ్వర్యంబైన నా యోగ మహిమ జూడు నీవు
భావనంబు భూతములు నా యాత్మ నందు నైన
సర్వ భూత భర్త నా యాత్మ భూతస్థంబెంత గాదు

6. యెట్లు యాకాశస్థితమై నిత్యమై యుండు
యిల వాయువు గొప్పది సర్వత్ర చారణంబు
యట్లు సర్వ భూతములు నా యందు నుండు
కలుగు సర్వ భూతములు నా వలన వినుము

7. అట్లె సర్వభూతములందు చరింతు నేను
కనిపించకుండి లక్ష్యము గాకుండి కూడ
భూత ప్రకృతినాశ్రయించి యుందు నేను
వానితోడ లోన కూడ మరి బయట కూడ

8. సర్వ భూతములు నీవు కౌంతేయ జూడ
క్షరమగుచు నుండి కల్ప క్షయము నందు
నా ప్రకృతి యందు నంత యిమిడి యుండు
తిరిగి కల్పాది నేను వాని సృజియించుచుండు

9. ప్రకృతి వశంబులు నవియు గాన
నా ప్రకృతిని నేనవష్ఠంబు జేసి
నే సృజియించుదు మరల మరల
ఈ భూత గ్రామమును తడవ తడవ

10. న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనంజయ ।
ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు ॥

10. మరి యధ్యక్షుడనై నేను యుండ
నేనుదాసీను వలె నాసీనుడగుదు
నన్ను ఆ కర్మము యెపుడు గూడ
ధనంజయ యింతయు బంధించ లేదు

11. మయాఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ ।
హేతునానేన కౌన్తేయ జగద్విపరివర్తతే ॥

11. మరి యధ్యక్షుడనై నేను యుండ
ప్రకృతి సృజియించు చుండు
చరాచరము నంతయును గూడ
పరివర్తించుచుండు జగము యంత

12. అవజానన్తి మాం మూఢా మానుషీం **తనుమాస్థితమ్** ।
పరం భావమజానన్తో **మామవ్యయమనుత్తమమ్** ॥

12. అవివేకులు నా గూర్చి మూఢ జనులు
మనుష్య **తనువున నాస్థితమ్ము**
అవ్యయమనుత్తమైన పరమభావమైన నన్ను తెలియలేరు
అవమానంబు జేయు చుండు వారు

13. మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః ।
అసురీం రాక్షసీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః ॥

13. మోఘాశా పరులు మోఘ కర్మము జేయు వారు
మోఘ జ్ఞానులు అచేతసులైన వారు
యజ్ఞాన జనులు మరియు బుద్ధి లేని వారు
ప్రకృతులు ***యసుర రాక్షస*** మగుచు చెలగు వారు

14. మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః ।
భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥

14. మహాత్ములు వారు మంచి పనులు చేయు వారు
మహా జ్ఞానులు మోహంబు యంత జెంద లేరు
మహా జనులు మరి నాయందు బుద్ధి కలుగు వారు
మహా దివ్య ప్రకృతి కల్గి పార్థ నన్ను భజించువారు

15. సతతం **కీర్తయంతశ్చ** యతన్తశ్చ దృఢవ్రతాః ।
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే ॥

15. సతతము **కీర్తించుచుండు** వారు
యత్నించువారు ధృఢవ్రతులు
భక్తితో నాకు నమస్కరించు వారు
నిత్య యుక్తులై ఉపాసించుచుండ్రు

16. జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే ।
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥

16. ఇక జ్ఞాన యజ్ఞమున నుపాసించువారు
ఏకత్వమున పృథక్వంబు చూచువారు
పెక్కు విధముల నన్ను పూజించు వారు
నిక్కము విశ్వతో ముఖుడు నన్ను చేరు వారు

17. అహం క్రతురహం యజ్ఞః స్వధాహమహమౌషధమ్ ।
మన్త్రోఽహమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్ ॥

17. నేను క్రతువును యజ్ఞంబు నేను
నేను పిండంబు నౌషధంబు నేను
నేను మంత్రంబు నాజ్యంబు నేను
నేను యగ్నియును హుతంబు నేను

18. పితాహమస్య జగతో మాతా ధాతా పితామహః ।
వేద్యం పవిత్ర మోంకారోఽథర్వ **ఋక్ సామ వై యజుః** ॥

18. నేను తండ్రిని నేను తల్లియును
నేను ధాతను నేను తాతయును
వేద్యంబు పవిత్ర ఓంకారమ్ము నేను
అథర్వ ఋక్ సామ యజుర్వేదములు నేను

18.అ. మానము నేను నేను మాన్యమ్ము
మౌనము నేను నేను మౌనమ్ము
ముని నేను మణి నేను నేను మన్ను
నీనమము మనము నేను నన్ని నేను

18.ఇ. నాన్న నేను నన్న నేను నన్ని నేను
నాన్న నాన్న నేను నౌను నన్ని నేను
నున్నాను నిన్ను నెన్నిన నేను నాన
నిన్ని నన్ని నేను నెన్నినైన నేను

19. గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్ ।
ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్ ॥

19. గతియు ప్రభువును సాక్షి నేను
భర్త శరణంబు నివాసంబు నేను
ఆద్యంబు ప్రభవ ప్రలయ స్థానమేను
నిధానంబవ్యయంబు బీజింబు నేను

20. తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున ॥

20. ముందు తరింప జేతు నేను
యంత వర్షము కురుపింతు నేను
మృత్యువమృతంబు నేను
సత్యాసత్యంబు సర్వంబు నేను

21. త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా
యజ్ఞై రిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే ।
తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోక
మశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్ ॥

21. మువ్వేదములు నేర్చి మరిసోమంబు ద్రావి
పాపములు తమవి పూతమైన వారు
యజ్ఞముల జేయించి యాగముల జేసి
స్వర్గము కొరకై సరిగ ప్రార్థించువారు
పుణ్యములను దాము పెక్కింటి జమ జేసి
సురేంద్ర లోకమున సుఖమందు వారు
దివ్య లోకమును దివ్య స్థానములు జేరి
దివ్య భోగమును దామనుభవించు వారు

22. తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ।
ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా
గతాగతం కామకామా లభన్తే ॥

22. వారు విశాల స్వర్గము ననుభవించి
తరిగి పుణ్యములు క్షీణించినంత
చేరుచుందురు మరల భువికి
కోరికలనంటి త్రిధర్ములు తిరుగు చుండ్రు

23. **అనన్యాశ్చ విరక్తా మాం** యోజనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥

భో.ప.21
భో.ప.22

23. ***అనన్యచింతనతో విరక్తులగుచు*** నన్ను
పర్యుపాసించు చుండు జనులు ఎవరు **భో.ప.21**
నిత్యాభియుక్తులైన యట్టి **భో.ప.22**
వారి యోగ క్షేమముల వహింతు నేను

24. యేఽప్యన్యదేవతాభక్తి యజన్తే శ్రద్ధయాన్వితాః ।
తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యే **విధిపూర్వకం** ॥

24. ఏరు వేరు వారిని భక్తి తోడ
చేరి యజింతురు శ్రద్ధగూడి
వారు గూడను కౌంతేయ నన్ను
మరి ***విధిపూర్వకముగ*** యజించు వారు జూడ

25. అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ ।
న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే ॥

25. సర్వ యజ్ఞములకు భోక్త నేను
సర్వ యజ్ఞముల ప్రభువు నేను
సరిగ యట్లు నన్ను తెలియ లేని వారు
మరల చక్రంబున దగులువారు

26. యాన్తి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాన్తి పితృవ్రతాః ।
భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్ ॥

26. సరి దేవ వ్రతులకు దేవతలు దొరుక
చేరి దేవ వ్రతులకు పితరులు దొరుక
మరి భూత భక్తులకు భూతములు దొరుక
చేరి నన్ను యజియించిన నన్ను పొందుచుండ్రు

27. పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః ॥

27. పత్రంబు పుష్పంబు ఫలము తోయంబు
అంతయు శ్రద్ధతోడ నాకు అర్పించు నెవరు
భక్తి తోడ యట్టి ప్రయత్నాత్ముడిచ్చినట్టి
ఇంత యైన ప్రీతితోడ నేను స్వీకరింతు

28. యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్ ।
యత్తపస్యసి కౌన్తేయ తత్కురుష్వ మదర్పణమ్ ॥

28. నీవు జేసెడి పనులు నీ భోజనంబు
నీవు జేయు హోమంబు నీదు దానంబు
నీవు జేసెడు తపము నీ వన్ని గూడ
నీవు నాకు యర్పణము జేయుచుండు

29. శుభాశుభఫలై రేవం మోక్ష్యసే కర్మబన్ధనైః ।
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి ॥

29. ఆ రీతి సన్న్యాస యోగ యుక్తాత్ముడైన నీవు
చేరి శుభ ఫలములు కల్గించుచుండు
కర్మ బంధముల నుండి మోక్షంబు చెంది
మరి విముక్తుడవై నన్ను తప్పక పొంద గలవు

30. అచింత్యమవ్యక్త మనంతరూపం
శివం ప్రశాంతమమృతం బ్రహ్మయోనిం ।
తమాదిమధ్యాంత విహీనమేకం
విభుం చిదానందమరూపమద్భుతం ॥

30. అచింత్యమవ్యక్తమైన వాని
అనంతరూపము శివమైన వాని
ప్రశాంతమమృతమైన వాని
బ్రహ్మయోని తానుయైన దాని
ఆదిమధ్యాంత విహీనమైన వాని
ఏకంబు విభువుయైన వాని
అదానందమై తేజిల్లు వాని
అరూపమద్భుతమైన వాని

31. ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం
త్రిలోచనం నీలకంఠం ప్రశాంతం ।
హృత్పుండరీకే విరజం విశుద్ధం
సంచింతయేద్ బ్రహ్మరూపం విశోకమ్ ॥

31. త్రిలోచన ఉమాసహిత ప్రభువుయైన వాని
నీలకంఠేశ్వర పరమేశ్వర ప్రశాంతుడైన వాని
విరజము విశుద్ధము విశోకము బ్రహ్మమైన వాని
హృత్పుండరీకమున బాగుగ ధ్యానించ వలయు

32. సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః ।
యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ ॥

32. సర్వ భూతములు చూడ సమము నాకు
ఏరి యందును ద్వేషము ప్రియము లేదు
ఏరేరు భక్తితో నన్ను సేవించు వారు
వారి యందు నేను తప్పక చేరి యుందు

33. అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మన్తవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః ॥

33. దురాచారము చేయు వాడు యైన
చేరి యనన్య భక్తి నన్ను భజించు నెవరు
స్థిరమైన చిత్తము తో నుండు కనుక
పరమ సాధువని దలుప బడును

34. క్షిప్రం ***భవంతి*** ధర్మాత్మా శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి ।
కౌన్తేయ ప్రతిజానీహి ***న మద్భక్తః*** ప్రణశ్యతి ॥

34. కొద్ది కాలమున ధర్మాత్ముండు ***యగుచు***
శాంతి శాశ్వతంబైన దాని పొందుచుండు
కౌంతేయ మనమున నిశ్చయించు
నాదు భక్తుడెవడును నష్ట ***పడడు***

35. మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుఃపాపయోనయః ।
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాన్తి పరాంగతిమ్ ॥

35. పుణ్యాత్ముల బ్రహ్మవిదుల గూర్చియిక చెప్పనేల
నన్ను పూజించు రాజర్షుల గూర్చియు చెప్పనేల
యనిత్యమసుఖంబైన లోకమును చెంది యున్న
ధనంజయ నీవెపుడు నన్ను భజియించు చుండు

36. కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా ।
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్ ॥

37. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి యుక్త్వైవమాత్మానం మత్పరాయణః ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం నవమోఽధ్యాయః ॥౯॥

36. మరి పాప జన్మమును చెంది యున్న వారు
అరయ మేమిజేయక యూరకున్న వారు
వారు వీరనక యందరును నన్ని తీర్ల వారు
చేరి నన్నాశ్రయించి పరమ గతిని పొంద గలరు

37. మనము నాకు నిచ్చి నాభక్తుడవు కమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
విను యుక్తాత్ముడవు నాయందు నీవు కమ్ము
కను నా పరాయణుడవై నీవు నన్ను పొందు

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు తొమ్మిదవ అధ్యాయము ॥9॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ దశమోఽధ్యాయః ౧౦ ॥

శ్రీ భగవానువాచ ।

1. భూయ ఏవ మహాబాహో శ్రుణు మే పరమం వచః ।
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥

2. న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః ।
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః ॥

3. యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్ ।
అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే ॥

భో.ప.22

భో.ప.23

4. బుద్ధిర్జ్ఞాన మసమ్మోహః క్షమా సత్యం దమశ్శమః ।
సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవచ ॥

5. అహింసా సమతా తుష్టిస్తపో దానం యశోఽయశః ।
భవన్తి భావా భూతానాం మత్తఏవ పృథగ్విధాః ॥

6. మహర్షయస్సప్త పూర్వే చత్వారో మనవస్తథా ।
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః ॥

7. ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః ।
సోఽవికమ్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః ॥

8. అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే ।
ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః ॥

9. మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్ ।
కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తి చ ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు పదియవ అధ్యాయము 10 ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :

1. కానుచుంటి నిపుడు మహాబాహు
యీ నా వాక్యములు నీకు ప్రియములాయె
విను పరమ వచనములు చెప్ప బోదు
నేను హితకాముడను నీకు గాద

2. సురలు దెలియలేరు మహా ఋషులు గూడ
వారు నాదు ప్రభవమును యెంత జూడ
మరి మొదటి వాడను నేను యా వారి కన్న
సుర గణము కన్న మహా ఋషులకన్న

3. అరయు అజుడ అనాది యని ఎవరు నన్ను **భో.ప.22**
సర్వలోక మహేశ్వరుడనుచు గూడ నన్ను **భో.ప.23**
సర్వము దెలిసి యసమ్మూఢుడై యున్నవాడు
సర్వ పాపముల సరిగ విడిచి యున్నవాడు

4. అసమ్మోహము జ్ఞానంబు బుద్ధి
క్షమా సత్యము దమము శమము
సుఖ దుఃఖములు భవము నాశంబు
భయము నభయము రెండు మరియు

5. అహింసా సమత్వము మరియు తుష్టి
యశోయశము దానంబు తపము
వివిధములైన ఈ భావంబులన్ని
భూతములకు నావల్ల కల్గుచుండు

6. సురఋషులు నలుగురు మరి సప్త ఋషులు
మరియు మనువులు పదినల్గురు పూర్వులైన వారు
సర్వలోక ప్రజలందరికి మూలమైన వారు
వారు నా మానస జాతులు నా భావంబు దారు

7. ఏరు తెలియుచుండ్రు విభూతి నాది
ఏరు దెలియచుండ్రు యోగంబు నాది
వారు నచల యోగంబు చెందు వారు
మరి సందేహము వలదు యిందు నీకు

8. సర్వమునకు నేను ప్రభువు
సర్వము నా వల్ల వర్ధిలుచుండు
ఈ రీతి దెలిసి బుధులు నన్ను
మీరి భావమున పూజింతు రెల్ల

9. మనము నిచ్చి నా యందు ప్రాణంబులుంచు వారు
నన్ను గూర్చి పరస్పరమును బోధించు కొనెడి వారు
వినుచు చెప్పుచు నాకథలు మురియు వారు
యానందముగ తృప్తి చెందుచు యుండు వారు

10. తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ ।
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే ॥

10. సతత యుక్తులై యుండు వారు
ప్రీతి పూర్వకముగ భజించు వారు
ఆత్మ భవుడ నన్ను పొంద గలుగు
బుద్ధి యోగము నేనిచ్చుచుందు

11. తేషామేవానుకమ్పార్థ మహమజ్ఞానజం తమః ।
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ॥

11. అనుకంపార్థుడ నగుచు వారలందు
నేను యాత్మ భావస్థుడనగుచు నుండి
జ్ఞాన దీపంబు వెలిగించు చుందు
విను అజ్ఞానజంబైన తమము పార

అర్జున ఉవాచ ।

వ. అర్జునుండిట్లనియె :

12. పరం బ్రహ్మ పరంధామ పవిత్రం పరమం భవాన్ ।
పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్ ॥

12. పరబ్రహ్మము నీవు పరంధామము నీవు
పవిత్రంబు నీవు పరమంబు నీవు
పురుషుడవు నీవు పరమాత్మయు నీవు
దివ్యుడవు నీవు దైవంబు నీవు
అజుడవు నీవు ఆది దేవుడవు నీవు
విభుడవు నీవు విక్రమంబు నీవు
అన్నిచోట్ల యుండు అంత రంగము నీవు
అన్నింటి కావల అవ్యయంబు నీవు

13. ఆహుస్త్వాం ఋషయస్సర్వే దేవర్షిర్నారదస్తథా ।
అసితో దేవలో వ్యాసస్స్వయం చైవ బ్రవీషి మే ॥

13. చాల చెప్పిరట్లు సర్వ ఋషులు
దేవర్షినారదుడు కూడనట్లు చెప్పె
అసిత దేవల వ్యాసులు చెప్పిరట్లు
నట్లుయే చెప్పితివి నీవు శాశ్వతుండ

14. సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ ।
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా **మహర్షయః** ॥

14. మరి కేశవ ! నీవు నాకు చెప్పినది యంత
సరి సత్యము ఋతము అని మన్నింతు నేను
వారు దేవతలు **మహర్షులు** మొదలైన వారు
చేరి మీ నిజస్వరూము దెలియ లేరెపుడు
నిరాకారివి నీవు మరి సాకారి నీవు
సర్వాకారివి నీవు సర్వంబు నీవు

15. స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ ।
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే ॥

15. నీ రీతులు నీవె దెలిసి యుండెదవు
పురుషోత్తమ నీకు అన్నియును దెలియు
సర్వ భూతముల భావించు భూతేషుడీవు
మరి నీవు జగత్పతివి ఓ దేవదేవ

16. వక్తు మర్హస్యశేషేణ ***విభూతిరాత్మనః శుభాః ।***
యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి ॥

16. ***నీ శుభ విభూతులచే*** యెందెందు ఉందు
యెందెందు ఉందు వందందు పొందు
దివ్యమైనట్టి వాటి పొందైన విధము
అందముగ దెలుపుటకు అర్హుడవు నీవె

17. కథం విద్యామహం ***యోగింస్త్వామహం*** పరిచిన్తయన్ ।
కేషుకేషు చ భావేషు చిన్త్యోఽసి భగవన్మయా ॥

17. ఎక్కడెక్కడ నీవు యుందు వనుకొందు
ఎక్కడెట్లు ***యోగి ! నిన్ను నేను*** పరిచింతించుచుండు
భగవంతుడా చెప్పు నీవున్న సందు
యోగేశ్వరా చెప్పు ఎందు నీవుందు

18. విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన ।
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్ ॥

శ్రీ భగవానువాచ ।

19. హన్త తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః ।
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యన్తో విస్తరస్య మే ॥

20. అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః ।
అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ ॥

21. ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్ ।
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ ॥

22. వేదానాం సామవేదోఽహం దేవానామస్మి వాసవః ।
ఇన్ద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥

భో.ప.23

భో.ప.24

23. రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్ ।
వసూనాం పావకశ్చాస్మి మేరుశ్శిఖరిణామహమ్ ॥

24. పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ ।
సేనానీనామహం స్కన్దస్సరసామస్మి సాగరః ॥

25. మహర్షీణాం భృగురహంగిరామస్మ్యేకమక్షరమ్ ।
యజ్ఞానాం **జపయజ్ఞోఽహం** స్థావరాణాం హిమాలయః ॥

26. అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః ।
గన్ధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః ॥

27. ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్ ।
ఏరావణం గజేంద్రాణాం నరాణాంచ నరాధిపమ్ ॥

18. ఎంతెంత వినుచున్న తృప్తిగా దందు
అందంబు నీ మాట వీనులకు విందు
విస్తరించి చెప్పు నీవిభూతులు నిందు
నీ యోగ మహిమ చూతు నేనందు

వ. శ్రీ భగవానుండిట్లనియె :

19. కురుశ్రేష్ఠ విను నా విభూతుల విధము
విభూతి విస్తారము కంతంబు లేదు
ఎంత జెప్పిన గాని యింత సరి పోదు
కొంత చెప్పెద నీకు ముఖ్యంబులందు

20. నేను యాత్మను గుడాకేశుండ వినుము
సర్వభూతాశయ స్థితము నేనుందు
ఆది నేను మరియు నేను మధ్యంబు
సర్వ భూతములకు నేను అంతంబు

21. విష్ణువును నేనోయి యాదిత్యులందు
అంశుమంతుడు రవిని జ్యోతుల యందు
మరీచుండను నేను మరుత్తులందు
చంద్రుండను నేను చుక్కల యందు

22. సామ వేదంబు నేను వేదంబు లందు
వాసవుండ నేను దేవతల యందు **భో.ప.23**
మనస్సును నేను యింద్రియములందు **భో.ప.24**
చేతస్సు నేను భూతముల యందు

23. శంకరుండను నేను రుద్రుల యందు
యక్ష రక్షసులందు విత్తేశుడేను
పావకుండనేను వసువుల యందు
మేరువును నేను శిఖరంబులందు

24. ముఖ్యుండను నేను పురోధసులందు
బృహస్పతిని నేను యాముఖ్యులందు
స్కందుండను నేను సేవానులందు
సాగరంబును నేను సరముల యందు

25. భృగువును నేను మహర్షుల యందు
ఓమ్ యేకాక్షరము నేను వాక్కుల యందు
యజ్ఞంబులందు ***జప యజ్ఞంబు నేను***
హిమాలయము నేను స్థావరములందు

26. అశ్వత్థము నేను వృక్షముల యందు
దేవ ఋషుల యందు నారదుడ నేను
చిత్రరథుడ నేను గంధర్వులందు
కపిలుండను నేను సిద్ధుల యందు

27. ఉచ్చైశ్రవంబు నేను యశ్వంబులందు
అమృతంబు తోడ యది యుద్భవించె
ఏరావణము నేను ***గజరాజులందు***
నరాధిపుడను నేను యీ నరుల యందు

28. ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్ ।
ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః ॥

28. వజ్రంబు నేను యాయుధములందు
కామధేనువు నేను ధేనువుల యందు
కందర్పుడ నేను ప్రజనంబు కొరకు
వాసుకిని నేను సర్పంబు లందు

29. అనన్తశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్ ।
పితౄణామర్యమా చాస్మి యమస్సంయమతామహమ్ ॥

29. అనంతుడను నేను నాగుల యందు
వరుణుండను నేను యాదసుల యందు
ఆర్యముడ నేను పితరుల యందు
యముడ నేను సంయమములందు

30. ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్ ।
మృగాణాం చ మృగేన్ద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్ ॥

30. ప్రహ్లాదుడు నేను దైత్యుల యందు
కాలుండను నేను గణకుల యందు
మృగేంద్రుడ నేను మృగముల యందు
వైనతేయుండ నేను ఖగ రాజులందు

31. పవనః పవతామస్మి రామశ్శస్త్రభృతామహమ్ ।
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ ॥

31. పవనుండను నేను పవిత్రములందు
శస్త్రధారుల యందు రాముడను నేను
మకరంబు నేను ఝషాగణమందు
నదీ నదులందు జాహ్నవిని నేను

32. సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున ।
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ॥

32. మొట్ట మొదలు నేను సర్గముల యందు
అర్జున ఆద్యంబు నేను నేను యంతంబు
ఆధ్యాత్మ విద్య నన్ని విద్యల యందు
ప్రవదమును నేను వాదముల యందు

33. అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వస్య సామాసికస్య చ ।
అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః ॥

33. అ కారంబు నేను అక్షరములందు
ద్వందంబు నేను సమాసముల యందు
అక్షయమైనట్టి కాలంబు నేను
విశ్వతోముఖుడైన ధాతయు నేను

34. మృత్యుస్సర్వహరశ్చాహముద్భవశ్చ భవిష్యతామ్ ।
కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా ॥

34. మృత్యువును నేను సర్వ హరములందు
భవిష్యంబు నేను యుద్భవములందు
కీర్తి వాగ్శ్రీలు నేను నారీ మణులందు
స్మృతి మేధా ధృతి క్షమయు నేను

35. బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్ ।
మాసానాం మార్గశీర్షోఽహం ఋతూనాం కుసుమాకరః ॥

35. బృహత్సామము నేను సామముల యందు
గాయత్రిని నేను సరి చంధస్సులందు
మార్గశీర్షంబునేను మాసముల యందు
కుసుమాకరము నేను ఋతువుల యందు

36. ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్ ।
జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్ ॥

36. ద్యూతంబు నేను ఛలయంతలయందుఁ
దేజంబు నేను దేజస్వులందు
వ్యవసాయంబు నేను జయంబు నేను
సత్త్వవంతులందు సత్త్వంబు నేను

37. వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాణ్డవానాం ధనంజయః ।
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనాకవిః ॥

37. వాసుదేవుండ నేను వృష్ణులయందు
ధనంజయుడ నేను పాండవుల యందు
వ్యాసుండను నేను మహా మునులందు
ఉశనాకవిని నేను కవిరాజులందు

38. దణ్డో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్ ।
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్ ॥

38. దండంబు నేను దమయంతుల యందు
గెలువ కోరు వారి విజయ నీతియే నేను
మౌనంబు నేను రహస్యముల యందు
జ్ఞానవంతుల యొక్క జ్ఞానంబు నేను

39. యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున ।
న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్ ॥

39. సర్వ భూతముల యొక్క బీజంబు నేను
అర్జున దెలియుము ఇవి యన్ని నేను
ఇంతేల చరాచర భూతములు యన్ని
నేను లేక లేవుండవు యుండబోవు

40. నాన్తోఽస్తి **శుభ** దివ్యానాం విభూతీనాం పరన్తప ।
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా ॥

40. పరంతప చూడుము లేదు అంతంబు
నా **శుభ**విభూతులు వినుము చాల దివ్యంబు
కొంత చెప్పితి నీకు సాంతంబు గాదు
అడిగి నప్పుడు కాదనుట సవ్యంబు గాదు

41. యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశ సమ్భవమ్ ॥

41. ఐశ్వర్యవంతమై యలరు నేది
సంపూర్ణముగ సత్త్వంబు నేది
వెలుగులకు వెలుగుయై వెలుగు నేది
ఉత్సాహవంతమై యుండు నేది
శక్తివంతమై శోభిల్లు నేది
శక్తి లేనపుడు శక్తి యిచ్చునేది
దన యంతట దానడచు నేది
నడచు వాటిని నడిపించు నేది
యుందును వాటి నన్నిటిలోన నేను
అందును యవి అన్ని నా విభూతలనుచు
నా తేజోంశమున కల్గుచుండి
నా తేజంబు తోడనే వెల్గు చుండు

42. అథవా **బహునైతేన** కిం జ్ఞాతేన తవార్జున ।
విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితోజగత్ ॥

42. శూర ఇదియేల అది యేల ఇన్ని యేల
ఇవికాక ఇంక చాలా చెప్పుటేల
మరి ఇవి యన్నియును నీవు తెలియుటేల
సర్వములు జగములన్నియును గూడ
చేరి నా యేకాశంమున యిమిడి యుండు

ఇతి శ్రీ భగవద్గీతాయాం దశమోఽధ్యాయః ॥౧౦॥

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు పదవ అధ్యాయము ॥10॥

సంజయ ఉవాచ।

1. *శ్రుత్వా శ్రీకృష్ణ వచనం రాజన్ పార్థోఽబ్రవీత్తదా ।*
మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మ సంజ్ఞితమ్ ॥

2. యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ ।
భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశోమయా
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్ ॥

3. ఏవమేతద్యథాఽఽత్థ త్వమాత్మానం పరమేశ్వర ।
ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ ॥

4. మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో ॥

5. యోగేశ్వర తతో మే త్వం ***దర్శయాత్మానమవ్యయం*** ॥

శ్రీ భగవానువాచ।

పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః ।
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీనిచ ॥

6. పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా ।
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ॥

7. ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ ।
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టు మిచ్ఛసి ॥

8. న తు మాం **శక్ష్యసి** ద్రష్టుమనేనైవ స్వచక్షుషా ।
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥

వ. సంజయుండిట్లనియె :

1. ***శ్రీకృష్ణుని వచనముల వినిన యతడు***
రాజ ! పార్థుండు ఇట్లనియెనపుడు
పరమాత్మ నన్ను కరుణించి దెలిపి యున్న
యీ రహస్యంబు ఆధ్యాత్మికంబని పేరు యున్న

2. పరమ వాక్యములు వినగ నిపుడు నేను
పూర్తిగ నాదు మోహంబు దొలగి పోయె
కమల పత్రాక్ష నేనిపుడు వినుచు నుంటి
దమ నుండి సర్వ భూతముల పుట్టు గిట్టు
విమల గాత్ర విస్తరముగ వింటి నిపుడు
నీ మహాత్మ్యంబు యవ్యయంబద్భుతంబు

3. పరమేశ్వర నీవు చెప్పిన మాట నిశ్చయంబు
మరి నీ విభూతుల విధము వింటినమృతంబు
పురుషోత్తమ నీస్వరూపంబు నది యైశ్వరంబు
కోర్కె కలుగుచున్నది చేయ నీ దర్శనంబు

4. ప్రభు నీ రూపు చూడ నే తగుదని దలచితేని
ఇపుడారూపు చూప తరించి ధన్యుడగుచు

5. విభుడ యోగేశ్వర కరుణాకరుడ వీవు
చూపించు నీ యాత్మరూపంబు అవ్యయమైన దాని

వ. శ్రీ భగవానుండిట్లనియె :

కనుము పార్థ నా రూపము లేదు హాని
ఎన్న శత సహస్రములగు చుండు వాని
నానా విధములై దివ్యములైన వాని
నానా వర్ణములైన యాకృతుల వాని

6. భరతశ్రేష్ఠ చూడు వసువులందరను
రుద్రులు నశ్వినులను మరుత్తలను
చూడు ఎపుడు చూడని తీరులన్ని
నా రూపంబులు ఆశ్చర్యకరములన్ని

7. గూడాకేశ చూడు చూడు నాశరీరమందు
చూడు మొకచోట చేరు వేరు వేరుండు వాని
చూడు జగములన్ని చరాచరములైన వాని వాని
చూడు దేని చూడ నిచ్ఛింతు దాని దాని

8. భక్త సత్తమ నీచక్షువుల చేత చూడ ***శక్ష్యంబు*** కాదు
నాదు శరణొంది నీవు నన్ను చాల కోరినావు
యిత్తు నీకు యన్ని చూడ గల్గు దివ్య చక్షు
నిదుగో చూడు విశ్వరూప యోగమైశ్వరంబు

సంజయ ఉవాచ।

9. ఏవముక్త్వా తతో రాజన్ **మహాయోగేశ్వరో** హరిః ।
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్ ॥

10. అనేకవక్త్రనయన మనేకాద్భుతదర్శనమ్ ।
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ॥

11. దివ్యమాల్యామ్బరధరందివ్యగన్ధానులేపనమ్ ।
సర్వాశ్చర్యమయందేవమనన్తం విశ్వతోముఖమ్ ॥

12. దివి సూర్యసహస్రస్య భవేద్యుగదుత్థితా ।
యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః ॥

13. తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవస్తదా ॥

14. తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః ।
ప్రణమ్య శిరసా దేవం కృతాఞ్జలిరభాసత ॥

వ. సంజయుడిట్లనియె :

9. ఆ రీతి సెలవిచ్చి రాజ యపుడు
హరి **మహా యోగేశ్వరుండు**
పార్థునకు నిచ్చె దర్శనంబు
పరమంబు రూపమైశ్వరంబు

10. అనేక వక్త్ర నయనంబు
అనే కాద్భుత దర్శనంబు
అనేక దివ్యాభరణంబు
అనేకోద్యతాయుధంబు

11. దివ్య మాల్యాంభర ధరంభు
దివ్య గంధానులేపనంబు
సర్వాశ్చర్య మయంబును
దివ్యానంత విశ్వతో ముఖము

12. మహా ప్రకాశము బ్రహ్మకాంతి
సహస్ర సూర్యులొక్కసారి
ఊహ కందకనుప్పొంగు సమము
మహాత్ముని దేజంబు యపుడు

13. అవుర ! పాండవుండు జూచెనందు
దేవ దేవుని దివ్య దేహమందు
వేర్వేరుగ నుండు జగములన్ని
దివ్యమై ఏకస్థమై వెలుగు చుండి

14. అంత విస్మయముతో నిండి యపుడు
స్వదేహము జలదరించి ధనజంయుడు
పూర్తిగ త వంచి గద్గదము తోడ
ఆ దేవునికి కృతాంజలి చేసి యిట్టులనియె

అర్జున ఉవాచ।

15. పశ్యామి దేవాంస్తవ దేవ దేహే
సర్వాంస్తథా భూతవిశేషసఙ్ఘాన్ ।
బ్రహ్మాణమీశం కమలాసనస్థ
మృషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥

16. అనేక బాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనన్తరూపమ్ ।
నాన్తం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర **విశ్వరూపమ్** ॥

17. కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్ ।
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తా
ద్దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్ ॥

18. త్వమక్షరం పరమం వేదితవ్యం
భో.ప.25 త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
భో.ప.26 త్వమవ్యయశ్శాశ్వతధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే ॥

వ. అర్జునుండిట్లనియె :

15. చూచితి దేవా నీ శరీర మందున
దేవతలందర సర్వ భూతముల
కమలాసనునీ బ్రహ్మనీశ్వరుని
సర్వ ఋషులను దివ్య సర్పముల

16. అనేక బాహూదర వక్త్రనేత్రుల
సర్వము నందు ననంత రూపుల
ఆది మధ్యము నంతము లేని
విశ్వేశ చూతును **విశ్వరూపమును**

17. కిరీటి చక్రీ గధను ధరింతువు
సర్వము నందు దీప్తి మంతుడవు
దుర్నీరిక్ష్య మిరుమిట్లు గొలిపెను
సూర్యానిలాగ్నుల వెలుగు వలె నంతము లేక

18. అక్షర పరమము వేదితవ్యము
విశ్వము నందు పరమ నిధానము **భో.ప.25**
శాశ్వత నిత్యము ధర్మ గోప్తము **భో.ప.26**
పురుష సనాతన నన్నియు నీవే

19. అనాది మధ్యాన్తమనన్తవీర్య
మనన్తబాహుం శశిసూర్యనేత్రమ్ ।
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపన్తమ్ ॥

20. ద్యావాపృథివ్యోరిదమన్తరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్ ॥

21. అమీ హి త్వాం **సురసంఘా** విశన్తి
కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి ।
స్వస్తీతి చోక్త్వైవ మహర్షిసంఘా
స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥

22. రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ ।
గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘా
వీక్షన్తే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥

23. రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదమ్ ।
బహూదరం బహుదంష్ట్రాకరాలం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితా స్తథాఽహమ్ ॥

24. నభఃస్పృశం దీప్తమనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్ ।
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాన్తరాత్మా
ధృతిం న విన్దామి శమం చ విష్ణో ॥

25. దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానల సన్నిభాని ।
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస ॥

26. అమీచ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసఙ్ఘైః ।
భీష్మో ద్రోణస్సూతపుత్ర స్తథాఽసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥

27. వక్త్రాణి తే త్వరమాణా విశన్తి
దంష్ట్రాకరాలాని భయానకాని ।
కేచిద్విలగ్నా దశనాన్తరేషు
సందృశ్యన్తే చూర్ణితైరుత్తమాఙ్గైః ॥

28. నానారూపైః పురుషైర్యోద్ధమానా
విశంతి తేవక్త్ర మనంతరూపమ్ ।
యోధిష్ఠిరాధార్తరాష్ట్రశ్చ యోధాః
శస్త్రైః కృత్తా వివిధైఃసర్వ ఏవ ॥

19. అనాదిమధ్యాంత అనంత వీర్యము
అనంత బాహు శశి సూర్య నేత్రము
దీప్తహుతాశన వక్త్ర బహుళము
విశ్వ తాపకము నీ తేజోరూపము

20. ఈ పృథ్వి యాకాశమంతర మందున
అన్ని దిక్కులను నిండి యుండితివి
అద్భుత మద్భుత ముగ్రరూపము
చూచి వణికెను సర్వ ప్రపంచము

21. నిన్ను జొచ్చుదురు **సుర సంఘములన్ని**
నిన్ను కీర్తింతురు భీత మనస్కులు
స్వస్తి జెప్పెదరు కూడ మహర్షులందరు
స్తుతియించెదరు పూర్ణ స్తోత్రముల

22. రుద్రాదిత్యులు వసువులు సాధ్యులు
విశ్వలశ్వినులు మరుత్తులందరు
గంధర్వ యక్షులు సిద్ధాసురులు
వీక్షింతురు నిను విస్మితంబున

23. మహత్త్వ రూప బహు వక్త్రనేత్ర
మహాబాహు బహు బాహూరుపాద
బహూదర బహు కరాల దంష్ట్రా
లోకము బెదిరెను నేను బెదిరెద

24. నభ స్పృశము దీప్తమనేక వర్ణము
వ్యాత్తాననము దీప్తమనేక నేత్రము
చూచి మనమున బెదిరి యుండెద
విష్ణు దేవ నీవు శమము బొందవ

25. తెరచిన కోరల ముఖముల జూచి
కాలానలములు మంటలు మండగ
దిశలు దెలియక భ్రాంతుడనగుదు
శాంతము దేవేశ జగన్నివాస

26. అందున జూడ యీ ధృతరాష్ట్ర పుత్రులు
అవనిరాజులు యోధాను యోధులు
భీష్మ ద్రోణులు సూతపుత్రుడు
మన వారెందరో యోధ ముఖ్యులు

27. వడి వడి పోయి నీ నోరుల జేరి
కోరల లోన కర కర లాడుచు
విడుపు పొందక విలవిలాడుచు
పొడి పొడి యగుచు కానుపించెను

28. నానా రూపముల వారు పురుషులు యుద్ధము చేయువారు
ప్రవేశింతురు నీ వక్త్రము అచింత్య రూపమైన దాని
యుదిష్ఠర ధ్రుతరాష్ట్రుల యోధులైన వారు
వివిధ శస్త్రముల ధరించిన వారందరు కూడ

29. త్వత్తేజసా విహితా నూనమేవ ।
తథాహీమే త్వచ్ఛరీర ప్రవిష్టాః ॥

30. యథా నదీనాం బహవోఽమ్బువేగా
స్సముద్రమేవాభిముఖా ద్రవన్తి ।
తథా తవామీ నరలోకవీరా
విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి ॥

31. యథా ప్రదీప్తం జ్వలనం పతఙ్గా
విశన్తి నాశాయ సమృద్ధవేగాః ।
తథైవ నాశాయ విశన్తి లోకా
స్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః ॥

32. లేలిహ్యసే గ్రసమానస్సమన్తా
ల్లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః ।
తేజోభిరాపూర్య జగత్సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపన్తి విష్ణో ॥

33. ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద ।
విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం
భో.ప.26 **భో.ప.27** న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥

29. నీ తేజమున విహితులైన వారి జూచుచుంటి
అట్లె నీ శరీరమున ప్రవేశించుచుండి

30. నదీ నదములు బహు వేగము తోన
సముద్ర ముఖమున జారు చుండును
నా రీతిగ నీ నరలోక వీరులును
తెరచిన నోరుల చేరు చుందురు

31. పారి పురుగులు బహు వేగము తోన
దీపము నందున కాలు చుండును
నా రీతిగ యెందరో వీర శూరులు
నీ మండెడి నోరుల మాడు చుందురు

32. మండెడు నోరుల మనుజుల మ్రింగుచు
కబళించుచు నీ కడుపున వేతువు
విష్ణుదేవ నీవిపరీత విధముల
విశ్వము నంతయు వేడిజేసితివి

33. చెప్పుము నాకు నీవు యెవ్వరవు
యుగ్రరూపమున యుండిన నీవు
అంతము లేని ఆదిపురుషుడ
తెలియగ లేను దెలియచెప్పుము **భో.ప.26**

శ్రీ భగవానువాచ ।

34. నారాయణోఽహం పురుషః శివోఽహం
బ్రహ్మోఽహమస్మి సకలోఽహమస్మి ।
పూర్ణోఽహమీశశ్చ పురాతనోఽహం
హిరణ్మయో జ్ఞాన రూపోఽహమస్మి ॥

35. కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।
ఋతేఽపి త్వా న భవిష్యన్తి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥

36. తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ ।
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥

37. ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాఽన్యానపి **వీరయోధాన్** ।
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్ ॥

సంజయ ఉవాచ ।

38. ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య
కృతాఞ్జలిర్వేపమానః కిరీటీ ।
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం
సగద్గదం భీతభీతః ప్రణమ్య ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె : **భో.ప.27**

34. నారాయణుండు పురుషుండు శివుడు నేను
బ్రహ్మమును నేను సకలమ్ము కూడ నేను
పూర్ణము నేను ఈశ్వరుండు పురాతనుండు నేను
హిరణ్మయుండు జ్ఞాన రూపుండు నేను

35. లోక క్షయ కారకుండ కాలుండ నేను
లోక సంహర్తకుడను హర్త గూడ నేను
లేకున్న యున్న నీవు యీ వీరవీరులు
యిక జీవించి యుందరు యుండ బోరు

36. అర్జున లెమ్ము యశము పొందు
శత్రుల జయించి రాజ్యము ననుభవించు
వీరు యందరు యప్పుడె జంప బడిరి
పేరు పొందుము నిమిత్త మాత్రుడవు కమ్ము

37. ద్రోణుండు భీష్ముడు మరియు జయద్రథుడు
కర్ణుండు మరి వేరు **వీరయోధులును** గూడ
మున్నె మడిసిరి నీవు రంగమున జంపు
రణము జేయు భయము వీడు గెలుపులెమ్ము

వ. సంజయుండిట్లనియె :

38. అంత కేశవుడిట్లు చెప్పి యున్న
కృతాంజలి దోడ కిరీటి యపుడు
యెంతయు విధేయుడై కృష్ణ దోడ
గద్గదము భయముతో మ్రొక్కు చుండి

అర్జున ఉవాచ।

39. స్థానే హృశీకేశ తవ ప్రకీర్త్యా
జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ ।
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి
సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః ॥

40. కస్మాచ్చ తే **న నమేయు**ర్మహాత్మన్
గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే ।
అనన్త దేవేశ జగన్నివాస
త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥

41. త్వమాదిదేవః పురుషః పురాణ
స్త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
వేత్తాఽసి వేద్యం చ **పరమం చ** ధామ
త్వయా తతం విశ్వమనన్తరూప ॥

42. వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాఙ్కః
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।
అనాదిమానప్రతిమప్రభావః
సర్వేశ్వరః సర్వమహావిభూతే ॥

43. నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోఽపి నమో నమస్తే ।
నమః పురస్తాదథ పృష్ఠతస్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ ॥

44. నహిత్వదన్యః కశ్చిదస్తీహ దేవ
లోకత్రయే దృశ్యతేఽచిన్త్యకర్మా ।
అనన్తవీర్యామితవిక్రమస్త్వం
వ్యాప్నోషి సర్వం చ తతోఽసి సర్వః ॥

45. సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ హే యాదవ హే సఖేతి ।
అజానతా మహిమానం **తవేమం**
మయా ప్రమాదాత్ప్రణయేన వాపి ॥

46. యచ్చావహాసార్థమసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు ।
ఏకోఽథవాప్యచ్యుత తత్సమక్షం
తత్క్షామయే త్వామహమప్రమేయమ్ ॥

47. పితాసి లోకస్య చరాచరస్య
త్వమస్య **విశ్వస్య** గురుర్గరీయాన్ ।
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో
లోకత్రయేఽప్య ప్రతిమ ప్రభావ ॥

48. తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం
భో.ప.27 ప్రసాదయే త్వామహమీశ మీడ్యమ్ ।
భో.ప.28 పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్ ॥

వ. అర్జునుండిట్లనియె :-

39. చేరి నీ పేరు ప్రకీర్తించి సంతసించువారు
వారు సిద్ధ సమూహములు నమస్కరించు వారు
నీ రూపమును చూచి భయపడి పోవు వారు
వారు రాక్షసులు దిక్కు దిక్కుకు పరిగెత్తు వారు

40. సదసత్తు నీవు అక్షరంబును నీవు
ఆత్మ జ్యోతి జగన్నివాస అనంత దేవేశుడీవు
ఆదికారణంబు నీవు మరి బ్రహ్మంబు నీవు
ఎందుకు మహాత్ముడ ! **వారు నమస్కరించ రాదు**

41. ఆది దేవుడవు నీవు పురాణ పురుషుడవు నీవు
అంతయు విశ్వమునకు పరమ నిధానంబు నీవు
వేత్తవు వేద్యంబు నీవు **పరమమ్ము** ధామంబు ***గూడ***
కాంతి మంతుడవు నీవు విశ్వము నావరింతు నీవు

42. చూడ వాయు యమాగ్నులు వరుణ శశాంకులు నీవు
వెండి ప్రజాపతివి మరి ప్రపితామహుడు నీవు
అనాదిమానుడు అప్రతిమప్రభావుండు నీవు
సర్వేశ్వరుడు సర్వ మహా విభూతి నీవు

43. దండములు దండములు వేయి దండములు నీకు
దండమ్ము దండములు మరల దండములు నీకు
మున్ను దండములు మరియు వెనుక దండములు
అన్ని వైపుల నుండి నీకు చాలచాల దండములు

44. నీవు తప్ప మూడు లోకముల వేరేది లేదు
దేవ ! అచింత్య కర్మముతో అంతట కనిపింతువీవు
అనంత వీరుడవు నీవు విక్రమ రూపంబు నీవు
అంతట వ్యాపింతువు మరియు సర్వంబు నీవు

45. నిన్ను దెలియక నీవు నా సఖుడవనకొనుచు
కృష్ణ యాదవ సఖుడ బావ బాంధవా యనుచు
ఈ నీ మహిమ యెంతయును యెరుగ లేకుండి
నిన్ను పొరపాటుతో గాని మరి అలవాటు నైన

46. మనక ఎగతాలి కొరకు ఏమరింపు గను
తినునపుడు వినునపుడు తిరుగుచున్నపుడు
కాని పడుకున్న కూర్చున్న నిలుచున్న యపుడు
కాని మాటలన్నవి అప్రమేయ క్షమియించుమయ్య

47. సర్వ చరాచరముల యొక్క తల్లిదండ్రివి నీవు
గురువులకు గురువు మరి **విశ్వ**పూజ్యుండు నీవు
సరి సమానము నీకు మూడు లోకముల లేదు
మరియు నీకన్న మించ గలుగు వాడెవడైన లేడు

48. ప్రణామంబు జేతు సాగిలబడి కాయంబు తోడ **భో.ప.27**
నన్ను సహించుము నీవు సహించ కలుగు వాడ **భో.ప.28**
తనయుని దండ్రి సఖుడు దన సఖుని గూడ
దన ప్రియను ప్రియుడెట్లు సహింతురట్లు చూడ

49. దివ్యాని కర్మాణి తదాద్భుతాని
పూర్వాణి పూర్వా ఋషయః స్మరంతి ।
నాన్యోస్తి కర్తా జగస్త్వమేకో
ధాతా విధాతా చ విభుర్భవశ్చ ॥

49 నీ దివ్య కర్మములనద్భుతమైన వానివన్ని
పూర్వతర పూర్వ ఋషులు స్మరియించుచుండ్రు
ఒక్క నీవె జగద్గురవు, వేరెవరు లేరు
ధాత, విధాత, విభువు, భవుడు కూడ నీవు

50. తవాద్భుతం కిం న భవేదనహ్యం
కిం నాశక్యం పరతః కీర్తయిష్యే ।
కర్తాపి సర్వస్యతః స్వయంవై
విభోతతః సర్వమిదం తమేవ ॥

50. అద్భుతము నీకేమి ? అసహ్యము నీకేమి కూడ
అశక్యము నీకేది ? పరమాత్మ కీర్తింతు నిన్ను
సర్వకర్తవు స్వయము నీవోయి దేవ
కావున విభూ ! ఈ సర్వము నీవె, వేరేది లేదు

51. అత్యద్భుతం కర్మ న దుష్కరంతే
కర్మోపమానం న హి విద్యతే తే ।
న తే గుణానాం పరిమాణమస్తి
న తేజసో నాపి బలస్య నర్దే ॥

51. అత్యద్భుతము నీ కర్మ నీకు దుష్కరము లేదు
నీ కర్మకుపమానమ్ము మరి వేరు లేదు
నీ గుణములకు పరిమాణమ్ము లేదు
నీ తేజమునకు బలముకు సరియేది లేదు

52. అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే ।
తదేవ మే దర్శయ దేవ రూపం
ప్రసీద దేవేశ జగన్నివాస ॥

52. అదృష్ట పూర్వమును జూచి యానందమైన
వ్యధింతంబు యగును నాకు భయము యగును
నీ దివ్య రూపము నాకిపుడు చూపించు దేవ
శాంతము ఈశ శాంతము దేవేశ జగన్నివాస

53. కిరీటినం గదినం చక్రహస్త
మిచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ ।
తేనైవ రూపేణ **భుజద్వయేన**
సహస్రబాహో భవ విశ్వమూర్తే ॥

53. సహస్రాయుధ చాలు విశ్వరూపంబు చాలు
చక్రహస్తుడగుచు గదాదరుడు యగుచు
కిరీటము దోడ మరియు చిరునవ్వు దోడ
నీ **భుజద్వయ** రూపంబు నిపుడు చూపించు నాకు

శ్రీ భగవానువాచ ।

వ. శ్రీ భగవానుండిట్లనియె :

54. మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శిత మాత్మయోగాత్ ।
తేజోమయం విశ్వమనంత మాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥

54. ఆత్మ యోగము వలన కలిగి యుండె
ఆత్యంత దివ్యము పరమ దర్శనంబు
ఆద్యంబు దేజంబు మరి యనంతంబు
కాదు ఎవరికి నాప్రసన్నత వలన గాని

55. న వేదయజ్ఞాధ్యయనైర్నదానైః
న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః ।
ఏవం రూపంశక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥

55. వేద మంత్రములు వల్లించి నంత గాదు
శాస్త్రములను చదివినంత గాదు
యజ్ఞములను ఎంత జేయించగాదు
ఉగ్ర తపముల యుండినంత గాదు
దానములెన్ని జేసినంత గాదు
వాదములన్నియు వాదించినంత గాదు
క్రియా కర్మములు కొల్లలు జేయ గాదు
ఏమి జేయకున్న ఎపుడైన ఎంత గాదు

56. మాతే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।
వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥

56. ఈ విశ్వ**రూప**దర్శన**మిది** వానివలన **శక్యంబు** గాదు
విశ్వరూపము వలన నీకేమి భయము
నీవు యెంతయు వ్యధ జెంద వలదు
పూర్వ రూపము జూపింతు ప్రీతి జూడు

సంజయ ఉవాచ ।

వ. సంజయుండిట్లనియె :-

57. ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః ।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా ॥

57. అంత యర్జునుకు జెప్పి వాసుదేవుండు
అతడడిగినట్టి రూపు జూపించె
భీత మనస్కునకు నభయంబు నిచ్చి
శాంతమ్ము పొంది సామ్యంబు జూపె

అర్జున ఉవాచ।

58. దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।
ఇదానీమస్మి సంవృత్తస్సచేతాః ప్రకృతిం గతః ॥

శ్రీ భగవానువాచ।

59. సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥

60. నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ॥

61. భక్త్యా త్వనన్యయా **శక్యోహ్యమేవం**విధోఽర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప ॥

62. మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః ।
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం ఏకాదశోఽధ్యాయః ॥౧౧॥

వ. అర్జునుండిట్లనియె :-

58. మనుష్య రూపమును మరల జూచితిని
జనార్దన సౌమ్య రూపము చల్లనిది నీది
నేను స్వస్థత పొందితిని సంతోషమాయె
ధన్యుడను నిను జూడంగ ఓ శాంతి పురుష

వ. శ్రీ భగవానుండిట్లనియె :

59. నీవు జూచిన రూపంబు దుర్లభంబు
దేవతలు వారు దర్శించ కోరుచుండ్రు
దివ్య దర్శనంబు దుర్లభంబైన దాని
నీవు జూడ గల్గితి కిరీటి శుభము జయము

60. వేదముల వలన దపము వలన గాదు
ఏ దానములు యజ్ఞముల వల్లగాదు
అది ఆ విధముల శక్యంబు గాదు
ఆదర్శనంబది కిరీటి కలిగె నీకు

61. సుదర్శనంబు **శక్యమగు** ననన్య భక్తి చేత
పొంద వచ్చు **నన్నును** దెలియ వచ్చు
భక్తి కల్గిన వానికి అర్జున ! నేనభయమిత్తు
భక్తి కలిగిన వానికి నే నభయమిస్తు

62. నాదు కర్మలు చేసి నన్ను తలచు చుండు
నాదు భక్తుడై యాసక్తుల వదలి యుండు
భూతములన్నిటి యందు వైరము లేక యుండు
నతడు నన్ను తప్పక యెపుడు పొందు చుండు

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు పదునొకండవ అధ్యాయము ॥11॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ ద్వాదశోఽధ్యాయః ౧౨ ॥

అర్జున ఉవాచ।

1. ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే ।
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః ॥

శ్రీ భగవానువాచ।

2. మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే ।
శ్రద్ధయా పరయోపేతా స్తేమే యుక్తతమా మతాః ॥

భో.ప.28

భో.ప.29

3. యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం **మాముపాసతే** ।
సర్వత్రగమచిన్త్యం చ కూటస్థమచలం ధ్రువమ్ ॥

4. సంనియమ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః ।
తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః ॥

5. క్లేశోఽధికతరస్తేషాం **సర్వత్రావ్యక్తచేతసామ్** ।
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే ॥

6. యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః ।
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే ॥

7. తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ।
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్ ॥

8. మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ ।
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు పండ్రెడవ అధ్యాయము 12 ॥

వ. అర్జునుండిట్లనియె :-

1. అందు సతత యుక్తులగు భక్తులందు
కొందరు నిన్ను దివ్య మూర్తిని గొలచు వారు
కొందరు అక్షరమవ్యక్తమును దలచు వారు
యందు యోగ వేత్తలు యేరు దెలుపు మిందు

వ. శ్రీ భగవానుండిట్లనియె :

2. మదినావేశ్యము నా యందు జేసి
నిత్య యుక్తుడై యుపాసించు నెవరు **భో.ప.28**
శ్రద్ధ గూడి నన్నెపుడు గొలచు నెవరు **భో.ప.29**
అతడు యుక్త తముడని నేనుయందు

3. అక్షరము అనిర్దేశ్యము యైన దాని
అవ్యక్తము యంతట యుండు దాని
అచింత్యము అనంతమైన దాని
కూటస్థమై దానుకొలువుండు దాని
అచలమై ఆత్మస్థమై యుండు దాని
ధ్రువమై మరిధృఢమై వెలయుదాని
అన్నింటి లోపల అలరు చుండు దాని
చేరి యన్నింటి చైతన్య మిచ్చు దాని

4. ఇంద్రియ గ్రామములు సంయమించి
సర్వత్ర సమ బుద్ధి చూపియుంచి
సర్వ ప్రాణులకు హిత మొనర్చ దలచి
నన్నుపాసించు నతడు చేరి నన్ను పొందు

5. ***సర్వత్ర అవ్యక్తసక్త చేతసులు*** నడచు నట్టి
తోవ అధిక తర క్లేశంబు కల్గుతోవ
అవధి దేహముది విడువలేని యపుడు
అవ్యక్త మార్గమది దుఃఖమగును

6. అన్ని కర్మములు నా యందు సన్యసించి
మనము నెపుడు నా యందు చేర్చి నిలిపి
అనన్య యోగ ధ్యానంబు చేయు చుండి
నన్ను కొలిచి యుపాసించు చుండు నెవడు

7. మృత్యు సమమై యుండు దాని నుండి
లోతు సంసారపు మొసలి పట్టు నుండి
యుద్ధరించి వాని గట్టు నెక్కించ గలను
పార్థ నన్ను నమ్మిన వాడు మునగ బోడు

8. నా యందు మనము స్థిరముగా నిలుపు
నా యందు బుద్ధిని నివేశము చేయు
నా యందు యాపైన నేమగును వదులు
నా యందు తప్పక నివసించ గలవు

9. **అథావేశయితుం** చిత్తం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనఞ్జయ ॥

9. **ఒకవేళ** చిత్తము **నాయందు ఆవేశము చేయుకొరకు**
మనస్థిరత్వమది శక్యంబు కాకుండు నేని
ధనంజయ అభ్యాసము చే యోగమగును
యెన్న అభ్యాసము వల్ల నసంభవము లేదు

10. అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥

10. ఇంక అభ్యాసము చేయ లేకుండు వేని
నా గూర్చి కర్మలకు యుక్తుడవు కమ్ము
నా కోసము కర్మము చేయు చున్న వాడు
చక్కగ సిద్ధి కొంత కాలమున పొందు

11. అథైతదప్యశక్తోఽసి కర్తుం **మద్యోగమాస్థితః** ।
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥

11. కర్మలు నా గూర్చి ఒక వేళ నీవు
నా **యోగమునందాస్థితమై** చేయలేకుండునేని
కర్మ ఫల త్యాగము నీవు చేయుచుండు
కర్మ ఫల త్యాగమును చేయుచుండు వాడు
కర్మలను చేసియు చేయకుండు వాడు

12. శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।
ధ్యానాత్కర్మఫలత్యాగస్త్యాగా**చ్ఛాంతిర్నిరంతరా** ॥

12. కన్న జ్ఞానంబు శ్రేయంబు నభ్యసంబు కన్న
ఎన్న ధ్యానంబు శ్రేయంబు జ్ఞానంబు కన్న
మిన్న కర్మ ఫల త్యాగంబు ధ్యానంబు కన్న
అన్న త్యాగంబు వల్ల కల్గు ***నిరంతరశాంతి*** నీవు కన్న

13. అద్వేష్టా సర్వభూతానాం మైత్రిః కరుణ ఏవచ ।
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥

13. సర్వ భూతముల సమ ద్రష్ట యెవడు
అందరి యందును అద్వేష్ట యెవడు
మైత్రికరుణల మరియుండు నెవడు
సుఖ దుఃఖములందు సమము నెవడు
మమకారము మాసి యుండు నెవడు
తన యహంకారము త్రోసి యుండు నెవడు
సంతుష్టుడై దా చిరము యుండు నెవడు
సతత యోగమున సరి యుండు నెవడు

14. సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।
మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః ॥

14. యతాత్ముడై మరి వెలుగు నెవడు
దా ధృడనిశ్చయుడై నిలుచునేడు
బుద్ధి మనముల నాకిచ్చు నెవడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

15. యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః ।
హర్షమన్యుభయక్రోధైర్ముక్తో యస్స చ మే ప్రియః ॥

15. ఎవరి వలన జగముకు భయము లేదు
ఎవరికి జగము వలన భయము లేదు
హర్షంబుక్రోషంబు భయము క్రోధముల నుండి
ముక్తుడు వీడు నతడు భక్తుడు నాకు ప్రియుడు

16. అనపేక్ష శ్శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః ।
సర్వారంభఫలత్యాగీ యోమద్భక్తస్స మే ప్రియః ॥

16. ఉదాసీనుడు యనపేక్షుడతడు
గతవ్యథుడు శుచిర్దక్షుడతడు
అంత ***సర్వారంభఫలత్యాగి*** యతడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

17 యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।
శుభాశుభ ***ఫల***త్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥

17. మదిని పొంగడు క్రుంగడతడు
దాద్వేషము కాంక్షలను వీడు
సదా శుభాశుభ ***ఫల***త్యాగి వాడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

18. సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః ।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సఙ్గవివర్జితః ॥

18. మిత్రుల నెట్లు మన్నించు చుండు
శత్రువులందట్లు సంచరించు
సమ్మాన మెట్లు సరి ధరించు చుండు
యవమానము యట్లు భరించు చుండు
శీతోష్ణము లెట్లు చేరు పారుచునుండు
సుఖ దుఃఖముల నట్లు చరించు చుండు
పొగడ్తలనెట్లు పొంగి పోకుండు
నిందల నట్లు నింత కుంగకుండు

19. తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సంతుష్టో యేనకేనచిత్ ।
అనికేతః స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః ॥

19. సదా సముడు సంగ వర్జితుండు
సంతుష్టుడు యన్నింట యుండు
సుస్థిర బుద్ధి అనికేతుండు వాడు
నతడు భక్తుడు నాకు ప్రియుడు

20. యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే ।
శ్రద్దధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః ॥

భో.ప.29
భో.ప.30

20. ధర్మామృతము నైన దీని నెవరు
మర్యాద యథాక్రమమునుపాసించువాడు **భో.ప.29**
పూర్తి శ్రద్ధ కల్గి చేయువారు **భో.ప.30**
వారు భక్తులు నాకు చాల ప్రియులు

ఇతి శ్రీ భగవద్గీతాయాం ద్వాదశోఽధ్యాయః ॥౧౨॥

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు పన్నెండవ అధ్యాయము ॥ 12 ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ త్రయోదశోఽధ్యాయః ౧౩ ॥

శ్రీ భగవానువాచ।

1. ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।
ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ॥

2. ఇదం శరీరం కౌన్తేయ క్షేత్రమిత్యభిధీయతే ।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥

3. క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ।
క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తత్జ్ఞానం మతం మమ ॥

4. తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥

5. ఋషిభిర్బహుధా గీతం ఛన్దోభిర్వివిధైః పృథక్ ।
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః ॥

6. మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్త మేవ చ ।
ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః ॥

7. ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సఙ్ఘాతశ్చేతనా ధృతిః ।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్ ॥

8. అమానిత్వమదమ్భిత్వమహింసా క్షాన్తిరార్జవమ్ ।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః ॥

9. ఇన్ద్రియార్థేషు వైరాగ్యమనహంకార ఏవ చ ।
జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్ ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు పదమూడవ అధ్యాయము 13 ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :

1. ప్రకృతి యేది పురుషుండు నెవరు
క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు
మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది
భారత అదియంత చెప్పెద వినుము నీవు

2. తెలియు శరీరమును క్షేత్రమంద్రు
తెలిసిన దాని వాని క్షేత్రజ్ఞుడంద్రు
తెలిసిన వారికివి రెండు దెలియు
తెలియ జెప్పెద నీవు దెలిసి కొనుము

3. సర్వ క్షేత్రములందు వెలిగియున్న
క్షేత్రజ్ఞుడ నేను భారత నీవు కన్న
క్షేత్ర క్షేత్రజ్ఞుల జ్ఞానంబదియె జూడ
పరమ జ్ఞానంబు చాల తరచి చూడ

4. క్షేత్రంబు యెట్లు దాని విధము లెట్లు
యది పుట్టెనెట్లు దాని వికారంబు యెట్లు
క్షేత్రజ్ఞుడెట్లు నతని ప్రభావ మెట్లు
కొంత జెప్పెద నీకిపుడు వినుము నిట్లు

5. మహా ఋషుల చేత వేదముల చేత
బహు విధముల నది చాల చెప్పబడెను
సహేతువుల తోన వినిశ్చితంబు నయిన
బ్రహ్మ సూత్రములు కూడ చాల చెప్పినట్లు

6. భూతములు గొప్పవి నహంకారంబు
బుద్ధి మరి నవ్యక్తమదియ మూలంబు
ఇంద్రియ దశకము నొకటి మనంబు
ఇంద్రియ గోచరములు పంచకంబు

7. కోరిక ద్వేషంబు సుఖము దుఃఖంబు
మరియు సంఘటన ధృతి చేతనంబు
చేరి వీని సముదాయంబు సవికారంబు
నీరీతి క్లుప్తముగ వినుము క్షేత్రమ్ము

8. అదంబిత్వమ్ము యమానిత్వమ్ము
క్షాంతి యహింసా యార్జవమ్ము
శుద్ధియు యాచార్యోపాసనమ్ము
ఆత్మ వినిగ్రహమ్ము స్థైర్యమ్ము

9. ఇంద్రియార్థముల వైరాగ్యమ్ము
ఎందు నహంకార వివర్జితమ్ము
వ్యాధి జన్మ మృత్యువు జ్వరమ్ము
యందుండు దుఃఖ దోషాను దర్శనమ్ము

10. అసక్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు ।
నిత్యం చ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు ॥

10. అనాసక్తమును నిర్మమత్వమ్ము
ధన పుత్ర దార గృహములందు
ఎన్న నిత్య సమ చిత్తత్వమ్ము
అనిష్ట యిష్టము లందు నందు

11. మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణి ।
వివిక్తదేశ సేవిత్వమరతిర్జనసంసది ॥

11. అవిచలిత మనన్య యోగమ్ము
దైవ భక్తి నా యందుంచటమ్ము
వివిక్త దేశముల సేవనమ్ము
ఆవు జన సమూహ వర్జనమ్ము

12. **అధ్యాత్మజ్ఞాననిష్ఠత్వం** తత్త్వజ్ఞానార్థదర్శనమ్ ।
ఏతత్ జ్ఞానమితి ప్రోక్తమజ్ఞానం యదతోఽన్యథా ॥

12. **అధ్యాత్మ జ్ఞాన నిష్ఠత్వమ్ము**
తత్వ జ్ఞానార్థ దర్శనమ్ము
ఇది యంతయు జ్ఞానమంద్రు
ఇది లేని దాని నజ్ఞానమంద్రు

13. జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వాఽమృతమశ్నుతే ।
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥

13. కను జ్ఞేయమును గూర్చి చెప్ప బోదు
దేని దెలియగ గలుగు నమృతమ్ము
విను ఆదిలేని యాపరమబ్రహ్మ
యున్నదని లేనిదని చెప్పబడదు

14. **సర్వతః పాణిపాదం** తత్సర్వతోఽక్షి శిరోముఖమ్ ।
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥

14. ***సర్వత పాణి పాదంబు వరకు***
సర్వతోఽక్షి శిరో ముఖము నగుచు
సర్వత శ్రుతి మంతమగుచు
సర్వము నావరించి నట్టి దగుచు

15. సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్ ।
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥

15. సర్వేంద్రియ గుణా భాసమ్మునగుచు
సర్వేంద్రియ వివర్జితమ్ము నగుచు
సర్వభర్త యనాసక్తమ్ము నగుచు
సర్వభూత బాహ్యాంతరమ్ము నగుచు

16. బహిరన్తశ్చ భూతానామచరం చరమేవ చ ।
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాన్తికే చ తత్ ॥

16. నిర్గుణమ్మునై గుణ భోక్త గూడ యగుచు
చరమ్మును నరచమ్ము నగుచు
మరి సూక్ష్మమ్ము నవిజ్ఞేయమగుచు
దూరస్థము మరి దగ్గరకు నగుచు

17. అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ ।
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥

17. సర్వ భూతముల నవిభక్తమ్ము నగుచు
మరి విభక్తముగ స్థితమ్ము నగుచు
సర్వభూతముల పుట్టించు దగుచు
మరి భరించుయు గిట్టించు దగుచు

18. జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే ।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం **సర్వస్య హృది వేష్ఠితమ్** ॥

18. సర్వ జ్యోతులకు దాను జ్యోతి యగుచు
మరి తమసమున కావలయు నగుచు
పరమ జ్ఞానమ్ము జ్ఞేయమ్ము జ్ఞానమూలమ్ము
సర్వ హృదయములందు వేష్ఠితమ్ము

19. ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥

భో.ప.30
భో.ప.31

19. అది సమాసముగనట్లు క్షేత్రంబు **భో.ప.30**
ఇది జ్ఞానమ్ము మరియు జ్ఞేయమ్ము **భో.ప.31**
నాదు భక్తుడిట్లు దెలిసి నతడు
చెందగలుగు నా భావమ్మునతడు

20. ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతి సంభవాన్ ॥

20. ప్రకృతికి మరి పురుషునికి గూడ
అరయ ఆది లేదెంత చూడ
మరి గుణ వికారములన్ని గూడ
ప్రకృతి సంభవములు ఎంచి జూడ

21. కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।
పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥

21. కార్య కారణ కర్తృత్వమందు
ప్రకృతి హేతువని యందురందు
మరి సుఖ దుఃఖ భోక్తృత్వ మందు
పురుషుండు హేతువందురిందు

22. పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ ।
కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు ॥

22. ప్రకృతి యందుండి పురుషుండు
ప్రకృతిజంబులగు గుణము లందు
కారణంబు నది గుణ సంగంబు
మరి సదసద్యోని జన్మ పొందటంబు

23. **ఉపదేఽష్టానుమన్తా చ కర్తా** భోక్తా మహేశ్వరః ।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥

23. ***ఉపదేశమునిచ్చువాడు అనుమతినిచ్చువాడు గూడ కర్త*** భోక్త మరి మహేశ్వరుండు
పరమాత్మ అని చెప్పబడెను దేహమ్ము నందు
కాని దేహము నుండి వేరైన పరాపురుషుండు నతడు

24. య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైః సహ ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే ॥

24. ప్రకృతి యది గుణ సహితంబు ననియు
పురుషుండు దేహమున సాక్షి యనియు
సరి తెలిసి యున్న వాడు తెలియు వాడు
మరల వాడెప్పుడును దాను పుట్టబోడు

25. ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా ।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥

25. కొందరు తమ యాత్మ ధ్యానంబు వలన
ఆత్మను యాత్మ యందు తెలియ గలరు
కొందరు వారు సాంఖ్య యోగంబు వలన
కొందరు మరి కర్మ యోగంబు వలన

26. అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే ।
తేఽపి చాతితరన్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥

26. మరి కొందరు యిట్లు తెలియలేని వారు
వేరు వారి నుండి విని యుపాసించు వారు
దా శ్రుతి పరాయణులైనట్టి వారు కూడ
యా మృత్యువును తుది తరియించువారు

27. యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజఙ్గమమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ ॥

27. స్థావర జంగమంబులు కించిత్తు గూడ
యేవి గల్గుచున్నవి యన్నియును గూడ
మరి క్షేత్ర క్షేత్రజ్ఞుల సంయోగంబు వల్ల
అవును గల్గు భరతర్షభ దానిదెలియు

28. సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్ ।
వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి ॥

28. సరి సమముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి యుండు పరమేశ్వరుండు
మరి నవి నశించినను దా నాశంబుగాడు
నరయ నట్లు జూచు వాడు సరి చూచు వాడు

29. సమం పశ్యన్హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్ ।
న హినస్త్యాత్మనాఽఽత్మానం తతో యాతి పరాంగతిమ్ ॥

29. సరి సముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి పరమాత్మ తన యాత్మ చూడ
మరి యట్లు దెలియు వాడు హింసించ బోడు
పర యాత్మ దన యాత్మ మరి హింస యెట్లు

30. ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః ।
యః పశ్యతి తథాఽఽత్మానమకర్తారం స పశ్యతి ॥

31. యదా భూతపృథగ్భావమేకస్థ మనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥

32. అనాదిత్వా**న్నిర్మలత్వాత్ప**రమాత్మాఽయమవ్యయః ।
శరీరస్థోఽపి కౌన్తేయన కరోతి న లిప్యతే ॥

33. యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం నోపలిప్యతే ।
సర్వత్రావస్థితో దేహే తథ్థాఽఽత్మా నోపలిప్యతే ॥

34. యథాప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥

35. క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా ।
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాంతి తే పరమ్ ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం తత్రోదశోఽధ్యాయః ॥౧౩॥

30. సర్వ కర్మలు క్రియమాణంబులన్ని
ప్రకృతి చేతనని నీవు దెలిసి యుండు
కర్త ఆత్మ కాదని దా తెలియు వాడు
మరి నిజము యతడె దా దెలియు వాడు

31. వేరని భూతములు యనిపించు చుండు
పరమున భూతములు ఏకస్థముండు
పరము నుండి భూతములు విస్తరించు
నరయ నట్లు జూచు వాడు బ్రహ్మ పొందు

32. ***నిర్మలత్వమ్ము*** మరి అనాదిత్వమ్ము వలన
పరమాత్మ ఇది వినుము నవ్యయమ్ము
శరీరస్థమై యుండియు కౌంతేయ జూడ
కర్త గాదు మరి లిప్యంబు గాదు

33. ఏ యెట్లు సర్వ గతమై సూక్ష్మమైనందు వలన
నా యాకాశము దేని చేత నంట బడదు
ఆ యట్లు సర్వావస్థితమై దేహమందు వున్న
ఈ యాత్మ యెపుడు దేని చేత నంట బడదు

34. స్వ ప్రకాశమై దాను వెలుగుచున్నందు వలన
సర్వ లోకముల వెలిగించు ప్రభాకరుడు
నా రీతి స్వయము ప్రకాశింప జేయు చుండు
సర్వ క్షేత్రముల దన వెలుగు తోన విభుడు

35. క్షేత్ర క్షేత్రజ్ఞుల నంతరంబు నట్లు
దా తెలియు నెవరు జ్ఞాన చక్షు తోన
భూత ప్రకృతి మోక్షము తోవ దెలియ
చెందుచుండ్రు దాము పరమంబు వారు

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు పదమూడవ అధ్యాయము ॥ 13 ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ చతుర్దశోఽధ్యాయః ౧౪ ॥

శ్రీ భగవానువాచ।

1. పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ ।
యజ్ఞాత్వా మునయస్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥

2. ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః ।
సర్గేఽపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ ॥

3. మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్గర్భం దధామ్యహమ్ ।
సమ్భవస్సర్వభూతానాం తతో భవతి భారత ॥

4. సర్వయోనిషు కౌన్తేయ ! మూర్తయస్సమ్భవన్తియాః ।
తాసాం బ్రహ్మ మహద్యోని రహం బీజప్రదః పితా ॥

5. సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః ।
భో.ప.31 నిబధ్నన్తి మహాబాహో ! దేహే దేహినమవ్యయమ్ ॥ భో.ప.32

6. తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశకమనామయమ్ ।
సుఖసఙ్గేన బధ్నాతి జ్ఞానసఙ్గేన చానఘ ॥

7. రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సఙ్గసముద్భవమ్ ।
తన్నిబధ్నాతి కౌన్తేయ ! కర్మసఙ్గేన దేహినమ్ ॥

8. తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్ ।
ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత ॥

9. సత్త్వం సుఖే సఞ్జయతి రజః కర్మణి భారత ।
జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సఞ్జయత్యుత ॥

10. రజస్తమశ్చాభిభూయ సత్త్వం **భారత వర్ధతే** ।
రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా ॥

11. సర్వద్వారేషు దేహేఽస్మి న్ప్రకాశ ఉపజాయతే ।
జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం సత్త్వమిత్యుత ॥

12. లోభః ప్రవృత్తి రారమ్భః కర్మణామశమః స్పృహా ।
రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతవర్షభ ॥

13. అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ ।
తమస్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన ॥

14. యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రళయం యాతి దేహభృత్ ।
తదోత్తమవిదాం లోకా నమలాన్ప్రతిపద్యతే ॥

15. రజసి ప్రళయ గత్వా కర్మసఙ్గిషు జాయతే ।
తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే ॥

16. కర్మణస్సుకృతస్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలమ్ ।
రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్ ॥

17. సత్త్వాత్సఞ్జాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ ।
ప్రమాదమోహౌ **తమసోఽజ్ఞానమేవచ ॥**

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు పదునాల్గవ అధ్యాయము 14 ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :

1. మరల చెప్పెద నీకు మంచి జ్ఞానమ్ము వినుము
మునులు దానిని దెలియ మోక్ష స్థానంబు స్థిరము

2. అట్టి ధర్మముల నుండి నట్టి జ్ఞానమును జూడ
అది పుట్టుకయు లేదు అంతపు నాశంబు గూడ

3. మహద్బ్రహ్మ నాయోని మరియు నాది బీజంబు
సర్వ భూతములందు సంభవము నిజంబు

4. ఎందు నెందున గూడ నెవరేరు పుట్టుదురు
తల్లి దండ్రియును నేను దగ నాకు పట్టుదురు

5. సత్త్వ రజ స్తమములు సరి ప్రకృతిన బుట్టి భో.ప.31
బంధమగు దేహికిని పట్టి దేహమున జుట్టి భో.ప.32

6. సత్త్వంబు వెల్గు స్వచ్ఛంబు సరి చేయదది హాని
చాలనిచ్చును సుఖము జ్ఞాన బంధమది గాని

7. రజమాస్తకుల గుట్ట రంగు కోరికల పుట్ట
నర దేహినది పట్ట నిజ కర్మముల పిట్ట

8. తమస్సజ్ఞానపు మూట దేహికి మోహంపు దోట
ప్రమాదముల బాట పట్టించు నిద్రనది మాట

9. సత్త్వమది సుఖమిచ్చు చేరి కర్మంబు రజము
తమము జ్ఞానము గప్పు దప్పు చేయించు నిజము

10. రజస్తమములనణచి సత్త్వంబు **భారత ! వర్ధిల్లుచుండు**
సత్త్వతమముల రజస్సు రజస్సత్త్వముల తమము

11. ఎపుడు దేహ ద్వారములు యెరుకతో వెల్గుచుండు
అపుడు సత్త్వమది యందున పెరిగి యుండు

12. ఆశ ప్రవృత్తి లోభమ్ము నశాంతి పనుల లొల్లి
కానుపించు నెపుడు కల్గును రజము లొల్లి

13. మూర్ఖత చీకటి మరి మోహంపు హాని జడత
మనుజునకు కలుగు మీరని తమము చేత

14. మనుజు డెప్పుడు బోవు మరి సత్త్వ మందినంత
మంచి లోకము చెందు మహాత్ముల చేరు నంత

15. రజము నందున బోవ రాజసికుల చేరు
తమము నందున బోవ తామసికుల చేరు

16. సుకృత కర్మల జేయ స్వచ్ఛంబు సత్త్వ ఫలము
దుఃఖంబు రజో ఫలము తమము ఫలము తమము

17. సత్త్వంబు నిచ్చు జ్ఞానమ్ము సరిగ రజసు లోభమ్ము
ప్రమాద మోహములు **నజ్ఞానమిచ్చు తమము**

18. ఊర్ధ్వం గచ్ఛన్తి **సత్త్వేన** మధ్యే తిష్ఠన్తి రాజసాః ।
జగన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః ॥

19. నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి ।
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి ॥

20. గుణానేతానతీత్యత్రీన్దేహీ దేహసముద్భవాన్ ।
జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే ॥

18. పైకి బోవును **సత్వంబు** వలన మధ్యనే తిష్ఠించి రాజసి
నీచ గుణము వలన జేరు కిందకే తామసి

19. గుణము కాక ఇంకేరు కర్త ఏవరు కాలేరు
దేహి దాను యజమాని దేలి గుణము పాలేరు

20. కడు దేహ సముద్భవము గురి చేయునట్టి
మూడు గుణములకు దాను యతీతుడెవడు
వాడు జన్మ మృత్యువు జరా దుఃఖముల గూడ
విడచి యమృతత్వంబు పొందగలడు

అర్జున ఉవాచ।

21. కైర్లింగైస్త్రన్గుణానేతా నతీతో భవతి ప్రభో ।
కిమాచారః కథం చైతాం స్త్రీన్గుణానతివర్తతే ॥

వ. అర్జునుండిట్లనియె :-

21. గుణాతీతుడెట్లు నతనిలక్షణము లెట్లు
వాని యాచారమెట్లు మరి వర్తనంబెట్లు
దాను మూడు గుణములు తాను దాటునెట్లు
వినెద ప్రభువు చెప్పు నతని విధము లెట్లు

శ్రీ భగవానువాచ।

22. ప్రకాశం చ ప్రవృతిం చ మోహమేవ చ పాణ్డవ ।
న ద్వేష్టి సమ్ప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :

22. వినుము ప్రకాశవంతమగు సత్త్వంబు నెపుడు
విను ప్రవృత్తి రజసమ్ము మోహతమము నెపుడు
దనకు గల్గినంతట యతేడేమి దుఃఖింప బోడు
దనకు గల్గకున్న యతడపుడు యాశించ బోడు

23. ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే ।
గుణా వర్తన్త ఇత్యేవ **యోఽజ్ఞస్తిష్ఠతి నేంగతే** ॥

23. దానుదాసీను వలె యాసీనుడై యుండు నతడు
గుణముల చేత నెంతయు విచలించడతడు
గుణములిట్లు వర్తించునని తెలిసిన **జ్ఞాని ఎవరు**
మనమున గుణము లేమాత్రము అంటక తిష్ఠించి యుండునతడు

24. సమదుఃఖసుఖ**స్వస్థ** స్సమలోష్టాశ్మకాఞ్చనః ।
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః ॥

24. సుఖదుఃఖ**స్వస్థ**ముల సరి సమము చూచు నతడు
యెకటిగ మట్టి మాణిక్యంబు యెంచు నతడు
యిక ప్రియాప్రియముల సమముగ చూచునతడు
పొగడ్త నిందల సమముగ ధీరుడు భరించు నతడు

25. **మానవమాన**యోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః ।
సర్వారమ్భ**ఫలత్యాగీ** గుణాతీతస్స ఉచ్యతే ॥

25. **మరి మానావమానము** లొకటిగ మన్నించు నతడు
శత్రు మిత్రులందు సమ భావము చేయు నతడు
సర్వారంభ **ఫలత్యాగి**యై సరిగ దానుండు నతడు
నరయ పాండవ గుణాతీతుండగును నతడు

26. మాం చ యోఽవ్యభిచారేణ భక్తి యోగేన సేవతే ।
స గునాన్సమతీత్యైతా న్బ్రహ్మభూయాయ కల్పతే ॥

26. ఏరు నన్ను అవ్యభిచార భక్తి చేత
చేరి కొలతురు తలతురు శ్రద్ధ చేత
వారు గుణములన్నియు దాట గలరు
పరబ్రహ్మమును చెంద గలరు

27. బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహ మమృతస్యావ్యయస్య చ ।
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ ॥

27. అమృతంబు మరియు నవ్యయంబు
పరమ ధర్మంబు మరి శాశ్వతంబు
మరి ఏకాంతికమగు సుఖము యైన
యా బ్రహ్మమునకు యాశ్రయంబు నేను

ఇతి శ్రీ భగవద్గీతాయాం చతుర్దశోఽధ్యాయః ॥౧౪॥

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు పదునాల్గవ అధ్యాయము ॥ 14 ॥

శ్రీ భగవానువాచ।

1. ఊర్ధ్వ మూలమధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్ ।
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥

2. అధశ్చోర్ధ్వం ప్రసృతా**యస్య** శాఖా
గుణప్రవృద్ధా విషయప్రవాలాః ।
అధశ్చ మూలాన్యనుసన్తతాని
కర్మానుబన్ధీని మనుష్యలోకే ॥

3. న రూపమస్యేహ తథోపలభ్యతే
నాన్తో న చాదిర్నచ సమ్ప్రతిష్ఠా ।
అశ్వత్థమేనం సువిరూఢమూల
మసఙ్గశస్త్రేణ **శితేన** ఛిత్వా ॥

4. తతః పదం తత్పదం మార్గితవ్యం
యస్మిన్ గతే న నివర్తన్తి భూయః ।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥

5. ***సంప్రాప్తైనమృషయో జ్ఞానతృప్తాః***
కృతాత్మనో వీతరాగా ప్రశాన్తా ।
తే సర్వగ్ం సర్వతః ప్రాప్యధీరా
యుక్తాత్మనః సర్వమేవా విశన్తి ॥

6. నిర్మానమోహా జితసఙ్గదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః ।
ద్వన్ద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞై
ర్గచ్ఛన్త్య మూఢాః పదమవ్యయం తత్ ॥

7. ***వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థా***
సంన్యాస యోగేన చ శుద్ధసత్త్వాః ।
తే బ్రహ్మ లోకేషు పరాంత కాలే
పరామృతాః పరిముచ్యంతి దుఃఖాత్ ॥

8. న తద్భాసయతే సూర్యో న శశాఙ్కో న పావకః ।
యద్గత్వాన నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥

9. మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః ।
మనషష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :

1. ఊర్ధ్వమూలంబు నధఃశాఖంబు
అందు రశ్వత్థము నవ్యయంబు
చంధములు దేనివి పర్ణములు
అద్దాని తెలియ వేదములు దెలియు

2. పైన క్రిందకు పెరిగి **దీని** శాఖలుండు
గుణ ప్రవృద్ధ విషయముల చిగురు లుండు
మనుష్య లోక కర్మ బంధమగుచు నుండు
అను సంతతములై కింద మీద వేరులుండు

3. ఆ దాని రూపము ఇహ దెలియ రాదు
ఆది యంతము లేదు సంప్రతిష్ఠ లేదు
పెద్ద సువిరూఢ మూలమశ్వత్థమైన దాని
చేధించి **పదునైన** నసంగ శస్త్రంబు చేత

4. చూడ ఎవని నుండి యీ పురాణ ప్రవృత్తి జారె
అట్టి ఆది పురుషుడె శరణంబు యనుచు
ఎట్టి పదంబును చేర నివర్తనంబు లేదు
యట్టి పదంబె పరిమార్గివతవ్యగును

5. ***ఆ పదము సంప్రాప్తించి ఋషులు జ్ఞానతృప్తులైన వారు***
కృతాత్ములు వీతరాగులు ప్రశాంతులైన వారు
ధీరులు అన్ని విదముల అన్నింటి ప్రాప్తి చెంది
యుక్తాత్ములై పరమమ్ము ప్రవేశించు చుంద్రు

6. జిత సంగ దోషులు నిర్మాన మోహులు
ఆధ్యాత్మనిష్ఠులు వినివృత్త కాములు
ద్వంద్వ విముక్తులు సుఖ దుఃఖముక్తులు
అంత జూచువారు చేరుదురవ్యయంబు

7. ***వారు వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థులైన వారు***
మరి సన్యాస యోగమున శుద్ధ సత్త్వులైన వారు
పరాంత కాలమున బ్రహ్మ లోకముల యందు
పరామృతమున సర్వపరిముక్తి దుఃఖమ్మునుండి చెందుచుంద్రు

8. సూర్యుడు ప్రకాశింప జేయ లేడు
చంద్ర పావకులు వెలిగించ లేరు
చేరి దేనిని నివర్తించ బడరు
పరమ ధామంబది నాది దెలియు

9. అరయ జీవలోకమందు జీవమ్ము యగుచు
చేరి నాయంశ యది అతి సనాతనంబు
ప్రకృతి స్థానమందునుండి మనము గూడి
యారు యింద్రియముల కర్షించుచుండు

10. శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః ।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్ ॥

10. యెట్లు వాయువు దాను దాకి వీచునపుడు
పూల నుండి వాసనల దాను గ్రహించి పోవు
నట్లు ప్రభువు దాను యుండి వెడలు నపుడు
ఇల దేహము నండి ఆరింటి గ్రహించి పోవు

11. ***శ్రోత్రం*** చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ ।
అధిష్ఠాయ మనశ్చాయం విషయా నుపసేవతే ॥

11. ***శ్రోత్రంబు*** చక్షువు మరియు ఘ్రాణంబు
చర్మంబు నాలుక మరియు మనంబు
నరాధిప నధిష్ఠించుచుండి యతడు
మరి విషయములుప సేవించుచుండు

12. ఉత్క్రామన్తం స్థితం వాఽపి భుఞ్జానం వా గుణాన్వితమ్ ।
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥

12. వాని వెడలు వాని యుండు వాని
అనుభవించు వాని గుణాన్వితుని
కనలేరు మూఢులైనట్టి వారు
జ్ఞాన చక్షులు సరిగ చూడ గలరు

13. యతన్తో యోగినశ్చైనం పశ్యన్త్యాత్మన్యవస్థితమ్ ।
యతన్తోఽప్యకృతాత్మానో నైనం పశ్యన్త్యచేతసః ॥

13. యత్నము చేయునట్టి యోగులు చూడగలరు
యాత్మ యందు స్థితమైనట్టి వాని
యత్నము చేయుచున్నను యకృతాత్ములైన వారు
యాత్మ లోపల యచేతసులు చూడ లేరు

14. యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్ ।
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్ ॥

14. అంతయు జగముల భాసింప జేయు
ఆదిత్య తేజంబు యద్భుతంబు
అంతయె యగ్ని చంద్రుల వెల్గు గూడ
అంతయు నా ప్రకాశమెంత జూడ

15. గామావిశ్య చ భూతాని ధారయామ్యహ మోజసా ।
పుష్ణామి చౌషధీస్సర్వా స్సోమో భూత్వా రసాత్మకః ॥

15. అందరు ప్రాణుల భరించి యుండు
అందు ధర యందు నేను చేరి యుందు
అదే రీతి నేను సోముండ నగుచు
అంతయు ఔషధముల పుష్టి చేతు

16. అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥

16. అరయు వైశ్వానరుడను నేను నగుచు
ఆశ్రయించియు సర్వ ప్రాణులందు
అరయు ప్రాణాపాన సమాయుక్త మగుచు
ఆరగింతు అన్నము చతుర్విధంబు

17. సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్జ్ఞా న మపోహనం చ ।
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥

17. సర్వ హృదయముల సన్నివేష్ఠుండ నేను
మరి స్మృతి జ్ఞానంబు నపోహ నావల్ల గల్గు
సర్వ వేదముల వలన వేద్యుండ నేను
అరసి వేదముల వేదాంతము జేసితేను

18. న పుణ్య పాపే మమనాస్తి నాశో
భో.ప.33 ***న జన్మ దేహేంద్రియబుద్ధిరస్తి ।***
భో.ప.34 ***న భూమిరాపో మమ వహ్ని రస్తి***
నచానిలో మేఽస్తి న చాంబరం చ ॥

18. లేవు పుణ్యపాపములు నాకు నాశమ్ము లేదు భో.ప.33
లేదు జన్మ దేహేంద్రియ బుద్ధి నాకు భో.ప.34
లేవు భూమి నీరు మరియు వహ్ని నాకు
లేదు గాలి నాకు ఆకాశము గూడ లేదు

19. ఏవం విదిత్వా పరమాత్మ స్వరూపం
గుహాశయం నిష్కలమద్వితీయం ।
సమస్తసాక్షిం సదసద్వినీహీనంరీ
ప్రయాతి శుద్ధం పరమాత్మరూపం ॥

19. ఈ రీతిగ పరమాత్మ స్వరూపమును తెలియు నెవడు
అరయ కళలు లేని దాని గుహాశయమద్వైతమైన దాని
సర్వ సాక్షియైన దాని సదసదంబును కాని దాని
చేరి దాను శుద్ధము పరమాత్మ రూపమ్ము నందు

20. ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ ।
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ॥

21. ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః ।
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥

22. యస్మాత్క్షర మతీతోహ మక్షరాదపి చోత్తమః ।
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ॥

23. యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్ ।
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత ॥

24. ఇతి గుహ్యతమం **శాస్త్రం మయా ప్రోక్తం తవానఘ** ।
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత ॥

ఇతి శ్రీ భగవద్గీతాయాం పఞ్చదశోఽధ్యాయః ॥౧౫॥

20. పురుషులు లోకమున రెండు తీర్లు
క్షరాక్షరులు సరి వారి వారి పేర్లు
సర్వ భూతములవి క్షరము జూడు
నరయ నందు కూటస్థడక్షరుండు

21. ఈ త్రిలోకముల దా భరించు నెవరు
మరి యవ్వయంబు నీశ్వరండు నెవరు
క్షరాక్షరుల కన్న వేరైన వారు నెవరు
పరమాత్మయా యుత్తమ పురుషుడంద్రు

22. క్షరాక్షరుల కన్న నతీతుండు గనుక
వారి కన్న నేను నుత్తముండు గనుక
నుర్వి లోకములందు వేద మందు గూడ
పురుషోత్తముడని పేరు పొందియుంటి

23. ఎన్నగ పురుషోత్తముడు యనచు
నన్ను సరిగ యెవడు దెలిసి కొనును
యన్ని భారత తెలియు వాడునగచు
నన్ను సర్వ భూతముల పొందుచుండు

24. ఇది గుహ్యతమమైన **శాస్త్రమదియ**
నా చే చెప్పబడెను నీకు ననఘ
బుద్ధి మంతుడునగును నరుడు యీ బుద్ధి తెలియ
కృతకృత్యుడగును గూడ భారత దీని దెలియ

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు పదునైదవ అధ్యాయము ॥ 15 ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ షోడశోఽధ్యాయః ౧౬ ॥

శ్రీ భగవానువాచ।

1. అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్ ॥

2. అహింసా సత్యమక్రోధ స్త్యాగశ్శాన్తిరపైశునమ్ ।
దయా **భూతేష్వలొభ్యం చ** మార్దవం హ్రీరచాపలమ్ ॥

3. తేజః క్షమా **ధృతిస్తుష్టిరద్రోహో** నాతిమానితా ।
భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత ॥

4. దమ్భో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్య మేవ చ ।
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సమ్పదమాసురీమ్ ॥

5. దైవీ సమ్పద్విమోక్షాయ నిబన్ధాయాసురీ మతా ।
మా శుచస్సమ్పదం దైవీ మభిజాతోఽసి పాణ్డవ ॥

6. ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ ।
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు ॥

7. ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః ।
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే ॥

8. అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్ ।
అపరస్పరసమ్భూతం **కామహైతుకమ్** ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు పదునారవ అధ్యాయము 16 ॥

వ. శ్రీ భగవానుండిట్లనియె :

1. అభయమ్ము వేళలు యన్నింట సుమ్ము
సత్వ సంశుద్ధి గల్గి సరి యుండ టమ్ము
జ్ఞాన యోగమున చేరి వ్యవస్థితమ్ము
దాన దామముల దాను పాటించటమ్ము
యజ్ఞములను దాయరసి జేయటమ్ము
స్వాధ్యాయమున సరి దానుండటమ్ము
తపమున మరి దాను చేరటమ్ము
యార్జవమున దాను యెందుండటమ్ము

2. సత్యమహింస యక్రోధమ్ము గూడ
శాంతి త్యాగమ్ము యపైశునమ్ము
భూత దయయు **నలొభ్యమదియ**
మార్దవమ్ము హ్రీయు అచాపలమ్ము

3. తేజమ్ము మరి **ధృతియు** క్షమయు
శౌచమ్ము **స్తుష్టినద్రోహ**మస్వాతిశయము
మంచివీ సంపదలు భరత పుత్ర
నిజము దైవత్వమున కల్గుచుండు

4. దర్పంబభిమానంబు దంభము
బౌరుషంబసమత్వము క్రోధంబు
మరియజ్ఞానము నభిజాత్రంబు
పార్థ యాసురీ సంపదలు నీవిధంబు

5. దైవీ సంపదలు సరి మోక్షంబు నిచ్చు
నవి యాసురీ సంపదలు బంధమిచ్చు
నీవు పాండవ దైవ సంపదలపుట్టినంత
ఏ విచారంబు వలదు నీకు శుభము

6. ద్వివిధములు భూతములు లోకమందు
దైవంబు నాసురమని యవి వేరు వేరు
దైవ విధముల గూర్చినపుడె చెప్పి యుంటి
నవి యాసుర విధము లిపుడు చెప్ప బోదు

7. ప్రవృత్తి గాని నివృత్తి గాని నేమి దెలియ లేరు
మరి శౌచంబాచారంబేమియు యుంచ బోరు
వారు సత్వ ప్రవర్తనంబు గూడి నడువబోరు
వారు వినుము చూడ నసురులైన వారు

8. వారు యసత్యమున ప్రతిష్ఠ యీ జగము యనుచు
యేరు ఈశ్వరుండను వాడు లేనె లేడు యనుచు
మరియు పరస్పర సంభూతము **కామహేతుకమ్ము**
ననుచు వారు చాలా వాదించుచుండ్రు

9. ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః ।
ప్రభవన్త్యుగ్రకర్మాణః క్షయాయజగతోఽహితాః ॥

9. అట్టి దృష్టిని వారు దాము అవలంబించి
పట్టి దుర్మార్గులుగ్రకర్మల కగ్రులగుచు
నష్టాత్ములు మరియు నల్ప బుద్ధులగుచు
పీడింతురు జగమును నహితులగుచు

10. కామమాశ్రిత్య దుష్పూరం దమ్భమానమదాన్వితాః ।
అసద్గ్రహాశ్రితాః క్రూరా ప్రవర్తంతేఽశుచివ్రతాః ॥

10. దుష్పూరమైన కామము నాశ్రయించి
దంభమభిమాన మదాన్వితులు యగుచు
అసత్తునాశ్రయించి క్రూరులగుచు
ప్రవర్తించుదురు నశుచి వ్రతులు యగుచు

11. చిన్తామపరిమేయాం చ ప్రళయాన్తాముపాశ్రితాః ।
కామోపభోగపరమా ఏతావదితి నిశ్చితాః ॥

11. మరియు అపరిమితమ్ము ప్రలయాంతమ్ము వరకు
చేరి యుండెడు చింతనముల నాశ్రయించి
పరమంబు అవి కామోప భోగమ్ములనుచు
పురుషార్థమవి యని దాము నిశ్చయించు వారు

12. ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః ।
ఈహన్తే **కామ లోభార్థ**మన్యాయేనార్థసఞ్చయాన్ ॥

12. ఆశాపాశము చేత బంధించ బడుచు
అగుచు కామక్రోధ పరాయణులు దాము
అన్ని **కామలోభార్థముల** చెందు కొరకు
అన్యాయార్థముల దాము వెదుకు వారు

13. ఇదమద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యేమనోరథమ్ ।
ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్ ॥

13. అన్ని సంపదలు లబ్ధంబు నిపుడు
అంత కోరికలు తీర్చుదును చాల
అర్థము నింత కూడితిని చూడు
అధికము నింక కూడెద నాగుటేల

భో.ప.34

భో.ప.35

14. అసౌ మయా హతశ్శత్రు ర్హనిష్యే చాపరానపి ।
ఈశ్వరోఽహమహం యోగీ సిద్ధోఽహం బలవాన్సుఖీ ॥

14. ఆశత్రువును నేనిపుడు చంపితిని
అందరి మిగిలిన వారి జంపుదును
అధిపు డీశ్వరుడు భోగి యును నేను
అతి బలశాలి సుఖి సిద్ధుండ నేను

15. ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తిసదృశో మయా ।
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః ॥

15. ఆఢ్యుండ అభిమాన వంతుండనేను
అన్యులు నా సదృశంబిల యందు లేరు
అన్ని యాగంబులు నేను చేయింతు
ఆనందమొందెద దాన వీరుండ నేను

16. అనేకచిత్తవిభ్రాన్తా **మోహస్యైవ వశంగతాః** ।
ప్రసక్తాః కామభోగేషు పతన్తి నరకేఽశుచౌ ॥

16. అనేక చిత్త విభ్రాంతు లగుచు
మోహమునందె వశంగతులు యగుచు
ఆసక్తి కామ భోగములందు గలిగి
అసుర స్వభావులు కూలుచుండ్రు

17. ఆత్మసమ్భావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః ।
యజన్తేనామయజ్ఞైస్తే దమ్భేనాఽవిధిపూర్వకమ్ ॥

17. అవిధేయులు ధన మాన మదాన్వితులు
ఆత్మ సంభావితులు దామగుచువారు
అవిధి పూర్వకముగ నామంబు కొరకు
ఆడంబరముగ యజ్ఞము చేయు వారు

18. అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః ।
మామాత్మాపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాః ॥

18. అహంకారము బలము దర్పంబు
ఆశ క్రోధములను నాశ్రయించెదరు
అవి యన్నియును కల్గి యుండెదరు
ఆత్మ తేజమును చూడకుండెదరు

19. తానహం ద్విషతః క్రూరా న్సంసారేషు నరాధమాన్ ।
క్షిపామ్యజస్రమశుభాన్ఆసురీష్వేవయోనిషు ॥

20. ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని ।
మామప్రాప్యైవ కౌన్తేయ ! తతో యాన్త్యధమాం గతిమ్ ॥

21. త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః ।
కామః క్రోధస్తథా లోభస్తస్మా దేతత్త్రయం త్యజేత్ ॥

22. ఏతైర్విముక్తః కౌన్తేయ ! తమోద్వారై స్త్రిభిర్నరః ।
ఆచరత్యాత్మన శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్ ॥

23. యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥

24. తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ ।
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి ॥

19. అట్టి వారిని ఆ ద్వేష వంతులను
అశుభము చేయుచుండు వారలను
క్రూరులను సంసారమున నరాధముల గూడ
అశుభాసురయోనులందు త్రోసివేతు నేను

20. అట్లు నసుర స్వభావులై యుండు వారు
మూఢులు జన్మ జన్మలకు గూడ
ఆత్మ స్థితుడైన నన్ను దెలియ లేరు
అధమ గతికి వారు పోవుదురు చూడ

21. అరసి చూడ కామ క్రోధ లోభములు
ఆత్మ నాశముకు మూడు మూలములు
అవి నరకముకు సింహ ద్వారములు
ఆ వానినెపుడు మూసి మరి వదులు

22. అర్జునా వినునెవడు యా మూడు ద్వారముల
అతి తమో మార్గముల నెవడు సరి విడుచు
ఆత్మ శ్రేయమాచరించి పరమ ధామంబు చేరు
అతను తనకు స్థిరమైన హితము కావించు

23. ఆశాస్త్ర విధుల పనుల గావించు నెవడు
అన్నింట దన యిష్టమును సాగించు నెవడు
అతనికి సిద్ధి యనెడి మాటయే లేదు
అతడు సుఖము నింతయు పొందనే లేడు

24. కర్యా కార్యముల సరి మార్గము
శాస్త్ర ప్రమాణముల ప్రోక్తము
శాస్త్రములను సరి తెలియుము
తగినట్లు పనులను చేయుము

ఇతి శ్రీ భగవద్గీతాయాం షోడశోఽధ్యాయః ॥౧౬॥

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు పదునారవ అధ్యాయము ॥ 16 ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ అథ సప్తదశోఽధ్యాయః ౧౭ ॥

అర్జున ఉవాచ :

1. యే శాస్త్రవిధిముత్సృజ్య **వర్తంతే** శ్రద్ధయాఽన్వితాః ।
తేషాం నిష్టా తు కా కృష్ణ సత్త్వమాహో రజ స్తమః ॥

శ్రీ భగవానువాచ :

2. త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ॥

3. సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత ।
శ్రద్ధామయో ఽయం పురుషో యో య చ్ఛ్రద్ధ స్స ఏవ సః ॥

4. యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః ।
ప్రేతాన్ **భూతప్రేతపిశాచాం శ్చ** యజన్తే తామసా జనాః ॥

5. అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః ।
దమ్భాహఙ్కారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥

6. కర్శయన్త శ్శరీరస్థం భూతగ్రామమ**చేతసం** ।
మాం చైవాన్త శ్శరీరస్థం తాన్విద్ధ్యాసుర నిశ్చయాన్ ॥

7. ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః ।
యజ్ఞ స్తప స్తథా దానం తేషాం భేద మిమం శృణు ॥

8. ఆయుస్సత్త్వబలారోగ్య సుఖప్రీతివివర్ధనాః ।
రస్యాస్స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారా స్సాత్త్వికప్రియాః ॥

భో.ప.35

భో.ప.36

9. కట్వామ్ల లవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః ।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః ॥

॥ శ్రీమద్ భగవద్గీత ॥

॥ ఓం నమః ॥ ఇపుడు పదునేడవ అధ్యాయము 17 ॥

వ. అర్జునుండిట్లనియె :

1. శాస్త్రములను దెలియ లేక నెవరు
శ్రద్ధయాన్వితులై **వర్తించు** చుండ్రు
అంత కృష్ణ యానిష్ఠ లేమి యుగను
సత్త్వమ్ము యగున లేక రజసతమములగున

వ. శ్రీ భగవానుండిట్లనియె :

2. శ్రద్ధలు మూడు విధములుండు
ఈ దేహులకు స్వభావమున బుట్టి
సాత్త్వికమ్ము రాజసము దామసమ్ము
కొంత యా గూర్చి చెప్పెద నీవు వినుము

3. సత్త్వాను రూపమై గులగు చుండు
శ్రద్ధ సర్వ జనులకు దగిన యట్లు
శ్రద్ధా మయుండు దాను పురుషుండు
శ్రద్ధ రీతి మనును దాను మనుజుండు

4. యజింతురు దివ్యులను సాత్త్వికులు వారు
రాజసులు యక్ష రాక్షసుల వారు
నిజము విను దామసికులైన వారు
యజింతురు **భూతప్రేతపిశాచులను** గూడ

5. శాస్త్ర విహితంబు యెంత గాక యుండు
ఘోర తపములను దాము చేయు వారు
వారు దంబాహంకార సంయుక్తులగుచు
మరి కామరాగ బలాన్వితులు యగుచు

6. పట్టి కష్ట పెట్టుదురు శరీరస్థమైన
యట్టి భూత గ్రామమును **నచేతసములైన** వాని దాని
అట్లే దేహము నందున్న నన్ను గూడ
నట్టి వారు నసురులు దెలియు నీవు

7. విను ఆహారమది మూడు తీర్లు
జనులకు ప్రియము కల్గించు చుండు
దానంబు యజ్ఞము మరియు తపము
కన నవి కూడ యట్లె మూడు తీర్లు

8. సత్త్వమ్ము ఆయుస్సు మరియు బలము **భో.ప.35**
ప్రీతి ఆరోగ్యము మరియు సుఖము **భో.ప.36**
వృద్ధి జేయు రస్యము స్నిగ్ధంబు స్థిరము
యేది యాహారము యది సాత్త్విక ప్రియము

9. కటువు పులుపు మరియు రూక్షంబు
లవణంబు యూష్ణంబు మరి తీక్షణంబు
నవి దుఃఖ శోకముల నెంతొ కల్గించ చేయు
ఈ విధమాహారము రాజస ప్రియము

10. యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్ ।
ఉచ్ఛిష్ట మపి చామేధ్యం భోజనం తామసప్రియమ్ ॥

10. అరస్యము పాత బడినది వాసనది జూడ
మరి పాచి బోయినది యెంగిలిది గూడ
కారముది దేహమును మండించు చాల
ఈ రీతి భోజనము దామస ప్రియము దేల

11. అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే ।
యష్టవ్యమేవేతి మన స్సమాధాయ స సాత్త్వికః ॥

11. ఇది జేయ దగునని దలచి యుండి
మది సమాధానము జేసి యుంచి
ఎంతయు ఫలాక్షేప లేక జేయ
సాత్త్వికమ్ము ఆ యజ్ఞమ్ము నండ్రు

12. అభిసన్ధాయ తు ఫలం దమ్భార్థమపి చైవ యత్ ।
ఇజ్యతే **విద్ధి తం యజ్ఞం రాజసం చలమధ్రువమ్ ॥**

12. ఇది జూప దగునని దలచి యుంచి
మది నాడంబరము జేసి యుంచి
చేయ యజ్ఞము **తెలియు నీవు**
రాజసము చలమధ్రువమ్ము యగును

13. విధిహీన మసృష్టాన్నం మన్త్రహీన మదక్షిణమ్ ।
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే ॥

13. ఇది అది అని ఏది దెలియ లేక
విధి హీనమ్ము మరి అన్న దానమ్ము కాని
మంత్ర దక్షిణల హీన మగుచు జేయ
శ్రద్ధా హీన యజ్ఞమది దామసంబు

14. దేవద్విజగురుప్రాజ్ఞ పూజనం శౌచ మార్జవమ్ ।
బ్రహ్మచర్య మహింసా చ శారీరం తప ఉచ్యతే ॥

14. ద్విజ దేవ గురు ప్రాజ్ఞ పూజనమ్ము
శౌచమ్ము మరియు బ్రహ్మచర్యమ్ము
నార్జవమ్ము మరియు నహింస గూడి
దా జేయ నది శారీర తపము యగును

15. అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ ।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే ॥

15. సత్య వదత్వంబు ప్రియ వదత్వంబు
హితంబు వాక్యంబనుద్వేగకరంబు
స్వాధ్యయాభ్యాసనంబు సరి కీర్తనంబు
ఇది యంత వాఙ్మయ తపము నండ్రు

16. మనః ప్రసాద స్సౌమ్యత్వం మౌన మాత్మవినిగ్రహః ।
భావసంశుద్ధి రిత్యేత త్తపో మానస ముచ్యతే ॥

16. మనశ్శాంతము సౌమ్యత్వ మదియ
మౌనంబు మరి వినిగ్రహమ్ము
విను భావ సంశుద్ధిన యుండటమ్ము
మానసిక తపము ఇవియంత సుమ్ము

17. శ్రద్ధయా పరయా తప్తం తపస్త త్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభి ర్యుక్తై స్సాత్త్వికం పరిచక్షతే ॥

17. పరమైన శ్రద్ధచే తప్తమగుచు
ఈ త్రివిధ తపములు చేయ బడిన
ఎంతయు ఫలాకాంక్షయును లేక
సాత్వికంబని యా తపము నండ్రు

18. సత్కారమానపూజార్థం తపో దమ్భేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చల మధ్రువమ్ ॥

18. సత్కారములు తనకు దొరకు కొరకు
మది దంబము యహంకారమ్ము గూడి
యధ్రువము చపలమై యుండు నట్టి
యా తపము రాజసము యండ్రు

19. మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః ।
పరస్యోత్సాదనార్థం వా తత్తామస ముదాహృతమ్ ॥

19. పట్టు వదలని మూర్ఖంపు బుద్ధి తోడ
పట్టి దన శరీరమును బాధించు కొరకు
వట్టిగ పర పీడనము గలుగ చేయు
నట్టి దపమును మరి తామసము యండ్రు

20. దాతవ్యమితి యద్దానం దీయతే ఽనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥

21. యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టం ***తద్ రాజసమితి*** స్మృతమ్ ॥

22. అదేశకాలే యద్దాన మపాత్రేభ్య శ్చ దీయతే ।
అసత్కృత మవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్ ॥

23. ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణ స్త్రివిధః స్మృతః ।
బ్రాహ్మణా తేన వేదా శ్చ యజ్ఞా శ్చ విహితాః పురా ॥

24. తస్మా దోమిత్యుదాహృత్య యజ్ఞాదానతపః క్రియాః ।
ప్రవర్తన్తే విధానోక్తా స్సతతం బ్రహ్మవాదినామ్ ॥

25. తదిత్యనభిసన్ధాయ ఫలం యజ్ఞతపః క్రియాః ।
దానక్రియా శ్చ వివిధాః క్రియన్తే మోక్షకాంక్షిభిః ॥

26. సద్భావే సాధుభావే చ సదిత్యేత త్ప్రయుజ్యతే ।
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే ॥

27. యజ్ఞే తపసి దానే చ స్థితి స్సదితి చోచ్యతే ।
కర్మచైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే ॥

28. అశ్రద్ధయా హుతం దత్తం తప స్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ ! న చ తత్ప్రేత్య నో ఇహ ॥

భో.ప.36

భో.ప.37

ఇతి శ్రీ భగవద్గీతాయాం సప్తదశోఽధ్యాయః ॥౧౭॥

20. దానంబు తగిన ధర్మమనుచు
తన ప్రత్యుపకారంబు తలంపు లేక
కన దేశ కాల పాత్రులు సరిగ నుండ
దానంబు చేయ నది సాత్వికంబు యంద్రు

21. దానమిచ్చిన వచ్చు ఫలము దలచి
తన ప్రత్యుపకారము మనము నుంచి
మనమున పూర్తిగ ***యిష్టంబు లేక***
దానంబు చేయ నది ***రాజసంబనగబడును***

22. పాత్రుడు కాలంబు సరి లేని యపుడు
సత్కార్యము లేవియు చేయకుండ
విదుల యందు అవజ్ఞాతంబు చూపి
ఏ దానంబు జేయ నది తామసంబు

23. ఓం తత్ సత్ యని యీమూడు పేర్ల
నిర్దేశించి బ్రహ్మము తలుపబడెను
యద్దాని నుండియె వేదములు గూడ
బ్రహ్మజ్ఞానులు, సద్యజ్ఞములు పూర్వమున నిర్మించబడెను

24. ఓం యనుచు ఉదాహృత్యంబు చేసి
తద్యజ్ఞ దాన తప క్రియలన్ని గూడ
నయము విధిగ ప్రవర్తించు చుండి
నాయన బ్రహ్మ వాదులు చేతు రెపుడు

25. తత్‌యె ఫలమని మనమందు చీరి
తద్బ్రహ్మ పొందు ముముక్షువులు గోరి
సద్దాన యజ్ఞ తప క్రియలన్ని, గూడ
విధములన్ని తాము చేయుచుండ్రు

26. సత్ యనెడి శబ్దంబు మొదలు ముందు
సద్భావ మందు మరిసాధు భావమందు
సత్ యనెడి బ్రహ్మమ్ము వెలుగు చుండు
సత్కర్మ యందు పార్థ సత్కార్యమందు

27. సత్ యని యది కూడ తెలియబడును
ఏది యజ్ఞ తపో దానములందు స్థితము
తదర్థీయమైన కర్మలన్నియును గూడ
సద్యని సరిగ విదులచే తెలియ బడును

28. అశ్రద్ధ గూడిన హుతము దత్తంబు
తపము మరి నితర కర్మంబు లన్ని
పార్థ ! నసత్తని యెపుడు విదులు యంద్రు
ఎందు నిహ పరమున పనికి రావు

భో.ప.36

భో.ప.37

ఇట్లు శ్రీ భగవద్గీతల యందు పదునేడవ అధ్యాయము ॥17॥

అర్జున ఉవాచ।

1. సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్ ।
త్యాగస్య చ హృషీకేశ ! పృథ క్కేశి నిషూదన ॥

శ్రీ భగవానువాచ।

2. కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః ।
సర్వకర్మఫలత్యాగం ప్రాహు స్త్యాగం విచక్షణాః ॥

3. త్యాజ్యం దోషవది త్యేకే కర్మ ప్రాహు ర్మనీషిణః ।
యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్య మితి చాపరే ॥

4. నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరత సత్తమ! ।
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధ స్సమ్ప్రకీర్తితః ॥

5. యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞోదానం తప శ్చైవ పావనాని మనీషిణామ్ ॥

6. ఏతాన్యపి **చ** కర్మాణి సఙ్గం త్యక్త్వా ఫలాని చ ।
కర్తవ్యా నీతి మే పార్థ! నిశ్చితం మత ముత్తమమ్ ॥

7. నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే ।
మోహాత్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః ॥

8. దుఃఖమిత్యేవ **యః** కర్మ కాయక్లేశభయాత్త్యజేత్ ।
స కృత్యా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్ ॥

9. కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతే ఽర్జున ! ।
సఙ్గం త్యక్త్వా ఫలం చైవ స త్యాగసాత్వికో మతః ॥

వ. అర్జునుండిట్లనియె :

1. సన్యాసంబు గూర్చి మరియు దెలియ
యా త్యాగంబు గూర్చి తత్వంబు నరయ
ఓయి మహాబాహు బహు కోర్కె కలుగు చుండె
దయ యుంచి చెప్పు కేశవ తేట గాను

వ. శ్రీ భగవానుండిట్లనియె :-

2. కామ్య కర్మంబులు విడుచుటమ్ము
సన్యాసమని యందురు విదులు నందు
చేయు కర్మ ఫలముల పూర్తి విడుపు
దా యందురు త్యాగమని బుధులు నిందు

3. కర్మల త్యజించు దోషమ్ము పగిది
ఆరీతి చెప్పెదరు విదులు వారు
మరి యజ్ఞ దాన, తపః కర్మ లెపుడు
పార్థ వదల వలదండ్రు బుధులు వీరు

4. భరత సత్తమ నట్టి త్యాగంబు నందు
మరి నానిశ్చయంబు నీవు వినుము
పురుష వ్యాఘ్రు మరి తరచి చూడ
కీర్తితంబు త్యాగమ్ము త్రివిధమ్మునగుచు

5. సద్దాన తపో యజ్ఞ కర్మముల నెపుడు
వదల వలదు నవి చేయ దగును
సద్దాన తపో యజ్ఞ కర్మంబు లెపుడు
పార్థ మనిషిని పావనంబు జేయు

6. నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగమును ఫలము వీడి
చేయ దగును పార్థ చేయ దగును
నాయన నిశ్చయింబిది నాదు మతము

7. నియతమైన కర్మముల నెపుడు
సన్న్యసించ నుప పద్యంబు గాదు
మాయా మోహమున నేరు గాని
సన్న్యసించిన నది దామసంబు

8. నియతమైన కర్మముల నెపుడు
కాయక్లేశ భయము తోడ
త్యజించుచుండు **నెవరు**
అతడు రాజస త్యాగంబు చేసి గూడ
దా త్యాగఫలమును పొందలేడు

9. నియతమైన కర్మముల నెపుడు
చేయు సంగము మరి ఫలము వీడి
చేయ దగునవి యెవరు చేయు
చేయు సాత్విక త్యాగమ్ము దాను

10. న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలేనానుషజ్జతే ।
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః ॥

10. అకుశల కర్మల ద్వేషించబోడు
సుకుశల కర్మల నాశించబోడు
త్యాగిసత్త్వ సమావిష్ముడైనవాడు
మేధావి ఛిన్న సంశయుడైనవాడు

11. న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః ।
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే ॥

11. ఈ దేహ భృతులకు గాదు శక్యంబు
వదల కర్మములు లేక శేషంబు
వదలు కర్మ ఫలము లెవడు దాను
నతడు త్యాగి గా పిలువ బడును

12. అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్ ।
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్ ॥

12. అనిష్టము నిష్టము మిశ్రమంబు
వినుము మువ్విధములు కర్మఫలము
అన్ని కలుగు ఫల త్యాగము చేయకున్న
కన్న త్యాగంబు జేయ బంధమ్ము వీడు

13. **పంచైమాని** మహాబాహో ! కారణాని నిబోధమే ।
సాఙ్ఖ్యే కృతాన్తే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్ ॥

13. ***ఐదింటిని వీని*** మహాబాహూ !
కారణముల తెలుసుకొనుము నీవు
సర్వకర్మల సిద్ధి పొందు కొరకు
సరిగ సాంఖ్యమ్ము నందు చెప్పబడిన వాని

14. అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్ ॥

14. అధిష్ఠానము మరియు కర్త
కరణములు వేరన్ని గూడ
మరి వివిధములైన క్రియలు గూడి
కారణములైదు దైవమ్ము చేరి

15. శరీరవాఙ్మనోభిర్యత్**కర్మారభతే** ఽర్జున ।
న్యాయ్యం వా విపరీతం వా పఞ్చైతే తస్య హేతవః ॥

15. మనో వాక్కాయముల చేత
మనుజుడు కర్మల ***నారంభించుచుండు***
దా న్యాయంబు విపరీతంబు గాని
వానికా పంచకమె కారణంబు

16. తత్రైవం సతి కార్తార మాత్మానం కేవలం తు యః ।
పశ్యత్యకృత బుద్ధిత్వా న్న స పశ్యతి దుర్మతిః ॥

16. ఈ రీతి యవియుండ కేవలము యాత్మ
కర్త యని యెవడు దలచు చుండు
నకృత బుద్ధి తోన దానంధు డగుచు
అరసి చూడ లేడు వాడెపుడు గూడ

17. యస్య నాహఙ్కృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే ।
హత్వా ఽపి స ఇమాల్లోకా న్న హన్తి న నిబధ్యతే ॥

17. ఏనికి నాహంకృత భావముండు
ఏని బుద్ధి దేని యందంటకుండు
దాను యీ లోకముల హతము జేసి గూడ
హన్త గాడు నిబంధించబడడు

18. జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా ।
కరణం కర్మకర్తేతి త్రివిధః కర్మసఙ్గ్రహః ॥

18. మరి జ్ఞానమ్ము జ్ఞేయమ్ము పరిజ్ఞాత
ఈ త్రివిధములు కర్మ చోదనంబు
కరణమ్ము కర్మము మరియు కర్త
ఈ త్రివిధములు కర్మ సంగ్రహమ్ము

19. జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణ భేదతః ।
ప్రోచ్యతే గుణసఙ్ఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి ॥

19. జ్ఞానము కర్మము మరియు కర్త
గుణ భేదముల ననుసరించి
గుణ సాంఖ్యముంనదు చెప్పినట్లు
విను మూడు తీర్లు మరి తరచి చూడ

20. సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే ।
అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥

20. సర్వ భూతములందు యొకటి యనుచు
మరి విభక్తమైన నవిభక్తమనుచు
నరయు నవ్యయ భావంబు నెవడు
సరి వాని జ్ఞానమది సాత్వికంబు

21. పృథక్త్వేన తు యజ్జ్ఞానం నానాభావాన్పృథగ్విధాన్ ।
వేత్తి సర్వేషు భూతేషు ***తద్రాజసమితి స్మృతమ్*** ॥

21. సర్వ భూతములందు వేరు యనుచు
మరి విభక్తమై వేరు రూపమనుచు
నరయు జీవ భావంబు నెవరు
అతని జ్ఞాన***మది రాజసమనగబడును***

22. ***యద్*** కృత్స్నవదేకస్మి న్కార్యేసక్తమహైతుకమ్ ।
అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్ ॥

22. మది ఒక దాని యందు నాసక్తుడగుచు
నదియె సర్వమని హేతువేది లేక
తత్త్వార్థము నింత దెలియ దెవడు
అతని జ్ఞానమును తామసమంద్రు

23. నియతం సఙ్గరహిత మరాగద్వేషతః కృతమ్ ।
అఫలప్రేప్సునా కర్మ యత్త త్సాత్త్విక ముచ్యతే ॥

23. నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగము వీడిఫలము వీడి
చేయ రాగ ద్వేషము లేక యుండి
ఆయట్టి కర్మములు సాత్వికమ్ము

24. యత్తు కామేప్సునా కర్మ సాహఙ్కారేణ వా పునః ।
క్రియతే ***క్లేషబహులం తద్రాజసమితి స్మృతమ్*** ।

24. పట్టి కామము తోడ ఫలముగోరి గాని
వట్టి యహంకారము తోన గాని
గట్టి కష్టములతో కర్మములు చేయ
అట్టి కర్మములు రాజసమనగబడును

25. అనుబన్ధం క్షయం హింసా మనపేక్ష్యచ పౌరుషమ్ ।
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామస ముచ్యతే ॥

భో.ప.37

భో.ప.38

25. అను బంధము క్షయము హింస
తన బలము నవి తలుప లేక
విను మోహముతో మొదలు పెట్టు — **భో.ప.37**
వాని కర్మల యంద్రు తామసంబు — **భో.ప.38**

26. ముక్తసఙ్గో ఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః ।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్వికః ఉచ్యతే ॥

26. ముక్త సంగుడహము వీడువాడు
ధృతి యుత్సాహ సమన్వితుండు
సిద్ధస్సిద్ధుల నిర్వికారుండు నెవడు
నతని సాత్వికుడైన కర్త యంద్రు

27. రాగీ కర్మఫలప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకో ఽశుచిః ।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః ॥

27. కర్మఫలముల గోరు రాగి యెవడు
మరి నశుచియు లోభి హింసాత్మకుండు
హర్ష శోకములు రెండు యుండువాడు
నరయ నతని రాజసిక కర్త యంద్రు

28. అయుక్తః ప్రాకృతః స్తబ్ధ శ్శఠో నైష్కృతికో ఽలసః ।
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే ॥

28. ప్రాకృతుండు నయుక్తుడు స్థబ్ధుడతడు
మరియు శఠుడు సోమరి తప్పుచుండు వాడు
దీర్ఘ సూత్రి విషాదియు దానైన వాడు
నరయ నతని తామసిక కర్తయంద్రు

29. బుద్ధే ర్భేదం ధృతే శ్చైవ గుణత స్త్రివిధం శృణు ।
ప్రోచ్యమాన మశేషేణ పృథక్త్వేన ధనఞ్జయ! ॥

29. బుద్ధి ధృతి గుణ భేదములు గూడ
విధములు మూడు దరచిచూడ
అంతయు వివరించెద మిగులు లేక
ఓ ధనంజయ విను శేషంబు లేక

30. ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే ।
బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధి స్సా పార్థ! సాత్త్వికీ ॥

30. ప్రవృతి యేది మరి నివృత్తి యేది
కార్యము యేది యకార్యమ్ము యేది
మరి బంధమది యేది మోక్షమేది
పార్థ ! బాగ తెలియు సాత్వికుని బుద్ధి

31. యయా ధర్మ మధర్మం చ కార్యం చా ఽకార్య మేవ చ ।
యథావన్నభిజానాతి బుద్ధి స్సా పార్థ! రాజసీ ॥

31. ధర్మమది యేది నధర్మమేది
కార్యమును యేది యకార్యమేది
యథాతథముగ పూర్తిగ తెలియలేకుండు నేది
యబుద్ధి యది పార్థ ! రాజసంబు

32. అధర్మం ధర్మమితి యా మన్యతే తమసా ఽఽవృతా ।
సర్వార్థా న్విపరీతాం శ్చ బుద్ధి స్సా ***తామసీమతా*** ॥

32. అధర్మమును బట్టి ధర్మమనుచు
అంతట విపరీతార్థమును దీయు
అవివేకముచే కప్ప బడును
ఆ బుద్ధి తామసమనగబడును

33. ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేన్ద్రియక్రియాః ।
యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సా పార్థ ! సాత్త్వికీ ॥

33. చెదురదు బెదురనిది చూడ
ఇంద్రియ మనఃప్రాణ క్రియల గూడ
కదలక యోగమున ధార్యంబు జేయ
సద్రూపము పార్థ సాత్వికుని ధృతము

34. యయా తు ధర్మకామార్థా న్ధృత్యా ధారయతే ఽర్జున ! ।
ప్రసఙ్గేన ఫలకాంక్షీ ధృతి స్సా పార్థ ! రాజసీ ॥

34. ధర్మార్థ కామముల ధార్యంబు జేసి
కర్మ ఫలముల చాల కాంక్ష చూపి
కర్మము లందు మనము ధార్యంబు జేసి
నిర్మించు పార్థ రాజసుని ధృతము

35. యయా స్వప్నం భయం శోకం విషాదం మద మేవ చ ।
న విముఞ్చతి దుర్మేధా ధృతి స్సా ***తామసీమతా*** ॥

35. శోకము స్వప్నంబు కూడి భయము
నింక విషాదము మరియు మదము
తిక్క తోడ పట్టు వదలకుండటమ్ము
ఆ ధృతము ***తామసమనగబడును***

36. సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ ! ।
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥

36. కన్న సుఖమును మూడు విధములుండు
వినుము భరత సత్తమ చెబుదు నీకు
వాని నభ్యాసమును దానెవడు చేయు
ఆనందము దుఃఖాంతమును పొందు

37. యత్తదగ్రే విషమివ పరిణామే ఽమృతోపమమ్ ।
తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్ ॥

37. మొదలు విషమట్లు యనిపించు
తుదన నమృతమ్ము బొలె నుండు
నాత్మ బుద్ధి ప్రసాదము వల్ల గలుగు
నట్టి సుఖము సాత్వికము యంద్రు

38. విషయేన్ద్రియసం***యోగాద్యత్తదాత్వే***ఽమృతోపమమ్ ।
పరిణామే విషమివ ***తద్రాజసమితి*** స్మృతమ్ ॥

38. విషయేంద్రియ సం***యోగమ్ము వలన***
రసమమృతంబట్లు నుండు మొదలు
విషము వలె పరిణమించు తుదకు
కష్టమిచ్చు సుఖము ***నది రాజసమనగబడును***

39. యదగ్రే చానుబన్ధే చ సుఖం మోహనమాత్మనః ।
నిద్రాలస్య ప్రమాదోత్థం తత్తామస ముదాహృతమ్ ॥

39. మొదలు బంధించు తుదకు గూడ
యెందు మోహమది కలుగ జేయు
నిద్ర నలసత్వము ప్రమాదముల పుట్ట
రోదింప జేయు దామసుల సుఖము

40. న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః ।
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభి స్స్యాత్త్రిభిర్గుణైః ॥

40. ఈ పృథ్వియందు యెచట లేదు
మరి అంతరిక్షంబు నందు లేదు
ప్రకృతి నుండి సరి గలిగినట్టి
యా త్రిగుణముల వదులు వస్తువేది

41. బ్రాహ్మణ క్షత్రియవిశాం శూద్రాణాం చ పరన్తప! ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥

41. దా బ్రహ్మ జిజ్ఞాసులు సరి క్షాత్రులింక
మరి వర్తకము పరిశ్రమల వారు
వేరు వేరు స్వభావములుండు వారు
కర్మలు వివిధములు చేయువారు

42. శమో దమ స్తప శ్శౌచం క్షాన్తి రార్జవ మేవ చ ।
జ్ఞానం విజ్ఞానమా స్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్ ॥

42. శమము శౌచము మరియు దపము
దమము క్షౌంతియు మరి యార్జవమ్ము
నమ్రత జ్ఞాన విజ్ఞాన మాస్తిక్యంబు
బ్రహ్మ కర్మ స్వభావమట్టలుండు

43. శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్యపలాయనమ్ ।
దానమీశ్వర భావ శ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్ ॥

43. శౌర్యంబు తేజంబు మరియు ధృతియు
మరియు దాక్ష్యంబు యుద్ధ సిద్ధమగుట
సరి దానంబు నీశ్వరభావంబు గూడ
క్షాత్ర కర్మ స్వభావమది యట్టులుండు

44. కృషి గోరక్షవాణిజ్యం వైశ్యం కర్మ స్వభావజమ్ ।
పర్యుస్థానాత్మకం కర్మ శూద్ర స్యాపి స్వభావజమ్ ॥

44. గో రక్షణ వాణిజ్యమ్ము కృషియు
వర్తక కర్మ స్వభావమంద్రు
పరిశ్రమ మరియు సేవనంబు
దా శ్రమజేయు వారి స్వభావమంద్రు

45. స్వేస్వే కర్మణ్యభిరత స్సంసిద్ధిం లభతే నరః ।
స్వకర్మ నిరత స్సిద్ధిం యథా విన్దతి తచ్ఛృణు ॥

45. తన తన పనుల సరి చేయు వాడు
కన సంసిద్ధి పొందు నరుడు యగును
తన తన పనుల సరి చేయునంత
వినుము సంసిద్ధి యెట్లు కలుగు

46. యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్ ।
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ॥

46. భూతముల ప్రవృత్తి గల్గించు వాని
ఇది యంత వ్యాపించి యుండు వాని
నతడర్చించి తన కర్మముల వల్ల
పొందు మనుజుండు సంసిద్ధినెపుడు

47. శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మోదయాదపి ॥

47. విను శ్రేయంబు స్వధర్మము విగుణమై యున్న
అనుష్ఠించి యున్న పర ధర్మమున కన్న
స్వ ధర్మమున నిధనమ్ము శ్రేయమ్ము
పర ధర్మముదయమగుచున్న గూడ

48. ***స్వభావనియతం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్ ।***
సహజం కర్మ కౌన్తేయ ! సదోష మపి న త్యజేత్ ॥

48. స్వభావ నియతమైన కర్మముల నేడు చేయుచున్న
ఎన్నిటికిని కిల్బిషము దాను పొందదన్న
దన సహజమైన కర్మము దోషమైన
దాని వదల వలదు కౌంతేయ జూడ

భో.ప.38

భో.ప.39

49. సర్వారమ్భా హి దోషేణ ధూమే నాగ్ని రివావృతాః ।
అసక్తిబుద్ధి స్సర్వత్ర జితాత్మావిగతస్పృహః ।
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి ॥

49. అన్ని కర్మలు కప్ప బడు దోషంబు చేత
అగ్ని యెట్లు కప్పబడు ధూమంబు జేత
సర్వత్ర బుద్ధి యసక్తముంచి
సరి జితాత్ముడు విగత స్పృహుడు
చేరుచుండు దాను సన్న్యసించి
పరమ నైష్కర్మ సిద్ధి నెపుడు

భో.ప.38

భో.ప.39

50. సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ **ప్రాప్నోతి తాన్నిబోధ మే** ।
సమాసేన తు కౌంతేయ ! నిష్ఠా జ్ఞానస్య యా పరా ॥

50. సిద్ధి చెందిన నెట్లు పరమ బ్రహ్మ
ప్రాప్తియగును నది తెలుపబోదు
ఏది జ్ఞానమ్ము యొక్క పరానిష్ఠ
అది **సమాసమున** కౌంతేయ ! **వినుము నీవు**

51. బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ ।*
శబ్దాదీన్విషయాం స్త్యక్త్వా రాగద్వేషౌ వ్యదస్య చ ॥

51. యుక్తుడు బుద్ధి విశుద్ధమైన వాడు
ధృతితో నాత్మను నియమించు వాడు
శబ్దాది విషయముల వీడు వాడు
దా ద్వేష దా రాగముల త్యజించు వాడు

52. వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః ।*
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః ॥

52. మరి వివిక్తసేవి లఘ్వాశియైన వాడు
సరి యత వాక్కాయ మానసుండు
చేరి నిత్యమును ధ్యాన యోగ పరుడు
వైరాగ్యమున సముపాశ్రయించువాడు

53. అహఙ్కారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్ ।*

53. దా మోహమహంకారము బలము దర్పంబు
కామము క్రోధము పరిగ్రహము కూడ

54. విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే ॥

54. నిర్మమతతో వదిలి శాంతి చెందు వాడు
బ్రహ్మ రూపమునకు యర్హుడగును

55. బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న **కాఙ్క్షతి** ।
సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥

55. యా బ్రహ్మ భూతుడు ప్రసన్నాత్ముండు
మరి శోకించడు **తృప్తి జెందడతడు**
సర్వ భూతముల సమవర్తి వాడు
పరమ భక్తి నా యందు కల్గువాడు

56. భక్త్యా మామభిజానాతి **యావాన్** యశ్చాస్మితత్త్వతః ।
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్ ॥

56. నా భక్తుడు బాగుగ దెలియు నేనెంత వాడ
యెప్పగను దెలియు **నేనెవరు** యెట్టివాడ
నెపుడు దెలియు నన్ను సరిగ తత్వమ్ము గాను
నపుడు నతడు తప్పక నాయందు చేరు

57. సర్వకర్మణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః ।
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్ ॥

57. నయము సర్వ కర్మముల నెవడు
చేయు నన్నాశ్రయించి నపుడు
నా యనుగ్రహమును పొందు చుండు
అవ్యయ శాశ్వత పదము పొందు

58. చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః ।
బుద్ధియోగం **సమాశ్రిత్య** మచ్చిత్త స్సతతం భవ ॥

58. అంతయు కర్మము నీ చేతసము తోడ
నిత్యము నా యందు సన్న్యసించి
బుద్ధి యోగము **సమాశ్రయించి యుండి**
సతతము చిత్తము నా యందు నిలుపు

59. మచ్చిత్త స్సర్వదుర్గాణి మత్ప్రసాదా త్తరిష్యసి ।
అథ చేత్త్వమహఙ్కారా న్న శ్రోష్యసి వినఙ్క్ష్యసి ॥

59. చిత్తము నాయందు చేర్చితేని నీవు
నా దయ వల్ల నీ దుఃఖనది దాట గలవు
అది గాక అహంకారము వల్ల నీవు
నాదు మాట వినవు మునిగెదవు నీవు

60. యద్యహఙ్కార మాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే ।
మిథ్యైవాధ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥

60. పొంది యట్టి యహంకారంబు నీవు
యుద్ధము జేయ బోనని తలచి తేని
మిథ్యయే నట్టి విరమింపు గూడ యౌను
నీదు ప్రకృతియె నిన్ను రణమునకు దోలు

61. స్వభావజేన కౌన్తేయ! నిబద్ధ స్స్వేన కర్మణా ।
కర్తుం నేచ్ఛసి యన్మోహా త్కరిష్యస్యవశోఽపి తత్ ॥

62. ఈశ్వరస్సర్వభూతానాం **హృద్దేశే వసతేఽర్జున** ।
భ్రామయ న్సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా ॥

63. తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత ! ।
తత్ప్రసాదా త్పరాం శాన్తిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ॥

64. సాంప్రతంతు మహాబాహో రాజ్యాది సుఖలబ్ధయే ।
పరాజయాయ శత్రూణాం దుర్గాయాః స్మరణం కురు ॥

65. స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా ।*
దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే ॥
(ఈ రెండు శ్లోకములు మూల భోజపత్ర గీతలో వున్నాయి కాని గోండల్ భోజపత్ర గీత (1937)లో లేవు, దానిలో 18వ అధ్యాయంలో 82కు బదులు 80 శ్లోకములే కలవు.)

66. ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా ।
విమృశ్యైతదశేషేణ **యదిచ్ఛసి** తథా కురు ॥

67. సర్వగుహ్యతమం భూయ శ్శృణు మే పరమం వచః ।
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్ ॥

68. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామే వైష్యసి సత్యం తే ప్రతి జానే ప్రియో ఽసి మే ॥

69. సర్వధర్మా న్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥
భో.ప.39
భో.ప.40

70. ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన ।
న చాఽశుశ్రూషవే వాచ్యం న చ మాం యో ఽభ్యసూయతి ॥

61. కౌంతేయ స్వభావజ కర్మ వలన
బంధితుడవు పూర్తిగ నీవు యగుచు
చేతువు యవశుడవై నీవు రణము
యే దేని మోహము వల్ల చేతుననవు

62. **హృదయమునందె యర్జున వసించుచుండి**
ఈశ్వరుడు సర్వభూతములకైన వాడు
యంత్రారూఢుడగుచు తన మాయ చేత
భూతములన్నింటి భ్రమియింప జేయు

63. శరణు యట్టి యీశ్వరుని నీవు పొందు
భారత నీవు సర్వభావంబులందు
కరుణా కరుడతని కరుణ యందు
పరమ శాంతి శాశ్వతస్థానమ్ము నందు

64. ప్రస్తుతము నైతె మహాబాహూ
రాజ్యాది సుఖలబ్ధి కొరకు
శత్రువుల పరాజయము కొరకు
దుర్గాదేవిని స్మరణమ్ము చేయు

65. స్మరించి ఆ మహాదేవినిపుడు
విశుద్ధియైన అంతరాత్మ తోడ
దుర్గమముల సర్వత్ర తరించగలవు
సర్వ దుఃఖ ప్రమోచనమ్ము యగును

66. పరమ జ్ఞానమిది నీకు చెప్ప బడెను
సర్వ గుహ్యముల కన్న గుహ్య తరము
యరసి దీని నశేశము విమర్శించి
యర్జున **ఏది యిచ్ఛింతు** వది చేయు నీవు

67. సర్వ గుహ్య తమము నీవు గనుము
పరమ వచనములు చెప్పెదను వినుము
అర్జున నీవిష్టము నాకది చాల ధృఢము
మరి యందు వల్ల చెప్పెద కోరి నీహితము

68. మనము నాకు నిచ్చి నా భక్తుడవుగమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
నన్ను పొందెదవు నిజము నీకు శుభము
అగును నా ప్రతిజ్ఞ ఇది ప్రియుడవీవు నాకు

69. సర్వ ధర్మముల పరి త్యజించి
శరణంబు నన్ను నొకనినే పొందు
సర్వ పాపముల నుండి నీకు నేను
ధీర మోక్షమిత్తు శోకమ్ము వీడు
భో.ప.39
భో.ప.40

70. అసభ్యులు నతపస్కులై వారు
సరిగనేమి వినకుండు వారు
అసూయల వారభక్తులైన వారు
ఈ శ్రేష్ఠ వాక్యములకు దగని వారు

71. య ఇమం పరమం గుహ్యం మద్భ క్తేష్వభిధాస్యతి ।
భక్తిం మయి పరాం కృత్వా **మామేషత్యసంశయమ్** ॥

70. కడు గుహ్య తమము పరమమ్ము దీని
నేడు నా భక్తులకు దా చెప్పుచుండు
నాయందు పరా భక్తి చేసి
నన్ను చేరుచుండు ***సంశయమ్ము లేదు***

72. న చ తస్మా న్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః ।
భవితా న చ మే తస్మా దన్యః ప్రియతరో భువి ॥

72. వాని కన్న ప్రియమైన వాడు
మనుజుల లోన నెవడు లేడు
మున్ను గూడ నెవడుండ బోడు
ధన్యుడతని చెంతనుండు నేను

73. అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః ।
జ్ఞానయజ్ఞేన తేనాహ మిష్టస్స్యా మితి మే మతిః ॥

73. ఎవడధ్యయించును ధర్మమ్ము దీని
సంవాద మానంబును నెపుడు గాని
యా వాడు జ్ఞాన యజ్ఞమ్ము చేత నన్ను
దివ్యనిష్టనిగ చేయు నీ మాటనాది

74. శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః ।
సో ఽపి ముక్తశ్శుభాన్ లోకా న్ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్ ॥

74. ఉత్తమంబు దీని వినును యెవడు
శ్రద్ధ గూడి నసూయ వదలి యెవడు
ముక్తుడగు వాడు శుభ లోకములు చేరి
చెంత నుండు పుణ్య కర్ములైన వారి

75. కచ్చి దేత చ్ఛ్రుతం పార్థ ! త్వయైకాగ్రేణ చేతసా ।
కచ్చి దజ్ఞానసమ్మోహః ప్రణష్ట స్తే ధనఞ్జయ ! ॥

75. చేతసము యేకాగ్ర మగుచు నుండ
పార్థవింటివ నామాటలన్నినీడ
అంత యజ్ఞాన మసమ్మోహమ్ము వీడ
ఓ ధనుంజయ ! చూచెదే వెలుగు గూడ

సంజయ ఉవాచ।

76. రాజన్సంస్మృత్య వాక్యం తత్ నిగమాగమ గర్భితమ్ ।
నిషమ్య స్వస్థ మనసా ప్రహో ఽవోచదథా ఽర్జున ॥

వ. సంజయుండిట్లనియె :-

76. రాజ ! స్మరియించి వాక్యములు అట్లు
నిగమాగమ గర్భితమైన వాని
శాంతమొంది స్వస్థమనస్కుడగుచు
వినయముతో అర్జునుడనియె నిట్లు

77. నష్టోమోహఃస్మృతి ర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయా ఽచ్యుత ! ।
స్థితో ఽస్మి గతసన్దేహః కరిష్యే వచనం తవ ॥

77. నష్ట మోహంబు నయ్యె స్మృతియు వచ్చె
మాట నీదినచ్చె నచ్యుత స్థిరము దెచ్చె
కష్టము వేరాయెను సందేహమ్ము విచ్చె
పాటింతు నీ మాట జ్ఞాన మిచ్చె

78. ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః ।
సంవాదమిమమశ్రౌష మద్భుతం రోమహర్షణమ్ ॥

78. ఈ రీతివింటిని యద్భుతమ్ము
పార్థ వాసుదేవ మహాత్ములైన
వారి సంవాదమ్ము జ్ఞాన వాదమ్ము
హర్ష జనకమ్ము రోమ హర్షణమ్ము

79. వ్యాసప్రసాదా చ్ఛ్రుతవానే తద్ ***గుహ్యతరం పరమ్*** ।
యోగం యోగేశ్వరా త్కృష్ణా త్సాక్షా త్కథయత స్స్వయమ్ ॥

79. సద్గురు వ్యాస ప్రసాదమున వింటి
యీ గుహ్య తరము పరమంబు నైన
యోగేశ్వరుడు కృష్ణుండు స్వయము
తగ కిరీటికి చెప్పిన యోగ విద్య

80. రాజన్సంస్మృత్య సంస్మృత్య సంవాద మిమ మద్భుతమ్ ।
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహు ర్ముహుః ॥

80. మరి యద్భుత యద్భుత సంవాద మెపుడు
మరపు లేక దలచి దలచి యందు నేను
వారి వారి కృష్ణార్జునుల మాట రాజ
సారె సారెకు దలుప యానందమాయె

81. తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః ।
విస్మయో మే **మహారాజన్ ప్రహృష్యే** చ పునః పునః ॥

81. హరి హరి యను నరు కోరిక
హరి జేరిన యా పరమ పరమ రూపు
పరి పరి యరయన్నర **వర**
మరి మరి హర్షమేరై పారెన్

82. యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీర్విజయో **భూతిర్ధ్రువానీతి** మతిర్మమ ॥

82. ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు
ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు
అచట శ్రీయుండు, విజయము, పెంపుయుండు
అచట **నవి ధ్రువములనుకొందు** రాజోత్తమ


॥ ఇతి శ్రీమత్ భగవద్గీతాయాం అష్టాదశోఽధ్యాయః ॥ ౧౮ ॥
॥ ఇతి శ్రీ మద్భగవద్గీతా సమాప్తా ॥
విక్రమ సంవత్సరము ౧౬౬౪
మాఘ శుద్ధ 1 ప్రతిపది లి. మందవాసరే శ్రీరస్తు ॥

భో.ప.40

॥ ఇట్లు శ్రీమత్ భగవద్గీతల యందు పదునెనిమిదవ అధ్యాయము ॥ 18 ॥
॥ ఇతి శ్రీ మత్ భగవద్గీతా సంపూర్ణము ॥
విక్రమ సంవత్సరము 1664
మాఘ శుద్ధ 1 ప్రతిపది లి. మందవాసరే శ్రీరస్తు ॥

భో.ప.40

కాశ్మీర దేశపు భోజపత్రి లిఖిత ప్రతులకు మచ్చు



భాష : సంస్కృతం
లిపి : శారద
వస్తువు : కాండపు బెరడు
కొలతలు : 28X23 సెం.మీ.

ఈ పత్రము చక్కగా భద్రపరచిన భోజపత్ర వృక్షము యొక్క బెరడు. ఈ సహజమైన వృక్ష సంబంధ పదార్థము 12వ శతాబ్ధి నుండి అనగా 800 సంవత్సరాల నాటి నుండి దానిపైన గల వ్రాత యొక్క రంగుతోను రక్షితముగా నిలిచియున్నది. ఇది చెట్టు యొక్క సహజమైన బెరడు, దీనిపైన ఎటువంటి చిత్రాలు గాని బొమ్మలు గాని గీయబడలేదు. ఈ పత్రిక 12వ శతాబ్దానికి చెందిన ప్రముఖ కాశ్మీర పండితుడు జగద్ధార భట్టారకులు సంస్కృతంలో వ్రాసిన **"బాల బోధిని"** అనే వ్యాకరణ గ్రంథములోనిది.

క్రీస్తు పూర్వం 5వ శతాబ్దికి చెందిన పాణిని యనువవైయ్యాకరణుడు కూర్చిన వ్యాకరణ శాస్త్రానికి ఈ **"బాలబోధిని"** సరళమైన పాఠాంతరము. దీనిలోని లిపి ఆ కాలములో కాశ్మీర దేశములో ప్రచారములో ఉన్న **"శారద"** సంప్రదాయానికి చెందినది. ఇది నల్లని సిరాతో వ్రాయబడినది.

ఈ భోజపత్ర లిఖిత గ్రంథ ప్రతులు కాశ్మీరములో బహుళముగా కానవచ్చుచున్నవి.

X. వాస్తవ భోజపత్రులు మరియు సంపూర్ణ భోజపత్రి గీత - సరణి - స్వరూపము - సందేశము

గుజరాత్‌లోని జాంనగర్‌లో గల ఆయుర్వేద విశ్వవిద్యాలయంలోని సురక్షిత తాళపత్ర గ్రంథాగారములో లభ్యమైన భోజపత్ర గ్రంథాన్ని మరియు దాని నిర్మాణ చాతురిని చూడగలుగుట ఎంతో అపురూపమైన సంఘటనము, నిజానికి ఇది గోండాల్ నగరంలోని శ్రీ భువనేశ్వరీ పీఠానికి చెందిన వ్రాతప్రతుల భండారములోని వ్రాతప్రతుల పట్టికలో దీని పేరు చేర్చబడియున్నది. ఇది మూడవ పట్టికలోని క్రమసంఖ్య 613లో పేర్కొనబడినది.

ఈ పట్టిక తదుపరి పేజీలలో చూడనగును. ఇది గీతాల పట్టికలోని మూడవ క్రమసంఖ్యలో **"భోజపత్రి లిఖిత మూలమాత్ర 20 ఆకులు – ప్రతిపద – శనివారం, మాఘ శు। 1 – సంవత్ "(1669 1609 AD)"** అని ఉన్నది.

శ్రీ భోజపత్రి భగవద్గీత గురించి, ఈ అద్భుతమైన వ్రాతప్రతిలోని ప్రేరణాత్మకమైన విశేషాలు ఇలా ఉన్నవి.

1. దీనిలో $11"X3^{1/2}"$ అంగుళము కొలతలు గల 20 పత్రాలు ఉన్నవి. ఈ పత్రాలకు రెండు ప్రక్కలలోనూ వ్రాత ఉన్నది. అనగా వెరసి 40 పుటలు ఉన్నవి. దీని ముఖ పత్రము ఇటీవలి కాలములోనిది. అనగా ఇది గ్రంథములోని భాగము కాదు.

2. దీనిలోని 40 పుటలలో వెరసి 581 పంక్తులు అనగా సరాసరి పుట ఒక్కంటికి, సరాసరి దాదాపు14.7 పంక్తులు ఉన్నవి **(పట్టిక 5-ఎ) (పేజీ 391)**

3. ఈ 40 పుటలలో మొత్తం 755 శ్లోకాలు అనగా పుట ఒక్కంటికి సరాసరి 18.9 శ్లోకాల చొప్పున ఉన్నవి.

4. **పట్టిక 3-ఎ** (పేజీ.388) లో 18 అధ్యాయములు, ప్రతి అధ్యాయములోని శ్లోకాల సంఖ్య మరియు భోజపత్రి పుటల క్రమసంఖ్యలు చూపబడినవి.

   పట్టిక 5ఎ (పేజీ.391)లో క్రమసంఖ్యలు, పుట క్రమసంఖ్యలు, పంక్తుల సంఖ్యలు, అధ్యాయముల వరుస సంఖ్య, ప్రతిపుటలోని శ్లోకాల సంఖ్యలు వివరాలు ఇవ్వబడినవి.

5. గ్రంథంలోని 37వ పుటలో అత్యధికంగా 17 పంక్తులు ఉన్నవి. అలాగే 40వ (చివరి) పుటలో అత్యల్పంగా 10 పంక్తులు ఉన్నవి.

6. 37 మరియు 38 పుటలలో అత్యధికంగా 24 శ్లోకాల చొప్పున మరియు చివరి 40 పుటలలో అత్యల్పంగా 14 శ్లోకాలు ఉన్నవి.

7. 11వ పత్రము (పు. 21,22), 12వ పత్రము (పుట 23,24), 13వ పత్రము (పుట 25,26), 15వ పత్రము (పుట 29,30), 16వ పత్రము (పుట 31,32), 17వ పత్రము (పుట 33,34) మరియు 19వ పత్రము (పుట 37,38), ఈ పత్రాలు కొద్దిగా జీర్ణదశలో ఉన్నవి.

8. శ్లోకాలన్నీ వేదనాగరి సంస్కృతంలోని పార్శ్వమాత్ర లిపిలో పత్రాల $3^{1/2}$ అంగుళముల వెడల్పునకు అనుకూలంగా అత్యధికంగా పంక్తులు వ్రాయుటకు వీలుగా కూర్పబడినవి. ఈ పార్శ్వమాత్ర లిపి శైలిలో ఈ ఏ ఐ ఓ ఔ అక్షరాల మాత్రలు అక్షరాల ఎత్తును తగ్గించుట కోసం వాటి ఎడమ పార్శ్వముకు చేర్చబడినవి. ఇది ఆ కాలానికి చెందిన నవ్యతా విశేషము.

9. ఈ వ్రాత ప్రతి క్రీ.శ. 1689లో వ్రాయబడినది. 21 అదనపు శ్లోకాలు కలిగిన **'కాశ్మీర పాఠానుసారిణి"** (రెండవ పట్టికలో క్ర.సం. 612) క్రీ.శ. 1594లో వ్రాయబడినది. ఇది క్రీ.శ. 1180 నాటి మరొక వ్రాత ప్రతి ఆధారముగా కలది. **కాశ్మీర పాఠానుసారిణి** వ్రాతప్రతిలోని పెక్కు శ్లోకాలు **భోజపత్రి వ్రాతప్రతి**లో పునరుక్తమైనవి. అక్బర్ చక్రవర్తి క్రీ.శ. 1556-1605 నాటివారు. అట్లే అతని ఆస్థానములోని అబుల్ ఫైజల్ క్రీ.శ. 1551-1602 కాలమునకూ మరియు అతని సోదరుడు ఫైజీ క్రీ.శ. 1547-1595కు చెందినవారు. అనగా అక్బర్ చక్రవర్తి,

श्री भुवनेश्वरीपीठ, हस्तलिखित ग्रन्थ भंडार, गोंडल – सौराष्ट्र

SHRI BHUVANESHWARI PITH, Mss. GRANTH BHANDAR, GONDAL, (SAURASHTRA) INDIA.

Subject: YOGA, GITA — विषय : योगः । गीता ।

क्रमांक Serial No.	ग्रन्थ नाम Name of the work Title	कर्ता Author संपूर्ण-अपूर्ण Complete or Incomplete	टीका Commentary	पत्राणि No. of Leave.	भाषा-लिपि: Language & Script	लेखक-मितिः Scribe's Date.
	योगः ।					
५८१	गोरक्षशतक	संपूर्ण २०३ श्लोक *	—	१०	देवनागरी	सं.वत १८७१ प्रा.
५८२	जोगारंभः	,, [* गोरखतः	—	१३	संस्कृत	सं. १८९५ शाके १७६० ÷
५८३	द्वादशचक्रविधिः (ध्यानसमाधिः)			१०	,,	सं. १८३२ अषाढ शु. १० (1)
५८४	पंचनाडी पंचमकाशः	अपूर्ण		८	,,	सं. १७६९ प्रा. [÷ माघ शु.१ भौमे
५८५	युद्धजयोपायः	,,	—	३	,,	सं. १८७५ प्रा.
५८६	योगप्रदीपः (ज्ञानार्णवांतर्गतः)	,,	हिन्दी टीका	८६	,,	हिंदी सं. १९३९ भाद्रवा वद.३ (2)
५८७	योगशास्त्रं हैमो	संपूर्ण	—	१६१	,,	सं. १७४५ जेठ शुद्ध ७
५८८	स्वरज्ञानदीपकः मूळ वह गुज.	संपूर्ण	—	१७	,,	सं. १८६३ प्रथम श्रा. वद ८ गुरु
५८९	स्वरोदयं मूलमात्रं	,,	—	७५	,,	सं. १८३७ श्रा. कृ. २ बुध.
५९०	स्वरोदयशास्त्रं	,, अपूर्ण गुजराती टीका	—	२६	,,	सं. १८४९ प्रा.
५९१		,,	—	१३	,,	सं. १९४० प्रा.
५९२	हरोदो हिन्दी	संपूर्ण	—	७	,,	सं. १९०० प्रायः
५९३	हरोदा (गोरखी) चोपडी	,,	—	१००	,,	गुजराती सं. १८६५ प्रा.
५९४	ज्ञानदीपकः १२१ श्लो	अपूर्ण	—	१३	देव.	सं. सं. सं १९११ प्रा.
	गीता ।					
६०१	श्रीमद् भगवद् गीता ७२३ (3)	संपूर्ण	मूलमात्रा	११	,,	सं. १२३६ वर्षे ज्येष्ठ (4)
६१२	,, काश्मीरपाठानुसारिणी	,,	मूलमात्रा	३३	,,	सं. १६९० लिखा १७०० प्रा.
६२३	,, भोजश्लोकलिखिता	,,	,,	२०	,,	सं. १६६५ माघ शु. १ (5)
६३४	,,	,, मूलमात्रा न्यास ×	,,	९४	,,	सं. १६६२ चैत्र वद ६ (6)
६४५	,,	,, प्राचीना [× न्याससहिता	,,	३७	,,	सं. १६३० आश्विन व. ३ भौम
६५६	,,	,, अ० ४ मूलसह (7)		२-८०	,,	सं. १७७२ वर्षे कार्तिक शु. (8)
६८७	,,	,, —		१६	,,	सं. १७४८ चैत्र शुः ८ भोमे
६७८	,,	अपूर्ण —		१२	,,	सं. १७७४ ज्ये. शु. २ शुक्र
६८९	,,	न्यासपाठ संहिता —		७३	,,	सं. १८०९ श्रा. व. ११
६९०	,,	,, मूलमात्रा । न्यास (9)		५२	,,	सं. १८१८ श्रा भाद्र. शुद्ध (10)
७०१	,,	,, —		६३	,,	सं. १८२१ भाद्र. शु. ५ गुरु
७१२	,,	संपूर्ण मूलसह (11)		२१९	,,	सं. १८४१ शाके १७०८ (12)
७२३	,,	,, श्रीधरी टीकायुक्ता		१४७	,,	सं. १८४५ श्रा. मासे (13)
७३४	,,	,, श्रीधर स्वामी (14)		१६९	,,	सं. १८५७ शाके १७२१ (15)
७४५	,,	,, अ० ११ —		३४	,,	सं. १८६० माघ शु. ८
७५६	,, उत्तमाक्षरा	,, मूलसह ब्रजभाषा टीका		४२२	,,	सं. १८८८ वैशाख वद १० सूर
७६७	,,	,, मूलमात्रा न्यासपाठ सहिता		४८	,,	सं. १९१२ शा. १७७७ (16)
७७८	,,	,, श्रीधरी टीका		१५५	,,	सं. १९३१ प्रा.
७८९	,,	अपूर्ण —		५०	,,	सं. १८०० प्रा.

(1) शु. १० लि. प्रणपुरीजी छत्रपुर (2) वद ३ जैन योगशास्त्र शुभचंद्राचार्य रचित (3) ७२३ श्लोकादिका काश्मीरपाठानुसारिणि (4) ज्येष्ठ शुक्ल ५ गंगाशंकर पाठनार्थे गणपतव्यासेन स्वसम्मतेर्थे लिखितं प्रतिलिपि १५९८ वर्षे चैत्र पूज्य शिष्य मुनिसिंहविमला (5) शुद १ प्रतिपदि मंदवासरे (6) वद ६ वार शुभ । लि. वासुदेव कायस्थ (7) मूलसह संस्कृत टीका सहिता (8) शुद १३ रा गोरधंनाथ लिखितं कल्याणपुरे। (9) न्यासपाठ सहिता । (10) शुद २ सोमवारे नेमपुरे सारस्वत ज्ञाति जेठी पूजेन लिखितं (11) मूलसह संस्कृत तथा जूनी गुजराती टीका (12) १७०६ का. व. १ नवमी शनौ (13) मासे कृष्णपक्षे नवमी सोमवारे (14) स्वामीकृत सुबोधिनी टीका (15) १७२१ ज्ये. शु. ९ रविवासरे (16) कार्त्तिक वद ९ रोज ७ शुभं पुस्तकं लिखितं गामतीरे श्री पूणे स्थाने ।

పట్టిక 3ఎ : భోజపత్రి గీత - అధ్యాయ, పుట మరియు శ్లోకాల వివరాలు

వ.సం.	అధ్యాయము	పుటల సంఖ్య	శ్లోకముల సంఖ్య
1.	ప్రథమోఽధ్యాయము	1,2,3	46 శ్లోకాలు
2.	ద్వితీయోఽధ్యాయము	3,4,5,6	81 శ్లోకాలు
3.	తృతీయోఽధ్యాయము	7,8,9,10	51 శ్లోకాలు
4.	చతుర్థోఽధ్యాయము	10,11,12	43 శ్లోకాలు
5.	పంచమోఽధ్యాయము	12,13,14	30 శ్లోకాలు
6.	షష్ఠోఽధ్యాయము	14,15,16,17	52 శ్లోకాలు
7.	సప్తమోఽధ్యాయము	17,18	31 శ్లోకాలు
8.	అష్టమోఽధ్యాయము	18,19,20	40 శ్లోకాలు
9.	నవమోఽధ్యాయము	20,21,22	37 శ్లోకాలు
10.	దశమోఽధ్యాయము	22,23,24	42 శ్లోకాలు
11.	ఏకాదశోఽధ్యాయము	25,26,27,28	62 శ్లోకాలు
12.	ద్వాదశోఽధ్యాయము	28,29	20 శ్లోకాలు
13.	త్రయోదశోఽధ్యాయము	30,31	25 శ్లోకాలు
14.	చతుర్ధశోఽధ్యాయము	31,32	27 శ్లోకాలు
15.	పంచదశోఽధ్యాయము	33,34	24 శ్లోకాలు
16.	షోడశోఽధ్యాయము	34,35	24 శ్లోకాలు
17.	సప్తదశోఽధ్యాయము	35,36	28 శ్లోకాలు
18.	అష్టాదశోఽధ్యాయము	37,38,39,40	82 శ్లోకాలు
	మొత్తము	**40 పుటలు**	**755 శ్లోకములు**

పట్టిక 4 : 700 శ్లోకాల భగవద్గీత
అధ్యాయములు పాత్రలు శ్లోకాల సంఖ్యలు

వ.సం.	అధ్యాయము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము	భో.ప.	తేడాలు
1.	అర్జున విషాద యోగము	1	46	–	–	47	46	−1
2.	సాంఖ్య యోగము	–	3	6	63	72	81	+9
3.	కర్మ యోగము	–	–	3	40	43	51	+8
4.	జ్ఞాన యోగము	–	–	1	41	42	43	+1
5.	కర్మసన్యాస యోగము	–	–	1	28	29	30	+1
6.	ఆత్మ సంయమన యోగము	–	–	5	42	47	52	+5
7.	విజ్ఞాన యోగము	–	–	–	30	30	31	+1
8.	అక్షరపరబ్రహ్మ యోగము	–	–	2	26	28	40	+12
9.	రాజవిద్యరాజగుహ్య యోగము	–	–	–	34	34	37	+3
10.	విభూతి యోగము	–	–	7	35	42	42	–
11.	విశ్వరూపదర్శన యోగము	–	8	33	14	55	62	+7
12.	భక్తి యోగము	–	–	1	19	20	20	–
13.	క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము	–	–	–	34	34	35	+1
14.	గుణత్రయ విభాగ యోగము	–	–	1	26	27	27	–
15.	పురుషోత్తమప్రాప్తి యోగము	–	–	–	20	20	24	+4
16.	దైవాసురసంపత్ విభాగ యోగము	–	–	–	24	24	24	–
17.	శ్రద్ధాత్రయ విభాగ యోగము	–	–	1	27	28	28	–
18.	మోక్షసన్యాస యోగము	–	5	2	71	78	82	+4
మొత్తం	**700**	**–**	**62**	**63**	**574**	**700**	**755**	**+55**
1.	ధృతరాష్ట్రుని శ్లోకములు	1						
2.	సంజయుని శ్లోకములు		**62**					
3.	అర్జునుని శ్లోకములు			**84**				
4.	కృష్ణుని శ్లోకములు				**574**			
	మొత్తము శ్లోకములు		**700**			**700**		

పట్టిక 5 : మూల భోజపత్రి గీత
అధ్యాయ - పాత్ర - శ్లోకాల సంఖ్య

వ.సం.	అధ్యాయము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము
1.	ప్రథమోఽధ్యాయము	1	45	–	–	46
2.	ద్వితీయోఽధ్యాయము	–	3	6	72	81
3.	తృతీయోఽధ్యాయము	–	–	4	47	51
4.	చతుర్థోఽధ్యాయము	–	–	1	42	43
5.	పంచమోఽధ్యాయము	–	–	1	29	30
6.	షష్ఠోఽధ్యాయము	–	–	6	46	52
7.	సప్తమోఽధ్యాయము	–	–	–	31	31
8.	అష్టమోఽధ్యాయము	–	–	2	38	40
9.	నవమోఽధ్యాయము	–	–	–	37	37
10.	దశమోఽధ్యాయము	–	–	7	35	42
11.	ఏకాదశోఽధ్యాయము	–	13	35	14	62
12.	ద్వాదశోఽధ్యాయము	–	–	1	19	20
13.	త్రయోదశోఽధ్యాయము	–	–	–	35	35
14.	చతుర్దశోఽధ్యాయము	–	–	1	26	27
15.	పంచదశోఽధ్యాయము	–	–	–	24	24
16.	షోడశోఽధ్యాయము	–	–	–	24	24
17.	సప్తదశోఽధ్యాయము	–	–	1	27	28
18.	అష్టాదశోఽధ్యాయము	–	7	1	74	82
	మొత్తము	**1**	**68**	**66**	**620**	**755**
	మహాభారత మాన శ్లోకములు	1	67	57	620	745
	వ్యత్యాసం	0	+1	+9	–	+10
	శంకరప్రామాణిక	1	41	84	574	700
	వ్యత్యాసం	0	27	18	46	55
	మొత్తము శ్లోకములు					**755**

పట్టిక 5ఎ : భోజపత్రి గీత - పుటలు - పంక్తులు - శ్లోకాల వివరాలు

వ.సం.	పుట	పంక్తులు	శ్లోకాల వివరాలు అధ్యాయము -	శ్లోకాలు
1.	1	14	I (1-19) (శ్లోకాలు)	19
2.	2	14	I (20-38)	19
3.	3	14	I (39-46) + II (1-10)	18
4.	4	15	II (11-31)	21
5.	5	15	II (32-50)	19
6.	6	14	II (51-70)	20
7.	7	14	II (71-81) + III (1-9)	20
8.	8	15	III (10-30)	21
9.	9	13	III (31-47)	17
10.	10	14	III (48-51) + IV (1-15)	19
11.	11	13	IV (16-32)	17
12.	12	14	IV (33-43) + V (1-6)	17
13.	13	14	V (7-24)	18
14.	14	15	V (25-30) + VI (1-15)	21
15.	15	14	VI (16-33)	18
16.	16	13	VI (34-50)	17
17.	17	14	VI (51-52) + VII (1-16)	18
18.	18	14	VII (17-31) + VIII (1-5)	20
19.	19	15	VIII (6-25)	20
20.	20	14	VIII (26-40) + IX (1-4)	20
	మొత్తం	**284**		**378**

వ.సం.	పుట	పంక్తులు	శ్లోకాల వివరాలు అధ్యాయము - (శ్లోకాలు)	శ్లోకాలు
1.	21	14	IX (5-23)	19
2.	22	14	IX (24-37) + X (1-2)	16
3.	23	14	X (3-22)	20
4.	24	15	X (23-42)	20
5.	25	15	XI (1-18)	18
6.	26	14	XI (19-33)	15
7.	27	14	XI (34-48)	15
8.	28	15	XI (19-62) + XII (1-21)	16
9.	29	13	XII (3-20)	18
10.	30	14	XIII (1-18)	18
11.	31	13	XIII (19-35) + XIV (1-4)	21
12.	32	14	XIV (5-27)	23
13.	33	14	XV (1-18)	18
14.	34	15	XV (19-24) + XVI (1-13)	19
15.	35	14	XVI (14-24) + XVII (1-7)	18
16.	36	13	XVII (8-28)	21
17.	37	14	XVIII (1-24)	24
18.	38	14	XVIII (25-48)	24
19.	39	15	XVIII (49-68)	20
20.	40	14	XVIII (69-82)	14
	మొత్తం	**578**		**755**
		14.45	సరాసరి శ్లోకాలు	**18.875**

అబుల్ ఫైజల్ మరియు అతని అన్న ఫైజీ మరియు భోజపత్రి గీత లేఖకుడు (1689) దాదాపుగా సమకాలీకులని చెప్పవచ్చును. ఐతే క్రీ.శ. 1538కు చెందిన కాశ్మీర పాఠానుసారిణి లేఖకుడు మరియు క్రీ.శ. 1180కు చెందిన మూలప్రతి లేఖకుడు భోజపత్రి లేఖకుని కన్నా పూర్వకాలపు వాడని తెలియుచున్నది. **కాశ్మీర పాఠానుసారిణి** మొదటి లేఖకుడు మరియు **అభినవగుప్తుడు** సుమారుగా సమకాలీకులు అని చెప్పవచ్చును.

10. కాశ్మీరి గీత పాఠమునకు వ్యాఖ్యానము వ్రాసిన **అభినవగుప్తుడు క్రీ.శ. 950-1016 కాలమునకు చెందినవాడు.**

11. అభినవగుప్తుని వ్యాఖ్యానములోని 16 అదనపు శ్లోకాలలో చాలా వరకు **కాశ్మీర పాఠానుసారిణి** వ్రాతప్రతిలోనూ మరియు **భోజపత్రి గీత** వ్రాతప్రతిలోనూ కనిపిస్తున్నది. భూర్జపత్రి గీతలోని అదనపు (21 అధిక శ్లోకములు కలది) శ్లోకాలు వివిధ దశలలో కలుపబడియుండునని భావింపవచ్చును (కనీసం రెండు దశలలో).

12. **కాశ్మీర గీత** పాఠము మరియు అభినవగుప్తుని వ్యాఖ్యానములకు ఆధారమైన **మహాభారతములోని భగవద్గీత పాఠము,** అభినవగుప్తుని కన్నా ఎంతో పురాతన కాలము నాటిది. ఈ పాఠము కూడా దానికన్నా ఎంతో పురాతనమైన ప్రతులపైన ఆధారితమైనదని చెప్పవచ్చును.

13. శ్రీ ఆదిశంకరులు, అభినవగుప్తుని కన్నా 200 సం॥లకు పూర్వపువారు. 700 శ్లోకాల కన్నా ఎక్కువ శ్లోకాల గీత కలిగిన మహాభారత కావ్యము ఆదిశంకరులవారి కాలములో భారతదేశపు ఉత్తర ప్రాంతములో ఎక్కువగా ప్రచారము కలిగి యుంటుంది. అది దక్షిణభారత మరియు మధ్యభారత ప్రాంతములలో అంతగా ప్రాచుర్యములో లేకపోయి యుండవచ్చును.

14. మహాభారతముపైన నీలకంఠుని వ్యాఖ్యానము క్రీ.శ. 1650 సం॥ నాటిది. అనగా ఇది అక్బర్, ఫైజల్, ఫైజీ మరియు భోజపత్రి గీత లేఖకుని (1609) కొంత తరువాతి కాలమునకు చెందినది. భోజపత్రి గీతా పాఠము వెలువడినప్పుడు అక్బర్ రెండు సం॥ల బాలకుడు.

    మహాభారత కావ్యముపైన నీలకంఠుని వ్యాఖ్యాన గ్రంథములో మహాభారతములోని 5 మాన శ్లోకాలు చేరియున్నవి. నీలకంఠుడు చాలా కాలము వరకు కాశీనగరములో ఉండుటము వల్ల అతనికి అదనపు శ్లోకాల విషయము తెలిసియుండవచ్చును.

15. మూల భోజపత్రి గీత లేఖకుడు గొప్ప శాస్త్రవేత్తయైయుండుట వలన మాన శ్లోకాలు కలిగిన మహాభారత పాఠమునే వాస్తవ పాఠముగా స్వీకరించినాడు కావచ్చును. కాశ్మీరీ పాఠములోని అదనపు 21 శ్లోకాల ఉనికిని గమనించిన కొందరు ఉపనిషద్వేత్తలు మహాభారతములోని మానశ్లోకాలకు తోడుగా ఉపనిషదుక్తమైన మరికొన్ని శ్లోకాలను చేర్చియుందురని భావింపవచ్చును.

16. **పట్టిక 5 (పేజీ 390)**లో శ్రీ ఆదిశంకరులవారి 700 శ్లోకాల గీత పాఠము మరియు 755 శ్లోకాల భోజపత్రి గీత పాఠములను అధ్యాయానుసారముగా వివరింపబడి వాటి తారతమ్యము చూపబడినది. అనగా 55 అదనపు శ్లోకాల వివరాలు స్పష్టము చేయబడినవి.

17. భోజపత్రి గీత 4వ పుటలోని రెండవ అధ్యాయములోని **"త్వం మానుష్యేణోపహతాంతరాత్మా"** అను శ్లోకానికి మరియు **"అశోచ్యానన్వశోచస్త్వం"** అనే శ్లోకానికి అనగా రెండు శ్లోకాలకు క్రమసంఖ్య 11గా చూపబడినది. ఇది లేఖకుని స్ఖాలిత్యం వలన దొరలియుండవచ్చును లేదా క్రొత్త శ్లోకము ఇతర మూలముల నుండి స్వీకరింపబడినదని తెలుపుట కోసం ఉద్దేశ్యపూర్వకముగానే దాని క్రమసంఖ్యను 11గా చూపించి యుండవచ్చును. మిగిలిన అదనపు శ్లోకాల క్రమసంఖ్యలు పునరుక్తము కాలేదు. రెండవ అధ్యాయములోని శ్లోకాలను 80గా చూపబడిననూ 11వ క్రమసంఖ్యలో రెండు శ్లోకాలు చేరి యుండటము వలన అవి 81 శ్లోకాలకు చేరినది.

18. ఈ భోజపత్రి గీత లేఖకుడు కొన్ని శ్లోకాలకు అనగా ఉదాహరణకు VIII-అధ్యాయములోని 37,38,39వ శ్లోకాలకూ మరియు IX-అధ్యాయములోని 23వ శ్లోకానికి క్రమసంఖ్యలను ఇవ్వకుండా వదలిపెట్టినారు. ఇదే విధముగా

మరికొన్ని శ్లోకాలకు కూడా క్రమసంఖ్యను ఇవ్వకపోయినా చిట్టచివరి శ్లోకం **"యోప్యాన్యదేవతా"** శ్లోకానికి 24వ క్రమసంఖ్యను ఇచ్చి స్థాలిత్యమును సరిదిద్దుకోగలిగినాడు.

19. శ్రీమద్భగవద్గీత వ్రాతప్రతుల కోసం భూర్భ(భోజ)వృక్షాల పత్రాలను ఎంచుకోవటం ఒక అద్భుతమైన విషయమే ! దీని పలుచని బెరడును చదునుచేసి, శుభ్రపరచి వాటి సంరక్షణ కోసం రకరకాల లేపనాలతో తైలాలతో శుద్ధిచేసి యుందురు. ఈ బెరడు రేకులను భోజపత్రాలకు, తైలము, లేపనము కవచాలుగా ఉపయోగించినారు. వ్రాతకోసం ఎంచుకొన్న రంగు కూడా ప్రత్యేకమైనదే. కాబట్టి ఈ భోజపత్రాలు మరియు వాటిపైన వ్రాసిన రంగు అక్షరాలను మనము చదువుకో గలిగి వాటిలోని విశేషాలను మరియు గీతలోని అదనపు శ్లోకాలను గుర్తింపగలిగే అదృష్టము కలిపించడానికి దాదాపు 409 సంవత్సరాల పాటు సురక్షితముగా నిలిచియున్నవి.

20. ఈ ప్రతి లేఖకుడు పత్రాల కొలతలను మరియు వాటి వైశాల్యాలను చక్కగా వినియోగించుకోవటంలో నైపుణి చూపినాడు. ఈ నైపుణితోనే కేవలం 40 పుటలలో (20 పత్రాలలో) 755 శ్లోకాలను వ్రాయ గలిగినాడు.

చాలా సందర్భాలలో ఇతడు ఒక పదాన్ని గాని, ఒక శ్లోకాన్ని గాని ఇమిడ్చుటలో తన నైపుణ్యాన్ని చూపినాడు. అతడు 755 శ్లోకాలను 40 పుటలలో ఇమిడ్చుటానికి మొదలే నిర్ణయించినట్టున్నారు. అతడు పంక్తులను సూటిగానూ, సరళంగానూ, సమంగానూ వ్రాయటంలో తన నేర్పును చూపినాడు. "కార్యకౌశల్యమే ఒక యోగము" మరియు "యోగమే ఒక కార్యకౌశల్యము" అను గీత వాక్యాలను సోదాహరణముగా ఆయన నిలిచినారు.

ఈ పత్రాల్లోని ఆరంభములో **"ఓం నమః"** మరియు అంతములో **"శ్రీరస్తు"**లు భవితలో అతని వ్రాతలను అక్షరాల కూర్పులను చదువుకోగలిగే అదృష్టవంతులకు ఆశీర్వాద మంత్రములుగా ఉన్నవి. ఈ భోజపత్రి లేఖనము వలన అతడు శాశ్వతుడుగా నిలిచినాడు. అతడు లిఖించిన ఈ భోజపత్రి గీత ఈ ప్రస్తుత రచనలోనూ, భవిష్యత్తులో అంతర్జాలములోనూ చేర్చబడి నిత్యముగా నిలువగలదు.

21. డా॥ డోమినిక్ పుజస్టాజ్ అనే బ్రిటన్ వాస్తవ్య పండితుడు జాంనగర్‌లోని గుజరాత్ ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని 1998లో అనగా 20 సం॥ల క్రితము దర్శించినప్పుడు, ఈ భోజపత్రి గీత ప్రతి అధునాతనమైనదని అభిప్రాయపడినాడు. (పేజీ 393) ఐతే ఇది మహాభారత కాలానికన్నానా ? లేక అభినవగుప్తుని కాలనికన్నానా ? లేక 1609లోని భోజపత్రి వ్రాతల కన్నా అధునాతనమైనదా ? అన్నది స్పష్టం చేయలేదు. ఈ ప్రతి నూతనమైనదిగా ఉన్నప్పటికీ దీనిలో పురాతనమైన అభినవగుప్తుని కాలము నాటి శ్లోకాలను కలిగియున్నది. ఈ ప్రతి క్రొత్తగా వ్రాసినదే అయినప్పటికీ వ్యాస మహర్షి కాలము నుండి క్రమముగా వచ్చిన అన్ని వ్రాతప్రతుల ఆధారముగానే వ్రాయబడియుంటుంది లేదా ఇది ఒక నూతన మేధావి సృష్టియై కూడా ఉండవచ్చును.

ఏది ఏమైనప్పటికీ ఈ ప్రతి నూతనమైనదే అయినా, లేక పురాతనమైనదే అయినా ఇది మనకు శ్రీమద్భగవద్గీతలో ఉండదగిన 55 అదనపు శ్లోకరత్నాలను అందిస్తున్నది. దీనిలో కొన్ని ఉపనిషత్తుల నుండి గ్రహింపబడినవి.

ఏదో విధముగా ఈ భోజపత్రి గీత ప్రతి మనకు మహాభారతంలోని మానశ్లోకాలను సింహావ లోకనం చేయగలిగే అవకాశాన్ని కలిగిస్తున్నది.

పాఠకులు భోజపత్రిలను మరియు సంపూర్ణ భోజపత్రి గీతల సంస్కృత మూలాలను మరియు వాటి తెలుగు అనువాదాలను వాటిలో గల కొత్త అదనపు శ్లోకాలను మరియు వాటిలోని పాఠభేదాలను పరిశీలింపగలరు.

సంపూర్ణ భోజపత్రి గీత యొక్క మూలము మరియు దాని తెలుగు అనువాదము, క్రొత్త అదనపు శ్లోకాలనే గాక వాటిలోని పాఠాంతరాలను పాఠకులకు అందించుచున్నది.

Kashmiri Text of Gita

Dominik Wujastyk ucgadkw at UCL.AC.UK
Tue Jan 6 12:48:46 EST 1998

- Previous message (by thread): Kashmiri Text of Gita
- Next message (by thread): Kashmiri Text of Gita
- **Messages sorted by:** [date] [thread] [subject] [author]

The "Kashmiri gita" which you have heard of is almost certainly the following book:

Poojya Acharyashri Charantirtha Maharaj (Purvashram: Rajvaidya, Jivram Kalidas Shastri), _Sri Bhagavad Gita: 745 Verses, Bhojapatri Gita. Gondal Gita. First edition 1937 -- Latest edition 1990_ (Gondal: Shri Bhuvaneshwari Prakashan, 1990).

You can probably get a copy by writing to Jivram's son, Ghanashyamji, who runs the Bhuvaneshwari Pith in Gondal today.

Write to:

Bhuvaneshwari Prakashan
Ghanshyam Bhuvan,
Gondal,
India 360 311.

My copy of the book cost Rs. 50/-.

The manuscript on which this edition is based was part of the collection of Jivram Kalidas Shastri, and was catalogued in _Catalogue & Index of manuscripts: hastalikhita granthasuci_ published by the Shri Bhuvaneshwari Pith, Gondal, in 1960. The "Bhojapatropalikhita" Gita MS is described on p.17.

This collection of MSS has been sold to the Gujarat State Govt. and relocated in Jamnagar, where it is now housed in the library building of the Gujarat Ayurvedic University (GAU). I examined the abovementioned MS some years ago, and in my opinion it is a modern manuscript (modern, blocky-looking Devanagari on stuck-together, cut sheets of birch bark).

All the best,
Dominik

--
Dr Dominik Wujastyk Wellcome Institute for the History of Medicine
email: d.wujastyk at ucl.ac.uk 183 Euston Road, London NW1 2BE, England
<URL: http://www.ucl.ac.uk/~ucgadkw/> FAX: 44 171 611 8545

- Previous message (by thread): Kashmiri Text of Gita
- Next message (by thread): Kashmiri Text of Gita
- **Messages sorted by:** [date] [thread] [subject] [author]

More information about the INDOLOGY mailing list

భోజపత్రి భగవద్గీత మరియు సంపూర్ణ భోజపత్రి భగవద్గీత
పత్రిలు మరియు పుటల వారీగా క్రొత్త విలువలు

755 శ్లోకాలు వివిధ పాఠభేదాలతో కూడిన 40 పుటలు గల 20 భోజపత్రిలను పరిశీలంపగలుగుట ఎంతో హర్షదాయకమైన విషయము.

ఆచార్య శ్రీ చరణతీర్థ మహరాజ్ గారు వీటిని గోండాల్ గీత-2 రూపములో 1939 సం॥లో ముద్రించినారు మరియు ఆచార్య శ్రీ ఘనశ్యాంజీ మహరాజ్ గారు దీనిని 1960లో గోండాల్ గీత-3 రూపములో పునర్ముద్రించినారు.

ఈ లేఖకుడు భోజపత్రాల పుటల ఛాయా చిత్రాలను 'ఆపిల్ ఐ ఫోన్6 మరియు 7+లతో సేకరించినారు. తదుపరి శ్రీ సత్యనారాయణ ప్రింటర్స్ కరీంనగర్ వారి శ్రీ శ్రావణ్ కుమార్ గారు ఈ ఛాయా చిత్రాలను శుద్ధపరచి ప్రచురించినారు.

ఈ లేఖకుడు చదువటానికి ఇబ్బందికరంగా ఉన్న రాతలు గల ఈ భోజపత్రీలలోని ప్రతిపుటను ఎంతో శ్రమతో అధ్యయనం చేయగలిగినారు. ఇప్పటి వరకు ఎప్పుడూ వెలుగు చూడని రహస్యాలు మరియు ఎన్నో విచిత్రమైన పాఠాంతరాలు కలిగిన ఒక నూతన సృష్టిని దర్శింపగలుగుట ఈ లేఖకునకు ఎంతో సంతోషాన్ని కలిగించింది.

ఇప్పుడు మనము ఈ భోజపత్రిలలోని 40 పుటలను సంపూర్ణ భోజపత్రి గీతలోని పుటలను మరియు వాటి ఆంగ్లానువాదాలను కలిపి పరిశీలింపగలము. (ఇక్కడ తెలిపిన పుటల క్రమసంఖ్యలు భోజపత్రిలలోని పుటల క్రమసంఖ్యలు).

ముఖపత్రము : దీని ముఖపత్రము పైన **"శ్రీ భోజపత్రి గీత"** అని ఉన్నది. ఈ ముఖపత్రము పైన 745 శ్లోకాలు ఉండినట్టు సూచింపబడినప్పటికీ వాస్తవానికి దీనిలో 755 శ్లోకాలు కనిపించినవి. ఇది రేకుల (పత్రిలు)లోని రెండు వైపుల 20x2=40 పుటలు ఉన్నట్టు సూచిస్తున్నది. ఐతే ఈ సంపుటిలోని రేకులు 11 (21-22), 12(23-24), 13(25-26), 15(29-30), 16(31-32), 17(33-34) మరియు 19(37-38) శిధిలావస్తలో ఉన్నవి. ఈ ప్రతిలోని భోజపత్రీలు సంవత్ 1665లో అనగా క్రీ.శ. 1609లో వ్రాయబడినట్లు ముఖపత్రము తెలుపుచున్నది.

పుట 1

ప్రతి పుటలోనూ పై ఎడమ మూలలో (వాయువ్య) **'భగ'** అనియూ మరియు క్రింది కుడివైపు మూల (ఆగ్నేయం)లో **'గీత'** అని వ్రాయబడినది. ఇది దీనిలో ప్రక్షిప్త అంశాలు ఏవీ చొరబడకుండా ఉండటానికి తీసుకొన్న జాగ్రత్త అని భావింపవచ్చును.

మొదటి పుట **॥ ఓం నమః ॥** తోనూ క్రమముగా **శ్రీ గణేశ, శ్రీ శారదా, శ్రీ బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల** స్థుతులతో మొదలగుచున్నది. తదుపరి శ్రీమద్భగవద్గీత మరియు ప్రథమాధ్యాయమును ప్రకటిస్తున్నది.

ఈ పుటలోని I-1 (ధర్మక్షేత్రే కురుక్షేత్రే) శ్లోకం నుండి I-19 శ్లోకంలోని కొంత భాగము కూర్చబడినది.

దీనిలో అదనపు శ్లోకాలు ఏవీ లేకపోయినా పాఠభేదాలు చాలా ఉన్నవి. మొదటి పాఠభేదం మొదటి పాదములోనే కనబడుతున్నది. గీతలోని **"సమవేతాయుయుత్సవః"**కు బదులుగా **"సర్వక్షేత్రసమాగమే"** అని ఉన్నది. ఈ పుటలోని 14 పంక్తులలో 19 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 2

ఇది I-19 శ్లోకంలోని శేషభాగంలో "వ్యనునాదయన్"తో ప్రారంభమై I-38 శ్లోకం రెండవ పాదశేషం 'కులక్ష' (య)తో (అనగా 14 పంక్తులలో 19 శ్లోకాలు) ముగుస్తున్నది. దీనిలో త్రిపాది శ్లోకాలు రెండు ఉన్నవి. ఇవి 700 శ్లోకాలు గల శ్రీమద్భగవద్గీతలోని మూడు శ్లోకాలను (I-26+I-27/1) మరియు (I-36/8+I-37) శ్లోకాలు భోజపత్రి గీతలో I-26 గాను మరియు I-36 గాను చెప్పబడినవి. దీనిలో పలు పాఠభేదాలతో పాటు గీతలోని 20/1 మరియు 33/1 పాదాలతో రూపాంతరం చేయబడిన శ్లోకం ఒకటి ఉన్నది. ఒక ప్రముఖమైన పాఠభేదం I-23వ శ్లోకంలో ఉన్నది. అది గీతలోని I-23లోని "ధార్తరాష్ట్రస్య దుర్బుద్దే" "సంపూర్ణ భోజపత్రి గీతలోని I-23లో ధృతరాష్ట్రస్య దుర్బుద్ధే"గా

మారినది. అనగా దుర్యోధనుని దుర్బుద్ధి ధృతరాష్ట్రునికి ఆపాదింపబడినది. (సరియే !) ఈ పుటలోని 14 పంక్తులలో 19 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 3

ఈ పుటలో I-38 శ్లోకంలోని **"కులక్షయ కృతం దోషం సంపశ్యదభిర్జనార్దన"**తో మొదలై II-10 శ్లోకం రెండవ పాదంలోని **'సేనయోరు'**తో ముగుస్తున్నది. దీనిలో ఒక పాఠభేదం II-1 లో కనిపించింది. గీతాలోని **'విషీదంత మిదం'** సంపూర్ణ భోజపత్రి గీతాలో **'సీధమన'**గా మారినది. అట్లే రెండవ పాఠభేదం గీతా II-5 లోని **'శ్రేయో'**కు బదులుగా సంపూర్ణ భోజపత్రి గీతాలో **'శ్రేయస్కర'**గా చెప్పబడినది. ఈ పుటలోని 14 పంక్తులలో 18 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 4

ఈ పుటలో II-10 శ్లోకంలోని **"భయోర్మధ్యే'**తో మొదలై II-30లోని **'ఆశ్చర్యవద్వదతి-త'**తో ముగుస్తున్నది. దీనిలో శ్రీమద్భగవద్గీతాలోని II-11వ శ్లోకంలోని **అశోచ్యానన్వశోచస్త్వం'**కు ముందుగా సంపూర్ణ భోజపత్రి గీతా II-11లో ఒక కొత్త శ్లోకం ఈ విధముగా ఉన్నది.

త్వం మానుష్యేణోపహతాంతరాత్మా	***మానుష్యత్వము వలన అపహృతాంతరాత్మవైనావు నీవు***
విషాదమోహాభి భవాద్విసంజ్ఞః ।	***విషాదమోహముల వలన నీ గుర్తుమరచినావోయి నీవు***
కృపాగ్రహీతః సమవేక్ష్యబంధూన్	***అంతక ముఖమున బాగుగ నిలిచియుండి నట్టి వారి***
అభిప్రపన్నాన్ముఖమంతకస్య ॥ II-11	***నీ బాంధవుల సమవేక్షించి కృపాళువైనావు నీవు***

ఇక్కడ శ్రీకృష్ణుడు అర్జునునితో "నీ ఎదురుగా నిలచియున్న బంధువర్గము మృత్యుముఖమున ఉన్నారని భావించి విశాదముతో కృంగిపోవుచున్నావు" అంటున్నాడు. ఐతే భగవద్గీత II-11లో **"ఓయి అర్జునా ! శోకింపదగనివారి కొరకై శోకించుచున్నావు. నీవు జరిగిన దానిని గురించిగానీ విచారింపవలదు"** అని చెప్పబడినది.

ఈ సంపూర్ణ భోజపత్రి గీతలోని క్రొత్త శ్లోకం మనుష్యుల మనస్తత్వాన్ని గురించి చెప్పుచున్నది. ఇక్కడ శ్రీకృష్ణుడు శాస్త్ర పరిజ్ఞానాన్ని మరియు బోధనా నైపుణ్యాన్ని ఒక ఆధునిక శాస్త్రవేత్తవలె ప్రదర్శించినాడు. వ్రాతప్రతుల కోసం భోజపత్రీలను వాడటం ఒక నూతన ప్రయోగమే అయినా వానిలోని వ్రాతలలోని అర్థము, భావములు సనాతనములు, అధునాతనములు, నిత్యములు మరియు అత్యంత విలువైనవే !

ఈ పుటలోని **"త్వం మానుష్యేణో"** శ్లోకానికి మరియు గీతలోని **"అశోచ్యాన్"** శ్లోకానికి, రెండింటికీ ఒకే 11వ క్రమసంఖ్య ఇవ్వబడినది. ఇది లేఖకుని ఏమరుపాటు (ముద్రారాక్షసంవలె) వలె ఉన్నవి. ఇది క్రొత్త శ్లోకము అని సూచించుట లేఖకుని ఉద్దేశ్యం కూడా అయి ఉంటుంది. సంపూర్ణ భోజపత్రి గీతలోని అదనపు శ్లోకం II-19 "ఆదావంతే చ" చాలా గూఢమైనది. అద్వైత సిద్ధాంతానికి మూలాధారమైన ఈ శ్లోకం ఆదిశంకరాచార్యుల ద్వారా ప్రాచుర్యం పొందింది. వాస్తవానికి ఈ శ్లోకం గౌడపాదుల వారి **'మాండుక్యకారిక'**లోనిది. ఇది మాండుక్యకారికలోని వైతథ్య ప్రకరణంలోని II-6వ శ్లోకం. అలాగే ఇది అలాట శాంతి ప్రకరణంలోని IV-31వ శ్లోకము. మాండుక్యోపనిషత్తు అత్యంత ప్రధానమైన ఉపనిషత్తు.

"108 ఉపనిషత్తులలో మాండుక్యోపనిషత్తు యొక్క అధ్యయనం మరియు అర్థగ్రహణం జీవన్ముక్తికి మార్గమును చూపించుతుందని ముక్తికోపనిషత్తు చెప్పుచున్నది. (ముక్తికోపనిషత్తు I-6)."

అదావంతేచ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా ।
వితథై సదృశః సంతోఽవితథా ఇవ లక్షితా ॥ (సంపూర్ణ భోజపత్రి గీత II-19)

"ఏదైతే ఆదిలో ఉండలేదో మరియు అంత్యమన కూడ ఉండబోదో వాస్తవమైనదిగా కనిపించినప్పటికీ అది అవాస్తవమైనదే. దృశ్యమైనదంతా వాస్తవమనీ సత్యమనీ అర్థము కాజాలదు".

తథ అనగా వాస్తవము. అట్లే వితథ అనగా అవాస్తవమైనది. అసత్యమైనది. గౌడపాదులు అద్వైత మతానికి బీజవ్యాపనం చేస్తే దానిని ఆదిశంకరుల వారు పెంచి మహావృక్షముగానూ, మహారణ్యముగానూ వ్యాప్తి చేసినారు.

ఈ శ్లోకము 700 శ్లోకాల ప్రామాణిక శ్రీమద్భగవద్గీతలో గానీ అభినవగుప్తుని గీతలో గానీ మరియు గోండాల్ గీత-1లో గాని కనిపించదు. ఐతే ఇది గోండాల్ గీత-2 మరియు గోండాల్ గీత-3లోనూ మరియు మూలభోజపత్రిలలో మాత్రమే కనిపిస్తున్నది. ఈ శ్లోకం భోజపత్రిల ద్వారా గానీ లేక దానికి మూలాధారమైన ఇతర పాఠముల నుండి గానీ సంగ్రహింపబడినదని ఊహింపవచ్చును. ఏది ఏకమైనప్పటికీ ఇది అదనముగా చేరిన ప్రక్షిప్త శ్లోకమేయని తేలుచున్నది.

ఈ నాల్గవ పుట **"అశ్చర్యవత్ పశ్యతి కశ్చితేన"** శ్లోకంతో ముగిసినది. **"కొందరు ఆశ్చర్యము వలె చూచెదరు, కొందరు ఆశ్యర్యము వలె పలికెదరు."** ఈ పుటలోని 15 పంక్తులలో వెరసి 21 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 5

ఈ పుటలో సంపూర్ణ భోజపత్రి గీత II-30 శ్లోకంలోని (త) **"థైవచాన్యః"**తో మొదలై II-50లోని **"సత్యగీచ బుద్ధిమాన్"** తో ముగుస్తున్నది. ఈ మొత్తం పుట బుద్ధియోగము గురించినది.

శ్రీమద్భగవద్గీత II-39లో **"బుద్ధిర్యోగే"** అని బుద్ధి మరియు యోగము అను పదబంధము మొట్టమొదట కనిపిస్తున్నది.

బుద్ధిని కర్మయోగముతో అనుసంధానించినచో అది ఆత్మనుభూతికి మరియు మోక్షమునకు మార్గము అగునని దీని భాగము. ఈ పుటలోనే ప్రముఖమైన **"కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన"** శ్లోకం ఉన్నది. "కర్తవ్యకర్మాచరణము నందే నీకు హక్కు ఉన్నది. దాని ఫలముల యందు ఉండదు". II-49లోనూ మరియు II-59లోని **"యోగస్థ కురుకర్మాణి"** లోనూ అలాగే ఉన్నది.

-	**కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।**	**కర్మకే అధికారంబు గలదు నీకు**
	మా కర్మఫలహేతుర్భూర్మాతే సఙ్గోఽస్త్వకర్మణి ॥	**కర్మ ఫలము లందెప్పుడును లేదు**
	II-49	**కర్మ ఫలహేతువై నీవుండ వలదు**
		ధీర వలదాసక్తి నీకు నకర్మంబు నందు
శ్లో॥	**యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనంజయ ।**	**కర్మము జేయుము యోగస్థుడవై**
	సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥	**మమకారము వదలుము వేరై**
	II-50	**సమముగ జూడుము సిద్ధ్యసిద్ధుల**
		సమత్వము యోగము ధనంజయా

ఇది కర్మయోగమునకు ప్రవేశిక మరియు సంస్థాపన. **'కర్మ నుండి కర్మయోగము'** అనునది గీత సందేశములోని ముందడుగు. ఈ కర్మయోగములోని అత్యంత విలువైన క్రొత్త మూడవ శ్లోకము II-51లో ఇలా ఉన్నది.

శ్లో॥	*యస్యసర్వేసమారంభాः నిరాశీర్బంధనాస్త్విహ ।*	*ఎవరి సమారంభములుయన్ని*
	త్యాగేయస్య హుతం సర్వం సత్యాగీ చ బుద్ధిమాన్ ॥	*ఆశాబంధములు లేకయుండు*
	II-51	*త్యాగమున నెవరివన్ని నర్పించబడియె*
		అతడే త్యాగి బుద్ధిమానుండు గూడ

ఇది కర్మయోగి యొక్క లక్షణములను తెలుపుచున్నవి. ఈ అదనపు శ్లోకము కర్మయోగము యొక్క మూల్యమును పెంచుచున్నది. ఈ పుటలోని 15 పంక్తులలో 19 శ్లోకాలు మార్చబడినవి.

పుట 6

ఈ పుటలో II-52 **"దూరేణ హ్యవరం"**తో మొదలై II-72 **"స్థిరప్రజ్ఞా చ సాస్మృతా"**తో ముగుస్తున్నది.

ఈ పుట బుద్ధియోగమును ఇంకనూ దృఢపరుస్తూ స్థితప్రజ్ఞుని లక్షణములను దారిచూపుచున్నది. సంపూర్ణ భోజపత్రి గీతలోని పాఠభేదము **"స్థిరుడైన బుద్ధియోగిని" 'స్థిరప్రజ్ఞుడు'** అని చెప్పుచున్నది. ఈ ఆరవ పుటలోని

బుద్ధియోగములో స్థితప్రజ్ఞుని గురించి 14 పంక్తులలోని 20 శ్లోకములలో నిర్వచిస్తున్నది.

ఈ సంపూర్ణ భోజపత్రి గీతలో శ్రీమద్భగవద్గీతాలో కన్న ఒక శ్లోకము అదనముగా అనగా II/11 మరియు II/12 శ్లోకములుగా ఉన్నవి.

పుట 7

ఈ ఏడవ పుట అత్యంత జ్ఞానదాయకమైన II-72వ శ్లోకం "యానిశా సర్వభూతానాం"తో మొదలై III-9లోని యజ్ఞార్థాత్ కర్మణోన్యత్ర"తో ముగుస్తున్నది.

సంపూర్ణ భోజపత్రి గీతలోని II-72వ శ్లోకం రెండవ పాదంలోని పాఠభేదం నిశాకు బదులు రాత్రి అని చెప్పుటం. చీకటి నుండి రాత్రి అని

ఈ పుటలో ఆరు అదనపు శ్లోకాలు -74,75,76,78,79,80 లభించినవి. II-74వ శ్లోకం **"యస్యామతం తస్యమతం"** మరియు II-75లో "ప్రతిబోధనే తద్బ్రహ్మ" ఈ రెండు శ్లోకాలు కేనోపనిషత్తు II-3 మరియు II-4 లోనిది. ఇవి **'తత్‌బ్రహ్మ'**ను గురించి ఎఱుగలేనివి(II-74), బ్రహ్మమును గురించి ఎఱుగ గలిగిన వాటిని II-75 శ్లోకం వివరిస్తున్నది. II-76వ శ్లోకం బ్రహ్మను గురించి ఎరిగియుండుటయే బ్రహ్మము అగుటయను గొప్ప ఉపనిషత్తు సిద్ధాంతమని తెలుపుచున్నది.

మొదటిసారి సంపూర్ణ భోజపత్రి గీత ఇటువంటి ఉపనిషద్వాక్యములను చేర్చుకుని పరోక్షముగా వాటి మూల్యమును పెంచుచున్నవి.

II-78వ శ్లోకం **"యదాసర్వే ప్రముచ్యంతే కామా"** మరియు II-75వ శ్లోకం **"యదాసర్వేప్రభిధ్యంతే"** కఠోపనిషత్తులోని II-6-14 మరియు II-6-15 లోనివి. ఎప్పుడు హృదయము నుండి కామము తొలగిపోవునో, ఎప్పుడు హృదయముననున్న గంథులు విడిపోవునో అప్పుడు మర్త్యుడు **"అమృతుడవుతాడని"** వీటి తాత్పర్యము.

II-79 శ్లోకం **"భిద్యతే హృదయగ్రంథి"** కఠోపనిషత్తులోని II-6-6వ శ్లోకం. ఎప్పుడు హృదయ గ్రంథి విడిపోవునో అప్పుడు సంశయములు అన్నియు తొలగిపోవును మరియు కర్మబంధములు తెగిపోవును. మరియు **'తత్'** పారమార్థికమైన మరియు ప్రాపంచిక విషయముల భేదము తెలియగలదు. అని దీని తాత్పర్యము.

ఈ ఆరు శ్లోకములు మహాభారతములోని మూలములే అయిననూ లేదా ప్రక్షిప్తములే అయిననూ ఇవి ఎంతో విలువగలిగినవి. ఎందుకనగా ఇవి భగవద్గీత రెండవ అధ్యాయములోని లోటును పూరింపుచున్నవి.

ఇది శ్రీమద్భగవద్గీత II-70 శ్లోకంలోని పరిపూర్ణమైన నిశ్చలమైన సముద్రము వంటివాడునూ, నిష్కాముడు, అసంగతుడు, నిరహంకారుడు, నిత్యశాంతుడు అయిన స్థితప్రజ్ఞుని గురించి సూటిగా వివరించిన తదుపరి II-72వ శ్లోకంలోని బ్రహ్మీస్థితి మరియు బ్రహ్మనిర్వాణములను, బ్రహ్మమును నిర్వచించకుండానే వివరింపుచున్నది. గీతాలోని II-70 మరియు II-72 శ్లోకములు అంతిమస్థితి మరియు అంతిమ నిష్క్రమణములు అర్జునునికే కాక సర్వజనులకు గొప్ప ఎదుగుదల వంటిది.

కావున ఈ ఆరు ఉపనిషద్వాక్యములైన సంపూర్ణ భోజపత్రి గీతలోని II-74 నుండి II-79 శ్లోకములు బ్రహ్మీస్థితి మరియు బ్రహ్మనిర్వాణములను సుకరముగా గ్రహించుటకు ఉపకరించే అధ్యాత్మిక సోపానాలు. ఈ విధముగా సంపూర్ణ భోజపత్రి గీతలోని ఈ ఆరు శ్లోకాలు భగవద్గీతలోని సందేశానికి, విలువలకు ఎట్టి విఘాతము కలుగనీయకుండా ఉండుటయేగాక వాని మూల్యమును పెంచుచున్నవి. ఇంకొక ముఖ్య విషయము ఏమనగా దీనిలోని రెండవ అధ్యాయం 80వ శ్లోకముతో ముగుస్తున్నది.

వాస్తవానికి ఇది 81వ శ్లోకము అయి ఉండవలెను. కారణము దీనిలోని II-11 క్రమసంఖ్య రెండు శ్లోకములకు ఇచ్చుటచేత చివరి క్రమసంఖ్యలో ఒకటి తక్కువైనది.

ఈ పుటలోని రెండవ అధ్యాయ భాగం పూర్తి అయిన తరువాత IIIవ అధ్యాయంలోని మొదటి తొమ్మిది శ్లోకాలతో మొదలౌతున్నది. (సంపూర్ణ భోజపత్రి గీతా III-1 నుండి III-9 వరకు).

ఇది సాంఖ్యయోగులకు జ్ఞానమార్గమునూ మరియు కర్మయోగులకు కర్మమార్గములను రెండు నిష్ఠలను ప్రబోధించుచున్నది. ఈ పుటలోని 14 పంక్తులలో 20 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 8

ఈ 8వ పుటలోని III-10వ శ్లోకం **"సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా"**తో మొదలై III-30 శ్లోకం **"యుధ్యస్వ విగతజ్వరః"**తో ముగుస్తుంది. ఇది యజ్ఞం, సమర్పణలు, మరియు కర్మయోగము అనే అంశంతో కొనసాగుతుంది.

స్వార్థం, ఆసక్తి లేకుండా పనిచేయడం ఒక గుర్తుపెట్టుకొనదగిన పాఠము, మార్పు. III-28వ (భోజపత్రి గీతా/సమగ్ర భోజపత్రి గీతా) **"గుణా గుణార్థే వర్థంతే"** - లక్ష్యాల కోసం భ.గీ.III-28వ **"గుణాః గుణేషు వర్థంత ఇతి మత్వా న సజ్జతే"** ఇందులో ఉన్న వ్యక్తిత్వాలు ఉద్దేశ్యాలకనుగుణంగా మార్పు చెందటము అనేది మంచి ఆలోచన. ఈ పుటలో క్రొత్త శ్లోకములు లేవు. అలాగే పాఠ బేధములు కూడా లేవు. ఈ 8 పుటలో ఉన్న భోజపత్రి గీతా/సమగ్ర భోజపత్రి గీతాలో ఉన్న గీతా భాగము శ్రీమద్భగవద్గీతాలో ఉన్న గీతా భాగమునకు సరిపోవుచున్నది. ఈ 8వ పుటలో 21 శ్లోకములు మరియు పదిహేను పంక్తులు ఉన్నవి.

పుట 9

ఈ 9వ పుట III-31వ శ్లోకం **"యేమే మతమిదం"**తో మొదలై III-46లోని **"అమృతత్వం చ గచ్ఛతి"**తో ముగుస్తున్నది.

దీనిలో 7 క్రొత్త (అదనపు) శ్లోకాలు III-37,38,39,40,41,49 మరియు 47 ఉన్నవి. ఇవేకాక దీనిలో పెక్కు పాఠభేదాలు కూడా ఉన్నవి.

అధ్యాయం-II (పుట7)లో బ్రహ్మస్థితిని వివరించే ఆరు అదనపు శ్లోకాలు ఉన్నట్టే ఈ పుటలోని IIIవ అధ్యాయంలో ఇంద్రియములు, ఇంద్రియార్థములను వివరించే ఏడు అదనపు శ్లోకాలు ఉన్నవి.

III-37వ శ్లోకంలో అర్జునుడు 'మానవులు తమ అభిమతములు కానప్పటికీ పాపకర్మములు చేయుటకు కారణములేమిటి ? అందులకు తగిన ప్రోద్బలములు ఏమిటి? యని అడుగుచున్నాడు.

III-38,39,40,42వ శ్లోకాలలో వాటికి ప్రజల కారణములైన అహంకారము, కామము, క్రోధము, దుమము, దర్పములను వివరిస్తూ, వాటికి మూలములైన అహంకారము గూర్చి మరియు వాటికి ఫలితములైన అసంతుష్టి, అసంతోషము, శోకము, భయము, మోహము, క్షుద్రమైన, రజస, ప్రవృత్తి మొదలగు వాటి గురించి చెప్పుచున్నవి.

III-46వ శ్లోకం మరియు 47వ శ్లోకం ఇంద్రియ నిగ్రహము కామముల నియంత్రణముల అవశ్యకత, అవ్యక్తమైన పరబ్రహ్మమును గురించిన జ్ఞానమును వివరిస్తున్నది. గత పుటలలోని IIవ అధ్యాయములో చెప్పిన స్థిరత మరియు ప్రజ్ఞలను గురించి చెప్పిన విధముగానే ఈ IIIవ అధ్యాయంలో అస్థిరత బలహీనతలను గురించి చెప్పుచున్నది.

సంపూర్ణ భోజపత్రి గీతాలోని ఈ అదనపు శ్లోకాలు శ్రీమద్భగవద్గీతాలో చర్చించకుండా వదిలివేసిన అహంకారము, దానికి హేతువులైన లోపములు లోభములను గురించిన విషయములను పూరింపుచున్నవి.

ఇందులోని III-46వ శ్లోకం **"ఇంద్రియేభ్యః పరంచేతః"** III-47లోని **"అవ్యక్తాతు పరంబ్రహ్మ"** మరియు III-49లోని **"ఇంద్రియాణాం పృథగ్భావ"** శ్లోకములు కఠోపనిషత్తులోని II-6-7, II-6-8, II-6-6లోనిది. IIవ అధ్యాయంలోని బ్రహ్మజ్ఞానము మరియు IIIవ అధ్యాయంలోని అహంకారము, కర్మములు మరియు కర్మఫలములను వివరించుట ముదావహము. దీనిలోని అదనపు శ్లోకాలు అంతర్గత విషయములను మరియు బాహ్యగత విషయములను చక్కగా వివరిస్తున్నవి. ఈ పుటలోని 13 పంక్తులలో 17 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 10

ఈ 10వ పుటలోని III-31వ శ్లోకం **"తస్మాత్త్వమింద్రియాణాం"**తో మొదలై III-15 శ్లోకంలోని చివర **"పూర్వైఃపూర్వతరం కృతం"**తో ముగుస్తున్నది. దీనిలో అదనపు శ్లోకాలు ఏవీ లేవు. ఐతే II-7 **"యదాయదాహి ధర్మస్య"** మరియు IV-8లోని **"పరిత్రాణాయ సాధూనాం"** శ్లోకాలు అతి ప్రసిద్ధములైనవి. ధర్మరక్షణము మరియు సాధుజనరక్షణము నాయకుని విధ్యుక్త ధర్మములని తెలుపుచున్నవి. దీనిలో కొద్దిపాటి పాఠాంతరాలు ఉన్నవి. దీనిలోని 14 పంక్తులలో 19 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 11

ఈ 11వ పుటలో IV-16 **"కింకర్మ కిమకర్మేతి"**తో మొదలై IV-32/33లోని **"జ్ఞానయజ్ఞః"**తో ముగుస్తున్నది. దీనిలో ఒక కొత్త శ్లోకం IV-24 కనబడుతున్నది.

అహమన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనం ।
బ్రహ్మవిద్ గ్రసతిగ్రాసాన్సర్వం బ్రహ్మాత్మనైవ హి ॥
IV-24

నేను అన్నమును ఎపుడును అన్నాదుండ నేను
అనునది నదియే బ్రహ్మ వేదనమ్ము
బ్రహ్మవిదుడు బ్రహ్మాత్మ బుద్ధి చేత
గ్రసించు గ్రాసములు అన్ని కూడ

ఈ అదనపు శ్లోకము తైత్తరీయోపనిషత్తులోని భృగువల్లి నుండి గ్రహింపబడినది. బ్రహ్మమే సర్వమునకు భోక్తయనియూ, బ్రహ్మమును ఎరిగినవాడు సర్వమును గ్రహింపగలడనియూ, బ్రహ్మమే సర్వమునకు ఆత్మయనియు చెప్పుచున్నది.

శ్లో॥ బ్రహ్మార్పణం బ్రహ్మహవిః బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం ।
బ్రహ్మైవతేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా ॥
IV-25

అర్పణము బ్రహ్మంబు నర్పితంబు నరయ బ్రహ్మ
మర్పణాగ్ని బ్రహ్మంబు నర్పణాహుతము బ్రహ్మ
కర్మలన్ని బ్రహ్మమ్ము యనుచు బ్రహ్మార్పణము చేయ
మరి పొందెడిది బ్రహ్మము సర్వము బ్రహ్మ మయము

యజ్ఞసాధనములు బ్రహ్మము. హోమద్రవ్యములు బ్రహ్మము, అగ్నియు బ్రహ్మము, యజ్ఞకర్తయు బ్రహ్మము, హవనము బ్రహ్మము మరియు యజ్ఞ ఫలము కూడా బ్రహ్మమే !

ఈ శ్లోకమును పలువురు భోజనమునకు ముందు పఠించుట ఆచారము. అంతరాత్మకు అన్నమును నివేదించుటయు యజ్ఞకార్యమే. దీనిలోని -24వ అదనపు శ్లోకము గీతాలోని -25వ శ్లోకమునకు తోడ్పడుచున్నది.

ఈ IV-24వ అదనపు శ్లోకముతో పెరిగిన క్రమసంఖ్య రెండు పాదాలు గల మూడు శ్లోకాలను మూడు పాదాలు గల రెండు శ్లోకాలుగా అనగా శ్రీమద్భగవద్గీతాలోని IV-29,30 మరియు 31 శ్లోకాలను మూడు పదాలు గల రెండు శ్లోకాలుగా (భోజపత్రి గీతా IV-30 మరియు 31)గా మార్చుట చేత శ్లోకాల క్రమసంఖ్యలో మార్పురాలేదు. ఇందులోని జ్ఞానయోగము అను పేరు అర్థవంతముగా ఉన్నది. అంతరాత్మయే బ్రహ్మము మరియు జ్ఞానార్పణమే అన్ని అర్పణల కన్నా ఉత్తమమైనదని బోధింపుచున్నది.

ఈ 11వ పుటలో కొద్దిపాటి పాఠాంతరాలు ఉన్నవి. దీనిలోని 13 పంక్తులలో 17 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 12

ఈ 12వ పుట IV-33వ శ్లోకం మొదటి పాదంలోని **"పరంతప !"**తో మొదలై V-6వ శ్లోకంలోని **"నచిరేణాధిగచ్ఛతి"**తో ముగుస్తున్నది. ఇది సర్వకర్మములు జ్ఞానమునందే లయమగును అనే సందేశంతో మొదలవుతున్నది. దీనిలో ఒక అదనపు శ్లోకము (IV-42) ఉన్నది.

శ్లో॥ యథారవిః సర్వరసాన్ ప్రభుంక్తే
హుతాశనశ్చాపి హి సర్వభక్షః ।

నేను అన్నమును ఎపుడును అన్నాదుండ నేను
అనునది నదియే బ్రహ్మ వేదనమ్ము

తథైవ యోగీ విషయాన్ ప్రభుంక్తే
న లిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః ॥ VI-42

బ్రహ్మవిదుడు బ్రహ్మాత్మ బుద్ధి చేత
గ్రసించు గ్రాసములు అన్ని కూడ

ఈ పుటలోని జ్ఞానయోగము మరియు కర్మయోగము రెండునూ ఒకే గమ్యమును చూపుచు, యోగిని అన్ని బంధముల నుండి విముక్తుని చేయగలవు అను సందేశమును బోధించుచున్నది. ఈ పుటలోని 14 పంక్తులలో 17 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 13

ఈ పుట V-7వ శ్లోకం **"యోగయుక్తో"**తో మొదలై V-24లోని **"స సుఖీమతః"** తో ముగుస్తున్నది. దీనిలో ఎక్కువ పాఠభేదాలు లేకపోయినా ఒక ముఖ్యమైన అదనపు శ్లోకం (V-18) ఉన్నది.

శ్లో॥ **స్మరంత్యోఽపి ముహుస్తేతత్స్పృశంత్యోఽపి స్వకర్మణి ।**
సక్తా అపి న సజ్జంతి పంకే రవి కరా ఇవ ॥ V-18

స్మరించినను మరల మరల వారు
స్పృశించినను స్వకర్మలను వారు
సక్తులైన గూడ అంటకుండ్రు
రవి కిరణములు బురదనంటనట్లు

ఇది విషయముల పట్ల అనాసక్తికి మరియు ఆత్మపరిశుద్ధికి చక్కని ఉదాహరణమైన సందేశము. ఈ పుటలోని 14 పంక్తులలో 18 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 14

ఈ 14వ పుట V-25వ శ్లోకంలోని **"అన్తఃసుఽన్తరారామ"**తో మొదలై VI-16వ శ్లోకం మొదటిపాదంలోని **"యోఽగోస్తి"**తో ముగిసినది.

దీనిలో కొన్ని పాఠభేదాలు కానవచ్చినది. వీటిలో ముఖ్యమైనది. VI-7వ శ్లోకం. శ్రీమద్భగవద్గీతాలోని VI-7లో **"తథామానావమానయో"** సంపూర్ణ భోజపత్రి గీతాలోని VI-7లో అది **"మానాపమానయో"** గా మారినది. అపమానమనగా ఉపేక్ష, నిర్లక్ష్యము అవమానమనగా దూషణము/తిరస్కారము.

ఒకే ఒక అక్షరపు మార్పుతో వాటి అర్థాలతో భావాలతో ఎంతో మార్పువచ్చినది. ఇదే సంస్కృత భాషలోని గొప్పతనము. ఇది ఎన్నో పర్యాయపదాలకు అవకాశం ఇచ్చేది.

శ్రీమద్భగవద్గీతా, మహాభారతం, వాటిపైన వచ్చిన పలు వ్యాఖ్యానాలు టీకాలకు ఎన్నో పాఠాలు, పాఠభేదాలు ఉండటంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు. ఈ పుటలో అదనపు శ్లోకాలు ఏవీ లేవు. దీనిలోని 15 పంక్తులలో 21 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 15

ఈ 15వ పుట VI-16వ శ్లోకం మొదటి పాదంలోని **"నైవాత్యశ్నతో"**తో మొదలై VI-36 లోని **"ఆత్మన్యేవా"**తో పూర్తి అగుచున్నది.

ఈ పుటలో కొద్దిపాటి పాఠభేదాలు ఉన్నప్పటికీ, దీనిలో నాలుగు అదనపు శ్లోకాలు కైవల్యోపనిషత్తులోనివి కనపడినవి. ఈ నాలుగు శ్లోకాలు యోగులు తమ యోగసాధనలో సముపార్జించే "బ్రహ్మసంస్పర్శ"ను వివరిస్తున్నవి. VI-28 ఇలా చెప్పుచున్నది.

శ్లో॥ **యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ నియతమానసః ।**
సుఖేన బ్రహ్మసంయోగమత్యంతమధిగచ్ఛతి ॥
VI-28

నేను అన్నమును ఎపుడును అన్నాదుండ నేను
అనునది నదియే బ్రహ్మ వేదనమ్ము
బ్రహ్మవిదుడు బ్రహ్మాత్మ బుద్ధి చేత
గ్రసించు గ్రాసములు అన్ని కూడ

ఈ శ్లోకము మరియు VI-29 శ్లోకము శ్రీమద్భగవద్గీతాలోనూ ఉన్నవి. ఈక్రింది నాలుగు శ్లోకాలు VI-29,30,31,32లు ఉపనిషత్తులలో ఉన్నవి.

శ్లో॥	స బ్రహ్మా స శివః సేంద్రః సోఽక్షరః పరమః స్మృతః ।	అతడు బ్రహ్మ అతడు శివుడింద్రుడతడు
	స ఏవ విష్ణుః సప్రాణః సకాలగ్నిః సచంద్రమాః ॥	అతడక్షరుండు పరమ పదమనగబడియె
	VI-29	అతడె విష్ణువు ప్రాణము కాలమతడు
		అతడు అగ్ని మరియు చంద్రుడతడు
శ్లో॥	స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనం ।	అతడె సర్వము భూతమేది
	జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి నాన్య పంథా విముక్తయే ॥	భవ్యమేది మరి సనాతనమ్మునేది
	VI-30	అతని తెలిసిన మృత్యువు లేనె లేదు
		అదిగాక ముక్తికి వేరు తోవ లేదు
శ్లో॥	సర్వ భూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని ।	సర్వభూతములందు తనను బాగ
	సంపశ్యన్ బ్రహ్మ పరమం, యాతి నాన్యేన హేతునా ॥	సర్వభూతముల తనయందు గూడ
	VI-31	సరిచూడ బ్రహ్మ పరమంబు కలుగు
		వేరు మార్గము లేదు దాని చెంద
శ్లో॥	ఆత్మానం అరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్ ।	ఆత్మను అరణిగను చేసి
	జ్ఞాన నిర్మథనాభ్యాసాత్, పాపం దహతి పూరుషః ॥	ఉత్తరారణిగ ప్రణవమ్ము చేసి
	VI-32	జ్ఞానాభ్యాస నిర్మథనమ్ము చేయ
		పాపము దహించు పురుషుడతడు

కైవల్యోపనిషత్తులోని ఈ నాలుగు శ్లోకములు శ్రీమద్భగవద్గీతా యొక్క మూల్యమును పెంచుచున్నవి. ఈ పుటలోని 15 పంక్తులలో 21 శ్లోకములు కూర్చబడినవి.

పుట 16

ఈ పుట VI-34 శ్లోకములోని శేషమైన **"పశ్యతినుపశ్యతి"**తో మొదలై VI-50 లోని **"యాతి పరాం గతిమ్"**తో ముగుస్తున్నది. దీనిలో కనిపించిన అదనపు శ్లోకం VI-34 ఇలా చెప్పుచున్నది.

శ్లో॥	యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవాను పశ్యతి ।	ఎవరు సర్వభూతముల దమయందు చూచి
	సర్వభూతేషు చాత్మానం తతోనవిజుగుప్సతే ॥	సర్వ భూతముల యందు తమను గూడ
	VI-34	చూచుచుండ్రు వారు నిజము చూచువారు
		వారు నెవరినైనను జుగుప్స చేయబోనివారు

ఈ పుటలో ఆత్మ మరియు యోగము యొక్క అవస్థలను వివరింపుచున్నది. తదుపరి అర్జునుని ప్రశ్న "యోగభ్రష్టుని గతి ఏమి అగును ? చేపట్టబడినది.

ఇక్కడ ఒక కొత్త శ్లోకం VI-41లోని రెండవ పాదముతో VI-42లోని మొదటి పాదమును కలిపి చెప్పబడినది.

శ్లో॥	అయతః శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః ।	శ్రద్ధతో గూడి దా చేయుచున్న
	లిప్సమానః సతాంమార్గం ప్రమూఢో బ్రాహ్మణః పథిః ॥	బుద్ధిమనమును దా నడుపకున్న
	VI-41	సన్మార్గమున ఆసక్తియున్న గూడ
		బ్రహ్మపథమున ప్రమూఢుడగుచు

ఈ అదనపు శ్లోకము శ్రీమద్భగవద్గీతా VI-39 శ్లోకానికి మూల్యమును పెంచుచున్నది. ఇది యోగమార్గము

నుండి వైదొలగిన మానవుడు ఏయే మార్గముల నుండి విడిపోవునో స్పష్టము చేయుచున్నది. అవి "సతం' మార్గము. సక్రమమైన సుగమమైన మార్గము మరియు బ్రహ్మణఃు పథము. ఇది అంతిమ గమ్యమును చేర్చుమార్గము. మనుష్యుడు ఈ రెండు మార్గములను తప్పినవాడై ఉభయభ్రష్టుడైన వాని గతి ఏమిటి ? దీనికి పుష్టిని ఇచ్చే ఈ అదనపు శ్లోకము స్వీయోద్ధరణమున కొరకు కర్తవ్య కర్మలను ఆచరించేవానికి ఎట్టి హానియు మరియు నష్టములు కలుగవని హామి ఇచ్చుచున్నది.

సంపూర్ణ బోజపత్రి గీతాలోని ఈ అదనపు శ్లోకము శ్రీమద్భగవద్గీతాలోని శ్లోకమునకు బలమును చేకూర్చుచున్నది.

ఈ పుటలోని సారాంశము సక్రమ మార్గము నుండి జారిపడినవాడు (యోగచ్చలితుడు) సర్వోత్తమమైన పరమగతిని ఎట్లు పొందగలదో వివరింపుచున్నది.

ఈ పుటలోని 13 పంక్తులలో 17 శ్లోకములు కూర్పబడినది. ఈ పుట భోజపత్రిలలో అత్యల్ప సంఖ్యలు గలది. చివరికైన 40వ పుటలో సగము భాగమే వాడబడియుండుట గమనించినచో ఈ పుటలోని 13 పంక్తులు అతి తక్కువ గలవి. ఈ లేఖకుడు ఈ ప్రతిని లిఖించుచున్నప్పుడు సాహసమే చేసినాడు. ఈ ప్రతిలోని అక్షరాలు స్పష్టముగాను పెద్దవిగాను ఉన్నవి.

పుట 17

ఈ పుట VI అధ్యాయములోని ధ్యాన యోగమును సంపన్నము చేయుచున్నది. అందులోని రెండు చివరి శ్లోకాలు 51 మరియు 52లు యోగియైనవాడు తపస్వి కంటెను శాస్త్రజ్ఞానికంటెను, కర్మనిష్టని కంటెను శ్రేష్టమైనవాడనియూ మరియు యోగులందరిలోనూ శ్రద్ధాళువు మరియు నిశ్చల బుద్ధిగలిగిన యోగి పరమ శ్రేష్టుడనియు చాటి చెప్పుచున్నది.

ఈ పుట వాస్తవముగా ఒక నూతన పరిణామమే ! ఎందుకనగా ఇది VI అధ్యాయములోని ధ్యానయోగమును VII లోని విజ్ఞానముతో సంయోగము చేయుచున్నది.

మొదటి ఆరు అధ్యాయములు విషాదము, సాంఖ్యము, కర్మము, జ్ఞానము, సంన్యాసము మరియు ఆత్మ సంయమములను అనగా స్వీయ ప్రయత్నము మరియు స్వీయోద్ధరణము గురించి వివరిస్తున్నవి.

తరువాతి VII నుండి XII అధ్యాయములు మనుష్యుని+భగవంతుని భాగస్వామ్యములను (అర్ధవానర+అర్ధమార్జాల పద్ధతి) బోధింపుచున్నవి.

శ్రీమద్భగవద్గీతా యొక్క సందేశము(1). మనుష్యుడు (I నుండిVI), (2). మనిషి+దైవము (VII నుండిIX), దైవము+మనిషి, (3). (X నుండి XII), (4). దైవము (XIII నుండి XVIII) అనగా నర, నర-నారాయణ, నారాయణ-నర, నారాయణ అనే అద్భుతమైన ప్రక్రియ. ఈ 17వ పుటలో VII అధ్యాయంలోని మొదటి 17 శ్లోకములు ఉన్నవి. వీటిలో అత్యంత ప్రముఖమైనది VII-7వ శ్లోకము అది.

శ్లో॥ మత్తఃు పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ । అన్యంబు నాకన్న పర తరంబు
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥ ధనంజయ లేదు కొంచెమైన
కన్న సూత్రంబువల్ల మణి గణంబు
మణిమాల నా వలన నీ జగంబు

ఈ పుటలోని 14 పంక్తులలో 17 శ్లోకాలు కూర్చబడినవి. నాలుగు విధములైన భక్తులు : అర్థి అర్థార్థి, జిజ్ఞాసువు మరియు జ్ఞానులను వివరిస్తున్నవి.

పుట 18

ఈ పుటలో VII-17 లోని శేషభాగము **"నిత్యయుక్త ఏకభక్తి...."**తో మొదలై VII-5వ శ్లోకంలోని చివరి **"యాతినాస్త్యత్ర"**తో ముగుస్తున్నది. ఈ పుటలో పలు పాఠభేదాలతో పాటు ఒక అదనపు శ్లోకం VII-24 అతిముచ్చటైనది ఉన్నది. *VII-23 (సంపూర్ణ భోజపత్రి గీతా).*

శ్లో॥	**అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।**	**అల్పమేధసులకు కలుగు ఫలము**
	దేవాన్ దేవయజో యాన్తి సిద్ధాన్యాంతి సిద్ధవ్రతాః ॥	**అల్పమై యంతమై పోవుచుండు**
		దేవతలను దైవభక్తులు కొలచుచుంద్రు
		సిద్ధులను సిద్ధవ్రతులు కొలచుచుంద్రు

VII-24 (సంపూర్ణ భోజపత్రి గీతా).

శ్లో॥	**యక్షాన్విద్యాధరాన్యాంతి గంధర్వాంస్తత్పరాయణాః । యక్షలను విద్యాధరుల గంధర్వులను గూడ**	
	భూతాన్భూత యజోయాంతి మద్భక్తాయాంతి మామికం ॥	**వారి వారి భక్తులు కొలుచుచుంద్రు**
		భూతములను భూతయజులు కొలచుచుంద్రు
		కొలువ నన్నె దప్పక నన్నె పొందగలరు

ఐతే శ్రీమద్భగవద్గీతాలోని VII-23వ శ్లోకం ఇలా ఉన్నది.

శ్లో॥	**అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।**	**అల్పమేధసులకు కలుగు ఫలము**
	దేవాన్ దేవయజో యాన్తి సిద్ధాన్యాంతి సిద్ధవ్రతాః ॥	**అల్పమై యంతమై పోవుచుండు**
		దేవతలను దైవభక్తులు కొలచుచుంద్రు
		సిద్ధులను సిద్ధవ్రతులు కొలచుచుంద్రు

సంపూర్ణ భోజపత్రి గీతా VII-23లోని మొదటి 1½ పాదములు మరియు VII-24లోని ½ పాదము శ్రీమద్భగవద్గీతా VI-23 శ్లోకములో కన్పడుచున్నవి. ఈ సంపూర్ణ భోజపత్రి గీతా VII-24 శ్లోకంలోని సారాంశము ఏమనగా పై లోకాలలోని దేవతా గణములను పూజించువారు చివరకు ఆయా లోకాలకు వెళ్ళుతారు. పరమాత్ముని ఏవిధముగా పూజించిననూ భక్తులు చివరకు ఆ పరమాత్మునినే చేరుకోగలరు.

శ్రేష్ఠమైన ఈ శ్రీమద్భగవద్గీతా ప్రజాతంత్రవాది. ఇది భక్తులకు వారివారి అభీష్టముల ప్రకారము వారివారి పద్ధతులతో దేవతలను పూజించుకోగలిగే స్వేచ్ఛను ఇస్తున్నది. ఐతే ఎవరు ఎవరిని ఏ మద్ధతులలో అర్చించిననూ చివరకు పరమాత్మనే చేరుకొందురని తెలుపుతున్నది.

ఈ శ్లోకం ఉపనిషత్తులు బ్రహ్మసూత్రములు మరియు శ్రీమద్భగవద్గీతాల సారములకు ప్రాతినిధ్యము వహిస్తున్నది. మనుష్యుల పూర్వజన్మకృతములకు అనుగుణముగానే పరమాత్ముడు వారికి అట్టి పరిస్థితులను కల్పించగలడనీ, ఐతే ఆయా పరిస్థితులకు ఏ విధముగా స్పందించాలనే స్వేచ్ఛ మనుష్యులకు ఉన్నది.

ఈ విధముగా భక్తుడు భగవంతుని ఏ రూపములోనైననూ (సాకార-నిరాకార) ఏ పద్ధతిలోనైననూ ఉపాసింపవచ్చును. అయితే అన్ని అర్చనలు అర్పణలు సాధకునిని పరమాత్ముని సన్నిధికి చేర్చుటకు వీలైన మార్గములే !

ఈ పద్దెనిమిదవ పుటలోని VII-17వ శ్లోకం **"ఏకభక్తి"**ని **'అనన్యమార్గోపాసన'**ను అనగా జ్ఞానులు అనుసరించే మార్గమును ప్రశంసిస్తున్నది.

ఈ పుటలోని VII అధ్యాయము సమాప్తమైన తదుపరి VIIIవ అధ్యాయములోని 1-5 శ్లోకాలను చేర్చబడినవి.

VII అధ్యాయమున జీవితచరమాంకమునెవరు పరమాత్ముని స్మరింతురో వారు అతని ధామమునకు చేరెదనని చాటింపుచున్నది. సర్వదా మనమనస్సులలోనూ, ఆలోచనలలోనూ, వాక్కులలోనూ ఆ పరమాత్మునినే నిరంతరము ధ్యానించుచుండవలెనని స్పష్టమగుచున్నది. ఈ 18వ పుటలోని 18 పంక్తులలో 20 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 19

ఈ పుట VIII-5వ శ్లోకంలోని చివరి భాగమైన **"త్రసంశయ"**తో మొదలై VIII-26 మొదటి పాదములోని **"దుఃఖాలయము"**తో ముగియుచున్నది.

దీనిలోని VIII-9 అదనపు శ్లోకము ముండకోపనిషత్తు VIII-2 లోనిది. ఎట్లు నదులు ప్రవహించుచు వెళ్ళి

చివరకు వాటి నామరూపాదులను కోల్పోయి సాగరముతో సంగమించునో అట్లే విద్వాంసుడు కూడా చివరకు తన నామ రూపములను కోల్పోయి విముక్తుడై దివ్యుడైన పరాత్పరుడైన 'పురుషుని' యందు సంగమింపగలడు.

మానవుని జీవన విధానము, అతని యానము జ్ఞానము ఆ పరమాత్మునిని చేర్చే గమ్యస్థాలములో అత్యంత ప్రధానాంశములు.

ఈ పుటలోని అదనపు శ్లోకాలు VIII-13,14,15,16,17 అనగా **"యచ్ఛవాచానాభ్యుదిత మభ్యుద్యతే"**, **"మనుతేయన్న మనుసా"**, **"యచ్చక్షుషా నపశ్యతి"**, **"శ్రుణోతియన్నశ్రోత్రేణ"**, **"ప్రణీతియన్న ప్రాణేన"** - కేనోపనిషత్తులోనివి VIII-4,5,6,7,8. ఇవి బ్రహ్మజ్ఞానమును మరియు అంతిమ చైతన్యమును స్పష్టము చేయుచున్నవి.

వాక్కులకు మాట్లాడగలిగే, మనస్సుకు ఆలోచింపగలిగే, చెవులకు వినగలిగే, కన్నులకు చూడగలిగే ప్రాణమునకు శ్వాసింపగలిగే నేర్పులు ఉన్ననూ, ఏ వాక్కు మాట్లాడలేదో, ఏ మనస్సు ఆలోచింపలేదో, ఏ కన్నులు చూడలేవో, ఏ చెవులు వినలేదో, ఏ ప్రాణము శ్వాసింపలేదో, (పంచేంద్రియ జ్ఞానములకు అందజాలదో) అదియే 'పరబ్రహ్మము' ఇంద్రియములకు అందుబాటులో లేని అనిర్వచనీయతత్త్వమే 'అది' (తత్) ఇంద్రియములన్నియు 'దాని' పైన ఆధారపడినవే ! కాని 'అది' దేనిపైననూ ఆధారపడదు.

ఇందులోని VIII-18 మరియు 19 అదనపు శ్లోకములు కఠోపనిషత్తులోనివి (I-1-6 మరియు I-1-7).

ఈ శ్లోకములు అక్షయమైన నిశ్చయమైన నిత్యమైన అవ్యయమైన పరబ్రహ్మమును గురించి వివరింపుచున్నవి.

ఇందులోని VIII-22వ అదనపు శ్లోకము అక్షరమైన, ప్రాణమైన, సత్యమైన, నిత్యమైన పరబ్రహ్మ తత్త్వమును నిర్వచింపుచున్నవి.

ఈ పుటలోని VIII-23 మరియు 24 శ్లోకములు. ముండకోపనిషత్తులోని III-25 మరియు III-26 ల నుండి గ్రహింపబడినవి. ఇవి ప్రణవము (ఓం) యొక్క నిర్వచనమును, ఘనతను మరియు వినియోగమును తెలుపుచున్నవి. ప్రణవమును ధనుస్సువలె, ఆత్మను బాణమువలె చేసికొని దానికి అప్రమత్తతతో పరబ్రహ్మమును లక్ష్యమును చేసికొని సంధింపవలెననియూ చెప్పుచున్నది.

ఇందువలన దాని లక్ష్యము మరియు సాధనము ఏకమయినట్లు జీవాత్మయు మరియు పరమాత్మయు ఏకత్వము పొందగలవు.

శ్రీమద్భగవద్గీతా VIII-11లో శ్రీకృష్ణుడు అర్జునునితో వేదవిదులైన యోగులు పరమపదమును ఎట్లు చేరుదురో అట్టి పరమపదమును గురించి తెలిపెదననియు, అట్టి పరమపదమును చేరుటకు ఇంద్రియనిగ్రహము, ప్రణవ ధ్యానము, మనస్సుపైన నియంత్రణ, నిర్గుణ పరబ్రహ్మచింతనము అంత్య కాలమున చేయువాడు పరంధామమును చేరగలడని చెప్పినాడు.

ఈ తొమ్మిది అదనపు శ్లోకాలు, ఉపనిషత్తులు, రహస్యమైన ఇంద్రియములు, మనస్సు మరియు బ్రహ్మముల సంబంధములు, ప్రణవమను ధనుస్సు సహాయముతో, ఆత్మయను శరముతో, పరబ్రహ్మమను లక్ష్యమును ఎట్లు ఛేదింపవచ్చునో తెలుపుచున్నవి. ఇట్టి అద్భుతమైన విషయములను చాటించే ఈ 19వ పుటలోని 15 పంక్తులలో 20 శ్లోకములు కూర్పబడినవి.

పుట 20

ఈ పుట VIII-26వ శ్లోకం మొదటి పాదాంతం (మా) **'శాశ్వతం'**తో మొదలై IX-4వ శ్లోకం చివరి **'తేష్వవస్థితః'**తో ముగియుచున్నది. దీనిలో VIII-33వ శ్లోకములోని రెండవపాదము అదనముగా ఉన్నది.

శ్లో। **యంప్రాప్య నపునర్జన్మ లభంతే యోగినోఽర్జున ॥** **ఎవరు ప్రాప్తించినంత అర్జున !**
యోగులకు ఇక పునర్జన్మ లభించబోదు

ఈ పుటలోని IX-4వ శ్లోకం అవ్యక్తమైన, అక్షయమైన పరబ్రహ్మము, సర్వజగములలో వ్యాపించియుండుననియూ, అతని లోపలనే అన్ని జగములు నిండియుండుననియూ తెలుపుచున్నది. ఈ పుటలోని 14 పంక్తులలో 19 శ్లోకములు కూర్చబడినవి.

పుట 21

ఈ పుట IX-5వ శ్లోకంలోని మొదట "నచమత్స్థాని భూతాని"తో మొదలై IX-23లోని మొదటిపాదము 'పర్యుపాసతే'తో ముగుస్తున్నది.

దీనిలో కొద్దిపాటి పాఠాంతరములు ఉన్నవి. వాటిలో ముఖ్యమైనది IX-17లో ఉన్నది. శ్రీమద్భగవద్గీతా IX-17లోని **"వేద్యం పవిత్ర మోంకార ఋక్‌సామయజుర్వేద చ" "నేనే పవిత్రమైన ఓంకారమును మరియు ఋక్, సామ, యజుర్వేదములను",** దీనిలో మూడు వేదములే పేర్కొనబడినవి. ఐతే సంపూర్ణ భోజపత్రి గీతాలోని IX-18లో ఇది **"వేద్యం పవిత్రమోంకార అథర్వ ఋక్సమ వై యజుఃr"** అని ఉన్నది. అనగా **"నేను పవిత్రమైన ఓంకారమునే కాక అథర్వ, ఋక్, సామ, యజుర్వేదములను"** దీనిలో నాలుగు వేదములు పేర్కొనబడినవి. ఇదియే సరియైన సందర్భోచితమైన పాదము. ఈ పాఠభేదముతో పాటు ఒక అదనపు శ్లోకము IX-7 ఇలా ఉన్నది.

శ్లో॥	**ఏవం హి సర్వభూతేషు చరామ్యనఖిలక్షితః ।**	**అట్లె సర్వభూతములందు చరింతు నేను**
	భూతప్రకృతిమాస్థాయ సహచైవ వినైవచ ॥	**కనిపించకుండి లక్ష్యము గాకుండి కూడ**
		భూత ప్రకృతినాశ్రయించి యుందు నేను
		వానితోడ లోన కూడ మరి బయట కూడ

శ్రీమద్భగవద్గీతా IX-6వ శ్లోకములో వాయువు ఆకాశములు పేర్కొనబడుట చేత ఈ అదనపు శ్లోకము దీనికి పుష్టిని ఇచ్చినది. పరమ చైతన్య స్వరూపమైన బ్రహ్మము జగతియంతయును దాని లోపలను మరియు బయటను అగోచరముగా సహజ రీతిలో తిరుగుచుండును. వాయురాకాశములలోనూ వెలుతురుయందును సర్వభూతములయందును పరమాత్ముడు అగోచరుడై చరించుచుండును.

ఈ శ్లోకము శ్రీమద్భగవదీతాకు ఒక అద్భుతమైన అనుబంధము. పరమాత్ముడు సకలజగత్తుకు తల్లియు, తండ్రియు, తాతయు, పోషకుడు, రక్షకుడు, స్వామియు ఐయున్నాడు. అను సందేశమును IX-18వ శ్లోకము ఇచ్చుచున్నది. అనగా పరమాత్ముడు అందరికిని తానే అయినవాడు. ఈ పుటలోని 14 పంక్తులలో IX-5 నుండి IX-23 వరకు వెరసి 19 శ్లోకములు కూర్చబడినవి.

పుట 22

ఈ పుటలో IX-23లోని చివరిపాదము "తేషాం నిత్యాభయుక్తానాం"తో మొదలై IX-3లోని "యోమామజమనాదిం చ"తో ముగుయుచున్నది. దీనిలో కొద్దిపాటి పాఠాంతరములు కనిపించుచున్ననూ 'శివ' మరియు 'శక్తి' స్వరూపులైన పరమేవ్వరతత్త్వమును ప్రతిపాదించే రెండు అదనపు శ్లోకములు IX-31 మరియు IX-32 ఉన్నవి. ఈ రెండు శ్లోకములు కైవల్యోపనిషత్తులోని 8వ మరియు 9వ శ్లోకములు అవి.

శ్లో॥	**అచింత్యమవ్యక్త మనంతరూపం**	**అచింత్యమవ్యక్తమైన వాని**
	శివం ప్రశాంతమమృతం బ్రహ్మయోనిం ।	**అనంతరూపము శివమైన వాని**
	తమాదిమధ్యాంత విహీనమేకం	**ప్రశాంతమమృతమైన వాని**
	విభుం చిదానందమరూపమద్భుతం ॥ IX-31	**బ్రహ్మయోని తానుయైన దాని**
		ఆదిమధ్యాంత విహీనమైన వాని
		ఏకంబు విభువుయైన వాని
		చిదానందమై తేజిల్లు వాని
		అరూపమద్భుతమైన వాని

శ్లో॥ ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం త్రిలోచనం నీలకంఠం ప్రశాంతం । హృత్పుండరీకే విరజం విశుద్ధం సంచింతయేద్ బ్రహ్మరూపం విశోకమ్ ॥ **IX-32**	త్రిలోచన ఉమాసహిత ప్రభువుయైన వాని నీలకంఠేశ్వర పరమేశ్వర ప్రశాంతుడైన వాని విరజము విశుద్ధము విశోకము బ్రహ్మమైన వాని హృత్పుండరీకమున బాగుగ ధ్యానించ వలయు

ఇది పరబ్రహ్మము యొక్క సాకారరూపము. ఇది ప్రకృతి పురుషుల సంయోగము. 'ఉమ' శబ్దములో దీని అర్థము మరియు తత్త్వము ఇమిడియున్నవి. ఉమయనగా పరాశక్తి. ఓంకారము చైతన్య స్వరూపము అతడే పరమశివుడు.

'ఓం' మరియు 'ఉమ'లు పరస్పర అనురూపములు మరియు ప్రతిబింబములు. IXవ అధ్యాయంలో నిరాకార పరబ్రహ్మము యొక్క అర్థ తాత్పర్యములను ప్రకటించిన తదుపరి అదే అధ్యాయములోని ఈ అదనపు శ్లోకాలలో సాకార పరబ్రహ్మమును గురించి చెప్పబడినది. ఇందులో పరమేశ్వరుడైన శివుడు మరియు పరాశక్తియైన ఉమ అవిభాజ్యులు. శ్రీకృష్ణ భగవానుడే సాకార పరబ్రహ్మము.

ఈ పుటలోని 13 పంక్తులలో 16 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 23

ఇది X-3 శ్లోకంలోని **"వేత్తిలోకమహేశ్వరం"**తో మొదలై X-23 రెండవ పాదంలోని **"ఇంద్రియాణాం"**తో ముగిసినది. ఈ పుటలో బ్రహ్మతత్త్వము యొక్క వైభవము (మహిమము)ను గురించిన జిజ్ఞాసతో పాటు పరబ్రహ్మము యొక్క మహిమమును వర్ణిస్తున్నది.

IX-32లో ఉమా-మహేశ్వర స్వరూపమును ప్రకటించిన పిదప ఇక్కడ **'వేత్తిలోకమహేశ్వరం'** (సకల లోకములను మహేశ్వరునిగా తెలిసికొనుట) గురించి తెలుపుచున్నది.

ఈ రెండింటికిని సంబంధము మరియు అవిరామము ఉన్న ఈ పుటలోని 15 పంక్తులలో 20 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 24

ఈ పుట X-22 లోని **"మనశ్చాస్మి"**తో మొదలై X-42 శ్లోకాంతంలోని **"స్థితోజగత్"**తో ముగియుచున్నది. ఈ పుటలోని Xవ అధ్యాయం పరబ్రహ్మతత్త్వము యొక్క మహిమలను వివరిస్తున్నది.

దీనిలో అదనపు శ్లోకాలు ఏవీలేవు. అయితే కొన్ని ముఖ్యమైన పాఠాంతరాలు కనిపిస్తున్నవి. X-4 శ్లోకంలో 'మమ దివ్యానాం'కు మారుగా శుభదివ్యానాం అని మార్చబడినది. అనగా దివ్యమునకు శోభ చేర్చబడినది.

ఈ పుటలోని IXవ అధ్యాయం **'జగత్'**తో సమాప్తమగుచున్నది. శివసహస్రనామములు **'జగత్'** శబ్దముతో ముగియుచుండగా విష్ణుసహస్ర నామములు **'విశ్వం'**తో ఆరంభమగుచున్నది.

జగత్-జగన్నాథ-జగదీశ్వర శబ్దాలకు పరస్పర సంబంధము ఉన్నది.

ఈ పుటలోని 15 పంక్తులలో 20 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 25

ఈ పుట XIవ అధ్యాయం **"సంజయ ఉవాచ : శ్రుత్వాశ్రీకృష్ణ వచనం రాజన్"** అనే ఏకపాదపు శ్లోకంతో మొదలై XI-18వ శ్లోకం మొదటి పాదంలోని **'నిధానం'**తో ముగుస్తున్నది.

ఈ అధ్యాయం సంపూర్ణ భోజపత్రి గీతాలోని **"సంజయ ఉవాచ" "రాజా శ్రీకృష్ణుని వచనములను వినిన అర్జునుడు ఇట్లనిమగును."** అనే అదనపు ఏకపాద శ్లోకముతో ఆరంభమగుచున్నది.

శ్రీమద్భగవద్గీతా XI(1-4) మొదటి నాలుగు శ్లోకములు అర్జునుని ప్రశ్నలకు సంబంధించినవి. శ్రీమద్భగవద్గీతా XI-4వ శ్లోకములోని రెండు పాదములు సంపూర్ణ భోజపత్రి గీతాలో రెండు ఏకపాద శ్లోకములుగా అనగా XI-4 మరియు XI-5గా విడిపోయినవి. దీనికి భగవానుని వాక్యము **"పశ్యమే పార్థ రూపాణి"** శ్లోకము జతచేయబడినది.

అనగా సంపూర్ణ భోజపత్రి గీతాలోని XI-5వ శ్లోకము మధ్యలో శ్రీ భగవానుడు చేర్చబడినాడు. ఇది ఒక విలక్షణ ప్రయోగము. ఇక్కడ అర్జునుని XI-1 నుండి XI-4 వరకు గల అర్జునుని వాక్యములు సంజయునికి మార్చబడినవి.

ఈ పుటలో భగవంతుని విశ్వరూప సందర్శన యోగము మొదలు అయినది. ఈ పుటలోని 15 పంక్తులలో 18 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 26

ఈ పుట XI-18 శ్లోకపు రెండవ పాదంలోని **"తత్త్వమద్యయ"**తో మొదలై XI-31లోని **"తవ ప్రవృత్తిమ్"**తో ముగుస్తున్నది.

దీనిలో అర్జునుడు భగవానుని విశ్వరూపమును మహోన్నత స్థాయిలో స్థవము చేస్తున్నాడు. XI అధ్యాయంలో కొద్దిపాటి ప్రముఖమైన పాఠభేదాలతో పాటు రెండు అదనపు శ్లోకాలు XI-28 మరియు XI-29 కానవస్తున్నది. XI-28

శ్లో॥	**నానారూపైః పురుషైర్యోద్ధమానా**	**నానా రూపముల వారు పురుషులు యుద్ధము చేయువారు**
	విశంతి తేవక్త్ర మనంతరూపమ్ ।	**ప్రవేశింతురు నీ వక్త్రము అచింత్య రూపమైన దాని**
	యోధిష్ఠిరా ధార్తరాష్ట్ర శ్చ యోధాః	**యుధిష్ఠర ధార్తరాష్ట్రుల యోధులైన వారు**
	శస్త్రైః కృత్తా వివిధైఃసర్వ ఏవ ॥ XI-28	**వివిధ శస్త్రముల ధరించిన వారందరు కూడ**

ఇది ఒకే సమయములో వివిధ స్థలములలో వివిధ దశలలో జరుగుచున్న విధ్వంసమును వర్ణింపుచున్నది. దీనిని ఈక్రింది XI-29 ద్విపాద శ్లోకము అనుసరింపుచున్నది.

శ్లో॥	**త్వత్తేజసా విహితా నూనమేవ ।**	**నీ తేజమున విహితులైన వారి జూచుచుంటి**
	తథాహీమే త్వచ్ఛరీర ప్రవిష్టాః ॥ XI-29	**అట్లె నీ శరీరమున ప్రవేశించుచుండి**

ఇదియే దివ్య తేజముతో వెలిగే విశ్వరూపుని మనఃసృష్టి. గొప్ప గొప్ప వీరులు యోద్ధలు అతని దివ్యప్రకాశము అను ఆయుధము చేత ఓడిపోయినవారై ఈ దివ్యతేజములోకి ప్రవేశించుచు ఉపశమనము పొందుచున్నారు.

అంధకారమునకు సాకారులైన కౌరవసైనికులు విచిత్రముగా ఆ దివ్యతేజముతో సప్రకాశులైనారు.

"తమసోమా జోతిర్గమయః" (నన్ను ఈ అజ్ఞానమను అంధకారము నుండి జ్ఞానము అను వెలుగునకు తొడ్కొనిపొమ్ము)కు ఇది వ్యతిరేకదర్శనము. అతని దివ్యతేజముతో సప్రకాశులైనారు.

ఈ పుటలోని చివరలో ఆ విశ్వరూపుని యొక్క ఊహాతీతమైన భీకరరూపమును చూచి భయపడిపోయిన అర్జునుడు ఇలా అడుగుచున్నాడు. XI-33

శ్లో॥	**ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో**	**చెప్పుము నాకు నీవు యెవ్వరవు**
	నమోఽస్తు తే దేవవర ప్రసీద ।	**యుగ్రరూపమున యుండిన నీవు**
	విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం	**అంతము లేని ఆదిపురుషుడ**
	న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥ XI-33	**తెలియగ లేను దెలియచెప్పుము**

నేను నీ ప్రవృత్తిని గురించి తెలిసికొనలేకపోవుచున్నాను. ఈ XIవ అధ్యాయంలో నాలుగు పాదాల శ్లోకములు బహుళముగా ఉన్నవి. ఈ పుటలోని 15 పంక్తులలో 15 శ్లోకములు కూర్చబడినవి.

పుట 27

ఈ పుట ఒక అద్భుతమైన అదనపు శ్లోకం XI-34 **"నారాయణోహం పురుషః"**తో మొదలయి XI-44వ శ్లోకం **"తస్మాత్ ప్రణమ్య ప్రణిరాయ"**తో ముగుస్తున్నది. ఇందులో రెండు అదనపు శ్లోకాలు (సంపూర్ణ భోజపత్రి గీత XI-34 మరియు XI-44) ఉన్నవి.

శ్రీమద్భగవద్గీతా XI-31లో భీతావహుడైన అర్జునుడు **"ఓ ఉగ్రరూపా ! నీవెవరవు ?"** అని అడుగుచున్నాడు. అందులకు సమాధానముగా భగవానుడు XI-32లో **"నేను ఈ లోకములన్నింటిని తుదముట్టించుట కొరకై వచ్చిన కాలుడను"** అని చెప్పినాడు.

ఇది అసంపూర్తిగా ఉన్నది. ఎందుకనగా ఈ జగత్తంతయు అతనిలోనే ఇమిడియున్నది. అతడు సర్వమయుడు. అతడే పరమాత్ముడు. ఈ కారణమున సంపూర్ణ భోజపత్రి గీతా XI-34వ అదనపు శ్లోకం ఈ లోటును ఇలా పూరిస్తున్నది.

శ్లో॥	**నారాయణోఽహం పురుషః శివోఽహం**	**నారాయణుండు పురుషుండు శివుడు నేను**	
	బ్రహ్మోఽహమస్మి సకలోఽహమస్మి ।	**బ్రహ్మమును నేను సకలమ్ము కూడ నేను**	
	పూర్ణోఽహమీశశ్చ పురాతనోఽహం	**పూర్ణము నేను ఈశ్వరుండు పురాతనుండు నేను**	
	హిరణ్మయో జ్ఞాన రూపోఽహమస్మి ॥	**హిరణ్మయుండు జ్ఞాన రూపుండు నేను**	**XI-34**

ఇది పరబ్రహ్మ స్వరూపమునకు వేదోక్తమైన ఉపనిషదుక్తమైన నిర్వచనముగా ఉన్నది.

బ్రహ్మసూత్రాలలోని మొదటి సూత్రం 1.1.1 బ్రహ్మమును **'తత్'** అని నిర్వచిస్తున్నది. ఎందుకనగా ఈ 'తత్త్వ'మే సర్వజగత్తును సృష్టించేది, పాలించేది మరియు లయం చేసేది మరియు అంతకుమించినది ఏదైనా ఉన్నచో అదియే **'తత్'.**

సంపూర్ణ భోజపత్రి గీతాలోని XI-34 శ్లోకము ఈ 27 పుటలో మొట్టమొదటిది. ఈ విశ్వరూపుడే తన్ను తాను పరబ్రహ్మమని చెప్పుకొనుచున్నాడు. ఈ విశ్వరూపమే ఉభయమైన పరబ్రహ్మము మరియు కాలమృత్యువు. ఈ అదనపు శ్లోకం ఎంతో అమూల్యమైన అనుబంధం.

ఈ పుటలో రెండు ఏక పాద శ్లోకాలు XI-1.42/2 మరియు XI-42/2 ఉన్నవి అవి :

శ్లో॥	**అనాదిమానప్రతిమప్రభావః**	**అనాదిమానుడు అప్రతిమప్రభావుండు నీవు**	
	సర్వేశ్వరః సర్వమహావిభూతే ॥	**సర్వేశ్వరుడు సర్వ మహా విభూతి నీవు**	**XI-1.42/2**
శ్లో॥	**నహిత్వదన్యః కశ్చిదస్తీహ దేవ**	**నీవు తప్ప మూడు లోకముల వేరేది లేదు**	
	లోకత్రయే దృశ్యతేఽచింత్యకర్మా ॥ దేవ !	**అచింత్య కర్మముతో అంతట కనిపింతువీవు**	**XI-44/1**

పై రెండు శ్లోకాలు పరబ్రహ్మ స్వరూపుడు సర్వేశ్వరుడు, సర్వవ్యాప్తుడు సర్వాంతర్యామి మరియు సర్వము తానే అయి యున్నవాడని తెలుపుచున్నది.

ఈ 27 పుటలోని 15 శ్లోకములు 15 పంక్తులలో అనగా ఒక్కొక్క పంక్తిలో ఒక్కొక్క శ్లోకము వ్రాయబడినవి. అట్లే వీటిలోని విషయము, సందర్భము, సందేశము, ఉద్దేశము మరియు క్రియలు ఒకే శ్లోకములో కూర్పబడినవి.

పుట 28

ఈ పుటలో అతిదీర్ఘమైన అధ్యాయంలోని XI-44 శ్లోకంలోని (ప్రణిదాయ) **"కాయం ప్రసాదయే"**తో మొదలై XII-2 శ్లోకంలోని **"శ్రద్ధయా పరయో"**తో ముగుస్తున్నది.

శ్రీమద్భగవద్గీతా XI-46 శ్లోకంలో అర్జునుడు విశ్వరూపునితో **"ఓ విరాడ్రూపా ! నీవు శంఖ చక్ర గదా పద్మములతోనూ కిరీటమును ధరించిన రూపముతో చూడగోరుచున్నాను. ఓ సహస్రబాహుడా నీ చతుర్భుజ రూపమును నాకు చూపించుము".** దీనికి ప్రతిగా సంపూర్ణ భోజపత్రి గీతా XI-53లో **'తేనైవ రూపేణ భుజ ద్వయేన'** (ద్విబాహు రూపములో) అని చెప్పబడినది. ఇది ఒక ముఖ్యమైన మార్పు. ఇప్పుడు శ్రీకృష్ణుడు తన సహజరూపములో కనిపించినాడు.

ఈ పుటలోని పాఠాంతరాలు సంపూర్ణ భోజపత్రి గీతాలోని XIవ అధ్యాయములో స్థూలమైన అక్షరాలలో కానవచ్చును. ఈ పుటలో మూడు అదనపు శ్లోకాలు XI-49,50,51 ఉన్నవి.

శ్లో॥	దివ్యాని కర్మాణి తదాద్భుతాని	నీ దివ్య కర్మములనద్భుతమైన వానివన్ని	
	పూర్వాణి పూర్వా ఋషయః స్మరంతి ।	పూర్వతర పూర్వ ఋషులు స్మరియించుచుండ్రు	
	నాన్యోస్తి కర్తా జగస్త్వమేకో	ఒక్క నీవె జగద్గర్తవు, వేరెవరు లేరు	
	ధాతా విధాతా చ విభుర్భవశ్చ ॥	ధాత, విధాత, విభువు, భవుడు కూడ నీవు	*XI-49*
శ్లో॥	తవాద్భుతం కిం న భవేదనహ్యం	అద్భుతము నీకేమి ? అసహ్యము నీకేమి కూడ	
	కిం నాశక్యం పరతః కీర్తయిష్యే ।	అశక్యము నీకేది ? పరమాత్మ కీర్తింతు నిన్ను	
	కర్తాపి సర్వస్యతః స్వయంవై	సర్వకర్తవు స్వయము నీవోయి దేవ	
	విభోతతః సర్వమిదం తమేవ ॥	కావున విభూ ! ఈ సర్వము నీవె, వేరేది లేదు	*XI-50*
శ్లో॥	అత్యద్భుతం కర్మ న దుష్కరంతే	అత్యద్భుతము నీ కర్మ నీకు దుష్కరము లేదు	
	కర్మోపమానం న హి విద్యతే తే ।	నీ కర్మకుపమానమ్ము మరి వేరు లేదు	
	న తే గుణానాం పరిమాణమస్తి	నీ గుణములకు పరిమాణమ్ము లేదు	
	న తేజసో నాపి బలస్య నర్ద్ధే ॥	నీ తేజమునకు బలముకు సరియేది లేదు	*XI-51*

ఈ 28వ పుటతో అధ్యాయము సమాప్తమౌతున్నది. ఈ అధ్యాయాంతములో ఒక ముఖ్యమైన శ్లోకము XI-62 ఉన్నది.

సంపూర్ణ భోజపత్రి గీత XI-62

శ్లో॥	మత్కర్మకృ న్మత్పరమో మద్భక్త స్సఙ్గవర్జితః ।	నాదు కర్మలు చేసి నన్ను తలచు చుండు
	నిర్వైర స్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ ॥	నాదు భక్తుడై యాసక్తుల వదలి యుండు
	XI-62	భూతములన్నిటి యందు వైరము లేక యుండు
		నతడు నన్ను తప్పక యెపుడు పొందు చుండు

శ్రీమద్భగవద్గీతాలోనూ, సంపూర్ణ భోజపత్రి గీతాలోనూ ఒకే శబ్దములు, ఒకే అర్థములు, ఒకే భావములు, ఒకే సందేశములు గలిగిన మూడు శ్లోకములు ఉన్నవి. (IX, XII, XVIII)

IX-34/37

శ్లో॥	మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।	మనము నాకు నిచ్చి నాభక్తుడవు కమ్ము
	మామేవైష్యసి యుక్తైవమాత్మానం మత్పరాయణః ॥	నన్ను యజించుచు నాకు నమస్కరించు
	XI-37	విను యుక్తాత్ముడవు నాయందు నీవు కమ్ము
		కను నా పరాయణుడవై నీవు నన్ను పొందు

శ్రీమద్భగవద్గీతా మరలమరల సంపూర్ణ భక్తి విశ్వాసమునూ మరియు అహంకారరహితమైన ఆత్మ సమర్పణమును శ్లాయించుచున్నది. ఈ భక్తి విశ్వాసములు మరియు ఆత్మనివేదనములు పరమరహసయములని గీతా నిర్వచించుచున్నది. **XII-8, XVIII-68** చూడండి.

ఈ 28వ పుట XII అధ్యాయములో ప్రవేశించి భక్తితత్త్వమును కొనసాగించుచున్నది. ఈ పుటలోని 15 పంక్తులలో 16 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 29

ఈ పుట XII-2వ పాదంలోని **"పరమోపేతాః"**తో మొదలై XII-20 మొదటి పాదంలోని **'పర్యుపాసతే'** తో ముగుస్తున్నది. దీనిలో భక్తి యోగమును వర్ణించే అత్యంత మధురమైన శ్లోకాలు ఉన్నవి. XI అధ్యాయము ఘాటైన వేడి చారువంటిదైతే XII మధురమైన శీతల, గీతల పానీయము. దృష్టి బహిరంగమును గ్రహించేదైతే భక్తి అంతరంగములు అనుభవించేది.

దీనిలో అదనపు శ్లోకాలు ఏవీలేకపోయినా ఈ రెండు శ్లోకాలు (XII-6 మరియు XII-7) ఈ రచయిత జీవితము పైన గమనము పైన మరియు విధివిధానముల పైన అత్యంత ప్రభావము చూపినవి. ఇవి ఈ రచయితను అంతిమ గమ్యానికి చేర్చుటకు మరియు ఈ బృహత్కార్యాన్ని చేపట్టుటకు మార్గము చూపినవి.

శ్లో॥	**యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః ।**	**అన్ని కర్మములు నా యందు సన్యసించి**
	అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే ॥	**మనము నెపుడు నా యందు చేర్చి నిలిపి**
	XII-7	**అనన్య యోగ ధ్యానంబు చేయు చుండి**
		నన్ను కొలిచి యుపాసించు చుండు నెవడు
శ్లో॥	**తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ।**	**మృత్యు సమమై యుండు దాని నుండి**
	భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్ ॥	**లోతు సంసారపు మొసలి పట్టు నుండి**
	XII-7	**యుద్ధరించి వాని గట్టు నెక్కించ గలను**
		పార్థ నన్ను నమ్మిన వాడు మునగ బోడు

ఈ రచయితకు **ఇది అనుభవైక వేద్యము** అయినది. అతడు **మృత్యువు నుండి అమరత్వము**నకు మరియు **మానుషత్వము నుండి దైవత్వమునకు** పరిణమించినాడు. ఈ 29వ పుటలోని 14 పంక్తులలో 18 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 30

ఈ పుటలో XII-20 రెండవ పాదంలోని **"శ్రద్ధధాన"**తో మొదలై XII-18 లోని **"ఇతిక్షేత్రం"**తో ముగుస్తున్నది. దీనిలో క్షేత్రము మరియు క్షేత్రజ్ఞుని గురించి (అనగా వస్తువు - చేతన, శబ్దము-అర్థము, ప్రకృతి-పురుషుడు, పరిమాణము-ప్రమాణము, సృష్టి-కర్త, పాత్ర-పదార్థము, దేహము-ఆత్మ, శరీరము-శరీరి, హారము-దారముల సంబంధము), దీనిలో కొన్ని పాఠభేదములు కనపడుచున్నవి.

శ్రీమద్భగవద్గీతాలో XIII-1లో క్షేత్రజ్ఞ **ఇతి** సంపూర్ణ భోజపత్రి XIII-1లో ఇది క్షేత్రజ్ఞ **మితి** గానూ, గీతా XIII-4లోని **"వినిశ్చితైః"**, సంపూర్ణ భోజపత్రి XIII-5లో **"వినిశ్చితం"**గాను, గీత XIII-13లోని **"సర్వతః పాణిపదం"** సంపూర్ణ బోజపత్రి గీతా XIII-14లో **"సర్వతః పాణిపాదాంతం"**గాను, గీతలోని XIII-11లోని **"అధ్యాత్మ జ్ఞాననిత్యత్వం"** సంపూర్ణ భోజపత్రి గీత XIII-12లో **"అధ్యాత్మజ్ఞాన నిష్టత్వం"**గాను, మరియు గీతా XIII-17లోని **"సర్వస్య విష్ఠితమ్"** సంపూర్ణ భోజపత్రి గీతాలోని XIII-18లో **"సర్వత్ర వేష్ఠితం"**గాను మారినవి. ఇవి అన్నీ సామాన్య పాఠభేదాలే. ఈ పుటలోని అదనపు శ్లోకం XIII-1 ఇలా ఉన్నది.

శ్లో॥	**ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।**	**ప్రకృతి యేది పురుషుండు నెవరు**
	ఏతత్తే కథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ! ॥	**క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు**
		మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది
		భారత ! అదియంత చెప్పెద వినుము నీవు

వాస్తవమునకు ఈ శ్లోకము గోండాల్ గీతా-2లోని XIII-1 శ్లోకానికి ప్రతిరూపము.

శ్లో॥	**ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।**	**ప్రకృతి యేది పురుషుండు నెవరు**
	ఏతద్వేదితుమిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ ! ॥	**క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు**
		మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది
		కేశవ ! వినగోరుచున్నాను నపుడు

వాస్తవమునకు ఈ శ్లోకము గోండాల్ గీతా-2లోని XIII-1 శ్లోకానికి ప్రతిరూపము. దీనిలోని రెండవ పాదములో "ఇవియన్నియు విదితము చేతము మరియు కేశవా ! అను సంబోధము అను రెండు పాఠభేదములు ఉన్నవి.

ఐతే ఈ శ్లోకానికి ప్రాచుర్యము ఉండిననూ ఆదిశంకరుల 700 శ్లోకాలగీతాలో ఇది చేర్చబడలేదు. అయితే

ఇటీవలి ముద్రిత పాఠాలు కొన్నింటిలో ఇవి కనిపించుచున్నది.

ఈ శ్లోకం ప్రకృతియనగా భూమి అనియూ పురుషుడు అనగా భూస్వామి అను సందేశమును ఇచ్చుచున్నది.

గీతా మరియు సంపూర్ణ భోజపత్రి గీతాలలోని XIII-13 నుండి 18 వరకు గల ఆరు శ్లోకాలు పరమాత్మ తత్త్వము యొక్క హృదయము అద్భుతముగా వర్ణిస్తున్నవి. ఇదియే గీతా యొక్క పరమార్థము మరియు బ్రహ్మజ్ఞానము యొక్క సారాంశము. (తత్)

శ్లో॥	జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్ఞాత్వాఽమృతమశ్నుతే । అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥	కను జ్ఞేయమును గూర్చి చెప్ప బోదు దేని దెలియగ గలుగు నమృతమ్ము విను ఆదిలేని యాపరమబ్రహ్మ యున్నదని లేనిదని చెప్పబడదు	XIII-13
శ్లో॥	సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షి శిరోముఖమ్ । సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥	సర్వత పాణి పాదంబు వరకు సర్వతోఽక్షి శిరో ముఖము నగుచుట సర్వత శ్రుతి మంతమగుచు సర్వము నావరించి నట్టి దగుచు	XIII-14
శ్లో॥	సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్ । అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥	సర్వేంద్రియ గుణా భాసమ్మునగుచు సర్వేంద్రియ వివర్జితమ్ము నగుచు సర్వభర్త యనాసక్తమ్ము నగుచు సర్వభూత బాహ్యాంతరమ్ము నగుచు	XIII-15
శ్లో॥	బహిరన్తశ్చ భూతానామచరం చరమేవ చ । సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాన్తికే చ తత్ ॥	నిర్గుణమ్మునై గుణ భోక్త గూడ యగుచు చరమ్మును నరచమ్ము నగుచు మరి సూక్ష్మమ్ము నవిజ్ఞేయమగుచు దూరస్థము మరి దగ్గరకు నగుచు	XIII-16
శ్లో॥	అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ । భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥	సర్వ భూతముల నవిభక్తమ్ము నగుచు మరి విభక్తముగ స్థితమ్ము నగుచు సర్వభూతముల పుట్టించు దగుచు మరి భరించుయు గిట్టించు దగుచు	XIII-17
శ్లో॥	జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే । జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం సర్వస్య హృది వేష్ఠితమ్ ॥	సర్వ జ్యోతులకు దాను జ్యోతి యగుచు మరి తమసమున కావలయు నగుచు పరమ జ్ఞానమ్ము జ్ఞేయమ్ము జ్ఞానమూలమ్ము సర్వ హృదయములందు వేష్ఠితమ్ము	XIII-18

ఇదియే జ్ఞానము. ఇదియే తత్త్వము, ఇదియే వివేకము. ఇదియే అన్ని సారాంశముల సారము. ఈ పుట అట్టి పరమాత్ముని తత్త్వమును వివరిస్తూ ముగుస్తున్నది.

ఈ 15వ భోజపత్రి (పుటలు-29/30), క్షేమముగా సురక్షితముగా ఉన్న పత్రము. దీని 30వ పుటలోని వ్రాత స్పష్టముగా చదువుటకు సుకరముగా ఉన్నది. భూర్జపత్రి లేఖకుడు ఈ అధ్యాయము యొక్కయూ దానిలోని విషయ వస్తువు యొక్కయూ ప్రాముఖ్యతను ఎఱిగినవాడు. అన్ని పత్రిలకంటేనూ ఈ పత్రి క్షేమముగా నిలిచినది. ఈ లేఖకుడు 14 పంక్తులలో 18 శ్లోకాలను కూర్చుటకోసం సరియైన పత్రాన్నే ఎంచుకొన్నాడు. ఈ లేఖకుని లేఖనానైపుణికి అభినందనాలు. ఈ 30వ పుటయే భోజపత్రి గీత అనే ఆలయానికి గర్భాలయంవంటిది. దీనిలోని దైవము దర్శనీయమైనది.

పుట 31

ఈ పుట XIII-19 శ్లోకంలోని **"తథాజ్ఞానం జ్ఞేయం"**తో మొదలై XIV-5 లోని **"ప్రకృతిసంభవాః"**తో ముగుస్తున్నది. దీనిలో కొన్ని ముఖ్యమైన పాఠభేదాలు ఉన్నవి. వీటిలో ఒకటి గీతలోని XIII-31లోని **'అనాదిత్వాన్ని ర్గుణత్వా త్పరమాత్మాఽయ మవ్యయః'** అని ఉన్నది. అనగా మూలార్థములలో **'గుణరహితమైన'** పాఠము **'కల్మష రహితమైన'**గా మారినది. కేవలము రెండు అక్షరాల మార్పే వాటిలోని అర్థాలను మార్చగలిగినది.

మరొక పాఠభేద గీత XIII-29 లోని "ప్రకృత్యైవ **చ** కర్మాణి" సంపూర్ణ భోజపత్రి గీత XIII-30లో "ప్రకృత్యైవ **హి** కర్మాణి" గా మారినది. అనగా వాటిలోని అర్థాలు **'మరియు'** నుండి **"నిశ్చయము"**గా మారినది. మన ప్రకృతియే నిశ్చయముగా మన కర్మలకు కారణము అంతే తప్ప మన చేతన హేతువు కాదు అని అర్థం.

ఈ పుట చివరి XIV-5లోని ప్రకృతి యొక్క మూడు గుణాలైన సత్వరజస్‌తమోగుణాల తత్త్వములను వివరింపుచున్నది. ఈ పుటలోని 16 పంక్తులలో 21 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 32

ఈ 32వ పుట సంపూర్ణ భోజపత్రి గీతా XIV-5 శ్లోకంలోని **"నిబధ్నంతి మహాబాహో"**తో మొదలై XIV-27లోని **"చతుర్దశోధ్యాయః"**తో అనగా XIVవ అధ్యాయముతో సమాప్తమగుచున్నది.

ఈ పుటలో త్రిగుణాలను మరియు త్రిగుణాతీతుడైన మరియు సర్వశ్రేష్ఠుడైన పరమాత్ముని గురించి వివరిస్తున్నది. దీనిలో అదనపు శ్లోకాలు ఏవీలేవు. కొన్ని పాఠభేదాలు కానవస్తున్నవి. శ్రీమద్భగవద్గీతా XIV-10లో **'సత్వం భవతి భారత'** అని ఉండగా సంపూర్ణ భోజపత్రి గీతా XIV-10లో **"సత్వం భారత వర్ధతే"** అని ఉన్నది. శ్రీమద్భగవద్గీతా సత్వగుణము రజస్తమోగుణముల కన్న ప్రబలముగా ఉండునని చెప్పుచుండగా సంపూర్ణ భోజపత్రి గీతా సత్వగుణము రజస్తమోగుణములకు అధికముగా ఉండుట కొరకై వర్ధిల్లుచున్నదని చెప్పుచున్నది.

రజస్సు మరియు తమస్సులను సత్వగుణము అధిగమించునప్పుడు తప్పక వర్ధిల్లుచునే యుండును. కాంతివర్ధనం పరిసరాలను ప్రకాశింపచేస్తుంది. అట్లే జ్ఞానవర్ధనం పర్యావరణాన్ని ప్రకాశింపచేస్తుంది. ఇది గుణాత్మకమైన అభివృద్ధి. ఇంకొక గుణాత్మకమైన పాఠాంతరము XIV-25లో ఉన్నది. గీతాలో **'సర్వారంభ పరిత్యాగి'** అని ఉండగా సంపూర్ణ భోజపత్రి గీతా XIV-25లో అది సర్వారంభ ఫలత్యాగి అని ఉన్నది. గీతా సర్వశ్రేష్ఠుడైనవాడు అన్ని కర్మములను మరియు వాటి యత్నములను పరిత్యజించువాడని చెప్పుచుండగా సంపూర్ణ భోజపత్రి గీతా "సర్వ కర్మఫలములను త్యజించువాడు అనుచున్నది అనగా అతడు కర్మములనే గాక కర్మఫలములను కూడా త్యజించువాడు అంటున్నది.

శ్రీమద్భగవద్గీతా యోగి సంన్యాసి యని చెప్పుచున్నది. ఐతే సంపూర్ణ భోజపత్రి గీతా అతడు త్యాగియని చెప్పుచున్నది. ఈ పుట గుణాతీతుని నిర్వచిస్తున్నది. ఈ పుటతో XIVఅధ్యాయం సమాప్తమగుచున్నది. దీనిలోని 16 పంక్తులలో 23 శ్లోకాలు కూర్పబడినవి.

పుట 33

ఈ పుటలోని XV అధ్యాయం **॥ఓం నమః॥**తో మొదలై **"మమనాస్తి"**తో సమాప్తమైనది. దీనిలో కొన్ని ముఖ్యమైన పాఠభేదాలు ఉన్నవి. శ్రీమద్భగవద్గీతా XV-3లో **"అసంగ శస్త్రేణదృఢేన"** అనగా వైరాగ్యము అను దృఢమైన శస్త్రముతో ఖండింపవలెను అని చెప్పుచుండగా సంపూర్ణ భోజపత్రి గీతా అతి నిశితమైన వైరాగ్య మనెడు శస్త్రము అంటున్నది. దీనిలోని **'నిశితేన'**కు ఎక్కువ సందర్భోచితి ఉన్నది. విలాస భోగములను ఖండించుటకు వైరాగ్యమనెడు నిశితమైన ఆయుధమే అవసరమౌతున్నది.

అలాగే గీతా XV-5వ శ్లోకంలో **"అధ్యాత్మనిష్ట"** సంపూర్ణ భోజపత్రి గీతా XV-6 అది అధ్యాత్మ నిష్ఠాగా మారినది. గీతా **'ఎల్లప్పుడు'** అంటుంటే సంపూర్ణ భోజపత్రి గీతా **'నిష్ఠ'**గా అంటున్నది.

ఈ పుటలోని రెండు అదనపు శ్లోకాలు (**XV-5** మరియు **XV-7**) జ్ఞానులు మరియు సంన్యాసులను నిర్వచిస్తున్నవి.

శ్లో॥	సంప్రాప్తైనమృషయో జ్ఞానతృప్తాః కృతాత్మనో వీతరాగా ప్రశాంతా । తే సర్వగ్ం సర్వతః ప్రాప్యధీరా యుక్తాత్మనః సర్వమేవా విశంతి ॥	ఆ పదము సంప్రాప్తించి ఋషులు జ్ఞానతృప్తులైన వారు కృతాత్ములు వీతరాగులు ప్రశాంతులైన వారు ధీరులు అన్ని విదముల అన్నింటి ప్రాప్తి చెంది యుక్తాత్ములై పరమమ్ము ప్రవేశించు చుండ్రు	XV-5
శ్లో॥	వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థా సంన్యాస యోగేన చ శుద్ధసత్త్వాః । తే బ్రహ్మ లోకేషు పరాంత కాలే పరామృతాః పరిముచ్యంతి దుఃఖాత్ ॥	వారు వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థులైన వారు మరి సన్యాస యోగమున శుద్ధ సత్త్వులైన వారు పరాంత కాలమున బ్రహ్మ లోకముల యందు పరామృతమున సర్వపరిముక్తి దుఃఖమ్ములుండి చెందుచుండ్రు	XV-5

శ్రీమద్భగవద్గీతా VI-4 శ్లోకము పరంధామమును పొందుటకు ఎట్టివారు పాత్రులో వివరిస్తున్నది.

సంపూర్ణ భోజపత్రి గీతా XV-18వ అదనపు శ్లోకములో పరమస్థితికి చేరినవారు పుణ్యపాప కర్మములకు అతీతులగుదురని చెప్పుచున్నది. ఈ 33వ పుటలోని 15 పంక్తులలో 18 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 34

ఈ పుట XV-18వ అదనపు శ్లోకంలోని (మమనాస్తి) **'నాశో'**తో మొదలై XVI-13 శ్లోక్లముతో ముగుస్తుంది. దీనిలోని XV-18 మరియు XV-19 శ్లోకములు నిష్కలుడు, అద్వితీయుడు, సర్వసాక్షి, సత్తు, అసత్తులకు అతీతుడు అయిన పరమాత్మ స్వరూపమును జ్ఞానులు ఎట్లు పొందగలరో వివరింపుచున్నవి.

ఈ పుట XVవ అధ్యాయమును సమాప్తము చేసి లోనికి ప్రవేశించుచున్నది. ఈ XVIవ అధ్యాయము సురుల మరియు అసురుల స్వరూప స్వభావములను లక్షణములను వివరింపుచున్నది. దేవతల స్వభావములు ప్రవర్తనములను గీతా మరియు సంపూర్ణ భోజపత్రి గీతాలు XVI-1,2,3 శ్లోకాలలో ఇట్లు నిర్వచించుచున్నది.

శ్లో॥	అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః । దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్ ॥	అభయమ్ము వేళలు యన్నింట సుమ్ము సత్వ సంశుద్ధి గల్గి సరి యుండ టమ్ము జ్ఞాన యోగమున చేరి వ్యవస్థితమ్ము దాన దామముల దాను పాటించటమ్ము యజ్ఞములను దాయరసి జేయటమ్ము స్వాధ్యాయమున సరి దానుండటమ్ము తపమున మరి దాను చేరటమ్ము యార్జవమున దాను యెందుండటమ్ము	XV-1
శ్లో॥	అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాన్తి రపైశునమ్ । దయా భూతేష్వలొభ్యం చ మార్దవం హ్రీ రచాపలమ్ ॥	సత్యమహింస యక్రోధమ్ము గూడ శాంతి త్యాగమ్ము యపైశునమ్ము భూత దయయు నలొభ్యమదియ మార్దవమ్ము హ్రీయు అచాపలమ్ము	XV-2
శ్లో॥	తేజః క్షమా ధృతి స్తుష్టి రద్రోహో నాతిమానితా । భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత ॥	తేజమ్ము మరి ధృతియు క్షమయు శౌచమ్ము స్తుష్టినద్రోహమస్వాతిశయము మంచివీ సంపదలు భరత పుత్ర నిజము దైవత్వమున కల్గుచుండు	XV-3

తదుపరి XVI-4 నుండి 13 వరకు గల శ్లోకములలో అసురుల (దైత్య-అసుర-రాసువ-రాక్షస) స్వభావములు, లక్షణములు వారి వర్తనములు భాషణములు మొదలగువానిని వర్ణింపుచున్నవి.

దైవిక మరియు ఆసురీ స్వభావములు మనందరితోనూ ఏదో ఒక పరిమాణములో నిక్షిప్తమైయున్నవి.

వివేకశీలురైన సజ్జనులు నిర్విరామమైన పరిశ్రమముతో తమలోని ఆసురీ భావమును తొలగించుకొని దైవీ భావములను పెంపొందించుకోగలరు.

ఆధ్యాత్మిక ప్రక్రియ మరియు దైవత్వ పదమును చేరుటకు గల సోపాన పంక్తిని అను పట్టికను పరిశీలింపుడు. ఈ పుటలోని 15 పంక్తులలో 19 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 35

ఈ పుట సంపూర్ణ బోజపత్రి గీతా XVI-14వ శ్లోకం **'అసౌమాయాహతః'**తో మొదలై XVI-8వ శ్లోకంలోని **"ఆయువు సత్వబలారోగ్య"**తో ముగుస్తున్నది. ఇది XVI-13 వరకు చెప్పిన ఆసురీ స్వభావములకు కొనసాగింపుగా మొదలౌతున్నది.

XVI అధ్యాయంలో కామక్రోధలోభములను మరియు అవలక్షణములకై తెరిచియున్న ద్వారములను మూసివేయుటకు అవసరమైన కర్తవ్యాకర్తవ్యములను బోధింపుచున్నది.

తదుపరి సంపూర్ణ భోజపత్రి గీతా XVI-అధ్యాయము 1-8 శ్లోకములలో మూడు విధములైన శ్రద్ధలను, తపస్సును, ఆహార నియమములను ఉపదేశిస్తున్నది.

ఈ 35 పుటలోని 14 పంక్తులలో 18 శ్లోకాలు కూర్చబడినవి.

పుట 36

ఈ పుట XVIIలోని **"సుఖప్రీతి వివర్ధనా"** తో మొదలై XVII-28లోని సప్తదశోధ్యాయః ॥17॥ఓం నమః॥ తో సమాప్తమౌతున్నది.

ఈ భాగములో మూడు విధములైన ఆహారనియమములను వివరించిన తరువాత మూడు విధములైన యజ్ఞమునులను, తపములను మరియు దానములను వివరింపుచున్నది. XVII-20వ శ్లోకములో దానముచేయుట కర్తవ్యమను భావనతో తగిన సమయములలో తగిన ప్రదేశములలో ప్రతిఫలాపేక్ష లేకుండా పాత్రులైనవారికి చేయు దానమును సాత్విక దానము అని చెప్పుచున్నది.

శ్లో॥	**దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే ।**	**దానంబు తగిన ధర్మమనుచు**
	దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥	**తన ప్రత్యుపకారంబు తలంపు లేక**
		కన దేశ కాల పాత్రులు సరిగ నుండ
		దానంబు చేయ నది సాత్వికంబు యండ్రు **XVII-20**

దీయతేఅనుపకారిణే అనగా ప్రత్యుపకారమునకై ఆశపడకుండా అనే బోధనను శ్రీ దర్బారీశేర్ గారు, వారు స్థాపించిన లాలా అర్జున్ దాస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యథాతథముగా అనుసరించినారు. శ్రీ సేర్ గారు ఎప్పుడు కూడా ఇతరుల యాచనలకు స్పందించకుండా ఉండలేదు. అడిగినవారికి అడిగినట్లుగా ఇచ్చినారు.

మంథని గ్రామములోని శ్రీ సీతారామసేవాసదన్ వారు కూడా ప్రతి అభ్యర్థనకు అవసరానికి, ఆవశ్యకతకు యథా ఉచితముగా స్పందించుచున్నారు.

తదుపరి XVII-23 నుండి 28 శ్లోకములు **ఓం తత్ సత్** అను మూడు విధములైన నామములు గల సచ్చిదానంద పరబ్రహ్మమును వివరింపుచున్నది.

ఈ అధ్యాయాంతమున మరియు 36వ పుట చివరలో **శ్రద్ధ** లేకుండా చేసే దానములు, యజ్ఞములు, తపస్సులు మొదలగు శుభకర్మములన్నియూ అసత్యములేయని చాటింపుచున్నది. కావున మనము తలపెట్టే ఏ సత్కర్మములనైనా **శ్రద్ధాసక్తుల**తో చేయనగును. ఈ పుటలోని 15 పంక్తులలో 21 శ్లోకములు కూర్చబడినవి.

పుట 37

భోజపత్రిలలోని చివరి 37, 38, 39, 40 పుటలు సంపూర్ణ భోజపత్రి గీతాలోని చివరి **అతి దీర్ఘమైన XVIIIవ అధ్యాయము** చెప్పబడినది. 37వ పుట **"అథ అష్టాదశోధ్యాయఃతో** మొదలై XVIII-25 లోని **'మోహాదార'**తో ముగుస్తున్నది.

ఈ పుటలో అర్జునుడు సంన్యాస తత్త్వమును మరియు త్యాగతత్త్వమును వేరువేరుగా వివరింపుమని శ్రీకృష్ణుని అడుగుచున్నాడు. ఈ పుటలో క్రొత్త అదనపు శ్లోకాలు ఏవీ లేవు. ఐతే కొన్ని పాఠభేదాలు కనపడుచున్నవి.

ఈ పుటలోని గమనీయాంశము, సాంఖ్య మార్గములో వివరించిన కార్యసాధనకు అవసరమైన ఐదు హేతువులను నొక్కి వాక్కాణిస్తున్నది. ఈ ఐదు హేతువులు అధిష్ఠానము కర్త, కరణములు, చేష్ట మరియు దైవ సంకల్పము అనునవి. వీటితో మొదటినాలుగు హేతువులు అనగా కర్తకు ఎంపిక, ఇచ్ఛ, ఎన్నిక మరియు విధానములపైన అధికారము ఉన్నది. ఐదవది మాత్రము దైవాధీనమైయున్నది. భగవంతుని సంకల్పము ఊహాతీతమైనది. దైవ నిర్ణయము కర్త యొక్క పాత్రత/ యోగ్యత అందించువానిపైన 'అతని' దయ వర్షింపబడుతుంది.

ఈ పుటలోని 17 పంక్తులలో 24 శ్లోకాలు కూర్చబడినవి. అనగా ఇందులోని అత్యధిక పంక్తులలో అత్యధిక శ్లోకాలు మార్చబడినవి. ఈ లేఖకుడు 40 పుటలలో (20 రేకులలో) అన్ని అధ్యాయములను కూర్చుకొనవలెనని ముందే నిర్ణయించినట్టున్నాడు. ఈ పుటలో వ్రాత అధికముగా ఉన్ననూ అక్షరాల కూర్పు స్పష్టముగా కుదిరించి యున్నవి. ఇందుకుగాను లేఖకుడు మరొకసారి అభినందనీయుడు.

పుట 38

ఈ పుటలో కూడా 16 పంక్తులలో 24 శ్లోకాలు కుదురుగా కూర్చబడినవి.

ఇది XVIII-25వ శ్లోకంలోని చివరి **"కర్మయత్తత్"**తో మొదలై XVIII-49లోని **"(న)త్యజేత్"**తో ముగుస్తున్నది. సహజ కర్మము దోషయుక్తమైయిననూ త్యజింపరాదు. అని ఆదేశింపుచున్నది. 'సహజ కర్మమును విడువరాదు' అనుట అద్భుతము. ఐతే కర్మఫలములను అనగా ఆకాంక్షలను, ప్రతిఫలాపేక్షను త్యజింపవలయును. ఇదే కర్మయోగము యొక్క సారాంశము. కర్మఫలముల నుండి కర్మయోగమునకు చేసే దివ్యయానము.

దీనిలో కొన్ని ముఖ్యమైన పాఠాంతరాలు కానవస్తున్నవి. భగవద్గీత -38లో **"తత్సుఖం రాజసం స్మృతమ్"** అని ఉండగా సంపూర్ణ భోజపత్రి గీతా XVIII-38లో **"తత్ రాజసమితి స్మృతం"** అని ఉన్నది.

గీతా XVIII-44లో **"పరిచర్యాత్మకం కర్మ"** అని ఉండగా సంపూర్ణ భోజపత్రి గీతా XVIII-44లో "పర్యుత్థానాత్మకం కర్మ అనగా యత్నము మరియు అభివృద్ధికి తగిన కర్మ") అని ఉన్నది.

అందమైన అర్థవంతమైన అదనపు శ్లోకార్థము XVIII-47లో కానవచ్చినది. **"పరధర్మోదయాదపి"** అనగా **"పరధర్మాచరణము కంటెను"** (గుణహీనమైన స్వధర్మాచరణమే మేలైనది).

అట్లే గీతా XVIII-47లోని రెండవపాదము సంపూర్ణ భోజపత్రి గీతాలోని XVIII-48లో కనపడుచున్నవి.

స్వభావనియతం కర్మ కురువన్నాప్నోతికిల్బిశం ॥ (గీతా-47/సంపూర్ణ భోజపత్రి గీతా 48), స్వధర్మరూపములైన కర్మమును ఆచరించుట వలన ఎట్టి పాపము అంటబోదు.


పుట 39

ఈ 39వ పుట అద్భుతమైనది మరియు ప్రేరణాత్మకమైనది. ఇది XVIII-49లోని **'సర్వారంభా హి దోషేణ"**తో మొదలై అత్యంత ప్రఖ్యాతమైన XVIII-69లోని **"మోక్షయిష్యామి మా"**తో ముగియుచున్నది.

ఈ 39వ పుట ఎంతో ప్రముఖమైనది. ఎందుకనగా దీనిలో భగవద్గీత యొక్క సారామృతము అనదగిన మూడు శ్లోకములు XVIII-52,53 మరియు 15 ఉన్నవి.

Spiritual Process
Non-Self Glorification to Divinity

No.	Stages			Values	Sampadaa	Process		
27	How to be	Being Attain Divinity	7	Divinity	Daivee Sampada	SIDDHI	Perfecting	Enlightenment
26			6	Peace	Shaanti			
25			5	Truth	Satyam			
24			4	Cleanliness	Shoucham			
23			3	Being Straight	Arjavam			
22			2	Being in Yoga of Knowledge	Gnaana Yoga Vyavasthitih			
21			1	Fearlessness	Abhayam			
20	What to become	Becoming Achieve Spirituality	7	Brightness	Teja	SHUDDHI	Purifying	Excellence
19			6	Purity of Mind	Sattva Samshuddhi			
18			5	Penance	Tapas			
17			4	Fortitude	Dhriti			
16			3	Modesty	Hree			
15			2	Gentleness	Maardavam			
14			1	External Control	Dama			
13	What to do	Doing Inculcate Humanity	6	Relinquishing	Tyaaga	SADHANA	Practising	Ensuring
12			5	Offering	Yagna			
11			4	Giving	Daanam			
10			3	Forgiving	Kshamaa			
9			2	Compassion	Dayaa Sarva Bhooteshu			
8			1	Self-Study	Swaadhyaaya			
7	What not to do	Non-doing Start Non-Non Humanity	7	Non-Hurting	Ahimsa	SHODHANA	Preparing	Elimination
6			6	Non-Anger	Akrodham			
5			5	Non-Wandering	Achaapalam			
4			4	Non-Inclination towards Pleasures	Aloluptvam			
3			3	Non-Betrayal	Adroham			
2			2	Non-Standering	Apaishunam			
1			1	Non-Self-Glorification	Naatimaanitaa			
No.	**Stage**			**Values**	**Sampadaa**	**Processes**		


Being
Attain
Divinity
Perfecting
Enlightenment
Consciousness
Responsibility
– Master
– Divine
Divinity
– Tranquil
Peace
– Truthful
Truth
– Clean
Cleanliness
– Straight
Straightness
– Wise
Yoga of Knowledge
– Protecting
Fearlessness
– Bright
Brightness
– Pure
Purity of Mind
– Honoured
Penance
– Determined
Fortitude
– Modest
Modesty
– Gentle
Gentleness
– Calm
External Control
– Revered
Relinquishing
– Admired
Offering
– Appreciated
Giving
Respected
Forgiving
– Kind
Compassion
– Learning
Self-Study
– Harmless
Non-Hurting
– Angerless
Non-Anger
– Stable
Non-Wandering
– Steady
Non-Inclination towards Pleasures
– Dependable
Non-Betrayal
– Received
Non-Slandering
– Accepted
☆ Non-Self-glorification
Becoming
Achieve
Spirituality
Purifying
Excel
Doing +ve
Inculcate
Humanity
Practising
Endeavour
Avoiding –ve
Start
Non-Non-Humanity
Preparing
Elimination
Sacred Staircase to Spirituality

శ్లో॥ బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ ।
శబ్దాదీన్విషయాం స్త్యక్త్వారాగద్వేషౌ వ్యదస్య చ ॥

యుక్తుడు బుద్ధి విశుద్ధమైన వాడు
ధృతితో నాత్మను నియమించు వాడు
శబ్దాది విషయముల వీడు వాడు
దా ద్వేష దారగముల త్యజించు వాడు **XVIII-52**

శ్లో॥ వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః ।
ధ్యాసయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః ॥

మరి వివిక్తసేవి లఘ్యాశియైన వాడు
సరి యత వాక్కాయ మానసుండు
చేరి నిత్యమును ధ్యాన యోగ పరుడు
వైరాగ్యమున సముపాశ్రయించువాడు **XVIII-53**

శ్లో॥ అహఙ్కారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్ ।
విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే ॥

దా మోహ అహంకారము బలము దర్పంబు
కామము క్రోధము పరిగ్రహము కూడ
నిర్మమతతో వదిలి శాంతి చెందు వాడు
బ్రహ్మ రూపమునకు యర్హుడగును **XVIII-54**

ఈ పుటలో ప్రస్థానత్రయము యొక్క సారాంశము సంక్షిప్తముగానూ నిశితముగానూ దృఢముగానూ వివరింపబడినది. ఇది పరబ్రహ్మము యొక్క పరమస్థితికి మార్గము చూపుచున్నది. దీని ప్రక్రియ ప్రక్క పుటలో వివరింపబడినది.

ఈ పుటలో పరమచైతన్య స్వరూపము యొక్క పరమ జ్ఞానమును పొందే ప్రక్రియ అద్భుతముగా వివరింపబడినది. దీనిలో అత్యధిక సంఖ్య గల శ్లోకాలు 16 పంక్తులలో కూర్పబడినవి.

ఇంతవరకును అజ్ఞాతములో ఉన్న అద్భుతమైన ఉత్తేజ పూర్వకమైన రెండు అదనపు శ్లోకాలు సంపూర్ణ భోజపత్రి గీత XVIII-64 మరియు XVIII-65లు ఇందులో ఉన్నవి.

శ్లో॥ సాంప్రతంతు మహాబాహో రాజ్యాది సుఖలబ్ధయే ।
పరాజయాయ శత్రూణాం దుర్గాయాః స్మరణం కురు ॥

ప్రస్తుతము నైతె మహాబాహూ
రాజ్యాది సుఖలబ్ధి కొరకు
శత్రువుల పరాజయము కొరకు
దుర్గాదేవిని స్మరణమ్ము చేయు **XVIII-64**

శ్లో॥ స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా ।
దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే ॥

స్మరించి ఆ మహాదేవినిపుడు
విశుద్ధియైన అంతరాత్మ తోడ
దుర్గమముల సర్వత్ర తరించగలవు
సర్వ దుఃఖ ప్రమోచనమ్ము యగును **XVIII-65**

ఈ రెండు కొత్త శ్లోకాలు మొదటిసారి వీక్షించినప్పుడు అప్రస్తుముగా అనిపించవచ్చును. కాని నిశితముగా పరిశీలించినచో దాని సందర్భశుద్ధి మరియు ప్రత్యేకత తెలియనగును. ఈ రెండు కొత్త శ్లోకాలు ఇతఃపూర్వము అనగా సంవత్ 1665 కీ.శ. 1605 నుండి ఏ ప్రచురణలోనూ కానరాలేదు. ఇది పూర్తిగా ఈ లేఖకుని యొక్క అదృష్ట విశేషము మరియు దేవీకృప. ఇంతవరకు భోజపత్రిలను పరిశీలించినవారందరునూ, విశేషముగా గౌరనీయులు ఆచార్య శ్రీ చరణతీర్థజీ మహారాజ్ గారు ఈ సదవకాశాన్ని ఈ లేఖకునకు ప్రసాదించినారు. బహుశః ఇది ఈ నారాయణ యొక్క పుణ్యఫలము లేదా అతని సత్కార్యాచరణ ఫలమని తోచుచున్నది.

దయచేసి "సహజ పత్రిలలోని నూతన ఆవిష్కారాలు" (అధ్యాయం XI)ను పరిశీలించండి. ఇది ఈ లేఖకుని ఈ రెండు అరుదైన శ్లోకాలను శోధించిన క్రమమును వివరిస్తుంది. ఇది సంపూర్ణముగా శ్రీ మహాదేవి, దుర్గాదేవి శ్రీ భువనేశ్వర దేవి మరియు శ్రీ లలితా త్రిపురసుందరీ దేవీల కృపాకటాక్ష లబ్దమే !

ఈ అద్భుతమైన పుటలో తరచుగా ఉదహరించబడుచున్న శ్లోకములు సంపూర్ణ భోజపత్రి గీతా XVIII-68లో ఉన్నది.

శ్లో॥	మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।	మనము నాకు నిచ్చి నా భక్తుడవుగమ్ము
	మామే వైష్యసి సత్యం తే ప్రతి జానే ప్రియోఽసి మే ॥	నన్ను యజించుచు నాకు నమస్కరించు
		నన్ను పొందెదవు నిజము నీకు శుభము
		అగును నా ప్రతిజ్ఞ ఇది ప్రియుడవీవు నాకు **XVIII-68**

ఈ పుటలోనే చివరగా ఇంకొక ప్రఖ్యాతమైన శ్లోకము XVIII-69 ఉన్నది.

శ్లో॥	సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।	సర్వ ధర్మముల పరి త్యజించి
	అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ॥	శరణంబు నన్ను నొకనినే పొందు
		సర్వ పాపముల నుండి నీకు నేను
		ధీర మోక్షమిత్తు శోకమ్ము వీడు **XVIII-69**

అత్యద్భుతము ! అర్జునునకు మొదట విజయప్రాప్తి కోసం శుద్ధమైన అంతరాత్మతో దుర్గాదేవిని స్మరింపుమని ఆదేశించి, ఇప్పుడు మోక్షప్రాప్తి కోసం ఆ దేవినే తననే శరణు నేడుమని ఉపదేశిస్తున్నాడు.

ఇక్కడ దుర్గాదేవి పరాశక్తి స్వరూపము మరియు శ్రీకృష్ణుడు పరబ్రహ్మతత్త్వము, కావున విజయప్రాప్తి కోసం పరాశక్తినీ మోక్షప్రాప్తి కొరకై పరబ్రహ్మమునైన తనను వేడుమనుచున్నాడు. ఐహిక జగత్తులోనూ మరియు అధ్యాత్మిక మండలములోని ఎదురయ్యే అన్ని సంక్లిష్టములకు సమస్యలకు (ఈ భగవద్గీత) ఎంతటి ఆరోగ్యకరమైన సముచితమైన సక్రమమైన అంతిమమైన పరిష్కారములను చూపుచున్నది ?!

కొత్త ఆవిష్కరణల కొరకు **XIవ అధ్యాయము**ను పరిశీలింపగలరు. ఈ పుటలోని చతుర్భుజాకారము రంధ్రము ఈ రచయిత యొక్క మనఃకల్పనలోనూ, ఆలోచనా సరళిలోనూ క్రుచ్చుకుంటూనే ఉంటున్నది. ఎందుకనగా అతడు ఈ పుటను ఎప్పుడు చూచిననూ, స్పర్శించిననూ ఆ పరాశక్తి యొక్క ప్రకంపనములు మరియు ఆ చైతన్యమూర్తి (శ్రీకృష్ణుడు) యొక్క ప్రేరిత జ్ఞానము అతనికి అనుభవమగుచున్నవి.

పఠితలు ఈ భోజపత్రి పుటలలోని ప్రతిపంక్తిని పరిశీలింపగలరు. ఇది ఎంతో సుకర గ్రాహ్యము. విచారింప వద్దు.

పుట 40

ఇప్పుడు మనము చివరిదైన 40వ పుటలోకి ప్రవేశిస్తున్నాము. సుమారు 409 సంవత్సరములకు పూర్వము లిఖింపబడిన, 40 పుటలు (20 రేకులు) కలిగిన అత్యంత ప్రేరణాదాయకమైన, నవ్యమైన నిత్యనూతనమైన, జ్ఞానప్రదాయకమైన సంపూర్ణమైన భోజపత్రి గీతలోని చివరి 40 పుటలోనికి ప్రవేశిస్తున్నాము. (డా. డొమ్నిక్ వుజెష్కిక్ గారు ఇవి ఇటీవలి వ్రాతప్రతియేయని అభిప్రాయపడుచున్నారు !)

ఈ భోజపత్రి గీతలోని భావములూ, సారాంశములు, సందేశములూ, శ్రీకృష్ణుని ప్రబోధము నాటి, ఉపనిషత్తులు కాలమునాటి అత్యంత సనాతనములైనవి. (క్రీ.పూ. 500 సం॥ంతో పోల్చి చూచినచో క్రీ.శ. 1609 A.D. నాల్గవ శతాబ్దకాలము అధునాతమైనదే).

ఈ 40వ పుట XVIII-68లోని చివరిపదమైన **"మాశుచ"**తో మొదలై గీతలోని XVIII-78 మరియు సంపూర్ణ భోజపత్రి గీతలోని 82వ శ్లోకము 'నీతిర్మతిర్మమ'తో ముగుస్తున్నది. దీనిలో కొద్దిపాటి పాఠాంతరాలు ఉన్ననూ, ఒక క్రొత్త అదనపు శ్లోకం XVIII-76లో ఇలా ఉన్నది.

శ్లో॥	*రాజన్సంస్మృత్య వాక్యంతన్నిగమాగమ గర్భితమ్ ।*	*రాజ ! స్మరియించి వాక్యములు అట్లు*
	నిషమ్య స్వస్థ మనసా ప్రహవోఽవోచదథాఽర్జున ॥	*నిగమాగమ గర్భితమైన వాని*
	సం.భో.ప.గీ. **XVIII-76**	*శాంతమొంది స్వస్థమనస్కుడగుచు*
		వినయముతో అర్జునుడనియె నిట్లు

శ్రీమద్భగవద్గీతా XVIII-73లోని అర్జునుని **నష్టోమోహః** అను వాక్యములను సంపూర్ణ భోజపత్రి గీతాలోని **XVIII-76లో** సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పుచున్నట్లు ఉన్నది.

ఈ 40వ పుట సంపూర్ణ భోజపత్రి గీతాలోని **82వ** శ్లోకముతో ముగియుచున్నది.

శ్లో॥	**యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।**	**ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు**
	తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువానీతి మతిర్మమ ॥	**ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు**
	***సం.భో.ప.గీ.* XVIII-82**	**అచట శ్రీయుండు, విజయము, పెంపుయుండు**
		అచట నవి ధృవములనుకొందు రాజోత్తమ

ఇందులోని ఒకే పాఠభేదము గీతాలోని **"ధ్రువా నీతి ర్మతి ర్మమ"**కు బదులుగా సంపూర్ణ భోజపత్రి శ్లోకములోని అది "ధ్రువాణీతి మతిర్మమ" అని ఉన్నది. అనగా గీత సంపద విజయమును గూర్చి చెప్పుచుండగా సంపూర్ణ భోజపత్రి గీత అభివృద్ధి మరియు ధర్మమును గురించి చెప్పుచున్నది.

ఈ 40వ చివరి పుటలోని 10 పంక్తులలో 14 శ్లోకాలు కూర్పబడినవి. అన్ని పుటలకన్న అతి తక్కువ పంక్తులు శ్లోకాలు కలిగిన పుట ఇదే.

ఈ పుటలోని క్రింది ఖాళీ భాగములో కొన్ని టిప్పణాలు మరియు సూచనలు అస్పష్టముగా కనిపిస్తున్నవి.

ఐతే ఈ రాతలు భోజపత్రి గీతప్రతి కాలమునాటివి కాజాలవనీ, ఇవి తదుపరి కాలములోనివేయని తోచుచున్నది.


గోండాల్ గీతా-3లోని శ్లోకాల సంఖ్య భోజపత్రిలోని 82కు మారుగా 80 శ్లోకాలుగా పేర్కొనబడినవి మరియు మహాదేవి (దుర్గాదేవి) పైన చెప్పిన రెండు శ్లోకాలు దీనిలో కనుపడుటలేదు.

ఇదియే ఈ భోజపత్రి గీతకు మూలస్థానము మరియు ఆధారము. ఈ రెండు దుర్గాదేవి శ్లోకాల దర్శనము అవటము ఆ దుర్గామహాదేవి అనుగ్రహమే.

ఓం తత్సత్

మంథని
మందాట 29.3.2018

Self Liberation



Twelve Steps for Liberation

1. Unification with purified intellect.
2. Establishment of controlled self.
3. Nullification of interest in objects.
4. Setting aside of like and dislike.
5. Staying in solitude and soulitude.
6. Minimization of need for food.
7. Controlled speech, body and mind.
8. Dwelling ever in meditation.
9. Resorting well to detachment.
10. Abandoning of ego, force and show and elimination of desire, anger and greed.
11. Decimation of “Mine” and “My” ness.
12. Being in peaceful state.

It is important to recognize that (1) and (2) above belong to purification of intellect, (3) and (4) are related to purification of mind, (5) and (6) belongs to purification of body and organs.

Further (7), (8), (9), (10), (11), (12) are related to purification of Body, mind and intellect level and attaining the pure conscious egoless Atmic stats

XI. భోజపత్రి గీతా వివిధ పాఠాంతరాలు మరియు ప్రతులలోని అదనపు శ్లోకాలు

మనము ఇంతవరకు శ్రీ ఆదిశంకరులవారి ప్రామాణిక శ్రీమద్భగవద్గీతా (భ.గీ.)నూ; కాశ్మీర పఠానుసారిణి తాళపత్ర ప్రతి గీతా (1180/1594 క్రీ.శ.)కి ఆధారితమైన గోండాల్ గీతా-1 (గో.గీ.-1) (ఆచార్య శ్రీ చరణతీర్థ మహారాజ్ వారి 1937 సంవత్సరంలోని ప్రచురణనూ; అదే కాశ్మీర గీతా పాఠము ఆధారముగా అభినవగుప్తుని గీతా వ్యాఖ్యానము (గీతార్థ సంగ్రహ - బోంస్ మజ్రూనిక్ గారి 1921-1933)నూ; ఎస్.కె. బెల్వాల్‌కర్ గారు 1941లో ప్రచురించిన **'ఆనందవర్ధినీ గీతా'**నూ; 1609 క్రీ.శ. (సంవత్ 1665)కు చెందిన వాస్తవ భోజపత్రాలనూ; మరియు భోజపత్రిలకు అత్యంత సమీపముగా ఉన్న సంపూర్ణ భోజపత్రి గీతా (సం.భో.ప.గీ.)నూ; తదితర పాఠాంతరాల ప్రతులను పరిశీలించి యున్నాము.

ఆచార్య చరణతీర్థ జీ మహారాజ్ వారు 1939లో ప్రచురించిన 'గోండాల్ గీతా-2' మరియు 1996లో ఆచార్యశ్రీ ఘనశ్యాం జీ మహారాజ్ వారు ప్రచురించిన 'గోండాల్ గీతా-3' (అర్థ తాత్పర్య వ్యాఖ్యాన సహితము) పాఠములను పరిశీలించియున్నాము.

పైన పేర్కొన్న పాఠాలన్నింటిలో కూడా 700కు మించిన శ్లోకాలు ఉన్నవి. ఐతే వీటన్నిటిలోనూ, శ్లోకాల సంఖ్యలలోనూ, మూల పాఠాలలోనూ, క్రమసంఖ్యలలోనూ పెక్కు వ్యత్యాసాలు ఉన్నవి. **పట్టికలు 6,6ఎ** మరియు **6బి** లలోనూ, 55 అదనపు శ్లోకాల వివరాలు కూర్చబడినవి. అలాగే ఈ పట్టికలలో ఉపనిషత్తులు మరియు ఇతర మూలాల నుండి సంగ్రహించిన ఆయా శ్లోకాల వివరాలు సూచింపబడినవి. ఈ శ్లోకాల్లోని విషయ వస్తువులను ఆస్వాదింపగలరు. **పట్టిక 17**లో శ్రీమద్భగవద్గీతా యొక్క వివిధ పాఠాలకు చెందిన అధ్యాయాలలోని అదనపు శ్లోకాల వివరాలు ఇవ్వబడినవి. అలాగే ప్రతి అధ్యాయంలోని మొత్తం శ్లోకాల సంఖ్యలు తెలుపబడినవి.

X-అధ్యాయంలోని వాస్తవ భోజపత్రులు మరియు సంపూర్ణ భోజపత్రి గీత వ్యాఖ్యానములలో ప్రతి పుటలోని విషయ వస్తువు వివరింపబడినది. ఈ అధ్యాయానికి చెందిన **పట్టికలు 6, 6ఎ, 6బి** మరియు **17** మరియు ఈ అధ్యాయంలోని వ్యాఖ్యలను ఒక దానితో ఒకటి సమప్రాధాన్యముతో ఒకే క్రమములో పాఠకులు పరిశీలింపగలరు. **పట్టిక 6**లోని కొన్ని అదనపు శ్లోకాలను వాటి ఉపనిషత్తుల మూలములు అవరోహణ క్రమములో చూపబడిని.

పట్టిక 6 : అదనపు శ్లోకాలు మరియు వాటి ఉపనిషత్ మూలాలు

క్ర.సం.	ఉపనిషత్/మూలము	శ్లోకాల సంఖ్య	శ్లోకాల వివరాలు
1.	**కైవల్యోపనిషత్**	**8**	**VI-29, VI-30, VI-31, VI-32; IX-30, IX-31; XV-18; V-19.**
2.	**కేనోపనిషత్**	**7**	**II-74, II-75; I-4, I-5, I-6, I-7, I-8.**
3.	**కఠోపనిషత్**	**7**	**II-78, II-79; III-46, III-47, III-49; VIII-18, VIII-19.**
4.	**ముండకోపనిషత్**	**6**	**II-80; VIII-9, VIII-23, VIII-24; XV-5, XV-6.**
5.	**ఈశావాస్యోపనిషత్**	**1**	**VI-34 .**
6.	**భృగువల్లి-తైత్తరీయోపనిషత్/పశుపతిబ్రహ్మోపనిషత్**	**1**	**భృగువల్లి-తైత్తరీయోపనిషత్/పశుపతిబ్రహ్మోపనిషత్-2**
7.	**అవధూత ఉపనిషత్**	**1**	**అవధూత ఉపనిషత్-1**
	మొత్తం ఉపనిషత్‌లు	**31**	
8.	**మాండూక్యకారిక**	**1**	II-19
	మొత్తం ఉపనిషత్‌లు	**32**	

ఈ విధముగా మొత్తం 55 అదనపు శ్లోకాల నుండి 32 అదనపు శ్లోకాలు పై ఉపనిషత్తుల మూలముల నుండి గ్రహింపబడినవి. భోజపత్రి మరియు అదనపు శ్లోకాల యొక్క అతిముఖ్యమైన పరిశీలనాంశాలు ఈ విధముగా ఉన్నవి.

1. ప్రతి భోజపత్రి పుటలో ఆరంభ సూచకంగా వాయువ్యమూలకు **'భి** అనియు, సమాప్తిగా ఆగ్నేయమూలకు **'గీ'** అని వ్రాసియున్నది. అనగా ప్రతి భోజపత్రి పుట భగవద్గీతకు చెందినదని సూచన.

2. ఈ వ్రాత ప్రతి మొదటి పుటలో ***॥ఓం నమః॥ ॥శ్రీ గణేశాయ నమః॥ ॥శ్రీ శారదాయై నమః॥ ॥శ్రీ బ్రహ్మ విష్ణు మహేశ్వరాయై నమః॥ ॥అథ శ్రీమత్ భగవద్గీతా ప్రారంభః॥*** అని వ్రాసియున్నది.

3. ఈ భోజపత్రి వ్రాతప్రతి సమాప్తిలో **॥ఇతి శ్రీ భగవద్గీతా సమాప్తాః॥ ॥ఇతి శ్రీ భగవద్గీతా సమాప్తాః॥ విక్రవ సంవత్ 1665 మాఘ శుద్ 1. ప్రతిపత్తిమోర్లి మందవాసరే॥ ॥శ్రీరస్తు॥** అని వ్రాసియున్నది.

4. ప్రతి అధ్యాయానిక ప్రారంభంలో **॥ఓం నమః॥ అథ ప్రథమో ఽధ్యాయః॥** ఈ విధముగా ప్రతి అధ్యాయానికి క్రమముగా అధ్యాయ సంఖ్య తెలుపబడినది.

5. ప్రతి అధ్యాయపు సమాప్తిలో **॥ఇతి శ్రీ భగవద్గీతాయాం॥౦॥** అని అధ్యాయపు క్రమసంఖ్య తెలుపబడినది.

6. ఈ భోజపత్రిలో మొత్తము 755 శ్లోకాలు ఉన్నవి. వీటిలో XII అధ్యాయంలో అత్యల్పంగా 20 శ్లోకాలు మరియు XVIII అధ్యాయంలో అత్యధికంగా 82 శ్లోకాలు ఉన్నవి.

7. ప్రతి పుటకు సరాసరి (18.9) శ్లోకాలు, అలాగే సరాసరి (14.2) పంక్తులు ఉన్నవి.

8. కొన్ని కొత్త శ్లోకాలు మరియు వాటి పాఠభేదాలు స్థూలాక్షరాలతో సూచింపబడినవి.

9. కొత్త శ్లోకాలు XV అధ్యాయంలోని సమగ్ర దర్శనంలో సమర్పింపబడినది. (పేజీ 552)

10. గీత యొక్క అన్ని పాఠాలలోని క్రొత్త శ్లోకాలు అధ్యాయాల ప్రకారం **పట్టిక-17**లో (పేజీ 570)లో ఇవ్వబడినవి.

11. భోజపత్రి గీతలో అత్యధికంగా 12 క్రొత్త అదనపు శ్లోకాలు, VIII అధ్యాయములో ఉన్నవి. అధ్యాయాలు XII, XIV, XVI మరియు XVIIIలలో అదనపు శ్లోకాలేవీ లేవు.

12. **అధ్యాయం-I** లో తప్ప మిగిలిన అన్ని అధ్యాయాలలోని శ్లోకాలు మూల భగవద్గీతాకు అధికంగా గానీ, లేక సమానంగా గానీ ఉన్నవి. అధ్యాయం-I లో ఒక శ్లోకం తగ్గిపోయి, 47కు బదులుగా 46కు తగ్గినవి. **దీనికి కారణం - రెండేసి పాదాలు గల మూడు శ్లోకాలు, మూడేసి పాదాలు గల రెండు శ్లోకాలుగా మారినవి.** (I-26 మరియు I-36) అనగా I-26 శ్లోకానికి I-27 శ్లోకపు మొదటి పాదము, అట్లే I-36 శ్లోకానికి I-37 శ్లోకపు మొదటి పాదము చేరి, 3 పాదాల శ్లోకాలుగా మారినవి.

13. భోజపత్రి గీత అధ్యాయం-IIలో వెరసి 81 శ్లోకాలు (భగవద్గీతలోని 72 శ్లోకాలకు ప్రతిగా) ఉన్నవి. ఐతే వీనిలో **"త్వం మానుష్యేణోపహతాంతరాత్మా"** (సమగ్ర భగవద్గీతా-745 గీతలో) మరియు **"అశోచ్యానన్వశోచత్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే"** అను రెండు శ్లోకాల క్రమసంఖ్య 11గా చూపినందుల మొత్తం శ్లోకాల క్రమసంఖ్యలు 80కు చేరినవి. (భ.గీ.II-11).

14. VIII-అధ్యాయంలోని యోగోనోర్జునతో అంతమయ్యే 33 శ్లోకానికి లేఖకుడు క్రమసంఖ్యను గుర్తింపలేదు. ఆ కారణంగా అధ్యాయంలోని 40 శ్లోకాల క్రమసంఖ్యలు 39కు తగ్గిపోయినవి.

15. IX-అధ్యాయంలోని 23వ శ్లోకానికి క్రమసంఖ్య గుర్తింపలేదు. ఐతే దాని తరువాతి శ్లోకానికి క్రమసంఖ్యను 24గా చూపి, లేఖకుడు తన పొరపాటును సరిదిద్దుకొన్నాడు.

16. ఇదే విధముగా 19వ పుటలోని VIII-23 **"ప్రణవో ధనుః శరీరోహ్యాత్మా, బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే"** అను శ్లోకానికి క్రమసంఖ్య ఇవ్వబడలేదు. ఐనప్పటికీ తదుపరి శ్లోకమైన **"ధనుర్గృహీత్వైపనిషదం మహాస్త్రం"** అనుదానికి క్రమసంఖ్య **24గా** చూపబడినది. అందువలన శ్లోకాల సంఖ్యలో మార్పు రాలేదు.

17. ఆచార్య శ్రీ చరణతీర్థజీ మహరాజ్ గారు 1938లో సహజ భోజపత్రాలను కనుగొన్న తరువాత ఆ పత్రాల ఆధారంగా భగవద్గీత పైన రెండు పాఠాలు ప్రచురింపబడినవి.

    1) వీటిలో మొదటి పాఠం **"భువనేశ్వరీ పీఠాధికారియైన ఆచార్యశ్రీ చరణతీర్థ జీ మహరాజ్ గారు ప్రచురించిన**

745 శ్లోకాలు గల "శ్రీ భగవద్గీత-భోజపత్రి" (గోండాల్ గీత-2) ఈ గోండాల్ గీత-2 యొక్క ఏడవ ముద్రణ 1967లో జరిగినది. దీని ప్రతి "మిచిగాన్ రాష్ట్ర విశ్వవిద్యాలయం" వారి గ్రంథాగారంలోనూ లభించుచున్నది. ఈ ప్రతిలో వెరసి 756 శ్లోకాలు (56 అదనపు శ్లోకాలతో) ఉన్నవి.

2) రెండవ ప్రచురణ **"శ్రీమద్భగవద్గీత-745"** శ్లోకాల భోజపత్రి గీత (గోండాల్ గీ-3). దీనిని భువనేశ్వరీ పీఠం అధికారి ఆచార్యశ్రీ ఘనశ్యాం జీ మహరాజ్ గారు 1990లో ప్రచురించినారు. దీనిలోనూ వాస్తవానికి 756 శ్లోకాలు (56 అదనపు శ్లోకాలతో) ఉన్నవి.

ఐతే, ఈ రెండు ప్రచురణలు కూడా **"భోజపత్రి గీత"**ను అనుసరించి యున్నప్పటికీ, ఈ రెండింటిలో కొన్ని వ్యత్యాసాలు భిన్న పాఠాలు ఉన్నవి. వీటిలోని కొన్ని ప్రధానమైన వ్యత్యాసాలు (పాఠ భేదాలు) ఈక్రింది విధముగా ఉన్నవి.

(1) మొత్తం శ్లోకాల సంఖ్యలలోనూ మరియు ధృతరాష్ట్ర, సంజయ, అర్జున, శ్రీకృష్ణుల పేరున గల సంఖ్యలలో స్వల్ప వ్యత్యాసాలు ఉన్నవి. **(పట్టిక 8లో వీటి వివరాలు) (పేజీ 440)**

(2) శ్రీ ఆదిశంకరుల వారు ప్రమాణీకరించిన 700 శ్లోకాల శ్రీ భగవద్గీతలోని **అ.V-19 శ్లోకం** ఈవిధంగా ఉన్నది.

V-19 **ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః ।**
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః ॥

తాము గెలుచుదురు చక్రంబు యిహోన
సమమున స్థిరమైన మనము వారు
సమము నది బ్రహ్మంబు నిర్మలంబు
సమమున స్థిరమైన బ్రహ్మ సమము

(3) సంపూర్ణ భోజపత్రిలోని అధ్యాయం XI-1 లోని మొదటి శ్లోకం ఇలా ఉన్నది.

XI-1 **శ్రుత్వా శ్రీకృష్ణ వచనం రాజన్ పార్థో ఽబ్రవీ త్తదా ।**
మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మ సంజ్ఞితమ్ ॥

శ్రీకృష్ణుని వచనముల వినిన యతడు
రాజ ! పార్థుండు ఇట్లనియెనపుడు
పరమాత్మ నన్ను కరుణించి దెలిపి యున్న
యీ రహస్యంబు ఆధ్యాత్మికంబని పేరు యున్న

ఇది భోజపత్రి/సంపూర్ణ భోజపత్రి గీతాలోని అదనపు శ్లోకము కాదు. ఇది **సం.భో.ప. గీతా XIవ అధ్యాయంలోని మొదటి శ్లోకానికి** చేర్చబడి, దానిని మూడు పాదాల శ్లోకముగా చెప్పబడినది. ఐతే గోండాల్ గీతా-2 లోని, **అ.XI-1వ శ్లోకానికి** మొదటి పాదముగా కనుబడుచున్నది. ఐతే గోండాల్ గీతా-3లో చేరి **మూడు పాదముల శ్లోకము**గా ఏర్పడినది.

(4) ఇటువంటి మొదటి పాదమే గోండాల్ గీత-2 లోని **"శ్రుత్వా పార్థ వచః ప్రాహ భగవాన్ భక్తవత్సలా" అ.XI-5 శ్లోకానికి మొదటిపాదము**గా ఉన్నది. కాని ఇది గోండాల్ గీతా-3లో ఏకపాద శ్లోకముగానే ఉన్నది. ఈ పాదము గోండాల్ గీతా-1లో కానీ, భో.ప/సం.భో.గీతాలో కాని కనబడుటలేదు. కావున ఇది గోండాల్ గీతా-3లో అదనపు శ్లోకము అయినది.

(5) గోండాల్ గీతా-2 మరియు గోండాల్ గీతా-3 పాఠాలలోని XIII-అధ్యాయంలోని ఒక కొత్త శ్లోకం 23గా ఇలా ఉన్నది.

XIII-23 **ప్రశాసితారం సర్వేషాంణీయాం సమణోరపి ।**
రుక్మాభం స్వప్నమధీగమ్యం జానీయాత్పురుషం పరమ్ ॥

అందరిలోని అతర్యామియైనవాడెవడో ?
అత్యంత సూక్ష్మబుద్ధిగలవాడెవ్వడో ?
జ్ఞానులకు గమ్యమైనవాడెవ్వడో ?
ఆ పరమపురుషుని ఎరుగవలెను

ఈ శ్లోకము శ్రీమద్భగవద్గీతా యొక్క కొన్ని పాఠములలో చేర్చబడియున్నది. ఐతే భోజపత్రి పాఠములో

ఈ శ్లోకము మనుస్మృతిలో 12-122గా చేరియుండలేదు.

(6) శ్రీమద్భగవద్గీతా అ. III లోని 35వ శ్లోకము స్వధర్మమును గూర్చి ఇలా ఉన్నది.

III-35 శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ॥

స్వధర్మమే శ్రేయమది విగుణమైయున్న
పరిపాటించి యున్న పర ధర్మమ్ముకన్న
స్వధర్మమున నిధనమ్ము శ్రేయమ్ము
పర ధర్మము చాల భయ కారకమ్ము

ఇటువంటి శ్లోకమే రెండవ పాదము భిన్న పాఠముతో అ. XVIII-47వ శ్లోకముగా చెప్పబడినది (భ.గీ. XVIII-47)

XVIII-47 శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్ ।
స్వభావనియతం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్ ॥

విను శ్రేయంబు స్వధర్మము విగుణమై యున్న
అనుష్ఠించి యున్న పర ధర్మమున కన్న
దా నియతమైన కర్మముల నేడు చేయుచున్న
ఎన్నటికిని కిల్బిషము దాను పొందడన్న

శ్రీమద్భగవద్గీతాలోని XVIII-48 శ్లోకము ఈ విధముగా ఉన్నది.

XVIII-48 సహజం కర్మ కౌన్తేయ ! సదోషమపి న త్యజేత్ ।
సర్వారమ్భా హి దోషేణ ధూమే నాగ్ని రివావృతాః ॥

దన సహజమైన కర్మము దోషమైన
దాని వదల వలదు కౌంతేయ జూడ
అన్ని కర్మలు కప్ప బడు దోషంబు చేత
అగ్ని యెట్లు కప్పబడు ధూమంబు జేత

పై శ్లోకములు భోజపత్రి/సంపూ. భోజపత్రి గీతాలలోనూ భిన్న పాఠములతో ఈక్రింది విధముగా ఉన్నది.

III-35 శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మో నిధనం శ్రేయః పరధర్మోదయా దపి ॥

స్వధర్మమే శ్రేయమది విగుణమైయున్న
పరిపాటించి యున్న పర ధర్మమ్ముకన్న
స్వధర్మమున నిధనమ్ము శ్రేయమ్ము
పర ధర్మమున పెంపుయైన కూడ

XVIII-48 స్వభావనియతం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్ ।
సహజం కర్మ కౌన్తేయ ! సదోష మపి న త్యజేత్ ॥

స్వభావ నియతమైన కర్మముల నేడు చేయుచున్న
ఎన్నిటికిని కిల్బిషము దాను పొందడన్న
దన సహజమైన కర్మము దోషమైన
దాని వదల వలదు కౌంతేయ ! జూడ

శ్రేయాన్ శబ్ద పునరుక్తి మరియు రెండవ పాదములోని పాఠభేదము ఒక విధముగా చికాకుగా ఉన్నవి. ఇది పాత లేఖకుని రాతలలో ఏదైనా స్ఖలితాలు దొరలియుండవచ్చును. భోజపత్రాలపైన పుర్వా లేఖకుడు వ్రాస్తున్నప్పుడు ఈ దిగువ చూపిన పాఠభేదాలు దొరలినవి.

1) భోజపత్రిలోని XVIII-47 శ్లోకములోని **"శ్రేయాన్"** రెండవ పాఠములోని **"స్వధర్మే....దయాదపి"**తో కలుపబడినది.
2) భోజపత్రిలోని XVIII-48 శ్లోకములోని **"స్వభావనిత్యం"** రెండవ పాఠములోని **"సహజం"**తో కలుపబడినది.
3) భోజపత్రిలోని XVIII-49 శ్లోకములోని **"సర్వారంభాహిదోషేణ'** అను పాదము **"అసక్తబుద్ధిః"** మరియు **"నైష్కర్మసిద్ధిం"** అను రెండు పాదాలతో కలిపి మూడు పాదాల శ్లోకముగా ఏర్పడినది.
4) తరువాతిదైన XVIII-50 శ్లోకము **"సిద్ధింప్రాప్తో"** మరియు **సమాసేనైవ** అను రెండు పాదాలతో కలిపియున్నది.
5) **"బుద్ధ్యా విశుద్ధయా"**తో మొదలై **'వ్యుదస్య చ'**తో ముగిసి XVIII-51 వ శ్లోకముగా ఏర్పడినది.

6) వివక్తసేవీ అను శ్లోకానికి క్రమసంఖ్య XVIII-52 ఇవ్వబడినది.
7) తదుపరి శ్లోకాలైన **"అహంకారం బలదర్పం"** శ్లోకానికి మరియు **"విముచ్య నిర్మమఃశ్శాంతో"** లకు క్రమసంఖ్య రాయలేదు.
8) తరువాతి శ్లోకమైన **'బ్రహ్మభూతః ప్రసన్నాత్మ'** శ్లోకానికి క్రమసంఖ్య XVIII-55 ఇవ్వబడినది.
9) కావున **"అహంకారబలదర్పం"** విముచ్య నిర్మమః శ్లోకాల క్రమసంఖ్యలు XVIII-53 మరియు XVIII-54 అయి ఉండవచ్చును.
10) గోండాల్ గీతా-2 లో వీటి క్రమసంఖ్యలు వేరుగా ఉన్నవి.
    i) శ్రేయాన్ స్వధర్మ....**దయాదపి** XVIII-47 గానూ
    ii) **స్వభావ నియతం**..... ఏకపాదశ్లోకిగా XVIII-48 గానూ
    iii) సహజంకర్మ....**వావృతాః** XVIII-49 గాను ఉన్నవి.

తరువాతి శ్లోకాలన్నీ వరకు రెండు పాఠాల శ్లోకాలే. ఈ **55వ శ్లోకము** గోండాల్ గీతా-2 తోనూ మరియు సంపూర్ణ భోజపత్రులలోని శ్లోకాలతో సరిపోలియున్నది. అలాగే సం.భో.ప.గీతా లోని శ్లోకాల క్రమసంఖ్యలు గోం.గీత-2తో సరిపోలినవి.

పాఠకులు ఎవరైనా వాస్తవ భోజపత్రిలను పరిశీలింపటానికి ప్రయత్నించునప్పుడు వారికి ఎదురుకాగల సందేహాలను మరియు సందిగ్ధములకును నివారించటానికై పై వివరణలు ఇవ్వబడినవి.

వాస్తవానికి **"స్వధర్మే నిధనం శ్రేయః"** అనే అదనపు పాదము తదుపరి శ్లోకానితో చేరి క్రమసంఖ్య మారుట వలన ఈ సందేహము ఏర్పడినది.

మన పూర్వ లేఖకుడు **XVIII అధ్యాయంలో 52-55 మధ్యన గల శ్లోకాలకు క్రమసంఖ్యలు (53-54) ఇవ్వకుండా వదలిపెట్టినాడు.** ఇంతటితో భోజపత్రి గీతా యొక్క వివిధ ప్రతులలోని అదనపు శ్లోకాలలోని పాఠభేదాలను గురించిన విషయాలకు ముగింపు పలుకుదాము.

సంపూర్ణ భోజపత్రిగీతలో లభించిన 55 అదనపు శ్లోకాలతో, శ్రీ వేదవ్యాస మహర్షి, శ్రీ శంకర భగవత్పాదులు, శ్రీ అభినవగుప్తుడు, నీలకంఠచతుర్ధరుడు, స్థంభతీర్థ గణపతివ్యాసుడు, భోజపత్రాల లేఖకుడు, ఆచార్యశ్రీ చరణతీర్థ జీ మహరాజ్ గారు, ఆచార్యశ్రీ ఘనశ్యాంజీ మహరాజ్ గారు మొదలగువారి కాలాల నుండి నేటి ప్రస్తుత రచయిత వరకు లభించిన అదనపు శ్లోకముల గూర్చి తెలుసుకొన్నాము.

ఇప్పుడు మనము మూలభోజపత్రి గీతాకు అనుసరణములైన గోండాల్ గీతా-2 (1939) మరియు గోండాల్ గీతా-3 (1990) ప్రతులలోని శ్లోకాల పాఠాంతరాలు మరియు క్రమసంఖ్యలలోని వ్యత్యాసాలను పరిశీలించుదాము.

పట్టిక-5 (పేజీ 390 లోని) లో మూలభోజపత్రి గీతా ప్రకారము ప్రతి అధ్యాయంలోని శ్లోకాల వివరాలు మరియు ప్రతి అధ్యాయంలో పాత్రల పేరున ఉన్న శ్లోకాల సంఖ్యలు వివరింపబడినవి. పట్టిక 6ఎ (పేజి...)లో గోండాల్ గీతా-2లోని అధ్యాయాలు, శ్లోకాల వివరాలు ఇవ్వబడినవి. అలాగే పట్టిక 6బి (పేజి 434)లో గోండాల్ గీతా-3లోని అధ్యాయాలు మరియు వాటిలోని శ్లోకాల వివరాలు ఇవ్వబడినవి.

గోండాల్ గీత-2లో ధృతరాష్ట్ర, సంజయ మరియు అర్జునుని పేరున ఉన్న శ్లోకాలు క్రమముగా 1,68 మరియు 66లు మూల భోజపత్రి గీతకు సమానముగానే ఉన్నవి. ఐతే శ్రీకృష్ణుని పేరున ఉన్న శ్లోకాలు గోం.గీ-2లో 621 ఉండగా మూలభోజపత్రి గీత పాఠంలో 620 మాత్రము ఉన్నవి అనగా భో.ప.గీ-2లో ఒక శ్లోక అదనముగా ఉన్నది. ఎందుకనగా గోండాల్ గీత-2 V-10 శ్లోకము 'ఇహైవతైర్జితః' అదనపు శ్లోకముగా పొరపాటున V-అధ్యాయంలో శ్రీకృష్ణుని పేరున చేర్చబడినది. నిజానికి ఈ శ్లోక భగవద్గీతలోని V-19లో ఉన్నది. ఇదే విధమగా ఈ శ్లోకము అభినవగుప్తుని కాశ్మీరి గీతలో కూడా V-19గా చెప్పబడినది.

గోండాల్ గీతాను కూర్చే సమయంలో భగవద్గీత, భోజపత్రి గీతా మరియు అభినవగుప్తుని కాశ్మీరి గీతాలోని ఈ శ్లోకము గూడా చేర్చుట చేత ఇది రెండు చోట్ల అనగా అ.V మరియు VIలలో పునరుక్తమైనది. ఐతే ఈ పొరపాటు గోం.గీ.-3లో సరిచేయబడినది.

భోజపత్రి గీతలోని 755 శ్లోకాలకు బదులుగా గోం.గీ-3లో 756 శ్లోకాలు ఉన్నవి. ఈ రెండు పాఠాలలో ధృతరాష్ట్రుని మరియు శ్రీకృష్ణుని పేరున ఉన్న శ్లోకాలు క్రమంగా 1 మరియు 620 సమంగానే ఉన్నవి. ఐతే గోం.గీ.3లోని అర్జునుని పేరున ఉన్న శ్లోకాలలో రెండు అధికంగా ఉండి, సంజయుని పేరున ఉన్న శ్లోకాలలో ఒకటి లోపించినది.

మూల భోజపత్రి గీతా (భో.ప మరియు సం.భో.ప) అ.XVIIIలో సంజయుని పేరున 7 శ్లోకాలు ఉండగా గోం.గీ.3లోని XVIIIలో అవి 6 మాత్రమే ఉన్నవి. ఎందుకనగా భోజపత్రి గీతా పాఠంలోని XVIII-75వ శ్లోకం "నష్టోమోహః స్మృతిర్లబ్ధా" అనే శ్లోకం గోం.గీ.2లోని XVIII-74వ శ్లోకం సంజయునికి బదులుగా అర్జునుని పేరున చెప్పబడినది. భగవద్గీత (700 శ్లోకాల)లోని XVIII-73వ శ్లోకం కూడా అర్జునున పేరున చెప్పబడినది.

గోండాల్ గీత-2లోని XIII-23లోని మరియు గోండాల్ గీతా-3లో XIII-24లోని **"ప్రశాసితారం"** అనే శ్లోకం విశేషంగా ఉన్నది. ఇది మనుస్మృతిలోని 12-122 నుండి స్వీకరింపబడినది. ఇది మూల భోజపత్రి గీతా పాఠంలో కనిపించదు. ఐతే ఈ శ్లోకం ఇతర పురాతన వ్రాతప్రతుల ద్వారా గోం.గీ.2 లోనూ మరియు గోం.గీత-3 లోనూ చేరియుండ వచ్చును. స్పష్టంగా ఇది నూతన చేరికయే.

గోం.గీ.-2లో అర్జునుని పేరున రెండు శ్లోకాలు అధికముగా ఉండి సంజయుని పేరున ఉన్న శ్లోకాలలో ఒకటి తగ్గినందు వలన ఈ కారణంగా గోం.గీ.-2లో మూల భోజపత్రిలని 755 శ్లోకాలకు బదులుగా 756 శ్లోకాలు వచ్చినవి.

చివరగా ఇప్పుడు, భోజపత్రి గీతా, 755 శ్లోకాల సంపూర్ణ భోజపత్రి గీతా (మహా భారతంలోని మాన శ్లోకాలలో చెప్పిన 745 శ్లోకాలకు భిన్నంగా ఉన్న) పాఠాలు గురూజీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి గారు శోధించి సాధించిన విధంగా మనముందు ఉన్నవి.

పట్టిక 5 (పేజీ 390)లో చూపిన విధంగా, భోజపత్రి గీతాలో ధృతరాష్ట్రుని పేరున 1 శ్లోకం, సంజయుని పేరున 68, అర్జునుని పేరున 66 మరియు శ్రీకృష్ణుని పేరున 620 శ్లోకాలు - వెరసి 755 శ్లోకాలు ఉన్నట్టు గమనింపవచ్చును. ఐతే మహాభారతంలోని మాన శ్లోకాల ప్రకారం ధృతరాష్ట్రుని పేరుతో 1, సంజయుని పేరుతో 67, అర్జునుని పేరుతో 57 మరియు శ్రీకృష్ణుని పేరుతో 620 శ్లోకాలు ఉన్నట్టు తెలుస్తుంది.

అనగా సంజయుని పేరున ఒక అదనపు శ్లోకం, అర్జునుని పేరున 9 అదనపు శ్లోకాలు ఉన్నవి. మనకు తెలియవచ్చిన 55 శ్లోకాలు అన్నీ అత్యంత విలువైనవే ! కాబట్టి సంజయుని పేరనున్న శ్లోకాలలో ఒకదానిని మరియు అర్జునుని పేరనున్న శ్లోకాలలో 9 శ్లోకాలకు సమానమగును.

పరిశోధనాక్రమము

ఈ పరిశోధన ప్రక్రియ సాంతము పురాతన వ్రాత ప్రతి గ్రంథాల శోధనము, అపేక్ష, అవలోకనం, ఉల్లేఖనం, ఛేదనం విశ్లేషణం, ఖండాన్వయం, అవగాహనం మరియ విషయ వస్తువుల అర్థాలు, భావాలు, ఉద్దేశాలు మొదలగు విషయాలపైన తగినంత అభినివేషం అనుభవం ఈ రచయితకు లభించింది.

ఈ సందర్భంగా ఈ రచయిత వేదవ్యాస మహర్షులకు, భోజపత్రాల ప్రవాస మహానుభావుడు, గుజరాత్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం వారికి, శ్రీ భువనేశ్వరీ పీఠాధికారులకు అహ్మదాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ వారికి ఎంతో కృతజ్ఞుడు.

పట్టిక 6ఎ : గోండాల్ గీతా-2 (గో.గీ.2)
భోజపత్రి గీతా - 1939

వ.సం.	అధ్యాయము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము
I	ప్రథమోఽధ్యాయము	1	45	–	–	46
II	ద్వితీయోఽధ్యాయము	–	3	6	72	81
III	తృతీయోఽధ్యాయము	–	–	4	47	51
IV	చతుర్థోఽధ్యాయము	–	–	1	42	43
V	పంచమోఽధ్యాయము	–	–	1	29	30
VI	షష్ఠోఽధ్యాయము	–	–	6	47	53
VII	సప్తమోఽధ్యాయము	–	–	–	31	31
VIII	అష్టమోఽధ్యాయము	–	–	2	38	40
IX	నవమోఽధ్యాయము	–	–	–	37	37
X	ధశమోఽధ్యాయము	–	–	7	35	42
XI	ఏకాదశోఽధ్యాయము	–	13	35	15	63
XII	ద్వాదశోఽధ్యాయము	–	–	1	19	20
XIII	త్రిదశోఽధ్యాయము	–	–	–	36	36
XIV	చతుర్ధశోఽధ్యాయము	–	–	1	26	27
XV	పంచదశోఽధ్యాయము	–	–	–	24	24
XVI	షోడశోఽధ్యాయము	–	–	–	24	24
XVII	సప్తదశోఽధ్యాయము	–	1	1	27	28
XVIII	అష్టాదశోఽధ్యాయము	–	7	1	72	80
మొత్తం	**18 అధ్యాయములు**	**1**	**68**	**66**	**621**	**756**
1.	భోజపత్రులు	1	68	66	620	755
2.	భోజపత్రి భేదాలు	0	0	0	+1	+1
3.	మహాభారత మాన శ్లోకములు	1	67	57	620	745
4.	తేడాలు	0	1	+9	1	11

పట్టిక 6బి : గోండాల్ గీతా 3 (గో.గీ.2)
భోజపత్రి గీతా - 1990

వ.సం.	అధ్యాయము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము
I	ప్రథమోఽధ్యాయము	1	45	–	–	46
II	ద్వితీయోఽధ్యాయము	–	3	6	72	81
III	తృతీయోఽధ్యాయము	–	–	4	47	51
IV	చతుర్థోఽధ్యాయము	–	–	1	42	43
V	పంచమోఽధ్యాయము	–	–	1	29	30
VI	షష్ఠోఽధ్యాయము	–	–	6	46	52
VII	సప్తమోఽధ్యాయము	–	–	–	31	31
VIII	అష్టమోఽధ్యాయము	–	–	2	38	40
IX	నవమోఽధ్యాయము	–	–	–	37	37
X	ధశమోఽధ్యాయము	–	–	7	35	42
XI	ఏకాదశోఽధ్యాయము	–	13	35	15	63
XII	ద్వాదశోఽధ్యాయము	–	–	1	19	20
XIII	త్రిదశోఽధ్యాయము	–	–	1	36	37
XIV	చతుర్ధశోఽధ్యాయము	–	–	1	26	27
XV	పంచదశోఽధ్యాయము	–	–	–	24	24
XVI	షోడశోఽధ్యాయము	–	–	–	24	24
XVII	సప్తదశోఽధ్యాయము	–	–	1	27	28
XVIII	అష్టాదశోఽధ్యాయము	–	6	2	72	80
మొత్తం	**18 అధ్యాయములు**	**1**	**67**	**68**	**620**	**756**
1.	భోజపత్రులు	1	68	66	620	755
2.	భోజపత్రి భేదాలు	0	−1	+2	0	+1

XII. 745 శ్లోకాలు కలిగిన ఇతర శ్రీమద్భగవద్గీతా పాఠములు / ప్రచురణలు

భోజపత్రి గీతా యొక్క మొట్టమొదటి ముద్రిత ప్రతులు 1939లోని గోం.గీ.-2 మరియు 1990లోని గోం.గీ.-3. ఈ రెండు ముద్రిత పాఠాలు ఆచార్య శ్రీ చరణతీర్థ జీ మహరాజ్ గారిచేత కూర్చబడి, సౌరాష్ట్రలోని శ్రీ భువనేశ్వరీ పీఠం గోండాల్ వారి చేత ప్రచురింపబడినవి. తరువాత కాలంలో ఇవి ఆచార్య శ్రీ ఘనశ్యాం జీ మహారాజ్ గారి చేత పరిష్కరింపబడి పునర్ముద్రితములైనవి. ఈ గీతా పాఠ వివరాలను మనము గత అధ్యాయాలలో పరిశీలించి యున్నాము.

శ్రీ భువనేశ్వరీ పీఠం వారు మరియు శ్రీ చరణతీర్థ మహరాజ్ గారు ఈ గీతా పాఠమును శోధించి పరిశోధించి ముద్రించి ప్రచురించడం ద్వారా శ్రీమద్భగవద్గీతకూ మరియు భారతీయ అధ్యాత్మిక జీవనానికి ఎంతో మహోపకారం చేసినారు. ఆచార్య శ్రీ ఘనశ్యాం జీ మహరాజ్ గారు కూడా ఈ మహత్కార్యానికి తమ సేవలనూ యోగదానాన్ని అందించినారు. ఈ రచయితకు వీరు అందించిన సహాయ్యసహకారాలు ఎంతో శ్లాఘనీయమైనవి.

745 శ్లోకాల శ్రీమద్భగవద్గీతా పాఠములపైన మరికొన్ని ప్రచురణలు కూడా వెలువడినవి. వాటిని ఇక్కడ సంక్షిప్తంగా పరిశీలించుదాము.

1. "ప్రాచీన శ్రీమద్భగవద్గీతా" (1962 తెలుగులిపి)

తెలుగు లిపిలో ఇంకొక ప్రాచీన గీతా క్రీ.శ. 2000కు ముందు ప్రచురించినది ఉన్నది. ఈ ప్రాచీన శ్రీమద్భగవద్గీతా, శ్రీ భువనేశ్వరీ పీఠం గోండాల్ వారు 1939లో ప్రచురించిన గోండాల్ భోజపత్రి గీతా (గోం.గీ.2)2కు ఆంధ్ర లిపి రూపము.

ఈ తెలుగు లిపి పాఠమును శ్రీ స్వామి అనుభవానంద గ్రంధమాల బాపట్ల/భీమునిపట్నం వారు 1962లో పరిష్కరించి తెలుగులిపిలో కూర్చి, ముద్రించి ప్రచురించినారు.

శ్రీ స్వామీజీ గారు భోజపత్రి గీతా పైన ఆచార్య శ్రీ చరణతీర్థ జీ మహరాజ్ గారు చేసిన పరిశ్రమము మరియు యోగదానమును ఎంతగానో ప్రశంసించినారు. వీరు ఈ పాఠాన్ని తెలుగు లిపిలో ప్రచురించి తెలుగువారికి అధ్యాత్మిక సేవను ప్రసాదించినారు.

ఈ తెలుగు గీతా పాఠములో గోండాల్ గీతా-2లోని శ్లోకాలలో XVIII-47 శ్లోకంలోని **"స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మోదయాదపి"** అను పాదము తప్ప మిగిలిన శ్లోకాలన్నీ యధాతథముగానే ఉన్నవి. ఈ కారణముగా ఈ XVIII అధ్యాయంలో 79 శ్లోకాలు మాత్రమే ఉన్నవి. ఈ కారణంగా ఈ ప్రతిలో 18 అధ్యాయాలలోని శ్లోకాలు గోం.గీ.-2లోని 756 శ్లోకాలకు బదులు 755 శ్లోకాలు మాత్రమే ఉన్నవి. (46+81+51+43+30+53+31+40+37+42+63+20+36+27+24+24+80+79)

2. 'ప్రాచీన భగవద్గీత' (క్రీ.శ. 2000) (తెలుగులిపి)

ఈ ప్రాచీన శ్రీమద్భగవద్గీతా పాఠాన్ని డా॥ ఇ. వేదవ్యాస్ ఐఎఎస్, డి.లిటరేచర్ గారు రచించి భారతీయ సంస్కృత సముద్ధారణ సంస్థ హైదరాబాద్ వారి ద్వారా క్రీ.శ. 2000, 2004 మరియు క్రీ.శ. 2006లో ప్రచురించినారు. డా॥ వేదవ్యాస్ గారు సుప్రసిద్ధ ఎక్కిరాల కుటుంబానికి చెందినవారు. వీరు దీనిని తమ డి.లిట్ కు పరిశోధనలో భాగంగా సిద్ధాంత గ్రంథముగా క్రీ.శ. 2000లో ప్రచురించినారు.

డా॥ వేదవ్యాస్ గారి అగ్రజులు శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్యులు గారు. వీరు ఎందరో విద్యార్థులకు పరిశోదకులకు అధ్యాపకులుగానూ ఉపదేశకులుగానూ ఖ్యాతి వహించినారు. మన ప్రాచీన అధ్యాత్మిక గ్రంథాలు ముఖ్యముగా శ్రీమద్భగవద్గీతా వారి అధ్యయనానికి పరిశోధనలకు అధ్యాపనకు మరియు ధ్యాన ప్రక్రియలకు కర్మ భూమి అయినది.

డా॥ వేదవ్యాస్ గారు తమ నిరంతర శోధన పరిశోధనల కాలంలో గోండాల్ రసాయనశాలకు చెందిన శ్రీ జీవరామ కాళిదాసశాస్త్రి గారు శోధించిన ఒక పురాతన శ్రీమద్భగవద్గీతా యొక్క ఛాయా ప్రతిని చూడగలిగినానని వివరించినారు. ఆ ఛాయా ప్రతి ఆధారంగా డా॥ వేదవ్యాస్ గారు తమ పరిశోధనకు పరిపూర్తిగా **"745 శ్లోకాల ప్రాచీన భగవద్గీతా"**ను

నిర్మించినారు. ఈ తెలుగు గీతా (2016 ముద్రణ) ప్రతిని ఈ రచయిత సంపాదించి అధ్యయనం చేసినారు.

శ్రీ వేదవ్యాస్ గారు ప్రస్తావించిన గోండాల్ గీతా ఛాయాప్రతి శ్రీ భువనేశ్వరీ పీఠం వారు 1939లో ప్రచురించిన గోండాల్ గీతా-2.

ఈ గోండాల్ గీతా-2లో ధృతరాష్ట్రుని పేరున ఒక శ్లోకం సంజయుని పేరున 67 శ్లోకాలు, అర్జునుని పేరున 57 శ్లోకాలు మరియు శ్రీకృష్ణుని పేరున 620 శ్లోకాలు వెరసి 755 శ్లోకాలు ఉన్నవి.

పఠితలు గోండాల్ గీతా-2తో పాటు అధ్యాయం XI లోని భోజపత్రి గీతా వివిధ పాఠాలలోని అదనపు శ్లోకాలను మరియు అధ్యాయాల ప్రకారము అదనపు శ్లోకాలను తెలిపే పట్టిక 17ను పరిశీలింపగలరు. డా॥ వేదవ్యాస్ గారు వీటిలోని శ్లోకాలను పునఃక్రమబద్ధీకరించి 746 శ్లోకాలు గల ప్రాచీన గీతాను ప్రచురించినారు. వీరు తెలుగు వారికి ప్రప్రథమంగా 746 శ్లోకాలు గల శ్రీమద్భగవద్గీతాను సమర్పించినారు. ఈ గీతాకు అనుబంధంగా **"యథార్థ గీతా"** పేరుతో ఒక సంక్షేమ పాఠాన్ని చేర్చినారు. ఇది తెలుగు పఠితలకు ఎంతో ఉపయోగకరమైనది.

డా॥ వేదవ్యాస్ గారు ఈ గ్రంథానికి ఆంగ్లానువాదాన్ని వ్రాసి ప్రచురించినారు.

ఈ ప్రాచీన గీతాలోని 746 శ్లోకాలన్నీ గోండాల్ గీతా-2 పాఠములోనివే. మనము గోండాల్ గీతా-2 వివరాలన్నీ గత పేజీలలో చూచియున్నాము. మూల భోజపత్రి గీతాలో కనిపించని కొన్ని అదనపు శ్లోకాలు మరియు పాఠభేదాలు ఈ ప్రాచీన గీతాలో కనపడుతున్నాయి.

1) గోం.గీ.-2లో **"ఇహైవ తైర్జితః సర్గో"** శ్లోకము రెండు చోట్ల అనగా అ.V-20 ఓలనూ మరియు VI-10 లోనూ పునరుక్తమైనది. దీనికి కారణం ఈ శ్లోకం భోజపత్రి గీతాలో V-20 గానే ఉన్నది. ఐతే అభినవగుప్తుని కాశ్మీరి గీతాలో ఇది V-20కు బదులుగా VI-10గా చేరినది. కావున ఈ శ్లోకం గోండాల్ గీతా-2లో రెండు చోట్ల చూపబడినది. ఇది స్థలితమే ! ఐతే **"ప్రాచీన గీతా"** గోండాల్ గీతా-2 ను అనుసరించి యున్నందున ఇందులోనూ ఈ శ్లోకం రెండు చోట్ల అనగా V-20 మరియు VI-20లోనూ పునరుక్తమైనది.

2) **"శ్రుత్వా పార్థ వచః ప్రహో_భగవాన్ భక్తవత్సలః"** అనే శ్లోకం గోండాల్ గీతా-2లో -1/2 లో ఉన్నది. (ఇది గోం.గీ.-3లో కూడా ఉన్నది). అలాగే ఈ శ్లోకం ప్రాచీన గీతాలో అ. XV-5లో శ్లోక భాగముగా ఉన్నది (తెలుగు ప్రా.గీ.-పేజి 71). ఐతే ఈ శ్లోకం మూల భోజపత్రి గీతా (భో.గీ. మరియు సం.భో.గీ.)లో లేదు. కావున ఇది అనావశ్యమైన స్థాలిత్యమే.

3) ఇంకో శ్లోకం **"ప్రశాసితారం సర్వేశాం"** గోండాల్ గీతా-2లో XIII-23వ శ్లోకంగా ఉన్నది. ఇది ప్రాచీన గీతాలోనూ XIII-23 గా చేర్చబడినది.

4) మూల భోజపత్రి గీతాలో (భో.ప మరియు సం.భో.ప) రెండు అద్భుతమైన మరియు గూఢమైన శ్లోకాల అధ్యాయం XVIII లో 64 మరియు 65లో ఉన్నవి (సంప్రాతంతు మహాబాహో మరియు స్మృత్యాపితాం మహాదేవీం). ఈ శ్లోకాలు గోండాల్ గీతా-2 మరియు గోండాల్ గీతా-3లో చేర్చబడలేదు. ఈ కారణంగా ఇవి ప్రాచీన గీతలోనూ కనిపించవు. వీటిని గురించి ముందు ముందు చర్చింపగలము.

5) గోం.గీ.-2 లో XVIII-74లో **"రాజన్ భగవతోవాక్యం తన్నిగమాగమ గర్భితం"** అనే శ్లోకము ఉన్నది. ఇది ప్రాచీన గీతాలో XVIII-73 గా చేర్చబడినది. కాని ఇది భోజపత్రి గీతాలలో కనిపించదు. ఐతే భోజపత్రి గీతాలలోని XVIII-76లో కొంత పాఠభేదముతో ఇలా ఉన్నది. **"రాజన్ సంస్మృత్య వాక్యం తన్ని గమాగమ గర్భితమ్।"** ఈ విధంగా మూల భోజపత్రి గీతాలో లేని నాలుగు శ్లోకాలు అదనంగా గోండాల్ గీతాలలో చేరినవి. మరొక శ్లోకం కొంత భిన్న పాఠంతో చేరినది. ఈ అదనపు శ్లోకాలు గోం.గీతాలలోకి ఇతర తాళపత్ర గ్రంథాల నుండి చేరియుండవచ్చునని ఆచార్య శ్రీ ఘనశ్యాంజీ మహారాజ్ గారి అభిప్రాయము.

ఇప్పుడు మనము డా॥ వేదవ్యాస్ గారి ప్రాచీన గీతాలోని అధ్యాయాల ప్రకారం శ్లోకాల సంఖ్యలను పరిశీలింపగలము. ఇక్కడ గమనింపవలసిన విషయం ఒకటి ఉన్నది. డా॥ వేదవ్యాస్ గారు తమ రచనకు **"ప్రాచీన**

గీతా" అని నామకరణం చేసినారు. ఐతే ఇదే పేరుతో 1962లో ఇంకొక ప్రచురణ ఉన్నది. (పేజీ 437) బహుషః ఈ విషయం డా॥ వేదవ్యాస్ గారికి తెలియకపోయి వుండవచ్చును. ఐతే ఈ రెండు ప్రచురణలు కూడా గోండాల్ గీతా-2 కు ఆధారితములే.

పట్టిక 7 : ప్రాచీన భగవద్గీతా

అ.నెం.	అధ్యాయముల పేర్లు	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము	గోండాల్ గీత
I	ప్రథమోఽధ్యాయము	1	25	21	-	47	46
II	ద్వితీయోఽధ్యాయము	-	3	6	67	76	81
III	తృతీయోఽధ్యాయము	-	-	4	47	51	51
IV	చతుర్థోఽధ్యాయము	-	-	1	43	44	43
V	పంచమోఽధ్యాయము	-	-	1	28	29	30
VI	షష్ఠోఽధ్యాయము	-	-	6	47	53	53
VII	సప్తమోఽధ్యాయము	-	-	-	31	31	31
VIII	అష్టమోఽధ్యాయము	-	-	2	35	37	40
IX	నవమోఽధ్యాయము	-	-	-	37	37	37
X	ధశమోఽధ్యాయము	-	-	7	35	42	42
XI	ఏకాదశోఽధ్యాయము	-	9	37	15	61	63
XII	ద్వాదశోఽధ్యాయము	-	-	1	19	20	20
XIII	త్రిదశోఽధ్యాయము	-	-	-	36	36	36
XIV	చతుర్ధశోఽధ్యాయము	-	-	1	26	27	27
XV	పంచదశోఽధ్యాయము	-	-	-	24	24	24
XVI	షోడశోఽధ్యాయము	-	-	-	24	24	24
XVII	సప్తదశోఽధ్యాయము	-	-	1	27	28	28
XVIII	అష్టాదశోఽధ్యాయము	-	6	2	71	79	80
Total	**18 అధ్యాయములు**	**1**	**43**	**90**	**612**	**746**	**756**
	మహాభారత స్టాండర్డ్	1	67	57	620	745	
	భేదాలు	0	-24	+33	-8	+1	

ప్రాచీన శ్రీమద్భగవద్గీతాలో మొత్తం 746 శ్లోకాలు ఉన్నవి. వీటిలో ధృతరాష్ట్రుని పేరున ఒకటి, సంజయుని పేరున 43, అర్జుని పేరున 90 మరియు శ్రీకృష్ణుని పేరున 612 శ్లోకాలు ఉన్నవి. అనగా సంజయుని పేరున 24 శ్లోకాలు తగ్గిపోగా అర్జునుని పేరున 33 శ్లోకాలు పెరిగినవి. అలాగే శ్రీకృష్ణుని పేరున 8 శ్లోకాలు తగ్గినవి.

అర్జునుని శ్లోకాలు 33 శ్లోకాలు పెరిగినప్పుడు సంజయుని మరియు శ్రీకృష్ణుని పేర్ల పై ఉన్న శ్లోకాలు 24+8=32 శ్లోకాలు తరిగినవి. అనగా ప్రాచీన గీతాలో అర్జునుని పేరున ఒక శ్లోకం అదనముగా ఉన్నట్టు తేలుచున్నది. ఇది మొత్తం శ్లోకాల వ్యత్యాసము 746-745=1తో సరిపోవుచున్నది. అనగా ఈ ప్రాచీన గీతా గోండాల్ గీతా వలె మహాభారత మానగీతా (745 శ్లోకాల)ను అనుసరించి యుండలేదు.

డా॥ వేదవ్యాస్ గారు తమ ప్రాచీన శ్రీమద్భగవద్గీతాలోని చివరి పరిచ్ఛేదంలో (పేజీ-91) తనకు పైశాచ గీతా భాష్యపు పాఠం లభించలేదని తెలిపి ఆరు. (అనగా దానిలో 700కు మించిన శ్లోకాలు ఉండియుంటివి అని వారి భావము).

ఈ **"శ్రీమద్భగవద్గీతా – శ్రీ హనుమద్విరచిత పైశాచ భాష్య సహిత"** ను పుణే నగరం భుదవార్పేటలోని ఆనందాశ్రమ వారు ప్రచురించినారు. (3వ ముద్రణ 2000) ఈ పైశాచ గీతాలో శ్రీశంకర భగవత్పాదులు ప్రమాణీకరించిన 700 శ్లోకాలు ఉన్నవి.

ఈ పైశాచ భాష్య గీతా ఆదిలోనే **"శ్లోకామృతం సప్తశతేన పూరితం"** అని ఉన్నది. అనగా ఈ గీతాలో అమృతం వంటి 700 శ్లోకాలు ఉన్నవని తెలుపుతున్నది.

గోండాల్ గీతా-2 మరియు ప్రాచీన గీతా ఈ రెండింటి మాతృక మూల భోజపత్రి గీతాయే. పట్టికలు 14 మరియు 15లలో (పేజీలు....)

ప్రమాణిక శ్రీమద్భగవద్గీతాతో పాటు గోండాల్ గీతా-2 (గోం.గీ.), భోజపత్రి గీతా (భో.ప మరియు సం.భో.ప) సమగ్ర గీతా (స.గీ), శ్రీ వేదవ్యాస్ గారి ప్రాచీన గీతా (ప్రా.గీ.) మరియు గోండాల్ గీతా-3 (గోం.గీ.3) వేరువేరు పాఠాలలోని వేరు వేరు అధ్యాయాలలో వేరు వేరు పాత్రల పేరున ఉన్న శ్లోకాల వివరాలు సంగ్రహంగా తెలుపబడినది. (పట్టిక-8 పేజీ)

3. (The Original Bhagavad Gita ది ఒరిజినల్ భగవద్గీతా మూల భగవద్గీతా) :

ఈ గీతా పాఠము గురించి మార్చ్ 2017లో అంతర్జాలము ద్వారా తెలిసికొన్న ఈ రచయిత శ్రీ సునీల్ కుమార్ భట్టాచార్యకు వ్రాసినారు. దానికి వారు ప్రస్తుతం ఈ ప్రచురణ ముద్రణలో లేదనీ, పునర్ముద్రణ కోసం వేచి చూడగలరని తెలిపినారు. ఇక్కడ పొందుపరచిన సునీల్‌భాయి గారి లేఖ వారి అద్వైత చేతనను తెలుపుచున్నది. దీనిలో వారు భోజపత్రి/సం.భో.ప. గీతలోని -19వ శ్లోకాన్ని ప్రస్తావించినారు. మూలగీతా ప్రతులు వస్తుతః వారి వద్ద లేకపోయినా వారి లేఖలోని అద్వైత చేతన గమనింపదగినది. ఇప్పుడు మనం మహాభారత మాన శ్రీమద్భగవద్గీతా మరియు మూలభోజపత్రి గీతాలలోని విషయ వస్తువులను పరిశీలించుదాము.

శ్రీ సమగ్ర భగవద్గీతా - మహాభారత ప్రామీణీకమైన 745 శ్లోకాలతో సంపూర్ణముగా

ఇప్పుడు మనము 745 శ్లోకాల మహాభారత ప్రామాణీకత యొక్క గమ్యానికి చేరువలో ఉన్నాము. ఇదివరకటి అధ్యాయాలలో మూలభోజపత్రిలను పరిశీలించినాము. వాటి ఆధారముగానే సంపూర్ణ భోజపత్రి గీతాను ఆవిష్కరించినాము. దీనిలో ప్రామాణిక గీతాలోని 700 శ్లోకాలతోపాటు, 55 అదనపు శ్లోకాలను స్థూలాక్షరాలలో సూచించినాము.

సంపూర్ణ భోజపత్రి గీతా, గోండాల్ వారి భోజపత్రి గీతాకు ప్రత్యామ్నాయముగా నిలుస్తున్నది. ఈ దిగువ 8వ పట్టికలో ధృతరాష్ట్ర, సంజయ, అర్జున, శ్రీకృష్ణుల శ్లోకాల సంఖ్యలను, శ్రీమద్భగవద్గీతాలోని శ్లోకాల సంఖ్యలను సంపూర్ణ భోజపత్రి గీతాతోనూ, అట్లే సంపూర్ణ భోజపత్రి గీతాలోని శ్లోకాల సంఖ్యలను, మహాభారతములోని మాన శ్లోకాల సంఖ్యలతోనూ సరితూచుచున్నది.

పట్టిక 8 - వ్యక్తిత్వముల వారీగా భ.గీ./సం.భో.ప.గీ./మ.భా.మా.గీ. తారతమ్యములు

క్రసంఖ్య	పాత్రలు	శ్రీమద్భగవద్గీతా	సం.భో.ప.గీ.	వ్యత్యాసం	సం.భో.ప.గీ.	మ.భా.మా.గీ	వ్యత్యాసము
1	ధృతరాష్ట్రుడు	1	1	0	1	1	0
2	సంజయుడు	41	68	+27	68	67	+1
3	అర్జునుడు	84	66	-18	66	57	9
4	శ్రీకృష్ణుడు	574	620	+46	620	620	0
	మొత్తము	**700**	**755**	**+55**	**755**	**745**	**+10**

సంపూర్ణ భోజపత్రి గీతాలోని శ్లోకాలను, గీతాలోని శ్లోకాలతో పోల్చిచూచినప్పుడు, సంజయుని శ్లోకాలతో 27 అధికముగానూ మరియు అర్జునుని శ్లోకాల సంఖ్యలో (-18) తగ్గినట్టుగానూ మరియు శ్రీకృష్ణుని శ్లోకాల సంఖ్యలో 46 శ్లోకాలు అధికముగా ఉన్నట్లు తేలుచున్నది. అనగా మొత్తం 55 శ్లోకాలు అధికముగా ఉన్నట్లు తేలుచున్నది. ఇదేవిధముగా సంపూర్ణ భోజపత్రి గీతలోని శ్లోకాల సంఖ్యలతో, మహాభారత మాన శ్లోకాల సంఖ్యలతో పోల్చిచూచినప్పుడు, సంజయుని శ్లోకాలలో ఒక శ్లోకం అధికముగానూ మరియు అర్జునుని శ్లోకాల సంఖ్యలో 9 అధికముగాను ఉన్నట్లు తెలియుచున్నది. అనగా మొత్తం 10 శ్లోకాలు అధికముగా ఉన్నట్లు తేలుచున్నది. ధృతరాష్ట్రుని శ్లోకాలలోనూ, శ్రీకృష్ణుని శ్లోకాలలోనూ ఎట్టి వ్యత్యాసము కనపడుట లేదు. అనగా ఇప్పుడు సంజయుని శ్లోకాల నుండి ఒకటి మరియు అర్జునుని శ్లోకాల నుండి 9 శ్లోకాలను తగ్గింపవలసియున్నది. అర్జునుని శ్లోకాలలో తగ్గింపవలసిన 9 శ్లోకాలు ఇవి :

1. సంపూర్ణ భోజపత్రి గీతా - III-37

భవత్యేష కథం కృష్ణ కథం చైవ వివర్ధతే ।
కిమాత్మా కః కిమాచార స్తన్మమాచక్ష్వ పృచ్ఛతః ॥

కృష్ణ ! అది ఎట్లు కలుగుచుండు
సన్మార్గమున ఆసక్తియున్న గూడ
మరియెట్లు వివర్ధిల్లుచుండు
దాని మూలమేది మరి అదియునేది
అది చరించునెట్లు చెప్పుమిపుడు

2. సంపూర్ణ భోజపత్రి గీతా - VI-41/2+42/1

లిప్సమానః సతాంమార్గం ప్రమూఢో బ్రాహ్మణః పథిః ।
అనేకచిత్తో ఽవిశ్రాంతో మోహస్యైవ వశం గతః ॥

సన్మార్గమున ఆసక్తియున్న గూడ
బ్రహ్మ పథమున ప్రమూఢుడగుచు
అనేకచిత్త అవిశ్రాంతుడగుచు
మోహవశుడైన యతడు

3. సంపూర్ణ భోజపత్రి గీతా - XI-28

నానారూపైః పురుషైర్యోద్ధమానా
విశంతి తేవక్త్ర మనంతరూపమ్ ।
యౌధిష్ఠిరా ధార్తరాష్ట్ర శ్చ యోధాః
శస్త్రైః కృత్తా వివిధైః సర్వ ఏవ ॥

నానా రూపముల వారు పురుషులు యుద్ధము చేయువారు
ప్రవేశింతురు నీ వక్త్రము అచింత్య రూపమైన దాని
యుధిష్ఠర ధ్రుతరాష్ట్రుల యోధులైన వారు
వివిధ శస్త్రములు ధరించిన వారందరు కూడ

4. సంపూర్ణ భోజపత్రి గీతా - **XI-29**

త్వత్తేజసా విహితా నూనమేవ ।	నీ తేజమున విహితులైన వారి జూచుచుంటి
తథా హీ మే త్వచ్ఛరీర ప్రవిష్టాః ॥	అట్లె నీ శరీరమున ప్రవేశించు చుంటి

5. సంపూర్ణ భోజపత్రి గీతా - **XI-42/2 + 44/1**

అనాదిమానప్రతిమప్రభావః	అనాదిమానుడు అప్రతిమప్రభావుండు నీవు
సర్వేశ్వరః సర్వమహావిభూతే ।	సర్వేశ్వరుడు సర్వ మహా విభూతి నీవు
నహిత్వదన్యః కశ్చిదస్తీహ దేవ	నీవు తప్ప మూడు లోకముల వేరేది లేదు
లోకత్రయే దృశ్యతే ఽచింత్యకర్మా ॥	దేవ ! అచింత్య కర్మముతో అంతట కనిపింతువీవు

6. సంపూర్ణ భోజపత్రి గీతా - **XI-49**

దివ్యాని కర్మాణి తదాద్భుతాని	నీ దివ్య కర్మములనద్భుతమైన వానివన్ని
పూర్వాణి పూర్వా ఋషయః స్మరంతి ।	పూర్వతర పూర్వ ఋషులు స్మరియించుచుండ్రు
నాన్యోస్తి కర్తా జగస్త్వమేకో	ఒక్క నీవె జగద్భర్తవు, వేరెవరు లేరు
ధాతా విధాతా చ విభు ర్భవ శ్చ ॥	ధాత, విధాత, విభువు, భవుడు కూడ నీవు

7. సంపూర్ణ భోజపత్రి గీతా - **XI-50**

తవాద్భుతం కిం ను భవేదసహ్యం	అద్భుతము నీకేమి ? అసహ్యము నీకేమి కూడ
కిం నాశక్యం పరతః కీర్తయిష్యే ।	అశక్యము నీకేది ? పరమాత్మ కీర్తింతు నిన్ను
కర్తాపి సర్వస్యయతః స్వయం వై	సర్వకర్తవు స్వయము నీవోయి దేవ !
విభోతతః సర్వమిదం తమేవ ॥	కావున విభూ ! ఈ సర్వము నీవె, వేరేది లేదు

8. సంపూర్ణ భోజపత్రి గీతా- **XI-51**

అత్యద్భుతం కర్మ న దుష్కరంతే	అత్యద్భుతము నీ కర్మ నీకు దుష్కరము లేదు
కర్మోపమానం న హి విద్యతే తే ।	నీ కర్మకుపమానమ్ము మరి వేరు లేదు
న తే గుణానాం పరిమాణ మస్తి	నీ గుణములకు పరిమాణమ్ము లేదు
న తేజసో నాపి బలస్య నర్ద్ధేః ॥	నీ తేజమునకు బలముకు సరియేది లేదు

ఈ విధముగా అర్జునుని ఎనిమిది శ్లోకాలు పూర్తియైనవి. ఐతే శ్రీమద్భగవద్గీతా XI-22వ శ్లోకాన్ని విభజించి, మొదటిపాదాన్ని సంపూర్ణ భోజపత్రి గీతా XI-21వ శ్లోకంలోని రెండవపాదముగానూ మరియు రెండవ పాదాన్ని, భోజపత్రి గీతా XI-22 శ్లోకపు మొదటి పాదముగానూ అనుసంధానించుట చేత, 9 శ్లోకాలలో ఒకటి తక్కువ అయినది.

ఇప్పుడు మనము సంజయుని అదనపు శ్లోకాన్ని పరిశీలించుదాము. సంపూర్ణభోజపత్రి గీతా XI-4ను ఏకపాద శ్లోకముగానూ, అట్లే XI-5ను మూడు పాదాల శ్లోకముగానూ చెప్పబడినది. 5వ శ్లోకపు మొదటి మరియు రెండవ పాదాల మధ్యన **"శ్రీభగవానువాచ"** చేర్చుటచేత, XI-4వ శ్లోకము రెండుగా విభజింపబడి మొదటిపాదము సంజయునికీ మరియు రెండవ పాదము XI-5లో శ్రీకృష్ణునికి చేరుట చేత, శ్లోకాల సంఖ్యలలో మార్పు రాలేదు. అధ్యాయము XIలోని 55 శ్లోకాలలో సంజయునికి 12 శ్లోకాలు, అర్జునునికి 28 శ్లోకాలు మరియు శ్రీకృష్ణునికి 15 శ్లోకాలు కలిసినట్టు అయినవి.

పట్టిక 9 : 745 శ్లోకాల సమగ్ర గీతా - వ్యక్తిత్వము - శ్లోకాల సంఖ్యలు

అ.నెం.	అధ్యాయముల పేర్లు	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము
I	ప్రథమోఽధ్యాయము	1	45	–	–	46
II	ద్వితీయోఽధ్యాయము	–	3	6	71	80
III	తృతీయోఽధ్యాయము	–	–	3	47	50
IV	చతుర్థోఽధ్యాయము	–	–	1	43	44
V	పంచమోఽధ్యాయము	–	–	1	29	30
VI	షష్ఠోఽధ్యాయము	–	–	5	46	51
VII	సప్తమోఽధ్యాయము	–	–	–	31	31
VIII	అష్టమోఽధ్యాయము	–	–	2	38	40
IX	నవమోఽధ్యాయము	–	–	–	37	37
X	దశమోఽధ్యాయము	–	–	7	35	42
XI	ఏకాదశోఽధ్యాయము	–	12	28	15	55
XII	ద్వాదశోఽధ్యాయము	–	–	1	19	20
XIII	త్రయోదశోఽధ్యాయము	–	–	–	35	35
XIV	చతుర్ధశోఽధ్యాయము	–	–	1	26	27
XV	పంచదశోఽధ్యాయము	–	–	–	24	24
XVI	షోడశోఽధ్యాయము	–	–	–	24	24
XVII	సప్తదశోఽధ్యాయము	–	–	1	27	28
XVIII	అష్టాదశోఽధ్యాయము	–	7	1	73	81
Total	**18 అధ్యాయములు**	**1**	**67**	**57**	**620**	**745**
	మహాభారత మానము	**1**	**67**	**57**	**620**	**745**

XIII. సహజ భోజపత్రి భగవద్గీతాలలోని నూతన ఆవిష్కరణలు

ఈ అధ్యాయములో 700 శ్లోకాల శ్రీమద్భగవద్గీతాలోని మరియు సహజ భోజపత్రిలలోని సమాప్త వాచకములు ఈ విధముగా ఉన్నవి.

"తత్ర శ్రీ ర్విజయో బూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ" ॥82॥
॥ ఇది శ్రీ భగవద్గీతా సమాప్తా ॥
"విక్రమ సంవత్ ౧౬౬౫ (1665)మాఘశుద్ధ ప్రతిపత్తిర్యోలిమందవాసరే" ॥ శ్రీరస్తు ॥

భోజపత్రి గీతా XVIII అధ్యాయంలోని సమాప్త వాచకముతో పాటు ఈ ప్రతిని వ్రాసిన తిథి, వారము, సంవత్సరము కూడా తెలుపబడినవి.

గోండాల్ గీతా-2 (గో.గీ.2)లోని XVIII వ అధ్యాయంలోని చివరి శ్లోకం ఈ విధముగా ఉన్నది.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీ ర్విజయో బూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ ॥ ॥ 80 ॥

భోజపత్రి గీతాలోని 18 అధ్యాయపు చివరి శ్లోకం క్రమసంఖ్య (82) అని ఉండగా, గోండాల్ గీతా-2లోని చివరి క్రమసంఖ్య (80) అని ఉన్నది. ఇక్కడ ఈ రెండు శ్లోకాల తేడా ఎలా వచ్చిందన్న ప్రశ్న ఉదయిస్తున్నది. గోండల్ గీతా-2లో ఏదైనా పొరపాటు దొర్లినదా ? లేక భోజపత్రి ప్రతిలోనా? ఈ రెండు శ్లోకాలను పరిశోధించుట కోసం ఈ రచయిత, గోండాల్ నుండి జాంనగర్‌కు వెళ్ళినాడు. అక్కడ గుజరాత్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి వైద్య డా॥ సంజీవ్‌భాయ్ ఓజా గారి సహకారంతోనూ మరియు శ్రీయుతులు డా॥ కోరీగారు, డా. శుభాంగీ కాంబ్లే గారల సాహాయ్యంతోనూ అక్కడి రక్షిత గ్రంథాలయంలోని లిఖిల పత్రాలను శోధించినాడు. అక్కడి గ్రంథాలయ సహాయకుడు శ్రీ కేశూభాయ్ గారి సహాయంతో, అక్కడి వివిధ వ్రాత ప్రతులను మరియు పత్రాలను శోధజంచినాడు. అక్కడ లభించిన హస్త లిఖిత గ్రంథాల పట్టికలోని మూడవ క్రమసంఖ్యలో **"భోజపత్రో పరి లిఖిత గీతా"** పేరు ఉన్నది.

మొదటి పరిశోధనలో ఈ ప్రతి లభింపలేదు. 15 రోజుల తరువాత మళ్ళీ అక్కడికి వెళ్ళటం జరిగినది. అక్కడివారు మరల దీనికోసం గాలించినారు. ఈ రచయితకు ఉన్నట్లే అక్కడి డాక్టర్లకూ మరియు ఉద్యోగులకు ఆసక్తి పెరిగినది. ఈ ప్రతి లభించటం కష్టాసాధ్యమని అనిపించినప్పుడు ఈ రచయిత తన అంతరాత్మనూ మరియు పరమాత్మనూ ప్రార్థించినాడు. శ్రీ కేశూబాయి పరిశ్రమతో లభించి, చివరకు ఆ ప్రతి మా ముందు ప్రత్యక్షమైనది.

అక్కడి వైద్య ప్రముఖులు ఈ భోజపత్రి గ్రంథాన్ని జాగ్రత్తగా తెరిచినారు. ఈ భోజపత్రిలు చాలా సుకుమారంగా ఉన్నవి. వీటిలోని కొన్ని పత్రిలు దాదాపు జీర్ణించిపోయి ఉన్నవి. డా॥ శుభాంగి గారు మరియు డా॥ కోరీ గారు ఒక శస్త్ర చికిత్సకుడు రోగి యొక్క నాడులను జాగ్రత్తగా సవరించినట్లుగాను, ఒక చిత్రకారుడు తన చిత్రానికి తుదిమెరుగులు దిద్దినట్లుగాను, ఒక మాత్రుమూర్తి తన శిశువును లాలించినట్లుగాను, ఈ పత్రాలను విడదీసినారు. ఈ భోజపత్రిలు వృద్ధాప్య దశలోనే ఉన్నవి.

ఇవి ఈ రచయితలో ఉత్సాహ ప్రకంపనలను నింపి నూతన చైతన్యమును ప్రసాదించినవి.

డా॥ శుభాంగి గారు ఒక్కొక్క ప్రతిని విడదీసి టేబుల్ పైన వరుసగా పేర్చినారు. ఈ రచయిత గొప్ప ఛాయా గ్రాహకుడు కాకపోయినా, మళ్ళీ ఈ అవకాశం రాబోదని తలచుకొని, తన వద్ద నున్న "i-Phone 6" మరియు "i-Phone 7+"తో వాటి ఛాయా చిత్రాలను సేకరించినాడు.

ఈ పత్రాలు మొత్తం 20 ఉన్నవి. ఇవి రెండు ప్రక్కల రాతలతో 40 పుటలు ఉన్నవి. దీని చివరిపుటను నిశితంగా పరిశీలింపగా దాని చివరి పంక్తి కుడివైపున ॥82॥ అని వ్రాసి యున్నది. గోండాల్ గీతా-3లో చివరి శ్లోకము ॥80॥గా వున్నది. అనగా దీనిలో రెండు అజ్ఞాత శ్లోకాలు నిక్షిప్తమై యున్నట్టు రూఢియైనది.

ఈ రచయిత సేకరించిన ఛాయా చిత్రాల నాణ్యత అంతగా లేదు. ఐతే శ్రీ సత్యనారాయణ ప్రింటర్స్ వారి శ్రీ వడ్లకొండ శ్రావణ్ కుమార్ గారి కృషి వలన ఈ చిత్రాలు శుద్ధి చేయబడి మనకు లభించినది.

ఈ భోజపత్రిలను పరిశీలింపగా గోండాల్ గీత 2 లోని 18వ అధ్యాయంలోని శ్లోకాల క్రమసంఖ్యలలోనూ మరియు భోజపత్రిలోని శ్లోకాల క్రమసంఖ్యలలోనూ ఈ రెండు శ్లోకాల తేడా ఇలా కనిపించినది.

గో.గీత-2 క్రమసంఖ్య	**శ్లోకం**	**భో.ప. గీత క్రమసంఖ్య**
॥80॥	యత్ర	॥82॥
॥79॥	తచ్ఛ	॥81॥
॥78॥	రాజన్	॥80॥
॥77॥	వ్యాస	॥79॥
॥76॥	ఇత్యహం	॥78॥

ఈ క్రమంలో 62వ శ్లోకం వరకు ఈ తేడా కొనసాగినది.

॥64॥	ఇతితే	॥66॥
॥63॥	త్వమేవ	॥63॥
॥62॥	ఈశ్వర	॥62॥

అనగా ఈ భోజపత్రి శ్లోకాలలోని 64వ మరియు 65వ శ్లోకాలు అదనముగా ఉన్నట్లు స్పష్టమగుచున్నది. ఇవి లభించుట చాలా సంతోషము కలిగించినది. ఈ అజ్ఞాత శ్లోకాలు ఇవి.

శ్లో॥ సాంప్రతంతు మహాబాహో రాజ్యాది సుఖలబ్ధయే ।
పరాజయాయ శత్రూణాం దుర్గాయాః స్మరణం కురు ॥

ప్రస్తుతము నైతె మహాబాహూ
రాజ్యాది సుఖలబ్ధి కొరకు
శత్రువుల పరాజయము కొరకు
దుర్గాదేవిని స్మరణమ్ము చేయు **XVIII-64**

శ్లో॥ స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా ।
దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే ॥

స్మరించి ఆ మహాదేవినిపుడు
విశుద్ధియైన అంతరాత్మ తోడ
దుర్గమముల సర్వత్ర తరించగలవు
సర్వ దుఃఖ ప్రమోచనమ్ము యగును **XVIII-65**

ఈ విధముగా దుర్గాదేవి దర్శనమైనది. ఇది ఎంతో అద్భుతముగానూ, ఆశ్చర్యజనకముగానూ కనబడుచున్నది. **"నైష్కర్మసిద్ధి"నీ, బ్రహ్మజ్ఞానమూనూ** మరియు **"ఈశ్వరుడు అందరి హృదయాలలోనే ఉన్నాడు",** అంటూ ప్రబోధించిన శ్రీకృష్ణుడు, ఇప్పుడు శ్రీ దుర్గాదేవిని స్మరింపుమని అర్జునునకు చెప్పుచున్నాడు !

"ఇది అసమంజసముగా కనిపించుట లేదా ? ఇది ఎవరో ఒకరు తమ అభిప్రాయమునకు అనుకూలముగా ప్రక్షిప్తము చేసినట్లు స్పష్టమగుట లేదా ? ఎవరేని ఒక శక్తి ఉపాసకుడు, శక్తి యొక్క మహాత్మ్యమును ప్రకటించుట కోసం ప్రక్షిప్తముగా చేర్చి యుండవచ్చును" అని విశ్లేశకులు విమర్శకులు భావించుటకు అవకాశము ఉన్నది.

అత్యున్నతమైన అధ్యాత్మిక భావననూ, తత్త్వ జ్ఞానమునూ మరియు దైవజ్ఞానమునూ ప్రబోధించిన శ్రీకృష్ణుడు ఇక్కడ సగుణోపాసన గూర్చి ఎందుకు చెప్పుచున్నాడో పరిశీలింతుము.

"అర్జునా ! నీవు అధ్యాత్మిక శక్తిని గురించియూ, జీవన మార్గమును గురించియూ బాగుగా ఎఱిగినవాడవు. ఇది నీ చేతనా శక్తినీ, సంకల్ప శక్తినీ ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనుట కోసం వినియోగింపవలసిన తరుణమై ఉన్నది."

"వస్తుతః నీవు, నీ రాజ్యమును కోల్పోయి యున్నవాడవు మరియు ప్రబలమైన ఒక శత్రువును ఎదుర్కొనుచున్నావు. కావున నీ ప్రస్తుత కర్తవ్యము నీ శత్రువును ఓడించి, నీ రాజ్యమును తిరిగి సంపాదించుటయే!. కావున నీవు చేతనాశక్తిని, సంకల్పశక్తిని ఎఱిగినవాడవగుట చేత, నీ విజయము కొరకు శ్రీ దుర్గామాతను ప్రార్థింపుము." అని హితము కూర్చుచున్నాడు.

ఇది అసంగతమూ, అసందర్భమూ ఎంత మ్రాత్రము కాజాలవు. అర్జునుడు తన శక్తి యుక్తులను కూడగట్టుకొని,

విజయము సాధించుట అవసరమైయున్నది. అందుకు శ్రీకృష్ణుని ప్రోత్సాహము లభించినది. ఇప్పుడు విజయమునకు శక్తి అవసరమైయున్నది. అందులకు పరాశక్తిని వేడవలసియున్నది. చేతనా శక్తితో ఆత్మనూ పరమాత్మనూ జయింపవచ్చును. కాని దుర్గాశక్తితో ప్రపంచమునే జయింపవచ్చును.

ఇహ సాధనము కోసం పరాశక్తి, పరసాధనమునకై పరమాత్ముడైన శ్రీకృష్ణుడు. అద్భుతము !

సందేశము :

"అంతిమ గమ్యమును చేరుటకొరకై తత్క్షణమైన కర్మములను మొదలు అనుష్టింపవలెను. అనగా పరమావధి కోసం తత్క్షణ కర్తవ్యము నెరవేర్చుటము అవసరము."

కార్యసాధనమునకు విషయ పరిజ్ఞానము మరియు కార్యకౌశలములతో పాటు దైవానుగ్రహము కూడా తోడుకావలెను. ఐతే ఈ దైవానుగ్రహము బాహ్యతలము నుండి చేకూరేది కాదు. ఇది నీ అంతర్యము నుండియే రావలసినది. అది శ్రీ దుర్గాదేవిని స్తుతించుట చేత నీ మనస్సులోనే ఉత్పన్నమగును.

"ప్రభువు అంతర్యామియని చెప్పుదురు. ఈ అంతర్యామి శ్రీ దుర్గాస్తుతి వలన మేల్కొనగలడు. శ్రీ దుర్గాదేవి స్తుతి వలన ప్రబలమైన అవరోధములు సైతము అధిగమింపవచ్చును మరియు అన్ని దుఃఖములను బాపుకొనవచ్చును."

రోగగ్రస్తుడైన అర్జునునకు అవసరమైన దివ్యౌషదమును శ్రీకృష్ణ వైద్యుడు అనుగ్రహించుచున్నాడు.

ఇటువంటి విషమపరిస్థితులలో ఎట్టి సందర్భోచితి మరియు అన్వయము లేకుండా మహాభారత కార్యములోనికి ఇతర దేవతల పసక్తి లేకుండా శ్రీ దుర్గాదేవి భావన ఎలా వచిచనదన్న ప్రశ్న ఉత్పన్నమౌతున్నది.

దీనికి సందర్భోచితి మరియు అన్వయము రెండూ ఉన్నవి.

శ్రీమద్భగవద్గీతా మహాభారత కావ్యములో భీష్మపర్వములోని 25 నుండి 42 వరకు గల 18 అధ్యాయాలలోని భాగమైయున్నది. శ్రీ గీతలోని మొదటి అధ్యాయము మొదటి శ్లోకము **"ధర్మక్షేత్రే కురుక్షేత్రే"**తో ఆరంభమగుచున్నది. ఐతే ఈ ఆరంభానికి పూర్వరంగం ఎంతగానో ఉన్నది.

ఈ పూర్వరంగం కోసం మనము మహాభారతం భీష్మపర్వములోని 22వ అధ్యాయమును పరిశీలింపవలసి యున్నది. యుద్ధనివారణం కోసం అన్ని విధాల ప్రయత్నాలు విఫలమైన తరువాతనే కురుక్షేత్ర రణరంగములోనికి యుధిష్ఠరుని ఏడు అక్షోహిణిల సేనలూ మరియు దుర్యోధనుని పదకొండు అక్షోహిణిల సేనలూ (7+11 అక్షోహిణులు) ఎదురు నిలిచినవి.

మహావీరుడైన అర్జునుడు తన బంధుమిత్ర పరివారంలోని యోధ్ధలతోకూడిన పాండవ సేనలకు ముందుగా నిలిచినాడు. తప చుట్టు గల సేనా వాహినిని పరికించినాడు. తనకు ఎదురుగా ఉన్న 11 అక్షోహిణుల కౌరవ సేనను గమనించినాడు. అతడు వైరివర్గములోని మహాయోధులందరినీ ఎరిగిన వాడే అయినందున పూర్తి విశ్వాసముతో సావధానచిత్తుడై యున్నాడు. విశ్వాసముతో ఉన్నాడు. ఎందుకనగా అతడు 13 సంవత్సరాలకు పూర్వమే అనగా రాజసూయ యాగమునకు కావలసిన సాధనసంపత్తిని సంపాదించుట కోసం చేసిన విజయయాత్రలో దేశములో గల రాజులందరికీ గెలిచియున్నవాడు. అదే తీరుగా ఇటీవలి కాలములో ఉత్తర గోగ్రహణ సందర్భమున విరాటుని గోగణాలను మరలించుట కోసం ఈ వీరులందరితోనూ తలపడి గెలిచియున్నవాడే !

ద్రౌపదీ స్వయంవర సందర్భమున ద్రుపదుని సభలో తనముందు నిలిచియున్న వీరులెవరూ మచ్ఛయంత్రమును ఛేదింపలేకపోయినారు. అర్జునుడు ఒక్కడే ఈ మచ్ఛయంత్రమును ఛేదింపగలిగినాడు. ఇపుడు కొంత పూర్వమే అర్జునుడు పరమశివుని తపస్సుతో మెప్పించి అతనిని ద్వంద్వ యుద్ధములో గెలిచి, అతని కృపతో పాశుపతాస్త్రమును సంపాదించుకొన్నాడు.

అర్జునుడు ఇప్పుడు ఈ పాశుపతముతోపాటు మీరెన్నో దివ్యాస్త్రములను పొందినవాడై యుద్ధరంగమున నిలిచియున్నాడు. ఈ దివ్యాస్త్ర సంపద వైరిధీరులలో ఎవరికినీ మరియు కర్ణునికి సైతము లేవు.

వీటన్నింటికి తోడుగా అతనికి సాహాయ్యముగా అతని బంధువు, మిత్రుడు, సచివుడు, హితుడు, విజయమూలమునకు

తోడైన శ్రీకృష్ణుడు అతనికి రథసారథియై అండగా ఉన్నాడు. వీటికి మించి, హనుమంతుడు ధ్వజ రక్షకుడుగా అతని రథము పైన స్వయముగా నిలిచియున్నాడు. మారుతి సింహవాదము వైరి వీరులకు భయము గొలుపుచున్నది.

అర్జునుడు ఈ మహా సంగ్రామమును కొద్దిపాటి సమయములోనే ముగించగలనను విశ్వాసముతో ఉన్నాడు. ఇదే విషయము అతడు యుధిష్ఠిరునితో కొంతక్రితమే గట్టిగా ప్రస్తావించియున్నాడు.

అర్జునునిలో ఈ ఆత్మవిశ్వాసము అతిశయించినది. అతని పెదవులపై చిరునవ్వు మెరిసినది. శ్రీకృష్ణుడు అర్జునుని ముఖములోని అతిశయమును గ్రహించినాడు. అర్జునునిలోని అహంభావమును అతిశయించిన ఆత్మవిశ్వాసమును తగ్గు చేయదలచినాడు. అతని ప్రవర్తనను ఆలోచనాసరళిని సరిదిద్దతలచినాడు.

అనీక మధ్యే తిష్ఠంతం రాజపుత్రం దురాసదమ్ ।
అబ్రవీత్ భరతశ్రేష్ఠః గుడాకేశం జనార్దనః ॥

సేనల మధ్యన నిలిచియున్న వాని
అర్జునుని దురాసదుడైన వాని
గుడాకేశుని చూచి భరతశ్రేష్ఠ !
జనార్దనుడపుడు నిట్టులనియె. మ.భా.(VI-22-15)

వాసుదేవ ఉవాచ :
య ఏష రోషాత్ ప్రతవన్ బలస్థో
యో నః సేనాం సింహ ఇవేక్షతే చ ।
స ఏస భీష్మః కురువంశకేతుః
యేనాహృతా స్త్రిశతం వాజిమేధాః ॥
అబ్రవీత్ భరతశ్రేష్ఠః గుడాకేశం జనార్దనః ॥

వాసుదేవులు అనెను
అదుగోచూడు ! బలముల మధ్య రోషించు వాని
మన సేనలను సింహమువలె చూచు వాని
అతడె భీష్ముడు కురువంశకేతువైన వాడు
మూడు వందల అధ్వమేధములు చేయించినాడు.
మ.భా.(VI-22-15)

ఏతాన్యనీకాని మహానుభావం
గుహంతి మేఘా ఇవ రశ్మిమంతమ్ ।
ఏతాని హత్వా పురుషప్రవీరా
కాంక్షస్వ యుద్ధం భరతర్షభేణా ॥

ఆ మహానుభావుని ఈ సైన్యంబులన్ని
కప్పినవి సూర్యుని మేఘములు కప్పినట్లు
వానిని హతము చేసి కురుప్రవీర ! నీవు
ఆ మహావీరునితో యుద్ధము చేయకోరు !
మ.భా.(VI-22-14/15/16)

పాండవ సైన్యమును హతమార్చుట కోసం అత్యంత రోషముతో తన ఎదుట నిలిచియున్న ఆదరణీయుడు, ప్రియతముడు ఐన భీష్మ పితామహుని చూచిన అర్జునుడు భయకంపితుడైనాడు. శ్రీకృష్ణుడు తెలిపిన విధముగా భీష్ముడు మూడునూర్ల అశ్వమేధములు చేసినవాడు అనుటకు అర్థము అతడు మున్నూరు మారులు దేశములోని రాజులందరినీ జయించినవాడు అని. అర్జునుడు అప్పటికి ఒకేమారు రాజసూయమును చెలించినవాడు కావున మున్నూరు మారులు రాజులందరినీ జయించిన భీష్మాచార్యుని ముందు తాను ఎంతటివాడు ?

అజేయుడు, ప్రబలుడు, ఇరువది యొక్క మారులు క్షత్రియ సంహారమునుగావించివాడు మరియు స్వయముగా గురువే ఐన భార్గవరాముని సైతము జయింపగలిగిన ఈ ప్రపితామహుడు భీష్మునితో ఇంతవరకు యుద్ధము చేసి ఎఱుగనను విషయమును అర్జునుడు జ్ఞప్తికి తెచ్చుకొన్నాడు. అతడింత వరకు తన గురువు అయిన ద్రోణాచార్యునితో గూడా యుద్ధము చేసి యెఱుగడు.

ఈ ఇరువురు మహావీరులు ఉత్తర గో గ్రహణ సమయమున సమ్మోహనాస్త్ర ప్రభావితులైనట్లు నటించి, అర్జునునితో యుద్ధము చేయకుండా వదలిపెట్టినారే తప్ప, వారు నిజముగా మూర్ఛితులు కాలేదు.

భీష్మునితో పోరాడవలెనన్నచో మొదట తన గురువైన ద్రోణాచార్యుతోనూ మరియు అతని కుమారుడు శివాంశసంభూతుడైన అశ్వద్ధామను మరియు ఇతర మహావీరులను ఓడింపవలసి యుండును.

ఇదంతయూ తనక సాధ్యమేనా ? తనను తాను అతిగా ఉజ్జాయించుకొనలేదు కదా ? ఈ ఇద్దరు మహావీరుల వద్ద పెక్కు దివ్యాస్త్రములు ఉన్నవి. వాటి ముందు తనకు గల ఈ పాశుపతము సరిపోతుందా ? ఇది ఒకే ఒక మారు ప్రపంచమంతటిని

నాశనము చేయగలిగినది. పరమశివుడు ఈ అస్త్రమును అనుగ్రహించునప్పుడు దీనిని ధర్మమునకే తప్ప అధర్మమునకు ప్రయోగింపరాదని నిర్దేశించినాడు. మరి పాండవులు ధర్మమునే పాటించుచున్నారా? చెప్పనలవి కాదు.

"నేను ఈ పోరునకు సరిపోవువాడను కాను" అని తలచినాడు. అతనిలోని అహంకారము నశించినది. అతిశయించిన ఆత్మవిశ్వాసము ఆవిరియైనది. అతనిలో సంశయములు ఎగిసిపడినవి. అసౌఖ్యమునకు లోనైనాడు సందిగ్ధమునకు గురిఅయినాడు.

కృష్ణుడు అర్జునుని మనోభావమును గ్రహించినాడు. అతనిలో నెలకొన్న న్యూనతా భావమును తొలగించి అతనిలో ఆత్మవిశ్వాసమును మరల కలిగించదలచినాడు. కృష్ణుడు అర్జునునిలో ఇలా అన్నాడు.

1. ధార్తరాష్ట్ర బలం దృష్ట్వా యుద్ధాయ సుముపస్థితం ।
అర్జునస్య హితార్థాయ కృష్ణో వచనమబ్రవీత్ ॥

ధృతరాష్ట్రుని బలములు చూసి యపుడు
యుద్ధమున సముపస్థితమైన వాని
అర్జునుని హితముకోరి యంత
శ్రీకృష్ణుండిట్టలనియె వినుడు (మ.భా. VI-23.1)

భగవానువాచ :

2. శుచిర్భూత్వా మహాబాహో ! సంగ్రామాభిముఖే స్థితః ।
పరాజయాయ శత్రూణాం దుర్గాస్తోత్ర ముదీరయా ॥

శ్రీ భగవంతుండట్లనియె :
శుచియై నిపుడు మహాబాహు !
సంగ్రామాభిముఖుడ వగుచు
శత్రువుల పరాజయము చేయు కొరకు
దుర్గాస్తోత్రము చేయుమోయి (మ.భా. VI-23.2)

సంజయ ఉవాచ :

3. ఏవముక్తోఽర్జునః సంఖ్యే వాసుదేవేన ధీమతా ।
అవతీర్య రథం పార్థ స్తోత్ర మాహ కృతాంజలీమ్ ॥

సంజయునిండిట్లనియె :
వాసుదేవుడు యట్టు చెప్పినంత
అర్జునుడు రణక్షేత్రమందు
రథము దిగి చేతులు జోడించి యపుడు
స్తోత్రము చేసె భక్తితోడ (మ.భా. VI-23.1)

అర్జున ఉవాచ :

1. నమస్తే సిద్ధసేనానీ ఆర్యే మందరవాసినీ ।
కుమారీ కాలి కపాలి కృష్ణ పింగలే ॥

అర్జునుండిట్లనియె :
నమస్తే ! సిద్ధసేనావీ !
ఆర్యా ! మందరవాసినీ !
కుమారి ! కాళి ! కరాళీ !
కపిలా ! కృష్ణ పింగళా ! (మ.భా. VI-23.4)

2. భద్రకాళి నమస్తుభ్యం మహాకాళి నమోస్తుతే ।
చణ్డీ చణ్డే నమస్తుభ్యం తారణీ వరవర్ణినీ ॥

భద్రకాళి ! నమస్కారం
మహాకాళి ! నమోస్తుతే
చండి ! చండా ! నమస్కారం
తారిణీ ! వర వర్ణినీ ! (మ.భా. VI-23.5)

3. కాత్యాయినీ మహాభాగే కరాళి విజయే జయే ।
శిఖిపింఛ ధ్వజధరే నానాభరణ భూషితే ॥

కాత్యాయనీ ! మహాభాగా !
కరాళీ ! విజయా ! జయా !
శిఖిపింఛ ధ్వజధరా !
నానాభరణ భూషితా ! (మ.భా. VI-23.6)

4. అట్టశూల ప్రహరణే ఖఙ్గ ఖేటక ధారణీ ।
గోపేంద్రస్యానుజే జ్యేష్ఠే నందగోప కులోద్భవే ॥

భయంకర శూలధరా !
ఖడ్గఖేటక ధారిణీ !
గోపేంద్రానుజా జ్యేష్ఠా !
నందగోప కులోద్భవా ! (మ.భా. VI-23.7)

5. మహిషా స్వక్పియే నిత్యం కౌశికి పీతవాసినీ ।
అట్టహాసే కోకముఖే నమస్తే-స్తు రణప్రియే ॥

మహిషరక్త ప్రియా నిత్యం
కౌశికీ ! పీతవాసినీ !
అట్టహాసీ ! కోకముఖీ !
నమస్కారము రణ ప్రియా ! (మ.భా. VI-23.8)

6. ఉమే శాకాంబరీ శ్వేతే కృష్ణే కైటభనాశినీ ।
హిరణ్యాక్షి విరూపాక్షి సుధూమ్రాక్షి నమో-స్తుతే ॥

ఉమా ! శాకంబరీ ! శ్వేతా !
కృష్ణా ! కైటభ నాశినీ !
హిరణ్యాక్షి ! విరూపాక్షీ !
సుధూమ్రాక్షి ! నమోస్తుతే ! (మ.భా. VI-23.9)

7. వేదశృతి మహాపుణ్యే బ్రహ్మణ్యే జాతవేదసీ ।
జంబూకటక చైత్యేషు నిత్య సన్నిహితాలయే ॥

వేదశ్రుతి మహాపుణ్యా !
బ్రహ్మణీ ! తేజరూపిణీ !
జంబూ ద్వీప క్షేత్రమ్ములందు
నిత్యము వెలుగుచుండు దేవి (మ.భా. VI-23.10)

8. త్వం బ్రహ్మవిద్యా విద్యానాం మహానిద్రాచ దేహినామ్ ।
స్కందమాతర్భగవతి దుర్గే కాన్తారవాసినీ ॥

విద్యలందు బ్రహ్మ విద్య నీవు
దేహములందు మహా నిద్ర నీవు
స్కందమాతా ! భగవతీ !
దుర్గా ! కాంతార వాసినీ ! (మ.భా. VI-23.11)

9. స్వాహాకారః స్వధాచైవ కలాకాష్టా సరస్వతీ ।
సావిత్రి వేదమాతా చ వేదాంత ఉచ్యతే ॥

స్వాహాకారమ్ము స్వధా నీవు
కలాకాష్టా సరస్వతీ !
సావిత్రీ ! వేదమాతా !
వేదాంత స్వరూపిణీ ! (మ.భా. VI-23.12)

10. స్తుతాఽసి త్వం మహాదేవి విశుద్ధేనాంతరాత్మనా ।
జయే భవతు మే నిత్యం త్వత్ప్రసాదాత్ రణాజిరే ॥

సుతియించితి నిన్ను మహాదేవీ !
విశుద్ధాంతరాత్మ తోడ
జయము నిత్యము నాకు కల్గు గాక
నీ ప్రసాదము వలన రణము నందు (మ.భా. VI-23.13)

11. కాన్తారభయ దుర్గేషు భక్తానాం చాలయేషు చ ।
నిత్యం వససి పాతాలే యుద్ధే జయాసి దానవాన్ ॥

కాంతార భయ దుర్గమ్ము లందు
భక్తుల గృహ మందిరమ్ము లందు
నిత్యము వసింతు, పాతాళమందు గూడ
యుద్ధమున దానవుల జయింతు నీవు ! (మ.భా. VI-23.14)

12. త్వం జంబనీ మోహినీ చ మాయా హ్రీః శ్రీస్తథైవ చ ।
సంధ్యా ప్రభావతీ చైవ సావిత్రీ జననీ తథా ॥

చైతన్య శక్తి మోహినివి నీవు
మాయవు లజ్జవు శ్రీ గూడ నీవు
సంధ్య, ప్రభావతి, సావిత్రి నీవు
జననివి నీవు, మహాశక్తి నీవ (మ.భా. VI-23.15)

13. తుష్టిః పుష్టి ర్ధృతి ర్దీప్తి శ్చంద్రాదిత్య వివర్ధినీ ।
భూతి భీతిర్మతాం సంఖ్యే వీక్ష్యసే సిద్ధచారిణైః ॥

తుష్టి పుష్టి ధృతి దీప్తి నీవు
చంద్రాదిత్యుల వివర్ధిని గూడ నీవు
పెంపుదల, పెరుగు వారి పెంపు గూడ నీవు
సిద్ధులు ధ్యానమున చూచుచుండ్రు నిన్ను (మ.భా. VI-23.16)

సంజయ ఉవాచ :

14.తతః పార్థస్య విజ్ఞాయా భక్తిం మానవ వత్సలా ।
అన్తరిక్ష గతోవాచ గోవిందస్యాగ్రతః స్థితా ॥

సంజయుండిట్లనియె :
అపుడు అర్జునుని భక్తి తెలిసి
మానవ వత్సల యైనదేది
గోవిందుని చెంత పైన నిలచి
కరుణా దృష్టుల తోడననియె నిట్లు **(మ.భా. VI-23.17)**

15.స్వల్పేనైవ తు కాలేన శత్రూంజ్జేష్యసి పాండవ ।
నరస్త్వమసి దుర్ధర్ష నారాయణ సహాయవాన్ ॥

స్వల్పమైన కాలములోనె నీవు
పాండవ ! శత్రువుల గెలుతువోయి
నరుడవు నీవు దుర్ధరుడు గూడ నీవు
నారాయణ సహయ్యము తోడ గూడి **(మ.భా. VI-23.18)**

16.అజేయస్త్వం రణేరీణామపి వజ్రభృతః స్వయం ।
ఇత్యేవముక్త్వా వరదా క్షణేనాన్తర ధీయత ॥

అర్జునా ! అజేయుండవు నీవు
యుద్ధమున దేవతల వలన గూడ
అట్లు చెప్పి ఆ దేవియపుడు
క్షణమున అంతర్ధానమాయె ! **(మ.భా. VI-23.19)**

17.లబ్ధ్వా వరంతు కౌంతేయో మేనే విజయమాత్మనః ।
ఆరూరోహ తతః పార్థో రథం పరమసమ్మతమ్ ॥

వరమునంది కౌంతేయుడంత
తాను జయమునందెనని నమ్మినాడు
తన ఉత్తమ రథమునపుడు
ఆరోహించి వెలిగినాడు **(మ.భా. VI-23.20)**

18.కృష్ణార్జునా వేకరథౌ దివ్యౌ శఙ్ఖౌప్రదధ్మస్తుః ।
య ఇదం పఠతే స్తోత్ర కల్య ఉత్థాయ మానవః ॥

కృష్ణార్జునులు ఆ రథమునందు
దివ్యశంఖములు మ్రోగించినారు
ఈ స్తోత్రమును పఠించువారు యెపుడు
దేవి అనుగ్రహమున విజయమందగలరునందు
(మ.భా. VI-23.20)

ఇట్లు అర్జున కృత శ్రీ దుర్గాస్తోత్రము

ఈ సన్నివేశం భీష్మపర్వంలోని భగవద్గీతకు ముందే జరిగినది. ఈ దేవీస్తుతిలోని మరియొక విశేషం. ఇది కూడా 18 శ్లోకాలు కలిగినది.

శ్రీమద్భగవద్గీతాకు ముందూ మరియు భగవద్గీత సాంతంలోనూ అర్జునునికి శ్రీకృష్ణునితో జరిపిన సంవాదము వలన అతని మనస్సులోనూ ఆలోచనా సరళిలోనూ స్వభావంలోనూ ఎంతగానో పరివర్తన కలిగినది.

ఈ పరిణామక్రమము – విశాదం ఉండి సాంఖ్యము, కర్మము, జ్ఞానము, సంన్యాసము, ఆత్మ సంయమము, జ్ఞాన విజ్ఞానములు, అక్షర బ్రహ్మము, రాజవిద్య, రాజగుహ్యము, విభూతి, విశ్వరూప సందర్శనము, భక్తిక్షేత్రజ్ఞ విభాగము, గుణత్రయ విభాగము, దైవాసుర సంపత్తి, శ్రద్ధ, మోక్షము అనబడు పదునెనిమిది యోగముల ద్వారా సంభవించినది. ఇప్పుడు అతడు కర్తవ్య కర్మానుష్ఠానమునకు సంసిద్ధుడైనాడు. దుష్టసంహారమునకు శిష్ట సంరక్షణమునకు, ధర్మ సంస్థాపనమునకు పూనుకొనినాడు.

అర్జునుని నిశ్చయమును ద్రుఢము చేయుటకోసం శ్రీకృష్ణుడు చాకచర్యముగా అర్జునుడు పూర్వము దుర్గాదేవిని ప్రార్థించిన విధము, దేవి అతనికి వరములిచ్చిన సందర్భమును స్మరణకు రప్పించినాడు.

మొదట అర్జునునికి అధ్యాత్మిక పరమైన సంన్యాస యోగమును ఉపదేశించిన శ్రీకృష్ణుడు ఇప్పుడు అతనికి కర్తవ్యపానమును ఉపదేశిస్తున్నాడు.

మహాభారతం VI-17-2లో శ్రీకృష్ణుడు గీతోపదేశమునకు ముందు **"పరాజయాశత్రూనాం దుర్గాయాః స్మరణం కురు"** అని జ్ఞాపకము చేయుచున్నాడు. ఇదియే సందర్భోచితి మరియు సంబంధము.

మహాభారతంలో VI పర్వము 23-13లో అర్జునుడు దుర్గాదేవిని ఈ విధముగా ప్రార్థించినాడు.

స్తుతాఽసి త్వం మహాదేవి విశుద్ధేనాంతరాత్మనా ।
జయే భవతు మే నిత్యం త్వత్ప్రసాదాత్ రణాజిరే ॥

ఇదే సందర్భమును శ్రీకృష్ణుడు అర్జునునికి ఈ విధముగా జ్ఞప్తికి తెచ్చుకున్నాడు.

శ్లో॥ స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా
దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే

స్మరించి ఆ మహాదేవినిపుడు
విశుద్ధియైన అంతరాత్మ తోడ
దుర్గమముల సర్వత్ర తరించగలవు
సర్వ దుఃఖ ప్రమోచనమ్ము యగును **XVIII-65**

మహాభారతం VI-17-2 లో అర్జునుడు అనిన "స్తుతాసి త్వం మహాదేవీం" వాక్యమునే శ్రీకృష్ణుడు "స్మృత్వాపి తాం మహాదేవీం" అని పునరుక్తము చేయుచున్నాడు.

అనగా భోజపత్రి గీతలో కనిపించిన XVIII-64 మరియు XVIII-65 శ్లోకాలు ఎంత మాత్రమూ ప్రక్షిప్తములు కాజాలవు. వీటి సందర్భశుద్ధినీ, అవసరాన్నీ మహాభారతంలోని VI-17-2 నుండి VI-17-21 వరకు గల దేవీ స్తోత్రాలు నిరూపించుచున్నవి.

మన వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, రామాయణ భారత భాగవతాదులు "దుర్గాస్తుతి" దేవీస్తోత్రం మొదలగు దేవీ మహాత్మ్యములను ప్రముఖముగా వర్ణించినవి.

వేదాలు, ఉపనిషత్తులు రామాయణాదులు మహాభారతము కన్న పూర్వకాలవవే. అట్లే మహాభారతం కూడా భాగవతం కన్న పురాతనమైనదే.

తత్త్వ జ్ఞాన ప్రబోధాలైన 108 ప్రధాన ఉపనిషత్తులలో ఋగ్వేదాంతర్గతములైన 105వ సౌభాగ్యలక్ష్మీ ఉపనిషత్తు 106వ సరస్వతీ రహస్యోపనిషత్తు మరియు 107వ బహ్వృచోపనిషత్తులు దేవీ మహాత్మ్యమును ఘనముగా శ్లాఘించినవి.

108వ ముక్తికోపనిషత్తు మోక్ష సాధనము గురించి చెప్పుచున్నది. ముక్తి సాధనము కొరకై మూడు రూపములలో గల మహాదేవి కృప ఎంతో అవసరమైతుందని పై మూడు ఉపనిషత్తులు బోధించుచున్నవి.

ఇదియే శ్రీకృష్ణుడు అర్జునునకు ఇచ్చిన ఉపదేశసారము. మహాదేవి కృపలభించినవారికి ఎల్లప్పుడూ విజయము చేకూరుతుంది. ఎట్టి ఆపదలు దుఃఖములు అతనిని దరిజేరవు.

ఆత్మ సూక్తము (స్త్రీ సూక్తము)
ఋగ్వేదాంతర్గతము (ఋ.వే. X-125)

పురుషుడు అనగా భగవంతుడు. అట్టి పురుషుణ్ణి కీర్తించే వాక్కులే పురుషసూక్తము (సు+ఉక్తము). అట్లే ఆదిపరాశక్తియైన 'దేవి'ని వర్ణించే వాక్యములను "ఆత్మ సూక్తము" "దేవీ సూక్తము" అని చెప్పబడుచున్నవి.

పార్వతి, కాళి, దుర్గ, భువనేశ్వరి, లలిత, వైష్ణోదేవి మొదలగు దేవతలు శక్తి స్వరూపిణులు.

ఈ సూక్తములను పఠించునప్పుడు 'స్త్రీ' లో ఇమిడియున్న శక్తి, శక్యతలు మరియు స్వేచ్ఛా స్వాతంత్ర్యములు అనుభవము అగుచున్నవి.

అహం రుద్రేభిర్వసుభిర్చరామి
అహం ఆదిత్యై ఋతా విశ్వదేవ్యైః ।
అహం మిత్రా వరుణోభా బిభర్మయా
అహం ఇంద్రాగ్నీ అహం అశ్వినోభా ॥ **(ఋ.వే. X-125.1)**

స్త్రీ స్వరూపిణియైన దేవి తానే ఈ సృష్టిలో గల సమస్తమునకు మరియు సకల దేవతలకు ఉత్పత్తి స్థానమూ, ప్రాప్తిస్థానమూ అయియున్నానని ధైర్యముగా బాహాటముగా ప్రకటించుకొనుచున్నది.

ఈ ప్రకటనము ఇలా ఉన్నది.

1. నేను రుద్రులలోనూ, వసువులలోనూ, ఆదిత్యులలోనూ ఉన్నదానను. నేను సూర్య, వరుణ, ఇంద్ర, అగ్ని దిక్పాలకులకు మరియు అశ్వినీ దేవతలకు ఆధారభూతమైయున్న దానను.

2. నేను మహాబలశాలియైన సోమునకు ఆధారభూతమును. నేను త్వష్ట, పూష, భగాదులకు ఆధారమైనదానను. నేను నా భక్తులకు సర్వసంపదలు కురిపించుదానను.

3. నేను సర్వ సామ్రాజ్ఞిని. సంపత్కారిణిని, జ్ఞానస్వరూపిణిని. నా దివ్య శక్తులతో అన్ని దిశలనూ ప్రసరించుదానను. అనేక రూపముల ధరించి, అన్ని చోటులలో నిలుచుదానను.

4. నన్ను దర్శించు, స్పృషించు, స్తుతించువారలకు నా చేతనే నేను పలుకు మాటలు సదా విశ్వసనీయములు.

5. సర్వమానవులు, దేవతలు హర్షించుకొనునట్లుగా నన్ను నేను ప్రకటించుకొనుచున్నాను. నా ప్రేమకు పాత్రులైన వారిని భగవంతులగనూ, జ్ఞానులుగనూ, ఋషులుగనూ మరియు సర్వజ్ఞులుగానూ మార్చగలను.

6. దుర్జన సంహారములో రుద్రుని మహాచాపమునకు శరమును సంధించుదానను నేనే !

7. నా మూలము నీటియందే ఉన్నది. నేను సాగర వాసినిని. అచ్చటి నుండియే సకల భువనములను, చరాచర జాలమును సృజించుదానను. నేను నా ఫాల భాగముతో ఆకాశమును చుంబింపగలదానను.

8. నేను నా శ్వాసతో సకల జగములకు రూపములను కల్పించుదానను. నేను నా వైభవములోను, మహత్వములోను మహోన్నతమైనదానను. ఈ భూమ్యాకాశములను మించుదానను.

శ్రీకృష్ణుడు శత్రుంజయమునకై పరాశక్తిని ఆమంత్రించుమని అర్జునుణ్ణి ఆదేశించినాడు.

XIV. సమగ్ర భగవద్గీతా - షడ్దర్శనాలు

(అదనపు శ్లోకాలు-ప్రక్షిప్తములా ? మూలములా ?)

ఈ భోజపత్రి గీతా పాఠములో కనపడుచున్న అదనపుశ్లోకాలు అసంగతమైన ప్రక్షిప్తములా ? అనుబంధములా ? లేక శోధితమూల పాఠములా ? అనే ప్రశ్న తలెత్తుచున్నది. ఇదే విధముగా భోజపత్రి గీతాలోని దుర్గాస్తుతి శ్లోకాలు కూడా మూలములోనివేనా ? కాదా ? అన్నది పరీక్షింపవలసియున్నది. మొదట మహాభారతంలోని మానశ్లోకాలు మూలములా ? లేక ప్రక్షిప్తములా ? అన్నది తేలవలసియున్నది.

మహాభారతం భీష్మపర్వంలోని VI-46-1 నుండి 5 వరకు ఐదు మానశ్లోకాలు ఉన్నవి. ఐతే ఈ మాన శ్లోకాలు పూణే మరియు మద్రాస్ ప్రచురణలలో మాత్రమే కనపడుచున్నవి. ఇవి కలకత్తా మరియు "బోరి" (భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్ పూణే) వారి ప్రతులలో కనపడుట లేవు.

ఐతే మనము మహాభారతంలోని అర్జున కృతమైన 18 దుర్గాస్తుతి శ్లోకాలను అంగీకరించినప్పుడు సంపూర్ణ భోజపత్రి గీతా XVIII అధ్యాయంలోని మహాదేవి స్తుతి శ్లోకాలతో పాటు, మిగిలిన 43 అదనపు శ్లోకాలను కూడా అంగీకరింపవలసియున్నది. భారతంలోని అర్జునకృత దుర్గాస్తోత్ర శ్లోకాలకు బహుళ ప్రాచుర్యము ఉన్నది. పూణే/మద్రాస్ మహాభారత ప్రతులలో (నీలకంఠీయ వ్యాఖ్యాన సహిత చిత్రశాల వారి పాఠము, గీతాప్రెస్ వారి ప్రచురణ, పరిమల్ పబ్లికేషన్స్ వారి ప్రచురణ) ఎన్నో సరిక్రొత్త ఉపాఖ్యానాలు, సన్నివేశాలు మరియు అధ్యాయాలు ఉండిన ఉదంతాలు ఎన్నో ఉన్నవి. ఐతే ఇటువంటి అంశాలు బోరీ/కలకత్తా వారి ప్రచురణలలో (భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రామాణిక పాఠము మరియు స్వాధ్యాయ మండల్ వారి పాఠము)లలో కానరాదు.

గీతా ప్రెస్ వారి మహాభారత పాఠములోని చివరి పుటలలో ఉత్తరాది మహాభారత ప్రతులలోని శ్లోకాలు మరియు దక్షిణాది ప్రతులలోని శ్లోకాల వివరాలు చేర్చబడినవి. (పట్టిక-10). ఈ పట్టిక ప్రకారము ఉత్తరాది భారత ప్రతులలో (భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్/కలకత్తా ప్రతులలో 86,600 శ్లోకాలు ఉండగా దక్షిణాది ప్రతులలో (పూణే/మద్రాస్) 93,084 శ్లోకాలు ఉన్నవి. అనగా ఉత్తరాది ప్రతులలో 6,584 శ్లోకాలు తక్కువగా ఉన్నవి. దక్షిణాది ప్రచురణలలో 7033 "ఉవాచ" వాక్యములు ఉన్నవి. అనగా 93084+7033=1,0027 శ్లోకాలు ఉండినట్టు అగుచున్నది. అనగా వ్యాసభారతంలో చెప్పిన **"వయ్యాసికీయం శత సహస్ర కీర్తనం"** అనగా ఈ సంఖ్య లక్ష శ్లోకాలకు సరిపోవుచున్నది. (పట్టిక 10ను పరిశీలింపగలరు).

కలకత్తా/బోరీ వారి మహాభారత పాదాలలో తగ్గిపోయిన 6,584 శ్లోకాలలో మాన శ్లోకాలు మరియు అర్జునకృత దుర్గాస్తోత్ర శ్లోకాలు కూడా ఉన్నవి. మహాభారతం విరాటపర్వము (6వ అధ్యాయములో VI-6-1 నుండి 35, 26-5, 31,865 వరకు) యుధిష్ఠిరకృత స్తోత్ర శ్లోకాలు 35 ఉన్నవి. కలకత్తా/బోరి వారి ప్రతులలో ఇవి చేర్చబడలేదు.

12 సంవత్సరాల అరణ్యవాసమును ముగించిన పాండవులు ద్రౌపదిని తోడ్కొని ఒక ఏడాది కాలం అజ్ఞాతంలో గడుపుట కోసం విరాటుని నగరంలోనికి ప్రవేశించినారు. ఆ సమయంలో యుధిష్ఠరుడు దుర్గా మహాదేవిని 35 శ్లోకాలతో ప్రార్థించినాడు.

అందులకు మాత ప్రత్యక్షమై అతడు కోరిన అభయము మరియు విజయము ప్రసాదించి దీవించినది. మహాభారతంలో యుధిష్ఠిరుని దుర్గాస్తోత్రాలలోనూ మరియు అర్జునుని దుర్గా స్తోత్రంలోనూ, 244,22,574,26, 267,96,366,5,31,865 శబ్దవిన్యాసములు దాదాపు ఒకటిగానే ఉన్నది. ఇదేవిధముగా భోజపత్రి గీతాలోని రెండు శ్లోకాలలోనూ శబ్దాలు ఒకే విధముగా ఉన్నవి.

మహాభారతముపై వ్యాఖ్యానమును రచించిన నీలకంఠ చతుర్థరునితో పాటు పలువురు వ్యాఖ్యాతలు పండితులు పైన చెప్పిన రెండు స్తుతి పాదాలను మూల పాఠములగానే అంగీకరించి ప్రస్తుతించినారు.

నీలకంఠ చతుర్థరులు మహాభారత కావ్యము పైన లభించిన పెక్కు ప్రతులను పాఠాలను క్షుణ్ణముగా పరిశోధించి, వాటిలోని అన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలించి, విశ్లేషించి, తన వ్యాఖ్యాన గ్రంథమును రచించినారు.

ఇదే విధముగా (BORI) **"భండార్కర్ ఓరియంటల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్"** సంస్థ వారు కూడా తమకు లభించిన అన్ని ప్రతులనూ పాఠాలను పరిశీలించి, పరిశోధించి, వాటిలో అసంగతాలు అసందర్భాలుగా భావించిన అంశాలు భాగాలను తొలగించి ఒక విమర్శనాత్మకమైన మహాభారత పాఠమును కూర్చినారు.

మహాభారతంలో కనిపించిన మాన శ్లోకాలు, యుధిష్ఠిర కృతస్తుతి మరియు అర్జున కృత స్తుతి బోరి సంస్థ వారి/కలకత్తాలోని ప్రచురణలలో తొలగింపబడినవి. ఐతే ఇవి నీలకంఠ చతుర్ధరుని వ్యాఖ్యానానికి ఆధారమైన పూణే/ మద్రాస్ వారి పాఠాలలో చేర్చబడినవి.

కాలగమనంలో మహాభారత కావ్యము పెక్కు కూడికలకు మరియు ఏరివేతలకు గురియై వివిధ పాఠాంతరాలతో వెలువడినది.

మహాభారత కావ్యము మరియు దానిలో భాగమైన భగవద్గీత జ్ఞానవిజ్ఞాన సంపద వివేకసంపద అధ్యాత్మిక సంపద మరియు చైతన్య సంపదలకు క్షేత్రములు అయినవి. ఇదే విధముగా కాలానుగుణముగా అధ్యాత్మిక విచారధారలను మూడు మార్గాలలో అనుసరించే దార్శనిక చింతనులకు రణక్షేత్రము ఐనది.

షడ్దర్శనాలు ఉన్నవి. ఇవి పరమాత్మను చింతించుటకు, దర్శించుటకు, సమీపించుటకు మరియు ఐక్యమగుటకు గల ఆరు మార్గాలను నిర్దేశిస్తున్నవి. ఈ ఆరు మార్గాలు ప్రోత్సాహము, పరిజ్ఞానము, జ్ఞానము, పంక్తి క్రమము, తర్కము మరియు మౌలిక జ్ఞానములు అనునవి.

పూర్వ మీమాంసా : ఆత్మ సాక్షాత్కారము కొరకు వైదిక మార్గములో నిర్వహించే కర్మములను, యజ్ఞములను వివరించేది.

ఉత్తర మీమాంసా : ఉపనిషత్తుల మార్గములో బ్రహ్మపథమును చేరే పరిజ్ఞానమును వివరించేది.

సాంఖ్యము : అనగా విశ్వసృష్టికి కారణములైన 24 తత్త్వములను మరియు వీటికి మించిన ప్రకృతి మరియు పురుషుల సంయోగమును వివరించేది.

యోగము : అనగా కైవల్య పదమును చేరుటకు మనస్సును కేంద్రీకరించి ఏకాగ్రపరచి శుద్ధీకరించే ప్రక్రియ.

వైశేషికము : అనగా జగత్తు. సృష్టికి మూలములైన భూతములను మరియు వాటి స్వరూప స్వభావములను వివరించేది.

న్యాయశాస్త్రము : అదే విధముగా సత్యార్థ శోధనము కొరకు తార్కికమైన ఔచిత్యమైన బౌద్ధికమైన మార్గాలలో వివిధ సాక్ష్యాధారాల సాహాయ్యంతో వాద ప్రతివాదములతో నిరూపించే ప్రక్రియ. ఈ న్యాయశాస్త్రమును తర్క శాస్త్రము అని కూడా అంటారు.

శ్రీమద్భగవద్గీతా, వాస్తవంలో, షడ్దర్శనాలకు సోదాహరణము నిదర్శనము మరియు ప్రయోగాల ప్రతిరూపముగా ఉన్నది. కాలగమనంలో కొన్ని సహస్రాబ్దాలలో వచ్చిన తరాల పరంపరలలో వేద/ఉపనిషద్వాదులకు మరియు యోగ/ సాంఖ్యవాదులకు నడుమ వాదోపవాదాల సమరం కొనసాగినది. సాంఖ్య మరియు యోగవాదులు వైదిక ఉపనిషత్తుల వాదాలను బ్రాహ్మణిక వాదులు అంటూ అపహాస్యము చేస్తూ వచ్చినారు. అట్లే వేదిక/ఉపనిషద్వాదులైన ఋషులు, యోగ/ సాంఖ్యవాదములను నిరీశ్వర వాదములని తృణీకరించినారు.

ఈ రెండు మార్గాలకు చెందిన ఋషులు తత్త్వజ్ఞులు న్యాయ (తార్కిక) మరియు వైశేషికములను (మౌలిక దృక్పథం) సాధనములు ఆధారములుగా చేసికొని తమతమ వాదములే సరియైనవని నిరూపించుకొనసాగినారు. ఐతే వీరి వాదాలకు పరిష్కారములు ఇంతవరకు లభింపలేదు. రెండు మార్గాల వారు తమ తమ వాదములన సమర్థించుకొంటూ ఇతరుల వాదములను ఖండించుకొంటూ పలుశాస్త్ర గ్రంథాలను నిర్మించుకొన్నారు.

ఈ ఇరువాదముల వారి సైద్ధాంతిక సంఘర్షణల కారనంగా మహాభారతకావ్యము పలుమార్పు చేర్పులకూ సంకోచ వ్యాకోచాలకు చాలా గురికావలసి వచ్చినది.

సాంఖ్య/యోగ ఋషులు భారతంలోని పెక్కు వేదిక/ ఉపనిషత్తులకు అనుకూలముగా ఉన్న భాగాలకు తొలగించి తమ తత్త్వజ్ఞాన దృక్పథానికి అనుకూలమైన కొత్త అంశాలను చొప్పించినారు. ఇదే తీరుగా వేదిక/ఉపనిషదిక ఋషులు

కూడా యోగిక/సాంఖ్యవాదుల విచాఆలను భారతము నుండి తొలగించి వాటిని తమ సిద్ధాంతాలకు అనుకూలమైన విచారాలతో పూరించినారు. ఈ విధముగా భారత కావ్యవములో పెక్కు వివాదాస్పదాంశాలు చోటు చేసుకొన్నది.

"షడ్దర్శనాలైన పూర్వమీమాంస ఉత్తరమీమాంస న్యాయ వైశేషిక యోగ సాంఖ్య దర్శనాలూ మరియు వాటికి కర్తలైన జైమిని, బాదరాయణ, కాణాద, గౌతమ పతంజలి కపిల మహర్షులు తమతమ వాదములే సరియైనవనీ ఇతరులని సరియైనవి కావనీ అత్యంత శక్తివంతమైన తర్కములతో నిరూపించుకొన్నారు. గొప్ప దార్శనికుడైన బాదరాయణ మహర్షి బ్రహ్మసూత్రాలలో సైతము సాంఖ్యయోగమును పరబ్రహ్మమే" సకల జగత్తు సృష్టికి మూలము, ఆధారము మరియు అంతిమ గమ్యమని నిర్ధారించినారు.

పైన చెప్పిన ఆరుగురు ఋషులలో అందరి కన్నా బాదరాయణ ఋషి (కొన్ని సందర్భాలలో వ్యాసమహర్షిగా గుర్తింపబడినవాడు) తార్కిక శక్తికలవాడుగాను, బలాఢ్యుడుగాను గుర్తింపబడినాడు. అందువలన వేదాంతిక విచారములే ప్రబలమైన విచారములుగా స్థిరపడినవి.

ఏది ఏమైననూ వేదవ్యాసుని శ్రీమద్భగవద్గీతా ఆరు దర్శనాలను అంగీకరించి పూర్ణము చేసినది. శ్రీమద్భగవద్గీతా వేదిక ఉపషదనిక, సాంఖ్య, వైశేషిక పదార్థములతో సంయోగమైన రసాయనము. ఈ రసాయనము ఇతర రసాయనముల వలెనే సరసమైనది, సరళమైనది. ఇది వేదక్రాంతి బ్రహ్మవిద్య, ఉపనిషత్తులు, యోగశాస్త్రము, వాదోపవాదములు, జ్ఞానముల, సంకలనము. శ్రీమద్భగవద్గీతా అనేకత్వములలో ఏకత్వము మరియు ఏకత్వములో అనేకత్వము.

700 శ్లోకాలతో ప్రామాణికమైన శ్రీమద్భగవద్గీతా కల మనుష్య జాతికి ఉపకరించినది. 745 శ్లోకాల సమగ్రగీత పాఠములో 45 శ్లోకాలు అదనముగా ఉన్నవి. ఇవి ప్రముఖముగా ఉపనిషత్తుల నుండి సంగ్రహింపబడినవి. మరికొన్ని మహాభారతమునకు అనుకూతలముగా ఉన్న తార్కిక పరిష్కారాలుగా చేరినవి. ఈ 45 అదనపు శ్లోకాలు కొంతవరకు శ్రీమద్భగవద్గీతాను ఉపనిషత్తుల దిశ వైపు తీసుకొనిపోవుచున్నవి. ఐతే ఈ 45 అదనపు శ్లోకాలు మూలములోనివేనా లేక ప్రక్షిప్తములా ? ఇదే విధముగా ఇవి మూలములే అయి యుండి తొలగింపబడి మరల కలుపబడినవా ? ఏది ఏమైనా అవి గీత యొక్క మూల్యమును పెంచేవే అగుచున్నవి.

శ్రీమద్భగవద్గీతాలో 700 శ్లోకాలే సరిపోయే విధముగా ఉన్నవి. ఐతే ఈ 745 శ్లోకాల పాఠము ఉపనిషత్తుల వైపు మొగ్గు చూపుచున్నవి. ఈ కారణముగా ఈ 745 శ్లోకాల భోజపత్రి ఆదారిత సమగ్ర భగవద్గీత పఠితలకు సమర్పించబడుచున్నది. దీనిలో ప్రామాణికమైన 700 శ్లోకాలు కూడా లభించునట్టుగా 45 అదనపు శ్లోకాలతో కూర్చబడినది. అనగా దీనిలో 700 శ్లోకాల పాఠము మరియు 745 శ్లోకాల పాఠము మరియు 45 అదనపు శ్లోకాలు పఠితలకు అందింపబడుచున్నవి. ఈ మహాభారత మాన సమగ్ర శ్రీమద్భగవద్గీతాలో ఈక్రింది విశేషాలు ఉన్నవి.

1. అధ్యాయాల నామాలు 700 శ్లోకాల గీత పాఠములోని వలెనే అనగా అర్జున విషాద యోగము నుండి మోక్ష సంన్యాస యోగము వరకు యధాతథముగా పేర్కొనబడినవి. అదేవిధముగా ప్రతి శ్లోకానికి "సాంగ్ సుప్రీమ్" ఆంగ్లానువాదములను జోడింపబడినవి. ఈ ఆంగ్ల గీతములు కూడా సంస్కృత శ్లోకాల మాదిరిగానే లయబద్ధముగా పాడుకొనవచ్చును.
2. ఆంగ్లానువాద గీతాలు అంత్యప్రాసలతో కూర్చబడినవి.
3. ప్రతి అధ్యాయంలోని శ్లోకాల క్రమసంఖ్యలు ఆదిశంకరులవారి ప్రమాణిక గీతను అనుసరించే ఉన్నవి.
4. 45 అదనపు శ్లోకాలు స్థూలాక్షరాలతో కూర్పబడినవి. వీటి క్రమసంఖ్యలు రెండు వరుసలలో చూపబడినవి. మూల పాఠపు క్రమసంఖ్యలు కుడివైపుననూ మరియు 745 శ్లోకాల క్రమసంఖ్యలు ఎడవమవైపులో చూపబడినవి. స్థూలాక్షరాలలో కూర్చిన అదనపు శ్లోకాలకు ప్రత్యేక క్రమసంఖ్యలు ఇవ్వబడలేదు.
5. కొత్త శ్లోకాలు కొద్దిగా కుడివైపు కూర్చబడినవి. 700 శ్లోకాల పాఠపు (కుడివైపు గల) 700 క్రమసంఖ్యలను వరుసగా రెండు విధాలుగా చదువుకోవచ్చును. ఈ విధముగా ఈ రెండు పాఠాలు అవిరామముగా కూర్చబడినవి.
6. 700 శ్లోకాల గీతపాఠమునే చదువుకొనగోరువారు స్థూలాక్షరాలలోని అదనపు శ్లోకాలను విడిచిపెట్టవచ్చును. అలాగే

745 శ్లోకాల పాఠమును చదువగోరువారు అన్నింటినీ క్రమముగా చదువుకొనవచ్చును.

7. పఠితలు 700 శ్లోకాల పాఠము మరియు 745 శ్లోకాల పాఠము. ఈ రెండింటి విలువలను గమనింప గలరు. వీటిలోని 700 శ్లోకాలను ప్రమాణికముగాను మరియు అదనపు 45 శ్లోకాలను అధికముగాను స్వీకరింపవచ్చును.
8. శ్రీ బాదరాయణ మహర్షి పరబ్రహ్మ తత్త్వమును సాకారముగానూ నిరాకారముగానూ మరియు సాకార నిరాకారములుగానూ మూడు విధములుగా అభివర్ణించినట్లుగానే ఈ "సమగ్ర భగవద్గీత"ను కూడా 700 శ్లోకాల పాఠముగానూ, 745 శ్లోకాల పాఠముగాను మరియు 700/745 శ్లోకాల పాఠముగానూ కూర్పబడినదని గ్రహింపదగును.
9. ఈ రచయిత గీతపైన గల అన్ని పాఠాలను శోధించి పరిశోధించిన తరువాత శ్రీ ఆదిశంకరులవారు ప్రమాణీకరించిన 700 శ్లోకాల గీత పాఠము మూలమైనదనియు, తరువాతి 45 అదనపు శ్లోకాలు వీటి విలువను అధికము చేస్తున్నాయని అభిప్రాయపడుచున్నాడు. ఇందు ఆరు షడ్దర్శనాలు ముందు పుటలలో సమర్పింపబడినవి. వీటి సమక్షములో 700 శ్లోకాల ప్రమాణిక గీత పాఠము యొక్క సంపూర్ణతనూ మరియు సమగ్రతనూ గమనింపవచ్చును.
10. పఠితలు ఈ మహత్తరమైన "సమగ్ర భగవద్గీతా"ను పరిశీలించి తమ అభిప్రాయాలను, సమీక్షలను తెలియజేయగలరని ఆహ్వానిస్తున్నాను.
11. సంపూర్ణ భోజపత్రి గీతాలోని అన్ని శ్లోకముల పాఠబేధములను, క్రొత్త శ్లోకములు (55) మొత్తము చూడదలచుకొన్నావారు. సంపూర్ణ భోజపత్రి గీతా (పేజీ 280 నుండి పేజీ 385 వరకు) (పట్టిక-5)లో చూడగలరు.

పట్టిక 10 : సంపూర్ణ మహాభారతములోని శ్లోకాల గణాంకాలు

ప.నెం.	పర్వముల పేర్లు	ఉత్తరాది పాఠములోని	దక్షిణాది పాఠములోని	ఉవాచలు	మొత్తము
1	ఆది పర్వము	8890	736	1060	10686
2	సభా పర్వము	2813	1243	384	4440
3	వన పర్వము	12188	87	687	12963
4	విరాట పర్వము	2408	282	324	3026
5	ఉద్యోగ పర్వము	7056	76	574	7707
6	భీష్మ పర్వము	6022	77	267	6367
7	ద్రోణ పర్వము	9780	136	448	10365
8	కర్ణ పర్వము	5340	164	221	5733
9	శల్య పర్వము	3689	48	166	3904
10	సౌప్తిక పర్వము	809	1	44	854
11	స్త్రీ పర్వము	828	1	60	889
12	శాంతి పర్వము	14271	453	1131	15864
13	అనుశాసనిక పర్వము	7840	1970	1121	10931
14	అశ్వమేధిక పర్వము	2917	1299	403	4620
15	ఆశ్రమవాసిక పర్వము	1107	1	78	1187
16	మౌసల పర్వము	301	3	16	320
17	మహాప్రస్థానిక పర్వము	114	-	22	136
18	స్వర్గారోహణ పర్వము	218	-	11	229
మొత్తం	**18 అధ్యాయములు**	**86,600**	**6,584**	**7,033**	**1,00,217**

1. శ్రీమద్భగవద్గీతా మరియు సాంఖ్య దర్శనము

శ్రీమద్భగవద్గీతా లోని సాంఖ్య దర్శనము :

II-11 అశోచ్యానన్వశోచస్త్వంప్రజ్ఞావాదాంశ్చ భాషసే ।
గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితాः ॥

II-11 అశోక్యమందు శోకంబు జేతు
పైన ప్రజ్ఞా వాదనంబు జేతు
గతాగత జనుల గూర్చి ఎపుడు
శోకింపరు పండితులైన వారు

II-12 న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జపాధిపాः ।
న చైవ న భవిష్యామస్సర్వే వయమతः పరమ్ ॥

II-12 ఇతः పూర్వము లేనని వారెవరు కారు
అతः పరమందు యుండని వారు కారు
వారు వీరు మనమెప్పుడు యుండు వారు
ఇదియె సత్యము జనాధిప తెలిసి కొమ్ము

II-13 దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా ।
తథా దేహాన్తరప్రాప్తిర్ధీర స్తత్ర న ముహ్యతి ॥

II-13 దేహికి దేహంబున నెట్లు కల్గు
బాల్య యౌవ్వన ప్రౌఢ వృద్ధాప్య తనము
అట్లె దేహాంతర ప్రాప్తియును కల్గు
మరి వీరలుండరని ధీర శోకమేల

II-14 మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాः ।
ఆగమాపాయినోఽనిత్యాస్తాం స్తితిక్షస్వ భారత ! ॥

II-14 శీతోష్ణ సుఖదుఃఖముల రీతిన్
అనిత్యముల్ భార్యముల్ భారత !
వచ్చుచు పోవుచు నవి యుండును
శబ్ద స్పర్శాది విషయ సంయోగముల్

II-15 యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ ! ।
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే ॥

II-15 ఇహ లోక విషయములు భాధించవెవ్వాని
సుఖదుఃఖములందు నెవ్వాడు సమవర్తి
అతడు ముక్తికి యర్హుండు పురుషవర్య
పురుషులందు యుత్తమ పురుషుడగుచు

II-16 నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతः ।
ఉభయోరపి దృష్టోఽన్తస్త్వనయో స్తత్త్వదర్శిభిः ॥

II-16 సత్యమైన దానికి లేమీలేదు
సత్యము గానిచో యునికి లేదు
సత్యాసత్యముల యంతరార్థంబు
తత్వదర్శులకు సరి గోచరంబు

II-17 అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ ।
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి ॥

II-17 ఇది యంత వ్యాపించి యుండునేది
యవినాశమది యని తెలిసి కొనము
యట్టిదానికి నాశము చేయగల్గు
వాడెవ్వడు లేడెవ్వడర్హుండు గాడు

II-18 అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణः ।
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత ! ।

II-18 అంతము పొందు దేహంబు నిశ్చయంబు
అనంతముగ నుండు దేహధారి నిశ్చయంబు
నిశ్చయంబుల గూర్చి దుఃఖంబు తగదు తగదు
దుఃఖంబును వీడి యుద్ధము చేయ దగును

II-19 య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥

II-19 అది హంత యని యను కొనును యెవడు
అది హతము యని యను కొనును యెవడు
ఇద్దరు వారును తెలియువారు కారు
అది చంపదు మరి చంప బడదు

II-20	న జాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా న భూయః । అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే ॥	II-20	అది యెపుడును జన్మించదు మరణించ బోదు మొదలు యుండక మరల యుండునట్టిదిని కాదు అజము నిత్యము శాశ్వతము పురాణమ్ము శరీరము చంపబడిన నది చంపబడదు
II-21	వేదావినాశినం నిత్యం య ఏనమజమవ్యయమ్ । కథం స పురుషః పార్థ కం ఘాతయతి హన్తి కమ్ ॥	II-21	జనన మరణములు లేవటంచు కన నిత్యము నిజమవ్యయంబంచు దాని యర్థము సరిగ దెలియు వాడు దేని జంపు మరి దా చంపునెట్లు
II-22	వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి । తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥	II-22	జీర్ణ వస్త్రముల విడిచి నరుడు పరములు క్రొత్తవి గ్రహించు రీతి జీర్ణ శరీరములను వదలి వేసి వేరు దేహములు పొందు దేహి
II-23	నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః । న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః ॥	II-23	దానిని శస్త్రములు ఛిందించలేవు దాని నగ్నిశిఖలు మండి కాల్చలేవు దాని జలము చేరియు తడుప లేదు వీచి వాయువు గూడ యెండించ లేదు
II-24	అచ్ఛేద్యోయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ । నిత్యస్సర్వగతస్థాణురచలోఽయం సనాతనః ॥	II-24	ఛేదించ బడదు గాల్చబడదు తడుప బడదు ఎండించ బడదు సర్వగతమై స్థాణువై చేరి యుండు అచలంబు యది అతి సనాతనంబు
II-25	అవ్యక్తోఽయమచిన్త్యోఽయమవికార్యోఽయముచ్యతే । తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి ॥	II-25	వ్యక్తముగాదది చింతించ నలవి కాదు వికారములు నది నెంతయు నొందబోదు విశదీకరముగ వినుము తెలియు నీవు దుఃఖంబు తగదు నర్హంబు గాదు గాదు
II-26	అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ । తథాపి త్వం మహాబాహో నైవం శోచితు మర్హసి ॥	II-26	ఒక వేళ నీవు దానినని యట్లు గాక నిత్య జాతంబు నిత్యమృతంబనచు నీ మనసులో నింతయు దలిచితేని యప్పుడును దుఃఖంబు నర్హంబుగాదు వినుము
II-27	జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ । తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితు మర్హసి ॥	II-27	జన్మించువాడు మరణించు ధృవము మృతించిన వానికి జన్మంబు ధృవము అపుడు నీయపరిహార్యంబు గనుము దుఃఖంబు జేయ నర్హంబుగాదు వినుము
II-28	అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ! । అవ్యక్త నిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ॥	II-28	అవ్యక్తములు భూతములు ఆదియందు అవి వ్యక్తములు మధ్యన దేహరూపమందు అవ్యక్తములు దేహము నిధనమైన పిదప అవసరములు లేదు పరిదేవన అట్టివాని యందు
II-29	ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన మాశ్చర్యవద్వదతి తథైవచాన్యః । ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ॥	II-29	ఆశ్చర్యవదని కొండొకండు జూచుచుండు ఆశ్చర్యవదని నింకొకడు చెప్పుచుండు ఆశ్చర్యవదని వేరొకడు వినుచుండు నిశ్చయంబుగ దానినెవడు దెలియకుండు

II-30	దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత ! । తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి ॥	II-30	అది దేహి నిత్యమై అవధ్యమై సర్వ దేహముల వెల్గుచుండు సర్వభూతముల గురించి నీవు ఇపుడు దుఃఖింప నర్హంబు గాదు
II-31	స్వధర్మమపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి । ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే ॥	II-31	స్వధర్మమును పరికించి జూడ యుద్ధ త్యాగంబు యుక్తంబు గాదు సుధర్మమైన సంగరంబు కంటె శ్రేయమ్ము వేరెద్ది క్షాత్రునకు పార్థ
II-32	యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ । సుఖినః క్షత్రియాః పార్థ ! లభన్తే యుద్ధమీదృశమ్ ॥	II-32	ఉపపన్నమైనది యధృచ్ఛముగ అపావృతంబైన స్వర్గద్వారంబు సుఖవంతుడైన క్షాత్రునకు గాక వేరెవరికైననది దొరుకునా పార్థ
II-33	అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి । తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి ॥	II-33	ఒకవేళ నీవు ధర్మంబు విడిచి యుద్ధంబు జేయక ఇట్లుందు వేని స్వధర్మంబు మరి కీర్తియును వీడ పాపము పొందెదవు పరికింపు పార్థ
II-34	అకీర్తిం చాపి భూతాని కథయిష్యన్తి తేఽవ్యయామ్ । సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే ॥	II-34	చాల కాలమునుండు యపకీర్తి నీది చెప్పుకొందురు ముందరి ప్రజలు నీ రీతి మంచి మనుజునికి అపకీర్తి తగదు మరణంబుతో సమము నపకీర్తి పార్థ
II-35	భయాద్రణాదుపరతం మంస్యన్తే త్వాం మహారథాః । యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ॥	II-35	నిన్ను ఘనుడనియెడు నీమహారథులు రణమునుండి భయపడి పారితివటంచు తక్కువగా నిను చేసి తలచుచుందురు ఈ తక్కువ తనమది తగదోయి పార్థ
II-36	అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాహితాః । నిన్దన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ ॥	II-36	నీకు భయముండెడి నీ వైరిగణము దుర్భాషణంబుల దూషించ గలరు నీ సామర్థ్యమును నిందించ గలరు దాని కన్న దుఃఖంబు అది యేది పార్థ
II-37	హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ । తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ ! యుద్ధాయ కృతనిశ్చయః ॥	II-37	మరణించి నీవు స్వర్గంబు పొందెదు జీవించిన నీవు రాజ్యంబు చెందెదు కృత నిశ్చయుడవు యుద్ధమునకు కమ్ము పార్థ యుత్తిష్ఠిడవుచు రణమునకు రమ్ము
II-38	సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ । తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి ॥	II-38	సుఖ దుఃఖముల లాభనష్టముల జయాపజయముల సమముగా చూడు యుద్ధమునకు నీవు సిద్ధుడవుకమ్ము రణము జేసిన తగును దోషంబు లేదు
III-27	ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః । అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే ॥	III-27	ప్రకృతిజంబగు గుణము లెపుడు సర్వ కార్యంబులను చేయుచుండ అహంకారి విమూఢుడవివేకి వాడు తానె తగ చేయుచున్నట్లు తలచువాడు

III-28 తత్త్వవిత్తు మహాబాహో ! గుణకర్మవిభాగయోః ।
గుణా గుణేషు వర్తన్త ఇతి మత్వా న సజ్జతే ॥

III-28 వినుము మహాబాహు తత్వవేత్త యతడు
గుణముల కర్మల సరిగ విభజించుచుండు
గుణములు గుణముల వర్తించు ననుచు
మనమున దెలిసి మమత్వమును వీడు

III-29 ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు ।
తానకృత్స్నవిదో మన్దా న్కృత్స్నవిన్న విచాలయేత్ ॥

III-29 కృతకృత్యుడగు వాడు చలియింప రాదు
కృతకృత్యులు గాని మంద మతులైన వారి
ప్రకృతి గుణములచే సమ్మూఢులైన వారి
గుణ కర్మములందు నాసక్తులగు వారె నెపుడు

III-30 మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మ చేతసా ।
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ॥

III-30 ఆధ్యాత్మమగు నీ మనము తోడ
సర్వకర్మలు నా యందు సన్యసించి
నిరాశివై నిర్మమమత్వంబు తోడ
జ్వరము వీడుము యుద్ధంబు నాడు

III-31 యే మే మతమిదం నిత్యమనుతిష్ఠన్తి మానవాః ।
శ్రద్ధావన్తోఽనసూయన్తో ముచ్యన్తే తేఽపి కర్మభిః ॥

III-31 ఏ మనుజుండు మతములిట్టి నావి
నిత్యము సరిగ ననుసరించు చుండు
శ్రద్ధావంతుడై ననసూయా వంతుడగుచు
యతడు కర్మముల నుండి ముక్తిచెందు

III-32 యే త్వేతదభ్యసూయన్తో నానుతిష్ఠన్తి మే మతమ్ ।
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః ॥

III-32 ఏ మనుజుండు మతము లిట్టి వాని
నసూయతో తాననుసరించకుండు
సర్వ జ్ఞాన విమూఢుడై నవివేకుడగుచు
యతడు నష్టపడు బంధమ్ము వీడలేడు

III-33 సదృశం చేష్టతే స్వస్యాఃప్రకృతేర్జ్ఞానవానపి ।
ప్రకృతిం యాన్తి భూతాని నిగ్రహః కిం కరిష్యతి ॥

III-33 ప్రకృతి సదృశంబుగనె దాను
నడచు జ్ఞానవంతుడైన గూడ
ప్రకృతి వెంటనే భూతంబులు
నిగ్రహమేమి చేయు నపుడు

III-34 ఇన్ద్రియస్యేన్ద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ ।
తయోర్న వశమాగచ్ఛేత్తౌ హ్యస్య పరిపన్థినౌ ॥

III-34 ఇంద్రియ యింద్రియార్థముల యందు
రాగద్వేషములు స్థిరమంది యుండు
వానివశమును నెవరు చెందవలదు
రాగద్వేషములు బల రిపులు ప్రజల

III-35 శ్రేయాన్ స్వధర్మో విగుణఃపరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయఃపరధర్మో భయావహః ॥

III-35 స్వధర్మమే శ్రేయమది విగుణమైయున్న
పరిపాటించి యున్న పర ధర్మమ్ముకన్న
స్వధర్మమున నిధనమ్ము శ్రేయమ్ము
పర ధర్మము చాల భయ కారకమ్ము

అర్జున ఉవాచ :

III-36 అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః ।
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ ! బలాదివ నియోజితః ॥

వ. అంత తెలిసి కొనుచున్న వాడు దెలిసిన వానికిట్లనియె :

III-36 అంత దేనిచే ప్రయుక్తుడగుచు నపుడు
మనుజుండు పాపమును జేయుచుండు
బలవంతముగ నియోజించబడుచు
దాను దలుపకుండగనే వార్ష్ణేయ అతడు

శ్రీ భగవానువాచ :

III-37 కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః ।
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్ ॥

వ. అంతా తెలిసినవాడు తెలుసుకొనుచున్న వానికిట్లనియె :

III-37 కామంబు మరి నదియె క్రోధంబు
రజో గుణమున కది యాట పట్టు
తృప్తిలేని తిండిపోతు పాపకారి
కామంబు మనిషికి పరమవైరి

III-38	ధూమేనావ్రియతే వహ్నిర్యథాఽఽదర్శో మలేన చ । యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్ ॥	III-38	ధూమంబు దానది గప్పువహ్ని మలినంబు గప్పు దర్పణంబు మాయ పూర్తిగ గప్పు శిశువు కామంబు గప్పు మనిషి బుద్ధి
III-39	ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా । కామరూపేణ కౌన్తేయ దుష్పూరేణాన లేన చ ॥	III-39	నిండక కారెడు ఘటము ఆగక కోరెడు ననలంబు జ్ఞానికి చేరెడు శాత్రవుండు కామంబు చేరెడు బుద్ధి గప్పు
III-40	ఇన్ద్రియాణి మనోబుద్ధిరస్యాధిష్ఠానముచ్యతే । ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్ ॥	III-40	ఇంద్రియములు మనము బుద్ధి కామమునకు తగుస్థలము చూడ తాను జేరు స్థలముల తిప్పికొట్టి నది జ్ఞానమును కప్పి మోహపెట్టు
III-41	తస్మాత్త్వమిన్ద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ !। పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥	III-41	కావున భరత శ్రేష్ఠ నీవు నెపుడు ఇంద్రియముల నియమంబు బెట్టి జ్ఞానవిజ్ఞాన నాశంబు జేయు నట్టి కామమును పూర్తిగా వదలి వేయు
III-42	ఇన్ద్రియాణి పరాణ్యాహురిన్ద్రియేభ్యః పరం మనః । మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః ॥	III-42	ఇంద్రియములు చూడ నెంత జాల ఘనము ఇంద్రియముల కంటె మనము నెంతో ఘనము పొందుగను మనము కన్నను బుద్ధి ఇంక ఘనము బుద్ధి కన్న నేది ఘనము నది పరమంబు వినుము
III-43	ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా । జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥	III-43	బుద్ధి కన్న పరమైన దానిని నీవు తెలిసి ఆత్మ బుద్ధి చేత మనము నరికట్టి యుంచి కామరూపంబున నున్న కష్ట సాధ్యమైన మహాశత్రుని మసి చేయు మహా బాహు
IV-6	అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్ । ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥	IV-6	అజుడ నేనైన నవ్యయాత్ముడనైన గూడ అన్ని భూతములకు నీశ్వరుండనైన గూడ అధిష్ఠించుచు స్వంత ప్రకృతిని నేను ఆత్మ మాయతో సంభవించు చుండు
IV-7	యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత !। అభ్యుత్థానమధర్మస్య తదాఽఽత్మానం సృజామ్యహమ్ ॥	IV-7	ఎపుడెపుడు ధర్మమునకు కల్గుహాని ఎపుడైన నధర్మము దల యెత్తెనేని అపుడు నన్ను నేను సృజియించు కొనుచు కాపాడి సలిపెద క్లిష్ట సమయమందు
V-28	యతేన్ద్రియ మనోబుద్ధి ర్మునిర్మోక్ష పరాయణః । విగతేచ్ఛాభయక్రోధో య స్సదాముక్త ఏవ సః ॥	V-28	ఇష్టము భయములన్ని వీడి క్రోధంబు పూర్తిగ విడిచి వేసి ముని మోక్ష పరాయణుండు సంయమి సదా యుక్తుడతడు
V-29	భోక్తారం యజ్ఞతపసాం సర్వలోక మహేశ్వరమ్ । సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి ॥	V-29	సర్వ యజ్ఞ తపముల భోక్త యనియు సర్వలోక మహేశ్వరంబు ననియు సర్వ భూతముల సహృదయంబనియు నా రూపంబు దెలియ శాంతి కలుగు

VI-3 ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।
యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥

VI-3 యోగారురుక్ష మునికి నెపుడు
సుకారణంబు కర్మంబు నగును
యోగారూఢ సంయమికి నెపుడు
సుకారణంబు శమంబు నగును

VI-6 బన్ధురాత్మాఽఽత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః ।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥

VI-6 తనకు దానుయె భాంధవుండు
తన మనము దన జేత నుండ
తనకు దానుయె శాత్రవుండు
తన మనము దన చేయి వీడ

VI-7 జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణ సుఖదుఃఖేషు తథా మానావమానయోః ॥

VI-7 మనము జేతనుండి ప్రశాంతుడైన వాడు
ఊష్ణ శీతలములందు సుఖ దుఃఖమందు
మాన మందు మరి నవమానంబు నందు
దాను పరమాత్మ గూడి సమాహితుడు

VI-8 జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః ॥

VI-8 జ్ఞానవిజ్ఞాన దృప్తాత్ముడై యుండు వాడు
దాను కూటస్థుడు విజితేంద్రియుండు వాడు
మన్ను గడ్డలు సువర్ణము లొకటైన వాడు
వినుము యోగి యోగారూఢుడతడు

VI-10 యోగీ యుఞ్జీత సతతమాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మ నిరాశీ రపరిగ్రహః ॥

VI-10 ఏకాకి యై యత చిత్తాత్ముడై
ఏకాంతమున సపరిగ్రహుడై
యింక నిరాశియై సతతమాత్మ
లగ్నమొనరించు వాడు యోగి

VI-15 యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ నియతమానసః ।
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి ॥

VI-15 ఇట్లాత్మ నెపుడు సరిగ నిలిపి
నియత మానసుడగుచు యోగి
పరమ నిర్వాణ సమంబు శాంతి
నాయందు నిలచిన దాని పొందు

VI-18 యదా వినియతం చిత్త మాత్మన్యేవావతిష్ఠతే ।
నిస్స్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥

VI-18 చిత్తమెపుడు వినియతంబు నైన
ఆత్మ యందది సుస్థిరంబు నగును
పూర్తి కామ నిస్పృహ కలుగు నెపుడు
నతని యోగి యంద్రు సరిగ నపుడు

VI-19 యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ॥

VI-19 గాలి లేని చోట నిలిచి యుండు
దీపమునుపమ జేసి జనులు
వాసనలు లేని యోగభ్యాసి యొక్క
యత చిత్తమును దలచు చుంద్రు

VI-20 యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥

VI-20 ఎందు యోగసేవన్ నిరుద్ధమైన చిత్తంబు
పొందు యెచటన్ యుండి పరమ శాంతంబు
అందు నెచటన్ చూచునాత్మ నాత్మ యందు
చెందు చుండు నెచటన్ నది యాత్మానందంబు

VI-25 శనైః శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చిన్తయేత్ ॥

VI-25 స్వంత ధైర్యమను గృహము చేరి యుండి
యంత యంతకు లోన విరమించు చుండి
సాంతము బాహ్యముల మరిచి యుండి
అంతరంగపు గుడిలోన నాత్మనాత్మతలుపు

VI-27	ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ । ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్ ॥	VI-27	చల్లగ శాంతమైన మనము వాడు ఎల్లన రజో గుణము విడుచు వాడు కల్మషము వీడి బ్రహ్మ భూతు డౌను ఇల యోగియై పొందు పరమ సుఖము
VI-29	సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని । ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ॥	VI-29	సర్వ భూతముల యందు దనను బాగ సర్వ భూతములను దన యందు గూడ సరి చూచు యోగ యుక్తాత్ముడైన వాడు సర్వత్రముల యందు సమదర్శి యగును
VI-32	ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యో ఽర్జున ! । సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥	VI-32	సర్వ జనులు దన తోడ సమమము ననుచు మరి సుఖదుఃఖముల యందు నెపుడు సర్వ సమము సాగించుచుండు నెవడు పరమ మనిషి యోగి వరుడు నతడు చూడ
VII-4	భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవచ । అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ॥	VII-4	చక్క భూమి జలంబు ననలంబు వాయు నాకాశంబు మరియును మనము బుద్ధి నింక నహంకారము నది గూడ గలసి ప్రకృతి విభాగములు నవి అష్ట విధము
VII-5	అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్ । జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ॥	VII-5	ప్రకృతి యట్టిది వట్టిది నిజము జూడ మీరి దానికంటె ఉత్తుమంబైన దాని ధరించి జగమును జీవభూతమైన దాని పరమ శ్రేష్ఠమైన దాని నెరుగు మిపుడు
VII-7	మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ । మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥	VII-7	అన్యంబు నాకన్న పర తరంబు ధనంజయ లేదు కొంచెమైన కన్న సూత్రంబువల్ల మణి గణంబు మణి మాల నావలన నీ జగంబు
VII-8	రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః । ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥	VII-8	నీరంబు నందుండు రసము నేను సూర్య చంద్రుల యందు వెలుగు నేను సర్వ వేదము లందు ప్రణవ మేను సర పౌరుషంబు ఖే శబ్దంబు నేను
VII-9	పుణ్యో గన్ధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ । జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ॥	VII-9	ఈ పృథ్వి యందుండు పుణ్య గంధంబు నేను విభావసమందు దేజ యుష్ణంబు నేను దాపనుల యందు గల దపంబునేను యొప్ప సర్వ భూతముల జీవంబు నేను
VII-10	బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్ । బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్ ॥	VII-10	సర్వ భూతముల యొక్క బీజంబు నేను పార్థ సనాతనంబు సర్వమూలంబు నేను చేరి బుద్ధి మంతుల యొక్క బుద్ధి నేను మరి దేజస్వుల యందు దేజంబు నేను
VII-11	బలం బలవతాం చాహం కామరాగ వివర్జితమ్ । ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ! ॥	VII-11	బలము, కామ రాగ వివర్జితము యైన బలవంతులందుండు బలము నేను యిల భూతముల కామమధర్మ విరుద్ధమైన మేలు యైనట్టి భూత కామంబు నేను

VII-12	యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే । మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి ॥	VII-12	ఏవి సాత్విక భావంబు గలిగి యుండు ఏవిమరి రజస్తమ భావములు కలిగియుండు యవి యన్నినావలన కలిగియుండునే గాని యవియన్ని నన్నంట బోవు
VII-13	త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం జగత్ । మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్ ॥	VII-13	ఈ త్రిగుణముల భావముల యందు సర్వ ప్రాణులు చాల మునిగి యుండి పరి మోహితమై ఎంత తెలియంగ లేరు వేరు వాని కన్న నేను వేరు మరి అవ్యయంబు
VII-14	దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా । మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే ॥	VII-14	నన్ను వారు దెలియ లేరు ఎల ననిన గుణ మయము దైవికము నాదు మాయ కన దాట కష్టంబు నదియు లోతునీరు విన నా శరణను తెప్పతో దాట గలరు
VIII-3	అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే । భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ॥	VIII-3	అందురు అక్షర పరమంబును బ్రహ్మంబు యనుచు అందురు స్వభావమును మరి ఆధ్యాత్మమనుచు భూతభావంబులకు ఉద్భవ కారకంబునేది నేది విసర్గమై నుండును నది కర్మంబునండ్రు
VIII-4	అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ । అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥	VIII-4	క్షరభావంబేది యది అధి భూతంబు నండ్రు పురుషుండు నతని నధిదైవంబు నండ్రు మరియీ దేహమున నన్నె అధియజ్ఞుడండ్రు అరయు దేహభృతాంవర వాని విధము లిట్లు
IX-6	యథాఽఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్ । తథా సర్వాణి భూతాని మత్థానీత్యుపధారయ ॥	IX-6	యెట్లు యాకాశస్థితమై నిత్యమై యుండు యిల వాయువు గొప్పది సర్వత్ర చారణంబు యట్లు సర్వ భూతములు నా యందు నుండు కలుగు సర్వ భూతములు నా వలన వినుము
IX-7	సర్వభూతాని కౌన్తేయ ! ప్రకృతిం యాన్తి మామికామ్ । కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥	IX-7	సర్వ భూతములు నీవు కౌంతేయ జూడ క్షరమగుచు నుండి కల్ప క్షయము నందు నా ప్రకృతి యందు నంత యిమిడి యుండు తిరిగి కాల్పాది నేను వాని సృజియించుచుండు
IX-8	ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః । భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥	IX-8	ప్రకృతి వశంబులు నవియు గాక నా ప్రకృతిని నేనవష్ఠంబు జేసి నే సృజియించుదు మరల మరల సర్వ భూతములను తడవ తడవ
IX-9	న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనంజయ ! । ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు ॥	IX-9	మరి యధ్యక్షుడరడనై నేను యుండ నేను దాసీను వలె నాసీనుడగుదు నన్ను ఆ కర్మము యెపుడు గూడ ధనంజయ యింతయు బంధించ లేదు
IX-10	మయాఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ । హేతునా ! నేన కౌన్తేయ జగద్విపరివర్తతే ॥	IX-10	మరి యధ్యక్షుడనై నేను యుండ ప్రకృతి సృజియించు చుండు చరాచరము నంతయును గూడ పరివర్తించుచుండు జగము యంత

IX-11	అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్ । పరం భావమజానన్తో మమ భూతమహేశ్వరమ్ ॥	IX-11	అవివేకులు నా గూర్చి మూఢ జనులు అవతారి యైన మనుష్య రూపి యైన సర్వ భూతమహేశ్వరుండనైన నన్ను అవమానంబు జేయు చుండు వారు
IX-12	మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః । రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః ॥	IX-12	మోఘాశా పరులు మోఘ కర్మము జేయు వారు మోఘ జ్ఞానులు మోహమును జెందు వారు యజ్ఞాన జనులు మరియు బుద్ధి లేని వారు ప్రకృతులు యసుర రాక్షస మగుచు చెలగు వారు
IX-13	మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః । భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥	IX-13	మహాత్ములు వారు మంచి పనులు చేయు వారు మహా జ్ఞానులు మోహంబు యంత జెంద లేరు మహా జనులు మరి నాయందు బుద్ధి కలుగు వారు మహా దివ్య ప్రకృతి కల్గి పార్థ నన్ను భజించువారు
X-20	అహమాత్మా గుడాకేశ ! సర్వభూతాశయస్థితః । అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ ॥	X-20	నేను యాత్మను గుడాకేశుండ వినుము సర్వభూతాశయ స్థితము నేనుందు ఆది నేను మరియు నేను మధ్యంబు సర్వ భూతములకు నేను అంతంబు
X-32	సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున ! । అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ॥	X-32	మొట్ట మొదలు నేను సర్గముల యందు అర్జున ఆద్యంబు నేను నేను యంతంబు ఆధ్యాత్మ విద్య నన్ని విద్యల యందు ప్రవదమును నేను వాదముల యందు
XIII-1	ఇదం శరీరం కౌన్తేయ ! క్షేత్రమిత్యభిధీయతే । ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥	XIII-1	తెలియు శరీరమును క్షేత్రమంద్రు తెలిసిన దాని వాని క్షేత్రజ్ఞుడంద్రు తెలిసిన వారికివి రెండు దెలియు తెలియ జెప్పెద నీవు దెలిసి కొనుము
XIII-2	క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ! । క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తజ్జ్ఞానం మతం మమ ॥	XIII-2	సర్వ క్షేత్రములందు వెలిగియున్న క్షేత్రజ్ఞుడ నేను భారత నీవు కన్న క్షేత్ర క్షేత్రజ్ఞుల జ్ఞానంబదియె జూడ పరమ జ్ఞానంబు చాల తరచి చూడ
XIII-3	తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ । స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥	XIII-3	క్షేత్రంబు యెట్లు దాని విధము లెట్లు యది పుట్టెనెట్లు దాని వికారంబు యెట్లు క్షేత్రజ్ఞుడెట్లు నతని ప్రభావ మెట్లు కొంత జెప్పెద నీకిపుడు వినుము నిట్లు
XIII-6	ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సఙ్ఘాతశ్చేతనా ధృతిః । ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్ ॥	XIII-6	కోరిక ద్వేషంబు సుఖము దుఃఖంబు మరియు సంఘటన ధృతి చేతనంబు చేరి వీని సముదాయంబు సవికారంబు నీరీతి క్లుప్తముగ వినుము క్షేత్రమ్ము
XIII-7	అమానిత్వ మదమ్భిత్వ మహింసా క్షాన్తిరార్జవమ్ । ఆచార్యోపాసనం శౌచం స్థైర్య మాత్మవినిగ్రహః ॥	XIII-7	అదంబిత్వమ్ము యమానిత్వమ్ము క్షాంతి యహింసా యార్జవమ్ము శుద్ధియు యాచార్యోపాసనమ్ము ఆత్మ వినిగ్రహమ్ము స్థైర్యమ్ము

XIII-19 ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతి సంభవాన్ ॥

XIII-19 ప్రకృతికి మరి పురుషునికి గూడ
అరయ ఆది లేదెంత చూడ
మరి గుణ వికారములన్ని గూడ
ప్రకృతి సంభవములు ఎంచి జూడ

XIII-20 కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।
పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥

XIII-20 కార్య కారణ కర్తృత్వమందు
ప్రకృతి హేతువని యందురందు
మరి సుఖ దుఃఖ భోక్తృత్వ మందు
పురుషుండు హేతువందురిందు

XIII-21 పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ ।
కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు ॥

XIII-21 ప్రకృతి యందుండి పురుషుండు
ప్రకృతిజంబులగు గుణము లందు
కారణంబు నది గుణ సంగంబు
మరి సదసద్యోని జన్మ పొందటంబు

XIII-22 ఉపద్రష్టాఽనుమన్తా చ భర్తా భోక్తా మహేశ్వరః ।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥

XIII-22 పురుషుండు దాను దేమ మందుండి గూడ
పురుషుండు వేరు దేహముకు జూడ
పరమాత్మ పురుషుండు దేహమ్ము నందు
భర్త భోక్తయు సాక్షి పరమేశ్వరుండు

XIII-23 య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైః సహ ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే ॥

XIII-23 ప్రకృతి యది గుణ సహితంబు ననియు
పురుషుండు దేహమున సాక్షి యనియు
సరి తెలిసి యున్న వాడు తెలియు వాడు
మరల వాడెప్పుడును దాను పుట్టబోడు

XIII-24 ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా ।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥

XIII-24 కొందరు తమ యాత్మ ధ్యానంబు వలన
ఆత్మను యాత్మ యందు తెలియ గలరు
కొందరు వారు సాంఖ్య యోగంబు వలన
కొందరు మరి కర్మ యోగంబు వలన

XIII-25 అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే ।
తేఽపి చాతి తర న్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥

XIII-25 మరి కొందరు యిట్లు తెలియలేని వారు
వేరు వారి నుండి విని యుపాసించు వారు
దా శ్రుతి పరాయణులైనట్టి వారు కూడ
యా మృత్యువును తుది తరియించువారు

XIII-26 యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజఙ్గమమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ ! ॥

XIII-26 స్థావర జంగమంబులు కించిత్తు గూడ
యేవి గల్గుచున్నవి యన్నియును గూడ
మరి క్షేత్ర క్షేత్రజ్ఞుల సంయోగంబు వల్ల
అవును గల్గు భరతర్షభ దానిదెలియు

XIII-27 సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్ ।
వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి ॥

XIII-27 సరి సమముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి యుండు పరమేశ్వరంబు
మరి నవి నశించినను దా నాశంబుగాదు
నరయ నట్లు జూచు వాడు సరి చూచు వాడు

XIII-30 యదా భూతపృథగ్భావమేకస్థ మనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥

XIII-30 వేరని భూతములు యనిపించు చుండు
పరమున భూతములు ఏకస్థముండు
పరము నుండి భూతములు విస్తరించు
నరయ నట్లు జూచు వాడు బ్రహ్మ పొందు

XIII-32	యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం నోపలిప్యతే । సర్వత్రావస్థితో దేహే తథ్థాఽఽత్మా నోపలిప్యతే ॥	XIII-32	ఏ యెట్లు సర్వ గతమై సూక్ష్మమైనందు వలన నా యాకాశము దేని చేత నంట బడదు ఆ యట్లు సర్వావస్థితమై దేహమందు వున్న ఈ యాత్మ యెపుడు దేని చేత నంట బడదు
XIII-33	యథాప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః । క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ! ॥	XIII-33	స్వ ప్రకాశమై దాను వెలుగుచున్నందు వలన సర్వ లోకముల వెలిగించు ప్రభాకరుడు నా రీతి స్వయము ప్రకాశింప జేయు చుండు సర్వ క్షేత్రముల దన వెలుగు తోన విభుడు
XIII-34	క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా । భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాన్తి తే పరమ్ ॥	XIII-34	క్షేత్ర క్షేత్రజ్ఞుల నంతరంబు నట్లు దా తెలియు నెవరు జ్ఞాన చక్షు తోన భూత ప్రకృతి మోక్షము తోవ దెలియ చెందుచుండ్రు దాము పరమంబు వారు
XIV-1	పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ । యజ్ఞాత్వా మునయస్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥	XIV-1	మరల చెప్పెద నీకు మంచి జ్ఞానమ్ము వినుము మునులు దానిని దెలియ మోక్ష స్థానంబు స్థిరము
XIV-2	ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః । సర్గేఽపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ ॥	XIV-2	అట్టి ధర్మముల నుండి నట్టి జ్ఞానమును జూడ అది పుట్టుకయు లేదు అంతపు నాశంబు గూడ
XIV-3	మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్గర్భం దధామ్యహమ్ । సమ్భవస్సర్వభూతానాం తతో భవతి భారత ॥	XIV-3	మహద్బ్రహ్మ నాయోని మరియు నాది బీజంబు సర్వ బూతములందు సంభవము నిజంబు
XIV-4	సర్వయోనిషు కౌన్తేయ ! మూర్తయస్సమ్భవన్తియాః । తాసాం బ్రహ్మ మహద్యోని రహం బీజప్రదః పితా ॥	XIV-4	ఎందు నెందున గూడ నెవరేరు పుట్టుదురు దల్లి దండ్రియును నేను దగ నాకు పట్టుదురు
XIV-5	సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః । నిబధ్నన్తి మహాబాహో ! దేహే దేహినమవ్యయమ్ ॥	XIV-5	సత్త్వ రజ స్తమములు సరి ప్రకృతిన బుట్టి బంధమగు దేహికిని పట్టి దేహమున జుట్టి
XIV-6	తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశకమనామయమ్ । సుఖసఙ్గేన బధ్నాతి జ్ఞానసఙ్గేన చానఘ ॥	XIV-6	సత్త్వంబు వెల్గు స్వచ్ఛంబు సరి చేయదది హాని చాలనిచ్చును సుఖము జ్ఞాన బంధమది గాని
XIV-7	రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సఙ్గసముద్భవమ్ । తన్నిబధ్నాతి కౌన్తేయ ! కర్మసఙ్గేన దేహినమ్ ॥	XIV-7	రజమాస్తకుల గుట్ట రంగు కోరికల పుట్ట నర దేహినది పట్ట నిజ కర్మముల పిట్ట
XIV-8	తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్ । ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత ! ॥	XIV-8	తమస్సజ్ఞానపు మూట దేహికి మోహంపు దోట ప్రమాదముల బాట పట్టించు నిద్రనది మాట
XIV-9	సత్త్వం సుఖే సఞ్జయతి రజః కర్మణి భారత ! । జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సఞ్జయత్యుత ॥	XIV-9	సత్త్వమది సుఖమిచ్చు చేరి కర్మంబు రజము తమము జ్ఞానము గప్పు దప్పు చేయించు నిజము
XIV-10	రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత ! । రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా ॥	XIV-10	సత్త్వంబు సరియణచు చేరి రజంబు తమము రజస్సు సత్త్వతమముల రజస్సత్త్వముల తమము
XIV-11	సర్వద్వారేషు దేహేఽస్మి న్ప్రకాశ ఉపజాయతే । జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం సత్త్వమిత్యుత ॥	XIV-11	ఎపుడు దేహ ద్వారములు యెరుకతో వెల్గుచుండు అపుడు సత్త్వమది యందున పెరిగి యుండు
XIV-12	లోభః ప్రవృత్తి రారమ్భః కర్మణామశమః స్పృహా । రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతవర్షభ ! ॥	XIV-12	ఆశ ప్రవృత్తి లోభమ్ము నశాంతి పనుల లొల్లి కానుపించు నెపుడు కల్గును రజము లొల్లి
XIV-13	అప్రకాశో ఽప్రవృత్తి శ్చ ప్రమాదో మోహ ఏవ చ । తమస్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన ! ॥	XIV-13	మూర్ఖత చీకటి మరి మోహంపు హాని జడత మనుజునకు కలుగు మీరని తమము చేత

XIV-14	యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రళయం యాతి దేహభృత్ । తదోత్తమవిదాం లోకా నమలాన్ప్రతిపద్యతే ॥	XIV-14	మనుజు డెప్పుడు బోవు మరి సత్త్వ మందినంత మంచి లోకము చెందు మహాత్ముల చేరు నంత
XIV-15	రజసి ప్రళయ గత్వా కర్మసఙ్గిషు జాయతే । తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే ॥	XIV-15	రజము నందున బోవ రాజసికుల చేరు తమము నందున బోవ తామసికుల చేరు
XIV-16	కర్మణస్సుకృతస్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలమ్ । రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్ ॥	XIV-16	సుకృత కర్మల జేయ స్వచ్ఛంబు సత్త్వ ఫలము దుఃఖంబు రజో ఫలము తమము ఫలము తమము
XIV-17	సత్త్వాత్సఞ్జాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ । ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞాన మేవ చ ॥	XIV-17	సత్త్వంబు నిచ్చు జ్ఞానమ్ము సరిగ రజసు లోభమ్ము మరపు భ్రమయు నిచ్చు మరి మోహమ్ము తమము
XIV-18	ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాః । జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః ॥	XIV-18	పైకి బోవును సాత్త్వికి పీఠిమధ్యనే రాజసి నీచ గుణము వలన జేరు కిందకే తామసి
XIV-19	నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టా ఽనుపశ్యతి । గుణేభ్య శ్చ పరం వేత్తి మద్భావం సో ఽధిగచ్ఛతి ॥	XIV-19	గుణము కాక ఇంకేరు కర్త ఏవరు కాలేరు దేహి దాను యజమాని దేలి గుణము పాలేరు
XIV-20	గుణానేతానతీత్యత్రీన్ దేహీ దేహసముద్భవాన్ । జన్మమృత్యుజరాదుఃఖై ర్విముక్తో ఽమృతమశ్నుతే ॥	XIV-20	కడు దేహ సముద్భవము గురి చేయునట్టి మూడు గుణములకు దాను యతీతుడెవడు వాడు జన్మ మృత్యువు జరా దుఃఖముల గూడ విడచి యమృతత్వంబు పొందగలడు

శ్రీ భగవానువాచ :		**వ.**	**శ్రీ భగవానుడిట్లనియె :**
XV-1	ఊర్ధ్వ మూలమధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్ । ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥	XV-1	ఊర్ధ్వమూలంబు నధః శాఖంబు అందు రశ్వత్థము నవ్యయంబు చంధములు దేనివి పర్ణములు అద్దాని తెలియ వేదములు దెలియు
XV-2	అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్యశాఖాః గుణప్రవృద్ధా విషయప్రవాలాః । అధశ్చ మూలాన్యనుసన్తతాని కర్మానుబన్ధీని మనుష్యలోకే ॥	XV-2	పైన క్రిందకు పెరిగి వ్యాపించు శాఖలుండు గుణ ప్రవృద్ధ విషయముల చిగురు లుండు మనుష్య లోక కర్మ బంధమగుచు నుండు అను సంతతములై కింద మీద వేరులుండు
XV-3	న రూపమస్యేహ తథోపలభ్యతే నాన్తో న చాదిర్నచ సమ్ప్రతిష్ఠా । అశ్వత్థమేనం సువిరూఢమూలమ్ అసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్వా ॥	XV-3	ఆదాని రూపము ఇహ దెలియ రాదు ఆది యంతము లేదు సంప్రతిష్ఠ లేదు పెద్ద సువిరూఢ మూలమశ్వత్థమైన దాని చేధించి ధృఢమైన నసంగ శస్త్రంబు చేత
XV-16	ద్వావిమౌ పురుషౌ లోకే క్షర శ్చాక్షర ఏవ చ । క్షరస్సర్వాణి భూతాని కూటస్థో ఽక్షర ఉచ్యతే ॥	XV-16	పురుషులు లోకమున రెండు తీర్లు క్షరాక్షరులు సరి వారి వారి పేర్లు సర్వ భూతములవి క్షరము జూడు నరయ నందు కూటస్థుడక్షరుండు

అర్జున ఉవాచ :		**వ.**	**పురుషుడైన అర్జునుండిట్లనియె :**
XVII-1	యే శాస్త్రవిధిముత్సృజ్య యజన్తే శ్రద్ధయా ఽన్వితాః । తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః ॥	XVII-1	శాస్త్రములను దెలియ లేక నెవరు శ్రద్ధన్వితులై జీవించు చుండ్రు అంత కృష్ణ యానిష్ఠ లేమి యుగను సత్త్వమ్ము యగున లేక యగున రాజసమ్ము

శ్రీ భగవానువాచ :

XVII-2 త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ॥

XVII-3 సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత ! ।
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధ స్స ఏవ సః ॥

XVII-4 యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః ।
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః ॥

XVII-5 అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః ।
దమ్భాహఙ్కారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥

XVII-6 కర్శయ న్తశ్శరీరస్థం భూతగ్రామమచేతసః ।
మాం చైవాన్తశ్శరీరస్థం తాన్విద్ధ్యాసుర నిశ్చయాన్ ॥

XVII-7 ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః ।
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు ॥

XVII-8 ఆయుస్సత్త్వబలారోగ్య సుఖప్రీతివివర్ధనాః ।
రస్యాస్స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః ॥

XVII-9 కట్వామ్ల లవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః ।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకాఽమయప్రదాః ॥

XVII-10 యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్ ।
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్ ॥

XVII-11 అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే ।
యష్టవ్యమేవేతి మన స్సమాధాయ స సాత్త్వికః ॥

వ. పురుషోత్తముడైన భగవానుడిట్లనియె :-

XVII-2 శ్రద్ధలు మూడు విధములుండు
ఈ దేహులకు స్వభావమున బుట్టి
సాత్త్వికమ్ము రాజసము దామసమ్ము
కొంత యా గూర్చి చెప్పెద నీవు వినుము

XVII-3 సత్త్వాను రూపమై గులగు చుండు
శ్రద్ధ సర్వ జనులకు దగిన యట్లు
శ్రద్ధా మయుండు దాను పురుషుండు
శ్రద్ధ రీతి మనును దాను మనుజుండు

XVII-4 యజింతురు దివ్యులను సాత్త్వికులు వారు
రాజసులు యక్ష రాక్షసుల వారు
నిజము విను దామసికులైన వారు
యజింతురు ప్రేమ భూతముల దారు

XVII-5 శాస్త్ర విహితంబు యెంత గాక యుండు
ఘోర తపములను దాము చేయు వారు
వారు దంబాహంకార సంయుక్తులగుచు
మరి కామరాగ బలాన్వితులు యగుచు

XVII-6 పట్టి కష్ట పెట్టుదురు శరీరస్థమైన
యట్టి బూత గ్రామమును బుద్ధి లేక
అట్లు దేహము నందున్న నన్ను గూడ
నట్టి వారు నసురులు దెలియు నీవు

XVII-7 విను ఆహారమది మూడు తీర్లు
జనులకు ప్రియము కల్గించు చుండు
దానంబు యజ్ఞము మరియు తపము
కన నవి కూడ యట్లె మూడు తీర్లు

XVII-8 సత్వమ్ము ఆయుస్సు మరియు బలము
ప్రీతి ఆరోగ్యము మరియు సుఖము
వృద్ధి జేయు రస్యము స్నిగ్ధంబు స్థిరము
యేది యాహారము యది సాత్త్విక ప్రియము

XVII-9 కటువు పులుపు మరియు రూక్షంబు
లవణంబు యుష్ణంబు మరి తీక్షణంబు
నవి దుఃఖ శోకముల నెంతొ కల్గించ చేయు
ఈ విధమాహారము రాజస ప్రియము

XVII-10 అరస్యము పాత బడినది వాసనది జూడ
మరి పాచి బోయినది యెంగిలిది గూడ
కారముది దేహమును మండించు చాల
ఈ రీతి భోజనము దామస ప్రియము దేల

XVII-11 ఇది జేయ దగునని దలచి యుండి
మది సమాధానము జేసి యుంచి
ఎంతయు ఫలాక్షేప లేక జేయ
సాత్త్వికమ్ము ఆ యజ్ఞమ్ము నండ్రు

XVII-12 అభిసన్ధాయ తు ఫలం దమ్భార్థమపి చైవ యత్ ।
ఇజ్యతే భరతశ్రేష్ఠ తంయజ్ఞం విద్ధి రాజసమ్ ॥

XVII-12 ఇది జూప దగునని దలచి యుంచి
మది నాడంబరము జేసి యుంచి
అంతయు ఫలాపేక్ష కల్గి జేయ
అది రాజస యజ్ఞమ్ము యగును

XVII-13 విధిహీనమసృష్టాన్నం మన్త్రహీనమదక్షిణమ్ ।
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే ॥

XVII-13 ఇది అది అని ఏది దెలియ లేక
విధి హీనమ్ము మరి అన్న దానమ్ము కాని
మంత్ర దక్షిణల హీన మగుచు జేయ
శ్రద్ధా హీన యజ్ఞమది దామసంబు

XVII-14 దేవద్విజగురుప్రాజ్ఞ పూజనం శౌచమార్జవమ్ ।
బ్రహ్మచర్యమహింసా చ శారీరం తప ఉచ్యతే ॥

XVII-14 ద్విజ దేవ గురు ప్రాజ్ఞ పూజనమ్ము
శౌచమ్ము మరియు బ్రహ్మచర్యమ్ము
నార్జవమ్ము మరియు నహింస గూడి
దా జేయ నది శారీర తపము యగును

XVII-15 అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ ।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే ॥

XVII-15 సత్య వదత్వంబు ప్రియ వదత్వంబు
హితంబు వాక్యంబనుద్వేగకరంబు
స్వాధ్యయాభ్యాసనంబు సరి కీర్తనంబు
ఇది యంత వాఙ్మయ తపము నండ్రు

XVII-16 మనః ప్రసాదస్సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః ।
భావసంశుద్ధిరిత్యేత త్తపో మానసముచ్యతే ॥

XVII-16 మనశ్శాంతము సౌమ్యత్వ మదియ
మౌనంబు మరి వినిగ్రహమ్ము
విను భావ సంశుద్ధిన యుండటమ్ము
మానసిక తపము ఇవియంత సుమ్ము

XVII-17 శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభిర్యుక్తై స్సాత్త్వికం పరిచక్షతే ॥

XVII-17 అధికమైన శ్రద్ధచే తప్తమగుచు
ఈ త్రివిధ తపములు చేయ బడిన
ఎంతయు ఫలాకాంక్షయును లేక
సాత్వికంబని యా తపము నండ్రు

XVII-18 సత్కారమానపూజార్థం తపో దమ్భేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్ ॥

XVII-18 సత్కారములు తనకు దొరకు కొరకు
మది దంబము యహంకారమ్ము గూడి
యధ్రువము చపలమై యుండు నట్టి
యా తపము రాజసము యండ్రు

XVII-19 మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః ।
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్ ॥

XVII-19 పట్టు వదలని మూర్ఖంపు బుద్ధి తోడ
పట్టి దన శరీరమును భాదించు కొరకు
వట్టిగ పర పీడనము గలుగ చేయు
నట్టి దపమును మరి తామసము యండ్రు

XVII-20 దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥

XVII-20 దానంబు తగిన ధర్మమనుచు
తన ప్రత్యుపకారంబు తలంపు లేక
కన దేశ కాల పాత్రులు సరిగ నుండ
దానంబు చేయనది సాత్వికంబు యండ్రు

XVII-21 యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్ ॥

XVII-21 దానమిచ్చిన వచ్చు ఫలము దలచి
తన ప్రత్యుపకారము మనము నుంచి
మనమున పూర్తిగ యిష్టంబు లేక
దానంబు చేయ నది రాజసంబు

XVII-22 అదేశకాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే ।
అసత్కృతమవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్ ॥

XVII-22 పాత్రుడు కాలంబు సరి లేని యపుడు
సత్కార్యము లేవియు చేయకుండ
విదుల యందు అవజ్ఞాతంబు చూపి
ఏ దానంబు జేయ నది తామసంబు

XVII-23 ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః ।
బ్రాహ్మణా స్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా ॥

XVII-23 ఓం తద్ సద్ యని యీమూడు పేర్ల
నిర్దేశించి బ్రహ్మము తలుపబడెను
యద్దాని నుండియె వేద బ్రాహ్మణులు
సద్యజ్ఞములు నిర్మించబడెను

XVII-24 తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞదానతపః క్రియాః ।
ప్రవర్తన్తే విధానోక్తా స్సతతం బ్రహ్మవాదినామ్ ॥

XVII-24 ఓం యనుచు ఉదాహృత్యంబు చేసి
తద్యజ్ఞ దాన తప క్రియలన్ని గూడ
నయము విధిగ ప్రవర్తించు చుండి
నాయన బ్రహ్మ వాదులు చేతు రెపుడు

XVII-25 తదిత్యనభిసన్ధాయ ఫలం యజ్ఞతపః క్రియాః ।
దానక్రియాశ్చ వివిధాః క్రియన్తే మోక్షకాంక్షిభిః ॥

XVII-25 తద్యె ఫలమని మనమందు చీరి
తద్బ్రహ్మ పొందు ముముక్షువులు గోరి
సద్దాన యజ్ఞ తప క్రియలన్ని, గూడ
విధములన్ని తాము చేయుచుండ్రు

XVII-26 సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే ।
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ ! యుజ్యతే ॥

XVII-26 సద్ యనెడి శబ్దంబు మొదలు ముందు
సద్భావ మందు మరిసాధు భావమందు
సద్ యనెడి బ్రహ్మమ్ము వెలుగు చుండు
సత్కర్మ యందు పార్థ సత్కార్యమందు

XVII-27 యజ్ఞే తపసి దానే చ స్థితిస్సదితి చోచ్యతే ।
కర్మచైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే ॥

XVII-27 సద్ యని యది కూడ తెలియబడును
ఏది యజ్ఞ తపో దానములందు స్థితము
తదర్థీయమైన కర్మలన్నియును గూడ
సద్యని సరిగ విదులచే తెలియ బడును

XVII-28 అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ ! న చ తత్ప్రేత్య నో ఇహ ॥

XVII-28 అశ్రద్ధ గూడిన హుతము దత్తంబు
తపము మరి నితర కర్మంబు లన్ని
పార్థ నసత్తని యెపుడు విదులు యండ్రు
ఎందు నిహ పరమున పనికి రావు

XVIII-4 నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ ! ।
త్యాగో హి పురుషవ్యాఘ్ర ! త్రివిధస్సమ్ప్రకీర్తితః ॥

XVIII-4 భరత సత్తమ నట్టి త్యాగంబు నందు
మరి నానిశ్చయంబు నీవు వినుము
పురుష వ్యాఘ్రు మరి తరచి చూడ
కీర్తితంబు త్యాగమ్ము త్రివిధమ్మునగుచు

XVIII-5 యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణామ్ ॥

XVIII-5 సద్దాన తపో యజ్ఞ కర్మముల నెపుడు
వదల వలదు నవి చేయ దగును
సద్దాన తపో యజ్ఞ కర్మంబు లెపుడు
పార్థ మనిషిని పావనంబు జేయు

XVIII-6 ఏతాన్యపి తు కర్మాణి సఙ్గం త్యక్త్వా ఫలాని చ ।
కర్తవ్యానీతి మే పార్థ! నిశ్చితం మతముత్తమమ్ ॥

XVIII-6 నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగమును ఫలము వీడి
చేయ దగును పార్థ చేయ దగును
నాయన నిశ్చయింబిది నాదు మతము

XVIII-7 నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే ।
మోహాత్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః ॥

7. నియతమైన కర్మముల నెపుడు
సన్న్యసించ నుప పద్యంబు గాదు
మాయా మోహమున నేరు గాని
సన్న్యసించిన నది దామసంబు

XVIII-8 దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్ ।
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్ ॥

8. నియతమైన కర్మముల నెపుడు
చేయకుండు నేడు చేత గాదనుచు
చేయుచుండు రాజస త్యాగంబు
దా త్యాగ ఫలమును పొందలేదు

XVIII-9 కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతే ఽర్జున ! ।
సఙ్గం త్యక్త్వా ఫలం చైవ స త్యాగస్సాత్త్వికో మతః ॥

9. నియతమైన కర్మముల నెపుడు
చేయు సంగము మరి ఫలము వీడి
చేయ దగునవి యెవరు చేయు
చేయు సాత్విక త్యాగమ్ము దాను

XVIII-10 న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలేనానుషజ్జతే ।
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః ॥

10. అకుశల కర్మల ద్వేషించబోడు
సుకుశల కర్మల నాశించబోడు
త్యాగిసత్త్వ సమావిష్ముడైనవాడు
మేధావి ఛిన్న సంశయుడైనవాడు

XVIII-11 న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః ।
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే ॥

11. ఈ దేహ భృతులకు గాదు శక్యంబు
వదల కర్మములు లేక శేషంబు
వదలు కర్మ ఫలము లెవడు దాను
నతడు త్యాగి గా పిలువ బడును

XVIII-12 అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్ ।
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్ ॥

12. అనిష్టము నిష్టము మిశ్రమంబు
వినుము మువ్విధములు కర్మఫలము
అన్ని కలుగు ఫల త్యాగము చేయకున్న
కన్న త్యాగంబు జేయ బంధమ్ము వీడు

XVIII-13 పఞ్చైతాని మహాబాహో! కారణాని నిబోధమే ।
సాఙ్ఖ్యే కృతాన్తే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్ ॥

13. సర్వ కర్మల సిద్ధి పొందు కొరకు
సర్వ కర్మల నంతు చెందు కొరకు
సరిగ సాంఖ్యమున చెప్ప బడిన
కారణము లైదు నీవు దెలియు

XVIII-14 అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్ ॥

14. అధిష్ఠానము మరియు కర్త
కరణములు వేరన్ని గూడ
మరి వివిధములైన క్రియలు గూడి
కారణములైదు దైవమ్ము చేరి

XVIII-15 శరీరవాఙ్మనోభిర్య త్కర్మ ప్రారభతే నరః ।
న్యాయ్యం వా విపరీతం వా పఞ్చైతే తస్య హేతవః ॥

15. మనో వాక్కాయముల చేత
మనుజుడు కర్మల చేయుచుండు
దా న్యాయంబు విపరీతంబు గాని
వానికా పంచకమె కారణంబు

XVIII-16 తత్రైవం సతి కార్తార మాత్మానం కేవలం తు యః ।
పశ్యత్యకృత బుద్ధిత్వా న్న స పశ్యతి దుర్మతిః ॥

16. ఈ రీతి యవియుండ కేవలము యాత్మ
కర్త యని యెవడు దలచు చుండు
నకృత బుద్ధి తోన దానంధు డగుచు
అరసి చూడ లేడు వాడెపుడు గూడ

XVIII-17 యస్య నాహఙ్కృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే ।
హత్వాఽపి స ఇమాంల్లోకా న్న హన్తి న నిబధ్యతే ॥

17. ఏనికి నాహంకృత భావముండు
ఏని బుద్ధి దేని యందంటకుండు
దాను యీ లోకముల హతము జేసి గూడ
హన్త గాడు నిబంధించబడడు

XVIII-18 జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా ।
కరణం కర్మ క ర్తేతి త్రివిధః కర్మ సఙ్గ్రహః ॥

18. మరి జ్ఞానమ్ము జ్ఞేయమ్ము పరిజ్ఞాత
ఈ త్రివిధములు కర్మ చోదనంబు
కరణమ్ము కర్మము మరియు కర్త
ఈ త్రివిధములు కర్మ సంగ్రహమ్ము

XVIII-19 జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణ భేదతః ।
ప్రోచ్యతే గుణసఙ్ఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి ॥

19. జ్ఞానము కర్మము మరియు కర్త
గుణ భేదముల ననుసరించి
గుణ సాంఖ్యముంనదు చెప్పినట్లు
విను మూడు తీర్లు మరి తరచి చూడ

XVIII-20 సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే ।
అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥

20. సర్వ భూతములందు యొకటి యనుచు
మరి విభక్తమైన నవిభక్తమనుచు
నరయు నవ్యయ భావంబు నెవడు
నది వాని జ్ఞానమది సాత్వికంబు

XVIII-21 పృథక్త్వేన తు యజ్జ్ఞానం నానాభావాన్పృథగ్విధాన్ ।
వేత్తి సర్వేషు భూతేషు తజ్జ్ఞానం విద్ధి రాజసమ్ ॥

21. సర్వ భూతములందు వేరు యనుచు
మరి విభక్తమై వేరు రూపమనుచు
నరయు పరమ భావంబు నెవరు
నండ్రు వాని జ్ఞానమును రాజసంబు

XVIII-22 యత్తు కృత్స్నవదేకస్మి న్కార్యేసక్తమహైతుకమ్ ।
అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్ ॥

22. మది ఒక దాని యందు నాసక్తుడగుచు
నదియె సర్వమని హేతువేది లేక
తత్త్వార్థము నింత దెలియ దెవడు
అతని జ్ఞానమును తామసమండ్రు

XVIII-23 నియతం సఙ్గరహిత మరాగద్వేషతః కృతమ్ ।
అఫలప్రేప్సునా కర్మ యత్త త్సాత్త్విక ముచ్యతే ॥

23. నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగము వీడిఫలము వీడి
చేయ రాగ ద్వేషము లేక యుండి
ఆయట్టి కర్మములు సాత్వికమ్ము

XVIII-24 యత్తు కామేప్సునా కర్మ సాహఙ్కారేణ వా పునః ।
క్రియతే బహులాయాసం తద్రాజసముదాహృతమ్ ॥

24. కష్ట తరమైన కర్మముల నెపుడు
పట్టి సంగము తోడ ఫలముగోరి
వట్టి యహంకారము తోన చేయ
అట్టి కర్మము లవి రాజసమ్ము

XVIII-25 అనుబన్ధం క్షయం హింసా మనపేక్ష్యచ పౌరుషమ్ ।
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామసముచ్యతే ॥

25. అను బంధము క్షయము హింస
తన బలము నవి తలుప లేక
విను మోహముతో మొదలు పెట్టు
వాని కర్మల యండ్రు తామసంబు

XVIII-26 ముక్తసఙ్గో ఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః ।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే ॥

26. ముక్త సంగుడహము వీడువాడు
ధృతి యుత్సాహ సమన్వితుండు
సిద్ధస్సిద్ధుల నిర్వికారుండు నెవడు
నతని సాత్వికుడైన కర్త యండ్రు

XVIII-27 రాగీ కర్మఫలప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకోఽశుచిః ।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః ॥

27. కర్మఫలముల గోరు రాగి యెవడు
మరి నశుచియు లోభి హింసాత్మకుండు
హర్ష శోకములు రెండు యుండువాడు
నరయ నతని రాజసిక కర్త యంద్రు

XVIII-28 అయుక్తః ప్రాకృతః స్తబ్ధ శ్శఠో నైష్కృతికో ఽలసః ।
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే ॥

28. ప్రాకృతుండు నయుక్తుడు స్థబ్ధుడతడు
మరియు శఠుడు సోమరి తప్పుచుండు వాడు
దీర్ఘ సూత్రి విషాదియు దానైన వాడు
నరయ నతని తామసిక కర్తయంద్రు

XVIII-29 బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు ।
ప్రోచ్యమానమశేషేణ పృతక్త్వేన ధనఞ్జయ! ॥

29. బుద్ధి ధృతి గుణ భేదములు గూడ
విధములు మూడు దరచిచూడ
అంతయు వివరించెద మిగులు లేక
ఓ ధనంజయ వినుు శేషంబు లేక

XVIII-30 ప్రవృత్తిం చ నివృత్తించ కార్యాకార్యే భయాభయే ।
బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధిస్సా పార్థ! సాత్త్వికీ ॥

30. ప్రవృతి యేది మరి నివృత్తి యేది
కార్యము యేది యకార్యమ్ము యేది
మరి బంధమది యేది మోక్షమేది
పార్థ బాగ తెలియు సాత్వికుని బుద్ధి

XVIII-31 యయా ధర్మమధర్మం చ కార్యం చాఽకార్య మేవ చ ।
అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థ! రాజసీ ॥

31. ధర్మమది యేది నధర్మమేది
కార్యమును యేది యకార్యమేది
వేరు విధము యధా తథము గాక
పార్థయను కొనును రజస బుద్ధి

XVIII-32 అధర్మం ధర్మమితి యా మన్యతే తమసాఽఽవృతా ।
సర్వార్థాన్విపరీతాంశ్చ బుద్ధిస్సా పార్థ! తామసీ ॥

32. అధర్మమును బట్టి ధర్మమనుచు
అంతట విపరీతార్థమును దీయు
అవివేకముచే కప్ప బడును
పార్థ వినుము యది తామస బుద్ధి

XVIII-33 ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేన్ద్రియక్రియాః ।
యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సా పార్థ! సాత్త్వికీ ॥

33. చెదురదు బెదురనిది చూడ
ఇంద్రియ మనఃప్రాణ క్రియల గూడ
కదలక యోగమున గుర్తు జేయ
సద్రూపము పార్థ సాత్వికుని ధృతము

XVIII-34 యయా తు ధర్మకామార్థా న్ధృత్యా ధారయతే ఽర్జున! ।
ప్రసఙ్గేన ఫలకాంక్షీ ధృతిస్సా పార్థ! రాజసీ ॥

34. ధర్మార్థ కామముల ధార్యంబు జేసి
కర్మ ఫలముల చాల కాంక్ష చూపి
కర్మము లందు మనము గుర్తు చేసి
నిర్మించు పార్థ రాజసుని ధృతము

XVIII-35 యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవ చ ।
న విముఞ్చతి దుర్మేధా ధృతిస్సా పార్థ! తామసీ ॥

XVIII-35 శోకము స్వప్నంబు కూడి భయము
నింక విషాదము మరియు మదము
తిక్క తోడ పట్టు వదలని తనము
నిక్కము అవియౌను తామసుల ధృతము

XVIII-36 సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ ! ।
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥

XVIII-36 కన్న సుఖమును మూడు విధములుండు
వినుము భరత సత్తమ చెబుదు నీకు
వాని నభ్యాసమును దానెవడు చేయు
ఆనందము దుఃఖాంతమును పొందు

XVIII-37 యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్ ।
తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్ ॥

XVIII-37 మొదలు విషమట్లు యనిపించు
తుదన నమృతమ్ము బొలె నుండు
నాత్మ బుద్ధి ప్రసాదము వల్ల గలుగు
నట్టి సుఖము సాత్వికము యంద్రు

XVIII-38 విషయేన్ద్రియసంయోగా ద్యత్తదగ్రేఽమృతోపమమ్ ।
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్ ॥

XVIII-38 విషయేంద్రియ సంయోగమందు గల్గి
రసమమృతంబట్లు నుండు మొదలు
విషము వలె పరిణమించు తుదకు
కష్టమిచ్చు చుండు రాజసి సుఖము

XVIII-39 యదగ్రే చానుబన్ధే చ సుఖం మోహనమాత్మనః ।
నిద్రాలస్య ప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్ ॥

XVIII-39 మొదలు బంధించు తుదకు గూడ
యెందు మోహమది కలుగ జేయు
నిద్ర నలసత్వము ప్రమాదముల పుట్ట
రోదింప జేయు దామసుల సుఖము

XVIII-40 న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః ।
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిస్స్యాత్త్రిభిర్గుణైః ॥

XVIII-40 ఈ పృథ్వియందు యెచట లేదు
మరి అంతరిక్షంబు నందు లేదు
ప్రకృతి నుండి సరి గలిగినట్టి
యా త్రిగుణముల వదులు వస్తువేది

XVIII-40 బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ ।
శబ్దాదీన్విషయాం స్త్యక్త్వా రాగద్వేషౌ వ్యదస్య చ ॥

XVIII-51 యుక్తుడు బుద్ధి విశుద్ధమైన వాడు
ధృతితో నాత్మను నియమించు వాడు
శబ్దాది విషయముల వీడు వాడు
దా ద్వేష దా రాగముల త్యజించు వాడు

2. శ్రీమద్భగవద్గీతా మరియు యోగ దర్శనము

IV-21 నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

నిరాశియైన యత చిత్తాత్ముడు
సర్వ పరిగ్రహముల వీడు వాడు
శరీరముత్తి కర్మ సాధనమ్మనుచు
సర్వ కిల్బిషము దూరమైన వాడు

VI-10 యోగీ యుఞ్జీత సతతమాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మ నిరాశీ రపరిగ్రహః ॥

ఏకాకి యై యత చిత్తాత్ముడై
ఏకాంతమున సపరిగ్రహుడై
యింక నిరాశియై సతతమాత్మ
లగ్నమొనరించు వాడు యోగి

VI-19 యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ॥

గాలి లేని చోట నిలిచి యుండు
దీపమునుపమ జేసి జనులు
వాసనలు లేని యోగభ్యాసి యొక్క
యత చిత్తమును దలచు చుండ్రు

X-9 మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్ ।
కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తి చ ॥

మనము నిచ్చి నా యందు ప్రాణంబులుంచు వారు
నన్ను గూర్చి పరస్పరమును బోధించు కొనెడి వారు
వినుచు చెప్పుచు నాకథలు మరియు వారు
యానందముగ తృప్తి చెందుచు యుండు వారు

XVI-16 అనేకచిత్తవిభ్రాన్తా మోహజాలసమావృతాః ।
ప్రసక్తాః కామభోగేషు పతన్తి నరకేఽశుచౌ ॥

అనుచును చిత్త విభ్రాంతు లగుచు
అగుచు మోహ జాల ససమావృతులు
ఆసక్తి కామ భోగములందు గలిగి
అసుర స్వభావులు కూలుచుండ్రు

XVIII-58 మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి ।
అథ చేత్త్వమహఙ్కారాన్న శ్రోష్యసి వినఙ్క్ష్యసి ॥

చిత్తము నాయందు చేర్చితేని నీవు
నా దయ వల్ల నీ దుఃఖనది దాట గలవు
అది గాక అహంకారము వల్ల నీవు
నాదు మాట వినవు మునిగెదవు నీవు

XII-9 అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనఞ్జయ ! ॥

కన్న చిత్తంబు నిలుకడ చాల కష్టంబు
మనస్థిరత్వమది శక్యంబు కాకుండు నేని
ధనంజయ అభ్యాసము చే యోగమగును
యెన్న అభ్యాసము వల్ల నసంభవము లేదు

VI-18 యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।
నిస్స్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥

చిత్తమెపుడు వినియతంబు నైన
ఆత్మ యందది సుస్థిరంబు నగును
పూర్తి కామ నిస్పృహ కలుగు నెపుడు
నతని యోగి యంద్రు సరిగ నపుడు

VI-20 యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥

ఎందు యోగసేవన్ నిరుద్ధమైన చిత్తంబు
పొందు యెచటన్ యుండి పరమ శాంతంబు
అందు నెచటన్ చూచునాత్మ నాత్మ యందు
చెందు చుండు నెచటన్ నది యాత్మానందంబు

VI-12	తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః । ఉపవిశ్యాసనే యుఞ్జ్యాద్యోగ మాత్మవిశుద్ధయే ॥	దానిపైన మనసు నొక చోట చేర్చి జితేంద్రియముల యతమొనర్చి కూర్చుండి నేర్చుదురు యతులు ఆత్మ విశుద్ధికి యోగమెపుడు
XIII-9	అసక్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు । నిత్యం చ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు ॥	అనాసక్తమును నిర్మమత్వమ్ము ధన పుత్ర దార గృహములందు ఎన్న నిత్య సమ చిత్తత్వమ్ము అనిష్ట యిష్టము లందు నందు
XVIII-57	చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః । బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తస్సతతం భవ ॥	అంతయు కర్మము నీ చేతసము తోడ నిత్యము నా యందు సన్న్యసించి బుద్ధి యోగముపాశ్రయించి యుండి సతతము చిత్తము నా యందు నిలుపు

యోగ గీతా :

II-39	ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శ్రుణు । బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబన్ధం ప్రహాస్యసి ॥	ఇంత దనుక తెలిపితిని సాంఖ్యంబు నీకు ఇంకనిపుడు తెలిపెద బుద్ధి యోగంబు ఏ బుద్ధి వలననే వీడు కర్మ బంధంబు పార్థ వినుము వివరించి తెల్పెదను నీకు
II-40	నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే । స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ ॥	అభిక్రమ నాశంబులేదు యీ యోగమందు ప్రత్యవాయంబులును లేవు యీ యోగమందు బుద్ధి యోగ ధర్మమది ఎంత కొంచమైన మహా భయముల నుండి నది కాపాడ గలుగు
II-41	వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునన్దన । బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ॥	నిశ్చయాత్మకంబు యెకటె బుద్ధి కురునందన యీ యోగంబు నందు నిశ్చయము లేనిట్టి వారి బుద్ధి వివిధములు పలు తీర్లు యెందు
II-48	యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనంజయ ! । సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥	కర్మము జేయుము యోగస్థుడవై మమకారము వదలుము వేరై సమముగ జూడుము సిద్ధ్యసిద్ధుల సమత్వము యోగము ధనంజయా
II-49	దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ !। బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః ॥	అట్టి బుద్ధియోగంబు కంటె కర్మల ఫలాపేక్ష చాల తక్కువ బుద్ధియోగంబు నీవు శరణమొందు కృపణులు ఫలమును కోరువారు
II-50	బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే । తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్ ॥	బుద్ధియుక్తుడు ఇహమందె విడుచు సుకృతంబు దుష్కృతంబు రెంటి గూడ కావున సిద్ధ పడుము యోగంబు తోవ వినుము యోగంబు కర్మలన్ కౌశలంబు
II-51	కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః । జన్మబన్ధవినిర్ముక్తాః పదం గచ్ఛన్త్యనామయమ్ ॥	బుద్ధి యోగులు వారు మనీషులైన వారు కర్మఫలములను దగ విడుచువారు జన్మబంధములు విడువబడినవారు దుఃఖ రహితంబగు పదము పొందువారు

II-53	శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా । సమాధా వచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి ॥	ఇపుడు పలువిధముల కలతయైన నీదు ప్రజ్ఞ ఎపుడు నిశ్చలంబుగ చక్కగా నిలచియుండు ఎపుడు స్థితముగ సత్సమాధి యందు చేరియుండు అపుడు నీవు సరి యోగము మరి పొందగలవు
III-1	జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన । తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ ! ॥	బుద్ధియోగంబు గొప్పది కర్మముల కన్న అన్న యభిమతము జనార్దన నీకు యున్న నన్నేల యిపుడు ఈ ఘోర కర్మంబునందు నియోజించెదవు కేశవ నీవు దెలుపు
III-3	లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ । జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥	నిష్ఠలు రెండని జెప్పితిని నేను మనుజుల కొరకు చాల ముందు సాంఖ్యులకు సరి జ్ఞాన యోగంబు యోగులకు మరి కర్మ యోగంబు
III-5	న హి కశ్చిత్క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ । కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః ॥	లేరు ఒక్క క్షణమందు గూడ కర్మజేయని వారెవరు కూడ ప్రకృతిజంబగు గుణము వల్ల సర్వులు చేతురస్వతంత్రులగుచు
IV-1	ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్ వివస్వాన్ మవనే ప్రాహ మను రిక్ష్వాకవే ఽబ్రవీత్	అవ్యయంబైనట్టయీ యోగంబు నేను వివస్వతునికి ప్రోక్తంబు జేసి యుంటి వివస్వతుడు దాను మనుపుకు బోధజేసె వైవస్వతుండునంత నిక్ష్వాకునకు జెప్పె
IV-2	ఏవం పరమ్పరాప్రాప్త మిమం రాజర్షయో విదుః స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప !	ఈ విధముగ పరంపరా ప్రాప్తమైన దాని యీ యోగంబును రాజర్షులు దెలిసి కొనిరి కాల ప్రవాహమందు కలిసినందువల్ల యీ యోగమిపుడు పరంతప యంత కానబడదు
IV-3	స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్	ఆ యోగంబునే నేను నీకు నిపుడు నాదు భక్తుడవు సఖుడవు నీవు గాన పురాతనము జాల రహస్యంబునైన ఉత్తమంబైన దానిని చెప్పియుంటి
IV-41	యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ	సన్న్యసించి కర్మల యోగమును చెంది చిన్న సంశయమై జ్ఞానమును పొంది దాను మనుజుండు నాత్మ నిష్ఠతను బొందు వానికేది ధనంజయ కర్మ బంధమెందు
IV-42	తస్మాదజ్ఞానసమ్భూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత !	అంత నజ్ఞాన సంభూతమై మొలచు దాని అంతరంగమున నాట బడి పెరుగు దాని ఎంత సంశయమైన జ్ఞానాసి చేత నరికి యంత భారత యోగమాచరించు లెమ్ము
V-2	సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ తయోస్తు కర్మసన్న్యాసాత్కర్మయోగో విశిష్యతే	సన్న్యాసంబు కర్మయోగంబు కన్న రెండును శ్రేయస్కరంబు కాని కర్మసన్న్యాసంబు కన్న విన్న కర్మయోగంబు మిన్న

V-4	సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పణ్డితాః ఏక మప్యాస్థితః సమ్యగుభయో ర్విన్దతే ఫలమ్	సాంఖ్యమని యోగమని పలుకుదురు బాలురు లెక్క జూపించి వాదించడెపుడు పండితుండు ఒకటి యేదైన రెండింటి నాచరించు వాడు చక్కరెండింటి ఫలముల బొందుచుండు
V-5	యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగై రపి గమ్యతే ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి	సాంఖ్యులు బొందుదురే స్థలంబుల యోగేలే జెందుదురా స్థలంబుల సాంఖ్యంబు యోగంబు యొకటైనయట్లు దగ జూచు వాడె సరి జూచు వాడు
V-6	సన్న్యాసస్తు మహాబాహో ! దుఃఖమాప్తు మయోగతః యోగయుక్తో ముని ర్బ్రహ్మ న చిరే ణాధిగచ్ఛతి	యోగంబు లేని సన్యాసంబు దుఃఖ తరము మహా బాహు యోగమును జేయు మునులు వేగ బ్రహ్మమును జేరుచుండ్రు
V-7	యోగయుక్తో విశ్‌లం కార్యం కర్మ కరోతి యః స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః	యుక్త యోగియు విశుద్ధాత్ముడతడు జితేంద్రియుడు విజితాత్ముడతడు యతని యాత్మ సర్వ భూతాత్మ యనుచు చేతన నంటడు జేయుచున్న గూడ
VI-2	యం సన్న్యాసమితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాణ్డవ ! న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన	అడుగడతడు పండు నిండు కుండ అడుగులిడు పనుల నాడు కూడ చూడు చూడు వాడు కడు యోగి చూడ కాడు కాడెవడు యోగి అగ్గి వీడ
VI-3	ఆరురుక్షో ర్మునేర్యోగం కర్మ కారణ ముచ్యతే యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే	ఏది సన్యాసంబని వచింతురో నదియ యోగంబు సరి పాండవ మది సంకల్పము వదలకున్న కాదు యోగత్వమది ఎప్పుడున్
VI-4	యదా హి నేన్ద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే సర్వసంకల్పసన్యాసీ యోగారూఢ స్తదోచ్యతే	యోగారురుక్ష మునికి నెపుడు సుకారణంబు కర్మంబు నగును యోగారూఢ సంయమికి నెపుడు సుకారణంబు శమంబు నగును
VI-8	జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః	ఇంద్రియార్థములందు కర్మలందు నింతయు నాసక్తుడు నెపుడు కాడు వదలు సర్వ సంకల్పంబు లెపుడు యతడు యోగారూఢుండు వినుము
VI-10	యోగీ యుఞ్జీత సతత మాత్మానం రహసి స్థితః ఏకాకీ యతచిత్తాత్మ నిరాశీ రపరిగ్రహః	జ్ఞానవిజ్ఞాన దృప్తాత్ముడై యుండు వాడు దాను కూటస్థుడు విజితేంద్రియుండు వాడు మన్ను గడ్డలు సువర్ణము లొకటైన వాడు వినుము యోగి యోగారూఢుడతడు
VI-11	శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన మాత్మనః నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్	ఏకాకి యై యత చిత్తాత్ముడై ఏకాంతమున సపరిగ్రహుడై యింక నిరాశియై సతతమాత్మ లగ్నమొనరించు వాడు యోగి

VI-12	తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః ఉపవిశ్యాసనే యుఞ్జ్యా ద్యోగ మాత్మవిశుద్ధయే	శుచియైన సుప్రదేశమందు ఎత్తు పల్లము గాని చోటు నందు కదలకుండని యాసనంబు పైన కుశంబు అజినంబు చేలంబు వేసి
VI-14	ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః మన స్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః	దానిపైన మనసు నొక చోట చేర్చి జితేంద్రియముల యతమొనర్చి కూర్చుండి నేర్చుదురు యతులు ఆత్మ విశుద్ధికి యోగమెపుడు
VI-15	యుఞ్జన్నేవం సదా ఽఽత్మానం యోగీ నియతమానసః శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి	ప్రశాంతాత్ముడై భయము విడిచి బ్రహ్మచర్య వ్రతము గట్టి జేసి మనసు నాకు నిచ్చి చాల కట్టి మత్పరుడై యోగి యుండవలయు
VI-16	నాత్యశ్నతస్తు యోగోస్తి న చైకాన్తమనశ్నతః న చాతిస్వప్న శీలస్య జాగ్రతో నైవ చార్జున !	ఇట్లాత్మ నెపుడు సరిగ నిలిపి నియత మానసుడగుచు యోగి పరమ నిర్వాణ సమంబు శాంతి నాయందు నిలచిన దాని పొందు
VI-19	యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః	తిండి పోతుకు యోగంబు రాదు ఎండి దినకున్న దిలమంత గాదు దండి నిద్ర కెందును వెలుగు లేదు వెండి నిద్ర మాన నర్జున నేమి లేదు
VI-20	యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా యత్ర చైవాత్మనా ఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి	గాలి లేని చోట నిలిచి యుండు దీపమునుపమ జేసి జనులు వాసనలు లేని యోగభ్యాసి యొక్క యత చిత్తమును దలచు చుండ్రు
VI-21	సుఖమాత్యన్తికం యత్త ద్బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్ వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః	ఎందు యోగసేవన్ నిరుద్ధమైన చిత్తంబు పొందు యెచటన్ యుండి పరమ శాంతంబు అందు నెచటన్ చూచునాత్మ నాత్మ యందు చెందు చుండు నెచటన్ నది యాత్మానందంబు
VI-22	యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే	మేలు యెచటన్ బొంది యనంత సుఖంబు నిలచి యెచటన్ కాదు బుద్ధికిన్ గ్రాహ్యంబు కలసి యెచటన్ యగును యతేంద్రియంబు చలింపదెచటన్ పొంది యాత్మానుభవంబు
VI-23	తం విద్యాద్దుఃఖ సంయోగవియోగం యోగసంజ్ఞితమ్ స నిశ్చయేన యోక్తవ్యో యోగో ఽనిర్విణ్ణచేతసా	అరయు దేనిన్ యని సర్వోచ్చ పరమ లాభంబు స్థిరమై యెచటన్ భరియించు నతిదుఃఖంబు వరించు దేనిన్ యని యన్నిటికన్న నధికంబు మెరయు నెచటన్ దానగుచు దేదీప్య మానంబు
VI-27	ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్	అదియె ధ్యానయోగంబు దుఃఖ వియోగంబు అది అనిర్విణ్ణ చేతసులకు సరిగ సుసాధ్యంబు అది నిశ్చయాత్ములగు యోగుల పరమ ధనము అది నిధి ధీనిధులకు దొరకు నధిస్థితి బుద్ధి సిద్ధి

VI-28 యుఞ్జన్నేవం సదా ఽఽత్మానం యోగీ విగతకల్మషః
సుఖేన బ్రహ్మసంస్పర్శ మత్యన్తం సుఖ మశ్నుతే

చల్లగ శాంతమైన మనము వాడు
ఎల్లన రజో గుణము విడుచు వాడు
కల్మషము వీడి బ్రహ్మ భూతు డౌను
ఇల యోగియై పొందు పరమ సుఖము

VI-29 సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః

ఆత్మ నెపుడు నట్లు నిలిపి యుంచి
వీత కల్మషుడై యుండి యోగి యెపుడు
నతడు బ్రహ్మ సంస్పర్శ సుఖము దాను
నత్యంత పరమమంబు నైన దాని పొందు

VI-30 యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి

సర్వ భూతముల యందు దనను బాగ
సర్వ భూతములను దన యందు గూడ
సరి చూచు యోగ యుక్తాత్ముడైన వాడు
సర్వత్రముల యందు సమదర్శి యగును

VI-32 ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః

సర్వ భూతముల యందును నన్ను బాగ
సర్వ భూతములను నా యందు గూడ
సరి చూచు యొగ యుక్తాత్ముడతడు
అరయ నాకు కన్పించు నన్ను కాను

VI-33 యో ఽయం యోగస్త్వయా ప్రోక్త స్సామ్యేన మధుసూదన !
ఏతస్యాహం న పశ్యామి చఞ్చలత్వాత్స్థితిం స్థిరామ్

సర్వ జనులు దన తోడ సమమము ననుచు
మరి సుఖదుఃఖముల యందు నెపుడు
సర్వ సమము సాగించుచుండు నెవడు
పరమ మనిషి యోగి వరుడు నతడు చూడ

VI-36 అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః
వశ్యాత్మనా తు యతతా శక్యో ఽవాప్తు ముపాయతః

సాధ్యము సమంబు వల్ల నగు నీయోగంబు
నిత్యమైన దాని నీవిపుడు దెలుపు చుండ
సత్యము దాని స్థిర స్థితిని నేను దెలియ జాల
మధుసూదన ! చంచలత్వము చెదురు చేయు

VI-37 అయతి శ్రద్ధయోపేతో యోగా చ్చలితమానసః
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ ! గచ్ఛతి

మనము సంయమము గాక యోగంబు లేదు
మనము వశమైన సుకువుగ శక్యమగును
దన ప్రయత్నము వలన మనిషి పొందగలడు
మనో వైరాగ్యము అభ్యాసము చేయుచుండ

VI-41 ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో ఽభిజాయతే

శ్రద్ధతో గూడి దా జేయుచున్న
బుద్ధి మనమును నదుపకున్న
సిద్ధి గాక యోగము చెదరి యున్న
ఎద్ది వానికి గతి తెలుపు కృష్ణ

VI-42 అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్

పుణ్యంబు జేయు వారి జెంత జేరి
అనేక వత్సరములు నచట గడిపి
దాను శుచుల శ్రీమంతుల దాపు జేరి
వినుము సుఖము నుండు విఫల యోగి

VI-43 తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురునన్దన !

లేక యోగుల యందు దాను కలిగి
చక్క వారి ధీమతుల తోడ పెరుగు
యిక యది కూడ చాల దుర్గభంబు
సుఖము సుజను లైన వారి పాలనంబు

VI-44	పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః జిజ్ఞాసు రపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే	తిరిగి యట్లు బుద్ధి సంయోగంబు బొందు కురు నందన పూర్వమందటి యోగమిందు మరల ప్రయత్నమునతడు దాను చేయు సరిగ సంసిద్ధిని దాను పొందు కొరకు
VI-45	ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాం గతిమ్	పూర్వాభ్యాసము వలన నతడు కోరి దలచుకున్న లాగ బడుచు నరయ యోగ జిజ్ఞాసుడైన యంత త్వర శబ్ద బ్రహ్మమును దాటి వేయు
VI-46	తపస్విభ్యో ఽధికో యోగీ జ్ఞానిభ్యో ఽపి మతోధికః కర్మిభ్య శ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున !	ప్రయత్నమున యత మానుడైన యోగి దా యగుచు సంశుద్ధ కల్బిష నిర్మలంబు వేయి జన్మల సంసిద్ధ పరమ స్థితిని నయముగా బొందు యీ జన్మగొప్పదాని
VI-47	యోగినామపి సర్వేషాం మద్గతే నాన్తరాత్మనా శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః	ఎన్న దపస్వి కన్న మిన్న యోగి జ్ఞాని కన్నను మిన్న యోగి యంద్రు కన్న కర్మి కన్నను మిన్న యోగి కనుక నర్జున నీవు యోగి కమ్ము
VII-1	మయ్యాసక్తమనాః పార్థ ! యోగం యుఞ్జన్మదాశ్రయః అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు	అంత యా యోగులందు జూడ యెవరు అంతరాత్మ యందు నన్ను నిలిపి యుంచి అత్యంత శ్రద్ధతో భజియించు చుంద్రు యుక్తతములు వారని దలతు నేను
VII-25	నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః మూఢో ఽయం నాభిజానాతి లోకో మామజ మవ్యయమ్	కోరి నాయందు నాసక్తుడవగుచు పార్థ చేరి నన్నాశ్రయించి యోగమాచరించ సరి సంశయము లేక నన్ను యెట్లు పూర్తి తెలిసికొందు చెప్పెదను వినుము
VIII-9	కవిం పురాణమనుశాసితార మణోరణీయాం సమనుస్మరేద్యః సర్వస్య ధాతారమచిన్త్యరూప మాదిత్యవర్ణం తమసః పరస్తాత్	వారు యోగమాయ జేత సమా వృతులు సర్వజనులకు నేను కనిపించ బడను పూర్తి నాగూర్చి దెలియరు మూఢ జనులు యర్జున యజుడ నేను నవ్యయుండ నేను
VIII-10	ప్రయాణకాలే మనసా చలేన భక్త్యా యుక్తో యోగబలేన చైవ భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్ స తం పరం పురుషముపైతి దివ్యమ్	కవి యెవ్వడు పురాణుండెవ్వడు యనుశాసితారుండెవ్వడు మెవ్వడణువు నందణువు ననుస్మరించ దగు వాడెవ్వడు సర్వస్వ ధాత దానెవ్వడు నచింత్య రూపుండెవ్వడు యెవ్వడాదిత్యవర్ణుడు తమసమునకు యావల యెవ్వడు
VIII-14	అనన్యచేతాస్సతతం యో మాం స్మరతినిత్యశః తస్యాహం సులభః పార్థ ! నిత్యయుక్తస్య యోగినః	వానినంతమున యోగ బలము గూడి మనము నచలముండ యుక్త భక్తి జేసి ప్రాణంబు భ్రువుల మధ్యమున నిలిపి మనుజుండు దివ్యంబు పరమంబు బొందు
VIII-23	యత్ర కాలే త్వనావృత్తి మావృత్తిం చైవ యోగినః ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ	సతత మనన్య జేతసుడగుచు నన్ను నిత్యంబు స్మరియించు చుండు యెవడు నిత్యయుక్తుడైన యోగి యగుచు నెవడు పార్థ నేను వానికి జాల సులభ మగురు

VIII-26	శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే ఏకయా యాత్యనావృత్తి మన్యయా ఽఽవర్తతే పునః	ఎవరు యే యోగులు యేకాలమందు వెడల ఆవృత్తి ననావృత్తిని దా పొందుచుండ్రు యా విధములా కాలములవి నీకు నిపుడు ప్రవచించెదను నేను విను భరత శ్రేష్ఠ
VIII-27	నైతే సృతీ పార్థ ! జానన్యోగీ ముహ్యతి కశ్చన తస్మా త్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున !	వెలుగు జీకట్ల పక్షములు రెండు కల్గి యీ జగమున శాశ్వతంబు యండు వెలుగు మర్గాములు నివృత్తి జేయ కల్గ జేయు నావృత్తిని చీకట్ల తోవ
VIII-28	వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ అత్యేతి తత్సర్వ మిదం విదిత్వా యోగీ పరం స్థానముపైతి చాద్యమ్	ఈ రెండు దోవలు తెలియువాడు అరయ మోహమెపుడు చెందలేడు సర్వ కాలములందు కనుక నీవు అర్జున యోగ యుక్తుడవు కమ్ము
IX-5	న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః	వేదంబు యజ్ఞంబు దపంబు లందు సద్దానమందు యే పుణ్య ఫలము లుండు అతడు యోగి వాని నతిక్రమించి యుండు ఆద్యంబు పరమ స్థానంబు పొందు
IX-22	అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్	సర్వ భూతములు యవి నాయందు లేవు ఐశ్వర్యంబైన నా యోగ మహిమ జూడు నీవు భావనంబు భూతములు నా యాత్మ నందు నైన సర్వ భూత భర్త నా యాత్మ భూతస్థంబెంత గాదు
X-7	ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః సోఽవికమ్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః	ఏరు అనన్యచింతన లేక నన్ను పర్యుపాసించు చుండు జనులు నిత్యాభియుక్తులైన యట్టి వారి యోగ క్షేమముల వహింతు నేను
X-10	తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే	ఏరు తెలియుచుండ్రు విభూతి నాది ఏరు దెలియచుండ్రు యోగంబు నాది వారు నచల యోగంబు చెందు వారు మరి సందేహము వలదు యిందు నీకు
X-17	కథం విద్యామహం యోగింస్త్వాం సదా పరిచిన్తయన్ కేషుకేషు చ భావేషు చిన్త్యో ఽసి భగవన్మయా	సతత యుక్తులై యుండు వారు ప్రీతి పూర్వకముగ భజించు వారు ఆత్మ భవుడ నన్ను పొంద గలుగు బుద్ధి యోగము నేనిచ్చుచుందు
X-18	విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన ! భూయః కథయ తృప్తి ర్హి శృణ్వతో నాస్తి మే ఽమృతమ్	ఎక్కడెక్కడ నీవు యుందు వనుకొందు ఎక్కడెట్లు నిన్ను పరిచింతుంచుచుండు భగవంతుడా చెప్పు నీవున్న సందు యోగేశ్వరా చెప్పు ఎందు నీవుందు
XI-4	మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మాన మవ్యయమ్	ఎంతెంత వినుచున్న తృప్తిగా దందు అందంబు నీ మాట వీనులకు విందు విస్తరించి చెప్పు నీవిభూతులు నిందు నీ యోగ మహిమ చూతు నేనందు

XI-8	న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్	ప్రభు నీ రూపు చూడ నే తగుదని దలచితేని ఇపుడారూపు చూప తరించి ధన్యుడగుచు విభుడ యోగేశ్వర కరుణా కరుడవీవు చూపించు నీ యాత్మరూపంబు నీకు శరణు
XI-9	ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్	భక్త సత్తమ నీచక్షువుల చేత చూడ లేవు నాదు శరణొంది నీవు నన్ను చాల కోరినావు యిత్తు నీకు యన్ని చూడ గల్గు దివ్య చక్షు నిదుగో చూడు విశ్వరూప యోగమైశ్వరంబు
XI-47	మయా ప్రసన్నేన తవార్జునేదం రూపం పరం దర్శిత మాత్మయోగాత్ తేజోమయం విశ్వమనన్త మాద్యం యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్	ఆ రీతి సెలవిచ్చి రాజ యపుడు హరి మహా యోగేశ్వరుండు పార్థునకు నిచ్చె దర్శనంబు పరమంబు రూపమైశ్వరంబు
XII-1	ఏవం సతతయుక్తా యే భక్తా స్త్వాం పర్యుపాసతే యే చాప్యక్షర మవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః	ఆత్మ యోగము వలన కలిగి యుండె అత్యంత దివ్యము పరమ దర్శనంబు ఆద్యంబు దేజంబు మరి యనంతంబు కాదు ఎవరికి నా ప్రసన్నత వలన గాని
XII-2	మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే శ్రద్ధయా పరయోపేతా స్తేమే యుక్తతమా మతాః	అందు సతత యుక్తులగు భక్తులందు కొందరు నిన్ను దివ్య మూర్తిని గొలచు వారు కొందరు అక్షరమవ్యక్తమును దలచు వారు యందు యోగ వేత్తలు యేరు దెలుపు మిందు
XII-6	యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే	మదినావేశ్యము నా యందు జేసి నిత్య యుక్తుడై యుపాసించు నెవరు శ్రద్ధ గూడి నన్నెపుడు గొలచు నెవరు అతడు యుక్త తముడని నేనుయందు
XII-7	తేషా మహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ భవామి న చిరా త్పార్థ ! మయ్యావేశితచేతసామ్	అన్ని కర్మములు నా యందు సన్యసించి మనము నెపుడు నా యందు చేర్చి నిలిపి అనన్య యోగ ధ్యానంబు చేయు చుండి నన్ను కొలిచి యుపాసించు చుండు నెవడు
XII-9	అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనఞ్జయ !	మృత్యు సమమై యుండు దాని నుండి లోతు సంసారపు మొసలి పట్టు నుండి యుద్ధరించి వాని గట్టు నెక్కించ గలను పార్థ నన్ను నమ్మిన వాడు మునగ బోడు
XIII-25	అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే తేఽపి చాతితరన్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః	కన్న చిత్తంబు నిలుకడ చాల కష్టంబు మనస్థిరత్వమది శక్యంబు కాకుండు నేని ధనంజయ అభ్యాసము చే యోగమగును యెన్న అభ్యాసము వల్ల నసంభవము లేదు
XIII-27	సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్ వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి	మరి కొందరు యిట్లు తెలియలేని వారు వేరు వారి నుండి విని యుపాసించు వారు దా శ్రుతి పరాయణులైనట్టి వారు కూడ యా మృత్యువును తుది తరియించువారు

XV-11	యతన్తో యోగినశ్చైనం పశ్యన్తా ్యత్మ న్యవస్థితమ్ యతన్తోప్యకృతాత్మానో నైనం పశ్యన్త ్యచేతసః	సరి సముగ సర్వ భూతంబులందు చేరి తిష్ఠించి యుండు పరమేశ్వరంబు మరి నవి నశించినను దా నాశంబుగాదు నరయ నట్లు జూచు వాడు సరి చూచు వాడు
XVIII-75	వ్యాసప్రసాదాచ్ఛ్రుతవా నేతద్గుహ్యతమం పరమ్ యోగం యోగేశ్వరా త్కృష్ణా త్సాక్షా త్కథయత స్స్వయమ్	యత్నము చేయునట్టి యోగులు చూడగలరు యాత్మ యందు స్థితమైనట్టి వాని యత్నము చేయుచున్నాను యకృతాత్ములైన వారు యాత్మ లోపల యచేతసులు చూడ లేరు
XVIII-78	యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః తత్ర శ్రీర్విజయో బూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ	సద్గురు వ్యాస ప్రసాదమున వింటి యీ గుహ్య తరము పరమంబు నైన యోగేశ్వరుడు కృష్ణుండు స్వయము తగ కిరీటికి చెప్పిన యోగ విద్య ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు అచట శ్రీయుండు విజయముండు అచట నీతి ధ్రువముండు రాజోత్తమ

3. శ్రీమద్భగవద్గీతా న్యాయ దర్శనము

సూత్రము I.1.1

1. ప్రమాణము (జ్ఞానము)

"శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేన్ద్రియః" IV-39

2. ప్రమేయం (Objective)

"జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తిమచిరేణాధిగచ్ఛతి" IV-39

3. సంశయము (సందేహము)

"అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి" VI-37

4. Purpose (ప్రయోజనము)

"నిర్మమః శాన్తో బ్రహ్మ భూయాయ కల్పతే" VIII-53

5. దృష్టాంతము (Familiar Instance)

1. "తతశ్శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ" I-14
2. "వాసాంసి జీర్ణాని యథా విహాయ" II-22
3. "ధూమేనావ్రియతే వహ్నిర్యథాఽఽదర్శో మలేన చ" III-38
4. "యథైధాంసి సమిద్ధోగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున" IV-37
5. "పద్మపత్రమివామ్భసా" V-10
6. "వాయోరివ సుదుష్కరమ్" VI-37
7. "సూత్రే మణిగణా ఇవ" VII-7
8. "శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే" VIII-26
9. "యథాఽఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్" IX-6
10. "జ్ఞానదీపేన భాస్వతా" X-11
11. "యదానదీనాం బహవోఽమ్బువేగా" XI-28
12. "మృత్యుసంసారసాగరాత్" XII-7
13. "ఇదం శరీరం కౌన్తేయ" XIII-1
14. "ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా" XIV-18
15. "ఊర్ధ్వం మూలమధశ్శాఖ మశ్వత్థం" XV-1
16. "త్రివిధం నరకస్యేదం ద్వారం" XVI-21
17. "ఓం తత్సదితి నిర్దేశో" XVII-23
18. "యన్త్రారూఢాని మాయయా" XVIII-61

ఈ విధంగా మొత్తం 18 అధ్యాయాలలో న్యాయ పరిష్కారాలు ఉన్నాయి మరియు 16 లక్షణాల యొక్క గొప్ప న్యాయ అంశాలు శ్రీకృష్ణులు/వ్యాసుల ద్వారా పూర్తిగా సమర్థవంతంగా ఉపయోగించబడతాయి.

6. సిద్ధాంతము (Tenet)

జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే ।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ॥ XIII-17

7. అవయవము (సభ్యులు)

"అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్ ॥" XVIII-14

8. తర్కము (Argument)

"అపరం భవతో జన్మ" IV-4

9. నిర్ణయము (Ascertainment)

"బహూని మే వ్యతీతాని" IV-5

10. వాదము (Debate)

"జ్యాయసీ చేత్కర్మణస్తే" III-1

11. జల్పము (Wrangling)

"స్వజనం హి కథం క్రిష్ణ" I-37
"కథం భీష్మమహం సంఖ్యే" II-4

12. వితండము (Challenging Agrument)

"గురూనహత్వా హి మహానుభావాన్" II-5

13. హేత్వాభాసము (Fallacy)

"అసత్యమప్రతిష్ఠం" XVI-8

14. ఛలము (Quibble)

"అధర్మం ధర్మమితి" XVIII-32

15. జాతి (Futility)


"న శౌచం నాపి చాచారో" XVI-7

16. నిగ్రహస్థానము (Rebuking)

"అయనేషుచ సర్వేషు యథాభాగమవస్థితాః ।
భీష్మ మేవాభిరక్షన్తు భవన్తస్సర్వ ఏవ హి ॥" I-11

ఈ విధంగా గీతా యొక్క మొత్తం పద్దెనిమిది అధ్యాయాలలో న్యాయ ఆత్మ మరియు వ్యవస్థ ఉన్నట్లు మనం చూడవచ్చు.. మొత్తం గీతా న్యాయ తత్త్వానికి ఒక ఉదాహరణ. అన్ని 18 అధ్యాయాలు న్యాయా దృష్టికి సంబంధితమైనవి.

Attainment of Supreme Felicity



మిథ్యా జ్ఞానము - దుఃఖము

1. **మిథ్యా జ్ఞాన్ :**

నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిస్స్యా జ్జనార్దన !
పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః
I-36

మిథ్యా జ్ఞానము :

ఈ భూపతులన్ జంపగ వలదు
వారిన్ జంపగ మనకేమి ప్రీతి
ఆతతాయిలైనన్ వారిని జంపిన
అతి పాపమే గద తుది జనార్ధన !

2. **దోశ్ :**

తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాన్ధవాన్
స్వజనం హి కథం హత్వా సుఖినస్స్యామ మాధవ
I-37

దోశము :

మనవారినందర మనమెట్లు జంపుట
మనవారి జంపిన మనకెట్లు సుఖము
మనవారి తోడన మాన్యమే సహజము
మాన్యుల తోడన మనకేమి రణము

3. **ప్రవృత్తి :**

అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్
యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజనముద్యతాః
I-45

మిథ్యా జ్ఞానము :

రాజ్యకాంక్ష వలన మనము
రాజుల హతమార్చబూని
పాపముల నవిచేయ దలచి
స్వజనుల చంపెద మెంత సిగ్గు సిగ్గు

4. **జన్మము :**

యది మామప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః
ధార్తరాష్ట్రా రణేహన్యుస్తన్మే క్షేమతరం భవేత్
I-46

జన్మము :

నేను యస్త్రములు చేయివీడ
బూని శస్త్రములు వారు చేత
నన్ను చంపిన నదియె మేలు
స్వజనుల చంపిన నదియె చాలు

5. **దుఃఖ్ :**

ఏవ ముక్త్వార్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః
I-47

దుఃఖము :

ఈ రీతిగా చెప్పి యర్జునుండు
యా రణరంగమందు రథము నందు
అస్త్ర శస్త్రముల నరయ ద్రోసి
మరి కూలె శోక సంవిగ్న మానసుండు

సమ్యగ్ జ్ఞానము - దుఃఖ రాహిత్యము

1. సమ్యగ్ జ్ఞాన్ :

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ !మనోగతాన్
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే
II-55

సమ్యగ్ జ్ఞానము :

మనమందు యుండెడి సర్వ కామంబుల
సంపూర్ణముగ నెపుడు విసర్జించి వేయు
ఆత్మలో ఆత్మచే నెపుడు సంతుష్టి పొందు
నపుడు పరంతప నతని స్థితప్రజ్ఞుడంద్రు

2. నిదర్శ్ :

ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః
V-19

నిదర్శనము :

తాము గెలుచుదురు చక్రంబు యిహన
సమమున స్థిరమైన మనము వారు
సమమునది బ్రహ్మంబు నిర్మలంబు
సమమున స్థిరమైన బ్రహ్మ సమము

3. నివృత్తి :

తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ !
XI-33

నివృత్తి :

అర్జున లెమ్ము యశము పొందు
శత్రుల జయించి రాజ్యము ననుభవించు
వీరు యందరు యప్పుడె జంప బడిరి
పేరు పొందుము నిమిత్త మాత్రుడవు కమ్ము

4. జీవన్ముక్తి :

అహఙ్కారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్
విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే
XVIII-53

జీవన్ముక్తి :


దా మోహ అహంకారము బలము దర్పంబు
కామము క్రోధము పరిగ్రహము కూడ
నిర్మమతతో వదిలి శాంతి చెందు వాడు
బ్రహ్మ రూపమునకు యర్హుడగును

5. దుఃఖ రాహిత్యం

సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః
XVIII-66

దుఃఖ రాహిత్యము :

సర్వ ధర్మముల పరి త్యజించి
శరణంబు నన్ను నొకనినే పొందు
సర్వ పాపముల నుండి నీకు నేను
ధీర మోక్షమిత్తు శోకమ్ము వీడు


న్యాయ జీవనము
సమ్యక్ జ్ఞానము - ఆనందము
3
నిర్దోషము
(2)
నివృత్తి
(3)
2
4
దోషము
జన్మము
అపవరగహము
సమ్యక్ జ్ఞానము
(1)
జీవన్ముక్తి
(4)
మిథ్యా జ్ఞానము
దుఃఖము
ఆనందము
(5)
1
5

4. శ్రీమద్భగవద్గీతా - వైశేషిక దర్శనము

వైశేషికసూత్రములు మరియు భగవద్గీత :

I-30	గాణ్డీవం స్రంసతే హస్తాత్త్వక్చైవ పరిదహ్యతే న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః	చర్మమంతయు యెండి పోవు చుండె+ గాండీవమది జారిపోవు చుండె శరము నెక్కుపెట్టు ప్రశ్నయే లేదు మనసు తిరుగుచుండె నిలువలేను
II-55	ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ ! మనోగతాన్ ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే	మనమందు యుండెడి సర్వ కామంబుల సంపూర్ణముగ నెపుడు విసర్జించి వేయు ఆత్మలో ఆత్మచే నెపుడు సంతుష్టి పొందు నపుడు పరంతప నతని స్థితప్రజ్ఞుడంద్రు
III-7	యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతే ఽర్జున ! కర్మేన్ద్రియైః కర్మయోగమసక్త స్స విశిష్యతే	ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి యంద్రియార్థముల విస్మరించు చుండు పనుల మనమున నాసక్తి లేకయే చేయుచుండు నతని వివేకి మాన్యుండు కర్మయోగి యంద్రు
III-42	ఇన్ద్రియాణి పరాణ్యాహురిన్ద్రియేభ్యః పరం మనః మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః	ఇంద్రియములు చూడ నెంత జాల ఘనము ఇంద్రియముల కంటె మనము నెంతో ఘనము పొందుగను మనము కన్నను బుద్ధి ఇంక ఘనము బుద్ధి కన్న నేది ఘనము నది పరమంబు వినుము
IV-27	సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే	వేరు కొందరు దమ ప్రాణ కర్మంబులన్ని సర్వేంద్రియముల యొక్క కర్మంబులన్ని సరి జ్ఞాన దీప్తమైన నాత్మ సంయమ నామ వరయోగాగ్ని యందు హోమము చేయ వారు
V-13	సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ నవద్వారే పురే దేహీ నైవ కుర్వ న్న కారయన్	దా వశము గల్గిన దేహి మనము నందు సర్వ కర్మములు సరిగ దాను సన్న్యసించి నవద్వారపు నగరమున సుఖముగ నుండు నవి దాను జేయడు మరి చేయించకుండు
V-2	సన్న్యాసః కర్మయోగ శ్చ నిఃశ్రేయసకరావుభౌ తయోస్తు కర్మసన్న్యాసా త్కర్మయోగో విశిష్యతే	సన్న్యాసంబు కర్మయోగంబు కన్న రెండును శ్రేయస్కరంబు కాని కర్మసన్న్యాసంబు కన్న విన్న కర్మయోగంబు మిన్న
VI-13	సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్	కాయము శిరము గ్రీవంబు చూడ సూటి నుంచి నిలిపి కదల కుండి తన ముక్కు కొనపై చూపు నుంచి దిశల యవలోకనంబు త్యజించి
VI-29	సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః	సర్వ భూతముల యందు దనను బాగ సర్వ భూతములను దన యందు గూడ సరి చూచు యోగ యుక్తాత్ముడైన వాడు సర్వత్రముల యందు సమదర్శి యగును

VI-32	ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యో ఽర్జున !	సర్వ జనులు దన తోడ సమమము ననుచు
	సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః	మరి సుఖదుఃఖముల యందు నెపుడు
		సర్వ సమము సాగించుచుండు నెవడు
		పరమ మనిషి యోగి వరుడు నతడు చూడ
VI-21	సుఖమాత్యన్తికంయత్తద్బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్	మేలు యెచటన్ బొంది యనంత సుఖంబు
	వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత	నిలచి యెచటన్ కాదు బుద్ధికిన్ గ్రాహ్యంబు
		కలసి యెచటన్ యగును యతేంద్రియంబు
		చలింపదెచటన్ పొంది యాత్మానుభవంబు
VI-23	తం విద్యాద్దుఃఖ సంయోగవియోగం యోగసంజ్ఞితమ్	అదియె ధ్యానయోగంబు దుఃఖ వియోగంబు
	స నిశ్చయేన యోక్తవ్యో యోగో ఽనిర్విణ్ణచేతసా	అది అనిర్విణ్ణ చేతసులకు సరిగ సుసాధ్యంబు
		అది నిశ్చయాత్ములగు యోగుల పరమ ధనము
		అది నిధి ధీనిధులకు దొరకు నధిస్థితి బుద్ధి సిద్ధి
VI-25	శనైః శనై రుపరమే ద్బుద్ధ్యా ధృతిగృహీతయా	స్వంత ధైర్యమను గృహము చేరి యుండి
	ఆత్మసంస్థం మనః కృత్వా న కించి దపి చిన్తయేత్	యంత యంతకు లోన విరమించు చుండి
		సాంతము బాహ్యముల మరిచి యుండి
		అంతరంగపు గుడిలోన నాత్మనాత్మతలుపు
VI-28	యుఞ్జన్నేవం సదా ఽఽత్మానం యోగీ విగతకల్మషః	ఆత్మ నెపుడు నట్లు నిలిపి యుంచి
	సుఖేన బ్రహ్మసంస్పర్శ మత్యన్తం సుఖమశ్నుతే	వీత కల్మషుడై యుండి యోగి యెపుడు
		నతడు బ్రహ్మ సంస్పర్శ సుఖము దాను
		నత్యంత పరమమంబు నైన దాని పొందు
VI-34	చఞ్చలం హి మనః కృష్ణ ! ప్రమాథి బలవద్దృఢమ్	చంచలంబైన యట్టి మనము
	తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్	ప్రమాద కారకంబు కాద కృష్ణ
		వడి యైన బలశాలి పెను గాలి రీతి
		నరికట్ట కష్టంబు మరికల్గు భీతి
VI-35	అసంశయం మహాబాహో ! మనో దుర్నిగ్రహం చలమ్	అనుమానము లేదు మహాబాహు
	అభ్యాసేన తు కౌన్తేయ ! వైరాగ్యేణ చ గృహ్యతే	మనము చలము దుర్నిగ్రహమ్ము
		పెను గాలి నచలమ్ము పర్వతమ్ము
		మనము నాపచేయి నచలమ్ము బుద్ధి
VI-44	పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽ పి సః	పూర్వాభ్యాసము వలన నతడు
	జిజ్ఞాసు రపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే	కోరి దలచుకున్న లాగ బడుచు
		నరయ యోగ జిజ్ఞాసుడైన యంత
		త్వర శబ్ద బ్రహ్మమును దాటి వేయు
VII-4	భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ	చక్క భూమి జలంబు ననలంబు వాయు
	అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా	నాకాశంబు మరియును మనము బుద్ధి
		నింక నహంకారము నది గూడ గలసి
		ప్రకృతి విభాగములు నవి అష్ట విధము
VII-6	ఏతద్యోనీని భూతాని సర్వాణీ త్యుపధారయ	సర్వభూతములు యవి కలుగు చుండు
	అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయ స్తథా	కారణంబు నందుకు ప్రకృతులు రెండు
		నరయ నీజగముల కన్నింటి కెపుడు
		నే ప్రభవ ప్రలయ మూలంబు నగుదు

VII-7	మత్తః పరతరం నాన్య త్కించి దస్తి ధనంజయ ! మయి సర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ	అన్యంబు నాకన్న పర తరంబు ధనంజయ లేదు కొంచెమైన కన్న సూత్రంబువల్ల మణి గణంబు మణి మాల నావలన నీ జగంబు
VII-8	రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు	నీరంబు నందుండు రసము నేను సూర్య చంద్రుల యందు వెలుగు నేను సర్వ వేదము లందు ప్రణవ మేను సర పౌరుషంబు ఖే శబ్దంబు నేను
VII-9	పుణ్యో గన్ధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ జీవనం సర్వభూతేషు తప శ్చాస్మి తపస్విషు	ఈ పృథ్వి యందుండు పుణ్య గంధంబు నేను విభావసమందు దేజ యుష్ణంబు నేను దాపనుల యందు గల దపంబునేను యొప్ప సర్వ భూతముల జీవంబు నేను
VII-10	బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ ! సనాతనమ్ బుద్ధిర్బుద్ధిమతా మస్మి తేజస్తేజస్వినా మహమ్	సర్వ భూతముల యొక్క బీజంబు నేను పార్థ సనాతనంబు సర్వమూలంబు నేను చేరి బుద్ధి మంతుల యొక్క బుద్ధి నేను మరి దేజస్వుల యందు దేజంబు నేను
VII-27	ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత ! సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరంతప	పుట్టి పుట్టగనే ప్రాణిని పట్టు చుండు యిష్ట ద్వేషముల వల్ల కలుగు చుండు గట్టి పగ్గములు ద్వంద మోహములు రెండు కట్టి సర్వ భూతముల సమ్మోహ పరచు
VII-28	యేషాం త్వన్తగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్ తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః	గట్టు చేర మంచి పనుల జేయుచుండ వట్టివై పాపములు యంతమును జెందు గట్టి పగ్గములు ద్వంద మోహములు రెంటి పట్టు విడిపించి దృఢ వ్రతుడు భజియించు నన్ను
VII-29	జరామరణ మోక్షాయ మామాశ్రిత్య యతన్తి యే తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్	జరా మరణంబు నుండి మోక్షంబు గొరకు ఏరు నన్ననాశ్రయించి సరి యత్నించు చుండ్రు వారు సమస్త యధ్యాత్మంబఖిల కర్మంబు గూడ పరబ్రహ్మమని సరిగ దెలియగలరు
VII-30	సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః ప్రయాణకాలే-పి చ మాం తే విదుర్యుక్తచేతసః	అధి భూతంబు దోడ అధి దైవంబు దోడ అధి యజ్ఞంబు దోడ గూడు నన్ను దెలియు నతడు ప్రయాణ కాలంబు నందు గూడ యుక్త జేతసుడగుచు నన్ను దెలిసి యుండు
VIII-3	అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః	అందురు అక్షర పరమంబును బ్రహ్మంబు యనుచు అందురు స్వభావమును మరి ఆధ్యాత్మమనుచు భూతభావంబులకు ఉద్భవ కారకంబునేది నేది విసర్గమై నుండును నది కర్మంబునండ్రు
VIII-4	అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర	క్షరభావంబేది యది అధి భూతంబు నండ్రు పురుషుండు నతని నధిదైవంబు నండ్రు మరియీ దేహమున నన్నె అధియజ్ఞుడండ్రు అరయు దేహభృతాంవర వాని విధము లిట్లు

VIII-9	కవిం పురాణమనుశాసితార మణోరణీయాంసమనుస్మరేద్యః సర్వస్య ధాతారమచిన్త్యరూప మాదిత్యవర్ణం తమసః పరస్తాత్	కవి యెవ్వడు పురాణుండెవ్వడు యనుశాసితారుండెవ్వడు మెవ్వడణువు నందణువు ననుస్మరించ దగు వాడెవ్వడు సర్వస్వ ధాత దానెవ్వడు నచింత్య రూపుండెవ్వడు యెవ్వడాదిత్యవర్ణుడు తమసమునకు యావల యెవ్వడు
VIII-18	అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవన్త్యహరాగమే రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే	ప్రారంభము బ్రహ్మ దినము యగుచుండునపుడు సర్వ వ్యక్తముల వ్యక్తము నుండి ప్రభవించు చుండు మరి బ్రహ్మ రాత్రి దరిజేరు సమయంబు నందు సర్వ వ్యక్తము లవ్యక్తమున లీనమగుచునుండి
VIII-19	భూతగ్రామస్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే రాత్ర్యాగమేఽవశః పార్థ ! ప్రభవత్యహరాగమే	సర్వ భూతములు కర్మంబు వలన మరల మరల పుట్టి పోవు చుండు పార్థ దినాగమమున ప్రభవించు చుండి రాత్రి యందు లీన మగుచు నుండి
VIII-23	యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ !	ఎవరు యే యోగులు యేకాలమందు వెడల ఆవృత్తి ననావృత్తిని దా పొందుచుండ్రు యా విధములా కాలములవి నీకు నిపుడు ప్రవచించెదను నేను విను భరత శ్రేష్ఠ
VIII-26	శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే ఏకయా యాత్యనావృత్తిమన్యయాఽఽవర్తతే పునః	వెలుగు జీకట్ల పక్షములు రెండు కల్గి యీ జగమున శాశ్వతంబు యందు వెలుగు మర్గాములు నివృత్తి జేయ కల్గ జేయు నావృత్తిని చీకట్ల తోవ
VIII-22	పురుషః స పరః పార్థ !భక్త్యా లభ్యస్త్వనన్యయా యస్యాన్తఃస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్	భూతము లంతస్థితంబు యేని యందు ఇది యంత వ్యాపించి యుండు నెవరు యతడు పరమ పురుషుండు వినుము భక్తి యనన్యమైనంత లభ్యంబు యగును
IX-4	మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః	అవ్యక్త మూర్తి అక్షయ బ్రహ్మమైన నేను సర్వ జగముల వ్యాపించి యందు నెపుడు సర్వ భూతములు నాయందు యుండు జూడ యవస్థితుడును గాను నేను యావాని యందు
IX-5	న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః	సర్వ భూతములు యవి నాయందు లేవు ఐశ్వర్యంబైన నా యోగ మహిమ జూడు నీవు భావనంబు భూతములు నా యాత్మ నందు నైన సర్వ భూత భర్త నా యాత్మ భూతస్థంబెంత గాదు
IX-6	యథా ఽఽకాశస్థితో నిత్యం వాయు స్సర్వత్ర గో మహాన్ తథా సర్వాణి భూతాని మత్స్థా నీత్యుపధారయ	యెట్లు యాకాశస్థితమై నిత్యమై యుండు యిల వాయువు గొప్పది సర్వత్ర చారణంబు యట్లు సర్వ భూతములు నా యందు నుండు కలుగు సర్వ భూతములు నా వలన వినుము
IX-7	సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్ కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్	సర్వ భూతములు నీవు కౌంతేయ జూడ క్షరమగుచు నుండి కల్ప క్షయము నందు నా ప్రకృతి యందు నంత యిమిడి యుండు తిరిగి కాల్పాది నేను వాని సృజియించుచుండు

IX-8	ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునఃపునః భూతగ్రామ మిమం కృత్స్న మవశం ప్రకృతేర్వశాత్	ప్రకృతి వశంబులు నవియు గాక నా ప్రకృతిని నేనవష్ఠంబు జేసి నే సృజియించుదు మరల మరల సర్వ భూతములను తడవ తడవ
IX-9	న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనంజయ ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు	మరి యధ్యక్షుడరడనై నేను యుండ నేను దాసీను వలె నాసీనుడగుదు నన్ను ఆ కర్మము యెపుడు గూడ ధనంజయ యింతయు బంధించ లేదు
IX-10	మయా ఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ హేతు నానేన కౌన్తేయ జగద్విపరివర్తతే	మరి యధ్యక్షుడనై నేను యుండ ప్రకృతి సృజియించు చుండు చరాచరము నంతయును గూడ పరివర్తించుచుండు జగము యంత
IX-34	మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు మామేవైష్యసి యుక్త్వైవమాత్మానం మత్పరాయణః	మనము నాకు నిచ్చి నాభక్తుడవు కమ్ము నన్ను యజించుచు నాకు నమస్కరించు విను యుక్తాత్ముడవు నాయందు నీవు కమ్ము కను నా పరాయణుడవై నీవు నన్ను పొందు
X-20	అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః అహమాది శ్చ మధ్యం చ భూతానా మన్త ఏవ చ	నేను యాత్మను గుడాకేశుండ వినుము సర్వభూతాశయ స్థితము నేనుందు ఆది నేను మరియు నేను మధ్యంబు సర్వ భూతములకు నేను అంతంబు
X-21	ఆదిత్యానామహం విష్ణు ర్జ్యోతిషాం రవిరంశుమాన్ మరీచిర్మరుతా మస్మి నక్షత్రాణామహం శశీ	విష్ణువును నేనోయి యాదిత్యులందు అంశుమంతుడు రవిని జ్యోతుల యందు మరీచుండను నేను మరుత్తులందు చంద్రుండను నేను చుక్కల యందు
X-22	వేదానాం సామవేదో ఽస్మి దేవానా మస్మి వాసవః ఇన్ద్రియాణాం మన శ్చాస్మి భూతానా మస్మి చేతనా	సామ వేదంబు నేను వేదంబు లందు వాసవుండ నేను దేవతల యందు మనస్సును నేను యింద్రియములందు చేతస్సు నేను భూతముల యందు
X-31	పవనః పవతా మస్మి రామ శ్శస్త్రభృతా మహమ్ ఝషాణాం మకర శ్చాస్మి స్రోతసా మస్మి జాహ్నవీ	పవనుండను నేను పవిత్రములందు శస్త్రధారుల యందు రాముడను నేను మకరంబు నేను ఝషాగణమందు నదీ నదులందు జాహ్నవిని నేను
X-32	సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున ! అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్	మొట్ట మొదలు నేను సర్గముల యందు అర్జున ఆద్యంబు నేను నేను యంతంబు ఆధ్యాత్మ విద్య నన్ని విద్యల యందు ప్రవదమును నేను వాదముల యందు
X-33	అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వః సామాసికస్య చ అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః	ఆ కారంబు నేను అక్షరములందు ద్వందంబు నేను సమాసముల యందు అక్షయమైనట్టి కాలంబు నేను విశ్వతోముఖుడైన ధాతయు నేను

X-42	అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితోజగత్	యుందును వాటి నన్నిటిలోన నేను అందును యవి అన్ని నావిభూతలనుచు నా తేజోంశమున కల్గుచుండి నా తేజంబు తోడనే వెల్గు చుండు
XI-6	పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత !	భరతశ్రేష్ఠ చూడు వసువులందరను రుద్రులు నశ్వినులను మరుత్తలను చూడు ఎపుడు చూడని తీరులన్ని నా రూపంబులు ఆశ్చర్యకరములన్ని
*XI-12	దివి సూర్యసహస్రస్య భవేద్యుగదుత్థితా యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః	మహా ప్రకాశము బ్రహ్మకాంతి సహస్ర సూర్యులొక్కసారి ఊహ కందకనుప్పొంగు సమము మహాత్ముని దేజంబు యపుడు
*XI-13	తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవస్తదా	అవుర ! పాండవుండు జూచెనందు దేవ దేవుని దివ్య దేహమందు వేర్వేరుగ నుండు జగములన్ని దివ్యమై ఏకస్థమై వెలుగు చుండి
XI-23	రూపం మహత్తే బహువక్త్రనేత్రం మహాబాహో ! బహుబాహూరుపాదమ్ బహూదరం బహుదంష్ట్రాకరాలం దృష్ట్వా లోకాః ప్రవ్యథితా స్తథాఽహమ్	మహత్త్వ రూప బహు వక్త్రనేత్ర మహాబాహు బహు బాహూరుపాద బహూదర బహు కరాల దంష్ట్రా లోకము బెదిరెను నేను బెదిరెద
XI-28	యథా నదీనాం బహవోఽమ్బువేగా స్సముద్రమేవాభిముఖా ద్రవన్తి తథా తవామీ నరలోకవీరా విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి	నదీ నదములు బహు వేగము తోన సముద్ర ముఖమున జారు చుండును నా రీతిగ నీ నరలోక వీరులును తెరచిన నోరుల చేరు చుందురు
XI-29	యథా ప్రదీప్తం జ్వలనం పతఙ్గా విశన్తి నాశాయ సమృద్ధవేగాః తథైవ నాశాయ విశన్తి లోకా స్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః	పారి పురుగులు బహు వేగము తోన దీపము నందున కాలు చుండును నా రీతిగ యెందరో వీర శూరులు నీ మండెడి నోరుల మాడు చుందురు
XI-31	ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో నమోఽస్తు తే దేవవర ప్రసీద విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్	చెప్పుము నాకు నీవు యెవ్వరవు యుగ్రరూపమున యుండిన నీవు అంతము లేని ఆదిపురుషుడ తెలియగ లేను దెలియచెప్పుమ
XI-39	వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాఙ్కః ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః పునశ్చ భూయోఽపి నమో నమస్తే	చూడ వాయు యమాగ్నులు వరుణ శశాంకులు నీవు వెండి ప్రజాపతివి మరి ప్రపితామహుడు నీవు దండములు దండములు వేయి దండములు నీకు దండమ్ము దండములు మరల దండములు నీకు
XI-52	సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః	నీవు జూచిన రూపంబు దుర్లభంబు దేవతలు వారు దర్శించ కోరుచుండ్రు దివ్య దర్శనంబు దుర్లభంబైన దాని నీవు జూడ గల్గితి కిరీటి శుభము జయము

XI-55	మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ !	నాదు కర్మలు చేసి నన్ను తలచు చుండు నాదు భక్తుడై యాసక్తుల వదలి యుండు భూతములన్నిటి యందు వైరము లేక యుండు నతడు నన్ను తప్పక యెపుడు పొందు చుండు
XII-6	యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే	అన్ని కర్మములు నా యందు సన్యసించి మనము నెపుడు నా యందు చేర్చి నిలిపి అనన్య యోగ ధ్యానంబు చేయు చుండి నన్ను కొలిచి యుపాసించు చుండు నెవడు
XII-8	మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః	నా యందు మనము స్థిరముగా నిలుపు నా యందు బుద్ధిని నివేశము చేయు నా యందు యాపైన నేమగును వదులు నా యందు తప్పక నివసించ గలవు
XII-10	అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి	ఇంక అభ్యాసము చేయ లేకుందు వేని నా గూర్చి కర్మలకు యుక్తుడవు కమ్ము నా కోసము కర్మము చేయు చున్న వాడు చక్కగ సిద్ధి కొంత కాలమున పొందు
XII-20	యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే శ్రద్ధధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః	ధర్మామృతము నైన దీని నెవరు మర్యాద యథాక్రమము నుపాసించువాడు పూర్తి శ్ర్ధ కల్గి చేయు వారు వారు భక్తులు నాకు చాల ప్రియులు
XII-18	సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సఙ్గవివర్జితః	మిత్రుల నెట్లు మన్నించు చుండు శత్రువులందట్లు సంచరించు సమ్మాన మెట్లు సరి ధరించు చుండు యవమానము యట్లు భరించు చుండు శీతోష్ణము లెట్లు చేరు పారుచునుండు సుఖ దుఃఖముల నట్లు చరించు చుండు పొగడ్తలనెట్లు పొంగి పోకుండు నిందల నట్లు నింత కుంగకుండు
XIII-5	మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్త మేవ చ ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః	భూతములు గొప్పవి నహంకారంబు బుద్ధి మరి నవ్యక్తమదియ మూలంబు ఇంద్రియ దశకము లొకటి మనంబు ఇంద్రియ గోచరములు పంచకంబు
XIII-6	ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సఙ్ఘాతశ్చేతనా ధృతిః ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్	కోరిక ద్వేషంబు సుఖము దుఃఖంబు మరియు సంఘటన ధృతి చేతనంబు చేరి వీని సముదాయంబు సవికారంబు నీరీతి క్లుప్తముగ వినుము క్షేత్రమ్ము
XIII-17	జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్	సర్వ జ్యోతులకు దాను జ్యోతి యగుచు మరి తమసమున కావలయు నగుచు పరమ జ్ఞానమ్ము జ్ఞేయమ్ము జ్ఞానమూలమ్ము సర్వ హృదయములందు విష్ఠితమ్ము

XIII-19	ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతి సంభవాన్	ప్రకృతికి మరి పురుషునికి గూడ అరయ ఆది లేదెంత చూడ మరి గుణ వికారములన్ని గూడ ప్రకృతి సంభవములు ఎంచి జూడ
XIII-20	కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే	కార్య కారణ కర్తృత్వమందు ప్రకృతి హేతువని యందురందు మరి సుఖ దుఃఖ భోక్తృత్వ మందు పురుషుండు హేతువందురిందు
XIII-21	పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు	ప్రకృతి యందుండి పురుషుండు ప్రకృతిజంబులగు గుణము లందు కారణంబు నది గుణ సంగంబు మరి సదసద్యోని జన్మ పొందటంబు
XIII-23	య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైః సహ సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే	ప్రకృతి యది గుణ సహితంబు ననియు పురుషుండు దేహమున సాక్షి యనియు సరి తెలిసి యున్న వాడు తెలియు వాడు మరల వాడెప్పుడును దాను పుట్టబోడు
XIII-24	ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే	కొందరు తమ యాత్మ ధ్యానంబు వలన ఆత్మను యాత్మ యందు తెలియ గలరు కొందరు వారు సాంఖ్య యోగంబు వలన కొందరు మరి కర్మ యోగంబు వలన
XIV-5	సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః నిబధ్నన్తి మహాబాహో ! దేహే దేహినమవ్యయమ్	సత్త్వ రజ స్తమములు సరి ప్రకృతిన బుట్టి బంధమగు దేహికిని పట్టి దేహమున జుట్టి గుణము కాక ఇంకేరు కర్త ఏవరు కాలేరు దేహి దాను యజమాని దేలి గుణము పాలేరు
XIV-19	నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి	కడు దేహ సముద్భవము గురి చేయునట్టి మూడు గుణములకు దాను యతీతుడెవడు
XIV-20	గుణానేతానతీత్యత్రీన్దేహీ దేహసముద్భవాన్ జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే	వాడు జన్మ మృత్యువు జరా దుఃఖముల గూడ విడచి యమృతత్వంబు పొందగలడు
XIV-24	సమదుఃఖసుఖస్స్వస్థ స్సమలోష్టాశ్మకాఞ్చనః తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః	సుఖదుఃఖముల సరి సమము చూచు నతడు యెకటిగ మట్టి మాణిక్యంబు యెంచు నతడు యిక ప్రియాప్రియముల సమముగ చూచునతడు పొగడ్త నిందల సమముగ ధీరుడు భరించు నతడు
XV-9	శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ అధిష్ఠాయ మనశ్చాయం విషయా నుపసేవతే	శ్రోతంబు చక్షువు మరియు ఘ్రాణంబు చర్మంబు నాలుక మరియు మనంబు నరాధిప నధిష్ఠించుచుండి యతడు మరి విషయములు సేవించుచుండు
XV-16	ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే	పురుషులు లోకమున రెండు తీర్లు క్షరాక్షరులు సరి వారి వారి పేర్లు సర్వ భూతములవి క్షరము జూడు నరయ నందు కూటస్థుడక్షరుండు

XVI-3	తేజః క్షమా ధృతిశ్శౌచ మద్రోహో నాతిమానితా । భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత ! ॥	తేజమ్ము మరి ధృతియు క్షమయు శౌచ మద్రోహమస్వాతిశయము మంచివీ సంపదలు భరత పుత్ర నిజము దైవత్వమున కల్గుచుండు
XVII-16	మనః ప్రసాదస్సౌమ్యత్వం మౌన మాత్మవినిగ్రహః । భావసంశుద్ధి రిత్యేత త్తపో మానస ముచ్యతే ॥	మనశ్శాంతము సౌమ్యత్వ మదియ మౌనంబు మరి వినిగ్రహమ్ము విను భావ సంశుద్ధిన యుండటమ్ము మానసిక తపము ఇవియంత సుమ్ము
XVIII-46	యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్ । స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ॥	భూతముల ప్రవృత్తి గల్గించు వాని ఇది యంత వ్యాపించి యుండు వాని నతడర్చించి తన కర్మముల వల్ల పొందు మనుజుండు సంసిద్ధినెపుడు

5. శ్రీమద్భగవద్గీతా - మిమాంసా దర్శనము

భగవద్గీత మరియు ధర్మ సూత్రములు :

I-1	ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః । మామకాః పాణ్డవా శ్చైవ కిమకుర్వత సంజయ ! ॥	ధర్మక్షేత్రము కురుక్షేత్రమ్ము నందు పోరు కోరి యోదురున్న వారు నావారు మరియు పాండవులు చేరి ఏమి చేసిరి సంజయా చెప్పవోయి
I-40	కులక్షయే ప్రణశ్యన్తి కులధర్మాస్సనాతనాః । ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽ భిభవత్యుత ॥	కులక్షయము వలన కులపు ధర్మంబు గూలు నెపుడు ధర్మంబు గూలు నధర్మము చాలమీరు
I-41	అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియః । స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ ! జాయతే వర్ణసంకరః ॥	అధర్మము చెడుపు జేయును చెడుపు జేయును మనిషికి మనిషిచెడిన వెనువెంటే వంశనాశము యది తప్పదు
I-42	సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ । పతన్తి పితరో హ్యేషాం లుప్తపిణ్డోదకక్రియాః ॥	వంశనాశము నరకము నరకము చెడిన మనిషికి మనిషి తండ్రికి తాతకు వంశమంతకు నరకము
I-43	దోషై రేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః । ఉత్సాద్యన్తే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః ॥	చెడిన మనుష్యుని మాటాడు విధము ధర్మమునకు గొడ్డలిపెట్టులే నిజము చెడిన మనుష్యుని యాతతాయి తనము ధర్మమునకు రంపపు కోతయే నిజము
I-44	ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన ! । నరకే నియతంవాసో భవతీ త్యనుశుశ్రుమ ॥	ధర్మమది చూడ ముఖ్యము ధర్మమది చేయ భాగ్యము ధర్మమది చాల దివ్యము ధర్మమది లేక నరకము
I-45	అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్ । యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజనముద్యతాః ॥	రాజ్యకాంక్ష వలన మనము రాజుల హతమార్చ బూని పాపముల నణిచేయదలచి స్వజనుల చంపెద మెంత సిగ్గు సిగ్గు
II-5	గురూ నహత్వా హి మహానుభావాన్ శ్రేయో భోక్తుం భైక్ష్యమపి ఇహ లోకే । హత్వార్థకామాంస్తు గురూనిహైవ భుఞ్జీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్ ॥	ఈ మహానుభావులన్ జంపుట కంటె నే బిక్షాటన జేసియు బ్రదికిన నేమి రుధిర ప్రదిగ్ధమైన ధనమది యేమి అతి వర్జ్యంబు త్యాజ్యంబు దలంచినన్
II-31	స్వధర్మ మపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి । ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయో ఽన్యత్ క్షత్రియస్య న విద్యతే ॥	స్వధర్మమును పరికించి జూడ యుద్ధ త్యాగంబు యుక్తంబు గాదు సుధర్మమైన సంగరంబు కంటె శ్రేయమ్ము వేరెద్ది క్షాత్రునకు పార్థ !

II-32 యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతమ్ ।
సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధ మీదృశమ్ ॥

ఉపపన్నమైనది యధృచ్ఛముగ
అపావృతంబైన స్వర్గద్వారంబు
సుఖవంతుడైన క్షాత్రునకు గాక
వేరెవరికైన నది దొరుకునా పార్థ !

II-33 అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి ।
తత స్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాప మవాప్స్యసి ॥

ఒకవేళ నీవు ధర్మంబు విడిచి
యుద్ధంబు జేయక ఇట్లుందు వేని
స్వధర్మంబు మరి కీర్తియును వీడ
పాపము పొందెదవు పరికింపు పార్థ !

II-35 భయా ద్రణా దుపరతం మంస్యన్తే త్వాం మహారథాః ।
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ॥

నిన్ను ఘనుడనియెడు నీ మహారథులు
రణము నుండి భయపడి పారితివటంచు
తక్కువగా నిను చేసి తలచుచుందురు
ఈ తక్కువ తనమది తగదోయి పార్థ !

II-37 హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ ।
తస్మా దుత్తిష్ఠ కౌన్తేయ ! యుద్ధాయ కృతనిశ్చయః ॥

మరణించి నీవు స్వర్గంబు పొందెదు
జీవించిన నీవు రాజ్యంబు చెందెదు
కృత నిశ్చయుడవు యుద్ధమునకు కమ్ము
పార్థ ! యుత్తిష్ఠిడవుచు రణమునకు రమ్ము

II-38 సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ ।
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాప మవాప్స్యసి ॥

సుఖ దుఃఖముల లాభనష్టముల
జయాపజయముల సమముగా చూడు
యుద్ధమునకు నీవు సిద్ధుడవు కమ్ము
రణము జేసిన తగును దోషంబు లేదు

III-8 నియతం కురు కర్మత్వం కర్మ జ్యాయో హ్యకర్మణః ।
శరీరయాత్రా ఽపి చ తే న ప్రసిద్ధ్యే దకర్మణః ॥

నియతమైన కర్మంబు నీవు చేయు
శ్రేయంబు నకర్మంబు కన్నజేయ కర్మ
పయనంబు శరీరముది సిద్ధించదయ్య
నయమైన కర్మము నీవు చేయకున్న

III-9 యజ్ఞార్థాత్కర్మణో ఽన్యత్ర లోకో ఽయం కర్మబన్ధనః ।
తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసఙ్గ స్సమాచర ॥

యజ్ఞార్థమైన సుకర్మంబు కన్న
ప్రజలు కర్మబంధులన్యంబు జేత
యజ్ఞార్థ కర్మంబు కౌంతేయ నీవు
సంగంబు వదిలి సమాచరించు

III-10 సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వమేషవో ఽస్త్విష్టకామధుక్ ॥

ప్రజల తోడ యజ్ఞంబు సృష్టిజేసి
ప్రజాపతి జెప్పె పూర్వంబు నందు
నిజము వీనిజేత మీరు వృద్ధిపొంద
నిజ యిష్టముల మీవవి దీర్చు గాక !

III-11 దేవాన్భావయతానేన తే దేవా భావయన్తు వః ।
పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ ॥

వీనిచేత దివ్యులను మీరు భావించి యుండ
దివ్యులును మీరల సంభావించుదురు గాక !
పరస్పరమైన యట్టి సంభావనమ్ము వలన
పరమమైన శ్రేయము మీకు చెందు గాక !

III-12 ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః ।
తైర్దత్తా న ప్రదాయైభ్యో యో భుఙ్క్తే స్తేన ఏవ సః ॥

యజ్ఞ సంభావితులైన వారలపుడు
ఇష్ట భోగములను మీకిచ్చినపుడు
వాటిని వారలకు నివ్వక నంతయును
దాననుభవించిన యతడు చూడ దొంగ

III-13 యజ్ఞశిష్టాశిన స్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః ।
భుఞ్జతే తే త్వఘం పాపా యే పచన్త్యాత్మకారణాత్ ॥

వారల భాగంబు మరి వారల కిచ్చుచున్
మిగిలినవి తాము గ్రహించు వారలన్విడిచి
పాపంబులు తగులున్ స్వార్థులకు
నెవ్వరు సర్వము తామె గ్రహింతు రంతయున్

III-14 అన్నాద్భవన్తి భూతాని పర్జన్యా దన్నసంభవః ।
యజ్ఞా ద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥

అక్షర సముద్భవంబు బ్రహ్మంబు
బ్రహ్మంబు నందుద్భవించు కర్మంబు
కర్మమున సముద్భవంబు యజ్ఞంబు
యజ్ఞమున నుద్భవించు పర్జన్యము

III-15 కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్ ।
తస్మా త్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ॥

పర్జన్యమున సంభవించు నన్నములు
అన్నముల నుండి భవించు భూతములు
కావున సర్వావృతంబైన బ్రహ్మంబు
నిత్యంబు యజ్ఞంబున ప్రతిష్ఠంబు

III-16 ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయ తీహ యః ।
అఘాయు రిన్ద్రియారామో మోఘం పార్థ ! స జీవతి ॥

ఇట్లు ప్రవర్తించు చక్రమును
ఎవ్వండు దానను వర్తించకుండు
వాడు యఘుడు ఇంద్రియారాముండు
పార్థ ! పనికి రాక బ్రతుకు వాడు

III-20 కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః ।
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తు మర్హసి ॥

జనకాదులు దాము పొంద లేద
సంసిద్ధి యుక్త కర్మలననుసరించి
లోక సంగ్రహార్థంబు నైన నీవు
యోచించ కర్మ యుక్తంబు నీకు

III-21 యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః ।
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే ॥

ఎట్లు చరించుచుండు శ్రేష్ఠుండు
అట్లు చరించుచుండ్రు జనులు
ఎట్టి ప్రమాణమతడి దౌను
అట్లు లోకులను వర్తించుచుండ్రు

III-22 నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన ।
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి ॥

నాకున్ పార్థ కర్తవ్యమనునది ఏమియున్
మూడు లోకములన్ వెదికినన్ లేదు గద
పొందనిది పొందవలసినది నేదియున్ లేదు
అయినన్ చేయదగినవన్ని నే చేయుచుంటి

III-23 యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతన్ద్రితః ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ ! సర్వశః ॥

నేను అతంద్రితుడనై నెపుడు కర్మలు చేయనేని
నేను స్వంతముగ సుకర్మలు, చేసిచూపనేని
అనువర్తింతురు మనుజులు నట్టి వాని జూసి
ఘనుడు జేసినట్లు మేము జేతుమనుచు పార్థ !

III-24 ఉత్సీదేయు రిమే లోకా న కుర్యాం కర్మచే దహమ్ ।
సంకరస్య చ కర్తాస్యా ముపహన్యా మిమాః ప్రజాః ॥

నేను కర్మల చేయకుందునేని
జనులు హీనులైపోదురపుడు
హీనతకునంత కర్తనగుదు నేను
మనుజుల పాడుకు నే మూలమగుదు

IV-23 గత సఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥

ముక్తుడతడు గత సంగముల వాడు
జ్ఞానావస్థిత చేతసుడు వాడు
యజ్ఞముల మరి యాచరించు వాడు
వాడు కర్మలు పూర్తి లీనమైన వాడు

IV-24 బ్రహ్మార్పణం బ్రహ్మహవి ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా ॥

అర్పణము బ్రహ్మంబు నర్పితంబు నరయ బ్రహ్మ
యర్పణాగ్ని బ్రహ్మంబు నర్పణాహుతము బ్రహ్మ
కర్మలన్ని బ్రహ్మమ్ము యనుచు బ్రహ్మార్పణము చేయ
మరి పొందెడిది బ్రహ్మము సర్వము బ్రహ్మమయము

IV-25 దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే ।
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞే నైవోపజుహ్వతి ॥

అరయ దైవపరంబైన యజ్ఞములను
పర్యుపాసింతురు కొందరు యోగివరులు
సరిగ బ్రహ్మాగ్ని యందు జీవంబులను
చేర్చి హోమంబు చేతురు నింక వేరువారు

IV-26 శ్రోత్రాదీ నీన్ద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।
శబ్దాదీ న్విషయానన్య ఇన్ద్రియాగ్నిషు జుహ్వతి ॥

అన్యులు దమ శ్రోత్రాది పంచేంద్రియములను
అగ్ని సంయమమందు హోమము జేయువారు
అన్యులింకొందరు శబ్దాది విషయములకు
అగ్ని యింద్రియముల హోమము జేయువారు

IV-27 సర్వా ణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥

వేరు కొందరు దమ ప్రాణ కర్మంబులన్ని
సర్వేంద్రియముల యొక్క కర్మంబులన్ని
సరి జ్ఞాన దీప్తమైన నాత్మ సంయమ నామ
వర యోగాగ్ని యందు హోమము చేయు వారు

IV-28 ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞా యోగయజ్ఞా స్తథా ఽపరే ।
స్వాధ్యాయ జ్ఞానయజ్ఞా శ్చ యతయః సంశితవ్రతాః ॥

ద్రవ్య యజ్ఞంబు దపోయజ్ఞంబు వారు
నా యోగమే యజ్ఞంబుగ దలచు వారు
స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞంబు జేయు వారు
ప్రయత్నించు సంశిత వ్రతులైన వారు

IV-29 అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాఽపరే ।
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ॥

ప్రాణాయామ పరాయణులు మరి కొంతమంది
ప్రాణంబు లందు హోమంబు అపానంబులన్ని
ప్రాణంబుల హోమంబు మరి అపానంబులందు
ప్రాణాపాన గతుల నిరోధించి జేయువారు

IV-30 అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి ।
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః ॥

మరి నియతాహారులు నింకను విను కొంత మంది
సరి ప్రాణంబుల ప్రాణంబు హోమము జేయు వారు
వీరలందరు యజ్ఞములను దామవి జేయు వారు
వారు యజ్ఞములచే కల్మషము క్షిపితమైన వారు

IV-31 యజ్ఞశిష్టామృతభుజో యాన్తి బ్రహ్మ సనాతనమ్ ।
నాయం లోకో ఽస్త్యయజ్ఞస్య కుతో ఽన్యః కురుసత్తమ ! ॥

యజ్ఞంబుల మిగిలినవి భుజించు వారు
సనాతనమగు సత్ బ్రహ్మము పొందు వారు
యజ్ఞంబొకటి జేయని వారికి హోమంబు లేదు
విను కురుసత్తమ ! వారికెచట నేమి గలదు

IV-32 ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే ।
కర్మజాన్ విద్ధి తాన్ సర్వా నేవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥

ఈ విధములను యజ్ఞము
ఆ వేదముల వివరము
అవ్వు కర్మజాతము యజ్ఞము
నీవు కని పొందు మోక్షము

IV-33 శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరన్తప ! ।
సర్వం కర్మాఖిలం పార్థ ! జ్ఞానే పరిసమాప్యతే ॥

ద్రవ్యము వలన నగు యజ్ఞముల కన్న
శ్రేయమది పరంతప ! జ్ఞాన యజ్ఞంబు
చేయు కర్మమంత పార్థ ! యఖిలంబు నగుచు
శ్రేయ జ్ఞానమందు పరి సమాప్తి చెందు

VIII-2 అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన ! ।
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥

అధి యజ్ఞంబు యేది ఈ దేహంబు నందు
అద్దాని గూర్చి యెట్లు పూర్తిగ దెలియ గలరు
యుక్త చేతసులు ప్రయాణ కాలంబు నందు
మధుసూదన ! యెట్లు దెలియుదురు నిన్ను

VIII-4 అధిభూతం క్షరోభావః పురుషశ్చాధిదైవతమ్ ।
అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥

క్షరభావంబేది యది అధిభూతంబు నండ్రు
పురుషుండు నతని నధిదైవంబు నండ్రు
మరి యీ దేహమున నన్నె అధియజ్ఞుడండ్రు
అరయు దేహభృతాంవర వాని విధము లిట్లు

VIII-28 వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥

వేదంబు యజ్ఞంబు దపంబు లందు
సద్దానమందు యే పుణ్య ఫలము లుండు
అతడు యోగి వాని నతిక్రమించి యుండు
ఆద్యంబు పరమ స్థానంబు పొందు

IX-15 జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే ।
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥

ఇక జ్ఞాన యజ్ఞమున నుపాసించువారు
ఏకతబున పృథక్వంబు చూచువారు
పెక్కు విధముల నన్ను పూజించు వారు
నిక్కము విశ్వతోముఖుడు నన్ను చేరు వారు

IX-16 అహం క్రతురహం యజ్ఞఃస్వధాఽహమహమౌషధమ్ ।
మన్త్రోఽహమహమేవాజ్య మహమగ్నిరహం హుతమ్ ॥

నేను క్రతువును యజ్ఞంబు నేను
నేను పిండంబు నౌషధంబు నేను
నేను మంత్రంబు నాజ్యంబు నేను
నేను యగ్నియును హుతంబు నేను

IX-17 పితాఽహమస్య జగతో మాతా ధాతా పితామహః ।
వేద్యం పవిత్ర మోంకార ఋక్సామయజురేవ చ ॥

నేను తండ్రియును నేను తల్లియును
నేను ధాతను నేను తాతయును
నేను పవిత్ర నేను మేను బ్రహ్మ
నేను వేదములు నేను వేద్యమ్ము

IX-18 గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్ ।
ప్రభవఃప్రళయఃస్థానం నిధానం బీజమవ్యయమ్ ॥

గతియు ప్రభువును సాక్షి నేను
భర్త శరణంబు నివాసంబు నేను
ఆద్యంబు ప్రభవ ప్రళయ స్థానమేను
నిధానంబవ్యయంబు బీజంబు నేను

IX-19 తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున ! ॥

ముందు తపింప జేతు నేను
యంత వర్షము కురుపింతు నేను
మృత్యువమృతంబు నేను
సత్యాసత్యంబు సర్వంబు నేను

IX-20 త్రైవిద్యా మాం సోమపాఃపూతపాపా
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే ॥
తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోక
మశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్ ॥

మువ్వేదములు నేర్చి మరిసోమంబు ద్రావి
పాపములు తమవి పూతమైన వారు
యజ్ఞముల జేయించి యాగముల జేసి
స్వర్గము కొరకై సరిగ ప్రార్థించువారు
పుణ్యములను దాము పెక్కింటి జమ జేసి
సురేంద్ర లోకమున సుఖమందు వారు
దివ్య లోకమును దివ్య స్థానములు జేరి
దివ్య భోగమును దామనుభవించు వారు

IX-21	తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి । ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా గతాగతం కామకామా లభన్తే ॥	వారు విశాల స్వర్గము ననుభవించి తిరిగి పుణ్యములు క్షీణించినంత చేరుచుందురు మరల భువికి కోరికలనంటి త్రిధర్ములు తిరుగుచుండ్రు
IX-22	అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే । తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥	ఏరు అనన్యచింతన లేక నన్ను పర్యుపాసించు చుండు జనులు నిత్యాభియుక్తులైన యట్టి వారి యోగ క్షేమముల వహింతు నేను
IX-23	యేఽప్యన్యదేవతాభక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః । తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్ ॥	ఏరు వేరు వారిని భక్తి తోడ చేరి యజింతురు శ్రద్ధగూడి వారు గూడను కౌంతేయ నన్ను మరి అవిధిగ యజించు వారు జూడ
IX-24	అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ । న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే ॥	సర్వ యజ్ఞములకు భోక్త నేను సర్వ యజ్ఞముల ప్రభువు నేను సరిగ యట్లు నన్ను తెలియలేని వారు మరల చక్రంబున దగులు వారు
IX-25	యాన్తి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాన్తి పితృవ్రతాః । భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్ ॥	సరి దేవవ్రతులకు దేవతలు దొరుక చేరి దేవవ్రతులకు పితరులు దొరుక మరి భూతభక్తులకు భూతములు దొరుక చేరి నన్ను యజియించిన నన్ను పొందుచుండ్రు
IX-32	మాం హి పార్థ ! వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః । స్త్రియో వైశ్యా స్తథా శూద్రా స్తేఽపి యాన్తి పరాంగతిమ్ ॥	మరి పాప జన్మమును చెంది యున్న వారు అరయ మేమిజేయక యూరకున్న వారు వారు వీరనక యందరును నన్ని తీర్ల వారు చేరి నన్నాశ్రయించి పరమగతిని పొందగలరు
IX-33	కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయ స్తథా । అనిత్య మసుఖం లోక మిమం ప్రాప్య భజస్వ మామ్ ॥	పుణ్యాత్ముల బ్రహ్మవిదుల గూర్చియిక చెప్పనేల నన్ను పూజించు రాజర్షుల గూర్చియు చెప్పనేల యనిత్యమసుఖంబైన లోకమును చెందియున్న ధనంజయ ! నీవెపుడు నన్ను భజియించు చుండు
X-2	న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః । అహ మాది ర్హిదేవానాం మహర్షీణాం చ సర్వశః ॥	సురలు దెలియలేరు మహా ఋషులు గూడ వారు నాదు ప్రభవమును యెంత జూడ మరి మొదటివాడను నేను యా వారి కన్న సురగణము కన్న మహాఋషుల కన్న
X-3	యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్ । అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే ॥	అరయు అజుడ అనాది యని ఎవరు నన్ను సర్వలోక మహేశ్వరుడనుచు గూడ నన్ను సర్వము దెలిసి య సమ్మూఢుడై యున్నవాడు సర్వ పాపముల సరిగ విడిచి యున్నవాడు
X-6	మహర్షయస్సప్త పూర్వే చత్వారో మనవస్తథా । మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః ॥	సురఋషులు నలుగురు మరి సప్తఋషులు మరియు మనువులు పదినల్గురు పూర్వులైన వారు సర్వలోక ప్రజలందరికి మూలమైన వారు వారు నా మానస జాతులు నా భావంబు దారు

X-13 ఆహుస్త్వాం ఋషయస్సర్వే దేవర్షిర్నారద స్తథా ।
అసితో దేవలో వ్యాసస్స్వయం చైవ బ్రవీషి మే ॥

చాల చెప్పిరట్లు సర్వ ఋషులు
దేవర్షి నారదుడు కూడునట్లు చెప్పె
అసిత దేవల వ్యాసులు చెప్పిరట్లు
నట్లయే చెప్పితివి నీవు శాశ్వతుండ

X-14 సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ ।
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా న దానవాః ॥

మరి నీ మాట కేశవ ! సత్యమని దలతు
వారు దేవతలు దానవులు మొదలైన వారు
చేరి మీ నిజస్వరూము దెలియ లేరెపుడు
నిరాకారివి నీవు మరి సాకారి నీవు
సర్వకారివి నీవు సర్వంబు నీవు

X-15 స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ ! ।
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే ॥

నీ రీతులు నీవె దెలిసి యుండెదవు
పురుషోత్తమ ! నీకు అన్నియును దెలియు
సర్వ భూతముల భావించు భూతేషుడీవు
మరి నీవు జగత్పతివి ఓ దేవదేవ !

X-21 ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్ ।
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ ॥

విష్ణువును నేనోయి యాదిత్యులందు
అంశుమంతుడు రవిని జ్యోతుల యందు
మరీచుండను నేను మరుత్తులందు
చంద్రుండను నేను చుక్కల యందు

X-22 వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః ।
ఇన్ద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥

సామ వేదంబు నేను వేదంబు లందు
వాసవుండ నేను దేవతల యందు
మనస్సును నేను యింద్రియములందు
చేతస్సు నేను భూతముల యందు

X-23 రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్ ।
వసూనాం పావకశ్చాస్మి మేరుశ్శిఖరిణామహమ్ ॥

శంకరుండను నేను రుద్రుల యందు
యక్ష రక్షసులందు విత్తేశుడేను
పావకుండ నేను వసువుల యందు
మేరువును నేను శిఖరంబు లందు

X-24 పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ ।
సేనానీ నా మహం స్కన్దస్సరసామస్మి సాగరః ॥

ముఖ్యుండను నేను పురోధసులందు
బృహస్పతిని నేను యా ముఖ్యులందు
స్కందుండను నేను సేవానులందు
సాగరంబును నేను సరముల యందు

X-25 మహర్షీణాం భృగురహంగి రామస్మ్యే కమక్షరమ్ ।
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః ॥

భృగువును నేను మహర్షుల యందు
ఓమ్ యేకాక్షరము నేను వాక్కుల యందు
జప యజ్ఞంబు నేను యజ్ఞంబులందు
హిమాలయము నేను స్థావరములందు

X-26 అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః ।
గన్ధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః ॥

అశ్వత్థము నేను వృక్షముల యందు
దేవ ఋషుల యందు నారదుడ నేను
చిత్రరథుడ నేను గంధర్వులందు
కపిలుండను నేను సిద్ధుల యందు

X-27 ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్ ।
ఐరావతం గజేన్ద్రాణాం నరాణాం చ నరాధిపమ్ ॥

ఉచ్చైశ్రవంబు నేను యశ్వంబులందు
అమృతంబు తోడ యది యుద్భవించె
ఐరావతము నేను గజరాజు లందు
నరాధిపుడను నేను యీ నరుల యందు

X-28 ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్ ।
ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః ॥

వజ్రంబు నేను యాయుధములందు
కామధేనువు నేను ధేనువుల యందు
కందర్పుడ నేను ప్రజనంబు కొరకు
వాసుకిని నేను సర్పంబు లందు

X-29 అనన్తశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్ ।
పితౄణామర్యమా చాస్మి యమస్సంయమతామహమ్ ॥

అనంతుడను నేను నాగుల యందు
వరుణుండను నేను యాదసుల యందు
ఆర్యముడ నేను పితరుల యందు
యముడ నేను సంయమము లందు

X-33 అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వః సామాసికస్య చ ।
అహ మేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః ॥

అ కారంబు నేను అక్షరములందు
ద్వంద్వంబు నేను సమాసముల యందు
అక్షయమైనట్టి కాలంబు నేను
విశ్వతోముఖుడైన ధాతయు నేను

XI-6 పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుత స్తథా ।
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ! ॥

భరతశ్రేష్ఠ ! చూడు వసువులందరను
రుద్రులు నశ్వినులను మరుత్తలను
చూడు ఎపుడు చూడని తీరులన్ని
నా రూపంబులు ఆశ్చర్యకరములన్ని

XI-11 దివ్యమాల్యామ్బరధరం దివ్యగన్ధాను లేపనమ్ ।
సర్వాశ్చర్యమయందేవమనన్తం విశ్వతోముఖమ్ ॥

దివ్య మాల్యాంబర ధరంబు
దివ్య గంధానులేపనంబు
సర్వాశ్చర్య మయంబును
దివ్యానంత విశ్వతో ముఖము

XI-12 దివి సూర్యసహస్రస్య భవేద్యుగదుత్థితా ।
యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః ॥

మహా ప్రకాశము బ్రహ్మకాంతి
సహస్ర సూర్యులొక్కసారి
ఊహ కందకనుప్పొంగు సమము
మహాత్ముని దేజంబు యపుడు

XI-13 తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవస్తదా ॥

అవుర ! పాండవుండు జూచెనందు
దేవ దేవుని దివ్య దేహమందు
వేర్వేరుగ నుండు జగములన్ని
దివ్యమై ఏకస్థమై వెలుగు చుండి

XI-15 పశ్యామి దేవాంస్తవ దేవ ! దేహే
సర్వాంస్తథా భూతవిశేషసఙ్ఘాన్ ।
బ్రహ్మాణమీశం కమలాసనస్థమ్
ఋషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥

చూచితి దేవా నీ శరీర మందున
దేవతలందర సర్వ భూతముల
కమలాసనునీ బ్రహ్మనీశ్వరుని
సర్వ ఋషులను దివ్య సర్పముల

XI-16 అనేక బాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనన్తరూపమ్ ।
నాన్తం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర ! విశ్వరూప ! ॥

అనేక బాహూదర వక్త్రనేత్రుల
సర్వము నందు ననంత రూపుల
ఆది మధ్యము నంతము లేని
విశ్వేశ ! చూతును విశ్వరూమును

XI-17 కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్ ।
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తా
ద్దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్ ॥

కిరీటి చక్రీ గధను ధరింతువు
సర్వము నందు దీప్తిమంతుడవు
దుర్నీరిక్ష్య మిరుమిట్లు గొలిపెను
సూర్యానిలాగ్నుల వెలుగువలె నంతములేక

XI-21	అమీ హి త్వాం సురసఙ్ఘా విశన్తి కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి । స్వస్తీత్యుక్త్వా మహర్షి సిద్ధసఙ్ఘాః స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥	నిన్ను జొచ్చుదురు సుర సంఘములన్ని నిన్ను కీర్తింతురు భీత మనస్కులు సిద్ధ మహర్షులు స్వస్తి జెప్పెదరు స్తుతియించెదరు పూర్ణ స్తోత్రముల
XI-22	రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ । గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘా వీక్షన్తే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥	రుద్రాదిత్యులు వసువులు సాధ్యులు విశ్వులశ్వినులు మరుత్తులందరు గంధర్వ యక్షులు సిద్ధాసురులు వీక్షింతురు నిను విస్మితంబున
XI-33	తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ । మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥	అర్జున ! లెమ్ము యశము పొందు శత్రుల జయించి రాజ్యము ననుభవించు వీరు యందరు యప్పుడె జంపబడిరి పేరు పొందుము నిమిత్త మాత్రుడవు కమ్ము
XI-35	ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాఞ్జలిర్వేపమానః కిరీటీ । నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం సగద్గదం భీతభీతః ప్రణమ్య ॥	అంత కేశవుడిట్లు చెప్పి యున్న కృతాంజలి దోడ కిరీటి యపుడు యెంతయు విధేయుడై కృష్ణ దోడ గద్గదము భయముతో మ్రొక్కు చుండి
XI-36	స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ । రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః ॥	చేరి నీ పేరు ప్రకీర్తించి సంతసించువారు వారు సిద్ధ సమూహములు నమస్కరించు వారు నీ రూపమును చూచి భయపడి పోవు వారు వారు రాక్షసులు దిక్కుదిక్కుకు పరిగెత్తు వారు
XI-37	కస్మాచ్చ తే న నమేరన్మహాత్మన్ గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే । అనన్త దేవేశ జగన్నివాస త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥	సదసత్తు నీవు అక్షరంబును నీవు ఆత్మ జ్యోతి జగన్నివాస అనంత దేవేశుడీవు ఆదికారణంబు నీవు మరి బ్రహ్మంబు నీవు ఎందుకు మహాత్ముడ ! వారు నమస్కరించ రాదు
XI-38	త్వమాది దేవః పురుషః పురాణ స్త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ । వేత్తాఽసి వేద్యం చ పరం చ ధామ త్వయా తతం విశ్వమనన్తరూప ॥	ఆది దేవుడవు నీవు పురాణ పురుషుడవు నీవు అంతయు విశ్వమునకు పరమ నిధానంబు నీవు వేత్తవు వేద్యంబు నీవు పరమ ధామంబు నీవు కాంతి మంతుడవు నీవు విశ్వము నావరింతు నీవు
XII-20	యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే । శ్రద్దధానా మత్పరమా భక్తా స్తే ఽతీవ మే ప్రియాః ॥	ధర్మామృతము నైన దీని నెవరు మర్యాద యధాక్రమము నుపాసించువాడు పూర్తి శ్రద్ధ కల్గి చేయు వారు వారు భక్తులు నాకు చాల ప్రియులు
XIII-12	జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా ఽమృతమశ్నుతే । అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥	కను జ్ఞేయమును గూర్చి చెప్ప బోదు దేని దెలియగ గలుగు నమృతమ్ము విను ఆదిలేని యాపరమబ్రహ్మ యున్నదని లేనిదని చెప్పబడదు
XVI-1	అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః । దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్ ॥	అభయమ్ము వేళలు యన్నింట సుమ్ము సత్వ సంశుద్ధి గల్గి సరి యుండటమ్ము జ్ఞాన యోగమున చేరి వ్యవస్థితమ్ము దాన దామముల దాను పాటించటమ్ము

		యజ్ఞములను దాయరసి జేయటమ్ము స్వాధ్యాయమున సరి దానుండటమ్ము తపమున మరి దాను చేరటమ్ము యార్జవమున దాను యెందుండటమ్ము
XVI-2	అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాన్తి రపైశునమ్ । దయా భూతే ష్వలోలుప్త్వం మార్దవం హ్రీ రచాపలమ్ ॥	సత్యమహింస యక్రోధమ్ము గూడ శాంతి త్యాగమ్ము యపైశునమ్ము భూత దయయు నలోలత్వమ్ము మార్దవమ్ము హ్రీయు అచాపలమ్ము
XVI-3	తేజః క్షమా ధృతి శ్శౌచ మద్రోహో నాతిమానితా । భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత ! ॥	తేజమ్ము మరి ధృతియు క్షమయు శౌచ మద్రోహమస్వాతిశయము మంచివీ సంపదలు భరత పుత్ర ! నిజము దైవత్వమున కల్గుచుండు
XVI-4	దమ్భో దర్పో ఽభిమానశ్చ క్రోధః పారుష్య మేవ చ । అజ్ఞానం చాభిజాతస్య పార్థ సమ్పద మాసురీమ్ ॥	దర్పంబభిమానము దంబమ్ము బౌరుషంబ సమత్వమ్ము గూడ మరి క్రోధమ్ము, జ్ఞానమ్ము కలిసి పార్థ యాసురీ సంపదలు నీవిధంబు
XVI-5	దైవీ సమ్పద్విమోక్షాయ నిబన్ధాయాసురీ మతా । మా శుచ స్సమ్పదం దైవీ మభిజాతో ఽసి పాణ్డవ ॥	దైవీ సంపదలు సరి మోక్షంబు నిచ్చు నవి యాసురీ సంపదలు బంధమిచ్చు నీవు పాండవ దైవ సంపదలపుట్టినంత ఏ విచారంబు వలదు నీకు శుభము
XVI-6	ద్వౌ భూతసర్గౌ లోకే ఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ । దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు ॥	ద్వివిధములు భూతములు లోకమందు దైవంబు నాసురమని యవి వేరు వేరు దైవ విధముల గూర్చినపుడె చెప్పియుంటి నవి యాసుర విధము లిపుడు చెప్పబోదు
XVI-7	ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః । న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే ॥	ప్రవృత్తి గాని నివృత్తి గాని నేమి దెలియ లేరు మరి శౌచంబాచారంబేమియు యుంచబోరు వారు సత్య ప్రవర్తనంబు గూడి నడువబోరు వారు వినుము చూడ నసురులైన వారు
XVI-8	అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్ । అపరస్పరసమ్భూతం కిమన్య త్కామహైతుకమ్ ॥	వారు యసత్యమున ప్రతిష్ఠ యీ జగము యనుచు యేరు ఈశ్వరుండను వాడు లేనె లేడు యనుచు మరియు పరస్పర సంభూతము గాక నింక యేమి కారణంబని మరి దాము వాదించుచుండ్రు
XVI-9	ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానో ఽల్పబుద్ధయః । ప్రభవ న్త్యుగ్రకర్మాణః క్షయాయజగతో ఽహితాః ॥	అట్టి దృష్టిని వారు దాము అవలంబించి పట్టి దుర్మార్గులుగ్రకర్మల కగ్రులగుచు నష్టాత్ములు మరియు నల్ప బుద్ధులగుచు పీడింతురు జగమును నహితులగుచు
XVI-10	కామమాశ్రిత్య దుష్పూరం దమ్భమానమదాన్వితాః । మోహాద్గృహీత్వా ఽసద్గ్రాహా న్ప్రవర్తన్తే ఽశుచివ్రతాః ॥	దుష్పూరమైన కామము నాశ్రయించి దంభమభిమాన మదాన్వితులు యగుచు దప్పుతోవ మోహమున గ్రహించి యుండి దాప్రవర్తించుదురు నశుచి వ్రతులు యగుచు

XVI-11 చిన్తామపరిమేయాం చ ప్రళయాన్తా ముపాశ్రితాః ।
కామోపభోగపరమాఃఏతావ దితి నిశ్చితాః ॥

మరియు అపరిమితమ్ము ప్రలయాంతమ్ము వరకు
చేరి యుండెడు చింతనముల నాశ్రయించి
పరమంబు అవి కామోప భోగమ్ములనుచు
పురుషార్థమవి యని దాము నిశ్చయించు వారు

XVI-12 ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః ।
ఈహన్తే కామభోగార్థ మన్యాయే నార్థసఞ్చయాన్ ॥

ఆశాపాశము చేత బంధించబడుచు
అగుచు కామక్రోధ పరాయణులు దాము
అన్ని కామ భోగార్థముల చెందు కొరకు
అన్యాయార్థముల దాము వెదుకు వారు

XVI-13 ఇద మద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యే మనోరథమ్ ।
ఇదమస్తీద మపి మే భవిష్యతి పునర్ధనమ్ ॥

అన్ని సంపదలు లబ్ధంబు నిపుడు
అంత కోరికలు తీర్చుదును చాల
అర్థము నింత కూడితిని చూడు
అధికము నింక కూడెద నాగుటేల

XVI-14 అసౌ మయా హతశ్శత్రు ర్హనిష్యే చాపరా నపి ।
ఈశ్వరో ఽహ మహం భోగీ సిద్ధోఽహం బలవా న్సుఖీ ॥

అశత్రువును నేనిపుడు చంపితిని
అందరి మిగిలిన వారి జంపుదును
అధిపుడీశ్వరుడు భోగియును నేను
అతి బలశాలి సుఖి సిద్ధుండ నేను

XVI-15 ఆఢ్యో ఽభిజనవా నస్మి కో ఽన్యో ఽస్తి సదృశో మయా ।
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః ॥

ఆఢ్యుండ అభిమాన వంతుండ నేను
అన్యులు నా సదృశంబిల యందు లేరు
అన్ని యాగంబులు నేను చేయింతు
ఆనందమొందెద దాన వీరుండ నేను

XVI-16 అనేకచిత్తవిభ్రాన్తాః మోహజాలసమావృతాః ।
ప్రసక్తాః కామభోగేషు పతన్తి నరకే ఽశుచౌ ॥

అనుచును చిత్త విభ్రాంతు లగుచు
అగుచు మోహ జాల ససమావృతులు
ఆసక్తి కామ భోగములందు గలిగి
అసుర స్వభావులు కూలుచుండ్రు

XVI-17 ఆత్మసమ్భావితాః స్తబ్ధాః ధనమానమదాన్వితాః ।
యజన్తేనామయజ్ఞై స్తే దమ్భేనా ఽవిధిపూర్వకమ్ ॥

అవిధేయులు ధన మాన మదాన్వితులు
ఆత్మ సంభావితులు దామగుచువారు
అవిధి పూర్వకముగ నామంబు కొరకు
ఆడంబరముగ యజ్ఞము చేయు వారు

XVI-18 అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః ।
మామాత్మపరదేహేషు ప్రద్విషన్తో ఽభ్యసూయకాః ॥

అహంకారము బలము దర్పంబు
ఆశ క్రోధములను నాశ్రయించెదరు
అవి యన్నియును కల్గి యుండెదరు
ఆత్మ తేజమును చూడకుండెదరు

XVI-19 తానహం ద్విషతః క్రూరా న్సంసారేషు నరాధమాన్ ।
క్షిపామ్యజస్ర మశుభా నాసురీష్వేవ యోనిషు ॥

అట్టి వారిని ఆ ద్వేష వంతులను
అశుభము చేయుచుండు వారలను
అధమ నరులను అతి క్రూరులను
ఆవృత్త బంధపు నరకమున త్రోతు నేను

XVI-20 ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని ।
మామప్రాప్యైవ కౌన్తేయ ! తతో యాన్త్యధమాం గతిమ్ ॥

అట్లు నసుర స్వభావులై యుండు వారు
అవిధేయులు జన్మజన్మలకు గూడ
ఆత్మ స్థితుడైన నన్ను దెలియ లేరు
అధమ గతికి మరల పోవుదురు చూడ

XVI-21	త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః । కామః క్రోధస్తథా లోభస్తస్మా దేతత్త్రయం త్యజేత్ ॥	అరసి చూడ కామ క్రోధ లోభములు ఆత్మ నాశముకు మూడు మూలములు అవి నరకముకు సింహ ద్వారములు ఆ వానినెపుడు మూసి మరి వదులు
XVI-22	ఏతైర్విముక్తః కౌన్తేయ ! తమోద్వారై స్త్రిభి ర్నరః । ఆచరత్యాత్మన శ్శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్ ॥	అర్జునా వినునెవడు యా మూడు ద్వారముల అతి తమో మార్గముల నెవడు సరి విడుచు ఆత్మ శ్రేయమాచరించి పరమ ధామంబు చేరు అతను తనకు స్థిరమైన హితము కావించు
XVI-23	యశ్శాస్త్రవిధి ముత్సృజ్య వర్తతే కామకారతః । న స సిద్ధి మవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥	ఆ శాస్త్ర విధుల పనుల గావించు నెవడు అన్నింట దన యిష్టమును సాగించు నెవడు అతనికి సిద్ధి యనెడి మాటయే లేదు అతడు సుఖము నింతయు పొందనే లేదు
XVI-24	తస్మా చ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ । జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తు మిహార్హసి ॥	కార్యా కార్యముల సరి మార్గము శాస్త్ర ప్రమాణముల ప్రోక్తము శాస్త్రములను సరి తెలియుము తగినట్లు పనులను చేయుము
XVIII-5	అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః । దమ్భాహఙ్కారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥	శాస్త్ర విహితంబు యెంత గాక యుండు ఘోర తపములను దాము చేయు వారు వారు దంబాహంకార సంయుక్తులగుచు మరి కామరాగ బలాన్వితులు యగుచు
XVIII-6	కర్శయన్త శ్శరీరస్థం భూతగ్రామ మచేతసః । మాం చైవాన్త శ్శరీరస్థం తాన్వి ద్ధ్యాసుర నిశ్చయాన్ ॥	పట్టి కష్ట పెట్టుదురు శరీరస్థమైన యట్టి భూత గ్రామమును బుద్ధి లేక అట్లు దేహము నందున్న నన్ను గూడ నట్టి వారు నసురులు దెలియు నీవు
XVIII-41	బ్రాహ్మణ క్షత్రియవిశాం శూద్రాణాం చ పరన్తప ! । కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవై ర్గుణైః ॥	దా బ్రహ్మ జిజ్ఞాసులు సరి క్షత్రులింక మరి వర్తకము పరిశ్రమల వారు వేరు వేరు స్వభావములుండు వారు కర్మలు వివిధములు చేయువారు
XVIII-42	శమో దమ స్తప శ్శౌచం క్షాన్తి రార్జవ మేవ చ । జ్ఞానం విజ్ఞానమా స్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్ ॥	శమము శౌచము మరియు దపము దమము క్షాంతియు మరి యార్జవమ్ము నమ్రత జ్ఞాన విజ్ఞాన మాస్తిక్యంబు బ్రహ్మ కర్మ స్వభావ మట్టులుండు
XVIII-43	శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనమ్ । దాన మీశ్వర భావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్ ॥	శౌర్యంబు తేజంబు మరియు ధృతియు మరియు దాక్ష్యంబు యుద్ధ సిద్ధమగుట సరి దానంబు నీశ్వరభావంబు గూడ క్షాత్ర కర్మ స్వభావమది యట్టులుండు
XVIII-44	కృషి గోరక్షవాణిజ్యం వైశ్యం కర్మ స్వభావజమ్ । పరిచర్యాత్మకం కర్మ శూద్ర స్యాపి స్వభావజమ్ ॥	గో రక్షణ వాణిజ్యమ్ము కృషియు వర్తక కర్మ స్వభావమంద్రు పరిశ్రమిత్వంబు సేవనములు దా శ్రమజేయు వారి స్వభావమంద్రు

XVIII-56 సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః । మత్ప్రసాదా దవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్ ॥	నయము సర్వ కర్మముల నెవడు చేయు నన్నాశ్రయించి నపుడు నా యనుగ్రహమును పొందు చుండు అవ్యయ శాశ్వత పదము పొందు

6. శ్రీమద్భగవద్గీతా - వేదాంత దర్శనము (మొదటి నాలుగు సూత్రములు)

శ్రీ బ్రహ్మసూత్ర భగవద్గీతా :

I.1.1 జిజ్ఞాసాధికరణము

I-1	ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః । మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ ॥	ధర్మక్షేత్రము కురుక్షేత్రమ్ము నందు పోరు కోరి ఎదురున్న వారు నావారు మరియు పాండవులు చేరి ఏమి చేసిరి సంజయా ! చెప్పవోయి
II-54	స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ । స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్ ॥	స్థితప్రజ్ఞుడెట్లు నతని లక్షణంబెట్లు కేశవ సమాధిస్థుడతని విధములెట్లు స్థిర బుద్ధి గల వాడతని పలుకులెట్లు యే రీతినుండు నతడెట్లు సంచరించు
III-1	జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధి ర్జనార్దన । తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ ॥	బుద్ధియోగంబు గొప్పది కర్మముల కన్న అన్న యభిమతము జనార్దన నీకు యున్న నన్నేల యిపుడు ఈ ఘోర కర్మంబునందు నియోజించెదవు కేశవ ! నీవు దెలుపు
III-2	వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే । తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్ ॥	అటుగాని యిటు గాని పెక్కింటి మాటల ఎటు గాక బుద్ధి కటవటంబగును ఎటువంటి బాట నటు సూటిగానుండు నీటుగా దెల్పు మొక బాట నొకటె మాట
IV-4	అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః । కథ మేత ద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవా నితి ॥	ఎన్నడో పూర్వమాదిన బుట్టె వివస్వతుండు నిన్న మొన్ననె పుట్టితివి గద నీవు వాసుదేవ ! నిన్ను నతడు గలిసెనెపుడు నెట్లు జెప్పితివి నీవు విన్నపంబిది నాది వివరించు విశదీకరించు
IV-34	తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా । ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః ॥	జ్ఞానులైన వారి తత్త్వదర్శినుల కని పాదములనంటి పరిప్రశ్న జేయ విను సేవించి నీవు వేడుకొని యుండ జ్ఞానంబు నీకు బోధింతు రపుడు
IV-37	యథైధాంసి సమిద్ధోగ్ని ర్భస్మసాత్కురుతే ఽర్జున । జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసా త్కురుతే తథా ॥	యెర్రగ మండెడు యగ్ని యెపుడు కర్రలను బూడిదగ గాల్చివేయు నిర్మలమైన జ్ఞానాగ్ని చిరము కర్మల సర్వంబు భస్మంబు జేయు
IV-38	న హి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే । తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విన్దతి॥	శ్రద్ధా వంతులకున్ లభించున్ జ్ఞానంబు తత్పరులకున్ సంయతేంద్రియులకున్ అంత లభించు జ్ఞానంబు తత్పరమంబైన శాంతి దొరుకు త్వరన్ వారల కెంతయున్
VIII-1	కిం తద్బ్రహ్మ ? కిమధ్యాత్మం ? కిం కర్మ పురుషోత్తమ! । అధిభూతం చ కిం ? ప్రోక్త మధిదైవం కిముచ్యతే ॥	బ్రహ్మమనగ నేమి? ఆధ్యాత్మ మది యేది ? కర్మ మనగ నేమి ? అధి భూతంబు మేది ? నిర్మలుండ జెప్పు అధిదైవంబు యేది ? మర్మంబు లేవి ?పురుషోత్తమ యా రీతులేవి ?

VIII-2	అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన । ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥	అధి యజ్ఞంబు యేది ?ఈ దేహంబు నందు అద్దాని గూర్చి యెట్లు పూర్తిగ దెలియ గలరు ? యుక్త చేతసులు ప్రయాణ కాలంబు నందు మధు సూధన యెట్లు దెలియుదురు నిన్ను ?
X-12	పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్ । పురుషం శాశ్వతం దివ్య మాదిదేవ మజం విభుమ్ ॥	పరబ్రహ్మము నీవు పరంధామము నీవు పవిత్రంబు నీవు పరమంబు నీవు పురుషుడవు నీవు పరమాత్మయు నీవు దివ్యుడవు నీవు దైవంబు నీవు అజుడవు నీవు ఆది దేవుడవు నీవు విభుడవు నీవు విక్రమంబు నీవు అన్నిచోట్ల యుండు అంత రంగము నీవు అన్నింటి కావల అవ్యయంబు నీవు
X-13	ఆహు స్త్వాం ఋషయ స్సర్వే దేవర్షి ర్నారద స్తథా । అసితో దేవలో వ్యాస స్స్వయం చైవ బ్రవీషి మే ॥	చాల చెప్పిరట్లు సర్వ ఋషులు దేవర్షినారదుడు కూడనట్లు చెప్పె అసిత దేవల వ్యాసులు చెప్పిరట్లు నట్లుయే చెప్పితివి నీవు శాశ్వతుండ
X-14	సర్వమేత దృతం మన్యే యన్మాం వదసి కేశవ ! । న హి తే భగవన్ వ్యక్తిం విదు ర్దేవా న దానవాఃII	మరి నీ మాట కేశవ సత్యమని దలతు వారు దేవతలు దానవులు మొదలైన వారు చేరి మీ నిజస్వరూము దెలియ లేరెపుడు నిరాకారివి నీవు మరి సాకారి నీవు సర్వకారివి నీవు సర్వంబు నీవు
X-15	స్వయమేవాఽత్మనాఽఽత్మానం వేత్థ త్వం పురుషోత్తమ । భూతభావన భూతేశ ! దేవదేవ ! జగత్పతే !II	నీ రీతులు నీవె దెలిసి యుండెదవు పురుషోత్తమ నీకు అన్నియును దెలియు సర్వ భూతముల భావించు భూతేషుడీవు మరి నీవు జగత్పతివి ఓ దేవదేవ
XI-1	మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మ సంజ్ఞితమ్ । యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమII	పరమాత్మ నన్ను కరుణించి దెలిపి యున్న యీ రహస్యంబు ఆధ్యాత్మికంబని పేరు యున్న పరమ వాక్యములు వినగ నిపుడు నేను పూర్తిగ నాదు మోహంబు దొలగి పోయె
XI-2	భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశోమయా। త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్య మపి చావ్యయమ్II	కమల పత్రాక్ష నేనిపుడు వినుచు నుంటి దమ నుండి సర్వ భూతముల పుట్టు గిట్టు విమల గాత్ర విస్తరముగ వింటి నిపుడు నీ మహాత్మ్యంబు యవ్యయంబద్భుతంబు
XI-3	ఏవమేతద్యథాఽఽత్థత్వ మాత్మానం పరమేశ్వర । ద్రష్టుమిచ్ఛామి తే రూప మైశ్వరం పురుషోత్తమII	పరమేశ్వర నీవు చెప్పిన మాట నిశ్చయంబు మరి నీ విభూతుల విధము వింటినమృతంబు పురుషోత్తమ నీస్వరూపంబు నది యైశ్వరంబు కోర్కె కలుగుచున్నది చేయ నీ దర్శనంబు

XI-4	మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో ! । యోగేశ్వర ! తతో మే త్వం దర్శయాత్మాన మవ్యయమ్॥	ప్రభు నీ రూపు చూడ నే తగుదని దలచితేని ఇపుడారూపు చూప తరించి ధన్యుడగుచు విభుడ యోగేశ్వర కరుణా కరుడవీవు చూపించు నీ యాత్మరూపంబు నీకు శరణు
XI-31	ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో నమోఽస్తు తే దేవవర ! ప్రసీద । విజ్ఞాతు మిచ్ఛామి భవన్తమాద్యం న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥	చెప్పుము నాకు నీవు యెవ్వరవు యుగ్రరూపమున యుండిన నీవు అంతము లేని ఆదిపురుషుడ ! తెలియగ లేను దెలియచెప్పుము
XII-1	ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే । యే చాప్యక్షర మవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః ॥	అందు సతత యుక్తులగు భక్తులందు కొందరు నిన్ను దివ్య మూర్తిని గొలచు వారు కొందరు అక్షరమవ్యక్తమును దలచు వారు యందు యోగ వేత్తలు యేరు దెలుపు మిందు
XIII-2	క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ! । క్షేత్రక్షేత్రజ్ఞయో ర్జ్ఞానం యత్తజ్జ్ఞానం మతం మమ॥	సర్వ క్షేత్రములందు వెలిగియున్న క్షేత్రజ్ఞుడ నేను భారత నీవు కన్న క్షేత్ర క్షేత్రజ్ఞుల జ్ఞానంబదియె జూడ పరమ జ్ఞానంబు చాల తరచి చూడ
XVII-1	యే శాస్త్రవిధిముత్సృజ్య యజన్తే శ్రద్ధయాఽన్వితాః । తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః ॥	శాస్త్రములను దెలియ లేక నెవరు శ్రద్ధయాన్వితులై జీవించు చుండ్రు అంత కృష్ణ యానిష్ఠ లేమి యుగును సత్త్వమ్ము యగును లేక యగును రాజసమ్ము
XVIII-1	సన్న్యాసస్య మహాబాహో ! తత్త్వమిచ్ఛామి వేదితుమ్। త్యాగస్య చ హృషీకేశ ! పృథక్కేశి నిషూదన ! ॥	సన్యాసంబు గూర్చి మరియు దెలియ యా త్యాగంబు గూర్చి తత్త్వంబు నరయ ఓయి మహాబాహు బహు కోర్కె కలుగు చుండె దయ యుంచి చెప్పు కేశవ తేట గాను
I.1.2 జన్మాద్యధికరణము		
X-20	అహమాత్మా గుడాకేశ ! సర్వభూతాశయస్థితః । అహ మాదిశ్చ మధ్యం చ భూతానా మన్త ఏవ చ ॥	నేను యాత్మను గుడాకేశుండ వినుము సర్వభూతాశయ స్థితము నేనుందు ఆది నేను మరియు నేను మధ్యంబు సర్వ భూతములకు నేను అంతంబు
II-17	అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ । వినాశమవ్యయ స్యాస్య న కశ్చి త్కర్తు మర్హతి ॥	ఇది యంత వ్యాపించి యుండునేది యవినాశమది యని తెలిసి కొనము యట్టిదానికి నాశము చేయగల్గు వాడెవ్వడు లేడెవ్వడర్హుండు గాడు
III-42	ఇన్ద్రియాణి పరాణ్యాహు ర్ఇన్ద్రియేభ్యః పరం మనః । మనస స్తు పరా బుద్ధి ర్యో బుద్ధేః పరతస్తు సః ॥	ఇంద్రియములు చూడ నెంత జాల ఘనము ఇంద్రియముల కంటె మనము నెంతో ఘనము పొందుగను మనము కన్నను బుద్ధి ఇంక ఘనము బుద్ధి కన్న నేది ఘనము నది పరమంబు వినుము
IV-8	పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ । ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥	పరిత్రాణంబు సాధువులకు నంద జేయ మరి వినాశంబు దుష్కృతులకు పొందజేయు ధర్మ సంస్థాపనంబు సరిచేయు కొరకు యేరి సంభవింతు యుగ యుగమునందు

V-29	భోక్తారం యజ్ఞతపసాం సర్వలోక మహేశ్వరమ్ । సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి॥	సర్వ యజ్ఞ తపముల భోక్త యనియు సర్వలోక మహేశ్వరంబు ననియు సర్వ భూతముల సహృదయంబనియు నా రూపంబు దెలియ శాంతి కలుగు
VI-30	యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి। తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి॥	సర్వ భూతముల యందును నన్ను బాగ సర్వ భూతములను నా యందు గూడ సరి చూచు యొగ యుక్తాత్ముడతడు అరయ నాకు కన్పించు నన్ను కాను
VII-7	మత్తః పరతరం నాన్య త్కించి దస్తి ధనంజయ । మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ॥	అన్యంబు నాకన్న పర తరంబు ధనంజయ లేదు కొంచెమైన కన్న సూత్రంబు వల్ల మణి గణంబు మణి మాల నావలన నీ జగంబు
VII-8	రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః। ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥	నీరంబు నందుండు రసము నేను సూర్య చంద్రుల యందు వెలుగు నేను సర్వ వేదము లందు ప్రణవ మేను సర పౌరుషంబు ఖే శబ్దంబు నేను
VII-11	బలం బలవతాం చాహం కామరాగ వివర్జితమ్ । ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ॥	బలము, కామ రాగ వివర్జితము యైన బలవంతులందుండు బలము నేను యిల భూతముల కామమధర్మ విరుద్ధమైన మేలు యైనట్టి భూత కామంబు నేను
VII-12	యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే। మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి॥	ఏవి సాత్విక భావంబు గలిగి యుండు ఏవిమరి రజ స్తమ భావములు కలిగియుండు యవి యన్నినావలన కలిగియుండునే గాని యవియన్ని నన్నంట బోవు
VIII-3	అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే। భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ॥	అందురు అక్షర పరమంబును బ్రహ్మంబు యనుచు అందురు స్వభావమును మరి ఆధ్యాత్మమనుచు భూతభావంబులకు ఉద్భవ కారకంబు 2నేది నేది విసర్గమై నుండును నది కర్మంబునండ్రు
VIII-18	అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవన్త్యహరాగమే । రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥	ప్రారంభము బ్రహ్మ దినము యగుచుండునపుడు సర్వ వ్యక్తముల వ్యక్తము నుండి ప్రభవించు చుండు మరి బ్రహ్మ రాత్రి దరిజేరు సమయంబు నందు సర్వ వ్యక్తము లవ్యక్తమున లీనమగుచునుండి
VIII-21	అవ్యక్తోఽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాంగతిమ్ । యం ప్రాప్య న నివర్తన్తే తద్ధామ పరమం మమ॥	దేని నవ్యక్త మక్షరంబని యండ్రు విదులు దేని పరమమైన గతి యని యండ్రు మునులు దేనిని ప్రాప్తమంది మరల నివర్తించ బడరు దానిని నా పరమ స్థానమని తెలియవలయు
IX-6	యథాఽఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్। తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ ॥	యెట్లు యాకాశస్థితమై నిత్యమై యుండు యిల వాయువు గొప్పది సర్వత్ర చారణంబు యట్లు సర్వ భూతములు నా యందు నుండు కలుగు సర్వ భూతములు నా వలన వినుము

।

IX-17	పితాహమస్య జగతో మాతా ధాతా పితామహః । వేద్యం పవిత్ర మోంకార ఋక్సామయజురేవ చ ॥	నేను తండ్రిని నేను తల్లియును నేను ధాతను నేను తాతయును నేను పవిత్ర నేను మేను బ్రహ్మ నేను వేదములు నేను వేద్యమ్ము
IX-18	గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్ । ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్॥	గతియు ప్రభువును సాక్షి నేను భర్త శరణంబు నివాసంబు నేను ఆద్యంబు ప్రభవ ప్రలయ స్థానమేను నిధానంబవ్యయంబు బీజంబు నేను
X-8	అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే । ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః॥	సర్వమునకు నేను ప్రభువు సర్వము నా వల్ల వర్ధిలుచుండు ఈ రీతి దెలిసి బుధులు నన్ను మీరి భావమున పూజింతు రెల్ల
XI-13	తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్త మనేకధా । అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవ స్తదా ॥	అవుర ! పాండవుండు జూచెనందు దేవదేవుని దివ్య దేహమందు వేర్వేరుగ నుండు జగములన్ని దివ్యమై ఏకస్థమై వెలుగు చుండి
XI-43	పితాసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్ । న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో లోకత్రయేఽప్య ప్రతిమ ప్రభావ ॥	సర్వ చరాచరముల యొక్క తల్లి దండ్రివి నీవు గురువులకు గురువు మరియు పూజ్యుడవు నీవు సరి సమానము నీకు మూడు లోకముల లేదు మరియు నీకన్న మించ గలుగు వాడెవడైన లేడు
XIII-3	తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్। స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు॥	క్షేత్రంబు యెట్లు దాని విధము లెట్లు యది పుట్టునెట్లు దాని వికారంబు యెట్లు క్షేత్రజ్ఞుడెట్లు నతని ప్రభావ మెట్లు కొంత జెప్పెద నీకిపుడు వినుము నిట్లు
XIII-14	సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్ । అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥	సర్వేంద్రియ గుణా భాసమ్మునగుచు సర్వేంద్రియ వివర్జితమ్ము నగుచు సర్వభర్త యనాసక్తమ్ము నగుచు సర్వభూత బాహ్యాంతరమ్ము నగుచు
XIII-15	బహిరన్తశ్చ భూతానామచరం చరమేవ చ । సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థంచాన్తికే చ తత్ ॥	నిర్గుణమ్మునై గుణ భోక్త గూడ యగుచు చరమ్మును నరచమ్ము నగుచు మరి సూక్ష్మమ్ము నవిజ్ఞేయమగుచు దూరస్థము మరి దగ్గరకు నగుచు
XIII-16	అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ । భూతభర్తృ చ తజ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥	సర్వ భూతముల నవిభక్తమ్ము నగుచు మరి విభక్తముగ స్థితమ్ము నగుచు సర్వభూతముల పుట్టించు దగుచు మరి భరించుయు గిట్టించు దగుచు
XIII-17	జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే । జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్॥	సర్వ జ్యోతులకు దాను జ్యోతి యగుచు మరి తమసమున కావలయు నగుచు పరమ జ్ఞానమ్ము జ్ఞేయమ్ము జ్ఞానమూలమ్ము సర్వ హృదయములందు విష్ఠితమ్ము

XIII-18	ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః । మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥	అది సమాసమగునట్లు క్షేత్రంబు ఇది జ్ఞానమ్ము మరియు జ్ఞేయమ్ము నాదు భక్తుడిట్లు దెలిసి నతడు చెందగలుగు నా భావమ్మునతడు
XIV-18	ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థాః మధ్యే తిష్ఠన్తి రాజసాః । జఘన్యగుణవృత్తిస్థాః అధో గచ్ఛన్తి తామసాః ॥	పైకి బోవును సాత్త్వికి పీఠిమధ్యనే రాజసి నీచ గుణము వలన జేరు కిందకే తామసి
XIV-27	బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహ మమృతస్యా వ్యయస్య చ । శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ ॥	అమృతంబు మరియు నవ్యయంబు పరమ ధర్మంబు మరి శాశ్వతంబు మరి ఏకాంతికమగు సుఖము యైన యా బ్రహ్మమునకు యాశ్రయంబు నేను
XVII-23	ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః । బ్రాహ్మణా స్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాఃపురా ॥	ఓం తత్ సత్ యని యీమూడు పేర్ల నిర్దేశించి బ్రహ్మము తలుపబడెను యద్దాని నుండియె వేద బ్రాహ్మణులు సత్ యజ్ఞములు నిర్మించబడెను
XVIII-46	యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్ । స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ॥	భూతముల ప్రవృత్తి గల్గించు వాని ఇది యంత వ్యాపించి యుండు వాని నతడర్చించి తన కర్మముల వల్ల పొందు మనుజుండు సంసిద్ధి నెపుడు
XVIII-61	ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున ! తిష్ఠతి । భ్రామయ న్సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా ॥	హృద్ధేశమందు యర్జున తిష్ఠించి యుండి భూతములన్నింటి కీశ్వరుండైన వాడు యంత్రారూఢుడగుచు తన మాయ చేత భూతములన్నింటి భ్రమియింప జేయు

X-21, 39, 40, 41, 42; XI-5, 6, 7, 10, 11, 12, 14, 15, 16, 17, 18, 19, 20, 23, 24, 25, 28, 29, 38, 39, 43; XIII-2, 4, 5, 13, 20, 21, 23, 31, 33, 34; X-21, 39, 40, 41, 42; XIV-27, XV-6, 12, 14, 16, 17; XVIII-24, 25, 26, 27 XIV-18

I.1.3 శాస్త్రయోనిత్వాధికరణము

X-22	వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః । ఇన్ద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥	సామ వేదంబు నేను వేదంబు లందు వాసవుండ నేను దేవతల యందు మనస్సును నేను యింద్రియములందు చేతస్సు నేను భూతముల యందు
X-24	పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ । సేనానీనా మహం స్కన్ద స్సరసామస్మి సాగరః ॥	ముఖ్యుండను నేను పురోధసులందు బృహస్పతిని నేను యాముఖ్యులందు స్కందుండను నేను సేవానులందు సాగరంబును నేను సరముల యందు
X-25	మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరమ్ । యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః ॥	భృగువును నేను మహర్షుల యందు ఓమ్ యేకాక్షరము నేను వాక్కుల యందు జప యజ్ఞంబు నేను యజ్ఞంబు లందు హిమాలయము నేను స్థావరము లందు

X-26	అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః । గన్ధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః ॥	అశ్వత్థము నేను వృక్షముల యందు దేవ ఋషుల యందు నారదుడ నేను చిత్రరథుడ నేను గంధర్వులందు కపిలుండను నేను సిద్ధుల యందు
X-32	సర్గాణా మాది రన్తశ్చ మధ్యం చైవాహ మర్జున । అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతా మహమ్ ॥	మొట్ట మొదలు నేను సర్గముల యందు అర్జున ఆద్యంబు నేను నేను యంతంబు ఆధ్యాత్మ విద్య నన్ని విద్యల యందు ప్రవదమును నేను వాదముల యందు
X-33	అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వఃసామాసికస్య చ । అహమేవాక్షయఃకాలో ధాతాహం విశ్వతోముఖః ॥	అకారంబు నేను అక్షరములందు ద్వంద్వంబు నేను సమాసముల యందు అక్షయమైనట్టి కాలంబు నేను విశ్వతోముఖుడైన ధాతయు నేను
X-35	బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్ । మాసానాం మార్గశీర్షోఽహం ఋతూనాం కుసుమాకరః ॥	బృహత్సామము నేను సామముల యందు గాయత్రిని నేను సరి చంధస్సులందు మార్గశీర్షంబునేను మాసముల యందు కుసుమాకరము నేను ఋతువుల యందు
X-37	వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాణ్డవానాం ధనంజయః । మునీనామప్యహం వ్యాసఃకవీనాముశనాకవిః ॥	వాసుదేవుండను నేను వృష్ణుల యందు ధనంజయుడను నేను పాండవుల యందు వ్యాసుండను నేను మహా మునుల యందు ఉశనాకవిని నేను కవిరాజుల యందు
XI-1	మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మ సంజ్ఞితమ్ । యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ ॥	పరమాత్మ నన్ను కరుణించి దెలిపి యున్న యీ రహస్యంబు ఆధ్యాత్మికంబని పేరు యున్న పరమ వాక్యములు వినగ నిపుడు నేను పూర్తిగ నాదు మోహంబు దొలగి పోయె
XI-2	భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశోమయా । త్వత్తఃకమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్ ॥	కమల పత్రాక్ష నేనిపుడు వినుచు నుంటి దమ నుండి సర్వ భూతముల పుట్టు గిట్టు విమల గాత్ర విస్తరముగ వింటి నిపుడు నీ మహాత్మ్యంబు యవ్యయంబద్భుతంబు
XI-47	మయా ప్రసన్నేన తవార్జునేదం రూపం పరం దర్శితమాత్మయోగాత్ । తేజోమయం విశ్వమనన్తమాద్యం యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥	ఆత్మ యోగము వలన కలిగి యుండె అత్యంత దివ్యము పరమ దర్శనంబు ఆద్యంబు దేజంబు మరి యనంతంబు కాదు ఎవరికి నాప్రసన్నత వలన గాని
XI-48	న వేదయజ్ఞాధ్యయనైర్న దానై ర్న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః । ఏవంరూపఃశక్య అహం నృలోకే ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥	వేద మంత్రములు వల్లించి నంత గాదు శాస్త్రములను చదివినంత గాదు యజ్ఞములను ఎంత జేయించగాదు ఉగ్ర తపముల యుండినంత గాదు దానములెన్ని జేసినంత గాదు వాదములన్నియు వాదించినంత గాదు క్రియా కర్మములు కొల్లలు జేయ గాదు ఏమి జేయకున్న ఎపుడైన ఎంత గాదు

IV-1	ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ । వివస్వాన్మవనే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥	అవ్యయంబైనట్టి యీ యోగంబు నేను వివస్వతునికి ప్రోక్తంబు జేసి యుంటి వివస్వతుడు దాను మనువుకు బోధజేసె వైవస్వతుండునంత నిక్ష్వాకునకు జెప్పె
IV-2	ఏవం పరమ్పరాప్రాప్తమిమం రాజర్షయో విదుః । స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప ॥	ఈ విధముగ పరంపరా ప్రాప్తమైన దాని యీ యోగంబును రాజర్షులు దెలిసి కొనిరి కాల ప్రవాహమందు కలిసినందు వల్ల యీ యోగమిపుడు పరంతప యంత కానబడదు
IV-3	స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః । భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥	ఆ యోగంబునే నేను నీకు నిపుడు నాదు భక్తుడవు సఖుడవు నీవు గాన పురాతనము జాల రహస్యంబునైన ఉత్తమంబైన దానిని చెప్పియుంటి
IV-5	బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున । తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥	ఒకటి గాదు జన్మలు జరిగె చాల నాకు నీకును నర్జున నే దాచుటేల నీకు దెలియదు నెంత వాటి జాడ నాకు దెలియును నంత నిజముజూడ
VIII-9	కవిం పురాణమనుశాసితారమ్ అణోరణీయాన్ సమనుస్మరేద్యః । సర్వస్య ధాతారమచిన్త్యరూపమ్ ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥	కవి యెవ్వడు పురాణుండెవ్వడు యనుశాసితారుండెవ్వడు ఎవ్వడణువు నందణువు ననుస్మరించ దగు వాడెవ్వడు సర్వస్వ ధాత దానెవ్వడు నచింత్య రూపుండెవ్వడు ఎవ్వడాదిత్యవర్ణుడు తమసమునకు యావల యెవ్వడు
VIII-28	వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ । అత్యేతి తత్సర్వమిదం విదిత్వా యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥	వేదంబు యజ్ఞంబు దపంబు లందు సద్దానమందు యే పుణ్య ఫలము లుండు అతడు యోగి వాని నతిక్రమించి యుండు ఆద్యంబు పరమ స్థానంబు పొందు
X-13	ఆహు స్త్వాం ఋషయః స్సర్వే దేవర్షి ర్నారద స్తథా । అసితో దేవలో వ్యాస స్స్వయం చైవ బ్రవీషి మే ॥	చాల చెప్పిరట్లు సర్వ ఋషులు దేవర్షినారదుడు కూడనట్లు చెప్పె అసిత దేవల వ్యాసులు చెప్పిరట్లు నట్లుయే చెప్పితివి నీవు శాశ్వతుండ
X-15	స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ । భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే ॥	నీ రీతులు నీవె దెలిసి యుండెదవు పురుషోత్తమ నీకు అన్నియును దెలియు సర్వ భూతముల భావించు భూతేషుడీవు మరి నీవు జగత్పతివి ఓ దేవదేవ !
XIII-5	మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్త మేవ చ । ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః ॥	భూతములు గొప్పవి నహంకారంబు బుద్ధి మరి నవ్యక్తమదియ మూలంబు ఇంద్రియ దశకము లొకటి మనంబు ఇంద్రియ గోచరములు పంచకంబు
XVIII-74	ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః । సంవాదమిమమశ్రౌష మద్భుతం రోమహర్షణమ్ ॥	ఈ రీతి వింటిని యద్భుతమ్ము పార్థ వాసుదేవ మహాత్ములైన వారి సంవాదమ్ము జ్ఞాన వాదమ్ము హర్ష జనకమ్ము రోమ హర్షణమ్ము

XVIII-75	వ్యాసప్రసా దాచ్ఛ్రుతవా నేత ద్గుహ్యతమం పరమ్ । యోగం యోగేశ్వరా త్కృష్ణా త్సాక్షా త్కథయత స్స్వయమ్ ॥	సద్గురు వ్యాస ప్రసాదమున వింటి యీ గుహ్యతరము పరమంబు నైన యోగేశ్వరుడు కృష్ణుండు స్వయము తానే కిరీటికి చెప్పిన యోగ విద్య
XVIII-76	రాజన్సంస్మృత్య సంస్మృత్య సంవాదమిమమద్భుతమ్ । కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః ॥	మరి యద్భుత యద్భుత సంవాద మెపుడు మరపు లేక దలచి దలచి యందు నేను వారి వారి కృష్ణార్జునుల మాట రాజ సారె సారెకు దలుప యానందమాయె
I.1.4 సమన్వయాధికరణము		
I-14	తతశ్శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ । మాధవః పాణ్డవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥	మాధవుండు మరియు పాండవుండు శ్వేతాశ్వములు పూనిన రథమునందు చేరి సారథి రథిక వరుడు నరుడు దివ్య శంఖ నాదముల్ జేసిరంత
II-1	తం తథా కృపయాఽఽవిష్టమ శ్రుపూర్ణాకులేక్షణమ్ । విషీదన్తమిదం వాక్యమువాచ మధుసూదనః ॥	అశ్రుపూర్ణములైన నయనంబుల వాని కనికరము నిండిన హృదయంబు వాని దుఃఖంబు నుప్పొంగి ముంచివేసిన వాని నరుని జూచి యిట్లనియె నరిసూదనుండు
II-2	కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్ । అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున ॥	ఎందుల నుండి వచ్చె నీ మోహంబు నీకు నీ యతి విషమ సమయమందు అనుచితంబు అత్యపకీర్తికరము అతి దుఃఖరూపం బర్జునా ! వినుము
II-3	క్లైబ్యం మాస్మగమః పార్థనైతత్త్వయ్యుపపద్యతే । క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ వరన్తప ॥	క్లైబ్యంబు మానుము నీవు నిపుడు నుపపద్యంబు గాదు నీకు నెపుడు వీడు క్షుద్రము హృదయ దుర్బలత జాగృతుడవు నీవు నగుము లెమ్ము
II-11	అశోచ్యానన్వశోచస్త్వంప్రజ్ఞావాదాంశ్చ భాషసే । గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితాః ॥	అశోక్యమందు శోకంబు జేతు పైన ప్రజ్ఞా వాదనంబు జేతు గతాగత జనుల గూర్చి ఎపుడు శోకింపరు పండితులైన వారు
III-3	లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ । జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥	నిష్ఠలు రెండని జెప్పితిని నేను మనుజుల కొరకు చాల ముందు సాంఖ్యులకు సరి జ్ఞాన యోగంబు యోగులకు మరి కర్మ యోగంబు
IV-5	బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున । తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥	ఒకటి గాదు జన్మలు జరిగె చాల నాకును నీకును నర్జున నే దాచుటేల నీకు దెలియదు నెంత వాటి జాడ నాకు దెలియును నంత నిజము జూడ
IV-17	కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః । అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥	దెలియ దగును కర్మము దెలియదగు వికర్మము దెలియదగు నకర్మము దెలియ కర్మ గహనము

IV-18	కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి చ కర్మ యః । స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ ॥	కర్మము నందు నకర్మముగాను నెవడు కర్మమును నకర్మమందు చూచు నెవడు నరుడతడు యుక్తుడు బుద్ధి మానుడగును సర్వ కర్మములను కృతకృత్యుడగును.
IV-20	త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః । కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః ॥	కర్మ ఫలసంగమును వీడు వాడు నిరాశ్రయుడు నిత్య తృప్తి యుతుడు కర్మల నభిప్రవృత్తి వాడైన గూడ ఆరయ వానిని జేయనట్లె జూడ
IV-22	యదృచ్ఛాలాభసన్తుష్టో ద్వన్ద్వాతీతో విమత్సరః । సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ॥	యదృచ్ఛమగు లభ్యముల యందు సంతుష్టి చెంది మరి యుండు వాడు ద్వంద్వములకు దానతీతుడైన వాడు విమత్సరత యెంతయులేనివాడు సిద్ధియైన మరి నసిద్ధియైన యపుడు సమముగ సరి ప్రవర్తించు వాడు యతడు కర్మలు దా జేయునపుడు ఎంతయు నిబంధించ బడనివాడు
IV-33	శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరన్తప । సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥	ద్రవ్యము వలన నగు యజ్ఞముల కన్న శ్రేయమది పరంతప జ్ఞాన యజ్ఞంబు చేయు కర్మమంత పార్థ యఖిలంబు నగుచు శ్రేయ జ్ఞానమందు పరి సమాప్తి చెందు
IV-41	యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ । ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ ॥	సన్న్యసించి కర్మల యోగమును చెంది చిన్న సంశయమై జ్ఞానమును పొంది దాను మనుజుండు నాత్మ నిష్ఠతను బొందు వానికేది ధనంజయ కర్మ బంధమెందు
V-2	సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ । తయోస్తు కర్మసన్న్యాసాత్కర్మయోగో విశిష్యతే ॥	సన్న్యాసంబు కర్మయోగంబు కన్న రెండును శ్రేయస్కరంబు కాని కర్మసన్న్యాసంబు కన్న విన్న కర్మయోగంబు మిన్న
V-4	సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పణ్డితాః । ఏక మప్యాస్థితః సమ్యక్ ఉభయో ర్విన్దతే ఫలమ్ ॥	సాంఖ్యమని యోగమని పలుకుదురు బాలురు లెఖ్ఖ జూపించి వాదించడెపుడు పండితుండు ఒకటి యేదైన రెండింటి నాచరించు వాడు చక్క రెండింటి ఫలముల బొందుచుండు
V-5	యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే । ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి ॥	సాంఖ్యులు బొందుదురే స్థలంబుల యోగులే జెందుదురా స్థలంబుల సాంఖ్యంబు యోగంబు యొకటైనయట్లు తన్ను జూచు వాడె సరి జూచు వాడు
V-10	బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గంత్యక్త్వా కరోతి యః । లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా ॥	కర్మముల నర్పించి బ్రహ్మమ్ము నందు మరి చేయునెవరు సంగమ్ము వీడి యరయ యంట బడడు పాపముల చేత నీరు పైన దేలి యుండు దామరటుల

V-11	కాయేన మనసా బుద్ధ్యా కేవలైరింద్రియైరపి । యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽఽత్మశుద్ధయే ॥	కాయంబు మనసు మరి బుద్ధి వలన కేవలములైన యింద్రియముల వలన కర్మములు యోగులు చేయుచుండ్రు త్యక్త సంగులగుచు నాత్మశుద్ధి కొరకు
V-14	న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః । న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ॥	ఏ కర్తృత్వమునుగాని కర్మలను గాని ఏ కర్మఫలముల సంయోగమ్ము గాని లోకమున సృజియించ లేదు ప్రభువు యిక స్వభూవ మూలంబె కల్గించు వాని
V-15	నాదత్తే కస్యచిత్పాపం న చైవ సుకృతం విభుః । అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః ॥	నకృతములు సుకృతములైన గాని స్వీకరింపడు నెవనివైన విభువు చీకటి జ్ఞానంబును నావరించియున్న లోకులు దాము మోహంబు చెందుచుండ్రు
V-16	జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః । తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥	ఆత్మజ్ఞానము వల్ల దన యజ్ఞానమంత సాంతముగ నాశమై స్వచ్ఛమైన వాని లోకమున సృజియించ లేదు ప్రభువు జ్యోతియై వెలుగు యా పరమంబు కడను
V-19	ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః । నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః ॥	తాము గెలుచుదురు చక్రంబు యిహన సమమున స్థిరమైన మనము వారు సమమునది బ్రహ్మంబు నిర్మలంబు సమమున స్థిరమైన బ్రహ్మ సమము
V-26	కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్ । అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ॥	కామక్రోధ వియుక్తులకు మరియున్ సమ యోగులకున్ యత చేతసులకున్ దమ యాత్మన విదితులైన వారికిన్ బ్రహ్మనిర్వాణంబు దొరకున్ లెస్సగన్
VI-1	అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః । స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః ॥	అడుగడతడు పండు నిండు కుండ అడుగులిడు పనుల నాడు కూడ చూడు చూడు వాడు కడు యోగి చూడ కాడు కాడెవడు యోగి అగ్గి వీడ
VI-2	యం సన్న్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాణ్డవ । న హ్యసన్న్యస్త సంకల్పో యోగీ భవతి కశ్చన ॥	ఏది సన్న్యాసంబని వచింతురో నదియ యోగంబు సరి పాండవ మది సంకల్పము వదలకున్న కాదు యోగత్వమది ఎప్పుడున్
VI-3	ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే । యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥	యోగారురుక్ష మునికి నెపుడు సుకారణంబు కర్మంబు నగును యోగారూఢ సంయమికి నెపుడు సుకారణంబు శమంబు నగును
VI-35	అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్ । అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే ॥	అనుమానము లేదు మహాబాహు మనము చలము దుర్నిగ్రహమ్ము పెను గాలి నచలమ్ము పర్వతమ్ము మనము నాపచేయి నచలమ్ము బుద్ధి

VI-40	పార్థనైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే । న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి ॥	ఆ యతనికి పార్థ ఏ నాశంబు లేదు ఈ యిల యందు పరమందు గూడ లేదు నాయన నా మాట విను భయము లేదు కళ్యాణ కర్తలకు యేమి కష్టంబు గాదు
VI-45	ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః । అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్ ॥	ప్రయత్నమున యత మానుడైన యోగి దా యగుచు సంశుద్ధ కల్బిష నిర్మలంబు వేయి జన్మల సంసిద్ధ పరమ స్థితిని నయముగా బొందు యీ జన్మగొప్పదాని
VI-46	తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోధికః । కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ॥	ఎన్న దపస్వి కన్న మిన్న యోగి జ్ఞాని కన్నను మిన్న యోగి యంద్రు కన్న కర్మి కన్నను మిన్న యోగి కనుక నర్జున ! నీవు యోగి కమ్ము
VII-11	బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్ । ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ॥	బలము, కామ రాగ వివర్జితము యైన బలవంతులందుండు బలము నేను యిల భూతముల కామమధర్మ విరుద్ధమైన మేలు యైనట్టి భూత కామంబు నేను
VII-16	చతుర్విధా భజన్తే మాం జనాః స్సుకృతినోఽర్జున । ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥	అంత సుకృత జనులు వారు నాల్గు తీర్లు చింతించి భజింతురర్జున ! నన్ను వారు ఆర్తుడు జిజ్ఞాసు మరి దా చూచు జ్ఞాని అర్థార్థి వీరు వేరు వేరు రీతులు భరతశ్రేష్ఠ !
VII-17	తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే । ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః ॥	అందు జ్ఞాని విశిష్ఠమైన వాడు నిత్య యుక్తుడు ఏక భక్తుడతడు యత్యంత ప్రియతముడు జ్ఞాని కేను నత్యంత ప్రేమ పాత్రుడతడు నాకు
VII-21	యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి । తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్ ॥	ఏ రూపంబుల దామెవరు యెవరు నర్చించుటకు శ్రద్ధ దోడ గోరుచుంద్రు వారి వారికి వేరుగ సరియైన శ్రద్ధ నరసి యచలముగ నే విధియించు చుందు
VII-22	స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధన మీహతే । లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥	వారు యట్టి శ్రద్ధలందు యుక్తులగుచు యేరూపముల నైన వారారాధించి యుండ వారు యా రూపములను పొందు చుంద్రు వారి శ్రద్ధ ఫలము నే విధియించినట్లు
VII-23	అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ । దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి ॥	అల్పమేధస్సులకు కలుగు ఫలము అల్పమై యంతమై పోవుచుండు కొలతు రెవరిని వారిని పొందు చుంద్రు కొలువ నన్ను దప్పక నన్నే పొందగలరు
IX-15	జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే । ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥	ఇక జ్ఞాన యజ్ఞమున నుపాసించువారు ఏకత్వంబున పృథక్వంబున చూచువారు పెక్కు విధముల నన్ను పూజించు వారు నిక్కము విశ్వతోముఖుడు నన్ను చేరు వారు

IX-22	అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే । తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥	ఏరు అనన్యచింతన లేక నన్ను పర్యుపాసించు చుండు జనులు నిత్యాభియుక్తులైన యట్టి వారి యోగ క్షేమముల వహింతు నేను
IX-23	యేఽప్యన్యదేవతాభక్తి యజన్తే శ్రద్ధయాన్వితాః । తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్ ॥	ఏరు వేరు వారిని భక్తి తోడ చేరి యజింతురు శ్రద్ధ గూడి వారు గూడను కౌంతేయ నన్ను మరి అవిధిగ యజించువారు జూడ
IX-25	యాన్తి దేవవ్రతా దేవాన్ పిత్రూన్ యాన్తి పితృవ్రతాః । భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్ ॥	సరి దేవ వ్రతులకు దేవతలు దొరుక చేరి దేవ వ్రతులకు పితరులు దొరుక మరి భూత భక్తులకు భూతములు దొరుక చేరి నన్ను యజియించిన నన్ను పొందుచుండ్రు
IX-26	పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి । తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః ॥	పత్రంబు పుష్పంబు ఫలము తోయంబు అంతయు శ్రద్ధతోడ నాకు అర్పించు నెవరు భక్తి తోడ యట్టి ప్రయత్నాత్ముడిచ్చినట్టి ఇంత యైన ప్రీతితోడ నేను స్వీకరింతు
IX-32	మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః । స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాన్తి పరాంగతిమ్ ॥	మరి పాప జన్మమును చెందియున్న వారు అరయ మేమిజేయక యూరకున్న వారు వారు వీరనక యందరును నన్ని తీర్ల వారు చేరి నన్నాశ్రయించి పరమగతిని పొందగలరు
IX-33	కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా । అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్ ॥	పుణ్యాత్ముల బ్రహ్మవిదుల గూర్చి యిక చెప్పనేల నన్ను పూజించు రాజర్షుల గూర్చియు చెప్పనేల యనిత్యమసుఖంబైన లోకమును చెందియున్న ధనంజయ ! నీవెపుడు నన్ను భజియించు చుండు
X-20	అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః । అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ ॥	నేను యాత్మను గుడాకేశుండ వినుము సర్వభూతాశయ స్థితము నేనుందు ఆది నేను మరియు నేను మధ్యంబు సర్వ భూతములకు నేను అంతంబు
X-41	యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా । తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశ సమ్భవమ్ ॥	ఐశ్వర్యవంతమై యలరు నేది సంపూర్ణముగ సత్త్వంబు నేది వెలుగులకు వెలుగుయై వెలుగు నేది ఉత్సాహవంతమై యుండు నేది శక్తివంతమై శోభిల్లు నేది శక్తి లేనపుడు శక్తి యిచ్చునేది దన యంతట దానడచు నేది నడచు వాటిని నడిపించు నేది
X-42	అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున । విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితోజగత్ ॥	యుందును వాటి నన్నిటిలోన నేను అందును యవి అన్ని నా విభూతులనుచు నా తేజోంశమున కల్గుచుండి నా తేజంబు తోడనే వెల్గు చుండు

XI-7	ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ । మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టు మిచ్ఛసి ॥	గూడాకేశ చూడు చూడు నా శరీరమందు చూడు మొకచోట చేరు వేరు వేరుండు వాని చూడు జగములన్ని చరాచరములైన వాని వాని చూడు దేని చూడ నిచ్ఛింతు దాని దాని
XI-8	న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా । దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥	భక్త సత్తమ నీచక్షువుల చేత చూడ లేవు నాదు శరణొంది నీవు నన్ను చాల కోరినావు యిత్తు నీకు యన్ని చూడ గల్గు దివ్య చక్షు నిదుగో చూడు విశ్వరూప యోగమైశ్వరంబు
XI-45	అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా భయేన చ ప్రవ్యథితం మనో మే । తదేవ మే దర్శయ దేవ రూపం ప్రసీద దేవేశ జగన్నివాస ॥	అదృష్ట పూర్వమును జూచి యానందమైన వ్యథితంబు యగును నాకు భయము యగును నీ దివ్యరూపము నాకిపుడు చూపించు దేవ ! శాంతము ఈశ ! శాంతము దేవేశ ! జగన్నివాస !
XI-50	ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా స్వకం రూపం దర్శయామాస భూయః । ఆశ్వాసయామాస చ భీతమేనం భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా ॥	అంత యర్జునుకు జెప్పి వాసుదేవుండు అతడడిగినట్టి రూపు జూపించె భీత మనస్కునకు నభయంబు నిచ్చి శాంతమ్ము పొంది సౌమ్యంబు జూపె
XI-51	దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన । ఇదానీమస్మి సంవృత్తస్సచేతాః ప్రకృతిం గతః ॥	మనుష్య రూపమును మరల జూచితిని జనార్దన ! సౌమ్య రూపము చల్లనిది నీది నేను స్వస్థత పొందితిని సంతోషమాయె ధన్యుడను నిను జూడంగ ఓ శాంతి పురుష !
XII-2	మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే । శ్రద్ధయా పరయోపేతా స్తేమే యుక్తతమా మతాః ॥	మదినావేశ్యము నా యందు జేసి నిత్య యుక్తుడై యుపాసించు నెవరు శ్రద్ధ గూడి నన్నెపుడు గొలచు నెవరు అతడు యుక్తతముడని నేను యందు
XII-4	సంనియమ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః । తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః ॥	ఇంద్రియ గ్రామములు సంయమించి సర్వత్ర సమ బుద్ధి చూపియుంచి సర్వ ప్రాణులకు హిత మొనర్చ దలచి పర్యుపాసించువాడు చేరి నన్ను పొందు
XII-6	యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః । అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే ॥	అన్ని కర్మములు నా యందు సన్యసించి మనము నెపుడు నా యందు చేర్చి నిలిపి అనన్య యోగ ధ్యానంబు చేయు చుండి నన్ను కొలిచి యుపాసించు చుండు నెవడు
XII-7	తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ । భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్ ॥	మృత్యు సమమై యుండు దాని నుండి లోతు సంసారపు మొసలి పట్టు నుండి యుద్ధరించి వాని గట్టు నెక్కించ గలను పార్థ ! నన్ను నమ్మిన వాడు మునగబోడు
XII-8	మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ । నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥	నా యందు మనము స్థిరముగా నిలుపు నా యందు బుద్ధిని నివేశము చేయు నా యందు యాపైన నేమగును వదులు నా యందు తప్పక నివసించ గలవు

XII-9 అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనఞ్జయ ॥

కన్న చిత్తంబు నిలుకడ చాల కష్టంబు
మనస్థిరత్వమది శక్యంబు కాకుండు నేని
ధనంజయ అభ్యాసముచే యోగమగును
యెన్న అభ్యాసము వల్ల నసంభవము లేదు

XII-10 అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥

ఇంక అభ్యాసము చేయ లేకుందు వేని
నా గూర్చి కర్మలకు యుక్తుడవు కమ్ము
నా కోసము కర్మము చేయుచున్న వాడు
చక్కగ సిద్ధి కొంత కాలమున పొందు

XII-11 అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః ।
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥

కర్మలు నా గూర్చి ఒక వేళ చేయలేకుందు వేని
కర్మ ఫల త్యాగము నీవు చేయుచుండు
కర్మ ఫల త్యాగమును చేయుచుండు వాడు
కర్మలను చేసియు చేయకుండు వాడు

XII-13 అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ ।
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥

సర్వ భూతముల సమ ద్రష్ట యెవడు
అందరి యందును అద్వేష్ట యెవడు
మైత్రికరుణల మరియుండు నెవడు
సుఖ దుఃఖములందు సమము నెవడు
మమకారము మాసి యుండు నెవడు
తన యహంకారము త్రోసి యుండు నెవడు
సంతుష్టుడై దా చిరము యుండు నెవడు
సతత యోగమున సరి యుండు నెవడు

XII-14 సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।
మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః ॥

యతాత్ముడై మరి వెలుగు నెవడు
దా ధృడనిశ్చయుడై నిలుచునేడు
బుద్ధి మనముల నాకిచ్చు నెవడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

XII-15 యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః ।
హర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్స చ మే ప్రియః ॥

ఎవరి వలన జగముకు భయము లేదు
ఎవరికి జగము వలన భయము లేదు
హర్షంబున మర్షంబు నుద్వేగంబు వాడు
మరచి వీడు నతడు భక్తుడు నాకు ప్రియుడు

XII-16 అనపేక్ష శ్శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః ।
సర్వారమ్భపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః ॥

ఉదాసీనుడు యనపేక్షు డతడు
గతవ్యథుడు శుచిర్దక్షు డతడు
అంత సర్వారంభ త్యాగి యతడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

XII-17 యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।
శుభాశుభ పరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥

మదిని పొంగడు క్రుంగడతడు
దాద్వేషము కాంక్షలను వీడు
సదా శుభాశుభ పరిత్యాగి వాడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు


XII-18 సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః ।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సఙ్గవివర్జితః ॥

మిత్రుల నెట్లు మన్నించు చుండు
శత్రువులందట్లు సంచరించు
సమ్మాన మెట్లు సరి ధరించు చుండు
యవమానము యట్లు భరించు చుండు

		శీతోష్ణము లెట్లు చేరు పారుచునుండు సుఖ దుఃఖముల నట్లు చరించు చుండు పొగడ్తలనెట్లు పొంగి పోకుండు నిందల నట్లు నింత కుంగ కుండు
XII-19	తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సంతుష్టో యేనకేనచిత్ । అనికేతః స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః ॥	సదాసముడు సంగ వర్జితుండు సంతుష్టుడు యన్నింట యుండు సుస్థిర బుద్ధి అనికేతుండు వాడు నతడు భక్తుడు నాకు ప్రియుడు
XIII-5	మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్త మేవ చ । ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః ॥	భూతములు గొప్పవి నహంకారంబు బుద్ధి మరి నవ్యక్తమదియ మూలంబు ఇంద్రియ దశకము లొకటి మనంబు ఇంద్రియ గోచరములు పంచకంబు
XIII-27	సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్ । వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి ॥	సరి సమముగ సర్వ భూతంబు లందు చేరి తిష్ఠించి యుండు పరమేశ్వరంబు మరి నవి నశించినను దా నాశంబు గాదు నరయ నట్లు జూచు వాడు సరిచూచు వాడు
XIII-34	క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా । భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాన్తి తే పరమ్ ॥	క్షేత్ర క్షేత్రజ్ఞుల నంతరంబు నట్లు దా తెలియు నెవరు జ్ఞాన చక్షుతోన భూత ప్రకృతి మోక్షము తోవ దెలియ చెందుచుండ్రు దాము పరమంబు వారు
XVIII-9	కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున ! । సఙ్గం త్యక్త్వా ఫలం చైవ స త్యాగస్సాత్త్వికో మతః ॥	నియతమైన కర్మముల నెపుడు చేయు సంగము మరి ఫలము వీడి చేయదగునవి యెవరు చేయు చేయు సాత్త్విక త్యాగమ్ము దాను
XVIII-20	సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే । అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥	సర్వ భూతములందు యొకటి యనుచు మరి విభక్తమైన నవిభక్తమనుచు నరయు నవ్యయ భావంబు నెవడు నది వాని జ్ఞానమది సాత్త్వికంబు
XVIII-23	నియతం సఙ్గరహిత మరాగద్వేషతః కృతమ్ । అఫలప్రేప్సునా కర్మ యత్తత్సాత్త్వికముచ్యతే ॥	నియతమైన కర్మముల నెపుడు చేయ సంగము వీడిఫలము వీడి చేయ రాగ ద్వేషము లేక యుండి ఆ యట్టి కర్మములు సాత్త్వికమ్ము
XVIII-26	ముక్తసఙ్గోఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః । సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే ॥	ముక్త సంగుడహము వీడు వాడు ధృతి యుత్సాహ సమన్వితుండు సిద్ధస్సిద్ధుల నిర్వికారుండు నెవడు నతని సాత్త్వికుడైన కర్త యంద్రు
XVIII-30	పవృత్తిం చ నివృత్తించ కార్యాకార్యే భయాభయే । బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధిస్సా పార్థ! సాత్త్వికీ ॥	ప్రవృతి యేది మరి నివృత్తి యేది కార్యము యేది యకార్యమ్ము యేది మరి బంధమది యేది మోక్షమేది పార్థ ! బాగ తెలియు సాత్త్వికుని బుద్ధి

XVIII-33 ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేన్ద్రియక్రియాః । యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సా పార్థ! సాత్త్వికీ ॥	చెదురదు బెదురనిది చూడ ఇంద్రియ మనః ప్రాణక్రియల గూడ కదలక యోగమున గుర్తు జేయ సద్రూపము పార్థ ! సాత్త్వికుని ధృతము
XVIII-37 యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్ । తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్ ॥	మొదలు విషమట్లు యనిపించు తుదన నమృతమ్ముబోలె నుండు నాత్మ బుద్ధి ప్రసాదము వల్ల గలుగు నట్టి సుఖము సాత్త్వికము యంద్రు
XVIII-47 శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ । స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥	విను శ్రేయంబు స్వధర్మము విగుణమై యున్న అనుష్ఠించి యున్న పర ధర్మమున కన్న దా నియతమైన కర్మముల నేడు చేయుచున్న ఎన్నిటికిని కిల్బిషము దాను పొందడన్న
XVIII-48 సహజంకర్మ కౌన్తేయ ! సదోషమపి న త్యజేత్ । సర్వారమ్భా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః ॥	దన సహజమైన కర్మము దోషమైన దాని వదల వలదు కౌంతేయ జూడ అన్ని కర్మలు కప్పబడు దోషంబు చేత అగ్ని యెట్లు కప్పబడు ధూమంబు జేత
XVIII-78 యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః । తత్ర శ్రీ ర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ ॥	ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు అచట శ్రీయుండు విజయముండు అచట నీతి ధ్రువముండు రాజోత్తమ !

శ్రీ ఆదిశంకరులవారి నాలుగు మతములు
నాలుగు మహావాక్యములు





తత్త్వమసి - శ్రీ ఆదిశంకరాచార్యులు మరియు వారి ప్రధాన శిష్యులు నలుగురు వేదాంత దర్శనము యొక్క నాలుగు మహావాక్యముల స్ఫూర్తి

శంకర : ఇది ఏమిటి మరియు అది ఏమిటి ?

తూర్పు నుండి పద్మపాదుడు : ఇది చైతన్యం స్పృహ అనేది అంతిమమైనది !"

శంకర : ఇది ఏమిటి మరియు అది ఏమిటి ??

ఉత్తరం నుండి తోటకాచార్యులు : ఇది స్వయం మరియు అంతిమమైనది ! ఈ నేనే అద్భుతం ! సెల్ఫీస్ అల్టిమేట్ !!

శంకర : ఇది ఏమిటి మరియు అది ఏమిటి ???

దక్షిణం నుండి సురేశ్వరాకాచార్యులు : ఇది నేను మరియు అంతిమమైనది ! ఈ నాకు అద్భుతం ! నేను అల్టిమేట్ !!!

శంకర : ఇది ఏమిటి మరియు అది ఏమిటి ????

పడమట నుండి హస్తామలకాచార్యులు : ఇది మీరు మరియు అంతిమమైనది ! ఇది మీరు అద్భుతం ! మీరు అల్లిమేట్ !!!!

పద్మపాదచార్యులు, తోటకాచార్యులు, సురేశ్వరాచార్యులు, హస్తామలకచార్యులు శంకరాచార్యుల వైపు నిశ్శబ్దంగా వారి ముఖాలపై ప్రశ్న గుర్తులతో చూశారు.

శంకరాచార్యులు సమాధానమిచ్చారు : అది శ్రేష్టత. అంతిమస్పృహ. నేనే. నేనే నీవు. అంతా అంతిమమైనది. అన్నీ ఒకటే. మనమంతా ఒకటే. ఒకటే వుంది.

శ్రీ ఆదిశంకరాచార్యులవారు ప్రామాణీకరించిన 700 శ్లోకాల భగవద్గీత - సప్తశతి శ్లోకాల ప్రాముఖ్యత

శ్రీ దుర్గాదేవి యొక్క మాహాత్మ్యమును వర్ణించే **'శ్రీ దుర్గాసప్తశతి'** వలెనే శ్రీ ఆదిశంకరాచార్యుల వారు భగవద్గీతను **"సప్తాభి శ్లోక శతైః"**గా (ఏడునూర్ల శ్లోకాలు గల) ప్రామాణీకరించినారు. సప్తశతిలో 700 శ్లోకాలు ఉండుటము సమంజసమే. ఐతే దీనిలోని **'సప్త'** మరియు **'శత'** సంఖ్యల అర్థత్వమునకు ప్రాముఖ్యము ఏర్పడినది.

సప్త సంఖ్యలో సప్తస్వరములు, సప్తవర్ణములు (హరివిల్లు), సప్తపది (వైదిక వివాహసాంప్రదాయము), సప్తభూమిక (యోగవాశిష్టములోని ఏడు సమతలములు), సప్తధాతువులు (ఏడు మూలములు), సప్తార్చి (ఏడు అగ్నులు), సప్తమాత్రుకలు (ఏడుగురు మూలదేవతలు), సప్తచక్రములు (కుండలిలోని ఏడుచక్రములు), సప్తర్షులు (ఏడుగురు దేవర్షులు), సప్తసముద్రములు, సప్తద్వీపములు, సప్తాశ్వములు (సూర్యుని రథ్యములు), సప్తాహము (ఏడు అహములు) మొదలగునవి. సప్తమ సంఖ్యకు పంక్తి క్రమమును, ఏకస్వరమును, పరిపూర్ణతను, సమగ్రతను, సమైక్యతను సమకూర్చినవి.

ఇదే విధముగా శతాయుష్షు (సంపూర్ణతను), శతరుద్రాయనం (శతవిధరుద్రోపాసనం) భర్తృహరివిరచితములైన శృంగార, వైరాగ్య, నీతి శతకములు మరియు శ్రీ ఆదిశంకరులు అద్వైత సిద్ధాంతమును సంక్షేపముగా బోధించిన **'శతశ్లోకి'** మొదలగునవి శత సంఖ్యకు వన్నె తెచ్చినవి.

ఈ విధముగా సప్తమసంఖ్య పరిపూర్ణతను మరియు శతసంఖ్య సంపూర్తిని సూచించుచున్నవి.

"హనుమద్విరచిత పైశాచ భాష్య సహిత భగవద్గీత" కూడా భగవద్గీతను **"శ్లోకామృతం సప్తశతేన పూరితం"**, అని అభివర్ణించినది. అనగా ఈ పైశాచిక భాష్యము కూడా 700 శ్లోకాల గీతా పాఠము యొక్క ప్రామాణికతను గుర్తించుచున్నది.

భగవద్గీత యనగా ఒక దివ్యగీతము. సప్తశతశ్లోకి భగవద్గీత ఒక పరిపూర్ణమైన సమగ్రమైన దివ్యగానము.

శ్రీ ఆదిశంకరాచార్యుల వారు ప్రామాణీకరించిన 700 శ్లోకాల భగవద్గీత ఒక అధ్యాత్మిక జ్ఞాన సాగరము. శడ్దర్శనాల వివేక సంగ్రహము. ఇది మానుషత్వము నుండి దైవత్వమునకు పరిణమించుటకు సర్వోత్కృష్టమైన పరిణామక్రమము.

దీనిలో క్రొత్తగా చేరిన 45 అదనపు శ్లోకాలు గీతను సాలంకారమైన, సంపూర్ణమైన, సమగ్రమైన, దివ్య పుష్పాలు.

XV. సమగ్రదర్శిని

9వ పట్టికలో వివరించిన ప్రకారము భగవద్గీతలో ధృతరాష్ట్రుని పేరున ఒక శ్లోకము, సంజయుని పేరున 67, అర్జునుని పేరున 57 మరియు శ్రీకృష్ణుని పేరున 620 వెరసి 745 శ్లోకాలు ఉన్నట్టు తెలియుచున్నది. ఈ సంఖ్యలు మహాభారతము భీష్మపర్వము (అధ్యాయము-VI)లోని మానశ్లోకాలు వివరించే సంఖ్యలకు సరిపోలుచున్నవి. దీనిలోని అదనపు శ్లోకాలు ఈక్రింది విధముగా ఉన్నవి.

అధ్యాయము-I

దీనిలో అదనపు శ్లోకాలు ఏవీ లేవు. అయితే శ్లోకాల సంఖ్యలో ఒకటి తగ్గినది. కారణం-దీనిలోని రెండేసి పాదాలు గల మూడు శ్లోకాలు, మూడేసి పాదాలు గల రెండు శ్లోకాలుగా వెలసినవి. భగవద్గీతలోని I-26వ శ్లోకానికి, I-27 దాని మొదటిపాదము కలిసినది. అట్లే I-36 శ్లోకపు మొదటిపాదము, I-37వ శ్లోకములో కలిసినది. తద్వారా సంఖ్యలో ఒకటి తగ్గినది.

అధ్యాయము-I లోని మొత్తం 46 శ్లోకాలు

అధ్యాయము-II

దీనిలో 8 క్రొత్త అదనపు శ్లోకాలు ఉన్నవి. అవి :

1. II-11

శ్లో॥ త్వం మానుష్యేణోపహతాంతరాత్మా
విషాదమోహాభి భవాద్విసంజ్ఞః ।
కృపాగ్రహీతః సమవేక్ష్యబంధూన్
అభిప్రపన్నాన్ముఖమంతకస్య ॥

మానుష్యత్వము వలన అపహతాంతరాత్మవైనావు నీవు
విషాదమోహముల వలన నీ గుర్తుమరచినావోయి నీవు
అంతక ముఖమున బాగుగ నిలిచియుండి నట్టి వారి
నీ బాంధవుల సమవేక్షించి కృపాళువైనావు నీవు

2. II-51

శ్లో॥ యస్యసర్వేసమారంభాః నిరాశీర్బంధనాస్త్విహ ।
త్యాగేయస్య హుతం సర్వం స త్యాగీ చ బుద్ధిమాన్ ॥

ఎవరి సమారంభములుయన్ని
ఆశాబంధములు లేకయుండు
త్యాగమున నెవరివన్ని నర్పించబడియె
అతడే త్యాగి బుద్ధిమానుండు గూడ

3. II-73

శ్లో॥ యస్యామతం తస్యమతం మతంయస్య న వేద సః ।
విజానతామవిజ్ఞాతం విజ్ఞాతమవిజానతామ్ ॥

ఏనికి తెలియదు వానికది తెలియు చుండు
ఏనికి తెలియును వానికది తెలియ కుండు
దాను విజానతున కవిజ్ఞాతమగుచు నుండు
దా నవిజానతునకు విజ్ఞాతమగుచు నుండు

4. II-74

శ్లో॥ ప్రతిబోధనే తద్బ్రహ్మ విదిత్వా లభ్యతేఽమృతమ్ ।
బ్రహ్మలబ్ధ్వానైవ కించిల్లబ్ధవ్యమవశిష్యతే ॥

ప్రతిబోధన వలన వారు తాము
ఆ బ్రహ్మమును తెలిసి అమృతత్వమందుచుండ్రు
బ్రహ్మము లభించిన వారికపుడు
ఏ కొంచము లభించుటకు మిగులబోదు

5. II-75

శ్లో॥ బ్రహ్మజ్ఞానం బ్రహ్మలాభ ఏకమేవ ద్విధోదితమ్ ।
జ్ఞాత్వా లబ్ధ్వాథవా హ్యేతత్ శాంతి మాప్నోతి శాశ్వతీమ్ ॥

బ్రహ్మజ్ఞానమ్ము బ్రహ్మలాభమ్ము
ఒకటియే రెండుగ చెప్పబడెను
అది తెలిసిన లభించినను గాన
శాశ్వతమైన శాంతి యుండు చుండు

6. II-77

శ్లో॥ యదా సర్వే ప్రముచ్యంతే కామా యస్య హృదిస్థితాః ।
స భవత్యమృతోమర్త్యో బ్రహ్మ చాత్ర సమశ్నుతే ॥

ఎపుడు పూర్తిగ వదలిపోవు
హృదయ స్థితమైన కామమ్ములన్ని
అపుడు మర్త్యుడు అమృతత్వమ్ము పొందు
అతడు ఇచ్చోటనె బ్రహ్మమ్ము యగును

7. II-78

శ్లో॥ యదాసర్వే ప్రభిద్యంతే హృదయ స్యేహ గ్రంథయః ।
స భవత్యమృతో మర్త్యో ఏతావ దనుశాసనమ్ ॥

ఎపుడు హృదయమందు యున్న
ముడులు అన్నియు విచ్చిపోవు
అపుడు మర్త్యుడు అమృతత్వము పొందు
అతడు ఇచ్చోటనె బ్రహ్మమ్ము యగును

8. II-80

శ్లో॥ భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః ।
క్షీయంతే చా స్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే ॥

హృదయగ్రంథులు ఛేదించబడిన
సర్వసంశయములు భేదించబడును
కర్మలతనివి క్షీణమ్ము యగును
పరావరముల దృష్టియైన యంత

ఈ అధ్యాయములో మొత్తం 80 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-III

ఇందులో 7 అదనపు శ్లోకాలు ఉన్నవి.

9. III-37

శ్లో॥ ఏష సూక్ష్మః పరః శత్రుః దేహినా మింద్రియైః సహ ।
సుఖతంత్ర ఇవాసీనో మోహయన్ పార్థ తిష్ఠతి ॥

ఇది సూక్ష్మమ్ము పరమశత్రు
దేహుల ఇంద్రియముల గూడి
సుఖతంత్రమైనట్లాసీన మగుచు నుండి
పార్థ ! మోహింప చేయుచుండు

10. III-38

శ్లో॥ కామక్రోధమయో ఘోరః స్తంభదర్ప సముద్భవః ।
అహంకారోఽభిమానాత్మాదుస్తరః పాపకర్మభిః ॥ దంబదర్ప సముద్భవ కారకమ్ము

కామక్రోధమయము ఘోరమ్ము
అహంకారము అభిమానాత్మ
పాపకర్ములు దానిని దాటలేరు

11. III-39

శ్లో॥ హర్షమస్య నివర్తేష శోకమస్య దదాతి చ ।
భయం చాస్య కరోత్యేష మోహయస్తు ముహుర్ముహుః ॥

మనుజుల హర్షంబు హరింపచేయు
బాగుగ శోకింప చేయుచుండు
భయమును కల్గించు చుండు
మరల మరల మోహింపచేయు

12. III-40

శ్లో॥ స ఏష కలుషః క్షుద్రఃశ్ఛిద్రప్రేక్షీ ధనంజయ ।
రజః ప్రవృత్తో మోహాత్మా మనుష్యాణాముపద్రవః ॥

ధనంజయ ! కాలుష్యమదియ
క్షుద్రము ఛిద్రముల వెదకుచుండు
రజస ప్రవృత్తి మోహాత్మ యదియ
మనుజులకు యుపద్రవ కారకమ్ము

13. III-45

శ్లో॥ ఇంద్రియేభ్యః పరం చేతః చేతసః సత్త్వముత్తమమ్ ।
సత్త్వాదధ మహానాత్మా మహతోఽవ్యయముత్తమమ్ ॥

ఇంద్రియముల కన్న చేతస్సు పరము
చేతస్సు కన్న సత్వముత్తమమ్ము
సత్వము కన్న మహానాత్మ పరము
మహత్తు కన్న అవ్యక్తముత్తమమ్ము

14. III-46

శ్లో॥ అవ్యక్తాత్తు పరం బ్రహ్మ వ్యాపకం చాప్య లింగకమ్ ।
యజ్ఞాత్వా ముచ్యతే జీవోహ్యమృతత్వం చ గచ్ఛతి ॥

అవ్యక్తము కన్న పరము బ్రహ్మ
సర్వవ్యాపి గుర్తులేమి కూడ లేవు
దానిని తెలిసిన ముక్తి కలుగు
అమృతత్వమ్ము కూడ యగును

15. III-48

శ్లో॥ ఇంద్రియాణాం పృథగ్భావ ముదయాస్తమయౌ చ యౌ ।
పృథగుత్పద్యమానానాం జ్ఞాత్వా ధీరో న శోచతి ॥

ఇంద్రియముల కన్న వేరైన కామక్రోధముల
వాటి రాకపోకల గూడ బాగుగ తెలియుచుండి
వాటి ఉత్పత్తి స్థానమైన అహంకారమ్ము తెలిసి
ధీరుడైనవాడు ఎపుడును శోకించబోడు

ఈ 3 వ అధ్యాయములో వెరసి 50 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-IV

ఇందులో 2 అదనపు శ్లోకాలు ఉన్నవి.

16. IV-24

శ్లో॥ అహమన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనం ।
బ్రహ్మవిద్ గ్రసతి గ్రాసానాసర్వం బ్రహ్మాత్మనైవ హి ॥

నేను అన్నమును ఎపుడును అన్నాదుండ నేను
అనునది నదియే బ్రహ్మ వేదనమ్ము
బ్రహ్మవిదుడు బ్రహ్మాత్మ బుద్ధి చేత
గ్రసించు గ్రాసములు అన్ని కూడ

17. IV-42

శ్లో॥ *యథారవిః సర్వరసాన్ ప్రభుంక్తే*
హుతాశనశ్చాపి హి సర్వభక్షః ।
తథైవ యోగీ విషయాన్ ప్రభుంక్తే
న లిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః ॥

ఎట్లు రవి సర్వరసముల భుజించుచుండు
ఎట్లు హుతాశనుండు సర్వ భక్షకుండు
అట్లు యోగి సర్వ విషయముల నారగించు
శుద్ధుండు పుణ్యపాపములు నతనినంటకుండు

ఈ 4వ అధ్యాయములో మొత్తము 44 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-V

ఇందులో ఒక అదనపు శ్లోకము ఉన్నది.

18. V-18

శ్లో॥ *స్మరంత్యోఽపి ముహుస్తేతత్స్పృశంత్యోఽపి స్వకర్మణి ।*
సక్తా అపి న సజ్జంతి పంకే రవి కరా ఇవ ॥

స్మరించినను మరల మరల వారు
స్పృశించినను స్వకర్మలను వారు
సక్తులైన గూడ అంటకుండ్రు
రవి కిరణములు బురదనంటనట్లు

ఈ V వ అధ్యాయములో వెరసి 30 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-VI

ఇందులో 4 క్రొత్త అదనపు శ్లోకాలు ఉన్నవి.

19. VI-29

శ్లో॥ స బ్రహ్మా స శివః సేంద్రః సోఽక్షరః పరమః స్మృతః ।
స ఏవ విష్ణుః సప్రాణః స కాలగ్నిః స చంద్రమాః ॥

అతడు బ్రహ్మ అతడు శివుడింద్రుడతడు
అతడక్షరుండు పరమ పదమనగబడియె
అతడె విష్ణువు ప్రాణము కాలమతడు
అతడు అగ్ని మరియు చంద్రుడతడు

20. VI-30

శ్లో॥ స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనమ్ ।
జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి నాన్యః పంథా విముక్తయే ॥

అతడె సర్వము భూతమేదో
భవ్యమేదో మరి సనాతనమ్మునేదో
అతని తెలిసిన మృత్యువు లేనె లేదు
అదిగాక ముక్తికి వేరు తోవ లేదు

21. VI-32

శ్లో॥ ఆత్మానం అరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్ ।
జ్ఞాన నిర్మథనాభ్యాసాత్, పాపం దహతి పూరుషః ॥

ఆత్మను అరణిగను చేసి
ఉత్తరారణిగ ప్రణవమ్ము చేసి
జ్ఞానాభ్యాస నిర్మథనమ్ము చేయ
పాపము దహించు పురుషుడతడు

22. VI-34

శ్లో॥ యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవాను పశ్యతి ।
సర్వభూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే ॥

ఎవరు సర్వభూతముల దమయందు చూచి
సర్వభూతములందు దమను గూడ
చూచుచుండు వారు నిజము చూచువారు
వారునెవరినైన జుగుప్స చేయబోనివారు

ఈ VI అధ్యాయములో మొత్తము 51 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-VII

దీనిలో ఒక క్రొత్త అదనపు శ్లోకము ఉన్నది.

23. VII-23

శ్లో॥ సిద్ధాన్యాంతి సిద్ధవ్రతాః ॥ సిద్ధులను సిద్ధవ్రతులు కొలచుచుండ్రు

శ్లో॥ యక్షాన్విద్యాధరాన్యాంతి గంధర్వాంస్తత్పరాయణాః ।
భూతాన్యాథ యజోయాంతి ॥

యక్షలను విద్యాధరులను గంధర్వులను గూడ
వారి వారి భక్తులు కొలుచుచుండ్రు

ఈ VII అధ్యాయములో మొత్తము 30 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-VIII

ఈ అధ్యాయములో 12 అదనపు శ్లోకాలు ఉన్నవి.

24. VIII-9

శ్లో॥ యదానద్యః స్యందమానాః సముద్రే
గచ్ఛంత్యస్తం నామరూపే విహాయ ।
తథావిద్వాన్నామరూపాద్విముక్తః
పరాత్పరం పురుష ముపైతి దివ్యం ॥

ఎట్లు నదులు ప్రవహించుచు తమ నామరూపములు విడిచి
పోవుచు అంతమున సముద్రమునందు కలియుచుండు
అట్లు విద్వాంసుడు శుద్ధాత్మ తన నామరూపములు వదిలి
దివ్యమైన పరాత్పర పురుషునందు కలిసిపోవుచుండు

25. VIII-13

శ్లో॥ యచ్చ వాచా నాభ్యుదితమభ్యుద్యతే చ యేన వాక్ ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥

ఏ దేనిని వాక్కులు తెలుపంగ లేవు
ఏ దేని వల్ల వాక్కులు తెలుపగలవు
అదియే బ్రహ్మము నీవు తెలియుకాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

26. VIII-14

శ్లో॥ మనుతే యన్న మనసా యేనాహుశ్చ మనో మతం ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥

ఏ దేనిని మనసు గుర్తించగలదు
ఏ దేని వల్ల మనసు గుర్తించగలదు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

27. VIII-15

శ్లో॥ య చ్చక్షుషా న పశ్యతి యేన చక్షూంషి పశ్యంతి ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥

ఏ దేనిని కన్నులు కానంగ లేవు
ఏ దేని వల్ల కన్నులు కానగలవు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

28. VIII-16

శ్లో॥ శ్రుణోతి యన్నశ్రోత్రేణ యేనశ్రోత్రమిదం శ్రుతం ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥

ఏ దేనిని శ్రోత్రములు వినుచుండ లేవు
ఏ దేని వల్ల శ్రోత్రములు వినుచుండ గలవు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

29. VIII-17

శ్లో॥ ప్రణీతి యన్న ప్రాణేన ప్రాణః ప్రణీయతే యతః ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥

ఏ దేనిని ప్రాణము ప్రణీతము చేయలేదు
ఏ దేని వల్ల ప్రాణము ప్రణీతము చేయగలదు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

30. VIII-18

శ్లో॥ ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ ఏతద్ధ్యేవామృతం పరమ్ ।
ఏతదేవావ్యయం జ్ఞాత్వా యో యదిచ్ఛేత్తదాప్నుయాత్ ॥

ఇదియె నిశ్చయము అక్షరము బ్రహ్మ
ఇదియె నిశ్చయము అమృతము పరము
ఈ దీనిని అవ్యయమును తెలియు చుండు నెవరు
ఏ దేనిని ఇచ్ఛించునది యతని దగును

31. VIII-19

శ్లో॥ ఏతదాలంబనం శ్రేష్ఠమ్ ఏతదాలంబనం పరమ్ ।
ఏతదాలంబనం జ్ఞాత్వా ప్రాప్నోతి పరమాం పదమ్ ॥

ఈయవలంబనము శ్రేష్ఠమ్ము చూడ
ఈయవలంబనము పరము గూడ
ఈయవలంబనములు ఎవరైన తెలిసికొనగ
పరమ పదము ప్రాప్తమ్ము చేసికొనును

32. VIII-22

శ్లో॥ తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణోవాంగ్మనశ్చ సః ।
తత్సత్యమమృతం చైవ త్వం విద్ధి భరతర్షభ ॥

అదియె ఈ అక్షరము బ్రహ్మ
అదియె ప్రాణము మనసు గూడ
అదియె సత్వము అమృతమ్ము గూడ
భరతశ్రేష్ఠ ! దీనిని నీవు తెలియుమోయి

33. VIII-23

శ్లో॥ ప్రణవో ధనుః శరో హ్యాత్మా, బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే ।
అప్రమత్తేన వేద్ధవ్యం శరవ త్తన్మయో భవేత్ ॥

ప్రణవమ్ము ధనువుగాను ఆత్మను శరము గాను
బ్రహ్మమును దానికి లక్ష్యమ్ము గాను
అప్రమత్తతన వేయవలయు
శరము వలె తన్మయత్వమ్ము యగును

34. VIII-24

శ్లో॥ ధనుర్గృహీత్వైవమిదం మహాస్త్రం
శరం హ్యుపాసానిశితం విధాయ ।
ఆయమ్యతద్భావ గతేన ధీరో
లక్ష్యం తదేవాక్షరమిత్య వై హి ॥

ధనువు చేత గొని దీని మహాస్త్రమైన దాని
శరమును, జ్ఞానముతో పదునైన దానిని, సంధానమ్ము చేసి
మనస్సు నారిని బుద్ధితో లాగి ఆయమమ్ము చేసి
ధీరుండు లక్ష్యము యా అక్షరమని తెలియవలయు

35. VIII-33

శ్లో॥ యం ప్రాప్య న పునర్జన్మ లభంతే యోగినోఽర్జున ॥

ఎవరు ప్రాప్తించినంత అర్జున !
యోగులకు ఇక పునర్జన్మ లభించబోదు

VIII-34

శ్లో॥ యత్ర సర్వం ప్రతిష్ఠితమ్ ॥

ఎవరియందు ఇది అంతయు ప్రతిష్ఠితమ్ము

అధ్యాయము-IX

దీనిలో 3 అదనపు శ్లోకాలు ఉన్నవి.

36. IX-7

శ్లో॥ ఏవం హి సర్వభూతేషు చరా మ్యనభిలక్షితః ।
భూత ప్రకృతి మాస్థాయ సహ చైవ వినైవ చ ॥

అట్లె సర్వభూతములందు చరింతు నేను
కనిపించకుండి లక్ష్యము గాకుండి కూడ
భూత ప్రకృతినాశ్రయించి యుందు నేను
వానితోడ లోన కూడ మరి బయట కూడ

37. IX-31

శ్లో॥ అచింత్య మవ్యక్త మనంతరూపం
శివం ప్రశాంత మమృతం బ్రహ్మయోనిమ్ ।
తమాదిమధ్యాంత విహీన మేకం
విభుం చిదానంద మరూప మద్భుతమ్ ॥

అచింత్యమవ్యక్తమైన వాని
అనంతరూపము శివమైన వాని
ప్రశాంతమమృతమైన వాని
బ్రహ్మయోని తానుయైన దాని
ఆదిమధ్యాంత విహీనమైన వాని
ఏకంబు విభువుయైన వాని
చిదానందమై తేజిల్లు వాని
అరూపమద్భుతమైన వాని

38. IX-31

శ్లో॥ ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం
త్రిలోచనం నీలకంఠం ప్రశాంతమ్ ।
హృత్పుండరీకే విరజం విశుద్ధం
సంచింతయేద్ బ్రహ్మరూపం విశోకమ్ ॥

త్రిలోచన ఉమాసహిత ప్రభువుయైన వాని
నీలకంఠేశ్వర పరమేశ్వర ప్రశాంతుడైన వాని
విరజము విశుద్ధము విశోకము బ్రహ్మమైన వాని
హృత్పుండరీకమున బాగుగ ధ్యానించ వలయు

ఈ అధ్యాయములో మొత్తము **37** శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-X

దీనిలో అదనపు శ్లోకములు లేవు. వెరసి 42 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-XI

39. XI-31 శ్రీ భగవానువాచ :

శ్లో॥ నారాయణో ఽహం పురుషః శివో ఽహం
బ్రహ్మా ఽహమస్మి సకలో ఽహమస్మి ।
పూర్ణో ఽహ మీశ శ్చ పురాతనో ఽహం
హిరణ్మయో జ్ఞాన రూపో ఽహమస్మి ॥

నారాయణుండు పురుషుండు శివుడు నేను
బ్రహ్మమును నేను సకలమ్ము కూడ నేను
పూర్ణము నేను ఈశ్వరుండు పురాతనుండు నేను
హిరణ్మయుండు జ్ఞాన రూపుండు నేను

XI-22

శ్లో॥ స్వస్తీతి చోక్తైవ మహర్షిసంఘాః **స్వస్తి జెప్పెదరు కూడ మహర్షులందరు**

ఈ అధ్యాయములో రెండు శ్లోకము XI-21, XI-22లలో సగం సగం పాదములు ఉన్నవి.

ఈ అధ్యాయములో మొత్తము 55 శ్లోకములు ఉన్నవి.

అధ్యాయము-XII

ఈ అద్యాయములో అదనపు శ్లోకాలు లేవు. దీనిలో మొత్తము 20 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-XIII

40. XIII-1 శ్రీ భగవానువాచ :

శ్లో॥ ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।
ఏత త్తే కథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ॥

ప్రకృతి యేది పురుషుండు నెవరు
క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు
మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది
భారత ! అదియంత చెప్పెద వినుము నీవు

ఈ అధ్యాయములో వెరసి 35 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-XIV

ఈ అధ్యాయములో అదనపు శ్లోకాలు లేవు. వెరసి 27 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-XV

ఈ అధ్యాయములో 4 క్రొత్త అదనపు శ్లోకాలు ఉన్నవి.

41. XV-5

శ్లో॥ సంప్రాప్తైనమృషయో జ్ఞానతృప్తాః
కృతాత్మనో వీతరాగా ప్రశాంతాః ।
తే సర్వగ్ం సర్వతః ప్రాప్యధీరా
యుక్తాత్మనః సర్వ మే వావిశంతి ॥

ఆ పదము సంప్రాప్తించి ఋషులు జ్ఞానతృప్తులైన వారు
కృతాత్ములు వీతరాగులు ప్రశాంతులైన వారు
అన్ని విదముల అన్నింటి ప్రాప్తి చెంది
యుక్తాత్ములై పరమమ్ము ప్రవేశించు చుండ్రు

42. XV-7

శ్లో॥ వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థా
సంన్యాస యోగేన చ శుద్ధసత్త్వాః ।
తే బ్రహ్మ లోకేషు పరాంత కాలే
పరామృతాః పరిముచ్యంతి దుఃఖాత్ ॥

వారు వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థులైన వారు
మరి సన్యాస యోగమున శుద్ధ సత్త్వులైన వారు
పరాంత కాలమున బ్రహ్మ లోకముల యందు
పరామృతమున సర్వపరిముక్తి దుఃఖమ్ము నుండి చెందుచుండ్రు

43. XV-18

శ్లో॥ న పుణ్య పాపే మమనాస్తి నాశో	లేవు పుణ్యపాపములు నాకు నాశమ్ము లేదు
న జన్మ దేహేంద్రియ బుద్ధిరస్తి ।	లేదు జన్మ దేహేంద్రియ బుద్ధి నాకు
న భూమిరాపో మమ వహ్ని రస్తి	లేవు భూమి నీరు మరియు వహ్ని నాకు
నచానిలో మేఽస్తి న చాంబరం చ ॥	లేదు గాలి నాకు ఆకాశము గూడ లేదు

44. XV-19

శ్లో॥ ఏవం విదిత్వా పరమాత్మ స్వరూపం	ఈ రీతిగ పరమాత్మ స్వరూపమును తెలియు నెవడు
గుహాశయం నిష్కల మద్వితీయమ్ ।	అరయ కళలు లేని దాని గుహాశయమద్వైతమైన దాని
సమస్తసాక్షిం సదసద్వీహీనం	సర్వ సాక్షియైన దాని సదసదంబును కాని దాని
ప్రయాతి శుద్ధం పరమాత్మరూపమ్ ॥	చేరి దాను శుద్ధము పరమాత్మ రూపమ్ము నందు

ఈ XV అధ్యాయములో మొత్తము 24 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-XVI

ఈ అధ్యాయములో అదనపు శ్లోకాలు లేవు. వెరసి 24 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-XVII

దీనిలో అదనపు శ్లోకాలు లేవు. మొత్తము 28 శ్లోకాలు ఉన్నవి.

అధ్యాయము-XVIII

ఈ అధ్యాయములో 3 అదనపు శ్లోకాలు ఉన్నవి.

45. XVIII-63

శ్లో॥ సాంప్రతంతు మహాబాహో రాజ్యాది సుఖలబ్ధాయ ।	ప్రస్తుతము నైతె మహాబాహూ
పరాజయాయ శత్రూణాం దుర్గాయాః స్మరణం కురు ॥	రాజ్యాది సుఖలబ్ధి కొరకు
	శత్రువుల పరాజయము కొరకు
	దుర్గాదేవిని స్మరణమ్ము చేయు

46. XVIII-64

శ్లో॥ స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా ।	స్మరించి ఆ మహాదేవి నిపుడు
దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే ॥	విశుద్ధియైన అంతరాత్మ తోడ
	దుర్గమముల సర్వత్ర తరించగలవు
	సర్వ దుఃఖ ప్రమోచనమ్ము యగును

ఈ 2 శ్లోకాలు మూల భోజపత్రి గీతలో మాత్రమే ఉన్నవి.
గోండాల్ గీత (1937)లో లేవు. దీనిలో 80 శ్లోకాలు మాత్రమే ఉన్నవి.

47. XVIII-75 సంజయఉవాచ :

శ్లో॥ రాజన్సంస్మృత్య వాక్యంతన్నిగమాగమ గర్భితమ్ ।	రాజ ! స్మరియించి వాక్యములు అట్లు
నిషమ్య స్వస్థ మనసా ప్రహవో ఽవోచదథా ఽర్జున ॥	నిగమాగమ గర్భితమైన వాని
	శాంత మొంది స్వస్థమనస్కుడగుచు
	వినయముతో అర్జునుడనియె నిట్లు

ఈ అధ్యాయములో 81 శ్లోకాలు ఉన్నవి.

సమగ్ర భగవద్గీతలోని అదనపు శ్లోకాలు వివరములు

1. మొత్తము కొత్త అదనపు శ్లోకాలు = 47
2. అధ్యాయం 1లో తగ్గిన శ్లోకం = (-)1
3. అధ్యాయం 4లో సంక్షిప్తమైన శ్లోకం = (-)1

(అధ్యాయం-XIలో అదనపు శ్లోకాలు లేనందు వలన)

ఇదియే ఘనమైన సమదర్శనము

ఇది మహాభారతంలోని మహామాననీయమైన మానశ్లోకాల సంపుటము.
ఇది మహాదేవిని స్తుతించే రెండు అపురూపమైన శ్లోకాల పరిశోధనము.
ఇంతవరకు వెలుగుచూడనట్టి
ఈ రెండు శ్లోకాల నివేదనము
శ్రీ మహాదేవికి - శ్రీ దుర్గి భువనేశ్వరీదేవికి - శ్రీ లలితాదేవికి
శ్రీ వ్యాసభగవానునకు
భోజపత్ర లేఖకునకు
ఆచార్యశ్రీ చరణతీర్థ మహారాజ్ వారికి
ఆచార్యశ్రీ ఘనశ్యాం జీ మహారాజ్ వారికి
శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారలకు సంపన్నము.

శ్రీ సమగ్ర భగవద్గీతా సారాంశములు విలువలు

శ్రీ ఆదిశంకరులవారు ప్రామాణీకరించిన 700 శ్లోకాల భగవద్గీత పాఠములో ఉపనిషత్తులు, శ్రీకృష్ణుడు, అర్జునుడు, రథము, రథాశ్వములు, పగ్గములు మొదలగు ప్రేరణాంశములు ఉన్నవి. ఇవి సారథికి, వాహనునికి, వాహనానికి, అశ్వాలకు, నియంత్రణలకు ప్రాతినిధ్యము వహించేవి. మరల ఇవే మేధకు, మనస్సుకు, ఇంద్రియాలకు, శరీరానికి, స్వాధీనతకు సంజ్ఞానామములుగా ఉంటున్నవని కఠోపనిషత్తు తెలుపుచున్నది. కఠోపనిషత్తు మృత్యుదేవతకు మరియు మర్త్యునికి (అనగా యమునికి మరియు నచికేతునికి) నడుమ జరిగే సంవాదము. ఇదే విధముగా భగవద్గీత కూడా శ్రీకృష్ణునికి (విశ్వరూపకాలునికి) మరియు జీవియైన అర్జునునికి నడుమ జరిగిన సంవాదమే ! భగవద్గీతలో, ఉపనిషత్తులలోని ఎన్నియో ప్రేరణాంశాలు ఉన్నవి.

సర్వపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః ।
పార్థోవత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్ ॥

ఉపనిషత్తులన్నియు గోగణములు. గోపాలనందనుడు పాలు పితుకువాడు. పార్థుడు గోవత్సము. పాలు గీతామృతము. వీటిని గ్రోలువారు ధీరులైన భక్తులు.

భగవద్గీతాలో ఎన్నో ఉపనిషద్మహావాక్యములు ఉటంకింపబడినవి. వానిలో ఈ దిగువలోనివి కొన్ని.

1. **న జాయతే మ్రియతే వా కదాచిత్**
(ఈ ఆత్మ ఏ కాలమునందు పుట్టునది కాదు మరియు గిట్టునది కాదు) (కఠోపనిషత్తు 1.2.18 గీత-I-20)

2. **ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే**
(ఈ ఇద్దరును అజ్ఞానులే. ఏలననగా ఇది (ఆత్మ) ఎవ్వరినీ చంపదు. ఎవ్వరిచేత చంపబడదు.
(కఠోపనిషత్తు I.2.19 భ.గీ.-II-19)

3. **ఆశ్చర్యవత్ పశ్యతి**
(ఆశ్చర్యకరమైనదిగా చూడబడునది.) (కఠోపనిషత్తు I.2.7 భ.గీ.-II-24)

4. **యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి తత్తేపదం సంగ్రహేణ ప్రవక్ష్యే**
(పరమపదమును కోరియే బ్రహ్మచారులు బ్రహ్మచర్యమును ఆచరింతురు. అట్టి పరమపదమును గూర్చి నీకు తెలిపెదను.) (కఠోపనిషత్తు I.2.15 భ.గీ.-VIII-11)

5. **ఇంద్రియేభ్యః పరం మనః**
(ఇంద్రియముల కంటెను మనస్సే శ్రేష్ఠమైనది.) (కఠోపనిషత్తు II.3.7 భ.గీ.-VIII-42)

6. **ఊర్ధ్వమూల మధ తశ్శాఖమ్**
(పరమాత్ముడే దీనిపైన గల మూలముగాను మరియు బ్రహ్మమే దీని క్రిందికాండము గాను వున్నది.)
(కఠోపనిషత్తు II.3.1 భ.గీ.-XV-1)

7. **సర్వతః పాణిపాదం తత్, సర్వతోక్షి శిరోముఖం, సర్వతః శ్రుతిముల్లోకే సర్వమావృత్య తిష్ఠతి**
(అతని చేతులు, పాదములు, నేత్రములు, కర్ణములు, శిరస్సు మరియు ముఖములు అంతటా స్థిరములై యున్నవి. అతడు సర్వమును ఆవరించియున్నాడు.) (శ్వేతాశ్వతరతార III.6 భ.గీ.-XIII-14)

8. **సర్వేంద్రియ గుణాభాసం సర్వేంద్రియ వివర్జితం**
(అతడు ఇంద్రియార్థములను అన్నింటినీ ఎఱిగిన వాడు. ఐననూ ఇంద్రియములన్నింటికీ అతీతుడైనవాడు.)
(శ్వేతాశ్వతరతార III.17 భ.గీ.-XIII-15)

9. **ఓమిత్యేకాక్షరం బ్రహ్మ**
(నేను) ఓంకారము అను అక్షరరూపమైన బ్రహ్మమును. (అమృతానంద II.1 భ.గీ.-VIII-13)

10. సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని

(యోగియైనవాడు) సర్వ జీవులయందు నన్నునూ మరియు సర్వజీవులను నాయందునూ చూచువాడు.

(కైవల్యోపనిషత్తు 10 భ.గీ.-VI-29)

11. (యేన) మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ

(ఈ జగత్తునందలి) వస్తువులన్నియూ దారమునకు మణులను కూర్చినట్లు నాయందే కూర్చబడియున్నవి.

(కైవల్యోపనిషత్తు II.2.10 భ.గీ.-VII-7)

12. న తత్ర సూర్యోభాతి న చంద్ర తారకాః (న తద్భాసయతే సూర్యో న శశాఙ్కో న పావకః)

(నా ధామమును) సూర్యచంద్రులు గానీ తారకలు గానీ ప్రవేశింపజాలరు. (ముండక II.2. భ.గీ.-XV-6)

భగవద్గీతలో మరెన్నో ఉపనిషద్మహావాక్యములు నర్మగర్భముగా ఉన్నవి. మరియెన్నో ఉపనిషత్తులలో 1008 మహా వాక్యములు ఉన్ననూ, 700 శ్లోకాల భగవద్గీత పాఠములో కఠ, శ్వేతాశ్వతర, అమృతబిందు, నాదబిందు, కైవల్య, బ్రహ్మ, ముండక ఉపనిషత్తులలోని 12 మహావాక్యములే ఉటంకింపబడినవి.

అదనముగా వచ్చిన 45 క్రొత్త శ్లోకాలలో, సుప్రసిద్ధమైన, ఉత్తేజకరమైన ఉపనిషద్ బ్రహ్మవాక్యములు ఎన్నో ఉన్నవి. (పట్టిక 6.. పేజి...) కైవల్య, కేన, కఠ. ముండక, ఈశావాస్య, తైత్తరీయ మరియు అవధూత ఉపనిషత్తుల నుండి 32 మహావాక్యాలు ఈ అదనపు 45 శ్లోకాలలో ఉన్నవి. అనగా సమగ్ర భగవద్గీతలో వెరసి 12+32=44 మహావాక్యాలు చేరినవి. అనగా భగవద్గీతలో కన్న సమగ్ర భగవద్గీతలో మహావాక్యాల సంఖ్య 3.6 రెట్లు ఉన్నట్టు తేలుచున్నది.

పైన పేర్కొన్న అమూల్యమైన ఉల్లాసభరితమైన మహావాక్యాలతో పాటు మరికొన్ని ఉపనిషత్తుల సారములైన మహావాక్యాలు కూడా ఈ సమగ్ర భగవద్గీతలోని 45 అదనపు శ్లోకాలలో కానవస్తున్నవి.

1. స.గీ. II-50 (సమగ్ర భగవద్గీత)

శ్లో॥ యస్యసర్వేసమారంభాः నిరాశీర్బంధనాస్త్విహ ।	ఎవరి సమారంభములు యన్ని
త్యాగేయస్య హుతం సర్వం స త్యాగీ చ బుద్ధిమాన్ ॥	ఆశాబంధములు లేకవుండు
	త్యాగమున ఎవనివన్ని అర్పించబడియె
	నతడె త్యాగి బుద్ధిమానుండు గూడ

2. స.గీ. II-75

శ్లో॥ బ్రహ్మజ్ఞానం బ్రహ్మలాభ ఏకమేవ ద్విధోదితం ।	బ్రహ్మజ్ఞానమ్ము బ్రహ్మలాభమ్ము
జ్ఞాత్వా లబ్ధ్వాథవా హ్యేతత్ శాంతి మాప్నోతి శాశ్వతీం ॥	ఒకటియే రెండుగ చెప్పబడెను
	అది తెలిసిన లభించినను గాన
	శాశ్వతమైన శాంతియుండు చుండు

3. స.గీ. IV-43

శ్లో॥ యథారవిः సర్వరసాన్ ప్రభుంక్తే	ఎట్లు రవి సర్వ రసముల భుజియించుచుండు
హుతాశనశ్చాపి హి సర్వభక్షః ।	ఎట్లు హుతాశనుండు సర్వభక్షకుండు
తథైవ యోగీ విషయాన్ ప్రభుంక్తే	అట్లు యోగి సర్వ విషయముల నారగించు
న లిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః ॥	శుద్ధుండు పుణ్యపాపముల నతని నంటకుండు

4. స.గీ. V-18

శ్లో॥ స్మరంత్యో ఽపి ముహుస్తేతత్పృశంత్యోఽపి స్వకర్మణి	స్మరించినను మరల మరల వారు
సక్తా అపి న సజ్జంతి పంకే రవి కరా ఇవ	స్పృశించినను స్వకర్మలను వారు
	సక్తులైన గూడ అంటకుండ్రు
	రవి కిరణములు బురదనంటనట్లు

5. స.గీ. VIII-22

శ్లో॥ తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణోవాంగ్‌మనశ్చ సః ।	అదియె ఈ అక్షరము బ్రహ్మ
తత్సత్య మమృతం చైవ తద్విద్ధి భరతర్షభ ॥	అదియె ప్రాణము మనసు గూడ
	అదియె సత్వము అమృతమ్ము గూడ
	భరతశ్రేష్ఠ దీనిని నీవు తెలియుమోయి

6. స.గీ. VIII-32 (రెండవ పాదము)

శ్లో॥ యం ప్రాప్య న పునర్జన్మ లభతే యోగినోఽర్జున ।	ఎవరు ప్రాప్తించినంత అర్జున !
	యోగులకు ఇక పునర్జన్మ లేదు

7. స.గీ. IX-7

శ్లో॥ ఏవం హి సర్వభూతేషు చరా మ్యనభిలక్షితః ।	అట్లె సర్వభూతములందు చరింతు నేను
భూతప్రకృతి మాస్థాయ సహ చైవ వినైవ చ ॥	కనిపించకుండి లక్ష్యము గాకుండి కూడ
	భూత ప్రకృతినాశ్రయించి యుందు నేను
	వానితోడ లోన కూడ మరి బయట కూడ

8. స.గీ. XI-31

శ్లో॥ నారాయణో ఽహం పురుషః శివో ఽహం	నారాయణుండు పురుషుండు శివుడు నేను
బ్రహ్మో ఽహమస్మి సకలో ఽహమస్మి ।	బ్రహ్మమును నేను సకలమ్ము కూడ నేను
పూర్ణో ఽహ మీశ శ్చ పురాతనో ఽహం	పూర్ణము నేను ఈశ్వరుండు పురాతనుండు నేను
హిరణ్మయో జ్ఞాన రూపో ఽహమస్మి ॥	హిరణ్మయుండు జ్ఞాన రూపుండు నేను

ఈ సమగ్ర భగవద్గీతా, దానిలోని 45 అదనపు శ్లోకాలలోని ఉపనిషన్మహా వాక్యామృతమును గ్రోటల వలన ఎట్లు సంపూర్ణమైనదో మనము చూచుచున్నాము.

ఇట్టి ఉపనిషత్తుల కాంతిపుంజమును సవరించుట ఎట్టి సాంఖ్యాయనునకు, యోగికి గానీ సాధ్యమేనా ?

ఇట్టి అమూల్యమైన వేదవాక్కులను భోజపత్రి గీతా పాఠము ద్వారా గానీ, లేదా భోజపత్రి గీతకు మూలాధారమైన ఏ ఇతర పాఠముల ద్వారా గానీ శ్రీమద్భగవద్గీతలో ప్రవేశపెట్టుట ఎట్టి వేదవేద్యులకైనా సాధ్యమేనా ?

ఏది ఎట్లున్ననూ ఈ 45 అదనపు శ్లోకాలు, 700 శ్లోకాల ప్రామాణిక భగవద్గీత యొక్క సారాంశాన్ని, సందేశాన్ని ఎక్కువ ప్రకాశవంతము చేయగలుగుచున్నవి.

ఇట్టి గుహ్యమైన సమగ్ర భగవద్గీతా సారమును అధ్యయనం చేసి, దానిలోని సారాంశమును అస్వాదించి, జ్ఞాన వికాసమును పొందగలరని పఠితలను ఆహ్వానించుచున్నాము.

ప్రేమతో

హరిః ఓం తత్సత్

పట్టిక 11 : అభినవగుప్త గీతా

వ.సం.	అధ్యాయము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము
I	ప్రథమోఽధ్యాయము	1	25	21	–	47
II	ద్వితీయోఽధ్యాయము	–	3	6	65	74
III	తృతీయోఽధ్యాయము	–	–	4	44	48
IV	చతుర్థోఽధ్యాయము	–	–	1	41	42
V	పంచమోఽధ్యాయము	–	–	–	29	29
VI	షష్ఠోఽధ్యాయము	–	–	6	43	49
VII	సప్తమోఽధ్యాయము	–	–	–	30	30
VIII	అష్టమోఽధ్యాయము	–	–	2	26	28
IX	నవమోఽధ్యాయము	–	–	–	35	35
X	దశమోఽధ్యాయము	–	–	7	35	42
XI	ఏకాదశోఽధ్యాయము	–	8	38	14	60
XII	ద్వాదశోఽధ్యాయము	–	–	1	20	20
XIII	త్రయోదశోఽధ్యాయము	–	–	1	34	35
XIV	చతుర్దశోఽధ్యాయము	–	–	1	26	27
XV	పంచదశోధ్యాయము	–	–	–	20	20
XVI	షోడశోఽధ్యాయము	–	–	–	24	24
XVII	సప్తదశోఽధ్యాయము	–	–	1	27	28
XVIII	అష్టాదశోఽధ్యాయము	–	5	2	71	78
మొత్తం	**18 అధ్యాయములు**	**1**	**41**	**90**	**584**	**716**
700 గీత	మొత్తం 18 అధ్యాయములు	1	41	87	574	700
	తేడాలు	–	–	+6	+10	+16
	మొత్తం 18 అధ్యాయములు	1	67	57	620	745
	తేడాలు	–	−26	+33	−36	−29

పట్టిక 12 : ఆనందవర్ధినీ గీతా ప్రతి

వ.సం.	అధ్యాయము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము	శ్రీమద్భగవద్గీతా
I	ప్రథమోఽధ్యాయము	1	46	–	–	47	47
II	ద్వితీయోఽధ్యాయము	–	3	6	65	74	72
III	తృతీయోఽధ్యాయము	–	–	4	44	48	43
IV	చతుర్థోఽధ్యాయము	–	–	1	40	41	42
V	పంచమోఽధ్యాయము	–	–	1	27	28	29
VI	షష్ఠోఽధ్యాయము	–	–	6	42	48	47
VII	సప్తమోఽధ్యాయము	–	–	–	30	30	30
VIII	అష్టమోఽధ్యాయము	–	–	2	26	28	28
IX	నవమోఽధ్యాయము	–	–	–	35	35	34
X	దశమోఽధ్యాయము	–	–	6	35	41	42
XI	ఏకాదశోఽధ్యాయము	–	8	37	13	58	55
XII	ద్వాదశోఽధ్యాయము	–	–	1	19	20	20
XIII	త్రయోదశోఽధ్యాయము	–	–	–	34	34	34
XIV	చతుర్దశోఽధ్యాయము	–	–	1	26	27	27
XV	పంచదశోధ్యాయము	–	–	–	20	20	20
XVI	షోడశోఽధ్యాయము	–	–	–	24	24	24
XVII	సప్తదశోఽధ్యాయము	–	–	1	27	28	28
XVIII	అష్టాదశోఽధ్యాయము	–	3	2	71	76	78
	మొత్తం	**1**	**60**	**68**	**578**	**707**	**700**
	మొత్తం	1	67	57	620	745	745
	తేడాలు	–	−7	+11	−42	−38	−45
	మొత్తం 700 గీత	1	41	84	574	700	–
	700 గీత తేడాలు	–	+19	−16	+4	+7	–

పట్టిక 13 : గోండల్ గీతా ప్రతి-1 (1937)

వ.సం.	అధ్యాయము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము	శ్రీమద్భగవద్గీతా
I	ప్రథమోఽధ్యాయము	1	24	21	–	46	+1
II	ద్వితీయోఽధ్యాయము	–	3	6	65	74	–
III	తృతీయోఽధ్యాయము	–	–	4	44	48	–
IV	చతుర్థోఽధ్యాయము	–	–	1	41	42	–1
V	పంచమోఽధ్యాయము	–	–	–	30	30	–2
VI	షష్ఠోఽధ్యాయము	–	–	6	42	48	–
VII	సప్తమోఽధ్యాయము	–	–	–	31	31	–1
VIII	అష్టమోఽధ్యాయము	–	–	2	27	29	–1
IX	నవమోఽధ్యాయము	–	–	–	35	35	–
X	దశమోఽధ్యాయము	–	–	7	35	42	–1
XI	ఏకాదశోఽధ్యాయము	–	8	39	14	61	–3
XII	ద్వాదశోఽధ్యాయము	–	–	1	19	20	–
XIII	త్రయోదశోఽధ్యాయము	–	–	1	35	36	–2
XIV	చతుర్దశోఽధ్యాయము	–	–	1	26	27	–
XV	పంచదశోధ్యాయము	–	–	–	20	20	–
XVI	షోడశోఽధ్యాయము	–	–	–	24	24	–
XVII	సప్తదశోఽధ్యాయము	–	–	1	27	28	–
XVIII	అష్టాదశోఽధ్యాయము	–	5	2	72	79	–3
	మొత్తం	**1**	**40**	**92**	**587**	**720**	
	మొత్తం	1	67	57	620	745	
	తేడాలు	–	–27	+35	–33	–25	
	మొత్తం 700 గీత	1	41	84	574	700	
	700 గీత తేడాలు	–	–1	+8	+13	+20	

పట్టిక 14 : వివిధ భోజపత్రిల ఆధారిత గీతాప్రతులు

	ప్రస్తుత సమగ్ర భగవద్గీతా (భ.గీ)						గోండాల్ భోజపత్రి గీతా (గో.గీ-3)						మూలభోజపత్రి గీతా (భో.గీ-స.భ.గీ)					సమగ్ర భగవద్గీతా-స.భ.గీ)						
	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	శ్రీకృష్ణుడు	మొత్తము	అభినవ గుప్త గీత	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	శ్రీకృష్ణుడు	మొత్తము	గో.గీ-II	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	శ్రీకృష్ణుడు	మొత్తము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	శ్రీకృష్ణుడు	మొత్తము	ప్రా.గీ.	
I	1	15	21	–	47	47	1	45	–	–	46	46	1	45	–	–	46	1	45	-	-	46	47	I
II	–	3	6	63	72	74	0	3	6	72	81	81	0	3	6	72	81	-	3	6	71	80	76	II
III	–	–	3	40	43	48	0	–	4	47	51	51	0	–	4	47	51	-	-	3	47	50	51	III
IV	–	–	1	41	42	42	0	–	1	42	43	43	0	–	1	42	43	-	-	1	43	44	44	IV
V	–	–	1	23	29	29	0	–	1	29	30	30	0	–	1	29	30	-	-	1	29	30	29	V
VI	–	–	5	42	47	49	0	–	6	46	52	53	0	–	6	46	52	-	-	5	46	51	55	VI
VII	–	–	–	30	30	30	0	–	–	31	31	31	0	–	–	31	31	-	-	-	31	31	31	VII
VIII	–	–	2	26	28	28	0	–	2	38	40	40	0	–	2	38	40	-	-	2	38	40	37	VIII
IX	–	–	–	34	34	35	0	–	–	37	37	37	0	–	–	37	37	-	-	-	37	37	37	IX
X	–	–	7	35	42	42	0	–	7	35	42	42	0	–	7	35	42	-	-	7	35	42	42	X
XI	–	8	33	14	55	60	0	13	35	15	63	63	0	13	35	14	62	-	12	28	15	55	61	XI
XII	–	–	1	19	20	20	0	–	1	19	20	20	0	–	1	19	20	-	-	1	19	20	20	XII
XIII	–	–	–	34	34	35	0	–	1	36	37	36	0	–	–	35	35	-	-	-	35	35	36	XIII
XIV	–	–	1	26	27	27	0	–	1	26	27	27	0	–	1	26	27	-	-	1	26	27	27	XIV
XV		–	–	29	20	20	0	–	–	24	24	24	0	–	–	24	24	-	-	-	24	24	24	XV
XVI	–	–	–	24	24	24	0	–	–	24	24	24	0	–	–	24	24	-	-	-	24	24	24	XVI
XVII	–	–	1	27	28	28	0	–	1	27	28	28	0	0	1	27	28	-	-	1	27	28	20	XVII
XVIII	–	5	2	71	78	78	0	7	1	72	80	80	0	7		74	82	-	7	1	73	81	71	XVIII
Total	1	41	84	574	700	716	1	68	67	620	756	756	1	68	66	620	755	1	67	57	620	745		Total
MBM	1	67	57	620	745	745	1	67	57	620	745	745	1	67	57	620	745	1	67	57	620	745		MBM
+/-	0	-26	27	-46	-45	-29	0	+1	+10	0	+11	+11	0	+1	+9	0	+10	0	0	0	0	0		+/-
Action	0	-26	27	-46	-45	+29	0	-1	+10	0	-11	10	0	-1	-9		-10	0	0	0	0	0		Action

భ.గీ. - ప్రస్తుత 700 శ్లోకాల భగవద్గీతా
అ.గీ - అభినవ గుప్త గీతా

గో.గీ.-2 - గోండాల్ గీతా - 2 (1939)
గో.గీ.-3 - గోండాల్ గీతా - 3 (1990)

భో.ప./సం.భో.ప. - భోజపత్రి గీతా

స.భ.గీ - సమగ్ర భగవద్గీతా 2018
ప్రా.గీ. - ప్రాచీన భగవద్గీతా - డా॥ వేదవ్యాస

మహాభారత మాన శ్లోకముల గీతా ప్రతితో వివిధ గీతా ప్రతులకు గల వ్యత్యాసము

No.	Role	1. MBM		2. BG		3. GG1		4. GG2		5. GG3		6. AG		7. PG		8. SBP		9. AVG		10. SBG	
		Nos	Diff	Nos	Diff	Nos	Diff	Nos	Diff	Nos	Diff	Nos	Diff	Nos	Diff	Nos	Diff	Nos	Diff	Nos	Diff
1	ధృతరాష్ట్రుడు	1	0	1	0	1	0	1	0	1	0	1	0	1	0	1	0	1	0	**1**	**0**
2	సంజయుడు	67	0	41	-26	40	-27	68	+1	67	0	41	-26	43	-24	68	1	60	-7	**67**	**0**
3	అర్జునుడు	57	0	84	+27	92	+35	66	+9	68	+11	90	+33	90	+33	66	9	68	+11	**57**	**0**
4	శ్రీకృష్ణుడు	620	0	574	-46	587	-33	621	+1	620	0	584	-36	612	-8	620	0	578	-42	**620**	**0**
5	మొత్తం	745	0	700	-45	720	-25	756	+11	756	+11	716	-29	746	+1	755	+10	707	-38	**745**	**0**
		మహాభారత మాన గీతా 745 సామూహిక శ్లోకాలు		Sri Adi Shankara Std. Bh. Gita Shortage Imbalance		Gondal Gita 1 (Kashmiri -Sharda) Shortage Imbalance		Gondal Gita 2 Excess Imblance		Gondal Gita 3 Excess Imbalance		Abhinavagupta Comm. Gita Shortage Imbalance		Prachnia Gita Dr. Veda Vyas Imbalance		Bhojapatri Gita Excess Imbalance		Ananda Vardhini Commnt. Gita Kashmiri Gita Shortage Imbalance		**Samagra Bhagavad Gita Exact-Balance**	
		మహాభారత మాన శ్లోకాల ప్రకారం		మహాభారత మాన శ్లోకాల ప్రకారం కాదు		మహాభారత మాన శ్లోకాల ప్రకారం కాదు		మహాభారత మాన శ్లోకాల ప్రకారం కాదు		మహాభారత మాన శ్లోకాల ప్రకారం కాదు		మహాభారత మాన శ్లోకాల ప్రకారం కాదు		మహాభారత మాన శ్లోకాల ప్రకారం కాదు		మహాభారత మాన శ్లోకాల ప్రకారం కాదు		మహాభారత మాన శ్లోకాల ప్రకారం కాదు		మహాభారత మాన శ్లోకాల ప్రకారం	

మహాభారత మాన 745 శ్లోకాల కోసం వెతుకుతున్న అన్ని గీతాలలో సమగ్ర గీతా ప్రమాణాల ప్రకారం

పట్టిక 16 : వివిధ అధ్యాయములలో గల అదనపు శ్లోకాలు

	భ.గీ.	సం.భో.గీ.	భో.గీ.	అ.గీ.	గోండాల్ గీత-1	గోండాల్ గీత-2	గోండాల్ గీత-3	సమగ్ర భగవద్గీత	
I	–	-1	-1	–	-1	-1	-1	-1	
II	–	9	9	2	2	9	9	8	
III	–	8	8	5	5	8	8	7	
IV	–	1	1	–	–	1	1	2	
V	–	1	1	–	–	1	1	1	
VI	–	5	5	2	2	6	5	4	
VII	–	1	1	–	1	1	1	1	
VIII	–	12	12	–	1	12	12	12	
IX	–	3	3	1	1	3	3	3	
X	–	–	–	–	–	–	–	–	అదనపు శ్లోకాలు లేవు
XI	–	7	7	5	6	8	8	–	
XII	–	–	–	–	–	–	–	–	అదనపు శ్లోకాలు లేవు
XIII	–	1	1	1	2	2	3	1	
XIV	–	–	–	–	–	–	–	–	
XV	–	4	4	–	–	4	4	4	
XVI	–	–	–	–	–	–	–	–	అదనపు శ్లోకాలు లేవు
XVII	–	–	–	–	–	–	–	–	అదనపు శ్లోకాలు లేవు
XVIII	–	4	4	–	1	2	2	3	
	400 BC/800 AD	1609 AD	1609 AD	1000 AD	1180/1538 AD	1609 AD	1609 AD	2018 AD	
అదనపు శ్లోకాలు		55	55	16	21-1=20	57-1=56	57-1=56	46-1=45	

అ.గీ. = అభినవ కాశ్మీరీ గీతా, 1000 A.D.
భ.గీ. = 700 శ్లోకాల భగవద్గీతా, 800 A.D.
భో.గీ. = భోజపత్రి గీతా, 1609 A.D.
గో.గీ.-1 = గోండాల్ గీతా - 1 - 1937
గో.గీ.-2 = గోండాల్ గీతా - 1 - 1939
గో.గీ.-3 = గోండాల్ గీతా - 3 - 1990
సమగ్ర = 745 శ్లోకాల సమగ్ర భగవద్గీతా - 2018
సం.భో.గీ. = సంపూర్ణ భోజపత్రి గీతా - 2018

పట్టిక 17 : శ్రీ సంపూర్ణ భగవద్గీత ప్రకారము భోజపత్రిలో లభించిన అధిక శ్లోకములు

క్రమసం. (ప్రస్తుత పుస్తకము)	శ్లోకములు	సంగ్రహించబడిన ఉపనిషత్తు	సం.భో.భ.	భోజపత్రి	భగవద్గీతా	అభినవ గీ.	గోండాల్-1	గోండాల్-2	గోండాల్-3	సమగ్ర (స.గీ)	రిమార్క్స్
1(1)	త్వం మానుష్యేణోపహతాంతరాత్మా విషాదమోహాభి భవాద్విసంజ్ఞః। కృపాగ్రహీతః సమవేక్ష్యబంధూన్ అభిప్రపన్నాన్ముఖమంతకస్య ॥		II-11	II-11/1	–	II-11	II-11/1	II-11	II-11	II-11	Krishna
		First appeared in AG. Adapted into BP II/11. S.No. 11 is repeated. Please see page 303 (plate 4/40) Situational additional value.									
2(2)	ఆదావంతేచయన్నాస్తి వర్తమానో-పితత్తథా। వితథైః సదృషాః సంతోఽ వితథా ఇవ లక్షితాః ॥	Mandukya Karika II-6	II-19	II-18	–	–	–	II-19	II-19		In M Karika II-6 - Krishna
		This is from Goudapadacharya's Mandukya Karika II-6 clearly an insertion into BP II-18. Not in AG and not in GG1.									
3(3)	యస్యసర్వేసమారంభాః నిరాశీర్బంధనాస్తిహ। త్యాగేయస్య హుతం సర్వం సత్యాగీచ బుద్ధిమాన్ ॥		II-51	II-50	–	II-50	II-49	II-51	II-51	II-51	Krishna
		This is from AG II-51. Original source is MB XII-182-11. Also appears in Narada Purana I-43-7. An addition into BP II-50 with great spiritual value.									M.B. XII-189-11/Narada Purana I-43/75
4(4)	యస్యామతం తస్యమతం మతంయస్య న వేద సః। విజానతామవిజ్ఞాతం విజ్ఞాతమవిజానతామ్ ॥	Kena II-3	II-74	II-73	–	–	–	II-74	II-74	II-74	Krishna
		This is from Kenopanishad II-3. Not in AG. Insertion straight into BP II-73 to explain about Brahma Sthithi of BP II-81.									
5(5)	ప్రతిబోధనే తద్ధత్మా విదిత్వా లభ్యతే-మృతం। బ్రహ్మలబ్ధ్వానైవ కించిలబ్ధవ్యమవశిష్యతే ॥	Kena II-4	II-75	II-74	–	–	–	II-75	II-75	II-75	Krishna
		Addition from Kenopanishad II-4 into BP II-74. Not in AG. Great value addition. Brahmic spirit.									
6(6)	బ్రహ్మజ్ఞానం బ్రహ్మలాభ ఏకమేవ ద్విధోతితం। జ్ఞాత్వా లబ్ధ్వాథవాహ్యేతత్ శాంతిమాప్నోతి శాశ్వతీం ॥		II-76	II-75	–	–	–	II-76	II-76	II-76	Krishna
		This is not in AG. This is an addition into BP II-75 with a status and spirit of Brahma Sutras. This is not from any Upanishad, but is of great value.									
7(7)	యదా సర్వే ప్రముచ్యంతే కామా యస్య హృదిస్థితాః। స భవత్యమృతోమర్త్యో బ్రహ్మచాత్ర సమశ్నుతే ॥	Katha II-6-14	II-78	II-77	–	–	–	II-78	II-78	II-78	Krishna
		This is a valuable addition into BP II-78 from Kathopanishad II-6-14, showing how to attain Brahmisthithi of BP II-81.									
8(8)	యదాసర్వే ప్రభిద్యంతే హృదయస్యేహ గ్రంథయ। సభవత్యమృతోమర్త్యో ఏతావదనుశాసనమ్ ॥	Katha II-6-15	II-79	II-78	–	–	–	II-79	II-79	II-79	Krishna
		This is also from Kathopanishad II-6-15, added into BP II-79 to show how to gain Brahmi sthithi of BP II-81.									
9(9)	భిద్యతే హృదయ గ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః। క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే ॥	Katha II-6-16	II-80	II-79	–	–	–	II-80	II-80	II-80	II Total
		This is third addition from Kathopanishad II-6-16 into BP II-80 to explain about Brahmi sthithi of BP II-81									Krishna
10(10)	భవత్యేష కథం కృష్ణ కథం చైవ వివర్ధతే। కిమాత్మా కః కిమాచారస్తన్మాచక్ష్వ పృచ్ఛతః ॥		III-37	III-37	–	III-38	III-37	III-37	III-37	–	Arjuna
		This is not from Upanishads but from AG. This is an addition from AG to BP. This is also not included in SG.									

క్ర.సం.	శ్లోకములు	సంగ్రహించబడిన ఉపనిషత్తు	సం.భో.భ.	భోజపత్రి	భగవద్గీతా	అభినవ గీ.	గోండాల్-1	గోండాల్-2	గోండాల్-3	సమగ్ర (స.గీ)	రిమార్క్స్
11(11)	ఏష సూక్ష్మః పరః శత్రుః దేహినామింద్రియైః సహ । సుఖతంత్ర ఇవాసీనో మోహయన్ పార్థ తిష్ఠతి ॥		III-38	III-38	–	III-39	III-38	III-38	III-38	III-37	Krishna
		This is an addition through AG explaining about ego, the internal enemy. This is added value not from Upanishad but a creative master source of AG.									
12(12)	కామక్రోధమయో ఘోరః స్తంభదర్prefix సముద్భవః । అహంకారోఽభిమానాత్మాదుస్తరః పాప కర్మభి ॥		III-39	III-39	–	III-40	III-39	III-39	III-39	II-38	Krishna
		This is an addition into BP II-38 a continuation of BP III-38. This is through AG. This brings out the clear picture of Ego.									
13(13)	హర్షమస్య నివర్తైష శోకమస్యదదాతిచ । భయంచాస్య కరోత్యేష మోహయస్తు ముహుర్ముహుః ॥		III-40	III-40	–	III-40	III-40	III-40	III-40	III-39	Krishna
		A valuable addition through AG into BP III-40. This tells about effects of ego.									
14(14)	స ఏష కలుషః క్షుద్రఃశ్చిద్రప్రేక్షీ ధనంజయ । రజః ప్రవృత్తో మోహాత్మా మనుష్యాణాముపద్రవః ॥		III-41	III-41	–	III-41	III-41	III-41	III-41	III-40	Krishna
		Addition into BP III-41 through AG. It tells about ego being the soul of delusion in Ch II, the soul was covered. Now ego is covered.									
15(15)	ఇంద్రియేభ్యః పరం చేతః చేతసః సత్వముత్తమం । సత్వాదధ మహానాత్మా మహతోఽ వ్యయముత్తమం ॥	Katha II-6-7	III-46	III-46	–	–	–	III-46	III-46	III-45	Krishna
		Direct addition into BP III-46 from Kathopanishad II-6-7. Is present in SG III-45, not in AG.									
16(16)	అవ్యక్తాత్తు పరంబ్రహ్మ వ్యాపకంచాప్యలింగకం । యజ్ఞాత్వా ముచ్యతే జీవోహ్యమృతత్వం చ గచ్ఛతి ॥	Katha II-6-8	III-47	III-47	–	–	–	III-47	III-47	III-46	Krishna
		Addition about the connection chain from organs to Bhraman, from Kathopanishad III-6-8 into BP III-47/SG III-46. Not in AG.									
17(17)	ఇంద్రియాణాం పృథగ్భావ ముదయాస్తమయౌ చ యౌ । పృథగుత్పద్యమానానాం జ్ఞాత్వా ధీరో న శోచతి ॥	Katha II-6-6	III-49	III-49	–	–	–	III-49	III-49	III-48	Krishna
		Addition from Kathopanishad II-6-6 into BP III-49/SG III-48. Not in AG.									
18(18)	అహమన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనం । బ్రహ్మవిద్ గ్రసతిగ్రాసాన్సర్వం బ్రహ్మోత్మనైవ హి ॥	Bhriguvalli, Pashupath Br. 2	IV-24	IV-24	–	–	–	IV-24	IV-24	IV-24	Krishna
		Addition from Bhriguvalli into BP IV-24 about Brahman and yagna. Not in AG. In SG-24.									
19(19)	యథారవిః సర్వరసాన్ ప్రభుంక్తే హుతాశనశ్చాపి హి సర్వభక్షః । తథైవ యోగీ విషయాన్ ప్రభుంక్తే న లిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః ॥	Avadhoota 2	IV-42	IV-42	–	–	–	IV-42	IV-42	IV-43	Krishna
	For BP/SBP in ch.IV there is a reduction of 1 No. of shloka because BG IV-29, 30, 31 (3) are combined to form BP/SBP IV-30, 31(2)	A beautiful addition into BP IV-42 from Avadhoota Upanishad-2 (not in AG).									
20(20)	స్మరంత్యోఽ పి ముహుస్త్వేతత్పునశంత్యోఽ పి స్వకర్మణి । సక్తా అపి న సజ్జంతి పంకే రవి కరా ఇవ ॥		V-18	V-18	–	V-18	V-18	V-18	V-18	V-18	Krishna
		A wonderful addition about contact with detachment inserted into BP V-18 through AG.									

క్ర.సం.	శ్లోకములు	సంగ్రహించబడిన ఉపనిషత్తు	సం.భో.భ.	భోజపత్రి	భగవద్గీతా	అభినవ గీ.	గోండాల్-1	గోండాల్-2	గోండాల్-3	సమగ్ర (స.గీ)	రిమార్క్స్
20(i)(21)	ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః।జ నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః ॥ This is not a new additional shloka, AG changed place. GG-3 followed both BG and AG and included both (in SBP)	BG V-19	V-20	V-20	V-19	VI-10	V-20	VI-10/V-20	V-20	V-20 (Not additional) This is original shloka BG V-19. In AG it is taken out from V-19 and placed as VI-10 in GG1. In GG2 it appears in both VI-10 and V-19 which is repetition. In GG3 it is corrected at right place V-20.	Abhinava Gupta changed from V-19 to VI-10
21(22)	స బ్రహ్మా స శివః సేంద్రః సో-క్షరః పరమః స్మృతః। స ఏవ విష్ణుః సప్రాణః సకాలగ్నిః సచంద్రమాః ॥	Kaivalya - 9	VI-29	VI-29	–	–	–	VI-30	VI-29	VI-29	Krishna
		This is a beautiful shloka about Parabrahma from Kaivalya Upanishad-9 added to in BP VI-29. Not in AG.									
22(23)	స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనం। జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి నాన్య పంథా విముక్తయే ॥	Kaivalya - 10	VI-30	VI-30	–	–	–	VI-31	VI-30	VI-30	Krishna
		This is also a valuable addition about Parabrahma from Kaivalya Upanishad-10 inserted into BP VI-30. Not in AG.									
23(24)	ఆత్మానం అరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్। జ్ఞాన నిర్మథనాభ్యాసాత్, పాపం దహతి పూరుషః ॥	Kaivalya - 12	VI-32	VI-32	–	–	–	VI-33	VI-32	VI-32	Krishna
		Added from Kavaiyopanishad-12, into BP VI-32. Not in AG. This is about knowledge churning for attaining the ultimate.									
24(25)	యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవాను పశ్యతి। సర్వభూతేషు చాత్మానం తతోనవిజుగుప్సతే ॥	E.VA - 6	VI-34	VI-34	–	–	–	VI-35	VI-34	VI-34	
		This is added from Easha Vasyopanishad-6 into BP VI-34. A valuable addition about seeing all in self and self in all. In SG VI-34.									
25(26)	లిప్యమానః సతాంమార్గం ప్రమూఢో బ్రాహ్మణః పథిః ॥ అనేకచిత్తో_ విశ్రాంతోమోహస్యైవ వశం గతః।		VI-41/2	VI-41/2	–	VI-38/2	VI-38/1	VI-42/2	VI-41/2	–	Arjuna
			VI-42/1	VI-42/1	–	VI-39/1	VI-38/2	VI-43/1	VI-42/1		Arjuna
		Not from any Upanishad. It is Arjuna's question inserted through AG VI-38/39. Auspicious addition through BP Source. Not in SG.									
26(27)	యథానద్యః స్యందమానాః సముద్రే గచ్ఛంత్యస్తం నామరూపే విహాయ। తథావిద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుష ముపైతి దివ్యం ॥	Mundaka - 3.2	VIII-9	VIII-9	–	–	–	VIII-9	VIII-9	VIII-19	Krishna
		This addition from Mundaka Upanishad into BP VIII-9, is a great illustrious shloka about rivers and ocean in the form of vidwans and supreme ONE. It is not in AG.									
27(28)	యచ్చ వాచా నాభ్యుదితమభ్యుద్యతే చ యేన వాక్। తదేవ బ్రహ్మ తద్విద్ధి నేదం యదిదముపాసతే ॥ In actual Patris there is one number less from VIII-11 onwards because ancient writer missed writing 11 number after "Diviyam" of VIII-11 !!	Kena I-4	VIII-13	VIII-12	–	–	–	VIII-13	VIII-13	VIII-13	Krishna
		This is from Kena Upanishad 1-4 added into BP VIII-12. It is about Brahma and speech as governor and governed. Not in AG. Great added value.									

క్ర.సం.	శ్లోకములు	సంగ్రహించబడిన ఉపనిషత్తు	సం.భో.భ.	భోజపత్రి	భగవద్గీతా	అభినవ గీ.	గోండాల్-1	గోండాల్-2	గోండాల్-3	సమగ్ర (స.గీ)	రిమార్క్స్
28(29)	మనుతే యన్న మనసా యేనాహుశ్చ మనో మతం । తదేవ బ్రహ్మ తద్విద్ధి నేదం యదిదముపాసతే ॥	Kena I-3	VIII-14	VIII-13	–	–	–	VIII-14	VIII-14	VIII-14	
		This is about Brahman and mind as governor and governed, added from Kena U 1-3 into BP VIII-13 adding value. Not in AG.									
29(30)	యచ్చక్షుషా నపశ్యతి యేన చక్షూంషి పశ్యంతి । తదేవ బ్రహ్మ త్వంవిద్ధి నేదం యదిదముపాసతే ॥	Kena I-6	VIII-15	VIII-14	–	–	–	VIII-15	VIII-15	VIII-15	Krishna
		This is about Brahman and eye as governor and governed, added from Kena U 1-4, into BP VIII-14 adding value.									
30(31)	శ్రుణోతి యన్నశ్రోత్రేణ యేనశ్రోత్రమిదం శ్రుతం । తదేవ బ్రహ్మ త్వంవిద్ధి నేదం యదిదముపాసతే ॥	Kena I-7	VIII-16	VIII-15	–	–	–	VIII-16	VIII-16	VIII-16	Krishna
		This is about Brahman and ear as governor and governed inserted from Kena U 1-7, into BP VIII-15 adding value. Not in AG.									
31(32)	ప్రణీతి యన్న ప్రాణేన ప్రాణః ప్రణీయతే యతః । తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥	Kena I-8	VIII-17	VIII-16	–	–	–	VIII-17	VIII-17	VIII-17	Krishna
		This is about Brahman and breath as governor and governed added from Kena U. 1-8 into BP VIII-16 adding value. Not in AG.									
32(33)	ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ ఏతదేవామృతం పరమ్ । ఏతదేవావ్యయం జ్ఞాత్వా యో యదిచ్ఛేత్తదాప్నుయాత్ ॥	Katha I-2-16	VIII-18	VIII-17	–	–	–	VIII-18	VIII-18	VIII-18	Krishna
		This is about advantage of knowledge of immortal Brahman, supreme Brahman, added from Katha U. I-2-16, into BP VIII-17. Great added value. Not in AG. In SG.									
33(34)	ఏతదాలంబనం శ్రేష్ఠమేతదాలంబనం పరమ్ । ఏతదాలంబనం జ్ఞాత్వా ప్రాప్నోతి పరమాం పదమ్ ॥	Katha I-2-17	VIII-19	VIII-18	–	–	–	VIII-19	VIII-19	VIII-19	Krishna
		This is about Brahman being superior and supreme support, knowing which ultimate state being gained, added from Katha U. into BP VIII-18.									
34(35)	తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణోవాంగ్మనశ్చ సః । తత్సత్యమమృతం చైవ తద్విద్ధి భరతర్షభ ॥		VIII-22	VIII-21	–	–	–	VIII-22	VIII-22	VIII-22	Krishna
		This is direct addition at BP source BP VIII-21 about Brahman being verily speech, mind, truth, immortal. Not from Upanishad/AG independent creation.									
35(36)	ప్రణవో ధనుః శరోహ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే । అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్ ॥	Mundaka III-2-4	VIII-23	VIII-22	–	–	–	VIII-23	VIII-23	VIII-23	Krishna
		This great shloka is value addition from Mundaka U. III-2-4, into BP VIII-22 describing AUM(.) as bow, self as arrow and Brahman as target. Not in AG. In SG VIII-23.									
36(37)	ధనుర్గృహీత్వైవమిదం మహాస్త్రం శరం హ్యుపాసానిశితం విధాయ । ఆయమ్యతద్భావ గతేన ధీరో లక్ష్యం తదేవాక్షరమిత్యవైహి ॥	Mundaka III-2-3	VIII-24	VIII-23	–	–	–	VIII-24	VIII-24	VIII-24	Krishna
		This is continuation of above shloka imploring the endeavour to take the bow and arrow sharpened by practice and hitting the target of Brahman with feeling. Great added value. Not in AG. In SG VIII-24.									

క్రమసం.	శ్లోకములు	సంగ్రహించబడిన ఉపనిషత్తు	సం.భో.భ.	భోజపత్రి	భగవద్గీతా	అభినవ గీ.	గోండాల్-1	గోండాల్-2	గోండాల్-3	సమగ్ర (స.గీ)	రిమార్క్స్
37(38)	యంప్రాప్య నపునర్జన్మ లభతే యోగినో-ర్జున యత్రసర్వం ప్రతిష్ఠితమ్ ॥		VIII-33/2 VIII-34/2	VIII-33/2 VIII-34/2	–	VIII-22/1	VIII-22/1	VIII-33/2	VIII-33/2	VIII-33/2 VIII-34/1	Krishna
38(39)	ఏవం హి సర్వభూతేషు చరామ్యనభిలక్షితః । భూతప్రకృతిమాస్థాయ సహచైవ వినైవచ ॥		IX-7	IX-7	–	IX-7		IX-7	IX-7	IX-7	Krishna
		Great fresh addition from AG IX-7 into BP IX-7 into BP IX-7. Not from Upanishads but with full of upanishadic spirit. This is about the ultimate being inside and out in unnoticed way, like space.									
39(40)	అచింత్యమవ్యక్త మనంతరూపం శివం ప్రశాంతమమృతం బ్రహ్మయోనిం । తమాదిమధ్యాంత విహీనమేకం విభుం చిదానందమరూపమద్భుతం ॥	Kaivalya - 8	IX-30	IX-30	–			IX-30	IX-30	IX-30	Krishna
		This is surprising incertion from Kaivalya U-8 direct into BP IX-30, about Shiva as ultimate. This is saguna Brahman, adding value. Not in AG.									
40(41)	ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం త్రిలోచనం నీలకంఠం ప్రశాంతం । హృత్పుండరీకే విరజం విశుద్ధం సంచింతయేద్ బ్రహ్మరూపం విశోకమ్ ॥	Kaivalya - 9	IX-31	IX-31	–	–	–	IX-31	IX-31	IX-31	Krishna
		This is further surprising insertion about UMA plus Shiva as Brahman shining in all hearts. Though excellent addition it may be out of place. Not in AG.									
(ii)(42)	శృత్వా శ్రీకృష్ణ వచనం రాజన్ పార్థో-బ్రవీత్తదా ।		XI-1/1	XI-1/1	–	–	–	XI-1/1	XI-1/1	XI-1/1	Arjuna
		This is the clear insertion into BP-11½ to change Arjuna's 4 shlokas to Sanjay to attain the MBM standard. There is no other purpose than the MBM levels. It also shows that BP shlokas are insertions.									
(iii)(43)	శృత్వా పార్థ వచః ప్రాహ భగవాన్భక్తవత్సలః Not additional shloka, but additional line in shloka XI-1	–	–	–	–	–	XI-5	XI-5	XI-1/3	—	
		This spurious line appears in GG-1/XI-5/GG2/XI-5 and GG3/XI1/3. This has entered GG through other sources. Not in BP/SG.									
41(44)	నానారూపైః పురుషైర్యోద్ధమానా విశంతి తేవక్త్ర మనంతరూపమ్ । యౌధిష్ఠిరాధార్తరాష్ట్రశ్చ యోధాః శస్త్రైః కృత్తా వివిధైఃసర్వ ఏవ ॥ The source to be known		XI-28	XI-28	–	XI-28	XI-28	XI-5/2	XI-5	–	Arjuna
		This is an insertion from AG XI-28 to BP XI-28. About terrible nature of Lord's universal form. Actual this shloka became extra because it upsets Arjuna's shloka numbers in MBM. Not in SG.									
42(45)	త్వత్తేజసా విహితా నూనమేవ । తథాహీమే త్వచ్ఛరీర ప్రవిష్టాః ॥		XI-29	XI-29	–	(XI-29/1)	XI-29	XI-30	XI-30	–	Arjuna
		This is also insertion from AG to BP XI-29. It upsets Arjuna's shloka nos in MBM. Not in SG.									
43(46)	నారాయణోఽహం పురుషః శివోఽహం బ్రహ్మోఽహమస్మి సకలోఽహమస్మి । పూర్ణోఽహమీశశ్చ పురాతనోఽహం హిరణ్మయో జ్ఞాన రూపోఽహమస్మి ॥		XI-34	XI-34	–	–	–	XI-35	XI-35	XI-31	Krishna
		This is not in AG. It is a direct addition at BP source level BP XI-34. But it is a valuable addition. The terrible form before saying "I am death!" in next shloka, tells in this shloka that it is Generator (G), Operator (O), Dissolver (D), GOD. Valuable addition, is in SG XI-31.									

క్ర.సం.	శ్లోకములు	సంగ్రహించబడిన ఉపనిషత్తు	సం.భో.భ.	భోజపత్రి	భగవద్గీతా	అభినవ గీ.	గోండాల్-1	గోండాల్-2	గోండాల్-3	సమగ్ర (స.గీ)	రిమార్క్స్
44(47)	అనాదిమానప్రతిమప్రభావః సర్వేశ్వరః సర్వమహావిభూతే ॥		XI-42/2	XI-42/2	–	XI-40/2	XI-41/2	XI-43/2	XI-43/2	–	Half shloka/ Arjuna
	It is an insertion from AG XI-40/2 into BP XI-42/2. This is Arjuna's extra shloka. Not in SG.										
(iv)(48)	న హి త్వదన్యః కశ్చిదస్తీహ దేవ లోకత్రయే దృశ్యతే॒ చింత్యకర్మా।		XI-44/1	XI-44/1	–	XI-42/1	XI-43/1	XI-45/1	XI-45/1		Half shloka/ Arjuna
	It is also an insertion from AG XI-42/1 into BP XI-44/1. This is Arjuna's extra shloka not in SG.										
45(49)	దివ్యాని కర్మాణి తదాద్భుతాని పూర్వాణి పూర్వా ఋషయః స్మరంతి। నాన్యోస్తి కర్తా జగస్త్వమేకో ధాతా విధాతా చ విభుర్భవశ్చ ॥		XI-49/1	XI-49	–	XI-47	XI-48	XI-50	XI-50	–	Arjuna
	This a beautiful shloka about vishwaroop, but an insertion extra Arjuna shloka from AG XI-47 into BP XI-49. Not in SG.										
46(50)	తవాద్భుతం కిం న భవేదనహ్యం కిం నాశక్యం పరతః కీర్తయిష్యే। కర్తాపి సర్వస్యతః స్వయంవై విభోతతః సర్వమిదం తమేవ ॥		XI-50	XI-50	–	XI-48	XI-49	XI-51	XI-51	–	Arjuna
	This is also a beautiful insertion about vishwaroop from AG XI-48 into BP XI-50, but it is an Arjuna's extra shloka. Not in SG.										
47(51)	అత్యద్భుతం కర్మ న దుష్కరంతే కర్మోపమానం న హి విద్యతే తే। న తే గుణానాం పరిమాణమస్తి న తేజసో నాపి బలస్య నర్ద్ధే ॥		XI-51	XI-51	–	XI-49	XI-50	XI-51	XI-52	–	Arjuna
	This is a beautiful insertion about vishwaroop from AG XI-49 into BP XI-51, but it is an Arjuna's extra shloka. Not in SG.										
(–)(52)	ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ। ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ ॥		–	–	–	XIII-1	XIII-1	–	XIII-1	—	
	This is the well known 701st shloka from BG, some time appearing as BG XIII-1, some time not appearing. This is an Arjuna's shloka in AG XIII-1, GG1 XIII-1, GG3 XIII-1. Not present in BP and SG.										
48(53)	ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ। ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ॥		XIII-1	XIII-1	–	–	XIII-2	XIII-1	XIII-2	XIII-1	
	This is a suitable addition at BP source, XIII-1. It is reflection of BG XIII-1, but told by Krishna. It is not in AG, but present in SG.										
(iv)(54)	ప్రశాసితారం సర్వేశమణీయాంసమనోరపి। రుక్మాభం స్వప్నధిగమ్యం జానీయాత్పురుషం పరమ్ ॥		–	–	–	–	–	XIII-23	XIII-24	–	Manusam-hita 12-122
	This is a wonderful shloka from Manusmriti – about the supreme ruler, not present in BG/BP/AG, but got inserted into GG2 XIII-23, GG3 XIII-24. This is an extra shloka of vedandic value. Not in SG.										
49(55)	సంప్రాప్తైనమృషయో జ్ఞానతృప్తాః కృతాత్మనో వీతరాగా ప్రశాంతా। తే సర్వగ్ం సర్వతః ప్రాప్యధీరా యుక్తాత్మనః సర్వమేవా విశంతి ॥	Mundaka II-2-5	XV-5	XV-5	–	–	–	XV-5	XV-5	XV-5	
	This is a famous shloka from Mundaka u II-2-5 added into BP XV-5, as additional value explaining how great yogis enter into ultimate state. Present in SG XV-5.										
50(56)	వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థా సంన్యాస యోగేన చ శుద్ధసత్త్వాః। తే బ్రహ్మ లోకేషు పరాంత కాలే పరామృతాః పరిముచ్యంతి దుఃఖాత్ ॥	Mundaka II-2-6	XV-7	XV-7	–	–	–	XV-7	XV-7	XV-7	
	This is also a great shloka from Mundaka U II2-6 added into BP source XV-7, as additional value in SG, explaining how great sanyasa yogis enter into supreme state at the final end point present SG XV-7. (This verse is used to, even now, greet great saints while receiving them).										

క్ర.సం.	శ్లోకములు	సంగ్రహించబడిన ఉపనిషత్తు	సం.భో.భ.	భోజపత్రి	భగవద్గీతా	అభినవ గీ.	గోండాల్-1	గోండాల్-2	గోండాల్-3	సమగ్ర (స.గీ)	రిమార్క్స్
51(57)	న పుణ్య పాపే మమనాస్తి నాశో న జన్మ దేహేంద్రియబుద్ధిరస్తి। న భూమిరాపో మమ వహ్ని రస్తి నచానిలో మేఽస్తి న చాంబరం చ ॥	Kaivalya - 23	XV-18	XV-18	–	–	–	XV-18	XV-18	XV-18	
	This is another great shloka from Kaivalya-23 added into BP source XV-18, as additional value in SG, explaining how the ultimate ONE is beyond sin/merit, elements and nature and is transcendental present in SG XV-18.										
52(58)	ఏవం విదిత్వా పరమాత్మ స్వరూపం గుహాశయం నిష్కలమద్వితీయం। సమస్తసాక్షిం సదసద్వివీహీనం ప్రయాతి శుద్ధం పరమాత్మరూపం ॥	Kaivalya - 24	XV-19	XV-19	–	–	–	XV-19	XV-19	XV-19	
	This is a great shloka from Kaivalya U-24, added into BP source XV-19, as additional value explaining about a yogi after knowing the pure ultimate supreme form, becomes that very form, present in SG XV-19.										
53(59)	స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మోదయాదపి ॥ స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥		XVIII-47/2 XVIII-48/1	XVIII-47/2 XVIII-48/1	– –	– –	XVIII-47/2 XVIII-48	XVIII-47/2 XVIII-48	XVIII-47/2 XVIII-48		One shloka
	This is an insertion at BP XVIII-47/2 from BP source about superiority of own work. This is an extra line and not present SG										
**54(60)	సాంప్రతంతు మహాబాహో రాజ్యాది సుఖలబ్ధాయ। పరాజయాయ శత్రూణాం దుర్గాయాః స్మరణం కురు ॥		XVIII-64	XVIII-64	–	–	–	–	–	XVIII-63 In BP not in	Discovery!!!! G2, G3
	This is a very great value addition about Mahadevi, whom, Krishna advises Arjuna to remember and,pray to win the war and regain kingdom. This is similar to and connected to Arjuna Kruta Durga Stotram just before confrontation of two armies. Krishna has done this now to bolster the courage of Arjuna. This is not in BG/AG/GG1/GG2/GG3. This shloka and next one were hidden in actual Bhojapatri's and now discovered by the grace of Lord Krishna and Mahadevi herself. Present in BP and SG XVIII-63.										
**55(61)	స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా। దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే ॥		XVIII-65	XVIII-65	–	–	–	–	–	XVIII-64	
	This is also a very great value addition about Mahadevi where Krishna tells Arjuna that when one approaches and prays to Mahadevi with pure innerself all difficulties are erased and full release from pain occurs. This is most valuable addition. Present in SG XVIII-64.										
**56(62)	రాజన్భగవతో వాక్యంతన్నిగమాగమ గర్భితమ్। నిషమ్య స్వస్థ మనసా ప్రహవోఽవోచదథాఽర్జున		XVIII-76	XVIII-76	–					XVIII-75	Sanjaya
	This is an additional shloka by Sanjaya is added into B XVIII-75 because this required as "Nashto moha …" is changed from Arjuna to Sanjaya to fit the MBM standard. It is a required value addition. It is present in SG XVIII-75.										
(–)(63)	రాజన్సంస్మృత్య వాక్యంతన్నిగమాగమ గర్భితమ్। నిషమ్య స్వస్థ మనసా ప్రహవోఽవోచదథాఽర్జున ॥							XVIII-74	XVIII-75	–	Sanjaya
	This is the same shloka as above but appears as XVIII-74 in GG2 and GG3 but not in BG, AG, GG1 and BP. This an extra insertion shloka unrelated to BP.										

** Though the total number of shlokas are 56 there is a reduction of 1 No. because of additional combining of 3 shlokas (29, 30, 31) of BG into 2 shlokas of BP/SBP (30, 31)

In addition to these 63 additional shlokas further extra 8 shlokas, from different parts of world, are found - which are given in next page (375).

In these 8 shlokas "Prakrutim purusham … Bharata" is repeated. Thus total net additional shlokas are 63 - 8 -1 = 71 - 1 = 70. Therefore in addition to 745 shlokas of Samagra Gita there are 25 news extra shlokas are existing which is to be known.

మరికొన్ని అదనపు శ్లోకములు - వివిధ మూల రచనల నుండి

1(64) జిహ్వోపస్థ నిమిత్తం హి ప్రవృత్తిః సర్వదేహినామ్ ।
తస్మాదమిత్రవత్ పశ్యేత్ జిహ్వోపస్థా విచక్షణః ॥
II.59 (జావాపత్రప్రతి)

జిహ్వోపస్థల నిమిత్తంబె
సర్వదేహుల ప్రవృత్తి ఈ హన
కావున శత్రువుల వలె చూడవలయు
జిహ్వోపస్థల నండ్రు విదిలు

This is similar to III-5 of Uttar Gita, for which there is a vyakhya said to be by Shri Gaurapadacharya.

2(65) సర్వే వేదాః యత్ పదమామనన్తి
తపాంసి సర్వాణి చ యద్వదన్తి ।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్ తే పదం సంగ్రహేణ బ్రవీమి ॥
VIII.11 (పాతదేవనాగరి ప్రతి)

సర్వ వేదములేపదముగూర్చి దలచుచుండు
సర్వతపస్సులేపదము గూర్చి చెప్పుచుండు
దేని యిచ్ఛించి బ్రహ్మచర్యము నాచరింత్రు
ఆ పదముగూర్చి సంగ్రహముగ చెబుతునిపుడు

3(66) సర్వగః సర్వవిచ్ఛివ్యః సర్వకృత్ సర్వదర్వనః ।
సర్వతః సర్వదర్శీ చ సర్వాత్మా సర్వతో ముఖః ॥
IX.5 (పాతదేవనాగరి ప్రతి-2)

సర్వగామియై తెలిసికొనుచు
సర్వముచేయుచు సర్వము దర్శించుకొనుచు
సర్వస్థమై సర్వము కనిపెట్టుకొనుచు
సర్వాత్మా సర్వతో ముఖము

4(67) సహస్ర సూర్యాతపసం నిభాని
తథా జగద్భాసకృత్ క్షణాని ।
XI.27 (కాశ్మీరీ వ్రాతప్రతి)

సహస్ర సూర్యుల యొక్కవేడితోడ
ప్రతిక్షణము జగముల వెలిగించుచుండు

5(68) ఓషధీనాం యవశ్చాస్మి ధాతూనామస్మి కాఞ్చనమ్ ।
(సౌరభేయో గవామస్మి స్రైహానామ సరపిన్యామ్ ।)
సర్వేషాం (సర్వాసాం) తృణజాతీనాం దర్భో-హం పాణ్డునన్దన ! ॥
X.36 (నేపాల్ వ్రాతప్రతి)

ఓషధుల యందు యవలునేను
ధాతువుల యందు కాంచనంబు
(ఆవులయందు సురభిజాతి
అంటు కొనుటందు నేమినేనా)
అన్ని తృణజాతులందు
దర్భనునేను పాండునందన !

This shloka appears, after X-58, as additional shloka along with extra middle line in "Bhagavad Gita – A New Translation" by George Feuerstain (please see S.No.54 in "References and Further Readings" on page 602)

XV.1(—) ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।
ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ! ॥
XIII.1 (గోండాల్ ప్రతి)

This has already appeared 48(53)

ప్రకృతి మరియు పురుషందు గూడ
క్షేత్రము యతి క్షేత్రజ్ఞుండు గూడ
వానిగుర్చి భారత! చెప్పెదను యిపుడు
జ్ఞానమ్ము మరి జ్ఞేయమ్ము గూర్చి గూడ

7(69)	తాదద్ధ్యమతి వై జన్తుః యావత్ తత్త్వం చ వినతి । జ్ఞాతే తత్త్వే తు వై తస్య జ్ఞాతవ్యం నాశిష్యతే ॥	జనులు భ్రమియించుచుండ్రు తత్వము తెలియునంతవరకు తత్వము పూర్తిగా తెలిసినంత తెలియుటకు ఏమి మిగులబోదు
8(70)	భగవద్భక్తి యుక్తస్య తత్ప్రసాదాత్మబోధతః । సుఖం బంధవిముక్తిః స్యాదితి గీతార్థ సంగ్రహః ॥	భగద్భక్తియుక్తు డైనయంత తత్ప్రసాదమునాత్మ బోధయైనవాంత శుభముగ బంధవిముక్తి యగును ఇదియె గీతార్థసంగ్రహమ్ము

This is from the last shloka after XVIII-78 in Sridhar Swami's commentary on Gita.

* (From Srimad Bhagavad Gita - Anandavardhini Commentary by S.K. Belvalkar, Bilvakunja Publications, Poona, 1941)

** (The second line of 5(68) is from Bhagavad Gita - critical edition of B.O.R.I. by S.K. Belvalkar, 2nd edition, 1968).

(All these shlokas are extra spurious verses but it is interesting to note them)

Thus there are total 70 extra shlokas known in world including 45 new additional shlokas, thus making the total to 771 (700+45+26)

–

This is from Githartha Samgraha by Sri Yamunacharya, the Guru of Sri Ramanujacharya. This is not additional shloka of Gita. This is added here as a matter of interest and information to show how two masters have differently expressed the essence of Gita.

The Source of Additional Shlokas for Bhojapatri Gita

From page 210 it is clear that the origin of Bhojapatris for writing is from the area of Himalayas including Kashmir. We have also seen that the additional 21 shlokas are from Kashmiri Gita. We have also seen that there are many Kashmiri thinkers and authors who wrote on Bhagavad Gita (page 162). Actually Abhinavagupta, Anand Vardhana and others from Kashmir did not hesitate to go beyond 700 shlokas. Therefore the source of additional 55 shlokas is also most likely to be Kashmir, specially because they are written on Bhojapatris. The reputed antholgist and expert of manuscripts Dr. Dominick Wujastyk examining the date of Bhojapatris called it a 'Kashmiri Text of Gita'. Please refere page 299. Please also refer to remarks on pages 203 and 333. The author of Bhojapatris or his source must have extended 21 shlokas to 55 in or before 1609 AD, mainly drawing from Upanishads and Gita spirit. Please see the boxes on pages 162, 210 and 290.

పట్టిక 9 : సమగ్ర భగవద్గీతా - 745 శ్లోకాలు

అధ్యాయములు - వ్యక్తిత్వాలు - శ్లోకాల యొక్క సంఖ్యలు

వ.సం.	అధ్యాయము	ధృతరాష్ట్రుడు	సంజయుడు	అర్జునుడు	కృష్ణుడు	మొత్తము
I	ప్రథమోఽధ్యాయము	1	45	–	–	46
II	ద్వితీయోఽధ్యాయము	–	3	6	71	80
III	తృతీయోఽధ్యాయము	–	–	3	47	50
IV	చతుర్థోఽధ్యాయము	–	–	1	43	44
V	పంచమోఽధ్యాయము	–	–	1	29	30
VI	షష్ఠోఽధ్యాయము	–	–	5	46	51
VII	సప్తమోఽధ్యాయము	–	–	–	31	31
VIII	అష్టమోఽధ్యాయము	–	–	2	38	40
IX	నవమోఽధ్యాయము	–	–	–	37	37
X	ధశమోఽధ్యాయము	–	–	7	35	42
XI	ఏకాదశోఽధ్యాయము	–	12	28	15	55
XII	ద్వాదశోఽధ్యాయము	–	–	1	19	20
XIII	త్రయోదశోఽధ్యాయము	–	–	–	35	35
XIV	చతుర్ధశోఽధ్యాయము	–	–	1	26	27
XV	పంచదశోఽధ్యాయము	–	–	–	24	24
XVI	షోడశోఽధ్యాయము	–	–	–	24	24
XVII	సప్తదశోఽధ్యాయము	–	–	1	27	28
XVIII	అష్టాదశోఽధ్యాయము	–	7	1	73	81
	మొత్తముఃఽ	**1**	**67**	**57**	**620**	**745**

IX. శ్రీ భోజపత్రి ఆధారిత శ్రీ సమగ్ర శ్రీమదాంధ్ర భగవద్గీత

ఓం (శ్రీ మహాభారత మాన 745 భగవద్గీత) ఓం

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః
శ్రీ సద్గురు పరమాత్మనే నమః - సర్వమహర్షిభ్యో నమః

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ ప్రథమోఽధ్యాయః
అర్జున విషాదయోగః

ధృతరాష్ట్ర ఉవాచ :

1(1) ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః ।
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ ! ॥

సంజయ ఉవాచ :

2(2) దృష్ట్వాతు పాణ్డవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా ।
ఆచార్యముపసంగమ్య రాజా వచనమబ్రవీత్ ॥

3(3) పశ్యైతాం పాణ్డుపుత్రాణా మాచార్య మహతీం చమూమ్ ।
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా ॥

4(4) అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి ।
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః ॥

5(5) ధృష్టకేతు శ్చేకితానః కాశీ రాజశ్చ వీర్యవాన్ ।
పురుజిత్కున్తిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః ॥

6(6) యుధామన్యుశ్చ విక్రాన్త ఉత్తమౌజాశ్చ వీర్యవాన్ ।
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః ॥

7(7) అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ ।
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమితే ॥

8(8) భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః ।
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తి స్తథైవ చ ॥

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః
శ్రీ సద్గురు పరమాత్మనే నమః - సర్వమహర్షిభ్యో నమః

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ ప్రథమో ఽధ్యాయః
అర్జున విషాద యోగము

ధృతరాష్ట్రుండిట్లనియె :

1(1) ధర్మక్షేత్రము కురుక్షేత్రమ్ము నందు
పోరు కోరి యెదురున్న వారు
నావారు మరియు పాండవులు చేరి
ఏమి చేసిరి సంజయా ! చెప్పవోయి

సంజయుండిట్లనియె :

2(2) పగవారు పన్నిన వ్యూహంబు చూచె
పాండవుల బలరిపుడు ధుర్యోధనుండు
అన్ని వ్యూహముల వేత్త నాచార్యు చేరి
రాజిట్లనియె రణరంగంబునందు

3(3) పరికించితె మీరు పాండవుల తీరు
ద్రుపద పుత్రుడు వాడు పథకంబు వేసె
మీదు శిష్యుడతడు మీరి బుద్ధిశాలి
మహా సైన్యాధిపతి మంచి శక్తి శాలి

4(4) భీమార్జున సమానులైన వీరు
అందరును నతి వీరులైన వారు
యుయుధాన విరాటులను గూడు
ద్రుపదుండు మహారథిని చూడు

5(5) చేకితాన ధృష్టకేతు లదిగొ
కుంతిభోజ పురుజిత్తు లిదిగొ
వీర వరుడు కాశీ ప్రభుడు నదిగొ
నర వరుడు శైబ్యుండు నిదిగొ

6(6) ఉత్తమౌజ ధీరుడతడు నాడ
యుధామన్యు శూరుడితడు నీడ
అభిమన్య ద్రౌపదేయులును గూడ
వీరందరు మహారథులు చూడ

7(7) వారి వీరులు చేరి యట్టులుండ
మరి మన వీరులు మనకునండ
నేరు వారు మన సైన్యంబు నిండ
గురు సత్తమ వినుచుండ ప్రచండ

8(8) తమరు భీష్ముడు కర్ణుండు గూడ
అశ్వత్థామ వికర్ణుండు జూడ
కృపుడు రణవిజయుండు నీడ
భూరిశ్రవుండు నజేయుండు నాడ

9(9) అన్యే చ బహవశ్శూరా మదర్థే త్యక్తజీవితాః ।
నానాశస్త్ర ప్రహరణా స్సర్వే యుద్ధవిశారధాః ॥

9(9) ఇంక నెందరొ వీరులైన వారు
నా కోసము త్యక్త జీవులైన వారు
అత్యనేక శస్త్ర కోవిదుల వారు
రణ ప్రవీణులందరు వీరు వారు

10(10) అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్ ।
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్ ॥

10(10) అపరిమితము నరి భయంకరంబు
మన బలము భీష్మాభిరక్షితంబు
పరిమితమ్ము శూరాలవాలంబు
వారి బలము భీమాభిరక్షితంబు

11(11) అయనేషుచ సర్వేషు యథాభాగమవస్థితాః ।
భీష్మ మేవాభిరక్షన్తు భవన్తస్సర్వ ఏవ హి ॥

11(11) వైరిగణమ్ముల చాలద్రుంచుచున్
వ్యూహ ప్రకారముగనె బోరాడుచున్
కావుచుండుడీ కను రెప్పల వలెన్
సేనాని భీష్మునిన్ రణభీష్మునిన్

12(12) తస్య సంజనయన్ హర్సం కురువృద్ధః పితామహః ।
సింహనాదం వినద్యోచ్చై శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్ ॥

12(12) వారలిద్దర జూచి కురు వృద్ధుడపుడు
శంఖంబు నూదె సింహంబు రీతి
తన పౌత్రుండు మరి దాను హర్షించ
తన వారలందరు తన్ను పొగడంగ

13(13) తతశ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః ।
సహసైవాభ్యహన్యన్త స శబ్దస్తుములోఽభవత్ ॥

13(13) శంఖారావము విని కౌరవుల్
చేసిరి యనేక యుద్ధారావముల్
మ్రోగించిరి తప్పెటభేరులన్
యూదిరి కొమ్ముల బూర లంతటన్

14(14) తతశ్శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ ।
మాధవః పాణ్డవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥

14(14) మాధవుండు మరియు పాండవుండు
శ్వేతాశ్వములు పూనిన రథమునందు
చేరి సారథి రథిక వరుడు నరుడు
దివ్య శంఖ నాదముల్ జేసిరంత

15(15) పాఞ్చజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః ! ।
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః ॥

15(15) హృశీకేశుడు పాంచజన్యంబు
ధనంజయుడు దా దేవదత్తంబు
వృకోదరుడు యా మహాశంఖంబు
పౌండ్రమును చేరి పూరించిరపుడు

16(16) అనన్త విజయం రాజా కున్తీపుత్రో యుధిష్ఠిరః ! ।
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ ॥

16(16) అనంత విజయంబు దానూదె
ధర్మజుండు రాజు పెద్దవారు
సుఘోష మణిపుష్పకముల
నకుల సహదేవులు చిన్నవారు

17(17) కాశ్యశ్చ పరమేష్వాసశ్శిఖణ్డీ చ మహారథః ।
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః ॥

17(17) ధనుర్ధరుడు కాశీరాజు దండి
శిఖండి మహారథియు మొండి
ధృష్టద్యుమ్న విరాటులు వెండి
సాత్యకి యపరాజితుడు నిండి

18(18) ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే ।
సౌభద్రశ్చ మహాబాహుశ్శంఖాన్ దధ్ముః పృథక్ పృథక్ ॥

18(18) ధృపద ద్రౌపదేయులు యూది చాల
నృప నరోత్తములు చేసి గోల
మహాబాహు సౌభద్రి వేసి యూల
వారు ఘోషించిరి మరల మరల

19(19) స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్ ।
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్ ॥

19(19) ఆ శంఖ ధ్వని వినియోంతయున్
పృథివీనభంబులు నిండుచున్
మరి మ్రోతయై మారు మ్రోతయై
మ్రోసె కౌరవుల్ దద్దరిల్లగన్

20(20) అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః ।
ప్రవృత్తే శస్త్రసమ్పాతే ధనురుద్యమ్య పాణ్డవః ॥

20(20) అట్లు యుద్ధ సన్నద్ధులైన యట్టి
అంత వాహినుల దా పార చూచి
నతడు పార్థుడు కపిధ్వజుడు
యెత్తి గాండీవము చేతబూని

21(21) హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే ।
సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత ॥

21(21) హృశీకేశుని వైపు దాను చూచి
యిట్టులనియెనపుడు సవ్యసాచి
రెండు సైన్యముల నడుమ నాపి
రథోత్తమము నట యుంచు నిలిపి

22(22) యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్ ।
కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణసముద్యమే ॥

22(22) ఎవరితోడ నేను పోరాడ వలయు
ఎవరు నాతోడ పోరాడగలరు
ఎవరు పోరున సరియైనవారు
యా వారినందర నే చూడదలతు

23(23) యోత్స్యమానానవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః ।
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః ॥

23(23) దుర్మార్గుడైన ధుర్యోధనుండు
సరివాడని తలచి యున్నట్టి
పోరుయందతని చేరి యున్నట్టి
వారలందరనే చూడ దలతు

24(24) ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ।
సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ ॥

24(24) గుడాకేశుడిట్లు చెప్పగ
హృశీకేశుడు తానంతట
రెండు సేనల మధ్యన
రథరాజము నాపెను

25(25) భీష్మ ద్రోణప్రముఖతస్సర్వేషాం చ మహీక్షితాం ।
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి ॥

25(25) భీష్మ ద్రోణ ప్రముఖుల
సర్వ వీర యోధానుల
ఎదుర నిలిపి చెప్పెను
ఈ కురు వీరుల చూడము

26(26) తత్రాపశ్యత్స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్* ।
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్ సఖీంస్తథా ॥
(27) శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి ।
*(*ప్రస్తుత భగవద్గీత శ్లోక పాదములు కొత్త వ్యవస్థ)*

26(26) ప్రతిబింబముల వలె జూచెన్
పార్థుండు పిత్రుల పితామహుల
ఆచార్యుల మామల భ్రాతృులన్
పుత్రుల పౌత్రుల సఖులనంతటన్
(27) శ్వశురులన్ సరి సహృదయులన్
అందరి తనవారి దరివారలన్

27(27) తాన్సమీక్ష్య స కౌన్తేయస్సర్వాన్ బన్ధూనవస్థితాన్ ।
(28) కృపయా పరయాఽఽవిష్టో విషీదన్నిదమబ్రవీత్ ॥

27(27) ఉభయ సేనల నిండు వారలన్
తాను సమీక్షించె దగు బంధులన్
(28) ఆ బంధులన్ జూచి యర్జునుండు యంత
యరయ దయ దుఃఖముల్ నిండి చెప్పె

28(28) దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్ ।
(29) సీదన్తి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి ॥

28(28) పోరుకై చేరిన వీరి స్వజనులైన వారి
స్వసంబంధులన్ నిందు నే చూడ కృష్ణ
(29) అవయవంబులు నావి శిథిలమాయె
ముఖము పూర్తిగ నాది యెండిపోయె

29(29) వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే ।
(30) గాణ్డీవం స్రంసతే హస్తాత్త్వక్చైవ పరిదహ్యతే ॥

29(29) శరీరము పట్టుదప్పి వణుక జొచ్చె
దేహమంతయును గగుర్పాటు గలిగె
(30) చర్మమంతయు మండి పోవు చుండె
గాండీవమది జారిపోవు చుండె

30(30) న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః ।
(31) నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ ॥

30(30) శరము నెక్కుపెట్టు ప్రశ్నయే లేదు
మనసు తిరుగుచుండె నిలువలేను
(31) అశుభ సూచకముల్ దోచె
అనుమానంబు లుప్పతిల్లె

31(31) న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే ।
(32) న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ ॥

31(31) రణమునందు స్వజన ఘాతకంబు
అరయ లాభ హీనంబు నిజము
(32) కాంక్ష లేదు కృష్ణ రణ విజయమందు
కాంక్ష లేదు కృష్ణ రాజ్య సుఖమునందు

32(32) కిం నో రాజ్యేన గోవిన్ద కిం భోగైర్జీవితేన వా ।
(33) యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ ॥

32(32) ఎందుకీ రాజ్యము గోవింద నేను జూడ
ఎందుకీ భోగంబు మరి జీవితంబు
(33) కాంక్షితంబు రాజ్యంబు ఎవరి కొరకు
కాంక్షితంబు సుఖ భోగములెవరి కొరకు

33(33) త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ ।
(34) ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః ॥

33(33) యుద్ధ విజయంబులవి ఎవరి కొరకు
వారలందరు రణమున పోరువారు
(34) వారలాచార్యులు పితామహులు
మామలు తండ్రులు తనయులంత

34(34) మాతులాశ్శ్వశురాః పౌత్రాస్స్యాలాస్సమ్బన్ధిన స్తథా ।
(35) ఏతాన్న హన్తుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన ॥

34(34) బావలు శ్వశరులు పౌత్రులైనవారు
సర్వ స్వజనులు యాశ వదలు వారు
(35) ఈ బాంధవులు నన్ను హతమార్చినన్
మధుసూదన ! వారింజంప నిచ్చగించ

35(35) అపి త్రైలోక్యరాజ్యస్య హేతోఃకిం ను మహీకృతే ।
(36) నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిస్యా జ్జనార్దన ॥

35(35) త్రిభువనాధిపత్యంబు దొరికినన్
ఇది భూపతిత్వంబెంత చూచినన్
(36) ఈ భూపతులన్ జంపగ వలదు
వారిన్ జంపగ మనకేమి ప్రీతి ?

36(36) పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః *।
(37) తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాన్ధవాన్ ॥
స్వజనం హి కథం హత్వా సుఖినస్స్యామ మాధవ ।
*(*ప్రస్తుత భగవద్గీత శ్లోక పాదములు కొత్త వ్యవస్థ)*

36(36) ఆతతాయిలైనన్ వారిని జంపిన
అతి పాపమే గద తుది జనార్దన
(37) మనవారినందర మనమెట్లు జంపుట
మనవారి జంపిన మనకెట్లు సుఖము
మనవారి తోడన మాన్యమే సహజము
మాన్యుల తోడన మనకేమి రణము ?

37(38) యద్యప్యేతే న పశ్యన్తి లోభోపహతచేతసః ।
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్ ॥

37(38) తెలియలేరు యా విమూఢులున్
మిత్రద్రోహము జేయు పాపమున్
కులక్షయము చేయు దోషమున్
లోభోపహత చేతసులు కౌరవుల్

38(39) కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్ ।
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన ॥

38(39) మనమెందుకట్లు తెలియవలదు ?
మనమీ పాపము నుండి మరలవలెను
జనార్దన తెలిసి చేయుట భావ్యమ్ముగాదు
సంగ్రామము సరిగాదు కులక్షయము గాక

39(40) కులక్షయే ప్రణశ్యన్తి కులధర్మాస్సనాతనాः ।
ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత ॥

39(40) కులక్షయము వలన
కులపు ధర్మంబు గూలు
నెపుడు ధర్మంబు గూలు
నధర్మము చాలమీరు

40(41) అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియः ।
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరः ॥

40(41) అధర్మము చెడుపు జేయును
చెడుపు జేయును మనిషికి
మనిషిచెడిన వెనువెంటే
వంశనాశము యది తప్పదు

41(42) సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ ।
పతన్తి పితరో హ్యేషాంలుప్తపిణ్డోదక క్రియాः ॥

41(42) వంశనాశము నరకము
నరకము చెడిన మనిషికి
మనిషి తండ్రికి తాతకు
వంశమంతకు నరకము

42(43) దోషై రేతైः కులఘ్నానాం వర్ణసంకరకారకైः ।
ఉత్సాద్యన్తే జాతిధర్మాः కులధర్మాశ్చ శాశ్వతాः ॥

42(43) చెడిన మనుష్యుని మాటాడు విధము
ధర్మమునకు గొడ్డలిపెట్టులే నిజము
చెడిన మనుష్యుని యాతతాయితనము
ధర్మమునకు రంపపు కోతయే నిజము

43(44) ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన ।
నరకే నియతంవాసో[1] భవతీత్యనుశుశ్రుమ ॥

43(44) ధర్మమది చూడ ముఖ్యము
ధర్మమది చేయ భాగ్యము
ధర్మమది చాల దివ్యము
ధర్మమది లేక నరకము

44(45) అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్ ।
యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజనముద్యతాः ॥

44(45) రాజ్యకాంక్ష వలన మనము
రాజుల హతమార్చబూని
పాపముల నవిచేయ దలచి
స్వజనుల చంపెద మెంత సిగ్గు సిగ్గు

45(46) యది మామప్రతీకార మశస్త్రం శస్త్రపాణయः ।
ధార్తరాష్ట్రా రణేహన్యుస్తన్మే క్షేమతరం భవేత్ ॥

45(46) నేను యస్త్రములు చేయవీడ
బూని శస్త్రములు వారు చేత
నన్ను చంపిన నదియె మేలు
స్వజనుల చంపిన నదియె చాలు

46(47) ఏవముక్త్వార్జునస్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్** ।
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః ॥
(**26,36 శ్లోకములు మూడ్మూడు పదములు కలవి కనుక మొదటి అధ్యాయంలో 46 శ్లోకములు కలవు. ప్రస్తుత శ్రీమద్భగవద్గీతాలో 47 శ్లోకములు కలవు.)

46(47) ఈ రీతిగా చెప్పి యర్జునుండు
యా రణరంగమందు రథము నందు
అస్త్ర శస్త్రముల నరయ ద్రోసి
మరి కూలె శోక సంవిగ్న మానసుండు

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే అర్జునవిషాదయోగోనామ ప్రథమోఽధ్యాయः

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగ శాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు మమత్వము వలన మనుజునకు కలుగు మానసిక సంతాపమును, దాని వలన యగు వ్యధ, దుఃఖము మరియు విషాదమును, మోహము నందు మునిగియున్న మనుజుని ప్రవర్తనమును, ఒత్తిడియందు నరుడు స్వకర్మ నుండి విరమించ బూనటమును గూర్చి గల అర్జున విషాదయోగమను మొదటి అధ్యాయము సంపన్నము.

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ ద్వితీయో ఽధ్యాయః
సాంఖ్య యోగః

సంజయ ఉవాచ :

1(1) తం తథా కృపయాఽఽవిష్టమ శ్రుపూర్ణాకులేక్షణమ్ ।
విషీదన్తమిదం వాక్యమువాచ మధుసూదనః ॥

శ్రీ భగవానువాచ :

2(2) కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్ ।
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున ॥

3(3) క్లైబ్యం మాస్మగమః పార్థనైతత్త్వయ్యుపపద్యతే ।
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ వరన్తప ॥

అర్జున ఉవాచ :

4(4) కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన ! ।
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన ॥

5(5) గురూనహత్వా హి మహానుభావాన్
శ్రేయో భోక్తుం భైక్ష్యమహీహ లోకే ।
హత్వార్థకామాంస్తు గురూనిహైవ
భుఞ్జీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్ ॥

6(6) నచైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః ।
యానేవ హత్వా న జిజీవిషామ
స్తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ॥

7(7) కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః ।
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ ॥

8(8) న హి ప్రపశ్యామి మమాపనుద్యా
ద్యచ్ఛోక ముచ్ఛోషణ మిన్ద్రియాణామ్ ।
అవాప్య భూమావసపత్న మృద్ధం
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు రెండవ అధ్యాయము
సాంఖ్య యోగము

వ. సజ్జనుండు సంజయుండిట్లనియె :-

1(1) అశ్రుపూర్ణములైన నయనంబుల వాని
కనికరము నిండిన హృదయంబు వాని
దుఃఖంబునుప్పొంగి ముంచివేసిన వాని
నరుని జూచి యిట్లనియె నరిసూదనుండు

వ. దుర్బలమానసునకు ధీరుండు శ్రీకృష్ణుండిట్లనియె :-

2(2) ఎందుల నుండి వచ్చె నీ మోహంబు
నీకు నీ యతి విషమ సమయమందు
అనుచితంబు అత్యపకీర్తికరము
అతి దుఃఖరూపంబర్జునా ! వినుము

3(3) క్లైబ్యంబు మానుము నీవు నిపుడు
నుపపద్యంబు గాదు నీకు నెపుడు
వీడు క్షుద్రము హృదయ దుర్బలత
జాగృతుడవు నీవు నగుము లెమ్ము

వ. యన విని దనవారి మరల కని నరుండిట్లనియె :-

4(4) గురువులు మాకుంజాల బెద్దలు
కరుణా సముద్రులు బాంధవులు
కురువృద్ధ ! యాచార్య ద్రోణులు
వారల జంపుట యెట్లు జెప్పుమా !

5(5) ఈ మహానుభావులన్ జంపుట కంటె
నే బిక్షాటన జేసియు బ్రదికిన నేమి
రుధిర ప్రదిగ్ధమైన ధనమది యేమి
అతి వర్జ్యంబు ద్యాజ్యంబు దలంచినన్

6(6) సంగ్రామమున అజితుల్ విజితుల్
ఎవ్వరో ఏది మనకున్ సరి శ్రేయమో
దెలియన్నేరము బ్రదుకన్నేరము
మరి కురు వీరుల్లేక ఇక యుద్ధమేల

7(7) కార్పణ్య దోషముచే కాటు పడితి
ధర్మ సందేహము నందు మునిగి యుంటి
శ్రేయమెద్ది నిశ్చయించి దోవ చూపు
శిశ్యుడను గురువరా శరణు శరణు

8(8) మహేంద్రాధిపత్యంబు మరి దొరికినన్
మహి నిశ్శేష శత్రు రాజ్యంబు దొరికినన్
తగ్గబోదు నా దుఃఖమూల యింద్రియ శోషణ
తగ్గింపు మార్గమేది దుఃఖంబు శాంతించగన్

సంజయ ఉవాచ :

9(9) ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరన్తపః ।
న యోత్స్య ఇతి గోవిన్ద ముక్త్వా తూష్ణీం బభూవ హ ॥

10(10) తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత ! ।
సేనయోరుభయోర్మధ్యే విషీదన్తమిదం వచః ॥

శ్రీ భగవానువాచ :

11(-) ***త్వం మానుష్యేణోపహతాంతరాత్మా****
విషాదమోహాభి భవాద్విసంజ్ఞః ।
కృపాగ్రహీతః సమవేక్ష్యబంధూన్
అభిప్రపన్నాన్ముఖమంతకస్య ॥

(*ఇటాలిక్స్‌లో వున్నవి బోజపత్రములో కలవి మరియు ప్రస్తుత భగవద్గీతలో లేని శ్లోకములు.)

12(11) అశోచ్యానన్వశోచస్త్వంప్రజ్ఞావాదాంశ్చ భాషసే ।
గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితాః ॥

13(12) న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జపాధిపాః ।
న చైవ న భవిష్యామస్సర్వే వయమతః పరమ్ ॥

14(13) దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా ।
తథా దేహాన్తరప్రాప్తిర్ధీర స్తత్ర న ముహ్యతి ॥

15(14) మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః ।
ఆగమాపాయినోఽనిత్యాస్తాం స్తితిక్షస్వ భారత ! ॥

16(15) యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ ।
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే ॥

17(16) నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।
ఉభయోరపి దృష్టోఽన్తస్త్వనయో స్తత్త్వదర్శిభిః ॥

18(17) అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ ।
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి ॥

వ. సంజయుండిట్లనియె :-

9(9) హృశీకేశుతో యిట్టులనుచు
గుడాకేశుడు పరంతపుడు
గోవింద నేనిక పోరలేను
అని మౌనంబు దాల్చెనంత

10(10) ఉభయ సేనల మధ్యనన్
విషాద వదనుని చూచుచున్
ప్రహాస వదనుడు కృష్ణుడున్
నయము నిట్లనెన్ భారత !

వ. అశోకుడంత శోక మానసున కిట్లనియె :-

11(-) ***మానుషత్వము వలన అహృతాంతరాత్మవైనావు నీవు***
విషాదమోహముల వలన నీ గుర్తు మరచినావోయి నీవు
అంతక ముఖమున బాగుగ నిలిచి యుండినట్టి వారి
నీ బంధువుల సమవేక్షించి కృపాళువైనావు నీవు

12(11) అశోక్యమందు శోకంబు జేతు
పైన ప్రజ్ఞా వాదనంబు జేతు
గతాగత జనుల గూర్చి ఎపుడు
శోకింపరు పండితులైన వారు

13(12) ఇతఃపూర్వము లేనని వారెవరు కారు
అతఃపరమందు యుండని వారు కారు
వారు వీరు మనమెప్పుడు యుండు వారు
ఇదియే సత్యము జనాధిప ! తెలిసి కొమ్ము

14(13) దేహికి దేహంబున నెట్లు కల్గు
బాల్య యౌవ్వన ప్రౌఢ వృద్ధాప్య తనము
అట్లె దేహాంతర ప్రాప్తియును కల్గు
మరి వీరలుండరని ధీర శోకమేల ?

15(14) శీతోష్ణ సుఖదుఃఖముల రీతిన్
అనిత్యముల్ భావ్యముల్ భారత !
వచ్చుచు పోవుచు నవి యుండును
శబ్ద స్పర్శాది విషయ సంయోగముల్

16(15) ఇహ లోక విషయములు భాధించవెవ్వాని
సుఖదుఃఖములందు నెవ్వాడు సమవర్తి
అతడు ముక్తికి యర్హుండు పురుషవర్య !
పురుషులందు యుత్తమ పురుషుడగుచు

17(16) సత్యమైన దానికి లేమీలేదు
సత్యము గానిచో యునికి లేదు
సత్యాసత్యముల యంతరార్థంబు
తత్త్వదర్శులకు సరి గోచరంబు

18(17) ఇది యంత వ్యాపించి యుండునేది
యవినాశమది యని తెలిసి కొనము
యట్టిదానికి నాశము చేయగల్గు
వాడెవ్వడు లేడెవ్వడర్హుండు గాడు

19(18) అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణః ।
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత ! ॥

19(18) అంతము పొందు దేహంబు నిశ్చయంబు
అనంతముగ నుండు దేహధారి నిశ్చయంబు
నిశ్చయంబుల గూర్చి దుఃఖంబు తగదు తగదు
దుఃఖంబును వీడి యుద్ధము చేయ దగును

20(19) య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥

20(19) అది హంత యని యను కొనును యెవడు
అది హతము యని యను కొనును యెవడు
ఇద్దరు వారును తెలియువారు కారు
అది చంపదు మరి చంప బడదు

21(20) న జాయతే మ్రియతే వా కదాచి
న్నాయం భూత్వా భవితా వా న భూయః ।
అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే ॥

21(20) అది యెపుడును జన్మించదు మరణించ బోదు
మొదలు యుండక మరల యుండునట్టిదిని కాదు
అజము నిత్యము శాశ్వతము పురాణమ్ము
శరీరము చంపబడిన నది చంపబడదు

22(21) వేదావినాశినం నిత్యం య ఏనమజమవ్యయమ్ ।
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హన్తి కమ్ ॥

22(21) జనన మరణములు లేవటంచు
కన నిత్యము నిజమవ్యయంబంచు
దాని యర్థము సరిగ దెలియు వాడు
దేని జంపు మరి దా చంపునెట్లు

23(22) వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి ।
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥

23(22) జీర్ణ వస్త్రముల విడిచి నరుడు
పరములు క్రొత్తవి గ్రహించు రీతి
జీర్ణ శరీరములను వదలి వేసి
వేరు దేహములు పొందు దేహి

24(23) నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః ।
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః ॥

24(23) దానిని శస్త్రములు ఛిందించలేవు
దాని నగ్నిశిఖలు మండి కాల్చలేవు
దాని జలము చేరియు తడుప లేదు
వీచి వాయువు గూడ యెండించ లేదు

25(24) అచ్ఛేద్యోయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ ।
నిత్యస్సర్వగతస్థాణురచలోఽయం సనాతనః ॥

25(24) ఛేదించబడదు గాల్చబడదు
తడుపబడదు ఎండించబడదు
సర్వగతమై స్థాణువై చేరి యుండు
అచలంబు యది అతి సనాతనంబు

26(25) అవ్యక్తోఽయమచిన్త్యోఽయమవికార్యోఽయముచ్యతే ।
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి ॥

26(25) వ్యక్తముగాదది చింతించ నలవి కాదు
వికారములు నది నెంతయు నొందబోదు
విశదీకరముగ వినుము తెలియు నీవు
దుఃఖంబు తగదు నర్హంబు గాదు గాదు

27(26) అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ ।
తథాపి త్వం మహాబాహో నైవం శోచితు మర్హసి ॥

27(26) ఒక వేళ నీవు దానినని యట్లు గాక
నిత్య జాతంబు నిత్యమృతంబనుచు
నీ మనసులో నింతయు దలిచితేని
నిత్యస్సర్వగతస్థాణురచలోఽయం సనాతనః

28(27) జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ ।
తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితు మర్హసి ॥

28(27) జన్మించువాడు మరణించు ధ్రువము
మృతించిన వానికి జన్మంబు ధ్రువము
అపుడు నీయపరిహార్యంబు గనుము
దుఃఖంబు జేయ నర్హంబుగాదు వినుము

29(28) అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ! ।
అవ్యక్త నిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ॥

29(28) అవ్యక్తములు భూతములు ఆదియందు
అవి వ్యక్తములు మధ్యన దేహరూపమందు
అవ్యక్తములు దేహము నిధనమైన పిదప
అవసరములు లేదు పరిదేవన అట్టివాని యందు

30(29) ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన
మాశ్చర్యవద్వదతి తథైవచాన్యః ।
ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి
శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ॥

30(29) ఆశ్చర్యవదని కొందొకండు జూచుచుండు
ఆశ్చర్యవదని నింకొకడు చెప్పుచుండు
ఆశ్చర్యవదని వేరొకడు వినుచుండు
నిశ్చయంబుగ దానినెవడు దెలియకుండు

31(30) దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత ! ।
తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి ॥

31(30) అది దేహి నిత్యమై అవధ్యమై
సర్వ దేహముల వెల్గుచుండు
సర్వభూతముల గురించి నీవు
ఇపుడు దుఃఖింప నర్హంబు గాదు

32(31) స్వదర్మమపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి ।
ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే ॥

32(31) స్వధర్మమును పరికించి జూడ
యుద్ధ త్యాగంబు యుక్తంబు గాదు
సుధర్మమైన సంగరంబు కంటె
శ్రేయమ్ము వేరెద్ది క్షాత్రునకు పార్థ !

33(32) యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ ।
సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధమీదృశమ్ ॥

33(32) ఉపపన్నమైనది యధృచ్ఛముగ
అపావృతంబైన స్వర్గద్వారంబు
సుఖవంతులైన క్షాత్రునకు గాక
పాపము పొందెదవు పరికింపు పార్థ !

34(33) అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి ।
తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి ॥

34(33) ఒకవేళ నీవు ధర్మంబు విడిచి
యుద్ధంబు జేయక ఇట్లుందు వేని
స్వధర్మంబు మరి కీర్తియును వీడ
పాపము పొందెదవు పరికింపు పార్థ !

35(34) అకీర్తిం చాపి భూతాని కథయిష్యన్తి తేఽవ్యయామ్ ।
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే ॥

35(34) చాల కాలమునుండు యపకీర్తి నీది
చెప్పుకొందురు ముందరి ప్రజలు నీ రీతి
మంచి మనుజునికి అపకీర్తి తగదు
మరణంబుతో సమము నపకీర్తి పార్థ !

36(35) భయాద్రణాదుపరతం మంస్యన్తే త్వాం మహారథాః ।
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ॥

36(35) నిన్ను ఘనుడనియెడు నీమహారథులు
రణమునుండి భయపడి పారితివటంచు
తక్కువగా నిను చేసి తలచుచుందురు
ఈ తక్కువ తనమది తగదోయి పార్థ !

37(36) అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాహితాః ।
నిన్దన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ ॥

37(36) నీకు భయముందెడి నీ వైరిగణము
దుర్భాషణంబుల దూషించ గలరు
నీ సామర్థ్యమును నిందించ గలరు
దాని కన్న దుఃఖంబు అది యేది పార్థ !

38(37) హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ ।
తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః ॥

38(37) మరణించి నీవు స్వర్గంబు పొందెదు
జీవించిన నీవు రాజ్యంబు చెందెదు
కృత నిశ్చయుడవు యుద్ధమునకు కమ్ము
పార్థ ! యుత్తిష్ఠుడవుచు రణమునకు రమ్ము

39(38) సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ ।
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి ॥

39(38) సుఖ దుఃఖముల లాభనష్టముల
జయాపజయముల సమముగా చూడు
యుద్ధమునకు నీవు సిద్ధుడవుకమ్ము
రణము జేసిన తగును దోషంబు లేదు

40(39) ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శ్రుణు ।
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబన్ధం ప్రహాస్యసి ॥

40(39) ఇంత దనుక తెలిపితిని సాంఖ్యంబు నీకు
ఇంకనిపుడు తెలిపెద బుద్ధి యోగంబు
ఏ బుద్ధి వలననే వీడు కర్మ బంధంబు
పార్థ వినుము వివరించి తెల్పెదను నీకు

41(40) నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే ।
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ ॥

41(40) అభిక్రమ నాశంబులేదు యీ యోగమందు
ప్రత్యవాయంబులును లేవు యీ యోగమందు
బుద్ధి యోగ ధర్మమది ఎంత కొంచమైన
మహా భయములనుండి నది కాపాడగలుగు

42(41) వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునన్దన ।
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ॥

42(41) నిశ్చయాత్మకంబు యెకటె బుద్ధి
కురునందన యీ యోగంబు నందు
నిశ్చయము లేనట్టి వారి బుద్ధి
వివిధములు పలు తీర్లు యెందు

43(42) యామిమాం పుష్పితాం వాచం ప్రవదన్త్యవిపశ్చితః ।
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతివాదినః ॥

43(42) పనికి మాలిన మాటలు పలుకు వారు
ఫలమిచ్చు వేద భాగము చెప్పువారు
అవిపశ్చితులు యన్నింట వాదించువారు
అర్జున ! వారి విధములు వినుము నీవు

44(43) కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్ ।
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి ॥

44(43) కామాత్ములు స్వర్గంబును కోరుచుండు వారు
జన్మము, కర్మము దాని ఫలము కల్గించుచుండు
క్రియా విశేషములు బహుళము చేయువారు
భోగైశ్వర్యంబులకు యత్నించువారు వారు

45(44) భోగైశ్వర్య ప్రసక్తానాం తయాఽపహృతచేతసామ్ ।
వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే ॥

45(44) భోగైశ్వర్యముల యందు ఆశ కలుగు వారు
దాని చేత అపహృతంబైన మనము వారు
నిశ్చయాత్మకంబైన బుద్ధిని సమాధి యందు
కేంద్రీకరించలేరు అవిపశ్చితులు వారు

46(45) త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।
నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥

46(45) వేదంబుల్ గొంత త్రైగుణ్య విషయముల గూర్చి చెప్పెన్
త్రిగుణంబులన్ వదలి ద్వందములన్ వీడ వలయున్
నిత్యసత్వస్థుడవు నీవై నరయ వెలయ వలయున్
యోగ క్షేమముల యందు యాసక్తి వదలుచు నర్జునా

47(46) యావానర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే ।
తావాన్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ॥

47(46) లోతు బావిలోని నీటి యర్థమెంత
నదిన దేట నీరు నిండి పారుచుండ
వేదంబులలోన గల్గు యర్థ మంత
విదుడు బ్రహ్మజ్ఞాని చెంత యుండ

48(47) కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।
మా కర్మఫలహేతుర్భూర్మాతే సఙ్గోఽస్త్వకర్మణి ॥

48(47) కర్మకే అధికారంబు గలదు నీకు
కర్మ ఫలము లందెప్పుడును లేదు
కర్మ ఫలహేతువై నీవుండ వలదు
ధీర వలదాసక్తి నీకు ఆ కర్మయందు

49(48) యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనంజయ ।
సిద్ధ్యసిద్ధ్యోఃసమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥

49(48) కర్మము జేయుము యోగస్థుడవై
మమకారము వదలుము వేరై
సమముగ జూడుము సిద్ధ్యసిద్ధుల
సమత్వము యోగము ధనంజయా !

50(-) యస్యసర్వేసమారంభాఃనిరాశీర్బంధనాస్త్విహ ।
త్యాగేయస్య హుతం సర్వం సత్యాగీచ బుద్ధిమాన్ ॥

50(-) ఎవరి సమారంభములు యన్ని
ఆశాబంధములు లేకవుండు
త్యాగమున ఎవనివన్ని అర్పించబడియె
నతడె త్యాగి బుద్ధిమానుండు గూడ

51(49) దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ ।
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాఃఫలహేతవఃll

51(49) అట్టి బుద్ధియోగంబు కంటె
కర్మల ఫలాపేక్ష చాల తక్కువ
బుద్ధియోగంబు నీవు శరణమొందు
కృపణులు ఫలమును కోరువారు

52(50) బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే ।
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగఃకర్మసు కౌశలమ్ ॥

52(50) బుద్ధియుక్తుడు ఇహమందె విడుచు
సుకృతంబు దుష్కృతంబు రెంటి గూడ
కావున సిద్ధ పడుము యోగంబు తోవ
వినుము యోగంబు కర్మలన్ కౌశలంబు

53(51) కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణఃll
జన్మబన్ధవినిర్ముక్తాఃపదం గచ్ఛన్త్యనామయమ్ ॥

53(51) బుద్ధి యోగులు వారు మనీషులైన వారు
కర్మఫలములను దగ విడుచువారు
జన్మబంధములు విడువబడినవారు
దుఃఖరహితంబగు పదము పొందువారు

54(52) యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి ।
తదా గన్తాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ ॥

54(52) దాట గలదు యెప్పుడు నీదు బుద్ధి
కలుషితంబైన యట్టి మోహనదిని
వినిన దాని యందు విన దగిన దాని యందు
నపుడు నిర్వేదంబు నీవు బొందగలవు

55(53) శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా ।
సమాధా వచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి ॥

55(53) ఇపుడు పలువిధముల కలతయైన నీదు ప్రజ్ఞ
ఎపుడు నిశ్చలంబుగ చక్కగా నిలచియుండు
ఎపుడు స్థితముగ సత్సమాధి యందు చేరియుండు
అపుడు నీవు సరి యోగము మరి పొందగలవు

అర్జున ఉవాచ :

వ. అంతయోగ జిజ్ఞాసుడై యర్జునుండు ప్రజ్ఞావంతునిజూచి యిట్లనియె :-

56(54) స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ ।
స్థితధీఃకిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్ ॥

56(54) స్థితప్రజ్ఞుడెట్లు నతని లక్షణంబెట్లు
కేశవ సమాధిస్థుడతని విధములెట్లు
స్థిర బుద్ధి గల వాడతని పలుకులెట్లు
యేరీతినుండు నతడెట్లు సంచరించు

శ్రీ భగవానువాచ :

వ. అనిన ప్రశ్న విని ప్రతిభాశాలి యిట్లనియె :-

57(55) ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ।
ఆత్మన్యేవాత్మనా తుష్టఃస్థితప్రజ్ఞస్తదోచ్యతే ॥

57(55) మనమందు యుండెడి సర్వ కామంబుల
సంపూర్ణముగ నెపుడు విసర్జించి వేయు
ఆత్మలో ఆత్మచే నెపుడు సంతుష్టి పొందు
నపుడు పరంతప నతని స్థితప్రజ్ఞుడంద్రు

58(56) దుఃఖేష్వనుద్విగ్నమనాఃసుఖేషు విగతస్పృహఃll
వీతరాగభయక్రోధఃస్థితధీర్మునిరుచ్యతే ॥

58(56) దుఃఖము నందు ననుద్విగ్నుడెవడు
సుఖము నందు నుదాసీనుడెవడు
రాగ భయ క్రోధము విడుచునెవడు
అందురతనిని ముని స్థిత ప్రజ్ఞుడనుచు

59(57) యస్సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్ ।
నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

60(58) యదా సంహరతే చాయం కూర్మోఽఙ్గానీవ సర్వశః ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

61(59) విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః ।
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే ॥

62(60) యతతో హ్యపి కౌన్తేయ ! పురుషస్య విపశ్చితః ।
ఇన్ద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభం మనః ॥

63(61) తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః ।
వశే హి యస్యేన్ద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

64(62) ధ్యాయతో విషయాన్ పుంసః సఙ్గస్తేషూపజాయతే ।
సఙ్గాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే ॥

65(63) క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః ।
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి ॥

66(64) రాగద్వేషవియుక్తైస్తు విషయానిన్ద్రియైశ్చరన్ ।
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి ॥

67(65) ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే ।
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి ॥

68(66) నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా ।
న చాభావయతః శాన్తిరశాన్తస్య కుతః సుఖమ్ ॥

59(57) అభిమానము దేనియందును లేని వాని
మంచిచెడులు తనకు కల్గినంతట కూడ
మురిసి పోని వాని మరి క్రుంగకుండు వాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

60(58) కూర్మంబు యెట్లు దన పగ వారి బారి
తన యంగముల వెనకకు లాగి వేయు
నట్లింద్రియంబుల దానణచువాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

61(59) భోగంబులన్ వదలి యున్నప్పుడున్
విషయవాసనల్ వదలినపుడు
విషయంబుల్ వీడిపోవు దేహికి
పరమంబు కన్పించినన్వాసనల్ దరికిరావు

62(60) ప్రమాదకారకంబుల్ ఇంద్రియంబుల్
ప్రయత్నము చేయు మనుజున్ లాగున్
బలాత్కారముగన్ వాని మనమున్
విడువవు వానిన్ వీనిన్ విపశ్చితున్

63(61) బలాధ్యముల నింద్రియముల నణచువాని
తనయదుపునవానినుంచుకొనిన వాని
మరియు నాయందు చిత్తముంచు వాని
ప్రజ్ఞ యది పరంతప ప్రతిష్ఠమైన ప్రజ్ఞ

64(62) మనుజునకు దొలి కల్గున్ మమకారంబు
దా విషయముల గూర్చి చింతించినన్
మమకారము నుండి పుట్టున్ కామంబు
కామంబు వెంటనంటున్ క్రోధంబు

65(63) క్రోధంబు వలన వచ్చున్ సమ్మోహము
సమ్మోహము చెంతన్ స్మృతి భ్రంశము
స్మృతిభ్రంశమైన చేయున్ బుద్ధి నాశము
బుద్ధి నాశమైన కూలున్ మనుజుండు

6664) అదుపున దన మనము కలిగి యున్నవాడు
రాగద్వేషములుడిగిన యింద్రియముల వాడు
వానితోన చరించిన దానంటు కొనని వాడు
నతడు నిర్మలంబు శాంతి పొందునధిప

67(65) నిర్మలంబు శాంతి పొందిన మనీషికి
సర్వ దుఃఖముల యంతంబు గలుగు
ప్రసన్న చేతసులగు వారలకు నంత
బుద్ధి నిలుచును మతి స్థిరమౌను నధిప

68(66) అదుపులేని వానికెపుడు బుద్ధిరాదు
అదుపులేని వానికి భావంబు లేదు
భావంబు లేనిచో మరి శాంతంబు కాదు
శాంతంబు కానిచో మరి సుఖమెట్లు కల్గు

69(67) ఇన్ద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే ।
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివామ్భసి ॥

69(67) అదుపులేని యింద్రియముల వలన
మనము విషయముల వెంట బోవు
ప్రజ్ఞ గూడ యా మనము దోవన బోవు
తెర నీరు గాలి యెడవాని విధము

70(68) తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

70(68) ఎవ్వండు మనము నింద్రియార్థముల నుండి మరల్చు
ఎవ్వండు నింద్రియములన్వాసనల నందుండి నదుపు
ఎవ్వండు నింద్రియములను మనము నరచేతగట్టు
మహాబాహు ! వాని ప్రజ్ఞ ప్రతిష్ఠమైన ప్రజ్ఞ వినుము

71(69) యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ ।
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః ॥

71(69) సర్వభూతములకు జీకటుల్వెవ్వి
వానిజూడ సంయమి జాగృతుండు
యెందు జాగృతములు భూతములు
నది ముని దాను చీకటిగ చూచు

72(70) ఆపూర్వమాణమచల ప్రతిష్ఠమ్
సముద్రమాపః ప్రవిశన్తి యద్వత్ ।
తద్వత్కామా యం ప్రవిశన్తి సర్వే
స శాన్తి మాప్నోతి న కామకామీ ॥

72(70) అనేక జలముల పెన్నిధి యచలప్రతిష్ఠమగు పయోధినందు
అన్నియు నదీనదంబులు దాము గలసి రూపుల్వీడు విధంబు
అన్నియు కామంబులు రూపుల్మాసి యణగుచున్ గలియు
ముని స్థితప్రజ్ఞుని యందు నతండు శాంతుడు కామకామి గాడు

73(-) ***యస్యామతం తస్యమతం మతంయస్య న వేద సః ।***
విజానతామవిజ్ఞాతం విజ్ఞాతమవిజానతామ్ ॥

73(-) ***ఏనికి తెలియదు వానికది తెలియు చుండు***
ఏనికి తెలియును వానికది తెలియ కుండు
దాను విజానతునకవిజ్ఞాతమగుచు నుండు
దానవిజానతునకు విజ్ఞాతమగుచు నుండు

74(-) ***ప్రతిబోధనే తద్బ్రహ్మ విదిత్వా లభ్యతేఽమృతం ।***
బ్రహ్మలబ్ధ్యానైవ కించిలబ్ధవ్యమవశిష్యతే ॥

74(-) ***ప్రతిబోధన వలన వారు తాము***
ఆ బ్రహ్మత్త్వము తెలిసి అమృతత్వమందుచుండ్రు
బ్రహ్మము లభించిన వారికపుడు
ఏ కొంచము లభించుటకు మిగులబోదు

75(-) ***బ్రహ్మజ్ఞానం బ్రహ్మలాభ ఏకమేవ ద్విధోతితం ।***
జ్ఞాత్వా లబ్ధ్వాథవాహ్యేతత్ శాంతిమాప్నోతి శాశ్వతీం ॥

75(-) ***బ్రహ్మజ్ఞానమ్ము బ్రహ్మలాభమ్ము***
ఒకటియే రెండుగ చెప్పబడెను
అది తెలిసిన లభించినను గాని
శాశ్వతమైన శాంతియుండు చుండు

76(71) విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాం శ్చరతి నిస్స్పృహః ।
నిర్మమో నిరహంకారః స శాన్తి మధిగచ్ఛతి ॥

76(71) విడుచు నెవ్వడు సమస్త కామంబులన్
చరించు నెవ్వడు నిస్పృహ నిర్మమత తోన్
నిరహంకారియై యుండు నెపుడెవ్వండు
యామనుజు డెపుడు శాంతి పొందు నధిప

77(-) ***యదా సర్వే ప్రముచ్యంతే కామా యస్య హృదిస్థితాః ।***
స భవత్యమృతోమర్త్యో బ్రహ్మచాత్ర సమశ్నుతే ॥

77(-) ***ఎపుడు పూర్తిగ వదలిపోవు***
హృదయ స్థితమైన కామమ్ములన్ని
అపుడు మర్త్యుడు అమృతత్వమ్ము పొందు
అతడు ఇచ్చోటనె బ్రహ్మమ్ము యగును

78(-) ***యదాసర్వే ప్రభిద్యంతే హృదయస్యేహ గ్రంథయ ।***
సభవత్యమృతోమర్త్యో ఏతావదనుశాసనమ్ ॥

78(-) ***ఎపుడు హృదయమందు యున్న***
ముడులు అన్నియు విచ్చిపోవు
అపుడు మర్త్యుడు అమృతత్వము పొందు
అతడు ఇచ్చోటనె బ్రహ్మమ్ము యగును

79(-) *భిద్యతే హృదయ గ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః ।*
క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే ॥

79(-) *హృదయ గ్రంథులు ఛేదించబడును*
సర్వసంశయములు భేదించబడును
కర్మలతనివి క్షీణమ్ము యగును
పరావరముల దృష్టియైన యంత

80(72) ఏషా బ్రాహ్మీస్థితిః పార్థనైనాం ప్రాప్య విముహ్యతి ।
స్థిత్వాఽస్యా మన్తకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి ॥

80(72) ఇది యంతయు బ్రాహ్మీస్థితి పార్థ
దీనిని పొందినంత విమోహిగాలేడు
యంత కాలంబున గూడ దీనిన్నిలచిన
ముని పొందును బ్రహ్మ నిర్వాణమున్

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
స్ఖ్యాయోగోనామ ద్వితీయోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగ శాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు నరుడు తన బంధువులు మృత్యుముఖమున యున్నయపుడు విశాదము నంది - మోహము నొంది - తన అంతరాత్మ కోల్పోబడి, తన గుర్తును మరచిపోయి, కృపయందు మునిగిపోవు విధము, ఆత్మజ్ఞానమను జీవనజ్యోతి విధమును, ఫలములందాసక్తిని విడచి సత్ కర్మముల చేయవలయు విధమును, విషాద సమయమున మనుజుడు దేహము, మనస్సు, బుద్ధుల స్థిరత్వము నందుకొను రీతియును, స్థిరత్వమున నరునకు కల్గు జిజ్ఞాసయును, స్థితప్రజ్ఞుని లక్షణములు, స్థితి, గతి మరియు రీతియును, మహాసాగరము వంటిమును స్థితప్రజ్ఞుని శాంత స్వభావ స్థితి, బ్రహ్మజ్ఞానమే బ్రహ్మస్థితి అను యధార్థము, హృదయము కామరహితము కావటము మరియు హృదయగ్రంధులు విడిపోవటము పరమస్థితి అను సత్యము, గూర్చి గల సాంఖ్యయోగమను రెండవయాధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ తృతీయో ఽధ్యాయః

కర్మ యోగః

అర్జున ఉవాచ :

1(1) జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన ।
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ ॥

2(2) వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే ।
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్ ॥

శ్రీ భగవానువాచ :

3(3) లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥

4(4) న కర్మణా మనారమ్భా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే ।
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి ॥

5(5) న హి కశ్చిత్క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ ।
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః ॥

6(6) కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్ ।
ఇన్ద్రియార్థా న్విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే ॥

7(7) యస్త్విన్ద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున ।
కర్మేంద్రియైః కర్మయోగమసక్తస్స విశిష్యతే ॥

8(8) నియతం కురు కర్మత్వం కర్మ జ్యాయో హ్యకర్మణః ।
శరీరయాత్రాపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః ॥

9(9) యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబన్ధనః ।
తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసఙ్గస్సమాచర ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు మూడవ అధ్యాయము

కర్మ యోగము

వ. అంత యోగ విధాన కుతూహలుండు అర్జునుడు యోగ విధాన ప్రవక్త కిట్లనియె :

1(1) బుద్ధియోగంబు గొప్పది కర్మముల కన్న
అన్న యభిమతము జనార్దన నీకు యున్న
నన్నేల యిపుడు ఈ ఘోర కర్మంబునందు
నియోజించెదవు కేశవ ! నీవు దెలుపు

2(2) అటుగాని యిటు గాని పెక్కింటి మాటల
ఎటు గాక నా బుద్ధి కటవటంబగును
ఎటువంటి బాట నటు సూటిగానుండు
నీటుగా దెల్పు మొక బాట నొకటె మాట

వ. అనిన విని దెలియ దగు వానికి దెలిసిన వాడిట్లనియె :

3(3) నిష్ఠలు రెండని జెప్పితిని నేను
మనుజుల కొరకు చాల ముందు
సాంఖ్యులకు సరి జ్ఞాన యోగంబు
యోగులకు మరి కర్మ యోగంబు

4(4) పురుషుండు కర్మలు జేయకున్న
నైష్కర్మస్థితిని బొందడన్న
సన్న్యసంబు జేసి యూరకున్న
సిద్ధి బొందగ లేడు కాడు మిన్న

5(5) లేరు ఒక్క క్షణమందు గూడ
కర్మజేయని వారెవరు కూడ
ప్రకృతిజంబగు గుణము వల్ల
సర్వులు చేతురస్వతంత్రులగుచు

6(6) ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి
నింద్రియార్థముల స్మరియించుచుండు
దన మనమున దాననుభవించినట్లె
నతని నవివేకి మ్రుచ్చు మిథ్యాచారి యంద్రు

7(7) ఎవడు కర్మేంద్రియముల నణచి యుంచి
యంద్రియార్థముల విస్మరించు చుండు
పనుల మనమున నాసక్తి లేకయే చేయుచుండు
నతని వివేకి మాన్యుండు కర్మయోగి యంద్రు

8(8) నియతమైన కర్మంబునీవు చేయు
శ్రేయంబు నకర్మంబు కన్నజేయ కర్మ
పయనంబు శరీరముది సిద్ధించదయ్య
నయమైన కర్మము నీవు చేయకున్న

9(9) యజ్ఞార్థమైన సుకర్మంబుకన్న
ప్రజలు కర్మబంధులన్యంబుజేత
యజ్ఞార్థ కర్మంబు కౌంతేయ నీవు
సంగంబు వదిలి సమాచరించు

10(10) సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వమేషవోఽస్త్విష్టకామధుక్ ॥

10(10) ప్రజల తోడ యజ్ఞంబు సృష్టిజేసి
ప్రజాపతి జెప్పె పూర్వంబు నందు
నిజము వీనిజేత మీరు వృద్ధిపొంద
నిజ యిష్టముల మీవవి దీర్చుగాక

11(11) దేవాన్భావయతానేన తే దేవా భావయన్తు వః ।
పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ ॥

11(11) వీనిచేత దివ్యులను మీరు భావించి యుండ
దివ్యులును మీరల సంభావించుదురు గాక
పరస్పరమైన యట్టి సంభావనమ్ము వలన
పరమమైన శ్రేయము మీకు చెందు గాక

12(12) ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః ।
తైర్దత్తా న ప్రదాయైభ్యో యో భుఙ్క్తేస్తేన ఏవ సః ॥

12(12) యజ్ఞసంభావితులైన వారలపుడు
ఇష్ట భోగములను మీకిచ్చినపుడు
వాటిని వారలకు నివ్వక నంతయును
దాననుభవించిన యతడు చూడ దొండ

13(13) యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః ।
భుఞ్జతే తే త్వఘం పాపా యే పచన్త్యాత్మకారణాత్ ॥

13(13) వారల భాగంబు మరి వారల కిచ్చుచున్
మిగిలినవి తాము గ్రహించు వారలన్విడిచి
పాపంబులు తగులున్ స్వార్థలకు
నెవ్వరు సర్వము తామె గ్రహింతు రంతయున్

14(14) అన్నాద్భవన్తి భూతాని పర్జన్యా దన్నసంభవః ।
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥

14(14) అక్షర సముద్భవంబు బ్రహ్మంబు
బ్రహ్మంబు నందుద్భవించు కర్మంబు
కర్మమున సముద్భవంబు యజ్ఞంబు
యజ్ఞమున నుద్భవించు పర్జన్యము

15(15) కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్ ।
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ॥

15(15) పర్జన్యమున సంభవించు నన్నములు
అన్నముల నుండి భవించు భూతములు
కావున సర్వావృతంబైన బ్రహ్మంబు
నిత్యంబు యజ్ఞంబున ప్రతిష్ఠంబు

16(16) ఏవం ప్రవర్తితం చక్రంనానువర్తయతీహ యః ।
అఘాయురిన్ద్రియారామో మోఘం పార్థ స జీవతి ॥

16(16) ఇట్లు ప్రవర్తించు చక్రమును
ఎవ్వండు దానను వర్తించకుండు
వాడు యముడు ఇంద్రియారాముండు
పార్థ పనికి రాక బ్రతుకు వాడు

17(17) యస్త్వాత్మరతిరేవ స్యాదాత్మతృప్తశ్చ మానవః ।
ఆత్మన్యేవ చ సన్తుష్టస్తస్య కార్యంన విద్యతే ॥

17(17) ఎవ్వండు దన యాత్మయందె రమించు
ఎవ్వండు యాత్మ యందునె తృప్తి చెందు
ఎవ్వండు యాత్మ యందు సంతుష్టి పొందు
అవ్వానికి చేయ దగిన దేమియును లేదు

18(18) నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన ।
న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః ॥

18(18) అతనికి జేసిన నర్థంబు లేదు
చేయకపోయిన నష్టంబు గాదు
అతనికి సర్వభూతముల యందు
అర్థంబునకై నాశ్రయించుటయు లేదు

19(19) తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర ।
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః ॥

19(19) అంత నసక్తుడవై నీవు జేయు
సరియైన కర్మంబు చక్కంగ చేయు
అంతయు నసక్తుడై చేయువారు
పరమంబు దప్పక పొందు వారు
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః

20(20) కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః ।
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి ॥

20(20) జనకాదులు దాము పొంద లేద
సంసిద్ధి యుక్త కర్మలననుసరించి
లోక సంగ్రహార్థంబు నైన నీవు
యోచించ కర్మ యుక్తంబు నీకు

21(21) యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః ।
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే ॥

21(21) ఎట్లు చరించుచుండు శ్రేష్ఠుండు
అట్లు చరించుచుండ్రు జనులు
ఎట్టి ప్రమాణమతడి దౌను
అట్లు లోకులను వర్తించుచుండ్రు

22(22) నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన ।
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి ॥

22(22) నాకున్ పార్థ కర్తవ్యమనునది ఏమియున్
మూడు లోకములన్ వెదికినన్ లేదు గద
పొందనిది పొందవలసినది నేదియున్ లేదు
అయినన్ చేయదగినవన్ని నే చేయు చుంటి

23(23) యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతన్ద్రితః ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ॥

23(23) నేను అతంద్రితుడనై నెపుడు కర్మలు చేయనేని
నేను స్వంతముగ సుకర్మలు, చేసిచూపనేని
అనువర్తింతురు మనుజులు నట్టి వాని జూసి
ఘనుడు జేసినట్లు మేము జేతుమనుచు పార్థ

24(24) ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మచేదహమ్ ।
సంకరస్య చ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః ॥

24(24) నేను కర్మలచేయకుందునేని
జనులు హీనులైపోదురపుడు
హీనతకునంత కర్తనగుదునేను
మనుజుల పాడుకు మూలమగుదు

25(25) సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వన్తి భారత ।
కుర్యాద్విద్వాం స్తథాఽసక్తశ్చికీర్షుర్లోకసఙ్గ్రహమ్ ॥

25(25) అవిద్వాంసులు నాసక్తులై చేతురు కర్మలెట్లు
అవివేకులై లోక సంగ్రహంబు లోటు పడగ
సువిద్వాంసులు నసక్తులై చేతురు కర్మలట్లు
సువివేకులై లోక సంగ్రహంబు నెరవేర్చుకొరకు

26(26) న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసఙ్గినామ్ ।
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్యుక్తః సమాచరన్ ॥

26(26) విద్వానుడు బుద్ధి చలనంబు కలిగించ రాదు
అజ్ఞానులకు కర్మసంగులకు తెలియనపుడు
యుక్తమైన సుకర్మ తాను సరి చేసిచూప
నయమైన విధము వారు తిరిగి చేతురపుడు

27(27) ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః ।
అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే ॥

27(27) ప్రకృతిజంబగు గుణము లెపుడు
సర్వ కార్యంబులను చేయుచుండ
అహంకారి విమూఢుడవివేకి వాడు
తానె తగ చేయుచున్నట్లు తలచువాడు

28(28) తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః ।
గుణా గుణేషు వర్తన్త ఇతి మత్వా న సజ్జతే ॥

28(28) వినుము మహాబాహు తత్వవేత్త యతడు
గుణముల కర్మల సరిగ విభజించుచుండు
గుణములు గుణముల వర్తించు ననుచు
మనమున దెలిసి మమత్వమును వీడు

29(29) ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు ।
తానకృత్స్నవిదో మన్దాన్కృత్స్నవిన్న విచాలయేత్ ॥

29(29) కృతకృత్యుడగు వాడు చలియింప రాదు
కృతకృత్యులు గాని మంద మతులైన వారి
ప్రకృతి గుణములచే సమ్మూఢులైన వారి
గుణ కర్మములందు నాసక్తులగు వారె నెపుడు

30(30) మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మ చేతసా ।
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ॥

30(30) ఆధ్యాత్మమగు నీ మనము తోడ
సర్వకర్మలు నా యందు సన్న్యసించి
నిరాశివై నిర్మమమత్వంబు తోడ
జ్వరము వీడుము యుద్ధంబు నాడు

31(31) యే మే మతమిదం నిత్యమనుతిష్ఠన్తి మానవాః ।
శ్రద్ధావన్తోఽనసూయన్తో ముచ్యన్తే తేఽపి కర్మభిః ॥

31(31) ఏ మనుజుండు మతములిట్టి నావి
నిత్యము సరిగ ననుసరించు చుండు
శ్రద్ధావంతుడై ననసూయా వంతుడగుచు
యతడు కర్మముల నుండి ముక్తిచెందు

32(32) యే త్వేతదభ్యసూయన్తో నానుతిష్ఠన్తి మే మతమ్ ।
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః ॥

32(32) ఏ మనుజుండు మతము లిట్టి వాని
నసూయతో తాననుసరించకుండు
సర్వ జ్ఞాన విమూఢుడై నవివేకుడగుచు
యతడు నష్టపడు బంధమ్ము వీడలేడు

33(33) సదృశం చేష్టతే స్వస్యాఃప్రకృతేర్జ్ఞానవానపి ।
ప్రకృతిం యాన్తి భూతాని నిగ్రహః కిం కరిష్యతి ॥

33(33) ప్రకృతి సదృశంబుగనె దాను
నడచు జ్ఞానవంతుడైన గూడ
ప్రకృతి వెంటనే భూతంబులు
నిగ్రహమేమి చేయునపుడు

34(34) ఇన్ద్రియస్యేన్ద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ ।
తయోర్న వశమాగచ్ఛేత్తౌ హ్యస్య పరిపన్థినౌ ॥

34(34) ఇంద్రియ యింద్రియార్థముల యందు
రాగద్వేషములు స్థిరమంది యుండు
వానివశమును నెవరు చెందవలదు
రాగద్వేషములు బల రిపులు ప్రజల

35(35) శ్రేయాన్ స్వధర్మో విగుణఃపరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయఃపరధర్మో భయావహః ॥

35(35) స్వధర్మమే శ్రేయమది విగుణమైయున్న
పరిపాటించి యున్న పర ధర్మమ్ముకన్న
స్వధర్మమున నిధనమ్ము శ్రేయమ్ము
పర ధర్మము చాల భయ కారకమ్ము

అర్జున ఉవాచ :

36(36) అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః ।
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః ॥

వ. అంత తెలిసి కొనుచున్న వాడు తెలిసిన వానికిట్లనియె :

36(36) అంత దేనిచే ప్రయుక్తుడగుచు నపుడు
మనుజుండు పాపమును జేయుచుండు
బలవంతముగ నియోజించబడుచు
దాను దలుపకుండగనే వార్ష్ణేయ అతడు

శ్రీ భగవానువాచ :

37(-) ***ఏష సూక్ష్మః పరః శత్రుః దేహినా మింద్రయైః సహ ।***
సుఖతంత్ర ఇవాసీనో మోహయన్ పార్థ తిష్ఠతి ॥

వ. తెలిసిన జ్ఞాని తెలుసుకొనుచున్న దాని కిట్లనియె :

37(-) ***ఇది సూక్ష్మమ్ము పరమ శత్రు***
దేహాల ఇంద్రియముల గూడి
సుస్వతంత్రమైనట్లాసీనమగుచు
పార్థ ! మోహింప చేయుచుండు

38(-) ***కామక్రోధమయో ఘోరః స్తంభదర్ప సముద్భవః ।***
అహంకారోఽభిమానాత్మాదుస్తిరః పాప కర్మభి ॥

38(-) ***కామక్రోధమయము ఘోరమ్ము***
దంబదర్ప సంయుతమ్ము
అహంకారము అభిమానాత్మ
పాపకర్ములు దానిని దాటలేరు

39(-) ***హర్షమస్య నివర్తేషశోకయస్యదదాతిచ ।***
భయంచాస్య కరోత్యేష మోహంమస్తు ముహుర్ముహుః ॥

39(-) ***మనుజుల హర్షంబు హరింపచేయు***
బాగుగ శోకింప చేయుచుండు
భయమును కల్గించుచుండు
మరల మరల మోహింప చేయు

40(-) *స ఏష కలుషః క్షుద్రశ్చిద్రప్రేక్షీ ధనంజయ ! ।*
రజః ప్రవృత్తో మోహాత్మా మనుష్యాణాముపద్రవః ॥

41(37) కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః ।
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్ ॥

42(38) ధూమేనావ్రియతే వహ్నిర్యథాఽఽదర్శో మలేన చ ।
యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్ ॥

43(39) ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా ।
కామరూపేణ కౌన్తేయ దుష్పూరేణానలేన చ ॥

44(40) ఇన్ద్రియాణి మనోబుద్ధిరస్యాధిష్ఠానముచ్యతే ।
ఏతైర్విమోహమత్యేష జ్ఞానమావృత్య దేహినామ్ ॥

45(-) *ఇన్ద్రియేభ్యః పరంచేతః చేతసః సత్త్వముత్తమం ।*
సత్త్వాదధమహానాత్మా మహతోఽవ్యయముత్తమం ॥

46(-) *అవ్యక్తాత్తు పరంబ్రహ్మ వ్యాపకంచప్యలింగకం ।*
యజ్ఞాత్వాముచ్యతే జీవోహ్యమృతత్వం చ గచ్ఛతి ॥

47(41) తస్మాత్త్వమిన్ద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ ।
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥

48(-) *ఇన్ద్రియాణాం పృథగ్భావ ముదయాస్తమయౌ చయత్ ।*
పృథగుత్పద్యమానానాం జ్ఞాత్వా ధీరో న శోచతి ॥

49(42) ఇన్ద్రియాణి పరాణ్యాహురిన్ద్రియేభ్యః పరం మనః ।
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః ॥

40(-) *ధనంజయ ! కాలుష్యమదియ*
క్షుద్రము ఛిద్రముల వెదకుచుండు
రజసప్రవృత్తి మోహాత్మ మదియ
మనుజులకు ఉపద్రవ కారకమ్ము

41(37) కామంబు మరి నదియె క్రోధంబు
రజో గుణమున కది యాట పట్టు
తృప్తిలేని తిండిపోతు పాపకారి
కామంబు మనిషికి పరమవైరి

42(38) ధూమంబు మరి నదియె క్రోధంబు
మలినంబు గప్పు దర్పణంబు
మాయ పూర్తిగ గప్పు శిశువు
కామంబు గప్పు మనిషి బుద్ధి

43(39) నిండక కారెడు ఘటము
ఆగక కోరెడు ననలంబు
జ్ఞానికి చేరెడు శాత్రవుండు
కామంబు చేరెడు బుద్ధి గప్పు

44(40) ఇంద్రియములు మనము బుద్ధి
కామమునకు తగుస్థలము చూడ
తాను జేరు స్థలముల తిప్పికొట్టి
నది జ్ఞానమును కప్పి మోహపెట్టు

45(-) *ఇంద్రియముల కన్న చేతస్సు పరము*
చేతస్సు కన్న సత్వముత్తమమ్ము
సత్వముకన్న మహానాత్మ పరము
వహత్తుకన్న అవ్యక్తముత్తమమ్ము

46(-) *అవ్యక్తమ్ము కన్న పరము బ్రహ్మ*
సర్వవ్యాపి గుర్తులేమియు లేవు లేవు
దానిని తెలిసిన ముక్తి కలుగు
అమృతత్వము కూడ యగును

47(41) కావున భరత శ్రేష్ఠ నీవు నెపుడు
ఇంద్రియముల నియమంబు బెట్టి
జ్ఞానవిజ్ఞాన నాశంబు జేయు నట్టి
కామమును పూర్తిగా వదలి వేయు

48(-) *ఇంద్రియముల కన్న వేరైన కామక్రోధముల*
వాటి రాకపోకల గూడ బాగుగ తెలియుచుండి
వాటి ఉత్పత్తి స్థానమైన అహంకారమ్ము తెలిసి
ధీరుండు ఎపుడును శోకించబోడు

49(42) ఇంద్రియములు చూడ నెంత జాల ఘనము
ఇంద్రియముల కంటె మనము నెంతో ఘనము
పొందుగను మనము కన్నను బుద్ధి ఇంక ఘనము
బుద్ధి కన్న నేది ఘనము నది పరమంబు వినుము

50(43) ఏవం బుద్ధేఃపరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా ।
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
కర్మయోగోనామ తృతీయోఽధ్యాయః

50(43) బుద్ధి కన్న పరమైన దానిని నీవు తెలిసి
ఆత్మ బుద్ధి చేత మనము నరికట్టి యుంచి
కామరూపంబున నున్న కష్ట సాధ్యమైన
మహాశరతుని మసి చేయు మహా బాహు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు నియత కర్మల నిరాసక్తిన చేయవలసిన విధమును, కామ రహితమైన కర్మయే యజ్ఞమగు రీతియును లోకసంగ్రహము కొరకు సత్కర్మలు చేయవలసిన ఆవశ్యకతయును జ్ఞాని మరియు నజ్ఞాని వర్తనములును, కామక్రోధముల మూల కారణమైన అహంకారము యొక్క లక్షణములు, ఇంద్రియములు - చేతస్సు - సత్వము - మహానాత్మ - అవ్యక్తము - బ్రహ్మ - అమృతత్వము యొక్క విధములు, గొప్పవైన ఇంద్రియముల కన్న మనస్సు-మనస్సు కన్న బుది గొప్పయైన యెట్లు. ఏది బుద్ధి కన్న మించినదో అది పరమాత్మయను జ్ఞానము. ఆత్మబుద్ధిచే కామమను శత్రువు సంహారమును గూర్చి గల కర్మయోగముమను మూడవ అధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ చతుర్థ ఽధ్యాయః

జ్ఞాన యోగః

శ్రీ భగవానువాచ :

1(1) ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ ।
వివస్వాన్ మవనే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥

2(2) ఏవం పరమ్పరాప్రాప్తమిమం రాజర్షయో విదుః ।
స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప ॥

3(3) స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః ।
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥

అర్జున ఉవాచ :

4(4) అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః ।
కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥

శ్రీ భగవానువాచ :

5(5) బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥

6(6) అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥

7(7) యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ! ।
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥

8(8) పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

9(9) జన్మ కర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః ।
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు నాలుగవ అధ్యాయము

జ్ఞాన యోగము

వ. వినయంబుతో వినుచున్న విధేయునకు వివేక వంతుడిట్లనియె :

1(1) అవ్యయంబైనట్టయీ యోగంబు నేను
వివస్వతునికి ప్రోక్తంబు జేసి యుంటి
వివస్వతుడు దాను మనుపుకు బోధజేసె
వైవస్వతుండునంత నిక్ష్వాకునకు జెప్పె

2(2) ఈ విధముగ పరంపరా ప్రాప్తమైన దాని
యీ యోగంబును రాజర్షులు దెలిసి కొనిరి
కాల ప్రవాహమందు కలిసినందువల్ల
యీ యోగమిపుడు పరంతప యంత కానబడదు

3(3) ఆ యోగంబునే నేను నీకు నిపుడు
నాదు భక్తుడవు సఖుడవు నీవు గాన
పురాతనము జాల రహస్యంబునైన
ఉత్తమంబైన దానిని చెప్పియుంటి

వ. అనిన విని దన మనమున దలచి వినియు కనని వాడిట్లనియె :

4(4) ఎన్నడో పూర్వమాదిన బుటెఓట్టీ వివస్వతుండు
నిన్న మొన్ననె పుట్టితివి గద నీవు వాసుదేవ
నిన్ను నతడు గలిసెనెపుడు నెట్లు జెప్పితివి నీవు
విన్నపంబిది నాది వివరించు విశదీకరించు

వ. నరుడట్లు నరయ చిరునవ్వు నవ్వి పరమ గురువు యట్లనియె :

5(5) ఒకటి గాదు జన్మలు జరిగె చాల
నాకు నీకును నర్జున నే దాచుటేల
నీకు దెలియదు నెంత వాటి జాడ
నాకు దెలియును నంత నిజముజూడ

6(6) అజుడ నేనైన నవ్యయాత్ముడనైన
అన్ని భూతములకు నీశ్వరుండనైన
అధిష్ఠించుచు స్వంత ప్రకృతిని నేను
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా

7(7) ఎపుడెపుడు ధర్మమునకు కల్గుహాని
ఎపుడైన నధర్మము దల యెత్తెనేని
అపుడు నన్ను నేను సృజియించు కొనుచు
కాపాడి నలిపెద క్లిష్ట సమయమందు

8(8) పరిత్రాణంబు సాధువులకు నంద జేయ
మరి వినాశంబు దుష్కృతులకు పొందజేయ
ధర్మ సంస్థాపనంబు సరిచేయు కొరకు
యేరి సంభవింతు యుగ యుగమునందు

9(9) జన్మంబు కర్మంబు దివ్యంబు నాది
దాని దెలిసిన మనిషి ధన్యుడతడు
దన దేహంబు నర్జున వదలు నపుడు
పునర్జన్మంబు లేకుండ నన్ను పొందు

10(10) వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః ।
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః ॥

10(10) వీడి రాగ భయము క్రోధంబులెవరు
మనము నాయందు సరి యుంచువారు
జ్ఞాన తపస్సులు పవిత్రులైన వారు
ఎందరో మహాత్ములు నన్ను పొందినారు

11(11) యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజామ్యహమ్ ।
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ॥

11(11) ఏరెట్లు నన్ను ఆశ్రయంబు జేయు వారు
వారికి నట్లే నేననుగ్రహంబు జేయుచుందు
సరిగ నా మార్గమున నరులు నడుచు చుండ
సర్వ విధముల పార్థ వారి నే పాలించుచుందు

12(12) కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః ।
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా ॥

12(12) కర్మసిద్ధిని దాము కాంక్షించువారు
చేరి ఇహ దేవతల పూజించుచుండ్రు
సరిగ నా మార్గమున నరులు నడుచు చుండ
కర్మ ఫలములు వడిగ దొరుకుచుండు

13(13) చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః ।
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్ ॥

13(13) వినుచతుర్విధములని చెప్పి యుంటి
గుణ కర్మములు సరిగ విభజించి నేను
వానిని చేసి యున్నది మరి నేననయిన
కనుము నేను కర్తను గాను నవ్యయుండ

14(14) న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా ।
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే ॥

14(14) నాకు నెపుడు కర్మలంట లేదు
స్పృహలేదు కర్మ ఫలములందు
యట్లు నాగూర్చి అభిజానుడెవడు
కర్మాభిబంధుండు గాక యుండు

15(15) ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపిముముక్షుభిః ।
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరంకృతమ్ ॥

15(15) అవునిట్లు దెలిసి కర్మలు జేయ బడియె
పూర్వులు మరియు ముముక్షువుల చేత
నీవు గూడ జేయుము కర్మవారి వలెనె
పూర్వ తరమైనది కర్మ నిష్కామకర్మ

16(16) కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః ।
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥

16(16) కర్మాకర్మంబు లెట్టివనుచు చాల
మోహమందిరి దాము కవులు గూడ
దెలిసిన దేనిని దెగును నశుభజాల
ప్రవచించెద నేను నీకు నా కర్మజాడ

17(17) కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః ।
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥

17(17) దెలియ దగును కర్మము
దెలియదగు వికర్మము
దెలియదగు నకర్మము
దెలియ కర్మ గహనము

18(18) కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి చ కర్మ యః ।
స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ ॥

18(18) కర్మము నందు నకర్మముగాను నెవడు
కర్మమును నకర్మమందు చూచు నెవడు
నరుడతడు యుక్తుడు బుద్ధి మానుడగును
సర్వ కర్మములను కృతకృత్యుడగును

19(19) యస్య సర్వే సమారమ్భాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం తమాహుః పణ్డితం బుధాః ॥

19(19) ఎవని సమారంభములు యన్ని
సర్వ కామ సంకల్ప వర్జితంబు
ఎవని కర్మలు జ్ఞానాగ్ని దగ్ధమగును
యావాని పండితుండండ్రు బుధులు

20(20) త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః ॥

20(20) కర్మ ఫలసంగమును వీడు వాడు
నిరాశ్రయుడు నిత్య తృప్తి యుతుడు
కర్మల నభిప్రవృత్తి వాడైన గూడ
ఆరయ వానిని జేయనట్లె జూడ

21(21) నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

21(21) నిరాశియైన యత చిత్తాత్ముడు
సర్వ పరిగ్రహముల వీడు వాడు
శరీరముత్తి కర్మ సాధనమ్మనుచు
సర్వ కిల్బిషము దూరమైన వాడు

22(22) యదృచ్ఛాలాభసన్తుష్టో ద్వన్ద్వాతీతో విమత్సరః ।
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ॥

22(22) యదృచ్ఛమగు లభ్యముల యందు
సంతుష్టి చెంది మరి యుండు వాడు
ద్వందములకు దానతీతుడైన వాడు
విమత్సరత యెంతయులేనివాడు
సిద్ధియైన మరి నసిద్ధియైన యపుడు
సమముగ సరి ప్రవర్తించు వాడు
యతడు కర్మలు దా జేయునపుడు
ఎంతయు నిబంధించ బడనివాడు

23(23) గత సఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥

23(23) ముక్కుతడు గత సంగముల వాడు
జ్ఞానావస్థిత చేతసుడు వాడు
యజ్ఞముల మరి యాచరించు వాడు
వాడు కర్మలు పూర్తి లీనమైన వాడు

24(-) అహమన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనం ।
బ్రహ్మవిద్ గ్రసతిగ్రాసాన్సర్వం బ్రహ్మాత్మనైవ హి ॥

24(-) నేను అన్నమును ఎపుడును అన్నాదుండ నేను
అనునది ఇదియే బ్రహ్మ వేదనమ్ము
బ్రహ్మవిదుడు బ్రహ్మాత్మ బుద్ధి చేత
గ్రహించు గ్రాసములు అన్నము కూడ

25(24) బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥

25(24) అర్పణము బ్రహ్మంబు నర్పితంబు నరయ బ్రహ్మ
యర్పణాగ్ని బ్రహ్మంబు నర్పణాహుతము బ్రహ్మ
కర్మలన్ని బ్రహ్మమ్ము యనుచు బ్రహ్మార్పణము చేయ
మరి పొందెడిది బ్రహ్మము సర్వము బ్రహ్మ మయము

26(25) దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే ।
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి ॥

26(25) అరయ దైవపరంబైన యజ్ఞములను
పర్యుపాసింతురు కొందరు యోగి వరులు
సరిగ బ్రహ్మాగ్ని యందు జీవంబులను
చేర్చి హోమంబు చేతురు నింక వేరు వారు

27(26) శ్రోత్రాదీనీన్ద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।
శబ్దాదీన్విషయానన్య ఇన్ద్రియాగ్నిషు జుహ్వతి ॥

27(26) అన్యులు దమ శ్రోత్రాది పంచేంద్రియములను
అగ్ని సంయమమందు హోమము జేయువారు
అన్యులింకొందరు శబ్దాది విషయములకు
అగ్ని యింద్రియముల హోమము జేయువారు

28(27) సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥

28(27) వేరు కొందరు దమ ప్రాణ కర్మంబులన్ని
సర్వేంద్రియముల యొక్క కర్మంబులన్ని
సరి జ్ఞాన దీప్తమైన నాత్మ సంయమ నామ
వరయోగాగ్ని యందు హోమము చేయ వారు

29(28) द्रव्ययज्ञास्तपोयज्ञा योगयज्ञास्तथाऽपरे ।
स्वाध्याय ज्ञानयज्ञाश्च यतयः संशितव्रताः ॥

29(28) द्रव्య యజ్ఞంబు దపోయజ్ఞంబు వారు
నా యోగమే యజ్ఞంబుగ దలచు వారు
స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞంబు జేయు వారు
ప్రయత్నించు సంశిత వ్రతులైన వారు

30(29) अपाने जुह्वति प्राणं प्राणेऽपानं तथाऽपरे ।
प्राणापानगती रुद्ध्वा प्राणायामपरायणा ॥

30(29) ప్రాణా యామ పరాయణులు మరి కొంత మంది
ప్రాణంబులందు హోమంబు అపానంబులన్ని
ప్రాణంబుల హోమంబు మరి అపానంబులందు
ప్రాణాపాన గతుల నిరోధించి జేయువారు

31(30) अपरे नियताहाराः प्राणान् प्राणेषु जुह्वति ।
सर्वेऽप्येते यज्ञविदो यज्ञक्षपितकल्मषाः. ॥

31(30) మరి నియతాహరులు నింకను విను కొంత మంది
సరి ప్రాణంబుల ప్రాణంబు హోమము జేయు వారు

32(31) यज्ञशिष्टामृतभुजो यान्ति ब्रह्म सनातनम् ।
नायं लोकोऽस्त्ययज्ञस्य कुतोऽन्यः कुरुसत्तम ॥

32(31) వీరలందరు యజ్ఞములను దామవి జేయు వారు
వారు యజ్ఞములచే కల్మషము క్షిపితమైన వారు

33(32) एवं बहुविधा यज्ञा वितता ब्रह्मणो मुखे ।
कर्मजान् विद्धि तान् सर्वानेवं ज्ञात्वा विमोक्ष्यसे ॥

33(32) యజ్ఞంబుల మిగిలినవి భుజించు వారు
సనాతనమగు సద్ బ్రహ్మము పొందు వారు
యజ్ఞంబొకటి జేయని వారికి హోమంబు లేదు
విను కురుసత్తమ వారికెచట నేమి గలదు

34(33) श्रेयान् द्रव्यमयाद्यज्ञात् ज्ञानयज्ञः परन्तप ।
सर्वं कर्माखिलं पार्थ ज्ञाने परिसमाप्यते ॥

34(33) ఈ విధములను యజ్ఞము
ఆ వేదముల వివరము
అవు కర్మజాతము యజ్ఞము
నీవు కని పొందు మోక్షము

35(34) तद्विद्धिप्रणिपातेन परिप्रश्नेन सेवया ।
उपदेक्ष्यन्ति ते ज्ञानं ज्ञानिनस्तत्त्वदर्शिनः ॥

35(34) द्रव्यము వలన నగు యజ్ఞముల కన్న
శ్రేయమది పరంతప జ్ఞాన యజ్ఞంబు
చేయు కర్మమంత పార్థ యఖిలంబు నగుచు
శ్రేయ జ్ఞానమందు పరి సమాప్తి చెందు

36(35) यज्ज्ञात्वा न पुनर्मोहमेवं यास्यसि पाण्डव ।
येन भूतान्यशेषेण द्रक्ष्यस्यात्मन्यथो मयि ॥

36(34) జ్ఞానులైన వారి తత్వదర్శినుల
కని పాదములనంటి పరి పశ్న జేయ
విను సేవించి నీవు వేడు కొని యుండ
జ్ఞానంబు నీకు బోధింతు రపుడు

37(36) अपि चेदसि पापेभ्यः सर्वेभ्यः पापकृत्तमः ।
सर्वं ज्ञानप्लवेनैव वृजिनं संतरिष्यसि ॥

37(35) ఇట్టి జ్ఞానంబులన్ నీవు దెలిసి పాండవ
యట్టి మోహంబున్ మరల బొందగ బోవు
యెట్టి దాని వలనన్ సర్వభూతముల సరిగ
గట్టిగ నీ నా యందు జూతు దాని దెలియు

38(37) यथैधांसि समिद्धोऽग्निर्भस्मसात्कुरुतेऽर्जुन ।
ज्ञानाग्निस्सर्वकर्माणि भस्मसात्कुरुते तथा ॥

38(36) సర్వ పాపుల కన్న నీవు
మీరి పాపంబు జేసితేని
సరిగ సర్వ పాపంబులన్ని
చేరి జ్ఞాపప్లవము చే దాటు దీవు

39(38) न हि ज्ञानेन सदृशं पवित्रमिह विद्यते ।
तत्स्वयं योगसंसिद्धः कालेनात्मनि विन्दति ॥

39(37) యెర్రగ మండెడు యగ్గి యెపుడు
కర్రలను బూడిదగ గాల్చివేయు
నిర్మలమైన జ్ఞానాగ్ని చిరము
కర్మల సర్వంబు భస్మంబు జేయు

40(39) శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేన్ద్రియః ।
జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తిమచిరేణాధిగచ్ఛతి ॥

41(40) అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి ।
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥

42(41) యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ।
ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ ॥

43(-) యథారవిః సర్వరసాన్ ప్రభుంక్తే
హుతాశనశ్చాపి హి సర్వభక్షః ।
తథైవ యోగీ విషయాన్ ప్రభుంక్తే
న లిప్యతే తేపుణ్యపాపైశ్చ శుద్ధః ॥

44(42) తస్మాదజ్ఞానసమ్భూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః ।
ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
జ్ఞానయోగోనామ చతుర్థోఽధ్యాయః

40(38) శ్రద్ధా వంతులకున్ లభించున్ జ్ఞానంబు
తత్పరులకున్ సంయతేంద్రియులకున్
అంత లభించ జ్ఞానంబు తత్పరమంబైన
శాంతి దొరుకు త్వరన్ వారల కెంతయున్

41(39) జ్ఞానంబునకు సదృశంబిల యందు లేదు
జ్ఞానంబు పవిత్రంబు దాని సరి యేది లేదు
మనుజుండు దా యోగ సంసిద్ధుడైన యంత
దన యందె జ్ఞానంబు జరుగు కాలమున బొందు

42(40) లేశముజ్ఞానంబు శ్రద్ధలేని వాడు
సంశయాత్ముడు నాశంబు బొందు
సంశయాత్మునకు సుఖము లేదు
సంశయము దుఃఖము నిందు నందు

43(41) సన్న్యసించి కర్మల యోగమును చెంది
చిన్న సంశయమై జ్ఞానమును పొంది
దాను మనుజుండు నాత్మ నిష్ఠతను బొందు
వానికేది ధనంజయ కర్మ బంధమెందు

44(-) ఎట్లు రవి సర్వ రసముల భుజియించుచుండు
ఎట్లు హుతాశనుండు సర్వభక్షకుండు
అట్లు యోగి సర్వ విషముల నారగించు
శుద్ధుండు పుణ్యపాపముల నతని నంటకుండు

45(42) అంత నజ్ఞాన సంభూతమై మొలచు దాని
అంతరంగమున నాట బడి పెరుగు దాని
ఎంత సంశయమైన జ్ఞానాసి చేత నరికి
యంత భారత ! యోగమాచరించు లెమ్ము

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతిపాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు యోగ జ్ఞాన ప్రోక్త పరంపరయును, క్లిష్ట సమయమందు ధర్మ సంస్థాపనమునందు ధర్మ సంస్థాపనము, శిష్ట రక్షణ, దుష్ట శిక్షణకై స్వసృజనాత్మక దివ్యమూర్తి అవతరణమును, నాలుగు విధముల గుణకర్మల వివరణయు, కర్మాకర్మల అంతరార్థమును, బ్రహ్మము అన్నము, అన్నాదులును అయిన తీరు సర్వము బ్రహ్మమయమను సత్యమును, వివిధ యజ్ఞముల రీతులును, జ్ఞానోపదేశ జ్ఞానా భ్యాసముల విధమును శ్రద్ధ వలన జ్ఞానము లభించు తీరును, జ్ఞాన ఖడ్గము వల్ల సంశయ సంహారము చేయుటయు యోగి సూర్యుడు మరియు అగ్ని వలె విషయముల భుక్తినందునను విధము గల జ్ఞానయోగమను నాలుగవ అధ్యాయము సంపన్నము.

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ పఞ్చమో ఽధ్యాయః

కర్మ సన్న్యాస యోగః

అర్జున ఉవాచ :

1(1) సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి ।
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్ ॥

శ్రీ భగవానువాచ :

2(2) సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ ।
తయోస్తు కర్మసన్న్యాసాత్కర్మయోగో విశిష్యతే ॥

3(3) జ్ఞేయస్స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి ।
నిర్ద్వన్ద్వో హి మహాబాహో సుఖం బన్ధాత్ప్రముచ్యతే ॥

4(4) సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పణ్డితాః ।
ఏకమప్యాస్థితః సమ్యగుభయోర్విన్దతే ఫలమ్ ॥

5(5) యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే ।
ఏకం సాంఖ్యంచ యోగం చ యః పశ్యతి స పశ్యతి ॥

6(6) సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతః ।
యోగయుక్తో మునిర్బ్రహ్మ న చిరేణాధిగచ్ఛతి ॥

7(7) యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేన్ద్రియః ।
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే ॥

8(8) నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ॥

9(9) ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థేషు వర్తన్త ఇతి ధారయన్ ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు ఐదవ అధ్యాయము

కర్మ సన్న్యాస యోగము

వ. అంత జ్ఞానాభిముఖుడు పరమజ్ఞాని దశ జూసి యిట్లనియె :-

1(1) కర్మల సన్న్యాసంబపుడు చెప్పి
మరల కర్మల గొప్ప నిపుడు చేతు
యీ రెండింట నొకటి శ్రేయమేది
సరిగ సునిశ్చితముగ చెప్పు కృష్ణ

వ. గురువర్యుడు శిశ్యవర్యుని కిట్లనియె :-

2(2) సన్న్యాసంబు కర్మయోగంబు
కన్న రెండును శ్రేయస్కరంబు
కాని కర్మసన్న్యాసంబు కన్న
విన్న కర్మయోగంబు మిన్న

3(3) తా ద్వేషించడు కాంక్షించ డెవడు
నతడు జ్ఞేయుండు నిత్య సన్న్యసుండు
నిర్ద్వదన్ది చూడ మహాబాహు యతడు
బంధముల సుఖముగ వీడు వాడు

4(4) సాంఖ్యమని యోగమని పలుకుదురు బాలురు
లెఖ్ఖ జూపించి వాదించడెపుడు పండితుండు
ఒకటి యేదైన రెండింటి నాచరించు వాడు
చక్కరెండింటి ఫలముల బొందుచుండు

5(5) సాంఖ్యులు బొందుదురే స్థలంబుల
యోగేలే జెందుదురా స్థలంబుల
సాంఖ్యంబు యోగంబు యొకటైనయట్లు
దగ జూచు వాడె సరి జూచు వాడు

6(6) యోగంబు లేని సన్న్యాసంబు
దుఃఖ తరము మహా బాహు
యోగమును జేయు మునులు
వేగ బ్రహ్మమును జేరుచుండ్రు

7(7) యుక్త యోగియు విశుద్ధాత్ముడతడు
జితేంద్రియుడు విజితాత్ముడతడు
యతని యాత్మ సర్వ భూతాత్మ యనుచు
చేతన నంటడు జేయుచున్న గూడ

8(8) కనినన్ వినినన్ నాఘ్రాణించినన్
తినినన్ దాకినన్ నిశ్వాసించినన్
దా నిద్రించినన్ మేల్కొనినన్ మాట్లాడినన్
పన్నులన్నడిచిన విడచినన్ గ్రహించినన్

9(9) దా దెలరచినన్ నయనంబులను మూసినన్
యంద్రియములు యంద్రియముల వర్తించునని
యతమానసుడై కొంచమైన జేయనట్లె
నతడు ముక్తుడు దాను తత్త్వవిదుడు

10(10) బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః ।
లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా ॥

10(10) కర్మముల నర్పించి బ్రహ్మమ్ము నందు
మరి చేయునెవరు సంగమ్ము వీడి
యరయ యంట బడదు పాపముల చేత
నీరు పైన దేలి యుండు దామరటుల

11(11) కాయేన మనసా బుద్ధ్యా కేవలైరిన్ద్రియైరపి ।
యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽఽత్మశుద్ధయే ॥

11(11) కాయంబు మనసు మరి బుద్ధి వలన
కేవలములైన యింద్రియముల వలన
కర్మములు యోగులు చేయుచుండ్రు
త్యక్త సంగులగుచు నాత్మశుద్ధి కొరకు

12(12) యుక్తః కర్మఫలం త్యక్త్వా శాన్తిమాప్నోతి నైష్ఠికీమ్ ।
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే ॥

12(12) యుక్తుడు కర్మఫలముల విడచి
శాంతిని నైష్ఠికంబైన దాని పొందు
సక్తుడు కర్మఫలముల విడక
బంధితుండు బాగుగ కామంబు చేత

13(13) సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ ।
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్నకారయన్ ॥

13(13) దా వశము గల్గిన దేహి మనము నందు
సర్వ కర్మములు సరిగ దాను సన్న్యసించి
నవద్వారపు నగరమున సుఖముగ నుండు
నవి దాను జేయడు మరి చేయించకుండు

14(14) న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః ।
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ॥

14(14) ఏ కర్తత్వమునుగాని కర్మలన గాని
ఏ కర్మఫలముల సంయోగమ్ము గాని
లోకమున సృజియించ లేదు ప్రభువు
యిక స్వభ్భావ మూలంబె కల్గించు వాని

15(15) నాదత్తే కస్యచిత్పాపం న చైవ సుకృతం విభుః ।
అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః ॥

15(15) నకృతములు సుకృతములైన గాని
స్వీకరింపడు నెవనివైన విభువు
చీకటి జ్ఞానంబును నావరించియున్న
లోకులు దాము మోహంబు చెందుచుండ్రు

16(16) జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః ।
తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥

16(16) ఆత్మజ్ఞానము వల్ల దన యజ్ఞానమంత
సాంతముగ నాశమై స్వచ్ఛమైన వాని
అతి తేజ జ్ఞానంబు ఆదిత్యసమమై
జ్యోతియై వెలుగు యా పరమంబు కడను

17(17) తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః ।
గచ్ఛన్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః ॥

17(17) పరమ బుద్ధి వారు పరమాత్మ యందు మనము వారు
పరమ నిష్ఠల వారు పరమ పరాయణులైన వారు
పరమ జ్ఞానమున కల్మషము నిర్ధూతమైన వారు
పరమ స్థితిని పునరావృత్తము కాని దాని పొందుచుండ్రు

18(-) స్మరంత్యోఽపి ముహుస్తేతత్స్పృశంత్యోఽపి స్వకర్మణి ।
సక్తా అపి న సజ్జన్తి పంకే రవి కరా ఇవ ॥

18(-) స్మరించినను మరల మరల వారు
స్పృశించినను స్వకర్మలను వారు
సక్తులైన గూడ అంటకుండ్రు
రవి కిరణములు బురదనంటనట్లు

19(18) విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః ॥

19(18) విద్యా వినయ సంపన్న జ్ఞాని యందు
సాధు గోవు హస్తి మరి శునకమందు
ఆదాని తినుచుండు మనుజునందు
సుదర్శి సమదర్శి పండితుండు

20(19) ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః ।
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః ॥

20(19) తాము గెలుచుదురు చక్రంబు యిహన
సమమున స్థిరమైన మనము వారు
సమమునది బ్రహ్మంబు నిర్మలంబు
సమమున స్థిరమైన బ్రహ్మ సమము

21(20) న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్ ।
స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః ॥

21(20) బ్రహ్మస్థితి చెందిన బ్రహ్మవిదుడు
సమ్మూఢుడు కాడు స్థిరబుద్ధి యతడు
దా మురిసి పొంగడు ప్రియము గలుగ
దా మునిగి యేడ్వడు దుఃఖంబు గలుగ

22(21) బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విన్దత్యాత్మని యత్సుఖమ్ ।
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే ॥

22(21) బాహ్య స్పర్శల యందు నాసక్తి లేక
మహ సుఖమందు దన యాత్మ యందు
బ్రహ్మయోగ యుక్తాత్ముడైన వాడు
ఇహ అక్షయ సుఖము పొందుచుండు

23(22) యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే ।
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః ॥

23(22) సంస్పర్శ జాత భోగంబులు చాల
దుఃఖ కారణంబులు యెంచి చూడ
కొంచెపు కాలంపు వింతల జాల
కౌంతేయ బుధులు విడుతురాజాడ

24(23) శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్ ।
కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః ।

24(23) శక్యం బెవ్వడు కామ క్రోధంబుల
వేగంబుల బాగుగ దాను యరి కట్ట
దగ దేహ విమోక్షణకు ముందిచ్చట
సుఖి యతడె యతడె ముక్తుడంత

25(24) యోఽన్తఃసుఖోఽన్తరారామ స్తథాన్తర్జ్యోతిరేవ యః ।
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి ॥

25(24) అంతఃసుఖి మరి యంతరారాముండు
అంతర్జ్యోతి యెంతో వెల్గుచుండు వాడు
అతడు దాను బ్రహ్మ రూపమ్ము చెందు
యంతమున బ్రహ్మ నిర్వాణంబు పొందు

26(25) లభన్తే బ్రహ్మనిర్వాణమృషయః క్షీణకల్మషాః ।
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితేరతాః ॥

26(25) దొరకున్ బ్రహ్మ నిర్వాణంబు సరిగన్
యా ఋషులకున్ క్షీణ కర్మల వారికిన్
మరి ఛిన్నవ్యధులకు యతాత్ములకున్
బ్రహ్మ నిర్వాణంబు దొరకున్ లెస్సగన్

27(26) కామక్రోదవియుక్తానాం యతీనాం యతచేతసామ్ ।
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ॥

27(26) కామక్రోధ వియుక్తులకు మరియున్
సమ యోగులకున్ యత చేతసులకున్
దమ యాత్మన విదితులైన వారికిన్
బ్రహ్మనిర్వాణంబు దొరకున్ లెస్సగన్

28(27) స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాన్తరే భ్రువోః ।
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యన్తరచారిణౌ ॥

28(27) బాహ్యమగు స్పర్శాదుల నన్నింటి
బాగుగ దాను బహిష్కరించ జేసి
చక్షువులను సరి కేంద్రీకరించి
భ్రూ మధ్యమున దగ జేర నిలిపి
నాసాభ్యాంతర చార వాయువుల
ప్రాణా పానంబుల సమము జేసి
యింద్రియము మనము బుద్ధిని
పారనివ్వక మరి నరి కట్టి యుంచి

29(28) యతేంద్రియ మనోబుద్ధిర్మునిర్మోక్ష పరాయణః ।
విగతేచ్ఛాభయక్రోధో యస్సదాముక్త ఏవ సః ॥

30(29) భోక్తారం యజ్ఞతపసాం సర్వలోక మహేశ్వరమ్ ।
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
కర్మసన్న్యాసయోగోనామ పఞ్చమో-ధ్యాయః

29(28) ఇష్టము భయములన్ని వీడి
క్రోధంబు పూర్తిగ విడిచి వేసి
ముని మోక్ష పరాయణుండు
సంయమి సదా యుక్తుడతడు

30(29) సర్వ యజ్ఞ తపముల భోక్త యనియు
సర్వలోక మహేశ్వరంబు ననియు
సర్వ భూతముల సహృదయంబనియు
నా రూపంబు దెలియ శాంతి కలుగు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు యోగము సన్న్యాసము గూర్చి చర్చయును, కర్మ యోగము యొక్క శ్రేయస్కరతయును, కర్మజ్ఞానమార్గముల అభిన్నత్వమును, యోగ తదాత్మ్యత, సూర్యకిరణములు బురదను తాకినను అంటునందని రీతి కర్మల స్మరించినను, స్పర్శించినను యోగయుక్తులు మలినము కాని విధము, సమదర్శిత్వము వల్ల పండిత స్థాయి, అంతరారాముని అనంత ఆనందము, సర్వేశ్వర స్వరూపమును గల కర్మ సన్న్యాస యోగమను ఐదవ అధ్యాయము సంపన్నము.

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ షష్ఠో ఽధ్యాయః

ఆత్మ సంయమ యోగః

శ్రీ భగవానువాచ :

1(1) అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః ॥

2(2) యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాణ్డవ ।
న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥

3(3) ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।
యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥

4(4) యదా హి నేన్ద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే ।
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే ॥

5(5) ఉద్ధరేదాత్మనాఽఽత్మానం నాత్మానమవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బన్ధురాత్మైవ రిపురాత్మనః ॥

6(6) బన్ధురాత్మాత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః ।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥

7(7) జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణ సుఖదుఃఖేషు తథా మానావమానయోః ॥

8(8) జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః ॥

9(9) సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బన్ధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు ఆరవ అధ్యాయము

ఆత్మ సంయమ యోగము

వ. పరమయోగి మరియు యిట్లనియె :-

1(1) అడుగడతడు పండు నిండు కుండ
అడుగులిడు పనుల నాడు కూడ
చూడు చూడు వాడు కడు యోగి చూడ
కాడు కాడెవడు యోగి అగ్గి వీడ

2(2) ఏది సన్న్యాసంబని వచింతురో
నదియ యోగంబు సరి పాండవ
మది సంకల్పము వదలకున్న
కాదు యోగత్వమది ఎప్పుడున్

3(3) యోగారురుక్ష మునికి నెపుడు
సుకారణంబు కర్మంబు నగును
యోగారూఢ సంయమికి నెపుడు
సుకారణంబు శమంబు నగును

4(4) ఇంద్రియార్థములందు కర్మలందు
నింతయు నాసక్తుడు నెపుడు కాడు
వదలు సర్వ సంకల్పంబు లెపుడు
యతడు యోగారూఢుండు వినుము

5(5) తనను దానుయె పైకి దేవలె
తనను దానుయె దోయ వలదు
తనకు దానుయె బాంధవుండు
తనకు దానుయె శాత్రవుండు

6(6) తనకు దానుయె భాంధవుండు
తన మనము దన జేత నుండ
తనకు దానుయె శాత్రవుండు
తన మనము దన చేయి వీడ

7(7) మనము జేతనుండి ప్రశాంతుడైన వాడు
ఊష్ణ శీతలములందు సుఖ దుఃఖమందు
మాన మందు మరి నవమానంబు నందు
దాను పరమాత్మ గూడి సమాహితుడు

8(8) జ్ఞానవిజ్ఞాన దృప్తిత్ముడై యుండు వాడు
దాను కూటస్థుడు విజితేంద్రియుండు వాడు
మన్ను గడ్డలు సువర్ణము లొకటైన వాడు
వినుము యోగి యోగారూఢుడతడు

9(9) ఉదాసీనులందు సహృదులందు మిత్రులందు
మధ్యస్తులందు బంధువులందు ద్వేషులందు
సాధువులందు పాపము జేయు వారి యందు
సత్సమ బుద్ధియే మేలు సర్వజనుల యందు

10(10) యోగీ యుఞ్జీత సతతమాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మ నిరాశీ రపరిగ్రహః ॥

10(10) ఏకాకి యై యత చిత్తాత్ముడై
ఏకాంతమున సపరిగ్రహుడై
యింక నిరాశియై సతతమాత్మ
లగ్నమొనరించు వాడు యోగి

11(11) శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥

11(11) శుచియైన సుప్రదేశమందు
ఎత్తు పల్లము గాని చోటు నందు
కదలకుండని యాసనంబు పైన
కుశంబు అజినంబు చేలంబు వేసి

12(12) తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః ।
ఉపవిశ్యాసనే యుఞ్జ్యాద్యోగ మాత్మవిశుద్ధయే ॥

12(12) దానిపైన మనసు నొక చోట చేర్చి
జితేంద్రియముల యతమొనర్చి
కూర్చుండి నేర్చుదురు యతులు
ఆత్మ విశుద్ధికి యోగమెపుడు

13(13) సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః ।
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥

13(13) కాయము శిరము గ్రీవంబు చూడ
సూటి నుంచి నిలిపి కదల కుండి
తన ముక్కు కొనపై చూపు నుంచి
దిశల యవలోకనంబు త్యజించి

14(14) ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః ।
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥

14(14) ప్రశాంతాత్ముడై భయము విడిచి
బ్రహ్మచర్య వ్రతము గట్టి జేసి
మనసు నాకు నిచ్చి చాల కట్టి
మత్పరుడై యోగి యుండవలయు

15(15) యుఞ్జన్నేవం సదాఽఽత్మానంయోగీ నియతమానసః ।
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి ॥

15(15) ఇట్లాత్మ నెపుడు సరిగ నిలిపి
నియత మానసుడగుచు యోగి
పరమ నిర్వాణ సమంబు శాంతి
నాయందు నిలచిన దాని పొందు

16(16) నాత్యశ్నతస్తు యోగోస్తి న చైకాన్తమనశ్నతః ।
న చాతిస్వప్న శీలస్య జాగ్రతో నైవ చార్జున ॥

16(16) తిండి పోతుకు యోగంబు రాదు
ఎండి దినకున్న దిలమంత గాదు
దండి నిద్ర కెందును వెలుగు లేదు
వెండి నిద్ర మాన నర్జున నేమి లేదు

17(17) యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥

17(17) ఎక్కువ దక్కువ గాక దినుచుండు వాడు
ఎక్కువ దక్కువ గాని పని జేయు వాడు
ఎక్కువ దక్కువ గాక నిదుఇదిరంచు వాడు
చక్కగ యోగంబు పొందు దుఃఖంబు వీడ

18(18) యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।
నిస్స్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥

18(18) చిత్తమెపుడు వినియతంబు నైన
ఆత్మ యందది సుస్థిరంబు నగును
పూర్తి కామ నిస్పృహ కలుగు నెపుడు
నతని యోగి యంద్రు సరిగ నపుడు

19(19) యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ॥

19(19) గాలి లేని చోట నిలిచి యుండు
దీపమునుపమ జేసి జనులు
వాసనలు లేని యోగభ్యాసి వాని
యత చిత్తమును దలచు చుంద్రు

20(20) యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥

20(20) ఎందు యోగసేవన్ నిరుద్ధమైన చిత్తంబు
పొందు యెచటన్ యుండి పరమ శాంతంబు
అందు నెచటన్ చూచునాత్మ నాత్మ యందు
చెందు చుండు నెచటన్ నది యాత్మానందంబు

21(21) సుఖమాత్యన్తికంయత్తద్బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్ ।
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత ॥

21(21) మేలు యెచటన్ బొంది యనంత సుఖంబు
నిలచి యెచటన్ కాదు బుద్ధికిన్ గ్రాహ్యంబు
కలసి యెచటన్ యగును యతేంద్రియంబు
చలింపదెచటన్ పొంది యాత్మానుభవంబు

22(22) యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః ।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ॥

22(22) అరయు దేనిన్ యని సర్వోచ్చ పరమ లాభంబు
స్థిరమై యెచటన్ భరియించు నతిదుఃఖంబు
వరించు దేనిన్ యని యన్నిటికన్న నధికంబు
మెరయు నెచటన్ దానగుచు దేదీప్య మానంబు

23(23) తం విద్యాద్దుఃఖ సంయోగవియోగం యోగసంజ్ఞితమ్ ।
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా ॥

23(23) అదియె ధ్యానయోగంబు దుఃఖ వియోగంబు
అది అనిర్విణ్ణ చేతసులకు సరిగ సుసాధ్యంబు
అది నిశ్చయాత్ములగు యోగుల పరమ ధనము
అది నిధి ధీనిధులకు దొరకు నధిస్థితి బుద్ధి సిద్ధి

24(24) సంకల్పప్రభవాన్ కామాం స్త్యక్త్వా సర్వానశేషతః ।
మనసై వేన్ద్రియ గ్రామం వినియమ్య సమన్తతః ॥

24(24) సంశయముల మనము నందు బుట్టు వాని
లేశము లేకుండ నన్నింటి దుడిచి వేసి
దశేంద్రియ గ్రామమున కదుపు కంచె వేసి
విషయ వాసనలను చోరుల కడ్డుపెట్టి

25(25) శనైః శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చిన్తయేత్ ॥

25(25) స్వంత ధైర్యమను గృహము చేరి యుండి
యంత యంతకు లోన విరమించు చుండి
సాంతము బాహ్యముల మరిచి యుండి
అంతరంగపు గుడిలోన నాత్మనాత్మతలుపు

26(26) యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చలమస్థిరమ్ ।
తతస్తతో నియమైతదాత్మన్యేవ వశం నయేత్ ॥

26(26) చంచలము నస్థిరము నైన బుద్ధి
ఎచటి కెచటికి దా బోవుచుండు
అచట యచట దానిని పట్టు కొనుచు
దెచ్చి యాత్మ గుడి లోకి పంప వలయు

27(27) ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ ।
ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్ ॥

27(27) చల్లగ శాంతమైన మనము వాడు
ఎల్లన రజో గుణము విడుచు వాడు
కల్మషము వీడి బ్రహ్మ భూతు డౌను
ఇల యోగియై పొందు పరమ సుఖము

28(28) యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః ।
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యన్తం సుఖమశ్నుతే ॥

28(28) ఆత్మ నెపుడు నట్లు నిలిపి యుంచి
వీత కల్మషుడై యుండి యోగి యెపుడు
నతడు బ్రహ్మ సంస్పర్శ సుఖము దాను
నత్యంత పరమమంబు నైన దాని పొందు

29(-) స బ్రహ్మా స శివః సేంద్రః సోక్షరః పరమః స్మృతః ।
స ఏవ విష్ణుః సప్రాణః సకాలగ్నిః సచంద్రమాః ॥

29(-) అతడు బ్రహ్మ అతడు శివుడింద్రుడతడు
అతడక్షరుండు పరమ పదమనగబడియె
అతడె విష్ణువు ప్రాణము కాలమతడు
అతడు అగ్ని మరియు చంద్రుడతడు

30(-) ***స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనం ।***
జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి నాన్య పంథా విముక్తయే ॥

30(-) **అతడె సర్వము భూతమేది**
భవ్యమేది మరి సనాతనమ్ము నేది
అతడు తెలిసిన మృత్యువు తరింపబడును
అదిగాక ముక్తికి వేరు తోవ లేదు

31(29) సర్వ భూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని ।
(-) ***సంపశ్యన్ బ్రహ్మ పరమం, యాతి నాన్యేన హేతునా ॥***

31(29) సర్వ భూతముల యందు దనను బాగ
సర్వ భూతులను దన యందు గూడ
(-) **సరిచూడ బ్రహ్మ పరమంబు యందు**
వేరు మార్గము లేదు దాని చెంద

32(-) ***ఆత్మానం అరణిం కృత్వా ప్రణవోంచోత్తరారిణం ।***
జ్ఞాన నిర్మథనాభ్యాసాత్, పాపం దహం పూరుషః ॥

32(-) **ఆత్మను అరణిగను చేసి**
ఉత్తరారణిగ ప్రణవమ్ము చేసి
జ్ఞానాభ్యాసమధనమ్ము చేయ
దహించు పాశము పురుషుడతడు

33(29) ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ।
(30) యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ॥
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ।

33. సరి చూచు యోగ యుక్తాత్ముడైన వాడు
సర్వత్రముల యందు సమదర్శి యగును
(30) సర్వ భూతముల యందును నన్ను బాగ
సర్వ భూతములను నా యందు గూడ
సరి చూచు యొగ యుక్తాత్ముడతడు
అరయ నాకు కన్పించు నన్ను కాను

34(-) ***యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవాను పశ్యతి ।***
సర్వభూతేషు చాత్మానం తతోనవిజుగుప్సతే ॥

34(-) **ఎవరు సర్వభూతముల యందు చూచి**
సర్వ భూతముల యందు తమను గూడ
చూచుచుండ్రు వారు నిజము చూచువారు
వారు నెవరినైనను జుగుప్స చేయబోనివారు

35(31) సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః ।
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే ॥

35(31) సర్వ భూతముల యందు స్థితమైన నన్ను
చేరి ఏకత్వంబు నెవడు భజియించుచుండు
సర్వ సమయంబుల నెట్లు వర్తించుచున్న
వర్తించు నాయందు నతడెపుడు వినుము

36(32) ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున ।
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥

36(32) సర్వ జనులు దన తోడ సమమము ననుచు
మరి సుఖదుఃఖముల యందు నెపుడు
సర్వ సమము సాగించుచుండు నెవడు
పరమ మనిషి యోగి వరుడు నతడు చూడ

అర్జున ఉవాచ :

వ. **సర్వాంతర్యామి యిట్లు సద్బోధ చేయు చుండ సమత్వ యోగధాటి కాగలేక సవ్యసాచి యిట్లనియె :-**

37(33) యోఽయం యోగస్త్వయా ప్రోక్తస్సామ్యేన మధుసూదన ।
ఏతస్యాహం న పశ్యామి చఞ్చలత్వాత్స్థితిం స్థిరామ్ ॥

37(33) సాధ్యము సమంబు వల్ల నగు నీయోగంబు
నిత్యమైన దాని నీవిపుడు దెలుపు చుండ
సత్యము దాని స్థిర స్థితిని నేను దెలియ జాల
మధుసూదన చంచలత్వము చెదురు చేయు

38(34) చఞ్చలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్ ।
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ॥

38(34) చంచలంబైన యట్టి మనము
ప్రమాద కారకంబు కాద కృష్ణ
వడి యైన బలశాలి పెను గాలి రీతి
నరికట్ట కష్టంబు మరికల్గు భీతి

శ్రీ భగవానువాచ :

39(35) అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్ ।
అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే ॥

40(36) అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః ।
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః ॥

అర్జున ఉవాచ :

41(37) అయతిశ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః ।
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ॥

42(38) కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి ।
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి ॥

43(39) ఏతన్ మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషతః ।
త్వదన్యః సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥

శ్రీ భగవానువాచ :

44(40) పార్థనైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే ।
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి ॥

45(41) ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ॥

46(42) అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ ।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ ॥

47(43) తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్ ।
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురునన్దన ॥

48(44) పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః ।
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ॥

వ. సత్యవాదిని చూచి సర్వజ్ఞుండిట్లనియె :-

39(35) అనుమానము లేదు మహాబాహు
మనము చలము దుర్నిగ్రహమ్ము
పెను గాలి నచలమ్ము పర్వతమ్ము
మనము నాపచేయి నచలమ్ము బుద్ధి

40(36) మనము సంయమము గాక యోగంబు లేదు
మనము వశమైన సుళువుగ శక్యమగును
దన ప్రయత్నము వలన మనిషి పొందగలడు
మనో వైరాగ్యము అభ్యాసము చేయుచుండ

వ. మరియు నరయ నరుండు నిట్లనియె :-

41(37) శ్రద్ధతో గూడి దా జేయుచున్న
బుద్ధి మనమును నదుపకున్న
సిద్ధి గాక యోగము చెదరి యున్న
ఎద్ది వానికి గతి తెలుపు కృష్ణ

42(38) భ్రష్టుడగుచు బ్రహ్మమార్గమున
నష్టమగుచు కర్మమార్గమున
కష్టమొంది చెదరిన మబ్బు బోలె
రెంట జెడిన రేవడి వాడు గాడ

43(39) ఇట్టి సంశయమును శేషంబు లేక
పట్టి చేధించ అర్హుడవు నీవు కృష్ణ
అట్టి సంశయములన్ని నీవు కాక
ఎట్లు చేధించెదరు ఎవరు కూడ

వ. వెరుగు చెందిన నరవరునికి కరుణాకరుండిట్లనియె :-

44(40) ఆ యతనికి పార్థ ఏ నాశంబు లేదు
ఈ యిల యందు పరమందు గూడ లేదు
నాయన నా మాట వినుభయము లేదు
కళ్యాణ కర్తలకు యేమి కష్టంబు గాదు

45(41) పుణ్యంబు జేయు వారి జెంత జేరి
అనేక వత్సరములు నచట గడిపి
దాను శుచుల శ్రీమంతుల దాపు జేరి
వినుము సుఖము నుండు విఫల యోగి

46(42) లేక యోగుల యందు దాను కలిగి
చక్క వారి ధీమతుల తోడ పెరుగు
యిక యది కూడ చాల దుర్గభంబు
సుఖము సుజను లైన వారి పాలనంబు

47(43) తిరిగి యట్లు బుద్ధి సంయోగంబు బొందు
కురు నందన పూర్వమందటి యోగమిందు
మరల ప్రయత్నమునతడు దాను చేయు
సరిగ సంసిద్ధిని దాను పొందు కొరకు

48(44) పూర్వాభ్యాసము వలన నతడు
కోరి దలచుకున్న లాగ బడుచు
నరయ యోగ జిజ్ఞాసుడైన యంత
త్వర శబ్ద బ్రహ్మమును దాటి వేయు

49(45) ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్ ॥

49(45) ప్రయత్నమున యత మానుడైన యోగి
దా యగుచు సంశుద్ధ కల్బిష నిర్మలంబు
వేయి జన్మల సంసిద్ధ పరమ స్థితిని
నయముగా బొందు యీ జన్మన గొప్ప దాని

50(46) తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోధికః ।
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ॥

50(46) ఎన్న దపస్వి కన్న మిన్న యోగి
జ్ఞాని కన్నను మిన్న యోగి యంద్రు
కన్న కర్మి కన్నను మిన్న యోగి
కనుక నర్జున నీవు యోగి కమ్ము

51(47) యోగినామపి సర్వేషాం మద్గతేనాన్తరాత్మనా ।
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ॥

51(47) అంత యా యోగులందు జూడ యెవరు
అంతరాత్మ యందు నన్ను నిలిపి యుంచి
అత్యంత శ్రద్ధతో భజియించు చుండ్రు
యుక్తతములు వారని దలతు నేను

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే ఆత్మసంయమయోగోనామ షష్ఠోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు ఆత్మ సుధారణము, తనకు తాను బంధువు శత్రువుయగు రీతులు, యుక్తమార్గము యొక్క ప్రాముఖ్యము, ధ్యానమందు లభించు మహదానందము, బ్రహ్మస్థితి అందిన యోగి బ్రహ్మ, శివుడు, విష్ణువు, అగ్ని మరియు సర్వమునకు విధము, ఆత్మను అరనిగ చేసి ప్రణవముతో మధనము చేసి, పాపము దహించు పురుషుని తీరు, ఆత్మ ద్వారా ఆత్మచే సంయమము యగు తీరు, యోగభ్రష్ముడు మరల యోగ మార్గమందుకొను విధము, యోగి తపస్వి, జ్ఞాని, కర్మి కన్నను శ్రేష్ఠతముడను రహస్యము గల ఆత్మ సంయమమను అరవ అధ్యాయము సంపన్నము.

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ సప్తమో ఽధ్యాయః

విజ్ఞాన యోగః

శ్రీ భగవానువాచ :

1(1) మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః ।
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు ॥

2(2) జ్ఞానం తేఽహం సవిజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః ।
యజ్జ్ఞాత్వా నేహ భూయోఽన్యజ్జ్ఞాతవ్య మవశిష్యతే ॥

3(3) మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥

4(4) భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవచ ।
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ॥

5(5) అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్ ।
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ॥

6(6) ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ ।
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా ॥

7(7) మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ ।
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥

8(8) రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః ।
ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥

9(9) పుణ్యో గన్ధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ ।
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు ఏడవ అధ్యాయము

విజ్ఞాన యోగము

వ. మనసు కుదిరిన మనీషికి మహాత్ముడు మరియు నిట్లనియె :-

1. కోరి నాయందు నాసక్తుడవగుచు పార్థ
చేరి నన్నాశ్రయించి యోగమాచరించ
సరి సంశయము లేక నన్ను యెట్లు
పూర్తి తెలిసికొందు చెపెదను వినుము

2(2) ఆది జ్ఞానమ్ము సువిజ్ఞాన ధనము
మది దెలిసిన ఇహ నిందు నెందు
ఏది దెలియ దగినది యుండబోదు
విదితంబు జేసెద వినుము నీవు

3(3) మనుజులందు సహస్రమందు నొకడు
యత్నించుచుండు సరిగ దా సిద్ధి కొరకు
యత్నించునట్టి యట్టి యా సిద్ధులందు
దాఉ యే యొకడొ దత్వ వేత్త యగును

4(4) చక్క భూమి జలంబు ననలంబు వాయు
నాకాశంబు మరియును మనము బుద్ధి
నింక నహంకారము నది గూడ గలసి
ప్రకృతి విభాగములు నవి అష్ట విధము

5(5) ప్రకృతి యట్టిది వట్టిది నిజము జూడ
మీరి దానికంటె ఉత్తుమంబైన దాని
ధరించి జగమును జీవభూతమైన దాని
పరమ శ్రేష్ఠమైన దాని నెరుగు మిపుడు

6(6) సర్వభూతులు యవి కలుగు చుండు
కారణంబు నందుకు ప్రకృతులు రెండు
నరయ నీజగముల కన్నింటి కెపుడు
నే ప్రభవ ప్రలయ మూలంబు నగుదు

7(7) అన్యంబు నాకన్న పర తరంబు
ధనంజయ లేదు కొంచెమైన
కన్న సూత్రంబువల్ల మణి గణంబు
మణి మాల నా వలన నీ జగంబు

8(8) నీరంబు నందుండు రసము నేను
సూర్య చంద్రుల యందు వెలుగు నేను
సర్వ వేదము లందు ప్రణవ మేను
సర పౌరుషంబు ఖే శబ్దంబు నేను

9(9) ఈ పృథ్వి యందుండు పుణ్య గంధంబు నేను
విభావసమందు దేజ యుష్ణంబు నేను
దాపనుల యందు గల దపంబునేను
యొప్ప సర్వ భూతముల జీవంబు నేను

10(10) బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్ ।
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్ ॥

10(10) సర్వ భూతముల యొక్క బీజంబు నేను
పార్థ సనాతనంబు సర్వమూలంబు నేను
చేరి బుద్ధి మంతుల యొక్క బుద్ధి నేను
మరి దేజస్వుల యందు దేజంబు నేను

11(11) బలం బలవతాం చాహం కామరాగ వివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ॥

11(11) బలము కామ రాగ వివర్జితము యైన
బలవంతులందుండు బలము నేను
యిల భూత కామమధర్మ విరుద్ధమైన
మేలు యట్టిది భూత కామంబు నేను

12(12) యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే ।
మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి ॥

12(12) ఏవి సాత్విక భావంబు గలిగి యుండు
ఏవిమరి రజస్తమములందుయుండు
యవి యన్ని నా వలన కలుగునే గాని
యా వాని యందు నేనంటి యుండ బోను

13(13) త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం జగత్ ।
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్ ॥

13(13) ఈ త్రిగుణముల భావముల యందు
సర్వ జనములు చాల మునిగి యుండి
పరి మోహితమై ఎంత తెలియంగ లేదు
వేరు వాని కన్న నేను మరి అవ్యయంబు

14(14) దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే ॥

14(14) నన్ను వారు దెలియ లేరు ఎల ననిన
గుణ మయము దైవికము నాదు మాయ
కన దాట కష్టంబు నదియు లోతునీరు
విన నా శరణను తెప్పతో దాట గలరు

15(15) న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యన్తే నరాధమాః ।
మాయయాఽపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః ॥

15(15) పాప కృతులు మూఢులు అధమ నరులు
అపహృత జ్ఞానులు మరి అసమ చరులు
తప్పి దానియందు దిగి వారు దాట లేరు
తెప్పలేక ఈదలేక దా మునుగువారు

16(16) చతుర్విధా భజన్తే మాం జనాస్సుకృతినోఽర్జున ।
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥

16(16) అంత సుకృత జనులు వారు నాల్గు తీర్లు
చింతించి భజింతు రర్జున నన్ను వారు
ఆర్తుడు జిజ్ఞాసు మరి దా చూచు జ్ఞాని
అర్థార్థి వీరు వేరు వేరు రీతులు భరతశ్రేష్ఠ

17(17) తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే ।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః ॥

17(17) అందు జ్ఞాని విశిష్ఠమైన వాడు
నిత్య యుక్తుడు ఏక భక్తుడతడు
యత్యంత ప్రియ తముడ జ్ఞాని కేను
నత్యంత ప్రేమ పాత్రుడతడు నాకు

18(18) ఉదారాః సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్ ।
ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥

18(18) ఉదారులు వీరందరు నగుచునున్న
యతడు జ్ఞాని నేనె యని నాదు మతము
యుక్తాత్ముడై మనము స్థిరము నుంచి
యతడు నన్నె గతి యని నమ్ముచుండు

19(19) బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్మాం ప్రపద్యతే ।
వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః ॥

19(19) మరి బహు జన్మముల యంతమందు
సర్వము వాసుదేవ మయమని తెలియునతడు
దుర్లభంబునట్టి మహాత్ముండు నెందు
సరి జ్ఞాన వంతుడై ఎవడు నన్ను పొందు

20(20) కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేఽన్యదేవతాః ।
తం తం నియమమాస్థాయ ప్రకృత్యానియతాస్స్వయా ॥

20(20) వివిధ కామముల జేత దాము హృత జ్ఞానులగుచు
దేవతల వేరు వేరు వారు ప్రపత్తి చేయుచుండ్రు
ఆ వారి వారి నియమములందు యాస్థాయులగుచు
ప్రవృత్తులు దమదమవిచేయుచుండ్రు జనులు

21(21) యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి ।
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్ ॥

21(21) ఏ రూపంబుల దామెవరు యెవరు
నర్చించుటకు శ్రద్ధ దోడ గోరుచుండ్రు
వారి వారికి వేరుగ సరియైన శ్రద్ధ
నరసి యచలముగ నే విధియించు చుందు

22(22) స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధన మీహతే ।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥

22(22) వారు యట్టి శ్రద్ధలందు యుక్తులగుచు
యేరూపముల నైన వారారాధించి యుండ
వారు యా రూపములను పొందు చుండ్రు
వారి శ్రద్ధ ఫలము నే విధియించినట్లు

23(23) అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।
దేవాన్ దేవయజో యాన్తి **సిద్ధాన్యాంతి సిద్ధవ్రతాః** ॥

23(23) అల్పమేధసులకు కలుగు ఫలము
అల్పమై యంతమై పోవుచుండు
దేవతలను దేవవ్రతులు కొలచుచుండ్రు
సిద్ధులను సిద్ధవ్రతులు కొలచుచుండ్రు

24(-) యక్షాన్విద్యాధరాన్యాంతి గంధర్వస్తత్పరాయణా ।
భూతాన్యాత యజోయాంతి మద్భక్తా యాంతిమామికం ॥

24(-) యక్షులను విద్యాధరుల గంధర్వుల గూడ
వారి వారి భక్తులు కొలచుచుండ్రు
కొలతురెవరిని వారిని పొందు చుండ్రు
కొలువ నన్నె దప్పక నన్ను పొందగలరు

25(24) అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే మామబుద్ధయః ।
పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్ ॥

25(24) అవ్యయంబైన అనుత్తమంబైన నన్ను
అవ్యక్తమైన మరి పరమంబైన నన్ను
ఎవరు యాపన్న వ్యక్తిగ తలచుచుండ్రు
ఆవారు బుద్ధి లేక దెలివి లేని వారు

26(25) నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః ।
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్ ॥

26(25) వారు యోగమాయ జేత సమా వృతులు
సర్వజనులకు నేను కనిపించ బడను
పూర్తి నాగూర్చి దెలియరు మూఢ జనులు
యర్జున యజుడ నేను నవ్యయుండ నేను

27(26) వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున ।
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన ॥

27(26) తెలుసు నన్నియు నాకు సమ తీతంబులన్ని
దెలుసు వర్తమానములు భవిష్యములు
దెలుసు నాకు సర్వ ప్రాణములు ఎపుడు
దెలియగ లేరు సంపూర్తిగ నెవరు నన్ను

28(27) ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత ।
సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరంతప ॥

28(27) పుట్టి పుట్టగనే ప్రాణిని పట్టు చుండు
యిష్ట ద్వేషముల వల్ల కలుగు చుండు
గట్టి పగ్గములు ద్వంద మోహములు రెండు
కట్టి సర్వ భూతముల సమ్మోహ పరచు

29(28) యేషాం త్వన్తగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్ ।
తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః ॥

29(28) గట్టు చేర మంచి పనుల జేయుచుండ
వట్టివై పాపములు యంతమును జెందు
గట్టి పగ్గములు ద్వంద మోహములు రెంటి
పట్టు విడిపించి దృఢ వ్రతుడు భజియించు నన్ను

30(29) జరామరణ మోక్షాయ మామాశ్రిత్య యతన్తి యే ।
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్ ॥

31(30) సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః ।
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే విజ్ఞానయోగోనామ సప్తమోఽధ్యాయః

30(29) జరా మరణంబు నుండి మోక్షంబు గొరకు
ఏరు నన్ననాశ్రయించి సరి యత్నించు చుండ్రు
వారు సమస్త యధ్యాత్మంబఖిల కర్మంబు గూడ
పరబ్రహ్మమని సరిగ దెలియగలరు

31(30) అధి భూతంబు దోడ అధి దైవంబు దోడ
అధి యజ్ఞంబు దోడ గూడు నన్ను దెలియు
నతడు ప్రయాణ కాలంబు నందు గూడ
యుక్త జేతసుడగుచు నన్ను దెలిసి యుండు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కొండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు సిద్ధపదము మరియు తత్త్వవేత్త పదము లభించుట చాలా అరుదైన విధము, ఎనిమిది రీతుల ప్రకృతి స్వభావము, ప్రకృతి కన్న పరమోత్తమ స్థితి, సూత్రము మణిమాల తత్వము, మూల తత్వములు, త్రిగుణముల విధము, నాలుగు విధముల సుకృతజనులు, జ్ఞాని యొక్క శ్రేష్ఠత, నేరు విధము మరియు వేరు విధముల అర్చించుట, అవ్యక్తస్థితి, భక్తులు ఎవరిని కొలిచిన వారిని పొందెడి విధము, దృఢవ్రతుని తీరు, బ్రహ్మము గూర్చి ప్రసావన గల విజ్ఞాన యోగమను ఏడవ అధ్యాయము సంపన్నము.

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ అష్టమో ఽధ్యాయః

అక్షర పరబ్రహ్మ యోగః

అర్జున ఉవాచ :

1(1) కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ ।
అధి భూతం చ కిం ప్రోక్తమధిదైవం కిముచ్యతే ॥

2(2) అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన ।
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥

శ్రీ భగవానువాచ :

3(3) అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే ।
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ।

4(4) అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ ।
అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥

5(5) అన్తకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కలేబరమ్ ।
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ॥

6(6) యం యం వాపి స్మరన్ భావం త్యజత్యన్తే కలేబరమ్ ।
తం తమేవైతి కౌన్తేయ సదా తద్భావభావితః ॥

7(7) తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్యచ ।
మయ్యర్పితమనోబుద్ధిర్మామేవైష్యస్యసంశయః ॥

8(8) అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా ।
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచిన్తయన్ ॥

9(-) *యదానద్యః స్యందమానాః సముద్రే*
గచ్ఛంతస్తం నామరూపేవిహాయ ।
తథావిద్వాన్నామరూపాద్విముక్తః
పరాత్పరం పురుష ముపైతి దివ్యం ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు ఎనిమిదవ అధ్యాయము

అక్షర పరబ్రహ్మ యోగము

వ. బ్రహ్మ విద్యాభ్యాసకుండు బ్రహ్మజ్ఞానికి యిట్లనియె :-

1(1) అపుడు శ్రీకృష్ణుని వచనములు విన్నయతడు
రాజ ! పార్థుండు బ్రహ్మజిజ్ఞాసతో అడిగెనిట్లు
బ్రహ్మమనగ నేమి ఆధ్యాత్మ మది యేది
కర్మ మనగ నేమి అధి భూతంబు యేది
నిర్మలుండ జెప్పు అధిదైవంబు యేది
మర్మంబు లేవి పురుషోత్తమ యా రీతులేవి

2(2) అధి యజ్ఞంబు యేది ఈ దేహంబు నందు
అద్దాని గూర్చి యెట్లు పూర్తిగ దెలియ గలరు
యుక్త చేతసులు ప్రయాణ కాలంబు నందు
మధు సూధన యెట్లు దెలియుదురు నిన్ను

వ. బ్రహ్మ జ్ఞాని బ్రహ్మ జిజ్ఞాసున కిట్లనియె :

3(3) అందురు అక్షర పరమంబును బ్రహ్మంబు యనుచు
అందురు స్వభావమును మరి ఆధ్యాత్మమనుచు
భూతభావంబులకు ఉద్భవ కారకంబునేది
నేది విసర్గమై నుండును నది కర్మంబునంద్రు

4(4) క్షరభావంబేది యది అధి భూతంబు నంద్రు
పురుషుండు నతని నధిదైవంబు నంద్రు
మరియీ దేహమున నన్నె అధియజ్ఞుడంద్రు
అరయు దేహభృతాంవర వాని విధము లిట్లు

5(5) అంత సమయమున దానెవరు సరిగ నన్ను
మది దలచుచు కలేబరము విడిచివెడలు
యతడు నారూపమును సరిగ చెందు చుంద్రు
ఎంతయు సంశయము వలదు దాని యందు

6(6) అంత సమయమందు దానెవడు దేని దేని
మది దలచుచు కలేబరము విడచి వెడలు
యతడు యా యా రూపముల పొందు చుంద్రు
కౌంతేయ వాని భావ భావితంబు వల్ల నతడు

7(7) కాన సర్వ కాలములందును నీవు నరయ
నన్ను స్మృతియించుచు చేయు యుద్ధంబు గూడ
మనము బుద్ధి నాకు యర్పితమైనందు వల్ల
నన్ను పొందగలవు నీవు సంశయము లేదు

8(8) అభ్యాస యోగ యుక్తుడైన మనుజుడగుచు
అన్యములందు నాసక్తి లేని మనము చేత
దివ్యుడైన ఆత్మస్థితుడైన పరమపురుషు
అవ్యయుని చింతించ పరమంబు పొందు

9(-) **ఎట్లు నదులు ప్రవహించుచు తమ నామరూపములు విడిచి**
పోవుచు అంతమున సముద్రమునందు కలియుచుండు
అట్లు విద్వాంసుడు శుద్ధాత్మ తన నామరూపములు వదిలి
దివ్యమైన పరాత్పర పురుషునందు కలిసిపోవుచుండు

10(9) కవిం పురాణమనుశాసితార
మణోరణీయాంసమనుస్మరేద్యః ।
సర్వస్య ధాతారమచిన్త్యరూప
మాదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥

10(9) కవి యెవ్వడు పురాణుండెవ్వడు యనుశాసితారుండెవ్వడు
మెవ్వడణువు నందణువు ననుస్మరించ దగు వాడెవ్వడు
సర్వస్వ ధాత దానెవ్వడు నచింత్య రూపుండెవ్వడు
యెవ్వడాదిత్యవర్ణుడు తమసమునకు యావల యెవ్వడు

11(10) ప్రయాణకాలే మనసాచలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ ।
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్
స తం పరం పురుషముపైతి దివ్యమ్ ॥

11(10) వానినంతమున యోగ బలము గూడి
మనము నచలముండ యుక్త భక్తి జేసి
ప్రాణంబు భ్రువుల మధ్యమున నిలిపి
మనుజుండు దివ్యంబు పరమంబు బొందు

12(11) యదక్షరం వేదవిదో వదన్తి
విశన్తి యద్యతయో వీతరాగాః ।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే ॥

12(11) వేద విదుల వదింతురు దేనిని నక్షరంబనుచు
యతులు ప్రవేశింతురు దేనిని వీత రాగులగుచు
బుధులు ఇచ్ఛింతురు దేనిని బ్రహ్మచర్యులగుచు
పదము నట్టి దాని ప్రవచింతు సంగ్రహమ్ము నిపుడు

13(-) *యచ్చ వాచా నాభ్యుదితమభ్యుద్యతే చ యేన వాక్ ।*
తదేవ బ్రహ్మ తద్విద్ధి నేదం యదిదముపాసతే ॥

13(-) ఏ దేనిని వాక్కులు తెలుపంగ లేవు
ఏ దేని వల్ల వాక్కులు తెలుపగలవు
అదియే బ్రహ్మము నీవు తెలియుకాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

14(-) *మనుతేయన్న మనసా యేనాహశ్చ మనో మతం ।*
తదేవ బ్రహ్మ తద్విద్ధి నేదం యదిదముపాసతే ॥

14(-) ఏ దేనిని మనసు గుర్తించ లేదు
ఏ దేని వల్ల మనసు గుర్తించగలదు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

15(-) *యచ్చక్షుషా నపశ్యతి యేన చక్షూంషి పశ్యంతి ।*
తదేవ బ్రహ్మ త్వంవిద్ధి నేదం యదిదముపాసతే ॥

15(-) ఏ దేనిని కన్నులు కానంగ లేవు
ఏ దేని వల్ల కన్నులు కానగలవు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

16(-) *శ్రుణోతి యన్నశ్రోత్రేణ యేనశ్రోత్రమిదం శ్రుతం ।*
తదేవ బ్రహ్మ త్వంవిద్ధి నేదం యదిదముపాసతే ॥

16(-) ఏ దేనిని శ్రోత్రములు వినుచుండ లేవు
ఏ దేని వల్ల శ్రోత్రములు వినుచుండ గలవు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

17(-) *ప్రణీతి యన్న ప్రాణేన ప్రాణః ప్రణీయతే యతః ।*
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥

17(-) ఏ దేనిని ప్రాణము ప్రణీతము చేయలేదు
ఏ దేని వల్ల ప్రాణము ప్రణీతము చేయగలదు
అదియె బ్రహ్మము నీవు తెలియు దాని
ఇది కాదు ఉపాసించెదరు దేని

18(-) *ఏతద్వ్యేవాక్షరం బ్రహ్మ దేవామృతం పరమ్ ।*
ఏతద్వ్యే వాక్షరం జ్ఞాత్వా యోయదిచ్ఛేతదాప్నుయాత్ ॥

18(-) ఇదియె నిశ్చయము అక్షరము బ్రహ్మ
ఇదియె నిశ్చయము అమృతము పరము
ఈ దీనిని అవ్యయమును తెలియు చుండు నెవరు
ఏ దేనిని ఇచ్ఛించునది యతని దగును

19(-) *ఏతదాలంబనం శ్రేష్ఠమేతదాలంబనం పరమ్ ।*
ఏతదాలంబనం జ్ఞాత్వా ప్రాప్నోతి పరమం పదమ్ ॥

19(-) ఈయవలంబనము శ్రేష్ఠమ్ము చూడ
ఈయవలంబనము పరము గూడ
ఈయవలంబనము ఎవరైన తెలిసికొనగ
పరమ పదము ప్రాప్తమ్ము చేసికొనును

20(12) సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్యచ ।
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమాస్థితో యోగధారణామ్ ॥

20(12) బ్రహ్మమగు ఓంకారము చేయుచుండి
దేహములనన్నిట నున్న నన్ను దలచి
దేహము నెవరు ద్యజియించుచుండ్రు
మహాత్ముడైనతడు పరమ గతిని పొందు

21(13) ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్ ।
యః ప్రయాతి త్యజన్దేహం స యాతి పరమాం గతిమ్ ॥

21(13) సతత మనన్య జేతసుడచు నన్ను
నిత్యంబు యెవడు స్మరియించు చుండు
నిత్యయుక్తుడైన యోగి యనుచు నెవడు
పార్థ నేను వానికి జాల సులభ మగురు

22(-) *తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణోవాంగ్మనశ్చ సః ।*
తత్సత్యమమృతం చైవ తద్విద్ధి భరతర్షభ ॥

22(-) *అదియె ఈ అక్షరము బ్రహ్మ*
అదియె ప్రాణము మనసు గూడ
అదియె సత్వము అమృతమ్ము గూడ
భరతశ్రేష్ఠ ! దీనిని నీవు తెలియువోయి

23(-) *ప్రణవో ధనుః శరోహ్యాత్మా, బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే ।*
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్ ॥

23(-) *ప్రణవమ్ము ధనువుగాను ఆత్మశరము గాను*
బ్రహ్మమును దానికి లక్ష్యమ్ము గాను
అప్రమత్త తన వేయవలయు
శరము వలె తన్మయత్వమ్ము యగును

24(-) *ధనుర్గృహీత్వైవమిదం మహాస్త్రం*
శరం హ్యుపాసనశితం విధాయ ।
ఆయమ్యతద్భావ గతేన ధీరో
లక్ష్యం తదేవాక్షర మిత్యవైహి ॥

24(-) *ధనువు చేత గొని దీని మహాస్త్రమైన దాని*
శరమును, జ్ఞానముతో పదునైన దానిని, సంధానమ్ము చేసి
మనస్సు నారిని బుద్ధితో లాగి ఆయమమ్ము చేసి
ధీరుండు లక్ష్యము యా అక్షరమని తెలియవలయు

25(14) అనన్యచేతాస్సతతం యో మాం స్మరతినిత్యశః ।
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః ॥

25(14) పరమ సంసిద్ధిని దాము జెంది
చేరి నన్ను మహాత్ములైన వారు
మరి దుఃఖాలయమశాశ్వతంబు
మారు జన్మను తిరిగి పంద బోరు

26(15) మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్ ।
నాప్నువన్తి మహాత్మానస్సంసిద్ధిం పరమాం గతాః ॥

26(15) కన బ్రహ్మావరకుండెడి లోకంబు లెల్ల
పునరావర్తన మర్జున కల్గించు చుండు
కాని నన్ను బొందిన మహాత్ముడైన వాడు
పునర్మజన్మ విడిచి నన్ను కలియు చుండు

27(16) ఆ బ్రహ్మభువనాల్లోకాः పునరావర్తినోఽర్జున ।
మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే ॥

27(16) సహస్ర యుగపర్యంతము బ్రహ్మదినము
సహస్ర యుగ పర్యంతమును బ్రహ్మ రాత్రి
సహస్రముల రెండింటి సహోరాత్రముల
గహనముల దెలియ దెలియు వెలుగు నీడ

28(17) సహస్రయుగపర్యన్తమహర్యద్బ్రహ్మణో విదుః ।
రాత్రిం యుగసహస్రాన్తాం తేఽహోరాత్రవిదో జనాः ॥

28(17) ప్రారంభము బ్రహ్మ దినము యగుచుండునపుడు
సర్వ వ్యక్తము నవ్యక్తమున ప్రభవించు చుండు
మరి బ్రహ్మ రాత్రి దరిజేరు సమయంబు నందు
సర్వ వ్యక్తము లవ్యక్తమున లీనమగుచునుండి

29(18) అవ్యక్తాద్వ్యక్తయః సర్వాः ప్రభవన్త్యహరాగమే ।
రాత్र్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥

29(18) సర్వ భూతముల కర్మంబు వలన
మరల మరల పుట్టి పోవు చుండు
పార్థ దినాగమమున ప్రభవించు చుండి
రాత్రి యందు లీన మగుచు నుండి

30(19) భూతగ్రామస్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే ।
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే ॥

30(19) అవ్యక్తము కన్న పరమైన దేది
అవ్యక్తమున గూడ నది యుండునేది
సర్వ సనాతంబైన సద్వస్తువేది
సర్వము నాశంబైన నది నాశంబు గాదు

31(20) పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్సనాతనః ।
యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి ॥

31(20) దేని నవ్యక్త మక్షరంబని యంద్రు విదులు
దేని పరమమైన గతి యని యంద్రు మునులు
దేనిని ప్రాప్తమంది మరల నివర్తించ బడరు
దానిని పరమ ధామంబు నా స్థానంబు

32(21) అవ్యక్తోఽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్ ।
యం ప్రాప్య న నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥

32(21) భూతము లంతస్థితంబు యేని యందు
ఇది యంత వ్యాపించి యుండు నెవరు
యతడు పరమ పురుషుండు వినుము
భక్తి యనన్యమైనంత లభ్యంబు యగును

33(22) పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ।
(-) యంప్రాప్య నపునర్జన్మ లభతే యోగినోఽర్జున ॥

33(22) ఆ పరమ పురుషుండు పార్థ !
లభించు ననన్య భక్తి వలన
(-) ఎవరు ప్రాప్తించినంత అర్జున !
యోగులకు ఇక పునర్జన్మ లేదు

34(22) యస్యాన్తఃస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్ ।

34(22) ఎవరి లోపల నుండు భూతములు యన్ని
ఎవరియందు ఇది అంతయు ప్రతిష్ఠితమ్ము

35(23) యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః ।
ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ ॥

35(23) ఎవరు యే యోగులు యేకాలమందు వెడల
ఆవృత్తి ననావృత్తిని దా పొందుచుండ్రు
యా విధములా కాలములవి నీకు నిపుడు
ప్రవచించెదను నేను విను భరత శ్రేష్ఠ

36(24) అగ్నిర్జ్యోతిరహశ్శుక్ల షణ్మాసా ఉత్తరాయణమ్ ।
తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥

36(24) జ్యోతి యగ్ని దినము శుక్లపక్షంబు లింక
ఉత్తరాయణంబును వీని మార్గంబులందు
నతడు పోవుచుండు నెవరు బ్రహ్మ విదుడు
పొందు చుండును బ్రహ్మమును దప్పకుండ

37(25) ధూమో రాత్రిస్తథా కృష్ణష్షణ్మాసా దక్షిణాయనమ్ ।
తత్ర చాన్ద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే ॥

37(25) రాత్రంబు ధూమంబు కృష్ణ పక్షంబులింక
యా దక్షణాయనంబు వాని మార్గంబులందు
నతడు పోవుచుండు నెవడు ప్రచ్ఛాయ చెంది
దా దరలి వచ్చుచుండు దగిలి చక్రంబు నందు

38(26) శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే ।
ఏకయా యాత్యనావృత్తిమన్యయాఽఽవర్తతే పునః ॥

38(26) వెలుగు జీకట్ల పక్షములు రెండు
కల్గి యీ జగమున శాశ్వతంబు యుండు
వెలుగు మార్గములు నివృత్తి జేయ
కల్గ జేయు నావృత్తిని చీకట్ల తోవ

39(27) నైతే సృతీ పార్థ జానన్యోగీ ముహ్యతి కశ్చన ।
తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున ॥

39(27) ఈ రెండు దోవలు తెలియువాడు
అరయ మోహమెపుడు చెందలేడు
సర్వ కాలములందు కనుక నీవు
అర్జున యోగ యుక్తుడవు కమ్ము

40(28) వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
అక్షరపరబ్రహ్మయోగోనామ అష్టమోఽ ధ్యాయః

40(28) వేదంబు యజ్ఞంబు దపంబు లందు
సద్దానమందు యే పుణ్య ఫలము లుండు
అతడు యోగి వాని నతిక్రమించి యుండు
ఆద్యంబు పరమ స్థానంబు పొందు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీకరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు బ్రహ్మము, అధ్యాత్మము, కర్మ, అధిభూతము, అధిదైవము, అధియజ్ఞము, ప్రయాణ కాలమున బ్రహ్మయుతుడై యుండు విధము, బ్రహ్మయుతుడై యుండు విధము, ఇంద్రియములు దేనిని నడుపలేవో, కాని దేని వలన ఇంద్రియములు నడుస్తాయో నదియే బ్రహ్మము అనే సత్యము, బ్రహ్మము అనే లక్ష్యమును ప్రణవము అనే ధనస్సు మరియు ఆత్మ అనే శరముతో సాధించే విధము, నదులు సముద్రములో నామ రూపములు మాసి కలియు రీతి, బ్రహ్మజ్ఞాని శరీరము వదలబడిన తరువాత పేరు, రూపు వదిలి పరాత్పరునిలో కలియు విధము, ఓంకారము యొక్క పరమస్థితి మరియు ఆత్మస్థితి, భూతముల యొక్క రాకపోకలు, వెలుగు చీకట్ల తోవలు మరియు పరమస్థానమును పొందు విధములు గల
అక్షర పరబ్రహ్మ యోగమను ఎనిమిదవ అధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ నవమో ఽధ్యాయః

రాజవిద్యా రాజగుహ్య యోగః

శ్రీ భగవానువాచ :

1(1) ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయతే ।
జ్ఞానం విజ్ఞానసహితం యజ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥

2(2) రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్ ।
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్ ॥

3(3) అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరన్తప ।
అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసారవర్త్మని ॥

4(4) మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా ।
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః ॥

5(5) న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ ।
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥

6(6) యథాఽఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్ ।
తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ ॥

7(-) ఏవం హి సర్వభూతేషు చరామ్యనభిలక్షితః ।
భూతప్రకృతిమాస్థాయ సహచైవ వినైవచ ॥

8(7) సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్ ।
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥

9(8) ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః ।
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు తొమ్మిదవ అధ్యాయము

రాజవిద్యా రాజగుహ్య యోగము

వ. పరమ పురుషుడు సర్వోత్తమునకు యిట్లనియె :-

1(1) నీవు యిక విను గుహ్య తమము నిపుడు
ప్రవచించెదను ప్రేమ ననసూయ నీకు
ఏ విధము జ్ఞానంబు మరి సువిజ్ఞాన మదియ
ఎవరైన దెలియ దేనిని కలుగు .మోక్షంబు

2(2) ఆ విద్య రాజ విద్య గుహ్య రాజంబు
పవిత్రంబు మరియు నుత్తమంబు
నవ్యయంబు సుఖము యోగ్యంబు
సువిద్య స్వయము నెర్చ దగు ధర్మవిద్య

3(3) ఏరు ఈ ధర్మమున శ్రద్ధ లేని వారు
వారు పరంతప తెలియలేని వారు
చేరి మృత్యు సంసార మార్గంబు నందు
మరి నన్ను పొందకనె దిరుగువారు

4(4) అవ్యక్త మూర్తి అక్షయ బ్రహ్మమైన నేను
సర్వ జగముల వ్యాపించి యందు నెపుడు
సర్వ భూతములు నాయందు యుండు జూడ
యవస్థితుడును గాను నేను యావాని యందు

5(5) సర్వ భూతములు యవి నాయందు లేవు
ఐశ్వర్యంబైన నా యోగ మహిమ జూడు నీవు
భావనంబు భూతములు నా యాత్మ నందు నైన
సర్వ భూత భర్త నా యాత్మ భూతస్థంబెంత గాదు

6(6) యిల వాయువు గొప్పది సర్వత్ర చారణంబు
యట్లు సర్వ భూతములు నా యందు నుండు
కలుగు సర్వ భూతములు నా వలన వినుము

7(-) అట్లె సర్వభూతములందు చరింతు నేను
కనిపించకుండి లక్ష్యము గాకుండి కూడ
భూత ప్రకృతినాశ్రయించి యుందు నేను
వానితోడ లోన కూడ మరి బయట కూడ

8(7) సర్వ భూతములు నీవు కౌంతేయ జూడ
క్షరమగుచు నుండి కల్ప క్షయము నందు
నా ప్రకృతి యందు నంత యిమిడి యుండు
తిరిగి కల్పాది నేను వాని సృజియించుచుండు

9(8) ప్రకృతి వశంబులు నవియు గాన
నా ప్రకృతిని నేనవష్ఠంబు జేసి
నే సృజియించుదు మరల మరల
సర్వ భూతములను తడవ తడవ

10(9) న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనంజయ ।
ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు ॥

10(9) మరి యధ్యక్షుడనై నేను యుండ
నేనుదాసీను వలె నాసీనుడగుదు
నన్ను ఆ కర్మము యెపుడు గూడ
ధనంజయ యింతయు బంధించ లేదు

11(10) మయాఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ ।
హేతునానేన కౌన్తేయ జగద్విపరివర్తతే ॥

11(10) మరి యధ్యక్షుడనై నేను యుండ
ప్రకృతి సృజియించు చుండు
చరాచరము నంతయును గూడ
పరివర్తించుచుండు జగము యంత

12(11) అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్ ।
పరం భావమజానన్తో మమ భూతమహేశ్వరమ్ ॥

12(11) అవివేకులు నా గూర్చి మూఢ జనులు
అవతారి యైన మనుష్య రూపి యైన
సర్వ భూతమహేశ్వరుండనైన నన్ను
అవమానంబు జేయుచుండు వారు

13(12) మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః ।
రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః ॥

13(12) మోఘాశా పరులు మోఘ కర్మము జేయు వారు
మోఘ జ్ఞానులు మోహమును జెందు వారు
యజ్ఞాన జనులు మరియు బుద్ధి లేని వారు
ప్రకృతులు యసుర రాక్షస మగుచు చెలగు వారు

14(13) మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః ।
భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥

14(13) మహాత్ములు వారు మంచి పనులు చేయు వారు
మహా జ్ఞానులు మోహంబు యంత జెంద లేరు
మహా జనులు మరి నాయందు బుద్ధి కలుగు వారు
మహా దివ్య ప్రకృతి కల్గి పార్థ నన్ను భజించువారు

15(14) సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః ।
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే ॥

15(14) కీర్తించు వారు కీర్తనల వారు
నిత్య యుక్తులై యజియించువారు
యత్నించువారు ధృఢవ్రతులు
భక్తి తోడ నమస్కరించు వారు

16(15) జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే ।
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥

16(15) ఇక జ్ఞాన యజ్ఞమున నుపాసించువారు
ఏకత్వంబున పృథక్వంబు చూచువారు
పెక్కు విధముల నన్ను పూజించు వారు
నిక్కము విశ్వతో ముఖుడు నన్ను చేరు వారు

17(16) అహం క్రతురహం యజ్ఞః స్వధాహమహమౌషధమ్ ।
మన్త్రోఽహమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్ ॥

17(16) నేను క్రతువును యజ్ఞంబు నేను
నేను పిండంబు నౌషధంబు నేను
నేను మంత్రంబు నాజ్యంబు నేను
నేను యగ్నియును హుతంబు నేను

18(17) పితాహమస్య జగతో మాతా ధాతా పితామహః ।
వేద్యం పవిత్ర మోంకార ఋక్సామయజురేవ చ ॥

18(17) నేను తండ్రిని నేను తల్లియును
నేను ధాతను నేను తాతయును
నేను పవిత్ర నేను మేను బ్రహ్మ
నేను వేదములు నేను వేద్యమ్ము

18.అ. మానము నేను నేను మాన్యమ్ము
మౌనము నేను నేనునమౌనమ్ము
ముని నేను మణి నేనుజిన నేనుమన్ను
నీనమము మనము నేను నన్ని నేను

18.ఇ. నాన్న నేను నన్న నేను నన్ని నేను
నాన్న నాన్న నేను నౌను నన్ని నేను
నున్నాను నిన్ను నెన్నిన నేను నాన
నిన్ని నన్ని నేను నెన్నినైన నేను

19(18) గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్ ।
ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్ ॥

19(18) గతియు ప్రభువును సాక్షి నేను
భర్త శరణంబు నివాసంబు నేను
ఆద్యంబు ప్రభవ ప్రలయ స్థానమేను
నిధానంబవ్యయంబు బీజింబు నేను

20(19) తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున ॥

20(19) ముందు తపింప జేతు నేను
యంత వర్షము కురుపింతు నేను
మృత్యువమృతంబు నేను
సత్యాసత్యంబు సర్వంబు నేను

21(20) త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా
యజ్ఞై రిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే ।
తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోక
మశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్ ॥

21(20) మువ్వేదములు నేర్చి మరిసోమంబు ద్రివి
పాపములు తమవి పూతమైన వారు
యజ్ఞముల జేయించి యాగముల జేసి
స్వర్గము కొరకై సరిగ ప్రార్థించువారు
పుణ్యములను దాము పెక్కింటి జమ జేసి
సురేంద్ర లోకమున సుఖమందు వారు
దివ్య లోకమును దివ్య స్థానములు జేరి
దివ్య భోగమును దామనుభవించు వారు

22(21) తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ।
ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా
గతాగతం కామకామా లభన్తే ॥

22(21) వారు విశాల స్వర్గము ననుభవించి
తరిగి పుణ్యములు క్షీణించినంత
చేరుచుందురు మరల భువికి
కోరికలనంటి త్రిధర్ములు తిరుగు చుండ్రు

23(22) అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥

23(22) ఏరు అనన్యచింతన లేక నన్ను
పర్యుపాసించు చుండు జనులు
నిత్యాభియుక్తులైన యట్టి
వారి యోగ క్షేమము వహింతు నేను

24(23) యేఽప్యన్యదేవతాభక్తి యజన్తే శ్రద్ధయాన్వితాః ।
తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్ ॥

24(23) ఏరు వేరు వారిని భక్తి తోడ
చేరి యజింతురు శ్రద్ధగూడి
వారు గూడను కౌంతేయ నన్ను
మరి అవిధిగ యజించు వారు జూడ

25(24) అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ ।
న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే ॥

25(24) సర్వ యజ్ఞములకు భోక్త నేను
సర్వ యజ్ఞముల ప్రభువు నేను
సరిగ యట్లు నన్ను తెలియ లేని వారు
మరల చక్రంబున దగులువారు

26(25) యాన్తి దేవవ్రతా దేవాన్ పిత్రూన్ యాన్తి పితృవ్రతాః ।
భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్ ॥

26(25) సరి దేవ వ్రతులకు దేవతలు దొరుక
చేరి దేవ వ్రతులకు పితరులు దొరుక
మరి భూత భక్తులకు భూతములు దొరుక
చేరి నన్ను యజియించిన నన్ను పొందుచుండ్రు

27(26) పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః ॥

27(26) పత్రంబు పుష్పంబు ఫలము తోయంబు
అంతయు శ్రద్ధతోడ నాకు అర్పించు నెవరు
భక్తి తోడ యట్టి ప్రయత్నాత్ముడిచ్చినట్టి
ఇంత యైన ప్రీతితోడ నేను స్వీకరింతు

28(27) యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్ ।
యత్తపస్యసి కౌన్తేయ తత్కురుష్వ మదర్పణమ్ ॥

28(27) నీవు జేసెడి పనులు నీ భోజనంబు
నీవు జేయు హోమంబు నీదు దానంబు
నీవు జేసెడు తపము నీ వన్ని గూడ
నీవు నాకు యర్పణము జేయుచుండు

29(28) శుభాశుభఫలై రేవం మోక్ష్యసే కర్మబన్ధనైః ।
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి ॥

29(28) ఆ రీతి సన్న్యాస యోగ యుక్తాత్ముడైన నీవు
చేరి శుభ ఫలములు కల్గించుచుండు
కర్మ బంధముల నుండి మోక్షంబు చెంది
మరి విముక్తుడవై నన్ను తప్పక పొంద గలవు

30(29) సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః ।
యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ ॥

30(29) సర్వ భూతములు చూడ సమము నాకు
ఏరి యందును ద్వేషము ప్రియము లేదు
ఏరేరు భక్తితో నన్ను సేవించు వారు
వారి యందు నేను తప్పక చేరి యుందు

31(-) ***అచింత్యమవ్యక్త మనంత రూపం***
శివం ప్రశాంతమమృతం బ్రహ్మయోనిం ।
తమాదిమధ్యాంత విహీనమేకం
విభుంచిదానంద మరూప మద్భుతం ॥

31(-) ***అచింత్యమవ్యక్తమైన వాని***
అనంతరూపము శివమైన వాని
ప్రశాంత మమృతమై వాని
ఆదిమధ్యాంత విహీనమైన వాని
ఏకంబు విభువుయైన వాని
చిదానందమై తేజిల్లు వాని
అరూపమద్భుతమైన వాని

32(-) ***ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం***
త్రిలోచన నీలకంఠం ప్రశాంతం ॥
హృత్పుండరీ విరజం విశుద్ధం
సచింత్య యేద్ బ్రహ్మరూపం విశోకం ॥

32(-) ***త్రిలోచన ఉమాసహిత ప్రభువుయైన వాని***
నీలకంఠేశ్వర పరమేశ్వర ప్రశాంతుడైన వాని
విరజము, విశుద్ధము, విశోకము బ్రహ్మమైన వాని
హృత్పుండరీకమున బాగుగ ధ్యానించ వలయు

33(30) అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మన్తవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః ॥

33(30) దురాచారము చేయు వాడు యైన
చేరి యనన్య భక్తి నన్ను భజించు నెవరు
స్థిరమైన చిత్తము తో నుండు కనుక
పరమ సాధువని దలుప బడును

34(31) క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి ।
కౌన్తేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి ॥

34(31) కొద్ది కాలమున ధర్మాత్ముడగుచు
శాంతి శాశ్వతంబైన దాని పొందుచుండు
కౌంతేయ మనమున నిశ్చయించు
నాదు భక్తుడెవడును నష్ట పడడు

35(32) మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః ।
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాన్తి పరాంగతిమ్ ॥

35(32) పుణ్యాత్ముల బ్రహ్మవిదుల గూర్చియిక చెప్పనేల
నన్ను పూజించు రాజర్షుల గూర్చియు చెప్పనేల
యనిత్య యసుఖంబైన లోకమును చెంది యున్న
ధనంజయ నీవెపుడు నన్ను భజియించు చుండు

36(33) కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా ।
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్ ॥

37(34) మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి యుక్తైవమాత్మానం మత్పరాయణః ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
రాజవిద్యా రాజగుహ్యయోగోనామ నవమోఽధ్యాయః

36(33) మరి పాప జన్మమును చెంది యున్న వారు
అరయ మేమిజేయక యూరకున్న వారు
వారు వీరనక యందరును నన్ని తీర్ల వారు
చేరి నన్నాశ్రయించి పరమ గతిని పొంద గలరు

37(34) మనము నాకు నిచ్చి నాభక్తుడవు కమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
వినుయుక్తాత్ముడవు నాయందు నీవు కమ్ము
కను నా పరాయణుడవై నీవు నన్ను పొందు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు పరమాత్మ సర్వాత్మయై అన్నింటియందు మరియు పరమాత్మ యందు అన్ని యుండు విధము, పరమాత్మ అన్నింటియందు మరియు అందరియందు, లోన, బయట గుర్తుపట్టబడకుండానే చలించు విధము, సర్వభూతముల పుట్టు గిట్టు, మూఢజనుల అజ్ఞానము, మహాత్ముల జ్ఞానము, పరమాత్మ యొక్క సర్వనిర్వహణ మరియు సర్వాంతర్యామి రీతి, దివ్యభోగముల క్షర స్వభావము, అనంత, అవ్యక్త అరూపస్వరూపులైన ఉమాపరమేశ్వరుల (ఉ,మ,అ మరియు అ,ఉ,మ) అద్భుత విధము, సమర్పణాయుత భక్తి, పరమాత్మ పరాయణత గల రాజవిద్యా రాజగుహ్య యోగమను తొమ్మిదవ అధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ దశమోఽధ్యాయః

విభూతి యోగః

శ్రీ భగవానువాచ :

1(1) భూయ ఏవ మహాబాహో శ్రుణు మే పరమం వచః ।
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥

2(2) న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః ।
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః ॥

3(3) యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్ ।
అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే ॥

4(4) బుద్ధిర్జ్ఞాన మసమ్మోహః క్షమా సత్యం దమశ్శమః ।
సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవచ ॥

5(5) అహింసా సమతా తుష్టిస్తపో దానం యశోఽయశః ।
భవన్తి భావా భూతానాం మత్తఏవ పృథగ్విధాః ॥

6(6) మహర్షయస్సప్త పూర్వే చత్వారో మనవస్తథా ।
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః ॥

7(7) ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః ।
సోఽవికమ్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః ॥

8(8) అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే ।
ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః ॥

9(9) మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్ ।
కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తి చ ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పదియవ అధ్యాయము

విభూతి యోగము

వ. పరమానందమున వినుచున్న సరోత్తమునకు పరమగురువిట్లనియె :

1(1) కానుచుంటి నిపుడు మహాబాహు
యీ నా వాక్యములు నీకు ప్రియములాయె
విను పరమ వచనములు చెప్ప బోదు
నేను హితకాముడను నీకు గాద

2(2) సురలు దెలియలేరు మహా ఋషులు గూడ
వారు నాదు ప్రభవమును యెంత జూడ
మరి మొదటి వాడను నేను యా వారి కన్న
సుర గణము కన్న మహా ఋషులకన్న

3(3) అరయు అజుడ అనాది యని ఎవరు నన్ను
సర్వలోక మహేశ్వరుడనుచు గూడ నన్ను
సర్వము దెలిసి యసమ్మూఢుడై యున్నవాడు
సర్వ పాపముల సరిగ విడిచి యున్నవాడు

4(4) అసమ్మోహము జ్ఞానంబు బుద్ధి
క్షమా సత్యము దమము శమము
సుఖ దుఃఖములు భవము నాశంబు
భయము నభయము రెండు మరియు

5(5) అహింసా సమత్వము మరియు తుష్టి
యశోయశము దానంబు తపము
వివిధములైన యీ భావంబులన్ని
భూతములకు నావల్ల కల్గుచుండు

6(6) సురఋషులుల నలుగురు మరి సప్త ఋషులు
మరియు మనువులు పదునాలు పూర్వులైన వారు
సర్వలోక ప్రజలందరికి మూలమైన వారు
వారు నా మానస జాతులు నా భావంబు దారు

7(7) ఏరు తెలియుచుండ్రు విభూతి నాది
ఏరు దెలియచుండ్రు యోగంబు నాది
వారు నచల యోగంబు చెందు వారు
మరి సందేహము వలదు యిందు నీకు

8(8) సర్వమునకు నేను ప్రభువు
సర్వము నా వల్ల వర్ధిలుచుండు
ఈ రీతి దెలిసి బుధులు నన్ను
మీరి భావమున పూజింతు రెల్ల

9(9) మనము నిచ్చి నా యందు ప్రాణంబులుంచు వారు
నన్ను గూర్చి పరస్పరమును బోధించు కొనెడి వారు
వినుచు చెప్పుచు నాకథలు మరియు వారు
యానందముగ తృప్తి చెందుచు యుండు వారు

10(10) తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ ।
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే ॥

10(10) సతత యుక్తులై యుండు వారు
ప్రీతి పూర్వకముగ భజించు వారు
ఆత్మ భవుడ నన్ను పొంద గలుగు
బుద్ధి యోగము నేనిచ్చుచుందు

11(11) తేషామేవానుకమ్పార్థ మహమజ్ఞానజం తమః ।
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ॥

11(11) అనుకంపార్థుడ నగుచు వారలందు
నేను యాత్మ భావస్థుడనగుచు నుండి
జ్ఞాన దీపంబు వెలిగించు చుందు
విను అజ్ఞానజంబైన తమము పార

అర్జున ఉవాచ :

వ. పరమానందము జెంది నరోత్తముడిట్లనియె

12(12) పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్ ।
పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్ ॥

12(12) పరబ్రహ్మము నీవు పరంధామము నీవు
పవిత్రంబు నీవు పరమంబు నీవు
పురుషుడవు నీవు పరమాత్మయు నీవు
దివ్యుడవు నీవు దైవంబు నీవు
అజుడవు నీవు ఆది దేవుడవు నీవు
విభుడవు నీవు విక్రమంబు నీవు
అన్నిచోట్ల యుండు అంత రంగము నీవు
అన్నింటి కావల అవ్యయంబు నీవు

13(13) ఆహుస్త్వాం ఋషయస్సర్వే దేవర్షిర్నారదస్తథా ।
అసితో దేవలో వ్యాసస్స్వయం చైవ బ్రవీషి మే ॥

13(13) చాల చెప్పిరట్లు సర్వ ఋషులు
దేవర్షినారదుడు కూడనట్లు చెప్పె
అసిత దేవల వ్యాసులు చెప్పిరట్లు
నట్లుయే చెప్పితివి నీవు శాశ్వతుండ

14(14) సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ ।
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా న దానవాః ॥

14(14) మరి నీ మాట కేశవ సత్యమని దలతు
వారు దేవతలు దానవులు మొదలైన వారు
చేరి మీ నిజస్వరూము దెలియ లేరెపుడు
నిరాకారివి నీవు మరి సాకారి నీవు

15(15) స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ ।
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే ॥

15(15) నీ రీతులు నీవె దెలిసి యుండెదవు
పురుషోత్తమ నీకు అన్నియును దెలియు
సర్వ భూతముల భావించు భూతేషుడీవు
మరి నీవు జగత్పతివి ఓ దేవదేవ

16(16) వక్తు మర్హస్యశేషేణ దివ్యాహ్యాత్మ విభూతయః ।
యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి ॥

16(16) ఏ విభూతులచే యెందెందు యుందు
యెందెందుయుందు వందందు పొందు
దివ్యమైనట్టి వాటి పొందైన విధము
అందముగ దెలుపుటకు అర్హుడవు నీవె

17(17) కథం విద్యామహం యోగింస్త్వాం సదా పరిచిన్తయన్ ।
కేషుకేషు చ భావేషు చిన్త్యోఽసి భగవన్మయా ॥

17(17) ఎక్కడెక్కడ నీవు యుందు వనుకొందు
ఎక్కడెట్లు నిన్ను పరిచింతుంచుచుండు
భగవంతుడా చెప్పు నీవున్న సందు
యోగేశ్వరా చెప్పు ఎందు నీవుందు

18(18) విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన ।
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్ ॥

18(18) ఎంతెంత వినుచున్న తృప్తిగా దందు
అందంబు నీ మాట వీనులకు విందు
విస్తరించి చెప్పు నీవిభూతులు నిందు
నీ యోగ మహిమ చూతు నేనందు

శ్రీ భగవానువాచ :

19(19) హన్త తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః ।
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యన్తో విస్తరస్య మే ॥

20(20) అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః ।
అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ ॥

21(21) ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్ ।
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ ॥

22(22) వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః ।
ఇన్ద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥

23(23) రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్ ।
వసూనాం పావకశ్చాస్మి మేరుశ్శిఖరిణామహమ్ ॥

24(24) పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ ।
సేనానీనామహం స్కన్దస్సరసామస్మి సాగరః ॥

25(25) మహర్షీణాం భృగురహంగిరామస్మ్యేకమక్షరమ్ ।
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః ॥

26(26) అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః ।
గన్ధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః ॥

27(27) ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్ ।
ఐరావతం గజేన్ద్రాణాం నరాణాం చ నరాధిపమ్ ॥

28(28) ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్ ।
ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః ॥

వ. వినగోరుచున్న వానికి విశ్వతోముఖుడిట్లనియె :-

19(19) కురుశ్రేష్ఠ వినుము నా విభూతుల విధము
విభూతి విస్తారము కంతంబు లేదు
ఎంత జెప్పిన గాని యింత సరి పోదు
కొంత చెప్పెద నీకు ముఖ్యంబులందు

20(21) నేను యాత్మను గుడాకేశుండ వినుము
సర్వభూతాశయ స్థితము నేనుందు
ఆది నేను మరియు నేను మధ్యంబు
సర్వ భూతములకు నేను అంతంబు

21(21) విష్ణువును నేనోయి యాదిత్యులందు
అంశుమంతుడు రవిని జ్యోతుల యందు
మరీచుండను నేను మరుత్తులందు
చంద్రుండను నేను చుక్కల యందు

22(22) సామ వేదంబు నేను వేదంబు లందు
వాసవుండ నేను దేవతల యందు
మనస్సును నేను యింద్రియములందు
చేతస్సున నేను భూతముల యందు

23(23) శంకరుండను నేన రుద్రుల యందు
యక్ష రక్షసులందు విత్తేశుడేను
పావకుండనేను వసువుల యందు
మేరువును నేను శిఖరంబులందు

24(24) ముఖ్యుండను నేను పురోధసులందు
బృహస్పతిని నేను యాముఖ్యులందు
స్కందుండను నేనుజన సేవానులందు
సాగరంబును నేను సరముల యందు

25(25) భృగువును నేను మహర్షుల యందు
ఓమ్ యేకాక్షరము నేను వాక్కుల యందు
జప యజ్ఞంబు నేను యజ్ఞంబులందు
హిమాలయము నేను స్థావరములందు

26(26) అశ్వత్థము నేను వృక్షముల యందు
దేవ ఋషుల యందు నారదుడ నేను
చిత్రరథుడ నేను గంధర్వులందు
కపిలుండను నేను సిద్ధుల యందు

27(27) ఉచ్చైశ్రవంబు నేను యశ్వంబులందు
అమృతంబు తోడ యది యుద్భవించె
ఐరావతము నేను గజరాజులందు
నరాధిపుడను నేను యీ నరుల యందు

28(28) వజ్రంబు నేను యాయుధములందు
కామధేనువు నేను ధేనువుల యందు
కందర్పుడ నేనుజన ప్రజనంబు కొరకు
వాసుకిని నేను సర్పంబు లందు

29(29) అనన్తశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్ ।
పిత్ౄణామర్యమా చాస్మి యమస్సంయమతామహమ్ ॥

29(29) అనంతుడను నేను నాగుల యందు
వరుణుండను నేను యాదసుల యందు
ఆర్యముడ నేను పితరుల యందు
యముడ నేను సంయమములందు

30(30) ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్ ।
మృగాణాం చ మృగేన్ద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్ ॥

30(30) ప్రహ్లాదుడు నేను దైత్యుల యందు
కాలుండను నేను గణకుల యందు
మృగేంద్రుడ నేను మృగముల యందు
వైనతేయుండ నేను ఖగ రాజులందు

31(31) పవనః పవతామస్మి రామశ్శస్త్రభృతామహమ్ ।
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ ॥

31(31) పవనుండను నేను పవిత్రములందు
శస్త్రధారుల యందు రాముడను నేను
మకరంబు నేను ఝషాగణమందు
నదీ నదులందు జాహ్నవిని నేను

32(32) సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున ।
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ॥

32(32) మొట్ట మొదలు నేను సర్గముల యందు
అర్జున ఆద్యంబు నేను నేను యంతంబు
ఆధ్యాత్మ విద్య నన్ని విద్యల యందు
ప్రవదమును నేను వాదముల యందు

33(33) అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వస్సామాసికస్య చ ।
అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః ॥

33(33) అకారంబు నేను అక్షరములందు
ద్వందంబు నేను సమాసముల యందు
అక్షయమైనట్టి కాలంబు నేను
విశ్వతోముఖుడైన ధాతయు నేను

34(34) మృత్యుస్సర్వహరశ్చాహముద్భవశ్చ భవిష్యతామ్ ।
కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా ॥

34(34) మృత్యువును నేను సర్వ హరములందు
భవిష్యంబు నేను యుద్భవములందు
కీర్తి వాగ్శ్రీలు నేను నారీ మణులందు
స్మృతి మేధా ధృతి క్షమయు నేను

35(35) బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్ ।
మాసానాం మార్గశీర్షోఽహం ఋతూనాం కుసుమాకరః ॥

35(35) బృహత్సామము నేను సామముల యందు
గాయత్రిని నేను సరి చంధస్సులందు
మార్గశీర్షంబునేను మాసముల యందు
కుసుమాకరము నేను ఋతువుల యందు.

36(36) ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్ ।
జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్ ॥

36(36) ద్యూతంబు నేను ఛలయంతలయందుఁ
దేజంబు నేను దేజస్వులందు
వ్యవసాయంబు నేను జయంబు నేను
సత్త్వవంతులందు సత్త్వంబు నేను

37(37) వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాణ్డవానాం ధనంజయః ।
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనాకవిః ॥

37(37) వాసుదేవుండ నేను వృష్ణులయందు
ధనంజయుడ నేను పాండవుల యందు
వ్యాసుండను నేను మహా మునులందు
ఉశనాకవిని నేను కవిరాజులందు

38(38) దణ్డో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్ ।
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్ ॥

38(38) దండంబు నేను దమయంతుల యందు
గెలువ కోరు వారి విజయ నీతియే నేను
మౌనంబు నేను రహస్యముల యందు
జ్ఞానవంతుల యొక్క జ్ఞానంబు నేను

39(39) యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున ।
న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్ ॥

39(39) సర్వ భూతముల యొక్క బీజంబు నేను
అర్జున దెలియుము ఇవి యన్ని నేను
ఇంతేల చరాచర భూతములు యన్ని
నేను లేక లేవుండవు యుండబోవు

40(40) నాన్తోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరన్తప ।
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా ॥

40(40) పరంతప చూడుము లేదు అంతంబు
నా విభూతులు వినుము చాల దివ్యంబు
కొంత చెప్పితి నీకు సాంతంబు గాదు
అడిగి నప్పుడు కాదనుట సవ్యంబు గాదు

41(41) యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశ సమ్భవమ్ ॥

41(41) ఐశ్వర్యవంతమైయలరు నేది
సంపూర్ణముగ సత్త్వంబు నేది
వెలుగులకు వెలుగుయై వెలుగు నేది
ఉత్సాహవంతమై యుండు నేది
శక్తివంతమై శోభిల్లు నేది
శక్తి లేనపుడు శక్తి యిచ్చునేది
దన యంతట దానడచు నేదిః
నడచు వాటిని నడిపించు నేది
యుందును వాటి నన్నిటిలోన నేను
అందును యవి అన్ని నావిభూతలనుచు
నా తేజోంశమున కల్గుచుండి
నా తేజంబు తోడనే వెల్గు చుండు

42(42) అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున ।
విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితోజగత్ ॥

42(42) శూర ఇదియేల అది యేల ఇన్ని యేల
మరి ఇవి యన్నియును నీవు తెలియుటేల
సర్వములు జగములన్నియును గూడ
చేరి నా యేకాశంమున యిమిడి యుండు

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
విభూతియోగోనామ దశమోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు దివ్య విభూతుల గూర్చి జిజ్ఞాస, దివ్య విభూతులు మరియు అత్యుత్తమ శ్రేష్ఠతల నిదర్శనములు, సర్వాంతర్గత మగు అంతర్యామి విధము, సంపూర్ణాత్మ యందు వెలుగు అంశాత్మల తీరు, పరమాత్మ యొక్క విశ్వర్య విధానము గల విభూతి యోగమను పదియవ అధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ ఏకాదశోఽధ్యాయః

విశ్వరూప సందర్శన యోగః

సంజయ ఉవాచ :

1(-) *శ్రుత్వా శ్రీకృష్ణ వచనం రాజన్ పార్థోఽబ్రవీత్తదా ।*

1(1) మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మ సంజ్ఞితమ్ ।
యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ ॥

2(2) భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశోమయా ।
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్ ॥

3(3) ఏవమేతద్యథాఽఽత్థ త్వమాత్మానం పరమేశ్వర ।
ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ ॥

4(4) మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో ।
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మాన మవ్యయమ్ ॥

శ్రీ భగవానువాచ :

5(5) పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః ।
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీనిచ ॥

6(6) పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా ।
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ॥

7(7) ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ ।
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టు మిచ్ఛసి ॥

8(8) న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా ।
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పదునొకండవ అధ్యాయము

విశ్వరూప సందర్శన యోగము

వ. ధన్యుడు ధనంజయునకు యిట్లనియె :-

1(-) *శ్రీకృష్ణుని వచనముల వినిన యతడు*
రాజ ! పార్థుండు ఇట్లనియెనపుడు

1(1) పరమాత్మ నన్ను కరుణించి దెలిపి యున్న
యీ రహస్యంబు ఆధ్యాత్మికంబని పేరు యున్న
పరమ వాక్యములు వినగ నిపుడు నేను
పూర్తిగ నాదు మోహంబు దొలగి పోయె

2(2) కమల పత్రాక్ష నేనిపుడు వినుచు నుంటి
దమ నుండి సర్వ భూతముల పుట్టు గిట్టు
విమల గాత్ర విస్తరముగ వింటి నిపుడు
నీ మహాత్మ్యంబు యవ్యయం ద్భుతంబు

3(3) పరమేశ్వర నీవు చెప్పిన మాట నిశ్చయంబు
మరి నీ విభూతుల విధము వింటి నమ్మితంబు
పురుషోత్తమ నీస్వరూపంబు నది యీశ్వరంబు
కోర్కె కలుగుచున్నది చేయ నీ దర్శనంబు

4(4) ప్రభు నీ రూపు చూడ నే తగుదని దలచితేని
ఇపుడారూపు చూప తరించి ధన్యుడగుచు
విభుడ యోగేశ్వర కరుణా కరుడ వీవు
చూపించు నీ యాత్మరూపంబు నీకు శరణు

వ. కనగోరుచున్న వానికి ఘనుడిట్లనియె :

5(5) కనుము పార్థ నా రూపము లేదు హాని
ఎన్న శత సహస్రములగు చుండు వాని
నానా విధములై దివ్యములైన వాని
నానా వర్ణములైన యాకృతుల వాని

6(6) భరతశ్రేష్ఠ చూడు వసువులందరను
రుద్రులు నశ్వినులను మరుత్తులను
చూడు ఎపుడు చూడని తీరులన్ని
నా రూపంబులు ఆశ్చర్యకరములన్ని

7(7) గూడాకేశ చూడు చూడు నాశరీరమందు
చూడు మొకచోట చేరు వేరు వేరుండు వాని
చూడు జగములన్ని చరాచరములైన వాని
చూడు దేని చూడ నిచ్ఛింతు దాని దాని

8(8) భక్త సత్తమ నీచక్షువుల చేత చూడ లేవు
నాదు శరణొంది నీవు నన్ను చాల కోరినావు
యిత్తు నీకు యన్ని చూడ గల్గు దివ్య చక్షు
నిదుగో చూడు విశ్వరూప యోగమైశ్వరంబు

సంజయ ఉవాచ :

9(9) ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః ।
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్ ॥

10(10) అనేకవక్త్రనయన మనేకాద్భుతదర్శనమ్ ।
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ॥

11(11) దివ్యమాల్యామ్బరధరందివ్యగన్ధానులేపనమ్ ।
సర్వాశ్చర్యమయందేవమనన్తం విశ్వతోముఖమ్ ॥

12(12) దివి సూర్యసహస్రస్య భవేద్యుగదుత్థితా ।
యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః ॥

13(13) తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవస్తదా ॥

14(14) తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః ।
ప్రణమ్య శిరసా దేవం కృతాఞ్జలిరభాసత ॥

వ. పరమానందంబున కని వినుచున్న సంజయుడిట్లనియె :

9(9) ఆ రీతి సెలవిచ్చి రాజ యపుడు
హరి మహా యోగేశ్వరుండు
పార్థునకు నిచ్చె దర్శనంబు
పరమంబు రూపమైశ్వరంబు

10(10) అనేక వక్త్ర నయనంబు
అనే కాద్భుత దర్శనంబు
అనేక దివ్యాభరణంబు
అనేకోద్యతాయుధంబు

11(11) దివ్య మాల్యాంభర ధరంభు
దివ్య గంధానులేపనంబు
సర్వాశ్చర్య మయంబును
దివ్యానంత విశ్వతో ముఖము

12(12) మహా ప్రకాశము బ్రహ్మకాంతి
సహస్ర సూర్యులొక్కసారి
ఊహకందక ఉప్పొంగు సమము
మహాత్ముని దేజంబు యపుడు

13(13) అవుర ! పాండవుండు జూచెనందు
దేవ దేవుని దివ్య దేహమందు
వేర్వేరుగ నుండు జగములన్ని
దివ్యమై ఏకస్థమై వెలుగు చుండి

14(14) అంత విస్మయముతో నిండి యపుడు
స్వదేహము జలదరించి ధనజంయుడు
పూర్తిగ తల వంచి గద్గదము తోడ
ఆ దేవునికి కృతాంజలి చేసి యిట్లనియె

అర్జున ఉవాచ :

15(15) పశ్యామి దేవాంస్తవ దేవ దేహే
సర్వాంస్తథా భూతవిశేషసఙ్ఘాన్ ।
బ్రహ్మాణమీశం కమలాసనస్థ
మృషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥

16(16) అనేక బాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనన్తరూపమ్ ।
నాన్తం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప ॥

17(17) కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్ ।
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తా
ద్దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్ ॥

వ. అత్యాశ్చర్యకరమైన, అద్భుతమైన, విశ్వరూపమును చూచి, అరున్ముడు అనంతునకిట్లనియె :

15(15) చూచితి దేవా నీ శరీర మందున
దేవతలందరిని సర్వ భూతముల
కమలాసనునీ బ్రహ్మనీశ్వరుని
సర్వ ఋషులను దివ్య సర్పముల

16(16) అనేక బాహూదర వక్త్రనేత్రుల
సర్వము నందు ననంత రూపుల
ఆది మధ్యము నంతము లేని
విశ్వేశ చూతును విశ్వరూమును

17(17) కిరీటి చక్రీ గధను ధరింతువు
సర్వము నందు దీప్తి మంతుడవు
దుర్నీరిక్ష్య మిరుమిట్లు గొలిపెను
సూర్యుడగ్నులవలె నంతము లేక

18(18) త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
త్వమవ్యయశ్శాశ్వతధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే ॥

19(19) అనాది మధ్యాన్తమనన్తవీర్య
మనన్తబాహుం శశిసూర్యనేత్రమ్ ।
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపన్తమ్ ॥

20(20) ద్యావాపృథివ్యోరిదమన్తరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్ ॥

21(21) అమీ హి త్వాం సురసఙ్ఘా విశన్తి
కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి ।
స్వస్తీత్యుక్త్వా మహర్షి సిద్ధసఙ్ఘాః
స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥

(22) రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ ।

22 గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘా
వీక్షన్తే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥

(23) రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదమ్ ।
బహూదరం బహుదంష్ట్రాకరాలం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితా స్తథాఽహమ్ ॥

23(24) నభఃస్పృశం దీప్తమనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్ ।
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాన్తరాత్మా
ధృతిం న విన్దామి శమం చ విష్ణో ॥

24(25) దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానల సన్నిభాని ।
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస ॥

25(26) అమీచ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసఙ్ఘైః ।
భీష్మో ద్రోణస్సూతపుత్ర స్తథాఽసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥

26(27) వక్త్రాణి తే త్వరమాణా విశన్తి
దంష్ట్రాకరాలాని భయానకాని ।
కేచిద్విలగ్నా దశనాన్తరేషు
సందృశ్యన్తే చూర్ణితైరుత్తమాఙ్గైః ॥

18(18) అక్షర పరమము వేదితవ్యము
విశ్వము నందు పరమ నిధానము
శాశ్వత నిత్యము ధర్మ గోప్తము
పురుష సనాతన నన్నియు నీవే

19(19) అనాదిమధ్యాంత అనంత వీర్యము
అనంత బాహు శశి సూర్య నేత్రము
దీప్తహుతాశన వక్త్ర బహుళము
విశ్వ తాపకము నీ తేజోరూపము

20(20) ఈ పృథ్వి యాకాశమంతర మందున
అన్ని దిక్కులను నిండి యుండితివి
అద్భుత మద్భుత ముగ్రరూపము
చూచి వణికెను సర్వ ప్రపంచము

21(21) నిన్ను జొచ్చుదురు సుర సంఘములన్ని
నిన్ను కీర్తింతురు భీత మనస్కులు
సిద్ధ మహర్షులు స్వస్తి జెప్పెదరు
స్తుతి యించెదరు పూర్ణ స్తోత్రముల

(22) రుద్రాదిత్యులు వసువులు సాధ్యులు
విశ్వులశ్వినులు మరుత్తులందరు

22 గంధర్వ యక్షులు సిద్ధాసురులు
వీక్షింతురు నిను విస్మితంబున

(23) మహత్త్వ రూప బహు వక్త్రనేత్ర
మహా బాహు బహు బాహూరుపాద
బహూదర బహు కరాల దంష్ట్రా
లోకము బెదిరెను నేను బెదిరెద

23(24) నభ స్పృశము దీప్తమనేక వర్ణము
వ్యాత్తాననము దీప్తమనేక నేత్రము
చూచి మనమున బెదిరి యుండెద
విష్ణు దేవ నీవు శమము బొందవ

24(25) తెరచిన కోరల ముఖముల జూచి
కాలానలములు మంటలు మండగ
దిశలు దెలియక భ్రాంతుడనగుదు
శాంతము దేవేశ జగన్నివాస

25(26) అందున జూడ యీ ధృతరాష్ట్ర పుత్రులు
అవనిరాజులు యోధాను యోధులు
భీష్మ ద్రోణులు సూతపుత్రుడు
మన వారెందరో యోధ ముఖ్యులు

26(27) వడి వడి పోయి నీ నోరుల జేరి
కోరల లోన కర కర లాడుచు
విడుపు పొందక విలవిలాడుచు
పొడి పొడి యగుచు కానుపించెను

27(28) యథా నదీనాం బహవోఽమ్బువేగా
స్సముద్రమేవాభిముఖా ద్రవన్తి ।
తథా తవామీ నరలోకవీరా
విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి ॥

28(29) యథా ప్రదీప్తం జ్వలనం పతఙ్గా
విశన్తి నాశాయ సమృద్ధవేగాః ।
తథైవ నాశాయ విశన్తి లోకా
స్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః ॥

29(30) లేలిహ్యసే గ్రసమానస్సమన్తా
ల్లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః ।
తేజోభిరాపూర్య జగత్సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపన్తి విష్ణో ॥

30(31) ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద ।
విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥

శ్రీ భగవానువాచ :

31(-) ***నారాయణోఽహం పురుషః శివోఽహం***
బ్రహ్మోఽహమస్మి సకలోఽహమస్మి ।
పూర్ణోఽహమీశశ్చ పురాతనోఽహం
హిరణ్మయో జ్ఞాన రూపోఽహమస్మి ॥

32(32) కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।
ఋతేఽపి త్వా న భవిష్యన్తి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥

33(33) తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ ।
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥

34(34) ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాఽన్యానపి యోధవీరాన్ ।
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్ ॥

సంజయ ఉవాచ :

35(35) ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య
కృతాఞ్జలిర్వేపమానః కిరీటీ ।
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం
సగద్గదం భీతభీతః ప్రణమ్య ॥

27(28) నదీ నదములు బహు వేగము తోన
సముద్ర ముఖమున జారు చుండును
నా రీతిగ నీ నరలోక వీరులును
తెరచిన నోరుల చేరు చుందురు

28(29) పారి పురుగులు బహు వేగము తోన
దీపము నందున కాలు చుండును
నా రీతిగ యెందరో వీర శూరులు
నీ మండెడి నోరుల మాడు చుందురు

29(30) మండెడు నోరుల మనుజుల మ్రింగుచు
కబళించుచు నీ కడుపున వేతువు
విష్ణుదేవ నీవిపరీత విధముల
విశ్వము నంతయు వేడిజేసితివి

30(31) చెప్పుము నాకు నీవు యెవ్వరవు
యుగ్రరూపమున యుండిన నీవు
అంతము లేని ఆదిపురుషుడ
తెలియగ లేను దెలియచెప్పుమ

వ. భీత మనస్కునకు భీకర రూపుండిట్లనియె :-

31(-) ***నారాయణుండు పురుషుండు శివుడు నేను***
బ్రహ్మమును నేను సకలమ్ము కూడ నేను
పూర్ణము నేను ఈశ్వరుండు పురాతనుండు నేను
హిరణ్మయుండు జ్ఞాన రూపుండు నేను

32(32) లోక క్షయ కారకుండ కాలుండ నేను
లోక సంహర్తకుడను హర్త గూడ నేను
లేకున్న యున్న నీవు యీ వీరవీరులు
యిక జీవించి యుండరు యుండ బోరు

33(33) అర్జున లెమ్ము యశము పొందు
శత్రుల జయించి రాజ్యము ననుభవించు
వీరు యందరు యప్పుడె జంప బడిరి
పేరు పొందుము నిమిత్త మాత్రుడవు కమ్ము

34(34) ద్రోణుండు భీష్ముడ మరియు జయద్రథుడు
కర్ణుండు మరి యందరు యోధ వరులు
మున్నె మడిసిరి నీవు రంగమున జంపు
రణము జేయు భయము వీడు గెలుపులెమ్ము

వ. సంజయుడిట్లనియె :

35(35) అంత కేశవుడిట్లు చెప్పి యున్న
కృతాంజలి దోడ కిరీటి యపుడు
యెంతయు విధేయుడై కృష్ణ దోడ
గద్గదము భయముతో మ్రొక్కు చుండి

35.ఎ. విశ్వకర్తవు నీవు విశ్వములు నీవల్ల విశ్వధాత
విశ్వధర్తవు నీవు విశ్వములు నీవుండ విశ్వదేవ
విశ్వహర్తవు నీవు విశ్వములు నీయందు విశ్వరూప
విశ్వభర్తవు నీవు విశ్వములు నీవంత విశ్వనాథ

అర్జున ఉవాచ :

36(36) స్థానే హృశీకేశ తవ ప్రకీర్త్యా
జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ ।
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి
సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః ॥

37(37) కస్మాచ్చ తే న నమేరన్మహాత్మన్
గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే ।
అనన్త దేవేశ జగన్నివాస
త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥

38(38) త్వమాదిదేవః పురుషః పురాణ
స్త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
వేత్తాఽసి వేద్యం చ పరం చ ధామ
త్వయా తతం విశ్వమనన్తరూప ॥

39(39) వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాఙ్కః
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।
నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోఽపి నమో నమస్తే ।

40(40) నమః పురస్తాదథ పృష్ఠతస్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ ॥
అనన్తవీర్యామితవిక్రమస్త్వం
సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ।

41(41) సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ హే యాదవ హే సఖేతి ।
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదాత్ప్రణయేన వాపి ॥

42(42) యచ్చావహాసార్థమసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు ।
ఏకోఽథవాప్యచ్యుత తత్సమక్షం
తత్క్షామయే త్వామహమప్రమేయమ్ ॥

43(43) పితాసి లోకస్య చరాచరస్య
త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్ ।
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో
లోకత్రయేఽప్య ప్రతిమ ప్రభావ ॥

44(44) తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వామహమీశ మీడ్యమ్ ।
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్ ॥

45(45) అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే ।
తదేవ మే దర్శయ దేవ రూపం
ప్రసీద దేవేశ జగన్నివాస ॥

వ. విశ్వరూపునకు విధేయుండిట్లనియె :

36(36) చేరి నీ పేరు ప్రకీర్తించి సంతసించువారు
వారు సిద్ధ సమూహములు నమస్కరించు వారు
నీ రూపమును చూచి భయపడి పోవు వారు
వారు రాక్షసులు దిక్కు దిక్కుకు పరిగెత్తు వారు

37(37) సదసత్తు నీవు అక్షరంబును నీవు
ఆత్మ జ్యోతి జగన్నివాస అనంత దేవేశుడీవు
ఆదికారణంబు నీవు మరి బ్రహ్మంబు నీవు
ఎందుకు మహాత్ముడ ! వారు నమస్కరించ రాదు

38(38) ఆది దేవుడవు నీవు పురాణ పురుషుడవు నీవు
అంతయు విశ్వమునకు పరమ నిధానంబు నీవు
వేత్తవు వేద్యంబు నీవు పరమ ధామంబు నీవు
కాంతి మంతుడవు నీవు విశ్వము నావరింతు నీవు

39(39) చూడ వాయు యమాగ్నులు వరుణ శశాంకులు నీవు
వెండి ప్రజాపతివి మరి ప్రపితామహుడు నీవు
దండములు దండములు వేయి దండములు నీకు
దండమ్ము దండములు మరల దండములు నీకు

40(40) మున్ను దండములు మరియు వెనుక దండములు
అన్ని వైపుల నుండి నీకు చాల దండములు
అనంత వీరుడవు నీవు విక్రమ రూపంబు నీవు
అన్ని చోటుల నుండు అనంత రూపుడవు వీవు

41(41) నిన్ను దెలియక నీవు నా సఖుడవనకొనుచు
కృష్ణ యాదవ సఖుడ బావ బాంధవా యనుచు
ఈ నీ మహిమ యెంతయును యెరుగ లేకుండి
నిన్ను పొరపాటుతో గాని మరి అలవాటు నైన

42(42) మనక ఎగతాలి కొరకు ఏమరింపు గను
తినునపుడు వినునపుడు తిరుగుచున్నపుడు
కాని పడుకున్న కూర్చున్న నిలుచున్న యపుడు
కాని మాటలన్నవి అప్రమేయ క్షమియించుమయ్య

43(43) సర్వ చరాచరముల యొక్క తల్లి దండ్రివి నీవు
గురువులకు గురువు మరియు పూజ్యుడవు నీవు
సరి సమానము నీకు మూడు లోకముల లేదు
మరియు నీకన్న మించ గలుగు వాడెవడైన లేడు

44(44) ప్రణామంబు జేతు సాగిలబడి కాయంబు తోడ
నన్ను సహించుము నీవు సహించ కలుగు వాడ
తనయుని దండ్రి సఖుడు దన సఖుని గూడ
దన ప్రియను ప్రియుడెట్లు సహింతురట్లు చూడ

45(45) అదృష్ట పూర్వమును జూచి యానందమైన
వ్యధింతంబు యగును నాకు భయము యగును
నీ దివ్య రూపము నాకిపుడు చూపించు దేవ
శాంతము ఈశ శాంతము దేవేశ జగన్నివాస

46(46) కిరీటినం గదినం చక్రహస్త
మిచ్ఛాహి త్వాం ద్రష్టుమహం తథైవ ।
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో భవ విశ్వమూర్తే ॥

46(46) సహస్రాయుధ చాలు విశ్వరూపంబు చాలు
శంఖు చక్రముల దోడ గదా పద్మముల దోడ
కిరీటము దోడ మరియు చిరునవ్వు దోడ
చతుర్భుజ రూపంబు నిపుడు చూపించు నాకు

శ్రీ భగవానువాచ :

వ. మహా పురుషుండిట్లనియె :-

47(47) మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శిత మాత్మయోగాత్ ।
తేజోమయం విశ్వమనన్త మాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥

47(47) ఆత్మ యోగము వలన కలిగి యుండె
అత్యంత దివ్యము పరమ దర్శనంబు
ఆద్యంబు తేజంబు మరి యనంతంబు
కాదు ఎవరికి నా ప్రసన్నత వలన గాని

48(48) న వేదయజ్ఞాధ్యయనైర్న దానై
ర్న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః ।
ఏవం రూపశ్శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥

48(48) వేద మంత్రములు వల్లించి నంత గాదు
శాస్త్రములను చదివినంత గాదు
యజ్ఞములను ఎంత జేయించగాదు
ఉగ్ర తపముల యుండినంత గాదు
దానములెన్ని జేసినంత గాదు
వాదములన్నియు యుండినంత గాదు
క్రియా కర్మములు కొల్లలు జేయ గాదు
ఏమి జేయకున్న ఎపుడైన ఎంత గాదు

49(49) మాతే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।
వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥

49(49) విశ్వ దర్శనము వాని వలన గాదు
విశ్వరూపము వలన నీకేమి భయము
నీవు యెంతయు వ్యధ జెంద వలదు
పూర్వ రూపము జూపింతు ప్రీతి జూడు

సంజయ ఉవాచ :

వ. సౌభాగ్య శాలి సంజయుండిట్లనియె :-

50(50) ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః ।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా ॥

50(50) అంత యర్జునుకు జెప్పి వాసుదేవుండు
అతడడిగినట్టి రూపు జూపించె
భీత మనస్కునకు నభయంబు నిచ్చి
శాంతమ్ము పొంది సౌమ్యంబు జూపె

అర్జున ఉవాచ :

వ. నారాయణునకు నరుండిట్లనియె :-

51(51) దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।
ఇదానీమస్మి సంవృత్తస్సచేతాః ప్రకృతిం గతః ॥

51(51) మనుష్య రూపమును మరల జూచితిని
జనార్దన సౌమ్య రూపము చల్లనిది నీది
నేను స్వస్థత పొందితిని సంతోషమాయె
ధన్యుడను నిను జూడంగ ఓ శాంతి పురుష !

శ్రీ భగవానువాచ :

వ. హరి మరియు కరునించి నరోత్తమునకిట్లనియె :-

52(52) సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥

52(52) నీవు జూచిన రూపంబు దుర్లభంబు
దేవతలు వారు దర్శించ కోరుచుండ్రు
దివ్య దర్శనంబు దుర్లభంబైన దాని
నీవు జూడ గల్గితివి కిరీటి శుభము జయము

53(53) నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ॥

53(53) వేదముల వలన దపము వలన గాదు
ఏ దానములు యజ్ఞముల వల్లగాదు
అది ఆ విధముల శక్యంబు గాదు
ఆ దర్శనంబది కిరీటి కలిగె నీకు

54(54) భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప ॥

55(55) మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః ।
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
విశ్వరూపసందర్శనయోగోనామ ఏకాదశోఽధ్యాయః

54(54) సుదర్శనంబు గల్గు ననన్య భక్తి చేత
పొంద వచ్చు నన్నును దెలియ వచ్చు
భక్తి చేతను ప్రవేశించ గూడ వచ్చు
భక్తి కలిగిన వానికి నే నభయమిస్తు

55(55) నాదు కర్మలు చేసి నన్ను తలచు చుండు
నాదు భక్తుడై యాసక్తుల వదలి యుండు
భూతములన్నిటి యందు వైరము లేక యుండు
నతడు నన్ను తప్పక యెపుడు పొందు చుండు

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు విశ్వదర్శనము చేయ కుతుహలత, దివ్యచక్షు సంప్రాప్తి, దివ్య విశ్వరూప దర్శనము వల్ల కలుగు గద్గద పూర్వ చైతన్య ఉద్వేగము, అవర్ణనీయ విశ్వరూపవర్ణన, విశ్వరూపము త్రిమూర్తులు, సకల మూర్తులు, కర్త, ధర్త, హర్త, భర్త యగు విధము, భరించరాని మానసిక ఒత్తిడి, సౌమ్యశాంతస్వరూప పునర్ధర్శనము, పరమాత్మను తెలియుట చూచుట అనుభవించుటకు కావలసిన అనన్య భక్తి, పరమ సాయుజ్య సంప్రాప్తి విధము గల విశ్వరూప దర్శనమను పదునొకండవ అధ్యాయము సమాప్తము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ ద్వాదశోఽధ్యాయః

భక్తి యోగః

అర్జున ఉవాచ :

1(1) ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే ।
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః ॥

శ్రీ భగవానువాచ :

2(2) మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే ।
శ్రద్ధయా పరయోపేతా స్తేమే యుక్తతమా మతాః ॥

3(3) యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే ।
సర్వత్రగమచిన్త్యం చ కూటస్థమచలం ధ్రువమ్ ॥

4(4) సంనియమ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః ।
తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః ॥

5(5) క్లేశోఽధికతరస్తేషామవ్యక్తాసక్తచేతసామ్ ।
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే ॥

6(6) యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః ।
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే ॥

7(7) తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ।
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్ ॥

8(8) మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ ।
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పండ్రెడవ అధ్యాయము

భక్తి యోగము

వ. భక్తుడు భగవంతున కిట్లనియె :

1(1) అందు సతత యుక్తులగు భక్తులందు
కొందరు నిన్ను దివ్య మూర్తిని గొలచు వారు
కొందరు అక్షరమవ్యక్తమును దలచు వారు
యందు యోగ వేత్తలు యేరు దెలుపు మిందు

వ. పరమ భక్తునకు పరమాత్మ యిట్లనియె :

2(2) మదినావేశ్యము నా యందు జేసి
నిత్య యుక్తుడై యుపాసించు నెవరు
శ్రద్ధ గూడి నన్నెపుడు గొలచు నెవరు
అతడు యుక్త తముడని నేనుయందు

3(3) అక్షరము అనిర్దేశ్యము యైన దాని
అవ్యక్తము యంతట యుండు దాని
అచింత్యము అనంతమైన దాని
కూటస్థమై దానుకొలువుండు దాని
అచలమై ఆత్మస్థమై యుండు దాని
ధ్రువమై మరిధృఢమై వెలయుదాని
అన్నింటి లోపల అలరు చుండు దాని
చేరి యన్నింటి చైతన్య మిచ్చు దాని

4(4) ఇంద్రియ గ్రామములు సంయమించి
సర్వత్ర సమ బుద్ధి చూపియుంచి
సర్వ ప్రాణులకు హిత మొనర్చ దలచి
పర్యుపాసించువాడు చేరి నన్ను పొందు

5(5) అవ్యక్త సక్త చేతసులు నడచు నట్టి
తోవ అధికతర క్లేశంబు కల్గుతోవ
అవధి దేహముది విడువలేని యపుడు
అవ్యక్త మార్గమది దుఃఖమగును

6(6) అన్ని కర్మములు నా యందు సన్యసించి
మనము నెపుడు నా యందు చేర్చి నిలిపి
అనన్య యోగ ధ్యానంబు చేయు చుండి
నన్ను కొలిచి యుపాసించు చుండు నెవడు

7(7) మృత్యు సమమై యుండు దాని నుండి
లోతు సంసారపు ముసలి పట్టు నుండి
యుద్ధరించి వాని గట్టు నెక్కించ గలను
పార్థ నన్ను నమ్మిన వాడు మునగ బోడు

8(8) నా యందు మనము స్థిరముగా నిలుపు
నా యందు బుద్ధిని నివేశము చేయు
నా యందు యాపైన నేమగును వదులు
నా యందు తప్పక నివసించ గలవు

9(9) అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనఞ్జయ ॥

9(9) కన్న చిత్తంబు నిలుకడ చాల కష్టంబు
మనస్థిరత్వమది శక్యంబు కాకుండు నేని
ధనంజయ అభ్యాసముచే యోగమగును
యెన్న అభ్యాసము వల్ల నసంభవము లేదు

10(10) అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥

10(10) ఇంక అభ్యాసము చేయ లేకుందు వేని
నా గూర్చి కర్మలకు యుక్తుడవు కమ్ము
నా కోసము కర్మము చేయుచున్న వాడు
చక్కగ సిద్ధి కొంత కాలమున పొందు

11(11) అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః ।
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥

11(11) కర్మలు నా గూర్చి ఒక వేళ చేయ లేకుందు వేని
కర్మ ఫల త్యాగము నీవు చేయుచుండు
కర్మ ఫల త్యాగమును చేయుచుండు వాడు
కర్మలను చేసియు చేయకుండు వాడు

12(12) శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।
ధ్యానాత్కర్మఫలత్యాగస్త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్ ॥

12(12) కన్న జ్ఞానంబు శ్రేయంబు నభ్యసంబు కన్న
ఎన్న ధ్యానంబు శ్రేయంబు జ్ఞానంబు కన్న
మిన్న కర్మ ఫల త్యాగంబు ధ్యానంబు కన్న
అన్న త్యాగంబు వల్ల కల్గు శాంతమెందు యున్న

13(13) అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ ।
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥

13(13) సర్వ భూతముల సమ ద్రష్ట యెవడు
అందరి యందును అద్వేష్ట యెవడు
మైత్రికరుణల మరియుండు నెవడు
సుఖ దుఃఖములందు సమము నెవడు
మమకారము మాసి యుండు నెవడు
తన యహంకారము త్రోసి యుండు నెవడు
సంతుష్టుడై దా చిరము యుండు నెవడు
సతత యోగమున సరి యుండు నెవడు

14(14) సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।
మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః ।

14(14) యతాత్ముడై మరి వెలుగు నెవడు
దా ధృడనిశ్చయుడై నిలుచునేడు
బుద్ధి మనముల నాకిచ్చు నెవడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

15(15) యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః ।
హర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్స చ మే ప్రియః ।

15(15) ఎవరి వలన జగముకు భయము లేదు
ఎవరికి జగము వలన భయము లేదు
హర్షంబునమర్షంబు నుద్వేగంబు వాడు
మరచి వీడు నతడు భక్తుడు నాకు ప్రియుడు

16(16) అనపేక్ష శ్శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః ।
సర్వారమ్భపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః ॥

16(16) ఉదాసీనుడు యనపేక్షుడతడు
గతవ్యథుడు శుచిర్దక్షుడతడు
అంత సర్వారంభ త్యాగి యతడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

17(17) యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।
శుభాశుభ పరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥

17(17) మదిని పొంగడు క్రుంగడతడు
దాద్వేషము కాంక్షలను వీడు
సదా శుభాశుభ పరిత్యాగి వాడు
అతడు భక్తుడు నాకు ప్రియుడు

18(18) సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః ।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సఙ్గవివర్జితః ॥

18(18) మిత్రుల నెట్లు మన్నించు చుండు
శత్రువులందట్లు సంచరించు
సమ్మాన మెట్లు సరి ధరించు చుండు
యవమానము యట్లు భరించు చుండు
శీతోష్ణము లెట్లు చేరు పారుచునుండు
సుఖ దుఃఖముల నట్లు చరించు చుండు
పొగడ్తలనెట్లు పొంగి పోకుండు
నిందల నట్లు నింత కుంగకుండు

19(19) తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సంతుష్టో యేనకేనచిత్ ।
అనికేతః స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః ॥

19(19) సదా సముడు సంగ వర్జితుండు
సంతుష్టుడు యన్నింట యుండు
సుస్థిర బుద్ధి అనికేతుండు వాడు
నతడు భక్తుడు నాకు ప్రియుడు

20(20) యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే ।
శ్రద్ధధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః ॥

20(20) ధర్మామృతము నైన దీని నెవరు
మర్యాద యధాక్రమము నుపాసించువాడు
పూర్తి శ్రద్ధ కల్గి చేయు వారు
వారు భక్తులు నాకు చాల ప్రియులు

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే భక్తియోగోనామ ద్వాదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు సాకార, నిరాకార భక్తి విధములు, భక్తి మార్గము యొక్క మెట్లు, భక్తుని లక్షణములు గల భక్తి యోగమను పన్నెండవ అధ్యాయము సమాప్తము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ త్రయోదశోఽధ్యాయః

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగః

శ్రీ భగవానువాచ :

1(1) *ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।*
ఏతత్తేకథయిష్యామి జ్ఞానం జ్ఞేయం చ భారత ! ॥

2(2) ఇదం శరీరం కౌన్తేయ క్షేత్రమిత్యభిధీయతే ।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥

3(3) క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ।
క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తత్జ్ఞానం మతం మమ ।

4(4) తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥

5(5) ఋషిభిర్బహుధా గీతం ఛన్దోభిర్వివిధైః పృథక్ ।
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః ॥

6(6) మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్త మేవ చ ।
ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః ॥

7(7) ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సఙ్ఘాతశ్చేతనా ధృతిః ।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్ ॥

8(8) అమానిత్వమదమ్భిత్వమహింసా క్షాన్తిరార్జవమ్ ।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః ॥

9(9) ఇన్ద్రియార్థేషు వైరాగ్యమనహంకార ఏవ చ ।
జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్ ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పదమూడవ అధ్యాయము

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము

వ. భక్తి మార్గము నెరిగిన పార్థునకు పరమాత్మకు యిట్లనియె :

1(1) *ప్రకృతి యేది పురుషుండు నెవరు*
క్షేత్రంబది యేది క్షేత్రజ్ఞు డెవరు
మరి జ్ఞానంబది యేది జ్ఞేయంబు నేది
భారత ! అదియంత చెప్పెద వినుము నీవు

2(2) తెలియు శరీరమును క్షేత్రమంద్రు
తెలిసిన దాని వాని క్షేత్రజ్ఞుడంద్రు
తెలిసిన వారికివి రెండు దెలియు
తెలియ జెప్పెద నీవు దెలిసి కొనుము

3(3) సర్వ క్షేత్రములందు వెలిగియున్న
క్షేత్రజ్ఞుడ నేను భారత నీవు కన్న
క్షేత్ర క్షేత్రజ్ఞుల జ్ఞానంబదియె జూడ
పరమ జ్ఞానంబు చాల తరచి చూడ

4(4) క్షేత్రంబు యెట్లు దాని విధము లెట్లు
యది పుట్టెనెట్లు దాని వికారంబు యెట్లు
క్షేత్రజ్ఞుడెట్లు నతని ప్రభావ మెట్లు
కొంత జెప్పెద నీకిపుడు వినుము నిట్లు

5(5) మహా ఋషుల చేత వేదముల చేత
బహు విధముల నది చాల చెప్పబడెను
సహేతువుల తోన వినిశ్చితంబు నయిన
బ్రహ్మ సూత్రములు కూడ చాల చెప్పెనట్లు

6(6) భూతములు గొప్పవి నహంకారంబు
బుద్ధి మరి నవ్యక్తమదియ మూలంబు
ఇంద్రియ దశకము నొకటి మనంబు
ఇంద్రియ గోచరములు పంచకంబు

7(7) కోరిక ద్వేషంబు సుఖము దుఃఖంబు
మరియు సంఘటన ధృతి చేతనంబు
చేరి వీని సముదాయంబు సవికారంబు
నీరీతి క్లుప్తముగ వినుము క్షేత్రమ్ము

8(8) అదంబిత్వమ్ము యమానిత్వమ్ము
క్షాంతి యహింసా యార్జవమ్ము
శుద్ధియు యాచార్యోపాసనమ్ము
ఆత్మ వినిగ్రహమ్ము స్థైర్యమ్ము

9(9) ఇంద్రియార్థముల వైరాగ్యమ్ము
ఎందు నహంకార వివర్జితమ్ము
వ్యాధి జన్మ మృత్యువు జ్వరమ్ము
యందుండు దుఃఖ దోషాను దర్శనమ్ము

10(10) అసక్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు ।
నిత్యం చ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు ॥

10(10) అనాసక్తమును నిర్మమత్వమ్ము
దన పుత్ర దార గృహములందు
ఎన్న నిత్య సమ చిత్తత్వమ్ము
అనిష్ట యిష్టము లందు నందు

11(11) మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణి ।
వివిక్తదేశ సేవిత్వమరతిర్జనసంసది ॥

11(11) అవిచలిత మనన్య యోగమ్ము
దైవ భక్తి నియందుంచటమ్ము
వివిక్త దేశముల సేవనమ్ము
ఆవు జన సమూహ వర్జనమ్ము

12(12) అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్ ।
ఏతత్ జ్ఞానమితి ప్రోక్తమజ్ఞానం యదతోఽన్యథా ॥

12(12) అధ్యాత్మ జ్ఞాన నిత్యత్వమ్ము
తత్వ జ్ఞానార్థ దర్శనమ్ము
ఇది యంతయు జ్ఞానమంద్రు
ఇది లేని దాని నజ్ఞానమంద్రు

13(13) జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్ఞాత్వాఽమృతమశ్నుతే ।
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥

13(13) కను జ్ఞేయమును గూర్చి చెప్ప బోదు
దేని దెలియగ గలుగు నమృతమ్ము
విను ఆదిలేని యాపరమబ్రహ్మ
యున్నదని లేనిదని చెప్పబడదు

14(14) సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షి శిరోముఖమ్ ।
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥

14(14) సర్వత్ర పాని పాదమ్ము నగుచు
సర్వతోక్ష శిరో ముఖము నగుచు
సర్వత్ర శ్రుతి మంతమగుచు
సర్వము నావరించి నట్టి దగుచు

15(15) సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్ ।
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥

15(15) సర్వేంద్రియ గుణా భాసమ్మునగుచు
సర్వేంద్రియ వివర్జితమ్ము నగుచు
సర్వభర్త యనాసక్తమ్ము నగుచు
సర్వభూత బాహ్యాంతరమ్ము నగుచు

16(16) బహిరన్తశ్చ భూతానామచరం చరమేవ చ ।
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాన్తికే చ తత్ ॥

16(16) నిర్గుణమ్మునై గుణ భోక్త గూడ యగుచు
చరమ్మును నరచమ్ము నగుచు
మరి సూక్ష్మమ్ము నవిజ్ఞేయమగుచు
దూరస్థము మరి దగ్గరకు నగుచు

17(17) అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ ।
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥

17(17) సర్వ భూతముల నవిభక్తమ్ము నగుచు
మరి విభక్తముగ స్థితమ్ము నగుచు
సర్వభూతముల పుట్టించు దగుచు
మరి భరించుయు గిట్టించు దగుచు

18(18) జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే ।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ॥

18(18) సర్వ జ్యోతులకు దాను జ్యోతి యగుచు
మరి తమసమున కావలయు నగుచు
పరమ జ్ఞానమ్ము జ్ఞేయమ్ము జ్ఞానమూలమ్ము
సర్వ హృదయములందు విష్ఠితమ్ము

19(19) ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥

19(19) అది సమాసముగనట్లు క్షేత్రంబు
ఇది జ్ఞానమ్ము మరియు జ్ఞేయమ్ము
నాదు భక్తుడిట్లు దెలిసి నతడు
చెందగలుగు నా భావమ్మునతడు

20(20) ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతి సంభవాన్ ॥

20(20) ప్రకృతికి మరి పురుషునికి గూడ
అరయ ఆది లేదెంత చూడ
మరి గుణ వికారములన్ని గూడ
ప్రకృతి సంభవములు ఎంచి జూడ

21(21) కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।
పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥

21(21) కార్య కారణ కర్తృత్వమందు
ప్రకృతి హేతువని యందు రందు
మరి సుఖ దుఃఖ భోక్తృత్వ మందు
పురుషుండు హేతువందు నిందు

22(22) పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ ।
కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు ॥

22(22) ప్రకృతి యందుండి పురుషుండు
ప్రకృతిజంబులగు గుణము లందు
కారణంబు నది గుణ సంగంబు
మరి సదసద్యోని జన్మ పొందటంబు

23(23) ఉపద్రష్టానుమన్తా చ భర్తా భోక్తా మహేశ్వరః ।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥

23(23) ఉపద్రష్టా అనుమతినిచ్చు వాడు గూడ
భర్త భోక్త మరియు మహేశ్వరుండు
పరమాత్మ అని చెప్పబడెను దేహమ్ము నందు
కాని దేహము నుండి వేరైన పరాపురుషుండు నతడు

24(24) య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైః సహ ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే ॥

24(24) ప్రకృతి యది గుణ సహితంబు ననియు
పురుషుండు దేహమున సాక్షి యనియు
సరి తెలిసి యున్న వాడు తెలియు వాడు
మరల వాడెప్పుడును దాను పుట్టబోడు

25(25) ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా ।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥

25(25) కొందరు తమ యాత్మ ధ్యానంబు వలన
ఆత్మను యాత్మ యందు తెలియ గలరు
కొందరు వారు సాంఖ్య యోగంబు వలన
కొందరు మరి కర్మ యోగంబు వలన

26(26) అన్యే త్వేవ మజానన్తః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే ।
తేఽపి చాతితరన్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥

26(26) మరి కొందరు యిట్లు తెలియలేని వారు
వేరు వారి నుండి విని యుపాసించు వారు
దా శ్రుతి పరాయణులైనట్టి వారు కూడ
యా మృత్యువును తుది తరియించువారు

27(27) యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజఙ్గమమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ ॥

27(27) స్థావర జంగమంబులు కించిత్తు గూడ
యేవి గల్గుచున్నవి యన్నియును గూడ
మరి క్షేత్ర క్షేత్రజ్ఞుల సంయోగంబు వల్ల
అవును గల్గు భరతర్షభ దానిదెలియు

28(28) సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్ ।
వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి స పశ్యతి ॥

28(28) సరి సముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి యుండు పరమేశ్వరంబు
మరి నవి నశించినను దా నాశంబుగాదు
సరయ నట్లు జూచు వాడు సరి చూచు వాడు

29(29) సమం పశ్యన్హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్ ।
న హినస్త్యాత్మనాఽఽత్మానం తతో యాతి పరాంగతిమ్ ॥

29(29) సరి సముగ సర్వ భూతంబులందు
చేరి తిష్ఠించి యుండు పరమాత్మ తన యాత్మ చూడ
మరి యట్లు దెలియు వాడు హింసించ బోడు
పర యాత్మ దన యాత్మ మరి హింస యెట్లు

30(30) ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః ।
యః పశ్యతి తథాఽఽత్మానమకర్తారం స పశ్యతి ॥

30(30) సర్వ కర్మలు క్రియమాణంబులన్ని
ప్రకృతి చేతనని నీవు దెలిసి యుండు
కర్త ఆత్మ కాదని దా తెలియు వాడు
మరి నిజము యతడె దా దెలియు వాడు

31(31) యదా భూతపృథగ్భావమేకస్థ మనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥

31(31) వేరని భూతములు యనిపించు చుండు
పరమున భూతములు ఏకస్థముండు
పరము నుండి భూతములు విస్తరించు
నరయ నట్లు జూచు వాడు బ్రహ్మ పొందు

32(32) అనాదిత్వాన్నిర్గుణత్వాత్పరమాత్మాయ మవ్యయః ।
శరీరస్థోఽపి కౌన్తేయన కరోతి న లిప్యతే ॥

32(32) నిర్గుణత్వమ్ము మరి యనాదిత్వమ్ము
పరమాత్మ వినుము నవ్యయమ్ము
శరీరస్థమై యుండియు కౌంతేయ జూడ
కర్త గాదు మరి లిప్యంబు గాదు

33(33) యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం నోపలిప్యతే ।
సర్వత్రావస్థితో దేహే తథ్థాఽఽత్మా నోపలిప్యతే ॥

33(33) ఏ యెట్లు సర్వ గతమై సూక్ష్మమైనందు వలన
నా యాకాశము దేని చేత నంట బడదు
ఆ యట్లు సర్వావస్థితమై దేహమందు వున్న
ఈ యాత్మ యెపుడు దేని చేత నంట బడదు

34(34) యథాప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥

34(34) స్వ ప్రకాశమై దాను వెలుగుచున్నందు వలన
సర్వ లోకముల వెలిగించు ప్రభాకరుడు
నా రీతి స్వయము ప్రకాశింప జేయు చుండు
సర్వ క్షేత్రముల దన వెలుగు తోన విభుడు

35(35) క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా ।
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాన్తి తే పరమ్ ॥

35(35) క్షేత్ర క్షేత్రజ్ఞుల నంతరంబు నట్లు
దా తెలియు నెవరు జ్ఞాన చక్షు తోన
భూత ప్రకృతి మోక్షము తోవ దెలియ
చెందుచుండ్రు దాము పరమంబు వారు

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే క్షేత్రక్షేత్రజ్ఞయోగోనామ త్రయోదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబుననగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు క్షేత్ర క్షేత్రజ్ఞుల గూర్చి జ్ఞానము, క్షేత్రము, జ్ఞానము, జ్ఞేయము, పురుషుడు, శారీరకమైన చైతన్యాత్మ, ఆత్మ యొక్క సర్వభావ తత్వము, ఏకత్వ సమత్వ స్థితి పరమార్థ స్థానము గల క్షేత్ర క్షేత్రజ్ఞ యోగమను పదమూడవ అధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ చతుర్దశోఽధ్యాయః

గుణత్రయ విభాగ యోగః

శ్రీ భగవానువాచ :

1(1) పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ ।
యజ్ఞాత్వా మునయస్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥

2(2) ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః ।
సర్గే-పి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ ॥

3(3) మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్గర్భం దధామ్యహమ్ ।
సమ్భవస్సర్వభూతానాం తతో భవతి భారత ॥

4(4) సర్వయోనిషు కౌన్తేయ ! మూర్తయస్సమ్భవన్తియాః ।
తాసాం బ్రహ్మ మహద్యోని రహం బీజప్రదః పితా ॥

5(5) సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః ।
నిబధ్నన్తి మహాబాహో ! దేహే దేహినమవ్యయమ్ ॥

6(6) తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశకమనామయమ్ ।
సుఖసఙ్గేన బధ్నాతి జ్ఞానసఙ్గేన చానఘ ॥

7(7) రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సఙ్గసముద్భవమ్ ।
తన్నిబధ్నాతి కౌన్తేయ ! కర్మసఙ్గేన దేహినమ్ ॥

8(8) తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్ ।
ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత ॥

9(9) సత్త్వం సుఖే సఞ్జయతి రజః కర్మణి భారత ।
జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సఞ్జయత్యుత ॥

10(10) రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత ।
రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా ॥

11(11) సర్వద్వారేషు దేహేఽస్మి న్ప్రకాశ ఉపజాయతే ।
జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం సత్త్వమిత్యుత ॥

12(12) లోభః ప్రవృత్తి రారమ్భః కర్మణామశమః స్పృహా ।
రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతవర్షభ ॥

13(13) అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ ।
తమస్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన ॥

14(14) యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రళయం యాతి దేహభృత్ ।
తదోత్తమవిదాం లోకా నమలాన్ప్రతిపద్యతే ॥

15(15) రజసి ప్రళయ గత్వా కర్మసఙ్గిషు జాయతే ।
తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే ।

16(16) కర్మణస్సుకృతస్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలమ్ ।
రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్ ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పదునాలుగవ అధ్యాయము

గుణత్రయ విభాగ యోగము

వ. సర్వాంతర్యామి మరల నిట్లనియె :-

1(1) మరల చెప్పెద నీకు మంచి జ్ఞానమ్ము వినుము
మునులు దానిని దెలియ మోక్ష స్థానంబు స్థిరము

2(2) అట్టి ధర్మముల నుండి నట్టి జ్ఞానమును జూడ
అది పుట్టుకయు లేదు అంతపు నాశంబు గూడ

3(3) మహద్బ్రహ్మ నా యోని మరియు నాది బీజంబు
సర్వ భూతములందు సంభవము నిజంబు

4(4) ఎందు నెందున గూడ నెవరెవరు పుట్టుదురు
తల్లి దండ్రియును నేను గద నాకు పుట్టుదురు

5(5) సత్త్వ రజ స్తమములు సరి ప్రకృతిన బుట్టి
బంధమగు దేహికిని పట్టి దేహమున జుట్టి

6(6) సత్త్వంబు వెల్గు స్వచ్ఛంబు సరి చేయదది హాని
చాలనిచ్చును సుఖము జ్ఞాన బంధమది గాని

7(7) రజమాస్తకుల గుట్ట రంగు కోరికల పుట్ట
నర దేహినది పట్ట నిజ కర్మముల పిట్ట

8(8) తమస్సజ్ఞానపు మూట దేహికి మోహంపు దోట
ప్రమాదముల బాట పట్టించు నిద్రనది మాట

9(9) సత్త్వమది సుఖమిచ్చు భారత ! కర్మంబు నిచ్చు రజము
తమము జ్ఞానము గప్పు దప్పు చేయించు నిజము

10(10) సత్త్వంబు సరియణచు చేరి రజంబు తమము
రజస్సు సత్త్వతమముల రజస్సత్త్వముల తమము

11(11) ఎపుడు దేహ ద్వారములు యెరుకతో వెల్గుచుండు
అపుడు సత్త్వమది యందున పెరిగి యుండు

12(12) ఆశ ప్రవృత్తి లోభమ్ము నశాంతి పనుల లొల్లి
కానుపించు నెపుడు కల్గును రజము లొల్లి

13(13) మూర్ఖత చీకటి మరి మోహంపు హాని జడత
మనుజునకు కలుగు మీరని తమము చేత

14(14) మనుజు డెప్పుడు బోవు మరి సత్త్వ మందినంత
మంచి లోకము చెందు మహాత్ముల చేరు నంత

15(15) రజము నందున బోవ రాజసికుల చేరు
తమము నందున బోవ తామసికుల చేరు

16(16) సుకృత కర్మల జేయ స్వచ్ఛంబు సత్త్వ ఫలము
దుఃఖంబు రజో ఫలము తమము ఫలము తమము

17(17) సత్త్వాత్సఞ్జాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ ।
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ ॥

18(18) ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాః ।
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః ॥

19(19) నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి ।
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి ॥

20(20) గుణానేతానతీత్యత్రీన్దేహీ దేహసముద్భవాన్ ।
జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే ॥

అర్జున ఉవాచ :

21(21) కైర్లింగైస్త్రీన్గుణానేతా నతీతో భవతి ప్రభో ।
కిమాచారః కథం చైతాం స్త్రీన్గుణానతివర్తతే ॥

శ్రీ భగవానువాచ :

22(22) ప్రకాశం చ ప్రవృతిం చ మోహమేవ చ పాణ్డవ ।
న ద్వేష్టి సమ్ప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి ॥

23(23) ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే ।
గుణా వర్తన్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే ॥

24(24) సమదుఃఖసుఖస్స్వస్థ స్సమలోష్టాశ్మకాఞ్చనః ।
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః ॥

25(25) మానావమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః ।
సర్వారమ్భపరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే ॥

26(26) మాం చ యోఽవ్యభిచారేణ భక్తి యోగేన సేవతే ।
స గునాన్సమతీత్యైతా న్బ్రహ్మభూయాయ కల్పతే ॥

27(27) బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహ మమృతస్యావ్యయస్య చ ।
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ ॥

17(17) సత్త్వంబు నిచ్చు జ్ఞానమ్ము సరిగ రజసు లోభమ్ము
మరపు భ్రమయు నిచ్చు మరి మోహమ్ము తమము

18(18) పైకి బోవును సాత్త్వికి పీఠిమధ్యనే రాజసి
నీచ గుణము వలన జేరు కిందకే తామసి

19(19) గుణము కాక ఇంకేరు కర్త ఏవరు కాలేరు
దేహి దాను యజమాని దేలి గుణము పాలేరు

20(20) కడు దేహ సముద్భవము గురి చేయునట్టి
మూడు గుణములకు దాను యతీతుడెవడు
వాడు జన్మ మృత్యువు జరా దుఃఖముల గూడ
విడచి యమృతత్వంబు పొందగలడు

వ. అనిన విని నరోత్తముడు గురుసత్తముకు యిట్లనియె :

21(21) గుణాతీతుడెట్లు నతనిలక్షణము లెట్లు
వాని యాచారమెట్లు మరి వర్తనంబెట్లు
దాను మూడు గుణములు తాను దాటునెట్లు
వినెద ప్రభువు చెప్పు నతని విధము లెట్లు

వ. ప్రభువిట్లనియె :-

22(22) వినుము ప్రకాశవంతమగు సత్త్వంబు నెపుడు
విను ప్రవృత్తి రజసమ్ము మోహతమము నెపుడు
దనకు గల్గినంతట యతడేమి దుఃఖింప బోడు
దనకు గల్గకున్న యతడపుడు యాశించ బోడు

23(23) దానుదాసీను వలె యాసీనుడై యుండు నతడు
గుణముల చేత నెంతయు చలించడతడు
గుణములు వర్తించునని దెలిసి యుండు నతడు
మనమున గుణము లేమాత్రము యంట డతడు

24(24) సుఖదుఃఖముల సరి సమము చూచు నతడు
యొకటిగ మట్టి మాణిక్యంబు యెంచు నతడు
యిక ప్రియాప్రియముల సమముగ చూచునతడు
పొగడ్త నిందల సమముగ ధీరుడు భరించు నతడు

25(25) మరి మానావమానము లొకటిగ మన్నించు నతడు
శత్రు మిత్రులందు సమ భావము చేయు నతడు
సర్వారంభ పరిత్యాగియై సరిగ దానుండు నతడు
నరయ పాండవ గుణాతీతుండగును నతడు

26(26) ఏరు నన్ను అవ్యభిచార భక్తి చేత
చేరి కొలతురు తలతురు శ్రద్ధ చేత
వారు గుణములన్నియు దాట గలరు
పరబ్రహ్మమును చెంద గలరు

27(27) అమృతంబు మరియు నవ్యయంబు
పరమ ధర్మంబు మరి శాశ్వతంబు
మరి ఏకాంతికమగు సుఖము యైన
యా బ్రహ్మమునకు యాత్రయంబు నేను

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు గుణముల స్వభావము, గణముల బంధించు రీతి, సత్త్వ, రజ, స్తమములు కల్గించు ప్రవర్తన, గుణాతీతుని విధము గల గుణత్రయ విభాగ యొగమను పదునాల్గవ అధ్యాయము సంపన్నము



ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
గుణత్రయ విభాగ యోగోనామ చతుర్ధశోఽ ధ్యాయః



శ్రీ సమగ్ర భగవద్గీత

అథ పఞ్చదశోఽ ధ్యాయః

పురుషోత్తమ ప్రాప్తి యోగః

శ్రీ భగవానువాచ :

1(1) ఊర్ధ్వ మూలమధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్ ।
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥

2(2) అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్యశాఖా
గుణప్రవృద్ధా విషయప్రవాలాః ।
అధశ్చ మూలాన్యనుసన్తతాని
కర్మానుబన్ధీని మనుష్యలోకే ॥

3(3) న రూపమస్యేహ తథోపలభ్యతే
నాన్తో న చాదిర్నచ సమ్ప్రతిష్ఠా ।
అశ్వత్థమేనం సువిరూఢమూల
మసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్వా ॥

4(4) తతః పదం తత్పరిమార్గితవ్యం
యస్మిన్ గతా న నివర్తన్తి భూయః ।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥

5(-) ***సంప్రాప్యైనమృషయో జ్ఞానతృప్తాః***
కృతాత్మనో వీతరాగా ప్రశాంతా ।
తేసర్వగ్ం సర్వతః ప్రాప్యధీరా
యుక్తాత్మనః సర్వమేవా విశంతి ॥

6(5) నిర్మానమోహా జితసఙ్గదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః ।
ద్వన్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞై
ర్గచ్ఛన్త్య మూఢాః పదమవ్యయం తత్ ॥

7(-) ***వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థా***
సంన్యాస యోగేన చ శుద్ధసత్త్వాః ।
తే బ్రహ్మ లోకేషు పరాంత కాలే
పరామృతాః పరిముచ్యంతి దుఃఖాత్ ॥

8(6) న తద్భాసయతే సూర్యో న శశాఙ్కో న పావకః ।
యద్గత్వాన నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥

9(7) మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః ।
మనష్షష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పదునైదవ అధ్యాయము

పురుషోత్తమ ప్రాప్తి యోగము

వ. గుణాతీతుడు మరియు యిట్లనియె :-

1(1) ఊర్ధ్వమూలంబు నధఃశాఖంబు
అందు రశ్వత్థము నవ్యయంబు
చంధములు దేనివి పర్ణములు
అద్దాని తెలియ వేదములు దెలియు

2(2) పైన క్రిందకు పెరిగి వ్యాపించు శాఖలుండు
గుణ ప్రవృద్ధ విషయముల చిగురు లుండు
మనుష్య లోక కర్మ బంధమగుచు నుండు
అను సంతతములై కింద మీద వేరులుండు

3(3) ఆ దాని రూపము ఇహ దెలియ రాదు
ఆది యంతము లేదు సంప్రతిష్ఠ లేదు
పెద్ద సువిరూఢ మూలమశ్వత్థమైన దాని
ఛేదించి ధృఢమైన నసంగ శస్త్రంబు చేత

4(4) చూడ ఎవని నుండి యీ పురాణ ప్రవృత్తి జారె
అట్టి ఆది పురుషుడె శరణంబు యనుచు
ఎట్టి పదంబును చేర నివర్తనంబు లేదు
యట్టి పదంబె పరిమార్గివతవ్యగును

5(-) ***ఆ పదము సంప్రాప్తించి ఋషులు జ్ఞానతృప్తులైన వారు***
కృతాత్ములు వీతరాగులు ప్రశాంతులైన వారు
ధీరులు అన్ని విదముల అన్నింటి ప్రాప్తి చెంది
యుక్తాత్ములై పరమమ్ము ప్రవేశించు చుండ్రు

6(5) జిత సంగ దోషులు నిర్మాన మోహులు
ఆధ్యాత్మ నిత్యులు వినివృత్త కాములు
ద్వంద్వ విముక్తులు సుఖ దుఃఖముక్తులు
అంత జూచువారు చేరుదురువ్యయంబు

7(-) ***వారు వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థులైన వారు***
మరి సన్యాస యోగమున శుద్ధ సత్త్వులైన వారు
పరాంత కాలమున బ్రహ్మ లోకముల యందు
పరామృతమున సర్వపరిముక్తి దుఃఖమ్మునుండి చెందుచుండ్రు

8(6) సూర్యుడు ప్రకాశింప జేయ లేడు
చంద్ర పావకులు వెలిగించ లేరు
చేరి దేనిని నివర్తించ బడరు
పరమ ధామంబది నాది దెలియు

9(7) అరయ జీవలోకమందు జీవమ్ము యగుచు
చేరి నాయంశ యది అతి సనాతనంబు
ప్రకృతి స్థానమందు నుండి మనము గూడి
యారు యింద్రియముల కర్షించుచుండు

10(8) శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః ।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్ ॥

10(8) యెట్లు వాయువు దాను దాకి వీచునపుడు
పూల నుండి వాసనల దాను గ్రహించి పోవు
నట్లు ప్రభువు దాను యుండి వెడలు నపుడు
ఇల దేహము నుండి ఆ రెంటి గ్రహించి పోవు

11(9) శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ ।
అధిష్ఠాయ మనశ్చాయం విషయా నుపసేవతే ॥

11(9) శ్రోతంబు చక్షువు మరియు ఘ్రాణంబు
చర్మంబు నాలుక మరియు మనంబు
నరాధిప నధిష్ఠించుచుండి యతడు
మరి విషయములుప సేవించుచుండు

12(10) ఉత్క్రామన్తం స్థితం వాఽపి భుఞ్జానం వా గుణాన్వితమ్ ।
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥

12(10) వాని వెడలు వాని యుండు వాని
అనుభవించు వాని గుణాన్వితుని
కనలేరు మూడులైనట్టి వారు
జ్ఞాన చక్షులు సరిగ చూడ గలరు

13(11) యతన్తో యోగినశ్చైనం పశ్యన్త్యాత్మన్యవస్థితమ్ ।
యతన్తోఽప్యకృతాత్మానో నైనం పశ్యన్త్యచేతసః ॥

13(11) యత్నము చేయునట్టి యోగులు చూడగలరు
యాత్మ యందు స్థితమైనట్టి వాని
యత్నము చేయుచున్నను యకృతాత్ములైన వారు
యాత్మ లోపల యచేతసులు చూడ లేరు

14(12) యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్ ।
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్ ॥

14(12) అంతయు జగముల భాసింప జేయు
ఆదిత్య తేజంబు యద్భుతంబు
అంతయు యగ్ని చంద్రుల వెల్గు గూడ
అంతయు నా ప్రకాశమెంత జూడ

15(13) గామావిశ్య చ భూతాని ధారయామ్యహ మోజసా ।
పుష్ణామి చౌషధీస్సర్వా స్సోమో భూత్వా రసాత్మకః ॥

15(13) అందరు ప్రాణుల భరించి యుండు
అందు ధర యందు నేను చేరి యుందు
అదే రీతి నేను సోముండ నగుచు
అంతయు ఔషధముల పుష్టి చేతు

16(14) అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥

16(14) అరయు వైశ్వానరుడను నేను నగుచు
ఆశ్రయించియు సర్వ ప్రాణులందు
అరయు ప్రాణాపాన సమాయుక్త మగుచు
ఆరగింతు అన్నము చతుర్విధంబు

17(15) సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్జ్ఞా న మపోహనం చ ।
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥

17(15) సర్వ హృదయముల సన్నివేష్ఠుండ నేను
మరి స్మృతి జ్ఞానంబు నపోహ నావల్ల గల్గు
సర్వ వేదముల వలన వేద్యుండ నేను
అరసి వేదముల వేదాంతము జేసితేను

18(-) న పుణ్య పాపే మమనాస్తి నాశో
న జన్మ దేహేంద్రియ బుద్ధిరస్తి ।
న భూమిరాపో మమ వహ్ని రస్తి
నచాఽలోమేస్తి నచాంబరంచ ॥

18(-) లేవు పుణ్యపాపములు నాకు నాశమ్ము లేదు
లేదు జన్మ దేహేంద్రియ బుద్ధి నాకు
లేవు భూమి నీరు మరియు వహ్ని నాకు
లేదు గాలి నాకు ఆకాశము గూడ లేదు

19(-) ఏవం విదిత్వా పరమాత్మ స్వరూపం
గుహాశయం నిష్కలమద్వితీయం ।
సమస్తసాక్షిం సదసద్వివీనం
ప్రయాతి శుద్ధం పరమాత్మరూపం ॥

19(-) ఈ రీతిగ పరమాత్మ స్వరూపమును తెలియు నెవడు
అరయ కళలు లేని దాని గుహాశయమద్వైతమైన దాని
సర్వ సాక్షియైన దాని సదసదంబును కాని దాని
చేరి దాను శుద్ధము పరమాత్మ రూపమ్ము నందు

20(16) ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ ।
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ॥

20(16) పురుషులు లోకమున రెండు తీర్లు
క్షరాక్షరులు సరి వారి వారి పేర్లు
సర్వ భూతములవి క్షరము జూడు
నరయ నందు కూటస్థుడక్షరుండు

21(17) ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః ।
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥

21(17) ఈ త్రిలోకముల దా భరించు నెవరు
మరి యవ్యయంబు నీశ్వరుండు నెవరు
క్షరాక్షరుల కన్న వేరైన వారు నెవరు
పరమాత్మ యా యుత్తమ పురుషుడంద్రు

22(18) యస్మాత్క్షర మతీతోహ మక్షరాదపి చోత్తమః ।
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ॥

22(18) క్షరాక్షరుల కన్న నతీతుండు గనుక
వారి కన్న నేను నుత్తముండు గనుక
నుర్వి లోకములందు వేద మందు గూడ
పురుషోత్తముడని పేరు పొందియుంటి

23(19) యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్ ।
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత ॥

23(19) ఎన్నగ పురుషోత్తముడు యనచు
నన్ను సరిగ యెవడు దెలిసి కొనును
యన్ని భారత తెలియు వాడునగచు
నన్ను సర్వ భూతముల పొందుచుండు

24(20) ఇతి గుహ్యతమం శాస్త్ర మిదముక్తం మయాఽనఘ ।
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత ॥

24(20) ఇది గుహ్య తముము ననఘ వినుము
శాస్త్రమును దీనిని దెలిసి కొనుము
బుద్ధిమంతుడగుదు నీవు యీ బుద్ధి తెలియ
కృతకృత్యుడగుదువు దివ్య పురుషుడు దెలియ

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
పురుషోత్తమప్రాప్తియోగోనామ పంచదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు సంసారవృక్ష వర్ణన, సంసార వృక్ష బంధన నుండి విముక్తి మార్గము, అసంగశస్త్రము యొక్క విలువ, జ్ఞాన తృప్తులైన ఋషులు ప్రశంచు పరమ స్థానము, పుణ్య పాపములకతీతము మరియు సమస్త సాక్షియైన పరమాత్మ రూపము, జీవాధార చైతన్య శక్తి, క్షర అక్షర భావముల విధము, పురుషోత్తమ రూపము మరియు పరమాత్మ తత్వము గల పురుషోత్తమ ప్రాప్తి యోగమను పదునైదవ అధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ షోడశోఽధ్యాయః
దైవాసుర సంపద్విభాగ యోగః

శ్రీ భగవానువాచ :

1(1) అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్ ॥

2(2) అహింసా సత్యమక్రోధ స్త్యాగశ్శాన్తిరపైశునమ్ ।
దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్ ॥

3(3) తేజః క్షమా ధృతిశ్శౌచ మద్రోహో నాతిమానితా ।
భవన్తి సమ్పదం దైవీ మభిజాతస్య భారత ॥

4(4) దమ్భో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్య మేవ చ ।
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సమ్పదమాసురీమ్ ॥

5(5) దైవీ సమ్పద్విమోక్షాయ నిబన్ధాయాసురీ మతా ।
మా శుచస్సమ్పదం దైవీ మభిజాతోఽసి పాణ్డవ ॥

6(6) ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ ।
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు ॥

7(7) ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః ।
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే ॥

8(8) అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్ ।
అపరస్పరసమ్భూతం కిమన్యత్కామహైతుకమ్ ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పదునారవ అధ్యాయము
దైవాసుర సంపద్విభాగ యోగము

వ. పురుషోత్తముండు మరియు నిట్లనియె :-

1(1) అభయమ్ము వేళలు యన్నింట సుమ్ము
సత్వ సంశుద్ధి గల్గి సరి యుండటమ్ము
జ్ఞాన యోగమున చేరి వ్యవస్థితమ్ము
దాన దమముల దాను పాటించటమ్ము
యజ్ఞములను దాయరసి జేయటమ్ము
స్వాధ్యయనమున సరి దానుండటమ్ము
తపమున మరి దాను చేరటమ్ము
యార్జవమున దాను యెందుండటమ్ము

2(2) సత్యమహింస యక్రోధనమ్ము
శాంతి త్యాగమ్ము యపైశునమ్ము
భూత దయయు నలోలత్వమ్ము
మార్దవమ్ము హ్రీయు అచాపలమ్ము

3(3) తేజమ్ము మరి ధృతియు క్షమము
శౌచమ్ము మద్రోహమస్వాతిశయము
మంచివీ సంపదలు భరత పుత్ర
నిజము దైవత్వమున కల్గుచుండు

4(4) దర్పంబభిమానము దంబమ్ము
బొరుషంబ సమత్వమ్ము గూడ
మరి క్రోధమ్ము, జ్ఞానమ్ము కలిసి
పార్థ యాసురీ సంపదలు నీ విధంబు

5(5) దైవీ సంపదలు సరి మోక్షంబు నిచ్చు
నవి యాసురీ సంపదలు బంధమిచ్చు
నీవు పాండవ దైవ సంపదలపుట్టినంత
ఏ విచారంబు వలదు నీకు శుభము

6(6) ద్వివిధములు భూతములు లోకమందు
దైవంబు నాసురమని యవి వేరు వేరు
దైవ విధముల గూర్చినపుడె చెప్పి యుంటి
నవి యాసుర విధము లిపుడు చెప్ప బోదు

7(7) ప్రవృత్తి గాని నివృత్తి గాని నేమి దెలియ లేరు
మరి శౌచంబాచారంబేమియు యుంచ బోరు
వారు సత్వ ప్రవర్తనంబు గూడి నడువబోరు
వారు వినుము చూడ నసురులైన వారు

8(8) వారు యసత్యమున ప్రతిష్ఠ యీ జగము యనుచు
యేరు ఈశ్వరుండను వాడు లేనె లేడు యనుచు
మరియు పరస్పర సంభూతము గాక నింక యేమి
కారణంబని మరి దాము వాదించుచుండ్రు

9(9) ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః ।
ప్రభవన్త్యుగ్రకర్మాణః క్షయాయజగతోఽహితాః ॥

9(9) అట్టి దృష్టిని వారు దాము అవలంబించి
పట్టి దురామర్గులుగ్రకర్మల కగ్రులగుచు
నష్టాత్ములు మరియు నల్ప బుద్ధులగుచు
పీడింతురు జగమును నహితులగుచు

10(10) కామమాశ్రిత్య దుష్పూరం దమ్భమానమదాన్వితాః ।
మోహాద్గృహీత్వాఽసద్గ్రాహా న్ప్రవర్తన్తేఽశుచివ్రతాః ॥

10(10) దుష్పూరమైన కామము నాశ్రయించి
దంభమభిమాన మదాన్వితులు యగుచు
దప్పుతోవ మోహమున గ్రహించి యుండి
దా ప్రవర్తించుదురు నశుచి వ్రతులు యగుచు

11(11) చిన్తామపరిమేయాం చ ప్రళయాన్తాముపాశ్రితాః ।
కామోపభోగపరమా ఏతావదితి నిశ్చితాః ॥

11(11) మరియు అపరిమితమ్ము ప్రళయాంతమ్ము వరకు
చేరి యుండెడు చింతనముల నాశ్రయించి
పరమంబు అవి కామోప భోగమ్ములనుచు
పురుషార్థమవి యని దాము నిశ్చయించు వారు

12(12) ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః ।
ఈహన్తే కామభోగార్థ మన్యాయేనార్థసఞ్చయాన్ ॥

12(12) ఆశాపాశము చేత బంధించ బడుచు
అగుచు కామక్రోధ పరాయణులు దాము
అన్ని కామ భోగార్థముల చెందు కొరకు
అన్యాయార్థముల దాము వెదుకు వారు

13(13) ఇదమద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యేమనోరథమ్ ।
ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్ ॥

13(13) అన్ని సంపదలు లబ్ధంబు నిపుడు
అంత కోరికలు తీర్చుదును చాల
అర్థము నింత కూడితిని చూడు
అధికము నింక కూడెద నాగుటేల

14(14) అసౌ మయా హతశ్శత్రు ర్హనిష్యే చాపరానపి ।
ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్సుఖీ ॥

14(14) ఆ శత్రువును నేనిపుడు చంపితిని
అందరి మిగిలిన వారి జంపుదును
అధిపు డీశ్వరుడు భోగి యును నేను
అతి బలశాలి సుకి సిద్ధుండ నేను

15(15) ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తిసదృశో మయా ।
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః ॥

15(15) ఆఢ్యుండ అభిమాన వంతుండ నేను
అన్యులు నా సదృశంబిల యందు లేరు
అన్ని యాగంబులు నేను చేయింతు
ఆనందమొందెద దాన వీరుండ నేను

16(16) అనేకచిత్తవిభ్రాన్తా మోహజాలసమావృతాః ।
ప్రసక్తాః కామభోగేషు పతన్తి నరకేఽశుచౌ ॥

16(16) అనుచును చిత్త విభ్రాంతు లగుచు
అగుచు మోహ జాల సమావృతులు
ఆసక్తి కామ భోగములందు గలిగి
అసుర స్వభావులు కూలుచుండ్రు

17(17) ఆత్మసమ్భావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః ।
యజన్తేనామయజ్ఞైస్తే దమ్భేనాఽవిధిపూర్వకమ్ ॥

17(17) అవిధేయులు ధన మాన మదాన్వితులు
ఆత్మ సంభావితులు దామగుచువారు
అవిధి పూర్వకముగ నామంబు కొరకు
ఆడంబరముగ యజ్ఞము చేయు వారు

18(18) అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః ।
మామాత్మాపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాః ॥

18(18) అహంకారము బలము దర్పంబు
ఆశ క్రోధములను నాశ్రయించెదరు
అవి యన్నియును కల్గి యుండెదరు
ఆత్మ తేజమును చూడకుండెదరు

19(19) తానహం ద్విషతః క్రూరా న్సంసారేషు నరాధమాన్ ।
క్షిపామ్యజస్ర మశుభా నాసురీష్వేవ యోనిషు ॥

20(20) ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని ।
మామప్రాప్యైవ కౌన్తేయ ! తతో యాన్త్యధమాం గతిమ్ ॥

21(21) త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః ।
కామః క్రోధస్తథా లోభస్తస్మా దేతత్త్రయం త్యజేత్ ॥

22(22) ఏతైర్విముక్తః కౌన్తేయ ! తమోద్వారై స్త్రిభిర్నరః ।
ఆచరత్యాత్మన శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్ ॥

23(23) యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥

24(24) తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ ।
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే దైవాసుర సంపద్విభాగయోగోనామ షోడశోఽధ్యాయః

19(19) అట్టి వారిని ఆ ద్వేష వంతులను
అశుభము చేయుచుండు వారలను
అధమ నరులను అతి క్రూరులను
ఆ వృత్తబంధపు నరకమున త్రోతు నేను

20(20) అట్లు నసుర స్వభావులై యుండు వారు
అవిధేయులు జన్మ జన్మలకు గూడ
ఆత్మ స్థితుడైన నన్ను దెలియ లేరు
అధమ గతికి మరల పోవుదురు చూడ

21(21) అరసి చూడ కామ క్రోధ లోభములు
ఆత్మ నాశముకు మూడు మూలములు
అవి నరకముకు సింహ ద్వారములు
ఆ వానినెపుడు మూసి మరి వదులు

22(22) అర్జునా వినునెవడు యా మూడు ద్వారముల
అతి తమో మార్గముల నెవడు సరి విడుచు
ఆత్మ శ్రేయమాచరించి పరమ ధామంబు చేరు
అతను తనకు స్థిరమైన హితము కావించు

23(23) ఆ శాస్త్ర విధుల పనుల గావించు నెవడు
అన్నింట దన యిష్టమును సాగించు నెవడు
అతనికి సిద్ధి యనెడి మాటయే లేదు
అతడు సుఖము నింతయు పొందనే లేదు

24(24) కార్యాకార్యముల సరి మార్గము
శాస్త్ర ప్రమాణముల ప్రోక్తము
శాస్త్రములను సరి తెలియుము
తగినట్లు పనులను చేయుము

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు దైవాసుర సంపదల వివరణ, దైవ గుణములు, అసుర గుణములు, అసుర స్వభావ ప్రవర్తన, మూడు నరక ద్వారములు, నరక ద్వారముల మూసివేత గబి దేవాసుర సంపద్విభాగ యోగమను పదునారవ అధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ సప్తదశోఽధ్యాయః

శ్రద్ధాత్రయ విభాగ యోగః

అర్జున ఉవాచ :

1(1) యే శాస్త్రవిధిముత్సృజ్య యజన్తే శ్రద్ధయాఽన్వితాః ।
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః ॥

శ్రీ భగవానువాచ :

2(2) త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ॥

3(3) సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత ।
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః ॥

4(4) యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః ।
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః ॥

5(5) అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః ।
దమ్భాహఙ్కారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥

6(6) కర్శయ న్తశ్శరీరస్థం భూతగ్రామమచేతసః ।
మాం చైవాన్తశ్శరీరస్థం తాన్విద్ధ్యాసుర నిశ్చయాన్ ॥

7(7) ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః ।
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు ॥

8(8) ఆయుస్సత్త్వబలారోగ్య సుఖప్రీతివివర్ధనాః ।
రస్యాస్స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః ॥

9(9) కట్వామ్ల లవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః ।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పదునేడవ అధ్యాయము

శ్రద్ధాత్రయ విభాగ యోగము

వ. దివ్య జ్ఞాన ప్రాప్తి కల్గిన ధనంజయుండిట్లనియె :-

1(1) శాస్త్రములను దెలియ లేక నెవరు
శ్రద్ధయాన్వితులై జీవించు చుండ్రు
అంత కృష్ణ యానిష్ఠ లేమియు గను
సత్త్వమ్ము యగును లేక యగును రాజసమ్ము

వ. మహాపురుషుండిట్లనియె :-

2(2) శ్రద్ధలు మూడు విధములుండు
ఈ దేహులకు స్వభావమున బుట్టి
సాత్త్వికమ్ము, రాజసమ్ము, దామసమ్ము
కొంత యా గూర్చి చెప్పెద నీవు వినుము

3(3) సత్త్వాను రూపమై గలుగు చుండు
శ్రద్ధ సర్వ జనులకు దగిన యట్లు
శ్రద్ధా మయుండు దాను పురుషుండు
శ్రద్ధ రీతి యనును దాను మనుజుండు

4(4) యజింతురు దివ్యులను సాత్త్వికులు వారు
రాజసికులు యక్ష రాక్షసుల వారు
నిజము వినుము దామసికులైన వారు
యజింతురు ప్రేత భూతముల వారు

5(5) శాస్త్ర విహితంబు యెంత గాక యుండు
ఘోర తపములను దాము చేయు వారు
వారు దంబాహంకార సంయుక్తులగుచు
మరి కామరాగ బలాన్వితులు యగుచు

6(6) పట్టి కష్ట పెట్టుదురు శరీరస్థమైన
యట్టి భూత గ్రామమును బుద్ధి లేక
అట్లు దేహము నందున్న నన్ను గూడ
నట్టి వారు నసురులు దెలియు నీవు

7(7) వినుము ఆహారమది మూడు తీర్లు
జనులకు ప్రియము కల్గించు చుండు
దానంబు యజ్ఞము మరియు తపము
కన నవి కూడ యట్లె మూడు పేర్లు

8(8) సత్వమ్ము ఆయుస్సు మరియు బలము
ప్రీతి ఆరోగ్యము మరియు సుఖము
వృద్ధి జేయు రస్యము స్నిగ్ధంబు స్థిరము
యేది యాహారము యది సాత్త్విక ప్రియము

9(9) కటువు పులుపు మరియు రూక్షంబు
లవణంబు యూష్ణంబు మరి తీక్షణంబు
నవి దుఃఖ శోకముల నెంతొ కల్గింప చేయు
ఈ విధమాహారము రాజస ప్రియము

10(10) యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్ ।
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్ ॥

10(10) అరస్యము పాతబడినది వాసనది జూడ
మరి పాచిబోయినది యెంగిలిది గూడ
కారముది దేహమును మండించు చాల
ఈ రీతి భోజనము దామస ప్రియము దేల

11(11) అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే ।
యష్టవ్యమేవేతి మన స్సమాధాయ స సాత్త్వికః ॥

11(11) లిది జేయ దగునని దలచి యుండి
మది సమాధానము జేసి యుంచి
ఎంతయు ఫలాక్షేప లేక జేయ
సాత్త్వికమ్ము ఆ యజ్ఞమ్ము నండ్రు

12(12) అభిసన్ధాయ తు ఫలం దమ్భార్థమపి చైవ యత్ ।
ఇజ్యతే భరతశ్రేష్ఠ తంయజ్ఞం విద్ధి రాజసమ్ ॥

12(12) ఇది జూప దగునని దలచి యుంచి
మది నాడంబరము జేసి యుంచి
అంతయు ఫలాపేక్ష కల్గి జేయ
అది రాజసిక యజ్ఞమ్ము యగును

13(13) విధిహీనమసృష్టాన్నం మన్త్రహీనమదక్షిణమ్ ।
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే ॥

13(13) ఇది అది అని ఏది దెలియ లేక
విధి హీనమ్ము మరి అన్న దానమ్ము కాని
మంత్ర దక్షిణల హీన మగుచు జేయ
శ్రద్ధా హీన యజ్ఞమది దామసంబు

14(14) దేవద్విజగురుప్రాజ్ఞ పూజనం శౌచమార్జవమ్ ।
బ్రహ్మచర్యమహింసా చ శారీరం తప ఉచ్యతే ॥

14(14) ద్విజ దేవ గురు ప్రాజ్ఞ పూజనమ్ము
శౌచమ్ము మరియు బ్రహ్మచర్యమ్ము
నార్జవమ్ము మరియు నహింస గూడి
దా జేయ నది శారీర తపము యగును

15(15) అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ ।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే ॥

15(15) సత్య వదత్వంబు ప్రియ వదత్వంబు
హితంబు వాక్యంబనుద్వేగకరంబు
స్వాధ్యయాభ్యాసనంబు సరి కీర్తనంబు
ఇది యంత వాఙ్మయ తపము నండ్రు

16(16) మనః ప్రసాదస్సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః ।
భావసంశుద్ధిరిత్యేత త్తపో మానసముచ్యతే ॥

16(16) మనశ్శాంతము సౌమ్యత్వ మదియ
మౌనంబు మరి యాత్మ వినిగ్రహమ్ము
విను భావ సంశుద్ధిన యుండటమ్ము
మానసిక తపము ఇవియంత సుమ్ము

17(17) శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభిర్యుక్తై స్సాత్త్వికం పరిచక్షతే ॥

17(17) అధికమైన శ్రద్ధచే తప్తమగుచు
ఈ త్రివిధ తపములు చేయ బడిన
ఎంతయు ఫలాకాంక్షయును లేక
సాత్వికంబని యా తపము నండ్రు

18(18) సత్కారమానపూజార్థం తపో దమ్భేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్ ॥

18(18) సత్కారములు తనకు దొరకు కొరకు
మది దంబము యహంకారమ్ము గూడి
యధ్రువము చపలమై యుండు నట్టి
యా తపము రాజసము యండ్రు

19(19) మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః ।
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్ ॥

19(19) పట్టు వదలని మూర్ఖపు బుద్ధి తోడ
పట్టి తన శరీరమును బాధించు కొరకు
వట్టిగ పర పీడనము గలుగ చేయు
నట్టి దపమును మరి తామసము యండ్రు

20(20) దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥

20(20) దానంబు తగిన ధర్మమనుచు
తన ప్రత్యుపకారంబు తలంపు లేక
కన దేశ కాల పాత్రులు సరిగ నుండ
దానంబు చేయనది సాత్వికంబు యండ్రు

21(21) యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్ ॥

21(21) దానమిచ్చిన వచ్చు ఫలము దలచి
తన ప్రత్యుపకారము మనము నుంచి
మనమున పూర్తిగ యిష్టంబు లేక
దానంబు చేయునది రాజసంబు

22(22) అదేశకాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే ।
అసత్కృతమవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్ ॥

22(22) పాత్రుడు కాలంబు సరి లేని యపుడు
సత్కార్యము లేవియు చేయకుండ
విదుల యందు అవజ్ఞాతంబు చూపి
ఏ దానంబు జేయ నది తామసంబు

23(23) ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః ।
బ్రాహ్మణా స్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా ॥

23(23) ఓం తత్ సత్ యని యీ మూడు పేర్ల
నిర్దేశించి బ్రహ్మము తలుపబడెను
యద్దాని నుండియె వేద బ్రాహ్మణులు
సద్యజ్ఞములు నిర్మించబడెను

24(24) తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞదానతపః క్రియాః ।
ప్రవర్తన్తే విధానోక్తా స్సతతం బ్రహ్మవాదినామ్ ॥

24(24) ఓం యనుచు ఉదాహృత్యంబు చేసి
తద్యజ్ఞ దాన తప క్రియలన్ని గూడ
నయము విధిగ ప్రవర్తించు చుండి
నాయన బ్రహ్మవాదులు చేతు రెపుడు

25(25) తదిత్యనభిసన్ధాయ ఫలం యజ్ఞతపః క్రియాః ।
దానక్రియాశ్చ వివిధాః క్రియన్తే మోక్షకాంక్షిభిః ॥

25(25) తత్‌యె ఫలమని మనమందు చేరి
తద్బ్రహ్మ పొందు ముముక్షువులు గోరి
సద్దాన యజ్ఞ తప క్రియలన్నీ గూడ
విధములన్ని తాము చేయుచుండ్రు

26(26) సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే ।
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే ॥

26(26) సత్ యనెడి శబ్దంబు మొదలు ముందు
సద్భావ మందు మరి సాధు భావమందు
సత్ యనెడి బ్రహ్మమ్ము వెలుగు చుండు
సత్కర్మ యందు పార్థ సత్కార్యమందు

27(27) యజ్ఞే తపసి దానే చ స్థితిస్సదితి చోచ్యతే ।
కర్మచైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే ॥

27(27) సత్ యని యది కూడ తెలియబడును
ఏది యజ్ఞ తపో దానములందు స్థితము
తదర్థీయమైన యెపుడు విదులు యండ్రు
సత్‌యని సరిగ విదులచే తెలియబడును

28(28) అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ ॥

28(28) అశ్రద్ధ గూడిన హుతము దత్తంబు
ఏ తపము మరి నితర కర్మంబు లన్ని
పార్థ నసత్తని యెపుడు విదులు యండ్రు
ఎందు నిహపరమున పనికి రావు

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే
శ్రద్ధాత్రయ విభాగయోగోనామ సప్తదశోఽధ్యాయః

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల
పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి
విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ
ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును,
యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర
భగవద్గీతల యందు శ్రద్ధా మార్గము, ఘోరతపము, శాస్త్ర
వివాహితమైన తీరులు, మూడు విధముల ఆహారము, యజ్ఞము,
శారీర వాఙ్మయ, మానసిక తపములు, మూడు విధముల తపము,
దానము ఓమ్ తత్ సత్ యొక్క తత్త్వము, సత్తసత్తుల రీతులు గల
శ్రద్ధా త్రయ విభాగ యోగమను పదునేడవ అధ్యాయము సంపన్నము

శ్రీ సమగ్ర భగవద్గీత

అథ అష్టాదశోఽధ్యాయః

మోక్ష సన్న్యాస యోగః

అర్జున ఉవాచ :

1(1) సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్ ।
త్యాగస్య చ హృషీకేశ ! పృథక్కేశి నిషూదన ॥

శ్రీ భగవానువాచ :

2(2) కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః ।
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః ॥

3(3) త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణః ।
యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమితి చాపరే ॥

4(4) నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరత సత్తమ ! ।
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధస్సమ్ప్రకీర్తితః ॥

5(5) యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణామ్ ॥

6(6) ఏతాన్యపి తు కర్మాణి సఙ్గం త్యక్త్వా ఫలాని చ ।
కర్తవ్యానీతి మే పార్థ! నిశ్చితం మతముత్తమమ్ ॥

7(7) నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే ।
మోహాత్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః ॥

8(8) దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్ ।
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్ ॥

9(9) కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున ! ।
సఙ్గం త్యక్త్వా ఫలం చైవ స త్యాగస్సాత్త్వికో మతః ॥

శ్రీ సమగ్ర భగవద్గీత

ఇపుడు పదునెనిమిదవ అధ్యాయము

మోక్ష సన్న్యాస యోగము

వ. మరియు దెలియ నరోత్తముండిట్లనియె :-

1(1) సన్యాసంబు గూర్చి మరియు దెలియ
యా త్యాగంబు గూర్చి తత్త్వంబు నరయ
ఓయి మహాబాహు బహు కోర్కె కలుగుచుండె
దయ యుంచి చెప్పు కేశవ తేట గాను

వ. దేవదేవుండిట్లనియె :-

2(2) కామ్య కర్మంబులు విడుచుటమ్ము
సన్న్యాసమని యందురు విదులు నందు
చేయు కర్మ ఫలముల పూర్తి విడుపు
దా యందురు త్యాగమని బుధులు నిందు

3(3) కర్మల త్యజించు దోషమ్ము పగిది
ఆ రీతి చెప్పెదరు విదులు వారు
మరి యజ్ఞ దాన, తపః కర్మ లెపుడు
పార్థ ! వదలవలదండ్రు బుధులు వీరు

4(4) భరత సత్తమ నట్టి త్యాగంబు నందు
మరి నానిశ్చయంబు నీవు వినుము
పురుష వ్యాఘ్ర మరి తరచి చూడ
కీర్తితంబు త్యాగమ్ము త్రివిధమ్మునగుచు

5(5) సద్దాన తపో యజ్ఞ కర్మముల నెపుడు
వదల వలదు నవి చేయదగును
సద్దాన తపో యజ్ఞ, కర్మంబు లెపుడు
పార్థ మనిషిని పావనంబు జేయు

6(6) నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగమును ఫలము వీడి
చేయ దగును పార్థ చేయదగును
నాయన నిశ్చయింబిది నాదు మతము

7(7) నియతమైన కర్మముల నెపుడు
సన్న్యసించ నుప పద్యంబు గాదు
మాయా మోమమున నేరు గాని
సన్న్యసించిన నది దామసంబు

8(8) నియతమైన కర్మముల నెపుడు
చేయకుండు నేడు చేత గాదనుచు
చేయుచుండు రాజస త్యాగంబు
దా త్యాగ ఫలమును పొందలేదు

9(9) నియతమైన కర్మముల నెపుడు
చేయు సంగము మరి ఫలము వీడి
చేయ దగునవి యెవరు చేయు
చేయు సాత్విక త్యాగమ్ము దాను

10(10) న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలేనానుషజ్జతే ।
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః ॥

10(10) అకుశల కర్మల ద్వేషించుబోడు
సుకుశల కర్మల నాశించబోడు
త్యాగీ సత్త్వసమావిష్టుడైన వాడు
మేధావి ఛిన్న సంశయుడైన వాడు

11(11) న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః ।
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే ॥

11(11) ఈ దేహ భృతులకు గాదు శక్యంబు
వదల కర్మములు లేక శేషంబు
వదలు కర్మ ఫలము లెవడు దాను
నతడు త్యాగిగా పిలువబడును

12(12) అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్ ।
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్ ॥

12(12) అనిష్టము నిష్టము మిశ్రమంబు
వినుము మువ్విధములు కర్మఫలము
అన్ని కలుగు ఫల త్యాగము చేయకున్న
కన్న త్యాగంబు జేయ బంధమ్ము వీడు

13(13) పఞ్చైతాని మహాబాహో! కారణాని నిబోధమే ।
సాఙ్ఖ్యే కృతాన్తే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్ ॥

13(13) సర్వ కర్మల సిద్ధి పొందు కొరకు
సర్వ కర్మల నంత చెందు కొరకు
సరిగ సాంఖ్యమున చెప్పబడిన
కారణము లైదు నీవు దెలియు

14(14) అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్ ॥

14(14) కర్త దాను మరి నధిష్ఠానమ్ము
కరణములు యన్ని నందు గూడ
మరి వివిధము లైన క్రియలు గూడి
కారణము లైదు దైవమ్ము చేరి

15(15) శరీరవాఙ్మనోభిర్యత్కర్మ ప్రారభతే నరః ।
న్యాయ్యం వా విపరీతం వా పఞ్చైతే తస్య హేతవః ॥

15(15) మనో వాక్కాయముల చేత
మనుజుడు కర్మల చేయుచుండు
దా న్యాయంబు విపరీతంబు గాని
వానికా పంచకమే కారణంబు

16(16) తత్రైవం సతి కార్తార మాత్మానం కేవలం తు యః ।
పశ్యత్యకృత బుద్ధిత్వా న్న స పశ్యతి దుర్మతిః ॥

16(16) ఈ రీతి యవియుండ కేవలము యాత్మ
కర్త యని యెవడు దలచు చుండు
నకృత బుద్ధి తోన దానంధు డగుచు
అరసి చూడ లేడు వాడెపుడు గూడ

17(17) యస్య నాహఙ్కృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే ।
హత్వాఽపి స ఇమాంల్లోకా న్న హన్తి న నిబధ్యతే ॥

17(17) ఏనికి నహంకృత భావముండు
ఏని బుద్ధి దేని యందంటకుండు
దాను యీ లోకముల హతము జేసి గూడ
హన్త గాడు నిబంధించబడడు

18(18) జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా ।
కరణం కర్మకర్తేతి త్రివిధః కర్మసఙ్గ్రహః ॥

18(18) మరి జ్ఞానమ్ము జ్ఞేయమ్ము పరిజ్ఞాత
ఈ త్రివిధములు కర్మ చోదనంబు
కరణమ్ము కర్మము మరియు కర్త
ఈ త్రివిధములు కర్మ సంగ్రహమ్ము

19(19) జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణ భేదతః ।
ప్రోచ్యతే గుణసఙ్ఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి ॥

19(19) జ్ఞానము కర్మము మరియు కర్త
గుణ భేదముల ననుసరించి
గుణ సాంఖ్యమ్మునందు చెప్పినట్లు
విను మూడు తీర్లు మరి తరచి చూడ

20(20) సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే ।
అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥

20(20) సర్వ భూతములందు యొకటి యనుచు
మరి విభక్తమైన నవిభక్తమనుచు
నరయు నవ్యయ భావంబు నెవడు
నది వాని జ్ఞానమది సాత్వికంబు

21(21) పృథక్త్వేన తు యజ్ఞానం నానాభావాన్పృథగ్విధాన్ ।
వేత్తి సర్వేషు భూతేషు తజ్జ్ఞానం విద్ధి రాజసమ్ ॥

21(21) సర్వ భూతములందు వేరు యనుచు
మరి విభక్తమై వేరు రూపమనుచు
నరయు పరమ భావంబు నెవరు
నంద్రు వాని జ్ఞానమును రాజసంబు

22(22) యత్తు కృత్స్నవదేకస్మి న్కార్యేసక్తమహైతుకమ్ ।
అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్ ॥

22(22) మది ఒక ఆని యందు నాసక్తుడగుచు
నదియే సర్వమని హేతువేది లేక
తత్త్వార్థము నింత దెలియ డెవుడు
అతని జ్ఞానమును తామసమునంద్రు

23(23) నియతం సఙ్గరహిత మరాగద్వేషతః కృతమ్ ।
అఫలప్రేప్సునా కర్మ యత్తత్సాత్త్వికముచ్యతే ॥

23(23) నియతమైన కర్మముల నెపుడు
చేయ సంగము వీడిఫలము వీడి
చేయ రాగ ద్వేషము లేక యుండి
ఆ యట్టి కర్మములు సాత్వికమ్ము

24(24) యత్తు కామేప్సునా కర్మ సాహఙ్కారేణ వా పునః ।
క్రియతే బహులాయాసం తద్రాజసముదాహృతమ్ ॥

24(24) కష్ట తరమైన కర్మముల నెపుడు
పట్టి సంగము తోడ ఫలముగోరి
వట్టి యహంకారము తోన చేయ
అట్టి కర్మములవి రాజసికమ్ము

25(25) అనుబన్ధం క్షయం హింసా మనపేక్ష్యచ పౌరుషమ్ ।
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామసముచ్యతే ॥

25(25) అను బంధము క్షయము హింస
తన బలము నవి తలుప లేక
విను మోహముతో మొదలు పెట్టు
వాని కర్మల యంద్రు తామసంబు

26(26) ముక్తసఙ్గోఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః ।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే ॥

26(26) ముక్త సంగుడహము వీడువాడు
ధృతి యుత్సాహ సమన్వితుండు
సిద్ధస్సిద్ధుల నిర్వికారుండు నేడు
నతని సాత్వికుడైన కర్త యంద్రు

27(27) రాగీ కర్మఫలప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకోఽశుచిః ।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః ॥

27(27) కర్మఫలముల గోరు రాగి యెవడు
మరి నశుచియు లోభి హింసాత్మకుండు
హర్ష శోకములు రెండు యుండువాడు
నరయ నతని రాజసిక కర్త యంద్రు

28(28) అయుక్తః ప్రాకృతః స్తబ్ధ శ్శఠో నైష్కృతికోఽలసః ।
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే ॥

28(28) ప్రాకృతుండు నయుక్తుడు స్థబ్ధుడతడు
మరియు శఠుడు సోమరజిని తప్పుచుండు
దీర్ఘ సూత్రి విషాదియు దానైన వాడు
నరయ నతని తామసిక కర్తయంద్రు

29(29) బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు ।
ప్రోచ్యమానమశేషేణ పృతక్త్వేన ధనఞ్జయ! ॥

29(29) బుద్ధి ధృతి గుణ భేదములు గూడ
విధములు మూడు దరచిచూడ
అంతయు వివరించెద మిగులు లేక
ఓ ధనంజయ ! విను శేషంబు లేక

30(30) ప్రవృత్తిం చ నివృత్తించ కార్యాకార్యే భయాభయే ।
బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధిస్సా పార్థ! సాత్త్వికీ ॥

30(30) ప్రవృత్తి యేది మరి నివృత్తి యేది
కార్యము యేది, యకార్యమ్ము యేది
మరి బంధమది యేది, మోక్షమేది
పార్థ ! బాగ తెలియు సాత్వికుని బుద్ధి

31(31) యయా ధర్మమధర్మం చ కార్యం చాఽకార్య మేవ చ ।
అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థ! రాజసీ ॥

31(31) ధర్మమది యేది, నధర్మమేది
కార్యమును యేది, యకార్యమేది
వేరు విధము యధా తథము గాక
పార్థయను కొనును రజస బుద్ధి

32(32) అధర్మం ధర్మమితి యా మన్యతే తమసాఽఽవృతా ।
సర్వార్థాన్విపరీతాంశ్చ బుద్ధిస్సా పార్థ! తామసీ ॥

32(32) అధర్మమును బట్టి ధర్మమనుచు
అంతట విపరీతార్థమును దీయు
అవివేకముచే కప్పబడును
పార్థ వినుము యది తామసుని బుద్ధి

33(33) ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేన్ద్రియక్రియాః ।
యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సా పార్థ! సాత్త్వికీ ॥

33(33) చెదురదు బెదురనిది చూడ
ఇంద్రియ మనఃప్రాణ క్రియల గూడ
కదలక యోగమున గుర్తు జేయ
సద్రూపము పార్థ ! సాత్వికుని ధృతము

34(34) యయా తు ధర్మకామార్థా న్ధృత్యా ధారయతేఽర్జున! ।
ప్రసఙ్గేన ఫలకాంక్షీ ధృతిస్సాపార్థ! రాజసీ ॥

34(34) ధర్మార్థ కామముల ధార్యంబు జేసి
కర్మ ఫలముల చాల కాంక్ష చూపి
కర్మము లందు మనము గుర్తు చేసి
నిర్మించు పార్థ రాజసుని ధృతము

35(35) యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవ చ ।
న విముఞ్చతి దుర్మేధా ధృతిస్సా పార్థ! తామసీ ॥

35(35) శోకము స్వప్నంబు కూడి భయము
నింక విషాదము మరియు మదము
తిక్క తోడ పట్టు వదలని తనమ్ము
నిక్కము అవియౌను తామసుల ధృతము

36(36) సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ! ।
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥

36(36) కన్న సుఖమును మూడు విధములుండు
వినుము భరతసత్తమ ! చెబుదు నీకు
వాని నభ్యాసమును దానెవడు చేయు
ఆనందము దుఃఖాంతమును పొందు

37(37) యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్ ।
తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్ ॥

37(37) మొదలు విషమట్లు యనిపించు
తుదన నమృతమ్ము బోలె నుండు
నాత్మ బుద్ధి ప్రసాదము వల్ల గలుగు
సాత్వికంబు యంద్రు యట్టి సుఖము

38(38) విషయేన్ద్రియసంయోగా ద్యత్తదగ్రేఽమృతోపమమ్ ।
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్ ॥

38(38) విషయేంద్రియ సంయోగమందు గల్గి
రసమమృతంబట్లు నుండు మొదలు
విషము వలె పరిణమించు తుదకు
కష్టమిచ్చు చుండు రజసి సుఖము

39(39) యదగ్రే చానుబన్ధే చ సుఖం మోహనమాత్మనః ।
నిద్రాలస్య ప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్ ॥

39(39) మొదలు బంధించు తుదకు గూడ
యెందు మోహమది కలుగజేయు
నిద్ర నలసత్వము ప్రమాదముల పుట్ట
రోదింప జేయు దామసుల సుఖము

40(40) న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః ।
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిస్స్యాత్త్రిభిర్గుణైః ॥

40(40) ఈ పృథ్వియందు యెచట లేదు
మరి అంతరిక్షంబు నందు లేదు
ప్రకృతి నుండి సరి గలిగినట్టి
యా త్రిగుణములు వదులు వస్తువేది

41(41) బ్రాహ్మణ క్షత్రియవిశాం శూద్రాణాం చ పరన్తప! ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥

41(41) దా బ్రహ్మ జిజ్ఞాసులు సరి క్షత్రులింక
మరి వర్తకము పరిశ్రమ వారు సేవ చేయు
వేరు వేరు స్వభావములుండు వారు
కర్మలు వివిధములు చేయువారు

42(42) శమో దమ స్తపశ్శౌచం క్షాన్తి రార్జవమేవ చ ।
జ్ఞానం విజ్ఞానమా స్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్ ॥

42(42) శమము శౌచము మరియు దపము
దమము క్షాంతియు మరి యార్జవమ్ము
నమ్రత జ్ఞాన విజ్ఞాన మాస్తిక్యంబు
బ్రహ్మ కర్మ స్వభావమట్టులుండు

43(43) శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్యపలాయనమ్ ।
దానమీశ్వర భావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్ ॥

43(43) శౌర్యంబు తేజంబు మరియు ధృతియు
మరియు దాక్ష్యంబు యుద్ధ సిద్ధమగుట
సరి దానంబు నీశ్వరభావంబు గూడ
క్షాత్ర కర్మ స్వభావమది యట్టులుండు

44(44) కృషి గోరక్షవాణిజ్యం వైశ్యం కర్మ స్వభావజమ్ ।
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్ ॥

44(44) గో రక్షన వాణిజ్యమ్ము కృషియు
వర్తక కర్మ స్వభావమంద్రు
పరిశ్రమత్వంబు సేవనములు
దా శ్రమజేయు వారి స్వభావమంద్రు

45(45) స్వేస్వే కర్మణ్యభిరత స్సంసిద్ధిం లభతే నరః ।
స్వకర్మ నిరతస్సిద్ధిం యథా విన్దతి తచ్ఛృణు ॥

45(45) తన తన పనుల సరి చేయు వాడు
కన సంసిద్ధి పొందు నరుడు యగును
తన తన పనుల సరి చేయునంత
వినుము సంసిద్ధి యెట్లు కలుగు

46(46) యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదం తతమ్ ।
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ॥

46(46) భూతముల ప్రవృత్తి గల్గించు వాని
ఇది యంత వ్యాపించి యుండు వాని
నతడర్చించి తన కర్మముల వల్ల
పొందు మనుజుండు సంసిద్ధినెపుడు

47(47) శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

47(47) విను శ్రేయంబు స్వధర్మము విగుణమై యున్న
అనుష్ఠించి యున్న పర ధర్మమున కన్న
దా నియతమైన కర్మముల నేడు చేయుచున్న
ఎన్నిటికిని కిల్బిషము దాను పొందడన్న

48(48) సహజంకర్మ కౌన్తేయ ! సదోషమపి న త్యజేత్ ।
సర్వారమ్భా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః ॥

48(48) దన సహజమైన కర్మము దోషమైన
దాని వదల వలదు కౌంతేయ జూడ
అన్ని కర్మలు కప్పబడు దోషంబు చేత
అగ్ని యెట్లు కప్పబడు ధూమంబు జేత

49(49) అసక్తిబుద్ధిస్సర్వత్ర జితాత్మావిగతస్పృహః ।
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి ॥

49(49) సర్వత్ర బుద్ధి యసక్తముంచి
సరి జితాత్ముడు విగత స్పృహుడు
చేరుచుండు దాను సన్న్యసించి
పరమ నైష్కర్మ్య సిద్ధి నెపుడు

50(50) సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽఽప్నోతి నిబోధ మే ।
సమాసేనైవ కౌన్తేయ! నిష్ఠా జ్ఞానస్య యా పరా ॥

50(50) సిద్ధి చెందిన నెట్లు బ్రహ్మ పొందు
అద్ది నేనిపుడు నీకు చెప్ప బోదు
ఏది పరమ జ్ఞాన నిష్ఠ నెందు
అది క్లుప్తముగా చెబుదు నిందు

51(51) బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ ।
శబ్దాదీన్విషయాం స్త్యక్త్వారాగద్వేషౌ వ్యదస్య చ ॥

51(51) యుక్తుడు బుద్ధి విశుద్ధమైన వాడు
ధృతితో నాత్మను నియమించు వాడు
శబ్దాది విషయముల వీడు వాడు
దా ద్వేష రాగముల త్యజించు వాడు

52(52) వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః ।
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః ॥

52(52) మరి వివిక్తసేవి లఘ్యాశియైన వాడు
సరి యత వాక్కాయ మానసుండు
చేరి నిత్యమును ధ్యాన యోగ పరుడు
వైరాగ్యమున సముపాశ్రయించువాడు

53(53) అహఙ్కారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్ ।
విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే ॥

53(53) దా మోహమహంకారము బలము దర్పంబు
కామము క్రోధము పరిగ్రహము కూడ
నిర్మమతతో వదిలి శాంతి చెందు వాడు
బ్రహ్మ రూపమునకు యర్హుడగును

54(54) బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాఙ్క్షతి ।
సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥

54(54) యా బ్రహ్మ భూతుడు ప్రసన్నాత్ముండు
మరి శోకించడు కాంక్షించ డతడు
సర్వ భూతముల సమవర్తి వాడు
పరమ భక్తి నా యందు కల్గువాడు

55(55) భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మితత్త్వతః ।
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్ ॥

55(55) నా భక్తుడు దెలియు నేనెంత వాడ
యెప్పగను దెలియు నేనెట్టి వాడ
నెపుడు దెలియునన్ను సరిగ నతడు
నపుడు తప్పక నాయందు చేరు

56(56) సర్వకర్మణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః ।
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్ ॥

56(56) నయము సర్వ కర్మముల నెవడు
చేయు నన్నాశ్రయించి నపుడు
నా యనుగ్రహమును పొందు చుండు
అవ్యయ శాశ్వత పదము పొందు

57(57) చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః ।
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తస్సతతం భవ ॥

57(57) అంతయు కర్మము నీ చేతసము తోడ
నిత్యము నా యందు సన్న్యసించి
బుద్ధి యోగముపాశ్రయించి యుండి
సతతము చిత్తము నా యందు నిలుపు

58(58) మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి ।
అథ చేత్త్వమహఙ్కారాన్న శ్రోష్యసి వినఙ్క్ష్యసి ॥

58(58) చిత్తము నాయందు చేర్చితేని నీవు
నా దయ వల్ల నీ దుఃఖనది దాట గలవు
అది గాక అహంకారము వల్ల నీవు
నాదు మాట వినవు మునిగెదవు నీవు

59(59) యదహఙ్కారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే ।
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥

59(59) పొంది యట్టి యహంకారంబు నీవు
యుద్ధము జేయ బోనని తలచి తేని
మిథ్య యావ్యవసాయంబు గూడయౌను
నీదు ప్రకృతియే నిన్ను రణమునకు దోలు

60(60) స్వభావజేన కౌన్తేయ! నిబద్ధస్స్వేన కర్మణా ।
కర్తుం నేచ్ఛసి యన్మోహా త్కరిష్యస్యవశోఽపి తత్ ॥

61(61) ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున! తిష్ఠతి ।
భ్రామయన్సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా ॥

62(62) తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత ! ।
తత్ప్రసాదాత్పరాం శాన్తిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ॥

63(-) ***సాంప్రతంతు మహాబాహో రాజ్యాది సుఖలబ్ధయే ।***
పరాజయాయ శత్రూణాం దుర్గాయాః స్మరణం కురు ॥

64(-) ***స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా ।***
దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే ॥

65(63) ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా ।
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు ॥

66(64) సర్వగుహ్యతమం భూయ శ్శృణు మే పరమం వచః ।
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్ ॥

67(65) మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామే వైష్యసి సత్యం తే ప్రతి జానే ప్రియోఽసి మే ॥

68(66) సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ॥

69(67) ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన ।
న చాఽశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి ॥

60(60) కౌంతేయ ! స్వభావజ కర్మ వలన
బంధితుడవు పూర్తిగ నీవు యగుచు
చేతువు యవశుడవై నీవు రణము
యే దేని మోహము వల్ల చేతుననవు

61(61) హృద్దేశమందు యర్జున తిష్ఠించి యుండి
భూతములన్నింటి కీశ్వరుండైన వాడు
యంత్రారూఢుడగుచు తన మాయ చేత
భూతములన్నింటి భ్రమియింప జేయు

62(62) శరణు యట్టి యీశ్వరుని నీవు పొందు
భారత ! నీవు సర్వభావంబులందు
కరుణా కరుడతని కరుణ యందు
పరమ శాంతి శాశ్వతస్థానమ్ము నందు

63(-) ***ప్రస్తుతము నైతె మహాబాహూ***
రాజ్యాది సుఖలబ్ధి కొరకు
శత్రువుల పరాజయము కొరకు
దుర్గాదేవిని స్మరణమ్ము చేయు

64(-) ***స్మరించి ఆ మహాదేవినిపుడు***
విశుద్ధియైన అంతరాత్మ తోడ
దుర్గమముల సర్వత్ర తరించగలవు
సర్వ దుఃఖ ప్రమోచనమ్ము యగును

65(63) పరమ జ్ఞానమిది నీకు చెప్ప బడెను
సర్వ గుహ్యముల గుహ్య తరము
యరసి దీని నశేశము విమర్శించి
యర్జునా ! నీవు చేయు నీ యిష్టమట్లు

66(64) సర్వ గుహ్య తమము నీవు గనుము
పరమ వచనములు చెప్పెదను వినుము
అర్జున నీవిష్టము నాకది చాల ధృఢము
మరి యందు వల్ల చెప్పెద కోరి నీ హితము

67(65) మనము నాకు నిచ్చి నా భక్తుడవుగమ్ము
నన్ను యజించుచు నాకు నమస్కరించు
నన్ను పొందెదవు నిజము నీకు శుభము
అగును నా ప్రతిజ్ఞ ఇది ప్రియుడవీవు నాకు

68(66) సర్వ ధర్మముల పరిత్యజించి
శరణంబు నన్ను నొకనినే పొందు
సర్వ పాపముల నుండి నీకు నేను
ధీర మోక్షమిత్తు శోకమ్ము వీడు

69(67) అసభ్యులు నతపస్కులైన వారు
సరిగనేమి వినకుండు వారు
అసూయల వారభక్తులైన వారు
ఈ శ్రేష్ఠ వాక్యములకు దగని వారు

70(68) య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి ।
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః ॥

70(68) కడు గుహ్య తమము పరమమ్ము దీని
నేడు నాభక్తులకు దా చెప్పుచుండు
వాడు నా పరమ భక్తుండు వినుము
వీడు సంగము మరి నన్ను పొందు

71(69) న చ తస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః ।
భవితా న చ మే తస్మా దన్యః ప్రియతరో భువి ॥

71(69) వాని కన్న ప్రియమైన వాడు
మనుజుల లోన నెవడు లేడు
మున్ను గూడ నెవడుండ బోడు
ధన్యుడతని చెంతనుందు నేను

72(70) అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః ।
జ్ఞానయజ్ఞేన తేనాహ మిష్టస్స్యామితి మే మతిః ॥

72(70) ఎవడధ్యయించును ధర్మమ్ము దీని
సంవాద మానంబును నెపుడు గాని
యా వాడు జ్ఞాన యజ్ఞమ్ము చేత నన్ను
దివ్యుని గనిష్టునిగ చేయు నీ మాట నాది

73(71) శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః ।
సోఽపి ముక్తశ్శుభాన్ లోకా న్ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్ ॥

73(71) ఉత్తమంబు దీని వినును యెవడు
శ్రద్ధ గూడి నసూయ వదలి యెవడు
ముక్తుడగు వాడు శుభ లోకములు చేరి
చెంత నుండు పుణ్య కర్ములైన వారి

74(72) కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ ! త్వయైకాగ్రేణ చేతసా ।
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రణష్టస్తే ధనఞ్జయ ! ॥

74(72) చేతసము యేకాగ్ర మగుచు నుండు
పార్థ ! వింటివా ! నా మాటలన్ని నీడ
అంత యజ్ఞాన మసమ్మోహమ్ము వీడ
ఓ ధనుంజయ ! చూచెదే వెలుగు గూడ

సంజయ ఉవాచ :

75(-) రాజన్సంస్మృత్య వాక్యంతన్నిగమాగమ గర్భితమ్ ।
నిషమ్య స్వస్థ మనసా ప్రహోఽవోచదథాఽర్జున ॥

వ.

75(-) రాజ ! స్మరియించి వాక్యములు అట్లు
నిగమాగమ గర్భితమైన వాని
వినినంత స్వస్థమనస్కుడగుచు
వినయముతో అర్జునుడనియె నిట్లు

76(73) నష్టోమోహఃస్మృతి ర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాఽచ్యుత! ।
స్థితోఽస్మి గతసన్దేహః కరిష్యే వచనం తవ ॥

76(73) నష్ట మోహంబు నయ్యె స్మృతియు వచ్చె
మాట నీది నచ్చె నచ్యుత స్థిరము దెచ్చె
కష్టము వేరాయెను సందేహమ్ము విచ్చె
పాటింతు నీ మాట జ్ఞాన మిచ్చె

77(74) ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః ।
సంవాదమిమమశ్రౌష మద్భుతం రోమహర్షణమ్ ॥

77(74) ఈ రీతివింటిని యద్భుతమ్ము
పార్థ వాసుదేవ మహాత్ములైన
వారి సంవాదమ్ము జ్ఞాన వాదమ్ము
హర్ష జనకమ్ము రోమ హర్షణమ్ము

78(75) వ్యాసప్రసాదాచ్ఛ్రుతవా నేతద్గుహ్యతమం పరమ్ ।
యోగం యోగేశ్వరాత్కృష్ణా త్సాక్షాత్కథయతస్స్వయమ్ ॥

78(75) సద్గురు వ్యాస ప్రసాదమ్ము వలన వింటి
యా గుహ్య తరము పరమంబు నైన
యోగేశ్వరుడు కృష్ణుండు స్వయము
తగ కిరీటికి చెప్పిన యోగ విద్య

79(76) రాజన్సంస్మృత్య సంస్మృత్య సంవాదమిమమద్భుతమ్ ।
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః ॥

79(76) మరి యద్భుత యద్భుత సంవాద మెపుడు
మరపు లేక దలచి దలచి యుందు నేను
వారి వారి కృష్ణార్జునుల మాట రాజ
సారె సారెకు దలుప యానందమాయె

80(77) తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః ।
విస్మయో మే మహాన్ రాజన్ ! హృష్యామి చ పునఃపునః ।

81(78) యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ ॥

ఇతి శ్రీ మద్భగవద్గీతా సమాప్తా ॥
విక్రమ సంవత్ ౧౬౬౫ మాఘ శుద్ధ ౧ ప్రతిపత్తి
లింమందవాసరే ॥శ్రీరస్తు॥

ఇతి శ్రీ మన్మహాభారతే శతసాహస్రికాయాం
సంహితాయాం వైయాసిక్యాం
శ్రీమద్భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే మోక్షసన్న్యాసయోగోనామ
అష్టాదశోఽధ్యాయః సంపూర్ణము

శ్రీ పరబ్రహ్మార్పణ మస్తు !



80(77) హరి హరి యను నరు కోరిక
హరి జేరిన యా పరమ రూపు
పరి పరి యరయ న్నరవర
మరి మరి హర్షమేరై పారెన్

81(78) ఎచట యోగేశ్వరుడు కృష్ణుడుండు
ఎచట ధనుర్ధరుడు పార్థుడుండు
అచట శ్రీ యుండు విజయముండు
అచట నీతి ధ్రువముండు రాజోత్తమ

ఇది శ్రీ వ్యాసముని రచనకు ఆంధ్రీ కరణంబును, శ్రీ సీతారాముల పుత్రుండును, శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి విధేయుండును, గురుజనారాధకుండనునైన కౌండిన్య నారాయణ ప్రణీతంబును, ఉపనిషత్ప్రతి పాదకంబును, బ్రహ్మవిద్యయును, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదంబునునగు శ్రీమదాంధ్ర భగవద్గీతల యందు మోక్షము, సన్యాసము, ఫలత్యాగము యొక్క ఉత్తమత్వము, యజ్ఞ దాన తపముల చేయవలసిన ఆవశ్యకత, మూడు విధముల జ్ఞానము, కర్మ, బుద్ధి, ధృతి, సుఖము, నాలుగు విధముల కర్మ స్వభావము, గుణకర్మల విధము, స్వధర్మము యొక్క శ్రేయస్కరత, భక్తి ద్వారా భగవత్తత్త్వము చేరు విధము, నియత కర్మల చేయవలసిన ధర్మము, అంతరాత్మ పరమాత్మల సర్వాంతర్గత, సర్వమయ స్థితి, మానవుని స్వేచ్ఛ, శరణాగతి విధము, పరమ జ్ఞానము తెలియుట, చూచుట, అనుభవించుట మరియు తెలియచేయుట విధము, శత్రువులను జయించుటకు, రాజ్యసుఖము లభించుటకు దుర్గాదేవిని స్మరించవలసిన అవసరము, విశ్వరూప దర్శనము గూర్చి స్మరించుట, మార్గద్రష్ట మార్గగాముల కలయిక వలన కల్గు శ్రేయములు గ మోక్ష సన్యాస యోగమను పదునెనిమిదవ అధ్యాయము సర్వము సంపన్నము.

శ్రీ పరబ్రహ్మార్పణ మస్తు !



XVII. మరొక దిశలో

ఇంతవరకు మనము శ్రీ ఆదిశంకరాచార్యులవారు ప్రామాణికం చేసిన గీతలోని 700 శ్లోకాలకు మించియున్న గీత పాఠములను ఎన్నింటిలో పరిశీలించి యున్నాము.

700+16=716 శ్లోకాలు గల అభినవగుప్తుని **"గీతార్థ సంగ్రహాన్ని",** 721 శ్లోకాలు గల **"కాశ్మీర పథానుసారిణి గీత"**నూ, 756 శోకాలు గల **గోండాల్ గీత-2**ను, 756 శ్లోకాలు గల **గోండాల్ గీత-3**ను, 755 శ్లోకాలు గల **భోజపత్రి గీత**నూ (755 శ్లోకాలు గల **సంపూర్ణ భోజపత్రి గీత**) 755 శ్లోకాలు కలిగిన **ప్రాచీన భగవద్గీత-1**ను మరియు 746 శ్లోకాలు కలిగిన **ప్రాచీన భగవద్గీత-2**ను పరిశీలించి యున్నాము.

మహాభారతంలోని మాన శ్లోకాలకు అనుగుణంగా ఉన్న **"సమగ్ర భగవద్గీత"**ను కూడా పరిశీలించి యున్నాము. మరియొక దిశలో గీత యొక్క సంక్షిప్త పాఠాలను అనగా 700 కన్నా తక్కువ శ్లోకాలు గల గీతా పాఠముల శోధనలు మరియు పరిశోధనలు కొనసాగినవి.

ఈ గ్రంథంలోని 2వ అధ్యాయం **"మహాభారతం మరియు భగవద్గీత"**లో వివరించినట్టుగా మహాభారత కావ్యమే మూడు దశలలో అనగా **8000 శ్లోకాల "జయకావ్యము"**, **24000 శ్లోకాలు** కలిగిన **"భారతము"** మరియు **సుమారు లక్ష శ్లోకాలు** కలిగిన **"మహాభారతము"**గా విస్తరింపబడినది.

ఆ కారణముగా ఆయా దశలకు అనుగుణగా **'భగవద్గీత'**లో కూడా సంక్షిప్త పాఠాలు ఉండి యుండవచ్చునని ఊహింపవచ్చును.

గీత యొక్క సంక్షిప్త పాఠము సుప్రసిద్ధమైన అధ్యాత్మిక గ్రంథం, **"యోగవాశిష్టము"**లో కనిపిస్తుంది. విచారగ్రస్తుడైన శ్రీరామచంద్రుడు రాజధర్మము పట్ల నిరాసక్తుడైయున్నప్పుడు అతని గురువైన వశిష్ఠ మహర్షి రాబోయేయుగంలో జరుగనున్న శ్రీకృష్ణార్జునుల ఉపాఖ్యానముతో పాటు గీతా సందేశాన్ని ఏడు అశ్వాసాలలో 254 శ్లోకాలలో వివరించి శ్రీరాముణ్ణి కర్తవ్యపాలన పట్ల ప్రోత్సహించినాడు. యోగావాశిష్ఠ గ్రంథంలోని ఈ అశ్వాసమే గీతకు సంక్షేమరూపమైన అర్జునో వాఖ్యానముగా ప్రసిద్ధియైనది.

ఈ 254 శ్లోకాలలోని దిగువపట్టికలో చూపిన 26 శ్లోకాలు పూర్తిగా కాని, పాక్షికంగా కాని భగవద్గీతలోనివేయని గుర్తింపవచ్చును.

అధ్యాయము	శ్లోకాలు	మొత్తము
2వ అధ్యాయము	14,16,17,18,19,20,45,48	8
3వ అధ్యాయము	6,7,27	3
4వ అధ్యాయము	19,20,21,48	4
5వ అధ్యాయము	11	1
6వ అధ్యాయము	29,31	2
7వ అధ్యాయము	4	1
9వ అధ్యాయము	27	1
10వ అధ్యాయము	1	1
12వ అధ్యాయము	13	1
15వ అధ్యాయము	5,9	2
18వ అధ్యాయము	17,73	2
	మొత్తము శ్లోకాలు	**26**

సూచన : 6వ అధ్యాయములోని 29వ శ్లోకము పునరుక్తమైనది.

254 శ్లోకాలలోని మిగిలిన శ్లోకాలు భగవద్గీతలోని శ్లోకాల భావాలకు అనుగుణంగానే ఉన్నది.

పఠనా సౌలభ్యం కోసం శ్లోకాలన్నీ క్రమసంఖ్యలో కూర్పబడినవి. భగవద్గీతలోని ఈ శ్లోకాల **"సమగ్ర గీత"**లో (✓)చిహ్నంతో గుర్తింపబడినవి.

ఈ 254 శ్లోకాల గీతతో కూడిన **30,000 శ్లోకాలు** కలిగిన **'యోగవాశిష్ఠము'**ను వినిన శ్రీరామచంద్రుడు. ఆత్మ విశ్వాసమును కూర్చుకొన్నవాడై విధ్యుక్త ధర్మ నిర్వహణమునకు సంసిద్ధుడైనాడు.

వేదాంతపరమైన మరియు అద్వైతపరమయిన 30,000 శ్లోకాలు కలిగిన యోగవాశిష్ఠము అత్యంత ప్రముఖమైన అధ్యాత్మిక గ్రంథము. ఈ గ్రంథము యొక్క సంక్షిప్తరూపము **"లఘువాశిష్ఠము"**ను అభనందనుడనే కశ్మీర పండితుడు (9-10 శతాబ్ది) కూర్చినాడు.

యోగవాశిష్ఠ యొక్క సారమంతా **"ఓమ్" (అ,ఉ,మ)**కార రూపములో ఉన్నది. దీనిలోని ఆరు అధ్యాయాలలో 3,4,5,6 అధ్యాయాలు ఉత్పత్తి **సృష్టి (అ)**, **స్థితి (ఉ)**, **లయము (మ)** మరియు **నిర్వాణము (పూర్ణానుస్వారము)** లనను విస్తరిస్తున్నది. ఉపనిషత్తులలోని సారమంతా యోగవాశిష్ఠములో ఇమిడి యున్నది.

యోగవాశిష్ఠ గ్రంథము భగవద్గీతా కాలము తరువాతనే అనగా 6-14 శతాబ్దాల మధ్యకాలములో వ్రాయబడినదని ఆధునిక మేధావులు అభిప్రాయపడుచున్నారు. ఐతే దీని మొదటి పాఠము ఒకటవ శతాబ్ది కాలము నాటికే లభ్యమైనది.

ఐతే - వశిష్ఠ మహర్షి కాలములో రాగల గీతా ప్రబోధాన్ని తన యోగశక్తితో దర్శించినాడనీ, సాంప్రదాయవాద బుద్ధి జీవుల ప్రగాఢ విశ్వాసము. అనగా ఈ గ్రంథము భగవద్గీత కన్నా సనాతనమైనదని వీరి భావన. ఏది ఎట్లైనా - ఈ గ్రంథము సనాతనమే అయినా లేక అధునాతనమే అయినా దీనిలోని ప్రబోధము అత్యంత విశాలమైనది, గూఢమైనది, వేదాంతపరమైనది మరియు ఉత్తేజకరమైనదనుట యథార్థము.

మేధావులు, పండితులు, పరిశోధకులు మరియు బహుగ్రంథకర్తలు ఐన ముగ్గురు మహానుభావులు భగవద్గీత ఆదిలో చాలా సంక్షేపంగా ఉండినదనీ, తరువాతి కాలాలలో పెక్కు చేర్పులూ, కూర్పులూ, స్వీయకల్పనల చేరికలూ, విస్తరణలూ, ఆయా తత్త్వవేత్తల, సిద్ధాంతవాదుల, మతవాదుల, అధ్యాత్మికవాదుల భావాలకు అనుగుణంగా చోటు చేసుకొన్నదనీ అభిప్రాయపడినారు.

ఆ ముగ్గురు మేధావులు శ్రీ రుడాల్ఫ్ ఒట్టో, డా॥ జి.ఎస్. ఖైర్ మరియు శ్రీ ఫుల్లేందు సిన్హా గారలు. "The Original Geetha The song of Supreme one" శ్రీ రుడాల్స్ ఒట్టో గారి రచన 1933, 1934, 1935లలో అల్లెన్ అండ్ ఉన్విన్ లిమిటెడ్ వారు ప్రచురించినారు. దీనిలో 128 శ్లోకాలు మాత్రమే ఉన్నవి. డా॥ జి.ఎస్. ఖైర్ గారి రచన "In search of Original Geetha" 1969లో ప్రచురింపబడినది. శ్రీ ఫుల్లేందుసిన్హా గారి రచన "Geetha as it was Rediscovering the original Bhagavath Gita" ను ఓపెన్ పబ్లిషింగ్ కంపనీ ఇల్లినాయిస్ వారు 1986లో మరియు 1990లో ప్రచురించినారు. దీనిలో 84 శ్లోకాలు మాత్రమే ఉన్నవి.

పై మూడు రచనలు కూడా శ్రీ ఆదిశంకరాచార్యుల వారి ప్రామాణికమైన 700 శ్లోకాల గీత, 755 శ్లోకాల భోజపత్రి గీత మరియు భోజపత్రికి ఆధారముగా వచ్చిన సమగ్ర గీత ఇత్యాదులకు అతీతంగా భిన్నమైన అభిప్రాయాలు.

I. మూలగీత

శ్రీ రుడాల్స్ ఒట్టు గారి అభిప్రాయము ప్రకారము ప్రస్తుతము ప్రాచుర్యములో ఉన్న 700 శ్లోకాల గీత పాఠము మూల పాఠము ఎంత మాత్రమూ కాదు. వాస్తవానికి ఇది ప్రాచీనమైన మూలగీతపై ఆధారితమైనది. ఇది కూడా ఒక ప్రత్యేకమైన సిద్ధాంతపరమైనది కాదు కాబట్టి ఇది ఉపనిషత్ సారము కాదు. ఇది కేవలం ఘనమైన మహాభారత కావ్యములో ఒక చిన్న భాగము మాత్రమే. మహాభారత కావ్యము కూడా కాలానుగుణంగా ఎన్నో రూపాంతరాలకు

కూర్పు చేర్పులకు సంగ్రహాలకు గురియైన గ్రంథమే.

ఈ రచయిత అభిప్రాయము ప్రకారము ఈ 128 శ్లోకాల సంవాదములో శ్రీకృష్ణుడు తననుతాను బ్రహ్మాండముగా ఆవిష్కరించుకొని, తన దివ్య శక్తులను అర్జునునకు ప్రకటించుకున్నారు. అర్జునునకు యుద్ధము యొక్క ఆంతర్యమును వివరించి చెప్పి తన ఆజ్ఞను పాటింపజేసుకొన్నారు.

శ్రీకృష్ణుడు అర్జునునితో "కర్తవ్యమును నిర్ణయించుట నీ పని కాదు. నీవు కేవలము శక్తిమయుడైన సర్వేశ్వరుని చేతిలో ఒక ఉపకరణానివి మాత్రమే. అతడు తన కార్యమును నెరవేర్చుకొనువారు" అని స్పష్టము చేసినాడు. ఈ విధముగా శ్రీకృష్ణ భగవానుడు అర్జునుని ప్రతిఘటనను నిర్వీర్యము చేసి అతనిని యుద్ధమునకు ప్రేరేపించినాడు.

శ్రీ రుడాల్ఫ్ ఒట్టో గారి అభిప్రాయము ప్రకారము ఈ గీత ప్రబోధము వాస్తవముగా ఒక మహా కావ్యము యొక్క సంవాక సన్నివేశము మాత్రమే. ఈ శ్రీకృష్ణార్జున సంవాదము ఏదో ఒక ఉపదేశ గ్రంథమో లేక ఏదేని వ్యవస్థ యొక్క సిద్ధాంత గ్రంథమో లేక మతము గూర్చిన సోదియో కాక, ఒక మహోజ్వలమైన కావ్యములోని ఒక ముఖ్యమైన భాగము మాత్రమే.

వీరి అభిప్రాయము ప్రకారము మూలగీతలోని విషయవస్తువు ఆ కాలపు యుద్ధ పరిస్థితులు, అర్జునుని యొక్క నిరాశ నిస్పృహలు, యుద్ధము పట్ల అతని విముఖత, తడబాటు సందిగ్ధావస్థ (ఇవి గీత 1వ అధ్యాయములోనివి) మరియు దానికి శ్రీకృష్ణుడు అర్జునునకు వర్తమాన పరిస్థితులు, దేహము యొక్క అశాశ్వత తత్త్వము, ఆత్మ యొక్క నిత్యమైన రూపము, అంతరాత్మ యొక్క గొప్పతనము, ఒక యోధుని యొక్క యుద్ధము పట్ల విముఖతలోని ఆంతర్యము మరియు ధర్మయుద్ధము యొక్క ఉద్దేశ్యము మొదలగువాని గురించి ఉపదేశించినాడు.

శ్రీకృష్ణుడు అర్జునునకు తన విశ్వరూపమును ప్రదర్శింపజేసి, దానిలో తనలో ఇమిడియున్న సమస్త చరాచర జగత్తునూ, తన ఉగ్రరూపమును చూపి, యుద్ధములోని ధర్మమర్మమును నిర్వచించినాడు. తన సాధురూపములో అర్జునుడు కేవలము ఒక నిమిత్తమాత్రుడే అనియూ, ఈశ్వరుని చేతి ఉపకరణము వంటి వాడనియూ, సకల ప్రాణులలోని హృదయాలలో జీవాత్మగా ఆ పరమాత్ముడు నిలిచి యున్నాడనియూ తెలిపి, అర్జునుడు తన సర్వస్వమును తనకే సమర్పించుకొని తన స్వధర్మమైన యుద్ధమునకు ఉపక్రమింపవలసినదిగా ఆదేశించినాడు. (భగవద్గీత అధ్యాయం 11 నుండి 18).

మూలగీత సాంఖ్య, కర్మ, జ్ఞాన, ధ్యాన, యోగ మొదలగువాని తత్త్వములను, మార్గములను ఎటువంటి చేర్పులు, కూర్పులు లేకుండా 1,2,10,11 మరియు 18వ అధ్యాయముల సారాంశములతో 128 శ్లోకాలతో అర్జునుని కర్తవ్య నిర్వహణముతో సమాప్తమౌతున్నది. మూలగీత ప్రస్తుత గీతలోని ఈ దిగువ చూపిన శ్లోకాలను కలిగియున్నది.

అధ్యాయము	శ్లోకాలు	మొత్తము
1వ అధ్యాయము	1,47	2
2వ అధ్యాయము	1-13,20,29-37	23
10వ అధ్యాయము	1-8	8
11వ అధ్యాయము	1-6,8-12,14,17,19-36, 45-51-42	42
18వ అధ్యాయము	58-61, 66,72,73	7

మూలగీతాలోని ప్రారంభ పరి సమాప్త శ్లోకాలు అ-1-1

1. ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః ।
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ ॥

1. ధర్మక్షేత్రము కురుక్షేత్రమ్ము నందు
పోరు కోరి యెదురున్నవారు
నా వారు మరియు పాండవులు చేరి
ఏమి చేసిరి సంజయా ! చెప్పవోయి

సంజయా ! ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమునందు యుద్ధమునకు ఆయత్తమైయున్న నా తనయులు మరియు పాండు సుతులు ఏమి చేయుచున్నారు ?

73 నష్టోమోహఃస్మృతి ర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాఽచ్యుత! ।
స్థితోఽస్మి గతసన్దేహఃకరిష్యే వచనం తవ ॥

73 ఎవడధ్యయించును ధర్మమ్ము దీని
సంవాద మానంబును నెపుడు గాని
యా వాడు జ్ఞాన యజ్ఞమ్ము చేత నన్ను
దివ్యనిష్టనిగ చేయు నీ మాటనాది

ఓ అచ్యుతా ! నా మోహము నశించినది. నాకు నీ కృపవలన తెలివి వచ్చినది. ఇప్పుడు నేను స్థిరుడనైయున్నాను. సందేహమును వదలినవాడనై నీ ఆజ్ఞను పాలించుటకు సిద్ధముగా ఉన్నాను.

శ్రీ రుడాల్ఫ్ ఒట్టో గారి అభిప్రాయములో మూలగీత యొక్క సారాంశము ప్రయాస నుండి పరిష్కారము చేకూరుటకు సరళమైన, సులభమైన, పారమాధికమైన ఒక ప్రక్రియ అని.

శ్రీ రుడాల్ఫ్ ఒట్టో గారి ఉపోద్ఘాతము (1915)లోని చివరి వాక్యము గమనించదగినది.

"పదకొండవ అధ్యాయములోని ఒక అద్భుతమైన నాటికను ఆవిష్కరించినందులకు ఆ అజ్ఞాత హిందూ మహానుభావునకు సగౌరవముగా నమస్కరిస్తున్నాను."

ఈ విధముగా మనము దైవత్వము మరియు మానవుని భక్తి ప్రపత్తుల సంగమరూపమైన సంక్షిప్త గీతను పరిశీలించి యున్నాము. ఇప్పుడు మనము మూడు స్థాయిలలో వర్ధిల్లిన మరియొక సంక్షిప్త గీతా రూపమును చూచెదము గాక !

II. మూలగీత అన్వేషణలో

గీత మూలమైనదా ? లేక కాలగమనమున కూర్పులు, చేర్పులు, విస్తరణలు మొదలగువానితో పరివ్యాప్తమైనదా? తెలిసికొనుటకు మూలగీత యొక్క శోధనము అవసరమైయున్నది.

డా॥ జి.యస్. ఖైర్ గారి (1998-1981) "In Search of Original Gita" (మూలగీత శోధన క్రమములో) 1969లో సోమయ్య పబ్లికేషన్స్ ముంబాయి వారిచే ప్రచురింపబడినది.

శ్రీ గజానన్ శ్రీపత్ ఖైర్ గారు, శ్రీయుతులు సి.వి. వైద్య, ఆర్.సి. భండార్కర్, జస్టిస్ తేలంగ్, బి.జి. తిలక్, ఎస్. దాస్‌గుప్త, జి.వి. కేత్కర్ గారల రచనలతో పాటు పాశ్చాత్య రచయితలైన డబ్ల్యు. వోన్, హ్యూమోల్డ్, ఎ. వెబ్బర్, అడాల్ఫ్ హల్జ్‌మన్, ఇ. హాప్కిన్స్, రిచర్డ్ గార్బే, రూడాల్ఫ్ ఒట్టో, ఎడ్వర్డ్ థామస్, జాన్ డేవిస్, ఫ్రాంక్లిన్ ఎడ్గర్‌టన్, వినరెన్జ్, ఎ.బి. కైత్ మరియు ఎల్.డి. బార్నెట్ వంటి ప్రముఖుల రచనలను అధ్యయనం చేసినారు. అదే విధముగా వీరు మహాత్మాగాంధీ, అరవింద ఘోష్, ఆర్.డి. రానడే, ఎస్కే బల్వార్కర్ గారల రచనలను గూడా అధ్యయనం చేసినారు.

డా॥ ఖైర్ గారి అభిప్రాయము ప్రకారము గీతా రచనకు ముగ్గురు కర్తలు ఉన్నారు. ఈ ముగ్గురిని డా॥ ఖైర్ గారు కర్త-1, కర్త-2 మరియు కర్త-3గా పేర్కొన్నారు.

కర్త-1 గారు క్రీ.పూ. 600 సం॥లకు పూర్వమే సాంఖ్య, యోగ, కర్మ యోగముల సందర్భానుసారముగా ప్రస్తుతము ప్రాచుర్యములో ఉన్న గీతాలోని 1-6 అధ్యాయాలలోని కొన్ని భాగాలలోని 126 శ్లోకాలు గల మూలగీతను (గీత-1) వ్రాసియుండిరి.

కర్త-2 గారు క్రీ.పూ. 600-500 మధ్య కాలములో త్యాగ, కర్మ మరియు గుణాతీత యోగాలను సందర్భానుసారముగా 8, 13, 14, 15, 16, 17, 18 అధ్యాయములలోని 119 శ్లోకాలను చేర్చినారు.

కర్త-3 గారు క్రీ.పూ. 300-200 మధ్యకాలము వారు. అతడు వేదాంత మరియు భక్తి యొక్క సనాతన మరియు నూతన మార్గాలకు అనుసారముగా 7,9,10,11,18 అధ్యాయాలతో పాటు మిగిలిన అధ్యాయాలలోని భాగాలలో గల 455 శ్లోకాలను చేర్చినారు.

పట్టిక 18 : ముగ్గురు రచయితలు - మూడు గీతలు

అధ్యా.	రచయిత-1	రచయిత-2	రచయిత-3	సమగ్ర భగవద్గీత	స.గీ
I	20-37, 45-47 21		1-19, 38-44 26		-1*
II	10-13, 18-30, 39, 47-52 24		1-9, 14-17, 31-38, 40-46, 53-72 49	11, 51, 74, 75, 76, 78, 79, 80	(8)
III	1-16, 19, 26-29, 33-34, 42		17-18, 20-25, 30-32, 35-41, 43	37, 38, 39, 40, 45, 46, 48	(7)
IV	16-19, 23-33, 37-42		1-15, 20-22, 34-36	24, 42	(2)
V	1-2, 4-6, 8-17		3, 7, 18-29	18	(1)
VI	1-6, 10-12, 18-28, 46		7-9, 13-17, 24-45, 47	29, 30, 32, 34	(4)
VII			1-30 24	24	(1)
VIII		8-10, 17-28	1-7, 11-16	9, 13, 14, 15, 16, 17, 18, 19, 22, 23, 24, 33	(12)
IX			1-34 34	7, 30, 31	(3)
X			1-42 42		-
XI			1-55 53	31	-**
XII			1-20 20		-
XIII		1, 3-6, 19-21, 23-26, 29-30, 33-34	2, 7-18, 22, 27-28, 31-32	1	(1)
XIV		5-18, 20	1-4, 19, 21-27		-
XV		1-5	6-20	5, 7, 18, 19	(4)
XVI		1-24			-
XVII		2-4, 7-28	1, 5-6		-
XVIII		1-40, 49-53	41-48, 54-78	63, 64, 75	(3)
	సాంఖ్య-కర్మ-యోగ	త్యాగ - కర్మ	భక్తి - వేదాంత	ఉపనిషత్తులు	
	600 BC	**600 – 500 BC**	**300 – 200 BC**	**On or before 1609 AD**	**(45)**
	126 శ్లోకములు	**+119 శ్లోకములు**	**+455 శ్లోకములు**	**+45 శ్లోకములు (47-2)**	46-1
	గీత 1 →			700 + 45 = 745	45
	గీత 2 →	245 →	245	భోజపత్రి	
	గీత 3 →		700 →	700 + 45	
	రచయిత-1	రచయిత-2	రచయిత-3	గీత 4 →	

* Reduction of 1 shloka from 3 x 2 to 2 x 3 SG I-26, 33

** Reduction of 1 shloka of 3 x 2 to 2 x 3 in SG XI-21, 22

ముగ్గురు రచయితల రచనలు

అధ్యా.	రచయిత-1	రచయిత-2	రచయిత-3	మొత్తం	స.గీ
I	21		26	47	-1
II	24		48	72	8
III	24		19	43	7
IV	21		21	42	2
V	15		14	29	1
VI	21		26	47	4
VII			30	30	1
VIII		14	14	28	12
IX			34	34	3
X			42	42	-
XI			55	55	-
XII			20	20	-
XIII		15	19	34	1
XIV		15	12	27	-
XV		5	15	20	4
XVI			24	24	-
XVII		25	3	28	-
XVIII		45	33	78	3
మొత్తం	**126**	**119**	**455**	**700**	**45**

ఈ ముగ్గురు గీత కర్తలు 1,2,3 మరియు వారు చేర్చిన అధ్యాయాలలోని శ్లోకాల పైన శ్రీ ఖైర్‌గారి విశ్లేషణమును 18వ పట్టికలో పొందుపరుచబడినవి. (పేజి.....)

క్రింద పేర్కొన్న కొన్ని ముఖ్య సూచనలు గమనింపదగినవి.

1. శ్రీ ఖైర్ గారి అభిప్రాయము ప్రకారము గీతలోని 700 శ్లోకాలు సంగతమైయున్నవి.
2. గీత క్రీ.పూ. 200 సం॥కు పూర్వమే మూడు దశలలో విస్తరింపబడినది.
3. 700 శ్లోకాల గీత పాఠము శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులకు పూర్వమే సన్నద్ధమైయున్నది.
4. ముగ్గురు గీత కర్తల వాదము, సరియైనదే అయినప్పటికి 700 శ్లోకాల గీతా పాఠము సాంఖ్య, యోగ, వైశేషిక, న్యాయ, వేద, ఉపనిషత్తుల పరిజ్ఞానముతో మరియు భావజాలముతో పరిపూర్ణమైయున్నది.
5. ఈ ముగ్గురు గ్రంథకర్తల సిద్ధాంతము ఒక విధముగా, మహాభారత ఆఖ్యాతలైన వ్యాసమహర్షి, వైశంపాయన మహర్షి మరియు రోమహర్షణాఖ్యుడైన సూతపౌరాణికత్రయమును గుర్తుకు తెస్తున్నది. ఈ ఆఖ్యాత త్రయము కూడా యోగ, సాంఖ్య, జ్ఞాన, కర్మ, భక్తి, వేదాంతాలలో ప్రవీణులైనవారు.
6. ఈ ముగ్గురు కర్తల సిద్ధాంతము షడ్దర్శనాలలోనూ, కర్మ, జ్ఞాన, భక్తి, ధ్యానాది మార్గాలలోనూ వ్యాసమహర్షికి గల పరిపూర్ణమైన పరిజ్ఞానమును ప్రతిబింబించుచున్నది.
7. యోగవాశిష్ఠము ఎక్కువగా కర్త-1 వైపు మొగ్గుచూపుచున్నది.

III. <u>యథాపూర్వ గీత</u>

(యథాపూర్వ గీత) శ్రీ ఫుల్లేగందుషా గారి రచన. వీరు ప్రజా సోషలిస్టు, పూర్వరంగం గల గొప్ప మేధావి మరియు బహు గ్రంథకర్త. వీరు 700 శ్లోకాల గీత పాఠమును శ్రడక్ ఒట్టో మరియు బేల్వాల్కర్ వంటి ప్రాచ్య్య మరియు పాశ్చాత్య మేధావుల మార్గములో లోతుగా అధ్యయనం చేసినవారు. వీరి అభిప్రాయము ప్రకారము మూల గీత సంక్షిప్తముగా ఉండినది. కపిల, బుద్ధ, మహావీర వంటి క్షత్రియ ఋషులు వర్ధిల్లజేసి అనుష్ఠించిన సాంఖ్య, తత్త్వ విచారమునకు అనుకూలముగా ఉండినది. మహాభారత మరియు గీత కర్తయైన వ్యాస మహర్షి కూడా క్షత్రియ ఋషియేయని వీరి అభిప్రాయము.

దీనిలోని మూల శ్లోకములు, గీతలోని 1,2,3 అధ్యాయములలోని 84 శ్లోకాలతో సంక్షిప్తముగా సుందరముగా మరియు ఉత్తేజకరముగా ఉండి జయప్రదమైనది.

అర్జునుని నిరాశ నిస్పృహలు, స్వీయజనులతో యుద్ధము పట్ల విముఖత, తిరోగమనము మరియు విషాదము ఇత్యాదులు **1వ అధ్యాయము**లోనివి.

మనుష్యుని యొక్క శారీరక మానసిక మరియు బౌద్ధిక విషయాలలో స్థిరత, స్వయం ప్రకాశమైన ఆత్మానుభూతి, జిజ్ఞాస మరియు స్థితప్రజ్ఞుని స్వరూప స్వభావములు ఇత్యాదులది **రెండవ అధ్యాయము.**

కర్మ మార్గము, అనుబంధ రహిత కర్మానుష్ఠానము, నిష్కామమైన త్యాగశీలము, జనహితైక కార్యసాధనము. జ్ఞాన మరియు అజ్ఞానముల లక్షణములు ఇత్యాదులు **మూడవ అధ్యాయము**లో చెప్పబడినవి.

స్వీయబుద్ధితో అంతిమ దశ, ఆత్మానుభూతి స్వకీయతతో ఆత్మస్థాపన, కామరూపమైన శత్రు నిర్మూలనము ఇత్యాది విషయములతో శ్రీకృష్ణుడు అర్జునునికి చేసిన ప్రబోధముతో ఈ మూలగీత పరిసమాప్తమవుతుంది.

శ్రీ ఫుల్లేగందుషా గారి సూచన ప్రకారము అర్జునుడు యుద్ధమును తన కర్తవ్యముగా భావించుటకు ప్రేరణగా ఈ ప్రభోదము సరిపోతున్నది. శ్రీ ఆదిశంకరాచార్యులవారి వంటి బ్రాహ్మణవాద చింతనులు వేద మరియు ఉపనిషద్వాఙ్మయమును తమ తమ భాష్యములను గీతలోనికి చేర్చినాడనీ, వీటిని తదితర ఆచార్యులు, బోధకులు, చింతనులు అనుసరించినారని వీరి అభిప్రాయము.

వీరి అంచన ప్రకారము వీరు పేర్కొనిన **"యథాపూర్వ గీత"** అనగా మూలగీత కేవలము 84 శ్లోకాల పాఠమే

కాక, ఇవి 700 శ్లోకాల గీత పాఠములో ఈక్రింద చూపిన విధముగా ఉట్టంకింపబడినవి.

అధ్యాయము	శ్లోకాలు
అధ్యాయం :128,34,37,40,46,47	**11**
అధ్యాయం :23,11-31,34-36,39-41,48 50,53,56-58,60,64-70	**42**
అధ్యాయం :31-9,16-21,23-29,32-35 39,40,42,43	**31**
మొత్తము	**84**

ఈ సంక్షిప్త గీతలోని మొదటి మరియు చివరి శ్లోకాలు ఇలా ఉన్నవి.

28. కృపయా పరయాఽఽవిష్టో విషీదన్నిదమబ్రవీత్ ।
దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్ ॥

28. ఆ బంధులన్ జూచి యర్జునుండు యంత
యరయ దయ దుఃఖముల్ నిండి చెప్పె
పోరుకై చేరిన వీరి స్వజనులైన వారి
స్వసంబంధులన్ నిందు నే చూడ కృష్ణ

(యుద్ధ రంగమున స్వజనులను చూచిన అర్జునుడు) దయాహృదయుడై ఇట్లు పలికినాడు. కృష్ణా ! స్వజనులను చూచిన నా శరీరము కంపించిపోవుచున్నది.

43. ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా ।
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥

43. బుద్ధి కన్న పరమైన దానిని నీవు తెలిసి
ఆత్మ బుద్ధి చేత మనము నరికట్టి యుంచి
కామరూపంబున నున్న కష్ట సాధ్యమైన
మహాశత్రుని మసి చేయు మహాబాహు !

ఓ బాహుబలము గల అర్జునా ! మనస్సు కంటెను బుద్ధి, బుద్ధి కంటెను ఆత్మ అతీతమని తెలిసికొని, అధ్యాత్మికబుద్ధి చేత కామమను శత్రువును జయింపుము.

సంగ్రహముగా ఈ **యథాపూర్వ గీత** (Gita as it was) అర్జునుడు అనుబంధములకు కారణమైన విషాదము ప్రయాస, ఒత్తిడి, భ్రాంతి, కర్తవ్యము పట్ల విముఖత ఇత్యాది విషయములకు సంబంధించిన 2వ అధ్యాయములోని 42 శ్లోకాలు మరియు 3వ అధ్యాయములోని 31 శ్లోకాలలోని ప్రబోధముతో అర్జునుడు తన కర్తవ్యమును గుర్తించుటకు ప్రేరణ అయినది.

XVIII. భగవద్గీత - సంపూర్ణము - నారాయణ వాక్యము

12వ శతాబ్దమునకు పూర్వము శ్రీ ఆదిశంకర భగవత్పాదుల వారు భగవద్గీతను ఏడు వందల శ్లోకాలతో (సప్తాభిః శ్లోక శతైః) ప్రామాణీకరించినారు. భగవద్గీత సమగ్రమై, సంపూర్ణమై, సకలార్థసాధకమై ఉండియున్నందున భారతీయులతో పాటు, యావత్తు ప్రపంచ ప్రజల హృదయాలలో నాటుకొనిపోయినది. ఒక విధముగా గీత ఏకత్వములో బహుళత్వముగా మరియు బహుళత్వములో ఏకత్వముగా నిలిచిపోయినది.

పలువురు చింతనులు, మేధావులు భగవద్గీతను పలు కోణాలలో, పలు మార్గాలలో, పలు రకాలుగా పరిశీలించి, పరిశోధించి, పరీక్షించినారనీ, ఇది ఆదిలో కేవలం సాంఖ్య మరియు యోగ విచారణాసరళిలో సంక్షేపముగా రూపొందినదనీ, తరువాతి కాలాలలో బ్రాహ్మణ, ఉపనిషత్తువాదులైన ఋషులు, జ్ఞానులు దీనిలో భక్తి, జ్ఞాన, వైదిక, ఉపనిషత్తుల విచారణలను చేర్చినారనీ తేల్చినారు. మరికొందరు మేధావులు దీనిలో మరికొన్ని శ్లోకాలను కలిపి, దీనిని ఒక క్రొత్త అధ్యాత్మిక మార్గములోకి తీసుకొని వెళ్ళినారు.

ఈ విధంగా కొందరు మేధావులు పరమాత్మ తత్త్వమనే ఏనుగును చూడబోయిన అంధ దర్శకులలాగ ప్రవర్తించినారు. ఈ ఉపమానం పలువురు భారతీయ తత్త్వజ్ఞులకు గూడా అన్వయిస్తుంది. మనవారు కూడా గీతా ప్రారంభంలో సంక్షిప్తంగానే రూపొందినదనీ, తరువాతి కాలాలలో క్రమక్రమంగా పలు విషయాలు చేరి విస్తరించిందని భావించినారు. ఇది ఆల్‌ఫ్రెడ్, డబ్లు, మార్టిన్ గారు వరల్డ్ యూనిటి మాగ్సిన్ మే నెల 1923వ సంచికలో ప్రస్తావించిన విషయానికి సంగతముగా ఉన్నది.

శ్రీమద్భగవద్గీతా సారమును గ్రహించుటకు ముందు మనము వేదవ్యాస మహర్షిని గురించి తెలిసికొనవలసి యున్నది. వేదవాఙ్మయమును క్రోడీకరించుట చేత వీరికి **వ్యాస**నామము స్థిరమైనది. ఈయన పారాశర్య వ్యాసుడేయైనా, కృష్ణ ద్వైపాయనుడేయైనా, వేదవ్యాసుడేయైనా లేక బాదారాయణుడేయైనా ఒక ప్రేరిత జ్ఞాన సంపన్నుడైన దార్శినికుడు, అధ్యాత్మికుడు, బహు విషయ పరిజ్ఞాని, ఋషి మరియు సకల వేదశాస్త్ర పురాణ,, సూత్ర, దర్శనాలలో నిష్ణాతుడు.

వేదవ్యాసుని కాలానికి ముందు నుండే సాంఖ్య, యోగ, న్యాయ, వైశేషిక సూత్రాలు ప్రాచుర్యము కలిగియున్నవి. వేదవ్యాసులవారు మరియు జైమిని మహర్షి, ఇరువురు సమకాలికులు. మహాభారతము ప్రకారము జైమిని మహర్షి వ్యాసులవారి శిష్యుడు. అలాగే బాదరాయణుని వేదాంత సూత్రాలు మరియు జైమిని మహర్షుల వారి ధర్మసూత్రాలు కూడా సమకాలనీయమైనవే. ఎట్లనగా ఈ ఇరువురు ఋషులు తమ తమ రచనలలో ఒకరినొకరు ఉటంకించుకొన్నారు.

వేదవ్యాస మహర్షి మరియు బాదరాయణ మహర్షి, ఈ ఇద్దరు ఒకరేనని పలువురి అభిప్రాయము. ఈ రచయిత కూడా ఈ ఇరువురు ఒకరేనని విశ్వసించుచున్నాడు.

జ్ఞాతుల నడుమ జరిగిన ఒక చారిత్రాత్మకమైన మహా సంగ్రామ సమయంలో ఒక యోధ మరియు అతని ప్రబోధకుని మధ్య నడచిన ఒక సంక్షేపమైన మరియు తాత్త్విక రూపమైన సంవాదానికి ఆధారంగా వ్యాసులవారు **"జయ"** నామముతో ఒక మహాకావ్యమును నిర్మించినారు. దీనిలో **"గీత"**ను సారాంశముగా కూర్చినారు. ఈ **"జయ"** కావ్యమునే తదనంతర కాలములలో **"భారతము"**గాను మరియు **"మహా భారతము"**గాను విస్తరించినారు.

ఒక సంక్షేపమైన సంవాదములో ఒక గొప్ప తత్త్వ జ్ఞానమును ఎలా కూర్చవచ్చునో సోదాహరణంగా సంక్షిప్త గీతాసారము (పేజీ 61) లో చూడవచ్చును. శ్రీ వేదవ్యాస మహర్షి సాంఖ్య, యోగ, న్యాయ, వైశేషిక, పూర్వమీమాంసా మరియు వేదాంత శాస్త్రాలలో గొప్ప ప్రజ్ఞాశాలి. ఆ కారణంగా వారు ఈ షడ్దర్శనాలను గీతతో సంయోగం చేసి, సంకలనం చేసి, సంపన్నము చేసినారు. ఈ విధంగా "గీత" మహాభారతేతిహాసానికి శిరోభూషణముగా వెలసినది. ఈ విషయం మనం మహాభారత సభాపర్వంలోనూ మరియు భగవద్గీత 5వ అధ్యాయం కర్మసంన్యాస యోగంలోనూ గమనించినాము.

శ్రీ కృష్ణ చైతన్య గారు తమ రచన "The Betrayal of Krishna - Vicissitudes of a great Myth." (పేజీ−47)లో శ్రీ బూనన్ గారు చెప్పుచున్నట్టుగా మహాభారతం శతాబ్దాల పాటు వర్ధిల్లిన విస్తారమైన మిశ్రమ గ్రంథం కాదు. ఇది

ఒక చతుర రచన, ఒక గొప్ప నిర్మాణము, ఒక గొప్ప పథకము. గీత కూడా భారతంలో యథాలాపంగా చేరిన స్వతంత్ర రచన కాదు. ఇది మహాభారతంలో ఒక పతాక సన్నివేశంగానూ, అంతిమ పరిష్కారంగానూ రూపొందింపబడినది. మహాభారతం ఒక చేతనాత్మకమైన రచన. (మహాభారత సంస్కరణాలు – అధ్యాయాలు పట్టిక 1, పేజి 57లో గమనింపవచ్చును.)

ఈ పట్టికలోని 18 పద్యాలలో "ఓం"కారము స్పష్టముగా చూపబడినది. యుద్ధానికి పూర్వరంగం 5 పర్వాలు (అ), యుద్ధ ప్రక్రియ 5 పర్వాలు (ఉ), యుద్ధానంతర శాంతి 7 పర్వాలు (మ), స్వర్గారోహణ పర్వం ఒకటి (.)గా ఒక చేతనాత్మక రచనగా ఆవిర్భవించింది. (మహాభారతంలోని మహా నిర్మాణము మరియు పథకములను ధర్మము, అహంకారము, ధర్మము, ప్రశాంతి, అహంకారము, సంఘర్షణ. 45 మరియు 46వ పేజీలలోని పట్టికలలో వివరింపబడినవి).

వ్యాస మహర్షుల వారి జ్ఞాన సంపద మరియు చేతనా స్థితి మహాభారతం వంటి చేతనాత్మక రచనకు మరియు మహా నిర్మాణానికి మూలాధారములైనవి.

గీత పతాక స్థితికత మరియు పరిష్కారాలకు ఒక సాధానమని "మానవత్వం నుండి దైవత్వం వైపు (పేజీలు–49,50)లో వివరింపబడినది. గీత విషాదస్థితి నుండి మోక్షప్రాప్తికి సాధనము, శోధనము, సందర్శనము మరియు సిద్ధికి పరిష్కార మార్గము చూపుచున్నది.

ఐతే – మూలగీత అనేది 700 శ్లోకాల పాఠమా ? లేక కేవలం 84 శ్లోకాల పాఠమా ? లేక ఇది క్రమక్రమముగా పలు స్థాయిలలో అభివృద్ధి చెందినదా ? అనే ప్రశ్నకు వద్దాము, గీతలో ఆరు దర్శనాలు ప్రవేశించినవన్న వాస్తవము గమనార్హము. వ్యాస మహర్షుల వారి ప్రజ్ఞా వైభవము వల్ల భగవద్గీత ఆసాంతము న్యాయ తత్త్వశాస్త్రాలకు ఆధారంగా నిర్మింపబడినదై, తరువాత సాంఖ్య, యోగ, వైశేషిక, మీమాంసాది దర్శనాలతో మరియు వేదాంత శాస్త్రాలతో అనుసంధానింపబడినది. ఈ దర్శనాల గీతలోని ఏదో ఒక భాగానికే పరిమితం కాక, ఆసాంతం ఇమిడిపోయినది. ఒక్కొక్క అధ్యాయంలో ఒక్కొక్క దర్శనానికి ప్రాధాన్యత ఉండినప్పటికీ, అవన్నీ పరస్పరంగా ఒకదానితో ఒకటి దృఢపరచుకొనుచున్నవి. (ఈ విషయాలను 12వ అధ్యాయంలోని యోగ దర్శనాలలో వివరింపబడినవి).

ఈ సందర్భంలో మహాభారత కావ్యంపైన మరియు శ్రీకృష్ణుని పైన **"గీత–ఆధునిక మానవునికి"** పైన విస్తృతమైన అధ్యయనం చేసిన కృష్ణచైతన్యగారు తమ రచన **"ఆధునిక మానవునికి గీత"**లో ఇలా చెప్పుచున్నారు. "పాశ్చాత్యపండితులు గీతలో అత్యంత విలువైన సారాంశములు ఉన్నవని అంగీకరిస్తూనే, దీనిలో అక్కడక్కడ కొన్ని చోట్ల అసంగతమైన మరియు పరస్పర విరుద్ధమైన అంశాలు చోటు చేసికొన్నాయనీ, వాటిని నిర్మూలిస్తే అసందిగ్ధత తొలిగిపోగలదనీ అభిప్రాయ పడుచున్నారు. ఐతే ఈ విషయంలో కొన్ని అవాంతరాలు ఎదురైనవి. పాశ్చాత్య పండితులలో వాన్‌హంబోల్డ్, వెక్కర్, హోల్ట్స్‌మాన్, హాప్కిన్స్, డ్యూస్సెన్, జారోబీ, ష్రెడ్డర్ చార్వెంటియక్, గార్బే, ఓల్డెన్ కెర్గ్, ఒట్టో మరియు వింటర్ నిడ్జ్ మొదలగువారు. గతంలో తమకు నచ్చని భాగాలను తొలగించుచూ వచ్చినారు. ఐతే వీరి తొలగింపులన్నింటిని పరిగణించుతూ వచ్చినట్లైతే గీతలో ఇలా మిగిలిపోయేది చాలా తక్కువ. ఐతే వీరిలో వీరు, ఇతరులు చేసిన తొలగింపులను అంగీకరింపలేకున్నారు. వారిలో వారు పరస్పర వాదాలను ప్రకటించుకొన్నారు".

ఈ విధంగా గీతలోని ఏ అధ్యాయంలోని ఏ భాగాన్ని తొలగింపజూచినా గీతలోని సారానికే విఘాతం కలుగనున్నది. గీతలోని అన్ని అధ్యాయాలు శ్లోకాలు ఒకదానితో ఒకటి అవిభాజ్యమైయున్నవి. ఇవి విషాద యోగం నుండి మోక్ష సాధన వరకు అవసరమైన ప్రక్రియలను ఒక అద్భుతమైన రూపాన్ని కల్పిస్తున్నది.

ఈ సందర్భంలో శ్రీ జి.ఎస్. ఖైర్ గారు తమ – **"మూల గీతాన్వేషణ"**లో వెలిబుచ్చిన అభిప్రాయాలను గురించి ఆలోచించటం అవసరమే.

ఇక్కడ 700 శ్లోకాల గీత పాఠములో సాంఖ్య, యోగ, న్యాయ, వైశేషిక, మీమాంసా దర్శనాలు ఇమిడిపోయి ఉన్నాయని తెలిసికొన్నాము. కాబట్టి గీతలోని ఏ శ్లోకంగాని తొలగించటం భావ్యం కాదు. కావున ఇట్టి ఆలోచనలు విరమించుకోవటం మంచిది.

"అధ్యాత్మిక జీవితం గడుపుకోదలచినవారికి **"సుబోధిని"**లాగ ఉపకరించే గ్రంథాలలో భగవద్గీత ఒకటి. ఇది గురువు వలె భావింపదగినది. గీత బోధనలను యథాతథంగా అనుసరించి తరించిన వారిని ఎందరినో ఎఱుగుదుము. **"సావిత్రి"**ని గురువుగా ఎంచుకోవాలని మాత ఒకచోట చెప్పియున్నది. అధ్యాత్మిక గ్రంథాలు ఎన్నో ఉన్నప్పటికీ వాటిలో అత్యంత ప్రముఖమైన వాటిలో గీత ఒకటి. శ్రీ ఆదిశంకరులవారు ప్రామాణీకరించిన గీతా పాఠములో 700 శ్లోకాలు ఉన్నవి. (ఈ సప్తశతి సంఖ్యకు ఏదో ఒక గూఢమైన, భావగర్భితమైన తాత్పర్యం ఉండియే ఉంటుంది. **శ్రీ ఆదిశంకరులవారు ప్రామాణీకరించిన గీత**లోని 700 శ్లోకాల ప్రాధాన్యము. పేజీ ( ) చూడగలరు). దీనితో పాటు ఇంకొక ఆధ్యాత్మిక గ్రంథం **"దేవీ మహాత్మ్యం" (చాముండీ సప్తశతి)**. దీనిలో దేవీమాత వైభవాన్ని కీర్తించే 700 శ్లోకాలు ఉన్నవి.

ఈ 700 శ్లోకాలలో ఏ ఒక్కటి కూడా అసందర్భమైనదిగాని, అతిశయించినదిగాని ఉండదు. సంస్కృత సాహిత్యంలో పునరుక్తులు, అతిశయోక్తులు, పాండితీ వైభవాలు, కల్పానాచాతురిలు వంటి ఆడంబరాలతో నిండిన గ్రంథాలు, కావ్యాలు ఎన్నో ఉన్నవి. ఐతే భగవద్గీతలో ఇటువంటి విపరీత ధోరణిలు ఎక్కడా కానరావు. ఇది ఒక సారవంతమైన గ్రంథరాజము".

ఐతే, ఇక్కడ విమర్శకుల నుండి ఎదురయ్యే ప్రశ్న ఒకటి ఉన్నది. "కురుక్షేత్ర రణభూమిలో ఇరువైపుల సైన్యాలు శంఖాలు పూరిస్తూ, యుద్ధానికి సన్నద్ధమైయున్న సమయంలో శ్రీకృష్ణ భగవానులు ఈ 700 శ్లోకాలు వినిపించటం గానీ, అర్జునుడు వినటంగానీ సంభవమేనని భావిస్తూ ఉన్నారా ? ఇది ప్రహసనంగా లేదా ? ఇక్కడ ఏదో అభూతకల్పన జరిగియుంటుంది. ఇటువంటిది అసంభవం". ఐతే, యుద్ధభూమిలో శ్రీకృష్ణుని ప్రబోధం నిజంగానే జరిగినదన్నది వాస్తవము. అదే గనుక జరుగయుండనిచో గీతా ప్రబోధం యొక్క పూర్వరంగానికే విఘాతం కలుగబోతుంది. ఐతే ఈ శ్రీకృష్ణార్జునుల సంవాదమంతా సమయ సందర్భాలకు అనుగుణంగా సంక్షేపంగా సంకేత భాషలోనే జరిగియుంటుంది. అదే తరువాతి కాలంలో శ్రీకృష్ణుని ప్రభావంతో ఎవరో ఒకరు దీనిని ఈ రూపంలో విస్తరించి ప్రకటించియుంటారు. ఇది మహాభారత కావ్యంలో ఒక ప్రధాన ఘట్టంగా ఇమిడిపోయింది.

ఆధునిక పండితులలో కొందరు **మూలగీత** ఎలా ఉండి యుంటుందో, దానిలో స్వ కపోల కల్పనలు, చేరికలు కూడికలు ఏవేవి ఉన్నాయో అనే విషయంపైన పరిశోధనలు చేస్తూ ఉన్నారు. కొందరు మూలగీత శ్లోకాల సంఖ్యను 300లకీ కుదించినారు. ఇది అందరికి అంగీకారయోగ్యం కాలేదు. అర్హులైన పండితులు ఈ కుదింపులు, ముదింపులను అంగీకరించటం లేదు. వీరు గీతలోని శ్లోకాలు ఆద్యంతం ఒక సంఘటితమైన కూర్పేనని తేల్చినారు. ఇప్పుడు మనం గీతను ఒక అధ్యాత్మిక ప్రేరణతో చెప్పబడిన మరియు అర్థవంతమైన పూర్వరంగం కలిగిన శృతి ప్రామాణిక గ్రంథంగా పరిగణించుదాము.

గొప్ప దార్శినికుడైన వ్యాసమహర్షి మహాభారత కావ్యమును ఒక లౌకిక జ్ఞానముతోనూ, దానిలో భాగమైన భగవద్గీతను ఆత్మిక జ్ఞానముతోనూ కూర్చినాడు. అనగా ప్రాపంచిక విజ్ఞానములో అధ్యాత్మిక జ్ఞానమును పొదిగినాడు.

మనము గీతలోని తర్కమును, ప్రకాశమును, చేతనను మరియు ఆత్మను 45 మరియు 46వ పేజీలలోని రేఖా చిత్రాలైన **"మానవత్వం నుండి దైవత్వం వైపు"** మరియు **"పూర్ణ శ్రద్ధ మరియు దివ్యప్రేమ"**లలో చూచియున్నాము.

భగవద్గీతలోని శ్లోకాలన్నీ ఒకదాని నుండి ఇంకొకటి క్రమక్రమంగా కొనసాగుతూ **విషాదం నుండి మోక్షం వరకు** ప్రవహిస్తూ ఉన్నది. ఈ ప్రవాహంలోని **మొదటి ఆరు అధ్యాయాలు ఉద్యమము వైపుకు, 7 నుండి 9 అపేక్ష వైపుకు, 10 నుండి 12 వరకు నిరీక్షణ వైపుకు, 13 నుండి 18 వరకు అస్తిత్వము వైపుకు** కొనసాగినవి.

ఈ విషయంలో శ్రీ ఆదిశంకరాచార్యుల వారి 700 శ్లోకాల గీతా పాఠమును యొక్క ప్రాముఖ్యము (పేజీ...)ను గమనింపగలరు.

ఈ 700 శ్లోకాల గీత పాఠము మానవులను **మానవత్వం నుండి దైవత్వం వైపు** అనగా **నరుని నుండి నారాయణుని వైపు** మళ్ళించే ఒక సంపూర్ణమైన ఆరోగ్యకరమైన ప్రక్రియ.

గీతలోని మాహాత్మ్యము గీతలోని అభివర్ణింపబడినది.

భగవద్గీతలో గీత మహాత్మ్యము

(700 శ్లోకాల గీతపాఠము నుండి)

II-72 ఏషా బ్రాహ్మీస్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి ।
స్థిత్వాఽస్యా మన్తకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి ॥

II-72 ఇది యంతయు బ్రాహ్మీస్థితి పార్థ
దీనిని పొందినంత విమోహి గాలేడు
యంత కాలంబున గూడ దీనిన్నిలచిన
ముని పొందును బ్రహ్మ నిర్వాణమున్

IV-1 ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్ ।
వివస్వాన్ మవనే ప్రాహ మను రిక్ష్వాకవే ఽబ్రవీత్ ॥

IV-1 అవ్యయంబైనట్టి యీ యోగంబు నేను
వివస్వతునికి ప్రోక్తంబు జేసి యుంటి
వివస్వతుడు దాను మనుపుకు బోధ జేసె
వైవస్వతుండునంత నిక్ష్వాకునకు జెప్పె

IV-2 ఏవం పరమ్పరాప్రాప్త మిమం రాజర్షయో విదుః ।
స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప ॥

IV-2 ఈ విధముగ పరంపరా ప్రాప్తమైన దాని
యీ యోగంబును రాజర్షులు దెలిసి కొనిరి
కాల ప్రవాహమందు కలిసినందు వల్ల
యీ యోగమిపుడు పరంతప యంత కానబడదు

IV-3 స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః ।
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేత దుత్తమమ్ ॥

IV-3 ఆ యోగంబునే నేను నీకు నిపుడు
నాదు భక్తుడవు సఖుడవు నీవు గాన
పురాతనము జాల రహస్యంబునైన
ఉత్తమంబైన దానిని చెప్పియుంటి

VII-1 మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః ।
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు ॥

VII-1 కోరి నాయందు నాసక్తుడవగుచు పార్థ
చేరి నన్నాశ్రయించి యోగమాచరించ
సరి సంశయము లేక నన్ను యెట్లు
పూర్తి తెలిసికొందు చెప్పెదను వినుము

VII-2 జ్ఞానం తేఽహం సవిజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః ।
యజ్జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవశిష్యతే ॥

VII-2 ఆది జ్ఞానమ్ము సువిజ్ఞాన ధనము
మది దెలిసిన ఇహ నిందు నెందు
ఏది దెలియ దగినది యుండబోదు
విదితంబు జేసెద వినుము నీవు

IX-1 ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యా మ్యనసూయతే ।
జ్ఞానం విజ్ఞానసహితం యజ్జ్ఞాత్వా మోక్ష్యసే ఽశుభాత్ ॥

IX-1 నీవు యిక విను గుహ్య తమము నిపుడు
ప్రవచించెదను ప్రేమ ననసూయ నీకు
ఏ విధము జ్ఞానంబు మరి సువిజ్ఞాన మదియ
ఎవరైన దెలియ దేనిని కలుగు మోక్షంబు

X-1 భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః ।
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥

X-1 కానుచుంటి నిపుడు మహాబాహు
యీ నా వాక్యములు నీకు ప్రియములాయె
విను పరమ వచనములు చెప్ప బోదు
నేను హితకాముడను నీకు గాద

X-2 న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః ।
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః ॥

X-2 సురలు దెలియలేరు మహా ఋషులు గూడ
వారు నాదు ప్రభవమును యెంత జూడ
మరి మొదటి వాడను నేను యా వారి కన్న
సుర గణము కన్న మహా ఋషులకన్న

XIII-3	**తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।** **స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥**	XIII-3	క్షేత్రంబు యెట్లు దాని విధము లెట్లు యది పుట్టెనెట్లు దాని వికారంబు యెట్లు క్షేత్రజ్ఞుడెట్లు నతని ప్రభావ మెట్లు కొంత జెప్పెద నీకిపుడు వినుము నిట్లు
XIII-34	**క్షేత్రక్షేత్రజ్ఞయో రేవ మన్తరం జ్ఞానచక్షుషా ।** **భూతప్రకృతి మోక్షం చ యే విదు ర్యాన్తి తే పరమ్ ॥**	XIII-34	క్షేత్ర క్షేత్రజ్ఞుల నంతరంబు నట్లు దా తెలియు నెవరు జ్ఞాన చక్షు తోన భూత ప్రకృతి మోక్షము తోవ దెలియ చెందుచుండ్రు దాము పరమంబు వారు
XIV-1	**పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ ।** **యజ్ఞాత్వా మునయ స్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥**	XIV-1	మరల చెప్పెద నీకు మంచి జ్ఞానమ్ము వినుము మునులు దానిని దెలియ మోక్ష స్థానంబు స్థిరము
XV-20	**ఇతి గుహ్యతమం శాస్త్ర మిద ముక్తం మయాఽనఘ ।** **ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత ॥**	XV-20	ఇది గుహ్య తమము ననఘ వినుము శాస్త్రమును దీనిని దెలిసి కొనుము బుద్ధి మంతుడగుదువు నీవు యీ బుద్ధి తెలియ కృతకృత్యుడగుదువు దివ్య పురుషు దెలియ
XVIII-63	**ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా ।** **విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు ॥**	XVIII-63	పరమ జ్ఞానమిది నీకు చెప్ప బడెను సర్వ గుహ్యముల గుహ్య తరము యరసి దీని నశేశము విమర్శించి యర్జున నీవు చేయు నీ యిష్టమట్లు
XVIII-68	**య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి ।** **భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః ॥**	XVIII-68	కడు గుహ్య తమము పరమమ్ము దీని నేడు నాభక్తులకు దా చెప్పుచుండు వాడు నా పరమ భక్తుండు వినుము వీడు సంగము మరి నన్ను పొందు
XVIII-70	**అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః ।** **జ్ఞానయజ్ఞేన తేనాహ మిష్టస్స్యామితి మే మతిః ॥**	XVIII-70	ఎవడధ్యయించును ధర్మమ్ము దీని సంవాద మానంబును నెపుడు గాని యా వాడు జ్ఞాన యజ్ఞమ్ము చేత నన్ను దివ్యనిష్టునిగ చేయు నీ మాట నాది
XVIII-73	**నష్టో మోహఃస్మృతి ర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాఽచ్యుత! ।** **స్థితోఽస్మి గతసన్దేహః కరిష్యే వచనం తవ ॥**	XVIII-73	నష్ట మోహంబు నయ్యె స్మృతియు వచ్చె మాట నీదినచ్చె నచ్యుత స్థిరము దెచ్చె కష్టము వేరాయెను సందేహమ్ము విచ్చె పాటింతు నీ మాట జ్ఞాన మిచ్చె
XVIII-76	**రాజన్సంస్మృత్య సంస్మృత్య సంవాదమిమమద్భుతమ్ ।** **కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః ॥**	XVIII-76	మరి యద్భుత యద్భుత సంవాద మెపుడు మరపు లేక దలచి దలచి యందు నేను వారి వారి కృష్ణార్జునుల మాట రాజ సారె సారెకు దలుప యానందమాయె

అత్యంత శ్రేష్ఠమైన గీతామార్గము సకల మార్గములసారము. **"సప్తాభిః శ్లోకశతైః"**గా అభివర్ణించిన ఈ 700 శ్లోకాల గీత పాఠము శ్రీ ఆదిశంకరాచార్యులవారు, శ్రీ రామానుజాచార్యులు, శ్రీ మధ్వాచార్యులు, శ్రీ వల్లభాచార్యులు మొదలగు మహానుభావుల చేత ఆమోదింపబడినది మరియు పైశాచిక గీతాభాష్యము చేత "సప్తశతేనపూరితం" గా స్థిరీకరింపబడినది. కావున గీత యొక్క ఈ మూలపాఠము ఈ తరములవారికే కాక భావితరముల మానవజాతికి కూడా వరప్రసాదమైనది.

హనుమద్విరచిత పైశాచ భాష్యము 700 శ్లోకాల గీత పాఠమును సమర్ధించుచున్నది. **"శ్లోకామృతం సప్తశతేన పూరితం".** ఈ 700 శ్లోకములు అమృతములతో నిండినట్టివి అని శ్లాఘించుచున్నది. మరల **""సప్తగుణితమేన పూరితం తత్పరిమితం శ్లోకాభిమానానితం"** అని కూడా వాక్కాణించుచున్నది. అనగా "ఏడు చేత గుణింపబడిన నూర్ల శ్లోకములునూ అమృతముతో నిండియున్నట్టివి". ఇక్కడ ఏడు మరియు నూరు యొక్క ప్రాముఖ్యము స్పష్టముగా తెలియుచున్నది.

పరిపూర్ణమైన భగవంతుని ఈ గీతము (ప్రబోధము) వాస్తవముగా అమృతోపమమే !

ఈ 700 శ్లోకాల భగవద్గీత పాఠము సాంఖ్య, యోగ, న్యాయ, వైశేషిక, మీమాంస మరియు వేదాంతములైన ఆరు దర్శనాల అనుసంధానముతో సర్వసంపూర్ణమైనది. ఇది 18 యోగాల రూపములలో ఉన్న నాలుగు యోగాలతో కూడిన సంపూర్ణ యోగశాస్త్రము కూడా.

ఇప్పుడు భోజపత్రి గీత పాఠములోని 45 అదనపు శ్లోకాలను మరియు 25 క్రొత్త శ్లోకాలను పరిశీలించుదాము.

భోజపత్రి గీతలోని ఈ 45 అదనపు శ్లోకాలు ఎంతయో అమూల్యమైనవి. ఇవి ఉపనిషత్తుల పరమార్థము నొక్కి వాక్కాణిస్తున్నవి. అదేవిధముగా వేదాంత విచారముల వైపు మళ్ళిస్తున్నవి. ఇవి భోజపత్రి గీతా కర్తకు గొప్ప సహకారమును అందించినవి. కావున ఇది ఎంతయో ఉపయుక్తమైనవి.

ఇక 25 కొత్త శ్లోకాల మూల్యమును తెలిసికొనుటకు సృజనాత్మకత/కాల్పనికత ఎంతగానో అవసరమై యున్నది. మూల భగవద్గీతలోని 700 శ్లోకాలను మరియు అదనముగా తేలిన 45 శ్లోకాలను అధ్యాహారము చేసికొనుటకు ఈ సమగ్ర భగవద్గీతను పలుమారులు అధ్యయనము చేయవలసి వస్తుంది.

భగవద్గీతలోని 45 అదనపు శ్లోకాల శోధన, పరిశోధనలకు ప్రోత్సహించిన **గురుదేవులు బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశనంద గిరి స్వాముల** వారికి మరియు భోజపత్రి గీతా పాఠమును శోధించి, పరిశోధించి, పరిష్కరించి తద్వారా అమోఘమైన గోండాల్ గీతలను అందించిన గౌరవనీయులు **ఆచార్య శ్రీ చరణతీర్థ మహరాజ్ జీ** గారికి నమోవాకములు.

శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల వారు 700 శ్లోకాల భగవద్గీతను ప్రామాణికముగా నిర్ధారించి, వివిధ పాఠాలపైన, పాఠభేదాలపైన, శ్లోకాల సంఖ్యలపైన వివాదములకు తావు లేకుండా చేసి మానవాళికి అమోఘమైన ఉపకారము చేసినారు.

మహాభారత కావ్యములో ఐదు మాన శ్లోకాలను చేర్చి, తద్వారా దానిలోని శ్లోకాల సంఖ్యలను నిర్ధారించి, అదనపు శ్లోకాలను 45కు పరిమితము చేసి, మనకు మహోకపకారము చేసిన మహానుభావునికి నమస్కారములు.

మహనీయులైన శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులకు, శ్రీశ్రీశ్రీ భగద్రామానుజాచార్యులకు, గీత మాన శ్లోకాచార్యులకు ప్రణామములు అర్పించి మన శోధనలకు, పరిశోధనలకు పరిసమాప్తము చేయుదుము.

ప్రేమతో - శుభాకాంక్షలతో నమస్తే

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేనమార్గేణ మహీం మహీశాః ।
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకా స్సమస్తా స్సుఖినో భవంతు ॥

ఓం శాంతిః శాంతిః శాంతిః



(10)

(11)

(12)

(13)

(14) ముక్తిపథం - భగవద్గీత గాథ (భగవద్గీత)

అయిదుగురు అన్నదమ్ములలో నడిపివాడు అర్జునరెడ్డి. పెద్దాయన ధర్మారెడ్డి. తరువాతివాడు భీమారెడ్డి. నకులరెడ్డి, సహదేవరెడ్డి కవలలైన కడగొట్టు పిల్లలు.

కంపనీ వాటాల విషయంలో వీరికి, వీరి పితృవ్యులైన సుయోధనరెడ్డి మొదలుగాగల సోదరులకు మధ్య వివాదం తలెత్తింది. సుయోధనరెడ్డీ, ఆయన సోదరులూ ఈ అయిదుగురిని **"భారత్ ఇన్డస్ట్రీస్ లిమిటెడ్"** నుండి నిష్కాసితుల్ని చేశారు.

సుయోధనరెడ్డి నాన్నగారైన ధృతరాష్ట్రరెడ్డి, తన తమ్ముని కుమారులకు కొంత మొత్తాన్ని ఇచ్చారు. దాన్ని పెట్టుబడిగా పెట్టి ధర్మారెడ్డి సోదరులు **"ఇంద్రప్రస్థ ఇన్డస్ట్రీస్ లిమిటెడ్"** అనే మరో కంపెనీని స్థాపించారు. కృష్ణారావు అనే ఆయన వీరికి దగ్గరి బంధువు. అర్జునరెడ్డికి సన్నిహితుడు. నైగమ వ్యవహారాల్లో హితవరి కూడా.

వీరి ఉన్నతిని సహించలేని ఈర్ష్యాళువైన సుయోధనరెడ్డి **"ఇంద్రప్రస్థ ఇన్డస్ట్రీస్ లిమిటెడ్"**ను స్వాధీనపరచుకొనడానికి తమ్ముడైన దుశ్శాసనరెడ్డితో, క్రయవిక్రయవ్యవహార సంచాలకుడైన కరణ్‌రాజుతో మరియు మేనమామయైన మాయావి శకునితో ఒక వ్యూహాన్ని పన్నాడు. వాణిజ్య క్రీడల్లో శకునిని మించిన ఘనుడు లేడు. మోసగించడం వానికి ఉగ్గుపాలతో రంగరించి పెట్టిన విద్య.

యాజమాన్య సంబంధిత సంగ్రామం తీవ్రస్థాయికి చేరుకొన్నవేళలో అర్జునరెడ్డి, కృష్ణారావులు **<u>న్యాయవిషయక సలహాసంస్థ</u>** వైపు కారులో వెడుతున్నారు. చాలకుని ఆసనంలో ఎప్పటిలా కృష్ణారావు ఉన్నారు. పార్కింగ్ స్థలంలో కారుని నిలిపి, కాలినడకన వెడుతున్నారు. అన్నదమ్ముల మధ్య పోరంటే గిట్టని అర్జునరెడ్డి లోలోన క్రుంగిపోతున్నాడు. ముఖాన్ని విషాదచ్ఛాయలావహించాయి. మనస్సు డోలాందోలితమైంది. స్పృహ తప్పి నేలపై కుప్పగూలిపోయాడు.

కృష్ణారావు ఆయన్ని వెంటనే లేవనెత్తి, ఓ బెంచీమీద కూర్చోపెట్టి, వీపుతట్టి, కంగారుపడొద్దని బుజ్జగించి, ఫ్లాస్క్‌లోని నీరు తాగడానికి ఇచ్చాడు. ఆ తరువాత దగ్గిరే వున్న పార్క్‌కు తీసుకొని వెళ్ళి, ఓ వితర్దిపై స్థానాపన్నుణ్ణి చేశాడు. కొంతసేపు ఏమీ మాటలాడకుండా వుండి, అర్జునరెడ్డి భుజం మీద చేయిని అన్చి, కృష్ణారావు ఇలా అన్నాడు. **"ఏమిటి నీవు చేస్తున్నది ! విషమ స్థితిలో ధైర్యాన్ని కోల్పోవడమా !"**

అర్జున్ తన వ్యథను ఇలా వెళ్ళబోసుకున్నాడు. "రావుగారు ! అన్నదమ్ముల పోరుకు దిగడం అంటే నాకు పరమ అసహ్యం. ఈ యుద్ధాన్ని ఎంతకాలం కొనసాగిద్దాం ? కంపెనీని వాళ్ళకు స్వాధీనం చేయడమే పరిష్కారం. పట్టెడన్నం కోసం ఎక్కడికైనా వలస వెళ్ళవచ్చు. మందహాసం చేస్తూ కృష్ణారావు ఇలా అన్నాడు. "సంఘర్షణ అనేది, తలెత్తి, కర్తవ్య అకర్తవ్యాలు నిర్ణయించాల్సిన వేళ మనిషి విచలితుడవడం సహజమే. శోకవిహ్వలుడవడంలోనూ ఆశ్చర్యం లేదు. నిర్వేదం నుంచి బయటపడి, ధైర్యాన్ని కూడగట్టుకో. పనికిమాలిన ఆలోచనల్ని దూరంగా వుంచు. నీవిలా కంగారుపడుతుంటే నాకు ఆశ్చర్యంగా వుంది. అన్ని సామర్థ్యాలు ఆత్మలో నిహితమై యున్నాయి. ఆత్మయే స్రోతస్సు; శక్తికూడా. ఆత్మయే పథప్రదర్శిని. లే ! ఆత్మవికాసానికి ఉద్యుక్తుడవు కావాలి. మానసిక స్థైర్యంతో, సామర్థ్యంతో ముందంజ వేసేవాడే ఔన్నత్యశిఖరాలను అధిరోహించ గలుగుతాడు. సంకల్పం స్థైర్యాన్ని, కౌశల్యం సామర్థ్యాన్ని ప్రసాదిస్తుంది. ఇవన్నీ కలవాడివి కావాలి".

ఈ ప్రబోధం దివ్యౌషధంలా పనిచేసింది. కోల్పోయిన మనోబలాన్ని అర్జున్ తిరిగి పొందాడు. ముఖం తేజోవంతమైంది. "ఆ తరువాత ఏం చెయ్యాలి ?" అని రావుకేసి చూస్తూ అర్జున్ ప్రశ్నించాడు.

కృష్ణారావు ఇలా అన్నాడు. "శోకవిముక్తుడవై స్థితప్రజ్ఞుడవయ్యాక కర్మాచరణకు పూనుకోవాలి. కర్మయే మార్గం; భేషజం కూడా. అన్ని ప్రశ్నలకు సమాధానం కర్మయే. కర్మయే పరిష్కారం. కర్మ వల్లనే మూల్యసిద్ధి. భవసాగర తరణానికి కర్మయే నావ. వింటున్నావా? నైపుణ్యాన్ని వెచ్చించి ఆచరించిన కర్మయే యోగం. అహోరాత్రాలు శ్రమించు. సమష్టి ఉన్నతికి నీవంతు బాధ్యతను నిర్వహించు. ఉత్కృష్టతను సాధించు".

అప్పుడు అర్జునుడన్నాడు. "రావు గారూ ! బాగా చెప్పారు. 'కర్మ' అనే పదాన్ని పలుమార్లు వల్లించారు. మనిషి అనేవాడు 'చాకిరీ గుర్రం' కావాలనేగా మీరనేది !" దీనికి సమాధానంగా కృష్ణారావు ఇలా బదులిచ్చాడు.

"అర్జున్ ! కర్మ జీవనపరమావధి అని నేనడంలేదు. జ్ఞానసముపార్జన కూడా అవసరమే. జ్ఞానం ఖడ్గం; బుద్ధి దాని అంచు. దృష్టికి స్పష్టత చేకూర్చునది జ్ఞానమే ! దృష్టిని అమలినం చేసేది జ్ఞానమే ! సృజనకు జ్ఞానమే మూలం. ఇది గ్రహించిన నీవు, విలువల్లో పెరుగుతావు. పెరిగిన నీవు ప్రవాహధర్మం గల నదిలా పారుతావు. పారగలిగే కర్మను తపస్సు స్థాయికి పెంచితే, అది సమష్టికి అమూల్యమైన యోగదాన మవుతుంది. కర్మ-జ్ఞాన సమ్మేళన నుండే ఉత్కృష్టత సిద్ధిస్తుంది. కృతి నుండే అనుభూతి. అనుభూతం కానిదేదీ అభివ్యక్తం కాజాలదు."

ఇది విన్న అర్జున్‌కు 'జ్ఞానస్వరూప మేమిటో' గ్రాహ్యమైంది. కృష్ణారావును ఇలా ప్రశ్నించాడు. "కృష్ణా ! **'జ్ఞాన', 'కర్మ'**ల్లో ఏది దేన్ని మించుతుంది ?".

కృష్ణారావు ఇలా బదులు చెప్పాడు. "మానవాభ్యుదయానికి రెండూ దోహదపడేవే. బుద్ధిజీవులు ఆకలనపరిధి యొక్క విస్తృతికోసం జ్ఞానమార్గాన్ని ఆశ్రయిస్తే, శ్రమజీవులు ఉత్కృష్టతను సాధించే లక్ష్యంతో కర్మమార్గాన్ని ఎన్నుకొంటారు".

"బుద్ధిజీవులు ఒళ్ళువంచి పనిచేయడం అలవరచుకొని, శ్రమజీవుల నుంచి నేర్చుకొన్ననాడు – అదే విధంగా శ్రమజీవులు ఆలోచించగలిగి బుద్ధిజీవుల నుండి నేర్చుకొన్ననాడు. సమ్యగ్‌జ్ఞాన అవాప్తి సాధ్యమౌతుంది. కర్మస్వరూపలక్షణం బుద్ధిజీవులకు, జ్ఞానస్వరూపలక్షణం శ్రమజీవులకు అవబోధం కావాలి. కర్మను జ్ఞానంతో, జ్ఞానంతో కర్మను సంయోగించినప్పుడే సమాజశ్రేయస్సు సంప్రాప్తమౌతుంది. కర్మ స్వరూపాన్ని, దానినంటియున్న సమయ, స్థల, విధాన, హేతువులను ఏనాడు గుర్తెరుగ గల్గుతావో, ఆనాడు స్వలాభపరాయణతకు అతీతుడవవుతావు. స్వలాభాపేక్ష లేని కర్మయే సర్వశ్రేష్ఠమైన కర్మ. అది నీవు సమష్టికి సమర్పించుకొనే అమూల్యమైన ఉపాయనం. జీవనం ఒక సమర్పణ. సమర్పణస్ఫూర్తితో ఆచరితమైన కర్మను మించిన కర్మలేదు. నిరీహబుద్ధితో కర్మాచరణకు ఉద్యమించాలి".

ఇది ఆకలనం చేసుకోవడానికి అర్జున్‌కు సమయమిస్తూ, కృష్ణారావు కొన్ని క్షణాల పాటు మౌనంగా ఉన్నాడు.

అర్జున్ అన్నాడు : "స్వార్థరహిత కర్మాచరణ వల్లనే ఏకాగ్రతను సాధించగల్గుతాం".

అర్జుడన్నదానికి హర్షిస్తూ కృష్ణారావు ఇలా అన్నాడు :

"మానసిక ఏకాగ్రతయే సర్వార్థమూల సాధనం. స్వనిగ్రహమే మనోనిగ్రహం. ఆత్మయే ఆత్మకు సమీపబంధువు; ఆత్మకు ఆత్మయే శత్రువు కూడా. మనస్సు నీ వశంలో ఉన్నవేళ అభ్యుదయం సాధ్యం: నీవు మనస్సుకు ఆధీనుడవైనవేళ అవనతి అనివార్యం. నిరంతరం వికారానికి లోనయ్యే, శాఖా సంక్రమణం చేసే మనస్సును స్థిరీకరించడానికి ఏకాగ్రత అవసరం. ఏకాగ్రతయే ధ్యానం. ధ్యానస్థితిలో నీ దేహ, మనో, బుద్ధులు సంయుతమౌతాయి. ఆలోచనాజన్య భావనాప్రేరితకర్మయే ధ్యానసమాధి యౌతుంది. సమదృష్టియే యోగం".

కృష్ణారావు చెప్పేది అర్జున్ సావధానచిత్తుడై వింటున్నాడు.

"అర్జున్! ఇక వివేకమంటే ఏమిటో తెలుసుకుందాం. జ్ఞానాన్ని మించినది వివేకం. వస్తుపరిజ్ఞానంతో పాటు, వస్తుసారాన్ని తెలుసుకోవడమే వివేకం. మాలికాంతర్నిహిత సూత్రమే సారం. మనం మాలలోని పూవులను, పూవుల రంగుల్ని చూస్తామేకాని, వాటిని కూర్చే దారాన్ని చూడము. విడివిడిగా వున్న పూలను సూత్రబద్ధం చేస్తే మాల అవుతుంది. సమర్థవంతమైన నేతృత్వంలో, విడిగా వున్న వ్యక్తులు నిర్ధారితలక్ష్యసాధనకై దళంగా ఏర్పడి, కర్మకు ఉద్యమించినప్పుడే మూల్యనిర్మితి సాధ్యమౌతుంది."

"అంతర్నిహితమై యుండి, క్రమంలో కూర్చి, ఆధారంగా నిలిచే దారమే పూలశోభను పెంచుతుంది. అహంకారరహితనేతృత్వంలో వ్యక్తులు వాసికెక్కుతారు. సారాన్ని గుర్తెరుగాలి. శైలిలో నిక్షిప్తమైన పరివర్తనను ఆకలనం చేసుకోవాలి. అణువులో బ్రహ్మాండాన్ని దర్శించడమే వివేకం."

అర్జునరెడ్డి కృష్ణారావు వివేకసంపన్నతను కొనియాడుతూ, తన కృతజ్ఞతలు తెలుసుకొన్నాడు.

కృష్ణారావు ఉపక్రమించాడు. "సంయోజనయే సర్వశ్రేష్ఠమైన సాధనం. పరిపూర్ణతను సాధించే నిమిత్తం వైశ్వికచేతన ఘటకాలను సంయోజిస్తుంది లేదా విడిగా వున్న ఘటకాలు పరిపూర్ణతను సాధించే లక్ష్యంతో, సంయోజింపబడినప్పుడు చేతన ప్రాదుర్భవిస్తుంది. ఇష్టికావిశిష్ట సంరచనయే గేహమనిపించుకొంటుంది. సహవాసభావనాప్రేరిత వ్యక్తులవల్లనే సమష్టి ఏర్పడుతుంది. దళస్ఫూర్తియే వ్యక్తులను కర్మాభిముఖులను చేస్తుంది. ఈ దళస్ఫూర్తియే వైశ్వికచేతన.

అర్జున్‌రెడ్డి అడిగాడు **"ఈ పాంచభౌతిక జడజగత్తులో వైశ్వికచేతనకు స్థానముందా?"**

కృష్ణారావు అన్నాడు. **"నేను చెప్పే వైశ్విక చేతన నీలో వుంది. వ్యక్తి చేతన సృష్టిని బాహ్యాభ్యంతరం వ్యాపించిన మహచ్చేతనలోని భాగమే. ఇదే రాజగుహ్యము. దాయిత్వభావనయే చేతన."**

"నీవు నీ కుటుంబం యెడ, నీ సమూహం యెడ, నీ దేశం యెడ బాధ్యతను గుర్తెరుగుటే చేతన. నీ దేశబాంధవుల ఉన్నతికి పాటుపడుతూనే, విశ్వకళ్యాణానికి పాటుపడాలి. ప్రాదేశిక ముద్రను చెరిపివేసుకొని ప్రపంచపౌరుడిగా ఎదగాలి. మాతాపితలయెడ, ఆచార్యులయెడ, వృద్ధులయెడ, నీ ఉత్తరదాయిత్వాన్ని గుర్తించాలి. బీజంలో వృక్షం, వృక్షంలో బీజం వలె నీలో అన్ని, అన్నిటిలో నీవు ఉన్నావు. నేను వర్ణించే వైశ్వికచేతన వస్తువు సముచ్చయంలోని ఉత్కృష్టతలో నిక్షిప్తమై వుంది. వ్యక్తుల ఉద్యమం, విజేతవ్యూహం, శ్యేనోడ్డయనం, అశ్వప్రధావనం, రాచ ఏనుగుశక్తి, నదీ ప్రవాహం, పవన సంచారం, సముద్రపు లోతు, వ్యక్తుల యోగదానం, నాయకుని ధురంధరత్వం, సమూహవిజయం – ఉత్కృష్టతాప్రతీకలైన ఇవన్నీ దైవవిభూతులే. అర్జున్! ఎందుకోమరి! నకారత్మకతవైపే మానవులు మొగ్గు చూపిస్తారు. అడుగడుగున శల్యచికిత్సాప్రవీణులే తటస్థపడుతారు. అప్రియఘటనలకే వార్తాపత్రికలు పెద్దపీట వేస్తాయి. ఈ ప్రపంచంలో మనకు తెలియని మంచి ఎంతో వుంది. దాన్ని తెలిసికొనే ప్రయత్నం చెయ్యి. ఉత్కృష్టత అనేది అన్వేషించిన మీదనే దృగ్గోచరమవుతుంది. సకారాత్మకతా దృక్పథం కలవాడవై యుండాలి."

అర్జున్‌రెడ్డి సంభ్రమావిష్ణుడైనాడు. "నీవూ, నీవు చెబుతున్న వైశ్వికచేతన అనేవి వేరు వేరు కావు. నీ విశ్వరూప సందర్శనం నాకు కలిగించాలి!"

కృష్ణారావు అర్జునుడు ఇలా కోరిన మీదట లేచి నిలుచుని, దక్షిణ హస్తాన్ని పైకెత్తి విశ్వసమ్మోహక వేణునాదానుభూతిని కలిగించే స్వరంతో ఇలా అన్నాడు. "అర్జున్! నావంక చూడు. నేనేమిటని నీ భావన? నేను దేహ, మనో, బుద్ధి సంఘాతమైన 'స్వ'ను. విశ్వాత్మకుడెవడు? ఈ చరాచర సృష్టి, ప్రకృతి, తేజం వాని ప్రతిఫలనాలే! విశ్వాత్మకుణ్ణే మనం ఈశ్వరుడంటాము. పంచేంద్రియ సంఘాతం దేహం; పాంచభౌతికమైనది ప్రపంచం. మానవుని మనస్సే ప్రకృతి; మానవుని ధిషణయే ఎల్లెడల వ్యాపించిన తేజం. మనలోని 'స్వ' యే సృష్టిని వ్యాపించిన విభుడు. దేహమే జగత్తు; మనస్సే ప్రకృతి; ధిషణయే తేజము; 'స్వ' యే సర్వేశ్వరుడు – **ఇది ఆరోహణక్రమం.** జగత్తే దేహము; ప్రకృతియే మనస్సు; తేజమే ధిషణ; సర్వేశ్వరుడే 'స్వ'. **ఇది అవరోహణ క్రమం.** ఇలా **మానవుడు విశ్వమే; విశ్వమే మానవుడు. నేను విశ్వాన్నే. ఇదే విశ్వరూప సందర్శనం.**

అర్జునరెడ్డికి జ్ఞానోదయమైంది. శరీరంలోని ప్రత్యణువు విద్యుత్ప్రేరితమైంది.

"కృష్ణా ! నీ ప్రవచన వేగాన్ని తట్టుకోలేకపోతున్నాను. నీ వెలుగు మిరుమిట్లగొల్పుతున్నది. నీ స్వరంలో గంభీరసాగరఘోష ఉంది. కాస్త నెమ్మదించు. ఎప్పటిలా చిరునవ్వుతో నా కర్థమయ్యే భాషలో చెప్పు."

అర్జునరెడ్డి అభ్యర్థించిన మీదట కృష్ణారావు నెమ్మదించాడు. జనసమ్మోహకమైన మందస్మితం కావిస్తూ ఇలా అన్నాడు.

"నీకు విరాడ్రూపం గోచరమూ, అనుభూతమూ అయింది. నిజానికి ప్రతి వ్యక్తిలో ఓ విశ్వం ఉంది. నీవు ఈ సత్యాన్ని గుర్తెరిగినాడే విశ్వతోముఖుడవవుతాడు. నీకు నాయెడ గల భక్తి వలననే ఈ దివ్యానుభూతిని పొందగలిగావు. భక్తియే భక్తుణ్ణి భగవంతునకు సమీపవర్తిని కావిస్తుంది. భక్తుడే భగవంతునకు ప్రియతముడు, ప్రేమనొసంగి భక్తిని ఆర్జించు లేదా భక్తినొసంగి ప్రేమను సంపాదించుకో!"

భక్తికి గల మహత్తు అర్జునరెడ్డికి అవగతమైంది.

ఐస్‌క్రీమ్ వాడు ముందు నుంచి వెళ్ళడాన్ని కృష్ణారావు గమనించారు. రెండు 'వనీలా' కప్పుల్ని కొని, ఒకటి రెడ్డికి ఇచ్చాడు. ఇద్దరూ మౌనంగా ఆరగించారు. అర్జునరెడ్డిని రెండు రకాల అనుభూతులు సంప్రీతుణ్ణి చేశాయి.

కృష్ణారావు అన్నాడు : "వ్యక్తికి దివ్యదృష్టి కలిగినప్పుడు ఆ దివ్యదృష్టికనుగుణంగా కర్మాచరణకు ఉద్యుక్తుడైనప్పుడు వాడు కారణజన్ముడౌతాడు. దైవీప్రేరితుడైన వ్యక్తి తన చుట్టూ ప్రభావ**క్షేత్రం** నిర్మించుకుంటాడు – దాని కేంద్రం తనలోనే ఉందని గ్రహించి **క్షేత్రజ్ఞు**డవుతాడు. ఆ క్షేత్రం స్థలాకాలాదులచే పరిమితం కాదు."

"వ్యక్తి ప్రభావక్షేత్రం వైశ్వికక్షేత్రంలోని అంతర్భాగమే. అందుకే ఆ క్షేత్రం బాహ్యాంభ్యంతరాలల్లో, దూరాంతికంలో, స్థిర, గతిమానస్థితుల్లో వుంటుంది. విభిన్న వ్యక్తి క్షేత్రాలను విశ్వం శృంఖలాబద్ధం చేస్తుంది. అందుకే పురుషుడు సహస్రశీర్షునిగా, సహస్రనేత్రునిగా, సహస్రపాదునిగా వర్ణింపబడ్డాడు. ఏతత్ప్రభావక్షేత్రంలో, అతీతవర్తమానాల, ఋతానృతాల,



స్త్రీపురుషుల మధ్య గల ద్వైతం అస్తిత్వరహితమవుతుంది. ఏకత్వస్థితి ఏర్పడుతుంది."

అర్జునుడు అడిగాడు. "దేశ కాలపరిమిత భౌతిక వ్యక్తిత్వం విశ్వతోముఖ వ్యక్తిత్వంగా, పరిణమించేందుకు ఏ దిశలో ప్రస్థానం చేయాలి?"

కృష్ణారావు ఇలా బదులు చెప్పాడు. **"త్రిగుణాత్మక స్థితి నుండి త్రిగుణాతీత స్థితికి ఎదిగే ప్రయత్నం మానవుడు చేయాలి.** గుణకర్మలను బట్టి మానవులు మూడు కోవలకు చెందుతాడు. సత్త్వగుణయుక్తులు–**సాత్త్వికులు.** రజోగుణయుక్తులు–**రాజసులు**. తమోగుణయుక్తులు–**తామసులు.** సత్త్వగుణసంపన్నులు–**నాణ్యతాప్రమాణాలలో** సంతులనం సాధిస్తాడు. పూర్వగ్రహదూషితుడైన రాజసుడు నాణ్యతకన్న ప్రమాణానికే పెద్దపీట వేస్తాడు. నాణ్యతాప్రమాణాలను తామసి అసలే పట్టించుకోడు. వాస్తవికతను చూడలేని అంధుడు. సాత్వికుడు ఇతరులనూ గౌరవిస్తూ, ఇతరుల గౌరవానికి పాత్రుడౌతాడు. రాజసుడు కొందరికి నిందార్హుడు; మరికొందరికి పూజార్హుడు."

"తామసుడు ఎవరినీ చేరదీయడు? ఎవరిచే చేరదీయబడడు. సాత్వికుడు శుచితా జ్ఞానయుతుడై కర్మాభిముఖుడౌతాడు. భావనాధీనుడై అహంకారపూరితుడై, రాజసుడు కర్మను ఆచరిస్తాడు. తామసుడు బలదర్పాలను ఆశ్రయించి కార్యరంగ ప్రవేశం చేస్తాడు. త్రిగుణాతీతుడు దాయిత్వభావనతో ప్రవర్తిస్తాడు. అతడు అందరియెడ సమదృష్టికలవాడు. ఇష్టానిష్టాలనేవి అతనికి లేవు. అతడు స్వాధీనుడు; స్వజేత. తనను జయించినవాడు కనుక అందరిని జయిస్తాడు. అర్జున్! ఆలోచనలో, ఆచరణలో ఎలాంటి విసంగతి రానీయకుండా కర్తవ్యాకర్తవ్యాలను ఎరిగి కర్మాచరణకు ఉద్యుక్తుడవు కావాలి!"

అర్జున్ అడిగాడు **"త్రిగుణాతీతుడైన వ్యక్తి లక్షణమేమిటి?"**

కృష్ణారావు నవ్వుతూ అన్నాడు. "నేను చెప్పిన మూడు ప్రవృత్తులను అధిగమించినవాడు త్రిగుణాతీతుడు. అతనిని మహామానవునిగా లేక పురుషోత్తమునిగా చెప్పుకోవచ్చు. ప్రకృతి పురుషులకు రెండు పార్శ్వములున్నవి. ఒకటి **స్వనిహిత దృష్టి** అయితే, రెండవది **వస్తునిహిత దృష్టి**. ఒకటి దేహం; రెండవది మనస్సు. అలాగే ఒకటి పదార్థం; రెండవది చేతన – మహా మానవుడనేవాడు అధిచేతనగలవాడు. సమ్యగ్దృష్టికలవాడు. పూర్ణజ్ఞాని. దైవీసంపద్యుతుడు."

"పురుషోత్తమ స్థాయికి చేరుకొన్నాక, దైవత్వ, దానవత్వ, స్వరూప లక్షణాలు జ్ఞాతమై, పృథక్కరించబడుతాయి – దానవత్వం క్రమంగా క్షీణిస్తూపోయి, సమూలం పెరికివేయబడుతుంది. దైవత్వం ప్రవర్ధమానమౌతూ వ్యక్తిని దేదీప్యమానం చేస్తుంది. పరోపకారితయే దైవత్వానికి సంపూర్ణ నిర్వచనం. **పరపీడనయే ఆసురీప్రవృత్తి.** నకారాత్మక దృక్పథంకలవాడు లోకకంఠకుడు. అర్జునా! పరోపకారత, సకారాత్మకత నీలో ఉంది కనుక నీవు దైవీసంపద్యుతుడవు."


అర్జునుడు కృష్ణునిలాగే భాస్వంతుడైనాడు.

కృష్ణారావు అన్నాడు. "ఎవడు త్రిగుణాత్మక ప్రవృత్తుల్ని అధిగమించి పూర్ణపురుషునిగా పరిణతి నొందుతాడో, వాడు దైవవిభూతికలవాడై జగన్మాన్యుడౌతాడు. శ్రద్ధాస్థానీయుడవుతాడు. శ్రద్ధ అంటే సంపూర్ణ నిబద్ధత. ఓ లక్ష్యానికి నిబద్ధుడైనవాడే, నిజమైన శ్రద్ధాళువు. సాత్వికుని నిబద్ధత నిరపేక్షమైనది. స్వార్థప్రేరితమైనదీ, ఆక్రాకమైనదీ, పూర్వగ్రహదూషితమైనదీ రాజసుని నిబద్ధత. తామసిశ్రద్ధ దిశాహీనమైనది. ఇతరులపై ప్రభుత సాధించే ఏకైక లక్ష్యం కలది.

"సమాజసేవకు, విశేషంగా ఆచార్య, వయోవృద్ధ సేవకు, మనసా, వాచా, కర్మణా అంకితమై నిరంతరం కార్యాచరణకు పూనుకొనుటయే, దేహానికి సరియైన ప్రాయశ్చిత్తము. ఋజుతావనిబద్ధం చేయడమే వాక్కునకు సరియైన ప్రాయశ్చిత్తము. సకారాత్మకతయైన ఆలోచనను, ఉదాత్తమైన ఆశయాన్ని, సమన్వయం సాధించే భావనను, ప్రయోజనాన్ని చేకూర్చే సృజనాత్మక ధ్యానగరిమను కలవిగా చేయుటయే మనోబుద్ధులకు సరియైన ప్రాయశ్చిత్తము. ఈ ప్రాయశ్చిత్తాలే శ్రద్ధకు దిశనూ, లక్ష్యాన్ని చేకూర్చుతాయి. సకలజీవజగత్తుకు అభ్యుదయప్రదమైన కార్యాచరణయే ఆత్మసమర్పణ."

అర్జున్‌రెడ్డి అంతర్బహిర్ సుసూత్రతను సాధించుకొన్నాడు.

Stairway To Liberation



కృష్ణారావు అన్నాడు: "నీవు జీవన్ముక్తుడవు కావాలి. **స్వార్థాన్ని, ప్రేయాన్ని తృజించడమంటేనే జీవన్ముక్తి.** ఇష్టాయిష్టాలు లేనివాడు, నిందాస్తుతులకు విచలితుడు కానివాడు జీవన్ముక్తుడు. ఎదురయ్యే ప్రతి సమస్యకు అత్యంత తృప్తికరమైన పరిష్కారాన్ని కనుగొనేవాడు జీవన్ముక్తుడు."

సమస్యకు పరిష్కారమార్గాలు రెండున్నాయి. నిన్ను నీవు అధిచేతనకు సంపూర్ణంగా సమర్పించుకొనడం **మొదటిమార్గం.** అప్పుడు నీవు పరిష్కారాలను వెదుకోనక్కరలేదు. దైవీకృపా పాత్రుడవైన నిన్ను పరిష్కారాలు వెదుక్కొంటూ వస్తాయి. – అంతరంగపు లోతుల్లోకి తొంగిచూడడం **రెండవమార్గం.** అంతరంగమే ప్రేరణాస్రోతస్సు. అన్ని సామర్థ్యాలు అందులో నిక్షిప్తమై వున్నాయి. దైవత్వమనేది నీలో, నాలో, అందరిలో వుంది. సమయం, ప్రేమ, సత్యం, ఉత్తరదాయిత్వం ఇవన్నీ ఉపకరణాలు. నీ అంతరంగంలో నిక్షిప్తమైన దైవత్వం నుండి వీటిలో పరిష్కారాన్ని వెలికిదీయవచ్చు. సమయపాలన వలన భౌతిక పరిసరాలపై ప్రభుత సాధించగలుగుతావు. అనురాగంతో జనమనోధి నేతృత్వం సంపాదించగలుగుతావు. సత్యనిరతితో వైచారిక జగత్తుకు ఏలికవుతావు. ఉత్తరదాయిత్వ బుద్ధితో దివ్యచేతనావైభవోపేతుడవవుతావు. ఇన్ని సాధించిననీవే త్రిలోకాధిపతివి. నీవు నీ కర్తవ్యాన్ని, త్రిలోకాధిపతిగా నెరవేర్చాలి!

అర్జునరెడ్డి కృష్ణారావుకు అనన్యభక్తిభావంతో ప్రణమిల్లాడు. తన కృతజ్ఞతను తెలుపుకొన్న మీదట ఇలా అన్నాడు. **"నీవు నిర్దేశించిన మార్గంలో పయనించి, లక్ష్యాన్ని సాధిస్తాను."**

ఇద్దరు లేచి చేయిచేయీ కలిపి, నడక సాగించారు. ఒకడు పథప్రదర్శకునిగా, రెండవవాడు మార్గగామిగా ముందుకు సాగారు.

దిశాగతిశీలతలు, ప్రేరణాసత్త్వాలు కృష్ణార్జునులుగా మూర్తీభవించినాయి.

దిశాగతిశీలతల సమ్మేళణంతో యశస్సు, ఐశ్వర్యప్రాప్తి, వృద్ధి, ఋజునీతి.... ఏదైనా సాధ్యమే.

నిర్వేదతిమిరం నుండి ఆత్మావలోకన ప్రకాశంలోకి; జ్ఞానం నుండి నిశ్చలతకు;
నిశ్చలత నుండి సంయమనానికి; వివేకం నుండి అతిరహస్య భేదనకు;
దైవీభూతి నుండి సమ్యగ్దృష్టికి; శ్రద్ధతో కార్యక్షేత్రానికి;
క్షేత్రజ్ఞత నుండి త్రిగుణాతీత పురుషోత్తమ స్థాయికి;
ఆత్మసమర్పణ భావంతో జీవన్ముక్తుడివై,
దివ్యచేతనను సిద్ధింపజేసుకోవాలి.



(15) తుది పలుకు

(శ్రీ దుర్గామహాదేవి మరియు శ్రీ భువనేశ్వరీదేవిల కృపతో)

-ఆచార్య శ్రీ ఘనశ్యాం జీ మహరాజ్
శ్రీ భువనేశ్వరీ పీఠం గోండాల్

గొప్ప దార్శినికుడు, ఆయుర్వేద శాస్త్రములో ప్రవీణుడు, పురాతన లిఖిత గ్రంథాల భగవద్గీతల పరిశోధకుడు, వ్యాఖ్యాతయైన జగద్గురువులు బ్రహ్మలీన పూజ్య ఆచార్య శ్రీచరణతీర్థ మహరాజ్ గారిని ప్రస్తావించుట మాకెంతో ముదావహము.

గురూజీ శ్రీ నారాయణ గారి ఈ బృహద్గ్రంథంలో పూజ్యులు ఆచార్య శ్రీ చరణతీర్థ మహరాజ్ గారి జీవిత సంగ్రహము మరియు వారి యోగ దానమును గురించి ప్రస్తావింపబడినవి.

ఆచార్య శ్రీ చరణతీర్థ మహరాజ్ గారు మహాభారతం భీష్మపర్వంలోని ఇక్కడ పేర్కొన్న రెండు శ్లోకాలను గమనించి చాలా ఉత్తేజితులైనారు.

షట్శతాని సవింశాని శ్లోకానాం ప్రాహకేశవః ।
అర్జునః సప్తపంచాశత్ సప్త షష్ఠిం చ సంజయః ।
ధృతరాష్ట్రః శ్లోకమేకం గీతాయాః మాన ముచ్యతే ॥ **(మ.భా. భీష్మపర్వం అధ్యాయం-43)**

శ్రీకృష్ణుడు 620, అర్జునుడు 57, సంజయుడు 67 మరియు ధృతరాష్ట్రుడు ఒక శ్లోకము చెప్పినారు.

ఇది గీత యొక్క పరిమాణము. ఆచార్య శ్రీ గారు 745 శ్లోకాల గీత పాఠము పరిశోధనాక్రమంలో భాగముగా పెక్కు తాళపత్ర గీతప్రతులు, భోజపత్రి గీత, కాశ్మీరి శారదా లిపి గీత మొదలగు వ్రాతప్రతులు పురాతన గ్రంథాలను శోధించి, ప్రోగుచేసి, పరిశోధించి వాటి ఆధారముగా **"శ్రీ భగవద్గీత - ప్రాచీన హస్త లిఖిత పుస్తకాధారేణ"** పేరుతో చంద్రఘట మరియు సిద్ధిధాత్రి వ్యాఖ్యానాలతో కూడిన **"గోండాల్ గీత-1"** (గోం.గీ.1)ను 1937 సం॥లో ప్రచురించినారు. తదనంతరం **"కాశ్మీరి శారదా లిపి హస్త లిఖిత గ్రంథము"** ఆధారముగా వీరు **"భగవద్గీత-745 శ్లోకాల పాఠము"** ఆంగ్లానువాదము సహితముగా **"గోండాల్ గీత-3"** (గోం.గీ.3)ను ప్రచురించినారు.

ఇదివరకే నేను **"మా పఠితలకు"** శీర్షికతో వ్రాసిన పరిచయ వాక్యాలలో చెప్పిన విధంగా ఈ రెండు గీత పాఠాల ముఖపత్రం పైన **"745 శ్లోకాలు"** అని వ్రాసియున్నప్పటికీ, శ్రీ గురూజీ నారాయణ గారు వీటిలో వాస్తవముగా 756 శ్లోకాలు ఉండినట్టు తేల్చినారు.

శ్రీ నారాయణ గురూజీ గారు గోండాల్‌కు రావటం మాకు ఎంతో సంతోషం కలిగించింది. వీరు వచ్చిన సమయంలో నేను గోండాల్‌లో లేకుంటిని. వీరు శ్రీ భువనేశ్వరీ పీఠం నుండి ముద్రిత ప్రతులను మాత్రమే సేకరించినారు. సుమారు రెండు మాసాల అనంతరం శ్రీ నారాయణ గురూజీ గారు మళ్ళీ గోండాల్‌కు తిరిగి వచ్చి నన్ను కలిసినారు. వారికి నేను **"భోజపత్రి గీత"** వ్రాత ప్రతులను జాంనగర్‌లోని గుజరాత్ ఆయుర్వేద విశ్వవిద్యాలయానికి ఇచ్చివేసినామని తెలిపినాను. అప్పుడు శ్రీ నారాయణ గురూజీ గారు ఈ మూల వ్రాత ప్రతులను అన్వేషించుట కోసం జాంనగర్ వెళ్ళినారు. అక్కడి ఆయుర్వేద విశ్వవిద్యాలయం వారు వీరికి భోజపత్రి వ్రాత ప్రతులను అందజేయడం జరిగింది.

ఈ ప్రతులలోని **"56"** అదనపు శ్లోకాల నుండి అత్యంత విలువైన 45 శ్లోకాలను గుర్తించి, వాటిని **"శ్రీ సమగ్ర భగవద్గీత"**లో చేర్చినారు. మిగిలిన **11** అదనపు శ్లోకాలను మినహాయించినారు.

శ్రీ నారాయణ గురూజీ గారు **45** అదనపు శ్లోకాల శోధన మరియు పరిశోధన క్రమంలో, క్రీ.శ.1609

నుండి అప్పటి వరకు అజ్ఞాతముగా ఉన్న **రెండు అద్భుత శ్లోకాలను** గమనించినారు. ఈ రెండు అపురూపమైన శ్లోకాలు తనకు లభించటం **శ్రీ మహాదేవి, శ్రీ భువనేశ్వరీ దేవి మరియు శ్రీ లలితా త్రిపుర సుందరీదేవిల కరుణా విశేషముతో** పాటు, ఆచార్యశ్రీ చరణతీర్థ మహరాజ్ గారి ఆశీర్వాద బలము వలననే సాధ్యమైనదని నాతో అన్నారు.

ఆ రెండు అపురూప శ్లోకాలు ఇవి.

శ్లో॥ సాంప్రతంతు మహాబాహో రాజ్యాది సుఖలబ్ధాయ ।
పరాజయాయ శత్రూణాం దుర్గాయాః స్మరణం కురు ॥

ప్రస్తుతము నైతె మహాబాహూ
రాజ్యాది సుఖలబ్ధి కొరకు
శత్రువుల పరాజయము కొరకు
దుర్గాదేవిని స్మరణమ్ము చేయు

శ్లో॥ స్మృత్వాపి తాం మహాదేవీం విశుద్ధేనాంతరాత్మనా ।
దుర్గం తరతి సర్వత్ర సర్వ దుఃఖైః ప్రముచ్యతే ॥

స్మరించి ఆ మహాదేవినిపుడు
విశుద్ధియైన అంతరాత్మ తోడ
దుర్గమముల సర్వత్ర తరించగలవు
సర్వ దుఃఖ ప్రమోచనమ్ము యగును.

ఈ రెండు శ్లోకాలలో ప్రస్తుతించిన **"దుర్గాదేవి"** మరియు **"మహాదేవి"** నామములు శ్రీ భువనేశ్వరీ దేవికే అన్వయము అగుట మాకెంతో సంతోషము కలిగించింది. మహాభారతంలోని అర్జున కృత **దుర్గా స్తోత్రం** కూడా శ్రీ భువనేశ్వరీ దేవి స్తుతిని పోలియున్నది. ఈ రెండు శ్లోకాలలోని మొదటి దానిలోని **"దుర్గ"** శబ్దము మరియు **రెండవ శ్లోకం**లోని **మహాదేవి** శబ్దము శ్రీ భువనేశ్వరీ దేవికి సమానార్థకమైయున్నవని నిర్ధారించుటకు వ్యాస భగవానుని **శ్రీదేవీ భాగవతము** మరియు **శ్రీ భువనేశ్వరీదేవి భాగవత** సంక్షేప పాఠములలోని పలు సందర్భాలు కానవస్తున్నవి.

ఉదాహరణముగా –

ఏకదాం తాం మహాదేవీం దేవీ శ్రీ భువనేశ్వరీమ్ ।
తుష్టావ భగవాన్విష్ణు ర్యువతీ భావ సంస్థితా ॥ **(భువనేశ్వరీ భాగ. స్కంద. 3-4-4)**

ఇదే విధముగా 7వ స్కంధములోని 28వ అధ్యాయంలోని 56వ శ్లోకము కూడా చాలా ప్రాచుర్యములో ఉన్నది.

దుర్గమాసుర హంత్రీత్వాద దుర్గేతీ మయా నామ యః ।
గహనాతీ చ సతాక్షీతి మాయాం భిత్వా ప్రజత్యసౌ ॥ **(భువనేశ్వరీ భాగ. స్కందం 7-28-56)**

భువనేశ్వరీ భాగవతం స్కందం 2, అ. 8, లోని శ్లోకం ఇలా ఉన్నది.

వసుదేవ స్తు తచ్ఛ్రుత్వా దేహ త్యాగం హరే రథ ।
జహౌపాణోన్ఛుతీన్ కృత్వా చిత్తై శ్రీ భువనేవ్వరీమ్ ॥ **(భువనేశ్వరీ భాగ. స్కందం 2-2-..)**

శ్రీ కృష్ణుని దేహ త్యాగము విషయమును గురించి వినిన వసుదేవుడు తన ప్రాణములను తృణీకరించి భువనేశ్వరీ దేవిని మనస్సులో ధ్యానించి పవిత్రుడైనవాడై ప్రాణములు విడిచినాడు.

పై శ్లోకము యదుకులమునకు మరియు వసుదేవునికి శ్రీ భువనేశ్వరీదేవి కులదైవమనీ, ఇష్టదైవమనీ స్పష్టము చేయుచున్నది మరియు అధ్యాయం 6, 29లో ఈక్రింది శ్లోకములు ఇలా తెలుపుచున్నది.

1. **ఇత్యేవం సూర్యవంశానాం రాజ్ఞాం చరిత ముత్తమమ్ ।**
   సోమ వంశోద్భవానాం చ వర్ణనీయం మయాకియత్ ॥ **(భువనేశ్వరీ భాగ. స్కందం 2-2-..)**

2. **పరాశక్తి ప్రసాదేన మహత్త్వం ప్రతిపేదిరే ।**

రాజ న్సునిశ్చితం విద్ధి పరాశక్తి ప్రసాదతః ॥ (భువనేశ్వరీ భాగ. స్కంద. 2-2-..)

శ్రీ భువనేశ్వరీ దేవి సూర్యవంశపు రాజులకును మరియు చంద్రవంశపు రాజులకును ఆరాధ్య దైవమై యున్నదనీ, ఈ దేవి స్మరణము వలన అన్ని కష్టనష్టములను దాటి విజయము సాధింపదగుననీ శ్రీ వ్యాస భగవానుడు దేవీ భాగవతములో ఆఖ్యానించినాడు.

ఇదే విధముగా శ్రీకృష్ణుడు అర్జునునితో దుర్గాదేవినీ, మహాదేవినీ, భువనేవ్వరీ దేవినీ స్మరించి ప్రార్థింపుమని ఆదేశించినాడు.

మహాభారతంలో శ్రీకృష్ణుడు ; మహాదేవినీ, భువనేశ్వరీదేవినీ స్మరించిన ఉపాఖ్యానములు ఎన్నో ఉన్నవి. ఉదాహరణంగా భీష్మపర్వం అ. 23 శ్లోకం 2 ఇలా ఉన్నది.

శుచిర్భూత్వా మహాబాహో సంగ్రామాభిముఖే స్థితః ।
పరాజయాన్ శత్రూనాం దుర్గా స్తోత్రముదీరయ ॥ (మ.భార. భీష్మపర్వం అ. 23- శ్లోకం 2)

శ్రీకృష్ణుని ఆదేశమునకు స్పందించిన అర్జునుడు; శ్రీ దుర్గా భువనేశ్వరీ దేవిని ఇలా ప్రార్థించినాడు.

స్తుతాడసి త్వం మహాదేవీం విశుద్ధైనాంతరాత్మనే ।
జయో భవంతు యే నిత్యం త్వత్ప్రసాదాయ రణాజిరే ॥ (భు.భాగ. స్కం. 6, అ. 23 శ్లోకం 130)

శ్రీ భువనేశ్వరీ భాగవతం స్కం. 10 అ. 13లో అరుణదైత్యుని ఉపాఖ్యానం ఒకటి ఉన్నది. అరునాసురుని ఎదుర్కొనుటకై దేవతా గణములు శ్రీ భువనేవ్వరీ దేవిని ఇలా స్తుతించినారు.

1. కృపాకురు మహాదేవీ మణిద్వీపాధివాసినీ ।
అనంతకోటి బ్రహ్మాండనాయికే జగదంబికే ॥ ॥24॥ (భు.భాగ.స్కం.10, అ.13 శ్లోకం 24)

2. కళ్యాణగుణరంతరాత్మాకరే భువనేశ్వరీ ।
ప్రసీద పరమేశాని ప్రసీద జగతో రణే ॥ ॥25॥ (భు.భాగ.స్కం.10, అ.13 శ్లోకం 25)

శ్రీ వ్యాసమహర్షి దేవీభాగవతానికి ఆధారమైన సంక్షేప శ్రీమద్ భువనేశ్వరీ భాగవతం అ. 6.1లోని అతి ముఖ్యమైన ఆఖ్యానం ఇలా ఉన్నది.

ప్రార్థయ త్యేష మాం లోకో మృతానాం దర్శనం పునః ।
నా హం క్షమోఽస్మి మాతా స్త్వం దర్శయాశు జనామృతాన్ ॥
ఏవం స్తుతా తదా దేవీ మాయా శ్రీ భువనేశ్వరీ ।
స్వర్గదాహూయ సవాన్ వై దర్శయామాస పార్థివాన్ ॥ (భు.భాగ. అ.6 శ్లోకం 1)

కుంతి, గాంధారి, సుభద్ర మొదలగు స్త్రీలు ప్రార్థించిన మీదట శ్రీ వ్యాస మహర్షి ప్రాణాయామము చేసి శ్రీ భువనేవ్వరీ దేవిని, యుద్ధములో చనిపోయిన రాజుల దర్శనము ఇప్పింపుమని ప్రార్థించినాడు. అప్పుడు భువనేశ్వరీదేవి అనుగ్రహం వలన కుంతీ, ద్రౌపది, సుభద్రాదులు యుద్ధములో మృతిచెందిన రాజులను దర్శింపగలిగినారు.

శ్రీ భువనేవ్వరీదేవియే **"దుర్గా"**యని చెప్పుటకు **దుర్గా సప్తశతి**లోనూ, **చండీ పాఠము**లోనూ ఎన్నో నిదర్శనాలు కానవస్తున్నవి.

ఓం బాలరవిద్యుతి మిందు కిరీటాం తుఙ్గకుచాం నయనత్రయయుక్తమ్ ।
స్మరముఖీ వరణాం కుశపాశాభీతికరాం ప్రమజే భువనేశ్వరీమ్ ॥ (రు.స.శతి అ.11)

గీతలోని **45** అదనపు శ్లోకాలలో **శ్రీ దుర్గా మహాదేవీ, భువనేశ్వరీలవే** కాక **మహాదేవ శివుని** ప్రస్తుతి కూడా ఇలా ఉన్నది.

1. అచింత్య మవ్యక్త మనంతరూపమ్ **శివం ప్రశాంతమమృతం బ్రహ్మయోనిమ్ ।** **తమాదిమధ్యాంత విహీనమేకమ్** **విభుం చిదానంద మరూప మద్భుతమ్ ॥**	**అచింత్యమవ్యక్తమైన వాని** **అనంతరూపము శివమైన వాని** **ప్రశాంతమమృతమైన వాని** **బ్రహ్మయోని తానుయైన దాని** **ఆదిమధ్యాంత విహీనమైన వాని** **ఏకంబు విభువుయైన వాని** **చిదానందమై తేజిల్లు వాని** **అరూపమద్భుతమైన వాని**
2. ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం **త్రిలోచనం నీలకంఠం ప్రశాంతమ్ ।** **హృత్పుండరీకే విరజం విశుద్ధం** **సంచింతయేద్ బ్రహ్మరూపం విశోకమ్ ॥**	**త్రిలోచన ఉమాసహిత ప్రభువుయైన వాని** **నీలకంఠేశ్వర పరమేశ్వర ప్రశాంతుడైన వాని** **విరజము, విశుద్ధము, విశోకము బ్రహ్మమైన వాని** **హృత్పుండరీకమున బాగుగ ధ్యానించ వలయు**
3. నారాయణోఽహం పురుషః శివోఽహం **బ్రహ్మాఽహమస్మి సకలోఽహమస్మి ।** **పూర్ణోఽహమీశశ్చ పురాతనోఽహం** **హిరణ్మయో జ్ఞాన రూపోఽహమస్మి ॥**	**నారాయణుండు పురుషుండు శివుడు నేను** **బ్రహ్మమును నేను సకలమ్ము కూడ నేను** **పూర్ణము నేను ఈశ్వరుండు పురాతనుండు నేను** **హిరణ్మయుండు జ్ఞాన రూపుండు నేను**

ఈ విధముగా ఈ **45 అదనపు శ్లోకాలు** మహాదేవి, భువనేశ్వరీదేవి మరియు మహాదేవుడు శివునినీ ఆమంత్రించుచున్నవి.

శ్రీ దుర్గాదేవి, భువనేశ్వరీ దేవి మరియు శివమహాదేవ భువనేశ్వరుడు ఇరువురూ ఆచార్యశ్రీ చరణతీర్థ మహరాజ్ పైన, శ్రీ గురూజీ నారాయణపైన, శ్రీ భువనేశ్వరీ పీఠముపైన మరియు మనందరిపైన కృపా విశేషములు ఆశీస్సులు కురిపించుట ఎంతో సంతోషదాయకము.

ఇంతటి అమోఘమైన పరిశోధనాత్మకమైన కావ్యరచన గురూజీ శ్రీ నారాయణగారి నిర్భరమైన, నిర్విరామమైన, అవిరళమైన ప్రయత్నము వలననే సాధ్యమైనది. ఇందులకుగాను మనము, సమాజము సర్వదా కృతజ్ఞులమైయుండవలసినది.

ఎక్కడైనా, ఎప్పుడైనా **"గీత"** శబ్దము వినబడినచో ఇద్దరు మహానుభావులు **పూజ్య ఆచార్యశ్రీ చరణతీర్థ మహరాజ్ జీ** మరియు **శ్రీ నారాయణ గురూజీ** నామములు స్మరణీయములు.

ఆచార్య శ్రీ ఘనశ్యాం జీ మహరాజ్
శ్రీ భువనేశ్వరీ పీఠం, గోండాల్

పట్టిక సూచికలు

1.	ధర్మము X అహంకారము	46
2.	మహాభారతము ధర్మము X అహంకారము	47
3.	మానవత్వము నండి దివ్యత్వము వైపు	52
4.	పూర్ణశ్రద్ధ మరియు దివ్యప్రేమ	53
5.	పురుషార్థములు	59
6.	సంక్షిప్త గీతా సారసారము	60
7.	గీతా సారసారము	60
8.	మహాభారతము అంతర్మథనము నుండి అవబోధన వైపు ఓ ప్రవాస గాథ	62-64
9.	శ్రీ మహాభారతము - శ్రీ మహాభారత ప్రతిభ	65-71
10.	కాశ్మీర పండితుడు అభినవగుప్తుడు	164
11.	పారశీక గీత అవతారిక	170-195
12.	భోజపత్రి గీత	196-241
13.	భోజపత్రాలు-బేతుల ఉపయోగాలు	247
14.	కాశ్మీర దేశపు భోజపత్రి లిఖిత ప్రతులకు మచ్చు	336
15.	Spiritual Process	368
16.	Sacred Staircase to Spitiruality	369
17.	Twelve Steps to Liberation	373
18.	మహాభారత ప్రామాణికమైన 745 శ్లోకాలతో	386-387
19.	ఆత్మ సూక్తము స్త్రీ సూక్తము X-125	397
20.	1. సాంఖ్య దర్శనము	402-420
21.	2. యోగ దర్శనము	421-430
22.	3. న్యాయ దర్శనము	431-437
23.	4. వైశేషిక దర్శనము	438-446
24.	5. మిమాంసా దర్శనము	447-459
25.	6. వేదాంత దర్శనము	460-476
26.	శ్రీ ఆదిశంకరుల వారి మతములు 4 మహావాక్యములు	477
27.	భగవద్గీత - సంపూర్ణము - నారాయణ వాక్యము	605

		అధ్యాయములు	శ్లోకములు
	అ		
1(1)	అకీర్తిం చాపి భూతాని	II	6(34)
2(2)	అక్షరం బ్రహ్మ పరమ్	VIII	3(3)
3(3)	అక్షరాణామకారోఽస్మి	X	3(33)
4(4)	అగ్నిర్జ్యోతిరహః శుక్లః	VIII	6(24)
5(5)	**అచింత్యమవ్యక్త**	IX	30(-)
6(6)	అచ్ఛేద్యోయమదాహ్యో	II	6(24)
7(7)	అజోఽపి సన్నవ్యయాత్మా	IV	6(6)
8(8)	అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ	IV	0(39)
9(9)	అత్ర శూరా మహేష్వాసా	I	4(4)
10(10)	అథ కేన ప్రయుక్తోఽయం	III	36(36)
11(11)	అథ చిత్తం సమాధాతుం న	XII	9(9)
12(12)	అథ చేత్త్వమిమం ధర్మ్యం	II	35(33)
13(13)	అవ్యక్తాదీని భూతాని	II	28(26)
14(14)	అథవా యోగినామేవ	VI	46(42)
15(15)	అథవా బహునైతేన కిం	X	42(42)
16(16)	అథ వ్యవస్థితాన్ దృష్ట్వా	I	20(20)
17(17)	అథైతదప్యశక్తోఽసి కర్తుం	XII	11(11)
18(18)	అదృష్టపూర్వం హృషితోఽస్మి	XI	45(44)
19(19)	అదేశకాలే యద్దాన	XVII	22(22)
20(20)	అద్వేష్టా సర్వభూతానాం	XII	13(13)
21(21)	అధర్మం ధర్మమితి యా	XVIII	32(32)
22(22)	అత్ర శూరా మహేష్వాసా	I	40(40)
23(23)	అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్యశాఖా	XV	2(2)
24(24)	అక్షరం బ్రహ్మ పరమం	VIII	4(4)
25(25)	అధియజ్ఞః కథం కోఽత్ర	VIII	2(2)
26(26)	అధిష్ఠానం తథా కర్తా	XVIII	14(14)
27(27)	అధ్యాత్మజ్ఞాననిత్యత్వం	XIII	12(11)
28(28)	అధ్యేష్యతే చ య ఇమం	XVIII	72(70)
29(29)	అనన్త విజయం రాజా	I	16(16)
30(30)	అనన్తశ్చాస్మి నాగానాం	X	29(29)
31(31)	అనన్యచేతాస్సతతం యో	VIII	25(14)
32(32)	అనన్యాశ్చిన్తయన్తో మాం	IX	23(22)
33(33)	అనపేక్ష శ్శుచిర్దక్ష ఉదాసీనో	XII	16(16)
34(34)	అనాదిత్వాన్నిర్గుణత్వాత్పర	XIII	32(31)
35(35)	అనాది మధ్యాన్తమనన్తవీర్య	XI	19(19)
36(36)	అనాశ్రితః కర్మఫలం కార్యం	VI	1(1)
37(37)	అనిష్టమిష్టం మిశ్రం చ	XVIII	12(12)
38(38)	అనుద్వేగకరం వాక్యం	XVII	15(15)
39(39)	అనుబన్ధం క్షయం హింసా	XVIII	25(25)
40(40)	అనేకచిత్తవిభ్రాన్తా స్తబ్ధా	XVI	16(16)
41(41)	అనేక బాహూదరవక్త్రనేత్రం	XI	16(16)
42(42)	అనేకవక్త్రనయన మనేకాద్భుత	XI	10(10)
43(43)	అన్తకాలే చ మామేవ	VIII	5(5)
44(44)	అన్తవత్తు ఫలం తేషాం	VII	23(23)
45(45)	అన్తవన్త ఇమే దేహా	II	20(18)
46(46)	అన్నాద్భవన్తి భూతాని	III	14(14)
47(47)	అన్యే చ బహవశ్శూరా	I	9(9)
48(48)	అన్యే త్వేవ మజానన్తః	XIII	26(25)
49(49)	అపరం భవతో జన్మ పరం	IV	4(4)
50(50)	అపరేయమితస్త్వన్యాం	VII	5(5)
51(51)	అకీర్తిం చాపి భూతాని	I	10(10)
52(52)	అక్షరం బ్రహ్మ పరమ్	IV	30(29)
53(53)	అక్షరాణామకారోఽస్మి	IX	33(30)
54(54)	అగ్నిర్జ్యోతిరహః శుక్లః	IV	36(35)
55(55)	**అచింత్యమవ్యక్త**	I	35(35)
56(56)	అచ్ఛేద్యోయమదాహ్యో	XIV	13(13)
57(57)	అజోఽపి సన్నవ్యయాత్మా	XVII	11(11)
58(58)	అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ	XVI	1(1)
59(59)	అత్ర శూరా మహేష్వాసా	XVII	12(12)
60(60)	అథ కేన ప్రయుక్తోఽయం	VIII	8(8)
61(61)	అథ చిత్తం సమాధాతుం న	XII	10(10)
62(62)	అథ చేత్త్వమిమం ధర్మ్యం	XIII	8(8)
63(63)	అవ్యక్తాదీని భూతాని	XI	25(25)
64(64)	అథవా యోగినామేవ	XI	21(21)
65(65)	అథవా బహునైతేన కిం	I	11(11)
66(66)	అథ వ్యవస్థితాన్ దృష్ట్వా	VI	41(37)
67(67)	అథైతదప్యశక్తోఽసి కర్తుం	XVIII	28(28)
68(68)	అదృష్టపూర్వం హృషితోఽస్మి	IX	12(11)
69(69)	అదేశకాలే యద్దాన	II	38(36)
70(70)	అద్వేష్టా సర్వభూతానాం	II	18(17)
71(71)	అధర్మం ధర్మమితి యా	XIII	17(17)
72(72)	అత్ర శూరా మహేష్వాసా	III	46(-)
73(73)	అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్యశాఖా	II	30(28)
74(74)	అక్షరం బ్రహ్మ పరమం	VIII	29(18)
75(75)	అధియజ్ఞః కథం కోఽత్ర	II	27(25)
76(76)	అధిష్ఠానం తథా కర్తా	VIII	32(21)
77(77)	అధ్యాత్మజ్ఞాననిత్యత్వం	VII	25(24)

		అధ్యాయములు	శ్లోకములు
78(78)	అధ్యేష్యతే చ య ఇమం	XVII	5(5)
79(79)	అనన్త విజయం రాజా	II	12(11)
80(80)	అనన్తశ్చాస్మి నాగానాం	IX	3(3)
81(81)	అనన్యచేతాస్సతతం యో	XVII	28(28)
82(82)	అనన్యాశ్చిన్తయన్తో మాం	X	26(26)
83(83)	అనపేక్ష శ్శుచిర్దక్ష ఉదాసీనో	XVIII	49(49)
84(84)	అనాదిత్వాన్నిర్గుణత్వాత్పర	XIII	10(10)
85(85)	అనాది మధ్యన్తమనన్తవీర్య	XVI	8(8)
86(86)	అనాశ్రితః కర్మఫలం కార్యం	XVI	14(14)
87(87)	అనిష్టమిష్టం మిశ్రం చ	VI	40(36)
88(88)	అనుద్వేగకరం వాక్యం	VI	39(35)
89(89)	అనుబన్ధం క్షయం హింసా	I	7(7)
90(90)	అనేకచిత్తవిభ్రాన్తా స్తబ్ధా	IX	17(16)
91(91)	అనేక బాహూదరవక్త్రనేత్రం	XVI	18(18)
92(92)	అనేకవక్త్రనయన మనేకాద్భుత	XVIII	53(53)
93(93)	**అహమన్నం సదాన్నాద ఇతి హి**	IV	24(-)
94(94)	అహమాత్మా గుడాకేశ	X	20(20)
95(95)	అహం వైశ్వానరో భూత్వా	XV	16(14)
96(96)	అహం సర్వస్య ప్రభవో	X	8(8)
97(97)	అహం హి సర్వయజ్ఞానాం	IX	25(24)
98(98)	అహింసా సత్యమక్రోధ	XVI	2(2)
99(99)	అహో బత మహత్పాపం	I	44(45)
100(100)	అహింసా సమతా తుష్టిస్తపో	X	5(5)

ఆ

101(1)	ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో	XI	30(31)
102(2)	అధ్యో౽భిజనవానస్మి కో	XVI	15(15)
103(3)	ఆత్మసమ్భావితాః స్తబ్ధా	XVI	17(17)
104(4)	***ఆత్మానం అరణిం కృత్వా ప్రణవం***	*VI*	*32(-)*
105(5)	ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం	VI	36(32)
106(6)	***ఆదావంతేచయన్నాస్తి వర్తమానో***	*II*	*19(-)*
107(7)	ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం	X	21(21)
108(8)	అపూర్వమానమచత ప్రతిష్ఠమ్	II	73(70)
109(9)	ఆ బ్రహ్మభువనాల్లోకాః	VIII	27(16)
110(10)	ఆయుధానామహం వజ్రం	X	28(28)
111(11)	ఆయుస్సత్త్వబలారోగ్య సుఖప్రీతి	XVII	8(8)
112(12)	ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ	VI	3(3)
113(13)	ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో	III	43(39)
114(14)	ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధ	XVI	12(12)
115(15)	ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనం	II	31(29)
116(16)	ఆసురీం యోనిమాపన్నా మూఢా	XVI	20(20)
117(17)	ఆహారర స్త్వపి సర్వస్య త్రివిధో	XVII	7(7)
118(18)	అహింసా సమతా తుష్టిస్తపో	X	13(13)

ఇ

119(1)	ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన	VII	28(27)
120(2)	ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం	XIII	7(7)
121(3)	ఇతి గుహ్యతమం శాస్త్ర మిద	XV	24(20)
122(4)	ఇతి తే జ్ఞానమాఖ్యాతం	XVIII	65(63)
123(5)	ఇతి క్షేత్రం తథా జ్ఞానం	XIII	19(18)
124(6)	ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా	XI	50(49)
125(7)	ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ	XVIII	77(74)
126(8)	ఇదమద్య మయా లబ్ధ మిమం	XVI	13(13)
127(9)	ఇదం తు తే గుహ్యతమం	IX	1(1)
128(10)	ఇదం తే నాతపస్కాయ	XVIII	69(67)
129(11)	ఇదం శరీరం కౌన్తేయ	XIII	2(1)
130(12)	ఇదం జ్ఞానముపాశ్రిత్య	XIV	2(2)
131(13)	ఇన్ద్రియస్యేన్ద్రియస్యార్థే	III	34(34)
132(14)	***ఇంద్రియాణాం పృథగ్భావ***	*III*	*49(-)*
133(15)	ఇన్ద్రియాణాం హి చరతాం	II	70(67)
134(16)	ఇన్ద్రియాణి పరాణ్యాహురిన్ద్రియేభ్యః	III	49(42)
135(17)	ఇన్ద్రియాణి మనోబుద్ధిరస్యాధి	III	44(40)
136(18)	ఇన్ద్రియార్థేషు వైరాగ్యమనహంకార	XIII	9(8)
137(19)	***ఇంద్రియేభ్యః పరం చేతః***	*III*	*45(-)*
138(20)	ఇమం వివస్వతే యోగం	IV	1(1)
139(21)	ఇష్టాన్ భోగాన్ హి వో దేవా	III	12(12)
140(22)	ఇహైకస్థం జగత్కృత్స్నం	XI	7(7)
141(23)	ఇహైవ తైర్జితః సర్గో యేషాం	V	20(19)

ఈ

142(1)	ఈశ్వరస్సర్వభూతానాం	XVIII	61(61)

ఉ

143(1)	ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి	X	27(27)
144(2)	ఉత్క్రామన్తం స్థితం వా౽పి	XV	12(10)
145(3)	ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మే	XV	21(17)
146(4)	ఉత్సన్నకులధర్మాణాం	I	44(44)
147(5)	ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం	III	24(24)
148(6)	ఉదారాః సర్వ ఏవైతే	VII	18(18)
149(7)	ఉదాసీనవదాసీనో గుణైర్యో న	XIV	23(23)
150(8)	ఉద్ధరేదాత్మనా౽ ౽ త్మానం	VI	5(5)
151(9)	ఉపద్రష్టానుమన్తా చ భర్తా	XIII	23(22)

		అధ్యాయములు	శ్లోకములు
52(10)	**ఉమాసహాయం పరమేశ్వరం**	*IX*	*31(-)*

ఊ

153(1)	ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వేస్థా	XIV	18(18)
154(2)	ఊర్ధ్వ మూలమధశ్శాఖ	XV	1(1)

ఋ

155(1)	ఋషిభిర్బహుధా గీతం	XIII	4(5)

ఎ

156(1)	ఏతదాలంబనం శ్రేష్ఠమేతదా	VIII	19(-)
157(2)	ఏతద్ధ్వేవాక్షరం బ్రహ్మ	VIII	18(-)
158(3)	ఏతద్యోనీని భూతాని	VII	6(6)
159(4)	ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య	XI	35(34)
160(5)	ఏతన్ మే సంశయం కృష్ణ	VI	43(39)
161(6)	ఏతాన్యపి తు కర్మాణి	XVIII	6(6)
162(7)	ఏతాం దృష్టి మవష్టభ్య	XVI	9(9)
163(8)	ఏతాం విభూతిం యోగం చ	X	7(7)
164(9)	ఏతైర్విముక్తః కౌన్తేయ !	XVI	22(22)
165(10)	ఏవముక్తో హృషీకేశో	I	24(24)
166(11)	ఏవముక్త్వార్జునస్సంఖ్యే	I	47(46)
167(12)	ఏవముక్త్వా తతో రాజన్	XI	9(9)
168(13)	ఏవముక్త్వా హృషీకేశం	II	9(9)
169(14)	ఏవమేతద్యథాఽఽత్థ	XI	3(3)
170(15)	ఏవం పరమ్పరాప్రాప్తమిమం	IV	2(2)
171(16)	ఏవం ప్రవర్తితం చక్రం	III	16(16)
172(17)	ఏవం బహువిధా యజ్ఞా	IV	32(31)
173(18)	ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా	III	50(43)
174(19)	ఏవం విదిత్వా పరమాత్మా	XV	19(-)
175(20)	ఏవం సతతయుక్తా యే	XII	1(1)
176(21)	**ఏవం హి సర్వభూతేషు**	*IX*	*7(-)*
177(22)	ఏవం జ్ఞాత్వా కృతం కర్మ	IV	15(15)
178(23)	**ఏషః సుక్ష్మః పరః శత్రుః**	*III*	*37(-)*
179(24)	ఏషా తేఽభిహితా సాంఖ్యే	II	41(39)
180(25)	ఏషా బ్రాహ్మీస్థితిః పార్థనైనాం	II	81(72)

ఓ

181(1)	ఓమిత్యేకాక్షరం బ్రహ్మ	VIII	21(13)
182(2)	ఓం తత్సదితి నిర్దేశో	XVII	23(23)

క

183(1)	కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ	VI	42(38)
184(2)	కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ !	XVIII	74(72)
185(3)	కట్వామ్ల లవణాత్యుష్ణతీక్ష్ణ	XVII	9(9)
186(4)	కథం న జేయమస్మాభిః	I	38(38)
187(5)	కథం భీష్మమహం సంఖ్యే	II	4(4)
188(6)	కథం విద్యామహం యోగింస్త్వాం	X	17(17)
189(7)	కర్మజం బుద్ధియుక్తా హి ఫలం	II	54(51)
190(8)	కర్మణస్సుకృతస్యాహు స్సాత్త్వికం	XIV	16(16)
191(9)	కర్మణైవ హి సంసిదిమాస్థితా	III	20(20)
192(10)	కర్మణో హ్యపి బోద్ధవ్యం	IV	17(17)
193(11)	కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి	IV	18(18)
194(12)	కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు	II	49(47)
195(13)	కర్మ బ్రహ్మోద్భవం విద్ధి	III	15(15)
196(14)	కర్మేన్ద్రియాణి సంయమ్య య ఆస్తే	III	6(6)
197(15)	కర్శయ న్తశ్శరీరస్థం భూత	XVII	6(6)
198(16)	కవిం పురాణమనుశాసితార	VIII	10(9)
199(17)	కస్మాచ్చ తే న నమేరన్మహాత్మన్	XI	37(36)
200(18)	కాంక్షన్తః కర్మణాం సిద్ధిం	IV	12(12)
201(19)	కామ ఏష క్రోధ ఏష	III	41(37)
202(20)	**ఏష సూక్ష్మః పరః శత్రుః**	*III*	*38(-)*
203(21)	కామక్రోదవియుక్తానాం	V	27(26)
204(22)	కామమాశ్రిత్య దుష్పూరం	XVI	10(10)
205(23)	కామాత్మానః స్వర్గపరా జన్మకర్మ	II	45(43)
206(24)	కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తే	VII	20(20)
207(25)	కామ్యానాం కర్మణాం న్యాసం	XVIII	2(2)
208(26)	కాయేన మనసా బుద్ధ్యా	V	11(11)
209(27)	కార్పణ్యదోషోపహతస్వభావః	II	7(7)
210(28)	కార్యకారణకర్తృత్వే హేతుః	XIII	21(21)
211(29)	కార్యమిత్యేవ యత్కర్మ నియతం	XVIII	9(9)
212(30)	కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో	XI	32(31)
213(31)	కాశ్యశ్చ పరమేష్వాసశ్శిఖణ్డీ	I	17(17)
214(32)	కిరీటినం గదినం చక్రహస్త	XI	46(45)
215(33)	కిరీటిన గదినం చక్రిణం చ	XI	17(17)
216(34)	కిం కర్మ కిమకర్మేతి కవయోఽ	IV	16(16)
217(35)	కిం తద్బ్రహ్మ కిమాధ్యాత్మం కిం	VIII	1(1)
218(36)	న కాంక్షే విజయం కృష్ణ న	I	32(32)
219(37)	కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా	IX	36(33)
220(38)	కుతస్త్వా కశ్మలమిదం విషమే	II	2(2)
221(39)	కథం న జ్ఞేయమస్మాభిః పాపాద	I	39(39)
222(40)	కృషి గోరక్షవాణిజ్యం వైశ్యం	XVIII	44(44)
223(41)	కైర్లింగైస్త్రున్గుణానేతా నతీతో	XIV	21(21)
224(42)	క్రోధాద్భవతి సమ్మోహః	II	66(63)

		అధ్యాయములు	శ్లోకములు
225(43)	క్లేశోఽధికతరస్తేషా	XII	5(5)
226(44)	క్లైబ్యం మాస్మగమః	II	3(3)
227(45)	క్షిప్రం భవతి ధర్మాత్మా	IX	34(31)
228(46)	క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం	XIII	35(34)
229(47)	క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి	XIII	3(2)

గ

230(1)	గత సఙ్గస్య ముక్తస్య	IV	23(23)
231(2)	గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాస	IX	19(18)
232(3)	గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘాః	XI	22(22)
233(4)	గామావిశ్య చ భూతాని	XV	15(13)
234(5)	గుణానేతానతీత్యత్రీన్దేహీ	XIV	20(20)
235(6)	గురూనహత్వా హి	II	5(5)

చ

236(1)	ఛఞ్చలం హి మనః కృష్ణ	VI	38(34)
237(2)	చతుర్విధా భజన్తే మాం	VII	16(16)
238(3)	చాతుర్వర్ణ్యం మయా సృష్టం	IV	13(13)
239(4)	చిన్తామపరిమేయాం చ	XVI	11(11)
240(5)	చేతసా సర్వకర్మాణి మయి	XVIII	57(57)

జ

241(1)	జన్మ కర్మ చ మే దివ్య	IV	9(9)
242(2)	జరామరణ మోక్షాయ	VII	30(29)
243(3)	జాతసయ హి ధ్రువో	II	29(27)
244(4)	జితాత్మనః ప్రశాన్తస్య	VI	7(7)
245(5)	జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో	IX	16(15)
246(6)	జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో	VI	8(8)
247(7)	జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం	V	16(16)
248(8)	జ్ఞానం కర్మ చ కర్తా చ	XVIII	19(19)
249(9)	ఏవం జ్ఞాత్వా కృతం కర్మ	VII	2(2)
250(10)	జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా	XVIII	18(18)
251(11)	జ్ఞేయస్స నిత్యసన్న్యాసీ	V	3(3)
252(12)	జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి	XIII	13(13)
253(13)	జ్యాయసీ చేత్కర్మణస్తే మతా	III	1(1)
254(14)	జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః	XIII	18(17)

త

255(1)	త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం	I	33(33)
256(2)	తతః పదం తత్పరిమార్గితవ్యం	XV	4(4)
257(3)	తచ్చ సంస్మృత్య రూపమత్యద్భుతం	XVIII	80(77)
258(4)	తతశ్శంఖాశ్చ భేర్యశ్చ	I	13(13)
260(5)	తతశ్శ్వేతైర్హయైర్యుక్తే మహతి	I	14(14)
261(6)	తతః స విస్మయావిష్టో	XI	14(14)
262(7)	తత్ర తం బుద్ధిసంయోగం లభతే	VI	47(43)
263(8)	తత్ర సత్త్వం నిర్మలత్వా	XIV	6(6)
264(9)	తత్రాపశ్యత్పృథాన్ పార్థః	I	26(26)
265(10)	తత్రైకస్థం జగత్కృత్స్నం	XI	13(13)
266(11)	తత్రైకాగ్రం మనః కృత్వా	VI	12(12)
267(12)	తత్రైవం సతి కార్తార మాత్మానం	XVIII	16(16)
268(13)	తత్క్షేత్రం యచ్చ యాదృక్చ	XIII	4(4)
269(14)	***తదేతదక్షరం బ్రహ్మ స***	*VIII*	*22(-)*
270(15)	తదిత్యనభిసన్ధాయ ఫలం	XVII	25(25)
271(16)	తద్బుద్ధయ స్తదాత్మాన	V	17(17)
272(17)	తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన	IV	34(33)
273(18)	తపిస్విభ్యోఽధికో యోగీ	VI	50(46)
274(19)	త్రైవిద్యా మాం సోమపాః	IX	20(19)
275(20)	తమ స్త్వజ్ఞానజం విద్ధి	XIV	8(8)
276(21)	తమువాచ హృషీకేశః	II	10(10)
277(22)	తమేవ శరణం గచ్ఛ	XVIII	62(62)
278(23)	తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే	XVI	24(24)
279(24)	తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం	XI	44(43)
280(25)	తస్మాత్త్వమిన్ద్రియాణ్యాదౌ నియమ్య	III	47(41)
281(26)	తస్మాత్త్వముత్తిష్ఠ యశో	XI	33(32)
282(27)	తస్మాత్సర్వేషు కాలేషు	VIII	7(7)
283(28)	తస్మాదసక్తస్సతతం కార్యం	III	19(19)
284(29)	తస్మాదజ్ఞానసమ్భూతం హృత్స్థం	IV	43(42)
285(30)	తస్మాదోమిత్యుదాహృత్య	XVII	24(24)
286(31)	తస్మాద్యస్య మహాబాహో	II	71(68)
287(32)	తస్య సంజనయన్ హర్షం	I	12(12)
288(33)	తత్రాపశ్యత్పృథాన్ పార్థః	I	26(26)
289(34)	తం విద్యాద్దుఃఖ సంయోగ	VI	23(23)
290(35)	తం తథా కృపయాఽఽ	II	1(1)
291(36)	తానహం ద్విషతః క్రూరా	XVI	19(19)
292(37)	తాని సర్వాణి సంయమ్య యుక్త	II	64(61)
293(38)	తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సంతుష్టో	XII	19(19)
294(39)	తేజః క్షమా ధృతిశ్శౌచ	XVI	3(3)
295(40)	తే తం భుక్త్వా స్వర్గలోకం	IX	22(21)
296(41)	తేషామహం సముద్ధర్తా	XII	7(7)
297(42)	తేషామేవానుకమ్పార్థ	X	11(11)
298(43)	తేషాం సతతయుక్తానాం	X	10(11)

		అధ్యాయములు	శ్లోకములు
299(44)	తేషాం జ్ఞానీ నిత్యయుక్త	VII	17(17)
300(45)	త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో	IV	20(20)
301(46)	త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం	VII	13(13)
302(47)	త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం	XVII	2(2)
303(48)	త్రివిధం నరకస్యేం ద్వారం	XVI	21(21)
304(49)	త్రైగుణ్యవిషయా వేదా	II	47(45)
305(50)	త్రైవిద్యా మాం సోమపాః	IX	21(20)
306(51)	త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ	XVIII	3(3)
307(52)	త్వమక్షరం పరమం వేదితవ్యం	XI	18(18)
308(53)	త్వమాదిదేవః పురుషః పురాణ	XI	38(37)
309(54)	**త్వం మానుషేణోపహృ**	*II*	*11(-)*

ద

310(1)	త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో	IV	20(20)
311(2)	త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం	VII	13(13)
312(3)	త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం	XVII	2(2)
313(4)	త్రివిధం నరకస్యేం ద్వారం	XVI	21(21)
314(5)	త్రైగుణ్యవిషయా వేదా	II	47(45)
315(6)	త్రైవిద్యా మాం సోమపాః	IX	21(20)
316(7)	త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ	XVIII	3(3)
317(8)	త్వమక్షరం పరమం వేదితవ్యం	XI	18(18)
318(9)	త్వమాదిదేవః పురుషః పురాణ	XI	38(37)
319(10)	**త్వం మానుషేణోపహృ**	*II*	*11(-)*
320(11)	త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో	IV	20(20)
321(12)	త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం	VII	13(13)
322(13)	త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం	XVII	2(2)
323(14)	త్రివిధం నరకస్యేం ద్వారం	XVI	21(21)
324(15)	త్రైగుణ్యవిషయా వేదా	II	47(45)
325(16)	త్రైవిద్యా మాం సోమపాః	IX	21(20)
326(17)	త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ	XVIII	3(3)
327(18)	త్వమక్షరం పరమం వేదితవ్యం	XI	18(18)
328(19)	త్వమాదిదేవః పురుషః పురాణ	XI	38(37)
329(20)	దోషై రేతైః కులఘ్నానాం	I	42(43)
330(21)	ద్యావాపృథివ్యోరిదమన్తరం హి	XI	20(20)
331(22)	ద్యూతం ఛలయతామస్మి తేజస్తే	X	36(36)
332(23)	ద్రవ్యయజ్ఞా స్తపో యజ్ఞా	IV	29(28)
333(24)	ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః	I	18(18)
334(25)	ద్రోణం చ భీష్మం చ	XI	34(33)
335(26)	ద్వావిమౌ పురుషౌ లోకే	XV	20(16)
336(27)	ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్	XVI	6(6)

ధ

337(1)	ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా	I	1(1)
338(2)	ధూమేనావ్రియతే వహ్నిర్యథాఽఽ	III	42(38)
339(3)	ధూమో రాత్రిస్తథా కృష్ణష్షణ్మాసా	VIII	37(25)
340(4)	ధృత్యా యయా ధారయతే మనః	XVIII	33(33)
341(5)	**ధనుర్గృహీత్వైవమిదం మహాస్త్రం**	*VIII*	*24(-)*
342(6)	ధృష్టకేతు శ్చేకితానః కాశీ రాజశ్చ	I	5(5)
343(7)	ధ్యానేనాత్మని పశ్యన్తి	XIII	25(24)
344(8)	ధ్యాయతో విషయాన్ పుంసః	II	65(62)

న

345(1)	న కర్తృత్వం న కర్మాణి లోకస్య	V	14(14)
346(2)	న కర్మణా మనారమ్భా	III	4(4)
347(3)	న చ తస్మాన్మనుష్యేషు	XVIII	71(69)
348(4)	న చ మత్స్థాని భూతాని	IX	5(5)
349(5)	న చ మాం తాని కర్మాణి	IX	10(9)
350(6)	న చ శ్రేయోఽనుపశ్యామి	I	30(30)
351(7)	నచైతద్విద్మః కతరన్నో గరీయో	II	6(6)
352(8)	న జాయతే మ్రియతే వా కదాచి	II	22(20)
353(9)	న తదస్తి పృథివ్యాం వా దివి	XVIII	40(40)
354(10)	న తద్భాసయతే సూర్యో న	XV	8(6)
355(11)	న తు మాం శక్యసే	XI	8(8)
356(12)	న తూకపవావక్ష్మం బూతే నాసం	II	13(12)
357(13)	న ద్వేష్ట్యకుశలం శక్యం	XVIII	10(10)
358(14)	**న పుణ్య పాపే మమనాస్తి నాశో**	*XV*	*18(-)*
359(15)	న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య	V	21(20)
360(16)	న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం	III	26(26)
361(17)	నభఃస్పృశం దీప్తమనేకవర్ణం	XI	23(24)
362(18)	నమః పురస్తాదథ పృష్ఠతస్తే	XI	40(39)
363(19)	న మాం కర్మాణి లిమ్పన్తి న	IV	14(14)
364(20)	న మాం దుష్కృతినో మూఢాః	VII	15(15)
365(21)	నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు	III	22(22)
366(22)	న మే విదుః సురగణాః	X	2(2)
367(23)	న రూపమస్యేహ తథోపలభ్యతే	XV	3(3)
368(24)	న వేదయజ్ఞాధ్యయనైర్న దానై	XI	48(47)
369(25)	నష్టో మోహః స్మృతిర్లబ్ధా	XVIII	76(73)
370(26)	న హి కశ్చిక్షణమపి జాతు	III	5(5)
371(27)	న హి దేహభృతా శక్యం	XVIII	11(11)
372(28)	న హి ప్రపశ్యామి మమాపనుద్యా	II	8(8)
373(29)	న హి జ్ఞానేన సదృశం	IV	38(37)
374(30)	నాత్యశ్నతస్తు యోగోస్తి న	VI	16(16)
375(31)	నాదత్తే కస్యచిత్పాపం న చైవ	V	15(15)
376(32)	నాన్తోఽస్తి మమ దివ్యానాం	X	40(40)

		అధ్యాయములు	శ్లోకములు
377(33)	నాన్యం గుణేభ్యః కర్తారం	XIV	19(19)
378(34)	***నారాయణోఽహం పురుషః***	*XI*	*34(-)*
379(35)	నాసతో విద్యతే భావో నాభావో	II	17(16)
380(36)	నాస్తి బుద్ధిరయుక్తస్య న	II	69(66)
381(37)	నాహం ప్రకాశః సర్వస్య	VII	26(25)
382(38)	నాహం వేదైర్న తపసా న	XI	53(52)
383(39)	న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా	I	31(31)
384(40)	నియతస్య తు కర్మాణి సఙ్గం	XVIII	7(7)
385(41)	నియతం కురు కర్మత్వం కర్మ	III	8(8)
386(42)	నియతం సఙ్గరహిత	XVIII	23(23)
387(43)	నిరాశీర్యతచిత్తాత్మా	IV	21(21)
388(44)	న తద్భాసయతే సూర్యో న	XV	6(5)
389(45)	నిశ్చయం శృణు మే తత్ర	XVIII	4(4)
390(46)	నేహాభిక్రమనాశోఽస్తి	II	42(40)
391(47)	నైతే సృతీ పార్థ జానన్యోగీ	VIII	39(27)
392(48)	నైనం ఛిన్దన్తి శస్త్రాణి	II	25(23)
393(49)	నైవ కించిత్కరోమీతి యుక్తో	V	8(8)
394(50)	నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ	III	18(18)

ప

395(1)	పఞ్చైతాని మహాబాహో !	XVIII	13(13)
396(2)	పత్రం పుష్పం ఫలం తోయం	IX	27(26)
397(3)	పరస్తస్మాత్తు భావోఽ న్యోఽవ్యక్తో	VIII	31(20)
398(4)	పరం బ్రహ్మ పరం ధామ	X	12(12)
399(5)	పరం భూయః ప్రవక్ష్యామి	XIV	1(1)
400(6)	పరిత్రాణాయ సాధూనాం	IV	8(8)
401(7)	పవనః పవతామస్మి	X	31(31)
402(8)	పశ్య మే పార్థ రూపాణి	XI	5(5)
403(9)	పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రా	XI	6(6)
404(10)	పశ్యామి దేవాంస్తవ దేవ దేహే	XI	15(15)
405(11)	పశ్యైతాం పాణ్డుపుత్రాణా	I	3(3)
406(12)	పాఞ్చజన్యం హృషీకేశో	I	15(15)
407(13)	పారథనైవేహ నాముత్ర	VI	44(40)
408(14)	***పాపమేవాశ్రయేదస్మాన్***	*I*	*36(-)*
409(15)	పితాసి లోకస్య చరాచరస్య	XI	43(42)
410(16)	పితాహమస్య జగతో మాతా	IX	18(17)
411(17)	పుణ్యో గన్ధః పృథివ్యాం	VII	9(9)
412(18)	పురుషః ప్రకృతిస్థో హి	XIII	22(21)
413(19)	పురుషః స పరః పార్థ	VIII	33(22)
414(20)	పురోధసాం చ ముఖ్యం మాం	X	24(24)
415(21)	పూర్వాభ్యాసేన తేనైవ	VI	48(44)
416(22)	పృథక్త్వేన తు యజ్ఞానం	XVIII	21(21)
417(23)	ప్రకాశం చ ప్రవృతిం చ	XIV	22(22)
418(24)	***ప్రకృతిం పురుషం చైవ***	*XIII*	*1(1)*
419(25)	ప్రకృతిం పురుషం చైవ	XIII	20(20)
420(26)	ప్రకృతిం స్వామవష్టభ్య	IX	9(8)
421(27)	ప్రకృతేః క్రియమాణాని గుణైః	III	27(27)
422(28)	ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జన్తే	III	29(29)
423(29)	ప్రకృత్యైవ చ కర్మాణి	XIII	30(29)
424(30)	ప్రజహాతి యదా కామాన్	II	58(55)
425(31)	***ప్రణవో ధనుః శరోహ్యాత్మా***	*VIII*	*23(-)*
426(32)	***ప్రతిబోధనే తద్బ్రహ్మ విదిత్వా***	*II*	*75(-)*
427(33)	ప్రాప్య పుణ్యకృతాం	VI	45(41)
428(34)	ప్రయత్నాద్యతమానస్తు యోగీ	VI	49(45)
429(35)	ప్రయాణకాలే మనసాచలేన	VIII	11(10)
430(36)	ప్రలపన్ విసృజన్ గృహ్ణన్	V	9(9)
431(37)	ప్రవృత్తిం చ నివృత్తిం చ	XVIII	30(30)
432(38)	ప్రవృత్తిం చ నివృత్తిం చ	XVI	7(7)
433(39)	ప్రశాన్తమనసం హ్యేనం	VI	27(27)
434(40)	ప్రశాన్తాత్మా విగతభీ	VI	14(14)
435(41)	ప్రసాదే సర్వదుఃఖానాం	II	68(65)
436(42)	ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః	X	30(30)
437(43)	***ప్రణీత యన్న ప్రాణేన ప్రాణః***	*VIII*	*17(-)*

బ

438(1)	బన్ధురాత్మాత్మనస్తస్య యేనాత్మై	VI	6(6)
439(2)	బలం బలవతాం చాహం	VII	11(11)
440(3)	బహిరన్తశ్చ భూతానామచరం	XIII	16(15)
441(4)	బహూనాం జన్మనామన్తే	VII	19(19)
442(5)	బహూని మే వ్యతీతాని జన్మాని	IV	5(5)
443(6)	యే హి సంస్పర్శజా భోగా	V	22(21)
444(7)	బీజం మాం సర్వభూతానాం	VII	10(10)
445(8)	బుద్ధియుక్తో జహాతీహ ఉభే	II	53(50)
446(9)	బుద్ధిర్జ్ఞాన మసమ్మోహః	X	4(4)
447(10)	బుద్ధేర్భేదం ధృతేశ్చైవ	XVIII	29(29)
448(11)	బుద్ధ్యా విశుద్ధయా యుక్తో	XVIII	51(51)
449(12)	బృహత్సామ తథా సామ్నాం	X	35(35)
450(13)	బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహ	XIV	27(27)
451(14)	బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం	V	10(10)
452(15)	బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న	XVIII	54(54)
453(16)	***బ్రహ్మజ్ఞానం బ్రహ్మలాభ***	*II*	*76(-)*
454(17)	బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ	IV	25(24)

		అధ్యాయములు	శ్లోకములు
455(18)	బ్రాహ్మణ క్షత్రియవిశాం	XVIII	41(41)

భ

456(1)	భక్త్యా త్వనన్యయా శక్య	XI	54(53)
457(2)	భక్త్యా మామభిజానాతి	XVIII	55(55)
458(3)	భయారదణాదుపరతం	II	37(35)
459(4)	భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ	I	8(8)
460(5)	భవాప్యయౌ హి భూతానాం	XI	2(2)
461(6)	***భిద్యతే హృదయ గ్రంథిశ్ఛిద్యంతే***	*II*	*80(-)*
462(7)	భీష్మ ద్రోణప్రముఖతస్సర్వేషాం	I	25(25)
463(8)	భూతగ్రామస్స ఏవాయం	VIII	30(19)
464(9)	భూమిరాపోఽనలో వాయుః	VII	4(4)
465(10)	భూయ ఏవ మహాబాహో	X	1(1)
466(11)	భోక్తారం యజ్ఞతపసాం	V	30(29)
467(12)	భోగైశ్వర్య ప్రసక్తానాం	II	46(44)

మ

468(1)	బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న	XVIII	58(58)
469(2)	మచ్చిత్తా మద్గతప్రాణా	X	9(9)
470(3)	మత్కర్మకృన్మత్పరమో	XI	55(54)
471(4)	మత్తః పరతరం నాన్యత్కించిదస్తి	VII	7(7)
472(5)	మనః ప్రసాదస్సౌమ్యత్వం	XVII	16(16)
473(6)	***మనుతేయన్న మనసా***	*VIII*	*14(-)*
474(7)	మనుష్యాణాం సహస్రేషు	VII	3(3)
475(8)	మన్మనా భవ మద్భక్తో మద్యాజీ	IX	37(34)
476(9)	మన్మనా భవ మద్భక్తో	XVIII	67(65)
477(10)	మన్యసే యది తచ్ఛక్యం	XI	4(4)
478(11)	మమ యోనిర్మహద్బ్రహ్మ	XIV	3(3)
479(12)	మమైవాంశో జీవలోకే	XV	9(7)
480(13)	మయా తతమిదం సర్వం	IX	4(4)
481(14)	మయాఽధ్యక్షేణ ప్రకృతిః	IX	11(10)
482(15)	మయా ప్రసన్నేన తవార్జునేదం	XI	47(46)
483(16)	మయి చానన్యయోగేన	XIII	11(10)
484(17)	మయి సర్వాణి కర్మాణి	III	30(30)
485(18)	భవాప్యయౌ హి భూతానాం	XI	2(2)
486(19)	మయ్యాసక్తమనాః పార్థ యోగం	VII	1(1)
487(20)	మయ్యేవ మన ఆధత్స్వ	XII	8(8)
488(21)	మహర్షయస్సప్త పూర్వే	X	6(6)
489(22)	మహర్షీణాం భృగురహంగిరామ	X	25(25)
490(23)	మహాత్మానస్తు మాం పార్థ	IX	14(13)
491(24)	మహాభూతాన్యహఙ్కారో	XIII	6(5)
492(25)	మాతే వ్యథా మా చ విమూఢ	XI	49(48)
493(26)	మాతులాశ్శ్వశురాః పౌత్రా	I	34(34)
494(27)	మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ	II	15(14)
495(28)	మానావమానయో స్తుల్య స్తుల్యో	XIV	25(25)
496(29)	మాముపేత్య పునర్జన్మ	VIII	26(15)
497(30)	మాం చ యోఽవ్యభిచారేణ	XIV	26(26)
498(31)	మాం హి పార్థ వ్యపాశ్రిత్య	IX	35(32)
499(32)	ముక్తసఙ్గోఽనహంవాదీ	XVIII	26(26)
500(33)	మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా	XVII	19(19)
501(34)	మృత్యుస్సర్వహరశ్చాహముద్భవశ్చ	X	34(34)
502(35)	మోఘాశా మోఘకర్మాణో	IX	13(12)

య

503(1)	య ఇమం పరమం గుహ్యం	XVIII	70(68)
504(2)	య ఏనం వేత్తి హన్తారం	II	21(19)
505(3)	య ఏవం వేత్తి పురుషం	XIII	24(23)
506(4)	***యక్షాన్విద్యాధరాన్యాంతి***	*VII*	*24(-)*
507(5)	***యదానద్యః స్యందమానాః***	*VIII*	*9(-)*
508(6)	***యథారవిః సర్వరసాన్ ప్రభుంక్తే***	*IV*	*42(-)*
509(7)	***యదా సర్వే ప్రముచ్యంతే***	*II*	*78(-)*
510(8)	***యదాసర్వే ప్రభిద్యంతే***	*II*	*79(-)*
511(9)	***యచ్చ వాచా నాభ్యుదిత***	*VIII*	*13(-)*
512(10)	***యచ్చక్షుషా నపశ్యతి యేన***	*VIII*	*15(-)*
513(11)	యచ్చాపి సర్వభూతానం బీజం	X	39(39)
514(12)	యచ్చాపహాసార్థమసత్కృతోఽసి	XI	42(41)
515(13)	యజన్తే సాత్త్వికా దేవాన్	XVII	4(4)
516(14)	యజ్ఞాత్వా న పునర్మోహమేవం	IV	35(34)
517(15)	యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం	XVIII	5(5)
518(16)	యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యన్తే	III	13(13)
519(17)	యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకో	III	9(9)
520(18)	యజ్ఞే తపసి దానే చ	XVII	27(27)
521(19)	యతతో హ్యపి కౌన్తేయ	II	63(60)
522(20)	యతన్తో యోగినశ్చైనం	XV	13(11)
523(21)	యతః ప్రవృత్తి ర్భూతానాం	XVIII	46(46)
524(22)	యతేన్ద్రియ మనోబుద్ధిర్మునిర్మోక్ష	V	29(28)
525(23)	యతో యతో నిశ్చరతి	VI	26(26)
526(24)	యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి	IX	28(27)
527(25)	యత్తదగ్రే విషమివ	XVIII	37(37)
528(26)	యత్తు కామేప్సునా కర్మ	XVIII	24(24)
529(27)	యత్తు కృత్స్నవ దేకస్మి	XVIII	22(22)
530(28)	యత్తు ప్రత్యుపకారార్థం	XVII	21(21)

		అధ్యాయములు	శ్లోకములు
531(29)	యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం	VIII	35(23)
532(30)	యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర	XVIII	81(78)
533(31)	యత్రోపరమతే చిత్తం నిరుద్ధం	VI	20(20)
534(32)	యత్సాంఖ్యైః ప్రాప్యతే	V	5(5)
535(33)	యథాఽకాశస్థితో నిత్యం	IX	6(6)
536(34)	యథా దీపో నివాతస్థో	VI	19(19)
537(35)	యథా నదీనాం బహవోఽమ్బు	XI	28(28)
538(36)	యథాప్రకాశయత్యేకః కృత్స్నం	XIII	33(33)
539(37)	యథా ప్రదీప్తం జ్వలనం	XI	28(28)
540(38)	యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం	XIII	32(32)
541(39)	యథైధాంసి సమిద్ధోగ్నిర్భస్మ	IV	37(36)
542(40)	యదగ్రే చానుబన్ధే చ	XVIII	39(39)
543(41)	యద్యహఙ్కారమాశ్రిత్య న	XVIII	59(59)
544(42)	యదక్షరం వేదవిదో వదన్తి	VIII	12(11)
545(43)	యదా తే మోహకలిలం	II	55(52)
546(44)	యదాదిత్యగతం తేజో	XV	14(12)
547(45)	యదా భూతపృథగ్భావమేకస్థ	XIII	31(30)
548(46)	యదా యదా హి ధర్మస్య	IV	7(7)
549(47)	యదా వినియతం చిత్తమాత్మ	VI	18(18)
550(48)	యదా సత్త్వే ప్రవృద్ధే తు	XIV	14(14)
551(49)	యదా సంహరతే చాయం	II	61(58)
552(50)	యదా హి నేన్ద్రియార్థేషు న	VI	4(4)
553(51)	యది మామప్రతీకార మశస్త్రం	I	46(45)
554(52)	యది హ్యహం న వర్తేయం	III	23(23)
555(53)	యదృచ్ఛయా చోపపన్నం	II	34(32)
556(54)	యదృచ్ఛాలాభసన్తుష్టో	IV	22(22)
557(55)	యద్యదాచరతి శ్రేష్ఠ	III	21(21)
558(56)	యద్యద్విభూతిమత్సత్త్వం	X	41(41)
559(57)	యద్యప్యేతే న పశ్యన్తి	I	38(37)
560(58)	యయా తు ధర్మకామార్థా	XVIII	34(34)
561(59)	యయా ధర్మమధర్మం చ	XVIII	31(31)
562(60)	యయా స్వప్నం భయం శోకం	XVIII	35(35)
563(61)	యస్త్వాత్మరతిరేవ స్యాదాత్మతృప్తశ్చ	III	17(17)
564(62)	యస్త్విన్ద్రియాణి సంయమ్య య	III	7(7)
565(63)	***యస్తు సర్వాణి భూతాని***	*VI*	*34(-)*
566(64)	యస్మాత్క్షర మతీతోహ	XV	22(18)
567(65)	యస్మాన్నోద్విజతే లోకో	XII	15(15)
568(66)	యస్య నాహఙ్కృతో భావో	XVIII	17(17)
569(67)	యస్య సర్వే సమారమ్భాః	IV	19(19)
570(68)	***యస్యసర్వేసమారంభాః***	*II*	*51(-)*
571(69)	***యంప్రాప్య న పునర్జన్మ***	*VIII*	*34(-)*
572(70)	***యస్యామతం తస్యమతం***	*II*	*74(-)*
573(71)	యం యం వాపి స్మరన్ భావం	VIII	6(6)
574(72)	యం లబ్ధ్వా చాపరం లాభం	VI	22(22)
575(73)	యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం	VI	2(2)
576(74)	యం హి న వ్యథయన్త్యేతే	II	16(15)
577(75)	యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే	XVI	23(23)
578(76)	యతతో హ్యపి కౌన్తేయ	II	60(57)
579(77)	యాతయామం గతరసం పూతి	XVII	10(10)
580(78)	యా నిశా సర్వభూతానాం	II	72(69)
581(79)	యాన్తి దేవవ్రతా దేవాన్	IX	26(25)
582(80)	యామిమాం పుష్పితాం వాచం	II	44(42)
583(81)	యావత్సంజాయతే కించిత్సత్త్వం	XIII	27(26)
584(82)	యావదేతాన్నిరీక్షేఽహం	I	22(22)
585(83)	యోగస్థః కురు కర్మాణి	II	48(46)
586(84)	యుక్తః కర్మఫలం త్యక్త్వా	V	12(12)
587(85)	యుక్తాహారవిహారస్య	VI	17(17)
588(86)	యుఞ్జన్నేవం సదాఽఽత్మానం	VI	15(15)
589(87)	యుఞ్జన్నేవం సదాఽఽత్మానం	VI	28(28)
590(88)	యుధామన్యుశ్చ విక్రాన్త	I	6(6)
591(89)	యే చైవ సాత్త్వికా భావా	VII	12(12)
592(90)	యే తు ధర్మ్యామృతమిదం	XII	20(20)
593(91)	యే తు సర్వాణి కర్మాణి	XII	6(6)
594(92)	యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం	XII	3(3)
595(93)	యే త్వేతదభ్యసూయన్తో	III	32(32)
596(94)	యేఽప్యన్యదేవతాభక్తి యజన్తే	IX	24(23)
597(95)	యే మే మతమిదం నిత్య	III	31(31)
598(96)	యే యథా మాం ప్రపద్యన్తే తాం	IV	11(11)
599(97)	యే శాస్త్రవిధిముత్సృజ్య యజన్తే	XVII	1(1)
600(98)	యేషాం త్వన్తగతం పాపం	VII	29(28)
601(99)	యే హి సంస్పర్శజా భోగా	V	23(22)
602(100)	యోగయుక్తో విశుద్ధాత్మా	V	7(7)
603(101)	యోగసన్న్యస్తకర్మాణం జ్ఞాన	IV	41(40)
604(102)	యోగస్థః కురు కర్మాణి సఙ్గం	II	50(48)
605(103)	మొగినామపి సర్వేషాం	VI	51(47)
606(104)	యోగీ యుఞ్జీత సతతమాత్మానం	VI	10(10)
607(105)	యోత్స్యమానానవేక్షేఽహం య	I	23(23)
608(106)	యో న హృష్యతి న ద్వేష్టి న	XII	17(17)
609(107)	యో ఽన్తఃసుఖో ఽన్తరారామ	V	25(24)
610(108)	యో మామజమనాదిం చ	X	3(3)
611(109)	యో మామేవమసమ్మూఢో జానాతి	XV	23(19)
612(110)	యో ఽయం యోగస్త్వయా	VI	33(30)

		అధ్యాయములు	శ్లోకములు
613(111)	యో యో యాం యాం తనుం	VII	21(21)
614(112)	యో ఽ యం యోగస్త్వయా	VI	37(33)

ర

615(1)	రజస్తమశ్చాభిభూయ సత్త్వం	XIV	10(10)
616(2)	రజసి ప్రళయ గత్వా	XIV	15(16)
617(3)	రజో రాగాత్మకం విద్ధి తృష్ణా	XIV	7(7)
618(4)	రసో ఽ హమప్సు కౌన్తేయ	VII	8(8)
619(5)	రాగద్వేషవియుక్తైస్తు	II	67(64)
620(6)	రాగీ కర్మఫలప్రేప్సు ర్లుబ్ధో	XVIII	27(27)
621(7)	రాజన్సంస్మృత్య సంస్మృత్య	XVIII	79(76)
622(8)	***రాజన్సంస్మృత్య వాక్యం తత్***	*XVIII*	*76(-)*
623(9)	రాజవిద్యా రాజగుహ్యం	IX	2(2)
624(10)	రుద్రాణాం శంకరశ్చాస్మి	X	23(23)

ల

625(1)	లభన్తే బ్రహ్మనిర్వాణమృషయః	V	26(25)
626(2)	లేలిహ్యసే గ్రసమానస్సమన్తా	XI	29(30)
627(3)	లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా	III	3(3)
628(4)	లోభః ప్రవృత్తి రారమ్భః	XIV	12(12)

వ

629(1)	వక్తు మర్హస్యశేషేణ దివ్యాహ్యాత్మ	X	16(16)
630(2)	వక్త్రాణి తే త్వరమాణా విశన్తి	XI	26(25)
631(3)	వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాఙ్కః	XI	39(38)
632(4)	వాసాంసి జీర్ణాని యథా విహాయ	II	24(22)
633(5)	విద్యావినయసంపన్నే బ్రాహ్మణే	V	19(18)
634(6)	విధిహీనమసృష్టాన్నం	XVII	13(13)
635(1)	వివిక్తసేవీ లఘ్వాశీ	XVIII	52(52)
636(2)	విషయా వినివర్తన్తే నిరాహారస్య	II	62(59)
637(3)	విషయేన్ద్రియసంయోగా ద్యత్తదగ్రే	XVIII	38(38)
638(4)	విస్తరేణాత్మనో యోగం విభూతిం	X	18(18)
639(5)	విహాయ కామాన్ యస్సర్వాన్	II	77(71)
640(6)	వీతరాగభయక్రోధా మన్మయా	IV	10(10)
641(7)	వృష్ణీనాం వాసుదేవోఽస్మి	X	37(37)
642(8)	వేదానాం సామవేదో ఽస్మి	X	22(22)
643(9)	***వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థా***	*XV*	*7(-)*
644(10)	వేదావినాశినం నిత్యం య	II	23(21)
645(11)	వేదాహం సమతీతాని	VII	27(26)
646(12)	వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ	VIII	40(28)
647(13)	వేపథుశ్చ శరీరే మే రోమహర్ష	I	29(29)
648(14)	వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ	II	43(41)
649(15)	వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం	III	2(2)
650(16)	వ్యాసప్రసాదాచ్ఛ్రుతవా	XVIII	78(75)

శ

651(1)	శక్నోతీహైవ యస్సోఢుం	V	24(23)
652(2)	శనైః శనైరుపరమేద్బుద్ధ్యా	VI	25(25)
653(3)	శమో దమ స్తపశ్శౌచం క్షాన్తి	XVIII	42(42)
654(4)	శరీరం యదవాప్నోతి	XV	10(8)
655(5)	శరీరవాఙ్మనోభిర్య త్కర్మ	XVIII	15(15)
656(6)	శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః	VIII	38(26)
657(7)	శుచౌ దేశే ప్రతిష్ఠాప్య	VI	11(11)
658(8)	శుభాశుభఫలై రేవం	IX	29(28)
659(9)	శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం	XVIII	43(43)
660(10)	***శ్రుణోతి యన్నశ్రోత్రేణ***	*VIII*	*16(-)*
661(11)	శ్రద్ధయా పరయా తప్తం	XVII	17(17)
662(12)	శ్రద్ధావాననసూయశ్చ శృణు	XVIII	73(71)
663(13)	శ్రద్ధావాన్ లభతే జ్ఞానం	IV	39(38)
664(14)	శ్రుతివిప్రతిపన్నా తే యదా	II	56(53)
665(15)	***శ్రుత్వా శ్రీకృష్ణ వచనం రాజన్***	*XI*	*1(1)*
666(16)	శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్	IV	33(32)
667(17)	శ్రేయాన్ స్వధర్మో విగుణః	III	35(35)
668(18)	శ్రేయాన్స్వధర్మో విగుణః	XVIII	47(47)
669(19)	శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్	XII	12(12)
670(20)	శ్రోత్రాదీనీన్ద్రియాణ్యన్యే	IV	27(26)
671(21)	శ్రోత్రం చక్షుః స్పర్శనం చ	XV	11(9)

స


672(1)	***స ఏవ సర్వం యాద్భూతం***	*VI*	*30(-)*
673(2)	స ఏవాయం మయా తేఽద్య	IV	3(3)
674(3)	***స ఏష కలుషః క్షుద్రః***	*III*	*41(-)*
675(4)	సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా	III	25(25)
676(5)	సఖేతి మత్వా ప్రసభం యదుక్తం	XI	41(40)
677(6)	స ఘోషో ధార్తరాష్ట్రాణాం	I	19(19)
678(7)	సతతం కీర్తయన్తో మాం	IX	15(14)
679(8)	స తయా శ్రద్ధయా	VII	22(22)
680(9)	సత్కారమానపూజార్థం తపో	XVII	18(18)
681(10)	సత్త్వం రజస్తమ ఇతి గుణాః	XIV	5(5)
682(11)	సత్త్వం సుఖే సఞ్జయతి రజః	XIV	9(9)
683(12)	సత్త్వాత్సఞ్జాయతే జ్ఞానం రజసో	XIV	17(17)
684(13)	సత్త్వానురూపా సర్వస్య	XVII	3(3)
685(14)	సదృశం చేష్టతే స్వస్యాః	III	33(33)
686(15)	సద్భావే సాధుభావే చ	XVII	26(26)

		అధ్యాయములు	శ్లోకములు
687(16)	స బ్రహ్మా స శివః సేంద్రః	VI	29(-)
688(17)	సమదుఃఖసుఖస్స్వస్థ	XIV	24(24)
689(18)	సంకల్పప్రభవాన్ కామాం స్త్యక్త్వా	VI	13(13)
690(19)	సమం పశ్యన్హి సర్వత్ర	XIII	29(29)
691(20)	సమం సర్వేషు భూతేషు	XIII	28(28)
692(21)	సమశ్శత్రౌ చ మిత్రే చ	XII	18(18)
693(22)	సమోఽహం సర్వభూతేషు న మే	IX	32(29)
694(23)	సర్గాణామాదిరన్తశ్చ మధ్య	X	32(32)
695(24)	సర్వకర్మాణి మనసా	V	13(13)
696(25)	సర్వకార్మణ్యపి సదా కుర్వాణో	XVIII	56(56)
697(26)	సర్వగుహ్యతమం భూయ	XVIII	66(64)
698(27)	సర్వేన్ద్రియగుణాభాసం	XIII	14(14)
699(28)	సర్వద్వారాణి సంయమ్య మనో	VIII	20(12)
700(29)	సర్వద్వారేషు దేహేఽస్మి	XIV	11(11)
701(30)	సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం	XVIII	68(66)
702(31)	సర్వభూతస్థమాత్మానం సర్వ	VI	31(29)
703(32)	సర్వభూతస్థితం యో మాం	VI	35(31)
704(33)	సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం	IX	8(7)
705(34)	సర్వభూతేషు యేనైకం	XVIII	20(20)
706(35)	సర్వమేతదృతం మన్యే యన్మాం	X	14(14)
707(36)	సర్వయోనిషు కౌన్తేయ !	XIV	4(4)
708(37)	సర్వస్య చాహం హృది సన్నివిష్టో	XV	17(15)
709(38)	సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి	IV	28(27)
710(39)	సర్వేన్ద్రియగుణాభాసం	XIII	15(15)
711(40)	సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞ	IV	31(30)
712(41)	సహజంకర్మ కౌన్తేయ !	XVIII	48(48)
713(42)	సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా	III	10(10)
714(43)	సహస్రయుగపర్యన్తమహర్యద్బ్ర	VIII	28(17)
715(44)	సంకరో నరకాయైవ	I	41(41)
716(45)	సంకల్పప్రభవాన్ కామాం	VI	24(24)
717(46)	సంతుష్టస్సతతం యోగీ యతాత్మా	XII	14(14)
718(47)	సంనియమ్యేన్ద్రియగ్రామం	XII	4(4)
719(48)	సన్న్యాసస్తు మహాబాహో !	V	6(6)
720(49)	సన్న్యాసస్య మహాబాహో !	XVIII	1(1)
721(50)	సన్న్యాసం కర్మణాం కృష్ణ	V	1(1)
722(51)	సన్న్యాసః కర్మయోగశ్చ	V	2(2)
723(52)	సంప్రాప్తైనమృషయో జ్ఞానతృప్తాః	XV	5(-)
724(53)	సాధిభూతాధిదైవం మాం	VII	31(30)
725(54)	సాంఖ్యయోగౌ పృథగ్బాలాః	V	4(4)
726(55)	***సాంప్రతంతు మహాబాహో***	*XVIII*	*63(-)*
727(56)	సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ	XVIII	50(50)
728(57)	సుఖదుఃఖే సమే కృత్వా లాభా	II	40(38)
729(58)	సుఖమాత్యన్తికంయత్తద్బుద్ధి	VI	21(21)
730(59)	సుఖం త్విదానీం త్రివిధం	XVIII	36(36)
731(60)	సుదుర్దర్శమిదం రూపం	XI	52(51)
732(61)	సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థ	VI	9(9)
733(62)	స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా	XI	36(35)
734(63)	స్థితప్రజ్ఞస్య కా భాషా	II	57(54)
735(64)	స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాం	V	28(27)
736(65)	***స్మరంత్యోఽపి మహాస్త్వేతత్స్మృ***	*V*	*18(-)*
737(66)	***స్మృత్వాపి తాం మహాదేవీం***	*XVIII*	*64(-)*
738(67)	స్వధర్మమపి చావేక్ష్య న	II	33(31)
739(68)	స్వభావజేన కౌన్తేయ !	XVIII	60(60)
740(69)	స్వయమేవాత్మనాత్మానం వేత్థ	X	15(15)
741(70)	స్వేస్వే కర్మణ్యభిరత స్సంసిద్ధిం	XVIII	45(45)

హ

742(1)	హతో వా ప్రాప్స్యసే స్వర్గం	II	39(37)
743(2)	హన్త తే కథయిష్యామి దివ్యా	X	19(19)
744(3)	***హర్షమస్య నివర్తైష శోకమస్య***	III	40(-)
745(4)	హృషీకేశం తదా వాక్యమిదమాహ	I	21(21)

(18)


Mahaabharata
Conflict to Peace – Ethics Vs Ego
VISION
Vyasa
PURITY
Panduraj
BEAUTY
Kunti
WISDOM – Krishna
ETHICS – Yudhishtir
ENERGY – Bheem
EXCELLENCE – Arjun
ECONOMY – Nakul
ECOLOGY – Sahadev
EFFECTIVENESS – Abhimanyu
EFFICIENCY – Ghatotkach
ENLIGHTENMENT – Draupadi
Rejection
Rukmi
Neutrality
Balarama
WICKEDNESS – Shakuni
EGO – Duryodhan
EXCESS – Dusshasan
100 DESIRES/
WANTS
100 Kauravas
Commitment – Bhishma
Mastery – Drona
Compassion – Kripa
Strength – Shalya
ANGER – Ashwatama
ESTRANGEMENT – Karna
BLINDNESS
Dhritarashtra
NON SEEING
Gandhari

Total Dedication and Divine Love
The Junction of Transformation

